ఈనాడు
అల్లూరి సీతారామరాజు

మంప పోలీస్‌స్టేషన్ ప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు పోలీస్‌స్టేషన్ వెనుక నూతనంగా నిర్మించిన మంప పోలీస్‌స్టేషన్ భవనాన్ని చింతపల్లి ఏఎస్పీ నవ్‌జ్యోత్ మిశ్రా బుధవారం ప్రారంభించారు. ముందుగా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు శంకరరావు, కిశోర్‌వర్మతో కలిసి పూజలు చేశారు. ఇప్పటివరకు మంప పోలీస్‌స్టేషన్‌ని కొయ్యూరు రాజా సముదాయంలో ఒకవైపున నిర్వహించారు. కొయ్యూరు, మంప పోలీసులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరిస్తున్న చింతపల్లి ఏఎస్పీ నవ్‌జ్యోత్ మిశ్రా

బద్దలైన 'అరకు హృదయం'

ఆంధ్రా ఊటీ అరకులోయను సందర్శించే పర్యాటకులు ఫొటోలు దిగేందుకు గిరిజన మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన ఐ లవ్ అరకు బోర్డ్ బద్దలైంది. రాత్రివేళ సందర్శకులను ఆకర్షించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు సైతం సరిగా వెలగడం లేదు. పర్యాటకుల నుంచి ప్రవేశ రుసుం వసూలు చేస్తున్నా.. దానికనుగుణంగా నిర్వహణ ఉండటం లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇక్కడే ఫొటోలు తీసుకుంటున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

ఫీజుల చెల్లింపునకు షెడ్యూల్ విడుదల

పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) పది, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజులు చెల్లింపునకు షెడ్యూల్ విడుదలైందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ ఒకటి నుంచి 10 వరకు ఫీజులు చెల్లించాలన్నారు. రూ. 25 అపరాధ రుసుంతో డిసెంబర్ 11 నుంచి 12 వరకు, రూ.50 అపరాధ రుసుంతో 13 నుంచి 15 వరకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు.

అరకులోయలో అత్యల్పం

మన్యంలో శీతల వాతావరణం కొనసాగుతోంది. చలి, మంచు ప్రభావం అధికంగా ఉంది. బుధవారం అరకులోయలో అత్యల్పంగా 8.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ముంచంగిపుట్టు 10.4, జి.మాడుగుల 10.7, డుంబ్రిగుడ 10.9, హుకుంపేట 11.9, పెదబయలు 12, పాడేరు 13, చింతపల్లిలో 14 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు పేర్కొన్నారు.
– చింతపల్లి, న్యూస్‌టుడే

అతిథులొస్తే వసతులేవీ!

ఈనాడు డిజిటల్, పాడేరు – న్యూస్‌టుడే, చింతపల్లి, పాడేరు పట్టణం

అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాంతాలు కొరత లేదు. అరకులోయ, లంబసింగి, వంజంగి, చింతపల్లి, ఇలా ఎన్నెన్నో ప్రకృతి రమణీయ ప్రదేశాలున్నాయి. ఈ ప్రకృతి అందాలను తిలకించడానికి ఎక్కడెక్కడి నుంచో ప్రముఖులు తరలివస్తుంటారు. వీరు విడిది చేయడానికి సరైన ప్రభుత్వ అతిథి గృహాలు ఏవీ అందుబాటులో లేకుండాపోయాయి. కొన్ని శిథిలావస్థకు చెందగా.. మరికొన్నింటిని ఆధునికీకరించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

అరకు: నిరుపయోగంగా జిల్లాపరిషత్తు అతిథిగృహం

● చింతపల్లి మండలం హనుమాన్ జంక్షన్ వద్ద ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఉంది. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ఈ అతిథిగృహం శిథిలావస్థకు చేరడంతో తొలగించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయడంతో నూతన హంగులతో కొత్త అతిథిగృహాన్ని నిర్మించారు. దీని నిర్మాణం పూర్తయి నాలుగేళ్లు దాటినా.. ఇప్పటికీ ఫర్నిచర్, ఇతర సదుపాయాలు కల్పించకపోవడంతో నిరుపయోగంగా ఉంది.

● హనుమాన్ జంక్షన్ వద్ద ఏపీఎఫ్‌డీసీ ఓ అతిథి గృహాన్ని కట్టింది. దీన్ని ఐదేళ్ల క్రితం ఆధునికీకరించింది. గతంలో ఈ అతిథిగృహాన్ని అధికారులు, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, పర్యాటకులు అద్దె చెల్లించి బస చేసేవారు. దీన్ని కొంతకాలం క్రితం ఏపీఎఫ్‌డీసీ రీజనల్ మేనేజర్ క్యాంప్ కార్యాలయంగా మార్చేశారు. దీంతో జిల్లా స్థాయి అధికారులు, ఎమ్మెల్యే స్థాయి ప్రజాప్రతినిధులకు ఇందులోని ఒక సూట్‌ను మాత్రమే ఇస్తున్నారు.

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే.. వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ అతిథిగృహాల నిర్వహణకు కనీసం నిధులు విడుదల చేయలేదు. దీంతో.. వాచ్‌మెన్, కేర్‌టేకర్, అటెండర్‌లకు జీతాలు ఇవ్వలేక చాలా వాటిని మూతవేశారు. జిల్లాలోని దాదాపు 10 అతిథిగృహాలు నిరుపయోగంగానే ఉన్నాయి.

త్వరలో వినియోగంలోకి తీసుకొస్తాం.. జిల్లాలోని ప్రభుత్వ అతిథిగృహాలు కొన్ని నిరుపయోగంగా ఉన్నాయి. కొన్నింటిని ఆధునికీకరించాల్సి ఉండగా.. మరికొన్ని గృహాల్లో పనులు జరుగుతున్నాయి. జిల్లాలోని అన్ని అతిథిగృహాలను త్వరలో మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకొస్తాం. – బాలసుందరం, ఆర్‌అండ్‌బీ, ఈఈ, పాడేరు

● అంతర్ల గ్రామ సమీపంలోని జడ్పీ అతిథిగృహం ఉంది. దీన్ని గతంలో మావోయిస్టులు పేల్చేశారు. తర్వాత మరమ్మతులు చేశారు. కానీ.. బస చేసేందుకు అవసరమైన మంచాలు, పరుపులు, ఇతర ఫర్నిచర్ వంటి సదుపాయాలు లేవు. తాజాగా చిన్నచిన్న మరమ్మతులు చేస్తున్నారు.

● అరకులో జిల్లా పరిషత్తు అతిథిగృహం కొన్నేళ్ల క్రితం శిథిలావస్థకు చేరింది. దీన్ని ఇప్పటివరకు బాగుచేయలేదు. ఇందులో ఫర్నిచర్ కూడా నిరుపయోగంగా మారింది. దీని ఆధునికీకరణకు కొన్ని నిధులు కేటాయిస్తే.. వినియోగంలోకి వస్తుంది.

నిర్మాణం చతికిలబడి!

పిల్లర్లకు పరిమితమైన పెదపాడు పాఠశాల భవనం

గిరిజన చిన్నారుల చదువులు కష్టాల నడుమ కొనసాగుతున్నాయి. అసంపూర్తి భవనాలతో ఆరుబయటే చదువులు సాగించాల్సిన దుస్థితి చిన్నారులకు ఏర్పడుతోంది. డుంబ్రిగుడ మండలం కొర్రా పంచాయతీ పెదపాడు గ్రామంలో భవన నిర్మాణం స్తంభాల దశకే పరిమితమవ్వడంతో చిన్నారులు సామాజిక భవనంలో చదువులు సాగిస్తున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తి భవనాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.
– డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

నిర్వహణ పనుల దృష్ట్యా పలు రైళ్ల రద్దు

విజయవాడ, న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమహేంద్రవరం, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం (జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు), 67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ) 17249/17250 రేణిగుంట-కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో), 17239/12240 గుంటూరు-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 31 వరకు), 12805/12806 లింగంపల్లి-విశాఖపట్నం (28వ తేదీ నుంచి 30 వరకు), 17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో), 12775/12776 కాకినాడటౌన్-లింగంపల్లి(27, 28 తేదీల్లో), 22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో), 17257/17258 విజయవాడ-కాకినాడపోర్ట్(29వ తేదీ నుంచి 31 వరకు), 67201/67202 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ).

జాతీయస్థాయి కరాటే పోటీలకు అక్కాతమ్ముళ్లు

కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు జాస్మిని కృష్ణప్రియ, లోహిత్‌కృష్ణలు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న అక్కాతమ్ముళ్లు కరాటే పోటీల్లో రాణిస్తున్నారు. చింతపల్లి మండలం ఎర్రాపల్లి గ్రామానికి చెందిన అక్కాతమ్ముళ్లు పాడి జాస్మిని కృష్ణప్రియ (8వ తరగతి), లోహిత్ కృష్ణ (6వ తరగతి) ఇటీవల అమలాపురంలో జరిగిన 5వ ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కరాటే స్పైరింగ్, కటాస్ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు. తాజాగా ఈనెల 23న కాకినాడలో జరిగిన రాష్ట్ర ఛాంపియన్‌షిప్ పోటీల్లోనూ వీరు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్పైరింగ్‌లో జాస్మిని అండర్ 14- 50 కేజీల విభాగంలో మొదటి స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. లోహిత్‌కృష్ణ అండర్ 12- 30 కిలోల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు. వీరిద్దరూ త్వరలో ఉత్తరాఖండ్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని చింతపల్లి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్‌కుమార్ తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

మత్స్య కేంద్రాలకు పూర్వవైభవం!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని నర్సీపట్నం, నాతవరం మండలంలోని తాండవలోని చేపపిల్లల పెంపకం కేంద్రాలకు మళ్లీ పూర్వ వైభవం రానుంది. గతంలో వీటిలో కోటి చేపపిల్లల వరకు పెంచి సబ్సిడీపై జిల్లాలోని ఇరవై ఐదు మత్స్యకార సొసైటీలకు అందజేసేవారు. తాండవ, రైవాడ జలాశయాలు, ఎనభై ఆరు పెద్ద చెరువుల్లో వీటిని పెంచేవారు. గడిచిన ఏడేళ్లుగా వీటి నిర్వహణపై శ్రద్ధ చూపలేదు. నర్సీపట్నంలోని కుండీలన్నీ పాడవడంతో నిరుపయోగంగా ఉంచేశారు. తాండవలో మాత్రం గతేడాది ఐదు లక్షలు, ఈ ఏడాది పదిలక్షల చిరుచేపల్ని సిద్ధం చేసి పంపిణీ చేశారు.

తాండవలోని చేపపిల్లల పెంపక కేంద్రం కుండీలు

» మత్స్యకారుల జీవనోపాధికి ఎంతగానో ఉపకరించే ఈ కేంద్రాలు నిర్వీర్యం కావడాన్ని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కొద్దిరోజుల క్రితం మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి అయ్యన్నకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని కలెక్టర్‌కు నుంచి జలవనరులశాఖ అధికారులకు ఆదేశాలొచ్చాయి.

» నర్సీపట్నం మత్స్య అభివృద్ధి కేంద్రంలో ఇరవై చిన్నవి, రెండు పెద్దవి కుండీలు ఉన్నాయి. వీటిలో 16 కుండీలను పూర్తిగా తొలగించి కొత్తగా కట్టాలని ప్రతిపాదించారు. తగినంత నీటి లభ్యత ఉండేలా పెద్దబోరు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.1.60 కోట్లు వరకు అవసరమని తాత్కాలికంగా అంచనా వేశారు. తాండవలోని చిరుచేపల పెంపకకేంద్రానికి తాండవ జలాశయం నుంచి పైపుద్వారా కుండీలకు నీరు వస్తుంటుంది. ఈ పైపు పాడైంది. కొత్త పైపులైను వేయాలని భావిస్తున్నారు. కొన్ని కుండీల నుంచి నీరు వృథా అవుతోందని అరికట్టనున్నారు. ఇందుకోసం రూ.27 లక్షలు అవసరమని ప్రతిపాదించారు.

లాభాల జాఫ్రా



చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యంలో జాఫ్రా సాగు గిరిజనులకు లాభాలు తెచ్చిపెడుతోంది. ఒకప్పుడు కేవలం పెరటిమొక్కగా పంట పొలాల గట్లపైనే పెరిగే ఈ పంటకు దేశవ్యాప్తంగా గిరాకీ పెరగడంతో ప్రస్తుతం ప్రత్యేకంగా గిరిజనులు సాగుచేస్తున్నారు. మన్యంలో కొందరు రైతులు కాఫీ తోటల్లో అంతరపంటగా దీన్ని పండిస్తున్నారు. మరికొందరు తమ పొలం గట్లపై వీటిని పెంచుతున్నారు. పశువులు ఈ పంటకు హాని చేయకపోవడంతో రైతులు దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారు. రసాయన రంగుల వినియోగం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా సహజ రంగులకు డిమాండ్ పెరిగింది. దీంతో గిరిజన ప్రాంతాల్లో ఎర్రని రంగును ఇచ్చే జాఫ్రా గింజలకు ఆదరణ పెరుగుతోంది. ఈ వృక్షాలతోపాటు పూలు, కాయలు, కాయల్లోని గింజలు చూపరులను ఆకట్టుకుంటుంటాయి. తిను బండారాల్లో వినియోగించేందుకు ఈ సహజ రంగులను వినియోగిస్తుంటారు. ఇవి కాక వస్త్రాలంకరణలు, సౌందర్య సాధనాల్లోనూ ఈ గింజల రంగులను వాడుతుంటారు. గిరిజన ప్రాంతాల్లో కేజీ గింజల ధర ప్రస్తుతం రూ. 300 వరకూ ఉంది. ఏపీఎఫ్‌డీసీ జాఫ్రా ప్రత్యేకంగా సాగు చేస్తోంది. గతంలో కేజీ గింజల ధర కేవలం రూ. 70 నుంచి రూ. 100కి మించి ఉండేది కాదు. గత ఏడాది నుంచి ధర భారీగా పెరిగింది. ఉపాధి హామీ పథకంలోనూ ఈ పంటను ప్రోత్సహిస్తున్నారు.

ఆత్మరక్షణ.. ఆరోగ్యం

పాఠశాలల్లో కరాటే శిక్షణ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ఇంటి నుంచి వెళ్లిన ఆడబిడ్డ క్షేమంగా వచ్చేంత వరకు తల్లిదండ్రులకు కంగారే. పెరుగుతున్న నేరాల సంఖ్య, బాలికలు, మహిళలపై దాడులు, అఘాయిత్యాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఎక్కడికక్కడ ఆకతాయిల ఆగడాలు పెరిగియి. ఇటువంటి తరుణంలో ఆత్మ రక్షణ విద్య అమ్మాయిలకు అత్యవసరంగా మారింది. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 'రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ' అమలుకు శ్రీకారం చుట్టింది. బాలికలకు ఆత్మరక్షణ, ఆరోగ్యం కోసం కరాటే శిక్షణను 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించింది.

ఆత్మస్థైర్యం పెరుగుతుంది... కళాశాలలు, పాఠశాలల్లో ఇప్పటికే శిక్షణ ప్రారంభించాం. నేటి రోజుల్లో బాలికలకు ఆత్మ రక్షణ విద్య ఆవశ్యకత ఎంతో ఉంది. కరాటే నేర్చుకోవడం వల్ల బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఆరోగ్య సాధనకు దోహదపడుతుంది. – పాండురంగ, శిక్షకుడు, చింతపల్లి

← విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇస్తున్న శిక్షకుడు పాండురంగ

శిక్షకుల నియామకం... జిల్లాలో ప్రతి మండలానికి ఒక శిక్షకుడిని నియమించారు. వీరు పిరియడ్ ప్రకారం ఆయా పాఠశాలల్లో శిక్షణ అందజేస్తున్నారు. స్వీయ రక్షణ, అత్యవసర సమయంలో ప్రతి స్పందించేలా, దాడులను దీటుగా ఎదుర్కొనేలా మెలకువలు నేర్పిస్తున్నారు. కేవలం బాలికలకే కాకుండా పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకూ అవగాహన కల్పిస్తున్నారు. వారు నేర్చుకుని తర్వాత విద్యార్థులతో చేయించాలని ఆదేశాలు వచ్చాయి.

■ అల్లూరి జిల్లాలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఆత్మరక్షణ విద్య శిక్షణ ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. జిల్లాలోని అన్ని పాఠశాలలు, చింతపల్లి మండలంలోని ఏకలవ్య, డిగ్రీ కళాశాల, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కరాటే శిక్షకుడు పాండురంగ శిక్షణ ఇస్తున్నారు.

భారత రాజ్యాంగం మహోన్నతం

పాడేరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం మహోన్నతమైందని ఇన్‌ఛార్జి జేసీ, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. నియోజకవర్గాల స్థాయిలో జరిగిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు, పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయురాలు సూర్యకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డీఈఓ బ్రహ్మాజీరావు

4వ వర్థంతి

జననం : 18-11-1973
స్వర్గప్రాప్తి : 27-11-2021

కీ॥శే॥ శ్రీమతి యాసరపు శిరీష
M.sc, B.Ed.

నా సహధర్మచారిణి, నా అభ్యున్నతికి ఎల్లవేళలా శ్రమించి...
"భార్య" అనే పదానికి అర్థమైన మా ఇంటి దేవత...

నా కుమార్తెలకు తల్లిగా వాళ్లను ఉన్నత శిఖరాలపై నిలిచేలా చేసి, కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలూ శ్రమించి, నిర్మలమైన మనస్సుతో కుటుంబములో అందరికీ నేనున్నానని పలుకరించే అమృతమూర్తి, మా ఇంటి దేవత "శ్రీమతి యాసరపు శిరీష" దేవునిలో ఐక్యమై నేటికి 4 సం॥లు గడిచినప్పటికీ నీ మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : Dr. యాసరపు పైడిపతిరావు, M.B.B.S, D.D. M.A.I.M.S (DNB), DERMATOLOGIST
కుమార్తెలు : Dr. యాసరపు విద్యాధరి, MBBS
యాసరపు రేణుమాలి, B.Tech
మరియు బంధుమిత్రులు
RAVI SKIN CARE Visakhapatnam & Anakapalli

లెక్క.. పక్కాగా!

పంచాయతీల్లో పన్నుల వసూలుకు యాప్

రంపచోడవరం, న్యూస్‌టుడే

ఇంటి పన్నుల వసూళ్లలో అక్రమాలకు తావులేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'స్వర్ణ పంచాయతీ' అనే యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా ఆర్థిక నిర్వహణలో పారదర్శకతను పెంచడానికి నిధుల వినియోగంపై ప్రజలకు సమాచారం అందించడానికి ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. పంచాయతీల్లో ఇంటి పన్నులతోపాటు కుళాయి, వాణిజ్య, ట్రేడ్ లైసెన్సు, వివిధ వేలంపాటలు, సెల్‌టవర్ల పన్నులను గతంలో సిబ్బంది నేరుగా వసూలు చేసేవారు. అయితే వసూలు చేసిన నగదు అంతా ప్రభుత్వానికి జమ చేయకుండా కొంతమాత్రమే చెల్లించి కొంత సొమ్మును వ్యక్తిగతంగా వాడుకున్న సందర్భాలు ఇటీవల వెలుగు చూశాయి. ఈ అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త సాంకేతికత అందుబాటులోకి తెచ్చింది.

యాప్ ద్వారా ఇంటి పన్ను వసూలు చేస్తున్న డీఎల్‌పీఓ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కామరాజు

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా పంచాయతీ సిబ్బంది పన్నులను వసూలు చేస్తున్నారు. రంపచోడవరం, చింతూరు ఐటీడీఏల పరిధిలో 186 పంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటిలో ఇంటి, కొళాయి తదితర పన్నుల చెల్లింపుల్లో గతంలో నిధులు దుర్వినియోగం అయ్యేవి. గతంలో ఏజెన్సీ ప్రాంతంలో పలు మేజరు పంచాయతీల్లో వసూలు చేసిన పన్నులకు సంబంధించి సిబ్బంది రూ. లక్షల్లో అక్రమాలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ యాప్‌తో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

నిధుల దుర్వినియోగం కుదరదు... ప్రస్తుతం ఈ యాప్‌తో ఇంటి, కొళాయి తదితర పన్నులు ఎంతకట్టామనేది ఆన్‌లైన్‌లో నమోదై ఉంటుంది. ముఖ్యంగా పన్ను కట్టిన వెంటనే ఎంత చెల్లించామో వ్యక్తిగతంగా సెల్‌ఫోన్లకు మెసేజ్ వస్తుంది. దీంతో నిధుల దుర్వినియోగానికి ఆస్కారం ఉండదు. చెల్లించిన పన్నుల నగదు పంచాయతీ ఖాతాలకు జమ కావడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎంతగానో ప్రయోజనం కలుగుతోంది. – కోటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి, రంపచోడవరం

ఇంటి పన్నుల వివరాలు

మండలం	పన్ను మొత్తం
రంపచోడవరం	85,69,767
మారేడుమిల్లి	15,81,087
దేవీపట్నం	12,58,117
గంగవరం	21,48,492
అడ్డతీగల	31,24,517
వై.రామవరం	24,53,133
రాజవొమ్మంగి	31,90,123
చింతూరు	61,93,346
కూనవరం	29,43,208
వరరామచంద్రాపురం	31,65,856
ఎటపాక	88,33,39

సిరుల తల్లికి మార్గశిర శోభ

కనకమహాలక్ష్మి అమ్మవారికి వైభవంగా తొలిపూజ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న మార్గశిర మాసోత్సవాల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.01 గంటలకు తొలి గురువారం పూజలు చేశారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. 12.01 గంటలకు మొదలైన పంచామృతాభిషేకం అర్ధరాత్రి 2.30 గంటల వరకు సాగింది. రూ.10 వేల టికెట్ తీసుకున్న పలువురు భక్తులు పూజకు హాజరయ్యారు. అభిషేకం తర్వాత సహస్ర నామార్చన సేవ, స్వర్ణకవచ అలంకరణ చేశారు. రాత్రి 2.30 గంటల నుంచి సర్వదర్శనాలు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్యూలో దర్శనాలకు వెళ్తున్నారు. అర్ధరాత్రి పూజల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఆలయ ఈఓ శోభారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా ప్రత్యేకాధికారి సస్పెన్షన్

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం కస్తూర్బా విద్యాలయం ప్రత్యేకాధికారి పరిమళ, అసిస్టెంట్ కుక్‌ను జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ దినేష్‌కుమార్ సస్పెండ్ చేశారు. ఇక్కడి వసతిగృహంలో కొన్ని సరకులు బయటకు తరలించారన్న ఆరోపణలపై ఈనెల 24న సర్వశిక్షా అభియాన్ అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త డాక్టర్ స్వామినాయుడు పాఠశాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో ప్రత్యేకాధికారి విధులకు గైర్హాజరవడం, బియ్యం ఉండాల్సిన దానికంటే అధికంగా, వేరేగా ఉండటాన్ని గుర్తించారు. దీనిపై విద్యార్థినులు, అక్కడి సిబ్బందిని విచారించారు. అంతకు ముందు ఏజీసీడీఓ ఎం.కవిత విచారించిన సంగతి తెలిసిందే.

(c) eenadu

నాటువైద్యంతో చేటు

హుకుంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తోందని, నాటు వైద్యం, పసర మందులు వాడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని డీఎంహెచ్‌వో కృష్ణమూర్తినాయక్ పేర్కొన్నారు. హుకుంపేట, ఉప్ప ఆసుపత్రులను బుధవారం సందర్శించి వైద్యసేవలపై ఆరా తీశారు. రికార్డులు, మందుల నిల్వలు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ప్రసూతి గదులు అపరిశుభ్రంగా ఉండటంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రులు నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గర్భిణులు ప్రసవ తేదీకి వారం రోజుల ముందే వసతిగృహంకు రావాలని కోరారు. పిల్లలకు సకాలంలో వేయించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యాధికారులు సౌజన్య, అచ్యుత్ పాల్గొన్నారు.

ఉప్ప ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కృష్ణమూర్తినాయక్

జలకాలాటలో జరభద్రం

అత్యుత్సాహంతో మృత్యువాత పడుతున్న యువత

నక్కపల్లి, న్యూస్‌టుడే

అలల హోరు, జలపాతాల సవ్వడులు, నదీ ప్రవాహాలు ఇవన్నీ యువతను ఆకర్షించేవే. ఈ సందడిలో యువత అత్యుత్సాహం చూపుతూ ప్రమాదాలను గుర్తించలేక మృత్యువును కొని తెచ్చుకుంటున్నారు. తద్వారా ఆయా కుటుంబాల్లో తీరని వేదన మిగుల్చుతున్నారు.

» రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఒక్కరోజే వివిధ నీటి ప్రమాదాల్లో 11 మంది మృత్యువాత పడ్డారు. వీరంతా యువకులే. ఇందులో ఉమ్మడి విశాఖ జిల్లాలో జరిగిన ప్రమాదాల్లోనే అయిదుగురు ఉన్నారు.

ఏడాది కాలంలో దాదాపు 30 మంది వరకు బీచ్ ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు. వరహా, శారదా తదితర నదుల్లో మునిగి మరో 20 మంది వరకు మరణించినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లాలోని నదీ, సముద్రతీర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాల్లో ఏటా పదుల సంఖ్యలో మరణిస్తున్నారు. నిన్నటి వరకు కార్తికమాసం సందడి, ఇప్పుడు శీతాకాలం విహారం పేరిట నదులు, జలాశయాలు, సముద్రతీర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో స్నానాలు చేస్తున్నప్పుడో.. సెల్ఫీలు దిగుతున్నప్పుడో నీట మునిగిపోతున్నారు. ఆనందాన్ని తీయని జ్ఞాపకంగా మిగుల్చుకోడానికి బదులు తీరని విషాదంగా మార్చుకుంటున్నారు.

సముద్రంలో చిన్నారుల స్నానాలు

▸▸ సముద్ర తీరాల్లో పోలీసులు గస్తీ ఉంటున్నా, మత్స్యకారులు హెచ్చరిస్తున్నా వాటిని యువత పట్టించుకోవడం లేదు.

▸▸ ప్రధానంగా తీరంలో అలలు తిరిగి వెళ్లే క్రమంలో అలల ఉద్ధృతి పెరిగి రిప్ కరెంట్ ఏర్పడుతుంది. ఇందులో చిక్కుకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే

▸▸ నదుల్లో ఇసుక తవ్వకాలు జరిగి గుంతలు ఉంటాయి. జలాశయాల్లో ఒడ్డు నాచు పట్టి ఉంటుంది. ఇలాంటి చోట్ల లోనికి దిగకపోవడమే మంచిది.

ప్రమాదమని తెలిసీ...

జిల్లాలో రేవుపోలవరం, తంతడి, వాడపాలెం, సీతపాలెం, తిక్కవానిపాలెం, పెంటకోట, పాల్మన్‌పేట, రాజానగరం సముద్రతీరాలు ఆహ్లాదంగా ఉండటంతో ఎక్కువ పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడి ప్రమాదకర ప్రాంతాలున్నాయని విషయం తెలిసినా పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా ఉంటూ ప్రాణాలను కోల్పోతున్నారు.

▸▸ ఇక్కడి తీరాల్లో రాళ్లు ఉండటంతో కొందరు గాయపడి మరణిస్తుండగా, ఒడ్డునే లోతుగా ఉండటంతో అలల తాకిడిలో చిక్కుకుని మరికొందరు మృతి చెందుతున్నారు.

శాశ్వత హెచ్చరిక బోర్డులు

పిక్నిక్‌కు వెళ్లినచోట స్నానం చేయాలనుకోవడం సహజం. అక్కడి పరిస్థితులను స్థానికుల ద్వారా అడిగి తెలుసుకుని ముందుకు వెళ్లడం మంచిది. ప్రధానంగా యువత ఇలాంటి చోట్ల మద్యం తాగి స్నానానికి దిగుతారు. ఇదే ముప్పు అని గుర్తించాలి. వీరు ఇంట్లో వారి కోసం ఓ క్షణం ఆలోచించాలి. తమ పిల్లలు బయటకు వెళుతుంటే తల్లిదండ్రులు మంచి, చెడు చెప్పాలి. ప్రమాదకర ప్రాంతాల్లో శాశ్వత హెచ్చరిక బోర్డులు పెట్టిస్తున్నాం. వారాంతాల్లో మా సిబ్బందితోపాటు మెరైన్ ఉద్యోగులు పహారా ఉంటున్నారు. దీంతోపాటు మైకు ద్వారా హెచ్చరికలు, డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేయిస్తాం.



– పి.శ్రీనివాసరావు, డీఎస్పీ, నర్సీపట్నం

నల్లరాయి క్వారీ తనిఖీ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: సింగర్భ పంచాయతీ జి.నిట్టాపుట్టులోని నల్లరాయి క్వారీని జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి యం.ఆనంద్, విజయనగరం ప్రాంతీయ నిఘా విభాగం అసిస్టెంట్ జియాలజిస్ట్ మల్లేశ్వరరావు బుధవారం తనిఖీ చేశారు. ఇటీవల నల్లరాయి క్వారీ అక్రమం అంటూ వచ్చిన ఆరోపణలపై స్పందించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. ముందుగా దీనికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పాత క్వారీని 2021 సంవత్సరంలోనే పూర్తిగా మూసివేసినట్లు గుర్తించామని తెలిపారు. పాత క్వారీకి సంబంధించిన బకాయిలు కోర్టు, ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిన తరువాత 2024లో కొత్త క్వారీ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనుమతుల మేరకు 1.63 హెక్టార్లలో కొంత మేర మాత్రమే తవ్వకాలు జరిగాయని చెప్పారు. పరిమితికి మించి తవ్వకాలు జరిపితే చర్యలు చేపడతామని హెచ్చరించారు. వీఆర్‌వో సింహాచలం పాల్గొన్నారు.

క్వారీని పరిశీలిస్తున్న జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి ఆనంద్ తదితరులు

మార్కెటింగ్‌పై అవగాహన అవసరం

హుకుంపేట, న్యూస్‌టుడే: కాఫీ రైతులు సేంద్రియ సాగు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కాఫీ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ మురళీధర పేర్కొన్నారు. చిట్టంపాడు గ్రామంలో అల్లూరి జిల్లా కృషి ఉద్యమి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వార్షిక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాఫీ రైతులు మార్కెటింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్, కంపెనీ సభ్యులు రమేష్, మహిమ తదితరులు పాల్గొన్నారు.

చిట్టంపాడులో కాఫీ రైతులతో మాట్లాడుతున్న ప్రతినిధులు

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: పెదగెద్దాడ పంచాయతీ పెదపాడు గ్రామంలోని, రంప పంచాయతీ చెరువుపాలెం గ్రామంలో మంజూరైన నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు బుధవారం కూటమి నేతలు శంకుస్థాపన చేశారు. సింహాచలం, బాపిరాజు మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రూ. 12 లక్షల చొప్పున రెండు భవనాలకు రూ. 24 లక్షలు మంజూరయ్యాయన్నారు. సర్పంచి వడగల ప్రసాద్, కూటమి నాయకులు ముర్ల అన్నవరం, కొడె రవిబాబు, నాగన్నదొర, బాలురెడ్డి, డీఈ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పథకం ప్రారంభం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: సుంకరమెట్ట పంచాయతీ కిన్నంగుడ, కె.బెడ్డగుడ గ్రామాల్లో తాగునీటి పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. శారదా ట్రస్టు, దివిస్ ల్యాబొరేటరీ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఈ తాగునీటి పథకాన్ని దివిస్ ల్యాబొరేటరీ జీఎం వై.కోటేశ్వరరావు, ఆయా సంస్థల ప్రతినిధులు బుధవారం ప్రారంభించారు. 150 కుటుంబాలకు జలధార పేరుతో నీరు అందుతుందని వారు తెలిపారు. సుంకరమెట్ట సర్పంచి చిన్నబాబు, శారదా ట్రస్టు, దివిస్ ల్యాబొరేటరీ సంస్థ ప్రతినిధులు చిన్నంనాయుడు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పథకం ప్రారంభోత్సవంలో సంస్థ సభ్యులు, గ్రామస్థులు

బాధిత కుటుంబానికి యూటీఎఫ్ సాయం

సాయం అందజేస్తున్న ఏజెన్సీ డీఈవో, ఎంఈవోలు, యూటీఎఫ్ నాయకులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వై.రామవరం మండల విద్యాశాఖాధికారి కె.తాతబ్బాయి దొర కుటుంబాన్ని బుధవారం రాజవొమ్మంగి మండల ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య నాయకులు పరామర్శించారు. ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, రాజవొమ్మంగి ఎంఈఓలు సత్యనారాయణ దొర, సూరయ్యరెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, శ్రీను, జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు, బొజ్జియ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని నియమించరూ!

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మొండిగెడ్డ పంచాయతీ కొండపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక పిల్లలకు విద్యాబోధన జరగడం లేదని ఎంపీపీ బోయిన కుమారి, స్థానిక తెదేపా నాయకులు అడపా సత్తిబాబు తెలిపారు. ఈ పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నెల రోజుల కిందట పదవీవిరమణ చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.

కొండపల్లి పాఠశాలలో పిల్లలతో తెదేపా నాయకులు, గ్రామస్థులు

తమన్న దొర పేరును పరిశీలించాలి

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ప్రకటించడం హర్షణీయమని, అయితే జిల్లాకు తమన్న దొర పేరును పరిశీలిస్తే బాగుంటుందని ఆదివాసీ జేఏసీ డివిజన్ ఛైర్మన్ నరేశ్ పేర్కొన్నారు. ఆదివాసీల కోసం ప్రభుత్వం జిల్లా ఏర్పాటుపై ఐటీడీఏ వద్ద బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేకంగా ఆదివాసులకు జిల్లాను ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. మన్యంలో నూరు శాతం ఉద్యోగాలపై ప్రత్యేక చట్టాన్ని కల్పించి, రానున్న డీఎస్సీని ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని పేర్కొన్నారు. నాయకులు సాయిబాబు, రామకృష్ణ, సీతారామయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ ఎదుట మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

గొల్లగట్టలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎటపాక, న్యూస్‌టుడే: గుండాల పంచాయతీ గొల్లగట్ట గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ చింతూరు పీఓకి గ్రామస్థులు బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని మినీ అంగన్‌వాడీ కేంద్రం భవనం పూర్తిగా నిర్మించకపోవటంతో ప్రస్తుతం పక్కన ఉన్న రేకుల షెడ్డులో నడిపిస్తున్నారన్నారు. గ్రామానికి వెళ్లే దారిలో భారీ గుంతలు ఏర్పడ్డాయని,, విద్యుత్తు తీగలు వాహనాలకు తగిలేటట్టు చాలా కిందకు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించాలని పీవోను కోరారు. పీవోకి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆదివాసీ నాయకులు బుద్ధుల భద్రయ్య, పెనుబల్లి భీష్మారావు, కల్లూరి వెంకటరావు తదితరులు ఉన్నారు.

ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు!

- ఆటోనగర్ ఆర్‌వోబీ నిర్మాణానికి ఆటంకాలెన్నెన్నో
- అనుకూలంగా ప్రస్తుత పరిస్థితులు

న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్)

రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక వాడగా విశాఖ ఆటోనగర్ గుర్తింపు పొందింది. ఎన్నో రకాల పరిశ్రమలు, కంపెనీలు ఇక్కడున్నాయి. పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కంపెనీల వాహనాలు, సమీప 40 గ్రామాలు, కాలనీల ప్రజల రాకపోకలకు 'డి.బ్లాక్' కీలకం. అయితే ... ఇక్కడున్న 'రైల్వే లైన్ క్రాసింగ్'తో గంట గంటకూ ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు.

★ ఒక్కసారి గేటు పడితే సుమారు 20 నిమిషాలపాటు నిరీక్షణ తప్పదు. ఈ సమస్య పరిష్కారానికి ఇక్కడ పైవంతెన' నిర్మించటానికి పూనుకోగా... ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. కూటమి పాలకులు దృష్టిసారించడంతో కొన్నాళ్లుగా పనులు వేగమందుకున్నా ఆటంకాలొచ్చాయి. వాటినీ పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. పనులు పూర్తిస్థాయిలో చేయటానికి ఇదే చాలా అనువైన సమయం. ఇప్పుడు కనుక పాలకులు పట్టించుకోకపోతే మరి కొన్నాళ్లు జనానికి ఇక్కడ నరకం తప్పదనే ఆవేదన వ్యక్తం అవుతోంది.

అవరోధాలు ఇలా..

1 2024 ఫిబ్రవరి 23: వైకాపా హయాంలో భూమి పూజ జరిగింది. గుత్తేదారు వచ్చినా వ్యక్తిగత కారణాలతో కొంత కాలం పనులు ప్రారంభం కాలేదు.

2 కూటమి హయాంలో: గత ఏడాది సెప్టెంబర్‌లో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ప్రారంభమైనా కొన్ని అడ్డంకులు రాగా... ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవ తీసుకున్నారు. అవి తొలగి నవంబర్‌లో భారీ గోతులు తవ్వి స్తంభాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరికి ఇరువైపులా స్తంభాల నిర్మాణం దాదాపు పూర్తయింది.

3 తరచూ వర్షాలతో పనులు నత్తనడకన సాగాయి.

4 ఆర్‌వోబీ నిర్మాణానికి అడ్డంగా ఉన్న స్తంభాల తొలగింపునకు విద్యుత్తు అధికారులను పారిశ్రామికవేత్తలు సంప్రదించారు. దాదాపు రూ. 60లక్షలు చెల్లించాలన్నారు. కొన్నిరోజులు జాప్యం అయినా డబ్బులు కట్టేందుకు ముందుకొచ్చారు. అయితే.. భూగర్భ విద్యుత్తు మార్గాల నిర్మాణం ఆటోనగర్‌లోనే ప్రారంభించడంతో రుసుం లేకుండానే విద్యుత్తు తీగలు, స్తంభాలు తొలగించేందుకు అవకాశం ఏర్పడింది. వాటిని తొలగించే వరకూ పనులు ఆగాయి.

5 స్తంభాలు తొలగింపు తరువాత పనులు ప్రారంభమైనా వేగమందుకోలేదు.

6 గతంలో గేటు పడితే సమీపంలోని చిన్న అండర్ బ్రిడ్జి లోనుంచి ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించేవారు. ఇటీవల రైల్వే ట్రాక్ విస్తరణ నేపథ్యంలో ఆ బ్రిడ్జిని మూసేశారు.

7 తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని స్థానికులు కొందరు డిమాండ్ చేయడంతో పనులు కొంత కాలం ముందుకు సాగలేదు. ఇటీవల ఆ సమస్యా పరిష్కారమైంది.

నిర్మిస్తున్న ఆర్‌వోబీ

పదేళ్ల క్రితం: రైల్వే పరంగా వంతెన నిర్మాణం పూర్తయింది.

అటూ, ఇటూ: రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో అనుసంధాన మార్గాలు పూర్తి కాలేదు.

రైల్వేగేటు వద్ద ఆగిపోయిన వాహనాలు

ప్రస్తుత పరిస్థితుల్లో పనులు చిత్తశుద్ధితో చేస్తే, అధికారులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేస్తే ఐదు నెలల్లో ఆర్‌వోబీ పూర్తి కావొచ్చని సమాచారం.

8 'ఐలా' ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పూనుకోగా: కేంద్ర ప్రభుత్వం 'సేతుబంధు' పథకంలో రూ.17.23కోట్లు కేటాయించింది.

సేవలు సద్వినియోగం చేసుకోండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సమాజంలోని అందరికి న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) షియాజ్‌ఖాన్ సూచించారు. న్యాయ దినం సందర్భాన్ని పురస్కరించుకొని కోర్టుభవనాల సముదాయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇతర న్యాయమూర్తులు రోహిత్, శ్రీభరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

కార్మిక హక్కులు నిర్వీర్యం

రంపచోడవరంలో కార్మికుల నిరసన

పాడేరు, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలని పాడేరులో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సుందరరావు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో కార్మికులు సాధించుకున్న హక్కులు, ప్రయోజనాలను తొలగించి ఈ కోడ్‌లను పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా రూపొందించారని ఆరోపించారు. 12 గంటల పనివిధానంతో ఎవరికి లాభమని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు, కార్మికులు చిట్టిబాబు, ముత్యాలమ్మ, రాజేశ్వరి, జ్ఞానమ్మ, లక్ష్మి, ముఠా కార్మికుల సంఘం నాయకులు సూరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్, వాణిశ్రీ డిమాండ్ చేశారు. లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేడ్కర్ కూడలి వరకు కార్మికులు నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులను కాపాడటానికి భాజపా ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసి సాధించుకొన్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందన్నారు. నోటిఫై చేసిన లేబర్ కోడ్‌ల ఉత్తర్వుల కాపీలు దహనం చేశారు. సీఐటీయూ నాయకులు పాయం సీతారామయ్య, కంభం శాంతిరాజు, రామరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రామలక్ష్మి, సిరిమల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

అనంతగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మరదగుడ గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. పంట పొలాలను పరిశీలించారు. సాగుఖర్చుల పెరుగుదల, వర్షాభావం, ఎరువుల కొరత, నీటి సమస్యలు వంటివి శ్రావణ్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు ఖాతాల్లో జమ అవుతున్నాయని వివరించారు. జీసీసీ గరిష్ఠంగా కాఫీ కిలోకు రూ.450 ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏఓ రంగారావు, తెదేపా మండలాధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నరేంద్ర, రాష్ట్ర కార్మిక బోర్డు డైరెక్టర్ జోగులు, లక్ష్మణ్, సుందర్‌రావు, మట్టం శ్యామ్, బుజ్జిబాబు, ఆనంద్, జనసేన నాయకుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

మరదగుడలో రైతులతో మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

గంగవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే మన్యం మరింత అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు కుంజం సిద్ధు, తీగల ప్రభ, కనిగిరి రాంబాబు, అర్జున్ బుధవారం అన్నారు. ప్రతిపక్ష హోదాలో పర్యటించినపుడు చంద్రబాబు దృష్టికి రంపచోడవరం నియోజకవర్గంలో గిరిజనులు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని కూటమి నాయకులు వివరించారన్నారు. అప్పట్లో ఆయన ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పోలవరం జిల్లాగా ప్రకటించడం హర్షణీయమని పేర్కొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పరిశీలకులు దెబోసిస్ పట్నాయక్ పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సతక బుల్లిబాబు అధ్యక్షతన బుధవారం రంపచోడవరంలో సమావేశం జరిగింది. దిల్లీ నుంచి విచ్చేసిన పట్నాయక్ మాట్లాడుతూ గతంలో పార్టీలో ఉన్న నాయకులను తిరిగి పార్టీలోకి చేర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దేశ భవిష్యత్తుకు బలమైన నాయకులు రాహుల్‌గాంధీ మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం, అడ్డతీగల, గంగవరం మండలాలకు పార్టీ అధ్యక్షులుగా నక్కా బాలశివరామకృష్ణ, దంగేటి సత్తిబాబు, ఎన్.దుర్గాప్రసాద్‌లను నియమిస్తున్నామని దీనికి సంబంధించిన నియామక పత్రాలను అందజేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యురాలు పల్లాల రామలక్ష్మి, సర్పంచి చిలకల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు దెబోసిస్ పట్నాయక్

మూడో యువకుడి మృతదేహం లభ్యం

దేవరాపల్లి, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో బోటు బోల్తా ఘటనలో గల్లంతైన దెబర రమేష్ (18) మృతదేహం బుధవారం లభ్యమైంది. దీంతో ఈ ఘటనలో గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమైనట్లేనని అధికారులు చెబుతున్నారు. అటవీ సంపద అక్రమ రవాణాను అరికట్టడానికి వెళ్లిన జీనబాడుకు చెందిన నలుగురు బోటు ప్రమాదానికి ఆదివారం గురయ్యారు. వారిలో ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో ఈ మూడు కుటుంబాలకు తీరని శోకం మిగిలింది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం తెలియగానే ఘటనా స్థలానికి చేరుకున్న రెవెన్యూ, అటవీ, పోలీసుశాఖకు చెందిన అధికారులు ఆదివారం నుంచి బుధవారం వరకు జీనబాడులోనే మకాం వేశారు. గంజాయి జీవన్‌కుమార్ మృతదేహం ఆరోజే బయటపడగా, మిగతా ఇద్దరు గాలి అప్పారావు, దెబర రమేష్ ఆచూకీ కోసం ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు చెందిన 23 మంది తీవ్రంగా గాలించి మృతదేహాలను గుర్తించారు.

JOBS

ఉచిత శిక్షణ, భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు. గాజువాకలో. అర్హత: 10 ఆపైన. వయసు: 18-30. Contact: 9573366622, 9959617457.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎంవీపీ పోలీసుస్టేషన్ సీఐ ప్రసాద్ తెలిపారు. హుకుంపేట మండలం రాప గ్రామానికి చెందిన శోభ నందిని (19) మద్దిలపాలెంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ వి.ఎస్.కృష్ణా కళాశాలలో బీఎస్సీ చదువుతోంది. బుధవారం తన గదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారం

పాడేరు, న్యూస్‌టుడే: గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ శ్రీపూజ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పాడేరు డివిజన్ రెవెన్యూ అధికారులతో సహాయ కలెక్టర్ సాహిత్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. అర్జీదారులతో మాట్లాడి సమస్యను వివరించి పరిష్కరించాలని పేర్కొన్నారు. తహసీల్దార్ పరిధిలో కళాశాలలు, పాఠశాలల పిల్లలకు సంబంధించిన కుల తదితర ధ్రువీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని చెప్పారు. మీకోసంలో అర్జీలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి వి.ఎస్.లోకేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

గంగవరం, న్యూస్‌టుడే: బాల్యవివాహాలకు దూరంగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో బాలికలకు అవగాహన కల్పించాలని జడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం బేటీ బచావో.. బేటీ పఢావో కార్యక్రమాన్ని సీడీపీవో సుచరిత ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లను చదివిద్దాం అంటూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంఈవో మల్లేశ్వరరావు, వైద్యాధికారిణి భావన, సీడీపీవో ఆదిలక్ష్మి, ఏపీఎం అప్పలకొండ, ఏపీఎఫ్ హేమమాధురి తదితరులు బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులకు, ఐసీడీయస్ సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్సీలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం

నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా శివప్రసాద్

గంగవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ (తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్) అధ్యక్షుడిగా గంగవరం మండలం నెల్లిపూడికి చెందిన ఎం.శివప్రసాద్‌ను నియమించినట్లు తెదేపా మండలాధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ బుధవారం తెలిపారు. ఎం.శివప్రసాద్ మాట్లాడుతూ శక్తి వంచనలేకుండా పార్టీలో తనవంతు బాధ్యతలను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. నాయకులు అర్జున్, రాంబాబు, ప్రకాశ్, పలువురు కార్యకర్తలు శివప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

శబరిమలకు మాలధారుల పయనం

గంగవరం, న్యూస్‌టుడే: పాతగంగవరం, కొత్తగంగవరం గ్రామాల్లో అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు ఇరుముడులతో బుధవారం శబరిమల పయనమైనారు. ఉదయం నుంచి స్థానిక రామాలయం వద్ద గురుస్వాముల ప్రత్యేక పూజ కార్యక్రమాలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించి ఇరుముడులు నెత్తిన ధరించారు. గురుస్వాములు వాడపల్లి శేషాచార్యులు, వీరబాబు పాల్గొన్నారు.

ఇరుముడులతో స్వాములు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	100	98
లైవ్	127	118
డ్రెస్డ్	184	206
స్కిన్‌లెస్	210	216

(c) eenadu

బోరు పనుల ప్రారంభం

స్పందనకు వందనం

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట పశువైద్య ఆసుపత్రి వీధిలో తాగునీటి సమస్యపై 'ఈనాడు'లో మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన వచ్చిన వార్తకు అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ స్పందించారు. ఈ వీధిలో బోరు పనులకు ఎంపీపీ రాజుబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగదీష్, సర్పంచి పూర్ణిమ, వైస్ ఎంపీపీ కొండలరావు, ఎంపీటీసీ సభ్యురాలు రమ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
పాడేరు 89853 66570
అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

శంకుస్థాపనలో ఎంపీపీ, నాయకులు

అంబులెన్సులో ప్రసవం

కొయ్యూరు, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం డి.చోడవరం గ్రామానికి చెందిన గర్భిణి పొత్తూరు రామలక్ష్మి మంప పంచాయతీలోని తల్లిదండ్రుల వద్దకు ఇటీవల వచ్చింది. పురిటినొప్పులతో బాధపడుతున్న ఆమెను రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. బీపీ ఎక్కువగా ఉండటంతోపాటు ఎదురుకాళ్లు కాన్పు కావడంతో స్థానిక వైద్య సిబ్బంది నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి సిఫార్సు చేశారు. 108 అంబులెన్సులో బుధవారం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో పిట్టాచలం సమీపంలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. అంబులెన్సును రోడ్డు పక్కనే నిలిపి సీహెచ్‌డబ్ల్యూ రత్నకుమారి, ఈఎంటీ కొండలరావు, పైలట్ వినోద్‌లు పురుడు పోశారు. ఆడబిడ్డకు ఆమె జన్మనిచ్చింది. వైద్యసేవల కోసం తిరిగి రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తీసుకొచ్చారు.

పాఠం వింటూ.. పైకి చూస్తూ

జి.మాడుగుల, న్యూస్‌టుడే

మన్యంలోని పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వర్షాలకు తడిచి బీటలు వారి కూలిపోతున్నాయి. గతంలో పలు మండలాల్లో పాఠశాల భవనాలు కూలిన ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. జి.మాడుగుల మండలంలో 203 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 13 భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. 25 చోట్ల భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

వట్టివెగిసలో విద్యార్థులు, తల్లిదండ్రుల నిరసన

ఒరిగెలపాలెంలో శిథిల భవనం కింద చదువుతున్న విద్యార్థులు

» సొలభం పంచాయతీ వట్టివెగిసా పాఠశాల భవనం కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. ఇటీవల సర్పంచి హనుమంతరావు భవనాన్ని పరిశీలించారు. స్లాబు పెచ్చులూడి, గచ్చు శిథిలమై ఉండడాన్ని గమనించారు. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న భవనానికి మరమ్మతులు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలిపారు.

» గెమ్మెలి పంచాయతీ ఒరిగెలపాలెంలో భవనం పూర్తిగా శిథిలమైంది. శిథిలమైన బడి భవనం కింద కూర్చొని ప్రమాదకరంగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే అధికారులు బాగు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇటీవల ఘటనలు

✦ జి.మాడుగుల మండలం పాలమామిడి పంచాయతీ వనబంగిపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం గత నెల 2న అర్ధరాత్రి కుప్పకూలిపోయింది. విద్యార్థులు దసరా సెలవుల్లో ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ✦ జి.మాడుగుల మండలం కుంబిడిసింగి పంచాయతీ వెన్నెల గ్రామంలో పాఠశాల భవనం ఐదేళ్ల కిందట కూలిపోయింది. వేసవి సెలవుల్లో ఇలా జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

17 భవనాలు మంజూరయ్యాయి

జి.మాడుగుల మండలంలో 17 నూతన పాఠశాల భవనాలు మంజూరయ్యాయి. శిథిలావస్థకు చేరుకున్న వాటి స్థానంలో వీటిని నిర్మిస్తాం. మరమ్మతులకు గురైన వాటిని బాగుచేయిస్తాం. నూతన భవనాలు నిర్మించేందుకు ఎస్ఎస్ఏ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – సీహెచ్ బాబూరావు, విద్యాశాఖాధికారి, జి.మాడుగుల

సిబ్బంది కొరత తీర్చరూ..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. సకాలంలో పనులు జరగక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపీడీఓతోపాటు సీనియర్ అసిస్టెంటు, ఈఓఆర్డీ మాత్రమే ఉన్నారు. సిబ్బంది లేకపోవడంతో పనులు సకాలంలో జరగడం లేదని ఓ అధికారి పేర్కొన్నారు. జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి సిబ్బందిని నియమించి అభివృద్ధి పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

ఎటపాక ఎంపీడీఓగా విజయదత్తు

ఎటపాక: ఎటపాక ఎంపీడీఓగా **ఎన్.విజయదత్తు** బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 19న మంగళవారం ఉత్తర్వులు జారీచేయగా 26న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

సారె ఊరేగింపు

మాడుగుల గ్రామీణం: మాడుగులలో గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు ఘనంగా జరిగింది. కాలనీవాసులు గౌరీపరమేశ్వరులకు పలురకాలు పిండి వంటకాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన

కొయ్యూరు, న్యూస్‌టుడే: బ్యాంకులలో జరిగే నగదు జమ, విత్‌డ్రా, ఫిక్స్‌డ్ డిపాజిట్స్, బీమా, రుణ సదుపాయం తదితర విషయాలపై స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజర్ గణేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక పీఎంశ్రీ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల 9, 10 తరగతుల విద్యార్థులను ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా గ్రామీణ బ్యాంకుకు తీసుకెళ్లారు. వి.టి. ఎం.శ్యామ్ మహేష్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ భాను ప్రకాశ్, క్యాషియర్ అనిల్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

రంపచోడవరం, న్యూస్‌టుడే: కిసాన్ మోర్చాకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దారుణమని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కుంజా దూలయ్య, ఏపీ రైతుకూలీ సంఘం నాయకులు మంజం జోగారావు పేర్కొన్నారు. రైతు, కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న విధానాలపై దేశవ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం రంపచోడవరంలో నిరసన ర్యాలీ చేపట్టారు. సర్పంచి వెల్ల విజయ, ఏఐకేఎంఎస్ నాయకులు బాబుదొర పాల్గొన్నారు.

శబరిమలకు బస్సులు ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి డిపో నుంచి శబరిమల యాత్ర కోసం బస్సులను సిద్ధం చేశామని డీపీటీఓ పద్మావతి, డిపో మేనేజర్ హనుమన్న తెలిపారు. అనకాపల్లి డిపో నుంచి శబరిమలకు బస్సులను బుధవారం నుంచి ప్రారంభించారు. శబరిమలతో పాటు మార్గమధ్యంలో యాత్రికులు కోరినవిధంగా పలు పుణ్యక్షేత్రాల సందర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

అనంతగిరి (గ్రామీణం), న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. బాధిత కుటుంబాలకు అరకులోయ సీఐ హిమగిరి బుధవారం రూ.5 వేల చొప్పున సొంతంగా ఆర్థికసాయం చేశారు. తెదేపా గ్రామ కమిటీ సభ్యులు సురేష్, గ్రామస్థులు, దేవరాపల్లి ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేస్తున్న సీఐ

వసతిగృహం ప్రారంభించాలని వినతి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వసతి గృహం ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వసుబాబు, రామన్న కోరారు. అరకులోయలోని ఏటీడబ్ల్యూఓ వెంకటరమణకు బుధవారం వినతిపత్రం అందజేశారు. నూతన కళాశాల భవనం అందుబాటులోకి తెచ్చి ఏడాది పూర్తయినా వసతి గృహం ప్రారంభించకపోవడంతో 400 మంది పైగా విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భోజన వసతి కల్పించాలని కోరారు.

ఏటీడబ్ల్యూఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దారుణంగా దారి

ముంచంగిపుట్టు నుంచి రూఢకోట, కుమడ వెళ్లే రహదారి ఛిద్రమైంది. రోడ్డు నిర్మించి పదేళ్లు గడవక ముందే గుంతలమయంగా తయారైంది. వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గంజిగెడ్డ, కాంగువీధి, నందిమెట్ట, కరిముఖిపుట్టు, రకాసీరాయి, ఏనుగులోవ తదితర చోట్ల గుంతలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కరిముఖిపుట్టు, రూఢకోట, బాబుసాల, కుమడ, బూసిపుట్టు, కొరవంగి, జామిగుడ, గిన్నెలకోట, ఇంజరి తదితర పంచాయతీలకు చెందిన 80 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ఈ రోడ్డును బాగు చేయించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

ముంచంగిపుట్టు- రూఢకోట రోడ్డు దుస్థితి ఇదీ..

చెంతనే సేవలందేలా!

గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు.. విద్య, వైద్యం, పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం బహుళ ప్రయోజన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రంతోపాటు ప్రాథమిక పాఠశాలకు వసతి కల్పించే విధంగా ఈ భవన నిర్మాణాలు చేపట్టారు. పీఎంజన్‌మన్‌లో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో భవనం నిర్మించేందుకు రూ.60 లక్షలు కేటాయించారు. ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో 13 గ్రామాల్లో ఈ భవనాలు నిర్మిస్తున్నారు. నందిమెట్ట, మెరకచింత, అడర్లాడి, బర్రెంగుల, బురదగుంట, దొరగుడ, సరియాపల్లి తదితర గ్రామాల్లో ఈ భవనాల నిర్మాణాలు చేపట్టారు. నందిమెట్టలో నిర్మించిన భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. నీటిసదుపాయం కల్పించి మరుగుదొడ్ల నిర్మించారు. త్వరలో వీటిని ప్రారంభిస్తామని గిరిజన సంక్షేమశాఖ ఏఈ రాముడు తెలిపారు. – న్యూస్‌టుడే, ముంచంగిపట్టు

నందిమెట్టలో నిర్మించిన భవనం

పంట పండింది!

తుంబ్రుంగుడలో కాపుకొచ్చిన కాఫీ పండ్లు

మన్యంలో ఈఏడాది కాఫీ దిగుబడి ఆశాజనకంగా ఉందని గిరిరైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాఫీ దిగుబడి బాగున్నా.. బెర్రీబోరర్ ప్రభావంతో డుంబ్రిగుడ, అనంతగిరి, అరకులోయ మండలాల పరిధిలో కాఫీ కొనుగోలుకు జీసీసీ విముఖత చూపింది. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందని గిరిరైతులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

కులమతాలకు అతీతంగా రాజ్యాంగం

రంపచోడవరంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

రంపచోడవరం, గంగవరం, న్యూస్‌టుడే: కులమతాలకు అతీతంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ✦ రంపచోడవరంలో మాలమహాసభ రాష్ట్ర కార్యదర్శి మాదే రామచంద్రరావు, వరప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో బోధనోపకరణాల ప్రదర్శమేళా ఏర్పాటుచేశారు. ఎంఈవో టి.మల్లేశ్వరరావు, ఎంపీడీవో వై.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు, ఎటపాక, న్యూస్‌టుడే: చింతూరు ఐటీడీఏలో ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత సంఘం ఆధ్వర్యంలో చింతూరులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. న్యాయవాది సత్యనారాయణ, సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేశ్ పాల్గొన్నారు. తోటపల్లి ఆదిత్య పాఠశాల ఆవరణలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

వరరామచంద్రాపురం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: వీఆర్‌పురంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంపీడీవో ఇమ్మానుయేల్, చిన్నమట్టపల్లి సర్పంచి పిట్టా రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజవొమ్మంగి మండలంలోని పాఠశాలల్లో వేడుకలు జరిగాయి.

పాడేరు, చింతపల్లి: కలెక్టరేట్‌లో ఇన్‌ఛార్జి జేసీ తిరుమణి శ్రీపూజ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి డీఆర్‌ఓ అంబేడ్కర్, ఆర్డీఓ లోకేశ్వరరావు పాల్గొన్నారు. చింతపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సీతామహలక్ష్మి, ఎంపీపీ అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

కొయ్యూరు, ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయం, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలతోపాటు పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాదరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ పాల్గొన్నారు. ముంచంగిపుట్టులో అంబేడ్కర్ ఆశయసాధన కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. శంకరరావు పాల్గొన్నారు.

సీలేరు, చింతపల్లి గ్రామీణం: సీలేరు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శంకర్రావు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. చింతపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం రామరాజుపడాల్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈవోలు ప్రసాద్, బోడంనాయుడు హాజరయ్యారు.

పెదబయలు, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: పెదబయలులోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో మాక్ అసెంబ్లీ ఏర్పాటుచేశారు. ప్రధానోపాధ్యాయులు పండన్న పాల్గొన్నారు. జీకేవీధి, ఆర్వీనగర్, పెదవలస, రింతాడ, జర్రెల గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలతోపాటు కస్తూర్బాగాంధీ, ఏకలవ్య విద్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవం జరిగింది.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లవరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపల్స్ చలపతిరావు, నాయక్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.

వై.రామవరం, న్యూస్‌టుడే: వై.రామవరం జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మానవ హక్కుల కమిషన్ ఇన్‌ఛార్జి కోదండ వాసవి, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అరకులోయలో ప్రతిజ్ఞ చేస్తున్న మండల పరిషత్ సిబ్బంది

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

జీకేవీధి ఏపీఆర్ కళాశాలలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: స్థానిక గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో గార్డెన్ పార్టీ బుధవారం సందడిగా నిర్వహించారు. విద్యార్థినులు ఉల్లాసంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఎంపీడీవో రమణబాబు, ఎస్సై సురేష్, ప్రిన్సిపల్స్ వరలక్ష్మి, రమణారావు, కస్తూర్బా గాంధీ ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో..

రాజవొమ్మంగి: స్థానిక మోడల్ ఏకలవ్య గురుకుల పాఠశాలలో నిర్వహించిన వనసమారాధన సందడిగా జరిగింది. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రిన్సిపల్ వెంకట కృష్ణారావు పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సోలార్ విద్యుత్తును వినియోగించుకోండి

చింతూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చే రాయితీలతో సూర్యఘర్ పథకాన్ని ఎంచుకుని సోలార్ విద్యుత్తును వినియోగించుకోవాలని ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్ పేర్కొన్నారు. ఐటీడీఏలో ఈ పథకంపై బుధవారం ప్రభుత్వం విడుదలచేసిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోలార్ విద్యుత్తును ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇంటికి సరిపడా విద్యుత్తును పొందుతూ మిగులును సంస్థకు అమ్ముకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించి ఎక్కువ మంది సోలార్ విద్యుత్తును వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. ఈఈ రమణ, డివిజన్‌లోని విద్యుత్తు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై ప్రచారంలో పీవో తదితరులు

అందరి సహకారంతోనే స్వచ్ఛ పంచాయతీలు

చింతపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛపంచాయతీల సాధనకు అంతా సహకరించాలని ఎంపీడీఓ సీతామహలక్ష్మి అన్నారు. చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వీఓఏలు, సీఆర్‌పీలకు స్వచ్ఛ పంచాయతీ నిర్వహణపై ఒకరోజు శిక్షణ జరిగింది. పర్యాటకంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాల్లో పాలిథిన్, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సర్పంచులు, ఉప సర్పంచులు హాజరయ్యారు.

సర్పంచుల శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సీతామహలక్ష్మి

ఉపాధి కూలీలకు 100 పనిదినాలు

గూడెంకొత్తవీధి: కూలీలకు వందరోజుల పని కల్పించాల్సిందేనని ఉపాధి హామీ పథకం అదనపు పథక సంచాలకుడు లాలం సీతయ్యనాయుడు అన్నారు. జీకేవీధిలో ఉపాధి హామీ అధికారులు, క్షేత్ర సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. లక్ష్యాలను చేరేందుకు సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ పనులు కల్పించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. ఎంపీడీవో రమణబాబు, ఏపీవో రామ్‌ప్రసాద్, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీడీ సీతయ్యనాయుడు

రంపచోడవరం జిల్లా ప్రకటనపై హర్షం

కూనవరంలో మిఠాయిలు పంచుతున్న నాయకులు

ఎటపాక, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు ఆమోదించడంతో తెదేపా నాయకులు, ఆదివాసీ సంఘాలు, మండల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెదేపా అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఎటపాకలో రోడ్డుపై సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం జిల్లా కేంద్రంగా పాడేరును ఏర్పాటు చేసిందని, కానీ అక్కడకు పనిమీద వెళ్లి రావడానికి మూడు రోజులు పట్టేదన్నారు.

✦ ఎటపాకలోని చెన్నంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఏర్పాటుపై ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ టాప్‌టెన్ టీం హర్షం వ్యక్తం చేశాయి. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, బాలరాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం, న్యూస్‌టుడే: ప్రతిపక్షనేతగా చంద్రబాబునాయుడు కూనవరం మండలం రోడ్‌షోలో చెప్పినట్లు అధికారంలోకి వచ్చిన తరువాత రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటుచేసి, ఆ మాట నిలబెట్టుకున్నారని తెదేపా మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ వివరించారు. కూనవరంలో బుధవారం ఆ పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మిఠాయిలు పంచారు.

రేఖపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు, తెదేపా నాయకులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రజాభీష్టం తెలిసినవాడు ముఖ్యమంత్రి చంద్రన్న, ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని జడ్పీటీసీ సభ్యులు వాళ్ల రంగారెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు బొర్రా నరేశ్ వివరించారు. రేఖపల్లిలో బుధవారం నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విలీన మండల ప్రజలకు అందుబాటులో రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. రేఖపల్లి ప్రధాన కూడల్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ముత్యాల రామారావు, సొసైటీ ఛైర్మన్ చంద్రయ్య, పాయం రామారావు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

చెరువుపాలెంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, తెదేపా నేతలు, రైతులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రైతులను రాజులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తెదేపా మండల మాజీ అధ్యక్షుడు అడబాల బాపిరాజు అన్నారు. చెరువుపాలెంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సర్పంచి దేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అందని రైతులంతా వ్యవసాయ అధికారులను కలిసి తెలియజేయాలన్నారు. మాజీ సర్పంచులు కారం సింహాచలందొర, పండా రామకృష్ణదొర, అగ్రికల్చర్ అసిస్టెంటు మురళి, వెటర్నరీ అసిస్టెంటు దుర్గ రైతులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి, జీకేవీధి ఎంపీటీసీ సభ్యురాలు పి.నాగమణి పేర్కొన్నారు. జీకేవీధిలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తెదేపా జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్, వ్యవసాయ సహాయకులు కృష్ణారావు పాల్గొన్నారు. పిల్లిగొంది, కొడిసింగి సాగులు గ్రామాల్లోనూ స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారి గిరిబాబు గిరిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో మెరుగైన దిగుబడులు సాధించవచ్చని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు అన్నారు. సొవ్వా, కొర్రాయి పంచాయతీ కేంద్రాల్లో రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ పత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. తెదేపా అరకు పార్లమెంటరీ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొములునాయుడు, నాయకులు రవి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ మండలం కొర్రాయిలో..

కుట్టుశిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అన్నిరంగాల్లో మహిళల రాణింపు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. వాసవ్య మహిళామండలి, ఉషా ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగ భవనంలో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య మాట్లాడుతూ.. కుట్టు శిక్షణతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మిషన్లతోపాటు ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచి పుష్పలత, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, ఎంఈవోలు ప్రసాద్, బోడంనాయుడు, ఉషా ప్రోగ్రాం డైరెక్టర్ రాజ్‌కుమార్, శివయ్య, వాసవ్య మహిళామండలి ప్రోగ్రాం డైరెక్టర్ సునీత, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తులు పాలకావిడిలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి పాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. స్థానిక శివాలయంలో మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది.

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఫజుల్లాబాద్ కొండపై వేంచేసిన వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి బుధవారం భక్తులు భారీగా పోటెత్తారు. కొండపై స్వామి వారి కల్యాణం ఘనంగా జరిగింది. తంటికొండకు చెందిన పలువురు దాతలు భారీ అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పదివేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో సుబ్రహ్మణ్య స్వామికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు.

ఫజుల్లాబాద్ కొండపై స్వామివారి కల్యాణం

సీలేరులో ఊరేగింపు

(c) eenadu

ఆత్మకూరుకు 'ఆత్మీయ అతిథి'



చెరువులో విహరిస్తున్న పెలికాన్ పక్షులు

మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు చెరువులో విదేశీ పక్షులు కనువిందు చేస్తున్నాయి. సుమారు 120 ఎకరాల్లో విస్తరించిన ఈ తటాకానికి ప్రతి రోజు ఆహారం కోసం సుమారు వంద గూడ బాతులు(పెలికాన్ పక్షులు) వస్తున్నాయి. ఇవి చుట్టుపక్కల ఉండే చెరువుల్లో చేపలను వేటాడుతూ సాయంత్రానికి ఉప్పలపాడు పక్షుల సంరక్షణ కేంద్రానికి చేరుకుంటున్నాయి. ఇవి ఫిలిప్పీన్స్ దేశంలో పుట్టి కొల్లేరు, పలు మంచినీటి చెరువులు ఉన్న ప్రాంతాలకు సంతానోత్పత్తి నిమిత్తం వలస వస్తుంటాయి. పొడవాటి ముక్కు కలిగిన ఈ పక్షి సుమారు 125 నుంచి 152 సెం.మీ పొడవు.. 4 నుంచి 6 కిలోల బరువు ఉంటుందని పక్షుల కేంద్రం అధికారులు తెలిపారు. వీటి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి

నాటి తిక్కన ఇంటి పేరే నేటి కొరిటెపాడు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవిత్రయంలో ఒకరైన మహాకవి తిక్కన పేరు చాలా మందికి పరిచయమే. ఆయన గుంటూరువాసి అని కూడా తెలుసు. కానీ తిక్కన ఇంటి పేరు మాత్రం చాలా కొద్దిమందికి మాత్రమే తెలిసుండొచ్చు. తిక్కన ఇంటి పేరుకు గుంటూరు నడిబొడ్డున ఉన్న నేటి కొరిటెపాడు ప్రాంతానికి ఎంత సంబంధం ఉందో తెలిస్తే మాత్రం ఆశ్చర్యం కలగక తప్పదు. 'దశకుమార చరిత్ర' అనే కావ్యాన్ని రచించిన కేతన.. ఆ కావ్యాన్ని తిక్కనకే అంకితమిచ్చారు. ఆ కావ్యంలో తిక్కన ఇంటి పేరును కొట్టరువు అని రాశారు. అప్పట్లో గుంటూరుకు సమీపంలో ఒక గ్రామం ఉండేదని, దాని పేరే కొట్టరువు అని చారిత్రక పరిశోధకులు పేర్కొంటున్నారు. అసలు ఆనాడు గుంటూరంటే నేటి పాతగుంటూరే. కొట్టరువు అనే పదం వ్యవహారంలో కొంత కాలానికి కొరిటెగా మారింది. కొరిటె అనే పదానికి గ్రామం అనే అర్థంలో వాడే పాడు జతకూడింది. ఇలా కొరిటెపాడు అనే గ్రామం పేరు స్థిరపడింది. నేడు గుంటూరుకు నడిబొడ్డున కొరిటెపాడు ఒక కీలక ప్రాంతంగా ప్రసిద్ధికెక్కింది.

- న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

అక్కడ రూ.7.50... ఇక్కడ రూ.20

ఈనాడు - అమరావతి

- తొమ్మిదేళ్లుగా ఎన్‌టైటిల్‌మెంట్ పేరుతో భారీగా చెల్లింపులు
- ఏఎన్‌యూ దూరవిద్య విభాగంలో అడ్డంగా దోపిడీ

అప్పనంగా సొమ్ములిచ్చేవారు మన వారైతే ఎలాంటి పరిస్థితుల్లో అయినా లబ్ధి చేకూరుతుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య విభాగంలో ఎన్‌టైటిల్‌మెంట్ చెల్లింపులే చెబుతున్నాయి. ఈసీ ఆమోదం లేకుండానే గత వీసీ ఉత్తర్వులను సాకుగా చూపుతూ తొమ్మిదేళ్లుగా దోచిపెడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఇన్నాళ్లకు వ్యవహారం వెలుగులోకొచ్చింది.

అక్రమం ఇలా... కళాశాలలు, స్టడీ సెంటర్లలో పరీక్షల నిర్వహణ సమయంలో విద్యార్థులకు వసతులు, ఇన్విజిలేటర్ నియామకం తదితరాలకు ఎన్‌టైటిల్‌మెంట్ సొమ్ములు చెల్లిస్తుంటారు. రెగ్యులర్ కోర్సులపరంగా ఒక్కో విద్యార్థిపై రూ.6 నుంచి రూ.6.50 ఇచ్చేవారు. 2019లో విద్యార్థుల సంఖ్యను బట్టి రూ.7 - రూ.7.50 కు పెంచారు. దూరవిద్య విభాగంలో మాత్రం 2016 వరకు ఒక్కో విద్యార్థిపై రూ.14 చొప్పున చెల్లించినట్లు చెబుతుండగా.. గత తొమ్మిదేళ్లుగా రూ.20 ఇస్తుండడం గమనార్హం. దీనికి ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం లేదు. గత వీసీ ఉత్తర్వులను సాకుగా చూపించి వ్యవహారం నడిపిస్తున్నారు. ఈసారి ఎంతివ్వాలన్నదానిపై దూరవిద్య విభాగం స్పష్టత కోరడంతో విషయం తెరపైకి వచ్చింది. దీనివల్ల గత తొమ్మిదేళ్లుగా వర్సిటీపై రూ.కోట్లలో భారం పడింది. ■ ఈసారి రూ.1.04 కోట్లతో ప్రతిపాదించగా.. ఉన్నతస్థాయిలో ఆపినట్టు తెలిసింది. తామే కొర్రీలు వేసినట్టు దూరవిద్య విభాగం అధికారులు చెబుతున్నారు.

అధికారులేమన్నారంటే..

దూరవిద్య పరీక్షల సమన్వయకర్త రామచంద్ర 'ఈనాడు'తో మాట్లాడుతూ.. తాను గతేడాదే బాధ్యతలు స్వీకరించానని, 2016లో ఇచ్చిన వీసీ ఉత్తర్వుల ప్రకారమే చెల్లించారని, ఈసారి నిలిపేశామని తెలిపారు. 2019లో రూ.7.50 చొప్పున ప్రొసీడింగ్స్ ఉండడం, దూరవిద్యలో రూ.20 చొప్పున చెల్లిస్తుండడంతో దేనిని అనుసరించాలో స్పష్టత ఇవ్వాలని ఉన్నతాధికారులకు నివేదించామని వివరించారు. దూరవిద్య సంచాలకులు వెంకటేశ్వర్లుతో మాట్లాడగా.. గతేడాది పాత పద్ధతిలోనే చెల్లింపులు చేశామని, ఈసారి మాత్రం స్పష్టత కోసం ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

చూడ చక్కగా.. జనం మెచ్చేలా..

మంత్రి లోకేశ్ చొరవతో రూ.1.23 కోట్లతో ఉద్యానం

ప్రజలకు ఆహ్లాదం పంచేలా 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో నగరంలోని కొండపనేని టవర్స్ వద్ద ఆకట్టుకునే రీతిలో పార్కును తీర్చిదిద్దారు. మంత్రి లోకేశ్ చొరవతో పవర్ 'మేక్ ఫౌండేషన్' సీఎస్ఆర్ నిధులతో నగరపాలక సంస్థ దీన్ని నిర్మించింది. ఇందులో వాకింగ్ ట్రాక్, ఆట వస్తువులు, పూల మొక్కలను ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారాన్ని అందంగా తీర్చిదిద్దారు. లోకేశ్ గురువారం ఈ ఉద్యానాన్ని ప్రారంభించనున్నారు.

- న్యూస్‌టుడే, తాడేపల్లి, మంగళగిరి

నిధులొస్తే... రాచబాటలే

రెండు రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని ప్రతిపాదన

ఈనాడు - అమరావతి

గుంటూరు జిల్లాను బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే కీలక మార్గాలను జాతీయ రహదారులుగా గుర్తించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది.

1. గుంటూరు నుంచి ప్రత్తిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు వరకు 89 కిలోమీటర్ల మార్గం..
2. గుంటూరు నుంచి నారాకోడూరు మీదుగా బాపట్ల వరకు 45.800 కిలోమీటర్ల మార్గం.

ప్రతిపాదనలు ఇలా... గుంటూరు - నాగులుప్పలపాడు వరకు 89 కిలోమీటర్ల మార్గంలో బైపాస్‌లు నిర్మించాల్సి ఉంది. ★ ప్రాజెక్టు వ్యయం రూ.1,183.21 కోట్లుగా అంచనా. ★ కోల్‌కతా-చెన్నై, వాడరేవు-చిలకలూరిపేట జాతీయ రహదారులను ఇది అనుసంధానం చేస్తోంది.

గుంటూరు-బాపట్ల ప్రధాన రహదారి

కీలకం... రాష్ట్ర రహదారుల జాబితాలో ఉన్న ఈ రెండు మార్గాలు అత్యంత కీలకమైనవి. భారీ వాహనాలతోపాటు రవాణా వాహనాల రద్దీ ఎక్కువ. ★ ఆక్వా, ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తులతోపాటు శనగ, పత్తి, మిర్చి పంటల ఉత్పత్తుల రవాణాకు ఉపయోగపడుతున్నాయి. ★ ఈ మార్గాల్లో గ్రామీణ ప్రాంతాలకు ఆయా పట్టణాలతో అనుసంధానం పెరగడం వల్ల ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. ★ గుంటూరు నుంచి తీర మార్గాలకు అనుసంధానం చేయడంతోపాటు ప్రకాశం జిల్లాలోకి వెళ్లే మార్గాలను కలుపుతుంది. ★ జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయాలన్న ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల కోరిక మేరకు ఇంజినీర్లు ప్రతిపాదనలు పంపించారు.

గుంటూరు బాపట్ల మార్గం...

■ కోల్‌కతా-చెన్నై జాతీయరహదారి 16 నుంచి నారాకోడూరు, చేబ్రోలు, పొన్నూరు, అప్పికట్ల మీదుగా బాపట్లలో జాతీయరహదారి 216కు అనుసంధానమయ్యే రాష్ట్ర రహదారిని నాలుగు వరుసల జాతీయ రహదారిగా విస్తరించాలన్నది ప్రతిపాదన. ■ బాపట్ల, గుంటూరుతోపాటు నారాకోడూరు, చేబ్రోలు, పొన్నూరు, అప్పికట్లకు అనుసంధానం కలుపుతుంది. ■ కోల్‌కతా-చెన్నై, కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారులను కలుపుతుంది. ■ గుంటూరు వద్ద బైపాస్‌లో ప్రారంభమై బాపట్ల వద్ద జాతీయరహదారి 216ను కలుస్తుంది. గుంటూరు, ప్రత్తిపాడు, పొన్నూరు, బాపట్ల అసెంబ్లీ నియోజక వర్గాల మీదుగా వెళ్తుంది.

కఠినమైన మాటలు.. భద్రతలో లోపాలు

జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ తనిఖీల్లో తేటతెల్లం

ఈనాడు, అమరావతి: కొంతమంది సిబ్బంది కఠినమైన మాటలు.. సెక్యూరిటీ పరంగా భద్రత లోపాలు.. మంగళవారం రాత్రి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి రమణ తనిఖీల్లో బయటపడ్డ అంశాలివి. గత కొంతకాలంగా జీజీహెచ్‌లో వసతి సౌకర్యాలు, నిర్వహణ పరంగా విమర్శలు వ్యక్తమవుతుండటం.. 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆయన వృద్ధుడి వేషంలో జీజీహెచ్‌లోని అన్ని విభాగాల్లో కలియ తిరిగారు. క్యాజువాలిటీలోనే సుమారు 40 నిమిషాలపాటు పరిశీలించారు. ప్రసూతి విభాగంలో సిబ్బంది తీరుపై గత కొంతకాలంగా తీవ్ర విమర్శలొస్తున్నాయి. తాజాగా సూపరింటెండెంట్ తనిఖీల్లో సిబ్బంది మాటతీరు సరిగా లేదన్న విషయం బయటపడింది. కొన్ని విభాగాల వద్ద సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం, రాత్రి విధుల్లో కనిపించకపోవడాన్ని గుర్తించారు. బాధ్యులైన సిబ్బందిని బుధవారం తన కార్యాలయానికి పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ముందు రాత్రి పూట తనిఖీలు ఉంటాయని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి.

ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అమరావతి

28న 15 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన

ఈనాడు-అమరావతి, తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి మరో కీలక ఘట్టానికి వేదిక కానుంది. ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారేలా ఈ నెల 28న సీఆర్డీఏ కార్యాలయం వద్ద 15 బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు శంకుస్థాపన జరుగనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. ఈ 15 బ్యాంకుల ద్వారా రూ.1328 కోట్ల పెట్టుబడులతోపాటు 6541 ఉద్యోగాల కల్పన సుసాధ్యం కానుంది. బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఏర్పాట్లను కమిషనర్ కన్నబాబు వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం సాయంత్రం విజయవాడ రానున్నారు. రాత్రి 8 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్యాంపు కార్యాలయానికి వెళతారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు

జనం మనిషికి.. భారత జ్యోతి పురస్కారం

డా.పి.డి.కె రావుకు నేడు తెనాలిలో ప్రదానం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సామ్రాజ్యవాద దేశం అమెరికా ఒంటెత్తు పోకడలపై ఆ దేశంలోనే నిరసన గళం విప్పారు. దేశం పట్ల ప్రేమతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు స్వదేశానికి వచ్చారు. క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేసి.. బోధకుడిగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేశారు. ప్రజలు మెరుగైన జీవనం గడిపేందుకు ప్రణాళికలు రూపొందించి విజయవంతమయ్యారు. ఈయన ఎవరో కాదు దేశం కోసం అమెరికాలో ఆచార్యుని కొలువు వదులుకొని వచ్చిన భారతీయుడు 'పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావు'. ఆయన సేవలను భావితరాలకు తెలియజేసి.. గౌరవించుకునేందుకు భారత జ్యోతి పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెనాలి ప్రచురణలు, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం నిర్వాహకులు తెలిపారు. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం ఉదయం భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని ఆయనకు అందిస్తామన్నారు. ఆయన అందించిన సేవలపై డాక్యుమెంటరీ వీడియోను ప్రదర్శిస్తామన్నారు.

సొంతింటి కల.. సాకారమిలా..!

దరఖాస్తు చేసుకుంటే చాలన్న జిల్లా హౌసింగ్ పీడీ ప్రసాద్

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సొంతిల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇల్లు సమకూరుతామని జిల్లా గృహనిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ చెప్పారు. గుంటూరులో బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి సొంతిల్లు, స్థలం లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 30తో గడువు ముగుస్తున్న దృష్ట్యా గ్రామ, వార్డు సచివాలయాలు, గృహనిర్మాణ సంస్థ అధికారులను కలిసి వివరాలు తెలియజేస్తే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారన్నారు. ★ సొంత స్థలం ఉండి అక్కడే నిర్మాణం చేపడితే ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. స్థలం లేకపోతే 3 సెంట్ల భూమిని కేటాయించడంతో పాటు ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ★ గతంలో అర్బన్ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన 9,632 మందికి పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ)- ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ★ ఈనెల 24వ తేదీ నాటికి 4,953 మంది దరఖాస్తు చేసుకోవడంతో వారి పేర్లను యాప్‌లో అప్‌లోడ్ చేశారన్నారు. మరో 4,679 మంది దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ★ లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ తీసుకొచ్చిందని, నిబంధనల మేరకు ఎంపిక చేస్తారని వివరించారు. వివరాలకు సచివాలయాల్లో సంప్రదించాలన్నారు.

30 వరకు గడువు పొడిగింపు.. గతంలోనే గడువు ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తితో కేంద్రం ఈనెల 30వరకు దరఖాస్తు గడువును పొడిగించిందని వెల్లడించారు. ఇదే చివరి అవకాశమైనందున నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. రావి నాగేశ్వరరావు, తండ్రి: సింగయ్య, డి.నెం. 24-17-107, 7వ లైన్, వర్కర్స్ కాలనీ, నల్లచెరువు, గుంటూరు-522003. **2. రావి సింగయ్య,** డి.నెం. 24-17-107, 7వ లైన్, వర్కర్స్ కాలనీ, నల్లచెరువు, గుంటూరు-522003. **3. నేలకుర్తి శ్రీనివాసులు,** డి.నెం. 20-18-89, 16వ లైన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు.

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **రావి నాగేశ్వరరావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: GUNBRTF1610300019

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది డి. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ డి. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: గుంటూరు-1** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేదీ.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేదీ. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,03,88,183/-** (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై మూడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **డి.15.04.2025**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేదీ. 16-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేదీ, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

రావి నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. పర్చూరు వారి సైడ్ డాక్యుమెంట్ నెం. 241/2016

గుంటూరు జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, పర్చూరు సబ్ జిల్లా, పర్చూరు మండలం, నాగులపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, ఉప్పుటూరు హామ్లెట్, ఉప్పుటూరు గ్రామ సర్వే నెం.98/2 లో విస్తీర్ణం 2032.8 చ.గ.లు లేదా 1707.55 చ.మీ.ల ఖాళీ స్థలంకు **హద్దులు: తూర్పు:** పోట్రూ సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** వేమూరి సుబ్బారావు గారి స్థలం, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కొల్లా బిచ్చయ్య గారి భూమి. పై విస్తీర్ణంలో 2032.8 చ.గ.లు లేదా 1707.55 చ.మీ.ల ఖాళీ స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ పర్చూరు యొక్క డాక్యుమెంట్ నెం. 241/2016 కి అనుగుణంగా ఉంది).

తేది: 25-11-2025
ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జడ్పీటీసీల ప్రతిపాదనలు పట్టవా?

స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యుల అసంతృప్తి

జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశాన్ని నిర్వహిస్తున్న ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై జిల్లాపరిషత్తు స్థాయీ సంఘ సమావేశాలో వాడీవేడిగా చర్చలు నడిచాయి. బుధవారం గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. సభ్యులు పలు అంశాలను ప్రస్తావిస్తూ తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.

★ ఒకటో కమిటీ ప్రణాళిక, ఆర్థిక స్థాయీ సంఘ అజెండాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్‌పర్సన్‌తోపాటు పలువురు సభ్యులు ప్రతిపాదించిన పనులను, ఛైర్‌పర్సన్ ముందస్తుగా ఆమోదించిన పనులను ర్యాటిఫికేషన్ చేయగా.. ఆమోదించడానికి చిట్టిబాబు, మస్తాన్‌రావు అభ్యంతరం చెప్పారు. జడ్పీటీసీల ప్రతిపాదనలను కాకుండా ఎమ్మెల్యేల సూచనలకే ప్రాధాన్యం ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అందరి ప్రతిపాదనలనూ పరిగణనలోకి తీసుకున్నామని క్రిస్టినా బదులిచ్చారు. ఛైర్‌పర్సన్ ఆమోదించిన పనులనే అజెండాలో పెట్టామని సీఈవో జ్యోతిబసు చెప్పడంతో కొద్దిసేపు వాడీవేడిగా చర్చ జరిగింది. మస్తాన్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలకు 80 శాతం, జడ్పీటీసీలకు 20 శాతం పనులు కేటాయిస్తేనే అజెండాను ఆమోదిస్తామని, లేకుంటే తిరస్కరిస్తామన్నారు. వాటిని తిరస్కరిస్తూ డిసెంట్ నోటీసును ఇవ్వడంతో సమావేశాన్ని ముగించారు. ★ సంవత్సరాలుగా పనుల కోసం లేఖలు ఇచ్చినా పట్టించుకోలేదని 7వ కమిటీ సమావేశంలో సభ్యులు జువ్వెనబోయిన వెంకటశివయ్య, షేక్ గుల్జార్‌బేగం వాకౌట్ చేశారు. సభ్యులు లేకపోయినా అధికారులతోనే స్థాయీ సంఘ సమావేశం నిర్వహించడం గమనార్హం.

★ 2వ కమిటీకి ముగ్గురే హాజరైనా సమావేశం నిర్వహించారు. వాస్తవానికి ఛైర్‌పర్సన్ క్రిస్టినాతో కలిపి నలుగురు ఉంటేనే కోరం సరిపోతుంది. నాలుగో కమిటీకి ఐదుగురు హాజరయ్యారు.

★ 5వ కమిటీకి జడ్పీటీసీ ఉమా ప్రణతి, 6వ కమిటీకి జడ్పీ ఉపాధ్యక్షురాలు అనూరాధ అధ్యక్షత వహించారు. 3వ కమిటీకి ఇద్దరే హాజరవడంతో కోరం లేనందున వాయిదా వేశారు.

పొగాకు రైతులకు రూ.50 కోట్లు విడుదల

మిర్చియార్డు, న్యూస్‌టుడే: నల్లబర్లీ పొగాకు రైతులకు ప్రభుత్వం రూ.50 కోట్లు విడుదల చేసిందని ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. నల్లబర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేసి రూ.92 కోట్లు రైతులకు జమ చేయగా... మిగిలింది విడుదల చేయాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులను కోరామన్నారు. రైతుల ఖాతాల్లో 27, 28 తేదీల్లో జమవుతాయన్నారు.

(c) eenadu

లక్ష్య సాధనే ధ్యేయంగా అడుగేయండి

విద్యార్థినికి ల్యాప్‌టాప్ టేబుల్ అందజేస్తున్న మల్లెల హరీంద్రనాథ్ చౌదరి, మాదల రత్నగిరిబాబు, శరత్‌బాబు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, దానిని సాధించేందుకు అడుగులు వేయాలని నాబార్డు జిల్లా మేనేజర్ శరత్‌బాబు సూచించారు. గుంటూరులోని కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహంలోని 300 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్ టేబుల్స్ అందజేశారు. శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థినులు కెరీర్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రత్నమణిపాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. నిత్యం దినపత్రికలు చదవడం అలవర్చుకోవాలని సూచించారు. సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు ఉన్నత స్థానాలకు చేరుకున్నాక.. వారి ఉన్నతికి దోహదపడ్డ వసతిగృహానికి సహకారం అందించాలన్నారు. దీనివల్ల మరింత మంది యువతులకు సహాయం చేసిన వారవుతారన్నారు. ఉపాధ్యక్షుడు మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ సెల్‌ఫోన్లు తక్కువగా వినియోగిస్తూ.. పుస్తకాలు ఎక్కువగా చదువుతూ జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, కోశాధికారి కావూరి రవిచంద్ర, సంయుక్త కార్యదర్శి ఘంటా పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాలో 22 మంది ఎంపిక

గోరంట్ల, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉన్న జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 22 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కొండా సంజీవరావు తెలిపారు. ప్రధానంగా ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థుల కోసం ఈ మేళా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌టీసీ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ పావులూరి ఇంజినీరింగ్, ఫ్లాట్ నెం.308, 3వ ఫ్లోర్, వసంత్ రెసిడెన్సీ, లక్ష్మీ నరసింహా కాలనీ, మంగళగిరి - 522 503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి,** తండ్రి : వెంకట సుబ్బయ్య, ఎమ్‌ఎపిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి పావులూరి ప్రశాంతి,** భర్త: సుబ్రహ్మణ్య స్వామి, ఎమ్‌ఎపిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు **డిమాండ్ నోటీసు తేది 01-12-2023** ప్రకారం **తేది.01-12-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.3,89,95,925/-** (అక్షరాల మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.02.12.2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనాత్మక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.15.12.2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.214/1 లోని ఎ.7.30 సెంట్లు, ఆర్.ఎస్.నెం.217 లోని ఎ.2.68 సెంట్లు, ఆర్.ఎస్.నెం.216/2 లోని ఎ.9.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.213/ఎ1 లోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.213/బి1 లోని ఎ.1.02 సెంట్లు కలిపి మొత్తం ఎ.21.11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస స్థలం ఒకే భాగంగా కలదు. **హద్దులు (డోర్ నెం. నంబూరు, 25-216/1/2) : ఉత్తరం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, **దక్షిణం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, నేషనల్ హైవే కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **తూర్పు :** ఇతరుల భూమి కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్రం ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **పడమర:** కంతేరు రోడ్డు కొంతమేర మరియు ఇతరుల భూమి కొంతమేర మరియు మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర.

షెడ్యూలు-బి: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధి, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లోని ఎ.21.11 సెంట్లు మొత్తంలో 25.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమితో MAPLE బ్లాక్ మొదటి అంతస్తు నందు 1744 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, పార్కింగ్ స్పేస్ నెం.MPTW సెల్లార్ ఫ్యామిలీ నెం.1160 నందు 134 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో గల అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0122 యావత్తు ఆస్తి. **హద్దులు (అసెస్మెంట్ నెం.4828, ఎస్‌సి నెం.1134309000112) : ఉత్తరం :** యూనిట్ నెం.0123 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **దక్షిణం:** యూనిట్ నెం.0121 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా.

రిజర్వు ధర : రూ.62,00,000/-	ధరావత్తు : రూ.6,20,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 350.11 చ॥గ॥లు లేదా 292.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.126 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.127, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 309.33 చ॥గ॥లు లేదా 258.68 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.127 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.164, **పడమర :** ప్లాట్ నెం.126, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 247.11 చ॥గ॥లు లేదా 206.64 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.164 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.165, **పడమర:** ప్లాట్ నెం.127, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
ఐటమ్-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 159.11 చ॥గ॥లు లేదా 133.05 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.165 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.164, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
పైన తెలిపిన నాలుగు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1065.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.62,00,000/-	ధరావత్తు : రూ.6,20,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 200.22 చ॥గ॥లు లేదా 167.43 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.133 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2200/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.155, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.132, **ఉత్తరం :** ప్లాట్ నెం.134.

రిజర్వు ధర : రూ.9,00,000/-	ధరావత్తు : రూ.90,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 707.11 చ॥గ॥లు లేదా 591.32 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 155 & 156 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 157 & 158, **పడమర :** ప్లాట్ నెం.లు133 & 134, **దక్షిణం :** ప్లాట్ నెం.లు132 & 159, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 284.55 చ॥గ॥లు లేదా 237.95 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.157 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.158, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 209.00 చ॥గ॥లు లేదా 174.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.158 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.159, **ఉత్తరం :** ప్లాట్ నెం.157.
పైన తెలిపిన మూడు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1200.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.59,00,000/-	ధరావత్తు : రూ.5,90,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 453.89 చ॥గ॥లు లేదా 379.57 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.159 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.132, **దక్షిణం :** ప్లాట్ నెం.160, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 155, 156 & 158.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 423.11 చ॥గ॥లు లేదా 353.82 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.160 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.131, **దక్షిణం :** ప్లాట్ నెం.161, **ఉత్తరం :** ప్లాట్ నెం.159.
ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 392.33 చ॥గ॥లు లేదా 328.09 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.161 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.130, **దక్షిణం :** ప్లాట్ నెం.162, **ఉత్తరం :** ప్లాట్ నెం.160.
ఐటమ్-3: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 345.11 చ॥గ॥లు లేదా 288.60 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.162 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.129, **దక్షిణం :** ప్లాట్ నెం.163, **ఉత్తరం :** ప్లాట్ నెం.161.
ఐటమ్-4: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 282.33 చ॥గ॥లు లేదా 236.10 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.163 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.128, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 164 & 165, **ఉత్తరం :** ప్లాట్ నెం.162.
పైన తెలిపిన ఐదు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1896.77 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.1,02,00,000/-	ధరావత్తు : రూ.10,20,000/-	బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-6: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 1246.66 చ॥గ॥లు లేదా1042.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 128,129,130,131 & 132 ల యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2204/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 163,162,161,160 & 159, **పడమర:** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 126 & 127, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 133 & 135.

రిజర్వు ధర : రూ.67,00,000/-	ధరావత్తు : రూ.6,70,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 15-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:27-11-2025 నుండి 14-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-11-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమరావతిలో కలాం పేరిట సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

జాతికి ప్రేరణ అబ్దుల్ కలాం పుస్తకాన్ని ఆవిష్కరించిన అప్పారావు, నాగేశ్వరరావు, శేషయ్య, లాల్‌వజీర్, శశికళ

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో అబ్దుల్ కలాం పేరిట పది ఎకరాల స్థలంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కనకమేడల అప్పారావు, సభ్యులు డాక్టర్లు యర్రా నాగేశ్వరరావు, నిమ్మల శేషయ్య, శశికళ, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ కోరారు. గుంటూరులో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు బుధవారం సమావేశమై సైన్స్ మ్యూజియం ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా భువి నుంచి దివికి అబ్దుల్ కలాం పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. కనకమేడల అప్పారావు మాట్లాడుతూ 'అబ్దుల్ కలాం పేరుపై సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తే విద్యార్థులు, యువతకు ఎంతో ఉపయోగకరం. నూతన సాంకేతికతకు సంబంధించి అంతరిక్ష ప్రయోగాలు, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వైజ్ఞానిక విషయాలు సులభంగా అర్థం చేసుకుని ప్రేరణ పొందుతారు. దేశంలోని పలు ప్రాంతాల్లో 11 నేషనల్ సైన్స్ మ్యూజియంలు, 40కి పైగా అనుబంధ సైన్స్ సెంటర్లు ఉన్నాయి. ఇవి కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం పరిధిలోకి వస్తాయి'.. అని వివరించారు. యర్రా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో పది ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు కేంద్రంతో సంప్రదింపులు జరిపి మ్యూజియం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. షేక్ లాల్‌వజీర్ మాట్లాడుతూ రాజధానిలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మ్యూజియం నెలకొల్పాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రాజధాని ప్రాంతంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుపై ప్రయత్నాలు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం స్ఫూర్తిదాయకం

అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీఆర్వో ఖాజావలి తదితరులు

గోరంట్ల, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం స్ఫూర్తిదాయకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సభ నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్వో ఖాజావలి మాట్లాడుతూ పౌరుల హక్కులను రక్షించే గొప్ప వ్యవస్థ ఏర్పాటుకు రాజ్యాంగం కారణమన్నారు. ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు స్పష్టమైన మార్గనిర్దేశం ఇచ్చిందన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన దూరదృష్టి, న్యాయ నిబద్ధత భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపర్చాయన్నారు. కేవలం పుస్తకంలోని పాఠ్య గ్రంథం కాదని, ప్రతి భారత పౌరుడు అనుసరించాల్సిన జీవన విధానమన్నారు. రాజ్యాంగం మనకు హక్కులను ఇస్తుందని, అదే సమయంలో మన బాధ్యతలను గుర్తు చేస్తుందన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎస్‌ఈ వెంకటరత్నం, మత్స్యశాఖ అధికారి పి.ఎన్.కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ పి.ప్రసూన, కలెక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు కర్తవ్యాలు నెరవేర్చాల్సిందే

ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామీణ బ్యాంకు అధికారులు, ఉద్యోగులు

గోరంట్ల న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు బ్యాంకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌ఛార్జి హరీష్ బేత మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమగ్రత, స్థిరత్వం, సౌలభ్యత, నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండడం వంటి అనేక కీలక లక్షణాలను కలిగి ఉందన్నారు. ఈ విలువలను మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో కూడా అనుసరించాలన్నారు. హక్కులను వినియోగించుకునే ముందు ప్రతి పౌరుడు తన కర్తవ్యాలను నెరవేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఎం.అరుణ్‌కుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవితఖైదు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో వేధింపులకు గురి చేసి హతమార్చిన భర్తకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు ఒకటో అదనపు జిల్లా జడ్జి వీఏఎల్ సత్యవతి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం తాడికొండ మండలం రావెలకు చెందిన కుంచా ఆదిలక్ష్మికి మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన కె. హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. చెడు అలవాట్లకు బానిసైన అతను భార్యను అనుమానిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. 2015 మార్చి 8న సాయంత్రం ఇంటిముందు ఓ ఆటో ఆగడంతో ఆదిలక్ష్మి అటువైపు చూసింది. ఎవరికో సమో ఆమె చూసిందన్న అనుమానంతో ఘర్షణ పడి కత్తిపీటతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమె పురుగు మందు తాగేందుకు ప్రయత్నించగా భర్తతోపాటు, అత్త సామ్రాజ్యం, బావ సాంబశివరావు అడ్డుకోలేదు. ఆమె గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో వారం రోజుల చికిత్స తర్వాత మృతి చెందింది. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, బావ మీద పోలీసులు హత్యా నేరం నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగా అత్త సామ్రాజ్యం మృతి చెందింది. హరికృష్ణపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ సాంబశివరావుపై కేసును కొట్టేస్తూ జడ్జి సత్యవతి తీర్పు ఇచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోకవాణి ప్రాసిక్యూషన్ నిర్వహించగా డీఎస్పీ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేశారు.

నిధులు సాధించలేరా?

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలో చేరి కూడా జడ్పీకి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను సాధించలేకపోతున్నారని రొంపిచర్ల వైకాపా జడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి విమర్శించారు. గుంటూరులోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, మాచవరం జడ్పీటీసీ సభ్యుడు జువ్వెనబోయిన వెంకటశివయ్యతో కలిసి బుధవారం ఓ వీడియో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 కోట్లుకు రూ.9 కోట్లే వచ్చాయన్నారు. స్టాంపు డ్యూటీ కింద రూ.41 లక్షలు మాత్రమే విడుదలయ్యాయన్నారు. క్రిస్టినా తెదేపాలో చేరినా.. రెవెన్యూ మంత్రి జిల్లాకు చెందిన వారైనా.. నిధులు విడుదల చేయించలేకపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక లోటు ఉందని చెపుతున్నా.. ఛైర్‌పర్సన్ మాత్రం ముందస్తు అనుమతులు ఇస్తున్నారన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	40,236
అమ్మకాలు:	38,579
నిల్వలు:	10,972

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,500
నంబర్ 5	11,000-15,500
341	10,500-17,300
సూపర్ 10	11,500-16,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,800
బాడిగ	10,500-17,700
దేవనూరు డీలక్స్	11,000-17,000
ఆర్మూర్	11,000-13,500

ఏసీ కామన్ వెరైటీ

334	11,500-17,400
నంబర్ 5	11,500-16,000
341	11,500-17,600
4884	12,000-14,200

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-15,300
బాడిగ	11,500-17,800
దేవనూరు డీలక్స్	10,500-16,500
తాలు	5,200-8,200

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

ఐదు దశాబ్దాలుగా పారా వెటర్నరీగా పిలుస్తున్నారు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పశు సంవర్ధకశాఖలో సేవలందిస్తున్న తమను క్షేత్రస్థాయిలో ఐదు దశాబ్దాల నుంచి పారా వెటర్నరీయన్స్‌గా పిలుస్తున్నారని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమోహన్, ఉపాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి శ్రీధర్‌బాబు, ఎల్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి సీహెచ్ అనిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ లక్ష్మయ్య అధ్యక్షత జరిగిన సమావేశంలో వెటర్నరీ పదం వాడకూడదనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పారా వెటర్నరీయన్స్ క్యాడర్ అభివృద్ధికి 2015లో అప్పటి ప్రభుత్వం పారా వెటర్నరీ కౌన్సిల్‌గా అనుమతి ఇచ్చి 2023లో పారా వెటర్నరీ ఎలైట్ కౌన్సిల్‌గా చట్టం రూపంలో తీసుకొచ్చిందని వివరించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. బొప్పుడి రామారావు, తండ్రి: వీరయ్య, డి.నెం. 3-36/5, మరబావి సెంటర్, గణపవరం (గ్రా), నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా -522619. **2. మాలిశెట్టి అరుణ,** భర్త: రాము, డి.నెం. 4-13, పడమటి బజార్, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా-522619. **3. బొప్పుడి వీరమ్మ,** భర్త: రామారావు, డి.నెం. 4-549/44, గ్రౌండ్ ఫ్లోర్, కళ్యాణి రోడ్డు, ఎల్.జి షోరూమ్ దగ్గర, రింగ్ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు-522061.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **బొప్పుడి రామారావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: CHLPTTF1610250001.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 మరియు **బ్రాంచి ఆఫీస్: చిలకలూరిపేట** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,03,82,963/-** (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా [illegible]

తేది: 25-11-2025, ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పీజీ మెడికల్ ఫలితాల్లో సాయిశ్రావ్యకు ప్రథమ స్థానం

ప్రథమ ర్యాంకర్ సాయి శ్రావ్యను సత్కరించిన ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి కళాశాలకు పేరు తెచ్చిన సాయి శ్రావ్య భవిష్యత్తులో నిస్వార్థ వైద్య సేవలతో ప్రజల మన్ననలు అందుకోవాలని గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి ఆకాంక్షించారు. [illegible]

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపాసన	ఉ. 5 - ఉ. 7
ఈ-హార్మోనీస్	ఉ. 7 - ఉ. 11
నవ్వుల నావ	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

తేది: 25-11-2025, ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

తేది: 25-11-2025, ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

గుంటూరు తూర్పు

చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా చేనేతలకు సంక్షేమ చట్టాలు అమలు చేసిన గొప్ప దార్శనికుడు ప్రగడ కోటయ్య అని వీవర్స్ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా మాస్టర్ పేర్కొన్నారు. గుంటూరు గుజ్జనగుండ్ల చేనేత భవన్‌లో వీవర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య వర్ధంతి బుధవారం నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ బీసీల కులగణన చేపట్టడం ద్వారా అందరికీ సమాన రాజకీయ సంక్షేమ ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి ఆ దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్న ఇలా.. టమాట 52, వంగ 33, బెండ 31, పచ్చిమిర్చి 42, కాకర 40, క్యారెట్ 61, క్యాబేజీ 30, బీర 28, దొండ 40, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 62, దోస 32, పొట్ల 33, చామదుంప 25, మునగ 10, గోంగూర 12, తోటకూర 15, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 42, కీర 30, క్యాప్సికం 84, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 50, సొర 16, అరటి 7.

- న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

94406 38515, 80085 73097

? గుంటూరు నుంచి మంగళగిరి వెళ్లే దారిలో స్టాపింగ్‌ల వద్ద ఆర్టీసీ బస్సుల్ని ఆపడం లేదు. **- హనుమాన్, చౌత్రాసెంటర్**

✔ ఆ మార్గంలోని స్టాపింగ్‌ల వద్ద బస్సులు ఆపేలా చర్యలు తీసుకుంటాం. **- సామ్రాజ్యం-జిల్లా ప్రజారవాణా అధికారి**

? బస్టాండు సెంటర్లోని రైతుబజారు ఎదుట వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ముక్కులు మూసుకొని రాకపోకలు చేయాల్సిన పరిస్థితి. వెంటనే వాటిని తొలగించాలి. **- జానీ, వినోభనగర్**

✔ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **- స్వప్న, ఎస్టేట్ ఆఫీసర్**

? నందివెలుగురోడ్డులోని మణిహోటల్ సెంటర్లో గుంతలకు మరమ్మతులు చేయించాలి. ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శ్రీను**

✔ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఏఈ**

? లాలాపేటలో కొందరు స్వీట్స్ తయారీదార్లు మూతలు లేకుండా విక్రయాలు చేస్తున్నారు. **- సాయి, చౌత్రాసెంటర్**

✔ అలాంటివారిపై తీసుకుంటాం. **-పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్**

–న్యూస్‌టుడే, పట్నంబజారు

ఈనాడు మీతోడు — ఆరోగ్యమస్తు

'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

నేటి బాలలే రేపటి పౌరులు... వారెంత ఆరోగ్యంగా ఉంటే.. చదువులో.. ఆటల్లో అంత బాగా రాణిస్తారు. 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో నగరంలోని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు అందించారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో విలువైన సూచనలిచ్చారు.

ఎల్‌బీనగర్ మున్సిపల్ హైస్కూల్‌లో....

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ఎల్‌బీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మీర్ మహమ్మద్ బాషా సూచించారు. పాతగుంటూరు నందివెలుగు రోడ్డు ఎల్‌బీనగర్ లోని మున్సిపల్ హైస్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పలు సూచనలు చేశారు. భోజనానికి ముందు.. తరువాత చేతులను శుభ్రంగా కడగాలని చెప్పారు. ★ 6, 7 తరగతులకు చెందిన 80 మందికి పరీక్షలు చేశారు. ★ 22 మంది దగ్గు, జలుబుతో బాధపడుతున్నట్లు గుర్తించి. . ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ★ హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న వారికి మందులిచ్చారు. ★ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసులు రెడ్డి శిబిరం నిర్వహణకు సహకరించారు. ★ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్. నాగరాజు, బి.అలీ, వెంకయ్య, శేఖర్, కమ్యూనిటీ ఆఫీసర్ శివపార్వతి, ఏఎన్ఎంలు రుక్మిణి, సునీత, లలిత, వరలక్ష్మి, అన్నపూర్ణ, ఆశా వర్కర్లు నీరజ, కవిత, స్వర్ణ, వాణి, నాగూర్‌బి పాల్గొన్నారు.

విద్యార్థుల బరువును పరీక్షిస్తున్న వైద్యులు

కావటి శంకరరావు నగరపాలక హైస్కూల్‌లో..

విద్యార్థినులకు చేతుల శుభ్రత గురించి వివరిస్తున్న నర్స్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తేనే జీవితంలో ఏదైనా సాధించొచ్చని ఆర్. అగ్రహారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ ఎ. వంశీ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆర్. అగ్రహారంలోని కావటి శంకరరావు నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చేశారు. వారి బరువు, ఎత్తు రికార్డు చేసి.. రక్త పరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్ శాతం పరిశీలించి రికార్డులో నమోదు చేశారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థినులకు ఐరన్ సంబంధిత మందులు వాడాలని సూచించారు. ★ మొత్తం 381 మందికి పరీక్షలు చేశారు. ★ 180 మందిలో రక్తహీనత ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 125 మంది బాలికలు ఉన్నారు. ★ ప్రధానోపాధ్యాయులు వి.సీతారాములు, ఉపాధ్యాయులు, యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళి

నివాళులర్పిస్తున్న ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు సిబ్బంది

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. భారత రాజ్యాంగ ప్రధాన రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు, ఏవో వెంకటేశ్వరరావు, సీఐ రాంబాబు, ఆర్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

అభివృద్ధి పనుల గురించి డిప్యూటీ మేయర్ షేక్ సజీలకు వివరిస్తున్న మున్సిపల్ అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని డిప్యూటీ మేయర్ షేక్ సజీల అన్నారు. మాయాబజారు మెయిన్‌రోడ్డులో అభివృద్ధి పనుల గురించి బుధవారం ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉచిత వైద్య సేవల్ని వినియోగించుకోవాలి

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష... ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సఖీ-సురక్ష హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌లో మాట్లాడుతూ 35 సంవత్సరాలు దాటిన మహిళల ఆరోగ్య పరిరక్షణకు సీఎం చంద్రబాబు సఖి-సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో రూ. 10 వేల విలువైన పరీక్షలు ఉచితంగా చేస్తున్నారన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను అవమానించినవారిపై చర్యలు తీసుకోండి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: బ్రాహ్మణులను కించపర్చేలా పాటలు పాడినవారిపై చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ డిమాండ్ చేశారు. అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కూటమి నేతలతో కలిసి బుధవారం వినతిపత్రం అందించారు. ఇటీవల డప్పు చంద్రన్న సంస్కరణ సభలో గాయకుడు జి.డి.సారయ్య బ్రాహ్మణ జాతిని, ఆచార, వ్యవహారాలను కించపరుస్తూ పాట పాడడం బ్రాహ్మణ జాతిని అవమానించడమేనన్నారు.

వైభవంగా వల్లీ దేవసేన సుబ్రహ్మణ్య కల్యాణ మహోత్సవం

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు మెయిన్‌రోడ్డులోని శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం 45వ కల్యాణ మహోత్సవాలు కనుల పండువగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు విచ్చేసి నాగేంద్రస్వామి పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. ఉదయం గణపతి పూజ, సుప్రభాతసేవ, స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివార్ల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు పూజా సామగ్రి అందజేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళలు లలిత సహస్ర పారాయణం చేశారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో దేవస్థాన కార్యదర్శి కొల్లి వర వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ, కోశాధికారి బొబ్బిలి ఆశోక్‌కుమార్, మండవ శ్రీనివాసరావు, బి.సురేష్, జలారి చంద్రశేఖర్, డి. చౌదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

స్వామివార్లకు కల్యాణ వేడుకలు నిర్వహిస్తూ...

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని ఆలయాల్లో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. కొత్తపేటలోని శివాలయంతోపాటు ఆర్టీసీకాలనీ, మంగళదాస్‌నగర్, నెహ్రూనగర్, శ్రీనగర్, వసంతరాయపురం, అరుండల్‌పేట, పరమయ్యకుంట, గుంటూరువారితోట, రైలుపేట తదితర ప్రాంతాల్లోని సుబ్రహ్మణ్యస్వామి, నాగేంద్రస్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఈవో వీరారెడ్డి, ధర్మకర్తలమండలి ఛైర్మన్ శేషుతల్పసాయి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కొత్తపేట శివాలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ గంగాధరరావు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: పాతగుంటూరు యాదవ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ఏఐతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై బుధవారం నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఎస్. సారాబీ ప్రథమ, కె.కార్తీక్ ద్వితీయ, కె.సాయిదుర్గ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ ఎన్.గంగాధరరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

విద్యుత్తు శాఖ ఈఈకి ఎస్‌ఈగా పదోన్నతి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు-1 డివిజన్ ఈఈగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీనివాసబాబుకు ఎస్‌ఈగా పదోన్నతి కల్పిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎన్నాళ్లిలా చెక్కబల్లలపై నడక

బండ్లబజారులో పాత కాలువలను పగలకొట్టి మురుగుపారుదలకు పైపులు ఏర్పాటు చేశారు. ఆ సమయంలో దుకాణాల ముందు తవ్వేయడంతో వ్యాపారులు చెక్క బల్లలు అమర్చుకున్నారు. పైపులైను పనులు ముగిసి నెలలు గడుస్తున్నా తవ్విన రహదారి సరిచేయకపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని వాపోతున్నారు. చెక్కబల్లలపై నడిచే క్రమంలో జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

భరించలేని దుర్వాసన

రెడ్డిపాలెం గూడ్స్ షెడ్ నుంచి సీతానగర్‌కు వెళ్లే రహదారిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. భోజనాలు చేసిన అన్నం ప్లేట్లను ఇక్కడే చెల్లాచెదురుగా పడేస్తున్నారు. వాటిని రోజుల తరబడి అలాగే ఉంచేయడంతో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ఆర్టీసీ బస్టాండులో విజయవాడ ప్లాట్‌ఫాంపైపు వెళ్లే దారిలో మురుగుకాలువ మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. కొద్ది రోజుల కిందట అధికారులు డ్రైనేజీ మరమ్మతులు చేయించారు. అనంతరం మ్యాన్‌హోల్‌పై మూత వేయించలేదు. ప్రయాణికులు ప్రమాదవశాత్తు అందులో పడి గాయాలపాలవుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

పేరుకే నిబంధనలు

నగర ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నిబంధనలు అమలుకు నోచుకోవటం లేదు. జిన్నాటవర్ సెంటర్లోని వ్యాపార సముదాయాల వద్ద నో పార్కింగ్ బోర్డులే ఇందుకు నిదర్శనం. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని కట్టడి చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. వాహనదారులు వాటి చుట్టూనే వాహనాలు నిలుపుతున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

విలువలను కాపాడటం పౌరుల బాధ్యత

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాజ్యాంగ విలువలను కాపాడటం పౌరుల బాధ్యత అని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. బుధవారం ఐజీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.

సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి

రోడ్డెక్కిన మురుగునీరు

నగరంలోని ప్రధాన రహదారుల్లో మురుగు నీరు నిలిచి ఉండటంతో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది. కాలువల నిర్మాణ సమయంలో ప్రమాణాలు పాటించకపోవటంతో పలుప్రాంతాల్లో మురుగునీరు రహదారులపైకి చేరుతోంది. సంజీవయ్యనగర్‌లోని ప్రధాన రహదారిలో మురుగునీరు కారణంగా పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులకు గురవుతున్నారు. రద్దీగా ఉండే రహదారిలో ఈ పరిస్థితి ఉన్నా నగరపాలక సంస్థ సిబ్బంది పట్టించుకోవటంలేదు. తాగునీటి సరఫరా ప్రధాన పైపులైన్‌కు తరచూ లీక్‌లు ఏర్పడి మంచినీరు వృథాగా రోడ్లపై పారుతోంది. రహదారిలో ఉన్న మ్యాన్‌హోల్స్ పగిలిపోయి అందులోంచి వ్యర్థపునీరు రోడ్లపైకి వస్తోంది. సంజీవయ్యనగర్ రైల్వే గేటు సమీపంలో మ్యాన్‌హోల్స్ ధ్వంసమై ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోవటం లేదు. **- న్యూస్‌టుడే, గుంటూరు నగరం**

అంగన్‌వాడీలకు కనీస వేతనాలివ్వండి

పీడీ జ్ఞాన ప్రసూనకు వినతిపత్రం అందిస్తున్న రమణ, రోజమ్మ, అస్మత్, శ్రీనివాసరావు, మీనాక్షి, లక్ష్మి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ అంగన్‌వాడీ కార్మికులు, సహాయకుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. రమణ డిమాండ్ చేశారు. బుధవారం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబరు 12న కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ పి. జ్ఞాన ప్రసూనకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రోజమ్మ, అస్మత్, శ్రీనివాసరావు, మీనాక్షి, లక్ష్మి పాల్గొన్నారు.

సమాన హక్కులు ప్రసాదించింది రాజ్యాంగమే

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: రాజ్యాంగం ద్వారానే ప్రతి పౌరుడికి సమాన హక్కులు దక్కాయని మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, సిటీ ప్లానర్ రాంబాబు, డీసీపీ సూరజ్, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి మాణిక్యవరప్రసాద్

ప్రతిజ్ఞ చేస్తున్న కేవీపీఎస్, సీఐటీయూ నాయకులు

క్రిస్టియన్‌పేట: జ్యోతుల జస్వంత్, విజయ్‌కుమార్ తదితరులు

ఆనాడే మహిళల అభ్యున్నతికి పునాది

మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి జీవీ కృష్ణయ్య

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం

గుంటూరు నగరం: రాజ్యాంగం మహిళలకు రక్షణ కల్పిస్తూ వారి అభ్యున్నతికి పునాది వేసిందని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మహిళా కళాశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులందజేశారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, మానవత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి సతీష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్నకుమారి, అధ్యాపకులు లలితబాబు, క్యూరీ పాల్గొన్నారు.

ఐలు ఆధ్వర్యంలో.. గుంటూరు నేరవార్తలు: అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలు), న్యాయ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ సదస్సు నిర్వహించారు. అతిథిగా హాజరైన విశ్రాంత న్యాయమూర్తి జీవీ కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కవి లక్ష్మీనరసయ్య, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, మహాత్మాగాంధీ కళాశాల కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నెహ్రూనగర్, పట్నంబజారు: కేవీపీఎస్, సీఐటీయూ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్యనగర్‌లో, నగరంపాలెంలోని సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. విద్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

పేదలకు అండగా... సేవా బాటలో...

న్యూస్‌టుడే, పట్నంబజారు

ఉన్నంతలో తోటివారికి సాయం చేయడంలోనే సంతృప్తి ఉందంటారు కొంత మంది. కుటుంబ సభ్యుల సహకారం, ప్రోత్సాహంతో సమాజ సేవకు తనవంతు కృషి చేస్తున్నారు కొత్తపేటకు చెందిన రంగా రత్నశ్రీ. రెండున్నరేళ్లుగా వాసవి జాగృతి తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తొలినాళ్లలో ప్రత్యేక సందర్భాల్లో అనాథాశ్రమాల్లో అన్నదానంతో మొదలుపెట్టి.. భర్త చంద్రశేఖర్ సహకారంతో వాసవి జాగృతి సభ్యుల తోడ్పాటుతో సేవలను విస్తృతం చేశారు. ప్రస్తుతం ఆ సంస్థ జిల్లా గవర్నర్‌గా ఉన్నారు. 250 మంది సభ్యులు తలోకొంత చందాలుగా ఇస్తున్నారు. వాటికి సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా వచ్చిన వేతనంలో కొంత జమ చేసి సేవలకు వినియోగిస్తున్నారు. భర్తతో వాసవి వ్యాపార వికాస్ ఏర్పాటు చేసి పలు రకాల వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడుతున్నారు. గుప్పెడంత బియ్యం పేరుతో సంస్థలోని సభ్యులు నిత్యం కొంత పక్కనపెట్టి.. నెల చివరలో మరికొంత కొనుగోలు చేసి పేదలకు నిత్యావసరాలతోపాటు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. పేదలకు వడ్డీ లేని రుణాలివ్వడం, పేద మహిళలకు లాగుడుబండ్లు పంపిణీ చేయడం, ప్రతి నెలా అనాథ ఆశ్రమాల్లో అన్నదానం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు. భవిష్యత్తులో అనాథ ఆశ్రమాన్ని నిర్మించనున్నామని ఆమె చెప్పారు. గుడివాడ రవీంద్రకుమార్, అద్దేపల్లి శివ సూర్య రాఘవేంద్ర, గ్రంధి హనుమంతరావు, బవిరిశెట్టి రామారావు, తుమ్మల సాయి నాగభూషణం, అమర బాల విఘ్నేశ్వరరావు, యక్కల సుజాత తదితరుల సహకారంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

అన్నదాన కార్యక్రమంలో సంఘ సభ్యులు

రంగా రత్నశ్రీ

సమగ్ర సర్వేకు సహకరించండి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో అన్, అండర్ అసెస్‌మెంట్లపై వార్డు సచివాలయాల వారీగా జరుగుతున్న సమగ్ర సర్వేకు నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం పాత గుంటూరులోని 14వ వార్డు సచివాలయం పరిధిలో జరుగుతున్న సర్వేలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు సచివాలయాల కార్యదర్శులు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే నివేదికలో తప్పు ఉంటే సంబంధిత సిబ్బందితోపాటు పర్యవేక్షణ అధికారులు కూడా బాధ్యులవుతారని స్పష్టం చేశారు.

ఆక్రమణలు తొలగిస్తాం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: రహదారులు, మురుగుకాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం పాతగుంటూరు మెయిన్‌రోడ్డులో ఆక్రమణల తొలగింపును పరిశీలించారు. మురుగుకాలువలపై ఇష్టానుసారం ర్యాంప్‌లు, దుకాణాలు ఏర్పాటు చేసి.. పూడిక తీయడానికి వీల్లేకుండా ఆక్రమించారన్నారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లపై చెత్త కుప్పలు గమనించి శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలో సీఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్లు అశోక్‌కుమార్, మీరావలి, ఎస్ఎస్ ఆయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

డి. నారాయణ మూర్తి, న్యాయవాది, ఏ.టి. అగ్రహారం, గుంటూరు, సెల్: 9849311140

బహిరంగ ప్రకటన

నా క్లయింటు బంధన్ బ్యాంక్, గుంటూరు బ్రాంచి వారి సంజాయిషీ మేమనగా.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తితో పాటు ... వగైరాలు దస్తావేజు.నెం.147/1914 మరియు సవరణ దస్తావేజు ... అటుపిమ్మట దొడ్డ వెంకటరత్నం గారు వగైరాలు కలసి చేసుకొ... వెంకటరత్నం గారికి ఈ దిగువ షెడ్యూల దాఖల ఆస్తి సంక్రమించి ... వేయబడి అటుపిమ్మట వారు స్వర్గస్థులైయిరి. అటుపిమ్మట వారి ... దావాను కొనసాగించుచూ ఐ.ఏ.నెం. 120/1961 నందు ... ఇ.పి.నెం.341/1964 ద్వారా స్వాధీనపరచబడి సదరు దిగువ షెడ్యూ... గురించి సదరు దొడ్డ రంగారావు గారు మరియు వారి కుమారులు ... [illegible]

ఆస్తి షెడ్యూలు

గుంటూరు డి. గుంటూరు సబ్.డి. గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ... ఏలూరు బజారు ఏరియా నందలి గుంటూరు మున్సిపల్ ... టి.యస్.ఎ.నెం.29747/2020-21/జి3, ఎండార్సుమెంటు దాఖలా ... స్థలమున్నూ అందులోని పాత డోరు నెం.23-11-51రు, కొత్త డో... మరియు ఫస్ట్ ఫ్లోర్లు గల మద్రాసు కర్రీల దాబా యింటికి హద్దులు. హద్దు. అ.11-0లు దక్షిణం - గోనుగుంట వీరాంజనేయులు గారి ... గోడ హద్దు.అ.24-6లు పడమర - సోడిశెట్టి క్రిష్ణయ్య వగైరాల ... కొట్టుకున్నూ, లింగమల్లు జగన్మోహన్‌రావుకున్నూ మధ్యగల ప్రహారి ...

Date:26.11.2025

జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్, అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు

గుంటూరు పశ్చిమ

అనర్గళంగా మాట్లాడి.. అందరినీ మెప్పించి..

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు సెల్‌ఫోన్ వల్ల కలిగే ఉపయోగాలు, అనర్థాలను అనర్గళంగా వివరించారు. మౌనిక(తొమ్మిదో తరగతి) ప్రథమ, ఖ్యాతి(ఎనిమిదో తరగతి) ద్వితీయ, పల్లవి(ఎనిమిదో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విష్ణువర్ధన్, కృష్ణవేణి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని శ్రీచైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు సెల్‌ఫోన్ల గురించి ఉపన్యాసాలను దంచి కొట్టారు. భవేష్(తొమ్మిదో తరగతి) ప్రథమ, ఈశ్వర్ ద్వితీయ, వైష్ణవి(ఎనిమిదో తరగతి) తృతీయ స్థానం సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ వినీత బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ వినీత

ప్రతిభ చాటారు.. గెలుపొందారు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారంలోని ది సెంట్రల్ స్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీహెచ్. భానుప్రియ(8వ తరగతి) ప్రథమ, జి.తేజస్విని (10వ తరగతి) ద్వితీయ, టి.హన్షిత (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల హెచ్ఎం ఎ.దుర్గాదేవి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు హిమబిందు, ఎస్.పద్మజ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న బాలికలతో హెచ్‌ఎం దుర్గాదేవి తదితరులు

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 52, వంగ (సన్నాలు) 47, బెండ 32, పచ్చిమిర్చి 40, కాకర 46, బీర 47, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజి 30, క్యారెట్ 60, దొండ 34, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 60, దోస 32, సొర 24, పొట్ల 35, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 117, చామదుంప 24, మునగ 14, బీట్‌రూట్ 43, కీరదోసకాయ 30, బీన్స్ 50, క్యాప్సికమ్ 80, కొత్తిమీర 25, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110 - న్యూస్‌టుడే, పట్టాభిపురం

జాగ్రత్తలతో.. ఆరోగ్య భాగ్యం

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: శీతాకాలంలో వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందుతాయని, ముఖ్యంగా భోజనానికి ముందు, తర్వాత, తుమ్ములొచ్చినా.. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని గుండారావుపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు షేక్ హమీదా అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నగరంలోని చుట్టుగుంట ఎంసీపీఎస్-64 ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ షేక్ హమీదా బాలబాలికలకు ఆరోగ్య సూత్రాలు వివరించారు. జలుబు, దగ్గు ఉన్నవారు పాఠశాలకు వస్తే.. మాస్క్ ధరించాలన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. అనంతరం 107 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని వేముల రత్నకుమారి, ఫార్మసిస్ట్ జి.శ్రావణి, హెల్త్ కార్యదర్శి(ఏఎన్ఎం) ఎం.సువర్చల, ఎంపీహెచ్‌డబ్ల్యూ వై.కోమలి, ఆశ వర్కర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీరు తాగాలి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: శీతాకాలంలో చిన్నపిల్లలకు ఎక్కువగా గోరువెచ్చని నీళ్లు మరిగించి తాగించాలని యూపీహెచ్‌సీ సూపర్‌వైజర్ పి.అన్నమ్మ అన్నారు. నగరంలోని ఎన్జీవో కాలనీ వేణుగోపాల్‌రావు నగర్‌లోని శ్రీకోన బాలప్రభాకరరావు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నల్లకుంటలోని యూపీహెచ్‌సీ సూపర్‌వైజర్ పి.అన్నమ్మ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పాఠశాలలో 6, 7, 8 తరగతుల విద్యార్థులు 150 మందిని పరీక్షించారు. 8 మందికి హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడంతో ఐరన్ మాత్రలు అందజేశారు. ఐదుగురు బరువు తక్కువగా ఉన్నవారికి పోషకాహారంపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో పోషకాలుండేలా చూసుకోవాలని సూచించారు. ఫిట్‌నెస్ కోచ్ ఆర్.శివాజీ మాట్లాడుతూ శీతాకాలంలో దాహం వేయదని, కానీ ఎక్కువ నీటిని తాగాలన్నారు. ప్రధానోపాధ్యాయిని జి.వి.పద్మావతి మాట్లాడుతూ నేత్ర సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన వ్యాయామాలు వివరించారు. ఉపాధ్యాయుడు విజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు జిలానీ, ఎంపీహెచ్ఏ కవిత, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

చుట్టుగుంట ఎంసీపీఎస్-64 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న యూపీహెచ్‌సీ డాక్టర్ షేక్ హమీదా

ఎన్జీవో కాలనీలోని ఎస్‌కేబీపీఎం పాఠశాలలో హిమోగ్లోబిన్ చెక్‌చేస్తున్న సిబ్బంది

ఎంసీపీఎస్-64 ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎత్తు చూస్తున్న 86 సచివాలయ వైద్య సిబ్బంది

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా అరండల్‌పేట ఒకటో లైన్ నుంచి 19వ లైన్ వరకు, అమరావతి రోడ్డులో గురువారం ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ ముస్తాక్ అహ్మద్ తెలిపారు. రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో సాయిబాబా రోడ్డు, చైతన్యపురి, కొరిటెపాడు, సోతెద్రపురం తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

ఆక్రమణలు తొలగిస్తాం

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: రహదారులు, మురుగుకాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం పాతగుంటూరు మెయిన్‌రోడ్డులో ఆక్రమణల తొలగింపును పరిశీలించారు. మురుగుకాలువలపై ఇష్టానుసారం ర్యాంప్‌లు, దుకాణాలు ఏర్పాటు చేసి.. పూడిక తీయడానికి వీల్లేకుండా ఆక్రమించారన్నారు. పూడిక తీయకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో రోడ్లపై చెత్త కుప్పలు గుర్తించి శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలో సీఎంఓహెచ్ డాక్టర్ శంకర్, కార్పొరేటర్లు అశోక్‌కుమార్, మీరావలి, ఎస్ఈ ఆయాజ్‌ఖాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో కల్యాణోత్సవం

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మారుతీనగర్ కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సామూహిక కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో 60 మంది దంపతులు పాల్గొని కల్యాణం నిర్వహించారు. ఉదయం నుంచి స్వామికి పంచామృత అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కొప్రవోలు రామారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

గుంత దాటాలంటే చింత

టెలికంనగర్ ఏడో వీధి నుంచి అమరావతి రోడ్డుకు వెళ్లే రహదారి మధ్యలో పెద్ద గుంత పడడంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయిన్ నుంచి వస్తున్న మురుగు నీరు రెండో వైపు డ్రెయిన్‌కు ఈ గుంత నుంచి వెళ్తుండడంతో చోదకులు వాహనాలను గుంత దాటించే క్రమంలో ఇబ్బందులు పడుతున్నారు. నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు కనీసం తట్టెడు మట్టి కూడా వేయడం లేదని, ఒళ్లు హూనమైపోవడం ఖాయమని వాపోతున్నారు. జీఎంసీ అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు

చెత్త బిన్‌లూ వదలడం లేదు..!

నగరపాలక సంస్థ అధికారులు వీధుల్లో ఏర్పాటు చేస్తున్న మోడ్రన్ డస్ట్ బిన్‌లను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. కొద్ది రోజులకే వాటిని విరగ్గొట్టి తీసుకెళ్తున్నారు. రోడ్లపై చెత్త వేయకుండా డస్ట్‌బిన్‌లో వేయడానికి అనువుగా నగరంలోని అనేక వీధుల్లో ఈ తరహా బిన్లు ఏర్పాటు చేశారు. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వాటిని తస్కరించుకుపోతున్నారు. దీంతో పరిశుభ్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ రోడ్డు మలుపు ప్రాంతంలో ఏర్పాటు చేసిన బిన్‌లను తొలగించిన చిత్రమిది. - న్యూస్‌టుడే, గోరంట్ల

అధ్వాన దారికి మరమ్మతులెప్పుడు

లక్ష్మీపురం ఒకటో లైన్ రహదారి గుంతలమయం కావడంతో వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపార కేంద్రం కావడంతో నిత్యం ఇటువైపుగా పెద్ద ఎత్తున ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు అవస్థలు పడుతూ ప్రయాణించాల్సి వస్తోందని చోదకులు అంటున్నారు. ఇప్పటికైనా రహదారి మరమ్మతులకు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

సమగ్ర సర్వేకు సహకరించండి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో అన్ అండర్ అసెస్‌మెంట్లపై వార్డు సచివాలయాల వారీగా జరుగుతున్న సమగ్ర సర్వేకు నగర ప్రజలు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం పాతగుంటూరులోని 14వ వార్డు సచివాలయ పరిధిలో జరుగుతున్న సర్వేలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు సచివాలయాల కార్యదర్శులు తమకు కేటాయించిన ఇళ్ల నుంచి వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే నివేదికలో తప్పులుంటే సంబంధిత సిబ్బందితో పాటు పర్యవేక్షణ అధికారులు కూడా బాధ్యులవుతారని స్పష్టం చేశారు.

14వ వార్డు సచివాలయం పరిధిలో సమగ్ర సర్వేలో పాల్గొన్న కమిషనర్ పులి శ్రీనివాసులు

జడ్పీ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సంగీతరావు, ఉద్యోగ సంఘాల నాయకులు

గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ

రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రచారం చేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), ఏటీ అగ్రహారం, గోరంట్ల, న్యూస్‌టుడే: దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అంబేడ్కర్ అందజేశారని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పరిషత్తు కార్యాలయం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయ సముదాయం, ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ పరిపాలన భవన్, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల్లో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఉమాదేవి

టీజేపీఎస్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద యాజమాన్యం, అధ్యాపకులు..

అరకొర పనులు.. ప్రజలకు అవస్థలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ అధికారులు చేపట్టే అభివృద్ధి పనులు జాప్యం చేస్తుండడం.. విడతల వారీగా చేయడం.. ప్రజలకు కొత్త సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. గత కొన్ని నెలలుగా కృష్ణనగర్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కృష్ణనగర్ పార్కు దగ్గర నుంచి కుందుల రోడ్డులో కలిసే ప్రధాన రహదారిని ఒకేసారి అభివృద్ధి చేయకుండా విడతల వారీగా చేస్తూ వస్తున్నారు. రూ.1.20 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను మూడు విడతలుగా చేస్తున్నారు. మొదటి విడతలో కృష్ణనగర్ పార్కు నుంచి భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం వెళ్లే రహదారి వరకు, రెండో విడతలో భవిష్యనిధి ప్రాంతీయ కార్యాలయం నుంచి కుందుల రోడ్డు వరకు చేపట్టకుండా మధ్యలోనే నిలిపివేశారు. ఈ విధంగా అరకొరగా పనులు చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కుందుల రోడ్డు నుంచి పట్టాభిపురం ఠాణాకు, గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇది. కొన్ని ప్రాంతాల్లో డ్రెయిన్‌పై ఆక్రమణలు సైతం తొలగించకుండా రోడ్డు వేస్తున్నారు. డ్రెయిన్ పూర్తిగా నిర్మించకుండా వదిలేస్తే ఎలాగని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొన్నాళ్ల పాటు రహదారిని కొంత వరకు నిర్మించి వదిలేశారు. స్థానికులు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని గగ్గోలు పెట్టడంతో కంకర, డస్ట్ పోసి వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని త్వరితగతిన పూర్తిగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.

రోడ్డు పూర్తిగా నిర్మించకుండా వదిలేశారిలా...

పాఠశాలలో తపాలా శాఖ అవగాహన

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ పాఠశాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో డాయి ఆఖర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ వై.మునిచంద్రారెడ్డి, పబ్లిక్ రిలేషన్స్ ఇన్‌స్పెక్టర్ వై.మాధవరావు బెలూన్లు ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తక్కువ పదాలతో భావవ్యక్తీకరణ చేయడమే డాయి ఆఖర్ ఉద్దేశమని పేర్కొన్నారు. మునిచంద్రా రెడ్డి, ప్రిన్సిపల్ జి.రత్తయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అకడమిక్ సమన్వయకర్త బి.శైలజ, పోస్ట్‌మెన్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా చేనేతలకు సంక్షేమ చట్టాలు అమలు చేసిన గొప్ప దార్శనికుడు ప్రగడ కోటయ్య అని వీవర్స్ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా మాస్టర్ పేర్కొన్నారు. గుంటూరు గుజ్జనగుండ్ల చేనేత భవన్‌లో వీవర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య వర్ధంతి బుధవారం నిర్వహించారు. కన్నా మాస్టారు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరఫున నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించడం చేనేతలందరికీ ఆనందదాయకంగా ఉందన్నారు. దీనికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కూటమి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ బీసీల కులగణన చేపట్టడం ద్వారా అందరికీ సమాన రాజకీయ సంక్షేమ ఫలాలు అందుతాయని, ముఖ్యమంత్రి ఆ దిశగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మరి క్రాంతికుమార్, పద్మశాలి అంతర్జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు స్వర్గం పుల్లారావు, నాయకులు కస్తూరి రామకృష్ణ, కోట సత్యం, గుర్రం చిన్నవీరయ్య, చిన్న సుబ్బారావు, పుచ్చల సోమరాజు, దామోదర్, ఉడుత కృష్ణ, పారేపల్లి మహేష్, శ్రీధర్, సూర్యనారాయణ, శ్రీనివాసు, ఈశ్వరరావు, కౌతరపు నాగలేఖ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కన్నా మాస్టారు

బ్రాహ్మణ సమాజాన్ని కించపర్చినవారిపై చర్యలు తీసుకోండి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే: బ్రాహ్మణులను కించపర్చేలా పాటలు పాడినవారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ డిమాండ్ చేశారు. ఈమేరకు అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో వెలగలేటి గంగాధర్, కూటమి నేతలు బుధవారం వినతిపత్రం అందించారు. గంగాధర్ మాట్లాడుతూ ఇటీవల డప్పు చంద్రన్న సంస్కరణ సభలో గాయకుడు జి.డి.సారయ్య బ్రాహ్మణ జాతిని, బ్రాహ్మణుల ఆచార, వ్యవహారాలను కించపరుస్తూ పాట పాడడం బ్రాహ్మణ జాతిని అవమానించడమేనన్నారు. సారయ్య పాడిన పాటను వెంటనే యూట్యూబ్ నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, పాలపాటి రవికుమార్, తాడువాయి రామకృష్ణ, ఏలూరి లక్ష్మి, బొల్లాప్రగడ శ్రీదేవి, తెదేపా నాయకులు ఉయ్యాల శ్యాంవరప్రసాద్, నందిరాజు మీనాక్షి, జనసేన నాయకులు పుల్లాభట్ల ఫణికుమార్ శర్మ, ఘంటసాల శ్రీకృష్ణకౌండిన్య, హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు మున్నలూరి నాగేశ్వరరావు, దారా అంబేడ్కర్ పాల్గొన్నారు.

అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పలువురు నాయకులు పేర్కొన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహిచారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ సలీం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.రమణ మాట్లాడుతూ కార్మికులను సంప్రదించకుండా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందేనన్నారు. ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కీం వర్కర్లు, ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పని గంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు వెనుకాడేది లేదన్నారు. ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకిటి అరుణ్‌కుమార్, నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్, సీఐటీయూ జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్, బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

సర్వేలతో తీవ్రమైన పని ఒత్తిడి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అర్బన్ సచివాలయాల్లో పనిచేసే ఏఎన్ఎంలను నగరపాలక సంస్థకు సంబంధించిన సర్వేలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, వైద్యారోగ్య శాఖ విధులు మాత్రమే కేటాయించాలని పలువురు కోరారు. ఈ మేరకు ఏపీ ఎన్జీఓల సంఘం నాయకులు, ఏఎన్ఎంలు డీఎంహెచ్‌వోకు బుధవారం వినతిపత్రం అందించారు. గతంలోనూ పలుమార్లు విన్నవించినా ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఏఎన్ఎంలు వార్డు సచివాలయాల సర్వేలతో తీవ్రమైన పని ఒత్తిడి ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ విధులకు హాజరుకాలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్‌షరీఫ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్వీఎస్ సూరి, కల్యాణ్‌కుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో వినతిపత్రం అందించేందుకు వచ్చిన ఏపీఎన్జీఓ నాయకులు, ఏఎన్ఎంలు

విద్యార్థుల మాక్ అసెంబ్లీ అద్భుతం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ అద్భుతంగా జరిగిందని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగ విలువల్ని ప్రతి విద్యార్థికి చేరువ చేసేలా ప్రయత్నాలు చేస్తున్న మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మాక్ అసెంబ్లీ వంటి విలువలు, విద్య కలయిక కార్యక్రమాలను ఏటా విద్యార్థులతో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తు తరాలు విలువలతో కూడిన రాజకీయ రంగంలోకి రావాలనే సీఎం చంద్రబాబు ఆకాంక్షకు ఈ మాక్ అసెంబ్లీ అద్దం పడుతుందన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో నైతిక విలువలు-ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. తన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని నేటి మాక్ అసెంబ్లీలో నైతిక విలువలు-ప్రాథమిక హక్కులు పుస్తకాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు విడుదల చేసినందుకు ఎమ్మెల్యే మాధవి ధన్యవాదాలు తెలిపారు.

బాలికను మోసం చేసిన నిందితుడి అరెస్టు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: బాలికకు మాయమాటలు చెప్పి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడి మోసం చేసిన వ్యక్తిని పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. అచ్చంపేట మండలం కోనూరుకు చెందిన బాలిక నగరంలోని బంధువు ఇంట్లో ఉంటూ.. ఓ ప్రైవేట్ కళాశాలలో జూనియర్ ఇంటర్ చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన కూలి పనులు చేసుకునే తిరుపతయ్య.. బాలికకు మాయమాటలు చెప్పి లాడ్జిలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక కనిపించకుండా వెళ్లడంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొదట పోలీసులు తొలుత అదృశ్యం కేసు.. తర్వాత బాలిక ఆచూకీ లభ్యం కావడంతో వైద్యపరీక్షలు నిర్వహించగా గర్భవతి అని తేలింది. దీంతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి తిరుపతయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

కోటి సంతకాలని చతికిలపడ్డ వైకాపా నేతలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కోటి సంతకాల ఉద్యమం చేపట్టిన వైకాపా నేతలు లక్ష సంతకాలు కూడా చేయించలేక చతికిలపడ్డారని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'మూడేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం.. అని గొప్పలకు పోతున్న వైకాపా నేతల తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. చాగంటి కోటేశ్వరరావు.. చంద్రబాబు, లోకేశ్‌లను మెచ్చుకుంటే.. ఆయన్ని కూడా విమర్శిస్తున్నారు. ప్రజాదర్బార్‌లో జగన్‌ను ఒక రోగి కలిసి క్యాన్సర్ వచ్చిందని రక్షించాలని వేడుకుంటే ప్రభుత్వం వచ్చిన తర్వాత సాయం చేస్తానని చెప్పి పంపించడంపై సొంత పార్టీ నేతలే చీదరించుకుంటున్నారు'.. అని విమర్శించారు.

CHANGE OF NAME

I, **DITTAKAVI LAKSHMI INDIRA** (Old Name), W/o. **DITTAKAVI LAKSHMI NARASIMHACHARYULU**, Resident of Flat No:416, Yaganti Sterling, 3rd Line, Kalyani Nagar, Palakaluru Road, Gujjanagundla, Guntur, Guntur District, Andhra Pradesh - 522006. I have changed my name as **DITTAKAVI LAKSHMI INDIRA DEVI** (New Name) W/o. **DITTAKAVI LAKSHMI NARASIMHACHARYULU**. Hereafter my name is known as **DITTAKAVI LAKSHMI INDIRA DEVI** (New Name) W/o. **DITTAKAVI LAKSHMI NARASIMHACHARYULU**.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన ఘట్రాజు శివకుమారి, W/o. సీతారామ మోహనరావు, పోలీస్ క్వార్టర్స్, ఎ-బ్లాక్ నెం.9, విద్యానగర్ 2వ లైను, కళ్యాణ్ నగర్, గుంటూరు, చంద్రమౌళినగర్, ఆంధ్రప్రదేశ్- 500 007 వారి సంజాయిషీ పొంది ఇచ్చు ప్రకటన. నాక్లయింటు భర్తగారు అయిన లేటు ఘట్రాజు సీతారామ మోహన్‌రావుగారు ది.11-03-2005న మరణించి యున్నారు. వారికి వారి మేనత్త గారైన లేటు మారెళ్ళ సూర్య నారాయణ గారి భార్య మారెళ్ళ వరలక్ష్మమ్మ గారు వారి జీవితకాలము నందు ది.29-07-1994న ఒక వీలునామా వ్రాసి నెం. 318/1994గా రిజిష్టర్ చేసియున్నారు. సదరు వీలునామా నందు ఆమె ది.14-10-1946న దస్తావేజు నెం.4652/1946 ద్వారా చ.గ.199లు ఆస్తిని కొనుగోలు చేసివున్నానని, అందులో తూర్పు దిశగల చ.గ.101లు ఆస్తిని నాక్లయింటు భర్తగారైన ఘట్రాజు సీతారామ మోహన్‌రావు గారికి సంక్రమించే విధంగా ఏర్పాటు చేయడమైనది. ఆమెకు సంతానం కలిగి యుండలేదు.ఆమె నా క్లయింటు భర్తగారి సంరక్షణలోనే వుండి ది. 20-05-1998న మరణించినారు. సదరు వీలునామాను అనుసరించి నాక్లయింటు భర్తగారికి వీలునామాలో పేర్కొన్న ఆస్తి సంక్రమించింది. ఆస్తి తాలూకు దస్తావేజు నెం.4652/1946 దస్తావేజు కూడా నా క్లయింటు భర్తగారి స్వాధీనంలో ఉండెడి.ఆయన మరణానంతరం నా క్లయింటు వేరే ఇంటికి మారిన సందర్భంలో సదరు దస్తావేజు నెం.4652/1946 పోయినది.నాక్లయింటు సదరు దస్తావేజు కొరకు ఎంత వెతికిననూ దొరికియుండలేదు. ఇంక ఎక్కడనూ ఆ దస్తావేజు దొరికే అవకాశం కనిపించలేదు. కావున ఇందు మూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, ఎవరికైనా సదరు దస్తావేజు నెం. 4652/1946 దొరికినయెడల ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కి తెచ్చి ఇవ్వగలరు. అన్యధా సదరు దస్తావేజును ఉపయోగించి ఎటువంటి లావాదేవీలు జరిపిననూ అవిచెల్లవని వారు చట్ట రీత్యా శిక్షార్హులు అని తెలియచేయడమైనది.

డి. నారాయణ మూర్తి, న్యాయవాది, ఏ.టి. అగ్రహారం, గుంటూరు. సెల్: 9849311140

చికిత్స పొందుతూ మహిళ మృతి

గుంటూరు రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఓ మహిళ బుధవారం మృతిచెందినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు. పల్నాడు జిల్లా ఈపూరు మండలం నల్లగొండ తండాకు చెందిన భూక్యా బాలిబాయి(46) జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. భూక్యా హనుమాన్ నాయక్‌తో కలిసి బాలిబాయి ద్విచక్రవాహనంపై మంగళవారం ఉదయం గుంటూరు వస్తున్న సమయంలో నల్లపాడులోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో వీరి వాహనాన్ని ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టింది. ప్రమాదంలో బాలిబాయి తలకు తీవ్ర గాయాలు కాగా హనుమాన్‌నాయక్‌కు స్వల్పంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను జీజీహెచ్‌కు తరలించగా బాలిబాయి చికిత్స పొందుతూ మరణించింది. కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా ప్రమాదం జరిగిందని హనుమాన్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కారు ఢీ కొని వృద్ధుడి దుర్మరణం

తుళ్లూరు: రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. ఎంటీఆర్ సంస్థలో పనిచేసే తుళ్లూరుకు చెందిన ఓ వ్యక్తి బుధవారం సాయంత్రం వేగంగా కారు నడుపుతూ అబ్బూరాజుపాలెం వద్ద రోడ్డు దాటుతున్న అదే గ్రామానికి చెందిన కుక్కల్లపల్లి సుందరరావు (76)ను ఢీకొట్టాడు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. తమకు ఎంటీఆర్ సంస్థ న్యాయం చేయాలని మృతుడి బంధువులు, గ్రామస్థులు ఆందోళన నిర్వహించారు. తుళ్లూరు ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో అత్త ఆత్మహత్య

ముట్లూరు(వట్టిచెరుకూరు): కోడలితో గొడవ నేపథ్యంలో మనస్తాపానికి గురైన అత్త ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందడంపై వట్టిచెరుకూరు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. వట్టిచెరుకూరు సీఐ రామానాయక్ తెలిపిన వివరాల మేరకు... ముట్లూరు గ్రామానికి చెందిన తమలపాకుల మంగమ్మ(50)కి ఆమె కోడలు సంధ్యకు మధ్య కొంతకాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 25న వారిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో అత్త పురుగు మందు తాగింది. గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.

చెరువు కాపలాదారుడిపై దాడి

కాకుమాను, న్యూస్‌టుడే: చెరువు కాపలా దారుడిపై విచక్షణా రహితంగా దాడి చేసిన ఘటన ఇది. బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. కాకుమాను మండలం కొత్త కొల్లిమర్ల గ్రామానికి తిరుపేదుల శీను, అతని భార్య సామ్రాజ్యం చెరువు కట్టపై కాపలాదారులుగా ఉన్నారు. ఈ నెల 22న రాత్రి అతను చెరువు కట్టపై తిరుగుతూ కాపలా కాస్తున్నాడు. అదే సమయంలో పాత కొల్లిమర్లకు చెందిన ఊరగుండ శ్రీనివాసరావు వచ్చారు. ఎవరా అని లైటేసి అతని వైపు తిప్పగా వెంటనే శ్రీనివాసరావు కోపంతో కాపలాదారుడిపై దాడికి తెగబడ్డాడు. పక్కనే ఉన్న బాధితుడి భార్య కూడా అడ్డుగా వెళ్లే ఆమెను కూడా నెట్టివేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడికి తీవ్ర గాయాలు కావడంతో చెరువు యజమానికి ఫోన్‌లో సమాచారం అందించారు. బాధితుడిని బాపట్ల ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. బుధవారం రాత్రి స్టేషనుకు, యాదవ పెదరెడ్డి సంఘ నాయకులు స్టేషన్ వద్దకు చేరుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలి

తాడేపల్లి, తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి రాజధానిపై పార్లమెంట్‌లో సమగ్ర చట్టం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు పేర్కొన్నారు. రాజధాని ప్రాంత వాసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళగిరి నుంచి రాయపూడి సీఆర్డీఏ కార్యాలయం వరకు బుధవారం చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతికి రానున్న కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ రాజధానికి నిధులపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయం వద్ద నినాదాలు చేసి కమిషనర్ కె.కన్నబాబుకు వినతి పత్రం అందించారు. సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం. రవి, జిల్లా కార్యదర్శి వై. నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరు: సీఆర్డీఏ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

రాములోరి కల్యాణం.. ఊరంతా సంబరం

విజనంపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: విజనంపాడులో కోదండరామస్వామి దేవాలయం ప్రాంగణంలో జరుగుతున్న 61వ రామనామ సప్తాహ మహోత్సవాల్లో బుధవారం సంప్రదాయంగా స్వామివారి కల్యాణోత్సవం జరిగింది. గ్రామానికి చెందిన కోయ వెంకటేశ్వరరావు, అనూరాధ మన్నవ జానకిరామ్, దరణి దంపతులు క్రతువు జరిపించారు. అనంతరం గ్రామోత్సవం, అన్నదానం ఏర్పాటు చేశారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కోయ శేఖర్‌లు పాల్గొని పూజలు చేశారు. ✦ యామర్రు మల్లేశ్వరస్వామి దేవాలయంలో వల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, చండికేశ్వరుడు, కాలభైరవుల విగ్రహాల ప్రతిష్ఠ శోభాయమానంగా జరిగింది. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విజనంపాడులో కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

సుబ్రహ్మణ్యేశ్వరా పాహిమాం

పెదనందిపాడు: నాగులపాడులో..

మంగళగిరి గ్రామీణ: నవులూరులో ..

న్యూస్‌టుడే బృందం: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదనందిపాడు మండలం నాగులపాడులో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మందడంలోని వారాహీ పీఠంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పుట్టకి 13,200 ఆవు పాలతో పీఠం గురుస్వామి సందారి రమేష్ ఆధ్వర్యంలో అభిషేకం చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

తుళ్లూరు: మందడం వారాహీ పీఠంలో..

దుగ్గిరాలలో అయ్యప్ప దీక్షాధారుల ప్రదర్శన

పెదనందిపాడు: రాజాపాలులో పూజలు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ పావులూరి ఇంజినీరింగ్, ఫ్లాట్ నెం.308, 3వ ఫ్లోర్, వసంత్ రెసిడెన్సీ, లక్ష్మీ నరసింహ కాలనీ, మంగళగిరి - 522 503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి,** తండ్రి : వెంకట సుబ్బయ్య, ఎమ్‌ఎపిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి పావులూరి ప్రశాంతి,** భర్త: సుబ్రహ్మణ్య స్వామి, ఎమ్‌ఎపిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు **డిమాండ్ నోటీసు తేది 01-12-2023** ప్రకారం **తేది.01-12-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.3,89,95,925/-** (అక్షరాల మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.02.12.2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనాత్మక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది"** మరియు **"రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.15.12.2025**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: షెడ్యూలు-ఏ: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.214/1 లోని ఎ.7.30 సెంట్లు, ఆర్.ఎస్.నెం.217 లోని ఎ.2.68 సెంట్లు, ఆర్.ఎస్.నెం.216/2 లోని ఎ.9.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.213/ఎ1 లోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.213/బి1 లోని ఎ.1.02 సెంట్లు కలిపి మొత్తం ఎ.21.11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస స్థలం ఒకే భాగంగా కలదు. **హద్దులు (డోర్ నెం. నంబూరు, 25-216/1/2) : ఉత్తరం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, **దక్షిణం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, నేషనల్ హైవే కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **తూర్పు :** ఇతరుల భూమి కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్రం ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **పడమర:** కంటేరు రోడ్డు కొంతమేర మరియు ఇతరుల భూమి కొంతమేర మరియు మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర.
షెడ్యూలు-బి: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధి, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లోని ఎ.21.11 సెంట్లు మొత్తంలో 25.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమితో MAPLE బ్లాక్ మొదటి అంతస్తు నందు 1744 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, పార్కింగ్ స్పేస్ నెం.MPTW సెల్లార్ ఫ్యామిలీ నెం.1160 నందు 134 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో గల అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0122 యావత్తు ఆస్తి. **హద్దులు (అసెస్మెంట్ నెం.4828, ఎస్‌సి నెం.1134309000112) : ఉత్తరం :** యూనిట్ నెం.0123 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **దక్షిణం:** యూనిట్ నెం.0121 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా.

రిజర్వు ధర : రూ.62,00,000/-	ధరావత్తు : రూ.6,20,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 350.11 చ॥గ॥లు లేదా 292.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.126 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.127, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 309.33 చ॥గ॥లు లేదా 258.68 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.127 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.164, **పడమర :** ప్లాట్ నెం.126, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 247.11 చ॥గ॥లు లేదా 206.64 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.164 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.165, **పడమర:** ప్లాట్ నెం.127, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
ఐటమ్-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 159.11 చ॥గ॥లు లేదా 133.05 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.165 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.164, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
పైన తెలిపిన నాలుగు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1065.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.62,00,000/-	ధరావత్తు : రూ.6,20,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 200.22 చ॥గ॥లు లేదా 167.43 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.133 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2200/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.155, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.132, **ఉత్తరం :** ప్లాట్ నెం.134.

రిజర్వు ధర : రూ.9,00,000/-	ధరావత్తు : రూ.90,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 707.11 చ॥గ॥లు లేదా 591.32 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 155 & 156 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 157 & 158, **పడమర :** ప్లాట్ నెం.లు133 & 134, **దక్షిణం :** ప్లాట్ నెం.లు132 & 159, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 284.55 చ॥గ॥లు లేదా 237.95 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.157 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.158, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 209.00 చ॥గ॥లు లేదా 174.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.158 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.159, **ఉత్తరం :** ప్లాట్ నెం.157.
పైన తెలిపిన మూడు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1200.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.59,00,000/-	ధరావత్తు : రూ.5,90,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 453.89 చ॥గ॥లు లేదా 379.57 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.159 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.132, **దక్షిణం :** ప్లాట్ నెం.160, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 155, 156 & 158.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 423.11 చ॥గ॥లు లేదా 353.82 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.160 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.131, **దక్షిణం :** ప్లాట్ నెం.161, **ఉత్తరం :** ప్లాట్ నెం.159.
ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 392.33 చ॥గ॥లు లేదా 328.09 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.161 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.130, **దక్షిణం :** ప్లాట్ నెం.162, **ఉత్తరం :** ప్లాట్ నెం.160.
ఐటమ్-3: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 345.11 చ॥గ॥లు లేదా 288.60 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.162 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.129, **దక్షిణం :** ప్లాట్ నెం.163, **ఉత్తరం :** ప్లాట్ నెం.161.
ఐటమ్-4: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 282.33 చ॥గ॥లు లేదా 236.10 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.163 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.128, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 164 & 165, **ఉత్తరం :** ప్లాట్ నెం.162.
పైన తెలిపిన ఐదు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1896.77 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.1,02,00,000/-	ధరావత్తు : రూ.10,20,000/-	బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-6: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 1246.66 చ॥గ॥లు లేదా1042.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 128,129,130,131 & 132 ల యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2204/2020 ప్రకారం శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 163,162,161,160 & 159, **పడమర:** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 126 & 127, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 133 & 135.

రిజర్వు ధర : రూ.67,00,000/-	ధరావత్తు : రూ.6,70,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 15-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:27-11-2025 నుండి 14-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-11-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశాన్ని ఏకతాటిపై నడిపించే శక్తి రాజ్యాంగం

న్యూస్‌టుడే బృందం: దేశాన్ని ఏకతాటిపై నడిపించే శక్తి రాజ్యాంగం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ఉపాధ్యాయులు రాజ్యాంగ లక్ష్యాలను వివరించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. ✦ మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్‌లో కమాండెంట్ నగేష్‌బాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో అధ్యక్షుడు కేసన శంకరరావు, వైకాపా ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటాలకు పుష్ప నివాళులర్పించారు.

గుంటూరు రూరల్: ఏటుకూరు గ్రంథాలయంలో..

ఫోరం ఫర్ అర్బన్ ఆధ్వర్యంలో.. తుళ్లూరు, న్యూస్‌టుడే: 'ఫోరం ఫర్ అర్బన్' ఆధ్వర్యంలో బుధవారం మండలంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, గౌరవ అతిథిగా అదనపు కమిషనర్ ప్రతిపాటి శామ్యూల్ హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అరవిల్ అమరావతి ఆధ్వర్యంలో అధ్యక్షురాలు కమ్యూనిటీ వర్కర్, ప్రధాన కార్యదర్శిగా రేవుమాన్, యూత్ ప్రెసిడెంట్ పాలకాయల సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సర్దార్ బాషా తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న రాయపాటి శైలజ, ప్రముఖులు

విద్యార్థులకు చేయూత

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చేపట్టిన ఏడు ప్రధాన అంశాల్లో భాగంగా మంగళగిరి సీకే జూనియర్ కళాశాలకు రూ.40 వేల విలువైన గ్రీన్ బోర్డులను బుధవారం బహూకరించినట్లు రోటరీ అధ్యక్షుడు గ్రంధి రాజశేఖర్ తెలిపారు. పీడీజీలు అన్నె రత్నప్రభాకర్ రవి, కళాశాల కరస్పాండెంట్ గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ ఒరిగింది.. ట్రాఫిక్ నిలిచింది

తాడేపల్లి: ఉండవల్లి గ్రామ సచివాలయం సమీపంలో రాజధాని వైపు వెళుతున్న ఓ వ్యాన్ అదుపు తప్పి మురుగు కాలువలోకి జారిపోయింది. ఫలితంగా అందులో ఉన్న వారంతా ఆందోళనకు గురి అయ్యారు. వారిని జాగ్రత్తగా బయటకు దించారు. ఈ నేపథ్యంలో దాదాపుగా కిలోమీటరు మేర రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాక్టర్ ద్వారా వ్యాన్‌ను బయటకు తీశారు. రాకపోకల క్రమబద్ధీకరణకు దాదాపు గంట సమయం పట్టింది.

ఇందిరానగర్‌లో పోలీస్ బందోబస్తు

మంగళగిరి: మంగళగిరి ఇందిరానగర్‌లో బుధవారం సాయంత్రం పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఆ ప్రాంతంలో కృష్ణుడి గుడి వద్దకు బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ వస్తారంటూ ప్రకటన విడుదల చేయడంతో ఆ ప్రాంతంలో వారంతా అభ్యంతరం చేశారు. దీంతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే రామచంద్రయాదవ్ ఆ ప్రాంతానికి రాలేదు. కొంతమంది యాదవ సంఘాల ప్రతినిధులు ఆయనతో చర్చలు జరిపారు. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకుందామని కోరారు.

నల్లబర్లీ పొగాకు సాగు చేయొద్దు

పెదనందిపాడు: నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని ప్రభుత్వం జీవో నెంబర్ 740 జారీ చేసినట్లు ఏవో సుబ్బారావు తెలిపారు. ఎవరైనా సాగు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని పేర్కొన్నారు. రైతులు గమనించాలని కోరారు.

28న ఉద్యోగ మేళా

మంగళగిరి గ్రామీణ: ఎర్రబాలెం గ్రామంలోని జేఎంజే పార్లిషన్ హౌస్‌లో 28న డాన్‌బాస్కో టెక్ సొసైటీ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి నవీన్ ప్రకాష్ తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ అర్హత ఉన్నవారు బయోడేటా, విద్యార్హత పత్రాల నకళ్లతో హాజరుకావాలని కోరారు. గోడపత్రికను ఆవిష్కరించారు.

సేవలు మరువలేనివి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వియ్యపు విజయ్‌కుమార్ చేసిన సేవలు మరువలేనివని తెదేపా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆయన 19వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి నగరపాలక కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులు పూలమాలలు వేసి బుధవారం నివాళులర్పించారు.

క్రికెట్ స్టేడియం అభివృద్ధికి అడుగులు

మంగళగిరి: మంగళగిరిలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. స్టేడియంలో అసంపూర్తిగా మిగిలిన పనులను గుర్తించి ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ సూచనల మేరకు అడ్మిన్ మేనేజర్ సీహెచ్ భాస్కర్ పూజలు నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ తేజ, ట్రైనర్ సాగరిక తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల హక్కులు హరించే పన్నాగం'

మంగళగిరి: కార్మికుల హక్కులను హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నాగం పన్నిందని వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన కేంద్ర వైఖరిని నిరసిస్తూ మంగళగిరిలో బుధవారం వామపక్షాల, కార్మిక సంఘాలు ఆధ్వర్యాన నిరసన తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీఐటీయూ నాయకులు వీసం జవహర్‌లాల్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బ్రహ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం తొలగించాలని ఫిర్యాదు

తాడికొండ: తాడికొండ గ్రామం పెద్ద మసీదు సెంటర్ వద్ద అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్డును తొలగించాలని పంచాయతీ కార్యాలయంలో బుధవారం షేక్ అజీజ్, అష్రఫ్, షేక్ అజ్గర్ అలీ తదితరులు ఫిర్యాదు చేశారు. వైకాపా హయాంలో పంచాయతీలో ఏవిధమైన తీర్మానం లేకుండా ఆ షెడ్డును నిర్మించారని, దీని వల్ల జెండాచెట్టు వద్ద పండుగ కార్యక్రమాలు చేయలేకపోతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

రేవేంద్రపాడు (దుగ్గిరాల): రేవేంద్రపాడులో హత్యకు గురైన షేక్ మీరాబీ కేసులో భర్త షేక్ నాగుల్‌మీరాను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై వెంకటరవి చెప్పారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. అవ్వారు శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బారావు, డోర్ నెం: 2-28-13, చింతలపూడి వారి వీధి, గాంధీ నగర్, తెనాలి పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా - 522201. **2. అవ్వారు లత,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం: 2-28-13, చింతలపూడి వారి వీధి, గాంధీ నగర్, తెనాలి పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా - 522201. **3. అక్కల అరుణ్ కుమార్,** తండ్రి: ప్రసాద్, డోర్ నెం: 6-8-39, రామిశెట్టి వారి వీధి, గాంగానమ్మ గుడి, తెనాలి, గుంటూరు జిల్లా - 522201.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **అవ్వారు లత** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF1410280003.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: తెనాలి** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,19,54,197/-** (అక్షరాలా ఒక కోటి పంతొమ్మిది లక్షల యాభై నాలుగు వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు
శ్రీమతి అవ్వారు లత గారికి చెందిన ఆస్తి (ఎస్.ఆర్.ఓ. మంగళగిరి వారి వైడ్ డాక్యుమెంట్ నెం. **1515/2001** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి మున్సిపాలిటీ ఏరియా, మంగళగిరి గ్రామం, (అమరావతి టౌన్‌షిప్) డి.నెం. 300/పార్ట్ నందు, 208.00 చదరపు గజాలు లేదా 173.88 చదరపు మీటర్లు విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం, సమీప డోర్ నెం. 4-522, ప్లాట్ నెం. 210 వద్ద ఉంది. **హద్దులు: తూర్పు:** ఇప్పటికే ఉన్న 40'-0" వెడల్పు రోడ్డు - 36-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 211 - 52-0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 161-36.0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 209 - 52.0 అడుగులు. పై హద్దులలో గల 208.00 చదరపు గజాలు లేదా 173.88 చదరపు మీటర్లు విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం, సమీప డోర్ నెం. 4-522, ప్లాట్ నెం. 210 మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ మంగళగిరి వారి డాక్యుమెంట్ నెం. 1515/2001 కి అనుగుణంగా ఉంది).

తేది: 25-11-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. బొప్పుడి రామారావు, తండ్రి: వీరయ్య, డి.నెం. 3-36/5, మరబావి సెంటర్, గణపవరం (గ్రా), నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా -522619. **2. మాలిశెట్టి అరుణ,** భర్త: రాము, డి.నెం. 4-13, పడమటి బజార్, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా-522619. **3. బొప్పుడి వీరమ్మ,** భర్త: రామారావు, డి.నెం. 4-549/44, గ్రౌండ్ ఫ్లోర్, కళ్యాణి రోడ్డు, ఎల్.జి షోరూమ్ దగ్గర, రింగ్ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు-522061.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **బొప్పుడి రామారావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: CHLPTTF1610250001.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 మరియు **బ్రాంచి ఆఫీస్: చిలకలూరిపేట** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,03,82,963/-** (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 16-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు
బొప్పుడి రామారావు గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. కొరిటెపాడు వారి వైడ్ డాక్యుమెంట్ నెం. **4073/2016** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, ఎడ్లపాడు మండలం, వంకాయలపాడు గ్రామ పంచాయితీ ఏరియా, వంకాయలపాడు గ్రామం, డి.నెం: 218 లో గల ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం భూమి, ఆర్.డి.ఓ. నరసరావుపేట వారి ప్రక్రియల ద్వారా ఆర్.సి. నెం. 6883/2015-8 ప్రకారం వ్యవసాయేతర భూమిగా మార్చబడింది. దాని ప్రకారం, డి.నెం. 218-సి లోని ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం గల భూమి ప్లాట్లుగా విభజించబడింది అందులో ప్లాట్ నెం.లు. 58, 59 మరియు 60 లలో ఉన్న మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం గల డోర్ నెం. 4 లోని ఆస్తి యొక్క హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.లు. 51, 52, 53 లలో గల స్థలం - 132 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 57 లో గల స్థలం - 53 అడుగులు, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 132 అడుగులు, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - 53 అడుగులు. పైన తెలిపిన సరిహద్దులలో ప్లాట్ నెం.లు. 58, 59 మరియు 60 లలో గల మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. కొరిటెపాడు యొక్క డాక్యుమెంట్ నెం. 4073/2016 కు సంబంధించినది.)

తేది: 25-11-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. కోపనాతి శివ నాగేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం: 7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల, గుంటూరు జిల్లా - 522330. **2. కోపనాతి విజయ కుమారి,** భర్త: శివ నాగేశ్వరరావు, డోర్ నెం: 7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల, గుంటూరు జిల్లా - 522330. **3. గోవిందు నరేష్,** తండ్రి: శ్రీనివాసరావు, డోర్ నెం: 5-331, మెయిన్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా, నూతక్కి, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522303.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **కోపనాతి శివ నాగేశ్వరరావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF2103200010.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: తెనాలి** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.11-12-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 11-12-2023** నాటికి బకాయి **రూ. 39,95,565/-** (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **ది.05.04.2024**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు
కోపనాతి శివ నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. దుగ్గిరాల వారి వైడ్ డాక్యుమెంట్ నెం. **803/2004** గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, దుగ్గిరాల గ్రామ పంచాయితీ ఏరియా, దుగ్గిరాల గ్రామం, డి.నెం. 495/4 లోని ఎకరా 0.36 సెంట్ల నుండి ఎకరా 0.08 సెంట్లు విస్తీర్ణం. డి.నెం. 495/5 లోని ఎకరా 0.21 సెంట్ల నుండి ఎకరా 0.09 సెంట్లు విస్తీర్ణం మరియు డి.నెం. 500/2 లోని ఎకరా 1.66 సెంట్ల నుండి ఎకరా 0.29 సెంట్లు విస్తీర్ణం, మూడు నెంబర్లు ఒకదానికొకటి పక్కనే ఉండటం మరియు ఒకే భూమిగా ఉండటం వలన మొత్తం విస్తీర్ణం ఎకరా 0.46 సెంట్లు లేదా 2226.4 చదరపు గజాల వ్యవసాయేతర భూమిగా ఉంది. **హద్దులు: తూర్పు:** పి.డబ్ల్యు.డి. ఇరిగేషన్ కాలువకు ఆనుకుని ఉన్న పంచాయతీ రోడ్డు, **దక్షిణం:** కోపనాతి వెంకటేశ్వర రావు గారి భూమి, **పడమర:** మెడిబోయిన మురళి కృష్ణ గారి భూమి, **ఉత్తరం:** కోపనాతి నాగ వర ప్రసాద్ రావు గారి భూమి. పై హద్దులలో గల ఎకరా 0.46 సెంట్లు లేదా 2226.4 చదరపు గజాల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. దుగ్గిరాల వారి డాక్యుమెంట్ నెం. 803/2004 లోని ఐటమ్ నెం. 3 కి అనుగుణంగా ఉంది).

తేది: 25-11-2025 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మంత్రి లోకేశ్ పర్యటన నేడు

తాడేపల్లి, మంగళగిరి: మంగళగిరి శాసన సభ్యుడు, మంత్రి నారా లోకేశ్ గురువారం మంగళగిరిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 9.30 గంటలకు వడ్లపూడి సెంటర్‌లోని చేనేత వస్త్రాలయాన్ని, మంగళగిరి శివాలయం వద్ద ఉన్న పౌర గ్రంథాలయాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరులోని గంగానమ్మగుడిని సందర్శిస్తారు. మధ్యాహ్నం కొండపనేని టౌన్‌షిప్ వద్ద సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్, ఆర్టీసీ డిపో రోడ్డులోని నూర్ మసీదు, ఆటోనగర్‌లోని మటన్ హౌస్ ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొంటారని మంగళగిరి తెదేపా కార్యాలయం వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాయి.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME మంగళగిరి బ్రాంచ్ (63653),
ఊర్వశి థియేటర్ ప్రక్కన, జి.టి రోడ్డు, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్వాధీనత ప్రకటన

(APPENDIX-IV) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002
రూల్ 8(1) ననుసరించి (స్థిరాస్థి కొరకు)

1) WCDL A/c No.43046817612 & 2) CC A/c No.41341938476

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి (1) **తేది.23.09.2025** నాటికి WCDL కు **రూ.18,76,722/-** (**అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే**), (2) **తేది.23.09.2025** నాటికి CC కు **రూ.55,09,342/-** (**అక్షరాల యాభై ఐదు లక్షల తొమ్మిది వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే**) కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత :** M/s. Gecon ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రొప్రయిటర్ : గాలి కొండా రెడ్డి & గాలి ప్రసన్న, తండ్రి : జి. రామి రెడ్డి & భర్త : కొండా రెడ్డి, ఫ్లాట్ నెం.85, APIIC/06, ఆటో నగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. **హామీదారులు :** 1) శ్రీ తొంట్ల నాగార్జున రెడ్డి, తండ్రి : టి. వీరారెడ్డి, ఫ్లాట్ నెం.510, 4వ అంతస్థు, ఆరాధ్య ఆవాస్, గుండిమెడ గ్రామం, KL యూనివర్సిటీ సమీపంలో, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522501. 2) శ్రీ గాలి కొండా రెడ్డి, తండ్రి : జి. రామి రెడ్డి, ఫ్లాట్ నెం.213, 1వ అంతస్థు, ఆరాధ్య ఆవాస్, గుండిమెడ గ్రామం, KL యూనివర్సిటీ సమీపంలో, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522501 వారిని కోరుతూ **తేది.23.09.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత/హామీదారు డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత **రూ.82,300/-** చెల్లించినారు మరియు ప్రస్తుత బకాయి (1) **తేది.24.11.2025** నాటికి WCDL కు **రూ.18,24,602/-** (**అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే**), (2) **తేది.24.11.2025** నాటికి CC కు **రూ.56,45,315/-** (**అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఐదు వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే**) + వడ్డీతో ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత/హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు.

ఋణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **24.11.2025** న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు/హామీదారులు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా (1) **తేది.24.11.2025** నాటికి WCDL కు **రూ.18,24,602/-** (**అక్షరాల పద్దెనిమిది లక్షల ఇరవై నాలుగు వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రమే**), (2) **తేది.24.11.2025** నాటికి CC కు **రూ.56,45,315/-** (**అక్షరాల యాభై ఆరు లక్షల నలభై ఐదు వేల మూడు వందల పదిహేను రూపాయలు మాత్రమే**) తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.ఎ : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామ పంచాయితీ ఏరియా, గుండిమెడ గ్రామం, డి నెం.305, ROR డి నెం.305-B నందు విస్తీర్ణం 3391-35 చ॥గ॥లలోని స్థలం. **హద్దులు : తూర్పు :** కుర్రే శేషారత్నం గారి భూమి, **దక్షిణం :** బద్దిగం భాస్కర్ రెడ్డి గారి భూమి, **పడమర :** సర్కార్ రోడ్డు, **ఉత్తరం :** బొమ్మా రెడ్డి ధనలక్ష్మి గారి భూమి.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 3391-35 చ॥గ॥లు లేదా 2835-60 చ॥మీ॥లలోని స్థలం, పై హద్దులలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని విస్తీర్ణం 43-894 చ॥గ॥లు లేదా 36-70 చ॥మీ॥లలోని స్థలం.

షెడ్యూల్-బి : పైన 'ఎ' షెడ్యూల్ నందు చెప్పబడిన ఆస్తి నందు "ఆరాధ్య ఆవాస్" 4వ అంతస్థులోని ఫ్లాట్ నెం.213 తో ఉన్న ఫుల్-ఫినిష్డ్ ఫ్లాట్ డాక్యుమెంట్ **నెం.3310/2020, తేది.21.08.2020** ప్రకారం శ్రీ గాలి కొండా రెడ్డి, తండ్రి : జి. రామి రెడ్డి గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ఓపెన్ ఏరియా, **దక్షిణం :** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.214 కు మధ్యన ఉన్న ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఓపెన్ టు ఏరియా.

ఈ హద్దుల యందు ప్లింత్ ఏరియా 777 చ॥అ॥లు, కామన్ ఏరియా 287 చ॥అ॥లు, కార్ పార్కింగ్ 121 చ॥అ॥లుతో అన్ని ఈజిమెంట్ యొక్క హక్కులు, నడుపాయాలు మొ॥వితో కలదు.

ఐటమ్ నెం.బి : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, తాడేపల్లి మండలం, గుండిమెడ గ్రామ పంచాయితీ ఏరియా, గుండిమెడ గ్రామం, డి నెం.305, ROR డి నెం.305-B నందు విస్తీర్ణం 3391-35 చ॥గ॥లలోని స్థలం. **హద్దులు : తూర్పు :** కుర్రే శేషారత్నం గారి భూమి, **దక్షిణం :** బద్దిగం భాస్కర్ రెడ్డి గారి భూమి, **పడమర :** సర్కార్ రోడ్డు, **ఉత్తరం :** బొమ్మా రెడ్డి ధనలక్ష్మి గారి భూమి.

ఈ హద్దుల యందు విస్తీర్ణం 3391-35 చ॥గ॥లు లేదా 2835-60 చ॥మీ॥లలోని స్థలం, పై హద్దులలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని విస్తీర్ణం 43-894 చ॥గ॥లు లేదా 36-70 చ॥మీ॥లలోని స్థలం.

షెడ్యూల్-బి : పైన 'ఎ' షెడ్యూల్ నందు చెప్పబడిన ఆస్తి నందు "ఆరాధ్య ఆవాస్" 4వ అంతస్థులోని ఫ్లాట్ నెం. 510 తో ఉన్న ఫుల్-ఫినిష్డ్ ఫ్లాట్ డాక్యుమెంట్ **నెం.3311/2020, తేది.21.08.2020** ప్రకారం శ్రీ తొంట్ల నాగార్జున రెడ్డి, తండ్రి : టి. వీరా రెడ్డి గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.511 కు మధ్యన ఉన్న ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు ఏరియా, **పడమర :** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.506 కు మధ్యన ఉన్న ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్.

ఈ హద్దుల యందు ప్లింత్ ఏరియా 777 చ॥అ॥లు, కామన్ ఏరియా 287 చ॥అ॥లు, కార్ పార్కింగ్ 121 చ॥అ॥లుతో అన్ని ఈజిమెంట్ యొక్క హక్కులు, నడుపాయాలు మొ॥వితో కలదు.

తేది : 24.11.2025
ప్రదేశం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిధులు రావు.. నీళ్లు అందవు

తాడికొండలో తీరని తాగునీటి కష్టాలు

తాడికొండ, న్యూస్‌టుడే

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. తాగునీరు అందక గ్రామ శివారు ప్రాంతాల ప్రజలు ఇప్పటికీ అల్లాడుతూనే ఉన్నారు. వారాల తరబడి నీటి సరఫరా నిలిచిపోతుండడంతో మినరల్ వాటర్ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నారు. దీంతో అధిక ఆర్థిక భారం మోస్తున్నారు. తాడికొండ గ్రామంలో రెండు చెరువులు అందుబాటులో ఉన్నా తాగునీటికి వనరులుగా ఉపయోగించలేని దుస్థితి. పెద్ద చెరువు 800 ఎకరాలు, అక్కదేవత చెరువు 16 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నా ప్రజలకు కష్టాలు తప్పడం లేదు.

శిథిలమైన ఫిల్టర్ బెడ్

మొదలు పెట్టారు.. మధ్యలో ఆపారు..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీ కార్యాలయం వెనుక మైక్రో ఫిల్టర్ల నిర్మాణం చేపట్టారు. బండారుపల్లి మేజర్ కాలువ నుండి తాడికొండకు 11.2కి.మీ పైపులైన్లు వేశారు. గ్రామంలోని 16 ఎకరాల అక్కదేవత చెరువును తాగునీటికి స్టోరేజ్ పాయింట్‌గా మరమ్మతులు చేసి ఆ నీటిని శుద్ధి చేసి గ్రామంలో సరఫరా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.47.2 లక్షల నిధులు కేటాయించారు. కంతేరు రహదారి నుంచి చింతచెట్టు సెంటర్ వరకు జోన్-1గా, మిగతా భాగాన్ని జోన్-2గా కేటాయించారు. జోన్-1కు అక్కదేవత చెరువు నుండి జోన్-2కు హరిశ్చంద్రపురం నుంచి వచ్చే పైపులైన్‌తో నీటిని అందించాలన్నదే లక్ష్యం. ఇందులో భాగంగా పైపులైన్‌కు, మైక్రో ఫిల్టర్లకు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. దానికి కేవలం రూ.3 లక్షలకు మాత్రమే బిల్లులు అందాయి. ఏడాది నుంచి జల్ జీవన్ మిషన్ నిధులు రాక బిల్లులు పడక పనులు నిలిచిపోయాయి. దీంతో తాడికొండలో తాగునీటి సమస్య కొనసాగుతూనే ఉంది.



నిరుపయోగంగా మైక్రోఫిల్టర్లు

◆ ఈ సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రామకృష్ణ వివరణ కోరగా.. 'మైక్రోఫిల్టర్ల నిర్మాణం చేపట్టాం. సుమారు 70 శాతం పనులు పూర్తి చేశాం. 800 మీటర్ల మేరకు పైపులు వేయాల్సి ఉంది. అక్కదేవతను చెరువును ఆధునికీకరించాల్సి ఉంది. నిధులు అందిన వెంటనే పనులు పూర్తి చేస్తాం' అని చెప్పారు.

రైతులకు అండగా కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు

చమళ్లమూడి (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటున్నాయని, సుఖీభవ పథకం, కిసాన్ పథకం ద్వారా వ్యవసాయానికి అవసరమైన రూ.20 వేల ఆర్థిక సాయాన్ని రైతుల కుటుంబాలకు ఇటీవల కూటమి ప్రభుత్వం అందించిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. వట్టిచెరుకూరు మండలంలోని చమళ్లమూడి గ్రామంలో బుధవారం 'రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రైతులకు ఏవిధమైన సబ్సిడీలు ఇవ్వకపోయినా తెదేపా గతంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు ఇచ్చిన 90 శాతం సబ్సిడీని వంద శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. ప్రత్తిపాడు మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ నార్నెబాబు, ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దారు క్షమారాణి, సర్పంచి జటావత్ దేవి, వ్యవసాయశాఖ అధికారి సునీత, కూటమి నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, మర్రి సాంబశివరావు, అరికపూడి మురళి, మూల్పూరి రాజేంద్రప్రసాద్, యడ్లపల్లి లెనిన్, యడ్లపల్లి వాణి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బూర్ల, అధికారులు

ఫిరంగిపురం: మండలంలోని బేతపూడి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల వ్యవసాయాధికారులు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు పర్యటించారు. రైతులకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు.

పెదనందిపాడు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఏవో సుబ్రహ్మణ్యం అన్నారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదనందిపాడు మండలం రావిపాడులో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాజ్యాంగమే అమరావతిని కాపాడింది

తుళ్లూరు, న్యూస్‌టుడే: వైకాపా ఆరాచక పాలన నుంచి రాజ్యాంగమే అమరావతిని కాపాడిందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. గత 5 ఏళ్ల పాటు పోలీసులను అడ్డుపెట్టుకొని జగన్ దౌర్జన పాలన సాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కారణంగానే న్యాయస్థానాల ద్వారా వైకాపా నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని చెప్పారు. తుళ్లూరు హెచ్ఎస్ఆర్ కల్యాణ మండపంలో బుధవారం రాజ్యాంగ వజ్రోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ప్రజా గాయకుడు రమణ బృందం ఆలపించిన అంబేడ్కర్ గీతాలు అలరించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ కుమార్ మాట్లాడుతూ అమరావతిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకోవటం శుభపరిణామం అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యారావు, తుళ్లూరు మండలం తెదేపా అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, పక్కన కొరివి వినయ కుమార్ తదితరులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎస్ఎంఇ, అరండల్‌పేట శాఖ (63652) 2వ అంతస్తు రామ్స్ ప్రీమియ, 18/1 అరండల్‌పేట గుంటూరు - 522002
ఫోన్ : 8297728999 ఇమెయిల్ : sbi63652@sbi.co.in

అమ్మకానికి ముందు ఇచ్చిన నోటీసు

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 8(6)లోని అంశాలు క్రింద ఇవ్వబడినవి)

1. మెస్సర్స్ లక్ష్మి శ్రీనివాస కాటన్స్ దాని యజమాని శ్రీ గుండారపు శ్రీనివాసరావు రిజిష్టర్డు కార్యాలయం : C/o సాయి శ్రీనివాస్ జిన్నింగ్‌మిల్స్ ప్రై.లిమిటెడ్, ప్లాటు నెం 255(A) రెవెన్యూ వార్డు నెం22, ఎసెస్‌మెంట్ నెం. 29016/5/2, ఎన్‌హెచ్-2, బొంతపాడురోడ్, గుంటూరు-3 మరియు డో.నెం.19-9-176/సి, బొంతపాడు డొంక, కమ్మ శేషయ్యగ్రౌండ్, ఏటుకూరురోడ్, గుంటూరు - 522003
2. శ్రీ గుండారపు శ్రీనివాసరావు (గ్యారంటీదారుడు) (మెస్సర్స్ లక్ష్మీ శ్రీనివాస కాటన్స్) తండ్రి జి.నాగేంద్రం, డో.నెం.4-821, యనమదల, గుంటూరు, గుంటూరుజిల్లా. ఫోన్ : 9863904483
3. శ్రీమతి గుండారపు విమల (గ్యారంటీదారులు) (మెసర్స్ లక్ష్మీ శ్రీనివాస కాటన్స్) భర్త శ్రీ గుండారపు సాంబశివరావు డో.నెం 3-64ఎ, యనమదల - 522019, గుంటూరుజిల్లా

క్రింది సంతకదారు స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఎస్ఎంఇ, అరండల్‌పేట శాఖ, గుంటూరుకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 నాటి 54) మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన3 తో వర్తించేలా సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని పైన వివరించిన ఋణగ్రస్తులు / మార్టుగేజుదారులు / గ్యారంటీదారులకు తేది 09-09-2025 నాటికి గల బకాయి మొత్తం రూ.1,12,43,905/- (రూపాయిలు ఒకకోటి పన్నెండులక్షల నలభైమూడు వేల తొమ్మిదివందల ఐదుమాత్రమే)లతోపాటు 10-09-2025 నుంచి గల భవిష్య వడ్డీ మొత్తం చెల్లించమని కోరుతూ తేది 10-09-2025న డిమాండ్‌నోటీసు జారీ చేయడమైనది. మరియు పైన వివరించిన మొత్తంపై ఒప్పంద ధరపై అయిన వడ్డీ మరియు మొత్తంతోపాటు అయిన మధ్యంతర ఖర్చులు, కాస్టులు మరియు చార్జీలు మొ॥లగు మొత్తాలను చెల్లించవలెను.

మీరు బకాయి మొత్తం చెల్లించకపోవడంచే క్రింది సంతకదారుడు నిబంధన 8(1)తో చదువుకొనేలా సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని మీరు తనఖా చేసిన ఆస్తులను తేది 10-11-2025న స్వాధీనం చేసుకొనిరి. సదరు స్వాధీన ప్రకటన దినపత్రికలు ఈనాడు (తెలుగు దినపత్రిక) మరియు న్యూఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక)లలో తేది 12-11-2025న చట్టంలోని నిబంధనలో 8(2) ప్రకారం ప్రచురించడమైనది) ఇందుమూలంగా మీకు తెలుపడమేమనగా ఒక వేళ బ్యాంకు బకాయిలు నోటీసు తేది 10-09-2025లో డిమాండ్‌చేసిన మొత్తాన్ని ఈ తేదీ నుంచి 30 రోజుల కాల పరిమితిలోపు తిరిగి చెల్లించనిచో దిగువ వివరించి బ్యాంకు వారు తనఖా చేసిన ఆస్తులను, ఇ-వేలం/బహిరంగ వేలంలో "ఉన్నది ఉన్నట్లే" "యాదాస్తితి" మరియు "పునరాలోచన లేకుండా" ప్రాతిపదికపై ప్రజలనుంచి టెండర్లు/కొటేషన్లు కోరుచూ అమ్మబడును.

బ్యాంకుకు తనఖాచేసిన స్థిరాస్తుల వివరాలు

ఆస్తి నెం:1 గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్.డివిజన్ - విస్తీర్ణం 220.00 చ.గ.లు లేదా 184.00చ.మీలు., నివాసస్థలం, డో.నెం.232/1, ప్లాటు నెం18 ప్రత్తిపాడు గ్రామం మరియు మండలం, శ్రీ గుండారపు శ్రీనివాసరావు పేరుతో గల రిజిష్టర్డు సేల్ డీడ్ పత్రం సం.960/2008 తేది 02-06-2008 ద్వారా, దీని హద్దులు : తూర్పు : ప్లాటు నెం.19 36.00 అ.లు. దక్షిణం : ప్లాటు నెం.17 55.00 అ.లు. పడమర : 30 అ.లవెడల్పు రోడ్డు 36.00 అ.లు. ఉత్తరం : మునికుట్ల వీరమ్మ & ఇతరుల ఆస్తి 55.00 అ.లు.

ఆస్తి నెం:2 గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డివిజన్ - విస్తీర్ణం 220.00 చ.గ.లు లేదా 184.00 చ.మీల నివాస స్థలం డో.నెం.232/11 ప్లాటు నెం.36, ప్రత్తిపాడు గ్రామం మరియు మండలం శ్రీ గుండారపు శ్రీనివాసరావు పేరుతో గల రిజిష్టరు సేల్ డీడ్ పత్రం సం.958/2008 తేది 02-05-2008 ద్వారా మరియు హద్దులు : తూర్పు : డోకిపర్తి వీరయ్య గారి ఆస్తి 36.00 అ.లు. దక్షిణం : ప్లాటు నెం 35 55.00 అ.లు. పడమర : 30 అ.ల వెడల్పు రోడ్ 36.00 అ.లు. ఉత్తరం : మునికుట్ల వీరయ్య & ఇతరుల ఆస్తి 55.00 అ.లు.

ఆస్తి నెం:3 గుంటూరు జిల్లా - ప్రత్తిపాడు సబ్ డివిజన్ - విస్తీర్ణం 240.00 చ.గ.లు లేదా 200.0 చ.మీలు నివాస స్థలం డోనెం 232/1, ప్లాటు నెం19, ప్రత్తిపాడు గ్రామం మరియు మండలం, శ్రీ గుండారపు శ్రీనివాసరావు పేరుతో గల రిజిష్టర్డు సేల్‌డీడ్ పత్రం సం.959/2008 ద్వారా, దీని హద్దులు : తూర్పు : 30 అ.ల వెడల్పు రోడ్ 36.00 అ.లు. దక్షిణం : ప్లాటు నెం 20 60.00 అ.లు. పడమర : ప్లాటు నెం18 36.00 అ.లు. ఉత్తరం: మునికుట్ల వీరమ్మ & ఇతరుల ఆస్తి 60.00 అ.లు.

ఆస్తి నెం:4 గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్‌డివిజన్ - విస్తీర్ణం 215.00 చ.గ.లు నివాస గృహం డో.నెం679/ఎ1, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, బొడ్డురాయి సెంటర్, యనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలం శ్రీ గుండారపు శ్రీనివాసరావు గారి పేరుతో గల రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ పత్రం సం.2039/2007 తేది 22-06-2007 ద్వారా దీని హద్దులు : తూర్పు : సర్కారు బజారు. దక్షిణం : గుండారపు విమలాగారి బి-షెడ్యూలు ఆస్తి. పడమర : మల్లంపాటి వెంకటేశ్వర్లు గారి ఇల్లు స్థలం. ఉత్తరం : జిల్లా పరిషత్ రోడ్.

ఆస్తినెం:5 గుంటూరుజిల్లా - ప్రత్తిపాడు సబ్ - డివిజన్ - విస్తీర్ణం 215.00చ.గ.ల నిర్మించిన నివాస గృహం డోనెం.679/ఎ1, ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర, బొడ్డురాయి సెంటర్, యనమదల గ్రామం, ప్రత్తిపాడు మండలం, శ్రీమతి గుండారపు విమల పేరిట యున్నది. రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ పత్రం సం.2039/2007 తేది 22-06-2007 ద్వారా దీని హద్దులు : తూర్పు : సర్కారు బజారు. దక్షిణం : తరిగోపుల హనుమంతరావు గారి గృహ స్థలం. పడమర : మల్లంపాటి వెంకటేశ్వర్లు గారి గృహ స్థలం. ఉత్తరం : గుండారపు శ్రీనివాసరావు గారి సి-షెడ్యూలు ఆస్తి.

స్థలం : గుంటూరు
తేది : 19-11-2025

అధీకృత అధికారి
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, తరపున

అంకితభావంతో బాధ్యతలు నిర్వర్తిస్తా

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో అమలు చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి తెలిపారు. మంగళగిరి ఏపీఐఐసీ భవన్‌లో బుధవారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఆత్మకూరు నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏపీఐఐసీ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ ఆయన్ని కలసి శాలువాతో సత్కరించారు. తెదేపా గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తితిదే పాలకవర్గ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఆరుద్ర భూలక్ష్మి, బత్తుల హరిదాసు, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, వల్లభనేని వెంకట్రావు, కేసంనేని శ్రీఅనిత, ఆవల రవికిరణ్, ఆకుల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కనికళ్ల చిరంజీవిని అభినందిస్తున్న జవ్వాది కిరణ్‌చంద్ తదితరులు





(c) eenadu

ఐదు దశాబ్దాలుగా పారా వెటర్నరీగా పిలుస్తున్నారు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పశు సంవర్ధక శాఖలో సేవలందిస్తున్న తమను క్షేత్రస్థాయిలో ఐదు దశాబ్దాల నుంచి పారా వెటర్నరియన్స్‌గా పిలుస్తున్నారని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రాజమోహన్, ఉపాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి శ్రీధర్‌బాబు, ఎల్‌ఎస్‌ఏ రాష్ట్ర కోశాధికారి సీహెచ్ అనిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వెటర్నరీ పదం వాడకూడదనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. పారా వెటర్నరియన్స్ క్యాడర్ అభివృద్ధికి 2015లో అప్పటి ప్రభుత్వం పారా వెటర్నరీ కౌన్సిల్‌కు అనుమతి ఇచ్చి 2020లో రాష్ట్ర వెటర్నరీ పెటిట్ కౌన్సిల్ చట్టం రూపంలో తీసుకొచ్చిందని వివరించారు.

'రైతన్నా మీకోసం'పై అవగాహన..

తెనాలి టౌన్: రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదరావూరు గ్రామంలో జేడీ పద్మావతి, అధికారులు విజయకుమార్, సుధీర్‌బాబు, సిబ్బంది పర్యటించి రైతులకు అవగాహన కల్పించారు.

పీఎం ఆవాస్ యోజన గడువు పెంచాలి

తెనాలి టౌన్: పీఎం ఆవాస్ యోజన గడువు ఈ నెలాఖరుతో ముగుస్తుందని ప్రకటించారు. . మరో నెల రోజులు పొడిగించాలని తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

నిధులు సాధించలేరా?

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాపరిషత్తు వైస్‌ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా వైకాపా నుంచి తెదేపాలో చేరి కూడా జడ్పీకి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను సాధించలేకపోయారని వైకాపా జడ్పీటీసీ సభ్యులు విమర్శించారు. గుంటూరులోని పంచాయతీరాజ్ అతిథి గృహంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, మాచవరం జడ్పీటీసీ సభ్యుడు జల్లెపుడి వెంకటేశ్వర్లు కలిసి బుధవారం ఓ వీడియో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.23 కోట్లకు రూ.9 కోట్లే వచ్చాయన్నారు. స్టాంపు డ్యూటీ కింద రూ.41 లక్షలు మాత్రమే విడుదలయ్యాయన్నారు. క్రిస్టినా తెదేపాలో చేరినా.. రెవెన్యూ మంత్రి జిల్లాకు చెందిన వారైనా.. నిధులు విడుదల చేయించలేకపోయారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థిక లోటు ఉందని చెపుతున్నా.. ఛైర్‌పర్సన్ మాత్రం ముందస్తు అనుమతులు ఇస్తున్నారన్నారు.

అమరావతిలో కలాం పేరిట సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

జాతికి ప్రథమ అబ్దుల్ కలాం పుస్తకాన్ని ఆవిష్కరించిన కనకమేడల అప్పారావు, యర్రా నాగేశ్వరరావు, నిమ్మల శేషయ్య, షేక్ లాల్‌వజీర్, శశికళ

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో అబ్దుల్ కలాం పేరిట పది ఎకరాల స్థలంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కనకమేడల అప్పారావు, సభ్యులు డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, నిమ్మల శేషయ్య, శశికళ, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ కోరారు. గుంటూరులో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సభ్యులు బుధవారం సమావేశమై సైన్స్ మ్యూజియం ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా భవిత నుంచి దివికి అబ్దుల్ కలాం పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. కనకమేడల అప్పారావు మాట్లాడుతూ 'అబ్దుల్ కలాం పేరుపై సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తే విద్యార్థులు, యువతకు ఎంతో ఉపయోగకరం. నూతన సాంకేతికతకు సంబంధించి అంతరిక్ష ప్రయోగాలు, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వైజ్ఞానిక విషయాలు సులభంగా అర్థం చేసుకుని ప్రేరణ పొందుతారు. దేశంలోని పలు ప్రాంతాల్లో 11 నేషనల్ సైన్స్ మ్యూజియంలు, 40కి పైగా అనుబంధ సైన్స్ సెంటర్లు ఉన్నాయి. ఇవి కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం పరిధి లోకి వస్తాయి' అని వివరించారు. యర్రా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో పది ఎకరాల స్థలం కేటాయించడంతో పాటు కేంద్రంతో సంప్రదింపులు జరిపి మ్యూజియం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. షేక్ లాల్‌వజీర్ మాట్లాడుతూ రాజధానిలో సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేస్తే ఓ ప్రత్యేక పర్యాటకంగా అభివృద్ధి చెంది ఉంటుందన్నారు. మ్యూజియం నెలకొల్పాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రాజధాని ప్రాంతంలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుపై ప్రయత్నాలు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పీజీ మెడికల్ ఫలితాల్లో సాయిశ్రావ్యకు ప్రథమస్థానం

ప్రథమ ర్యాంకర్ సాయి శ్రావ్యను సత్కరించిన ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి కళాశాలకు పేరు తెచ్చిన సాయిశ్రావ్య భవిష్యత్తులో నిస్వార్థ వైద్య సేవలతో ప్రజల మన్ననలు అందుకోవాలని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి ఆకాంక్షించారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఇటీవల పీజీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. గుంటూరు మెడికల్ కళాశాల పాథాలజీ విభాగంలో ఎండీ చేసిన యానిమిశెట్టి సాయి శ్రావ్య విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది. డాక్టర్ సాయి శ్రావ్యను బుధవారం మెడికల్ కళాశాలలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాయి శ్రావ్య గుంటూరు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేసిందన్నారు. పాథాలజీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్, ఆచార్యులు, సహాచార్యులు, విద్యార్థులు డాక్టర్ సాయి శ్రావ్యకు అభినందనలు తెలిపారు.

91.9FM Vijayawada

ఈనాడు ఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
మ్యూజ్ నేన	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

మోసం చేశారని.. పొదుపు సంఘం మహిళల ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ఓ పొదుపు సంఘ మహిళలు బుధవారం రాత్రి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు వచ్చి.. తమ సంఘ పత్ర వేళ్లకులు తమను మోసం చేశారని, తాము చెల్లించిన నగదు బ్యాంకులో చెల్లించకపోగా.. ఫోర్జరీ సంతకాలతో వ్యక్తిగత రుణాలు కూడా తీసుకున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము తీసుకున్న రుణం తీరిపోయిందని బ్యాంకుకు వెళ్తే ఇంకా బకాయి ఉందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సమగ్ర వివరాలు, ఆధారాలతో ఫిర్యాదు ఇవ్వాలని పోలీసులు సూచించారు.

శివరామకృష్ణ చిరస్మరణీయులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అసమానతలు సమూలంగా తొలగించేందుకు చివరి వరకు పోరాడిన సీపీఎం నాయకుడు, సినీ మాటల రచయిత బొల్లిముంత శివరామకృష్ణ చిరస్మరణీయులని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కె.నల్లపాటి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శివరామకృష్ణ జయంతి నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు గీతాలు ఆలపించారు. తొలుత ఆ పార్టీ నాయకులు శివరామకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి శతాబ్ది ఉత్సవాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధి బాలాజీరావుపేటలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి శతాబ్ది ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తదితరులు హాజరయ్యారు. అతిథులకు నిర్వాహక ప్రతినిధులు జ్ఞాపికలు అందించారు.

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజకుమారిలకు జ్ఞాపికలు అందిస్తున్న నిర్వాహకులు

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో వేధింపులకు గురి చేసి హతమార్చిన భర్తకు జీవిత ఖైదు, జరిమానా విధిస్తూ గుంటూరు ఒకటో అదనపు జిల్లా జడ్జి వీపీఎల్ సత్యవతి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన కుందా ఆదిలక్ష్మికి మేడికొండూరు మండలం సిరిపురం గ్రామానికి చెందిన కె. హరికృష్ణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. చెడు అలవాట్లకు బానిసైన హరికృష్ణ భార్యను అనుమానిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. 2015 మార్చి 8న సాయంత్రం ఇంటిముందు ఓ ఆటో ఆగడంతో అదెవర్ని ఆటుఫైన్ చూసింది. ఎవరికోసమో ఆమె చేసిందన్న అనుమానంతో పదునైన కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆమె పుట్టింటికి వెళ్లిపోయి ప్రయత్నించగా భర్తతోపాటు, అత్త సామ్రాజ్యం, బావ సాంబశివరావు అడ్డుకున్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వారం రోజుల చికిత్స తర్వాత మృతి చెందింది. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్త, బావ మీద పోలీసులు హత్యా నేరం నమోదు చేశారు. కేసు విచారణలో ఉండగానే అత్త సామ్రాజ్యం మృతి చెందింది. హరికృష్ణపై నేరం రుజువు కావడంతో జీవితఖైదు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ సాంబశివరావుపై కేసును కొట్టేస్తూ జడ్జి సత్యవతి తీర్పు ఇచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్‌కుమార్ వాదనలు వినిపించగా కానిస్టేబుల్ నిర్వహించిన డీఎస్పీ శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేశారు.

చికిత్స పొందుతూ కూలీ మృతి

పొన్నూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి బుధవారం మృతి చెందారు. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం.. పొన్నూరు మండల పరిధిలోని నండూరుకు చెందిన నాల్లపాటి సుబ్బారావు (65) వ్యవసాయ కూలీ. నాలుగు రోజుల కిందట వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై పొన్నూరుకు బయలుదేరాడు. పట్టణ శివారులో అతని వాహనాన్ని కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆయన బుధవారం మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పడమల కాలువలో గుర్తు తెలియని సుమారు 60 సంవత్సరాల వృద్ధురాలి మృతదేహం లభ్యమైందని.. దర్యాప్తు చేస్తున్నామని మూడో పట్టణ పోలీసులు బుధవారం తెలిపారు.

ఆరోపణలు సరికాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని జామియా మసీదు అంశంలో కొంత మంది తనపై ఆరోపణలు చేయడం సరికాదని వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్‌బేగ్ అన్నారు. అర్జిత అంశాల నేపథ్యంలో నేరుగా నిర్వాహకు నిర్ణయించినట్లు చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: 27 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ బుధవారం పంపిణీ చేశారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	40,236
అమ్మకాలు:	38,579
నిల్వలు:	10,972

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)	
334	10,000-17,500
నంబర్ 5	11,000-15,500
341	10,500-17,300
సూపర్ 10	11,500-16,000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-15,800
బాడిగ	10,500-17,700
దేవనూరు డీలక్స్	11,000-17,300
ఆర్మూర్	11,000-13,500
ఏసీ కామన్ వెరైటీ	
334	11,500-17,400
నంబర్ 5	11,500-16,000
341	11,500-17,600
4884	12,000-14,200
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	11,000-15,300
బాడిగ	11,500-17,800
దేవనూరు డీలక్స్	10,500-16,500
తాలు	5,200-8,200

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి **ఋణగ్రహీత:** మెస్సర్స్ పావులూరి ఇంజినీరింగ్, ఫ్లాట్ నెం.308, 3వ ఫ్లోర్, వసంత్ రెసిడెన్సీ, లక్ష్మీ నరసింహ కాలనీ, మంగళగిరి - 522 503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి,** తండ్రి : వెంకట సుబ్బయ్య, ఎమ్‌పిఎల్ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. **శ్రీమతి పావులూరి ప్రశాంతి,** భర్త: సుబ్రహ్మణ్య స్వామి, ఎమ్‌పిఎల్ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు **డిమాండ్ నోటీసు తేది 01-12-2023** ప్రకారం **తేది.01-12-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.3,89,95,925/-** (అక్షరాల మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + **తేది.02.12.2023** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనాత్మక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది"** మరియు **"రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.15.12.2025న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.214/1 లోని ఎ.7.30 సెంట్లు, ఆర్.ఎస్.నెం.217 లోని ఎ.2.68 సెంట్లు, ఆర్.ఎస్.నెం.216/2 లోని ఎ.9.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.213/ఎ1 లోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.213/బి1 లోని ఎ.1.02 సెంట్లు కలిపి మొత్తం ఎ.21.11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస స్థలం ఒకే భాగంగా కలదు. **హద్దులు (డోర్ నెం. నంబూరు, 25-216/1/2) : ఉత్తరం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, **దక్షిణం :** మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, నేషనల్ హైవే కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **తూర్పు :** ఇతరుల భూమి కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్రం ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, **పడమర:** కంటేరు రోడ్డు కొంతమేర మరియు ఇతరుల భూమి కొంతమేర మరియు మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర.

షెడ్యూలు-బి: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధి, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లోని ఎ.21.11 సెంట్లు మొత్తంలో 25.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమితో MAPLE బ్లాక్ మొదటి అంతస్తు నందు 1744 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, పార్కింగ్ స్పేస్ నెం.MPTW సెల్లార్ ఫ్యామిలీ నెం.1160 నందు 134 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో గల అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0122 యావత్తు ఆస్తి. **హద్దులు (అసెస్మెంట్ నెం.4828, ఎస్‌సి నెం.1134309000112) : ఉత్తరం :** యూనిట్ నెం.0123 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **దక్షిణం:** యూనిట్ నెం.0121 ఆ తరువాత ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** వరండా.

రిజర్వు ధర : రూ.62,00,000/- ధరావత్తు : రూ.6,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 350.11 చ॥గ॥లు లేదా 292.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.126 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.127, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 309.33 చ॥గ॥లు లేదా 258.68 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.127 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.164, **పడమర :** ప్లాట్ నెం.126, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.128.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 247.11 చ॥గ॥లు లేదా 206.64 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.164 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.165, **పడమర:** ప్లాట్ నెం.127, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
ఐటమ్-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 159.11 చ॥గ॥లు లేదా 133.05 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.165 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.164, **దక్షిణం :** బుచ్చిరాజుపాలెం రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.163.
పైన తెలిపిన నాలుగు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1065.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.62,00,000/- ధరావత్తు : రూ.6,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 200.22 చ॥గ॥లు లేదా 167.43 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.133 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2200/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.155, **పడమర :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.132, **ఉత్తరం :** ప్లాట్ నెం.134.

రిజర్వు ధర : రూ.9,00,000/- ధరావత్తు : రూ.90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 707.11 చ॥గ॥లు లేదా 591.32 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 155 & 156 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 157 & 158, **పడమర :** ప్లాట్ నెం.లు133 & 134, **దక్షిణం :** ప్లాట్ నెం.లు132 & 159, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 284.55 చ॥గ॥లు లేదా 237.95 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.157 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.158, **ఉత్తరం :** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.
ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 209.00 చ॥గ॥లు లేదా 174.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.158 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.156, **దక్షిణం :** ప్లాట్ నెం.159, **ఉత్తరం :** ప్లాట్ నెం.157.
పైన తెలిపిన మూడు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1200.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.59,00,000/- ధరావత్తు : రూ.5,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 453.89 చ॥గ॥లు లేదా 379.57 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.159 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.132, **దక్షిణం :** ప్లాట్ నెం.160, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 155, 156 & 158.
ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 423.11 చ॥గ॥లు లేదా 353.82 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.160 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.131, **దక్షిణం :** ప్లాట్ నెం.161, **ఉత్తరం :** ప్లాట్ నెం.159.
ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 392.33 చ॥గ॥లు లేదా 328.09 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.161 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.130, **దక్షిణం :** ప్లాట్ నెం.162, **ఉత్తరం :** ప్లాట్ నెం.160.
ఐటమ్-3: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 345.11 చ॥గ॥లు లేదా 288.60 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.162 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.129, **దక్షిణం :** ప్లాట్ నెం.163, **ఉత్తరం :** ప్లాట్ నెం.161.
ఐటమ్-4: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 282.33 చ॥గ॥లు లేదా 236.10 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.163 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.128, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 164 & 165, **ఉత్తరం :** ప్లాట్ నెం.162.
పైన తెలిపిన ఐదు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1896.77 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.1,02,00,000/- ధరావత్తు : రూ.10,20,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-6: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 1246.66 చ॥గ॥లు లేదా1042.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 128,129,130,131 & 132 ల యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2204/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.లు 163,162,161,160 & 159, **పడమర:** 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 126 & 127, **ఉత్తరం :** ప్లాట్ నెం.లు 133 & 135.

రిజర్వు ధర : రూ.67,00,000/- ధరావత్తు : రూ.6,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 15-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:27-11-2025 నుండి 14-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-11-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. అవ్వారు శ్రీనివాసరావు, తండ్రి: వెంకట సుబ్బారావు, డోర్ నెం: 2-28-13, చింతలపూడి వారి వీధి, గాంధీ నగర్, తెనాలి పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా - 522201. **2. అవ్వారు లత,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం: 2-28-13, చింతలపూడి వారి వీధి, గాంధీ నగర్, తెనాలి పోస్ట్ మరియు మండలం, గుంటూరు జిల్లా - 522201. **3. అక్కల అరుణ్ కుమార్,** తండ్రి: ప్రసాద్, డోర్ నెం: 6-8-39, రామిశెట్టి వారి వీధి, గంగానమ్మ గుడి, తెనాలి, గుంటూరు జిల్లా - 522201.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **అవ్వారు లత** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF1410280003.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పుచెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: తెనాలి** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,19,54,197/-** (అక్షరాలా ఒక కోటి పంతొమ్మిది లక్షల యాభై నాలుగు వేల నూట తొంభై ఏడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

శ్రీమతి అవ్వారు లత గారికి చెందిన ఆస్తి (ఎస్.ఆర్.ఓ. మంగళగిరి వారి సేల్ డాక్యుమెంట్ నెం. 1515/2001 గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-జిల్లా, మంగళగిరి మండలం, మంగళగిరి మున్సిపాలిటీ ఏరియా, మంగళగిరి గ్రామం, (అమరావతి టౌన్‌షిప్) డి.నెం. 300/పార్ట్ నందు, 208.00 చదరపు గజాలు లేదా 173.88 చదరపు మీటర్లు విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం, సమీప డోర్ నెం. 4-522, ప్లాట్ నెం. 210 వద్ద ఉంది. **హద్దులు: తూర్పు:** ఇప్పటికే ఉన్న 40'-0" వెడల్పు రోడ్డు - 36-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 211 - 52-0 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 161-36.0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 209 - 52.0 అడుగులు. పై హద్దులలో గల 208.00 చదరపు గజాలు లేదా 173.88 చదరపు మీటర్లు విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం, సమీప డోర్ నెం. 4-522, ప్లాట్ నెం. 210 మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ మంగళగిరి వారి డాక్యుమెంట్ నెం. 1515/2001 కి అనుగుణంగా ఉంది).

తేది: 25-11-2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. బొప్పుడి రామారావు, తండ్రి: వీరయ్య, డి.నెం. 3-36/5, మరబావి సెంటర్, గణపవరం (గ్రా), నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా -522619. **2. మాలిశెట్టి అరుణ,** భర్త: రాము, డి.నెం. 4-13, పడమటి బజార్, పోలేరమ్మ గుడి దగ్గర, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా-522619. **3. బొప్పుడి వీరమ్మ,** భర్త: రామారావు, డి.నెం. 4-549/44, గ్రౌండ్ ఫ్లోర్, కళ్యాణి రోడ్డు, ఎల్.జి షోరూమ్ దగ్గర, రింగ్ రోడ్డు, కొరిటెపాడు, గుంటూరు-522061.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **బొప్పుడి రామారావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: CHLPTTF1610250001.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 మరియు **బ్రాంచి ఆఫీస్: చిలకలూరిపేట** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 24-01-2023** నాటికి బకాయి **రూ. 1,03,82,963/-** (అక్షరాలా ఒక కోటి మూడు లక్షల ఎనభై రెండు వేల తొమ్మిది వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 16-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

బొప్పుడి రామారావు గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. కొరిటెపాడు వారి సేల్ డాక్యుమెంట్ నెం. 4073/2016 పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, ఎడ్లపాడు మండలం, వంకాయలపాడు గ్రామ పంచాయితీ ఏరియా, వంకాయలపాడు గ్రామం, డి.నెం: 218 లో గల ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం భూమి, ఆర్.డి.ఓ. నరసరావుపేట వారి ప్రక్రియల ద్వారా ఆర్.సి. నెం. 6883/2015-8 ప్రకారం వ్యవసాయేతర భూమిగా మార్చబడింది. దాని ప్రకారం, డి.నెం. 218-సి లోని ఎకరా 3.76 సెంట్ల విస్తీర్ణం గల భూమి ప్లాట్లుగా విభజించబడింది అందులో ప్లాట్ నెం.లు. 58, 59 మరియు 60 లలో ఉన్న మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం గల డోర్ నెం. 4 లోని ఆస్తి యొక్క హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.లు. 51, 52, 53 లలో గల స్థలం - 132 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 57 లో గల స్థలం - 53 అడుగులు, **పడమర:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 132 అడుగులు, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు - 53 అడుగులు. పైన తెలిపిన సరిహద్దులలో ప్లాట్ నెం.లు. 58, 59 మరియు 60 లలో గల మొత్తం 777 చదరపు గజాలు లేదా 649.64 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. కొరిటెపాడు యొక్క డాక్యుమెంట్ నెం. 4073/2016 కు సంబంధించినది.)

తేది: 25-11-2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. కోపనాతి శివ నాగేశ్వరరావు, తండ్రి: సత్యనారాయణ, డోర్ నెం: 7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల, గుంటూరు జిల్లా - 522330. **2. కోపనాతి విజయ కుమారి,** భర్త: శివ నాగేశ్వరరావు, డోర్ నెం: 7-14/1, యాదవపాలెం, దుగ్గిరాల, గుంటూరు జిల్లా - 522330. **3. గోవిందు సరేష్,** తండ్రి: శ్రీనివాసరావు, డోర్ నెం: 5-331, మెయిన్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా, నూతక్కి, మంగళగిరి, గుంటూరు జిల్లా - 522303.
సర్/మేడమ్,
విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **కోపనాతి శివ నాగేశ్వరరావు** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF2103200010.
ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: తెనాలి** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).
సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది.11-12-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 11-12-2023** నాటికి బకాయి **రూ. 39,95,565/-** (అక్షరాలా ముప్పై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఐదు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **ది.05.04.2024**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.
సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

కోపనాతి శివ నాగేశ్వరరావు గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. దుగ్గిరాల వారి సేల్ డాక్యుమెంట్ నెం. 803/2004 గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్-జిల్లా, దుగ్గిరాల గ్రామ పంచాయితీ ఏరియా, దుగ్గిరాల గ్రామం, డి.నెం. 495/4 లోని ఎకరా 0.36 సెంట్ల నుండి ఎకరా 0.08 సెంట్లు విస్తీర్ణం. డి.నెం. 495/5 లోని ఎకరా 0.21 సెంట్ల నుండి ఎకరా 0.09 సెంట్లు విస్తీర్ణం మరియు డి.నెం. 500/2 లోని ఎకరా 1.66 సెంట్ల నుండి ఎకరా 0.29 సెంట్లు విస్తీర్ణం, మూడు నెంబర్లు ఒకదానికొకటి పక్కనే ఉండటం మరియు ఒకే భూమిగా ఉండటం వలన మొత్తం విస్తీర్ణం ఎకరా 0.46 సెంట్లు లేదా 2226.4 చదరపు గజాల వ్యవసాయేతర భూమిగా ఉంది. **హద్దులు: తూర్పు:** పి.డబ్ల్యు.డి. ఇరిగేషన్ కాలువకు ఆనుకుని ఉన్న పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** కోపనాతి వెంకటేశ్వర రావు గారి భూమి, **పడమర:** మెడిబోయిన మురళి కృష్ణ గారి భూమి, **ఉత్తరం:** కోపనాతి నాగ వర ప్రసాద్ రావు గారి భూమి. పై హద్దులలో గల ఎకరా 0.46 సెంట్లు లేదా 2226.4 చదరపు గజాల వ్యవసాయేతర భూమి మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. దుగ్గిరాల వారి డాక్యుమెంట్ నెం. 803/2004 లోని ఐటమ్ నెం. 3 కి అనుగుణంగా ఉంది).

తేది: 25-11-2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

భూ సమస్యలా.. రేషన్‌కార్డు ఇబ్బందులా ?

డయల్ యువర్ తహసీల్దార్ నేడు

ఈనాడు మీతోడు

పెదకాకాని, న్యూస్‌టుడే: రేషన్ కార్డులు.. భూ సంబంధ అంశాలు, సర్వే రికార్డులు, ఆదాయ, కుల ధ్రువపత్రాల జారీ తదితర రెవెన్యూ సమస్యలు ఎదుర్కొంటున్నారా? వీటిని అధికారుల దృష్టికి తేవడానికి 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ తహసీల్దార్' కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు ప్రస్తావించే సమస్యలపై స్పందించేందుకు తహసీల్దార్ కృష్ణకాంత్ అంగీకరించారు. మీరు చేయాల్సిందల్లా కింద తెలిపిన నంబరుకు ఫోన్ చేసి మీ ఇబ్బందులు సూటిగా చెప్పడమే.

ఫోన్ నంబరు: 99490 98617
తేదీ: 27-11-2025 (గురువారం)
సమయం: మధ్యాహ్నం 2.30-3.30 గం॥ వరకు

చరవాణుల అనవసర వినియోగంతో సమయం వృథా

విజేతలకు బహుమతులు అందిస్తున్న డీన్ కిశోర్‌బాబు, ప్రిన్సిపల్స్

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించిన ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తదితరులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చరవాణుల అనవసర వినియోగంతో విలువైన సమయం వృథా అవుతుందని విద్యార్థులు ఉపన్యసించారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా తెనాలి గంగానమ్మపేటలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ ఉన్నత పాఠశాల్లో బుధవారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. సీఈవో ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. ధనశ్రీ (8వ తరగతి), శ్రుతి (8వ తరగతి), జోషిత (9వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలువగా డీన్ వాసిరెడ్డి కిశోర్‌బాబు, ప్రిన్సిపల్స్ సీత, సుహాసిని, ప్రసన్నలక్ష్మి, విజయకుమారి విజేతలను అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

సాంకేతికతతో పెను మార్పులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఏఐ సాంకేతికతతో అన్ని రంగాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థులు ఉపన్యసించారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా తెనాలి రైల్వేస్టేషన్ రోడ్డులోని ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల్లో బుధవారం 'ఏఐ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. సీఈవో ఉమామహేశ్వరరావు పర్యవేక్షించారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులైన లక్ష్మీమధులతరెడ్డి, చేతన్‌సాయి, అజితప్రియ వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలువగా ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, అధ్యాపకుడు రజనీకాంత్ విజేతలను అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందించారు.

నీటి వనరులను తల్లిలా గౌరవించాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: నీటి వనరులను తల్లిలా గౌరవించాలని జలవనరుల శాఖ విశ్రాంత డైరెక్టర్ ఎ.వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. వెల్లలూరులో చేబ్రోలు డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటిని పొదుపుగా వాడకపోతే భవిష్యత్తులో నీటి కరవు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1400
అత్యల్పం: 1200
సగటు: 1000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

నాడి పట్టి.. పరీక్షలు చేసి

అన్నపూర్ణ సత్రం ఎంపీపీ పాఠశాలలో 74 మందికి పరీక్షలు

ఈనాడు మీతోడు

విద్యార్థినిని పరీక్షిస్తున్న వైద్యుడు దుర్గాప్రసాద్

చేబ్రోలు, న్యూస్‌టుడే: చిన్న చిన్న రుగ్మతలప్పుడే వైద్యుడిని సంప్రదిస్తే వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చని చేబ్రోలు ప్రాథమిక వైద్యశాల ఇన్‌ఛార్జి వైద్యులు దుర్గాప్రసాద్ తెలిపారు. స్థానిక అన్నపూర్ణ సత్రం ఎంపీపీ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని.. భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే నులి పురుగుల నివారణ, రక్త శాతాన్ని పెంచే మాత్రలను తీసుకోవాలన్నారు. చిన్నారులకు పరీక్షలు అనంతరం అవసరమైన మాత్రలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది అనిత, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మమిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

బాలికలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు వి.సుచరిత

పొన్నూరు: పొన్నూరు మండల పరిధిలోని మామిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో **188 మంది విద్యార్థులు** చదువుతున్నారు. పాఠశాలలోని విద్యార్థులకు 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వి.సుచరిత ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు. 40 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. అందులో ఇద్దరు రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి అవసరమైన మందులు ఇచ్చారు. విద్యార్థుల ఎత్తు, బరువును నమోదు చేసుకున్నారు. కొంత మంది విద్యార్థులకు బలమైన ఆహారం తీసుకోవాలని వైద్యురాలు సూచించారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక వాహనం కేటాయించండి

నారాయణస్వామికి స్వాగతం పలుకుతున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక వాహనం కేటాయించాలని తెలుగునాడు విద్యార్థి విభాగం నేతలు కోరారు. బుధవారం ఏఎన్‌యూకు వచ్చిన విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణస్వామికి టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సమస్యలను విద్యార్థి సంఘం నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే వాహన సౌకర్యం కల్పిస్తామని ఆయన హామీనిచ్చారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు బత్తుల హేమంత్, నూతక్కి వెంకటేశ్వర్లు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో 'క్విట్ ఇండియా'

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించిన క్విట్ ఇండియా కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని రక్షించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత అభివృద్ధికి రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రెక్టార్ శివరామ్‌ప్రసాద్, ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, సహాయ ప్రిన్సిపల్స్ గోపి కృష్ణ, చంద్రమౌళి, ఎన్‌సీసీ అధికారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పురపాలక సంఘాల ఆదాయాలు పెంపు.. తదితర అంశాలపై పుణేలో నిర్వహించనున్న మూడు రోజుల శిక్షణ శిబిరానికి తెనాలి కమిషనర్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఈ క్రమంలో ఆయన బుధవారం బయల్దేరి వెళ్లారు. ఇన్‌ఛార్జి కమిషనర్‌గా మున్సిపల్ ఇంజినీర్ పి.శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్నారు.

ఏం జరిగింది.. ఎలా జరిగింది...

స్పందనకు వందనం

★ భూ ఆక్రమణపై రహస్య విచారణ

పొన్నూరు, న్యూస్‌టుడే: గుంటూరు-బాపట్ల ప్రధాన రహదారిలోని ఓ గ్రామానికి చెందిన విదేశాల్లో ఉన్న వైద్యుడి సంతకాన్ని కుటుంబ సభ్యులు ఫోర్జరీ చేసి పొన్నూరు రెవెన్యూ సిబ్బంది, అధికారుల సహకారంతో రికార్డులు తారుమారు చేశారని ఈ ఏడాది జులై 29న 'ఏమైందిక..రాబందువు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించారు. విచారణ నిర్వహించాలని తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహకు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం పొన్నూరు రెవెన్యూ అధికారులు, సిబ్బందిని పిలిపించి రహస్యంగా విచారణ చేసినట్లు తెలిసింది. రికార్డులు తారుమారు చేయడంలో ఏమి జరిగింది.. ఎలా జరిగింది అనే కోణంలో విచారణ చేసినట్లు సమాచారం. విదేశాల్లో ఉన్న వైద్యుని సంతకాన్ని ఫోర్జరీ చేసి రూ.5 కోట్లు విలువ చేసే భూమిని విక్రయం చేయడం ఆయన బంధువులు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో వారు ఆందోళనలో పడ్డట్లు తెలుస్తోంది. తెరవెనుక ఇద్దరు వీఆర్వోలు, దళారి కీలక పాత్ర పోషించారని లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.

అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులతో ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ టోర్నీని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ బుధవారం ప్రారంభించారు. నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో 9 జట్లు పాల్గొంటున్నాయి. వీసీ గంగాధర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో.. క్రీడలు అంతే ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ శివరామకృష్ణ, వినోద్, డాక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం పరిశీలన

కొల్లిపర, న్యూస్‌టుడే: కలెక్టరు ఉత్తర్వుల మేరకు తూములూరులోని మర్రెడ్డి సుబ్బారెడ్డి ట్రస్టు కల్యాణ మండపాన్ని సబ్ కలెక్టర్ సంజనా సింహ బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. కల్యాణ మండపంపై కేసు నమోదైంది.. కలెక్టరు ఆదేశాల మేరకు పంచాయతీరాజ్, రెవెన్యూ, సర్వే, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో సంయుక్తంగా నివేదిక సమర్పించాల్సి ఉందని తెలిపారు.

వైభవంగా శిఖర ప్రతిష్ఠ

స్వామివారికి పూజలు చేస్తున్న విద్యాశంకర భారతీస్వామి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం పెదరావూరు మహా విద్యా పీఠం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన విద్యాగణపతి బాలాంబిక సమేత సర్వశివేశ్వర స్వామివార్ల ప్రతిష్ఠ మహోత్సవం, అభయ హస్త సుబ్రహ్మణ్యస్వామి పంచమ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 22వ తేదీ నుంచి జరుగుతున్నాయి. ఉత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన శిఖర, యంత్ర, జీవధ్వజ ప్రతిష్ఠ తదితర వేడుకల్లో పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీ స్వామి పాల్గొని స్వామివారికి విశేష పూజలు చేశారు.

'కాస్' ఇంటర్వ్యూలు నిర్వహించండి

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి తిరుపతిరావుకు వినతిపత్రం ఇస్తున్న అధ్యాపకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో కాస్(కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్) ఇంటర్వ్యూలు నిర్వహించాలని అధ్యాపకుల సంఘం ప్రతినిధులు ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుపతిరావుకు వినతిపత్రం అందించారు. వీటిని ఆలస్యం చేయడం వల్ల అధ్యాపకుల పదోన్నతులు, సీనియారిటీ, ఆర్థిక ప్రయోజనాలు కోల్పోతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, గతంలో మాదిరిగా జూన్‌లోనే ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. తదితర సమస్యల గురించి పేర్కొన్నారు. ఏపీ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాలాది రవి, ఎక్స్ అఫిషియో సభ్యులు ఆచార్య రవికుమార్, నూటా అధ్యక్షులు ఆచార్య బ్రహ్మాజీ పాల్గొన్నారు.

విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి

ఉపాధ్యాయులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న శాంత కుమారి

నారాకోడూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి.. వారిని భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారిణి శాంత కుమారి సూచించారు. నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. జిల్లా సైన్సు అధికారి గౌసుల్ మీరా తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని శాంతకుమారి అన్నారు. నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆమె సమావేశం నిర్వహించారు. నూరు శాతం లక్ష్యాలు సాధించేందుకు 100 రోజుల ప్రణాళికను అమలు చేయాలన్నారు.

పొన్నూరు నుంచి తిరుపతికి బస్సు సర్వీసు ప్రారంభం

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు ఆర్టీసీ డిపో పరిధిలో రోజు 12 వేల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. బుధవారం పొన్నూరు ఆర్టీసీ డిపో నుంచి తిరుపతికి బస్సు సర్వీసును ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైకాపా పాలనలో డిపో అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డిపోలో వివిధ అభివృద్ధి పనులకు సుమారు రూ.కోటి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆర్ఎం ఎ.సామ్రాజ్యం, జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, పొన్నూరు డిపో మేనేజర్ ఎల్.వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ..

చేబ్రోలు, న్యూస్‌టుడే: నారాకోడూరులోని గంగా పార్వతీ సమేత గణపలింగేశ్వర స్వామి ఆలయాన్ని పునఃనిర్మించనున్నారు. దీంట్లో భాగంగా బుధవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఆయన సతీమణి జ్యోతిర్మయి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందొద్దు

ఉప్పలపాడులో రైతులకు ఎరువుల బస్తాలు పంపిణీ చేస్తున్న అధికారులు

పెదకాకాని, న్యూస్‌టుడే: జిల్లాలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, ఏడీఏ మోహన్‌రావు తెలిపారు. తక్కెళ్లపాడు, ఉప్పలపాడు గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో బుధవారం నిర్వహించిన ఎరువుల పంపిణీలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలోని గోదాముల్లో ఐదువేల మెట్రిక్ టన్నుల యూరియా ఉందని చెప్పారు. యూరియా బస్తాలను కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకోవద్దన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా కల్పిస్తున్న అవగాహనను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, గుంటూరు ఛానల్ డీసీ ఛైర్మన్ దుద్దుకూరి బూషిబాబు, ఏవో రమణకుమార్, తక్కెళ్లపాడు, ఉప్పలపాడు సొసైటీల ఛైర్‌పర్సన్లు జాలాది బ్రహ్మయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏఎన్‌యూ నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మైక్రోసాఫ్ట్, గోయింగ్ సొల్యూషన్స్ సంస్థ సంయుక్తంగా 'హ్యాండ్స్ ఆన్ పవర్' పేరుతో నిర్వహిస్తున్న కార్యశాలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కార్యశాలలో నేర్చుకున్న అంశాలపై నిరంతరం సాధన చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ ఘోష్, రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం

పొన్నూరు, న్యూస్‌టుడే: చేనేత జాతీయ ఉద్యమ కారుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ప్రగడ కోటయ్య ఆశయసాధనకు కృషి చేద్దామని చేనేత సంఘ నాయకుడు బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా పొన్నూరు పట్టణ వీవర్స్ కాలనీలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీ మాట్లాడుతూ.. చేనేత కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోతే చేనేత వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: **1. శ్రీనివాస రావు దాసరి,** తండ్రి: నాయుడమ్మ, డి.నెం. 1-42-22, నాజర్ పేట, తెనాలి, గుంటూరు-522201. **2. దీప దాసరి,** భర్త: శ్రీనివాసరావు, డి.నెం. 1-42-22, నాజర్ పేట, తెనాలి, గుంటూరు-522201. **3. వోలేటి రవి కుమార్,** కేరాఫ్: వోలేటి ప్రసాద్, డి.నెం. 10-21-7, మార్గ అపార్ట్‌మెంట్ డి3, కోగంటి శివాలయం హైస్కూల్ పక్కన, చెంచుపేట, తెనాలి, గుంటూరు-522201.

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **దీప దాసరి గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.**

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF2203300004.

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది ది. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ ది. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు బ్రాంచి ఆఫీస్: తెనాలి (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేది. 20-05-2025**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేది. 20-05-2025** నాటికి బకాయి **రూ. 10,89,578/-** (అక్షరాలా పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **ది.17.09.2025**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేదీ, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

దీప దాసరి గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. తెనాలి వారి వైడ్ డాక్యుమెంట్ నెం. 919/2012

గుంటూరు జిల్లా, తెనాలి సబ్-జిల్లా, తెనాలి, సుల్తానాబాద్, తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియా సర్వే చేయబడని పట్టణం, తెనాలిలోని డి.నెం.లు. 173-2, 173-1, 173-3, 173-4, 173-5, 173-6, 194-2, 194-6, 194-10, 194-1, 194-3, 194-7, 194-5, 194-8, 194-9, 193-6, 194-4, 193-7, 192-4, 186-3, 165-3, 165-10, 165-4, మరియు 167-2 ఒకే ప్లాట్‌గా మొత్తం ఎకరా 8.05 సెంట్ల స్థలాన్ని రోడ్లు పోను 90 ఇంటి ప్లాట్లుగా విభజించారు. వీటిలో ప్లాట్ నెం. 32లో గల 233.33 చదరపు గజాలు లేదా 195.10 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలంకు హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.31, **దక్షిణం:** ప్లాట్ నెం.28 (భాగం), **పడమర:** ప్లాట్ నెం.33, **ఉత్తరం:** 33.0 అడుగుల రోడ్డు. పైన పేర్కొన్న వాటిలో ప్లాట్ నెం.32లో ఉన్న 233.33 చదరపు గజాలు లేదా 195.10 చదరపు మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. (ఈ ఆస్తి తెనాలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క డాక్యుమెంట్ నెం. 919/2012కు సంబంధించినది).

తేది: 25-11-2025 అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అమృతమూర్తికి అశ్రుతాంజలి

జననం 1960 మరణం 17-11-2025

శ్రీమతి వుప్పల సత్యవతి గారు
తెనాలి

ఆదర్శ గృహిణిగా, మాతృమూర్తిగా ప్రేమ, ఆప్యాయతానురాగాలను మాకు పంచి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి ఆకస్మికంగా మమ్మల్ని వీడి దైవసన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : వుప్పల వరదరాజులు
కుమారుడు-కోడలు : వుప్పల అనిల్‌కుమార్ - రమాదేవి
కుమార్తె-అల్లుడు : పసుమర్తి మాధవి - వెంకట సురేష్‌బాబు
మనుమలు : అఖిల్‌రాజ్, నిఖిల్‌రాజ్, దీపక్‌రాజ్, వెంకటసాయిసుమంత్ మరియు బంధుమిత్రులు

వైకుంఠసమారాధన : ది. 27-11-2025 గురువారం తెనాలి, గంగానమ్మపేట, తాడిబోయినవారివీధిలోని మా స్వగృహము నందు జరుగును కావున తెలియపరచడమైనది.

SASI GROUP

నీళ్లన్నీ ఇచ్చేస్తే ఆంధ్రప్రదేశ్ ఏమైపోవాలి?

- రాజధాని లేదు, హైదరాబాద్ లేదు.. పరిశ్రమలూ లేవు
- ఏపీకి కేటాయించిన నీళ్లూ ఇచ్చేస్తే ప్రజలు ఏమవ్వాలి
- ట్రైబ్యునళ్ల కేటాయింపులకు అర్థం లేదంటే ఎలా?
- బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట సీనియర్ న్యాయవాది వాదనలు

ఈనాడు, అమరావతి: 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏపీకి రాజధాని హైదరాబాద్ లేకుండా పోయింది. కొత్తగా రాజధాని నిర్మించుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలూ లేకుండా పోయాయి. ఇప్పుడు మా నీటి కేటాయింపులు తొలగించి తమకు ఇచ్చెయ్యాలని తెలంగాణ అంటే ఎలా? ఏపీలో లక్షల మంది రైతులు, ప్రజలు ఏమైపోవాలి? 130, 150 ఏళ్ల నుంచి అభివృద్ధి చెందిన ఆయకట్టు ఏమైపోవాలి?' అని సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఉద్వేగభరితంగా వాదించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట రెండోరోజూ బుధవారం ఆయన వాదనలు కొనసాగించారు. అనేక కీలక ప్రశ్నలను లేవనెత్తారు. విభజన చట్టం ఏం చెబుతోంది? ట్రైబ్యునళ్లు ఇంతకుముందు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి? విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ఏం చేయాలి? అసలు ఈ ట్రైబ్యునల్‌కు నీటి కేటాయింపులను పునఃపరిశీలించే అధికారం ఎందుకు లేదనే అంశాలను జయదీప్ గుప్తా విశ్లేషించారు. ఆయన వాదనలు ఇలా ఉన్నాయి..

★ ఏపీ ఇప్పటికే బోలెడు నష్టపోయింది. ప్రపంచ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేశారు. రాష్ట్రవిభజనతో ఏపీ హైదరాబాద్‌ను కోల్పోయి ఎంతో నష్టపోయింది. పరిశ్రమలు లేవు.. వ్యవసాయమే మిగిలింది. ఇప్పుడు తెలంగాణ వచ్చి నీటి కేటాయింపుల సమయంలో తాము పార్టీగా లేమని, ఆ నీళ్లన్నీ తమకు ఇచ్చెయ్యాలంటే ఎలా కుదురుతుంది? ఏపీ ప్రజలను తిండి కూడా తినొద్దంటారా?

★ ఏపీలో వ్యవసాయం ఎప్పుడో కృష్ణా తొలి ట్రైబ్యునల్ కేటాయింపుల నాటి నుంచే ఉంది. ఇప్పుడా కేటాయింపులను ఎత్తేసి అసలు నీటి కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారు? కృష్ణా తొలి, రెండో ట్రైబ్యునళ్ల నిర్ణయాలు ఇప్పటికే వెలువడ్డాయి. ఇప్పుడు తెలంగాణ ఆ తీర్పులను బుట్టదాఖలు చేయాలంటుందా? చట్టబద్ధమైన ట్రైబ్యునళ్ల తీర్పులకు, కేటాయింపులకు గుర్తింపు లేకుండా ఎలా ఉంటుంది?

★ ప్రస్తుత ట్రైబ్యునల్ నీటి కేటాయింపులను తిరగతోడటానికి లేదు. ఉమ్మడి ప్రాజెక్టులకు గంపగుత్తగా కేటాయించిన నీళ్లనే ప్రాజెక్టులవారీగా ఎంతెంతో తేల్చి చెప్పాలి. ఉమ్మడి ప్రాజెక్టులు నాలుగే ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్ర, పులిచింతల. వీటివద్ద నీటి ఆవిరి కింద నష్టపోయేది ఎంతో ట్రైబ్యునల్స్ చెప్పాయి. అలా పోయే నీటిలో ఎవరి వాటా ఎంతో ట్రైబ్యునల్ తేల్చాలి.

★ శ్రీశైలంలో నీటి ఆవిరి కింద నష్టపోయేది 33 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 16 టీఎంసీలుగా గతంలో ట్రైబ్యునళ్లు పేర్కొన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ వాటాలను ట్రైబ్యునల్ చెప్పాలి. తుంగభద్రలో ప్రాజెక్టుల వారీగా ఇప్పటికే కేటాయింపులు ఉన్నాయి. నాగార్జునసాగర్ జవహర్ కాలువకు 132 టీఎంసీలు, లాల్‌బహదూర్ కాలువకు 132 టీఎంసీలు ఇచ్చారు. లాల్‌బహదూర్ కాలువలో ఏపీకి 32.25 టీఎంసీలు కేటాయించారు. నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టుల వారీగా ఎవరి వాటా ఎంతో తేల్చాలి. పులిచింతల ప్రాజెక్టు ఏపీలో బ్యాలెన్సింగ్ జలాశయం. ఈ ప్రాజెక్టు నీటి ఆవిరి 9 టీఎంసీలు ఏపీకే కేటాయించాలి.

★ ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులంటే కృష్ణా తొలి ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసి, ప్రస్తుతం నిర్వహణలో ఉన్నవే. విభజన చట్టం 11వ షెడ్యూలులో పేర్కొన్న ఆరు ప్రాజెక్టులు తెలుగుగంగ, హంద్రీనీవా, వెలిగొండ, గాలేరు నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి... ఇవే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు. ఆ తర్వాతే కొత్త ప్రాజెక్టులు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఆరు ప్రాజెక్టులకే నీళ్లు లేవు. ఇక కొత్త ప్రాజెక్టులకు ఎక్కడి నుంచి వస్తాయి?

★ ఇప్పటికే కృష్ణా ట్రైబ్యునల్ సగటున 2,578 టీఎంసీలను భాగస్వామ్య రాష్ట్రాలకు పంచేసింది. మిగిలిన జలాలపై అత్యంత దిగువ రాష్ట్రానికే హక్కులు ఉంటాయి. అది ఆంధ్రప్రదేశే. మిగులుజలాలు ఏపీకే దక్కుతాయి.

పోలీసుశాఖలో 11,639 పోస్టుల భర్తీపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

ఈనాడు, అమరావతి: పోలీసుశాఖలో వివిధ క్యాడర్ల కింద ఖాళీగా ఉన్న 11,639 పోస్టుల భర్తీ విషయంలో ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. స్థాయి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. పోలీసుశాఖలో 19,999 ఖాళీలు ఉన్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

★ ఈ రెండు ప్రజాహిత వ్యాజ్యాలూ బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. వివిధ క్యాడర్ల కింద 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రాధాన్యక్రమంలో భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ డీజీపీ ఈ ఏడాది సెప్టెంబర్ 29న హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

రూ.3 కోట్లతో సింహగిరిపై షెడ్డు

శ్రీ చైతన్య విద్యాసంస్థల తరఫున నిర్మాణం

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై నిర్మించిన టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు ప్రారంభోత్సవం బుధవారం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు పాల్గొని షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్రకుమార్, కె.వి.రమణ, దేవస్థానం అధికారులు పలువురు పాల్గొన్నారు.

గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ దోహదం

సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు • మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు

వీరవల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: "ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ వ్యవస్థది ప్రత్యేక స్థానం. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు. పాడి రైతుల ప్రగతే లక్ష్యంగా శ్వేత విప్లవ స్ఫూర్తితో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి" అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా వీరవల్లిలోని విజయా డెయిరీ కామధేను ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 650 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర మాజీ హోం మంత్రి సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేలా యూనియన్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1965లో 646 లీటర్లతో ప్రారంభమైన కృష్ణామిల్క్ యూనియన్.. ఏటా 11 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తూ రూ.1,220 కోట్ల వ్యాపారం చేయడం శుభపరిణామం అన్నారు. విజయా డెయిరీ అంటే తనకు మండవ జానకిరామయ్య గుర్తుకు వస్తారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ అడుగుజాడల్లో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. అనంతరం రూ.11.06 కోట్ల బోనస్ చెక్కులను వెంకయ్యనాయుడి చేతుల మీదుగా పాల సొసైటీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ

అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ పరిశోధకులు

వడపళని, న్యూస్‌టుడే: ఓడరేవుల కోసం దేశంలో మొదటి స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఐఐటీ మద్రాస్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీనిని అభివృద్ధి చేసినట్లు ఐఐటీ మద్రాస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవస్థను ఇప్పటికే కేరళలోని విఝింజమ్ ఇంటర్నేషనల్ సీపోర్ట్ లిమిటెడ్(వీఐఎస్ఎల్)లో అమలు చేశారు. పశ్చిమ తీరంలోని మరో రెండు ఓడరేవుల్లోనూ అమలుకు ఐఐటీ మద్రాస్‌తో చర్చలు జరుపుతున్నాయి. వివిధ సవాళ్లకు అత్యంత సముచితమైన పరిష్కారాలను అందించడానికి, ముప్పులను వేగంగా ట్రాక్ చేయడానికి తాము రూపొందించిన వ్యవస్థ వీలు కల్పిస్తుందని ఐఐటీ మద్రాస్ అచార్యుడు, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) విభాగం అధినేత కె.మురళి తెలిపారు. "ఈ వ్యవస్థతో ఓడల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం లీక్ అవకుండా చూడొచ్చు. దేశంలోని సముద్ర రంగంలో సాంకేతికత, నైపుణ్యాల స్వదేశీకరణకు ప్రోత్సాహం కలిగించడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది" అని ఆయన వెల్లడించారు.

తితిదేకు మంతెన రామలింగరాజు రూ.9 కోట్ల విరాళం

దాత మంతెన రామలింగరాజుతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మంతెన రామలింగరాజు తన కుమార్తె నేత్ర మంతెన, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదగా రూ.9 కోట్ల విరాళం అందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. విరాళాన్ని తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం 1, 2, 3ల్లో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు వినియోగించాలని దాత సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ తగిన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజును ఆయన అభినందించారు. అనంతరం దాత మాట్లాడుతూ.. 2012లోనూ తితిదేకు రూ.16.06 కోట్లు విరాళంగా అందించామని చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీవారి ఆలయం ఎదుట జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శన సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రూప్-1 అక్రమాలు నిగ్గుతేల్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ

హైకోర్టు కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల నిగ్గుతేల్చేందుకు హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ ఛైర్మన్‌గా, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం జరిగిందా లేదా, ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా లేదా అనే విషయాలను కమిటీ సమక్షంలో పరిశీలించేందుకు న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది. డిసెంబరు 4న హైకోర్టు ఆధీనంలో ఉన్న జవాబుపత్రాలు, ఓఎంఆర్ షీట్లను పరిశీలించే సమయంలో రిజిస్ట్రార్ జ్యుడిషియల్, అడ్వొకేట్ జనరల్, ఏపీపీఎస్సీ అధికారులు ఉండాలని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

పీజీ వైద్య పరీక్షల్లో ప్రథమ స్థానం

కీర్తి

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: గుంటూరు శివారు నడింపాలెంలోని కాటూరి వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థిని డాక్టర్ వి.కీర్తి పీజీ పరీక్షల్లో 594 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం పరిధిలో అక్టోబర్‌లో నిర్వహించిన సామాజిక వైద్య విభాగం (కమ్యూనిటీ మెడిసిన్) పీజీ పరీక్షలను ఆమె రాశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని కళాశాల ఛైర్మన్ కాటూరి సుబ్బారావు, డైరెక్టర్ స్వైరారావు, డీన్ మోహన్‌రావు, ప్రిన్సిపల్ చైతన్య, అధ్యాపకులు అభినందించారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు - 522034.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు: 1. షేక్ జకీర్ హుస్సేన్ @ జాకీర్ హుస్సేన్, తండ్రి: షేక్ రహీమాన్, డోర్ నెం: 14-28-5, ఉప్పులూరి వారి వీధి, మోరిస్‌పేట, తెనాలి - 522202. **2. షేక్ మౌలాలి,** తండ్రి: జాకీర్ హుస్సేన్, డోర్ నెం: 14-28-5, ఉప్పులూరి వారి వీధి, మోరిస్‌పేట, తెనాలి - 522202. **3. చావలి రవి కుమార్,** తండ్రి: చావలి వెంకటేశ్వర్లు, డోర్ నెం: 5-266, మీ సేవ ప్రక్కన, కఠివరం గ్రామం, తెనాలి మండలం, గుంటూరు జిల్లా - 522202.

సర్/మేడమ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు ఋణగ్రస్తులగు: **షేక్ జకీర్ హుస్సేన్** గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: ఋణ ఒప్పందం నెంబరు: TENALTF1702170001

ఇందుమూలంగా తెలియచేయడమేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్.సి.ఎల్.టి చెన్నై ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పుచెందింది. ఇది దీ. 30-11-2022 నుండి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ దీ. 30-11-2022 ద్వారా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్పు చెందింది. దీని రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్, ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ సగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034. మరియు **బ్రాంచి ఆఫీస్: తెనాలి** (ఇక నుంచి కంపెనీగా/ఋణదాతగా పిలవబడేది).

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద **తేదీ.24-01-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసుతో పేర్కొన్న **తేదీ. 24-01-2023** నాటికి బకాయి **రూ. 85,88,200/-** (అక్షరాలా ఎనభై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **దీ.08.05.2023**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేదీ. 17-10-2025**న అధీకృత అధికారి భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి సదరు తనఖా పెట్టబడిన ఆస్తి ఖాళీ స్థలం కాబట్టి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేదీ, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు ఇటీవల అయిన వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

ఆర్థిక సంస్థకు తనఖాపెట్టిన స్థిరాస్తి షెడ్యూల్ వివరాలు

షేక్ జకీర్ హుస్సేన్ @ జాకీర్ హుస్సేన్ గారికి చెందిన ఆస్తి ఎస్.ఆర్.ఓ. తెనాలి వారి వైడ్ డాక్యుమెంట్ నెం. 8998/2012

గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, గతంలో తెనాలి సబ్-జిల్లా, ప్రస్తుతం తెనాలి (పశ్చిమ) సబ్-జిల్లా, సోమసుందరపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని కఠివరం హ్యామ్లెట్, కఠివరం గ్రామం, డి.నెం. 430 లోని ఎకరా 2.24 ఎకరాల నుండి ఎకరా 1.02 ఎకరాలు విస్తీర్ణం. డి.నెం. 431 నందు ఎకరా 0.98 సెంట్ల విస్తీర్ణం మరియు డి.నెం. 428/1 లోని ఎకరా 2.24 సెంట్ల నుండి ఎకరా 0.02 సెంట్ల విస్తీర్ణం. మొత్తం ఎకరా 2.02 ఎకరాలు విస్తీర్ణంలో నుండి ప్లాట్ నెం. 1 నందు గల సమీప డోర్ నెం. 9-73 వద్ద ఉన్న 511 చదరపు గజాలు లేదా 427.24 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యొక్క హద్దులు: **తూర్పు:** కొల్లా వెంకట నరసింహారావు గారి ప్లాట్ నెం. 2 లోని స్థలం - 51.3 అడుగులు, **దక్షిణం:** బజార్ - 83.0 అడుగులు, **పడమర:** ఆటోనగర్ నుండి సోమసుందరపాలెం కాలువకట్ట రోడ్డు - 54.0 అడుగులు, **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు ఉమ్మడి బజార్ - 92.0 అడుగులు. పై హద్దులలో గల డోర్ నెం. 9-73 వద్ద ఉన్న 511 చదరపు గజాలు లేదా 427.24 చదరపు మీటర్లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. తెనాలి వారి డాక్యుమెంట్ నెం. 8998/2012 కి అనుగుణంగా ఉంది).

తేదీ: 25-11-2025 **అధీకృత అధికారి**
ప్రదేశం : గుంటూరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రాజధాని పనుల జోరు

అమరావతి నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. రాజధానిలో రోడ్లు, అసెంబ్లీ, సచివాలయం ఐకానిక్ టవర్స్, జడ్జిలు, విభాగాధిపతులు, మంత్రులు, కార్యదర్శుల బంగ్లాల నిర్మాణాలు, ఉద్యోగుల భవన సముదాయాల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పనులు చేపట్టిన గుత్తేదారులు భారీగా నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారు. ప్రస్తుతం భూగర్భ విధానంలో విద్యుత్తు తీగలు అమర్చేందుకు వినియోగించే పైపుల లోడుతో ఉన్న లారీలు భారీగా తుళ్లూరు ప్రాంతానికి చేరుకున్నాయి. **-న్యూస్‌టుడే, తుళ్లూరు**

'పంటల బీమా వర్తింపులో నిబంధనలు సరికాదు'

మాట్లాడుతున్న కృష్ణయ్య, వేదికపై సంఘ నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: కర్షక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాల చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వడ్డేశ్వరం వద్ద ఉన్న ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం జొన్నా శివశంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగితే రైతులను ఆదుకునే చర్యలు చేపట్టలేదన్నారు. 30 శాతం పంటలు నష్టపోతేనే పంటల బీమా అమలు చేస్తామనడం సరియైన పద్ధతి కాదన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనవరి 29, 30, 31 తేదీల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి అజయ్, నాయకులు కాజ వెంకటేశ్వరరావు, కొర్రప్రోలు ఈశ్వర రెడ్డి, వల్లూరి భారతి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు చెవిరెడ్డికి వైద్య పరీక్షలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న వైకాపా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డిని రెండో రోజు బుధవారం కూడా వైద్య పరీక్షల నిమిత్తం పోలీసులు మంగళగిరి ఎయిమ్స్‌కు తీసుకువచ్చారు. విజయవాడ జిల్లా జైలులో ఉన్న ఆయనను ఉదయం ఎస్కార్ట్ వాహనంలో తీసుకురాగా, మధ్యాహ్నం 2:45 గంటల వరకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఆయన వెరికోస్ వీన్స్, గ్యాస్ట్రిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న క్రమంలో ఈ పరీక్షలు జరిగాయి. అనంతరం పోలీసులు తిరిగి విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

చికిత్స పొందుతూ ఖైదీ మృతి

కాకినాడ, న్యూస్‌టుడే: హత్య కేసులో యావజ్జీవకారాగార శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ అనారోగ్యంతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన ఎం.భాస్కర్ రెడ్డి(53)పై 2018లో మహారాష్ట్రలో హత్య కేసు నమోదైంది. అతనికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో 2023 నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్‌జైల్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అతడిని ఈ ఏడాది ఆగస్టు 31న జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. దీనిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏఎన్‌యూలో పాఠాలు చెప్పేందుకు సిద్ధమే

జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ప్రపంచ దేశాలన్నింటిలో భారత రాజ్యాంగమే గొప్పదని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఏఎన్‌యూలోని న్యాయ విభాగం నిర్వహించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదని.. ఎవరి బాధ్యతలు ఏంటి? వాళ్ల విధులు ఏంటి? ఎలాంటి హక్కులు ఉన్నాయి? ఏయే శాఖలు ఎలాంటి అధికారాలను కలిగి ఉన్నాయో చక్కగా వివరించే మార్గదర్శి అని చెప్పారు. విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా తాను ఈ ప్రాంతాన్ని దేవాలయంగా భావిస్తున్నానని తెలిపారు. బాంబే, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు ఇప్పటికీ సమీపంలోని విశ్వవిద్యాలయాలకు వెళ్లి పాఠాలు చెబుతారని.. ఇక్కడి వాళ్లు పిలిస్తే వచ్చి పాఠాలు చెప్పేందుకు తాను సిద్ధమేనన్నారు. న్యాయమూర్తులు చెప్పే పాఠాలు విద్యార్థులకు ప్రత్యేక అనుభూతిని కలిగిస్తాయని చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ.. చారిత్రాత్మక కేసుల సమయంలో తాను న్యాయమూర్తిగా ఉన్నపుడు రాజ్యాంగాన్ని పరిరక్షించే క్రమంలో ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. అనంతరం రాజ్యాంగంపై నిర్వహించిన క్విజ్, వక్తృత్వ పోటీల్లో విజయం సాధించిన వారికి విశ్రాంత జస్టిస్ సత్యనారాయణ మూర్తి బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, ప్రిన్సిపల్స్ వీరయ్య, సురేష్‌కుమార్, విభాగాధిపతి ఆచార్య విజయలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కింటికి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును, బ్యాంకులో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). Ph: 87907 41166.

PERSONAL CLASSIFIEDS

N. లక్ష్మీ, హైకోర్ట్ అడ్వకేట్ & ... క్రిమినల్ కేసుల నిపుణులు. ఉచిత న్యాయ సలహా కొరకు సంప్రదించండి: 80193 43834.

PEOPLE CARE

OLD AGE HOME

రాముక్కపల్ల గ్రూప్, GNT-వృద్ధులకు, పేషెంట్ల సేవకు ... సంప్రదించండి. ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

3BHK, 3 బాత్‌రూమ్స్ 140 గజాలు, ... 2nd లైన్, నవభారత్‌నగర్, గుంటూరు ... నోబ్రోకర్స్. ✆ 99489 19015.

JOBS

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED

విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైమ్ పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు ఆఫీస్ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జ్, డిగ్రీ కావలెను). 98493 96765

WANTED HDFC BANK కొరకు చీరాల ... కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికేట్ కలిగినవారికి ... లలితా ఫైనాన్స్ లింక్స్ ... ✆7729989278

నాదెండ్ల X రోడ్‌లో హోటల్ రూమ్స్ & రెస్టారెంట్ నందు లేడీ రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవమున్న Designer కావలెను. 9346335097.

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంప్ బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

AGM/RM/BM కావలెను. P.G., విద్యార్హతలతో 10సం॥ అనుభవం, 45 సం॥ లోపు గుంటూరులో పనిచేయుటకు ... పంపగలరు.

ఆర్ ఢిల్లీ హాస్పిటల్, గోరంట్ల, గుంటూరు నందు మేనేజర్, నర్సింగ్ స్టాఫ్, PRO's కావలెను. రెజ్యూమ్ వాట్సాప్. 79814 50441.

గుంటూరులోని ... నందు పనిచేయుటకు ... సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

ఆదాయ ఆదాయం కొరకు హెల్త్ & వెల్త్ ప్రొడక్ట్స్ మార్కెట్ చేయుటకు నిరుద్యోగ యువతీ/ యువకులు, ఉద్యోగస్తులు/ రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. ✆ 91214 35995.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

FACULTY/ TEACHERS

WANTED: Principal To Run the School, Qul: PG+ B.Ed., need 5y. Experience, Salary: 40 to 50K, Cont: Buchi Reddy Palem Nellore (Dt.) ✆ 94401 22213.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ...

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

(c) eenadu

ఈనాడు మీతోడు

చిన్నారి భద్రం.. ఆరోగ్యం పదిలం

★ ప్రభుత్వ బడుల్లో వైద్య శిబిరాలకు అనూహ్య స్పందన
★ స్వచ్ఛందంగా వచ్చి సేవలందించిన వైద్యులు

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం 'ఈనాడు' నడుంబిగించింది. పాఠశాలల్లో ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేయించి.. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సమాజంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. సాధారణ జ్వరాల నుంచి, కళ్లు, ముక్కు, చెవి, గొంతు, దంతాలకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా రూ.లక్షల విలువైన మందులు, టూత్‌బ్రషలు, పేస్టులు, కళ్లద్దాలు లాంటివి అందజేశారు. **కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా**ల్లోని 35 పాఠశాలల్లో వైద్య శిబిరాలను 'ఈనాడు' ఏర్పాటు చేయగా.. **3,760 మంది** విద్యార్థులకు ఉచితంగా సేవలు అందించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల వైద్య సిబ్బందితో పాటు, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు కూడా ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. జనరల్ ఫిజిషియన్, ఈఎన్‌టీ, దంత, చర్మ, కళ్లకు సంబంధించిన వైద్యులు ఈ శిబిరాల్లో పాల్గొని.. చిన్నారులకు వైద్య సేవలు అందించారు. **- న్యూస్‌టుడే, గుడివాడ, గూడూరు**

గూడూరు: మల్లవోలు ప్రాథమిక పాఠశాలలో మందులు పంపిణీ చేస్తున్న డీవైఈవో, ఎంఈవో తదితరులు

గుడివాడ ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మందులు పంపిణీ చేస్తున్న ఐఎంఏ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ కృష్ణశ్రీ దంపతులు

రైతన్నా.. తెలుసుకో..

★ రీసర్వే చిక్కులకు కూటమి సర్కారు పరిష్కారం

వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన రీసర్వే వల్ల వచ్చి పడిన జాయింట్ ఎల్‌పీఎం సమస్యకు కూటమి సర్కారు చక్కని పరిష్కారం చూపిస్తోంది. అన్నదాత సుఖీభవ వంటి పథకాలు వర్తించక.. రిజిస్ట్రేషన్లు చేసే వీలు లేక.. చివరికి బ్యాంకు రుణం కూడా రాని దైన్యానికి ముగింపు పలుకుతోంది. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే చాలు.. అధికారులే వచ్చి సర్వే చేసి నంబర్లు విడగొడతారు. **– ఈనాడు, అమరావతి**

ఫీజు సైతం మాఫీ: ★ సాధారణంగా ఒక రైతు పొలానికి ఒక ఎల్‌పీఎం నంబరు ఉండాలి. వైకాపా పాలనలో చేసిన రీ సర్వేలో ఒకే ఎల్‌పీ నంబరులో ఎక్కువ మంది భూములు చూపిస్తోంది. దీంతో రైతులకు వ్యవసాయ సంబంధిత ఏ పథకాలు రావడం లేదు. బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు. క్రయ విక్రయాలకు అవకాశం లేదు. ★ ఈ సమస్య పరిష్కారంపై కూటమి సర్కారు దృష్టి సారించింది. ఎల్‌పీఎం నంబర్లు విడగొట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 6,753 జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నాయి. ఈ నంబర్లలో వేలాది ఎకరాల భూమి ఉంది. ★ దీన్ని వేరు చేయడానికి రైతులు సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా దరఖాస్తు చేయాలి. నిబంధనల ప్రకారం రూ.550 రుసుం చెల్లించాలి.

జిల్లా	ఎల్‌పీ
ఎన్టీఆర్	3,123
కృష్ణా	3,630
మొత్తం	6,753

రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం రూ.500 ఫీజు రద్దు చేసింది. కేలవం రూ.50 చెల్లిస్తే దరఖాస్తు చేస్తారు.

డిసెంబరు-31

దరఖాస్తు చేసిన 15 రోజుల్లోగా సర్వేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తారు. రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు గ్రామసభలు నిర్వహించినా పూర్తి స్థాయిలో రైతులకు సమాచారం తెలియదు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో 450 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబరు-31 వరకే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది.

ఐదేళ్ల దోపిడీ.. అడగలేని తీరిది..

▼ రూ.కోట్లు విలువైన మట్టి కొట్టేస్తే నోటీసులతో సరి

ఈనాడు, అమరావతి

వైకాపా హయాంలో విచ్చలవిడిగా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి.. వరుసగా షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులను ఈ ఏడాది ఆరంభంలోనే ఇచ్చారు. ప్రధానంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మైలవరం, గన్నవరం నియోజకవర్గాల పరిధిలో సర్వే నంబర్ల వారీగా ఎక్కడెక్కడ ఎంత మట్టి తవ్వేశారు. దానికి ప్రభుత్వానికి ఎంత చెల్లించాలి, జరిమానా ఎంత కట్టాలనే వివరాలతో నోటీసులను బాధ్యులైన వారికి జారీ చేశారు. అంతే అక్కడితో తమ పని అయిపోయిందన్నట్టుగా ఎన్టీఆర్ జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారులు చేతులెత్తేశారు. ★ కొత్తూరుతాడేపల్లి, వెలగలేరు, వేమవరం, జక్కంపూడి, పాతపాడు, జి.కొండూరు మండలం, విజయవాడ రూరల్ మండలాల్లో 2019-24 మధ్యలో భారీగా అక్రమ మైనింగ్ జరిగింది. పొలాలు, గుట్టలు, కొండలను వదలకుండా తవ్వేసి లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తరలించుకుపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక దీనిపై వరుస ఫిర్యాదులతో అధికారులు స్పందించి అక్రమార్కులను గుర్తించినా నోటీసులతో సరిపెట్టారు.



వైకాపా హయాంలో వేమవరం పరిధిలో రూ.31 కోట్ల మట్టి తవ్వేశారిలా..

కొత్తూరు తాడేపల్లి గ్రామ పరిధిలో.. 40, 41, 35, 36, 39, 227, 256, 260, 255, 260 సహా మరికొన్ని సర్వే నంబర్లలో 10.43లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు జరిగాయి. దీనికి బాధ్యులైన 33మందికి.. రూ.57.86కోట్లు చెల్లించాలంటూ షోకాజు, డిమాండ్ నోటీసులు జారీ చేశారు. ★ కొత్తూరు గ్రామ పరిధిలో 3.90లక్షల క్యూ.మీ. మట్టిని ఎత్తుకుపోయారంటూ.. మరొకరికి రూ.21.62కోట్ల నోటీసులు జారీ చేశారు. ★ వెలగలేరు పరిధిలో 501/2, 504/4ఈ, 508/ఎ.డి, 509/1, 510, 511, 512, 520, 521, 522, 523, 524, 525 సహా పలు సర్వే నంబర్ల పరిధిలో 5.75లక్షల క్యూ.మీ.ను తవ్వేసినట్టు నిర్ధారించి 59మందికి.. రూ.31.91కోట్లు చెల్లించాలంటూ నోటీసులిచ్చారు. ★ విజయవాడ రూరల్ మండలం నైనవరం పరిధిలో 2.60లక్షల క్యూ.మీ.ను తవ్వేసినందుకు.. రూ.14.42కోట్లను చెల్లించాలని తాఖీదులిచ్చారు. ★ వేమవరం పరిధిలో సర్వే నంబరు 147లో 5.59లక్షల క్యూ.మీ.ను తవ్వేసినందుకు 18మందికి రూ.30.99కోట్లను చెల్లించాలంటూ నోటీసులిచ్చారు.

తాజాగా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు

ఎన్టీఆర్ జిల్లాలో వైకాపా హయాంలో జరిగిన అక్రమ మైనింగ్‌పై ఎలాంటి చర్యలు ఇంతవరకూ తీసుకోలేదంటూ తాజాగా పీజీఆర్ఎస్‌లో కొత్తూరు తాడేపల్లికి చెందిన మెండెం జమలయ్య ఫిర్యాదు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందించి మైనింగ్ అధికారులను పిలిచి వివరణ అడిగారు.

కమనీయం.. సుబ్రహ్మణ్య కల్యాణం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కల్యాణ మహోత్సవం బుధవారం నయనమనోహరంగా జరిగింది. కల్యాణోత్సవంలో 349 కుటుంబాలు పాల్గొన్నాయి. ఉత్సవం ద్వారా రూ.4,36,250 ఆదాయం సమకూరింది. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు, మెప్మా పీడీ పెనుమూడి సాయిబాబు, జడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఆలయ ఈవోలు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రం, లడ్డూ, చిత్రపటం ఇచ్చి ఆశీర్వదించారు. ❖ మొత్తంగా 35 వేల మంది భక్తులు స్వామిని దర్శించుకొని నాగపుట్టలో పాలుపోశారు. ముడుపులు కట్టారు. మొత్తంగా రూ.7,49,709 ఆదాయం లభించింది.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

కల్యాణ క్రతువును వీక్షించేందుకు తరలివచ్చిన భక్తజనం

మయూరం.. వయ్యారం

నగరంలోని అంబేడ్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేసిన పెద్ద సైజు మయూరం బొమ్మల మీద నుంచి కింద పింఛం వరకు వచ్చేలా చిన్నపాటి కుండీల్లో మొక్కలు పెంచారు. వీటిని నిత్యం ఎంతో శ్రద్ధగా నిర్వహిస్తుండడంతో ఆ మొక్కలు పూలు పూసి సరికొత్త అందాలను సంతరించుకున్నాయి. స్మృతివనానికి వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. –ఈనాడు, అమరావతి

నిర్మించారు.. నిర్వహించలేరు!

జాతీయ రహదారిలో దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో ప్రయాణాలు చేసే వారి సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. టోల్‌ప్లాజాల వద్ద ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది లేకుండా వీటిని ఏర్పాటు చేస్తారు. గన్నవరం మండలం పొట్టిపాడు టోల్‌ప్లాజా సమీపంలో ఉన్న మరుగుదొడ్లు తలుపులు లేకుండా, ఉన్నా విరిగిపోయి, అపరిశుభ్ర వాతావరణం కారణంగా నిరుపయోగంగా మారాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. –ఈనాడు, కృష్ణా

28న మచిలీపట్నంలో జాబ్‌మేళా

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: మచిలీపట్నంలోని హిందూ కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 28న మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు పీడీ సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే మేళాలో 18 కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు.

29న గన్నవరంలో .. కలెక్టరేట్(మచిలీపట్నం): గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 29న ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బాలాజీ తెలిపారు. ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు ఉన్న నిరుద్యోగులు పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలు రిజిస్టర్ చేయించుకోవాలని, వివరాలకు 94940 05725, 88851 59008 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పాడి రైతులకు చేయూత

బాపులపాడు మండలం వీరవల్లి విజయా డెయిరీ కామధేను ప్రాజెక్టులో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవం సందర్భంగా పాల సొసైటీలకు రూ.11.06 కోట్ల బోనస్ చెక్కును మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమానికి భారీగా పాడి రైతులు హాజరయ్యారు. **-న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

నిజంగా రైలు నడుపుతున్నట్లే..!

ఈటీసీసీలో అత్యాధునిక శిక్షణ

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే

నిత్యం కోట్లాది మంది రైలు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో చోదకుల పాత్ర కీలకం. కళ్లు ఆర్పకుండా నిత్యం అప్రమత్తతతో వ్యవహరిస్తూ.. రైళ్లు నడుపుతారు లోకో పైలెట్లు (రైలు డ్రైవర్లు). ప్రమాదాలు జరగకుండా వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చే కేంద్రం.. ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్(ఈటీసీసీ) సత్యనారాయణపురంలో ఉంది. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన వాటిల్లో ఇది ఒకటిగా ఘనత సాధించింది. 1979 సంవత్సరంలో ఇది ఏర్పాటైంది. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఏటా 4 వేల మందికి పైగా లోకోపైలెట్లు, సహాయ లోకోపైలెట్లు, సాంకేతిక సిబ్బంది తర్ఫీదు పొందుతారు. గూడ్స్ నుంచి ప్రయాణికుల రైళ్లకు అప్‌గ్రేడ్ అయినప్పుడు, డీజిల్ ఇంజిన్ నుంచి లోకో ఇంజిన్ల వైపు మారినప్పుడు.. తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. బ్యాచ్‌ల వారీగా ఏడాది పొడవునా ఇక్కడ శిక్షణార్థులు ఉంటారు. వీరిలో ఆర్ఆర్‌బీ ద్వారా సహాయ లోకోపైలెట్లుగా ఎంపికైనా వారితో పాటు పదోన్నతులు పొందిన వారు ఉంటారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సిమ్యులేటర్ (రైలు ఇంజిను)

భద్రతకే ప్రాధాన్యం..

✪ ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యంగా శిక్షణ ఉంటుంది. ఇంజిన్లలో తలెత్తే 120 రకాల మరమ్మతులపై అవగాహన కల్పిస్తారు. ప్రయాణంలో ఎదురుగా ఉన్న సిగ్నల్ వ్యవస్థ, లెవల్ క్రాసింగ్ గేట్లు, పొగ మంచు ఉన్నప్పుడు రైలు ఎలా నడపాలి, వాతావరణం సరిగా లేకపోతే ఎలా వ్యవహరించాలో చెబుతారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించే తీరు, అనుకోని విధంగా రైల్లో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడం, ఎదురుగా వస్తున్న రైళ్లను గమనించడం.. వంటివి నేర్పిస్తారు. ✪ ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా తాజా విశేషాలను ఎప్పటికప్పుడు లోకో పైలెట్లకు తెలియజేస్తారు. మహిళా లోకోపైలెట్ల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ✪ అత్యుత్తమ శిక్షణ, నిర్వహణకు గత ఐదేళ్లుగా ఈటీసీసీ రైల్వే బోర్డు, జీఎం అవార్డులను కైవసం చేసుకుంది.

4 విభాగాల్లో..

నాలుగు విభాగాలుగా శిక్షణ ఉంటుంది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోకో ఇంజిన్ల మరమ్మతులు, ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ మార్గాల పునరుద్ధరణ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. నిపుణులైన అధ్యాపకులు ఉన్నారు. వీరంతా గతంలో రైల్వేలో సుదీర్ఘకాలం పని చేసి ప్రతిభ కనబర్చినవారే. తొలుత కంప్యూటర్ల ద్వారా బోధన ఉంటుంది. వేలాది పుస్తకాలతో ప్రత్యేకంగా ఒక గ్రంథాలయం ఉంది. పరీక్షలన్నీ ఆన్‌లైన్ విధానంలోనే ఉంటాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సిమ్యులేటర్(రైలు ఇంజిన్) ఉంది. ఇది నిజమైన రైలు ఇంజిన్‌ను పోలి ఉంటుంది. రైలు నిజంగా నడుపుతున్నట్లు అనిపిస్తుంది. కోట్లాది రూపాయలు విలువచేసే ఈ సిమ్యులేటర్లను ఫ్రాన్స్, ఆస్ట్రేలియా నుంచి రప్పించారు. ప్రత్యేక విద్యుత్తు లైను, సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.

పలు రైళ్ల రద్దు

విజయవాడ(రైల్వేస్టేషన్): విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమండ్రి, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ★ రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం(జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు) ★ 67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ). ★ 17249/17250 రేణిగుంట-కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో) ★ 17239/12240 గుంటూరు-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 31 వరకు). ★ 12805/12806 లింగంపల్లి-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30 వరకు). ★ 17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో). ★ 12775/12776 కాకినాడటౌన్-లింగంపల్లి(27, 28 తేదీల్లో). ★ 22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో). ★ 17257/17258 విజయవాడ-కాకినాడ పోర్ట్(29వ తేదీ నుంచి 31 వరకు). ★ 67201/67202 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ). ★ 17219/17220 మచిలీపట్నం-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30వరకు). ★ 22875/22876 గుంటూరు-విశాఖపట్నం(31వ తేదీ).

ఫిర్యాదులు బుట్టదాఖలైతే.. వివరణ ఇవ్వాల్సిందే

అర్జీదారులతో అమర్యాదగా మాట్లాడితే చర్యలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ప్రతి సోమవారం కలెక్టరేట్, మండల, డివిజన్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వచ్చే ప్రజల ఫిర్యాదులు బుట్టదాఖలవుతున్నాయి. మారుమూల గ్రామాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వచ్చి సమస్యలు చెప్పుకొంటే కనీసం వారితో మాట్లాడకుండానే అర్జీలు మూసేస్తున్నారు. జిల్లాలో చాలా మంది అధికారులు 15 రోజుల గడువు సమీపించగానే సమస్యకు పరిష్కారం చూపకుండానే పరిష్కరించేసినట్లు దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. దీంతో అవి రీఓపెన్ అవుతున్నాయి.

✦ మొత్తం అర్జీలు	: 31,628
✦ రీఓపెన్	: 4164
✦ రీఓపెన్‌లో పెండింగ్	: 842



☛ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంతో ఆయా శాఖలకు 1251 నోటీసులు ఇచ్చారు. ఇందులో అత్యధికంగా పోలీసు శాఖ 376, రెవెన్యూ 193, సర్వే 182, మున్సిపాలిటీ 119, పంచాయతీ 84 ఉన్నాయి. మరో 300 మెమోలు ఇవ్వనున్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఎండార్స్‌మెంట్లు తప్పుగా పెట్టడం, అర్జీదారులతో దురుసుగా మాట్లాడటం వంటి కారణాలతో ఎక్కువ నోటీసులు వచ్చిన 15 మంది అధికారుల వివరాలను ఉన్నతాధికారులకు పంపారు.

నెలలుగా తిప్పుతున్నారు

నా కుమారుడికి నా భార్య కులం పేరుతో ధ్రువపత్రం మంజూరు చేయాలని ఈ ఏడాది మార్చిలో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశాం. అలా ఇవ్వమని ఒక సారి, ఇవ్వవచ్చని మరోసారి నెలలుగా వీఆర్‌వో కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు. **-డానియేల్, గుడివాడ**

రీసర్వేలో కొలతలు తగ్గించారు

వణుకూరులో మాకు సర్వే నంబరు 188-3లో 28 సెంట్ల భూమి ఉంటే గత ప్రభుత్వం రీసర్వేలో 26.40 సెంట్లే ఉందని కొలతలు రాశారు. పట్టాదారు పాసుపుస్తకం ప్రకారం సరిహద్దులు చూపాలని ఎన్ని అర్జీలు పెట్టినా మాతో మాట్లాడకుండానే వాటిని మూసేస్తున్నారు. **-అంగార రమాదేవి, పెనమలూరు**

చర్యలు తీసుకుంటాం: డీకే బాలాజీ , కలెక్టర్

ప్రతి అర్జీదారుడితో మాట్లాడి వారి సంతృప్తి మేరకు.. ప్రభుత్వం సూచించిన విధంగా అర్జీలను పరిష్కరించాలి. పరిష్కారం చూపకుండానే చూపినట్లు.. సరైన కారణాలు చెప్పకుండా కావాలని ప్రజలను ఇబ్బంది పెడితే ఆ అధికారిపై చర్యలు తప్పవు.

(c) eenadu

అనాలోచిత నిర్ణయం.. ప్రయాణికులకు శాపం

వైకాపా పాలనలో పూడిక తీయకుండా నిర్మించిన డ్రెయిన్లు

రామవరప్పాడు, ప్రసాదంపాడు, నిడమానూరు, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో చేసిన తప్పులు నేటికీ వెంటాడుతూనే ఉన్నాయి. జాతీయ రహదారిపై పడిన వర్షపు నీరు డ్రెయిన్లలోకి వెళ్లకుండా రోడ్డుపై నిలబడటంతో ఫుట్‌పాత్ మొత్తాన్ని యంత్రాలతో తవ్వి డ్రెయిన్లలోని పూడిక తీస్తున్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టు కారిడార్ పేరుతో వైకాపా పాలనలో విజయవాడ నుంచి గన్నవరం విమానాశ్రయం వరకు జాతీయ రహదారి సుందరీకరణ పనుల నిమిత్తం రూ.కోట్లు ఖర్చు చేశారు. దీనిలో భాగంగా ఫుట్‌పాత్ నిర్మించారు. వాటిపై టైల్స్ వేయడం.. గ్రీనరీ పెంచడం వంటి పనులు చేపట్టారు. కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు ముందు చూపు లేకుండా చేసిన పనులకు ఖర్చు చేసిన కోట్లాది రూపాయలు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి. సైడ్ డ్రెయిన్లు లోతు పెంచకుండా, పూడిక తొలగించకుండానే హడావుడిగా రహదారికి ఇరువైపులా డ్రెయిన్లపై ఫుట్‌పాత్‌లు నిర్మించారు. చాలా ప్రాంతాల్లో పూడిక తొలగించేందుకు తొలుత గ్రిల్స్ కూడా ఏర్పాటు చేయలేదు. అనంతరం అక్కడక్కడ ఏర్పాటు చేశారు.

వర్షం వస్తే నరకమే..

డ్రెయిన్లలో పూడిక పేరుకుపోవడంతో రామవరప్పాడు, ప్రసాదంపాడు వద్ద జాతీయ రహదారిపై చిన్నపాటి వర్షం పడినా ఆ నీరు డ్రెయిన్లలోకి వెళ్లకుండా రోడ్డుపై నిలుస్తోంది. దీంతో రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోతోంది. తరచూ నీరు నిలబడడంతో జాతీయ రహదారిపై పడిన గుంతలను ఎన్నిసార్లు పూడ్చినా ఉపయోగం లేకుండా పోతుంది. ఈ నెల మొదటి వారంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జాతీయ రహదారిపై వరద నిలబడుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అమరావతి నుంచి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో నీరు నిల్వ ఉండడం దారుణమని.. వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో గత రెండు రోజులుగా రామవరప్పాడు నుంచి ప్రసాదంపాడు వరకు డ్రెయిన్లపై ఉన్న ఫుట్‌పాత్‌ను తొలగించి పూడిక తీస్తున్నారు. వైకాపా పాలనలో అనాలోచిత నిర్ణయాల వల్ల రూ.కోట్లు పెట్టి నిర్మించిన ఫుట్‌పాత్‌ను పగలకొట్టాల్సి వచ్చిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

ఎనికేపాడు సమీపంలో యంత్రంతో ఫుట్‌పాత్‌ను తొలగిస్తున్న సిబ్బంది

దార్శనిక నేతల పురిటిగడ్డ.. కృష్ణా జిల్లా

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: దార్శనిక నేతల పురిటిగడ్డ కృష్ణాజిల్లా అని, అందుకే అన్ని రంగాల్లో జిల్లా ముందంజలో ఉందని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం పేర్కొన్నారు. స్థానిక కేడీసీసీ బ్యాంకు ఆవరణలో బ్యాంకు వ్యవస్థాపకులు పట్టాభి సీతారామయ్య, గుడ్లవల్లేరు భూమి తనఖా బ్యాంకు వ్యవస్థాపకులు అడుసుమిల్లి అశ్వర్థ నారాయణమూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన మహానుభావులను స్మరించుకోవడం అందరి బాధ్యతన్నారు. భూమి తనఖా బ్యాంకును తొలిగా స్థాపించి 35 ఏళ్లు ఛైర్మన్‌గా పనిచేసిన అడుసుమిల్లి సేవలు చిరస్మరణీయమన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. రాష్ట్రగిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో సహకారసంఘాలు నాటి నుంచి నేటి వరకు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. పట్టాభి, అడుసుమిల్లి విగ్రహాలను వారు ఆవిష్కరించారు. అడుసుమిల్లి ట్రస్ట్ ద్వారా పేదలకు దుస్తులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ట్రస్టీ వి.రామకృష్ణ, కేవీ కృష్ణారావు, వి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలను ఆవిష్కరించిన కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు తదితరులు

విజయభాస్కర్‌రెడ్డి రెండో విడత కస్టడీ పిటిషన్ వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయభాస్కర్‌రెడ్డి కేసు వ్యవహారంలో మరింత లోతైన విచారణ చేసేందుకు రెండో విడత పోలీసుల కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్ వాయిదా పడింది. సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతల కుటుంబ సభ్యులు, మహిళలు, న్యాయమూర్తులపై అసభ్య పోస్టులు పెట్టి అరెస్టు అయిన విజయభాస్కర్‌రెడ్డిని ఇటీవల నెల్లూరు జిల్లా వెంకటాచలం రాజాలో పోలీసులు రెండు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారించారు. విచారణకు సరిగ్గా సహకరించలేదు. ప్రతి ప్రశ్నకు తెలియదు.. సంబంధం లేదు.. సామాజిక మాధ్యమాల ఖాతాలు హ్యాక్ చేశారు. కుట్ర చేసి కేసులో ఇరికించారంటూ డొంకతిరుగుడు సమాధానాలు చెబుతూ దాటవేసే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. 'అసభ్యకర పోస్టుల వెనుక ఎవరున్నారు. విజయభాస్కర్‌రెడ్డితో పాటు పాత్రధారులెవరు. ఇలాంటి చేష్టలతో ఎవరికి ప్రయోజనం'.. తదితర విషయాల్లో లోతైన విచారణ చేసేందుకు రెండో విడత పోలీసు కస్టడీకి ఇవ్వాలని ప్రాసిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న రెండో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి తీర్పును గురువారానికి వాయిదా వేశారు.

స్కానింగ్ సెంటర్లకు నోటీసులు

సెంటర్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

గుడివాడ, న్యూస్‌టుడే: గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం రాష్ట్ర అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఓ బృందం గుడివాడలో స్కానింగ్ సెంటర్లను బుధవారం తనిఖీ చేసింది. ఈసందర్భంగా పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రులు, నాలుగు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి పోకాల నోటీసులు అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామన్నారు. స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి తక్షణం సరిచేసుకోవాలని హెచ్చరించారు. ప్రతి సెంటరు నిర్వాహకులు ఫారం ఎఫ్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్జాతీయ సదస్సు

కానూరు, న్యూస్‌టుడే: సిద్ధార్థ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో సివిల్ విభాగం నేతృత్వంలో 27, 28 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని విశ్వ విద్యాలయ ఉప కులపతి పి.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం విశ్వ విద్యాలయంలో గోడపత్రులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సస్టెయినబుల్ సిటీస్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు అంతర్జాతీయ స్థాయిలో 100 పరిశోధన పత్రాలు వచ్చాయని, వీటిలో 58 ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. మేకిన్ ఇండియా, స్వచ్ఛభారత్, అమృత్‌లను అనుగుణంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సివిల్ విభాగాధిపతి మల్లికార్జున, డైరెక్టర్ బావినేని పాండు రంగారావు, రిజిస్ట్రార్ రవిచంద్ పాల్గొన్నారు.

జనవరి 23, 24 తేదీల్లో రీసెర్చ్ కాంక్లేవ్- 2026

కానూరు, న్యూస్‌టుడే: సిద్ధార్థ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో 2026 జనవరి 23, 24 తేదీల్లో జాతీయ స్థాయి రీసెర్చ్ కాంక్లేవ్- 2026 కార్యక్రమం నిర్వహించనున్నట్లు విశ్వ విద్యాలయ ఛాన్సలర్ కేవీ చౌదరి అన్నారు. బుధవారం విశ్వ విద్యాలయం ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన గోడపత్రులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు విభాగాల్లో జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలకు రూ.లక్ష బహుమతులు అందిస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జనవరి 5లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఉప కులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రొ వైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రోగ్రాం కన్వీనర్ మన్నే సునీత, డి.రాజేశ్వరరావు, వెంకట్రావు, నరసింహం, రిజిస్ట్రార్ రవిచంద్ పాల్గొన్నారు.

గోడపత్రులను ఆవిష్కరిస్తున్న ఛాన్సలర్ కేవీ చౌదరి, ఉప కులపతి వెంకటేశ్వరరావు తదితరులు

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ తెలిపారు. పెనుగొండను వాసవి పెనుగొండగా నామకరణం చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ బుధవారం సితార సెంటరు సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

కూచిపూడి, న్యూస్‌టుడే: తుపాను నేపథ్యంలో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. పామర్రు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ధాన్యం కనిపిస్తోందని, ఇలా ఉంటే ఎలాగంటూ అధికారులను ప్రశ్నించారు. బుధవారం మంత్రి స్వగ్రామమైన కారకంపాడు పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు పట్టించుకోకపోవడంతో మిల్లర్ల నుంచి వాహనాలు రాక ధాన్యం కొనుగోలు చేయడం లేదని పలువురు రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తుపాను ప్రభావంతో రంగుమారిన ధాన్యం మిల్లర్లు కొనేలా సహాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సారథి జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో ఫోన్‌లో మాట్లాడుతూ ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రతి గింజ కూడా రైతుల నుంచి కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లర్లు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులను సమన్వయపరచాలన్నారు. రైతులు రహదారుల్లోనే కాకుండా ఇళ్ల ముందు కూడా ధాన్యం ఆరబోసుకున్నారని పేర్కొంటూ..లారీలు రాకుండా ఇంత నిల్వలు ఉంటే ప్రభుత్వంపై ప్రజలకు వ్యతిరేకత వస్తుందన్నారు.

రహదారిపై ధాన్యం నిల్వలు పరిశీలిస్తున్న మంత్రి పార్థసారథి

గ్రంథాలయ భవన నిర్మాణానికి విరాళాలు

చోడవరం (పెనమలూరు), న్యూస్‌టుడే : చోడవరంలో గ్రంథాలయ నిర్మాణానికి దాత, కెనరా బ్యాంకు అధికారులు చేయూత అందించారు. పటమటలో నివసించే చోడవరం గ్రామానికి చెందిన చాగర్లమూడి వెంకట రామ సత్యవరప్రసాద్ గ్రామ కూడలిలో రూ.20 లక్షల విలువైన స్థలాన్ని పంచాయతీకి అందజేశారు. స్థలంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి చోడవరం కెనరా బ్యాంకు రూ.10 లక్షలు కేటాయించింది. భవన నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. బ్యాంకు బ్రాంచి మేనేజరు మనోజ్ఞ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా మొత్తాన్ని బ్యాంకు డీజీఎం రత్నాకరరావు అనంత మంజూరు చేసినట్లు చెప్పారు. దాత వెంకట రామ సత్యవరప్రసాద్ మాట్లాడుతూ స్వగ్రామానికి సేవ చేయాలన్న తలంపుతో తన స్థలాన్ని పంచాయతీకి అందజేసినట్లు వివరించారు. దాతను బ్యాంకు అధికారులు, గ్రామస్థులు సన్మానించారు. సర్పంచి కాకర్ల వెంకటరత్నం, బ్యాంకు అధికారులు అజయ్‌బాబు, వీరబాబు, కాశీరావు, నగేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

దాత సత్యవరప్రసాద్‌ను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు, గ్రామస్థులు

రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం మన కర్తవ్యం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుని బుధవారం కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి కలెక్టర్‌తో పాటు జేసీ నవీన్, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ ప్రస్తావన చదువుతూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం అక్షరాస్యత లేకున్నా కేవలం రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా నిలబడగలిగిందన్నారు. రాజ్యాంగ రూపకర్తలైన అంబేడ్కర్, బాబూ రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్, కృష్ణస్వామి అయ్యంగార్, బీఎన్ రావు వంటి మహనీయులు చిరస్మరణీయులన్నారు. విద్యా శాఖ ఆధ్వర్యాన వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలను కలెక్టర్ ప్రదానం చేశారు. కేఆర్‌సీసీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఈవో రామారావు, పలువురు జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ బాలాజీ

ఐక్యపోరాటంతో కార్మిక హక్కులు సాధించుకుందాం

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఐక్య పోరాటం ద్వారా కార్మికుల హక్కులు సాధించుకుందామంటూ వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నవకళా సెంటరు నుంచి కోనేరు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాదాల రంగారావు, వివిధ సంఘాల ప్రతినిధులు అంగత రమాదేవి, లింగం ఫిలిప్, శీలం నారాయణరావు, బూర సుబ్రహ్మణ్యం, అబ్దుల్‌మతీన్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మికుల ప్రయోజనాలను హరిస్తూ కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేలా కొత్త చట్టాలను అమల్లోకి తీసుకురావడం అమానుషమన్నారు. స్వాతంత్ర్యం రాక ముందే పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఇష్టానుసారం పెంచి కంపెనీలకు అనుకూల నిర్ణయాలు తీసుకోవడం హేయమన్నారు. వివిధ సంఘాల నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, పంచకర్ల రంగారావు, చిరువోలు జయరావు, సీహెచ్ బుల్లెమ్మ, నల్లబోలు కుమారి, కొల్లాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 242.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

వేలం ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం. 3/2020 IN ఓ.యస్.నెం. 296/2010
బిట్వీన్: M/s. షా జయంతిలాల్ ప్రకాష్‌మల్ అండ్ అదర్స్ – డిక్రీహోల్డర్స్
మరియు
జి. భాస్కర్‌రావు – జడ్జిమెంటు డెటార్

సేల్ ప్రకటన

ఐటమ్ నెం. 1: కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా) విజయవాడ రిజిస్ట్రార్ వారి యిలాకా నున్న గ్రామం ఆర్.యస్.నెం. 803/2బి4, ప్లాట్ నెం. 86లో 200 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలము జె.డి.ఆర్.కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగిన ఈ దావా బాకి క్రింద జప్తు కాబడినది. షెడ్యూలు ఆస్తికి **హద్దులు: తూర్పు:** కాలకోటి లింగారెడ్డి గారి ఆస్తి; **దక్షిణం:** ప్లాట్ నెం. 87; **పడమర:** 33 అ॥ల వెడల్పు రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం. 85 మరియు

ఐటమ్ నెం. 2: కృష్ణాజిల్లా విజయవాడ రిజిస్ట్రారు వారి యిలాకా నున్న గ్రామం ఆర్.యస్.నెం. 792/3 ప్లాట్ నెం. 82లో 200 చ॥గ॥ల ఖాళీ నివేశన స్థలము జె.డి.ఆర్.కు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు కలిగిన ఈ దావా బాకి క్రింద జప్తు కాబడినది. షెడ్యూలు ఆస్తికి **హద్దులు: తూర్పు:** రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం. 83; **పడమర:** ప్లాట్ నెం.81; **ఉత్తరం:** ఆర్.యస్.నెం. 792లో మిగిలిన భూమి.

పైన వివరించిన 2 స్థలములు ఈ దావా బాకీ క్రింద జప్తు కాబడి ఈ ఇ.పి. బాకీ క్రింద ది. **29-12-2025 తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** లగాయతు పై కోర్టువారి ఎదుట వేలము వేయబడును. కావలసిన వారు వేలము పాటలో పాల్గొనవచ్చునని యావన్మందికి తెలియజేయడమైనది.

వేలం తేది: 29-12-2025
ఫర్దర్ హియరింగ్ 05-01-2026
డి.హెచ్.ఆర్. వేల్యూ రూ. **20,00,000/-**;
అమీనా వాల్యూ రూ. **40,00,000/-**
1. ఈసి దాఖలా ఎట్టి అన్యాక్రాంతములు లేవు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

సి. హెచ్. దామోదరరావు, శ్రీమతి పి.రేఖ, జె.వి. శ్రీనివాస్, యన్.విఠల్ కుమార్, వి.యస్.ఎల్. మాధుర్య, న్యాయవాదులు
11-11-8, పట్వారివారి వీధి, విజయవాడ-1. ✆ 93939 99545

ఉచిత పరీక్షల పేరుతో ఎర.. ఎన్టీఆర్ వైద్య సేవ నుంచి రాబడి

● కార్పొరేట్ వైద్యశాల జిమ్మిక్కుపై బాధితురాలి ఆవేదన ●

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడలో ఓ కార్పొరేట్ ఆసుపత్రి గుండె జబ్బు గల వారికి ఉచిత యాంజియోగ్రామ్ పరీక్షల పేరుతో ఆరోగ్య శిబిరం నిర్వహించి..వేరొక అనారోగ్యం పేరుతో తమకు ఎలాంటి శస్త్రచికిత్సలు చేయకుండానే చేసినట్లు ఎన్టీఆర్ వైద్య సేవలో నమోదు చేసుకుందని బాధిత కుటుంబం పేర్కొంది. పట్టణానికి చెందిన యాళ్ల శంకరరావు భార్య సావిత్రి తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల బస్టాండు సమీపంలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత యాంజియోగ్రామ్ శిబిరానికి హాజరయ్యారు. వైద్యులు పరీక్షించి ఈనెల 17న ఆసుపత్రికి రమ్మని చెప్పారు. 17వ తేదీ నుంచి నాలుగు రోజులు ఆసుపత్రిలో ఉంచారు. అక్కడ యాంజియోగ్రామ్ చేశారు. సీడీ ఫైల్ అడిగితే రూ.10 వేలు అడిగారు..ఇవ్వలేమన్నారు. నివేదికా ఇవ్వలేదు. తీరా బుధవారం బాధితురాలి మరిది కుమారుడు విజయవాడ తీసుకు వెళ్లడానికి వస్తే ఆసుపత్రి పత్రాల్లో సావిత్రికి మోకాళ్ల శస్త్ర చికిత్స చేసినట్లు..ఎన్టీఆర్ వైద్య సేవ కింద దరఖాస్తు చేసినట్లు గుర్తించారు. సావిత్రి మోకాళ్ల వద్ద కట్టులు కట్టి ఫొటోలు తీశారని, ఆమెకు నగదు, మందులిచ్చి కూడా ఫొటోలు తీసుకున్నారని వారు తెలిపారు. అదేమని అడిగితే ఇది సర్వసాధారణమన్నారని సావిత్రి చెబుతోంది. తనకు మోకాళ్లకు ఎలాంటి సమస్య లేకుండా ఎలా శస్త్ర చికిత్స చేసినట్లు ఎన్టీఆర్ ఆరోగ్యసేవ ద్వారా నగదు క్లెయిమ్ చేస్తారని సావిత్రి ప్రశ్నిస్తోంది. ఇలా ఉచితం పేరుతో ఆశగా వచ్చిన వారి ఎందరి ఫొటోలతో ఎన్టీఆర్‌ఆరోగ్య సేవకు దరఖాస్తు చేసుకున్నారో అర్థం కాని ప్రశ్నగా మారింది.

విలేకరులతో మాట్లాడుతున్న సావిత్రి దంపతులు

విచారణ చేస్తున్నాం.. ఈ విషయమై ఎన్టీఆర్ ఆరోగ్య సేవ జిల్లా అధికారి ఎస్‌బి.సతీష్ కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా..సదరు కార్పొరేట్ ఆసుపత్రి వారు ఇటీవల నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ద్వారా సుమారు 3 వేల మందికి పరీక్షలు చేశారన్నారు. సావిత్రి చేసిన ఆరోపణల దృష్ట్యా అందరినీ విచారణ చేస్తున్నామన్నారు. సావిత్రికి కీళ్ల నొప్పులు ఉన్నాయని చెప్పగా..వాటికి రూ.6 వేల విలువైన ఒక ఇంజక్షన్ ఇచ్చారన్నారు. దీనికిగాను ఆరోగ్యసేవకు దరఖాస్తు చేసినట్లు తెలుస్తోందన్నారు. ఇంకా వారికి ఎలాంటి నగదు ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. ప్రస్తుతం విచారణ చేస్తున్నామని..ఎవరైనా తమకు కూడా ఇలానే జరిగిందని సమాచారం ఇస్తే ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు ఉంటాయన్నారు.

కృష్ణా జలాలపై తెలంగాణది అర్థం లేని వాదన

సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల

ఈనాడు, అమరావతి: 'కృష్ణా జలాలపై ఆధారాలు లేకుండా తెలంగాణ చేస్తున్న వాదనలకు విలువ లేదు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వం సమర్థ వాదనలు వినిపించింది' అని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. ఈ అంశంపై ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు. 'ఏపీ వాదనలు వినిపించుకోకుండానే మాజీ సీఎం జగన్, రైతు సంఘాల ముసుగులోని కొందరు నాయకులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకునేందుకు రెండు రాష్ట్రాలు ఒప్పుకునేలా చేసిన ఘనత అప్పటి తెదేపా ప్రభుత్వానిదే. ఈ కేటాయింపులు తిరగబడేలా చేసేంది వైకాపా సర్కారు. 2020లో నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నీటి కేటాయింపులు సమీక్షించాలని, తమకు అన్యాయం జరిగిందని కేసీఆర్ డిమాండ్ చేసినా జగన్ నోరుమెదపలేదు. తెలంగాణ ప్రభుత్వం 700పైగా టీఎంసీలు తమకు కేటాయించాలని కోరడం సహేతుకం కాదు. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు, ప్రకాశం బ్యారేజీ కింద ఉన్న 30 లక్షల ఎకరాల ఆయకట్టు రైతుల నీటి హక్కులను కాపాడేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది' అని తెలిపారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

గుడివాడ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు పనిచేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు సూచించారు. స్థానిక ఎస్‌పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గుడివాడ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి వివిధ రకాల పద్ధతుల్లో బోధన చేయాలన్నారు. విద్యార్థుల్లో సీ, డీ గ్రేడుల వారిని ముందుకు తీసుకువెళ్లడానికి కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి కొండా రవికుమార్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

సహకార సంఘాల ప్రక్షాళనకు కృషి

నాగాయలంక, న్యూస్‌టుడే: ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో సహకార సంఘాలు ధాన్యం మొత్తాన్ని మిల్లులకు చేర్చాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే నాగాయలంక పీఏసీఎస్ కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్స్‌లకు కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్‌తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేసి మాట్లాడారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ రెండు రోజులు కష్టపడి ధాన్యం మొత్తం మిల్లులకు చేర్చేలా శ్రద్ధ వహించాలని సహకార సంఘాల ప్రతినిధులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి సూచించారు. నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ సహకార సంఘాలను ప్రక్షాళన చేసి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ ఛైర్మన్ ముమ్మారెడ్డి శ్రీనివాసరావు, జిల్లా సీఈవో ఎ.శ్యామ్ కుమార్, చింతలపూడి మధు, పలుసంఘాల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరించిన కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

గ్రామకంఠం ఆక్రమణపై ఫిర్యాదు

విన్నకోట(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: విన్నకోటలో రూ.75 లక్షల విలువైన ప్రభుత్వ గ్రామకంఠం భూమిని గ్రామానికి చెందిన వైకాపా వ్యక్తి ఆక్రమించుకున్నాడంటూ గ్రామస్థులు బుధవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రధాన రహదారిలో పాల కేంద్రం సమీపంలోని 25 సెంట్ల గ్రామకంఠం భూమిని 2019లో వైకాపా ప్రభుత్వం రాగానే ఆపార్టీకి చెందిన వ్యక్తి వేరే సర్వే నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని గ్రామస్థులు తుమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, గాలంకి నాగేంద్రంలు డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీనిపై తాము ఐదేళ్లుగా ఆర్డీవో నుంచి తహసీల్దార్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాలకు ఫిర్యాదు చేసినా నేటికీ చర్యలు లేవన్నారు. నేడు ఆ స్థలంలో తాత్కాలిక నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయం తనకు తెలియగానే ఆ స్థలం వాస్తవ విషయాలు తేల్చాలని సర్వేయర్‌ను కోరినట్లు కార్యదర్శి నరసింహారావు వెల్లడించారు.

డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవికి ఫిర్యాదు ఇస్తున్న నాగేంద్రం, వెంకటేశ్వరరావు

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 967670 1122, 97047 41122

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

REAL ESTATE

FLAT FOR SALE

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 94408 57075

JOBS

Wanted Office Assistant With Computer Knowledge, Qlf: Degree, Cont ✆ 93912 58285 Area: One Town, Vijayawada.

30-65Yrs బ్యాంక్ అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్. Q: 10th/ డిగ్రీ రిటైర్డ్ బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజంట్స్ మ్యూచువల్‌ఫండ్స్ మార్కెటింగ్. నోటార్గెట్. ✆ 90524 70111.

రజా హిందూస్తాన్ నిధి బ్యాంకులో పనిచేయుటకు మండలాల వారీగా అనుభవం ఉన్న ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ మేనేజర్లు కావలెను. జీతం: 12k-40K, 83282 81861

ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో 15,000/- జీతం+ ఇన్సెంటివ్స్ మరియు 50K నుండి లక్ష రూపాయలు సంపాదన కావలసిన వారు సంప్ర॥ ✆ 94929 74872.

FACULTY/ TEACHERS

WANTED: Principal To Run the School, Qul: PG+ B.Ed., need Sy. Experience, Salary: 40 to 50K, Cont: Buchi Reddy Palem Nellore (Dt.) ✆ 94401 22213.

Wanted English, Social, PS & Computer Teachers. Cont: Kommareddy (EM) High School, Bantumilli, Krishna Dist. ✆ 98480 63355.

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 72079 13971

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బంటుమిల్లి: బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని సీడీపీవో సముద్రవేణి అన్నారు. బుధవారం ఈ మేరకు వివరాలు ప్రకటన ద్వారా తెలిపారు. ☛ కృత్తివెన్ను మండలంలో అంగన్‌వాడీ కార్యకర్త, ☛ బంటుమిల్లి, కృత్తివెన్ను, పెడన మున్సిపాలిటీల్లో అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు అర్తమూరు, చిన్నతుమ్మిడి, ఎటీపవర్, లక్ష్మీపురం లాకులు, చినపల్లిపాలెం, మాట్లం ఎస్‌నగర్, ఈస్ట్ తెలుగు పాలెం, నార్త్ బ్రహ్మపురం, తోట మూల, చోడుడుక్కుల ప్రాంతాలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు చెప్పారు. డిసెంబర్ 3వ తేదీ లోగా బంటుమిల్లి కార్యాలయంలో దరఖాస్తులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో అందించాలని చెప్పారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

కిలో టమాట రూ.53, వంగ 30, బెండ 40, పచ్చిమిర్చి 42, కాకర 42, క్యాబేజీ 28, క్యారెట్ 66, దొండ 35, బంగాళదుంప 31, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 56, దోస 30, సొర 20, అరటికాయ 7,6, చిక్కుళ్లు 90, బీర 32, చామదుంప 26, మునగ 20/18, కంద 42, బీట్‌రూట్ 46, కీరదోస 32, బీన్స్ 65, క్యాప్సికం 80, అలసందలు 60, చిలకడదుంప 40, కొత్తిమీర 22/11, పుదీనా 20/15 గురువారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరల వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే 91823 61295(ఎస్టేట్ అధికారి) ఫోన్ నంబరుకు సంప్రదించవచ్చు. **- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)**

సినిమాలు

రేవతి: శివ **మినీరేవతి:** ప్రేమంటే **సిరికృష్ణ:** రాజు వెడ్స్ రాంబాయి **సిరివెంకట్:** 12ఏ రైల్వేకాలనీ

- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

చిన్నారులకు ఆరోగ్య భాగ్యం

‘ఈనాడు’, ఈటీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన

ఈనాడు మీతోడు

మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ‘ఈనాడు’, ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది స్వచ్ఛందంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఎత్తు, బరువు, దంతసంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

మచిలీపట్నంలో..

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నోబుల్ చర్చి సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో చిన్నారులకు ‘ఈనాడు’, ఈటీవీ, రైలుపేట పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యురాలు శ్రీనిధి, సిబ్బంది 51 మంది బాలికలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డా.హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్దేశించిన సమయాల్లో విద్యార్థులు అందరికీ వైద్య పరీక్షలు చేయడం జరుగుతోందన్నారు. వార్డెన్ సునీతో పాటు ఇతర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లవోలులో..

గూడూరు, న్యూస్‌టుడే: వ్యాధి నిర్ధారణకు వైద్య శిబిరాలు దోహదపడతాయని డీవైఈవో శేఖర్‌సింగ్ అన్నారు. మండల పరిధిలోని మల్లవోలు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఈవో-2 పి.సుబ్రహ్మణ్యం, పాఠశాల హెచ్ఎం కలిదిండి రాంబాబు, జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. వైద్యురాలు సీహెచ్ మహిత, సీహెచ్‌వో దుర్గాభవానీ, ఏఎన్ఎం సోవమ్మ, హెల్త్ అసిస్టెంట్ హరగోపాల్, ఆశా కార్యకర్తలు చంద్ర, పద్మావతిలతో కలిసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. 82 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. ఉపాధ్యాయులు రామాంజనేయులు, సౌజన్య, నిర్మలారాణి, లక్ష్మీ వినీల పర్యవేక్షించారు.

పరీక్షిస్తున్న వైద్యురాలు మహిత

పెందుర్రులో..

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని పెందుర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ వి.కె.పవన్ కుమార్ విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. అవసరమైన పరీక్షలు చేశారు. 46 మంది విద్యార్థులు సేవలు సద్వినియోగం చేసుకున్నారు. వైద్య సిబ్బంది వాణి, ఆర్ లక్ష్మీ, పార్వతి, ఎం.మార్త, శివ కుమార్, దామోదరరావు, శ్రీహరి, ఇన్‌ఛార్జి హెచ్ఎం మోహన్ రావు, ఉపాధ్యాయిని సీహెచ్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో డాక్టర్ పవన్ కుమార్

విద్యార్థి కంటిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

పల్లెపాలెంలో..

కృత్తివెన్ను న్యూస్‌టుడే: పల్లెపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో ‘ఈనాడు- ఈటీవీ’ ఎంఈవో, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామని వైద్యాధికారి డా.మిథున తెలిపారు. 130 మంది పిల్లలకు ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు చేశామని చెప్పారు. వారికి పలు రకాల ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించామని చెప్పారు. అనారోగ్యానికి గురైన వారికి మందులు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రమణ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆ లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎల్ఐసీ డివిజన్ కార్యాలయం ఎదుట కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని, దీనిని సంఘపరంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. నాలుగు లేబర్‌కోడ్‌ల సారాంశాన్ని బట్టి చూస్తే భవిష్యత్తుల్లో స్థిరమైన ఉపాధి ఉండదని అన్నారు. నాయకులు డి.వాసు, వై.స్వామినాథ్, ఎ.మల్లికార్జునప్రసాదు, ఎ.శ్రీనివాసరావు, రత్నారావు, బీహెచ్ మాధుర్, రాధాకృష్ణమూర్తి, ఎస్.ధనుంజయరావు, ని.నాగయ్య తదితరులు కేంద్ర ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.

వాణిజ్య పంటలతో అధిక ఆదాయం

బంటుమిల్లి: వ్యవసాయంలో నూతన పద్ధతులు అవలంబించడంతో పాటు, వాణిజ్య పంటలను అంతర్ పంటగా సాగు చేయడం ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరుతుందని పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని ముంజులూరులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ‘రైతన్నా మీకోసం’ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి రైతులకు కరపత్రాలు అందించారు. అనంతరం రాయితీపై మినుము విత్తనాలను పంపిణీ చేశారు, ఏడీ రమాదేవి, ఎంఏవో అజయ్ కె.వీరబాబు, బొర్రా కాశీ, తులసీరావు, రంగనాథ్, కిరణ్ గుప్తా, గౌరిశంకర్ పాల్గొన్నారు.

మినుములు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, నాయకులు

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతిభ చాటుకోవడానికి పోటీలు దోహదపడతాయని నగరంలోని కాలేఖాన్‌పేట నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి.నారాయణరావు అన్నారు. బుధవారం పాఠశాలలో ‘ఈనాడు’, ఈటీవీ ఆధ్వర్యంలో ‘విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం’ అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా వివిధ తరగతుల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జి.నాగశ్రీ(9వ తరగతి), జి.సింధు(10వతరగతి), కె.సంజన(6వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు కె.రాణి, సీహెచ్ఆర్ శ్రీధర్, టి.అంజయ్య, ఏ.నాగబ్రహ్మాచారి తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

☛ నగరంలోని ఇనుగుదురుపేటలో ప్రధాన రహదారి పక్కన వేసిన చెట్ల కొమ్మలు, వ్యర్థాలు తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానికులు ‘మేమున్నాం మీకు తోడుగా’ ద్వారా అధికారులకు వివరించగా వారు స్పందించి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు.

☛ నగరంలోని కార్మిక శాఖ కార్యాలయానికి వెళ్లే సందులో రహదారి పక్కన వేసిన చెత్త మేట తొలగించకపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను స్థానికులు.. అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

మచిలీపట్నం: జిల్లా గ్రంథాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న కార్యదర్శి రవికుమార్, ఉద్యోగులు

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అబ్దుల్‌మతీన్ తదితరులు

ప్రతిజ్ఞ చేస్తున్న రెక్టార్ బసవేశ్వరరావు, వివిధ విభాగాధిపతులు

పౌరులందరికీ రాజ్యాంగ ఫలాలు

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం బందరు, పెడన నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే పౌరులు అందరూ ఫలాలు పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సిద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. **- న్యూస్‌టుడే బృందం**

పెడన గ్రామీణం: పల్లోటి పాఠశాలలో..

భాస్కరపురం: లక్ష్మీటాకీస్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో..

బంటుమిల్లిలో..

పెడన: మున్సిపల్ పార్కులో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

బోదవ్యాధిపై అవగాహన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రం బంటుమిల్లిలోని బీఎస్ఆర్ కాలనీలో బుధవారం రాత్రి బోదవ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా బంటుమిల్లి మండల వైద్యాధికారి పవన్ కుమార్, సిబ్బంది ప్రజల నుంచి రక్త నమూనాలు సేకరించారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిశుభ్రత, దోమ కాటు నివారణ గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. సిబ్బంది భగవాన్, ప్రసాద్, సుజనీ, ప్రశాంతి, సాక్షిమణి తదితరులు పాల్గొన్నారు.

నమూనాలు సేకరిస్తున్న వైద్యులు పవన్ కుమార్, సిబ్బంది

చుక్కల భూముల సమస్య పరిష్కరించండి

కలెక్టరేట్(మచిలీపట్నం): జిల్లాలో చుక్కల భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ కలెక్టర్ బాలాజీని కోరారు. కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్‌ను కలిసిన ఆయన.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. దాదాపు 50 ఏళ్లుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని కృష్ణాలో 18 వేల మంది రైతులు చుక్కల భూముల బాధితులుగా ఉన్నారని చెప్పారు. నిషేధిత భూముల(22ఎ) పేరుతో 12 వేల ఎకరాల పాస్‌బుక్‌లను రద్దు చేశారని, ఫలితంగా ఆ భూములకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళితే తానూ స్వయంగా ముఖ్యమంత్రిని కలిసి సానుకూలత కోసం ప్రయత్నిస్తానని చెప్పారు. పెడన నియోజకవర్గ రైతుల కోరిక మేరకు దాళ్వా సాగు అనుమతి ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని కోరారు.


కలెక్టర్ బాలాజీతో మాట్లాడుతున్న వేదవ్యాస్

పైడమ్మ ఉత్సవాల ప్రతుల ఆవిష్కరణ

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామ దేవత పైడమ్మ తల్లి ఉత్సవాల గోడప్రతులను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ బుధవారం ఆవిష్కరించారు. స్థానిక 1వ వార్డులోని అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొడ్డు ఆనందరావు, శీలం సత్యనారాయణ, ప్రత్తిపాటి జయకృష్ణ, మల్లంపల్లి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త దాసు వాయునందనరావు పిచ్చుక కోటేశ్వరరావు, యక్కల శ్యామలయ్య, జితేంద్ర, కౌన్సిలర్ పావనీ తదితరులు పాల్గొన్నారు.

వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిద్దాం

పెడన, న్యూస్‌టుడే: వచ్చే నెల 4 నుంచి 14 వరకు పెడనలో జరగనున్న పైడమ్మ తల్లి ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ సూచించారు. ఉత్సవాల సమన్వయ కమిటీ సమావేశాన్ని బుధవారం రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించారు. ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఉత్సవాల 7, 9, 11 రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరు కానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో గోవాడ కృష్ణారావుకు సూచించారు. తెప్పోత్సవంలో అగ్నిమాపక శాఖ చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. సమావేశంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, ఆలయ ధర్మకర్త దాసు వాయునందనరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాల అధిక దిగుబడికి వర్గీస్ కృషి

పెడన: దేశంలో శ్వేత విప్లవాన్ని తీసుకొచ్చి పాడి రైతులకు వర్గీస్ కురియన్ మార్గదర్శిగా నిలిచారని విజయ డెయిరీ డైరెక్టర్ నగేశ్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా పెనుమల్లి పాల సొసైటీలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేషన్ ఫ్లడ్ పేరిట ఆయన చేపట్టిన పాల విప్లవం దేశంలో పాల దిగుబడులను గణనీయంగా పెంచిందన్నారు. కార్యక్రమంలో సర్పంచి గరికపాటి రామానాయుడు, కాగిత జయరాం, ఆత్మూరి వెంకటేశ్వరరావు, సమ్మెట రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

పెడన గ్రామీణం: ఉపాధ్యాయుల క్రీడ జట్లు ఎంపిక చేస్తున్నట్లు ఎంఈవో-2 వై.హరినాథ్ తెలిపారు. మండల స్థాయిలో పురుష ఉపాధ్యాయులు క్రికెట్ జట్టుకు 16మంది, మహిళా ఉపాధ్యాయినిల త్రో బాల్ జట్టుకు 12 మందిని ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపిక బాధ్యతను జడ్పీ హైస్కూళ్ల పీఈటీలకు అప్పగించినట్లు తెలిపారు. మచిలీపట్నంలో జిల్లా స్థాయి జట్టు ఎంపిక త్వరలో ఉంటుందని చెప్పారు.

అలంకారంగా ప్రభుత్వాసుపత్రి

వైద్యసేవలు అందక ప్రజల అవస్థలు

పెడన, న్యూస్‌టుడే

పెడనలోని 1వ వార్డులో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ అలంకారంగా మారింది. గత తొమ్మిది నెలలుగా వైద్యాధికారి లేక రోగులకు వైద్య సేవలు అందడం లేదు. పట్టణంలోని 35 వేల జనాభాకు ఏర్పాటైన ఈ ఆస్పత్రి నామమాత్రంగా మారడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని గత ప్రభుత్వం

2023 జూన్‌లో అప్పటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రారంభించారు. ఆస్పత్రిలో ప్రధాన సమస్యలు పరిష్కారం కాకున్నా అప్పటి వైకాపా ప్రభుత్వం పరిష్కరించలేదు. ప్రధానంగా విద్యుత్తు సౌకర్యం లేక ల్యాబ్‌లో 50 రకాల నిర్ధారణ పరీక్షలు నిలిచి పోయాయి. నీటి సదుపాయం లేక రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ☛ కూటమి ప్రభుత్వం ఈ రెండు ప్రధాన సమస్యల్ని పరిష్కరించింది. కాని త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం అందుబాటులోకి వచ్చినా హైవోల్టేజీ సమస్య ప్రస్తుతం ప్రధానంగా మారింది. ఫలితంగా నిర్ధారణ పరీక్షలు ప్రారంభం కాలేదు. సమస్య పరిష్కారానికి రూ.70 వేలతో స్టెబిలైజర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సిబ్బంది చెబుతున్నారు.

వైద్యాధికారి పోస్టు ఖాళీ

ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి వైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉంది. మల్లవోలు పీహెచ్‌సీ నుంచి మహిళా వైద్యురాలిని డిప్యుటేషన్‌పై నియమించినా ఆమె మూడు నెలల కిందట తిరిగి వెళ్లిపోయారు. మచిలీపట్నం నుంచి వైద్యుడు వారంలో రెండ్రోజులు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. కాని ఆయన కూడా అంతంతమాత్రంగానే ఆస్పత్రికి రావడంతో ప్రస్తుతం వైద్యసేవలు పూర్తిగా నిలిచిపోయాయి.

గర్భిణుల అవస్థలు

ప్రతి నెల 9న గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఆస్పత్రి పరిధిలో ప్రతి నెల 41 మందికి పైగా గర్భిణులు రిజిస్టర్ అవుతున్నారు. మహిళా వైద్యురాలు లేకపోవడం మరింత వారికి ఇబ్బందికరంగా మారింది. ఫైలేరియా బాధితులు 152 మంది, క్షయ వ్యాధిగ్రస్థులు నలుగురు నమోదు అయ్యారు. వారికి సక్రమంగా సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీగా ఆస్పత్రి బెడ్లు

లోపించిన పర్యవేక్షణ

పట్టణంలోని 9 వార్డు సచివాలయాల్లో మహిళా ఆరోగ్య కార్యదర్శులు విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాలల్లో బాలలకు ఆరోగ్య పరీక్షలు నామమాత్రంగా మారాయి. కొంత మంది ఆరోగ్య కార్యదర్శులు విధులకు గైర్హాజరవుతోన్న చర్యలు తీసుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెదేపా రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. నగరంలోని ఈడేపల్లి ఇండోర్ స్టేడియంలో రెండు రోజులు నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 బాల, బాలికల అంతర్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారంతో ముగిశాయి. అండర్-14 బాలుర విభాగంలో నెల్లూరు జట్టు ప్రథమ, తూర్పుగోదావరి ద్వితీయ, విశాఖపట్నం తృతీయ, పశ్చిమగోదావరి జిల్లా నాలుగవ స్థానంలో నిలిచాయి. అండర్-14 బాలికల విభాగంలో కృష్ణా జిల్లా జట్టు ప్రథమ స్థానం దక్కించుకుని జయకేతనం ఎగురవేసింది. నెల్లూరు ద్వితీయ, తూర్పుగోదావరి తృతీయ, అనంతపురం నాలుగవ స్థానంలో నిలిచాయి. ఆయా జట్ల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో రాష్ట్ర స్థాయి జట్టు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి మత్తి అరుణ తెలిపారు. గోపీచంద్‌తో పాటు కూటమి నాయకులు మాదివాడ రాము, లోగిశెట్టి వెంకటస్వామి, డీవైఈవో బీఎస్సీ శేఖర్‌సింగ్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి ఝాన్సీ, ఎస్‌జీఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి గండు నరసింహారావుతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులతో అతిథులు, అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు

జనసైనికుడి కుటుంబానికి బీమా సాయం

చిన్నాపురం(మచిలీపట్నం రూరల్) : మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామానికి చెందిన మెండు వెంకటరమణ ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. అతడికి జనసేన పార్టీ సభ్యత్వం ఉంది. ఈ విషయాన్ని జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణ పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రాష్ట్ర పార్టీ నుంచి రూ.5 లక్షల చెక్కు రావడంతో వెంకటరమణ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంటి నిర్మాణానికి సాయం చేయాలని వెంకటరమణ కుటుంబ సభ్యులు రామకృష్ణను కోరారు. అధికారులతో మాట్లాడి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు తిమోతి, కాగిత వెంకటేశ్వరరావు, గడ్డం రాజు, నూకల సాయి గణేష్, పిచ్చేశ్వరరావు, నరేష్, నాంచారయ్య పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న బండి రామకృష్ణ

ఘనంగా షష్ఠి పూజలు

బందరు: రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవతామూర్తులు

బందరు: కల్యాణ క్రతువులో భక్తులు

చెమ్మనగిరిపేట: అలంకరణలో అయ్యప్పస్వామి


జానకీరామపురంలో ..

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో షష్ఠి ఉత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీగాయత్రీ పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ ప్రతినిధులు మోటమర్రి బాబాప్రసాదు, మామిడి మురళీకృష్ణ, సామా లక్ష్మీకాంతారావు తదితరులు పర్యవేక్షించారు. చెమ్మనగిరిపేట అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మండల పూజామహోత్సవాల్లో స్వామివారిని బంగారు కవచం, వజ్రకిరీటంతో వేదపండితుల ఆధ్వర్యంలో పూజా క్రతువులు జరిపించగా భక్తులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో..

వైభవంగా కల్యాణోత్సవం

బంటుమిల్లి : నాగేశ్వరరావుపేట పరిధిలోని జానకీరామపురంలోని శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో షష్ఠి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శాస్త్రోక్తంగా అర్చకులు కల్యాణ క్రతువు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) సర్వే సీఆర్పీలు, అంగలూరు డైట్ విద్యార్థులు చేపట్టారు. 45 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 1400 మంది విద్యార్థులను మౌఖిక ప్రశ్నలతో బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి ఆన్‌లైన్లో సామర్థ్యాల్ని నమోదు చేస్తున్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లల సామర్థ్యాల్ని మెరుగు పరచాలని ఎంఈవోలు సలోమి, వై.హరినాథ్ తెలిపారు. శిక్షణ అనంతరం వచ్చే ఏడాది మార్చిలో విద్యార్థులకు పరీక్ష నిర్వహించి మెరుగైన సామర్థ్యాల్ని అంచనా వేస్తారని పేర్కొన్నారు.

బోర్ల ఏర్పాటుకు రూ.రెండు లక్షల వితరణ

సుల్తానగరం(మచిలీపట్నం రూరల్): సుల్తానగరంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు హైదరాబాద్‌కు చెందిన న్యూహోప్ ఫౌండేషన్ రూ.2లక్షలతో 4 బోర్లు ఏర్పాటు చేసింది. ఫౌండేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు బుధవారం వీటిని ప్రారంభించారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు చిట్టిబొమ్మ వనరాజు విజ్ఞప్తి మేరకు వీటిని సుల్తానగరంలో ఏర్పాటు చేశారు. గ్రామస్థులు రమేష్‌బాబుకు కృతజ్ఞలు తెలిపారు.

రమేష్‌బాబుకు సెల్యూట్ చేసి కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్థులు

శ్రద్ధాంజలి
నిండు మనస్సుతో ఎల్లవేళలా అందరి శ్రేయస్సు కాంక్షిస్తూ.. అనురాగమూర్తిగా మా అభ్యున్నతికి కృషి చేసిన మీరు లేని లోటు తీర్చలేనిది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య
ఈడా జ్యోత్స్నశ్రీ
కుమారులు
కాగిత నిఖిల్ సాయి B.Tech.,
Dr. కాగిత శ్రీహర్ష M.B.B.S.
కీ.శే. కాగిత నాగవెంకట జనార్ధన్ గారు
జననం: 23-6-1971, మరణం: 17-11-2025
పెద్దకర్మ: ది. 27-11-2025 గురువారం నాడు మచిలీపట్నం, దేశాయిపేట మా స్వగృహము నందు జరుగును.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న సుష్మ, కిరణ్‌కుమార్ దంపతులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి వీరవల్లికి చెందిన గూడవల్లి సుష్మ, కిరణ్‌కుమార్ దంపతులు రూ.51,116 విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులు గూడపాటి రత్నశేఖర్, తమిరి రమేష్, కొల్లి వెంకట్రావుకు ఆ మొత్తాన్ని ఇచ్చారు.

గోగేమ్ పోటీల్లో ప్రతిభ

ఆళ్ల అక్షర

పోరంకి, న్యూస్‌టుడే : ఒడిశాలో 22 నుంచి 24 వరకు నిర్వహించిన 3వ జాతీయ గోగేమ్ (జపనీస్) ఛాంపియన్‌షిప్ పోటీల్లో పోరంకి భాష్యం బ్లూమ్స్ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని ఆళ్ల అక్షర బంగారు పతకం సాధించింది. ఆమె రెండేళ్లుగా బంగారు పతకాలు సాధిస్తోంది. ఈమెకు కోచ్‌గా పి.ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న గోపీనాథ్

చిన ఓగిరాల ప్రాథమిక పాఠశాలలో తేజస్విని..

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి

ఈనాడు మీతోడు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : విద్యార్థుల ఆరోగ్యాంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, 18 ఏళ్లు వచ్చే వరకు పిల్లల్లో వచ్చే 34 వ్యాధుల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నదని ఉయ్యూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ అన్నారు. 'ఈనాడు', యూపీహెచ్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో పాఠశాలలోని వంద మంది విద్యార్థులను గోపీనాథ్ పరీక్షించి వైద్య సమాచార పుస్తకంలో ఆరోగ్య విషయాల్ని నమోదు చేశారు. అవసరమైన వారికి మందుల్ని అందించారు. విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మనోహర్, పీహెచ్‌ఎం ఈసా పర్యవేక్షించారు.

చిన ఓగిరాలలో

ఉయ్యూరు గ్రామీణం : ఉయ్యూరు మండలం చిన ఓగిరాల ప్రాథమిక పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో చిన ఓగిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి ఎన్.తేజస్విని పాల్గొన్నారు. 62 మంది విద్యార్థులకు ఆమె వైద్య సేవలందించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి.రమణ పాల్గొన్నారు.

ఉన్నాయ్.. నిరుపయోగంగా..

అక్కరకు రాని గిడ్డంగులు • పంట దాచుకోలేక రైతుల అవస్థలు

కంకిపాడు, పెనమలూరు, న్యూస్‌టుడే

నిరుపయోగంగా కంకిపాడు మార్కెట్ యార్డులో ఆర్‌సీసీ గిడ్డంగి

ప్రకృతి వైపరీత్యాలు, మద్దతు ధర లభించని తరుణంలో వ్యవసాయ ఉత్పత్తులకు రక్షణ, రైతులకు భరోసా కల్పించే లక్ష్యంతో రూ.కోట్లతో నిర్మించిన గిడ్డంగులు అక్కరకు రావడం లేదు. దీంతో 'రైతుబంధు' పథకం ద్వారా వడ్డీ రహిత రుణం పొందడానికి వీల్లేకుండా పోయింది. పెనమలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పరిధిలోని కంకిపాడు మార్కెట్ యార్డులో ఆరేళ్లుగా ఈ దుస్థితి నెలకుంది. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ముందుచూపుతో ఇక్కడ ఐదు గిడ్డంగులు నిర్మించారు. వీటిలో ఒకటి మినహా నాలుగు వివిధ కారణాలతో నిరుపయోగంగా ఉన్నాయి. వీటి మొత్తం నిల్వ సామర్థ్యం ఐదు వేల మెట్రిక్ టన్నులు.

ఉండీ ఏ ప్రయోజనం?

వరిపంట కోత, నూర్పిడి పనులు ముమ్మరంగా సాగే సమయంలో తరచూ తుపానులు, భారీ వర్షాలతో కల్లాలు, రహదారుల పక్కన ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న, పసుపు వంటి పంటలు నీటిపాలవుతున్నాయి. వాతావరణంలో మార్పులను గుర్తించిన వెంటనే మార్కెట్ యార్డులోని గిడ్డంగులకు తరలించడం ద్వారా నష్టం చాలావరకు తగ్గుతుంది. దీనికి భిన్నంగా గిడ్డంగులను లీజు, అద్దెకు ఇవ్వడంతో లక్ష్యం దూరమైందనే విమర్శలున్నాయి.

లీజు కట్టరు.. ఖాళీ చేయరు

వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునాత ఆర్‌సీసీ గిడ్డంగిని మినీ పాల ప్రాజెక్ట్‌కు 11 ఏళ్ల క్రితం లీజుకు ఇచ్చారు. వివిధ కారణాలతో ఆరేళ్లుగా ఇది మూతపడింది. రూ.60 లక్షల మేర 'లీజు' బకాయిలు చెల్లించకపోగా గిడ్డంగిని ఖాళీ చేయక లోపల, బయట ముళ్లపొదలు, పాముల పుట్టలు పెరిగి కట్టడం దెబ్బతింటోంది. స్వాధీనానికి నాలుగు పాలకవర్గాలు చేసిన యత్నాలు ఫలించలేదు.

రెండు పనికిరావు..

సకాలంలో మరమ్మతులు చేయక పోవడం, నిర్వహణ లోపంతో ఒక్కోటి 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గిడ్డంగులు పంట నిల్వకు పనికి రాకుండా ఉన్నాయి. వీటిలో ఒకదాన్ని గృహ నిర్మాణశాఖకు గతంలో అద్దెకు ఇచ్చారు. వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన మరో ఆర్‌సీసీ గిడ్డంగిని గాలికి వదిలేశారు. మూడేళ్ల కిందట నిర్మించిన గిడ్డంగి మాత్రం అందుబాటులో ఉంది.

'రైతుబంధు' బహు దూరం

అన్ని గిడ్డంగులు ఉపయోగంలో ఉన్న సమయంలో రైతుబంధు పథకం ద్వారా రైతులు లబ్ధి పొందారు. ప్రస్తుతం కాగితాలకే పరిమితమైంది. లక్ష్యానికి అనుగుణంగా అన్ని గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఏఎంసీ ఛైర్మన్ అన్నే ధనయ్య తెలిపారు.

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించారు

విజేతలతో ప్రిన్సిపల్ దేవేంద్ర, డైరెక్టర్ వెంకటేశ్వరరావు

యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురులోని విజయ హైస్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. మొదటి, మూడు స్థానాల్లో నిలిచిన రాజకుమార్, దేవీ ప్రియ, ఐశ్వర్యలకు ప్రిన్సిపల్ కొల్లూరి దేవేంద్ర, డైరెక్టర్ కొడాలి వెంకటేశ్వర రావు బహుమతులు అందించారు.

గన్నవరం: విజేతలతో మల్లికార్జున హైస్కూల్ ప్రిన్సిపల్ మాధవీలత, ఉపాధ్యాయులు

గన్నవరం: విజేతలతో శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ గాయత్రీదేవి, ఉపాధ్యాయులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం పట్టణంలో శ్రీమల్లికార్జున, శ్రీచైతన్య టెక్నో పాఠశాలల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వి.పార్థు, బి.గ్లాడీస్‌గ్రేసీ, సీహెచ్‌అనిషిత్, ఎ.దీపిక, డి.సాయిచరణ్, శివరాంలు నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులతో కలిసి ప్రిన్సిపల్ మాధవీలత, ఎస్.గాయత్రీదేవి బహుమతులు అందజేశారు.

మురుగు స్తంభించి.. అపరిశుభ్రత తాండవించి..!

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కానుమోలు ఎస్సీ బాలికల వసతి గృహం బయట అపరిశుభ్రత పరిస్థితులు నెలకొన్నాయి. వసతి గృహానికి వెళ్లే రహదారి వెంబడి పక్కా డ్రెయినేజీ లేకపోవడం, కల్వర్టు కాలువలు పూడిక తీయకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోయింది. దీంతో ప్రధాన ద్వారానికి ఇరువైపులా పరిస్థితి దారుణంగా తయారైంది. మురుగు స్తంభించడంతో దోమలు, దుర్గంధం ఎక్కువైంది. దాదాపు 40 మంది విద్యార్థులు ఉండే చోట ఇలాంటి దుస్థితి నెలకొనడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

బాల్య వివాహం.. అనర్థం

ప్రదర్శనలో విద్యార్థినులు

పెనమలూరు, న్యూస్‌టుడే : బాల్య వివాహాలపై పెనమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు బుధవారం పెనమలూరులో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ ఆకట్టుకుంది. ర్యాలీలో సంస్థ పీడీ దివ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు అనారోగ్యకరమని, వీటిని అరికట్టడానికి అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో విద్యార్థినులు ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. బాల్యంలో పుస్తకాలు వద్దు- పుస్తకాలే ముద్దు, బాల్య వివాహాలను నివారిద్దాం.. బాల్యాన్ని రక్షిద్దాం నినాదాలతో ర్యాలీ సాగింది.

దోమ కాటుతో బోధకాలు వ్యాప్తి

ఉయ్యూరు : కులెక్స్ దోమలు కుట్టడం వల్ల బోధకాలు వ్యాధి వస్తుందని, నివారణపై ప్రజలు దృష్టి పెట్టాలని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ అన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 300 మంది ప్రజల నుంచి రక్త నమూనాలను సేకరించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ వి.శ్రీధర్‌కుమార్ పర్యవేక్షించారు.

దాత సహకారం.. చకచకా నిర్మాణం

పునాది దశ పనులు పూర్తయిన భవనం

పునాదిపాడుకు చెందిన ప్రవాసాంధ్రుడు, విద్యావేత్త పోలవరపు మధుసూదనరావు విరాళంతో చేపట్టిన పునాదిపాడు మహిళా జూనియర్ కళాశాల భవన నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే పునాది దశ పనులు పూర్తయ్యాయి. దీనికి రూ.1.25 కోట్లు భరించడానికి దాత ముందుకు వచ్చారు. ఏడు గదులతో పాటు మరుగుదొడ్లు, మంచినీరు, ప్రయోగశాల తదితర సౌకర్యాలతో భవనాన్ని ఆరు నెలల్లో అందుబాటులోకి తేవాలని దాత ప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

-పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే

అధ్వానంగా వీఎన్‌పురం రోడ్డు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం కేసరపల్లి-వీఎన్‌పురం రహదారి అధ్వానంగా మారింది. అటుగా ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా పెరిగిన భారీ చెట్లు, ఏర్పడిన ప్రమాదకరమైన గోతులతో రాకపోకలు సాగించాలంటే నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. ప్రతి నెలా మూడు నుంచి ఐదు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు పంటపొలాలు, కాలువల్లోకి దూసుకెళ్లాయని చెబుతున్నారు. మరోవైపు రాత్రివేళ ఎదురెదురుగా వచ్చే ద్విచక్ర వాహనాలు భారీ గోతుల్లో పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

✦ పెనమలూరులో చిన్నగుడి నుంచి పెద్దగుడి వరకు ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా ఇసుక, బుసక పేరుకుంది. ముళ్ల మొక్కలు పెరిగి పాదచారులకు ఇబ్బందిగా ఉందని గ్రామస్థులు మంగళవారం 'మేమున్నాం మీకు తోడు'గా ద్వారా పంచాయతీ కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన బుధవారం యంత్రంతో వీటిని తొలగింపజేశారు. ✦ పెనమలూరు జడ్పీ హైస్కూల్, గౌడబజారు ప్రాంతాల్లో కాలువల్లో పూడిక తీయడం లేదంటూ స్థానికులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి బుధవారం ఈ ప్రాంతాల్లోని కాలువలు శుభ్రం చేయించారు. ✦ పెదపులిపాక గణపతినగర్‌లో కొన్ని వీధి దీపాలు వెలగటం లేదని కాలనీవాసులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నంకు ఫిర్యాదు చేశారు. ఆయన బుధవారం పది కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. –పెనమలూరు, న్యూస్‌టుడే

✦ నున్న గ్రామ సచివాలయాల నుంచి పాతపాడు వెళ్లే మార్గంలో రోడ్డుపై మట్టి పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. పంచాయతీ కార్యదర్శి కోట సురేష్‌బాబు స్పందించి.. పారిశుద్ధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు.

✦ అంబాపురం ప్రధాన రహదారిలో రోడ్డుపై పేడ పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు స్పందించి గేదెల కాపరులకు కౌన్సెలింగ్ చేశారు. –నున్న, న్యూస్‌టుడే

? పోరంకి పంచుమర్తి నగర్‌లో డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం గుంతలు తవ్వారు. కానీ వాటిని పూడ్చలేదు. దీంతో వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- స్థానికులు**

✔ అక్కడకు సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం **-షేక్‌నజీర్, తాడిగడప పురపాలిక కమిషనర్** – పోరంకి, న్యూస్‌టుడే

అందుబాటులో విల్లాలు, గృహాలు

భూమిపూజలో దేవినేని రాజాకు జ్ఞాపిక అందజేస్తున్న ఎండీ దేవినేని సుధీర్, సంస్థ ప్రతినిధులు

కంకిపాడు, న్యూస్‌టుడే : మండలంలోని దావులూరు టోల్‌ప్లాజా దగ్గరలో విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారి పక్కన ప్రముఖ స్థిరాస్తి సంస్థ 'శ్రీకర' స్పేసెస్ అండ్ స్ట్రక్చర్స్ ఆధ్వర్యంలో నెప్పల్లి- కంకిపాడు మధ్య ఏర్పాటు చేయనున్న వెంచర్‌కు బుధవారం భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ దేవినేని సుధీర్ మాట్లాడుతూ విల్లాలు, వ్యక్తిగత గృహాలు, అపార్ట్‌మెంట్లు, ఓపెన్ ప్లాట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ, తెదేపా సీనియర్ నాయకుడు దేవినేని రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

గ్రామాల అభివృద్ధికి ప్రవాసాంధ్రులు సహకరించాలి

పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

బీబీగూడెం (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: పల్లెల అభివృద్ధికి విదేశాల్లో స్థిరపడిన ప్రవాసాంధ్రులు సహకరించాలని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. గన్నవరం మండలం బీబీగూడెంలో రూ.55 లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని సర్పంచి దొప్పలపాటి జయలక్ష్మి, నిర్మాణ దాతలతో కలిసి బుధవారం ప్రారంభించారు. బీబీగూడెం గ్రామస్థులను ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాల్లో కూడా వసతుల కల్పనను ఎన్నారైలు కృషి చేయాలన్నారు. దాతలు డా.బోయపాటి రాజేంద్రలక్ష్మీప్రసాద్ (రూ.25లక్షలు), నాగళ్ల విజయలక్ష్మి (రూ10లక్షలు), రూ.3లక్షల చొప్పున ఇచ్చిన మాజీ సర్పంచి బోయపాటి బసవపూర్ణయ్య, సొసైటీ అధ్యక్షుడు బోయపాటి బుల్లయ్యలను విప్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు సుధీర్, ఎంపీటీసీ సభ్యురాలు మోరం నాగరాణి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో సుబ్రహ్మణ్య షష్ఠి

యనమలకుదురు : సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవం

చోడవరం : నాగశిలలకు పూజలు చేస్తున్న మహిళలు

యనమలకుదురు, తాడిగడప, పెనమలూరు, హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో సుబ్రమణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

ఆరుగొలనులో పూజల

నున్న: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వేణుమాదిగ తదితరులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

న్యూస్‌టుడే, బృందం: జిల్లాలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, వివిధ కార్యాలయాల్లో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు నివాళి అర్పించారు. రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు.

ముస్తాబాద జడ్పీ ఉన్నత పాఠశాలలో..

కంకిపాడు : లాకుల వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, మాల మహానాడు ప్రతినిధుల నివాళి

మడిచర్ల గ్రామ సచివాలయంలో..

'పంచసూత్రాలు' పాటించండి

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కోలవెన్ను (కంకిపాడు), న్యూస్‌టుడే : వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పంచసూత్రాలను రైతులు పాటించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు. 'రైతన్నా.. మీకోసం'లో భాగంగా బుధవారం కోలవెన్నులో ఆయన పర్యటించారు. ధాన్యం సేకరణ, సొమ్ము చెల్లింపులపై ఆరా తీశారు. పూర్తి మద్దతు ధర లభించడానికి ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లులకు తరలించాలని సూచించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. రైస్ మిల్లుల నిర్వాహకులు సిండికేట్ కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. గోనె సంచులు, లారీలు, హమాలీ కార్మికులు తగినంతమంది అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షురాలు కల్యాణి, తహసీల్దార్ భవనారాయణ, ఏవో ఉషారాణి, ఎంపీడీవో అనూష, నీటి సంఘాల అధ్యక్షులు తుమ్మల జగదీష్, పెరవలి సుబ్బారావు, పీఏసీఎస్ ఛైర్మన్ వల్లభనేని రాంబాబు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన

ఉయ్యూరు : ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన బుధవారం ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), పాఠశాల ఛైర్మన్ శివసాయి ప్రసాద్, డీవైఈవో పద్మారాణి, ఎంఈవో సుధారాణి, కౌన్సిలరు వెంకటలక్ష్మి, తెదేపా పట్టణ క్లస్టర్ కన్వీనర్ కె.వాసు, పట్టణ తెదేపా అధ్యక్షుడు గుర్నాధరావు పాల్గొన్నారు.

తానా సేవలు అభినందనీయం



రైతులకు ఉపకరణాలు పంపిణీ చేస్తున్న సతీష్, కలపాల రాజాబాబు తదితరులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఫౌండేషన్ కార్యదర్శి, వీరవల్లి వాసి కసుకుర్తి రాజా సహకారంతో బుధవారం శోభనాద్రిపురంలో రైతులకు టార్పాలిన్లు, పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ ముఖ్య అతిథిగా హాజరై వాటిని అందజేశారు. మొత్తం 130 మందికి ఇచ్చారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుండపనేని ఉమాప్రసాద్, మహిళా నాయకురాలు మూల్పూరి కల్యాణి, తానా అధికార ప్రతినిధి కలపాల శ్రీధర్(రాజబాబు), సహకార సంఘ ఛైర్మన్ కలపాల నానిబాబు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్నేపల్లి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వికసిత దేశంగా అభివృద్ధి చెందాలి

కానూరు, న్యూస్‌టుడే : 20247 నాటికి భారతదేశం వికసిత దేశంగా అభివృద్ధి చెందటానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.రమేష్‌చంద్ర అన్నారు. బుధవారం సిద్ధార్థ న్యాయ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ చెన్నుపాటి దివాకర బాబు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ: ముగ్గురికి తీవ్ర గాయాలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం సావరగూడెం శివారులో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గన్నవరం నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న కారులోని ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి

హనుమాన్ జంక్షన్ : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు పేర్కొన్నారు. రైతన్న సేవ లో కార్యక్రమం బుధవారం పెరికీడులో నిర్వహించగా ఆయన పాల్గొన్నారు.

పోరంకి : పోరంకిలో వ్యవసాయ పరిస్థితులను పరిశీలిస్తూ రైతుల సమస్యలు తెలుసుకునేందుకు అనుమోలు ప్రభాకరరావు, వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్ మంచినేని పరమేష్ పొలాలను సందర్శించారు. **పెనమలూరు :** రైతులకు అన్నదాత సుఖీభవ సాయం అందటం ఉపయుక్తమైందని తెదేపా మండల అధ్యక్షుడు కోయ ఆనంద్ పేర్కొన్నారు. పెనమలూరులో బుధవారం రైతన్నా మీ కోసం కార్యక్రమం నిర్వహించారు.

ప్రకటన

నా క్లయింటు అయిన కృష్ణా జిల్లా, ఉంగుటూరు మండలం, నందమూరు గ్రామ డోర్ నెంబర్ 1-53 కాపురస్తులు పాలడుగు నాగభూషణం గారి కుమారుడు పాలడుగు జనార్ధనరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా!

ఈ దిగువ షెడ్యూలు దాఖలాస్తిని నా క్లయింటు ది.03-10-2019న సెటిల్‌మెంట్ దస్తావేజు ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబరు 4078/2019 గా రిజిస్టర్ చేయించుకున్నారు.

1. షెడ్యూలు: కృష్ణా జిల్లా ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా. ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామపంచాయతీ ఏరియా నందు చేరిన కలవపాముల గ్రామ రెవెన్యూ గ్రామం తాలూకా ఆస్తి రీ. స. నెం. 47/2ఎ రులో య 1.50ట్లు శేరీ పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** గోగినేని స్వర్ణకుమారి గారి భూమి, **దక్షిణం:** పేరంటాల కాలువ, **పడమర:** పాలడుగు మోహనరావు గారి భూమి, **ఉత్తరం:** వేమండ కాలువ.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులు నా క్లయింట్ కుమార్తె మరియు శ్రీ గోగినేని రవి ప్రసాద్ గారి భార్య శ్రీమతి గోగినేని స్వర్ణకుమారికి చెందినవి అయి ఉన్నవి. నాలుగు దస్తావేజులుగా కలిగియున్నది.

2. షెడ్యూలు: ది. 25-03-1974న దఖలు దస్తావేజు కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబరు 619/1974గా రిజిస్టర్ చేయించుకున్న ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామ పంచాయతీ ఏరియా నందు చేరిన కలవపాముల గ్రామ రెవెన్యూ గ్రామం తాలూకా ఆస్తి రీ.స. నెం. 47 రులో య 2.50 ట్లు శేరీ పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** పాలడుగు జనార్ధన్‌రావు గారి భూమి, **దక్షిణం:** పేరంటాల కాలువ, **పడమర:** ఐదు లింకుల వెడల్పు గల నీటి బోదు, **ఉత్తరం:** హరి వారి నీటి బోదు.

3. షెడ్యూలు: ది. 19-08-1976న దఖలు దస్తావేజు కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబరు 3176/1976గా రిజిస్టర్ చేయించుకున్న ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామ పంచాయతీ ఏరియా నందు చేరిన కలవపాముల గ్రామ రెవెన్యూ గ్రామం తాలూకా ఆస్తి రీ.స.నెం. 47 రులో య 0.50ట్లు శేరీ పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** పాలడుగు జనార్ధన్‌రావు గారి భూమి, **దక్షిణం:** పేరంటాల కాలువ కట్ట, **పడమర:** ఐదు లింకుల వెడల్పు గల నీటి బోదు, **ఉత్తరం:** హరి వారి నీటి బోదు.

4. షెడ్యూలు: ది. 01-08-1990న దఖలు దస్తావేజు కృష్ణా జిల్లా ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబరు 1499/1990గా రిజిస్టర్ చేయించుకున్న ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామ పంచాయతీ ఏరియా నందు చేరిన కలవపాముల గ్రామ రెవెన్యూ గ్రామం తాలూకా ఆస్తి రీ. స. నెం. 47/2 రులో య 0.73ట్లు శేరీ పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** పాలడుగు మోహనరావుగారి భూమి, **దక్షిణం:** పేరంటాల కాలువ కట్ట, **పడమర:** గోగినేని స్వర్ణకుమారి గారి భూమి, **ఉత్తరం:** వేమండ కాలువ.

5. షెడ్యూలు: ది. 01-08-1990న దఖలు దస్తావేజు కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు దస్తావేజు నెంబరు 1500/1990గా రిజిస్టర్ చేయించుకున్న ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామ పంచాయతీ ఏరియా నందు చేరిన కలవపాముల గ్రామ రెవెన్యూ గ్రామం తాలూకా ఆస్తి రీ. స. నెం. 47/2 రులో య 0.27 ట్లు శేరీ పల్లం భూమికి **హద్దులు: తూర్పు:** గోగినేని స్వర్ణకుమారి గారి భూమి, **దక్షిణం:** పేరంటాల కాలువ కట్ట, **పడమర:** పాలడుగు బసవమాంబ గారి భూమి, **ఉత్తరం:** వేమండ కాలువ

సదరు 1, 2, 3, 4, 5 షెడ్యూలు దాఖలాస్తులకు సంబంధించిన రికార్డు ఒరిజినల్ దస్తావేజులను నా క్లయింటు ది. 25-11-2025న జిరాక్స్ తీయించుటకు క్యారీ బ్యాగ్‌లో పెట్టుకుని సైకిల్ వెనుక క్యారేజ్ మీద పెట్టుకుని నందమూరు సెంటర్ జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి చూడగా ఒరిజినల్ దస్తావేజులు ఉన్న క్యారీ బ్యాగ్ కనిపించలేదు. వచ్చిన దారి వెంటనే వెతుక్కుంటూ వెళ్ళినా దొరకలేదు. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల, నాకు గాని, నా క్లయింటుకు గాని స్వయంగా గాని లేక పేర్కొన్న అడ్రస్‌లకు రిజిస్టర్ పోస్టు గాని పంపవలసినదిగా యావన్మందిని కోరుచున్నాము. తగిన పారితోషికం అందించ గలవారము.

Pandamaneni Srinivasa Rao
Advocate, 3-53, Brahmam gari gudi Road,
Poranki-521137, Penamaluru mandal.
Krishna District, Mobile No: 9848841616

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించిన కలెక్టర్

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం వద్ద బుధవారం ఎంఎన్‌కే రహదారిపై ఆరబెట్టిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. గుడివాడ వెళ్తున్న ఆయన మార్గమధ్యలో రహదారిపై ఆరబోసిన ధాన్యాన్ని కారు దిగి పరిశీలించారు. ధాన్యం ఆరబెట్టిన రైతు అబ్దుల్‌సలాం తనది వేమవరపాలెం అని, తనకున్న 1.60 ఎకరాల్లో సార్వాలో 1318 రకం వరి పండించానని, మంగళవారం మిషన్‌తో కోత కోసి తడిగా ఉండడంతో ఆరబెట్టానన్నారు. ఇటీవల తుపాన్ సమయంలో చేను ఈనిందని, ఆ సమయంలో వర్షాలకు తడవడంతో మానుగాయ తెగులు వచ్చిందని కలెక్టర్‌కు వివరించారు.

స్వామి గ్రామోత్సవం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి మయూర వాహనంపై కొలువుదీరి ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని కనులారా తిలకించి హారతులు సమర్పించారు. ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు, భక్తులు పాల్గొన్నారు

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి..

గుడివాడ, న్యూస్‌టుడే: స్థానిక టీచర్స్ కాలనీలోని విద్యావికాస్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు బుధవారం నిర్వహించారు. విజేతలుగా బి.యజ్ఞ ప్రహర్షిత ప్రథమ, పి.హారిక ద్వితీయ, కె.యాసిని తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, బ్లూమ్స్ ఇన్‌ఛార్జి సీహెచ్.ఉమాదేవి బహుమతులు ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు.

గుడివాడ: విజేతలతో విద్యావికాస్ పాఠశాల డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో స్థానిక శ్రీవిజ్ఞాన్ విహార్ ఇంగ్లిషు మీడియం స్కూలులో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. పోటీలో బి.పూర్విక, ప్రథమ, ఎస్.చంద్రిక ద్వితీయ, ఆర్.హేమంత్ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ కె.నాగసూర్యతేజ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీవీడీఎల్.ఎస్.పార్వతి, మాధురి పాల్గొన్నారు.

అవనిగడ్డ: గెలిచిన వారికి బహుమతులు అందజేసిన శ్రీవిజ్ఞాన్ విహార్ స్కూలు ప్రిన్సిపల్ కె.నాగసూర్యతేజ, ఉపాధ్యాయులు

బాలలకు ఆరోగ్య భాగ్యం

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

ఈనాడు మీతోడు

న్యూస్‌టుడే, గుడివాడ బృందం: సమాజ చైతన్యంలో ఈనాడు కృషి ఎనలేనిదని, విద్య, వైద్యం, సాంకేతిక రంగాల్లో నిత్యం ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూ అందరి అభివృద్ధికి చేయూతనిస్తుందని గుడివాడ పురపాలక సంఘం కమిషనర్ సింహాద్రి మనోహర్ పేర్కొన్నారు. స్థానిక ఏజేకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరం జరిగింది. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐఎంఏ సహకారంతో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మండల విద్యాశాఖ అధికారి 1 సీహెచ్.రజిని, ఐఎంఏ గుడివాడ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు సాయిశ్రీనివాస్, సౌమ్య, ఐఎంఏ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ మాగంటి కృష్ణశ్రీ వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.నరేంద్రబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడివాడ: వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పురపాలక కమిషనర్ మనోహర్

గుడివాడ: విద్యార్థినులకు సూచనలు చేస్తున్న డాక్టర్ మాగంటి కృష్ణశ్రీ, డాక్టర్ సౌమ్య

రూ.లక్ష విలువైన మందుల పంపిణీ.. శిబిరంలో 350 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో సంఘం గుడివాడ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ విద్యార్థులకు సుమారు రూ.లక్ష విలువైన మందులు పంపిణీ చేశారు.

214 మందికి వైద్య పరీక్షలు

మొవ్వ: వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజేశ్వరి, చిత్రంలో హెచ్‌ఎం నిమ్మగడ్డ ఉమశ్రీ, సిబ్బంది

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ శ్రీమండవ కనకయ్య జడ్పీపాఠశాల విద్యార్థులకు 'ఈనాడు - ఈటీవీ', మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం జరిగింది. పీహెచ్‌సీ వైద్యాధికారిణి సీహెచ్.రాజేశ్వరి పర్యవేక్షణలో ఎత్తు, బరువుల తోపాటు 70 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. 214 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ ఉమశ్రీ, ఎంఎల్‌హెచ్‌పీ పి.కమల, పీహెచ్‌ఎన్ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీహెచ్‌ఏ కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పురిటిగడ్డ జడ్పీ పాఠశాలలో...

చల్లపల్లి: విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కె.విజయారావు, చిత్రంలో ఎంఈవో, ఉపాధ్యాయులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం జరిగింది. పాఠశాలలోని 45 మంది విద్యార్థులను పురిటిగడ్డ పీహెచ్‌సీ డాక్టర్ కె.విజయారావు పరీక్షించారు. వివిధ రకాల మందులు అందజేశారు. నేత్ర సమస్యలు ఉన్న విద్యార్థులను చల్లపల్లి సీహెచ్‌సీ లేదా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో సంప్రదించాలని సూచించారు. ఎంఈవో పరిశె వెంకటేశ్వరరావు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనుమకొండ పూర్ణచంద్రరావు, ఫార్మసీ ఆఫీసర్ అందె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందినవారు 23 అర్జీలు సమర్పించారు. అవనిగడ్డలో పంట కాలువ గట్టు వెంట, గ్రామంలో రహదారి మార్జిన్‌లో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ భాజపా నాయకులు వినతిపత్రం ఇచ్చారు. అర్జీలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబు పరిశీలించారు. పరిష్కార నిమిత్తం వాటిని సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ఏఎంసీ ఛైర్మన్ కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనానికి శంకుస్థాపన

నాగాయలంక: వక్కపట్లవారిపాలెంలో రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించే పంచాయతీ భవనానికి బుధవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. అంబటి అచ్చమ్మ వితరణ చేసిన 7 సెంట్ల స్థలంలో భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరిప్రసాద్, డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

పెదమద్దాలి ఆలయంలో భక్తుల రద్దీ

పులిగడ్డ ఆలయంలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

పామర్రు(గ్రామీణం): ఉత్సవంలో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

ఘంటసాలలో నాగపుట్ట వద్ద పూజలు

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

న్యూస్‌టుడే బృందం: సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించారు. పుట్టలో పాలు పోసి సుబ్రహ్మణ్యస్వామి, శివపార్వతిలను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ❖ గాజులపాడులో శ్రీనాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త అట్లూరి విద్యాసాగర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

గుడ్లవల్లేరు: పెసరమిల్లిలో..

గాజులపాడులో స్వామివారి దర్శనం చేసుకుంటున్న భక్తులు

ఆలయ నిర్మాణ పూజల్లో మంత్రి పార్థసారథి

అయ్యంకి(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం అయ్యంకి శివారు కారకంపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీబాలాత్రిపురసుందరి సమేత శ్రీముఖలింగేశ్వరస్వామి దేవాలయం ప్రథమ సింహద్వారం పూజలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి బుధవారం పాల్గొన్నారు. అంతకుముందు కొలుసు కృష్ణకాంత్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామి ఆశీస్సులు ఉండాలి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం పర్నాస గ్రామంలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్వామి షష్ఠి ఉత్సవాల్లో బుధవారం ఆయన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు తదితరులు

రోడ్డు పనుల పరిశీలన

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: జుఝువరంలో ఓఎన్‌జీసీ రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. బుధవారం గ్రామాన్ని సందర్శించి రోడ్డు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు అభివృద్ధికి రూ.23 లక్షలు మంజూరయ్యాయని, వీటితో 280 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ జన్ను శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానం జరిగింది. చల్లపల్లికి చెందిన మామిడి ఆదిలక్ష్మి మృతిచెందగా, నేత్రదానం చేశారు. ఎల్.వి.ప్రసాద్ ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ ఆమె నుంచి రెండు కార్నియాలు సేకరించారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబసభ్యులను అభినందిస్తూ వారికి పత్రాన్ని అందజేశారు.

విగ్రహాల ప్రతిష్ఠ

పామర్రు: శ్రీఅయ్యప్పస్వామి దేవాలయాన్ని పామర్రు శివారు వీరాంజనేయపురంలో కొండిపర్రు సిద్ధాంతి ఆరేపల్లి నాగరాజు గురుస్వామి నిర్మించారు. బుధవారం పంచలోహ వినాయక, అయ్యప్ప, సుబ్రహ్మణ్యస్వామి, శివవిష్ణుమూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవీ..?

వంతెన కూలడంతో 10 గ్రామాల ప్రజలు అవస్థలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే

మండలంలోని పాములపాడు గ్రామంలో దోసపాడు ఛానల్‌పై వంద సంవత్సరాల నాటి వంతెన ఇటీవల భారీ వాహనాలు వెళ్లడంతో కుప్పకూలిన సంగతి తెలిసిందే. అయితే కూలిన వంతెన స్థానంలో రాకపోకలకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈసందర్భంగా పాములపాడు గ్రామస్థులు మాట్లాడుతూ వంతెన శిథిలావస్థకు చేరిందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదన్నారు. దీంతో వంతెన కూలిపోయిందన్నారు. గతంలోనే వంతెన మధ్య భాగం కుంగిందని, దీనిపై భారీ వాహనాల రాకపోకలకు నిషేధం విధించారు. అయినా రోడ్డుకు కంకరతోలే క్రమంలో భారీ వాహనాలు రావడంతో వంతెన కూలిపోయిందని చెప్పారు. దాంతో రావులపాడు, కొర్నిపాడు, నాగాపురం, దూళ్లవానిగూడెం, దోసపాడు, వానపాముల తదితర దాదాపు 10 గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వంతెన కూలిపోయి 10 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక ఏర్పాట్లు అయినా చేయాలని వారు కోరుతున్నారు.

దోసపాడు ఛానల్‌పై కూలిన పాములపాడు వంతెన

గుడివాడ: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్

అవనిగడ్డ: తెదేపా మండల కార్యాలయంలో..

పామర్రులో..

సమాన అవకాశాలు రాజ్యాంగ ఫలమే

న్యూస్‌టుడే బృందం: దేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమని వక్తలు పేర్కొన్నారు. గుడివాడ, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని వివిధ ప్రాంతాల్లో బుధవారం రాజకీయ పార్టీలు, అధికారులు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలో భారత్ రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.

మోపిదేవి: ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తదితరులు

భక్తుల పాట్లు

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి దేవస్థానానికి బుధవారం వచ్చిన భక్తులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ బస్సులు దేవాలయం వద్దకు రాకుండా కిలోమీటరు దూరంలో ఉన్న 216 జాతీయ రహదారి బైపాస్ వద్దకు మార్చారు. వృద్ధులు, చిన్నారుల తల్లిదండ్రులు లగేజీలను మోసుకుంటూ నడుస్తూ ఆపసోపాలు పడ్డారు. ఇలా మార్చటం ఇది మూడోసారి. ఆలయం తరపున లేదా ఆర్టీసీ వారు ఆటోలు ఏర్పాటు చేయలేదు. అధికారుల తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ బస్సు కోసం కాలినడకన వస్తున్న భక్తులు

నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందించాలి

పామర్రు, న్యూస్‌టుడే: నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కుమార్‌రాజా కార్యాలయంలో సంఘ సభ్యులతో కలిసి బ్రాహ్మణుల సమస్యలను వివరించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అందించే పథకాలను ఎమ్మెల్యేకి వివరించారు. నియోజకవర్గంలో నిరుపేద బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు, పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హత గల వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నేతలు విజయలక్ష్మి, మిథున, వ్యాస్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన ఫణికుమార్ తదితరులు

కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా సేవలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో యుగంధర్, అదనపు ఆరోగ్య సంచాలకులు అనీల్‌కుమార్ సూచించారు. మండలంలోని వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా రోగులకు అందుతున్న సేవలు, రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో గర్భిణులకు ఎలాంటి సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిరోధక టీకాల సర్వే పరిశీలించారు. పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. రోగుల పట్ల ఆప్యాయత, ప్రేమ చూపిస్తే ఓపీ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు బి.వి.ఆర్.సందీప్, ఎ.దివ్యకృష్ణ, వై.గోపాలకృష్ణ, వి.ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన వివిధ రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. నెలవారీ నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల గురించి ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.

28న పర్రచివరలో మెగా వైద్య శిబిరం

పర్రచివర(నాగాయలంక), న్యూస్‌టుడే: పర్రచివర వాసి, బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు జన్మదినోత్సవం పురస్కరించుకుని ఈనెల 28వ తేదీ ఉదయం 9.30 గంటలకు పర్రచివర గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ బొండాడ నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొంటారు. గ్రామం పరిధిలోని 750 కుటుంబాలకు మణిపాల్ హాస్పిటల్స్ వైద్యులచే వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

వన్‌టౌన్ ఎస్సైగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ వన్‌టౌన్ ఎస్సై పి.గౌతమ్‌కుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్సై వైవీ సత్యనారాయణ ఇక్కడ నియమితులయ్యారు. బుధవారం ఆయన గుడివాడ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సత్యన్నారాయణ గుడివాడ రూరల్ స్టేషన్ ఎస్సైగా పనిచేశారు.

మాక్ అసెంబ్లీలో ప్రసంగించిన తోట్లవల్లూరు విద్యార్థి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ స్థాయిలో మాక్ అసెంబ్లీలో ప్రసంగించడానికి పోటీలు నిర్వహించగా ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో తోట్లవల్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి వీరంకి వెంకట బాలాజీ బుధవారం మాక్ అసెంబ్లీలో ప్రసగించారు. బాలాజీకి హెచ్‌ఎం ఫణిరాజమోహన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

పామర్రు(గ్రామీణం, న్యూస్‌టుడే: లబ్ధిదారులు గృహనిర్మాణాలను రానున్న మార్చి లోపు పూర్తిచేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ పీడీ పోతురాజు సూచించారు. బుధవారం మండలంలోని కొండిపర్రు, రిమ్మనపూడి లేఔట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ సకాలంలో బిల్లులు పెడుతున్నదీ.. లేనిదీ అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ నెలాఖరులోపు లైన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న పీడీ పోతురాజు

రీసర్వేలో అభ్యంతరాలుంటే తెలపండి

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక రెవెన్యూ పరిధిలోని రీసర్వేపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే హక్కుదారులు అభ్యంతరాలు తెలియజేయవచ్చని తహసీల్దారు వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ముసాయిదా జాబితాను చదివి విన్పించారు. సర్పంచి కైతేపల్లి అంకాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నాగాయలంక, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తలగడదీవి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.మౌనిక ఎంపికైనట్లు హెచ్‌ఎం బండ్రెడ్డి శివరామ్‌ప్రసాద్ తెలిపారు. ఈనెల 22 నుంచి మచిలీపట్నం నోబుల్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కృష్ణా జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన మౌనిక అండర్-14 విభాగంలో జట్టు మొదటి స్థానం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. దీంతోపాటు బెస్ట్ ప్లేయర్ అవార్డు సొంతం చేసుకుని జనవరిలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వర్రె రాంబాబు తదితరులు అభినందించారు. ❖ ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పులివెందుల జడ్పీ పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాగాయలంక జడ్పీ పాఠశాల విద్యార్థిని సబ్బినేని ఉస్మిత అండర్-19 సాఫ్ట్‌బాల్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అలపర్తి సత్యనారాయణ మంగళవారం తెలిపారు. జనవరి 3న దిల్లీలో జరిగే జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మన రాష్ట్రం తరపున పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

తోట్లవల్లూరు: విజయనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నెక్కలపూడి నిహారిక జాతీయ పోటీలకు ఎంపికైంది. అయోధ్యలో జరిగే జాతీయ పోటీలో బాలిక పాల్గొననుంది.

ఖాతాదారుల పత్రాలు భద్రం

నాలుగు రోజుల్లో యూబీఐ సేవలు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ బైపాస్ రోడ్డులోని యూనియన్ బ్యాంకు వలివర్తిపాడు శాఖలో మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఖాతాదారులకు చెందిన ఏ పత్రాలు దగ్ధం కాలేదని, అన్నీ భద్రంగా ఉన్నాయని బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ కొవ్వూరి ఉమారామలింగారెడ్డి తెలిపారు. బ్యాంకు శాఖను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అగ్ని ప్రమాదానికి గురైన సమయంలో అన్ని రకాల రక్షణ పరికరాలు సరిగా పనిచేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. కేవలం పొగ వల్ల బ్యాంకు నల్లగా మారిందని, యథాతథస్థితికి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖాతాదారులకు నాలుగు రోజుల వరకూ ఇక్కడ సేవలు అందించలేమని, పట్టణంలోని మిగిలిన శాఖల్లో అన్ని సేవలు పొందవచ్చన్నారు. బ్యాంకులో బంగారంపై రుణాలు తదితర అవసరాల కోసం బ్రాంచి మేనేజర్ కె.భాగ్యరేఖ అందుబాటులో ఉంటారన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ఇండియన్ బ్యాంక్
మెయిన్ రోడ్, వడ్లమన్నాడు శాఖ. సెల్: 99122 23843

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది తెలుపబడిన వ్యక్తి మా శాఖ నందు బంగారు ఆభరణములు మా బ్యాంక్‌లో తాకట్టు పెట్టి ఋణము పొంది గడువు తీరిన మీదట నోటీసులు పంపించినప్పటికీ సదరు ఋణములు తీర్చనందున మాకు తాకట్టు పెట్టిన ఆభరణములు **ది. 02-12-2025 మంగళవారం మధ్యాహ్నము 4.00 గం॥లకు** వడ్లమన్నాడు బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచినవారు ధరావత్తు Rs. 10,000/- సొమ్ము అదే రోజు 2 గం॥లోపు డిపాజిట్ చేయవలెను. వేలం తేదీని మార్చుటకు గాని, పాట నిలుపుదల చేయుటకు గాని సర్వాధికారములు బ్యాంకు మేనేజర్ గారికి కలవు. బాకీ ఇంకనూ తీరనియెడల వారిపై కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

వ. సంఖ్య	ఖాతా నెం. TL A/C	ఖాతాదారుని పేరు, చిరునామా	బంగారం గ్రాములలో	నికర గ్రాములలో
1	7198397204	కాకర్ల నాగ లక్ష్మి W/o. సూర్యనారాయణ చేవేంద్రపాలెం	79.50 గ్రాములు	60 గ్రాములు

వడ్లమన్నాడు, తేదీ: 22-11-2025 సం॥ బ్రాంచ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్, వడ్లమన్నాడు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేయు భక్తులకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ..
శ్రీ వెంకట రాఘవేంద్ర ఎంటర్‌ప్రైజెస్
అవనిగడ్డ రోడ్, కొత్త కాంప్లెక్స్, మోపిదేవి
ప్రొ॥ వెంకట రాఘవులు సెల్ : 98667 04135, 89783 67368
మా వద్ద టూ వీలర్స్, త్రీ వీలర్స్ స్పేర్ పార్ట్‌లు లభించును
NEUMEX టైర్స్ + ట్యూబ్స్ డిస్ట్రిబ్యూటర్
Amaron బ్యాటరీస్ ఆథరైజ్డ్ డీలర్స్
Hero BAJAJ HONDA TVS ape
మా వద్ద అన్ని సామాన్లు మరియు ఇంజిన్ ఆయిల్స్ హోల్‌సేల్ రేట్లకు లభించును

(c) eenadu

ఈనాడు మీ తోడు

చిన్నారి భద్రం.. ఆరోగ్యం పదిలం

★ ప్రభుత్వ బడుల్లో వైద్య శిబిరాలకు అనూహ్య స్పందన
★ స్వచ్ఛందంగా వచ్చి సేవలందించిన వైద్యులు

ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం 'ఈనాడు' నడుంబిగించింది. పాఠశాలల్లో ప్రత్యేకంగా శిబిరాలను ఏర్పాటు చేయించి.. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సమాజంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. సాధారణ జ్వరాల నుంచి, కళ్లు, ముక్కు, చెవి, గొంతు, దంతాలకు సంబంధించిన వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా రూ.లక్షల విలువైన మందులు, టూత్‌బ్రష్‌లు, పేస్టులు, కళ్లద్దాలు లాంటివి అందజేశారు. **కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలోని 35 పాఠశాలల్లో** వైద్య శిబిరాలను 'ఈనాడు' ఏర్పాటు చేయగా.. **3,760 మంది** విద్యార్థులకు ఉచితంగా సేవలు అందించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల వైద్య సిబ్బందితో పాటు, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు కూడా ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. జనరల్ ఫిజిషియన్, ఈఎన్‌టీ, దంత, చర్మ, కళ్లకు సంబంధించిన వైద్యులు ఈ శిబిరాల్లో పాల్గొని.. చిన్నారులకు వైద్య సేవలు అందించారు. **- న్యూస్‌టుడే, గాంధీనగర్, విజయవాడ సిటీ**

విజయవాడ తూర్పు: బాబూ జగ్జీవన్‌రామ్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో చిన్నారికి దంత పరీక్షలు

సీతన్నపేట: పరుశురాములు నగరపాలక సంస్థ పాఠశాలలో మందులు, పేస్టులు పంపిణీ చేస్తున్న హాజరత్తయ్యగుప్తా

రైతన్నా.. తెలుసుకో..

★ రీసర్వే చిక్కులకు కూటమి సర్కారు పరిష్కారం

వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన రీసర్వే వల్ల వచ్చి పడిన జాయింట్ ఎల్‌పీఎం సమస్యకు కూటమి సర్కారు చక్కని పరిష్కారం చూపిస్తోంది. అన్నదాత సుఖీభవ వంటి పథకాలు వర్తించక.. రిజిస్ట్రేషన్లు చేసే వీలు లేక.. చివరికి బ్యాంకు రుణం కూడా రాని దైన్యానికి ముగింపు పలుకుతోంది. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే చాలు.. అధికారులే వచ్చి సర్వే చేసి నంబర్లు విడగొడతారు. **– ఈనాడు, అమరావతి**

ఫీజు సైతం మాఫీ: ★ సాధారణంగా ఒక రైతు పొలానికి ఒక ఎల్‌పీఎం నంబరు ఉండాలి. వైకాపా పాలనలో చేసిన రీ సర్వేలో ఒకే ఎల్‌పీ నంబరులో ఎక్కువ మంది భూములు చూపిస్తోంది. దీంతో రైతులకు వ్యవసాయ సంబంధిత ఏ పథకాలు రావడం లేదు. బ్యాంకు రుణాలు ఇవ్వడం లేదు. క్రయ విక్రయాలకు అవకాశం లేదు. ★ ఈ సమస్య పరిష్కారంపై కూటమి సర్కారు దృష్టి సారించింది. ఎల్‌పీఎం నంబర్లు విడగొట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. ఉమ్మడి జిల్లాలో 6,753 జాయింట్ ఎల్‌పీఎంలు ఉన్నాయి. ఈ నంబర్లలో వేలాది ఎకరాల భూమి ఉంది. ★ దీన్ని వేరు చేయడానికి రైతులు స్థానిక సచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ ద్వారా దరఖాస్తు చేయాలి. దీనికి నిబంధనల ప్రకారం రూ.550 రుసుం చెల్లించాలి.

జిల్లా	ఎల్‌పీ
ఎన్టీఆర్	3,123
కృష్ణా	3,630
మొత్తం	6,753

రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం రూ.500 ఫీజు రద్దు చేసింది. కేవలం రూ.50 చెల్లిస్తే దరఖాస్తు చేస్తారు.

డిసెంబరు-31

దరఖాస్తు చేసిన 15 రోజుల్లోగా సర్వేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తారు. రైతులకు అవగాహన కల్పించేందుకు అధికారులు గ్రామసభలు నిర్వహించినా పూర్తి స్థాయిలో రైతులకు సమాచారం తెలియదు. ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో 450 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబరు-31 వరకే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది.

ఐదేళ్ల దోపిడీ.. అడగలేని తీరిది..

ఈనాడు, అమరావతి

▼ రూ.కోట్లు విలువైన మట్టి కొట్టేస్తే నోటీసులతో సరి

వైకాపా హయాంలో విచ్చలవిడిగా అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడిన వారిని గుర్తించి.. వరుసగా షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులను ఈ ఏడాది ఆరంభంలోనే ఇచ్చారు. ప్రధానంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మైలవరం, గన్నవరం నియోజకవర్గాల పరిధిలో సర్వే నంబర్ల వారీగా ఎక్కడెక్కడ ఎంత మట్టి తవ్వేశారు. దానికి ప్రభుత్వానికి ఎంత చెల్లించాలి, జరిమానా ఎంత కట్టాలనే వివరాలతో నోటీసులను బాధ్యులైన వారికి జారీ చేశారు. అంతే అక్కడితో తమ పని అయిపోయిందన్నట్టుగా ఎన్టీఆర్ జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారులు చేతులెత్తేశారు. ★ కొత్తూరుతాడేపల్లి, వెలగలేరు, వేమవరం, జక్కంపూడి, పాతపాడు, జి.కొండూరు మండలం, విజయవాడ రూరల్ మండలాల్లో 2019-24 మధ్యలో భారీగా అక్రమ మైనింగ్ జరిగింది. పొలాలు, గుట్టలు, కొండలను వదలకుండా తవ్వేసి లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తరలించుకుపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక దీనిపై వరుస ఫిర్యాదులతో అధికారులు స్పందించి అక్రమార్కులను గుర్తించినా నోటీసులతో సరిపెట్టారు.

వైకాపా హయాంలో వేమవరం పరిధిలో రూ.31 కోట్ల మట్టి తవ్వేశారిలా..

కొత్తూరు తాడేపల్లి గ్రామ పరిధిలో.. 40, 41, 35, 36, 39, 227, 256, 260, 255, 260 సహా మరికొన్ని సర్వే నంబర్లలో 10.43లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకాలు జరిగాయి. దీనికి బాధ్యులైన 33మందికి.. రూ.57.86కోట్లు చెల్లించాలంటూ షోకాజు, డిమాండ్ నోటీసులు జారీ చేశారు. ★ కొత్తూరు గ్రామ పరిధిలో 3.90లక్షల క్యూ.మీ. మట్టిని ఎత్తుకుపోయారంటూ.. మరొకరికి రూ.21.62కోట్ల నోటీసులు జారీ చేశారు. ★ వెలగలేరు పరిధిలో 501/2, 504/4ఈ, 508/ఎ.డి, 509/1, 510, 511, 512, 520, 521, 522, 523, 524, 525 సహా పలు సర్వే నంబర్ల పరిధిలో 5.75లక్షల క్యూ.మీ.ను తవ్వేసినట్టు నిర్ధారించి 59మందికి.. రూ.31.91కోట్లు చెల్లించాలంటూ నోటీసులిచ్చారు. ★ విజయవాడ రూరల్ మండలం నైనవరం పరిధిలో 2.60లక్షల క్యూ.మీ.ను తవ్వేసినందుకు.. రూ.14.42కోట్లను చెల్లించాలని తాఖీదులిచ్చారు. ★ వేమవరం పరిధిలో సర్వే నంబరు 147లో 5.59లక్షల క్యూ.మీ.ను తవ్వేసినందుకు 18మందికి రూ.30.99కోట్లను చెల్లించాలంటూ నోటీసులిచ్చారు.

తాజాగా పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదులు

ఎన్టీఆర్ జిల్లాలో వైకాపా హయాంలో జరిగిన అక్రమ మైనింగ్‌పై ఎలాంటి చర్యలు ఇంతవరకూ తీసుకోలేదంటూ తాజాగా పీజీఆర్‌ఎస్‌లో కొత్తూరు తాడేపల్లికి చెందిన మెండెం జమలయ్య ఫిర్యాదు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ స్పందించి మైనింగ్ అధికారులను పిలిచి వివరణ అడిగారు.

మయూరం.. వయ్యారం



నగరంలోని అంబేడ్కర్ స్మృతి వనంలో ఏర్పాటు చేసిన పెద్ద సైజు మయూరం బొమ్మల మీద నుంచి కింద పింఛం వరకు వచ్చేలా చిన్నపాటి కుండీల్లో మొక్కలు పెంచారు. వీటిని నిత్యం ఎంతో శ్రద్ధగా నిర్వహిస్తుండడంతో ఆ మొక్కలు పూలు పూసి సరికొత్త అందాలను సంతరించుకున్నాయి. స్మృతివనానికి వచ్చే సందర్శకులకు ఇవి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. **–ఈనాడు, అమరావతి**

మనది కాని క్షణం.. ఆగదు ప్రమాదం..

ద్విచక్ర వాహనాలపై సామాన్లు తరలిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. వాహనం వెనుక కూర్చున్న వారు పెద్దసైజు వస్తువులను తీసుకెళ్లే సమయంలో ఏమాత్రం అదుపు తప్పినా వాహనం నడిపే వారితో పాటు వెనుక వచ్చే వాహనదారులకు సైతం ప్రమాదమే. విజయవాడ కృష్ణలంక, ఆటోనగర్‌లలో కనిపించిన దృశ్యాలివి. **-ఈనాడు, అమరావతి**

మిగిలిందే దారి.. సర్దుకుంటేనే సవారీ..

అడిగేవారు లేరని ఆటోనగర్ రోడ్లపై ఎవరు ఇష్టమొచ్చినట్లు వారు రాత్రిపూట చెత్త తీసుకొచ్చి గుమ్మరిస్తున్నారు. ఇది రోడ్డు అని చెప్పుకోవడానికీ సిగ్గుపడేలా భారీగా పేరుకున్న చెత్త కుప్పలకు పోగా మిగిలిన దారిలో వాహనాలు తిరగాల్సిన దుస్థితి. ఆటోనగర్-కానూరు

ప్రధాన రోడ్డుపై రోజుల తరబడి చెత్త పేరుకుపోయినా కనీసం పట్టించుకునేవారే లేరు. **-ఈనాడు, అమరావతి**

ఇబ్రహీంపట్నంలో గంజాయి కలకలం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : నిత్యం రద్దీగా ఉండే ఇబ్రహీంపట్నం రింగు కూడలిలో భారీగా గంజాయి లభ్యం కావడం సంచలనంగా మారింది. పక్కా సమాచారంతో పోలీసులు 5 కేజీలకు పైగా సరకును పట్టుకోవడం చర్చనీయాంశమైంది. సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రింగు కూడలి స్వర్ణా థియేటర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు ఓ స్కూటీపై అనుమానాస్పదంగా తిరగడం పోలీసులు గమనించారు. అప్పటికే వారికి కొంత సమాచారం వచ్చింది. అక్కడకు వెళ్లి స్కూటీని ఆపడంతో.. ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. బండి నడిపే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా.. 5 కేజీల గంజాయి లభ్యమైంది. అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పరారైన వారిలో ఒకరు మైనర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయమై సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరారైన వారి కోసం వెతుకుతున్నామని చెప్పారు. నిందితుడి వద్ద ఉన్న ద్విచక్ర వాహనం.. దొంగిలించిందేనని వెల్లడించారు.

ప్రధాన దారి.. గుల్లబారి..

గురునానక్‌కాలనీ అంటే విజయవాడలో పెద్దపేరు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఎక్కువ మంది ఉంటారు. అలాంటి ప్రదేశంలో రోడ్డు ఎక్కడ ఉందో వెతుక్కుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గుంతల్లో బురద నీరు నిలిచి పాదచారులు, సైకిళ్లు, ద్విచక్ర వాహనదారులపై చిందుతోంది. **-ఈనాడు, అమరావతి**

నయన మనోహరం.. సుబ్రహ్మణ్యేరుని కల్యాణం

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆలయ ఈవో

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి కల్యాణ మహోత్సవం బుధవారం మోపిదేవిలో ఘనంగా జరిగింది. క్రతువులో 349 కుటుంబాలు పాల్గొన్నాయి. 35 వేల మంది స్వామిని దర్శించుకొని నాగపుట్టలో పాలుపోశారు. **- మోపిదేవి, న్యూస్‌టుడే**

రాజధానికి ప్రత్యామ్నాయ మార్గాలు

జనవరి నాటికి సిద్ధం కానున్న ఈ3 బీఆర్టీ రోడ్డు

ఈ3 రెండో దశ రోడ్డు బీఆర్టీ మార్గం

అమరావతి రోడ్డు అనుసంధాన మార్గాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం సాగుతున్న రోడ్ల పనుల పూర్తికి చాలా సమయం పట్టే అవకాశం ఉండడం.. త్వరలో మరో ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభంకానున్న దృష్ట్యా ప్రత్యామ్నాయ రోడ్లను అందుబాటులోకి తేనుంది. హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, ప్రముఖుల రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా ఇతర మార్గాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే మూడు బీటీ రోడ్లు నిర్మించారు. రద్దీ నియంత్రణకు ఇవి ఉపయోగపడతాయి.

ఈ3 బీఆర్‌టీ రోడ్డుపై... మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం నుంచి ఉండవల్లి వరకు 3.9 కిలోమీటర్ల నిడివితో ఈ3 రహదారి రెండో దశ పనులు ఇటీవల మొదలయ్యాయి. అన్ని సదుపాయాలతో పూర్తి కావాలంటే ఏడాదిన్నర సమయం పట్టొచ్చు. ఈ నేపథ్యంలో రహదారి మధ్యలోని 11 మీటర్ల వెడల్పు ఉన్న బీఆర్టీ మార్గాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ మార్గంలో పలుచోట్ల రైతులు భూములివ్వలేదు. ప్రస్తుతం 1.8 కిలోమీటర్ల మేర ఇబ్బందుల్లేకపోవడంతో పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2.1 కిలోమీటర్ల నిర్మాణానికి అవసరమైన భూమి ఏడీసీఎల్ చేతికి రాలేదు. ఇది పరిష్కారమైతే ఉండవల్లి వరకు బీఆర్టీ మార్గం జనవరి నాటికి సిద్ధమవుతుంది. కొండవీటివాగు ఎత్తిపోతల పథకం వెనుక రోడ్డును అనుసంధానించేందుకు కృష్ణా పశ్చిమ కాలువపై వంతెన నిర్మిస్తున్నారు.

రెండో ఎత్తిపోతల పనులు ప్రారంభమైతే..

కొండవీటి వాగుకు వచ్చే వరద నీటిని ఎత్తిపోసేందుకు ఉండవల్లిలో మరో ఎత్తిపోతల పనులు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఇందు కోసం కొన్నాళ్లపాటు కరకట్ట మార్గాన్ని మూసేస్తారు. దీనివల్ల విజయవాడవైపు నుంచి రాజధానికి వెళ్లే ప్రముఖులు, సామాన్యులకు ఇబ్బంది లేకుండా ఈ3 రోడ్డులోని బీఆర్టీ మార్గం ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. కరకట్ట రోడ్డు విస్తరణ పనులు మొదలైతే.. ఈ మార్గాన్ని పూర్తిగా నిలిపేస్తారు. రాజధానికి వెళ్లే వాహనాలను ఈ3 బీఆర్టీ మార్గంలోకి మళ్లిస్తారు. ఉండవల్లి గుహలు ఎదురుగా కరకట్టకు వెళ్లే మార్గాన్ని వెడల్పు చేసి బీటీ వేశారు. ఇది సీఎం చంద్రబాబు నివాసం దాటి... నేరుగా కరకట్ట వరకు వెళ్తుంది. మంతెన ఆశ్రమం సమీపంలో కరకట్ట దిగువ నుంచి మరో మార్గాన్ని ఈ3 రోడ్డుకు అనుసంధానించారు. కరకట్ట వెంబడి పొలాల నుంచి సీడ్ యాక్సెస్ రోడ్డు వరకు ఇంకో రోడ్డు వేశారు. అవసరాలను బట్టి మరికొన్నింటిని నిర్మించే యోచనలో అధికారులున్నారు. **– ఈనాడు, అమరావతి**

నిజంగా రైలు నడుపుతున్నట్లే..!

ఈటీసీసీలో అత్యాధునిక శిక్షణ

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే

నిత్యం కోట్లాది మంది రైలు ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంలో చోదకుల పాత్ర కీలకం. కళ్లు ఆర్పకుండా నిత్యం అప్రమత్తతతో వ్యవహరిస్తూ.. రైళ్లు నడుపుతారు లోకో పైలెట్లు (రైలు డ్రైవర్లు). ప్రమాదాలు జరగకుండా వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చే కేంద్రం.. ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్(ఈటీసీసీ) సత్యనారాయణపురంలో ఉంది. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన వాటిల్లో ఇది ఒకటిగా ఘనత సాధించింది. 1979 సంవత్సరంలో ఇది ఏర్పాటైంది. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఏటా 4 వేల మందికి పైగా లోకోపైలెట్లు, సహాయ లోకోపైలెట్లు, సాంకేతిక సిబ్బంది తర్ఫీదు పొందుతారు. గూడ్స్ నుంచి ప్రయాణికుల రైళ్లకు అప్‌గ్రేడ్ అయినప్పుడు, డీజిల్ ఇంజిన్ నుంచి లోకో ఇంజిన్ల వైపు మారినప్పుడు.. తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. బ్యాచ్‌ల వారీగా ఏడాది పొడవునా ఇక్కడ శిక్షణార్థులు ఉంటారు. వీరిలో ఆర్‌ఆర్‌బీ ద్వారా సహాయ లోకోపైలెట్లుగా ఎంపికైనా వారితో పాటు పదోన్నతులు పొందిన వారు ఉంటారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సిమ్యులేటర్ (రైలు ఇంజిను)

భద్రతకే ప్రాధాన్యం..

✪ ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యంగా శిక్షణ ఉంటుంది. ఇంజిన్లలో తలెత్తే 120 రకాల మరమ్మతులపై అవగాహన కల్పిస్తారు. ప్రయాణంలో ఎదురుగా ఉన్న సిగ్నల్ వ్యవస్థ, లెవల్ క్రాసింగ్ గేట్లు, పొగ మంచు ఉన్నప్పుడు రైలు ఎలా నడపాలి, వాతావణం సరిగా లేకపోతే ఎలా వ్యవహరించాలో చెబుతారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించే తీరు, అనుకోని విధంగా రైల్లో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడం, ఎదురుగా వస్తున్న రైళ్లను గమనించడం.. వంటివి నేర్పిస్తారు. ✪ ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా తాజా విశేషాలను ఎప్పటికప్పుడు లోకో పైలెట్లకు తెలియజేస్తారు. మహిళా లోకోపైలెట్ల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. ✪ అత్యుత్తమ శిక్షణ, నిర్వహణకు గత ఐదేళ్లుగా ఈటీసీసీ రైల్వే బోర్డు, జీఎం అవార్డులను కైవసం చేసుకుంది.

4 విభాగాల్లో..

నాలుగు విభాగాలుగా శిక్షణ ఉంటుంది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోకో ఇంజిన్ల మరమ్మతులు, ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆ మార్గాల పునరుద్ధరణ, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తారు. నిపుణులైన అధ్యాపకులు ఉన్నారు. వీరంతా గతంలో రైల్వేలో సుదీర్ఘకాలం పని చేసి ప్రతిభ కనబర్చినవారే. తొలుత కంప్యూటర్ల ద్వారా బోధన ఉంటుంది. వేలాది పుస్తకాలతో ప్రత్యేకంగా ఒక గ్రంథాలయం ఉంది. పరీక్షలన్నీ ఆన్‌లైన్ విధానంలోనే ఉంటాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సిమ్యులేటర్(రైలు ఇంజిన్) ఉంది. ఇది నిజమైన రైలు ఇంజిన్‌ను పోలి ఉంటుంది. రైలు నిజంగా నడుపుతున్నట్లు అనిపిస్తుంది. కోట్లాది రూపాయలు విలువచేసే ఈ సిమ్యులేటర్లను ఫ్రాన్స్, ఆస్ట్రేలియా నుంచి రప్పించారు. ప్రత్యేక విద్యుత్తు లైను, సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు.

(c) eenadu

విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు

అసమాన మేధావి.. అంబేడ్కర్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి, అసమాన మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ అని వక్తలు కొనియాడారు. ఆయన మేధస్సు, దూరదృష్టి భారత ప్రజాస్వామ్యానికి పునాదులు వేశాయని పేర్కొన్నారు. బుధవారం రాత్రి నగరంలోని అంబేడ్కర్ స్మృతివనంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, అంబేడ్కర్‌వాది జేబీ రాజు, తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. వక్తలు భారత రాజ్యాంగం గొప్పతనం, విశిష్టత, రాజ్యాంగ రూపకల్పనలో అంబేడ్కర్ కృషి, త్యాగాలను కొనియాడారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని అంబేడ్కర్ కాకుండా ప్రపంచంలో మరెవ్వరూ రాయలేరని, దేశం ఉన్నంత వరకు మర్చిపోలేని మహనీయుల్లో ఆయన ముందు వరుసలో ఉంటారని ప్రశంసించారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వంగా రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు. రచన కమిటీలో ఏడుగురు సభ్యులున్నా.. మొత్తం బాధ్యతనంతా తన భుజస్కంధాలపై వేసుకుని రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. స్మృతివనంలో ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాల కార్యక్రమాలతో పాటు విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తరాలకు రాజ్యాంగ విలువలు గుర్తు చేసేలా ఈ ప్రాంతాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నవనీతం సాంబశివరావు, దేవతోటి నాగరాజు, ఎరుబోతు రమణారావు, బెజ్జం జయపాల్, వేల్పుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అంతస్తు.. అవినీతి కంపు

బాండ్లతో కార్పొరేషన్‌కు టోకరా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నిబంధనలకు విరుద్ధంగా ప్లాను పొంది నిర్మిస్తున్న భారీ కట్టడం

నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగంలో కొందరు అధికారులు, ఓ లైసెన్స్‌డు టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ), వైకాపా నాయకుడొకరు కుమ్మక్కై, అక్రమంగా ప్లాను పొంది, ఓ భారీ నిర్మాణానికి తెర లేపారు. అదనపు అంతస్తులకు ఉపయోగించిన రూ.లక్షల విలువ గల ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) బాండ్లతో కార్పొరేషన్‌కు టోపీ పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఈ అక్రమాల గుట్టు రట్టు అయింది.

★ పశ్చిమంలోని విద్యాధరపురానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి ఒకరు భవనాలు నిర్మించి విక్రయిస్తుంటాడు. ఇతను మరో ఇద్దరితో కలిసి కామకోటినగర్‌లో 250.81 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలాన్ని కొని.. అదనపు అంతస్తుల నిర్మాణ ప్లాను పొందేందుకు అడ్డదారి ఎంచుకున్నాడు. నిబంధనలకు మించి అదనపు అంతస్తులు చేపట్టాలంటే, టీడీఆర్ బాండ్లు జత చేయాలి. వాటి కొనుగోలుకు రూ.లక్షల్లో వ్యయం అవుతుంది.

★ దీంతో వీరు అక్రమ పద్ధతిని ఎంచుకున్నారు. భవానీపురానికి చెందిన ఓ వైకాపా నాయకుడితో జతకట్టి దొడ్డి దారిన ప్లాను పొందారు. ఒప్పంద పద్ధతిన బిల్డింగ్ ఇన్‌స్పెక్టరుగా పని చేసి, లైసెన్స్‌డు టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీ)గా ప్రస్తుతం ప్లాన్లు గీస్తున్న వ్యక్తి, క్షేత్రస్థాయి ప్రణాళికాధికారి కలిసి అక్రమాలకు పథక రచన చేశారు. ఆ స్థలంలో స్టిల్ట్, జీ+2 నిర్మాణానికి మాత్రమే ప్లాను మంజూరు అవుతుంది. అదనపు అంతస్తులకు కచ్చితంగా బాండ్లు జత చేయాలి. రెండు అదనపు ఫ్లోర్ల నిర్మాణానికి అవసరమైన బాండ్లు కొనేందుకు రూ.59.04 లక్షలు అవుతుంది. నిర్మాణ ఎత్తు 18 మీటర్లు కాగా, షట్‌బ్యాక్ కలిపి నిర్మిస్తున్నందున మరో రూ.36.90 లక్షల బాండ్లు జత చేయాలి.

★ ఇలా రూ.95.94 లక్షల విలువ గల బాండ్ల కోసం ఖర్చు చేయాల్సి ఉండగా వీరు ఇప్పటికే ఉపయోగించిన బాండ్లను తిరిగి జత చేసి ప్లాను పొందారు. ఫీజుల కింద రూ. 3,61,575 మాత్రమే చెల్లించారు. కీలకంగా 200 మీటర్ల విస్తీర్ణం, 18 మీటర్ల ఎత్తు ఉన్న నిర్మాణ ప్లాను పొందేందుకు భవనంలో 10 శాతం కార్పొరేషన్‌కు తనఖా చేయాల్సి ఉన్నా చేయలేదు. ఈ వ్యవహారం బయట పడకుండా ఓ మహిళా ఎల్‌టీపీ లాగిన్‌ను అక్రమంగా వినియోగించినట్లు తేలింది. ఈ వ్యవహారం తెలుసుకున్న ఆ ఎల్‌టీపీ తన లాగిన్ నుంచి ప్లానును ఉపసంహరిస్తున్నట్లు అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ అక్రమ ప్లాను వ్యవహారంలో రూ.లక్షల్లో చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఎల్‌టీపీని బ్లాక్ లిస్టులో పెడతాం

చందు అనే ఎల్‌టీపీపై పలు ఫిర్యాదులు వచ్చాయి. అతడు తప్పించుకునేందుకు వేరొకరి లాగిన్ ఉపయోగిస్తున్నాడు. అతని లాగిన్ బ్లాక్ చేసి, బ్లాక్‌లిస్టులో పెడతాం. అక్రమ నిర్మాణాన్ని ఆపించి చర్యలు తీసుకుంటాం. **- సంజయ్ రత్నకుమార్, చీఫ్ సిటీప్లానర్**

స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : భారత రాజ్యాంగం మనకు ఎన్నో హక్కులు, స్వేచ్ఛ కల్పించిందని.. వాటిని దుర్వినియోగం చేయవద్దని వినియోగదారుల ఫోరం-2 ఛైర్మన్ వల్లభరెడ్డి సూచించారు. బుధవారం బెజవాడ బార్ అసోసియేషన్‌లో భారతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న ఫోరం ఛైర్మన్ వల్లభరెడ్డి. వేదికపై వరహాలక్ష్మి, శశికళ, బాషా, గుప్తా

బీబీఏ అధ్యక్షుడు ఎ.కె.బాషా మాట్లాడుతూ మనం జీవించేందుకు భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను పొందుపరిచారని తెలిపారు. వాటి విశిష్టతను సుప్రీం కోర్టు కాపాడుతోందన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఆశయాల సాధనకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కాగా ప్రజల సందర్శనార్థం ప్రాంగణంలో రాజ్యాంగ పీఠిక నమూనా, రాజ్యాంగ పుస్తకాన్ని ఉంచారు. కోర్టుకు వచ్చిన న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు వాటి వద్ద ఫొటోలు దిగి ఆనందించారు. ఫోరం సభ్యురాలు శశికళ, వేముల హజరత్తయ్యగుప్తా, నామాల కోటేశ్వరరావు, వరహాలక్ష్మి, చలసాని అజయ్‌కుమార్, ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్, పిచుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల మనోభావాలను గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ తెలిపారు. పెనుగొండను వాసవీ పెనుగొండగా నామకరణం చేసిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తం చేస్తూ బుధవారం సితార సెంటర్ సమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా రాకేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు వి.వి.కె. నరసింహారావు, సి.ఎల్.అరుణ్, రామ్మోహనరావు అరవేటి నిర్మల, మారం రోజా, ఆకుల రూపవాణి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న రాకేష్

అన్నదాతల సంక్షేమానికి ప్రాధాన్యం

ధాన్యం కొనుగోళ్లకు సహాయ కేంద్రం

పాయకాపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రవేశపెట్టిన 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ జి.లక్ష్మీశ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో ఖరీఫ్ 2025-26 ధాన్యం కొనుగోళ్లపై జేసీ ఎస్.ఇలక్కియాతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని చెప్పారు. రైతులకు ఇబ్బందులు రాకూడదని పేర్కొన్నారు. గోనె సంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాట్సాప్ 73373 59375 షెడ్యూలింగ్ సేవలపైనా అవగాహన కల్పించాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశమైన కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

24 గంటల్లోపే సొమ్ము జమ.. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే రూ.49.70 కోట్ల విలువైన 20,818 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము ఖాతాల్లో జమవుతోందని తెలిపారు. కొనుగోలుకు సంబంధించి సమస్యలపై 77020 03571 నంబరుతో సహాయ కేంద్రం అందుబాటులో ఉందని చెప్పారు. ఏ సమస్య ఉన్నా రైతులు ఫోన్ చేయవచ్చని కోరారు. రబీ యూరియా అంచనాలను ఇప్పటి నుంచే పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల డీఎం సతీష్ కుమార్, పౌర సరఫరాల జిల్లా అధికారి ఎ. పాపారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డీఎంఎఫ్ విజయకుమారి, సమన్వయశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడడం అందరి బాధ్యత

పాయకాపురం, న్యూస్‌టుడే : భారతీయులకు తోడు నీడగా ఉంటున్న రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం చూపిన బాటలో నడిచి, ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. పీఠికలోని ప్రతి అక్షరం.. రాజ్యాంగ విశిష్టతను చాటిచెబుతోందన్నారు. ప్రతి రోజు వాటిని గుర్తు చేసుకుంటూ.. ప్రగతి పథంలో పయనించాలని సూచించారు. రాజ్యాంగ రూపకల్పనకు విశేష కృషిచేసిన అంబేడ్కర్ వంటి మహనీయుల బాటలో యువత నడవాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.

శాఖల ప్రగతిలో ముందడుగు

పాయకాపురం, న్యూస్‌టుడే : స్వర్ణాంధ్ర-2047 సాధనలో భాగంగా ఆయా శాఖల సూచికల్లో పురోగతి కనిపిస్తోందని, ఏ గ్రేడ్ సాధించేలా చూడాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో కీలక ప్రగతి సూచికలు(కేపీఐ)పై వ్యవసాయ అనుబంధ రంగాలు, మహిళా-శిశు సంక్షేమం, వైద్యారోగ్యం, విద్య తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. కొన్ని శాఖలు ఇంకా బీ, సీ గ్రేడ్‌లలో ఉన్నాయని, పటిష్ఠ ప్రణాళికతో ఏ గ్రేడ్‌కు చేరేలా చూడాలని కోరారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణా జలాలపై తెలంగాణది అర్థం లేని వాదన'

ఈనాడు, అమరావతి: 'కృష్ణా జలాలపై ఆధారాలు లేకుండా తెలంగాణ చేస్తున్న వాదనలకు విలువ లేదు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట ఏపీ ప్రభుత్వం సమర్థ వాదనలు వినిపించింది' అని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు తెలిపారు. ఈ అంశంపై ఆయన బుధవారం ప్రకటన విడుదల చేశారు. 'ఏపీ వాదనలు వినిపించుకోకుండానే మాజీ సీఎం జగన్, రైతు సంఘాల ముసుగులోని కొందరు నాయకులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉంది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకునేందుకు రెండు రాష్ట్రాలు ఒప్పుకునేలా చేసిన ఘనత అప్పటి తెదేపా ప్రభుత్వానిదే. ఈ కేటాయింపులు తిరగబడేలా చేసేంది వైకాపా సర్కారు. 2020లో నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నీటి కేటాయింపులు సమీక్షించాలని, తమకు అన్యాయం జరిగిందని కేసీఆర్ డిమాండ్ చేసినా జగన్ నోరుమెదపలేదు. తెలంగాణ ప్రభుత్వం 700పైగా టీఎంసీలు తమకు కేటాయించాలని కోరడం సహేతుకం కాదు. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు, ప్రకాశం బ్యారేజీ కింద ఉన్న 30 లక్షల ఎకరాల ఆయకట్టు రైతుల నీటి హక్కులను కాపాడేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది' అని తెలిపారు.

'కార్పొరేట్ కంపెనీల అనుకూల చట్టాలు రద్దు చేయాలి'

గాంధీనగర్, న్యూస్‌టుడే : కార్పొరేట్ కంపెనీలు అనుకూలంగా భారత ప్రభుత్వం చట్టాలు చేయడాన్ని మానుకోవాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం ఏలూరు లాకులు సెంటర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి ధర్నాచౌక్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ సభలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఏటా ఐదు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నాడు జమీందార్లకు వ్యతిరేకంగా రైతుల పోరాటాల వల్ల భూ పంపిణీ జరిగితే.. నేటి ప్రభుత్వాలు రైతుల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నాయని ధ్వజమెత్తారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నూతన విత్తన చట్టం, మార్కెట్ విధానాలు రైతుల పాలిట ఉరితాళ్లుగా మారతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం దండగ అనే పద్ధతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాయితీలు, అన్ని పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రదర్శనలో శోభనాద్రీశ్వరరావు, ఈశ్వరయ్య, కేశవరావు, యలమందరావు, వివిధ సంఘాల నాయకులు

లేబర్ కోడ్ల నోటిఫికేషన్‌పై మండిపాటు.. లేబర్ కోడ్లపై నోటిఫికేషన్ ఇవ్వడాన్ని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు తీవ్రంగా ఖండించారు. యాజమాన్యాలు అనుకూల చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకుడు వై.కేశవరావు మాట్లాడుతూ.. రైతులకు మేలు చేయని ఏ ప్రభుత్వం ఎంతోకాలం మనగడ సాగించలేవన్నారు. వివిధ సంఘాల నాయకులు ఎస్.వెంకటసుబ్బయ్య, ఎ.వి.నాగేశ్వరరావు, కె.పోలారి, డి.హరినాథ్, ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. మల్నీడు యలమందారావు, మూలి సాంబశివరావు, సి.హెచ్.శ్రీనివాస్‌రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో రైతులు, కార్మికులు, చేతివృత్తుదారులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

నిర్వహణ పనుల దృష్ట్యా పలు రైళ్ల రద్దు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమండ్రి, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ★ రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం(జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు) ★ 67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ). ★ 17249/17250 రేణిగుంట-కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో) ★ 17239/12240 గుంటూరు-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 31 వరకు). ★ 12805/12806 లింగంపల్లి-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30 వరకు). ★ 17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో). ★ 12775/12776 కాకినాడటౌన్-లింగంపల్లి(27, 28 తేదీల్లో). ★ 22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో). ★ 17257/17258 విజయవాడ-కాకినాడపోర్ట్(29వ తేదీ నుంచి 31 వరకు). ★ 67201/67202 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ). ★ 17219/17220 మచిలీపట్నం-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30వరకు). ★ 22875/22876 గుంటూరు-విశాఖపట్నం(31వ తేదీ).

'క్రీడా స్టేడియాలను తీర్చిదిద్దుతాం'

అధికారులతో చర్చిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను నగరంలో నిర్వహించేలా క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాలను తీర్చిదిద్దుతామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. పటమట సీహెచ్ ఆర్‌కే వీఎంసీ ఇండోర్ స్టేడియం ఆధునికీకరణను బుధవారం వారు పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ విజయవాడ నగరంలోని క్రీడా వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, జాతీయ స్థాయి క్రీడా పోటీలు ఇక్కడ నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు చెప్పారు. వచ్చే నెల 22 నుంచి జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నగరంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 2029 జాతీయ క్రీడలను విజయవాడలో నిర్వహించేలా అన్ని స్టేడియాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పి.అంకమ్మ చౌదరి, 11వ డివిజన్ తెదేపా అధ్యక్షుడు నాదెళ్ల రాజేష్, కార్యదర్శి బంగారు మురళి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సీఈ సతీష్‌కుమార్, ఈఈ సామ్రాజ్యం, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొండలరావు కస్టడీ పిటిషన్ తదుపరి విచారణ 1న

ఈనాడు, అమరావతి : అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ తయారీ, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాల కేసులో కొండలరావు (ఏ4) కస్టడీ పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. ఈ కేసుకు సంబంధించి నిందితుడి నుంచి మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని, ఏడు రోజులు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికారులు పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై బుధవారం ఇరువర్గాల వాదనలు ముగిశాయి. శుక్రవారం ఉత్తర్వులు ఇస్తామని న్యాయాధికారి ప్రకటించారు. నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణ డిసెంబరు 1వ తేదీకి వాయిదా పడింది. జైలులో వెస్టర్న్ టాయిలెట్, బెడ్, కుర్చీ, తదితర వసతులు కల్పించాలని వేసిన పిటిషన్‌పై ఉత్తర్వుల నిమిత్తం శుక్రవారానికి న్యాయాధికారి వాయిదా వేశారు.

తండ్రీ కుమారుల మృతదేహాలు లభ్యం

కృష్ణలంక, న్యూస్‌టుడే : కృష్ణానదిలో మునిగిపోయి మృతి చెందిన తండ్రీ కుమారుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణలంక పోలీసులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. హోటల్‌లో పనిచేస్తూ జీవనాన్ని సాగించే కొడుపుగంటి కరుణాకర్ (34) కుటుంబంతో గుంటూరు జిల్లా తాడేపల్లిలో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య, ఇద్దరు సంతానం. సుమారు నెల క్రితం అతడు హైదరాబాద్‌లోని హోటల్‌లో పని నిమిత్తం వెళ్లి ఇటీవల ఇంటికి తిరిగొచ్చారు. ఈక్రమంలో ఈనెల 23న భార్య రాధిక, కూతురు సోఫియా, కుమారుడు భగవాన్ (7)తో కలిసి సీతమ్మ వారి పాదాల సెంటర్‌కు వచ్చారు. తండ్రీ కుమారులు నడుచుకుంటూ నది లోపలికి వెళ్లగా తల్లీ, కూతుళ్లు ఒడ్డునే ఉన్నారు. ఎంతసేపటికీ లోపలికి వెళ్లిన ఇద్దరూ తిరిగి రాకపోయేసరికి పరిసరాల్లో గాలింపు చేపట్టి వెళ్లిపోయారు. కాగా ఇద్దరూ బుధవారం కృష్ణానది వద్దకు చేరుకోగా అక్కడి వారు రెండు మృతదేహాలను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పడంతో కృష్ణలంక పోలీసులను ఆశ్రయించారు. ఆ మృతదేహాలు కరుణాకర్, భగవాన్‌విగా నిర్ధారించుకున్నారు. ఈత నిమిత్తం నదిలోకి దిగి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందినట్లుగా భావిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 242.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

జిల్లా అంధత్వ నియంత్రణ సంఘ కార్యాలయం
ఎన్.టి.ఆర్. జిల్లా

ఆర్.సి.నెం. 1/DBCB/NTR/2024-25 తేది: 25-11-2025

స్వల్పకాలిక టెండరు ప్రకటన

బడి పిల్లల కంటి పరిశీలన కార్యక్రమం క్రింద దిగువ కొలతల ప్రకారం కళ్ళద్దాలు (స్పెక్టకల్స్) సరఫరా చేయుటకు ప్రముఖ ఏజెన్సీలు, తయారీదార్లు మరియు నమోదిత సరఫరాదార్ల నుంచి సీల్డు టెండర్లను జిల్లా ప్రోగ్రాం మేనేజరు, జిల్లా అంధత్వ నియంత్రణ సంఘం, ఎన్.టి.ఆర్. (జిల్లా) వారిచే కోరడమైనది.

కళ్ళద్దాల నాణ్యత ప్రమాణాలు:

1) ఫ్రేం **TR-90/** పోలీకార్బొనేట్ పూర్తి ఫ్రేము, వివిధ రంగుల్లో బాలురు మరియు బాలికలకు. 2) కంటి అద్దాలు **CR-39**/ప్లాస్టిక్ అద్దాలు. 3) ఫ్రేము కొలతలు: 32/34/36/40/42/44/46. 4) శుభ్రపరిచే గుడ్డతో ప్రిస్క్రిప్షన్ కార్డు. 5) బాక్సు ముందు భాగంలో లోగో, స్టిక్కరు అతికించిన గట్టి కేసు.

గమనిక: గరిష్ఠ ధర ప్రతి ఒక్కటికి రూ. 280/-లకు మించరాదని ఆం.ప్ర. వారి ఆదేశం. టెండరు దరఖాస్తు ఫారం **ntr.ap.gov.in** వెబ్‌సైటులో 26-11-2025 నుండి 03-12-2025 వరకు ఉంచబడును. మరియు దీన్ని డౌన్‌లోడ్ చేసుకోవలెను. పూర్తిచేసిన దరఖాస్తు సమర్పించుటకు గల ఆఖరి తేది: 03-12-2025 నాడు సా. 4. గం.లు. టెండర్లు తేది 05-12-2025న జాయింట్ కలెక్టరు కార్యాలయం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడలో తెరువబడును. ప్రతి టెండరు దరఖాస్తు ధర: రూ. 1000/- (ఒక వెయ్యి రూపాయలు మాత్రమే) నగదు ద్వారా. ఇఎండి మొత్తం రూ. 11,200/- (వాపసు చేయనిది) దీన్ని పాటదారుడు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో జిల్లా ప్రోగ్రాం మేనేజరు, జిల్లా అంధత్వ నియంత్రణ సంఘం (DBCS) ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ పేరిట తీసి టెండరు సమర్పించేటప్పుడు దాఖలు చేయాలి. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. నాణ్యత విషయంలో కళ్ళద్దాలు నిర్ణయించు అధికారం జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ నిర్ణయమే తుది నిర్ణయం. ఇతర వివరాలకు DPM, DBCS, ఎన్‌టిఆర్ (జిల్లా) మొబైల్ నెం. 98480 40447ను సంప్రదించగలరు. ఇతర వివరాలకు **వెబ్‌సైటు: ntr.ap.gov.in**లో చూడండి.

జిల్లా ప్రోగ్రాం మేనేజర్ DBCS, రూం నెం. 207, 2వ అంతస్తు, ఎ-బ్లాకు కొత్త జిజిహెచ్, గుణదల, విజయవాడ	జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వైస్ ఛైర్మన్, DBCS ఎన్.టి.ఆర్. (జిల్లా)	జిల్లా కలెక్టర్, ఛైర్మన్, DBCS ఎన్.టి.ఆర్. (జిల్లా)

మిథున్‌రెడ్డి బెయిల్ సడలింపుపై ముగిసిన వాదనలు

ఈనాడు, అమరావతి : పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరయ్యేందుకు వీలుగా బెయిల్ షరతులను సడలించాలన్న వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్‌రడ్డి.. బెయిల్‌పై విడులయ్యే సమయంలో విధించిన షరతులను సవరించాలని వేసిన పిటిషన్‌పై బుధవారం.. ఏసీబీ కోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. ఈనెల 28వ తేదీ నుంచి వచ్చే 20వ తేదీ వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయని, వీటికి హాజరుకావాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వాదనలు ముగియడంతో తీర్పు నిమిత్తం ఈనెల 27వ తేదీకి న్యాయాధికారి భాస్కరరావు వాయిదా వేశారు. తాము సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై వచ్చే 15వ తేదీ వరకు ఊరట లభించిందని, నిందితులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ.. బుధవారం ఏసీబీ కోర్టులో ఇంటిమేషన్ మెమో దాఖలు చేశారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో అనిశా కోర్టులో బుధవారం లొంగిపోవాల్సి ఉంది. ఇదే కేసులో బాలాజీ కుమార్ యాదవ్, నవీన్‌కృష్ణ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై సిట్ కౌంటర్ దాఖలు చేసింది. వీటిపై వాదనల నిమిత్తం గురువారానికి న్యాయాధికారి వాయిదా వేశారు.

విజయ్‌భాస్కర్‌రెడ్డి కస్టడీ పిటిషన్ వాయిదా

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్ భాస్కర్‌రెడ్డి కేసు వ్యవహారంలో మరింత లోతైన విచారణ చేసేందుకు రెండో విడత పోలీసుల కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్ వాయిదా పడింది. సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతల కుటుంబ సభ్యులు, మహిళలు, న్యాయమూర్తులపై అసభ్య పోస్టులు పెట్టి అరెస్టు అయిన విజయ్‌భాస్కర్‌రెడ్డిని ఇటీవల నెల్లూరు జిల్లా వెంకటాచలం ఠాణాలో పోలీసులు రెండు రోజుల కస్టడీలోకి తీసుకొని విచారించారు. విచారణకు నిందితుడు సహకరించలేదు. ప్రతి ప్రశ్నకు తెలియదు.. సంబంధంలేదు.. సామాజిక మధ్యమాల ఖాతాలు హ్యాక్ చేశారు. కుట్ర చేసి కేసులో ఇరికించారంటూ డొంకతిరుగుడు సమాధానాలు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. 'అసభ్యకర పోస్టుల వెనుక ఎవరున్నారు. విజయ్‌భాస్కర్‌రెడ్డితో పాటు పాత్రధారులెవరు.. ఇలాంటి చేష్టలతో ఎవరికి ప్రయోజనం'.. తదితర విషయాల్లో లోతైన విచారణ చేసేందుకు రెండో విడత పోలీసు కస్టడీకి ఇవ్వాలని ప్రాసిక్యూషన్ పిటిషన్ దాఖలు చేసింది. బుధవారం దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న రెండో ఏసీజేఎం కోర్టు న్యాయాధికారి తీర్పును గురువారానికి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 81422 92071

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA, వృద్ధులకు పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము ✆ 967670 1122, 97047 41122

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

REAL ESTATE

FLAT FOR SALE

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విష్ణుప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. ✆ 94408 57075

JOBS

Wanted Office Assistant With Computer Knowledge, Qlf: Degree, Cont ✆ 93912 58285 Area: One Town, Vijayawada.

30-65Yrs **బ్యాంక్** అనుబంధ సంస్థలో జీతం+Inc 35వేలు టీంమేనేజర్స్ ఎగ్జిక్యూటివ్స్. Q: 10th/ డిగ్రీ రిటైర్డ్ బిజినెస్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మ్యూచువల్‌ఫండ్స్ మార్కెటింగ్. నోటార్గెట్. ✆ 90524 70111.

రజా హిందూస్తాన్ నిధి బ్యాంకులో పనిచేయుటకు మండలాల వారీగా అనుభవం ఉన్న ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ మేనేజర్లు కావలెను. జీతం: 12k-40K, 83282 81861

ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో 15,000/- జీతం+ ఇన్సెంటివ్స్ మరియు 50K నుండి లక్ష రూపాయలు సంపాదన కావలసిన వారు సంప్ర|| ✆ 94929 74872.

FACULTY/ TEACHERS

WANTED: Principal To Run the School, Qul: PG+ B.Ed., need Sy. Experience, Salary: 40 to 50K, Cont: Buchi Reddy Palem Nellore (Dt.) ✆ 94401 22213.

Wanted English, Social, PS & Computer Teachers. Cont: Kommareddy (EM) High School, Bantumilli, Krishna Dist. ✆ 98480 63355.

మచిలీపట్నంలోని ప్రముఖ ప్లే స్కూల్ నందు Female Teachers (Min Degree) కావలెను. Contact: 72079 13971

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మధిర బ్రాంచి కెనాల్‌కు 780 క్యూసెక్కుల జలాలు

గంపలగూడెం: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు బుధవారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబందం 72వ కి.మీ నియంత్రిక నుంచి 780 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదల చేసినట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండలం సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 332 క్యూసెక్కులు చేరగా దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 20, ఊటుకూరు-18 40, పెదకొమిర 25, మదిర 50, నేరడపురం 20 క్యూసెక్కులు చొప్పున సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

డిసెంబరు 19న ఏపీఎన్జీవోస్ ఎన్నికలు

తిరువూరు టౌన్: ఏపీఎన్జీవోస్ తిరువూరు యూనిట్ ఎన్నికలు డిసెంబరు 19న నిర్వహించనున్నట్లు ఏపీ ఎన్జీవోస్ సంఘ తిరువూరు సబ్‌యూనిట్ మాతంగి ప్రశాంత్‌బాబు తెలిపారు. డిసెంబరు 8న ఓటరు తుది జాబితా ప్రకటించి, 12న నామినేషన్ల స్వీకరణ, అదే రోజు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మొత్తం 12 మంది సభ్యుల్లో ఓ మహిళ.. కార్యదర్శిగా ఉంటారని తెలిపారు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

పాల సొసైటీ అధ్యక్షులకు సన్మానం

జి.కొండూరు, న్యూస్‌టుడే: జాతీయ పాల దినోత్సవం సందర్భంగా బుధవారం వీరవల్లి మిల్క్ ప్రాజెక్టులో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో పాల సొసైటీ అధ్యక్షులుగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. జి.కొండూరు మండలం కుంటముక్కల, కోడూరు గ్రామాల పాల సొసైటీ అధ్యక్షులు లంక రామకృష్ణవరప్రసాద్, గుడిపూడి సాంబశివరావులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసినట్లు జి.కొండూరులో రామకృష్ణవరప్రసాద్ తెలిపారు.

బాలల ఆరోగ్యానికి భరోసా

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వైద్య శిబిరాలు

తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన లభిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది పాల్గొని చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పోషకాహార ప్రాధాన్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ఈనాడు మీతోడు

చంద్రాలలో విద్యార్థినిని పరీక్షిస్తున్న పీహెచ్‌సీ వైద్యురాలు అరుణ, పక్కన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు

చంద్రాల (మైలవరం): అందుబాటులో ఉన్న పోషకాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటారని మండలంలోని చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఎం.అరుణ పేర్కొన్నారు. చంద్రాల పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రియాంక, సిబ్బంది సహకారంతో, స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 6-10వ తరగతి వరకు 90 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. రక్త గ్రూపు, హిమోగ్లోబిన్ శాతం, అవసరమైన ఇతర పరీక్షలు చేశారు. కొందరు తలనొప్పిగా ఉంటోందని చెప్పగా, వారికి కంటి పరీక్షలు చేయించాలని వైద్యురాలు సూచించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరదా శ్రీనివాసరావు, పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మణిబాబు

రెడ్డిగూడెం: విద్యార్థులు నిత్యం పోషకాహారం తీసుకోవాలని రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.మణిబాబు పేర్కొన్నారు. రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు 100 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణిబాబు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువులో రాణిస్తారని చెప్పారు. పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ రమణ విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు సైదాబాను, సీహెచ్‌వో శ్యాంసుందరరావు, హెచ్‌ఎస్ రాంకుమార్, హెచ్‌వీ భవాని, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

సత్యాలపాడు (గంపలగూడెం): మండలంలోని సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి వి.శ్రుతి పాల్గొన్నారు. 40 మంది బాలబాలికలకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. సరైన పోషకాహారం తీసుకోకపోతే అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. పదో తరగతి తుది పరీక్షల్లో 550కు పైగా మార్కులు సాధించే ప్రతి ఒక్కరికి రూ.వెయ్యి చొప్పున బహుమతి అందజేస్తానని వైద్యాధికారిణి శృతి ప్రకటించారు. ప్రధానోపాధ్యాయుడు చావా సతీష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఉపాధ్యాయులు వెంకట్రామయ్య, ఏడుకొండలు, కృష్ణారెడ్డి, మురళీకృష్ణ, వీరారెడ్డి పాల్గొన్నారు.

ప్రసంగించి.. ప్రతిభ చాటి!

బహుమతులు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ సురేష్, ప్రిన్సిపల్ రమేష్

మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు అనర్గళ ప్రసంగాలతో ప్రతిభ చాటితేనే బహుమతులు సాధించగలరని స్థానిక గౌతమ్ పాఠశాల కరస్పాండెంట్ గొల్లపూడి సురేష్ సూచించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం ఆ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిదో తరగతికి చెందిన కె.రిషితకుమార్, సీహెచ్ కార్తికేయ, ఎం.మోక్షితాదేవి వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించి బహుమతులు అందుకున్నారు. కరస్పాండెంట్ సురేష్, ప్రిన్సిపల్ రమేష్‌లు విజేతలకు బహుమతులు అందజేశారు.

దారంతా దుమ్ము.. ఎవరిదీ పాపం!

మైలవరం, న్యూస్‌టుడే: అధ్వానంగా మారిన మైలవరం-నూజివీడు రహదారితో మండలంలోని వెల్వడం వాసులు, వాహనదారులు నెలల తరబడి నరకయాతన అనుభవిస్తున్నారు. గోతుల మరమ్మతుల నిమిత్తం ఆర్నెళ్ల కిందట తారు తవ్వేసి, వెట్‌మిక్స్‌తో నింపారు. ఒకవైపు గోతులు, మరోవైపు వాహనాలు వెళ్లే సమయంలో రేగుతున్న దుమ్ముతో స్థానికులు ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. భారీ వాహనాలు వెళ్లే సమయంలో వెనుక వచ్చే ద్విచక్ర వాహనదారులు, ఆటోవాలాలకు దారి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు.

దరఖాస్తుకు నాలుగు రోజులే గడువు!

స్థలం ఉన్న లబ్ధిదారుల ఎంపికకు సర్వే చేస్తున్న అధికారులు

గంపలగూడెం, న్యూస్‌టుడే

ఊటుకూరులో సర్వే చేస్తున్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు

గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకునేందుకు మరో నాలుగు రోజులే గడువు ఉంది. సచివాలయంలో అర్జీ అందజేస్తే అదేరోజు గృహనిర్మాణ సంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారు. అనంతరం నిబంధనల మేరకు అర్హులను ఎంపిక చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ప్లస్‌లో ఆర్థికసాయం అందించేందుకు నివేదిక పంపుతారు. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాలకు చెందిన సుమారు 8వేల మంది దరఖాస్తు చేసుకోగా 7120 స్థలాల సర్వే పూర్తి చేశారు.

★ తిరువూరు నియోజకవర్గంలో అర్జీదారుల స్థలాలను గుర్తించేందుకు గృహ నిర్మాణ సంస్థ అధికారులు, ఉద్యోగులు సర్వే చేస్తున్నారు. పీఎం ఆవాస్ యోజన 2.0లో ఎంపికైన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష వరకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేశారు. కేంద్రం ఇచ్చే ఆర్థిక సాయంలో ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పనికల్పిస్తూ వేతనం, స్వచ్ఛభారత్‌లో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.30 వేల వరకు ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తే సొంత స్థలదారుడు ఇంటి నిర్మాణానికి రూ.2.50లక్షలు లబ్ధి పొందే అవకాశం ఉంది. రానున్న రెండేళ్లలో ఎంపికైన లబ్ధిదారులు తమ గృహాలు పూర్తి చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

నియోజకవర్గంలో వివరాలు

మండలం	గ్రామాలు	సర్వే చేసినవి స్థలాలు
గంపలగూడెం	24	2100
తిరువూరు	20	1570
ఎ.కొండూరు	1	1800
విస్సన్నపేట	12	1650

నిబంధనల మేరకు అర్హుల ఎంపిక : క్షేత్రస్థాయిలో అర్జీదారునికి సొంత స్థలం ఉందో లేదో విచారించి నమోదు చేస్తున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హులను ఎంపిక చేస్తాం. నెలాఖరు లోపు రేషన్‌కార్డు, స్థల ధ్రువీకరణ పత్రం, భార్యాభర్తల ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతా నకలు సచివాలయంలో ఇస్తే వెంటనే సర్వే చేయిస్తాం.

-ఎం.విజయభాస్కరరాజు, గృహనిర్మాణ సంస్థ ఈఈ, తిరువూరు డివిజన్

రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపిక

ఉపాధ్యాయులతో విద్యార్థి చరణ్

మైలవరం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్-17 కబడ్డీ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు తమ పాఠశాల విద్యార్థి ఇనపనూరి చరణ్ ఎంపికైనట్లు స్థానిక ఎస్వీఆర్‌జీఎన్నార్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్.సతీష్ తెలిపారు. ఇటీవల కర్నూల్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటడం ద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కిందని వివరించారు. విద్యార్థిని, పీడీ శాంతకుమారిని ఉపాధ్యాయులు, పాఠశాల దాత ఎస్వీ సుధాకరరావు అభినందించారు.

కర్షకుల ఆదాయం పెంచేందుకు చర్యలు



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉమా

గొల్లపూడి, న్యూస్‌టుడే: రైతుల ఆదాయం పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం గొల్లపూడిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి, ఆధునిక సాంకేతికత వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేస్తుందన్నారు. తెదేపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంటల అధిక దిగుబడికే పంచ సూత్రాలు

జి.కొండూరు: రైతులు పండించే పంటల అధిక దిగుబడుల నిమిత్తం ప్రభుత్వం పంచ సూత్రాల కార్యక్రమం నిర్వహిస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు అన్నారు. పినపాక గ్రామంలో బుధవారం స్థానిక అధికారులు, నాయకులతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గాలి శ్రీనివాసరావు, దుర్గా జగదీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమానికి పథకాలు

మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జేడీ హనుమంతరావు

మైలవరం: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు (జేడీ) హనుమంతరావు పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని తోలుకోడులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏడీ హరిహరనాథ్, మాజీ సర్పంచి శోభన్‌బాబు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

విస్సన్నపేట: తాతకుంట్ల ఎస్సీ కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. గ్రామ కార్యదర్శి గోపాలకృష్ణ స్పందించి.. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

లేబర్ కోడ్‌ల జీవో ప్రతుల దహనం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం తిరువూరు పట్టణంలోని శాంతినగర్‌లో సంబంధిత జీవో ప్రతుల నకళ్లను దహనం చేశారు. నాలుగు చట్టాలతో కార్మికులకు నష్టం జరుగుతుందని ఆరోపించారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు టి.కృష్ణయ్య, ఎస్కే నాగుల్ మీరా, ఎం.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై కె.సుధాకర్ తెలిపారు. ఆ గ్రామానికి చెందిన బట్టు గోపరాజు (22) మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తూ, రెడ్డిగూడెం మార్గంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టాడు. బుధవారం ఉదయం, రోడ్డు పక్కన పడి ఉన్న అతడి మృతదేహాన్ని చూసిన స్థానికులు, కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుడి తల్లి రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వృద్ధుడి నేత్రాలు దానం

నరసింహారావు (పాతచిత్రం)

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణానికి చెందిన గూడవల్లి రామగోపాలనరసింహారావు (72) బుధవారం మృతి చెందగా ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు విజయవాడ ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు పి.వెంకటేశ్వరరావు, కొమ్మినేని రాజేష్‌ఖన్నాలు నేత్రదానం ప్రాధాన్యంను వివరించడంతో కుటుంబ సభ్యులు అంగీకరించారు. మృతుడి కార్నియాలను ఆస్పత్రి వైద్యులు సేకరించి తీసుకెళ్లారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కొండపల్లి బాలికోన్నత పాఠశాలలో..

తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రమాణం చేయిస్తున్న కె.మాధురి

సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న తిరువూరు కోర్టు జూనియర్ సివిల్ న్యాయమూర్తి సూర్యతేజ

పశ్చిమ ఇబ్రహీంపట్నంలో మాక్ అసెంబ్లీలో విద్యార్థులు

గొల్లపూడిలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రైల్వే డీఎస్పీ రత్నాకర్ తదితరులు

తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లోని పాఠశాలలు, విద్యా సంస్థల్లో రాజ్యాంగ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ప్రమాణం చేయించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాక్ అసెంబ్లీ నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు. తిరువూరు ఆర్డీవో మాధురి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, పాల్గొన్నారు. ★ తిరువూరు జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.సూర్యతేజ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు, న్యాయవ్యవస్థ పాత్ర, పౌరుల బాధ్యతలపై వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. **-న్యూస్‌టుడే, బృందం**

రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట

కొనుగోలు కేంద్రంలో కాటాలు ప్రారంభిస్తున్న కుమార్‌రెడ్డి, నాయకులు

పుల్లూరు (మైలవరం), న్యూస్‌టుడే: రైతుల ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏఎంసీ మాజీ ఛైర్మన్ వజ్రాల కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పుల్లూరులో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పలువురు రైతులు తెచ్చిన ధాన్యానికి కాటాలు వేసి, మిల్లులకు తరలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

ఇంటి పన్నులు ఆన్‌లైన్‌లోనే వసూలు చేయాలి

కూనపరాజుపర్వలో వానపాముల ఎరువును పరిశీలిస్తున్న డీపీవో లావణ్యకుమారి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఇంటి పన్నులు ఆన్‌లైన్‌లోనే వసూలు చేయాలని డీపీవో లావణ్యకుమారి సూచించారు. బుధవారం రెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించారు. మండల పరిషత్తు కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కూనపరాజుపర్వ గ్రామంలో చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్వామిత్వ సర్వే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎం.రాణి, ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

ఎ.కొండూరు మండలం కంభంపాడు శివాలయంలో

మైలవరం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య స్వామి షష్ఠిని పురస్కరించుకుని బుధవారం స్థానిక భ్రమరాంబిక సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం ద్వారకాతిరుమల దేవస్థానం ఛైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

గంపలగూడెం మండలం తోటమూల గుడిలో..

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు: గంపలగూడెం, ఎ.కొండూరు, తిరువూరు మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. ఉత్సవమూర్తులకు కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు చేశారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పదీక్షాధారుల ఇరుముడులు

పెనుగొలనులో..

రంగాపురం (రెడ్డిగూడెం): మండలంలోని రంగాపురం గ్రామంలోని రామాలయంలో బుధవారం అయ్యప్పస్వామి దీక్షాధారుల ఇరుముడుల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 15 మంది ఇరుముడులు కట్టించుకొన్న అనంతరం అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు శబరిమలకు తరలివెళ్లారు.

పెనుగొలను(గంపలగూడెం): మండలంలోని పెనుగొలనులనులో బుధవారం అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న 50 మంది భక్తులు ఇరుముడి ధరించి శబరిమలై యాత్రకు తరలివెళ్లారు. శివాలయ ప్రాంగణంలో గురుస్వామి జి.వెంకటేశ్వర్లు, అర్చకులు డి.రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఇరుముడి స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.

అయ్యప్పస్వామికి లక్ష తులసీ దళార్చన

మేడూరు(గంపలగూడెం): మండలంలోని మేడూరు అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అర్చకులు బాదంపూడి రామలింగేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారి మూలవిరాట్‌కు లక్ష తులసీ దళాలతో అర్చన నిర్వహించారు. దీక్షాధారులు, భక్తుల సమక్షంలో మూలవిరాట్‌కు అభిషేకాలు, అర్చనలు చేశారు.

మాక్ అసెంబ్లీలో మైలవరం విద్యార్థిని

మైలవరం: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో స్థానిక బాలికోన్నత పాఠశాల ప్లస్ విద్యార్థిని షేక్ గుల్షన్ ఆరా పాల్గొంది. నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, మూడ్రోజుల ప్రభుత్వ శిక్షణ అనంతరం మాక్ అసెంబ్లీలో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థిని పేర్కొంది. అరుదైన అవకాశాన్ని పొందిన ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.రాజశేఖర్, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్ బాబూరావు అభినందించారు.

PUBLIC NOTICE

It is informed to the general public that my Client **Ms. Vengala Venkata Lakshmi** D/o. Vengala Nageswara Rao, Rep. by her GPA Holder: Sri. Goli Dinesh Chandra informed that they have misplaced Original Regd. Sale Deed (Link) Doc. **No.642/2007,** Dated: 07-02-2007, at SRO, Mailavaram by executed by Sri. Suraneni Venkata Purushottama Jagannadha Gopala Rao S/o. Suraneni Pardhasaradhi in favor of **1) Sri. Gandham Devi Prasad Reddy** S/o. Gandham Venkata Ramama Reddy, **2) Sri. Malyala Ramu** S/o. Malyala Sudarshanam pertaining to the below mentioned Schedule of Property. If anybody found the above Documents same may be intimated / hand over the same to the below mentioned office. My Client further states that they wants to avail loan by mortgaging the schedule mentioned property. If any person has any claim / interest / dispute over the said transaction, the same may be intimated to the undersigned within 7 (seven) days from the date of this publication, failing which, no further claims / objections will be entertained and my client will proceed with the same.

SCHEDULE OF PROPERTY

An extent of Ac.2-09 Cents or 0-846 Hectors, Out of Ac. 11-00 Cents of Land in R.S.No.209 of Mylavaram Village and Gramapanchayath, Mylavaram Mandal, Krishna District and bounded by **East:** Suraneni Venkata Sudhakara Rao, **South:** Donka, Thokala Satyanarayana, Jonnala Sambi Reddy, Yeruva Seshi Reddy, **West:** Yeruva Guruva Reddy **North:** Suraneni Venkata Sudhakara Rao

P. Santosh Kumar, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers,
Prakashnagar, Begumpet,
Secunderabad,--500016.
Ph: 09440067560

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సచివాలయ భవనం పూర్తయ్యేదెప్పుడో?

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

నాలుగేళ్ల కిందట ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఒకటో సచివాలయ భవన నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్టీటీపీఎస్ ఎ, సి, సెక్యూరిటీ కాలనీలతో పాటు ఇబ్రహీంపట్నంలోని కొంత భాగాన్ని ఒకటో సచివాలయం పరిధిగా చేసి అద్దె భవనంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. రైతు బజారులో కొంత స్థలాన్ని సచివాలయ భవన నిర్మాణం కోసం కేటాయించి రూ.40 లక్షలు మంజూరు చేశారు. రైతుబజారు ఏర్పాటుకు ఉచితంగా స్థలాన్ని మంజూరు చేసిన ఎన్టీటీపీఎస్ సంస్థ ఇందుకు అభ్యంతరం తెలిపింది. దీంతో సచివాలయ వ్యవస్థ, ఎన్టీటీపీఎస్‌కు చెందిన అధికారుల మధ్య వివాదం నెలకొనడంతో పాటు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో భవన నిర్మాణ పనులను గుత్తేదారుడు మధ్యలోనే నిలిపివేశారు. నాటి నుంచి అరకొర వసతులున్న భవనంలోనే సిబ్బంది ఇబ్బందులు పడుతూ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం స్థల వివాదాన్ని పరిష్కరించి, నిర్మాణ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

విద్యార్థులకు దంత వైద్య శిబిరం

విజయవాడ సిటీ: విజయవాడ తూర్పు నియోజకవర్గం మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలోని బాబూ జగ్జీవన్‌రామ్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 'ఈనాడు', సూపర్ స్పెషాలిటీ ఫ్యామిలీ డెంటల్ హాస్పిటల్, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దంత వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్యుడు కమలనాథ్ దంత పరీక్షలు నిర్వహించారు. 67 మంది చిన్నారులను పరీక్షించి.. మందులు, బ్రష్‌లు, పేస్ట్‌లు అందజేశారు. రోటరీ జిల్లా గవర్నర్ గుత్తికొండ శ్రీరామ్, రోటరీ క్లబ్ విజయవాడ ఈస్ట్ కార్యదర్శి సూర్యదేవర శ్రీవేణు శిబిరాన్ని పర్యవేక్షించారు.

గెలుపోటములు ప్రధానం కాదు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వేదికపై అతిథులు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: పోటీల్లో గెలుపోటములు ప్రధానం కాదని, పాల్గొనడమే ముఖ్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగే 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్- 19 బాల, బాలికల బాస్కెట్ బాల్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో తలపడటమే ముఖ్యమన్నారు. రాష్ట్రంలోని వేలమంది క్రీడాకారుల్లో సుమారు 450 మంది మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికవడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్ అధ్యక్షత వహించారు. రెండో డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ, రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి జి.భానుమూర్తిరాజు, కృష్ణా జిల్లా డీఈవో ఎస్.సరళకుమారి, ఎన్టీఆర్ డీఈవో, ఆర్‌జేడీ బి.ప్రభాకరరావు, జిల్లా బాస్కెట్ బాల్ సంఘ అధ్యక్షుడు జీవీఎస్ బోస్, కార్యదర్శి వి.రాజ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి ఎ.ప్రశాంత్, పోటీల పరిశీలకుడు బి.శ్రీనివాసరావు, పాదర్ డనోపాల్, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఐశ్వర్యమ్మ, జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శి వి.రవికాంత, కార్య నిర్వాహక కార్యదర్శి ఎన్.సునీత పాల్గొన్నారు. బాలుర విభాగంలో 12, బాలికల విభాగంలో 10 జట్లు పాల్గొన్నాయి. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పోటీలను ప్రారంభించి.. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలిరోజు పోటీల్లో బాలుర విభాగంలో అనంతపురం, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జట్లు విజయం సాధించగా.. బాలికల విభాగంలో తూర్పు గోదావరి, విజయనగరం, కృష్ణా, పశ్చిమ గోదావరి జట్లు విజయం సాధించాయి.

కార్పొరేషన్లో రాజ్యాంగ పీఠిక పఠనం

ప్రతిజ్ఞ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు, ఉద్యోగులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఏటా నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, బీఆర్ అంబేడ్కర్ జయంతిని రాజ్యాంగ దినోత్సవంగా పాటించాలని కేంద్రం 2015లో నిర్ణయించిందని అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ భారతీయులంతా చదవాల్సిన అతి ముఖ్యమైన పుస్తకం రాజ్యాంగమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం మేయర్, కమిషనర్, అధికారులు, ఉద్యోగులు రాజ్యాంగ ప్రవేశికను సామూహికంగా పఠించారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధికారులు ఎ.రవీంద్రరావు, డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, జి.సృజన, ఉద్యోగులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారి... రాకపోకలకు ఇక్కట్లు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఎస్ రామారావు రోడ్డు (ఐదో నంబరు)లో మొగల్రాజపురం గుహల వద్ద కొంత మేర రహదారి దెబ్బతింది. ఎగుడుదిగుడుగా ఉండటంతో రాకపోకలకు అసౌకర్యం కలుగుతోంది. రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు పడిపోతున్నారు. మరోవైపు వర్షం కురిస్తే అక్కడ నీరు నిలిచి తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమస్య పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సజ్జల వైకాపాకు పట్టిన చీడ

మాట్లాడుతున్న బుద్దా వెంకన్న, చిత్రంలో తెదేపా నేతలు

పటమట: వైకాపాకు పట్టిన చీడ సజ్జల రామకృష్ణారెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. సీఎం చంద్రబాబుపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుద్దా వెంకన్న బుధవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకుడు లండరా తర్వాత కే.ఎ.పాల్ పార్టీలే.. వైకాపా చేసే పగటి కలలు కనే సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే అనేక విధానాలు చేయించి.. చంద్రబాబు తప్పు చేశారని నిరూపించలేక పోయారన్నారు. జగన్ కూడా చంద్రబాబుపై అన్యాయంగా కేసులు పెట్టి జైలుకు పంపించాడని అందుకే నిలబడి 151 సీట్ల నుంచి వైకాపాకు 11 సీట్లు బుద్ధి చెప్పారన్నారు. రైతులపై మొసలి కన్నీళ్లు కారుస్తున్న సజ్జల వైకాపా పాలనలో రైతుల కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు, నాయకులు కామా దేవరాజు, ఇర్ఫాన్, మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజాదర్బార్

పటమట, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గాలు చూపడం ప్రజాదర్బార్ లక్ష్యమని తెదేపా నాయకుడు ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నాయకులు సింగంశెట్టి రమేష్, గాదిరెడ్డి అమ్ములు, చిన్నం సరోజని, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

కృష్ణలంక, న్యూస్‌టుడే: పెనుగొండ క్షేత్రానికి శ్రీవాసవి పెనుగొండ అని నామకరణం చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య ఫెడరేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా కృష్ణలంక బియ్యపుకొట్టు బజారులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొండ్లా మోహనరావు, సీహెచ్ అప్పారావు, మల్లికార్జునరావు, కామేశ్వర ప్రసాద్, సురేష్, రవి, సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: రింగ్‌రోడ్డు సెక్షన్ పరిధిలోని లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలను తొలగించడంలో భాగంగా 11 కేవీ ఎస్‌ఎస్‌బీ కాలనీ వాటర్ ట్యాంక్ ఫీడర్ పరిధిలోని శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ రోడ్డు నంబర్లు 6, 7, 8 వాటర్ ట్యాంక్ ఏరియా, భారతీనగర్ రోడ్డు నంబరు 10, 12లో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని ఈఈ పి.హరిబాబు తెలిపారు.

వెటర్నరీ పదం వాడకూడదు అనడంపై ఖండన

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పశు వైద్య విద్యలో డిగ్రీ లేకుండా వెటర్నరీ పదం వాడకూడదని రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ ప్రకటించడంపై ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీ అసోసియేషన్ ఫెడరేషన్ అమరావతి ఛైర్మన్ బి.సేవానాయక్ బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. పారా వెటర్నరియన్స్ విభాగం అవిర్భావం నుంచి నేటి వరకు పశు సంవర్ధక శాఖ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతాల రైతాంగానికి అందుబాటులో ఉంచే బాధ్యతలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పారా వెటర్నరియన్స్ అయిన వెటర్నరీ అసిస్టెంట్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ సర్వీస్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ అండ్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ లాంటి మూడు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కలిగి ఉన్నాయని, మిగిలిన రాష్ట్రాల వలె మా కేడర్ వెటర్నరీ పేరుతో నడుస్తున్నాయని పేర్కొన్నారు. 2015లో అప్పటి ప్రభుత్వం పారా వెటర్నరీ కౌన్సిల్ అనుమతి ఇచ్చిందని, అది 2023లో పారా వెటర్నరీ ఎలైట్ కౌన్సిల్ యాక్ట్ రూపంలో విడుదలైందని తెలిపారు.

అన్నదానం.. మహాదానం

పటమట, న్యూస్‌టుడే: అన్నదానంకంటే మహాదానం లేదని.. దీన్ని మించిన మరో దానం లేదని తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆటోనగర్‌లో తెదేపా నాయకుడు గల్లా రవి ఆధ్వర్యంలో 700 మంది మాలధారులకు అన్నదానం చేశారు. క్రాంతి హాజరై అన్నదానం ప్రారంభించారు. శాయన బుజ్జి, శ్రీనివాసరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం: భార్య అదృశ్యంపై కేసు నమోదైంది. గొల్లపూడిలో కర్రి నర్సిరెడ్డి భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. వీరి మధ్య తరచూ దంపతుల మధ్య గొడవ జరిగింది. ఈ నెల 25న కూడా గొడవ జరగడంతో ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వైభవంగా కల్యాణం

లబ్బీపేటలో కల్యాణం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా లబ్బీపేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు.

కళాశాలలో విద్యార్థి ... ఇంట్లో గురువు

- ట్యూషన్లు చెబుతున్న విద్యార్థినులు
- కుటుంబానికి ఆసరా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థినులు. తల్లిదండ్రులు వివిధ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తారు. అయితే వీరికి మాత్రం చదువే ప్రాణం. తాము శ్రద్ధగా చదివి ఉద్యోగం సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలనేది వారి ఆకాంక్ష. అందుకు అనుగుణంగా కళాశాల అవగానే ఇంటి వద్ద ట్యూషన్లు చెబుతూ సెలవారిగా కొంత ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. కొంత చదువుకోవడానికి ఖర్చు చేసి.. మిగిలిన కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇలా ఒక చోట విద్యార్థినిగా నేర్చుకుంటూ... మరోచోట గురువుగా నేర్పిస్తున్నారు... నగరంలోని సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు.

తల్లిదండ్రులకు అండగా నిలవాలి

మాది మధ్య తరగతి కుటుంబం. పటమటలో నివాసం ఉంటున్నాం. మా తండ్రి ఆటోడ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నారు. తల్లి ఇంటి వద్దే ఉంటారు. ఇంటితో పాటు నా చదువుకు అన్నీ నాన్నే సమకూర్చాలి. మరోవైపు ఖర్చులు పెరిగి భారంగా మారాయి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నుంచి ట్యూషన్లు చెప్పడం ప్రారంభించా. ప్రారంభంలో నెలకు రూ.వెయ్యి వరకు వచ్చేవి. పిల్లలు పెరగడం వల్ల ప్రస్తుతం నెలకు రూ.8 వేలు వస్తోంది. వీటి వల్ల బోధన నైపుణ్యాలు మెరుగుపడ్డాయి. ప్రాంగణ ఎంపికల్లో డేటా ఎనలిస్ట్ కావాలనేది లక్ష్యం.

- రసూలబీ, బీబీఏ తృతీయ సంవత్సరం

చదువుకు ఇబ్బంది లేదు

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మంచి ఉద్యోగం సాధించడమే లక్ష్యం. అందుకు అనుగుణంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదువుతున్నా. తండ్రి కారు మెకానిక్. తల్లి ఇంటి వద్ద ఉంటుంది. కేవలం నా పరీక్షలు, కళాశాల ఫీజులకు ఉపయోగ పడతాయని కొంత కాలం నుంచి ట్యూషన్లు ప్రారంభించాను. నెలకు రూ.4 వేలు వస్తోంది. వాటితో చదువు ఇబ్బంది లేకుండా పోయింది.

- ఎస్.దివ్యశ్రీ, బీబీఏ ద్వితీయ సంవత్సరం

ఆర్థిక అవసరాలు తీరుతున్నాయి

మధ్య తరగతి కుటుంబం వల్ల కొంత ఆదాయాన్ని సంపాదించుకోవడానికి ట్యూషన్లు నిర్వహిస్తున్నా. వీటి వల్ల ఆదాయంతో పాటు కింది తరగతుల పాఠ్యాంశాలు బోధించడం వల్ల నా జ్ఞానాన్ని మెరుగుపరుస్తోంది. ఇంటి ఖర్చులకు నా ఆదాయం ఉపయోగపడుతోంది.

- ఎస్.సాయి అనిత, బీఎస్సీ తృతీయ సంవత్సరం

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో కేపీ ఎలక్ట్రిక్ (ఫ్రెండ్స్ కాటన్ ప్రొడక్ట్స్) అధినేత కాసర్నేని కృష్ణప్రసాద్ బుధవారం మొగల్రాజపురంలో పర్యావరణ హిత సంచులు పలువురికి పంపిణీ చేశారు. మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంచులతో పాటు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తన వంతుగా పత్తి సంచులు పంపిణీ చేస్తున్నానని చెప్పారు. రోటరీ క్లబ్ ప్రతినిధి సుంకర నాగభూషణం పాల్గొన్నారు.

అదుపుతప్పిన టిప్పర్

కృష్ణలంక: వేగంగా వచ్చిన టిప్పర్ డివైడర్‌ను ఢీకొట్టింది. పోలీసులు వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం కనకదుర్గమ్మ పై వంతెన నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన టిప్పర్ రాజీవ్‌గాంధీ పార్క్ సమీపంలో రోడ్డు మధ్యలో డివైడర్‌ను ఢీకొట్టి పైకి ఎక్కింది. టిప్పర్ యజమాని మధ్యాహ్నం క్రేన్ సాయంతో తొలగించేందుకు యత్నించగా రోడ్డుపై రద్దీ ఏర్పడింది. పోలీసులు క్రేన్, ప్రొక్లెయిన్ సాయంతో టిప్పర్‌ను తొలగించి వాహనరద్దీని క్రమబద్ధీకరించారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించండి

అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కొండ ప్రాంతాలు, కాలువ గట్లు, ఇతర ప్రమాదకరమైన ప్రాంతాల్లో ప్రస్తుతం నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గుణదల, మట్టుపుగుంట, బీఆర్టీఎస్ రోడ్డు, సాంబమూర్తి రోడ్డు, ధర్నాచౌక్, మ్యూజియం రోడ్డు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రధానంగా 1వ డివిజన్ గుణదల శివారు ప్రాంతంతో పాటు, ఏలూరు కాలువ గట్టున అనేక మంది ప్రమాదకరమైన స్థితిలో ప్రస్తుతం నివసిస్తున్నారని, వారిని అక్కడి నుంచి తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరోవైపు కొండ ప్రాంతాలు, కాలువ గట్ల వద్ద ప్రమాదకరమైన స్థితిలో మరింత మంది ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని, అలాంటి వారిని గుర్తించాలని తెలిపారు. కొండవాలు ప్రాంతాలు, కాలువ గట్ల అంచుల్లో ఇళ్లు నిర్మించుకున్నవారు ప్రకృతి విపత్తుల సమయంలో పలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువ ఉందని, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్ల ప్రమాదాల నుంచి రక్షించేందుకు వీలుంటుందని అన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా అలాంటి వారిని సర్వే ద్వారా గుర్తించాలని, వారికి నగరంలోని నిర్మించిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లను కేటాయించాలని ఆదేశించారు. అధికారులు సంజయ్ రత్నకుమార్, లత, రాంబాబు, వసింబేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం నిలిపివేత

ఈనాడు స్పందన

నిర్మాణదారులకు నోటీసులు జారీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని బందరు రోడ్డు వెంట అక్రమంగా నిర్మిస్తున్న దుకాణాల సముదాయాన్ని నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు అడ్డుకుని నిలుపుదల చేశారు. అనుమతి లేకుండా నిర్మిస్తున్న ఆయా నిర్మాణాలకు సంబంధించి ప్రస్తుతం ఆ కట్టడం పైకప్పు, అదనపు పనులు చేపడుతుండగా తొలగించారు. 'పరదా కట్టి.. అడ్డగోలుగా చేపట్టి' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. 120 అడుగుల మాస్టరు ప్లాను పరిధిలోని బందరు రోడ్డు వెంట అనుమతి లేకుండా నిర్మిస్తున్న సంబంధిత దుకాణాల సముదాయంపై కమిషనర్ ధ్యానచంద్ర బాధ్యులైన ప్రణాళికాధికారులను తన కార్యాలయానికి బుధవారం పిలిపించి వివరాలు సేకరించారు. పూర్తి సమాచారాన్ని అధికారుల ద్వారా ఆయనకు తెలిపారు. ★ మరోవైపు బందరు రోడ్డు వెంట దుకాణాల సముదాయం నిర్మించేందుకు స్థలాన్ని లీజుకు తీసుకున్న ఓ సంస్థ ప్రతినిధులు కమిషనర్‌ను సంప్రదించి తాము చేపడుతున్న నిర్మాణాలు కొనసాగించేందుకు సహకరించాలని కోరారు. అయితే బందరు రోడ్డు వెంట నిర్మాణాలు చేపట్టడం వల్ల రహదారి విస్తరణలో పలు సమస్యలు ఉత్పన్నం అవుతాయని ప్రణాళికాధికారులు కమిషనర్‌కు వివరించారు. దీంతో చీఫ్ సిటీప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఏసీపీ ప్రణాళికాధికారి గిరి, సచివాలయ సిబ్బంది వారికి నోటీసు జారీ చేసి.. నిర్మాణం ఆపి వేయించారు.

28 నుంచి అంతర్ కళాశాలల పురుషుల ఆటల పోటీలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం 27వ అంతర్ కళాశాలల పురుషుల ఆటల పోటీలను 28 నుంచి వచ్చే నెల 11 వరకు రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో నిర్వహిస్తామని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి తెలిపారు. వర్సిటీకి అనుబంధంగా ఉన్న వైద్య, దంత కళాశాలలకు చెందిన సుమారు 1600 మంది క్రీడాకారులు తలపడతారని పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు వాలీబాల్, ఫుట్‌బాల్, టెన్నిస్, చెస్ పోటీలు, వచ్చే నెల 9 నుంచి 11 వరకు బాస్కెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. పోటీల ప్రారంభోత్సవానికి వర్సిటీ ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన చెప్పారు.

ఆరోగ్య కేంద్రం.. సేవలు నామమాత్రం

రాణిగారితోట (కృష్ణలంక), న్యూస్‌టుడే: డివిజన్‌లో పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా అరకొర సేవలతో ప్రజలు సంతృప్తి చెందాల్సి వస్తోంది. రాణిగారితోట 18వ డివిజన్ సిమెంటు గోదాము ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పట్టణ ఆరోగ్య కేంద్రం పరిసరాలు అధ్వానస్థితిలో ఉన్నాయి. వెళ్లేందుకు సరైన ప్రవేశ మార్గం లేదు. గత వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి పట్టణ ఆరోగ్య కేంద్రాల స్థానంలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేయగా.. 16వ డివిజన్‌కు ఒక కేంద్రం మంజూరైంది. కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించడంతో గీతానగర్ కట్ట దిగువన సుమారు 35 సెంట్లలో ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని ప్రారంభించగా కొద్ది రోజులకే వివాదం నెలకొని మధ్యలో నిలిచింది. ✦ అనంతరం ఆరోగ్య కేంద్రం 18వ డివిజన్ రాణిగారితోట సిమెంటు గోదాముకు తరలించారు. కేంద్రం ఏర్పాటైనా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందడం లేదు. దీర్ఘకాలిక వ్యాధులు, ల్యాబ్ టెక్నీషియన్ లేక అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం లేదు. అన్ని విభాగాలకు సరిపడా సిబ్బంది లేనందున నామమాత్ర సేవలతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ స్పందించి కేంద్రాన్ని సరైన భవనంలోకి తరలించి మౌలిక సౌకర్యాలు, సిబ్బంది నియామకాన్ని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన కార్యాలయ భవనంలో పూజలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: పటమట ఎన్టీఆర్ సర్కిల్ కృష్ణవేణి స్కూల్ రోడ్డులో సిద్ధమవుతున్న ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) నూతన పరిపాలన కార్యాలయ భవనంలో బుధవారం పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై పూజలు చేశారు. ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, సీఏఓ జైకిషన్ పాల్గొన్నారు. జిల్లా క్రికెట్ సంఘ అధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాస్, అపెక్స్ కమిటీ ఛైర్మన్ రామకృష్ణ, మహిళా క్రికెటర్లు నాగమణి, మౌనిక, మంగళగిరి క్రికెట్ క్రీడాకారులు, మంగళగిరి ఏసీఏ క్రికెట్ స్టేడియం మేనేజర్ భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం ముందు ఆర్ఆండ్‌బీ ఈఎన్‌సీ రామచంద్ర, ఎస్ఈలు, సిబ్బంది

కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, నేతలు

విజయవాడ సిటీ, పటమట, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. ఎంజీరోడ్డులోని ఆర్‌అండ్‌బీ ప్రధాన కార్యాలయంలో, గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో, ఎమ్మెల్యే కార్యాలయంలో, వైకాపా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ప్రమాదాల నివారణే లక్ష్యం

కృష్ణవేణి ఘాట్ పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ సిబ్బంది, సీఐ నాగరాజు

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణవేణి ఘాట్ పరిసరాల్లోని కృష్ణానదిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా ఇనుప కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లుగా కృష్ణలంక సీఐ నాగరాజు తెలిపారు. బుధవారం దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం అధికారులు, భవానీపురం, వన్‌టౌన్, కృష్ణలంక సీఐలు ఉమామహేశ్వరరావు, గురుప్రకాష్, నాగరాజు ఘాట్ పరిసరాలను పరిశీలించారు. కృష్ణలంక సీఐ నాగరాజు మాట్లాడుతూ తరచూ స్నానాల నిమిత్తం నదిలోకి దిగి పలువురు ప్రమాదాల బారిన పడుతుండటాన్ని పరిగణలోకి తీసుకుని ఇటీవల ప్రమాదాలు అరికట్టేందుకు ఘాట్ ముందు భాగంలో ఇనుప కంచె ఏర్పాటు చేయాలని భావించామన్నారు. ఇదే విషయాన్ని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయం పరిశీలించాల్సిందిగా దేవస్థానం ఈవో, ఇంజినీరింగ్ విభాగాలకు ఆయన సూచించారు. ఈ క్రమంలో బుధవారం పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, ఇంజినీరింగ్ అధికారులు పరిశీలన చేపట్టి సుమారు 450 మీటర్ల పరిధిలో 6 అడుగుల ఎత్తులో ఇనుప కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు.

వేడుకగా భోజన కార్యక్రమం

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం లబ్బీపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేద విద్యార్థులకు వేడుకగా బ్రహ్మచారి భోజనం నిర్వహించారు.

29 నుంచి రాష్ట్ర స్థాయి అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ

గోడపత్రికలు ఆవిష్కరించిన రమేష్, వెంకటేశ్వర్లు, బాబూరావు, తదితరులు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవాల్లో భాగంగా స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 29 నుంచి రెండు రోజులు 50వ రాష్ట్ర స్థాయి కళాశాల అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్, డీన్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ వేమూరి బాబూరావు తెలిపారు. కళాశాలలోని సెమినార్ హాలులో బుధవారం టోర్నీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటీల గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. సమావేశంలో కళాశాల వ్యాయామ విద్య విభాగాధిపతి టీవీవీ కృష్ణారెడ్డి, కె.మార్కండేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిరోధిద్దాం

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్‌ను నిరోధించి పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులు ఏపీకోస్ సంస్థ వ్యవస్థాపకుడు డా.బోడే శేఖర్ సూచించారు. బుధవారం విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఏపీకోస్ సంస్థ ఆధ్వర్యంలో కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిరోధానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. పర్యావరణం అంతా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.కార్తికేయన్ విభాగాధిపతి శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన మిస్ బ్లూ పోటీలు

గాయత్రికి బహుమతి అందజేస్తున్న అధ్యాపకురాలు

పటమట: స్టెల్లా కళాశాలలో క్రిస్మస్ ఫెస్ట్ వేడుకల్లో భాగంగా బుధవారం ఇంటర్ విద్యార్థినులకు మిస్ బ్లూ పోటీలు నిర్వహించారు. నీలిరంగు దుస్తుల్లో ర్యాంప్ వాక్ చేసి అలరించారు. ఇంటర్ విద్యార్థిని గాయత్రి మిస్ బ్లూగా ఎంపికయ్యారు. విజేతలకు అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

రాష్ట్ర సబ్ జూనియర్ బాలుర కాంపౌండ్ జట్టుకు పసిడి పతకం

పసిడి పతకం సాధించిన జట్టుతో కోచ్, మేనేజర్లు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: అరుణాచల్ ప్రదేశ్ ఇటానగర్‌లో ఈ నెల 22 నుంచి జరుగుతున్న 42వ జాతీయ సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర బాలుర కాంపౌండ్ జట్టు పసిడి పతకం కైవసం చేసుకుందని రాష్ట్ర విలువిద్య సంఘ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. బుధవారం జరిగిన ర్యాంకింగ్ రౌండ్‌లో నాలుగో స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఒలింపిక్ రౌండ్ సెమీ ఫైనల్‌లో 232- 231 పాయింట్ల తేడాతో హరియాణా పైన, ఫైనల్‌లో 232- 218 పాయింట్ల తేడాతో పంజాబ్‌పై విజయం సాధించి పసిడి పతకాన్ని సాధించినట్లు చెప్పారు.

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
విజయవాడ లో

డా రాఘవేంద్ర బాబు వై
MBBS, MS, MCh
సీనియర్ అడల్ట్ అండ్ పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ & HPB సర్జన్
28 నవంబర్ 2025 | 10:30 AM - 3 PM
కొనాక్ డయాగ్నోస్టిక్ (ఎండో కేర్ హాస్పిటల్)
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్టైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
- పిల్లలు / పిల్లలకు కాలేయ మార్పిడి
- మరణించిన దాత కాలేయ మార్పిడి
- కాంప్లెక్స్ లివర్ & పిత్తాశయం క్యాన్సర్
- ఫంక్షనల్ లివర్ వాల్యూమెట్రీ
- మోనోసెగ్మెంట్ లివర్ గ్రాఫ్ట్స్
- దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు
అపాయింట్మెంట్ కొరకు: +91 8341059232

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

పారిశుద్ధ్య నిర్వహణ భేష్

కంచికచర్ల, న్యూస్‌టుడే: కంచికచర్ల- జుజ్జూరు రహదారిలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో కంచికచర్ల-జుజ్జూరు రహదారిలో స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో రహదారి పక్కన చెత్త కుప్పలు నిల్వ ఉండేవి. గమనించిన ఎమ్మెల్యే సౌమ్య.. అక్కడ చెత్త వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు అక్కడ చెత్త నిల్వలు తొలగించి మొక్కలు నాటారు. మొక్కలు చుట్టూ గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. బుధవారం పరిశీలించిన ఎమ్మెల్యే.. అధికారుల చర్యలను అభినందించారు. ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సర్పంచి సునీత, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పంచసూత్రాల అమలుతో రైతుల జీవితాల్లో మార్పు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తోందని, పంచసూత్రాల అమలు వల్ల రైతుల జీవితాల్లో మార్పు వస్తుందని ఇరిగేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంకెం ఇందిరాప్రియదర్శిని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చెర్వుకొమ్ముపాలెంలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. రైతుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా నాయకులు ఉన్నం అప్పారావు, గద్దె సురేష్, విష్ణు, ఇంటూరి సీతారామయ్య, ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బంగారు కొండలకు.. ఆరోగ్య భరోసా

'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలకు స్పందన

స్వచ్ఛందంగా సేవలందించిన వైద్యులు, సిబ్బంది

ఈనాడు తోడు

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బంది చిన్నారులందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఎత్తు, బరువు, దంతసంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

లింగాలపాడు..

మాట్లాడుతున్న హెచ్‌ఎం రాంబాబు, పక్కన వైద్యురాలు కామేశ్వరి

లింగాలపాడు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.కామేశ్వరి, సిబ్బంది 254 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువు నమోదు చేసుకున్నారు. డాక్టర్ కామేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చర్మంపై ఎర్ర మచ్చలుంటే చెప్పాలని, కుష్ఠువ్యాధి బారిన పడకుండా మందస్తుగా ఉచితంగా మందులు ఇస్తామన్నారు. హెచ్‌ఎం ఆళ్ల రాంబాబు, స్థానిక పీహెచ్‌సీ ఎంపీహెచ్ఈవో ఎన్.భిక్షాలు, ఏఎన్‌ఎంలు జయశీల, శిరీష, అడవిరావులపాడు, పాతకంచల సీహెచ్‌వోలు రాజేశ్వరి, స్వాతి, ఉపాధ్యాయినులు నాగలక్ష్మి, రజని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గొల్లమూడి (నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గొల్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు', ఈటీవీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.అనిత, ఒకటి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న 155 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పల్లగిరి సీహెచ్‌వో ప్రత్యూష 149 మందికి హిమోగ్లోబిన్ శాతం తెలుసుకునేందుకు రక్తపరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వైద్యాధికారిణి అనిత మాట్లాడుతూ బాలికలు, ఉపాధ్యాయినులకు క్యాన్సర్ గురించి అవగాహన కల్పించి ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఆరేపల్లి భిక్షాలు, ఉపాధ్యాయులు రజనీ చౌదరి, షేక్ నవాబ్‌జాని, సుధాకర్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ కనకపూడి శ్రీనివాసరావు, ఏఎన్‌ఎం కె.సువర్ణ, ఆశా కార్యకర్తలు తిరుపతమ్మ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

గొల్లమూడిలో..

మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ అనిత, హెచ్‌ఎం భిక్షాలు

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైద్యశిబిరంలో నందిగామ హోమియో వైద్యుడు కాపా భానుప్రసాద్.. 150 మంది చిన్నారులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ల్యాబ్ టెక్నీషియను రక్త పరీక్షలు చేశారు. వైద్య సిబ్బంది ఎత్తు, బరువు చూశారు. బాలికలు తలనొప్పితో, బాలురు జలుబు, దగ్గుతో బాధపడుతున్నట్లు దృష్టికి వచ్చిందని డాక్టర్ భానుప్రసాద్ తెలిపారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు వారిరెడ్డి ప్రసాద్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మార్పుల్లు ప్రసాద్, జాన్‌కోటయ్య, ఏఎన్‌ఎం శ్యామల, వైద్య సిబ్బంది టి.లక్ష్మి, శ్రీలత, హారిక, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోనాయపాలెంలో..

పరీక్షిస్తున్న వైద్యుడు భానుప్రసాద్, పక్కన వారిరెడ్డి ప్రసాద్, జాన్‌కోటయ్య, డీఏఎల్ నారాయణ

వెల్లంకి(వీరులపాడు), న్యూస్‌టుడే: మండల పరిధి వెల్లంకి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వీరులపాడు పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.నందినిరెడ్డి 100 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు పుల్లారెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ హనుమంతరావు తదితరులు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట శ్రీచైతన్య స్కూల్‌లో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వి.కీర్తన, ఆర్.జాగృతి, ఎస్.లాస్యప్రియ వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ హనుమంతరావు, ఉపాధ్యాయులు నాగుల్ మీరా, కృష్ణ బహుమతి ప్రదానం చేసి అభినందించారు.

అక్రమ నిర్మాణంపై అధికారుల మంతనాలు?

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే: కీసర స్వర్ణ టోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న బస్ స్టాప్‌ను కూల్చి, అక్కడ దుకాణ సముదాయం నిర్మించేందుకు గ్రామంలోని కొంతమంది యత్నించిన సంగతి తెలిసిందే. హైవే అధికారులు కలెక్టర్ లక్ష్మీశకు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాల మేరకు స్థానిక అధికారులు అక్రమ నిర్మాణాన్ని నిలిపి వేశారు. ఈ స్థలానికి పక్కనే ఉన్న శివాలయానికి దారి ఇటు వైపు నుంచి ఏర్పాటు చేసి గేటును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పలు అంశాలపై చర్చించేందుకు బుధవారం గ్రామస్థులతో హైవే, రెవెన్యూ, పోలీస్ అధికారులు సమావేశమైనట్లు సమాచారం. ఉన్నతాధికారులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

ఉచితంగా కుట్టు శిక్షణ తరగతులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చారు. బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న 25 మంది మహిళలకు ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 8 బ్యాచ్‌ల్లో మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. తొమ్మిదో బ్యాచ్‌లో శిక్షణ జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న మహిళలు ఫౌండేషన్‌ను సంప్రదించాలని కోరారు. కుట్టు శిక్షణ టీచర్లు బి.కోమలి, కె.విరజ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణకు ప్రాధాన్యం

నందిగామ: మహిళల సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు అమలు చేస్తున్నాయని స్థానిక అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి జి.వందన తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటికీ మహిళలు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరహా వేధింపులను మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు వేల్పుల కిషోర్, షేక్ దాదాహుస్సేన్, బొమ్మిశెట్టి ఫణికుమార్, కొమ్మినేని మౌళేశ్వరరావు, వెలుగు ఏపీఎం రవీంద్రబాబు పాల్గొన్నారు.

చెత్త సేకరణ పనుల పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పల్లగిరిలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ పనులను బుధవారం ఎంపీడీవో ఆర్వీఎస్ ప్రసాదరావు పరిశీలించారు. హరితరాయబారులు రిక్షాలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించగా.. వారికి ఎంపీడీవో సూచనలు చేశారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రైతుపేట కుమార క్షేత్రంలో బుధవారం మార్గశిర షష్ఠిని పురస్కరించుకుని వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. 200 మంది దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించి స్వామివారికి తలంబ్రాలు, నూతన వస్త్రాలు సమర్పించారు. వేదపండితులు మణికంఠాచార్యులు, చివలూరి లక్ష్మణాచార్యుల బృందం.. ఈ క్రతువు నిర్వహించింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం చేశారు. వేప, రావిచెట్టు వద్ద జంటనాగేంద్రస్వామి విగ్రహానికి క్షీరాభిషేకం చేయడానికి భక్తులు పోటెత్తారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి స్వామివారిని దర్శించుకున్నారు. సీఐ వైవీఎల్ నాయుడు, పీఎస్సై సూర్యవంశీ, ట్రాఫిక్ ఎస్సై నరేష్ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దేవాలయ ధర్మకర్తలు పులిపాటి శ్రీనివాసరావు, మహంకాళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గొల్లమూడి శివాలయంలో పూజలు చేశారు.

అలంకరణలో ఉత్సవ మూర్తులు

స్వామివారి కల్యాణం చేయిస్తున్న దంపతులు

భక్తితో పడి పూజ

పేరకలపాడు(కంచికచర్ల), న్యూస్‌టుడే: పేరకలపాడులో చవళం రాజేష్ స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడి పూజ బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కేరళ గురు స్వామి నంబూద్రి పప్పా ఈ క్రతువు నిర్వహించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. స్వాములు భారీగా తరలి వచ్చారు.

రోడ్డు అభివృద్ధి చేయాలని వినతి

నందిగామ: నందిగామ శివారు అనాసాగరం నుంచి పొలాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని వెంటనే అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యను జనసేన, తెదేపా నాయకులు, రైతులు కోరారు. నందిగామలో ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామం నుంచి మగాణి పొలాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలు పడి రాకపోకలకు వీలుకావట్లేదని జనసేన నాయకుడు కొట్టే బద్రీ తెలిపారు. పండిన పంటను ఇంటికి తెచ్చుకునేందుకు వీలుకావట్లేదన్నారు. వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జనసేన నాయకులు కొట్టే బద్రీ, నల్లగొండ మురళీకృష్ణ, తెదేపా నాయకుడు దుగ్గినేని గోపీకృష్ణ పాల్గొన్నారు.

ఎలా పడితే అలా..!

కంచికచర్లలో చెవిటికల్లు సెంటరు, బస్టాండు వెనుక ప్రధాన రహదారి, నెహ్రూ సెంటరు, జుజ్జూరు రోడ్ ఇలా పలు ప్రధాన కూడళ్ల వద్ద ఆటోవాలాలు ఇష్టారీతిన ఆటోలు నిలిపి ఉంచడం, ప్రయాణికులను ఎక్కించుకునేందుకు అక్కడక్కడే చక్కర్లు కొడుతుండడంతో మిగతా వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. బస్టాండు వెనుక ప్రధాన రహదారిపై సగానికి పైగా ఆటోలు నిలుపుతుండడంతో ఇతర వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. పోలీసులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంచికచర్ల**

ఎత్తిపోతల పథకం పునఃప్రారంభం

మోటార్లు ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మునేరు వరదలకు దెబ్బతిన్న పెనుగంచిప్రోలు ఎత్తిపోతల పథకానికి మరమ్మతుల అనంతరం ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ పునఃప్రారంభించారు. ఎత్తిపోతల పథకం వద్ద బుధవారం మోటార్లు ఆన్ చేసి ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరదలకు మోటార్లు దెబ్బతిన్నాయని, వీటి మరమ్మతులకు ప్రభుత్వం నుంచి రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు నూతలపాటి కృష్ణ, ఉపాధ్యక్షుడు కాకాని అశోక్, మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు, మాజీ జడ్పీటీసీ గజ్జి కృష్ణమూర్తి, నాయకులు షేక్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

అదిగో.. ఆశల సౌధం!

- పూర్తకావస్తున్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలు
- లబ్ధిదారుల్లో చిగురించిన ఆశలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్డులోని సువిశాలమైన ప్రాంగణంలో రూపుదిద్దుకుంటున్న 3243 టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం కావడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పనులు నత్తనడకన సాగుతుండడంతో పలువురు నిరుత్సాహ పడుతున్నారు. మొత్తం 66 బ్లాకులుగా చేపట్టిన సముదాయాల్లో దాదాపు 90 శాతానికి పైగా ప్రధాన నిర్మాణాలు పూర్తయి తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. ఇటీవల కూటమి ప్రభుత్వం చొరవచూపి కొత్తగా పూర్తయిన బ్లాకులకు కూడా రంగులు వేసే కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయిన బ్లాకులకు విద్యుత్తు సరఫరా కల్పిస్తున్నారు. కొన్ని వీధుల్లో పూర్తిగా విద్యుద్దీకరణ పనులు పూర్తి చేశారు.

☛ 67 బ్లాకులకు కుదింపు: తొలుత అనుకున్న 72 బ్లాకులను గత ప్రభుత్వం 67కు తగ్గించింది. ఇందులో ఐదింటికి రీటెండర్ ద్వారా నిర్మాణ సంస్థను మార్చింది. 62 బ్లాకుల నిర్మాణాన్ని ఎల్అండ్‌టీ వారు పూర్తి చేయగా.. మిగిలిన ఐదు బ్లాకుల నిర్మాణం కూడా పూర్తి కావచ్చింది. మౌలిక సదుపాయాల కల్పన కోసం కేటాయించిన నిధులతో ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఇప్పటికే మొత్తం ప్రాంగణం కోసం ఏర్పాటు చేసిన గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్(జీఎల్ఎస్ఆర్) ట్యాంకు నిర్మాణం పూర్తి కాగా.. ఓవర్ హెడ్ ట్యాంకులు, పంపింగ్ మెయిన్ పైపుల నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. పురపాలక సంఘం వారి అమృత నిధుల నుంచి ఈ పంపింగ్ స్కీంకు నిధులు కేటాయించారు. వీటికి టెండర్లు పూర్తి కావాల్సి ఉంది.

రంగులతో తీర్చిదిద్దుతున్న గృహ సముదాయాలు

త్వరితగతిన పూర్తి చేస్తే మేలు

ఇప్పటికే గత ప్రభుత్వ నిర్వాకంతో లబ్ధిదారుల పేర్లతో రుణాలు తీసుకోవడంతో వారికి బ్యాంకుల నుంచి ఈఎంఐలు కట్టాలని నోటీసులు రావడం, వారి సిబిల్ స్కోర్ పడిపోవడం, వారంతా పలు మార్లు అధికారులకు, నాయకులకు మొరపెట్టుకోవడం జరుగుతోంది. ఎంత త్వరగా తమకు ఇళ్లు కేటాయిస్తే అంత వేగంగా తమ సమస్యలు తీరతాయని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం చొరవచూపి కొంతమేర నిధుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభించడంతో పాటు అవసరమైన విధానపరమైన నిర్ణయాలు కూడా తీసుకుంటోంది. ఈ మేరకు చేపట్టిన పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ప్రకటన విడుదల

కార్యక్రమంలో ఎన్నికల అధికారి నాగార్జునరావు, ఎన్జీవోలు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ తాలుకా ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికలకు ఎన్నికల అధికారి వి.నాగార్జునరావు బుధవారం స్థానిక ఎన్జీవో అసోసియేషన్ హాలులో నోటిఫికేషన్ విడుదల చేశారు. డిసెంబర్ 11వ తేదీన నామపత్రాలు స్వీకరించి అదేరోజు అర్హులైన అభ్యర్థులను ప్రకటిస్తారు. డిసెంబర్ 18న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అధ్యక్షుడు, నాలుగు ఉపాధ్యక్షులు, మహిళా ఉపాధ్యక్షురాలు, కార్యదర్శి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, నాలుగు జాయింట్ కార్యదర్శులు, మహిళా జాయింట్ కార్యదర్శి, కోశాధికారి, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ పోస్టు కలిపి 16 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. డిసెంబర్ 7వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. పోటీ చేసే అభ్యర్థులు రూ.300 నామినేషన్ ఫీజు చెల్లించాలని కోరారు. సహాయ ఎన్నికల అధికారిగా విజయవాడ నగర ఎన్జీవో సంఘ అధ్యక్షుడు రాజశేఖర్, ఎన్నికల పరిశీలకుడు పశ్చిమ కృష్ణ సహా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే: ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కంచికచర్ల తాలూకా యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారి(ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్-పశ్చిమ కృష్ణా కార్యదర్శి) దిలీప్‌కుమార్ బుధవారం విడుదల చేసినట్లు కంచికచర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. ఈ నెల 27న ఓటర్ల జాబితా పబ్లిష్ చేయనున్నట్లు తెలిపారు. డిసెంబరు 11న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనిట్ అధ్యక్షుడు, అసోసియేట్ అధ్యక్షుడితో సహా మొత్తం 11 స్థానాలకు ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

గుమ్మడిదురులో ఉచిత వైద్య సేవలు

మందులు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త వెంకట నరసింహారావు, బాలాజీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: గుమ్మడిదురు గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 730 మందికి ఉచిత వైద్య సేవలందించారు. పలువురికి సాధారణ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 358 మందికి నేత్ర పరీక్షలు చేయగా.. వీరిలో 200 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు. వీరికి త్వరలో ఉచితంగా పంపిణీ చేస్తామని సంస్థ సమన్వయకర్త కట్టా వెంకట నరసింహారావు తెలిపారు. మరో 80 మందికి శస్త్రచికిత్సలు చేయాలని, వీరికి విజయవాడలోని శంకర్ నేత్రాలయంలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మునేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ, మాజీ ఛైర్మన్ యార్లగడ్డ విశ్వనాథం, తెదేపా అధ్యక్షుడు కంచేటి రాంబాబు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఒక్కో మొక్క నాటాలి

మాక్ అసెంబ్లీలో విద్యార్థిని పావని

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మాక్ అసెంబ్లీలో పెనుగంచిప్రోలులోని కాకాని వెంకటరత్నం జడ్పీ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని రేగండ్ల పావని ప్రత్యేకంగా మాట్లాడి అందరినీ ఆకర్షించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం మాక్ అసెంబ్లీని బుధవారం నిర్వహించింది. పర్యావరణ పరిరక్షణ అంశంపై పావని మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. రాష్ట్రంలో ఏడాదికి 70 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక్క మొక్క నాటినా.. ఏడాదికి 70 లక్షల మొక్కలు నాటవచ్చని తెలిపారు. ప్రధానోపాధ్యాయిని జలజ, ఉపాధ్యాయులు, మాజీ సర్పంచి జిల్లేపల్లి సుధీర్‌బాబు విద్యార్థినికి అభినందనలు చెప్పారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి చంద్రబాబు కృషి

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు తెలిపారు. నందిగామలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెనుగొండను వాసవి పెనుగొండగా మార్చినందుకు సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి కోటేశ్వరరావు, పబ్బతి నరేంద్ర, చల్లా గాంధీ, పబ్బతి జనార్దనరావు, ఆర్యవైశ్య ప్రతినిధులు పారేపల్లి జనార్దన్, పులిపాటి వెంకటేశ్వరరావు, కేతేపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరల చట్టం అమలుకు డిమాండ్

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు విమర్శించారు. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం రైతులు, కార్మికుల సమస్యలపై నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9న రైతు సంఘాలకు కేంద్రం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదన్నారు. పంటలకు మద్దతు ధరల చట్టం కోసం రైతులు, రుణ విముక్తి కోసం వ్యవసాయ కార్మికులు సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యమాలు చేసిందని చెప్పారు. నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు చిరుమామిళ్ల హనుమంతురావు, కటారపు గోపాల్, చనుమోలు సైదులు, తుమ్మల నాగేశ్వరరావు, ఏడుకొండలు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

బాలురు వాహనాలు నడపడం నేరం

వీరులపాడు, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవడమేకాకుండా ఎదుటివారిని కూడా ప్రమాదంలోకి నెడతారని ఎస్సై అభిమన్యు విద్యార్థులకు సూచించారు. వీరులపాడు వాసిరెడ్డి హనుమయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. గంజాయి, మద్యం, గుట్కా జోలికెళ్లొద్దని సూచించారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

అల్లూరు(వీరులపాడు), న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన మండల పరిధి అల్లూరులో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఎం.రామకృష్ణ ప్రసాద్ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఫ్రిడ్జ్, మిక్సీ, ఇతర వస్తువులు కాలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో రామకృష్ణ ప్రసాద్ తల్లి రుక్మిణి, తండ్రి, భార్య, ఇద్దరు పిల్లలు ఇంట్లోనే ఉన్నారు. దట్టంగా పొగలు రావడంతో ఇంటి నుంచి బయటకు వచ్చారు. రుక్మిణి ఒక్కసారిగా భయాందోళనకు గురై కొద్దిసేపు స్పృహతప్పినట్లు స్థానికులు తెలిపారు. సుమారు రూ.70 వేలు వరకు ఆస్తి నష్టం సంభవించిందని కంచికచర్ల అగ్నిమాపక అధికారి శివారెడ్డి తెలిపారు.

జగ్గయ్యపేట: విద్యార్థులకు ఎమ్మెల్యే తాతయ్య అభినందన

నందిగామ: పురపాలక కార్యాలయంలో..

పెద్దాపురంలో విగ్రహం వద్ద ఎమ్మెల్యే సౌమ్య

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు, అధికారులు నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే బృందం

చందాపురంలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆడ పిల్లల రక్షణకు ప్రభుత్వం చర్యలు

నందిగామ, న్యూస్‌టుడే: ఆడ పిల్లల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్థానిక సీడీపీవో లక్ష్మీభార్గవి తెలిపారు. స్థానిక బాబూజగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో బుధవారం ఐడీసీఎస్ ఆధ్వర్యంలో 'భేటీ బచావో.. భేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను దత్తత తీసుకోవడం, వారి ఆలనాపాలనా గురించి వైద్యారోగ్య శాఖ, మహిళా పోలీసులు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పీడీఎస్ ఉప తహసీల్దారు రామ్మూర్తిరెడ్డి, విజయ వాహిని ఛారిటబుల్ ట్రస్ట్ డీపీవో శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



"స్వయంభూ వల్మీకోద్భవ"
శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
తిరుమలగిరి, జగ్గయ్యపేట మం., ఎన్టీఆర్ జిల్లా

టెండరు ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానమునకు చెందిన కొండ క్రింద వున్న 12 షాపుల యందు వ్యాపారము చేసుకొను లైసెన్సు హక్కులు ది. 1-1-2026 నుండి 31-12-2026 వరకు వేలం ది. 06-12-2025 తేదీన దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడును. షాపు 1కి రూ. 20,000/-లు దరావత్తు, ప్రతి షాపుకు విడివిడిగా వేలం నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయం ఫోన్ నెం. 97017 85258, 94916 99726నందు సంప్రదించగలరు.

ఛైర్మన్ & ధర్మకర్తల మండలి
స్థలం: తిరుమలగిరి, ది: 26-11-2025 సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

(c) eenadu

విజయవాడ పశ్చిమ

స్వాములకు అన్నదానం అభినందనీయం

భవానీపురం, న్యూస్‌టుడే: మాల ధరించిన స్వాములకు అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమం అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూనా రాంజీ పేర్కొన్నారు. గొల్లపూడి అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఉపకులపతి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు మూడు వేల మందికి అన్నదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులను అభినందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గెల్లి మోహనరావు, అన్నదాన కమిటీ అధ్యక్షుడు టి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

క్లినిక్‌లకు ధ్రువీకరణ తప్పనిసరి

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో ఏర్పాటైన ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సెంటర్, క్లినిక్‌ల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తనిఖీ చేసే సందర్భాల్లో ధ్రువీకరణ పత్రం ఉండాలని పేర్కొన్నారు. సదరు ధ్రువీకరణ పత్రం లేకపోతే ఆయా క్లినిక్‌లను, సెంటర్లను మూసివేస్తామని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

★ విద్యాధరపురం చెరువు సెంటర్ టీస్టాల్ మురుగు కాలువలో పూడిక పేరుకుని తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లారు. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? పాతరాజరాజేశ్వరీపేట ప్రధాన రహదారి మార్గం వెంట మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - **సత్యవతి, స్థానికురాలు** ✔ పూడిక తీయిస్తాం. - **రంగారావు, స్థానిక శానిటరీ అధికారి**

? సామారంగం చౌకీ రామాలయం వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుని తీవ్ర దుర్వాసన వస్తోంది. - **రామలక్ష్మి, స్థానికురాలు** ✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అక్కడ విద్యార్థి... ఇక్కడ గురువు

- ట్యూషన్లు చెబుతున్న విద్యార్థినులు
- కుటుంబానికి ఆసరా

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వారంతా పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థినులు. తల్లిదండ్రులు వివిధ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తారు. అయితే వీరికి మాత్రం చదువే ప్రాణం. తాము శ్రద్ధగా చదివి ఉద్యోగం సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలనేది వారి ఆకాంక్ష. అందుకు అనుగుణంగా కళాశాల అవగానే ఇంటి వద్ద ట్యూషన్లు చెబుతూ నెలవారీగా కొంత ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. కొంత చదువుకోవడానికి ఖర్చు చేసి.. మిగిలింది కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇలా ఒక చోట విద్యార్థినిగా నేర్చుకుంటూ... మరోచోట గురువుగా నేర్పిస్తున్నారు... నగరంలోని సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు.

నెలకు రూ. 8 వేల ఆదాయం

మాది మధ్య తరగతి కుటుంబం. వన్‌టౌన్‌లో నివాసం ఉంటున్నాం. మా తండ్రి ఆటోడ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నారు. తల్లి ఇంటి వద్దే ఉంటుంది. ఇంటితో పాటు నా చదువుకు అన్నీ నాన్నే సమకూర్చాలి. మరోవైపు ఖర్చులు పెరిగి భారంగా మారాయి. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నుంచి ట్యూషన్లు చెబుతున్నా. ప్రారంభంలో నెలకు రూ.వెయ్యి వరకు వచ్చేవి. పిల్లలు పెరగడం వల్ల ప్రస్తుతం నెలకు రూ.8 వేలు వస్తోంది. వీటి వల్ల బోధన నైపుణ్యాలు మెరుగుపడ్డాయి. ప్రాంగణ ఎంపికల్లో డేటా ఎనలిస్ట్ కావాలనేది లక్ష్యం.

- రసూల్‌బి, బీబీఏ తృతీయ సంవత్సరం

చదువుకు ఇబ్బంది లేదు

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మంచి ఉద్యోగం సాధించాలనేది లక్ష్యం. అందుకు అనుగుణంగా సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదువుతున్నా. తండ్రి కారు మెకానిక్. తల్లి ఇంటి వద్ద ఉంటుంది. కనీసం నా పరీక్షలు, కళాశాలల ఫీజులకు ఉపయోగ పడతాయని కొంత కాలం నుంచి ట్యూషన్లు ప్రారంభించాను. నెలకు రూ.4 వేలు వస్తోంది. వాటితో చదువు ఇబ్బంది లేకుండా కొనసాగుతోంది.

- ఎస్.దివ్యశ్రీ, బీబీఏ ద్వితీయ సంవత్సరం

ఆర్థిక అవసరాలు తీరుతున్నాయ్

మధ్య తరగతి కుటుంబం వల్ల కొంత ఆదాయాన్ని సంపాదించుకోవడానికి ట్యూషన్లు నిర్వహిస్తున్నా. వీటి వల్ల ఆదాయంతో పాటు కింది తరగతుల పాఠ్యాంశాలు బోధించడం వల్ల నాలెడ్జి పెరుగుతోంది. ఇంటి ఖర్చులకు నా ఆదాయం ఉపయోగపడుతోంది.

- ఎస్.సాయి అనిత, బీఎస్సీ విద్యార్థిని తృతీయ సంవత్సరం

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి..

విజేతలతో పాఠశాల హెచ్‌ఎం హనుమంతరావు, ఉపాధ్యాయులు తదితరులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ కొత్తపేట తెలప్రోలు రాజా హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఎల్.కల్యాణ్(9వ తరగతి) బి.రమణమ్మ దివ్య(10తరగతి), పి.నాని చరణ్(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి బహుమతులను సాధించారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.హనుమంతరావు, ఉపాధ్యాయులు జి.జయలక్ష్మి, టి.వి.ఎస్ మురళీకృష్ణ, పి.పద్మ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఆధునిక సాంకేతికత వినియోగించుకోవాలి

ల్యాబ్ పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, హెచ్.ఎం. రవికుమార్ తదితరులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. లేబరుకాలనీలోని జీఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్లో సుజనా ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ సంయుక్తం ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ఏఐ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. డిజిటల్ ల్యాబ్ ద్వారా నిర్వాహకులు అందిస్తున్న విజ్ఞానాన్ని ఎంతవరకు విద్యార్థులు అందిపుచ్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

29న కేబీఎన్‌లో జాతీయ సదస్సు

గోడ ప్రతుల ఆవిష్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: యూజీసీ సహకారంతో ఉమెన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు కేబీఎన్ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం కళాశాల కార్యాలయంలో గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 'ఎక్స్ ఫ్లోరింగ్ జండర్ ఐడెంటిటీ అండ్ సోషల్ ఛేంజ్ టూ ఉమెన్ స్టడీస్' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. ఈ సదస్సులో పలు విశ్వవిద్యాలయాల నుంచి ప్రముఖులు పాల్గొని పత్రాలు సమర్పిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఏవో వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

టైపు పరీక్షలు ఒక్క రోజుకు పరిమితం తగదు

చిట్టినగర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతి 6 నెలలకు నిర్వహించే టైపు పరీక్షలు ఒక్క రోజుకు కుదించడం తగదని టి విజయవాడ కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.కృష్ణ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను రోజుకు 4 బ్యాచ్‌లు చొప్పున 2 రోజులకు 8 బ్యాచ్‌లు నిర్వహించే వారని తెలిపారు. ఒకరోజుకు పరిమితం చేయడం వల్ల టైపు మిషన్లు కొరత, సమయం కూడా సరిపోదన్నారు. విద్యార్థులపై ఒత్తిడి పెరిగి తప్పులు చేయడానికి అవకాశం ఉందన్నారు. తద్వారా పరీక్షల ఫలితం దానికి ఆస్కారం కల్పించినట్లు భావిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 400కు పైగా టైపు ఇన్‌స్టిట్యూట్‌లు స్వయం ఉపాధిగా ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి ఎప్పటి మాదిరిగానే టైపు పరీక్షలు 2 రోజులు నిర్వహించాలని కోరుతున్నట్లు తెలిపారు.

నిత్యాన్నదానం, వేద పరిరక్షణలకు విరాళాలు

దాతలు సుబ్బారావు, రాజేంద్రప్రసాద్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం సూపరింటెండెంట్ సత్యనారాయణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి గుంటూరు జిల్లా వెనిగళ్లపాలెంకు చెందిన ఉలవలపల్లి సుబ్బారావు రూ.లక్ష, వేదపరిరక్షణ పథకానికి విజయవాడ వన్‌టౌన్ ప్రాంతానికి చెందిన వి.రాజేంద్ర ప్రసాద్ దంపతులు రూ.1,11,116 విరాళాలను వేర్వేరుగా బుధవారం అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం సూపరింటెండెంట్ డి.వి.వి. సత్యనారాయణ వారికి విరాళం రసీదులతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

కనులపండువగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

క్రతువులో పాల్గొన్న దుర్గగుడి ఛైర్మన్ రాధాకృష్ణ దంపతులు, ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై స్కంద షష్ఠి పురస్కరించుకుని సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని కనుల పండువగా బుధవారం నిర్వహించారు. శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల ఉత్సవమూర్తులను కల్యాణమూర్తులుగా అలంకరించారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు, ఈవో శీనానాయక్‌తో రుత్వికులు పూజ చేయించారు. కల్యాణంలో పాల్గొన్న ఉభయదాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు.

దీక్షల విరమణలో భక్తుల భద్రతకు ప్రాధాన్యం

సీతమ్మవారి పాదాల ఘాట్‌ను పరిశీలిస్తున్న శ్రీధర్, సీఐలు గురుప్రకాష్, ఉమామహేశ్వరరావు, నాగరాజు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లలో భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ తెలిపారు. భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లలో భాగంగా పోలీసులు, దుర్గగుడి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఘాట్ వద్ద పరిస్థితి బుధవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలి వచ్చే భవానీ భక్తులు గిరిప్రదక్షిణ చేసిన తర్వాత తలనీలాలు సమర్పించి ఘాట్ వద్ద పవిత్రస్నానాలు చేస్తారన్నారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. ఎమ్మెల్యే సుజనాచౌదరి ఆదేశాల మేరకు కూటమి నాయకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. దీనిపై కార్యక్రమంలో దుర్గగుడి డీఈ రవీంద్ర, ఏఈ మస్తాన్ పాల్గొన్నారు.

వైభవంగా స్కంద షష్ఠి వేడుకలు

ఆంజనేయవాగు ఆలయంలో ప్రత్యేక అలంకారంలో స్వామి

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లోని పలు ఆలయాల్లో బుధవారం స్కంద షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయవాగు సెంటర్‌లోని వీరాంజనేయస్వామి దేవస్థానంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి ఆలయ అర్చకుడు విస్సకోట శ్రీనివాసశర్మ శాస్త్రోక్తంగా పసుపు, గంధం, విభూది, వివిధ పండ్ల రసాలతో అభిషేకాలు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వై.సీతారామయ్య తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ★ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

అధ్వానంగా లేబరుకాలనీ పారిశుద్ధ్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే

పిచ్చిమొక్కలు పెరిగి ఇలా..

లేబరుకాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. కల్వర్టులు, కాలువల పేరుతో రూ.లక్షలు ఖర్చు పెట్టిన ప్రయోజనం ఉండడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే నీరు ఆవాసాల్లోకి వస్తోంది. నలభై ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థపైన కాలనీ వాసులు ఆధార పడాల్సిన పరిస్థితి. కాలనీలో జీర్ణావస్థకు చేరిన 48 క్వార్టర్ల గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడంతో ప్రమాదకర స్థితిలో వాటిలోనే 40 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇటీవల తుపాను ప్రభావం తీవ్రంగా ఉండడంతో ఇళ్లు ఖాళీ చేసి సురక్షిత స్థానాలకు వెళ్లమని కార్మిక శాఖ, కార్పొరేషన్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ప్రత్యామ్నాయం చూపకుండా ఖాళీ ఎలా చేస్తామని బాధిత కుటుంబాలు అడిగే ప్రశ్నలకు సమాధానం కరవైంది. కాలనీలో పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా దోమల ఉధృతి పెరిగి రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగు పరిచేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కాలం చెల్లిన బస్సులతో తిప్పలు..!

నిలిచిన సిటీ బస్సు నెడుతున్న ప్రయాణికులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కాలం చెల్లిన వాహనాలను రోడ్డు మీద నడిపితే యజమానికి జరిమానా విధిస్తారు. కాని వందల సంఖ్యలో ప్రయాణికులను చేరవేసే ఆర్టీసీ బస్సు విషయంలో సరైన తనిఖీలు లేకపోవడంతో యథేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నాయి. కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులు నడపడంతో పర్యావరణ సమస్యలతోపాటు సాంకేతిక సమస్యలు, ట్రాఫిక్ ఇబ్బందులు నిత్యం తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులుక్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ప్రయాణికులకు సమస్యలు తెస్తున్నాయి. ★ గట్టువెనక ప్రాంతంలో 5 యూ నెంబరు ఆర్టీసీ బస్సు రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. ఆగిన బస్సును ప్రయాణికులు, ముఠా కార్మికులు కొంత దూరం నెట్టిన తర్వాత స్టార్ట్ అయ్యింది. ★ సంబంధిత అధికారులు గ్యారేజీ నుంచి వచ్చిన ప్రతి ఆర్టీసీ బస్సును పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయకుండా రోడ్డు మీదకు తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డులపై నిర్లక్ష్యం..!

భవానీపురం పోలీసుస్టేషన్ పరిధిలోని పలు రహదారుల వెంట ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు అధ్వానంగా మారాయి. మలుపులు, పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వాటి లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. బోర్డులు పడిపోవడం, తుప్పు పట్టి పాడైన పట్టించుకోకపోవడంతో రాకపోకల సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, భవానీపురం**

రహదారికి మరమ్మతులు

భవానీపురం క్రాంబ్వే రహదారికి నగరపాలక సంస్థ అధికారులు మరమ్మతులు చేయించారు. రహదారి పొడవునా అనేక చోట్ల గోతులు పడ్డాయి. దీంతో గత కొన్ని నెలలుగా వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు' లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ నేపథ్యంలో రహదారికి మరమ్మతులు చేయడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. **– న్యూస్‌టుడే, భవానీపురం**

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్

ప్రతులు దహనం చేస్తున్న కార్మికులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 50వ డివిజన్‌లోని గొల్లపాలెంగట్టు ప్రాంతంలో కార్మిక సంఘాల పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక వర్గాలను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. లేబరు కోడ్‌లకు సంబంధించిన ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు పోరాట పటిమతో సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం రద్దు చేయడం దారుణమని చెప్పారు. కాంట్రాక్టు, ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేసే విధానాలకు చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఇ.వి.నారాయణ, ఉపాధ్యక్షులు కరీముల్లా, నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మాక్ అసెంబ్లీలో స్పీకర్‌గా దీపక్, మాట్లాడుతున్న హర్ష

చిట్టినగర్, న్యూస్‌టుడే: రాజకీయాల్లోకి యువత వచ్చినప్పుడే మంచి ప్రభుత్వాలు వస్తాయని, తద్వారా అభివృద్ధి శరవేగంగా సాగుతుందని రాకేష్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కేఎల్‌రావునగర్, సిండికేటు బ్యాంకు కాలనీలోని రాకేష్ పాఠశాలలో బుధవారం మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నెముక అని, కాని అలాంటి వారు రాజకీయాల్లోకి అతి తక్కువ మంది వస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే తమ పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించి వారికి రాజకీయాలు, పాలనపై పూర్తి స్థాయి అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం, పాలనా తీరు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పరిశ్రమలు స్థాపన, తుపాన్లు, వరద వంటి విపత్తులు వచ్చినప్పుడు ఎలా స్పందించాలి వంటి అంశాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉంటే భవిష్యత్తులో రాణించవచ్చని చెప్పారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతల వేషధారణలో విద్యార్థుల సంభాషణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రేణుకాదేవి, ఉపాధ్యాయులు షకీలా, మమత పాల్గొన్నారు.

కూరపాటి పాఠశాలలో విద్యార్థులు ప్రిన్సిపల్, తదితరులు

లేబరుకాలనీలో..

డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

ప్రజాస్వామ్య దేశాలకు భారత రాజ్యాంగం ఆదర్శం

భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో..



మాట్లాడుతున్న డీఆర్‌ఎం మోహిత్ సోనాకియా

అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో..

విజయవాడ వన్‌టౌన్, విద్యాధరపురం, భవానీపురం, విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలోని పలు చోట్ల భారత రాజ్యాంగం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ★ కొత్తపేట కూరపాటి చంద్రశేఖర్‌రావు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు కుమార్ శివసాయి ప్రథమ, త్రిష జైన్ ద్వితీయ, ఖుషి భాటి తృతీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కూరపాటి చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. ★ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డీఎంహెచ్‌వో సుహాసిని పాల్గొని బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ★ లేబరుకాలనీలోని జీఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్లో జీఎన్‌ఆర్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ఆధ్వర్యంలో.. ★ భవానీపురంలోని పశ్చిమ తహసీల్దారు కార్యాలయంలో ఉద్యోగులతో తహసీల్దారు ఇంతియాజ్ ప్రతిజ్ఞ చేయించారు. డీటీలు రిబ్కారాణి, విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో సత్తా

పతకాలు, ప్రశంసా పత్రాలతో స్మృతి హర్షిక

చిట్టినగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో నగరపాలక సంస్థకు చెందిన కేఎల్‌రావు నగర్ స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థిని ఈతలో సత్తా చాటి పతకాలు సాధించినట్లు శిక్షకుడు రఫీ బుధవారం తెలిపారు. ఈనెల 22, 23 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన సౌత్‌జోన్ రాష్ట్రస్థాయి పోటీల్లో 9వ తరగతి చదువుతున్న బాలిక ఎన్. స్మృతి హర్షిక 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగంలో కాంస్య పతకం, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో రజత పతకం సాధించినట్లు వివరించారు. బాలికను నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగం, స్విమ్మింగ్ సంఘం సభ్యులు అభినందించారు.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం: భార్య అదృశ్యమైన ఘటనపై కేసు నమోదైంది. గొల్లపూడిలో కర్రి నర్సిరెడ్డి భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల దంపతుల మధ్య గొడవ జరిగింది. ఈ నెల 25న కూడా గొడవ జరగడంతో ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో నర్సిరెడ్డి భవానీపురం పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనం చోరీపై.. భవానీపురం మసీదువీధిలో నాగ శివకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఇటీవల ఇంటి ముందు ద్విచక్ర వాహనం నిలిపి నిద్రపోయారు. మరుసటి రోజు ఉదయం చూడగా.. కనిపించలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేశారు.

ఏజీఎస్‌కు ఘన స్వాగతం

భరణి భానుప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడలో గురువారం జరగనున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ సహాయ ప్రధాన కార్యదర్శి భరణి భానుప్రసాద్‌కు బుధవారం రాత్రి విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. సంఘ్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు, కొయ్య రమణారెడ్డి, వి.బాలాజీ, శరత్‌చంద్ర, శ్రీనివాసరావు, మహేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలికారు.

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
విజయవాడ లో



డా రాఘవేంద్ర బాబు వై
MBBS, MS, MCh
సీనియర్ అడల్ట్ కన్సల్టెంట్,
పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ & HPB సర్జన్
అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్.
28 నవంబర్ 2025 | 10:30 AM - 3 PM
కోనాక్ డయాగ్నస్టిక్ (ఎండో కేర్ హాస్పిటల్)
దోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
• పిల్లలు / పెద్దలకు కాలేయ మార్పిడి
• మరణించిన దాత కాలేయ మార్పిడి
• కాంప్లెక్స్ లివర్ & పిత్తాశయం క్యాన్సర్
• ఫంక్షనల్ లివర్ వాల్యూమెట్రీ
• మోనోసెగ్మెంట్ లివర్ గ్రాఫ్ట్స్
• దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు
అపాయింట్మెంట్ కొరకు: +91 8341059232

(c) eenadu

విజయవాడ మధ్య

దంత సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

పేద విద్యార్థులకు ఉచిత వైద్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 'ఈనాడు' సంస్థ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని వేముల ఛారిటీస్ ఛైర్మన్, బీజేపీ మాజీ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం సీతన్నపేటలోని సందక పరుశురాములు పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. వేముల ఛారిటీస్, వేద ట్రస్టు సహకారంతో శిబిరం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. దంత వైద్యుడు అశోక్‌వర్ధన్ విద్యార్థులకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. సైకాలజిస్ట్ శేషసాయి ప్రత్యేక అవసరాల విద్యార్థులతో మాట్లాడారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విద్యార్థులందరికీ బ్రష్, పేస్టు, టంగ్‌క్లీనర్‌లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు డి.అమృతమేరి, వేద ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ శిరీషారాణి, వేముల ఛారిటీస్ సభ్యులు చలువాది వంశీకృష్ణ, ఎం.చలమయ్య, ఉపాధ్యాయులు కె.దివ్యసాయి, కె.వెంకటసుధ, జె.కుమార్, మధు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికను పరీక్షిస్తున్న వైద్యుడు అశోక్‌వర్ధన్. వేదికపై హజరత్తయ్య గుప్తా తదితరులు

ఈనాడు మీతోడు

క్రీడా ప్రతిభ.. బంగారు భవిత

ఎస్సార్ఆర్ విద్యార్థినుల సత్తా

మాచవరంలోని ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ విద్యనభ్యసిస్తూ పలువురు క్రీడల్లో రాణిస్తున్నారు. క్రాస్ కంట్రీ రేస్, మారథాన్, వాలీబాల్, తైక్వాండో, నెట్‌బాల్ తదితర అంశాల్లో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడి బహుమతులు సొంతం చేసుకుంటున్నారు. ఒకవైపు చదువుకుంటూనే మరోవైపు క్రీడల్లో ప్రతిభచాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

జాతీయ క్రాస్ కంట్రీ రేస్‌లో మెరవాలని..

కేసరపల్లికి చెందిన ఉల్లింగల శ్రీను, జయకుమారి దంపతుల కుమార్తె **హన్నా..** మాచవరంలో ఎమ్మెస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జాతీయ క్రాస్ కంట్రీ పోటీల్లో పతకం సాధించాలనే దిశగా శ్రమిస్తోంది. గన్నవరంలో పాఠశాల విద్యనభ్యసించే రోజుల్లో మిడిల్ డిస్టెన్స్ (400మీ.లు, 800మీ.లు)లో సాధన చేసింది. జిల్లా స్థాయిలో పలు పతకాలు కైవసం చేసుకుంది. డిగ్రీలో ఎన్‌సీసీ 'సి' సర్టిఫికెట్ పొందింది. క్రాస్ కంట్రీపై దృష్టిసారించింది. ఉయ్యూరులో జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో తలపడి 800మీ., 1500మీ.ల పరుగులో కాంస్య పతకాలు కైవసం చేసుకుంది. గత ఏడాది ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీలో ప్రవేశించింది. గుంటూరులోని ఏఎన్‌యూ ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. 10కి.మీ.ల పరుగు, 3,000మీ.ల స్టీపుల్ చేజ్‌లో కాంస్య పతకాలు గెలిచింది. ఇటీవల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించిన 5కి.మీ. క్రాస్ కంట్రీ రేస్‌లో రజత పతకం, రూ.7వేల నగదు బహుమతి అందుకుంది. జాతీయ పోటీల్లో మెరవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలని..

ఆటోనగర్‌కు చెందిన యన్నం రాంబాబు, కనకదుర్గ దంపతుల కుమార్తె **హారిక..** ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంకాం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో వాలీబాల్‌పై ఆసక్తి పెంచుకుంది. కోచ్ అంజనేయులు పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంది. సబ్ జూనియర్, జూనియర్, యూత్, సీనియర్స్ కేటగిరీల్లో పలు రాష్ట్ర స్థాయి బహుమతులు గెలుపొందింది. జాతీయ జూనియర్, యూత్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. డిగ్రీలో ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాలీబాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల పోటీల్లో కళాశాల జట్టు విజయం సాధించడానికి కృషి చేసింది. చెన్నైలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, కేరళ రాష్ట్రంలోని ఎంజీయూలో జరిగిన సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీల్లో స్పైకర్‌గా రాణించింది. అలాగే తైక్వాండో, నెట్‌బాల్‌లోనూ ప్రావీణ్యం సాధించింది. వర్సిటీ అంతర్ కళాశాలల తైక్వాండో పోటీల్లో 65 కేజీల కేటగిరీలో తలపడి పసిడి పతకం గెలిచి, వర్సిటీ జట్టులో స్థానం సాధించింది. నెట్‌బాల్‌లోనూ విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. కేరళ రాష్ట్రంలోని కన్నూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఆలిండియా అంతర్ వర్సిటీ పోటీల్లో గోల్ షూటర్‌గా తలపడింది. భవిష్యత్తులో మంచి క్రీడాకారిణిగా రాణించి ఉద్యోగం సాధించాలనే లక్ష్యంగా కృషి చేస్తోంది.

క్రీస్తు జననంతో ప్రపంచానికి వెలుగులు

పాయకాపురం: క్రీస్తు జననంతో ప్రపంచానికి వెలుగులని.. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆలిండియా బీసీటీసీ జనరల్ సెక్రటరీ రెవ.మంగలపూడి జోసెఫ్ అన్నారు. పాయకాపురంలోని వైఎస్సార్ కాలనీలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు జననం సర్వమానవాళి పాప పరిహార నిమిత్తం జరిగిందని చెప్పారు. ఆయన పుట్టుక ముందు.. తర్వాత ప్రపంచంలో చాలా మార్పులు సంభవించాయని వివరించారు. కేకు కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో ఆలపర్తి రాజేంద్రప్రసాద్, రెవ. ఇస్సాకు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న జోసెఫ్ తదితరులు

అలరించిన శాస్త్రీయ సంగీతం

గీతాలు ఆలపిస్తున్న కుమారి శ్రీకాంత్

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో సద్గురు సంగీత సభ 32వ వార్షికోత్సవాలు బుధవారం కొనసాగాయి. మూడో రోజు కార్యక్రమంలో కుమారి శ్రీకాంత్ గాత్ర కచేరి శ్రోతలను మంత్రముగ్ధులను చేసింది. సరసీ రుహాసన, సామగాన లోలే, శశి వదనా, చెంతనే సదా, మధ్యమావతి రాగాలాపన తదితరాలు ఆలపించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకున్నారు. వయోలిన్‌తో ఆర్.దినకర్, మృదంగంతో బి.వి.ఎస్.ప్రసాద్, ఘటంతో కె.వి.రామకృష్ణ చక్కని సహకారం అందించారు. సంస్థ కార్యదర్శి పోపూరి గౌరీనాథ్, సహాయ కార్యదర్శి జె.ఎస్.ఎస్.ప్రసాద్ శర్మలు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యక్షుడు బి.హరిప్రసాద్, కోశాధికారి వి.ఆర్.సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపన్యాసాలు

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న మనోహరం

అజిత్‌సింగ్‌నగర్: స్థానిక వాంబేకాలనీలోని జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని.. వివిధ కోణాల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారు. చక్కటి ఉపన్యాసాలు ఇచ్చి ఆకట్టుకున్నారు. 9వ తరగతికి చెందిన పి.మౌనిక, ఎం.నవీన జ్యోతి, పి.గీతికలు వరుసగా తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. ప్రధానోపాధ్యాయుడు డి.మనోహరమ్, ఉపాధ్యాయురాలు టి.సుమలత.. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని లతారెడ్డి

చుట్టుగుంట, న్యూస్‌టుడే : చుట్టుగుంట మారుతీనగర్‌లోని నోబుల్ కిడ్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ప్రసంగం పోటీలో పాల్గొని సత్తా చాటారు. సెల్ ఫోన్ వినియోగం కలిగే నష్టాలను చక్కగా వివరించారు. సి.హెచ్.దేదీప్యరెడ్డి, ఎస్.కె.అమీన మెహతాబ్, కె.మోక్ష చంద్రిక తొలి మూడు స్థానాల్లో గెలుపొందారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని ఎ.లతారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇన్‌ఛార్జి టి.లతా శ్రీవిద్య పాల్గొన్నారు.

త్వరలో ఆర్‌యూబీ.. ఆర్వోబీలకు టెండర్లు

చర్చిస్తున్న ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లో ఆమోదం పొందిన ఆర్‌యూబీ, ఆర్వోబీలకు మూడు నెలల్లో టెండర్లు పిలవనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. బుధవారం గుణదల, ఎర్రకట్ట బ్రిడ్జి, న్యూరాజరాజేశ్వరిపేటలోని రైల్వే గేటు ప్రాంతాలను ఎంపీతోపాటు ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, రెవెన్యూ, రైల్వే అధికారులు, ప్రత్తిపాటి శ్రీధర్ పరిశీలించారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా పరిష్కారంకాని గుణదల ఆర్‌యూబీ సమస్యకు మోక్షం లభించనుందన్నారు. ఎల్.సి. నంబర్లు 8, 316, 1ఈ ఆర్‌యూబీ, ఆర్వోబీలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. 1ఈ న్యూరాజరాజేశ్వరి పేట- పాత రాజేశ్వరిపేట మధ్య రెండు లైన్ల ఆర్‌యూబీగా, ఎర్రకట్ట బ్రిడ్జి వద్ద నాలుగు లైన్ల ఆర్‌యూబీ రానున్నట్లు తెలిపారు. పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీలు, రైల్వే లైన్లు అధికంగా ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ఆ సమస్యలను తొలగించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్మృతివనంలో జైభీమ్‌రావు భారత్ పార్టీ శ్రేణులు

కేవీపీఎస్, దళిత, గిరిజన ప్రజా సంఘాల నాయకులు..

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సూర్యారావుపేట: నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్మృతివనంలో బుధవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం నుంచి స్మృతివనం వరకు నాయకులు ప్రదర్శన నిర్వహించారు. జగన్ ఉన్న కోపంతో కూటమి ప్రభుత్వం స్మృతివనం నిర్వహణను గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. మాజీ మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. టీజేఆర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ.. లులు మీద ఉన్న శ్రద్ధ అంబేడ్కర్ స్మృతివనంపై లేదన్నారు. మొండితోక జగన్మోహన్‌రావు, లేళ్ల అప్పిరెడ్డి, వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, నల్లగట్ల స్వామిదాసు, నందిగం సురేష్ పాల్గొన్నారు. ☛ స్వరాజ్య మైదానం అంగడి మైదానంగా మార్చారని జైభీమ్‌రావు భారత్ పార్టీ అధ్యక్షుడు జడ శ్రావణ్‌కుమార్ విమర్శించారు. దీన్ని ఒక విజ్ఞానకేంద్రంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం తరహాలో నిర్వహణ జరగాలని కోరారు. గిరిజన, దళిత విద్యలకు రక్షణ లేదంటూ ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ☛ భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని దళిత, గిరిజన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మల్లాప్ప డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు లేకుండా చేసే చర్యలను వ్యతిరేకించాలని ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు.

విజేతలకు బహుమతుల అందజేత

పాయకాపురం: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం, వ్యాస రచన విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వీటిల్లో విజేతలుగా నిలిచిన వారికి బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ పతకాలు, బహుమతులు అందజేశారు. ప్రతిభచాటిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ పీఠిక చదివి, అందరితో ప్రతిజ్ఞ చేయించారు. బాగా చదువుకుని మహనీయులు కావాలని, డా.బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని కోరారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈవో యు.వి.సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రతిభచాటిన విద్యార్థులతో కలెక్టర్ లక్ష్మీశ

ఆప్ నేత పాదయాత్ర

గాంధీనగర్, న్యూస్‌టుడే : దేశంలో అందరికీ సమాన హక్కులు ఇచ్చిన భారత రాజ్యాంగం మహత్తర గ్రంథమని ఆప్ నాయకుడు నేతి మహేశ్వరరావు అన్నారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం ఆయన విజయవాడలో పాదయాత్ర చేశారు. పేదలపై కఠిన చట్టాలు, బలవంతపు వసూలు.. రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు. తెదేపా ప్రభుత్వం రెడ్‌బుక్ పేరుతో పాలన సాగిస్తోందని విమర్శించారు. నగరంలో మూడు కిలో మీటర్లు యాత్ర చేసి.. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పర్వతనేని హరికృష్ణ, పరమేశ్వర్, సాయి ఏడుకొండలు, బి.నాగేశ్వరరావు, విజయవాడ తదితరులు పాల్గొన్నారు.

లక్షలు పోశారు.. ఏం లాభం?

సూర్యారావుపేట పొగాకు బ్యారెన్ వీధిలో భూగర్భ డ్రైనేజీ పొంగి పొర్లుతోంది. పైపులైన్లు పాతబడి పూడిపోవడంతో మురుగు పారడం లేదు. కాళేశ్వరరావురోడ్డులో ప్రధాన్యమిచ్చి పైపులైను వేస్తే.. ఈ సమస్య తీరుతుందని అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగా ఆరు నెలల క్రితం రూ.14.7 లక్షల ఖర్చుతో కాళేశ్వరరావురోడ్డులో పైపులైను వేశారు. అయినా భూగర్భడ్రైనేజీ సమస్య తీరలేదు. పొగాకు బ్యారెన్ వీధిలో మురుగు పొంగుతోంది. ఈ సమస్యకు ఎప్పుడు పరిష్కారం దొరుకుతుందోనని స్థానికులు ఎదురు చూస్తున్నారు. – న్యూస్‌టుడే, సూర్యారావుపేట

పొగాకు బ్యారెన్ వీధిలో పొంగుతున్న మురుగు

కూడలిలో అమ్మకాలా?

చుట్టుగుంట కూడలిలో తోపుడు బళ్లు పెట్టి పండ్ల అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొనుగోలుదారులు వాహనాలు ఆపితే.. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంటుంది. ఇక్కడే విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి కూడలిలో అమ్మకాలు జరపకుండా తగిన చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చుట్టుగుంట

బోర్డు పెట్టినా.. పట్టించుకోరా?

గవర్నర్‌పేట పోలవరపు వారి వీధిలో నిలిపిన ద్విచక్ర వాహనాలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్ కాంప్లెక్సుకు ఎదురుగా ఉన్న ఈ వీధిలో రెండు వైపులా నిలుపుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడి ఇళ్ల యజమానులు కారులో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వాహనాలు పెట్టొద్దని బోర్డులున్నా వాటి ఎదురుగానే నిలుపుతున్నారు. - న్యూస్‌టుడే, గవర్నర్‌పేట

నిరక్షరాస్యుల్లో అక్షర వెలుగులు

అజిత్‌సింగ్‌నగర్: రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఇందులో భాగంగా బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని పాఠశాలలో 'అక్షర ఆంధ్ర-ఉల్లాస్' కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నిరక్షరాస్యుల సర్వే ప్రకారం 15వేల మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు చెప్పారు. వీరికి బోధించడానికి 500 మంది అక్షర ఆంధ్ర వాలంటీర్లను నియమించారు. ప్రతి పది మందికి ఒక వాలంటీరును కేటాయించారు. అభ్యాసకుల సౌకర్యార్థం ఉదయం, రాత్రి తరగతులతో పాటు పాఠశాల విద్య, బ్యాంకింగ్, రవాణా, ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి జీవన నైపుణ్యాలు బోధించనున్నట్లు వెల్లడించారు. వయోజన మహిళలకు టైలరింగ్, చిన్న వ్యాపారాలు వంటి నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలకు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

తల్లి.. ఇద్దరు పిల్లల అదృశ్యం

మధురానగర్, న్యూస్‌టుడే : 'మీతో కలిసి జీవించలేను. పిల్లలను నేనే చూసుకుంటాను...' అంటూ వాట్సాప్ మేసెజ్ పెట్టి ఓ వివాహిత.. ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీనిపై భర్త శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. అజిత్‌సింగ్‌నగర్ బాలభవన్‌రోడ్డుకు చెందిన అనుమాల శ్రీధర్, ప్రవల్లికలు భార్యాభర్తలు. వీరికి రమాసాయిశ్రీ (8), నూతన్ సాయిహర్ష (5) పిల్లలు ఉన్నారు. భర్త వన్‌టౌన్‌లోని ఒక బంగారం దుకాణంలో పని చేస్తుంటారు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం శ్రీధర్ పనికి వెళ్లి, తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చారు. ఇంట్లో భార్య, పిల్లలు కనిపించకపోవడంతో వారి కోసం వెతికారు. సాయంత్రం పిల్లలను తీసుకుని వెళ్లిపోతున్నట్లు భార్య వాట్సాప్ మేసెజ్ పంపి ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యురాలి గాజులు.. ఉంగరం చోరీ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఓ వైద్యురాలు శస్త్రచికిత్స చేసేందుకు వెళుతూ టేబుల్ సొరుగులో ఉంచిన రూ.1.4లక్షల విలువైన బంగారు గాజులు, ఉంగరం చోరీకి గురైనట్లు సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. గుంటూరు జిల్లా మంగళగిరి మిడ్‌వ్యాలీ సిటీలో ఉండే జంగంరెడ్డి నందిత.. విజయవాడ, పుష్పా హోటల్ సెంటరులోని ఒక ఆసుపత్రిలో వైద్యురాలిగా పని చేస్తున్నారు. ఈ నెల 24న ఉదయం 7.30 గంటల సమయంలో శస్త్రచికిత్సలు ఉండడంతో ఆపరేషన్ థియేటర్‌కు వెళుతూ.. చేతికి ఉన్న బంగారు వజ్రాల గాజులు, ఉంగరం టేబుల్ సొరుగులో ఉంచారు. శస్త్రచికిత్సల అనంతరం 10 గంటల సమయంలో బయటకు వచ్చి చూడగా.. అవి కనిపించలేదు. ఆసుపత్రిలో పనిచేసే చిన్నారి, రజని, మేరీ, జాషువాలపై అనుమానం వ్యక్తం చేస్తూ.. నందిత భర్త డాక్టర్ పృథ్వీనాథ్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ప్రకాశం రోడ్డులోని హోటల్ వద్ద నిలిపిన రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాన్ని దొంగలు చోరీ చేసినట్లు సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. మారుతీనగర్‌కు చెందిన వంశీకృష్ణ గత నెల 22న ఊరు వెళుతూ తన ద్విచక్రవాహనాన్ని ప్రకాశంరోడ్డులోని ఒక హోటల్ వద్ద పార్క్ చేశారు. తిరిగిన 24వ తేదీన రాగా.. వాహనం కనిపించలేదు. దానికోసం వెతికినా కనిపించకపోవటంతో బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

మధురానగర్‌లో అన్న ప్రసాద వితరణ చేస్తున్న బొండా రవితేజ

సూర్యారావుపేట సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగుల పుట్టలో పాలు పోస్తున్న ప్రజాప్రతినిధులు

లెనిన్‌కూడలిలో నాగమానసాదేవి మందిరంలో హోమం..

కనుల పండువగా సుబ్రహ్మణ్య షష్ఠి

సూర్యారావుపేట, మధురానగర్, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మధురానగర్‌లో బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్ల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. 70 మంది దంపతులు పాల్గొన్నారు. తెదేపా యువ నాయకుడు బొండా రవితేజ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ☛ సూర్యారావుపేటలో రాజ్‌భవన్ సమీపంలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి పూజలు చేశారు. నాగుల పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ☛ లెనిన్‌కూడలిలోని శ్రీ నాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరం వద్ద పుట్టలో భక్తులు పాలు పోశారు. భక్తులకు, అయ్యప్ప దీక్షాపరులకు మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి అన్నప్రసాద వితరణ చేశారు.

అమర గాయకుడు ఘంటసాలకు సరిలేరు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : అమర గాయకుడు ఘంటసాలకు సరిలేరని మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళాపీఠం సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళా వేదికపై ఘంటసాల సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న సందర్భంగా సినీ సంగీత విభావరి, పాటల పోటీలు నిర్వహించారు. ప్రముఖ సాహితీవేత్తలు నిడుమోలు రమా సత్యనారాయణ, వేముల హజరత్తయ్య గుప్తా, ప్రసూన రామన్‌లు అతిథులుగా హాజరయ్యారు. పాటల పోటీలో గెలుపొందిన కారుమంచి రాజు, పసుపులేటి శ్రీనివాసరావు, వెంటేష్‌లకు అతిథులు బహుమతులు అందజేసి, శాలువాతో సత్కరించారు. ఘంటసాల గాత్రం మరువలేనిదని కొనియాడారు. తరతరాలు మరువలేని మధురానుభూతులు, సాహితీ విలువలు అందించారని ప్రశంసించారు. వ్యాఖ్యాతగా డేవిడ్‌రాజు వ్యవహరించారు. రత్నకుమారి, వడ్డాది విష్ణుప్రియ, మల్లీశ్వరి, కృష్ణ కుమారి, సీత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సత్యనారాయణ. పక్కన విజయలక్ష్మి

మధురానగర్‌లో ఫ్రాంచైజీ తపాలా సేవలు

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ దాని చుట్టుపక్కల ప్రజల సౌకర్యార్థం వి.వి.నరసరాజురోడ్డు శిర్డీ సాయిబాబా మందిరం వద్ద ఫ్రాంచైజీ తపాలా కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రజలు తపాలా సేవల కోసం మాచవరం డౌన్, లేదా సత్యనారాయణపురం వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇక నుంచి స్థానికంగానే ప్రజలు సేవలు పొందవచ్చని చెప్పారు.

లిఫ్టర్లకు అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన లిఫ్టర్లు వర్సిటీ పోటీల్లో పతకాలు కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ నెల 24వ తేదీన మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో పి.రమాలక్ష్మి 52 కేజీల కేటగిరీలో పసిడి, డి.శివమణి 45 కేజీల కేటగిరీలో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. బుధవారం వారిని, వ్యాయామ విద్యా విభాగాధిపతి డి.యుగంధర్‌ను అధ్యాపకులు అభినందించారు.

క్రీడాకారిణులతో భాగ్యలక్ష్మి తదితరులు

లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్

కార్యాలయం ఆవరణలో ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్‌లకు అనుకూలమైనవని ఎల్ఐసీ ఉద్యోగ సంఘం నాయకుడు సి.హెచ్.కళాధర్ పేర్కొన్నారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు మేరకు బీసెంట్‌రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కార్మిక కోడ్లు కార్మికుల జీవితాలను, హక్కులను, వారి గౌరవంపై విధ్వంసకర దాడికి దారి తీస్తాయన్నారు. కార్మిక రక్షణ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్.ఎం.కె.ప్రసాద్, ఈ.వి.తులసీరావు, ఎన్.శ్రీనివాస్, సి.హెచ్.రాజశేఖర్, ఎస్.కె.రహీముద్దీన్ పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు తరలించండి

విజయవాడ నగరపాలక సంస్థ: నగరంలోని కొండ ప్రాంతాలు, కాలువ గట్లు, ఇతర ప్రమాదకరమైన ప్రాంతాల్లో ప్రస్తుతం నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గుణదల, చుట్టుగుంట, బీఆర్టీఎస్ రోడ్డు, సాంబమూర్తి రోడ్డు, ధర్నా చౌక్, మ్యూజియం రోడ్డు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాధ్యులైన అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

గాంధీనగర్ : ఏకేటీపీఎం ఉన్నత పాఠశాలలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఉమర్ అలీ, ప్రొఫెసర్ లెనిన్‌బాబు, మామిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం : ఎస్సార్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు, సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మహిళల)లో వేడుకలు నిర్వహించారు.

పాయకాపురం : రాజీవ్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ పైడి తులసి, తెదేపా నాయకులు బెజ్జం జయపాల్, వేల్పుల రాజేష్, లబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్
Apollo HOSPITALS
ప్రఖ్యాత వైద్య నిపుణులు ఇప్పుడు
విజయవాడ లో
డా రాఘవేంద్ర బాబు వై
MBBS, MS, MCh
సీనియర్ అడల్ట్ కన్సల్టెంట్,
పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్‌ప్లాంట్ & HPB సర్జన్
అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్.
28 నవంబర్ 2025 | 10:30 AM - 3 PM
కోనాక్ డయాగ్నస్టిక్ (ఎండో కేర్ హాస్పిటల్)
డోర్నకల్ రోడ్, సూర్యారావుపేట, విజయవాడ.
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
• పిల్లలు / పెద్దలకు కాలేయ మార్పిడి
• మరణించిన దాత కాలేయ మార్పిడి
• కాంప్లెక్స్ లివర్ & పిత్తాశయం క్యాన్సర్
• ఫంక్షనల్ లివర్ వాల్యూమెట్రీ
• మోనోసెగ్మెంట్ లివర్ గ్రాఫ్ట్స్
• దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు
అపాయింట్మెంట్ కొరకు: +91 8341059232

(c) eenadu

దివ్యాంగులకు క్రీడాపోటీలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి పూజారి శైలజ తెలిపారు. డిసెంబరు 2న ఎన్టీఆర్ క్రీడామైదానంలో దివ్యాంగుల పురుషులు, మహిళలకు కేరమ్స్, ట్రై సైకిల్‌రన్, షాట్‌పుట్ పోటీలు నిర్వహిస్తామన్నారు నవంబరు 27న బాడ్మింటన్ పోటీలు పరవాడలోని కేవీకే ఇండోర్ మైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. వివరాలకు 81254 16870, 93327 77778కి ఫోన్ చేయవచ్చన్నారు.

అర గది... అదే ఏడో తరగతి

చుట్టూ సామగ్రి ఉన్నచోట నేలపై కూర్చున్న విద్యార్థులు

ఎలమంచిలి మండలం రేగుపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని ఏడో తరగతిలో ఏడుగురు విద్యార్థులు చదువుతున్నారు. ఇదే గదిలో ప్రధానోపాధ్యాయుడి కార్యాలయం, ఉపాధ్యాయుల స్టాఫ్‌రూం అన్నీ ఒకేచోట ఉన్నాయి. ఇక్కడే పాఠశాలకు సంబంధించిన విలువైన వస్తువులు భద్రపరిచారు. వసతి లేక ఇలా అన్ని ఒక గదిలోనే ఉంచామని ప్రధానోపాధ్యాయుడు మదనమోహన్ రావు చెప్పారు. ఈ పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకూ 67 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయిదు తరగతులకు మూడే గదులున్నాయి. – ఎలమంచిలి, న్యూస్‌టుడే

రేషన్‌కార్డుదారులకు మూడు కేజీల రాగులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రేషన్‌కార్డుదారులకు డిసెంబరు నుంచి మూడు కేజీల వరకు రాగులు ఉచితంగా అందిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ జాహ్నవి తెలిపారు. ప్రజలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి రేషన్‌కార్డుదారు కుటుంబానికి మూడు కేజీల బియ్యానికి బదులుగా రాగులు ఉచితంగా అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

జలకాలాటలో జరభద్రం

అత్యుత్సాహంతో మృత్యువాత పడుతున్న యువత

సముద్రంలో చిన్నారుల స్నానాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే

అలల హోరు, జలపాతాల సవ్వడులు, నదీ ప్రవాహాలు ఇవన్నీ యువతను ఆకర్షించేవే. ఈ సందడిలో యువత అత్యుత్సాహం చూపుతూ ప్రమాదాలను గుర్తించలేక మృత్యువును కొని తెచ్చుకుంటున్నారు. తద్వారా ఆయా కుటుంబాల్లో తీరని వేదన మిగుల్చుతున్నారు.

» రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం ఒక్కరోజే వివిధ నీటి ప్రమాదాల్లో 11 మంది మృత్యువాత పడ్డారు. వీరంతా యువకులే. ఇందులో ఉమ్మడి విశాఖ జిల్లాలో జరిగిన ప్రమాదాల్లోనే అయిదుగురు ఉన్నారు.

ఏడాది కాలంలో దాదాపు 30 మంది వరకు బీచ్ ప్రమాదాల్లో మృత్యువాత పడ్డారు. వరహా, శారదా తదితర నదుల్లో మునిగి మరో 20 మంది వరకు మరణించినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లాలోని నదీ, సముద్రతీర ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాల్లో ఏటా పదుల సంఖ్యలో మరణిస్తున్నారు. నిన్నటి వరకు కార్తికమాసం సందడి, ఇప్పుడు శీతాకాలం విహారం పేరిట నదులు, జలాశయాలు, సముద్రతీర ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో స్నానాలు చేస్తున్నప్పుడో.. సెల్ఫీలు దిగుతున్నప్పుడో నీట మునిగిపోతున్నారు. ఆనందాన్ని తీయని జ్ఞాపకంగా మిగుల్చుకోడానికి బదులు తీరని విషాదంగా మార్చుకుంటున్నారు.

ప్రమాదమని తెలిసీ...

జిల్లాలో రేవుపోలవరం, తంతడి, వాడపాలెం, సీతపాలెం, తిక్కవానిపాలెం, పెంటకోట, పాల్మన్‌పేట, రాజానగరం సముద్రతీరాలు ఆహ్లాదంగా ఉండటంతో ఎక్కువ పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడి ప్రమాదకర ప్రాంతాలున్నాయని విషయం తెలిసినా పెడచెవిన పెట్టి నిర్లక్ష్యంగా ఉంటూ ప్రాణాలను కోల్పోతున్నారు.

» ఇక్కడి తీరాల్లో రాళ్లు ఉండటంతో కొందరు గాయపడి మరణిస్తుండగా, ఒడ్డునే లోతుగా ఉండటంతో అలల తాకిడిలో చిక్కుకుని మరికొందరు మృతి చెందుతున్నారు.

» సముద్ర తీరాల్లో పోలీసులు గస్తీ ఉంటున్నా, మత్స్యకారులు హెచ్చరిస్తున్నా వాటిని యువత పట్టించుకోవడం లేదు.

» ప్రధానంగా తీరంలో అలలు తిరిగి వెళ్లే క్రమంలో అలల ఉద్ధృతి పెరిగి రిప్ కరెంట్ ఏర్పడుతుంది. ఇందులో చిక్కుకుంటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే

» నదుల్లో ఇసుక తవ్వకాలు జరిగి గుంతలు ఉంటాయి. జలాశయాల్లో ఒడ్డు నాచు పట్టి ఉంటుంది. ఇలాంటి చోట్ల లోనికి దిగకపోవడమే మంచిది.

శాశ్వత హెచ్చరిక బోర్డులు



పిక్నిక్‌కు వెళ్లినచోట స్నానం చేయాలనుకోవడం సహజం. అక్కడి పరిస్థితులను స్థానికుల ద్వారా అడిగి తెలుసుకుని ముందుకు వెళ్లడం మంచిది. ప్రధానంగా యువత ఇలాంటి చోట్ల మద్యం తాగి స్నానానికి దిగుతారు. ఇదే ముప్పు అని గుర్తించాలి. వీరు ఇంట్లో వారి కోసం ఓ క్షణం ఆలోచించాలి. తమ పిల్లలు బయటకు వెళుతుంటే తల్లిదండ్రులు మంచి, చెడు చెప్పాలి. ప్రమాదకర ప్రాంతాల్లో శాశ్వత హెచ్చరిక బోర్డులు పెట్టిస్తున్నాం. వారాంతాల్లో మా సిబ్బందితోపాటు మెరైన్ ఉద్యోగులు పహారా ఉంటున్నారు. దీంతోపాటు మైకు ద్వారా హెచ్చరికలు, డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేయిస్తాం.
– పి.శ్రీనివాసరావు, డీఎస్పీ, నర్సీపట్నం

చరవాణి చూపుతూ... జవాబులు రాబడుతూ..

పాయకరావుపేట పాఠశాలలో విద్యార్థులను ప్రశ్నిస్తున్న సిబ్బంది

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఏ విద్యార్థీ విద్యలో వెనుకబడకూడదనే లక్ష్యంతో విద్యాశాఖ ప్రణాళికలు అమలు చేస్తోంది. గ్రేడుల వారీగా పాఠ్యాంశాలపై వారికి ఉన్న పట్టును పరీక్షిస్తున్నారు. గుర్తించిన అంశాలను చరవాణిలో రికార్డు చేస్తున్నారు. దీనికోసం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ఎంతమేర ఉన్నాయనే అంశాలను పరీక్షిస్తున్నారు.

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ప్రస్తుతం అక్షరాస్యత అభ్యసనం (జీఎఫ్ఎల్ఎన్)పై బేస్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ బాధ్యతలను క్లస్టర్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు, డైట్ విద్యార్థులకు అప్పగించారు. ఒకటి నుంచి అయిదో తరగతి చదువుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సామర్థ్యాలను ఆరా తీస్తున్నారు. చరవాణిలో ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో వచ్చిన ప్రశ్నాపత్రాన్ని విద్యార్థికి చూపించి జవాబులు రాబడుతున్నారు. వారు చూపించిన ప్రతిభ ఆధారంగా సామర్థ్యాలను అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రతి విద్యార్థికి సబ్జెక్టుల వారీగా ఒక్కో ప్రశ్నాపత్రం ఇస్తున్నారు.

గణితం: ప్రాథమిక పాఠశాల స్థాయిలో లెక్కల్లో భాగంగా నేర్పించే కూడిక, తీసివేత, గుణకారం, భాగహారంల గురించిన అవగాహన, అంకెల గుర్తింపు, చిన్నచిన్న లెక్కలు చేయడంపై ప్రశ్నలుంటున్నాయి.

తెలుగు: అన్నిరకాల అక్షరాలు గుర్తించడం, పేరాలు చదవడం చేయాలి. 1, 2 తరగతులకు 35 ప్రశ్నలు, 4, 5 తరగతులకు 42 ప్రశ్నలు ఉంటున్నాయి. సమాధానాల ఆధారంగా నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

« ఈనెల 24 నుంచి ప్రారంభమైన కార్యక్రమం ఈ నెల 30తో ముగియనుంది. వచ్చేనెలలో పూర్తిస్థాయిలో అభ్యసన సామర్థ్యం ఎలా ఉందనే విషయమై రాష్ట్రస్థాయిలో నివేదికలు ఇస్తారు. వీటిలో వెల్లడైన అంశాల ఆధారంగా ఎంతమంది సామర్థ్యాల సాధనలో వెనుకబడి ఉన్నారో గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటారు.

« పాయకరావుపేట పరిధిలో 42 పాఠశాలల్లో 1,900 మంది విద్యార్థులను పరీక్షిస్తున్నామని మండల దవిద్యాశాఖాధికారి-2 రమేష్‌బాబు చెప్పారు.

కొండ తవ్వేయ్.. అడగరు అమ్మేయ్!

సర్కారు స్థలంలో దర్జాగా లేఅవుట్

“అచ్యుతాపురం మండలంలోని మల్లవరం పరిసర ప్రాంతాలపై పట్టున్ననేత వైకాపా ప్రభుత్వంలో అధికారాన్ని సద్వినియోగం చేసుకుని రెండుచేతులా సంపాదించాడు. కూటమి ప్రభుత్వంలో తన ఆగడాలు సాగకపోవడంతో కొన్నాళ్ల క్రితం జనసేనలో చేరిపోయాడు. ఇప్పుడు తన అనుచరులతో మునగపాక మండలంలోని ఓ కొండపోరంబోకు లేఅవుట్‌గా మార్చేశాడు.”

- ఇదీ అచ్యుతాపురం-మునగపాక సరిహద్దులోని నరేంద్రపురానికి ఆనుకుని ఉన్న కొండవాలు ప్రాంతంలో జరుగుతున్న భూదందా!

నరేంద్రపురానికి ఆనుకుని కొండ ప్రాంతంలో చెట్లుకొట్టి హద్దులు నిర్ణయించారిలా..

ఈనాడు డిజిటల్, అనకాపల్లి
– న్యూస్‌టుడే, మునగపాక

మునగపాక మండలంలోని సర్వే నం. 19లో దాదాపు ఎకరా వరకు కొండపోరంబోకు స్థలం ఉంది. ఇదంతా వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న భూమి. ఇక్కడ సెంటు స్థలం రూ. 1.8 లక్షల వరకు పలుకుతుంది. కొండవాలు ప్రాంతం అధికంగా ఉండటంతో కొందరి అక్రమార్కుల కన్ను ఈ భూమిపై పడింది. ఈ స్థలానికి ఆనుకుని సర్వే నం. 17లో కొంత మంది రైతులకు జిరాయితీ భూములున్నాయి. వీటిలో కొండపోరంబోకు స్థలాన్ని కలిపి అమ్మేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ స్థలంలో చెట్లు కొట్టించి.. చిన్నచిన్న ప్లాట్లుగా మార్చి రాళ్లతో హద్దులు నిర్ణయించి బేరానికి పెట్టేశారు.

భూములకు పెరిగిన విలువ

అచ్యుతాపురం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వలసొచ్చిన వారు అధికశాతం మంది మునగపాక పరిసర గ్రామాల్లో నివాసం ఉంటున్నారు. ఇక్కడ భూములను కూడా కొనుగోలు చేస్తున్నారు. దీంతోపాటు అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలోని నిర్వాసితులకు గ్రామ పరిసర ప్రాంతంలోనే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద స్థలాలు కూడా ఇవ్వాలన్న ఆలోచన ఉంది. దీంతో ఈ ప్రాంతంలో స్థలాల విలువ పెరగడంతో అక్రమార్కుల కన్ను కొండ పోరంబోకు స్థలంపై పడింది. సెంటు రూ. 1.5 లక్షలకు ఇచ్చేస్తామంటూ బేరాలాడుతున్నారు. ఇందులో దాదాపు 15 సెంట్ల వరకు అమ్మేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకోవడం చట్టరీత్యా నేరం. నరేంద్రపురం సమీపంలో ఇటీవల చెట్టుకొట్టిన స్థలాన్ని వెళ్లి పరిశీలించాం. రైతుల జిరాయితీ భూమిలో కలపాలని యత్నిస్తున్న వారిని హెచ్చరించాం. నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.
– సత్యనారాయణ, తహసీల్దారు, మునగపాక

కొట్టేసినా పట్టేస్తారు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

సెల్‌ఫోన్ల చోరీలు అధికమవుతున్నాయి. బస్సుల్లో, రైళ్లల్లో ప్రయాణించే సందర్భాల్లో, రద్దీగా ఉండే ప్రాంతాల్లో వీటి చోరీలు ఎక్కువ అవుతున్నాయి. ఖరీదైన ఫోన్లతోపాటు తక్కువ ధరతో కొత్తగా వచ్చే మోడల్స్‌ను చోరీ చేస్తున్న ముఠా నుంచి చాకచక్యంగా రాబట్టేలా పోలీసులు రూపొందిస్తున్న ప్రణాళిక మంచి ఫలితాలు ఇస్తోంది. 2022 నుంచి మొబైల్ మేళా నిర్వహిస్తూ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితులకు అందజేస్తున్నారు.

★ జిల్లాలో 5,600 ఫిర్యాదులు అందగా ఇప్పటివరకు 10 మేళాలు నిర్వహించి 3,336 ఫోన్లను బాధితులకు అందజేశారు.

మేళాలో పోగొట్టుకున్న చరవాణుల ప్రదర్శన

సెల్‌ఫోన్లను అపహరించి ఇతరులకు అమ్మకాలు చేస్తూ చాలామంది డబ్బులు చేసుకుంటున్నారు. జిల్లాలో ఈ ముఠా ఎవరనేది పోలీసులు గుర్తించడంలో విఫలమవుతున్నారు.

▸▸ చరవాణి పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. లేకుంటే 93469 12007 నంబరుకు వాట్సాప్‌లో హాయ్ అని టైప్ చేసి వచ్చిన లింక్‌ను క్లిక్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వెంటనే ఎస్పీ కార్యాలయంలోని ఐటీ కోర్ సిబ్బంది పర్యవేక్షణ చేసి దీన్ని ఎవరు వినియోగిస్తున్నారో సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకుంటున్నారు.

తక్కువ ధరకు వస్తున్నాయని కొనుగోలు చేసిన వారే చివరికి నష్టపోతున్నారు. అపహరించిన దుండగులు ఎవరనేది తెలియక కేసులు నమోదు కావడం లేదు. వీరిని పట్టుకోవడంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. కొంత మంది ఫోన్ల విడిభాగాలు అమ్మకాలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో చోరీకి గురైన వాటిని కనుగొనడం పోలీసులకు కష్టమవుతోంది. చోరీ అయిన ఫోన్ ఎవరైనా వినియోగిస్తేనే పోలీసులు పట్టుకోవడం సాధ్యమవుతోంది.

నిరంతర నిఘా...

“సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికి వాటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనికోసం నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. రికవరీ చేయడానికి నలుగురు సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాం. 10 మేళాలు నిర్వహించి బాధితులకు వీటిని అందజేశాం. ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అప్పటి నుంచి ఐటీ కోర్ సిబ్బందితో విచారణ చేయించి వీటిని బాధితులకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నాం. – తుహిన్‌సిన్హా, ఎస్పీ

చిందేసిన ఉత్సాహం

రాజ్యాంగ దినోత్సవం బుధవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు రాజ్యాంగ విశిష్టతను వివరించారు. ఎలమంచిలి మండలం జంపపాలెంలో వేడుకల్లో భాగంగా జానపద నృత్యంతో ఆకట్టుకున్న విద్యార్థినులు – ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే

రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలు ఇచ్చింది

సబ్బవరం, న్యూస్‌టుడే: రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఇచ్చిందని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని సబ్బవరం న్యాయ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుహిన్‌సిన్హా, ఆంధ్రాయూనివర్సిటీ అంబేడ్కర్ లా కళాశాల విశ్రాంత ప్రొఫెసర్లు సుమిత్ర, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ లా చదువుతున్నప్పుడు దాని పరిణామాలు.. ప్రయోజనాలు తెలుసుకుని సమాజానికి ఆదర్శవాదులుగా నిలవాలన్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ రాజ్యాంగం రూపొందించేందుకు రాజ్యాంగ పరిషత్ సభ్యులు ఎంతగానో కృషి చేశారన్నారు.

శబరిమలకు ప్రత్యేక బస్సులు ప్రారంభం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి డిపో నుంచి శబరిమల యాత్ర కోసం బస్సులను సిద్ధం చేశామని డీపీటీఓ పద్మావతి, డిపో మేనేజర్ హనుమశ్రీ తెలిపారు. అనకాపల్లి డిపో నుంచి శబరిమలకు బస్సులను బుధవారం వారు ప్రారంభించారు. శబరిమలతోపాటు మార్గమధ్యలో యాత్రికులు కోరినవిధంగా పలు పుణ్యక్షేత్రాల సందర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బస్సు మొత్తం రిజర్వ్ చేసుకుంటే వారు కోరుకున్న సమయానికి కోరుకున్న ప్రాంతం నుంచి బస్సు బయలుదేరి, తిరిగి అదే ప్రాంతానికి చేరుస్తుందన్నారు.

మత్స్య కేంద్రాలకు పూర్వవైభవం!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని నర్సీపట్నం, నాతవరం మండలంలోని తాండవలోని చేపపిల్లల పెంపకం కేంద్రాలకు మళ్లీ పూర్వవైభవం రానుంది. గతంలో వీటిలో కోటి చేపపిల్లల వరకు పెంచి సబ్సిడీపై జిల్లాలోని ఇరవై ఐదు మత్స్యకార సొసైటీలకు అందజేసేవారు. తాండవ, రైవాడ జలాశయాలు, ఎనభై ఆరు పెద్ద చెరువుల్లో వీటిని పెంచేవారు. గడిచిన ఏడేళ్లుగా వీటి నిర్వహణపై శ్రద్ధ చూపలేదు. నర్సీపట్నంలోని కుండీలన్నీ పాడవడంతో నిరుపయోగంగా ఉంచేశారు. తాండవలో మాత్రం గతేడాది ఐదు లక్షలు, ఈ ఏడాది పదిలక్షల చిరుచేపల్ని సిద్ధం చేసి పంపిణీ చేశారు.

తాండవలోని చేపపిల్లల పెంపక కేంద్రం కుండీలు

» మత్స్యకారుల జీవనోపాధికి ఎంతగానో ఉపకరించే ఈ కేంద్రాలు నిర్వీర్యం కావడాన్ని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కొద్దిరోజుల క్రితం మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి అయ్యన్నకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని కలెక్టర్‌కు నుంచి జలవనరుల శాఖ అధికారులకు ఆదేశాలొచ్చాయి.

» నర్సీపట్నం మత్స్య అభివృద్ధి కేంద్రంలో ఇరవై చిన్నవి, రెండు పెద్దవి కుండీలు ఉన్నాయి. వీటిలో పదహారు కుండీలను పూర్తిగా తొలగించి కొత్తగా కట్టాలని ప్రతిపాదించారు. తగినంత నీటి లభ్యత ఉండేలా పెద్దబోరు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.1.60 కోట్లు వరకు అవసరమని తాత్కాలికంగా అంచనా వేశారు. తాండవలోని చిరుచేపల పెంపకకేంద్రానికి తాండవ జలాశయం నుంచి పైపుద్వారా కుండీలకు నీరు వస్తుంటుంది. ఈ పైపు పాడైంది. కొత్త పైపులైను వేయాలని భావిస్తున్నారు. కొన్ని కుండీల నుంచి నీరు వృథా అవుతోందని అరికట్టనున్నారు. ఇందుకోసం రూ.27 లక్షలు అవసరమని ప్రతిపాదించారు.

» ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా నాణ్యమైన చేపపిల్లలను ఉత్పత్తి చేసే దిశగా ఇప్పుడు చర్యలు మొదలయ్యాయని మత్స్య అభివృద్ధి అధికారిణి విజయ తెలిపారు. నాణ్యమైన చిరుచేపల ఉత్పత్తి లక్ష్యం అన్నారు. తాండవ కుండీల్లో కొన్నేళ్లుగా రాగండి రకం చిరుచేపల ఉత్పత్తి ఆగిపోయిందన్నారు. దీన్ని మళ్లీ పునరుద్ధరించాలని యోచిస్తున్నామన్నారు. జలవనరులశాఖ అధికారుల నుంచి ప్రతిపాదన అందగానే కలెక్టర్‌కు నివేదిస్తామని, నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామని ఆమె ‘న్యూస్‌టుడే’కి వెల్లడించారు.

నెరవేరని కలలు.. నీరుగారిన ఆశలు

ఖాజీపాలెంలో యువకుడి ఆత్మహత్య

నాగేశ్వరరావు (పాతచిత్రం)

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అందమైన ఇంటిని నిర్మించుకుని హాయిగా జీవించాలనుకున్నాడు. విదేశాల్లో కష్టపడిన సంపాదించిన సొమ్ముతో ఇంటి నిర్మాణం చేపట్టినా చాలకపోవడంతో అప్పులు చేశాడు. ఇవి తీర్చలేక.. ఇంటి నిర్మాణం పూర్తికాక జీవితంపై విసుగు చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖాజీపాలెంలో బుధవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఈ గ్రామానికి చెందిన బద్ది నాగేశ్వరరావుది వ్యవసాయ కుటుంబం. ఆశించిన ఆదాయం రాక విదేశాలకు వెళ్లి కొంత సంపాదించాడు. సొంత గ్రామంలో ఇల్లు కట్టుకుని వివాహం చేసుకోవాలనుకున్నాడు. ఇంటి నిర్మాణం కోసం విదేశాల నుంచి తీసుకొచ్చిన డబ్బులు కరిగిపోగా కొందరి వద్ద అప్పులు చేశాడు. అయినా ఇల్లు పూర్తికాకపోవడం.. అప్పులు తీర్చాలని ఒత్తిడి పెరగడంతో మళ్లీ విదేశాలకు వెళ్లాలని ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో విసుగు చెందిన ఆయన ఈనెల 25న బయటకు వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. నోటి నుంచి వాసన రావడంతో గమనించిన కుటుంబ సభ్యులు అనకాపల్లి ఆసుపత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కి తరలించారు. విశాఖలో చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతిచెందాడు. రెండేళ్ల కిందట తండ్రి కూడా ఆత్మహత్యా యత్నం చేసిన విషయం గుర్తుకు తెచ్చుకొని గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు. ఇతని తమ్ముడు ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెంకటరావు తెలిపారు.

పదో తరగతి విద్యార్థుల వివరాల సవరణకు అవకాశం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్ష నామినల్ రోల్స్‌లో సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేస్తే సరిచేసేందుకు ఈ అవకాశాన్ని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులకు సంబంధించి పేరు, తండ్రి, తల్లిపేరు, పుట్టిన తేదీ, మాధ్యమం, పుట్టుమచ్చల చిహ్నాలు, విద్యార్థి ఫొటో, సంతకం వంటి వివరాలను సరిచూసుకోవాలన్నారు. వివరాలకు ఎ.శ్రీధర్ రెడ్డి (సహాయ సంచాలకులు) 98853 93454, కె.రామలింగేశ్వరరావును (పర్యవేక్షకులు) 94904 62025 సంప్రదించవచ్చన్నారు.

చదవలేకపోతున్నా.. అందుకే చనిపోతున్నా!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: చదవలేక చనిపోతున్నానంటూ వాయిస్ మెసేజ్ పెట్టి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన అనకాపల్లిలో విషాదాన్ని నింపింది. అనకాపల్లి పట్టణ ఎస్సై అల్లు వెంకటేశ్వరరావు కథనం ప్రకారం.. గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన విద్యార్థి (16) అనకాపల్లిలోని ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. కొన్ని నెలలుగా పట్టణంలోనే ఒంటరిగా ఉన్న తన మేనమామ వద్ద ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం చోద్యం గ్రామంలో ఉంటున్న తమ్ముడి సెల్‌ఫోన్‌కు వాయిస్ మెసేజ్ పెట్టాడు. తాను చదవలేక పోతున్నానని.. చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. తమ్ముడు అయ్యప్ప మాల వేయడంతో కోట్నివీధిలోని పీఠం వద్ద రాత్రి ఉండిపోయాడు. బుధవారం ఉదయం గవరపాలెంలోని దిబ్బవీధిలోని ఇంటికి వెళ్లి చూడగా అన్నయ్య ఉరికి వేలాడుతుండటం చూసి హతాశుడయ్యాడు. ఈ విద్యార్థి తండ్రి రెండేళ్ల క్రితం కుటుంబాన్ని వదిలి వెళ్లిపోయాడు. తల్లికి మాటలు రావు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు ఆత్మహత్య చేసుకోవడంతో తల్లి రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్.ఐ. వెంకటేశ్వరరావు తెలిపారు.

4వ వర్ధంతి

జననం : 18-11-1973
స్వర్గప్రాప్తి: 27-11-2021

కీ॥శే॥ శ్రీమతి యాసరపు శిరీష
M.sc, B.Ed.

నా సహధర్మచారిణి, నా అభ్యున్నతికి ఎల్లవేళలా శ్రమించి...
“భార్య” అనే పదానికి అర్థమైన మా ఇంటి దేవత...
నా కుమార్తెలకు తల్లిగా వాళ్ళను ఉన్నత శిఖరాలపై నిలిచేలా చేసి, కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలూ శ్రమించి, నిర్మలమైన మనస్సుతో కుటుంబములో అందరికీ నేనున్నానని పలుకరించే అమృతమూర్తి, మా ఇంటి దేవత “ శ్రీమతి యాసరపు శిరీష” దేవునిలో ఐక్యమై నేటికి 4 సం॥లు గడిచినప్పటికీ నీ మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : Dr.యాసరపు పైడిపతిరావు,
M.B.B.S, D.D. M.A.I.M.S (DNB), DERMATOLOGIST
కుమార్తెలు : Dr. యాసరపు విద్యాధరి, MBBS
యాసరపు రేణుమాలి, B.Tech
మరియు బంధుమిత్రులు
RAVI SKIN CARE Visakhapatnam & Anakapalli

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Central Bank of India
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 28 నవంబర్ 2025 న
రిటైల్ క్రెడిట్ ఔట్రీచ్ ప్రోగ్రామ్ కోసం మిమ్మల్ని ఆహ్వానిస్తోంది.
ఇంటి కలల నుండి వాహన అప్‌గ్రేడ్‌ల వరకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి కస్టమర్‌కు సులభమైన, సరసమైన మరియు అనుకూలమైన రిటైల్ రుణ పరిష్కారాలతో సాధికారతను అందిస్తుంది.
సెంట్ గృహ లక్ష్మి గృహ రుణం
• ROI 7.35%* నుండి ప్రారంభమవుతుంది
• మహిళలు యజమానులు / ఉమ్మడి యజమానులు
• ప్రాసెసింగ్ ఫీజు లేదు*
• 30 సంవత్సరాల వరకు రుణ కాలపరిమితి
సెంటు గృహ రుణం
• ROI 7.45%* నుండి ప్రారంభమవుతుంది
• 30 సంవత్సరాల వరకు రుణ కాలపరిమితి
• ప్రాసెసింగ్ ఫీజు లేదు*
• ముందస్తు చెల్లింపు జరిమానా లేదు
సెంటు వాహన రుణం
• ROI 7.65%* నుండి ప్రారంభమవుతుంది
• ₹2 కోట్ల వరకు రుణ మొత్తం
• ఆకర్షణీయమైన తిరిగి చెల్లింపు ఎంపికలు
• ప్రాసెసింగ్ ఫీజు లేదు*
సెంట్ గోల్డ్ లోన్ స్కీమ్
(బంగారు ఆభరణాలపై రుణ పథకము)
• ROI 7.00% - 7.90%* నుండి ప్రారంభమవుతుంది
• ప్రాసెసింగ్ ఫీజు లేదు*
• ₹40 లక్షలు వరకు రుణ మొత్తం
మీ అన్ని రకాల వ్యక్తిగత మరియు రిటైల్ ఋణ అవసరాలకు సులభమైన మరియు తక్కువ వడ్డీ తో రిటైల్ ఋణాలు అందుబాటులో కలవు. ఏవైనా సందేహాల కోసం, దయచేసి మీ సమీప శాఖ / ప్రాంతీయ కార్యాలయం / జోనల్ కార్యాలయాన్ని సంప్రదించండి.
Give us a Miss call for Loan Assistance 922 390 1111 Toll Free Number 1800 30 30 WhatsApp Number 7900 123 123
*Terms & Conditions apply
www.centralbank.bank.in

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
8008709638



గాడి తప్పిన సచివాలయ వ్యవస్థ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

గ్రామ సచివాలయాలు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. పర్యవేక్షణ గాలికొదిలేశారు. హరిపాలెం సచివాలయంలో బుధవారం 11 గంటలు దాటినా ఏఎన్ఎం తప్ప ఒక్కరు కూడా రాలేదు. మిగిలిన కార్యాలయాల్లో ఉద్యోగులు కార్యాలయం నుంచి బయటకు వెళ్తే రిజిస్టర్‌లో వివరాలను రాసి వెళ్లాలి. ఇక్కడ మాత్రం ఈ పరిస్థితి లేక ప్రజలకు ఎదురుచూపులు తప్పడంలేదు. జిల్లాలో 730 గ్రామాలు ఉండగా 646 పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలో 500పైన సచివాలయాలు ఉన్నాయి. వీటి నిర్వహణ అధ్వానంగా మారడంతో ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. రేషన్‌కార్డు కావాలన్నా, పింఛన్ పొందాలన్నా, ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేయాలన్నా సచివాలయాలే దిక్కు. ప్రభుత్వ పరంగా ఏచిన్న సాయం కావాలన్నా సచివాలయాలకు వస్తున్న ప్రజలకు ఉద్యోగులు అందుబాటులో ఉండడంలేదు. ప్రతి సచివాలయంలో శాఖల వారీగా ఉద్యోగులను నియమించినా నిర్దేశించిన సమయానికి ఒక్కరు కూడా రావడంలేదు. ఇప్పటికైనా అధికారులు వీటిపై పర్యవేక్షణ పెంచి ఉద్యోగులు సమయపాలన పాటించేలా చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

హరిపాలెం సచివాలయం వద్ద దరఖాస్తులతో ప్రజలు

ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు!

- ఆటోనగర్ ఆర్‌వోబీ నిర్మాణానికి ఆటంకాలెన్నెన్నో
- అనుకూలంగా ప్రస్తుత పరిస్థితులు

న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్)

రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక వాడగా విశాఖ ఆటోనగర్ గుర్తింపు పొందింది. ఎన్నో రకాల పరిశ్రమలు, కంపెనీలు ఇక్కడున్నాయి. పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కంపెనీల వాహనాలు, సమీప 40 గ్రామాలు, కాలనీల ప్రజల రాకపోకలకు 'డి.బ్లాక్' కీలకం. అయితే ... ఇక్కడున్న 'రైల్వే లైన్ క్రాసింగ్'తో గంట గంటకూ ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు.

★ ఒక్కసారి గేటు పడితే సుమారు 20 నిమిషాలపాటు నిరీక్షణ తప్పదు. ఈ సమస్య పరిష్కారానికి ఇక్కడ పైవంతెన నిర్మించటానికి పూనుకోగా... ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. కూటమి పాలకులు దృష్టిసారించడంతో కొన్నాళ్లుగా పనులు వేగమందుకున్నా ఆటంకాలొచ్చాయి. వాటినీ పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. పనులు పూర్తిస్థాయిలో చేయటానికి ఇదే చాలా అనువైన సమయం. ఇప్పుడు కనుక పాలకులు పట్టించుకోకపోతే మరి కొన్నాళ్లు జనానికి ఇక్కడ నరకం తప్పదనే ఆవేదన వ్యక్తం అవుతోంది.



1 2024 ఫిబ్రవరి 23: వైకాపా హయాంలో భూమి పూజ జరిగింది. గుత్తేదారు వచ్చినా వ్యక్తిగత కారణాలతో కొంత కాలం పనులు ప్రారంభం కాలేదు.

2 కూటమి హయాంలో: గత ఏడాది సెప్టెంబరులో ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో ప్రారంభమైనా కొన్ని అడ్డంకులు రాగా... ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవ తీసుకున్నారు. అవి తొలగి నవంబరులో భారీ గోతులు తవ్వి స్తంభాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరికి ఇరువైపులా స్తంభాల నిర్మాణం దాదాపు పూర్తయింది.

3 తరచూ వర్షాలతో పనులు నత్తనడకన సాగాయి.

4 ఆర్‌వోబీ నిర్మాణానికి అడ్డంగా ఉన్న స్తంభాల తొలగింపునకు విద్యుత్తు అధికారులను పారిశ్రామికవేత్తలు సంప్రదించారు. దాదాపు రూ. 60లక్షలు చెల్లించాలన్నారు. కొన్నిరోజులు జాప్యం అయినా డబ్బులు కట్టేందుకు ముందుకొచ్చారు. అయితే.. భూగర్భ విద్యుత్తు మార్గాల నిర్మాణం ఆటోనగర్ లోనే ప్రారంభించడంతో రుసుం లేకుండానే విద్యుత్తు తీగలు, స్తంభాలు తొలగించేందుకు అవకాశం ఏర్పడింది. వాటిని తొలగించే వరకూ పనులు ఆగాయి.

5 స్తంభాలు తొలగింపు తరువాత పనులు ప్రారంభమైనా వేగం మందుకోలేదు.

6 గతంలో గేటు పడితే సమీపంలోని చిన్న అండర్ బ్రిడ్జి లోనుంచి ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించేవారు. ఇటీవల రైల్వే ట్రాక్ విస్తరణ నేపథ్యంలో ఆ బ్రిడ్జిని మూసేశారు.

7 తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని స్థానికులు కొందరు డిమాండ్ చేయడంతో పనులు కొంత కాలం ముందుకు సాగలేదు. ఇటీవల ఆ సమస్యా పరిష్కారమైంది.

రైల్వేగేటు వద్ద ఆగిపోయిన వాహనాలు

ప్రస్తుత పరిస్థితుల్లో పనులు చిత్తశుద్ధితో చేస్తే, అధికారులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేస్తే ఐదు నెలల్లో ఆర్‌వోబీ పూర్తి కావొచ్చని సమాచారం.

పదేళ్ల క్రితం: రైల్వే పరంగా వంతెన నిర్మాణం పూర్తయింది.

అటూ, ఇటూ: రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో అనుసంధాన మార్గాలు పూర్తి కాలేదు.

8 'ఏలా' ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పూనుకోగా: కేంద్ర ప్రభుత్వం 'సేతుబంధు' పథకంలో రూ.17.23కోట్లు కేటాయించింది.

తాత్కాలిక ఎంపీపీగా శేషు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తాత్కాలిక ఎంపీపీగా మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు రాజాన సూర్య చంద్ర శేఖరరావు (శేషు)ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు వచ్చాయని ఎంపీడీఓ కొండలరావు పేర్కొన్నారు. వీటిని అమలు చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో బోదెపు గోవిందరావును ఎంపీపీ పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునే వరకు శేషు అధ్యక్షుడిగా కొనసాగుతారని ఎంపీడీఓ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి.. మీ చెంతకే భవిష్యనిధి

విశాఖపట్నం: భవిష్యనిధి ఖాతాదారులు, పెన్షనర్లు, పి.ఎఫ్ సంస్థల యజమానులకు సంబంధించిన సమస్యలపై ఈనెల 27వ తేదీన మీ వద్దకే భవిష్యనిధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సహాయ పీఎఫ్ కమిషనర్-2 నితీష్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జిల్లాల వారీగా నిర్వహించనున్నారు.

అనకాపల్లి: డెక్కన్ ఫైన్ కెమికల్స్, పాయకరావుపేట

అర్హులందరికీ పింఛన్లు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జనవాణిలో వచ్చిన వినతులన్నీ పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. బుధవారం ఆ మండలంలో ఆయన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వినతిని వ్యక్తిగతంగా పరిశీలించి ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఇళ్ల స్థలాలకు అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాయకులు రమేష్ నాయుడు, కొరారు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

జాతీయస్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి విద్యార్థి ఎంపిక

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి ప్రగడ సత్య దుర్గా రాకేష్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పి. విజయ బుధవారం తెలిపారు. చంద్రగిరిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో సత్తాచాటడంతో మధ్యప్రదేశ్‌లో నిర్వహించనున్న పోటీలకు సంబంధించి రాష్ట్ర జట్టులోకి ఈ విద్యార్థిని తీసుకోనున్నారు. విద్యార్థిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో టీవీ రమణ, పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో విద్యార్థి రాకేష్

అనకాపల్లి ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

రత్నమ్మ

ఈనాడు, కడప: అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ (83) బుధవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయం మీదుగా స్వగ్రామం వైఎస్ఆర్ జిల్లా పోట్లదుర్తి గ్రామానికి మంగళవారం తీసుకొచ్చారు. బుధవారం తెల్లవారుజామున 3.40 గంటలకు ఆమె తుదిశ్వాస విడిచారు. రత్నమ్మ భర్త సి.మునిస్వామినాయుడు. వీరికి ఆరుగురు సంతానం. పోట్లదుర్తిలో గురువారం ఉదయం 11 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రత్నమ్మ పార్థివదేహానికి తెదేపా, భాజపా, జనసేన నేతలు నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పలు పార్టీల నేతలు ఎంపీ సీఎం రమేష్‌ను ఫోన్‌లో పరామర్శించారు.

☛ ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ మరణంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అనకాపల్లి పట్టణం: ఎంపీ సీఎం రమేష్ తల్లి మృతికి భాజపా జిల్లా అధ్యక్షులు టి.పరమేశ్వరరావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రమేష్ ఎదుగుదలలో ఆమె పాత్ర ఎనలేనిదని చెప్పారు.

ప్రాంగణ నియామకాల్లో 30 మంది ఎంపిక

పాయకరావుపేట, న్యూస్‌టుడే: స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 30 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ (హైదరాబాదు) ఆధ్వర్యంలో విద్యార్థులకు రాతపరీక్ష నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి వివిధ విభాగాల్లో పనిచేసేందుకు అవకాశం కల్పించారు. విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులను శ్రీప్రకాష్ విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్ అభినందించారు. హెటిరో హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి, సీహెచ్.మణికంఠ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్

క్షేత్ర పర్యటనతో విజ్ఞానం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: క్షేత్ర పర్యటనతో విద్యార్థులు విజ్ఞానాన్ని పొందుతారని అచ్యుతాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు బుధవారం అనకాపల్లిలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వ్యవసాయ రంగంలోని వైజ్ఞానిక విషయాలపై సీనియర్ శాస్త్రవేత్త సీహెచ్.ముకుందరావు విద్యార్థులకు అవగాహన కల్పించారని ఆమె తెలిపారు. పీఎంశ్రీ పరిధిలో ఉండే పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం క్షేత్ర పర్యటనకు అవకాశం కల్పించిందని తెలిపారు.

పాఠశాల నుంచి బయలుదేరిన విద్యార్థులు

IN THE HONOURABLE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE AT ANAKAPALLI
EP No: 76/2017 in AC No: 56/2015
BETWEEN:
M/s Shriram City Union Finance Ltd, Anakapalli Branch, Visakhapatnam ...D.H.R.
AND
Y. Chinna Rao & others ...J.D.Rs
TO:
JDR 1: Mr. Yellapu Chinna Rao, S/o Y. Veeru Naidu, D.No.5-5, Patavuru, Yelamanchili, Visakhapatnam Dist.
వేలం ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అవార్డు అమలులో సొమ్ము రాబట్టు నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానములో తేది. 12-12-2025న ఉ॥ 10.30 ని॥ల నుండి సా॥ 5.00 గం॥ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయములో వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియబేయడమైనది.
JDR No.1 SCHEDULE OF IMMOVABLE PROPERTY
Visakhapatnam Distret, Anakapalli Sub-District, Anakapalli Mandalam, Anakapalli Village accounts, GM Ward No. S1, S.No. 718/7, an extent of Ac.0.24 Cents or 0.097 hectors or 1161.6 Sq. yards or 975.44 Sq.Meters bounded by: **East:** Land sold to Dadi Veeru Naidu; **South:** Land in S.No. 718/7 part; **West:** Well in S.No. 718/6 and Panta Kaluva in S.No. 718/1; **Narth:** Land in S.No. 718/4 and 5.
DHR VALUE: 6,51,136/- **AMIN VALUE:** 6,00,000/-
HEARING DATE: 12/12/2025
FURTHER HEARING: 19/12/2025
KODURI SREENIVASA RAO, ADVOCATE
S-2, BAHARAT APPARTMENTS, SEETHAMMADHARA, VISAKHAPATNAM. **CELL: 7780627930, 9908495858**

సమాజంలో భాగమై.. సేవలో మమేకమై

పాయకరావుపేట, న్యూస్‌టుడే

చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక సేవలపై ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. పేటలోని స్పేసెస్ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యాన విద్యార్థులంతా పల్లెబాట పట్టారు. సమాజంలో భాగమై... సేవల్లో మమేకం అవుతున్నారు. మండలంలోని మంగవరంలో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

పల్లె ప్రజలకు బాసటగా...

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పల్లెప్రజలకు బాసటగా నిలిచే కార్యక్రమాలను విద్యార్థులు చేపడుతున్నారు. ప్రణాళికబద్ధంగా వారం రోజులపాటు రోజుకో అంశాన్ని ఎంచుకుంటున్నారు. ఇప్పటికే వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత, డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామంలో ర్యాలీ చేపట్టారు. సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన ఆహారంపై ఇంటింటికీ వెళ్లి వివరిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తున్నారు. పుస్తకాలు, పెన్నులతో కుస్తీ పట్టిన చేతులతో చీపుర్లు పట్టుకుని వీధుల్లో చెత్తను తొలగిస్తున్నారు. గ్రామంలో మొక్కల పెంపకాన్ని చేపట్టనున్నారు. నిపుణులైన వైద్యబృందంతో కంటి, దంత వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. కళాశాల దశలో సమష్టితత్వం, సామాజిక అంశాలపై అవగాహనకు శిబిరాలు దోహదం చేస్తున్నాయని ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి జి.టి.నాయుడు తెలిపారు. శిబిరం ద్వారా గ్రామంలో చేపట్టిన పనులపై నివేదికలు రూపొందిస్తామని పేర్కొన్నారు.

మంగవరంలో పారిశుద్ధ్యం పనుల్లో ఎన్‌సీసీ విద్యార్థులు

గ్రామాలపై అవగాహన

గ్రామాల్లో సమస్యలపై అవగాహన వచ్చింది. సేవా కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని గుర్తించాం. చదువుతోపాటు సామాజిక అంశాలపైనా పట్టు సాధించాం. అందరూ కలిసి పనిచేయడంతో సమష్టితత్వం అలవడింది.
– కె.సురేష్, బీకాం

సమస్యలు వివరించాం..

ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, మత్తు పదార్థాలతో వచ్చే అనర్థాలను మహిళలకు వివరించాం. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించాం. గ్రామస్థుల స్పందన బాగుంది.
– బి.జగదీశ్వరి, బీఎస్సీ

పరిహారం చెల్లించకుండా ఖాళీ చేయమంటే ఎలా..

నక్కపల్లి, న్యూస్‌టుడే: పునరావాస కాలనీలో సదుపాయాల్లేకుండా నిర్వాసితులను ఇళ్లు ఖాళీ చేయమంటే ఎక్కడకు వెళతారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు ప్రశ్నించారు. పాటిమీద గ్రామంలో పలువురు నిర్వాసితులతో కలిసి బుధవారం ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు 750 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు చెప్పినా.. ఇంతవరకు వారికి పట్టాలు ఇవ్వలేదని, స్థలాలూ అప్పగించలేదన్నారు. కాలనీ ఏర్పాటు చేస్తున్నా సదుపాయాలేవీ కల్పించలేదన్నారు. దీనికితోడు పూర్తిస్థాయి ప్యాకేజీ, పరిహారాలు చెల్లించకుండానే ఇప్పుడు ఉంటున్న ఇళ్లను ఖాళీ చేయమంటే వీరంతా ఎక్కడకు పోవాలన్నారు. పరిశ్రమ ప్రయోజనాలు చూస్తున్న అధికారులు, నిర్వాసితుల కోసం పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో ఎం.రాజేశ్, ఈశ్వరరావు, అప్పారావు, చిన్నమ్మలు, శ్రీను, వెంకటేష్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



పాటిమీద గ్రామంలో రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

విద్యుత్తు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: విద్యుత్తు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. డిస్కమ్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ సాయిబాబు, ఎకం నిర్మలమూర్తి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా రీజనల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాసరావు, చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా డి.బాపిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వరహాలు, కోశాధికారిగా పీఎస్ఎన్ మూర్తిలను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేసింది. వీరిని సంఘ ప్రతినిధులు సత్కరించారు.

అయిదు టిప్పర్లకు రూ. 2.85 లక్షల జరిమానా

రాంబిల్లి, న్యూస్‌టుడే: సామర్థ్యానికి మించిన బండరాళ్ల లోడుతో నావికా స్థావరం ప్రాజెక్టుకు వెళ్తున్న అయిదు టిప్పర్లను బుధవారం రవాణా, పోలీసు అధికారులు సీజ్ చేశారు. వెంకటాపురం కూడలిలో వాహనాల తనిఖీల్లో అధిక లోడుతో వెళ్తున్న వీటిని పట్టుకున్నారు. వీటిపై రూ. 2,85,180 జరిమానా విధించామని సీఐ సీహెచ్. నరసింగరావు, అనకాపల్లి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.వాసు తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ✆ ✆ 9396 999 669.

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft. New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Contact Ph: 7893126804.

EENADU Classifieds

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sq.Yds. Cellar + G+1 Building for sale. East Facing Excellent Vastu. Prime Location. 22K Rents Guaranteed. ✆ 9885824528.

PLOT FOR SALE

ANANDAPURAM

Google **డేటాసెంటర్@** తర్లువాడ, భోగాపురం Airport @ తగరపువలస & వైజాగ్ GVMC పరిధిలో VMRDA Open Plots ✆ 9502230091

BHOGAPURAM

భోగాపురంకి అతిచేరువలో 100 చ॥గ॥ స్థలం కేవలం 5,50,000/- మాత్రమే. 30అ॥రోడ్డు, NH-16కు దగ్గర్లో. స్పాట్ రిజి. Contact: 7780686073, 9676241297.

JOBS

@@ ISO** Co. Needs for Vizag Branch 1. Admin Managers (Rtd./ VRS) 2. Telecaller (F) 2 yrs. exp. Good Package. ✆ 9848551846.

Wanted Marketing Executive for Promoting our Building Material Products in Vizag. Attractive Salary + Incentive. Contact Phone: 8500358002.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి ప్రస్తుతం ఉన్న రోడ్లు ద్వారా 19KM (ఫ్యూచర్‌లో స్ట్రెయిట్ రోడ్లు వల్ల 11KM లోపు) విజయనగరం రైల్వేస్టేషన్‌కి 5KM బస్టాండ్‌కి, ఐనాక్స్‌కి, షాపింగ్ సెంటర్స్‌కి 4 లేదా 4.5 Kms దూరంలో విజయనగరం-రాయపూర్ హైవేకి, వైజాగ్-విజయనగరం హైవేకి 800 మీ. దూరంలో కార్నర్‌లో VMRDA & RERA అప్రూవల్ ప్లాట్స్ కమీషన్ బేసిస్‌లో సేల్స్ కొరకు మార్కెటింగ్ ఉద్యోగం చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నాం. ✆ 6302273234.

కావలెను. సువర్ణావకాశం మీరు VRS, Retd., ఇన్సూరెన్స్, టీచర్లు, చిట్స్, హౌస్‌వైఫ్స్, బిజినెస్ వారికి మా కార్పొరేట్ సంస్థలో మేనేజర్ హోదాతో ఆదాయం రూ. లక్ష ఆపైన సంపాదన. స్త్రీ/ పురుషులు. Contact Ph: 7893938040, 9553529529.

అవుట్ సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలికాలర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్ కావలెను. 10th- డిగ్రీ, MBA, B టెక్, జీతం: 18K- 32K. Contact Ph: 9573635594, 9121044796.

FACULTY/ TEACHERS

REQUIRED FACULTY
B.Tech./ M.Tech. in Mechanical- EEE, CS, ECE & Civil
Yalamarty
COLLEGE OF POLYTECHNIC
TARLUWADA, Visakha-52
Contact
9849116444
8498053326

SECURITY GUARDS

సబ్బవరం ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ఆఫీసర్స్ (Ex. Service man) కావలెను. 12గం॥ డ్యూటీ జీ: SO:25k, S/G:16k ✆9573335319.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి కోర్టులో..

ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించి, దాని విలువలు కాపాడేందుకు బాధ్యత తీసుకోవాలని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో బుధవారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనకాపల్లి కోర్టులో పదో అదనపు జిల్లా జడ్జి నరేష్, న్యాయమూర్తులు ధర్మారావు, రమేష్, విజయలక్ష్మి, నిఖిత రాజ్యాంగానికి లోబడి ప్రజలకు న్యాయసేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

పెళ్లి వేడుకల్లో అపశ్రుతి

తుని, న్యూస్‌టుడే: పట్టణంలోని బెల్లపువీధి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం అపశ్రుతి చోటుచేసుకుంది. పెళ్లితంతు జరుగుతుండగా ఒక్కసారిగా విశ్రాంతి గదిలో ఉన్న ఏసీ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో మండపం అంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. పెళ్లిబృందం సభ్యులు వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. ఈలోగా అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులు నార్ల రత్నాజీ, కుక్కడపు బాలాజీ, కడిమిశెట్టి రాజు తదితరులు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ క్రమంలో ఓ వృద్ధురాలు పొగలో చిక్కుకుపోయి ఇబ్బంది పడ్డారు. గాలి వచ్చేందుకు కొన్ని అద్దాలు పగలగొట్టారు. ఏ విధమైన ప్రాణనష్టం జరగలేదు. లోపల ఉన్న సామగ్రి కొంతమేర కాలిపోయాయి. పొగతో మండపంలోని గదులు పాడయ్యాయి. ఈ వివాహ వేడుక అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రాంతానికి చెందినవారిదని తెలిసింది. సకాలంలో స్పందించడంతో రూ.లక్షలు విలువైన సామగ్రిని కాపాడగలిగామని అగ్నిమాపక అధికారి రాముడు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తొండంగి, న్యూస్‌టుడే: హైవేపై జరిగిన ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలివీ.. నక్కపల్లి మండలానికి చెందిన దంపతులు బాబ్జీ, మంగ ద్విచక్ర వాహనంపై బుధవారం కాకినాడ జిల్లా శంఖవరం మండలం కొంతంగి వచ్చి తిరుగు ప్రయాణంలో స్వగ్రామం వెళ్తున్నారు. బెండపూడి వద్ద జాతీయ రహదారిపైకి వచ్చే సమయంలో కత్తిపూడి నుంచి తుని వైపు వెళ్తున్న లారీ వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో మంగ కాలికి గాయమైనట్లు తెలిపారు. వైద్యం కోసం కాకినాడ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బాబ్జీకి ఎలాంటి గాయాలు కాలేదు.

బెల్టు దుకాణాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

మద్యం దుకాణదారులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నక్కపల్లి: గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలను ఎవరు ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు హెచ్చరించారు. నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆయన మద్యం దుకాణ నిర్వాహకులతో బుధవారం సమావేశమయ్యారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన సమయాల్లోపే దుకాణాలను తెరవడం, మూయడం చేయాలన్నారు. సీఐ జె.మురళి పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

విశాఖపట్నం: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎంవీపీ పోలీసుస్టేషన్ సీఐ ప్రసాద్ తెలిపారు. వివరాలిలా.. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రాప గ్రామానికి చెందిన శోభ నందిని (19) మద్దిలపాలెంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ స్థానిక వి.ఎస్.కృష్ణా కళాశాలలో బీఎస్సీ ఆఖరి సంవత్సరం చదువుతోంది. ఆమె బుధవారం తన గదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడి చరవాణిని స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

మూడో యువకుడి మృతదేహం లభ్యం

దేవరాపల్లి, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో బోటు బోల్తా ఘటనలో గల్లంతైన దెబర రమేష్ (18) మృతదేహం బుధవారం లభ్యమైంది. దీంతో ఈ ఘటనలో గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమైనట్లేనని అధికారులు తెలిపారు. అటవీ సంపద అక్రమ రవాణాను అరికట్టడానికి వెళ్లిన జీనబాడుకు చెందిన నలుగురు ఆదివారం బోటు ప్రమాదానికి గురయ్యారు. వారిలో ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో ఈ మూడు కుటుంబాలకు తీరని శోకం మిగిలింది. రెవెన్యూ, అటవీ, పోలీసుశాఖల అధికారులు అప్పటి నుంచి బుధవారం వరకు జీనబాడులోనే మకాం వేశారు. గంజాయి జీవన్‌కుమార్ మృతదేహం ఆరోజే బయటపడగా, మిగతా ఇద్దరు గాలి అప్పారావు, దెబర రమేష్ ఆచూకీ కోసం ఎస్‌డీఆర్ఎఫ్ బృందం గాలించి మృతదేహాలను వెలికి తీసింది.

ఉమ్మలాడ సర్పంచి గంగయ్యమ్మ మృతి

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం ఉమ్మలాడ సర్పంచి **సూరిశెట్టి గంగయ్యమ్మ** (70) మంగళవారం అర్ధరాత్రి మృతిచెందారు. ఈమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమెకు ఇద్దరు కుమారులు. వైకాపా మద్దతుతో సర్పంచిగా గెలిచి ఇటీవల భాజపాలో చేరారు. బుధవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	100	98
లైవ్	127	118
డ్రెస్డ్	184	206
స్కిన్‌లెస్	210	216

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు నవ్య

విద్యార్థినితో ఉపాధ్యాయులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తుమ్మపాల జడ్పీ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.నవ్య ఎంపికైంది. ఇటీవల జరిగిన పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిందని హెచ్ఎం శంకరరావు పేర్కొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

అనకాపల్లి పట్టణం: నిబంధనలు పాటించని క్వారీ వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రావణి తెలిపారు. క్వారీ నిర్వాహకులతో బుధవారం అనకాపల్లిలో సమావేశం నిర్వహించారు. అధికలోడుతో వెళ్లే వాహనాలపై చర్యలు తప్పవన్నారు. కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. సీఐలు వెంకటనారాయణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

చరవాణి పక్కన పెట్టి.. చదువుపై దృష్టిపెట్టి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చరవాణిని పక్కనపెట్టి.. చదువుపై దృష్టి సారిస్తేనే బంగారు భవిత సాధ్యమని విద్యార్థులు పేర్కొన్నారు. చరవాణిని అవసరమైనంత మేరకు వాడాలని, దాన్ని వ్యసనంగా చేసుకోవద్దంటూ వక్తృత్వ పోటీల్లో అభిప్రాయాలు వెలిబుచ్చారు. 'ఈనాడు', 'ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలు' బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేశారు. దీనిలో ప్రతిభచూపిన ఎస్.హేమంత్ జగన్నాథ్, కె.ప్రశాంత్, సీహెచ్ ఫిలిప్‌రాజుకు ఎంఈఓ-2 చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జాన్‌ప్రసాద్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు నానాజీ, మురళీ, సతీష్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో ఎంఈఓ-2 రమేష్‌బాబు తదితరులు

వక్తృత్వ పోటీలో మాట్లాడుతున్న విద్యార్థి

ప్రసంగాలు అదరహో!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. నేటి సమాజంలో విద్యార్థులపై చరవాణి పాత్ర అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఆకట్టుకునేలా ప్రసంగించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో అనకాపల్లి నారాయణ పాఠశాలలో బుధవారం వక్తృత్వ పోటీలు జరిగాయి. పోటీల్లో డి.లక్ష్మీశ్రీగణ (8వ తరగతి), కె.మల్లికార్జున శరణ్ (7వ తరగతి), బి.బాలాజీ వెంకటసాయి (9వ తరగతి)లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా బహుమతులు అందజేశారు.

అనకాపల్లి నారాయణ పాఠశాలలో..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా

పెరుగుతున్న చోరీలు.. కలవరంలో ప్రజలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

గ్రామాల్లో పెరుగుతున్న చోరీలు ప్రజలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. జాతీయ రహదారి పక్కగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దుండగులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి మండలంలో రెండు రోజుల వ్యవధిలో రెండు చోరీలు జరిగాయి. విలువైన బంగారు వస్తువులను కాజేశారు. అనకాపల్లి గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 24 చోరీలు జరిగాయి. వీటిలో 12 కేసులను పోలీసులు ఛేదించగలిగారు. మిగిలిన కేసుల్లో నిందితుల కోసం వెతుకుతున్నారు. గ్రామీణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 32 పంచాయతీలు ఉన్నాయి. పట్టణ శివారు ప్రాంతాల్లో నివాసాలు పెరుగుతున్నాయి. ఇక్కడ పోలీస్ భద్రతను పెంచడంలో అధికారులు దృష్టి సారించడం లేదు. సిబ్బంది కొరతతో రాత్రివేళలో నిఘా కొరవడుతోంది. ఇదే దొంగతనాలకు దారితీస్తోంది. తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రివేళల్లో చోరీలు చేస్తున్నారు. కొత్తూరు నర్సింగరావుపేటలో మేడమీద తండ్రి, కొడుకు పడుకుని ఉండగా కింద గదిలో దొంగలు ప్రవేశించి బంగారు నగలు, వెండి వస్తువులను ఇంట్లో కుటుంబసభ్యులు ఉండగానే చోరీ చేయడం కలవరానికి గురిచేస్తోంది. నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతోంది. సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో లేని కారణంగా నిందితులను పట్టుకోవడం కష్టమవుతోంది. ఎక్కడికక్కడ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలను కట్టడి చేయొచ్చని భావిస్తున్నారు.

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న గ్రామీణ సీఐ అశోక్‌కుమార్, సిబ్బంది

కొరవడుతున్న అవగాహన: కుటుంబసభ్యులు ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భాల్లో ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు ప్రచారం చేస్తున్నా దీనిపై ప్రజల్లో అవగాహన కొరవడుతోంది. గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు ఒక ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాను ఇచ్చినా దీన్ని వినియోగించడం లేదు. ఈ పరిణామాలు చోరీలు పెరగడానికి కారణంగా మారుతోంది. వీటిని అరికట్టేలా పోలీసులు నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

రాత్రివేళల్లో పహారా పెంపు: జాతీయ రహదారి సమీప ఇళ్లల్లో చోరీలు జరగకుండా ప్రత్యేక నిఘా పెడుతున్నాం. రాత్రివేళల్లో పర్యవేక్షణ పెంచుతున్నాం. ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాలపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. మెజార్టీ చోరీ కేసులు ఛేదించాం. మిగిలిన కేసుల్లో నిందితులను త్వరలోనే పట్టుకుంటాం. – రవికుమార్, ఎస్సై, అనకాపల్లి గ్రామీణ పోలీస్‌స్టేషన్

అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: రేగుపాలెం పంచాయతీ పరిధిలోని శివారు మల్లవరంలో అనుమతులు లేకుండా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పంచాయతీ కార్యదర్శి రవిని వివరణ కోరగా భవన నిర్మాణానికి సంబంధించిన పత్రాలు సమర్పించే వరకు నిర్మాణాలు నిలిపివేయాలని నోటీసులు జారీ చేశామన్నారు. అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మల్లవరంలో నిర్మిస్తున్న భవనం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జంపపాలెంలో గురువారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు ఎక్కడంటే..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: యర్రవరం, ఉప్పవరం, మర్రివరం, ఎస్.రాయవరం, ఎం.జగన్నాథపురం గ్రామాలకు ఈనెల 28న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్, ఏఈ భానుప్రకాశ్ తెలిపారు.

కవి కొప్పిశెట్టి మృతి

ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రముఖ కవి కొప్పిశెట్టి సూర్యనారాయణ (71) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఎలమంచిలికి చెందిన ఈయన పలు ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేశారు. పలు రచనలతో జిల్లాలో గుర్తింపు పొందారు. బుధవారం ఆయన ఎలమంచిలి నుంచి అచ్యుతాపురం వెళ్తూ గుండెపోటుతో మృతి చెందారు. ఎలమంచిలిలో నిర్వహించిన అంత్యక్రియలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, కవులు తరలివచ్చి ఆయనకు నివాళులు అర్పించారు. కూండ్రపు సంతోష్, మూర్తి తదితరులు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పీఆర్‌టీయూ ఎస్.రాయవరం మండల శాఖ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికలో మండల అధ్యక్షుడిగా బాలు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సమన్వయకర్తగా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శిగా రమేష్ ఎన్నికయ్యారు.

పోరుబాటను విజయవంతం చేయండి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 28న విజయవాడలో నిర్వహించనున్న విద్యా పోరుబాటను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాల్ పిలుపునిచ్చారు. అడ్డురోడ్డు కూడలిలో బుధవారం విద్యార్థులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు భవాని, జ్యోతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలకు వితరణ

కశింకోట, న్యూస్‌టుడే: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాల్లో భాగంగా బుధవారం కశింకోట, తాళ్లపాలెం పీహెచ్‌సీలకు యువసేన ప్రతినిధులు గొంతిన గంగాధరరావు, జెర్రిపోతుల సూర్యనారాయణ ఆధ్వర్యంలో బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. నాయకులు వేగి గోవిందు, వెంకటరమణ, సిరిరెడ్డి శ్రీనివాసరావు, ఉల్లింగల రమేష్, ఉగ్గిన నాయుడుబాబు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ధర్మవరంలో కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సరస్వతీదేవి విగ్రహాన్ని బుధవారం ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొరారు సాంబశివరావు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొరారు నరేష్, తాటిపాకల మాణిక్యాలరావు, కొసిరెడ్డి నాగు, అల్లాడు గోవింద్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి..

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం కోరారు. అచ్యుతాపురం డిగ్రీ, జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. బాల్యవివాహాలు వల్ల ఇబ్బందులు, మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యాసంస్థల ఛైర్మన్ పల్లి శేషగిరిరావు, అధ్యాపకులు చిన్నారెడ్డి సరోజని, సోమి, ప్రసన్న, రత్నకుమారి, వసంతరావు పాల్గొన్నారు.

మునగపాకను అనకాపల్లి డివిజన్‌లోనే కొనసాగించాలి

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని వెంకటాపురం మాజీ సర్పంచి సుందరపు వెంకట కనక అప్పారావు డిమాండ్ చేశారు. అనకాపల్లికి కిలోమీటరు దూరంలో ఉన్న మునగపాక మండలాన్ని 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌లో చేర్చడం సరికాదన్నారు. యథావిధిగా అనకాపల్లి డివిజన్‌లోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు లేఖలు పంపామన్నారు.

ప్రయాణం భయం.. భయం

తుమ్మపాల ప్రధాన రహదారి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మపాల వద్ద రహదారి మరమ్మతులకు గురైంది. గ్రామంలోని ప్రధాన రహదారిపై గోతులతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అనకాపల్లి నుంచి చోడవరం వెళ్లే మార్గంలో తుమ్మపాల వద్ద మూడు చోట్ల రహదారి మరమ్మతులకు గురైంది. కొద్దిపాటి నిధులతో ఈ సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉన్నా ఆ దిశగా అధికారులు చొరవ తీసుకోవడం లేదు. వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు దిగితే అంతే!

ఎలమంచిలి, న్యూస్‌టుడే: రోడ్డు అంచులు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రాత్రి సమయాల్లో వాహన చోదకులు ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలకు గురవుతున్నారు. రేగుపాలెంలో రోడ్డు అంచులు కంకరతో చదును చేయకపోవడంతో మరి కొన్ని చోట్ల కాలువ నిర్మించలేదు. వర్షాలకు రోడ్డు కింద మట్టి కోతకు గురై అంచులన్నీ ప్రమాదకరంగా మారాయి. ఈమార్గంలో వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రి పూట తరచూ ప్రమాదాలు ఎదురవుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

రేగుపాలెంలో ప్రమాదకరంగా మారిన అంచులు

పొంచి ఉన్న ముప్పు

ప్లాట్‌ఫాం-విశ్రాంతి భవనం మధ్య ఖాళీ ప్రదేశం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వేస్టేషన్‌లో ఆధునికీకరణ పనులు నిలిపివేయడంతో ప్లాట్‌ఫాంలు ప్రమాదకరంగా మారాయి. ఒకటో నంబరు ప్లాట్‌ఫాం పక్కన విశ్రాంతి భవనం నిర్మిస్తున్నారు. వీటి మధ్య ఖాళీ స్థలం వదిలేయడంతో ఆదమరిచి వెళ్లేవారు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉన్న ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడాన్ని పలువురు విమర్శిస్తున్నారు.

జలసిరి... పంటలకు ఊపిరి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వరుణుడి కరుణ, ఇటీవల మొంథా తుపాను వర్షాలు పంటలకు ఊపిరి పోస్తున్నాయి. వాస్తవానికి తాండవ నదిలో నవంబరు నెలాఖరు నాటికి నిల్వలు తగ్గిపోతుంటాయి. కానీ ఈసారి జలసిరితో తాండవ కనువిందు చేస్తోంది. నదిలో ఉన్న నీటికి తోడు తాండవ జలాశయం నుంచి జలాలు వస్తున్నాయి. పట్టణంలోని భూమి, మురా ఆనకట్టల వద్ద జలకళ సంతరించుకుంది. రైతులకు నీరు అందుతుందని అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

భూమి ఆనకట్ట వద్ద జలసవ్వడి

డొంకాడ కొత్తూరులో స్వామికి పూజలు

నునపర్తిలో..

కమనీయం కార్తికేయుని కల్యాణం

కశింకోట, అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని బుధవారం కశింకోట అయ్యప్పస్వామి దేవాలయంలో వల్లీ, దేవసేన సమేత కార్తికేయుని కల్యాణం కన్నుల పండువలా నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు స్వామివారికి సామూహిక అభిషేకాలలో పాల్గొని పూజలు చేశారు. నునపర్తిలో స్వామి కల్యాణంలో పాల్గొనేందుకు భక్తులు కావిళ్లతో ఆలయానికి బయలుదేరారు. 200మంది వరకు భక్తులు కావిడి సేవలో పాల్గొన్నారు. నిర్వహించారు. దిబ్బపాలెంసెజ్ కాలనీలో స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, సతీష్‌కుమార్, ప్రగడ నాగేశ్వరరావు, తదితరులు హాజరై పూజలు చేశారు.

పాయకరావుపేటలో..

కశింకోటలో..

అనకాపల్లిలో..

ప్రపంచానికే తలమానికం భారత రాజ్యాంగం

కొత్తూరు (అనకాపల్లి), నెహ్రూచౌక్, కశింకోట: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ జి.జయబాబు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అధ్యక్షులు పిల్లా హరశ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. కశింకోటలో అంబేడ్కర్ విగ్రహానికి సీఐ అల్లు స్వామినాయుడు నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచానికే తలమానికమన్నారు. శివలంక సత్యనారాయణ సహకారంతో పేదలకు దుస్తులు అందజేశారు.

ఎలమంచిలి గ్రామీణం, అచ్యుతాపురం, మునగపాక, న్యూస్‌టుడే: జంపపాలెం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. పిరమిడ్ విన్యాసాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కొండకర్ల జడ్పీ పాఠశాలలో వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంఈఓ సీఆర్‌కే దేవరాయల్, హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. అచ్యుతాపురం గ్రంథాలయంలో ఎల్వీ రమణ అంబేడ్కర్, రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ సేవలను కొనియాడారు. మునగపాకలో అంబేడ్కర్ విగ్రహానికి శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీలా స్రవంతి అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. నాగులాపల్లి జడ్పీ పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

నక్కపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు

పాయకరావుపేట, ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: పేట మండల కాంప్లెక్సు ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దారు ఎస్.ఎ.మహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, నాటక అకాడమి డైరెక్టర్ కేరీ, జి.కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కొరుప్రోలు, గోకులపాడు, గుడివాడ, ఎస్.రాయవరం, ధర్మవరం-అగ్రహారం తదితర గ్రామాల్లో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యాన అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనకాపల్లిలో వేడుకల్లో పాల్గొన్న న్యాయవాదులు

ఆలయ హుండీ ఆదాయం రూ. 1.24 లక్షలు

కొత్తూరు (అనకాపల్లి): అనకాపల్లి సుంకరమెట్ట కూడలిలో ఉన్న శ్రీసత్యనారాయణస్వామి, శ్రీసూర్యనారాయణ స్వామి వార్ల దేవాలయంలో బుధవారం హుండీల లెక్కింపు చేపట్టారు. ఆలయ కమిటీ ఛైర్మన్ బొడ్డేడ మురళీ, ధర్మకర్తలు, అధికారులు హుండీలను లెక్కించారు. కార్తిక మాసం నెల రోజులు భక్తులు సమర్పించిన కానుకలు రూ. 1,24,334 వచ్చినట్లు వారు ప్రకటించారు. ధర్మకర్తలు సూరిశెట్టి బల్లమ్మ, దొడ్డి భరత్, కర్రి లక్ష్మి, మారిశెట్టి అరుణ, తురకలపూడి ఈశ్వరరావు, కైచర్ల నరసమ్మ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, వాడ నర్సాపురం గ్రామ కాపురస్తుడు వాసపల్లి కాలేబు కుమారుడు రాజా పినిహాస్ నాకు ఇచ్చిన భోగట్టా పైన యావన్మందికి తెలియజేయడమేమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నా క్లయింట్‌కి ది. 06-01-2023 గల రిజిస్టర్డ్ గిఫ్ట్ శెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 183 ద్వారా దఖలు పడిన స్థిరాస్తిపై ఇతరులకు ఏ ఒక్కరికీ ఎట్టి అనుభవం, స్వాధీనం లేనటువంటిన్నీ, నా క్లయింట్‌కి మాత్రమే సంపూర్ణ హక్కు, అనుభవం, స్వాధీనం కలిగిన ఆస్తిలో నా క్లయింట్ "చర్చి" నిర్వహించుకొనుచున్నాడనియు, ఈ మధ్య సర్కారు రికార్డులో నా క్లయింట్ పేరు నమోదు కాబడిన ఆస్తి విషయమై నా క్లయింట్ విరోధస్తులు ప్రోత్సాహంపై అనృతపు దస్తావేజులు సృష్టించుకొని నా క్లయింట్ ఆస్తిపై దస్తావేజులు కలిగియున్నారనియు, నా క్లయింట్ ఆస్తిపై పరిసర ప్రాంతాలలో విస్తృత ప్రచారం చేయదలచుచున్నారని నా క్లయింట్ శ్రేయోభిలాషుల ద్వారా నా క్లయింట్‌కు తెలియవచ్చినదనియు, అందున ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఇతరులకు ఏ ఒక్కరికీ ఎట్టి హక్కులు, స్వాధీనం, అనుభవం లేనప్పటికీ వారి వద్ద గల అనృతపు దస్తావేజుల ఆధారంగా ఎట్టి కొనుగోలు వగైరాలు చేయదలచిన సదరు దస్తావేజులు నా క్లయింటుని బైండు (BIND) చేయవని, ఇందు మూలంగానా క్లయింట్ నాకు ఇచ్చిన సమాచారంపై ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావత్ మందికి తెలియజేయడమైనది.

ఆస్తి వివరం: అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, గొరపూడి గ్రామ పంచాయతీ పరిధిలో చేరిన గొరపూడి శివారు, అప్పన్నపాలెం తా॥ సర్వే నెం.97-B1.Dలో విస్తీర్ణం ఎ.0-08 సెంట్లు హెక్టార్లు 0.032 లేక 387.2 చ॥గజముల ఆస్తికి హద్దులు.

తూర్పు: గొర్లె దేముళ్ళమ్మ గారి స్థలం; **దక్షిణం:** పైడమ్మ మాన్యం; **పడమర:** వెంకటాపురం నుండి రాంబిల్లి పోవు రోడ్డు; **ఉత్తరం:** మేడ అప్పల గురునాథం స్థలం.

యలమంచిలి, ది:26-11-2025.
దొడ్డ నాగేశ్వరరావు, అడ్వకేట్, యలమంచిలి, సెల్: 94414 66767

మాక్ అసెంబ్లీని తిలకించిన విద్యార్థులు

కార్యక్రమం తిలకిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అమరావతిలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీలను పేటలోని పాఠశాలల్లో ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించారు. బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తెరపై అసెంబ్లీలో విద్యార్థుల తీరును తిలకించారు. ఎంఈఓ-2 రమేష్‌బాబు, ప్రధానోపాధ్యాయిని భవాని తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

కశింకోట, న్యూస్‌టుడే: ప్రజలంతా ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ అల్లు స్వామినాయుడు అన్నారు. కొత్తపల్లి-బుచ్చెయ్యపేట గ్రామాలలో బుధవారం రాత్రి సెల్‌ఫోన్లు దొంగతనాలు చేసి వాటిని ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై అవగాహన కల్పించారు. ఫోను నుంచి ఎటువంటి లావాదేవీలు చేయకుండా నగదు అపహరించినట్లు సంక్షిప్త సమాచారం వస్తే అధైర్యపడకుండా 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ అల్లు స్వామినాయుడు

సచివాలయ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లిలో సచివాలయ ఉద్యోగి మృతికి జోనల్ కమిషనర్ వేధింపులే కారణమని ఆరోపిస్తూ బుధవారం రాత్రి అనకాపల్లిలో సచివాలయ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘ నాయకుడు ఉమామహేశ్వరరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉద్యోగుల సంఘ గౌరవాధ్యక్షుడు గంటా శ్రీరామ్ తదితరులు మాట్లాడారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ఏకపక్ష నిర్ణయాలు సరికాదు

కొత్తూరు (అనకాపల్లి), కశింకోట, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లపై సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, ధర్నాలు చేపట్టారు. అనకాపల్లిలో ప్రధాన రహదారుల్లో బుధవారం కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేసి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ ఆయిషాకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకరరావు, కర్రి అప్పారావు, గండి నాయనబాబు, గంటా శ్రీరామ్, వియ్యపు రాజు పాల్గొన్నారు. అచ్యుతాపురంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. నాయకులు చోడిపల్లి అప్పారావు, సోమునాయుడు, రాజాన సత్తిబాబు, కర్రి నాయుడు, తట్టా రాజు, సన్యాసినాయుడు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లను తక్షణం రద్దుచేయాలని వివిధ ప్రజాసంఘాలు కశింకోటలో నిరసన వ్యక్తం చేశాయి. దాకారపు శ్రీనివాసరావు, డి.డి.వరలక్ష్మి, టి.తనూజ, సూర్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓకు వినతిపత్రం

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని బృందావనంలో దుర్గాలమ్మ చెట్టు వద్ద డ్రైనేజీలోని మురుగు ఇళ్ల మధ్య ఉన్న ఖాళీస్థలంలో చేరింది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – దొర, స్థానికుడు, ✓: మురుగు డ్రైనేజీలో పోయేందుకు ఏర్పాట్లు చేస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – నాగార్జున, శానిటరీ మేస్త్రి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని తాండవ వంతెన రక్షణ గోడలు శిథిలావస్థకు చేరాయి. ప్రమాదకరంగా మారాయి. – పి.శ్రీనివాస్, పాయకరావుపేట, ✓: వంతెన కాకినాడ జిల్లా పరిధిలో ఉంది. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తాం. – కె.డేవిడ్, డిప్యూటీ ఎంపీడీఓ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని బృందావన కాలనీలో మట్టిరోడ్డుతో ఇబ్బంది పడుతున్నాం. – అప్పలనాయుడు, అనకాపల్లి ✓: రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – శేఖర్, జీవీఎంసీ ఈఈ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలిలోని యానాద్రి కాలువలో మురుగుతో దోమలు పెరిగిపోయాయి. కాలువ శుభ్రం చేయించాలి. – జె.రమణ. ఎలమంచిలి ✓: కాలువ శుభ్రం చేయించి దోమల నివారణకు మందులు చల్లిస్తాం. – బాకూరి ప్రసాదరాజు, కమిషనర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలిలో యువకులు బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. రోడ్డుపై వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారు. – ఎం.శ్రీవల్లి, ఎలమంచిలి ✓: ప్రతి రోజు రోడ్డుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తాం. – సావిత్రి, ఎస్సై

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: పెదపాడులో రోడ్డుకు అడ్డంగా వాహనాలు పార్కుచేసి రాత్రి సమయంలో వదిలేస్తున్నారు. – శ్రీనివాసరావు, తిమ్మరాజుపేట ✓: ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. – వెంకటరావు, ఏఎస్సై

ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) A.G.P గా నియమించినందుకు కృతజ్ఞతలు



అనకాపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (A.G.P.) గా నియమితులవటానికి, సహకరించిన నా అభిమాన ప్రజా ప్రతినిధులకు శ్రేయోభిలాషులకు పేరుపేరున హృదయ పూర్వక కృతజ్ఞాభివందనములు. నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి మంచి పేరు సంపాదించుకుంటానని సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

Ch.I. మైఖేల్ అడ్వకేట్
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, అనకాపల్లి. 9849530895

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

చరవాణికి హద్దు.. చదువే ముద్దు

ఉపన్యాసం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

'ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: చరవాణితో హద్దులో ఉంటూ చదువుకే అధిక ప్రాధాన్యం ఇస్తే మేలని విద్యార్థులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. భాష్యం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోను ప్రభావం' అంశంపై వీటిని చేపటారు. దీని వినియోగం వల్ల విద్యార్థులకు అనర్థాలే ఎక్కువని వివరించారు. వీటికి న్యాయ నిర్ణేతగా ఉపాధ్యాయుడు వనగా నాగేశ్వరరావు వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచిన ఎల్. వెంకటప్రవీణ్, పి. వైష్ణవి, ఎస్. శ్రీనిధిలకు స్కూల్ ప్రిన్సిపల్ ఉప్పల శేష ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ శేషు

కొత్తపెంటలో ధాన్యం కొనుగోలు ప్రారంభం నేడు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపెంటలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని వ్యవసాయాధికారి వై.కాంతమ్మ తెలిపారు. రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో పాటు జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు. ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు హాజరు కావాలని ఆమె కోరారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** రాజు వెడ్స్ రాంబాయి, ప్రేమంటే, శివ రోడ్డు టు రివైంజ్, **ఆడి 2:** ది గర్ల్ ఫ్రెండ్, **ఆడి 3:** 12ఎ రైల్వే కాలనీ, మఫ్టీ పోలీస్, **ఆడి 4:** ప్రేమంటే, రాజు వెడ్స్ రాంబాయి, **బంగార్రాజు:** ప్రీ వెడ్డింగ్‌షో, **రాజు:** జింగిరి,

చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కాంత, **సాయిలక్ష్మి:** శివ, **పూర్ణా:** 12ఎ రైల్వే

చోడవరంలోనే.. ఎక్స్‌రే తీస్తారు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో సదుపాయాలు..

చోడవరం, న్యూస్‌టుడే: ఎక్స్‌రే, ఇతర ఆరోగ్య పరీక్షలకు ఎక్కడికో వెళ్లాల్సిన పని లేదు. చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు సదుపాయాలను సమకూర్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యసేవలపై దృష్టి పెట్టింది, ఎక్స్‌రే, శస్త్రచికిత్స, పోస్టుమార్టం వంటి వైద్య అవసరాలకు అనకాపల్లి లేదా విశాఖలో వెళ్లాల్సి వచ్చేది. ఇక అటువంటి సదుపాయాలన్నీ ఉండేలా ఎమ్మెల్యే రాజు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. వీటితో పాటు తాజాగా రూ.5 కోట్లు నిధులను మంజూరు చేయించారు. దీంతో అదనపు భవనాలతో పాటు అధునాతన సేవలు సమకూరనున్నాయి.

★ ఎక్స్‌రే సదుపాయం గురించి స్థానికులు ఏళ్లుగా ఎదురు చూస్తూ వచ్చారు. ఇటీవల ఆ సదుపాయం ఒనగూరింది. ఎక్స్‌రే యూనిట్‌ను ప్రారంభించారు. యూనిట్‌లో టెక్నికల్ స్టాఫ్‌ను నియమించారు. ఇక నుంచి రోగులకు ఎక్స్‌రే చోడవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోనే తీస్తారు. కొంతకాలంగా మత్తు వైద్యుడు పోస్టు ఖాళీగా ఉంటూ వచ్చింది. గైనకాలజిస్టుగా ఉన్నా మత్తువైద్యుడు లేక శస్త్రచికిత్సలు జరిగేవి కావు. ఇటీవల మత్తు వైద్యురాలు నియామకం కావడంతో శస్త్రచికిత్సలు మళ్లీ మొదలయ్యాయి.

ఎక్స్‌రేకు బయటకు వెళ్లాల్సిన పని లేదు...

★ కు.ని శస్త్రచికిత్సలకు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి వెళ్లాల్సిన ఇబ్బంది తప్పింది. పోస్టుమార్టం గది శిథిలస్థితికి చేరడంతో దాన్ని తొలగించారు. దీంతో పోస్టుమార్టం కోసం అనకాపల్లికి మృతదేహాలను తీసుకెళ్లి మృతుని బంధువులు అక్కడ పడిగాపులు కాచేవారు. సీఎస్‌ఆర్ నిధులతో అన్ని సదుపాయాలలో పోస్టుమార్టమ్ గది రూపు దిద్దుకుంది. పోస్టుమార్టమ్ చేసేందుకు గది, స్టాఫ్‌రూమ్, ఫ్రీజర్ పెట్టేందుకు మరొక గది, విసరాలను నిల్వ చేసేందుకు అల్మారాలను ఏర్పాటు చేశారు. సహాయకుడు ఖాళీని భర్తీ చేయశారు. దీంతో సేవలకు ప్రారంభమయ్యాయి. ఫ్రీజర్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేస్తే మృతదేహాలను ఉంచే అవకాశం ఏర్పడుతుంది. త్వరలోనే త్రీఫేజ్ విద్యుత్తు, ఫ్రీజర్ ఏర్పాటు వంటి వాటికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాజు చెప్పారు.

ఆర్టీసీ ఆదాయానికి తూట్లు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ దుకాణాల సముదాయం నుంచి వచ్చే ఆదాయానికి అధికారులే తూట్లు పొడుస్తున్నారని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు ఆరోపించారు. కాంప్లెక్స్‌లో అసౌకర్యాల గురించి నిధుల కొరత అంటున్న ఆర్టీసీ అధికారులు ఆదాయం విషయంలో మీనమేషాలు లెక్కించడం అనుమానాలకు దారితీస్తోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా నాయకుడు రెడ్డిపల్లి అప్పలరాజు అనకాపల్లి ప్రజా రవాణా అధికారికి వినతిపత్రం అందజేశారు. కాంప్లెక్స్ దుకాణాలలో రెండింటికి అద్దె వసూలుపై విచారణ జరిపించాలని అప్పలరాజు డిమాండ్ చేశారు.

అనకాపల్లి డీపీటీవోకి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకుడు అప్పలరాజు

సొంతింటి కల.. సాకారమయ్యే వేళ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలముండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 ద్వారా అవకాశం కల్పిస్తోంది. ఈ పథకంలో దరఖాస్తులు ఈనెల 5 వరకు మాత్రమే గడువు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థనతో నెలాఖరువరకు పొడిగించింది. పేదల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. గ్రామీణ ఇంటి నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వమిచ్చిన రూ 1.80 లక్షల మినహా జగన్ సర్కార్ బిల్లిచ్చు కూడా ఇవ్వలేదు. ఫలితంగా మాడుగుల మండలంలోని లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేయలేకపోయారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తిచేయడానికి ప్రభుత్వం హామీ ఇవ్వకున్నా పేదలను ఆదుకునేందుకు ముందుకొచ్చింది. ఎస్సీ లబ్ధిదారులకు రూ.75వేలు ఎస్టీ బీసీలకు రూ.50 వేల చొప్పున అదనపు ఆర్థికసాయం అందించింది. తాజాగా పేద, మధ్యతరగతి కుటుంబాలను పక్కా గృహాలు మంజూరు చేసేందుకు ఆవాస్‌ప్లస్ యాప్‌లో ప్రత్యేక సర్వే చేయిస్తోంది.

నియోజకవర్గంలో వివరాలు..		
మండలం	దరఖాస్తులు	యాప్‌లో అప్‌లోడ్ చేసినవి
మాడుగుల	1247	509
కె.కోటపాడు	803	452
చీడికాడ	826	548
దేవరాపల్లి	432	401

ఇంటింటి సర్వే: ఇంజినీరింగ్ సహాయకులు ఇంటింటికెళ్లి ఆవాస్ ప్లస్ యాప్‌లో లబ్ధిదారుల సర్వే చేస్తున్నారు. వారికి సొంతస్థలం దస్తావేజులు, ఆధార్, జాబ్‌కార్డుల, ఆదాయం, కులధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతా వివరాలు చరవాణి నంబరు తదితర వివరాలు అందజేయాలి. స్థలంలో లబ్ధిదారుల ఫొటో జతచేయాలి. వివరాల ముఖ ఆధారిత ధ్రువీకరణతో సర్వే పూర్తవుతుంది.

సర్వే చేస్తున్న మాడుగుల గృహనిర్మాణ శాఖ అధికారులు

త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

ఇళ్లు కట్టుకునే ఉద్దేశం ఉండి, దరఖాస్తు చేసుకున్నవాళ్లు, సంబంధిత అధికారులు ఇంటికి వచ్చినపుడు సహకరించాలి. ఈ నెల 30 ఆఖరు తేదీ. ఇప్పటివరకు దరఖాస్తులను సర్వే పూర్తి చేసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తాం. బుధవారం వరకు మాడుగులలో 509 పైగా యాప్‌లో అప్‌లోడ్ చేశాం. - కలువలనాయుడు, గృహనిర్మాణ శాఖ అధికారి, మాడుగుల

మేడిచర్లలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సోమశేఖర్

నానో యూరియాతో నాణ్యమైన దిగుబడులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: నానోయూరియా వాడకంతో పంటల్లో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఏఓ సోమశేఖర్ సూచించారు. మేడిచర్లలో ఆత్మ వారి ఆధ్వర్యంలో ఈ మేరకు జరిగిన సమావేశంలో ఆయన బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియాను డ్రోన్ ద్వారానే కాకుండా పిచికారీ చేయవచ్చన్నారు. వీఏఏ గౌరీశంకర్, వీఏ జనార్దన్, హిమ, రాముడు, పూడి ప్రకారావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ

గొలుగొండ, న్యూస్‌టుడే: పర్యావరణ రక్షణపై ప్రతీ ఒక్కరు శ్రద్ధ చూపితేనే ప్రజారోగ్యం బాగుంటుందని ఎంపీడీఓ యు. శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం ద్వాక్రా సంఘాల సభ్యులు, వెలుగు సీసీ లతోపాటు సచివాలయాల సిబ్బందికి పారిశుద్ధ్యం మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈఓఆర్డీ శ్రీనివాస్, వెలుగు ఏపీఎం కరుణాకర్ పాల్గొన్నారు.

బెన్నవోలు వంతెన ఇప్పట్లో పూర్తయ్యేనా?

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బెన్నవోలు గ్రామంలో పెద్దేరు ఆవకాలువపై వంతెన నిర్మాణం కలగానే మారింది. ఏళ్ల తరబడి బెన్నవోలు, గౌరీపట్నం గ్రామస్థులు వంతెన నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే ధర్మశ్రీ రూ.80లక్షల నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. బెన్నవోలు, గౌరీపట్నం సర్పంచులు మూడెడ్ల శంకరరావు, కోన చంద్రరావు శంకుస్థాపన చేసినప్పటికీ నిధులు మంజూరుకాక పనులు ముందుకుసాగలేదు. గౌరీపట్నం నుంచి బెన్నవోలు మీదుగా జన్నవరం వెళ్లేందుకు ఈ ఆవకాలువ ప్రధాన ఆధారం. ఇక్కడ వంతెన నిర్మిస్తే రాకపోకలు సులభతరమవుతాయని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

బెన్నవోలు-గౌరీపట్నం పెద్దేరు ఆవకాలువ

ఈ వంతెనతోపాటు రెండు కి.మీ. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది. వర్షం పడితే ఈ మార్గంలో రోడ్డు పూర్తిగా బురదమయంగా మారిపోతోంది. రైతులు పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వరదల సమయంలో పెద్దేరు ఆవకాలువలో నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఇలాంటి సమయాల్లో అనేకమంది రైతులు నీటిలో కొట్టుకుపోయి మృతిచెందిన సందర్భాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ పనులు పూర్తయితే రెండు గ్రామాల ప్రజలు అవస్థలు తొలగుతాయని కోరుతున్నారు.

రెండు వాహనాలపై కేసు నమోదు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడలో బుధవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓవర్ లోడ్‌తో వస్తున్న ఆటో, జీపులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై సతీష్ చెప్పారు. మితిమీరిన బరువుతో ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు.

రోగులకు ఉచిత వైద్య పరీక్షలు

కృష్ణదేవిపేట: పాత కృష్ణదేవిపేటలో బుధవారం నర్సీపట్నం శారద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ గ్రామానికి చెందిన సీపీఐ నేత కామ్రేడ్ మేకా సూరిబాబు వర్ధంతి సందర్భంగా ఆయన మనవడు శారద ఆసుపత్రి వైద్యాధికారి అజయ్ ప్రసాద్ ఈ వైద్య శిబిరం నిర్వహించి సుమారు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సర్పంచి పందిరి సత్యనారాయణ, ఉపసర్పంచి సహదేవుడు, జిల్లా ఐద్వా ఉపాధ్యక్షులు లగుడు గౌరీ నివాళులర్పించారు.

సూరిబాబుకు నివాళి

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గిరిజన, హరిజన, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన ఎన్నో భూపోరాటాలు సాగించి, గిరిజన, మైదాన ప్రాంతాల్లో పేదలకు భూమి హక్కు కల్పించిన మహా నేత మేకా సూరిబాబుకిని సీపీఐ రాష్ట్ర నాయకులు జలబలపై నివాళులర్పించారు. పాత కృష్ణదేవిపేటలో బుధవారం సూరిబాబు 38వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక స్థూపం వద్ద కమ్యూనిస్టు నాయకులు నివాళులు అర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి రాధాకృష్ణ, మేకా భాస్కరరావు, గంగావాని, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మేకా సూరిబాబు స్మారక స్థూపం వద్ద..

స్వామిని సేవలో డీసీసీ శ్రీనివాసరావు దంపతులు

రావికమతంలో కల్యాణోత్సవం



చోడవరంలో అలంకరణ..

ఘనంగా సుబ్రహ్మణ్య కల్యాణం

న్యూస్‌టుడే బృందం : సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తులు ఆలయాలకు విశేషంగా తరలివచ్చి విశేషంగా పూజలు చేశారు. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో సామూహిక వ్రతాలు ఆకట్టుకున్నాయి.

పచ్చని పైరుకు చీరకట్టు

పచ్చని పైరుకు రక్షణగా కట్టిన రంగురంగుల చీరలు ఆకట్టుకుంటున్నాయి. రహదారి పక్కన వరి పంటను పశువుల నుంచి కాపాడుకునేందుకు రైతు కట్టిన చీరలు మరింత అందంగా కనిపిస్తున్నాయి. చీడికాడ మండలం వరహాపురం-పెద గోగాడ మార్గంలో ఇది కనిపించింది.
- చీడికాడ, న్యూస్‌టుడే

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైవాడ జలాశయంలో నాటు పడవ బోల్తా పడిన ఘటనలో ముగ్గురు యువకులు మృతి చెందారు. బాధిత కుటుంబాలకు అరకులోయ సీఐ హిమగిరి బుధవారం రూ.5 వేల చొప్పున సొంతంగా ఆర్థికసాయం చేశారు. తెదేపా గ్రామ కమిటీ సభ్యులు సురేష్, గ్రామస్థులు, దేవరాపల్లి ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం చేస్తున్న సీఐ

ఆర్థికస్థితి మరింత మెరుగుపర్చుకోవాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మహిళల ఆర్థికస్థితి మరింత మెరుగు పర్చుకోవాలని డీఆర్‌డీఏ పీడీ కె.శచీదేవి పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో రెండో రోజు కొనసాగిన మహిళలు, వీఓఏల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరువ్యాపారం నుంచి పెద్దవ్యాపారిగా ఎదగాలన్నారు. ప్రతినెల రూ.10 వేలు దాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ కె.శచీదేవి

నిర్వహణ గాలికొదిలేశారు..!

చీడికాడ మండలం కోనాం మధ్యతరహా జలశయం నిర్వహణ పూర్తిగా గాలికొదిలేశారు. పాలకులు, జలవనరుల శాఖ అధికారులు పట్టించుకోలేదు. ఇటీవల వర్షాలకు జలాశయంలో నీరున్నా గట్టుపై తుప్పలు దట్టంగా పెరిగిపోయాయి. గతంలో ఉపాధి హామీ పథకంలో ఆయకట్టుకు సాగునీటి విడుదల సమయంలో ఎమ్మెల్యే వస్తున్నారని జలాశయం గట్టుపై మొక్కుబడిగా తుప్పలను తొలగించి వదిలేశారు. కొన్నాళ్లకు సమస్య మామూలుగా మళ్లీ పునరావృతమైంది. ప్రస్తుతం ఈ ప్రాంతమంతా చిట్టడవిని తలపిస్తోంది. - చీడికాడ, న్యూస్‌టుడే



రాజ్యాంగ స్ఫూర్తిని చాటేలా..

గవరవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో

రావికమతం జడ్పీ హైస్కూల్లో మాక్ అసెంబ్లీ

చుక్కపల్లిలో అసంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

రాజ్యాంగదినోత్సం సందర్భంగా బుధవారం విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆద్యంతం ఆకట్టుకుంది. సభా సంప్రదాయాలు పాటిస్తూ వాస్తవిక తరహాలో విద్యార్థులు అసెంబ్లీ నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న వర్తమాన వ్యవహారాలపై మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తిని అందరూ అర్థం చేసుకుని దేశాన్ని మరింత బలోపేతం చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లో నివాళులు అర్పించారు. - న్యూస్‌టుడే బృందం

బుచ్చెయ్యపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

దేవరాపల్లిలో..

కొత్తకోటలో అంబేద్కర్ విగ్రహం వద్ద

విద్యార్థులతో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఏబీవీపీ కార్యదర్శిగా మణికంఠ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అఖిల భారత విద్యార్థి పరిషత్తు (ఏబీవీపీ) నర్సీపట్నం శాఖ కార్యదర్శిగా మణికంఠ, ధర్మతేజ, సందీప్ తదితర 26 మందిని సభ్యులుగా బుధవారం ఎన్నుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రచారక్ హరి ముఖ్యఅతిథిగా హాజరై దేశం పట్ల విద్యార్థుల కర్తవ్యాలపై అవగాహన కల్పించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ యోగచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యాలయం ప్రారంభం

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని ముషిడిపల్లిలో వైకాపా నూతన కార్యాలయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు లక్ష్మి, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

కశింకోట, న్యూస్‌టుడే: ప్రజలంతా ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ అల్లు స్వామినాయుడు అన్నారు. కొత్తపల్లి-బుచ్చెయ్యపేట గ్రామాలలో బుధవారం రాత్రి సెల్‌ఫోన్ల దొంగతనాలు చేసి వాటిని ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై అవగాహన కల్పించారు. ఫోను నుంచి ఎటువంటి లావాదేవీలు చేయకుండా నగదు అపహరించినట్లు సంక్షిప్త సమాచారం వస్తే అధైర్యపడకుండా 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి పలు గ్రాంట్లు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లుపల్లి సుభద్రను జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం కోరారు. ఆమెను ఆయన బుధవారం కలిశారు. మండలంలోని 27 అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రం అందించారు. ఆయన వెంట ఎ.కొత్తపల్లి, తామరబ్బ సర్పంచులు చింతల సత్య వెంకటరమణ, రామకృష్ణతో పాటు వెంకటరావు, మహేష్ తదితరులున్నారు.

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్రకి వినతిపత్రం అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం

వరకట్న దురాచారాన్ని ప్రతిఘటించాలి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: వరకట్నం దురాచారాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) శ్రీభరణి సూచించారు. స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం వరకట్న వ్యతిరేక దినం సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడారు. కట్నంకోసం వేధిస్తే చట్టపరిధిలో కఠిన శిక్షలకు గురవుతారన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి రోహిత్ వరకట్నంతో ఎదురయ్యే ఇబ్బందులు, చట్ట పరిధిలో శిక్షలు గురించి వివరించారు. స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీభరణి

సేవలు సద్వినియోగం చేసుకోండి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సమాజంలోని అందరికి న్యాయసేవలు అందుబాటులో ఉన్నాయని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) షియాజ్‌ఖాన్ సూచించారు. న్యాయ దినం సందర్భాన్ని పురస్కరించుకొని కోర్టుభవనాల సముదాయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇతర న్యాయమూర్తులు రోహిత్, శ్రీభరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామంలోని మురికి కాలువల్లో పూడిక తీసి ఆ వ్యర్థాలను అక్కడే వదిలేశారు. వ్యాధులు ప్రబలే అవకాశముంది. తక్షణమే చర్యలు తీసుకోవాలి. - రామకృష్ణ, జానకిరాంపురం, ✓: ఇప్పటికే ఈ తరహా సమస్యలపై సిబ్బందికి ఆదేశాలిచ్చాం. - లగుడు కృష్ణంనాయుడు, సర్పంచి, జానకిరాంపురం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గొట్టివాడ అగ్రహారం గ్రామంలో డ్రైనేజీలో లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నాం. - శ్రీనివాసరావు, గ్రామస్థుడు, ✓: ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లిస్తున్నాం. డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడతాం. - పానాపతి సర్పంచి

తుప్పలు తొలగించాలి

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేటలో ప్రధాన రహదారి నుంచి నూకాలమ్మ ఆలయానికి వెళ్లేదారికి ఇరువైపులా ఏపుగా తుప్పలు పెరిగాయి. ఇక్కడ విషపురుగులు సంచరించడంతో భక్తులు భయాందోళన చెందుతున్నారు. - సత్యనారాయణ, లింగంపేట, ✓: సమస్యను ఇప్పటికే ఆలయ కమిటీ గుర్తించింది. వెంటనే ఇక్కడ తుప్పలు తొలగించి విషపురుగులు సంచరించకుండా చర్యలు తీసుకుంటాం. - త్రిమూర్తులు, ధర్మకర్త

దాతల సహకారం.. విద్యార్థులకు సమకూరిన వసతి

నాతవరం, న్యూస్‌టుడే: వసతి సమస్యతో ఇబ్బంది పడుతున్న మల్లుభూపాలపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు షెడ్డు నిర్మాణానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు దాతృత్వం చూపించారు. సుమారు రూ. రెండు లక్షల వ్యయంతో రెండు తరగతి గదులు నిర్మించారు. ఇక్కడ జడ్పీ ఉన్నత పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ఎనిమిది సెక్షన్లు నిర్వహిస్తున్నారు. వీరికి అదనపు వసతి లేక కిచెన్ షెడ్డును ఆనుకుని ఉన్న వరండాలో మరో తరగతి జరుగుతుంది. ఈ పరిస్థితిపై విద్యార్థుల తల్లిదండ్రులకు హెచ్ఎంఎల్ పాత్రుడు సమస్యను వివరించారు. దీంతో వీరంతా ముందుకొచ్చి లక్షకు పైగా విరాళాలు అందించగా ఉపాధ్యాయులు మరో లక్ష సొంత నిధులు అందించారు. విశాలమైన రెండు గదుల షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు. వీరి ఆదర్శాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

దాతల సహకారంతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి షెడ్డు

చట్టాలు మరింత పటిష్ఠం

రోలుగుంట, న్యూస్‌టుడే: గతంతో పోలిస్తే చట్టాలు మరింత పటిష్ఠమయ్యాయని గంజాయి కేసుల్లోని కీలక నిందితులపై కఠినమైన సెక్షన్లతో కేసులను నమోదు చేయడంతో పాటు వారికి చెందిన ఆస్తులను జప్తు చేసేలా రూపొందించారని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని ఎం.కె.పట్నం శివారు పెదపేటలో గంజాయి నిర్మూలనపై గ్రామస్థులతో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. గంజాయి సాగు, రవాణా చేయడం, అందుకు సహకరించడం వంటివి తీవ్రమైన నేరాల పరిధిలోకే వస్తాయన్నారు. తద్వారా యువతలో అవగాహన రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ కోటేశ్వరరావు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **ప్రేమంటే** (మార్నింగ్, ఫస్ట్ షో), **12A రైల్వేకాలనీ** (మ్యాట్నీ, సెకెండ్ షో) స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

నేటి నుంచి భాగవత సప్తాహం

నాయుడుతోట (వేపగుంట), న్యూస్‌టుడే : రవినగర్‌లోగల శ్రీబాలా త్రిపురేశ్వరీ పీఠం వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27 నుంచి డిసెంబరు 3వరకు భాగవత సప్తాహం జరుగుతుందని పీఠం నిర్వాహకులు తెలిపారు. డిసెంబరు 4న మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సప్తాహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థినికి కలెక్టర్ అభినందనలు

వేపగుంట, న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతగా నిలిచిన వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని దాట్ల సాయిమానసను బుధవారం కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అభినందించారు. సాయిమానసకు ప్రశంసాపత్రాన్ని, మెడల్‌ను కలెక్టర్ అందజేశారు.

దాట్ల సాయిమానసను అభినందిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే : **?** : జీవీఎంసీ 94వ వార్డు వెంకటసాయినగర్ ప్రధాన రహదారిలో భూగర్భడ్రైనేజీ సంప్‌ల గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. – షణ్ముఖరావు, వెంకటసాయినగర్ **✓**: సంప్‌లను సరిచేయమని సంబంధిత విభాగం అధికారులకు ఆదేశించి మరమ్మతులు చేయిస్తాం. – శంకర్రావు, జోనల్ కమిషనరు, జోన్–8

తొలగించారు సరే.. ప్రత్యామ్నాయం ఏది?

దస్త్రాలకే పరిమితమైన హాకర్‌జోన్‌ల ప్రతిపాదనలు

వేపగుంట, న్యూస్‌టుడే : జీవీఎంసీ అధికారులు 'ఆపరేషన్ లంగ్స్' పేరిట కాలిబాటలపై చిరు దుకాణాలను తొలగించారు. వారికి ప్రత్యామ్నాయంగా మళ్లీ హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు ప్రకటించారు. అయితే ఆ ప్రకటనలు దస్త్రాలకే పరిమితమయ్యాయి. చిరు దుకాణదారులు మళ్లీ యథావిధిగా కాలిబాటలపైకి నెమ్మదిగా వచ్చేస్తున్నారు. హాకర్ జోన్‌లు ఏర్పాటు చేయకుండా మా చిరు దుకాణాలను తొలగిస్తే తాము ఎలా జీవించాలని వారు ప్రశ్నిస్తున్నారు. అందుకే గత్యంతరం లేక తొలగించిన చోటనే మళ్లీ తోపుడు బళ్లను పెట్టుకుని వ్యాపారం చేస్తున్నామని చెప్తున్నారు. తక్షణమే తమకు హాకర్‌జోన్‌లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

■ **344 దుకాణాల తొలగింపు:** జోన్ 8 పరిధిలో 344 దుకాణాలను తొలగించారు. 89వ వార్డు నుంచి 98వ వార్డు వరకు 10 వార్డుల్లో వీటి తొలగింపులు కొనసాగాయి. ఇది జరిగి సుమారు మూడునెలలు కావస్తున్నా రోడ్డున పడిన చిరువ్యాపారుల విషయంలో అధికారులు ఏవిధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో మళ్లీ యథాస్థానాల్లో దుకాణాలు వెలుస్తున్నాయి. జోన్-8 పరిధిలో చిరువ్యాపారులు సుమారు వెయ్యిమందికి పైగా గుర్తింపుకార్డులు పొంది ఉన్నారు. ఇలాంటి వారందరికీ అధికారులు హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

కాలిబాటలపై దర్శనమిస్తున్న తోపుడు బళ్లు

■ **ఒక్క అడుగూ ముందుకు పడలేదు..:** దుకాణాలు తొలగిస్తున్న సమయంలో నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో అధికారులు చిరువ్యాపారులందరికీ హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడెక్కడ వీటిని పెట్టవచ్చో వెంటనే తెలియజేయాలని కమిషనరు జోనల్‌స్థాయి అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కొన్ని స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి కమిషనరుకు పంపారు. ఆ ప్రతిపాదనలు తరువాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

■ **నిర్ణయం తీసుకుంటారు..:** కాలిబాటలపై ఎట్టి పరిస్థితుల్లో దుకాణాలు పెట్టకూడదు. అలా చేస్తే చర్యలు తీసుకుంటాం. హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేసే విషయంలో ఉన్నతాధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఏ దశలోనైనా ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. – శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్–8

ఉపన్యాస పటిమ చాటి.. బహుమానం చేపట్టి..

పురుషోత్తపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: వేదికలపై ఉపన్యాసాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని మహతి పాఠశాల ప్రిన్సిపల్ కె.కె.వంశీమోహన్ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం పాఠశాలలో ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల బాలలకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఈ పోటీ జరిగింది. ఎన్.వి.ధరణి (ప్రథమ), పి.ఐశ్వర్య (ద్వితీయ), ఎస్.సంజన (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులందించిన ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు

క్రీడా విజేతలకు అభినందనలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు జె.సంపత్ వినయ్‌కుమార్, రవికిషోర్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్‌జూనియర్ టెన్నికాయిట్‌లో ప్రతిభ కనబరిచారని పీడీ సీఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు టెన్నికాయిట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా శ్రవణ నక్షత్ర వేడుకలు

నాయుడుతోట (వేపగుంట), న్యూస్‌టుడే : నాయుడుతోట సమీపంలో ఉన్న రవినగర్ శేషాద్రిశిఖరంపై కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్ర వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. మధ్యాహ్నం నందమూరినగర్‌కు చెందిన శ్రీనివాస్, దేవి దంపతుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

కల్యాణ వేంకటేశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ప్లాస్టిక్ వినియోగం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ ఎక్కువ వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటుందంటూ పెందుర్తి ఆదర్శ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం చినముషిడివాడ దరి సత్యానగర్ పరిసరాల్లో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సాయి ట్రస్టుకు వైద్య పరికరాలు అందజేత

పెందుర్తి, న్యూస్‌టుడే: వీఆనగర్‌కు చెందిన గుల్ల వెంకటరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు వైద్య పరికరాలు వితరణ చేశారు. సుమారు 30వేల విలువైన మెడికల్ బెడ్, నెబులైజర్, వాక్యూమ్ మెషిన్ అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు దాడి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి దండేటి కృష్ణ పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సత్తాచాటిన పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని సీహెచ్. చిన్నమ్మయ్య తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అండర్-17 కరాటేలో పదో తరగతి విద్యార్థి ఎ.రోహిత్ బంగారు పతకం సాధించగా, అండర్-14 కబడ్డీలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.తులసి, అండర్-14 హాకీలో ఎనిమిదో తరగతి విద్యార్థి కె.ఊర్మిళ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. వీరితో పాటు రాష్ట్రస్థాయిలో జరిగిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని చిన్నమ్మయ్య, ఉపాధ్యాయులు

పెందుర్తి బీఆర్టీఎస్‌లో ట్రాఫిక్ కష్టాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో బుధవారం సాయంత్రం పెద్దఎత్తున ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. పెళ్లి ముహూర్తాల నేపథ్యంలో పలు కల్యాణ మండపాల్లో అధిక సంఖ్యలో పెళ్లిళ్లు జరిగినందున పెందుర్తి కూడలి నలువైపుల వాహనాల రద్దీ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకు కొనసాగింది. సుజాతనగర్ నుంచి సరిపల్లి వరకు, సబ్బవరం-ఆనందపురం రోడ్డులో ఎక్కువ సంఖ్యలో కల్యాణ మండపాలు ఉన్నాయి. దీంతో పెందుర్తి కూడలి, బీఆర్టీఎస్ రహదారిలో పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోయి వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.నరసింగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పలు కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

పెందుర్తి కూడలిలో వాహన రద్దీ

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన 17 మంది విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జె.మధుబాబు తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పోటీలు జరిగాయి. ఆర్చరీలో కె.సాయి మనస్వి, సిహెచ్ సాయి ప్రణీత్, మోహిత, ఆద్య, జానేష్.. బాక్సింగ్‌లో క్రీతి పర్మార్, త్రిష్టి పర్మార్, మధురిమ.. స్విమ్మింగ్‌లో జయదీప్, కార్మిక్, రోషిణి.. రైఫిల్ షూటింగ్‌లో సురేంద్ర, సాయిరవి, త్రిష వర్మ, జహీర్‌అలీ.. వుషు పోటీల్లో అభినవ్.. సాఫ్ట్‌బాల్‌లో ప్రతీక్‌కుమార్ ప్రతిభ చాటారన్నారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విజేతలతో పాటు కోచ్‌లను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు. కోచ్‌లు గోవిందు, శివకుమార్, హరినాథరెడ్డి, రాజేశ్‌కుమార్, రామ్మోహన్, లోహిత్, రమ్య, అమర్నాథ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

వరకట్నంపై సమాజంలో మార్పు తీసుకురావాలి

పెందుర్తి, న్యూస్‌టుడే : వరకట్న విధానంపై సమాజంలో మార్పునకు కృషిచేయాలని జిల్లా న్యాయసేవల సంస్థ న్యాయమూర్తి ఆర్.సన్యాసి నాయుడు పేర్కొన్నారు. వరకట్న నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు భవనంలో అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న సన్యాసినాయుడు వరకట్న వ్యతిరేక చట్టాలు, వేధింపులకు శిక్షలు, తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెందుర్తి ఎస్ఐ దేముడు నాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మానస, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు

బాలికలకు సైకిళ్ల అందజేత

సబ్బవరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు కోట్ల రూపాయలు సంపాదించినా అమ్మాయిలు స్వశక్తితో ఎదిగినప్పుడే ఆర్థిక స్వావలంబన సాధ్యమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. సబ్బవరం మండలంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న అమ్మాయిలకు ఎన్‌కేసీ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఎస్ఆర్ నిధుల కింద సమకూర్చిన 426 సైకిళ్లను బాలికలకు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎస్పీ తుహిన్ సిన్హా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ముందు బాగా చదువుకోవాలని సూచించారు. ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ.. బాలికలకు అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే 112కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసు సిబ్బంది మీ దగ్గరకు చేరుకుంటారన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ.. సబ్బవరం జూనియర్ కళాశాల బాలికలకు 306, మల్లునాయుడుపాలెం, తవ్వవానిపాలెం, రావులమ్మపాలెం, ఆరిపాక స్కూళ్లకు 120 సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌హెచ్ డైరెక్టర్ రోహిత్‌కుమార్ సైకిళ్లు తొక్కుతూ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎంపీడీవో పి.పద్మజ, ప్రిన్సిపల్ పి.శిరీషారాణి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎన్‌హెచ్ డైరెక్టర్ రోహిత్‌కుమార్

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ బాల భారతి పబ్లిక్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని బొండా తేజస్విని ఇటీవల కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేలు నగదు బహుమతిని అందుకుని డిసెంబరు 11న దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినితో పాటు చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కె.ఎస్. కామేశ్‌ను ప్రిన్సిపల్ వాసంతిదేవి అభినందించారు.

తేజస్వినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ వాసంతిదేవి

సంప్రదాయబద్ధంగా సుబ్రహ్మణ్యషష్ఠి

పెందుర్తి ప్రశాంతినగర్‌లో ప్రత్యేక అలంకరణలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యషష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో విశేష పూజలు, కల్యాణోత్సవాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ● జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని స్వయంభూలింగాల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ● సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయ ప్రాంగణంలో కుమారస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిపారు. ● వేంకటాద్రి ఘాట్‌రోడ్డులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అర్చకులు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. ● సుజాతనగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిపారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలోని అంతకాపల్లిలో లగుడు వారి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పూజలు వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు. కమిటీ సభ్యులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేముడు, మహేష్, సబ్బవరపు నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యషష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ శారదాపీఠంలో బుధవారం విశేష పూజలు జరిగాయి. అర్చకులు షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు భక్తులు పాలకావిడి ధరించి ఊరేగింపు చేశారు. సాయంత్రం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది.

సుబ్రహ్మణ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న భాజపా నేత వెంకట్రావు

శారదాపీఠంలో సుబ్రహ్మణ్యస్వామి పూజలు చేస్తున్న అర్చకులు

కరిమలవాసుడి సన్నిధిలో ఇరుముడి పూజలు

పెందుర్తి ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో పూజలందుకున్న అయ్యప్పస్వామి

సుజాతనగర్ అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడులతో బాల స్వాములు

పెందుర్తి, న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్షలు స్వీకరించి పలువురు భక్తులు పెందుర్తి ప్రాంతంలోని శబరిగిరీశుడి ఆలయాల్లో ఇరుముడి సమర్పణ, దీక్షల విరమణ చేశారు. పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో బుధవారం మణికంఠుడికి విశేష పూజలు జరిగాయి. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ★ సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ గురుస్వామి చేతుల మీదుగా పలువురు చిన్నారులు ఇరుముడి ధారణ చేశారు.

శతశాతం అక్షరాస్యతే ప్రభుత్వ లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావడమే ప్రభుత్వ లక్ష్యమని పరవాడ ఎంపీడీవో రమేశ్‌నాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అక్షర ఆంధ్రా (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్‌కు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉల్లాస్‌లో భాగంగా వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ డిపార్టుమెంట్ ద్వారా 2300 మంది వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 10 మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్ ఉంటారన్నారు. అనంతరం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సాయిశైలజ, ఏపీఎం రంగారావు, ఏపీవో అంజిత్ పాల్గొన్నారు.

గుల్లేపల్లిలో సుమన్ సందడి

సబ్బవరం, న్యూస్‌టుడే: సినీనటుడు సుమన్ సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామంలో అక్షర పబ్లిక్ స్కూల్‌లో మూడో అంతస్తు ప్రారంభించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్య, తల్లిదండ్రుల గొప్పతనం గురించి వివరించారు. ఆత్మస్థైర్యం నింపడానికి విద్యతో పాటు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సుమన్‌ను సత్కరించారు. ప్రిన్సిపల్ అప్పారావు, ఎంపీపీ బోకం సూర్యకుమారి, కరాటే మాస్టర్ అప్పారావు, బోకం రామునాయుడు, నారాయణమూర్తి, బోని గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నటుడు సుమన్‌ను సన్మానించిన ప్రిన్సిపల్ అప్పారావు, ఎంపీపీ సూర్యకుమారి

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల ఏర్పాట్ల పరిశీలన

లంకెలపాలెం(పరవాడ) న్యూస్‌టుడే: జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడురోజుల పాటు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బాలబాలికలకు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) అప్పారావునాయుడు తదితరులు బుధవారం క్రీడామైదానాన్ని పరిశీలించారు. క్రీడల నిర్వహణకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీల ప్రతినిధులు బాధ్యతతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఎం.అప్పారావు, జిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎం.నాయుడు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

లంకెలపాలెం మైదానంలో ఖోఖో పోటీల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

రాజ్యాంగ స్ఫూర్తి.. చైతన్య దీప్తి..

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలో రాజ్యాంగ ప్రవేశిక చదువుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలంతా చైతన్యవంతులు కావాలని పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి ప్రవేశిక పఠనం చేశారు. డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

★ పెందుర్తిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరిపారు.

★ 95వ వార్డు పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ ప్రవేశిక శిలాఫలకం ఆవిష్కరణ జరిగింది. పెందుర్తి ఎంఈవో-1, 2 సువర్ణ, మధుమూర్తి, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సీఆర్పీ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

★ మండలంలోని వి.జుత్తాడలో మండల వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మువ్వల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచి బొడ్డు చంద్రవాణి సూర్యప్రకాశ్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేసిన డీఈవో అప్పారావునాయుడు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ బి.జీవన్‌రావు, అకడమిక్ డీన్ డి.శాంతారావు, కళాశాల ఉమెన్స్ గ్రీవెన్స్‌సెల్, ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ కె.డయానా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిటిమిరెడ్డి వీరునాయుడు, పలు విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు

పరవాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా డీఈవో అప్పారావునాయుడు బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అప్పారావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు హాజరై రాజ్యాంగ ప్రవేశిక, హక్కులను వివరించారు. క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఆదినారాయణ మెమోరియల్ ట్రస్టుకు చెందిన శరగడం అప్పయ్యమ్మ, ఆదినారాయణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు 75 అడుగుల పొడవైన జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో..

సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో..

(c) eenadu

మైదానం కాదండోయ్ ..

ఈ చిత్రాన్ని చూస్తే విశాలమైన పచ్చని మైదానం మాదిరి కనిపిస్తుంది కదూ...! నేరుగా చూస్తే కనువిందు చేస్తుంది! ఇది ఎక్కడ ఉందని అనుకుంటున్నారా... విడపనకల్లు మండలం పాల్తూరులోని పెద్దచెరువు.. నీటిపై గుర్రపుడెక్క పచ్చగా పరుచుకోవడంతో పైకి మైదానంలా ఉంది. చూడడానికి అందగా ఉన్నా.. చెరువు నీటిని అపరిశుభ్రం చేస్తోంది. పైగా సమీప ఆవాస ప్రాంతాలకు దుర్వాసనను వెదజల్లుతోంది. దోమల ఉద్ధృతికి కారణమవుతోందని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ఉరవకొండ

పాపంపేట భూవివాద బాధ్యులపై చర్యలకు సిఫార్సు

ఈనాడు, అనంతపురం: పాపంపేట భూవివాదంలో నిబంధనలు విరుద్ధంగా తప్పుడు సర్వే నివేదికలు సమర్పించిన సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డుల డిప్యూటీ డైరెక్టర్ హరికృష్ణ ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. గతంలో మండల సర్వేయర్‌గా పనిచేసిన వి.ప్రతాప్‌రెడ్డి, ప్రస్తుత సర్వేయర్ బి.రఘునాథ్‌పై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబరు 10న 'ఈనాడు'లో ప్రచురితమైన 'పాపంపేట మాదే, వందల ఎకరాలు మావే' కథనానికి అధికారులు స్పందించి సర్వేయర్ల తీరుపై విచారణ జరిపారు. వారు ఇచ్చిన నివేదికలు నిబంధనలకు విరుద్ధమని తేలడంతో చర్యలకు ఉపక్రమించారు.

మొక్కజొన్న.. కొనుగోళ్లు ఎప్పుడన్నా?

➠ ఏర్పాటు కాని సర్కారు కేంద్రాలు
➠ సిండికేట్‌గా వ్యాపారులు.. నష్టపోతున్న రైతులు

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, బొమ్మనహాళ్, కదిరి: ఉమ్మడి అనంత జిల్లాలో మొక్కజొన్న సాగుచేసిన రైతులకు మద్దతు ధర అందని ద్రాక్షగా మారుతోంది. ఖరీఫ్‌లో సాగు చేసిన పంట చేతికొస్తుండగా ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ప్రకటించింది. కోతలు మొదలైనప్పుడు మద్దతు ధరతో కొనుగోలు చేసిన వ్యాపారులు.. సర్కారు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. సిండికేట్‌గా మారి ధరను అమాంతం తగ్గించేశారు. రూ.1800, రూ.1600కే కొంటామని తెగేసి చెబుతున్నారు. బళ్లారిలోని మార్కెట్‌కు తీసుకెళ్లాలంటే రవాణా ఖర్చు భరించలేక పొలాల్లోనే వచ్చినకాడికి విక్రయిస్తున్న రైతులు నష్టపోతున్నారు.

ఇరు జిల్లాల్లో సాగు (ఎకరాల్లో) ఇలా..

అనంతపురం జిల్లా: 1.22 లక్షలు

శ్రీసత్యసాయి: 75 లక్షలు

మొత్తం దిగుబడి అంచనా: 5 లక్షల టన్నులు

పెట్టుబడీ దక్కక..

ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి అవుతుండగా.. ప్రస్తుత ధరలతో గిట్టుబాటు కావడం లేదని పంటను కల్లాల్లోనే ఉంచేస్తున్నారు. రోజూ ఎండబెట్టడం మళ్లీ సంచులకు నింపుతూ వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ఈనెలలో కురిసిన అకాల వర్షాలకు పంట తడిసిపోయి మొలకలు వచ్చి కొందరు రైతులు నష్టపోయారు.

అధికారులు ఏమంటున్నారంటే..

అనంతపురం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు పిన్నేశ్వరి, శ్రీసత్యసాయి జిల్లా మేనేజరు గీతను వివరణ కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని... అనుమతులు రాగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రభుత్వం స్పందిస్తే..

నాలుగేళ్లుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు చెప్పిందే ధర అన్న పరిస్థితి నెలకొంది. తగ్గించడం వల్ల క్వింటాలు రూ.600 నుంచి రూ.800 వరకు నష్టపోతున్నట్లు వాపోతున్నారు. ఇప్పటివరకు రైతులు 1.5 లక్షల టన్నుల మేరకు విక్రయించినట్లు తెలుస్తోంది.

✦ అన్నదాలను ఆదుకునేలా ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి లేఖ రాసినట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.

25 రోజులుగా కల్లంలోనే..

గంగాధర, శింగానహాళి, బొమ్మనహాళ్

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు సిండికేట్‌గా మారారు. రూ.1800 కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. ఎకరాకు రూ.35 వేలకు పైగానే ఖర్చయింది. ఆ ధరకు అమ్ముకుంటే పెట్టుబడి కూడా రాదు. అందుకే 25 రోజులుగా పంటను కల్లంలోనే ఉంచాం. కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నాం.

విశేష అలంకరణలో కార్తికేయుడు

వైభవం.. సుబ్రహ్మణ్యేశ్వరుడి రథోత్సవం

రథోత్సవం..

కళ్యాణదుర్గంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉపనయన బ్రహ్మరథోత్సవం బుధవారం కనుల పండువగా సాగింది. అంతకుముందు మూలవిరాట్‌కు పంచామృత, రుద్రాభిషేకాలు చేశారు. ప్రత్యేక అలంకరణ తరువాత భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తిని భారీ రథంలో కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. -న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

కళాశాల ప్రాంగణం.. అన్యాక్రాంతం

➤ ఇప్పటికే నాలుగు ఎకరాలు కనుమరుగు ➤ ఉరవకొండలో ఇదీ పరిస్థితి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలంలో నిర్మాణాలు

న్యూస్‌టుడే, ఉరవకొండ: జాతీయ రహదారి ఆనుకుని 12 ఎకరాల విస్తీర్ణంలోని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం ఉంది. అందులోని ఖాళీ స్థలం క్రమంగా అన్యాక్రాంతం అవుతోంది. ఇప్పటికే నాలుగు ఎకరాల్లో నిర్మాణాలు వెలిశాయి. మిగతా ప్రాంగణం ఖాళీగా ఉంది. కళాశాల ముందు భాగంలో కొంతవరకు ప్రహరీ ఉండగా.. మూడు వైపుల లేకపోవడం గమనార్హం. గతంలోనే సుమారు ఎకరా స్థలం కబ్జాకు గురైంది. కళాశాల వెనుక భాగంలో పలు కాలనీలు క్రమంగా అభివృద్ధి చెందుతుండటంతో ఈ ప్రాంతంలోని స్థలాలకు గిరాకీ పెరిగింది. ఎకరా కనీసం రూ.2 కోట్లు పలుకుతోంది. ప్రస్తుతం విద్యాలయం స్థలంలో ఆక్రమణలు పోను 8 ఎకరాలు మిగిలాయి. ప్రహరీ లేకపోవడంతో ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలాలు అయిన మరికొందరు కబ్జాపర్వానికి తెరలేపారు. మరోవైపు కళాశాల ఎదుట భాగంలో ఇప్పటికే పలువురు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. వాటి వల్ల కూడా విద్యాలయం నిర్వహణ ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

రక్షణ ఏదీ?

సదరు కళాశాలకు గతంలోని తెదేపా ప్రభుత్వం భూమిని సమకూర్చింది. ప్రస్తుతం దీనిని పరిరక్షించుకోకపోతే భవిష్యత్తు అవసరాలకు కష్టంగా మారుతుంది. ఉన్నత విద్యామండలి అధికార యంత్రాంగం స్పందించి... స్థలానికి కొలతలు వేయించి ప్రహరీని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో రెండు దశాబ్దాలపైగా నిర్లక్ష్యం కొనసాగుతోంది. పరిస్థితి ఇలాగే ఉంటే రూ.కోట్లు విలువైన స్థలానికి రక్షణ ఉండదు. ఆక్రమణ ప్రాంగణంలోని కంపచెట్లను తొలగించి హద్దులు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తే మేలు. ఈ విషయంపై ప్రిన్సిపల్ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి నిధుల మంజూరు కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదల చేస్తే ప్రహరీ నిర్మించి.. రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

కూలిన హెచ్చెల్సీ వంతెన గోడ

తప్పిన పెను ప్రమాదం

కణేకల్లు చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువు, హెచ్చెల్సీ అవుట్ ఫాల్ రెగ్యులేటర్ వంతెన గోడ బుధవారం కూలిపోయింది. అప్రమత్తమైన హెచ్చెల్సీ అధికారులు వాహనాల రాకపోకలు నిలుపుదల చేయించడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో కణేకల్లు నుంచి గంగలాపురం, రచ్చుమర్రి గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. రెండేళ్ల కిందటే చెరువు అవుట్ ఫాల్ రెగ్యులేటర్ వంతెన సగభాగం కూలడంతో తెదేపా నాయకులు సొంత డబ్బుతో పిల్లర్ గోడ నిర్మించి... పైకప్పు వేయించి తాత్కాలికంగా రాకపోకలకు మార్గం సుగమం చేయించారు. జనవరిలో నీటి విడుదల నిలిపివేశాక వంతెన పనులు పూర్తి చేస్తామని బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన హెచ్చెల్సీ ఈఈ పార్థసారథి, డీఈ దివాకరరెడ్డి, తహసీల్దారు బ్రహ్మయ్య, జేఈ నరేంద్ర మారుతి పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కణేకల్లు

గురుకుల పాఠశాల క్రీడా విభాగంలో ప్రవేశాలు

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: గుత్తి సమీపంలోని గొల్లలదొడ్డి గిరిజన గురుకుల పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి క్రీడా విభాగంలో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నామని గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు తెలిపారు. అనంతపురం, చిత్తూరు, కడప ఉమ్మడి జిల్లాల పరిధిలోని గిరిజన విద్యార్థులు అర్హులు అని తెలిపారు. 6వ తరగతిలో 30, 7వ తరగతి 30, 8వ తరగతి 19, 9వ తరగతి 19 సిట్లు ఖాళీగా ఉన్నాయి. ఈనెల 29న గొల్లలదొడ్డి గిరిజన గురుకుల పాఠశాలలో జరిగే 30 మీటర్ల ఫ్లయింగ్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 400 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ పుట్, 6×10 మీటర్ల షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్టుల్లో క్రీడా పోటీలు ఉంటాయన్నారు.

సాఫ్ట్‌గా అదరగొడుతున్నాడు

● అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అరోన్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: సాఫ్ట్ టెన్నిస్ క్రీడలో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు కొల్లగొడుతూ అంతర్జాతీయ స్థాయికి వేగంగా ఎదుగుతున్న గుంతకల్లు పట్టణ క్రీడాకారుడు అరోన్ రొనాల్డిన్హో గురించి తెలుసుకుందాం రండి..

తల్లిదండ్రులు: మేరీజ్యోతి (ప్రైవేట్ స్కూల్ టీచర్), శేఖర్ (విద్యుత్తు లైన్‌మెన్)

విద్య: శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో బీసీఏ మొదటి సంవత్సరం

క్రీడా నేపథ్యం: నాన్న లాన్ టెన్నిస్ క్రీడాకారుడు. ఆయనే తొలి గురువు

టెన్నిస్ నుంచి సాఫ్ట్ టెన్నిస్: ఆరో తరగతి నుంచి మొదలైన లాన్ టెన్నిస్ ప్రయాణం 2021లో సాఫ్ట్ టెన్నిస్‌కు మారింది.

ఘనత: 2024 జనవరిలో రాయపూర్‌లో 67వ ఎస్‌జీఎఫ్ పోటీల్లో 17 ఏళ్లకే అండర్-19 విభాగంలో స్వర్ణ పతకం.

సాధించిన పతకాలు: జాతీయ స్థాయిలో 2, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.

● 2025 జూన్‌లో హరియాణలో జరిగిన 20వ జూనియర్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం, నవంబరులో జమ్ము కశ్మీర్‌లో జరిగిన సీనియర్స్ విభాగంలో రాణింపు. సెప్టెంబరులో విజయవాడలో జరిగిన ఏపీ సీనియర్స్ (సింగిల్స్) అంతర జిల్లాల ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.

అంతర్జాతీయ మ్యాచ్‌లు: 2024లో చైనాలో జరిగిన 4వ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్, కొరియా టోర్నీ, 2025 మార్చిలో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్, జూన్‌లో పోలాండ్‌లో జరిగిన మ్యాచ్‌ల్లో ప్రతిభ. ప్రతి అంతర్జాతీయ పోటీల్లో మూడు మ్యాచ్‌లు గెలిచి క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లాడు. ఆంధ్రా సాఫ్ట్ టెన్నిస్ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్, అనంతపురం జిల్లా సెక్రటరీ మేరీజ్యోతి తదితరులు విద్యార్థిని ప్రోత్సహించారు .

ప్రస్తుత లక్ష్యం: 2026లో జరిగే సీనియర్స్ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకం.

భైరవా.. షికారుకు పద!

ప్రేమానురాగాలు కొరవడుతున్న ప్రస్తుత సమాజంలో ఓ శునకం జాతి వైరం మరిచింది. వానరంతో స్నేహం చేసింది. తన నేస్తాన్ని వీపుపై కూర్చొబెట్టుకొని ఎంచక్కా ఊరంతా తిరుగుతోంది. ఓబుళదేవరచెరువు మండలం గౌరపురంలో శునకం, వానరం నిత్యం కలిసిమెలిసి సంచరిస్తుండటంతో స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఓబుళదేవరచెరువు

యుగాల వివరం.. రాతిలో పదిలం

మామూలు రాయి కాదిది.. త్రేతాయుగం, ద్వాపర యుగాలను కలిపిన రాయి మరి. అర్థం కాలేదు కదూ.. త్రేతాయుగం నాటి ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు, ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పరమాత్మ చిత్రాలను ఇముడ్చుకున్న రాయి ఇది. విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు రెండో రాజధానిగా, వేసవి విడిదిగా పరిపాలన సాగించిన టెంపుల్‌సిటీ పెనుకొండలో అనేక చారిత్రక ఆనవాళ్లు చెక్కుచెదరకుండా ఉన్నాయి. పెనుకొండ నుంచి కొండాపురం వెళ్లేదారి పక్కనే ఉన్న గుట్టమీద పెద్ద బండరాయిపై వందల సంవత్సరాల క్రితం చెక్కిన చిత్రాలు ఉన్నాయి. ప్రస్తుతం గుట్టమీద హనుమంతరాయుడిగా ప్రజలు కొలుస్తున్నారు. గత 12 సంవత్సరాల క్రితం నుంచి ఇక్కడ ప్రజలు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారు. రెండేళ్ల క్రితం దాతల సహకారంతో గుట్టమీదికి వెళ్లేందుకు మెట్ల మార్గం నిర్మించారు. - న్యూస్‌టుడే, పెనుకొండ

దేశ పురోగతికి రాజ్యాంగమే దిక్సూచి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమైనది మన రాజ్యాంగమేనని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. దేశం పురోగతికి దిక్సూచిలా పని చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ రాజ్యాంగ స్ఫూర్తి ఉండాలన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాలులో రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినోత్సవాన్ని జరిపారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.

15 మందికి ప్రశంసాపత్రాలు

జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యాశాఖ పాఠశాలల్లో వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వారందరినీ కలెక్టరేట్‌కు తీసుకొచ్చారు. కలెక్టర్ తన ఛాంబర్‌లో 15 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేసి అభినందించారు.

జిల్లా గిరిజన సంక్షేమాధికారిపై వేటు

గోరంట్ల, న్యూస్‌టుడే : శ్రీసత్యసాయి జిల్లా గోరంట్లలోని గిరిజన గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి మోహన్‌రామ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తొలుత విషయాన్ని సదరు అధికారి ఉన్నతాధికారులకు చేరవేయడంలో విఫలం కావడంతో చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సునీల్, వైద్యాధికారులు శ్రుతి, వాసు, పెనుకొండ డివిజన్ ఉప విద్యాధికారి జాన్‌రెడ్డెప్పలు వేర్వేరు సమయాల్లో గురుకుల పాఠశాలకు వచ్చారు. విద్యార్థులకు జ్వరం, వాంతులు, విరేచనాలు కావడానికి కారణాలపై ఆరా తీశారు. బాధితులతో పాటు, సిబ్బందిని వేర్వేరుగా విచారించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనికి తోడు గురుకులంలో రెగ్యులర్ ప్రిన్సిపల్, వార్డెన్ లేకపోవడంతోపాటు సిబ్బంది మధ్య విబేధాలున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో ఆ విషయాలు ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడంతోనే జిల్లా గిరిజన సంక్షేమాధికారిపై వేటు పడింది.

ఇష్టారాజ్యంగా.. మట్టి తవ్వకాలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మూడు రోజులుగా రాత్రింబవళ్లు ఉప్పరహాళ్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జేసీబీ, హిటాచీలతో అక్రమంగా తవ్వుతూ.. మట్టి తరలిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఓ ప్రైవేటు లేఅవుట్ యజమాని నిత్యం వందలాది టిప్పర్లతో తరలిస్తున్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని కొల్లగొడుతున్నా అడిగేనాథుడే లేడు. ఈ విషయంపై తహసీల్దార్ మునివేలు, ఎస్సై నబిరసూల్ మాట్లాడుతూ తవ్వకాలను అడ్డుకున్నామన్నారు.

ఉప్పరహాళ్ వద్ద మట్టిని తోడుతున్న జేసీబీ, హిటాచీ

నిర్వహణ భారం.. నిధులు జాప్యం!

■ శ్రీసత్యసాయి తాగునీటి పథకంలో రూ.21 కోట్ల బకాయిలు

ఈనాడు, అనంతపురం: గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన శ్రీసత్యసాయి తాగునీటి పథకాన్ని కూటమి సర్కారు గాడిలో పెడుతోంది. గతంలో పోలిస్తే నిర్వహణ మెరుగుపడినప్పటికీ నిధుల విడుదల మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. గతేడాది సెప్టెంబరులో విడుదల చేసిన రూ.30 కోట్లతో జీతాలు చెల్లింపు, కొత్త మోటార్ల ఏర్పాటు, అత్యవసర మరమ్మతులు చేపట్టడంతో ఉమ్మడి అనంత జిల్లాలోని దాదాపు అన్ని గ్రామాలకు నీరు సరఫరా అవుతోంది. పీఏబీఆర్ పంపుహౌసులో రెండు కొత్త మోటార్లు పెట్టడంతో చివరి గ్రామాలకు నీరు అందుతోంది. బకాయిలు కొండలా పేరుకుపోతుండటంతో నిర్వహణ భారంగా మారుతోంది.

★ పథకానికి ఈ ఏడాది రూ.13 కోట్లు కేటాయించారు. నాలుగు విడతలుగా ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటివరకు రూ.7 కోట్లు మాత్రమే ప్రభుత్వం చెల్లించింది. ప్రతి నెలా కార్మికుల జీతాలకే రూ.2.5 కోట్లు ఇవ్వాల్సి ఉంది. గుత్తేదారు సంస్థ నుంచి కార్మికులకు నెలనెలా జీతాలు అందిస్తుండటంతో సమస్య తలెత్తలేదు. ప్రభుత్వం మాత్రం గుత్తేదారుకు జూన్ వరకు మాత్రమే బిల్లులు చెల్లించింది. ఇంకా రూ.12 కోట్ల మేర వేతనాలకే ఇవ్వాల్సి ఉంది.

పథకం తీరు..

నీరు సరఫరా అయ్యే గ్రామాలు: 590

మున్సిపాలిటీలు: 3

వేతన బకాయిలు: రూ.12 కోట్లు

మరమ్మతులకు కష్టమే..

పైప్‌లైన్ లీకేజీ, మోటార్లు కాలిపోవడం, ఇతర మరమ్మతులకు నెలల తరబడి బిల్లులు చెల్లించడం లేదు. ఇప్పటివరకు మరమ్మతుల పెండింగ్ బిల్లులే రూ.9 కోట్లు ఉన్నాయి. దీంతో ఎక్కడైనా పథకానికి సంబంధించి మరమ్మతులకు గురైతే ఎవరూ ముందుకు రావడం లేదని అధికారులు వాపోతున్నారు. ప్రతిసారీ బతిమాలుకుని చేయించుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. నిధులు ఇంకా ఆలస్యమైతే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్వహణ బాధ్యతలు చూసుకున్న ఎల్‌అండ్‌టీకి రూ.32 కోట్లు చెల్లించాల్సి ఉంది.

ప్రతిపాదనలు పంపించాం

- రామారావు, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల నేపథ్యంలో అన్ని గ్రామాలకు తాగునీరు అందించాం. బకాయిలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. మరమ్మతులు, గుత్తేదారుకు కలిపి రూ.21 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.



అరటి రైతులను ఆదుకుంటాం

కలెక్టర్ భరోసా

రైతులు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నార్పల, న్యూస్‌టుడే: మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న అరటి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్.. రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన గడ్డంనాగేపల్లి గ్రామంలో సాగు చేసిన అరటి తోటలను ఉద్యానశాఖ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. మహారాష్ట్రలో అరటి సాగు పెరగడం, విదేశాలకు సైతం అక్కడి నుంచే ఎగుమతులు జరుగుతుండటంతో జిల్లాలోని పంటకు డిమాండ్ తగ్గింది. దీంతో వ్యాపారులు ఎవరూ ముందుకు రావడం లేదని ఉద్యాన అధికారులు, రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు.. కుటుంబ పరిస్థితులు, కష్టనష్టాలు తెలుసుకున్నారు. అరటి రైతుల కష్టాలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపి.. ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ పీడీ ధనుంజయ, హెచ్‌వో నెట్టికంటయ్య పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం శాస్త్రోక్తంగా సాగింది. విశేష పూజా కార్యక్రమాల సందర్భంగా పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అనంతపురం నగర వీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కేరళ వాయిద్యాలు, కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి.

స్వర్ణ కవచ అలంకరణలో..

రథంపై ఊరేగుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఈ-స్టాంప్ అక్రమాల కేసుల్లో నివేదిక ఇవ్వండి

కల్యాణదుర్గం పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ఈ-స్టాంప్ విక్రయాల్లో జరిగిన అక్రమాలపై నమోదైన కేసుల దర్యాప్తు పురోగతిని తెలియజేస్తూ నివేదిక ఇవ్వాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని పిటిషనర్ అభ్యర్థనను తోసిపుచ్చింది. వ్యాజ్యంలో ప్రతివాదిగా ఉన్న కల్యాణదుర్గం తెదేపా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. కల్యాణదుర్గంలో ఈ-స్టాంప్ విక్రయంలో భారీ కుంభకోణం జరిగిందని, సీబీఐతో దర్యాప్తు చేసేలా ఆదేశాలు జారీచేయాలని అనంతపురం వైకాపా మాజీ ఎంపీ తలారి రంగయ్య హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కల్యాణదుర్గంలో ఈసేవా కేంద్రంలో సురేంద్రబాబు తక్కువ విలువ చేసే స్టాంపులను కొని, ఎక్కువ విలువ ఉన్నట్లుగా మార్చి బెంగళూరులో ఉన్న ఎస్‌బీఐ ఇన్ఫో మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున కోట్ల రూపాయల లావాదేవీలు చేశారన్నారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే సూత్రధారి అన్నారు. ఆయన పాత్ర బయటపడకుండా ఉండేదుకు ఆయనే పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు.

జాగ్రత్తలు పాటిస్తే చలికాలంలో ఆరోగ్యం మీ చేతుల్లోనే!

'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: చలికాలంలో జాగ్రత్తలను పాటిస్తే అనారోగ్య సమస్యలు దరిచేరకుండా నివారించవచ్చునని ప్రభుత్వ సర్వజన వైద్యశాల పల్మనాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఈనాడు-మీతోడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది ఫోన్ చేశారు. సమస్యలకు ఆయన పరిష్కారాలను వివరించారు.

డాక్టర్ సతీష్‌కుమార్

? క్షయ వ్యాధిని ఎలా నివారించవచ్చు. **- సురేష్, రాప్తాడు, అనిల్‌కుమార్‌రెడ్డి, మార్లపల్లి**

✓ రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్నవారికి, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి క్షయ త్వరగా వస్తుంది. వైద్యులు సూచించిన మందులు వాడితే నివారించొచ్చు.

? లక్షణాలు ఎలా తెలుసుకోవచ్చు? **- ప్రతాప్, కనగానపల్లి, రామకృష్ణ, కళ్యాణదుర్గం**

✓ రెండు వారాల కంటే దగ్గు తగ్గకపోతే, గళ్లపడినా.. సాయంత్రం పూట జ్వరం రావటం, దగ్గినపుడు రక్తం వచ్చినా అనుమానించాల్సిందే. గళ్ల పరీక్ష ఆధారంగా నిర్ధారణ జరుగుతుంది.

? చలికాలం వస్తే చాలు దగ్గు, ముక్కుల్లో నీరు కారుతోంది. రాత్రిపూట నిద్రరావడం లేదు. **- మహానందయ్య, విశ్రాంత ఉద్యోగి, హౌసింగ్ బోర్డు, అన్వర్ బాషా, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి, తాడిపత్రి.., అభిమన్య, తపాలా ఉద్యోగి, గుత్తి**

✓ చలికాలంలో కొంతమందికి శ్వాస తీసుకునే గాలిగొట్టాలు మూసుకుపోతాయి. ముక్కు, నోటికి అడ్డుగా మాస్కులేదా గుడ్డను వేసుకోవాలి.

? ఊపిరితిత్తుల్లో ఇబ్బందిగా ఉంటోంది. పడుకున్నా, నడిచినా ఆయాసం అధికంగా వస్తోంది. **- భాస్కర్, చేనేత, ధర్మవరం, అంజి, కనగానపల్లి, పెద్దన్న, కొత్తచెరువు**

✓ మద్యపానం, ధూమపానం అలవాటు ఉన్నవారికి ఊపిరితిత్తుల్లో నిమ్ము, నీరు చేరే అవకాశాలు ఎక్కువ. నడిచినా, పడుకున్నా ఆయాసం వస్తే పల్మనాలజిస్టును కలిసి పరీక్షలు చేయించుకోండి.

? నాకు క్షయ ఉంది. వైద్యుడు ఇచ్చిన మందులు కొన్ని రోజులు వాడగా నయమైంది. తర్వాత మందులు వాడటం మానేశా. ప్రస్తుతం దగ్గు, జలుబు అధికమయ్యాయి. **- విజయశ్రీ, శారదానగర్, సువర్ణమ్మ, కళ్యాణదుర్గం రోడ్డు, అనంతపురం**

✓ వైద్యుడు కోర్సు ప్రకారం మందులు వాడాలని సూచించి ఉంటారు. మీరు కొంత కాలం మందులు వాడి తగ్గగానే వాడకపోతే వ్యాధి తిరగపెడుతుంది.

? పడుకుంటే పిల్లికూతల శబ్దం వస్తోంది. **- నారాయణస్వామి, గీతకార్మికుడు, లక్ష్మీనారాయణ, టైలర్, ప్రసాద్, డ్రైవర్**

✓ ముక్కుల గొట్టాలు మూసుకుపోవటం ద్వారా శ్వాస తీసుకోవటం ఇబ్బంది రావటంతోపాటు తుమ్ములు వస్తాయి. ఊపిరితిత్తుల గాలిగొట్టాలు మూసుకుపోతే పిల్లికూతల శబ్దాలు వస్తాయి. కొంతమందికి దుమ్ము, ధూళి పడదు. అలర్జీ అధికంగా ఉంటుంది. ఇలాంటి వారందరూ పనిచేసే సమయంలో కచ్చితంగా మాస్కులు ధరించాలి.

? నాకు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంది. నెల రోజులుగా దగ్గు వస్తోంది. ఏమందులు వాడాలి. **- కృష్ణవేణి, కదిరి**

✓ వెంటనే వైద్యులను సంప్రదించండి వారు చేయించే పరీక్షల ఫలితాలు ఆధారంగా మీకు మందులు రాసివ్వటమా? లేక ఇతర వైద్య చికిత్సలు అందించటమో చేస్తారు.

? క్షయ ఉన్నపుడు ఏ పౌష్టికాహారం తీసుకోవాలి. ఎలాంటి వాటిని తినకూడదు? **- నాగేంద్ర, కుళ్లాయప్ప, మడకశిర, రమేష్, కదిరి**

✓ నానపెట్టిన బాదం, పిస్తా, అక్రోట్ వంటి డ్రైఫ్రూట్స్, ఉడకబెట్టిన గుడ్లతో పాటు పౌష్టికాహారం తీసుకోవచ్చు. చల్లటి పదార్థాలు తినకూడదు. ఆయిల్, జంక్ ఫుడ్‌లను తినకూడదు.

? దగ్గు, జలుబు, ఆయాసం వంటి సమస్యలతోపాటు క్షయ పరీక్షలు ఎక్కడ చేస్తారు. మందులు ఉచితంగానే ఇస్తారా? **- రాఘవేంద్ర, బ్రహ్మసముద్రం, రాకేశ్, రాణినగర్**

✓ అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలతోపాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితం

సమానత్వం సోషలిజంతోనే సాధ్యం

- ఒప్పంద, పొరుగు సేవల కార్మికుల తొలగింపు అన్యాయం
- సీపీఎం జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

సదస్సులో ప్రసంగిస్తున్న బీవీ రాఘవులు, నాయకులు

కవాతులో నాయకులు, కార్యకర్తలు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: తారతమ్యాలు లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమవుతుందని సీపీఎం జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 'సోషలిజం ఔన్నత్యం.. సామ్రాజ్యవాద ప్రమాదం' అనే అంశంపై నగరంలోని లలిత కళా పరిషత్ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి గడియార స్తంభం మీదుగా సప్తగిరి కూడలి వరకు రెడ్‌షర్ట్స్ వాలంటీర్ల ప్రదర్శన జరిగింది. సీపీఎం నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు ఎరుపు రంగు దుస్తులు ధరించి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఇందులో బీవీ రాఘవులు పాల్గొన్నారు. అనంతరం లలిత కళాపరిషత్తులో నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తూ.. రష్యాలో మాదిరిగా భారతదేశంలోనూ అసమానతలు, దోపిడీ లేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ.. కార్పొరేటు కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతున్నాయని మండిపడ్డారు. మోదీకి సన్నిహితుడైన అదానీ 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. భాజపా అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో అదానీ ప్రపంచంలోని సంపన్నుల జాబితాలోకి చేరిపోయారన్నారు. రాష్ట్రంలోనూ పెద్ద ఎత్తున భూదోపిడీ సాగుతోందని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

వైకాపా అధ్యక్షుడు జగన్ నిలదీయరా?

అంతకుముందు కదిరిలో సీఐటీయూ నిర్వహించిన ర్యాలీలో రాఘవులు మాట్లాడారు. ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను క్రమబద్ధీకరిస్తామన్న కూటమి ప్రభుత్వం ఉన్నవారినే తొలగిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అంశంలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే లేబర్ కోడ్‌లపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

గోల్‌షాట్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఎంపికైన బాలబాలికలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లాలో డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి గోల్‌షాట్ బాల్ పోటీల్లో తలపడనున్న ఉమ్మడి అనంతపురం జిల్లా సబ్-జూనియర్ బాలబాలికల జట్లను బుధవారం ఎంపిక చేశారు. కదిరి మండలం ఎరుకులవాండ్లపల్లి సమీప హరీష్ పాఠశాలలో ఎంపిక పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి 80 మంది బాలబాలికలు హాజరయ్యారు. ప్రతిభ చూపిన 15 మంది బాలికలు, 15 మంది బాలురతో జట్లను ఎంపిక చేసినట్లు గోల్‌షాట్ బాల్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, ప్రసన్నకుమార్ తెలిపారు. కార్యక్రమంలో హరీష్ పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్మెస్ కిరణ్, పీడీలు సుగుణమ్మ, రామాంజినేయులు రెడ్డి, జగదీష్ నాయక్, ఫక్రీన్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో మెరిసిన జిల్లా క్రీడాకారులు

విజేతలను అభినందిస్తున్న మాంచోఫెర్రర్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలతో మురిపించారు. రాష్ట్రస్థాయిలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో మూడోస్థానం సాధించారు. 60 కిలోల విభాగంలో నరసింహానాయక్, 70 కిలోల విభాగంలో సాయిహర్షిత స్వర్ణ పతకాలు సాధించారు. 81 కిలోల విభాగంలో గోవర్ధన్, 57 కిలోల విభాగంలో ఎస్.వెన్నెల రజత పతకాలు సొంతం చేసుకున్నారు. వైష్ణవి, లీజీకుమారి కాంస్య పతకాలు సాధించారు. పతకాలతో తిరిగొచ్చిన క్రీడాకారులను ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణలు వేర్వేరుగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు కఠోర సాధన చేసి పతకాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర జూడో సంఘం సభ్యులు శ్రీధర్, మురళీ, జిల్లా కార్యదర్శి గోవింద, కోశాధికారి విక్టర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి భాస్కర్‌లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

స్వచ్ఛంద సంస్థ యాజమాన్యంపై ఫిర్యాదు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురానికి చెందిన చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రచారానికే పరిమితమయ్యాయని, ఆ సంస్థపై విచారణ చేయాలని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అనుపమ జేమ్స్‌కు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ పై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ హిందూపురం వచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు ఉమర్ ఫరూక్, ఉదయ్‌కుమార్, శ్రీరాములు, కె.నాగరాజు, ఎ.శంకరయ్య తదితరులు చైతన్య స్వచ్ఛంద సంస్థ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సంస్థ హెచ్ఐవీ నిజమైన బాధితులకు సేవలు సక్రమంగా అందించటం లేదన్నారు. హెచ్ఐవీ బాధితుడికి సంస్థ సేవలు అందిస్తుందని సదరు సంస్థ వారికి అప్పగించామన్నారు. రెండు రోజులకే అతడిని బయటకు పంపడంతో మృతి చెందాడన్నారు. సంస్థపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ హెచ్ఐవీ బాధితులకు పునరావాసం కల్పించేందుకు కృషిచేస్తోందని, మానవతా దృక్పథతో బాధితుడిని చేరదీసి చికిత్సలు అందించామన్నారు. అతనే స్వచ్ఛందంగా బయటికి వెళ్లిపోయాడని సమాధానమిచ్చారు.

ఇద్దరి పెత్తనం.. విభేదాలకు ఆజ్యం!

- నిబంధనలకు విరుద్ధంగా బ్యాడ్మింటన్ సంఘం కార్యకలాపాలు
- కార్యదర్శికి తెలియకుండా విరాళాల సేకరణ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ సంఘంలో విరాళాల సేకరణపై అయోమయం చోటు చేసుకుంది. ఈ సంఘంలో ఎంతో మంది సభ్యులున్నా.. కేవలం ఇద్దరు మాత్రమే పెత్తనం చెలాయిస్తున్నారన్న ఆరోపణ ఉంది. మిగతా సభ్యులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకోవడమే విభేదాలకు ఆజ్యం పోస్తున్నాయి.

● గత నెలలో షటిల్ బ్యాడ్మింటన్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలు స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించారు. పేరుకు మాత్రం జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో అని ప్రకటించారు. టోర్నీ నిర్వహణలో మొత్తం ఇద్దరి కనుసన్నల్లోనే జరిగింది. విరాళాలు సేకరణ, క్రీడాకారుల నుంచి ప్రవేశ రుసుం వసూలు చేయడం, భోజనాలు, రెఫరీల నియామకం లాంటి విధులన్నీ గుట్టుచప్పుడు కాకుండా చేయడంతో మిగతా సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

విరాళాల సేకరణలో..

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలంటే దాతల సాయం చాలా అవసరం. క్రీడాకారుల వసతి, భోజనం, ఇండోర్ స్టేడియం, రెఫరీల ఏర్పాటు, ఇతర ఖర్చులు సంఘం సభ్యులే భరించాలంటే సాధ్యం కాదు. అందుకే విరాళాలు సేకరించి టోర్నీలు విజయవంతంగా నిర్వహిస్తారు. సంఘం నిబంధనల ప్రకారం ఈ విరాళాలకు సంబంధించి ప్రధాన కార్యదర్శి, కోశాధికారికి, సభ్యులందరికీ లెక్క చెప్పాల్సిందే. విరాళాల సేకరణ, ప్రవేశ రుసుం వసూళ్ల వ్యవహారాలు బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు బుగ్గయ్య, ఉపాధ్యక్షుడు ప్రతాప్‌లు మాత్రమే నడిపారు.

● విరాళాలు ఎవరితో ఎంత వసూలు చేశారన్నది ఇప్పటికీ తెలియకపోవడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

● సంఘానికి సంబంధం లేకుండా టోర్నీలు నిర్వహిస్తే అందరికీ తెలియజేయాల్సిన అవసరం లేదు. అధికారిక పోటీలు నిర్వహిస్తే అందరినీ భాగస్వామ్యం చేయాలి. అలా చేయకుండా ఇద్దరే అన్ని చేయడంపై విమర్శలకు తావిచ్చింది. టోర్నీకి సంబంధించి విరాళాల సేకరణ, ఖర్చుల వివరాలు అందరికీ తెలియజేయకపోవడం వల్ల మనస్పర్థలకు దారితీస్తోంది.

మాకేం తెలియదు

- జయకుమార్, బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి

అండర్-17 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎంత మొత్తంలో విరాళాలు సేకరించారో ఇసుమంత కూడా తెలియదు. నాకే కాదు. మిగత సభ్యులెవరికీ తెలియకుండా సేకరించారు. టోర్నీ ముందు రోజు మాత్రమే పోటీల సమాచారం తెలిపారు. సభ్యులందరినీ భాగస్వామ్యం చేయకుండా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడాన్ని సభ్యులంతా తప్పుబడుతున్నారు. ఇప్పటివరకు వసూళ్లు, ఖర్చుల వివరాలు ఎవ్వరికీ తెలపలేదు. క్రీడాకారుల ప్రవేశ రుసుం రూ.2.50 లక్షల వరకు వసూలైన విషయం తెలిసింది. మిగతా విషయాలన్నీ ఇద్దరి మధ్యలోనే ఉన్నాయి.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ

విద్యార్థిని భవానీతో హెచ్‌ఎం, పీడీ

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని భవాని స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి హాకీ ఫైనల్స్‌లో ప్రతిభ చూపి రన్నర్ జట్టు సభ్యురాలుగా నిలిచిందని హెచ్‌ఎం నూర్జహాన్, పీడీ సూర్యనారాయణమ్మ తెలిపారు. 22 నుంచి 24వరకు చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు జరిగాయని చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి అండర్-14 విభాగంలో భవాని జట్టులో చక్కటి ఆటతీరు కనబరిచిందన్నారు. జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనా క్రీడాకారుల జాబితాలో చోటుదక్కిందని హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభచూపిన చిగిచెర్ల విద్యార్థులు

ధర్మవరం పట్టణం: రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో చిగిచెర్ల పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి, పీడీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అండర్-14 బాలబాలికల విభాగంలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు కావ్యశ్రీ, భానుశ్రీ, మనోజ్, అభిలాష్, అజయ్ ఉమ్మడి జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించారన్నారు. బాలికల జట్టు రాష్ట్రస్థాయిలో రెండు, బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచాయని చెప్పారు. టోర్నీలో మనోజ్ బాలుర విభాగంలో బెస్ట్ ప్లేయర్ అవార్డు సొంతం చేసుకున్నారని వెల్లడించారు.

విద్యార్థి మృతితో ఐదుగురిపై కేసు

కనగానపల్లి, న్యూస్‌టుడే: కనగానపల్లి మండలంలోని రాంపురం వద్ద ఈనెల 25న విద్యార్థి వరుణ్ విద్యుదాఘాతానికి మృత్యువాత పడిన ఘటనలో మృతుని బంధువు బిల్లే భాస్కర్ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మొహమ్మద్ రిజ్వాన్ పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ ఏఈ కొండారెడ్డి, లైన్‌మెన్ బ్రహ్మయ్య, వెల్ఫేర్ నాగరాజు, రైతులు వంశీ, దస్తగిరి బాబుపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రాజ్యాంగంతోనే అందరికీ సామాజిక న్యాయం

ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయమూర్తి రాజశేఖర్

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: రాజ్యాంగంతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం లభిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజశేఖర్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయమూర్తి న్యాయవాదులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంతో అందరికీ సమాన హక్కులు, విధులు దక్కాయన్నారు. సీనియర్ న్యాయవాదులు గురుప్రసాద్, నారాయణప్ప, బి.నారాయణరెడ్డిలు మాట్లాడుతూ భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ అన్ని వర్గాలకు సామాజిక భద్రత, న్యాయం లభించేలా రాజ్యాంగ నిర్మాణం సాగిందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి పద్మ, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ కే.శ్రీనివాసరావు, న్యాయవాదులు వేణుగోపాల్, నరసింహులు, రఘురామరెడ్డి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు బలవన్మరణం

నారాయణస్వామి

ఉరవకొండ, న్యూస్‌టుడే: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాలిలా... మండలంలోని పెద్ద ముష్టూరుకు చెందిన తలారి నారాయణస్వామి(42) ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని శెనగ, కందితోపాటు ఇతర పంటలు సాగు చేశాడు. వరుసగా మూడేళ్లుగా పంట దిగుబడులు ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాడు. దీనివల్ల రూ.10 లక్షల వరకు అప్పులు అయ్యాయి. వీటిని తీర్చే మార్గం లేకపోవడం... ఒత్తిడి పెరగడంతో బుధవారం వేకువజామున ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ ఉపాధ్యాయిని ఆత్మహత్య

పూజ

అమరాపురం: అమరాపురం మండలం వలస రెండో కేంద్రం అంగన్‌వాడీ ఉపాధ్యాయిని పూజ(26) మంగళవారం రాత్రి అదే గ్రామంలోని తన పుట్టింటిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతిచెందింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతురాలికి అదే గ్రామానికి చెందిన రాఘవేంద్రతో ఆరేళ్ల కిందట వివాహమైనా పిల్లలు కలగకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేది. ఈవిషయాన్ని తరచూ ఇతరులతో చరవాణిలో చెప్పి బాధ పడేదని, ఇలా ఎందుకు చెబుతున్నావని కుటుంబ సభ్యులు మందలించడంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రాజశేఖర్‌రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇషాక్‌బాషా తెలిపారు.

భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి మృతి


సునీల్ వైట్ల

పుట్టపర్తి: రాష్ట్ర భాజపా కౌన్సిల్ సభ్యుడు సునీల్‌వైట్ల (56) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన బుధవారం ఉదయం 4గంటలకే నిద్రలేచి కుమారుడిని కారులో బెంగళూరు పంపారు. 6 గంటలకు ఇంటికి చేరుకున్నారు. లోపలికి రాగానే ఛాతీలో నొప్పిగా ఉందంటూ కుప్పకూలారు. వెంటనే కుటుంబ సభ్యులు సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నాయకులు కత్తిరాజారెడ్డి, జ్యోతిప్రసాద్, హరికృష్ణగౌడ్, వంశీ, సూరి తదితరులు దర్శించుకొని నివాళులర్పించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చరవాణి ద్వారా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కలుషిత ఆహారంతిని పలువురికి అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని బత్తినపల్లిలో కలుషిత ఆహారం తిని పలువురు అస్వస్థతకు గురైన సంఘటన ఆలస్యంగా బయటపడింది. గ్రామంలోని ఓ ఇంట్లో సోమవారం నిశ్చితార్థ వేడుకలకు వెళ్లిన వారికి భోజనంలో పాయసం వడ్డించారు. మరుసటి రోజు మంగళవారం ఉదయం ముగ్గురికి, సాయంత్రానికి 22 మందికి కడుపు నొప్పి, వాంతులతో పాటు విరేచనాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది గ్రామానికి వెళ్లి చికిత్స అందజేశారు. బుధవారం ఏడుగురిని మెరుగైన వైద్యం కోసం ఓడీసీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి బత్తినపల్లిలోని ఆర్డీటీ కమ్యూనిటీ భవనంలో వైద్యాధికారి భానుప్రకాష్ చికిత్స అందించారు. ఓడీసీ, బత్తినపల్లిలో చికిత్స పొందుతున్న బాధితులను డిప్యూటీ డీఎంహెచ్ఓ సునీల్, డీపీఎంఓ నాగేంద్రనాయక్ పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చరవాణి ద్వారా వైద్యాధికారులు భానుప్రకాష్, కమల్ రోహిత్‌తో మాట్లాడారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. ఓడీసీ ఆసుపత్రికి జడ్పీటీసీ మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ శివారెడ్డి వెళ్లి బాధితులను పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

దొంగతనం కేసులో రెండేళ్ల జైలుశిక్ష

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని మద్దనకుంట వీరహనుమక్క ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన కేసులో దార రమేష్‌బాబుకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై రాజకుళ్లాయప్ప, కోర్టు కానిస్టేబుల్ చంద్రానాయక్ తెలిపారు. 2018లో అప్పటి కడప జిల్లా పులివెందల మండలం ఎర్రబెల్లి గ్రామంలో సుబ్బరాయుడు కుమారుడు దార రమేష్‌బాబు బంగారు నగలను దొంగతనం చేశాడు. మడకశిర కోర్టులో ఈకేసులో నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష వేసినట్లు వారుతెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

JOBS

PET with M.Ped, Tutors any Degree, Montessori Elite EM School, Gollapalli, Rapthadu, ATP. Contact: 9866676304, 9666332816.

అటెండెంట్ కావలెను (పురుష) 63 సం. వయస్సు గల ఒంటరి పురుషుడికి సహకారం అందించేందుకు కావలెను. నెలవారీ జీతం. రామ్‌నగర్. 9393724047.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in BLOSSOMS SCHOOL, Aravind Nagar, ATP. Mob: 90307 77676.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

In The Court of The Prl.District Judge: Anantapuramu

GWOP No: 62/2025

(In the Matter of appointment of guardians to the person and property of minor child C.Harshiya Ashmath, aged 14 years and Permission to sell the property)

Between :-

C.Rehaman ... Petitioner

And

Nill ... Respondent

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడమేమనగా పైకేసులో మైనరు అయిన సి.హర్షియ అష్మత్‌కు సంబంధించిన భాగము ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారుడు అర్జీదాఖలు చేసియున్నారు సదరి కేసు 15-12-2025 తేది ఉదయం 10-30 గం॥ లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను లేనియెడల పై కేసు అర్జీదారుడు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

షెడ్యులు

Property Situated with in RD of Anantapuramu and SRD of Anantapuramu Rural Mandal and Marthadu Village Polam, Garladinne Mandal, Govt - kushki, Sy.No.119/2A2 B2, paiki Eat-west 10 feet or 3-04 Meters, North-South 32 feet or 9-75 Meters Plot bounded by - East- open site Belongs to Beldhari Khaseem, South - Rastha, West - Open Site of Nadidenna, North - Road.

(By order of the court)

B.NAGARAJU, M.KULLAPAYYA, Advocates, A.T.P. Cell:- 9849677959

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉరవకొండ: సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో చదువుతున్న పలువురు విద్యార్థినులు సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పలువురు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ జ్ఞానప్రసూన, గురుకులం గ్రంథపాలకురాలు కళ్యాణమ్మ పేర్కొన్నారు. పాఠశాల కమిటీ ఛైర్మన్ హరీశ్, వైస్‌ఛైర్మన్ చంద్రశేఖర్, ఉపప్రిన్సిపల్ సుమలత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

బహుమతులను అందిస్తున్న ప్రిన్సిపల్ జ్ఞానప్రసూన తదితరులు

ఏపీ ఎన్జీవో తాలూకా కమిటీ ఏకగ్రీవం

ఉరవకొండ: ఉరవకొండలోని కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఏపీ ఎన్జీవో తాలూకా సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్షుడిగా విడపనకల్లు మండల పరిషత్ ఏవో భాస్కర్‌రాజు ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షుడిగా జగన్నాథ్, ఉపాధ్యక్షులుగా దేవరకొండ ప్రసాద్, గట్టు ఆశ్వర్థనారాయణ, కార్యదర్శిగా పులి గురుప్రసాద్, సహాయ కార్యదర్శులుగా ప్రసాదరావు, విజయకుమార్, అబ్దుల్‌మునాఫ్, అరుణమ్మ ఎన్నికయ్యారు.

నూతన కమిటీతో రాష్ట్ర, జిల్లా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మలయనూరులో ఆర్టీసీ పాఠశాల సరిసరాల్లో ముళ్ల పొదలు పెరిగి అపరిశుభ్రతగా మారింది. **-కాలినవాసులు**
సమాధానం: పరిశీలించి ముళ్ల పొదలు తొలగించి శుభ్రం చేయిస్తాం. **-రామాంజనేయులు, కార్యదర్శి**
సమస్య: కుందుర్పిలోని బెంగళూరు బేకరీ వద్ద రోడ్డుపై ఏర్పడిన గొయ్యి వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **-రామాంజనేయులు**
సమాధానం: వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. **-యల్లప్ప, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: మహంతపురంలోని తాగునీటి తొట్టెల వద్ద నీటి సౌకర్యం కల్పించాలి. **-రైతులు, మహంతపురం**
సమాధానం: పరిశీలించి తొట్టెల్లో నీరు నింపేలా చర్యలు తీసుకుంటాం. **-మురళీధర్, ఏఈవో**
సమస్య: తూముకుంట పాఠశాలకు ప్రధాన గేటులేక జంతువుల సంచారం ఎక్కువైంది. **-యువకులు**
సమాధానం: పాఠశాలకు గేటు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **-తిప్పేస్వామి, ఎంఈఓ**
- న్యూస్‌టుడే, కుందుర్పి

సమస్య: ములకనూరు గేటు నుంచి గుడ్డెళ్ల, మరిమాకులపల్లి గ్రామాలకు వెళ్లే దారిలో గుంతలు ఏర్పడ్డాయి. **-బాషా, సానికుడు**
సమస్య: మరిమాకులపల్లిలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. అధికారులు సమస్యను పరిష్కరించాలి. **-గంగప్ప, గ్రామస్థుడు**
సమాధానం: సమస్యలు పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటాం. **-మహేష్, కార్యదర్శి, ములకనూరు.**
- న్యూస్‌టుడే, కంబదూరు

మాక్ అసెంబ్లీలో మనోళ్లు అదరహో..

స్థానిక సమస్యలు లేవనెత్తిన విద్యార్థులు

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో బుధవారం వివిధ నియోజకవర్గాల్లోని పాఠశాలల నుంచి ఎంపిక చేసిన విద్యార్థులతో నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ'లో రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల నుంచి ముగ్గురు విద్యార్థులు పాల్గొని అభిప్రాయాలను వెల్లడించారు. ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వర్తించారు. అసెంబ్లీలో విద్యార్థి ప్రజాప్రతినిధులు 'అధ్యక్షా..' అంటూ సంబోధించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. స్థానిక సమస్యలు, అభివృద్ధిపై ప్రశ్నలు లేవనెత్తిన విద్యార్థులు 'న్యూస్‌టుడే'తో వారి అభిప్రాయాలను పంచుకున్నారు. **- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం, బొమ్మనహాళ్, ఉరవకొండ**

నీటి సమస్య లేవనెత్తా

మాది కళ్యాణదుర్గం. తల్లిదండ్రులు రమేశ్-చంద్రకళ(ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుని). స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. మాక్ అసెంబ్లీలో సమస్యలపై మాట్లాడా. నగరాలు, పట్టణాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేవని, తాగునీటి ఇంటి నుంచి బాటిళ్లలో తెచ్చుకోవాల్సి వస్తుందని పేర్కొన్నా. పర్యావరణ పరిరక్షణ విద్యాలయాల్లో మొక్కలు నాటాలని, బెంచీలు సమకూర్చాలని ప్రభుత్వానికి విన్నవించా. **- అబ్జిజ్ఞ, కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రతినిధి**

మాక్ అసెంబ్లీలో కూర్చొన్న గంగోత్రి

మారుమూల పల్లె నుంచి రాజధానికి...

జిల్లా సరిహద్దులోని వెనుకబడిన ప్రాంతమైన లింగదహాళ్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్నా. తల్లిదండ్రులు జి.వీరన్న- మంజుల వ్యవసాయ కూలీలు. అమరావతి అసెంబ్లీలో రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా వ్యవహరించడం సంతోషాన్నిచ్చింది. శాసనసభ వ్యవహారాల తీరు తెలుసుకున్నా. బొమ్మనహాళ్ ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున, హెచ్ఎం ఉజ్జనప్ప అసెంబ్లీకి వెళ్లేలా ప్రోత్సహించారు. **- గంగోత్రి, రాయదుర్గం నియోజకవర్గ ప్రతినిధి**

మంత్రి మెచ్చుకోవడం సంతోషాన్నిచ్చింది

ఉరవకొండ శాసనసభ్యుడి హోదాలో అసెంబ్లీలో మాట్లాడా. లేవనెత్తిన సమస్యలు పలువురిని ఆలోచింపజేశాయి. పెద్దకౌకుంట్ల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. హెచ్ఎం శ్రీనివాసులు, గైడ్ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి పర్యవేక్షణలో మాక్ అసెంబ్లీ కోసం కొన్నాళ్లు ప్రిపేరయ్యా. బుధవారం అమరావతిలో మాక్ అసెంబ్లీ ముగిశాక అక్కడే ఉన్న మంత్రి పయ్యావుల నన్ను దగ్గరకు తీసుకుని అభినందించడంతో నా ఆనందానికి అవధుల్లేవు. **- మేటి లోకేశ్, ఉరవకొండ నియోజకవర్గ ప్రతినిధి**

మంత్రి పయ్యావుల కేశవ్‌తో...

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంట దిగుబడులను విపణిలో ఆదరణ ఉన్నట్లు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో శ్రీరంగాపురంలో రైతుల పొలాలు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది శివశంకర్, మారెన్న, నాగరాజు, త్రివేణి, శేఖర్, తిప్పన్న, పాల్గొన్నారు.

'పిల్లలతో పనులు చేయించడం తగదు'

ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు పనిచేయిస్తున్నారని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు హిరణ్య ఆరోపించారు. పలువురు విద్యార్థులు బయటకు మోస్తున్న చిత్రాలు బుధవారం సామాజిక మాధ్యమాల్లో కనిపించడంతో ఆయన స్పందించారు. జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ఓటరు నమోదుపై అవగాహన

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా మ్యాపింగ్ చేసేందుకు ప్రతి ఇంటికి తిరగాల్సివస్తుందని తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుటుంబంలో ఓట్ల వివరాలను సమగ్రంగా సేకరించి, ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు చంద్రశేఖర్, ఆర్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

కణేకల్లు: తహసీల్దారు కార్యాలయంలో ఓటరు నమోదుపై బీఎల్వోలకు తహసీల్దారు బ్రహ్మయ్య అవగాహన కల్పించారు. డీటీ విశ్వనాథ్, విజయ్, ఆర్ఐ సందీప్‌పాల్గొన్నారు.

'ఆర్టీసీ ఉద్యోగిపై చర్యలకు డిమాండ్'

కళ్యాణదుర్గం గ్రామీణం: దివ్యాంగులను కించపరిచేలా మాట్లాడిన దుర్గం డిపోలో పనిచేస్తున్న హెడ్‌క్లర్క్‌పై చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంఘం నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలోని ప్రత్యేక అధికారి చెన్నరాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు.

బహుమతులతో విజేతలు, పక్కన కరస్పాండెంట్, సిబ్బంది

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజేతలతో ప్రిన్సిపల్, సిబ్బంది

భయం వీడితేనే ఉన్నతి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: భయం వీడితేనే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చని కరెస్పాండెంట్ సుగుణశ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సెయింట్ పాల్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రసంగించారు. తొమ్మిదో తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు సి. మేఘన, వై. హర్షిణి, పి. ధ్రువి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఇందిర, రాజేశ్, అరుణ, అనన్య తదితరులు పాల్గొన్నారు.

● కృత్రిమ మేధతో భవిష్యత్తులో అనేక మార్పులు సంభవిస్తాయని ప్రిన్సిపల్ డా. విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో పి. హారిక(మొదటి సీఈసీ), ద్వితీయ స్థానంలో జి. హారిక(ద్వితీయ సీఈసీ), తృతీయ స్థానంలో ఎన్. నగ్మా(ద్వితీయ సీఈసీ)లు నిలవగా విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వీరేశ్, నగేశ్, గంగాధర, నాగరాజులు పాల్గొన్నారు.

'హత్యపై నిజాలు నిగ్గు తేల్చాలి'

కళ్యాణదుర్గం గ్రామీణం: బ్రహ్మసముద్రం మండలం ఎరడకేరకు చెందిన ఆనందప్ప హత్య అని.. దీనిపై నిజానిజాలు తేల్చాలని వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో సీఐ హరినాథ్‌కు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు. వాల్మీకి సంఘం నాయకులు అక్కులప్ప, మాధవయ్య, కేశవ్, రాఘవేంద్ర, రామాంజి, తిప్పేస్వామి, శ్రీరాములు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తున్నారు

కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం: లేబర్ కోడ్ చట్టాల ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు పేర్కొన్నారు. బుధవారం టీ కూడలి నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ పట్టణ సహాయ కార్యదర్శి రంగనాథ్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు నటరాజు, ప్రధాన కార్యదర్శి వన్నూరుస్వామి, కోశాధికారి దుర్గమ్మ, పాపిరెడ్డిపల్లి తిమ్మప్ప, కమిటీ సభ్యులు వెంకటేశులు, శివకుమార్, శేషాద్రి, కె.శివకుమార్ పాల్గొన్నారు.

ర్యాలీగా వస్తున్న మున్సిపల్ కార్మికులు

రోడ్డు పనులకు భూమి పూజ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం రూపానాయక్‌తండా పంచాయతీలో సీసీ రోడ్డు పనులకు బుధవారం భూమి పూజ చేశారు. 'దర్తీ ఆబా జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం' ద్వారా సదుపాయాలు కల్పిస్తున్నట్లు గిరినజ సంఘం జాతీయ నేత కేశవ్‌నాయక్ పేర్కొన్నారు. ఆ సంఘం నాయకులు దాసునాయక్, తులసీనాయక్, సుబ్రహ్మణ్యంనాయక్, వెంకటమ్మబాయి పాల్గొన్నారు.

రాళ్లు తేలాయి.. రాకపోకలు ఎలా?

చాబాల నుంచి వజ్రకరూరు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పొట్టిపాడు వద్ద రాళ్లు తేలి ప్రమాదకరంగా మారింది. ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణం స్పందించి దారికి మరమ్మతులు చేయించాలని చోదకులు, స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, వజ్రకరూరు

కంపతో మూసుకుపోతున్న రహదారి

కూడేరు మండలం మరుట్ల-1 నుంచి కలగళ్ల, ఇప్పేరు, కూడేరు దిశగా వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపుల పెరిగిన కంప రోడ్డును కప్పేస్తోంది. మరుట్ల-1 సమీపంలో మలుపులో ఈ సమస్య మరింత అధికంగా ఉంది. దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కనిపించడం లేదని చోదకులు వాపోతున్నారు. దీనివల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీలు, పీఆర్ అధికారులు కంపను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కూడేరు(ఉరవకొండ)**

సౌరపలక ఉంది... దీపం లేదు!

ఉరవకొండ మండలం పెన్నహోబిలం సమీపంలో జాతీయ రహదారిలో ఆమిద్యాల దారి వద్ద బస్‌బే పక్కన సౌర విద్యుత్తు దీపాలను అధికారులు గతంలో ఏర్పాటు చేశారు. అక్కడ కొన్ని స్తంభాలకు సౌర పలకలు ఉండగా దీపాలు మాత్రం కనిపించడం లేదు. రాత్రిపూట రాకపోకలు సాగిస్తున్న వారు అంధకారం వల్ల ఇబ్బంది పడుతున్నారు. దీనిని జాతీయ రహదారి అధికారులు గుర్తించి, బస్‌బేల వద్ద పూర్తిస్థాయిలో దీపాలు ఏర్పాటు చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉరవకొండ**

ఈ- ఆటోలు మూలకే...!

స్వచ్ఛఆంధ్రలో భాగంగా కొనుగోలు చేసిన ఆటోలు ముళ్ల కంపలో దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రెండేళ్లుగా నిరుపయోగంగా పడి ఉన్నాయి. రూ. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన 'ఈ- ఆటోలు' ఇలా తుప్పు పట్టే విధంగా తయారవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజాధనం నిరుపయోగంగా మారకుండా అధికారులు వీటిని వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి పూజలు

రాయదుర్గంలో మహాగణపతి

అలంకరణలో సుబ్రహ్మణ్య స్వామి

రాయదుర్గం, ఉరవకొండ: రాయదుర్గం, ఉరవకొండల్లో సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు భక్తులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ఉరవకొండలో మూలవిరాట్టు

బిందు సేద్యం పరికరాలు ధ్వంసం

కళ్యాణదుర్గం గ్రామీణం,: కుర్లపల్లిలో అలసంద పంటతోపాటు బిందు పరికరాలు, పైపులు, కర్రలు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు బాధిత రైతు నాగరాజు బుధవారం వాపోయారు. దీనివల్ల సుమారుగా రూ. 1.20 లక్షల నష్టపోయానన్నారు. ఈ ఘటనపై కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.

ఇంట్లో చోరీ.. నగదు అపహరణ

కళ్యాణదుర్గం గ్రామీణం: పార్వతీనగర్‌లో నివాసం ఉంటున్న ఎలక్ట్రిషియన్ జావిద్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో ఓ వివాహ వేడుకకు వెళ్లివచ్చే లోపే చోరీ జరిగింది. బీరువాలోని రూ. 20వేల చోరీ అయ్యాయని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు నిందితుల వేలిముద్రలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నియంత్రిక రాగి తీగ...

వజ్రకరూరు: వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం, జె. రాంపురం, గ్రామాల్లో రైతులకు సంబంధించి, కొనకొండ్ల గ్రామాల్లో ఎయిర్‌టెల్ టవర్‌కు సంబంధించి నియంత్రికలు ధ్వంసం చేసి కాపర్ తీగలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ఏఈ షేక్షావలి బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగస్వామి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బోరంపల్లి వద్ద జాతీయ రహదారిపై వివాహ వేడుకల అలంకరణ సామగ్రితో వెళ్తున్న ఆటో బోల్తాపడగా.. ఇద్దరు గాయపడ్డారు. అధిక సామర్థ్యం ఉండడంతో వాహనం అదుపు తప్పినట్లు తెలిసింది. అటుగా వెళ్తున్న వారు ఆటోను సరిచేశారు. గాయపడిన వారిని అనంతపురానికి తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఇటీవల రాయదుర్గం డిపో బస్సు నక్కలపల్లి మీదుగా బెళుగుప్పకు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నక్కలపల్లికి చెందిన సుంకమ్మ(74) బుధవారం ఆస్పత్రిలో మృతిచెందారు.

ఎరువులు సీజ్... కేసు నమోదు

కణేకల్లు: ఎరువులు నిలువ చేసినా, అధిక ధరలకు అమ్మినా చర్యలు తప్పవని తనిఖీ అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. బుధవారం ఎరువులు, క్రిమి సంహారక మందుల దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఆది సద్గురు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణంలో అమ్మకాలు, నిల్వల్లో తేడాలు గుర్తించి రూ. 6.59 లక్షల విలువైన ఎరువులు నిలుపుదల చేయించినట్లు తెలిపారు. రూ. 2.49 లక్షల విలువైన ఎరువులు సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఏఓ జగదీష్ పేర్కొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: డీలర్లు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని తహసీల్దార్ నాగరాజు హెచ్చరించారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామీణం, పట్టణానికి చెందిన డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబరు నెలకు సంబంధించిన బియ్యం, ఇతర సరకులు ఆయా డీలర్ల దుకాణాలు చేరాయని, త్వరగా పంపిణీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్యామ్, సీనియర్ సహాయకులు చంద్రశేఖర్, డీలర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్జి భాను

రాయదుర్గంలో ఆర్డీవో వసంతబాబు...

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గం, కళ్యాణదురగం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజ్యాంగ ఔన్నత్యం కాపాడతామని అధికారులు సిబ్బందితోప్రతిజ్ఞ చేయించారు. **- న్యూస్‌టుడే బృందం.**

ఉరవకొండలో ఎమ్మార్పీఎస్ నివాళి...

కళ్యాణదుర్గంలో తెదేపా నాయకులు..

గుమ్మఘట్టలో అధికారులు, నాయకులు...

కుష్ఠు సర్వే సిబ్బందికి సూచనలు

విడపనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని కొట్టాలపల్లి, విడపనకల్లు పీహెచ్‌సీ కేంద్రాలను లెప్రసీ, ఎయిడ్స్, టీబీ, స్టేట్ శాంపుల్స్ సర్వే గుంటూరు అధికారిణి డాక్టర్ ఉషారాణి సందర్శించారు. వైద్య సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. కుష్ఠువ్యాధి సర్వే తీరును పరిశీలించారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: రైతుల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పంచసూత్రాలను అమలు చేస్తోందని అనంతపురం వ్యవసాయ ఏడీ అల్తాఫ్‌అలీ ఖాన్, ఏవో శుభకర్ పేర్కొన్నారు. బుధవారం ముద్దలాపురంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు మాట్లాడారు.

ఏడోసారి వేలానికి ఎవరూ రాలే!

రాయదుర్గం: కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న 46 ఐడీఎస్ఎంటీ వ్యాపార దుకాణాల వేలం పాటలకు ఏడోసారి నిర్వహించిన వేలం పాటలో పాల్గొనేందుకు వ్యాపారులు ముందుకు రాలేదు. గుడ్‌విల్ మొత్తం, బాడుగలు తగ్గించాలని వ్యాపారులు డిమాండ్ కోరుతున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజరు కిషోర్, ఆర్వో కొండన్న, ఆర్ఐ. హరి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

'చట్టాలు నిర్వీర్యం చేశారు'

ఉరవకొండ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్పొరేటు శక్తులకు అనుగుణంగా తీసుకొచ్చిన నిబంధనలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేలా ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు పేర్కొన్నారు. చట్టాల మార్పును వ్యతిరేకిస్తూ సీపీఎం చేపట్టిన ఆందోళనలో భాగంగా బుధవారం ఉరవకొండలో పార్టీ నాయకులు, కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఎరువుల ధరలను పెంచుతున్న ప్రభుత్వం పంట ఉత్పత్తుల ధరలను మాత్రం పెంచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణమూర్తి, రంగారెడ్డి, మధుసూదన్, జ్ఞానమూర్తి, సిద్ధప్ప, వెంకటేశ్, సుంకన్న, రామాంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులుతో నాయకులు

పనిచేయని ఆధార్ కిట్లు... జనానికి తిప్పలు

ఉరవకొండ, న్యూస్‌టుడే

ప్రజల సదుపాయార్థం గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కిట్లలో కొన్ని పనిచేయడం లేదు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని 18 గ్రామ సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో బెళుగుప్ప, చిన్నముష్టూరు, ఆమిద్యాల, నెరమెట్ల, కొనకొండ్ల, వజ్రకరూరు, నారాయణపురం, మరుట్ల గ్రామ సచివాలయాల్లోని ఆధార్ కిట్లు చాలా రోజులుగా మరమ్మతుకు గురయ్యాయి. దీంతో ఆధార్‌లో మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా పోయింది.

ఉరవకొండ సచివాలయం-4లోని ఆధార్ ఆధునికీకరణ కేంద్రంలో గుమిగూడిన జనం

సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిందే

ఆధార్ కిట్లు అలంకారప్రాయంగా మారడంతో ఐదు మండలాల్లోని ప్రజలు గుంతకల్లు, అనంతపురం, కళ్యాణదుర్గం లాంటి ప్రాంతాలకు వెళ్తున్నారు. ఉరవకొండ నాలుగో సచివాలయంలోని ఆధార్ కేంద్రానికి నిత్యం వందల సంఖ్యలో జనం వస్తున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా అక్కడ వేగంగా పనులు జరగడం లేదు. ప్రధానంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సంబంధించిన పేర్లను ఆధునికీకరించుకోవడానికి దూర ప్రాంతాలకు పిల్లలు, పెద్దలు వెళ్లడం భారంగా మారింది. ఒకేరోజులో పని కాకపోతే తిరిగివెళ్లాలి. ఇలా పలువురు నిత్యం పనులను వదులుకుని ఆధార్ కోసం తిరగాల్సి వస్తోంది. ఆధార్ కేంద్రాల్లో కిట్ల మరమ్మతుల ప్రక్రియను పరిశీలించడానికి ప్రభుత్వం జిల్లాస్థాయిలో సాంకేతిక యంత్రాంగం ఉన్నా.. నెలలు గడిచినా వారు చొరవ చూపని పరిస్థితి.

క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు

జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆధార్ కిట్లు పని చేయడం లేదని ఇటీవలే నా దృష్టికి వచ్చింది. వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించి కిట్ల మరమ్మతులకు తగు చర్యలు తీసుకుంటాం.
- నాగరాజు, జిల్లా పంచాయతీ అధికారి

న్యాయవాదులకు రక్షణ కల్పించండి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశప్ప డిమాండ్ చేశారు. బుధవారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బళ్లారిలో ఓ న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ గౌరవ అధ్యక్షుడు లోకానంద, ఉపాధ్యక్షుడు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి వన్నూరుస్వామి, న్యాయవాదులు శ్రీనివాసన్, హరికృష్ణ, వెంకటరెడ్డి, జగన్, రాజారావు, చన్నవీర, పృథ్వీ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే!

అంబేడ్కర్ కూడలిలో నిరసన చేస్తున్న సీఐటీయూ నాయకులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలతో కార్మికులకు పనివేళలు పెరిగి వారి సంఖ్య తగ్గుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఉమాగౌడు, రామ్మోహన్, రామకృష్ణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే జయరాం

అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే జయరాం పేర్కొన్నారు. రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గుంతకల్లు కొట్టాల గ్రామంలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. నూతన వ్యవసాయం కోసం డ్రోన్‌ల వినియోగాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, తెదేపా సీనియర్ నాయకుడు సంజీవరాయుడు, వ్యవసాయాధికారిణి లీనా వసుంధర, డిప్యూటీ ఎంపీడీఓ నాగభూషణం, ఎంపీ ఈఓ నాగరాజు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో 60 అడుగుల రోడ్డు ఏరియా 11వ సచివాలయ పరిధిలో కుళాయిలకు తాగునీరు రాక ఐదు రోజులైంది. - రాజు
సమాధానం: గురువారం నాటికి తాగునీరు సరఫరా చేస్తాం. -హరికృష్ణ, ఏఈ
– న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

రహదారికి మరమ్మతులు

స్పందనకు వందనం

నార్పల, న్యూస్‌టుడే: నార్పల నుంచి బి.పప్పూరుకు వెళ్లే ప్రధాన రహదారిని బాగు చేశారు. ఇది వరకు దారంతా గోతులతో అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు రావడంతో అధికారులు స్పందించారు. దీనికి స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు బుధవారం తారు వేసి గుంతలను పూడ్చడంతో సమస్య పరిష్కారమైంది. సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వరకట్న దురాచారాన్ని రూపుమాపుదాం

గుత్తి, న్యూస్‌టుడే: సమాజంలో వరకట్న దురాచారాన్ని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గుత్తి జూనియర్ సివిల్ జడ్జి శ్వేత అన్నారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో వరకట్న వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కట్నం తీసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటీవల కాలంలో కట్నం కోసం వేధింపులు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు గ్రామాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి శిక్షిస్తున్నారు. సీడీపీఓ భారతి, న్యాయవాది గంగాధర్‌కుమార్, లైబ్రేరియన్ మాజీ సమన్వయకర్త బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

గుత్తి,న్యూస్‌టుడే: గుత్తిపురపాలికలోని చెర్లోపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. విద్యార్థులతో హెచ్.ఎం. నాగరాజు మాక్ అసెంబ్లీని ఏర్పాటు చేశారు. శాసనసభ ఎలా నడుస్తుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత మంత్రులు ఇచ్చే సమాధానాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం సుమారు రెండు గంటల పాటు కొనసాగింది.

'అసెంబ్లీ అంటే ఎంటో తెలుసుకున్నాం'

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న స్వప్న

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్ర భవిష్యత్తు, దేవాలయం లాంటి అసెంబ్లీ అంటే తెలుసుకున్నానని విద్యార్థిని స్వప్న అన్నారు. పట్టణంలోని గుత్తి ఆర్ఎస్‌లోని బాలికల జడ్పీ పాఠశాలకు చెందిన స్వప్న మాక్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొంది. అక్కడి అనుభవాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, సభలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పటి నుంచే రాజకీయాలు తెలుసుకుంటే రాష్ట్ర పరిస్థితులు అర్థమవుతాయని స్వప్న తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గుత్తి గ్రామీణం : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కొత్తపేట గ్రామ సమీపంలో వన్నేదొడ్డికి చెందిన నరసింహులు ద్విచక్ర వాహనంలో వస్తుండగా కారు ఢీకొంది. ఈఘటనలో తలకు గాయాలయ్యాయి. వెంటనే అతన్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

29న మాదిగల మహా సమ్మేళనం

గుంతకల్లు: మాదిగలు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాయలసీమ దళిత సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు పేర్కొన్నారు. గుంతకల్లు అంబేడ్కర్ నగర్‌లోని సామాజిక భవనంలో ఈనె 29న ఏర్పాటు చేసే సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ మాజీ అధ్యక్షుడు రామాంజనేయులు, విశ్రాంత తహసీల్దార్ చలపతి, దళిత సంఘాల నాయకులు నరసింహులు, పాల్గొన్నారు.

పొలాల్లో దొంగలు.. రైతులు బెంబేలు!

☛ వరుస చోరీలతో కలవరం ☛ నిర్లక్ష్యంగా పోలీసులు

రాయలచెరువు శివారులో మోటారు వద్ద తీగలను కత్తిరించిన దొంగలు

యాడికి, న్యూస్‌టుడే : పొలాల్లో దొంగలు పడుతూ వ్యవసాయ బోర్ల విద్యుత్తు తీగలను ఎత్తుకెళ్తున్నారు. పంటల కాలం కావడంతో విద్యుత్తు మోటార్ల అవసరం ఎంతో ఉంటోంది. ఇలాంటి పరిస్థితుల్లో దొంగలు రైతులకు కునుకులేకుండా చేస్తున్నారు. వీరి చర్యల కారణంగా పంటలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. రైతులు, పోలీసులు సంయుక్తంగా రాత్రిళ్లు పహరా కాస్తున్నా చోరీలు అదుపులోకి రావడం లేదు.

తాజాగా గుర్తు తెలియని దొంగలు యాడికిలో మంగళవారం అర్ధరాత్రి చిన్న వెంకటసుబ్బయ్య, హసన్‌వలి, వెంకటనారాయణప్పతో పాటు మరో నలుగురు రైతులకు చెందిన తోటల్లోని వందల మీటర్ల తీగలను ఎత్తుకెళ్లారు.

ప్రత్యేక బృందాలు ఏర్పాటు

మండలంలో ఇటీవల చోటుచేసుకుంటున్న దొంగతనాలకు సంబంధించి దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. రాత్రిపూట విద్యుత్తు తీగలు ఎత్తుకెళ్లే వారిపై నిఘా ఉంచాం. రైతులు అనుమానితులు సంచరించినట్లైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం, 100 డయల్ చేయడం కాని చేయాలి.
- ఎం.ఈరన్న, సీఐ, యాడికి

క్షేత్రస్థాయిలో ఇదీ పరిస్థితి

మండలంలోని రాయలచెరువు, చందన, దైవాలమడుగు, కేశవరాయునిపేట తదితర ప్రాంతాల్లో అధిక శాతం అరటి, చీనీ, తమలపాకు తోటలు సాగు చేస్తున్నారు. బోరు బావుల ద్వారా తోటలకు నీటి పారకం కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలను రాత్రి సమయాల్లో ఎత్తుకెళ్లడం రివాజుగా మారడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. మోటారు నుంచి స్టార్టర్ పెట్టే వరకు దాదాపు 20 నుంచి వందకు మీటర్లకు పైగా తీగలను అమర్చి విద్యుత్తు సరఫరా చేస్తుంటారు. దీంతో రైతుకు దాదాపుగా రూ.20 వేల నుంచి రూ.50వేలకు వరకు ఖర్చు అవుతుంది. దొంగలు కర్షకుడికి లక్షలాది రూపాయలు నష్టాన్ని మిగిలిస్తున్నారు.

ఫిర్యాదులకు స్పందన ఏదీ?

తీగలు చోరీ ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరి చర్యలు నామమాత్రం కావడంతో రైతులంతా కలిసి రాత్రిపూట తోటల కాపలా కాస్తున్నారు. తోటల్లో కెమెరాలను అమర్చుతున్నారు. ఇది వరకే దైవాలమడుగు సమీపంలో ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని, ఇంతవరకు దానిపై వివరణ లేదని యాడికి చెందిన రైతుల పరిమిచరణ్, రాఘవ, హరినాథరెడ్డి, మధుసూదనరెడ్డి, పీరా, నారాయణస్వామి తదితరులు వాపోయారు.

చివరి ఆయకట్టుకు సాగునీరివ్వాలని వినతి

జలవనరుల శాఖ మంత్రికి సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు, చెరువులకు సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి ఎమ్మెల్యే బండారు శ్రావణి వినతి పత్రం ఇచ్చారు. బుధవారం ఆమె అమరావతిలో మంత్రిని కలిసి తన నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల సమస్యలను వివరించారు. సుబ్బరాయసాగర్ గేట్లు, పీఏబీఆర్ ప్రాజెక్టు గేట్ల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని కోరారు. పుట్లూరు మండలానికి గండికోట జలాశయం నుంచి ఎత్తిపోతల నీటి ప్రాజెక్టుకు నిధులు విడుదల చేసి పనులు చేపడితే రెండు మండలాల్లో రైతులకు సాగు, తాగునీటి సమస్యలు ఉండవన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి నైతిక విలువలు పెంపొందించుకోవాలని ఎంపీడీవో రత్నాబాయి పేర్కొన్నారు. జూటూరు కస్తూర్బా పాఠశాలలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అంశాలపై ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమ శాఖ మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీదేవి, ఎంఈవో ఓబుళపతి, ప్రిన్సిపల్ బయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చరవాణులు అవసరానికే వినియోగిద్దాం

గుంతకల్లు: బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులే కాకుండా ఇతరులు అవసరమున్నంత వరకు మాత్రమే చరవాణులను వినియోగించాలని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పట్టణంలోని చర్చి పాఠశాలలో బుధవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు అసిఫా ఖాదర్, అక్షయ, అక్ష్యతలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. వారికి ప్రధానోపాధ్యాయుడు రంగస్వామి, ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు.

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని టైలర్స్ కాలనీలోని ప్రకాశం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీల్లో మొదటి, రెండు, మూడవ బహుమతులను సాధించిన ఇమ్రాన్, రిహానా, అమరేంద్రలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బహుమతులు అందజేశారు.

తాడిపత్రి : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కార్మిక సంఘాల ఆందోళన

గుంతకల్లు, న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన పాత కార్మిక చట్టాలను నీరుగార్చి కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా బుధవారం స్థానికంగా కార్మికులతో కలిసి ప్రధాన దారిలో ఆందోళన చేపట్టారు. కొత్త కోడ్‌లతో ప్రభుత్వం కార్మికులను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నర్సయ్య, జగదీశ్, రంగనాయకులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పోస్టుల దరఖాస్తుకు గడువు పొడిగింపు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సెయింట్ మేరీస్ ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలకు దరఖాస్తు చేయడానికి డిసెంబరు 10 వరకు గడువు పొడిగించినట్లు డీఈవో ప్రసాద్‌బాబు తెలిపారు. దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తు చేయకూడదన్నారు.

డిజిటల్ వేదికపై యువతకు ఉద్యోగావకాశాలు

మాట్లాడుతున్న వీసీ కోరి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా సాంకేతిక రంగాలు విస్తరించడంతో చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వివిధ రూపాల్లో లభిస్తున్నాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. సంవిధాన దినోత్సవం సందర్భంగా వర్సిటీలో వీసీ కోరి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా, ఆమె దృశ్య మాధ్యమంలో పాల్గొని మాట్లాడారు. గిగ్, ఫ్రీలాన్స్ వర్కర్లకు డిజిటల్ వేదికలు కొత్త అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఉపకులపతి కోరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి ఆక్సిజన్ వంటిదన్నారు.

నేత్రపర్వం.. సుబ్బరాయుడి కల్యాణం

పల్లకీలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఊరేగింపు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కోటంక గ్రామ సమీపంలో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం బుధవారం కనుల పండువగా జరిగింది. తొలుత విఘ్నేశ్వర పూజ, అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, ప్రత్యేక పూజలు చేశారు. మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, ఆభరణాలు, విశేష పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయప్రాంగణంలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని పల్లకిలో ఊరేగించారు.

'ఘనంగా సప్తశక్తి' కార్యక్రమం

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రధానోపాధ్యాయిని మయూరి, తదితరులు

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసరస్వతీ విద్యామందిర ప్రాథమిక పాఠశాలలో బుధవారం సప్తశక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా భరతమాత, సరస్వతీదేవి చిత్రపటాలకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం మయూరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 350 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలు సంధ్య, ఉషా, వనజ భారతదేశంలో మహిళల పాత్ర, కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ తదితరాలు వివరించారు.

నడకబాట ముళ్లపొదలమయం

దుస్థితిలో గుత్తి-పత్తికొండ రోడ్డు

గుత్తి, న్యూస్‌టుడే : ఐదేళ్ల కిందట రూ.14లక్షలు వెచ్చించి గుత్తి-పత్తికొండ రోడ్డులో నిర్మించిన నడక బాట ముళ్లపొదలమయమైంది. గుత్తిలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కాలేజీ నుంచి గుత్తిఆర్.ఎస్.లోని విద్యుత్తు కార్యాలయం వరకు రోడ్డు పక్కన బాటసారుల కోసం ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేశారు. ఇది ఏనాడూ ప్రజలకు ఉపయోగపడలేదు. గతంలో సింగిల్‌రోడ్డుగా ఉండేది. ఈ రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరిగేవి. దీంతో అధికారులు నడక బాట ఏర్పాటు చేశారు. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. నడక బాటలో ముళ్లపొదలు ఉన్నాయి. వాటిని తొలగించి నడక బాటను పునరుద్ధరించాలని ప్రజలు పురపాలిక అధికారులను కోరుతున్నారు.

కూతలేరు.. కలుషితాలు చూడు!

నార్పల మేజర్ పంచాయతీ నడిబొడ్డున ఉన్న కూతలేరు వాగులో పూడిక, చెత్త, పిచ్చిమొక్కలు భారీగా పెరగడంతో మురుగు ముందుకు కదలడం లేదు. గ్రామానికి చెందిన మురుగంతా వాగులోకి వచ్చి చేరుతోంది. దీనికి కారణంగా దుర్వాసన వస్తుండటంతో జనం ఇబ్బంది పడుతున్నారు. దీనిపై ఎంపీడీవో మమత స్పందిస్తూ జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. -న్యూస్‌టుడే, నార్పల

వంతెన ఎత్తు పెరిగితేనే సమస్య తీరేది!

గొల్లలదొడ్డి నుంచి గుంతకల్లు మండలంలోని వైటీ చెరువుకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్ల నుంచి వైటీ చెరువు మరువా రోడ్డుపైనే పారుతోంది. వర్షాలు పడిన ప్రతిసారీ రాకపోకలకు కష్టంగా ఉంటోందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వంతెన ఎత్తును పెంచాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

ప్రమాదం జరిగితేనే.. స్పందిస్తారా?

విద్యుత్తు స్తంభం కూలితే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. గుంతకల్లు పట్టణంలోని దిద్దుకొట్టాలలో కూలుతున్న విద్యుత్తు స్తంభానికి వెంటనే మరమ్మతులు చేయాలని విద్యుత్తు అధికారులను కోరుతున్నా... వారు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరుగక ముందే అధికారులు మరమ్మతులు చేయాలని వారు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు

కూలిన కల్వర్టు.. వాహనదారులకు ఇక్కట్లు

గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు రోడ్డు పక్కన సాయినగర్ దారిలో కూలిన కల్వర్టు వల్ల చోదకులు, పాదచారులకు ప్రమాదం పొంచి ఉంది. తరచుగా ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోతున్నారు. కాలువపై సిమెంటు ప్లేట్ కిందకు ఒరిగిపోయింది. నిత్యం కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తున్నా.. కూలిన కల్వర్టుకు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. - న్యూస్‌టుడే, గుంతకల్లు

తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : రైతులు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమా మహేశ్వరమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో బుధవారం జరుగుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని సందర్శించి తనిఖీ చేశారు. అనతంరం రైతులకు కరపత్రాలు అందజేశారు. మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, ఏఈవో సూర్య హరిబాబు, వీఏఏ శ్రీజ, రైతులు పాల్గొన్నారు.

కల్లూరులో కరపత్రాలు ప్రదర్శిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ, అధికారులు, రైతులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేస్తే పెట్టుబడులు అదుపులో ఉంటాయని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల శిక్షకుడు రాజీవ్ తెలిపారు. బుధవారం చెదుళ్ల గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం శిక్షకులు చిరంజీవి, చంద్రశేఖర్, నాగార్జున, ఎర్రిస్వామి, రైతులు పాల్గొన్నారు.

రైతన్న.. మీకోసం వారోత్సవాలు

పామిడి, న్యూస్‌టుడే: కాళాపురంలో నిర్వహించిన 'రైతన్న .. మీకోసం' వారోత్సవాల్లో బుధవారం జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు. రానున్న ఐదేళ్లలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పొగరూరు గ్రామంలోని హరిప్రసాద్ రెడ్డి, రమణమ్మ అనే రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో వేరుశనగ పంటను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి విజయ్‌కుమార్, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గుంతకల్లు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

గార్లదిన్నె : అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో..

గుత్తిఆర్.ఎస్.లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, విధులు, సవరణలు ఇతరత్రా అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధాన కూడళ్లలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే బృందం

ప్రమాణం చేయిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

బీకేఎస్ : కేవీకేలో ప్రతిజ్ఞ చేస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

(c) eenadu

నేడు ఏఎఫ్ ఎకాలజీ కేంద్రంలో ఉద్యోగమేళా

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: మార్కెటింగ్ విభాగంలో పనిచేయాలనుకున్న యువత కోసం గురువారం ఏఎఫ్ ఎకాలజీ కేంద్రంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చని వారు వివరించారు. అభ్యర్థుల వయసు 19-35 ఏళ్లలోపు ఉండి మార్కెటింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ యోగ్యత పత్రాలు, ఆధార్‌తో ఉప్పరపల్లి రోడ్డు, ఎకాలజీ కేంద్రానికి రావాలని సూచించారు. ఎంపికైన వారికి మంచి జీతం, టీఏ కూడా ఇస్తామని వివరించారు.

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

మహాసభలను జయప్రదం చేయాలి

అనంతపురం విద్య: అనంతలో జరిగే ఏఐఎస్‌బీ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి పిలుపు నిచ్చారు. ఆ విద్యార్థి సంఘం కార్యాలయంలో బుధవారం మహాసభల పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. డిసెంబరు10, 11 తేదీల్లో అనంతపురంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. సోషలిజం, శాంతి, అభ్యుదయం లక్ష్యాలుగా, సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కోసం ఏఐఎస్‌బీ ఆవిర్భవించిందన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ఏఐఎస్‌బీ నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఆత్మకూరు: 9701452321,
ఎస్కే జీఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049

సమస్య: ఏ.నారాయణపురం పంచాయతీ పరిధి విద్యానగర్ మూడో క్రాస్‌లో 25 అడుగుల మట్టిరోడ్డు ఉంది. ఇప్పటికీ సీసీ రహదారి వేయలేదు. దారంతా గులకరాళ్లు తేలి, గుంతలు పడింది. **- శర్మాస్, విద్యానగర్**

సమాధానం: రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

సమస్య: అనంతపురం గ్రామీణం పాపంపేట గ్రామ సచివాలయం-4 సమీపాన కళ్యాణదుర్గం-బళ్లారి రోడ్డుకు వెళ్లే మార్గంలో పెద్ద కాలువ ఉంది. చెత్త, ప్లాస్టిక్ సీసాలతో నిండిపోయింది. **- నాగేంద్ర, పాపంపేట**

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలో చెత్త, సీసాలు తొలగిస్తాం.

సమస్య: పాపంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బళ్లారి రోడ్డుకు వెళ్లే మార్గంలో కూడలిలో ఇండ్లలోని చెత్తంతా విద్యుత్తు స్తంభం వద్ద పడేశారు. **- ప్రమీల**

సమాధానం: పంచాయతీ కార్మికులను పంపి చెత్త తొలగిస్తాం. **- ఎ.నారాయణపురం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్**

సమస్య: సాయినగర్ మొదట్లో వెనక భాగం లోని బాబా దేవాలయం వద్ద సమీపంలో కుక్కలబెడద ఉంది. **- గాయిత్రి, సాయినగర్**

సమాధానం: కుక్కలను తరలిస్తాం.

సమస్య: సాయినగర్‌లోని ప్రాంతీయ పశువైద్యశాల ఆవరణలో చెత్త, వ్యర్థాలన్నీ గుట్టుగా పడేస్తున్నారు. **- పశువైద్యశాల సిబ్బంది.**

సమాధానం: చెత్త వేయకుండా చూస్తాం.

- పై ప్రశ్నలకు నగరపాలక సంస్థ ప్రజా ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానమిచ్చారు. - రాంనగర్, న్యూస్‌టుడే

ప్రమాదం తప్పించారు

కమలానగర్: అరవిందనగర్ చర్చికి వెళ్లే ప్రాంతంలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చి మొక్కలు పెరగటంతో కొమ్మలు నియంత్రిక విద్యుత్తు తీగలకు తగులుతున్నాయి. గాలి వీచిన సమయంలో నిప్పురవ్వలు రాలడం పై ఈ నెల 26న 'పిచ్చిమొక్కలతో ప్రమాదం' అనే శీర్షికన ఈనాడులో వార్త రావటంతో అధికారులు స్పందించారు. నియంత్రిక చుట్టూ పిచ్చిమొక్కలను తొలగించారు.

నగరపాలక జనన, మరణ విభాగం

పొరపాట్లు.. అగచాట్లు!

జనన ధ్రువపత్రాల్లో వెలుగు చూస్తున్న తప్పులు..

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: జనన ధ్రువీకరణ పత్రాల్లో తప్పిదాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా జనన ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. ఓ బాలిక 2011లో జన్మిస్తే 2004లో జన్మించినట్టు జనన ధ్రువీకరణ పత్రం జారీ చేయడం తీవ్ర కలకలం రేగుతోంది. ఇందులో తప్పే కొద్ది పెద్ద కథే ఉందన్న చర్చ సాగుతోంది. సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. నగరపాలక యంత్రాంగం మాత్రం తమకు సంబంధం లేదని చెబుతున్నారు. కేసును లోతుగా విచారిస్తే అసలు విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

మేము ఇవ్వలేదు

బాలిక పేరు మీద ఉన్న ధ్రువపత్రం తాము ఇవ్వలేదు. బయట ఏమైనా చేసి ఉండొచ్చు. ఆ సర్టిఫికెట్ వాట్సప్‌లో రావడంతో రికార్డుల్లో పరిశీలించగా నకిలీ అని తేలింది. ఆ నంబరుతో తమ రికార్డుల్లో మరో పేరు మీద ఉంది. ఎక్కడో బయట పీడీఎఫ్ మార్పు చేసి తీసుకొని ఉండొచ్చు. ఎక్కడ నుంచి వచ్చిందో కమిషనరు రాగానే తగు చర్యలు తీసుకోవడానికి నివేదిస్తాం. **- నరసింహా, ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ, ప్రవీణ్ కుమార్, ఎఎస్ఓ**

నకిలీదా అసలుదా!

జారీ అయిన ధ్రువపత్రం పరిశీలిస్తే నగరపాలక ఆధ్వర్యంలో ఇచ్చినట్టు, అందులో ఎంహెచ్‌ఓ సంతకాలు ఉన్నాయి. నకిలీ సృష్టించి చేశారని చెబుతున్నారు. ఇటువంటి నకిలీదా అన్నది తేల్చడం నిమిషాల్లో పని అయినా నాన్చుతుండటంతో పలు అనుమానాలు బలపడుతున్నాయి. సదరు బాలిక చదివిన పాఠశాల నుంచి ఇచ్చిన టీసీలో కూడా 2011లో జన్మించినట్లు ఉన్నాయి. ధ్రువపత్రాన్ని జారీ చేసిన మీ సేవా కేంద్రం వివరాలు అందులో ఉన్నాయి. జనన ధ్రువీకరణ పత్రం పొందాలంటే ఆధార్ లేదా చదువుకు సంబంధించిన సర్టిఫికెట్ ఉండాలి. ఒకవేళ ఏవిధమైన ఆధారాలు లేకుంటే ఆర్డీఓ నుంచి వివరాలు పొందిన అనంతరం ఇవ్వాల్సి ఉంటుంది. ఎలా ఇచ్చారన్నది అధికారులు లోతుగా విచారిస్తే ఇందులో ఎవరి పాత్ర ఉన్నది అని తేలే అవకాశం ఉంది.

గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తీసుకుంటాం

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, న్యూస్‌టుడే : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ గాదిక్కుంటలో రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామంలోని అక్కమ్మగార్ల ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో రైతులకు గడ్డి పెంపకం చేపట్టేందుకు జొన్నలను అందజేశారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని గ్రామస్థులకు సూచనలు చేశారు. రైతులు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ చేపట్టారని, భవిష్యత్తులో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. పేరూరు జలాశయానికి హంద్రీనీవా నీటిని అందించే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఆమె రైతులకు వివరించారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU
E.P.No. 203/2019 in O.S.No.368/2018

Between:
K.Damodar Naidu, S/o K.Laleppa, R/o D.No.2353, main Road, Garladinne Village & Mandal Anantapuramu Dist.
...Petitioner/ D.Hr
V/s
S.Irfan Ali, S/o S.Mahaboob Sab, Business, D.No.26-316, Old Town, Anantapuramu.... **Respondent/J.Dr**

వేలం ప్రకటన

అర్జీదారుడు E.P. మొత్తమును రాబట్టుటకు J.Dr కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలములో పాల్గొనదలచిన వారు 12-12-2025 వ తేది ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

Property situated in R.D of Anantapuramu, S.R.D of Anantapuramu with in the Anantapuramu Municipal Corporation Limits.
Ward: Old-12, New-13, Present-19, Block:1,
T.S.No.198, Ac.0-04.55 or 0.018 Hrs. In this House bearing Present D.No's. 19-51, 19-52, 19-53 and Present Asst. No's. 1001002360, 1001002387, 1001002419
Bounded by: East: Road, **South:** House and Open site of M.K.Adinarayana, **West:** Road, **North:** Road. Measuring: **East-West:** 72 3/4 Feet or 22.25 Mtrs, **North-South:** 27 1/4 Feet or 8.30 Mtrs. 220.27 Sq.Yards

అమీనా వాల్యూ: రూ.65,00,000/-
డి.హెచ్.ఆర్ వాల్యూ: రూ.60,00,000/-
మార్కెట్ వాల్యూ: రూ.78,40,800/-
(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

N.R.K.MOHAN, Advocate,
Ananthapuramu. Cell:9440787100

పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించి, పరిశ్రమలు స్థాపించి, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడలో ఏపీఐఐసీ డైరెక్టర్‌గా లక్ష్మీప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఇతర నాయకులు హాజరయ్యారు. లక్ష్మీప్రసాద్‌ను శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమను స్థాపించకపోవడంతో ఏపీఐఐసీ ద్వారా సేకరించిన భూములన్నీ నిరుపయోగంగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏపీఐఐసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని, రాష్ట్రస్థాయిలో నూతనంగా కొత్త కమిటీ నియమించారన్నారు. పరిశ్రమల స్థాపనకు నూతన కమిటీ సభ్యులు దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను కొత్త కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

లక్ష్మీప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అవసరం మేరకే సెల్‌ఫోన్ వాడకం

నారాయణ పాఠశాలలో బహుమతులతో విద్యార్థినులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో ప్రజ్ఞా వికాసం చెందుతుందని, సెల్‌ఫోన్‌తో భవిష్యత్తులో విపరీత మార్పులు వస్తాయని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో బుధవారం రాంనగర్‌లోని నారాయణ పాఠశాల, సప్తగిరి కూడలిలోని కేఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, అరవిందనగర్‌లోని శ్రీకృష్ణదేవరాయ ఉన్నత పాఠశాలల్లో ప్రతిభాపాటవ పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి.

విజేతల వివరాలు: నారాయణ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని హాస్యనందిని ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని ఆరుహి ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని నేహామెర్లిన్ తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు పాఠశాల పరిపాలన అధికారి నయాజ్ అహమ్మద్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శిరీష, వాసంతి పాల్గొన్నారు.

● కేఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో 10వతరగతి విద్యార్థిని కౌలస్య ప్రథమ, 8వ తరగతి విద్యార్థిని యశస్విణి ద్వితీయ, 9వ తరగతి విద్యార్థిని ఐశ్వర్య తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. ఉపాధ్యాయినులు హరిప్రియ, అరుణ కుమారి, అరుణ, ఊర్మిళ బహుమతులు అందజేశారు.

కేఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో

● ఎస్కేడీ పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థి తనూజ్ ప్రథమ, 10వ తరగతి విద్యార్థి కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వితీయ, 7వ తరగతి విద్యార్థిని వైష్ణవి తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత బహుమతులు అందజేశారు.

ఎస్కేడీ పాఠశాలలో..

కుంభాభిషేకం ప్రారంభం

అనంత సాంస్కృతికం: రాంనగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో 5 రోజులపాటు జరగనున్న మహాకుంభాభిషేకం బుధవారం ప్రారంభమైంది. గోరంట్ల భాస్కర తారానాథ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో కలశ స్థాపన జరిగింది.

తెరపై ఈనాడు

అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **ప్రేమంటే,** గౌరి : **కాంత,** గాయత్రి : **శిసు2023,** త్రివేణి : **కొదమసింహం,** నీలిమ : **ఆవారా,** తరంగిణి : **మఫ్టీ పోలీస్,** తేజశ్విని : **పాంచ్ మినార్,** ఎస్వీ సినిమా : **రాజు వెడ్స్ రాంబాయి,** శాంతి : **ఆంధ్రాకింగ్ తాలుకా,** సుధా : **ది గర్ల్‌ఫ్రెండ్.**

పుట్టి పడితే ప్రమాదమే

బుక్కరాయసముద్రం చెరువులో చేపలు పట్టుకుని బతికే ఓ కుటుంబం నగరం నుంచి ఓ ఆటో మీద పుట్టిని బోర్లించి ప్రమాదకరంగా తీసుకు వెళ్తున్నారిలా.. **- ఈనాడు అనంతపురం**

కాలువల్లో పిచ్చిమొక్కలు

రుద్రంపేట పంచాయతీ పరిధి ఏడీసీసీ బ్యాంక్ కాలనీలో డ్రైనేజీ కాలువ మురుగుతో నిండి పిచ్చిమొక్కలతో కమ్మేసుకుంది. మురుగు కదలకపోవడంతో దోమలు వ్యాప్తి పెరిగి అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు తెలిపారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

చట్టాలకు మూలం రాజ్యాంగమే

ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్, సీఈఓ, ఉప సీఈఓ, ఏఓలు

తపోవనం : దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించి అందులో పొందుపర్చిన నియమ నిబంధనలు పాటించాలని జడ్పీ ఛైర్‌పర్సన్ బి.గిరిజమ్మ పిలుపునిచ్చారు. దేశంలో అమలవుతున్న అన్ని చట్టాలకు మూలధారం రాజ్యాంగమేనని అందులోని అధికరణలను అందరూ అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. బుధవారం జడ్పీ సమావేశం హాలులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఈఓ జి.శివశంకర్, ఉప సీఈఓ వెంకట సుబ్బయ్యపాల్గొన్నారు.

ఎస్కేయూ: దేశంలోని అన్ని వ్యవస్థలకు రాజ్యాంగం మూలమని ఎస్కేయూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అనిత పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా కక్షిదారులు అయినటువంటి (1) జి.రాధిక, (2) జి.అనిత మరియు (3) జి.వైశాలి అనువారు వారికి సంబంధించిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి హక్కులు లేకున్ననూ ఫోర్జరీ సంతకాలతో క్రయ విక్రయాలు జరిపినటువంటి (1) ఎ.నారాయణమ్మ, ఆలమూరు. (2) ఎస్.సుధాకర్‌రెడ్డి, హౌసింగ్‌బోర్డు కాలనీ, అనంతపురం. (3) బి.మాధవీలత, (4) గౌరీశ్వరమ్మ మరియు (5) కదిరబ్బీ అక్కులన్న గార్లపై షెడ్యూలు దాఖల ఆస్థులపై Declaration మరియు Injunction కొరకు మహారాజశ్రీ Addl. Senior Civil Judge, Anantapuram కోర్టునందు O.S. 155/2025 దావాను దాఖలు చేసియున్నారు. ప్రస్తుతం పై కేసు కోర్టునందు పెండింగులో ఉన్నది. కావున ఎవరైనా (1) నారాయణమ్మ, ఆలమూరు. (2) ఎస్.సుధాకర్‌రెడ్డి, హౌసింగ్‌బోర్డు కాలనీ, (3) బి.మాధవీలత, (4) ఎ.గౌరీశ్వరమ్మ మరియు (5) కదిరబ్బీ అక్కులన్న గార్లతో తదుపరి ఎవరైనా ఎటువంటి క్రయవిక్రయాలు మరియు ఇతరత్రా ఏమైనా ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి వ్యవహారాలు జరిపినచో అటువంటి వారిపై మా కక్షిదారులు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుందురని బహిరంగంగా తెలియజేయడం అయినది.

SCHEDULE

Property situated in R.D. of Anantapuramu and SRD of Anantapuramu Rural within the limits of Anantapuramu Rural Panchayat Area with the follwing boundaries.
Govt. Dry **S.No.** 375/3, **Extent AC.** 5.50 Cents Paiki **AC.** 0.10 Cents, **Plot No.** 62 & 63 or 0.040 HS.

K.LAKSHMANACHAR, G.SRIKANTH, Advocates,
Anantapuramu. 9440975517, 9440204163

పాఠశాలల ఆర్వో ప్లాంట్లకు సత్వర మరమ్మతు

సిక్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆనంద్, డీఆర్ఓ మాలోల, సైనిక సంక్షేమాధికారి తిమ్మప్ప

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రతి ఆర్ఓ ప్లాంటు విధిగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఎక్కడైనా మరమ్మతు చేయాల్సి వస్తే సత్వరమే చర్యలు తీసుకోవాలి.. అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో సంక్షేమం, విద్య, సమగ్ర శిక్ష.. వంటి శాఖల సమీక్ష జరిపారు. మున్సిపల్ పాఠశాలల్లో టీచర్ల ఖాళీలు లేవు. ఎంఈఓల సమీక్ష తప్పనిసరిగా జరపాలన్నారు. ఆర్ఓ ప్లాంట్ల రిపేరీకి ఒక ఏజెన్సీని ఎంపిక చేయాలని సూచించారు. విద్యా సంస్థల్లో ఇంజినీరింగు, పీఎంశ్రీ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదుల్లో పిల్లలను కూర్చోపెట్టొదన్నారు. గురుకులాలు, కేజీబీవీలల్లో పర్యవేక్షణ పెంచాలన్నారు. రక్షిత నీరు, మంచి వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. డీఈఓ ప్రసాద్‌బాబు, సైనిక సంక్షేమాధికారి తిమ్మప్ప, బీసీ సంక్షేమాధికారి కుష్బూ కొఠారి, మైనార్టీ అధికారి రామసుబ్బారెడ్డి, సమగ్ర శిక్ష శైలజ పాల్గొన్నారు.

● పీఎం ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపికైన పల్లెల్లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కలెక్టర్ ఆనంద్ చెప్పారు. నిర్దేశిత గ్రామాలల్లో మౌలిక వసతులు, డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవానికి విరివిగా విరాళాలు అందజేయాలని కలెక్టర్ ఆనంద్ పిలుపు నిచ్చారు.

'గద్దెనెక్కారు.. సమస్యలను విస్మరించారు'

ఆజాద్‌నగర్: విద్యారంగ ఉండే సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న విజయవాడలో తలపెట్టిన విద్యార్థి పోరు కార్యక్రమానికి తరలిరావాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో సమావేశం నిర్వహించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంటు, జీవో నంబర్ 77ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వసతిగృహాల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తామని చెప్పినా ఆచరణలోకి రాలేదన్నారు. గద్దెనెక్కాక విద్యార్థులను విస్మరించారని విమర్శించారు.

అభివృద్ధి జాడ ఎక్కడ?

38వ డివిజన్‌లోని అధ్వానంగా ఉన్న పార్కును పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

రాంనగర్: నగరంలోని 38వ సొంత డివిజన్‌లో మేయర్ వసీం ఏం అభివృద్ధి చేశారో చూపించాలని అనంతపురం అర్బన్ తెదేపా నాయకులు డిమాండు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై తెదేపా నాయకులు స్పందించారు. బుధవారం 38వ డివిజన్‌లో పర్యటించారు. అధ్వానంగా ఉన్న పార్కును పరిశీలించారు. తన డివిజన్‌లో 2.40 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వసీం చెప్పుకుంటున్నారని, కానీ అభివృద్ధి చేసిన దాఖలాలు కనిపించడంలేదు, ఆ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టి ఏపనులు చేపట్టారో చెప్పాలని డిమాండు చేశారు.

అవీ.. ఇవీ..

'ఎస్కేయూలో ప్రొటోకాల్ పాటించరా?'

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ప్రొటోకాల్ పాటించలేదని తెలుగునాడు విద్యార్థి సమాఖ్య ఎస్కేయూ కన్వీనర్ సురేంద్ర నాయుడు ధ్వజమెత్తారు. ఫ్లెక్సీల్లో ఇన్‌ఛార్జి వీసీ, వక్త పేర్లు మాత్రమే రాశారు. రెక్టార్, రిజిస్ట్రార్ పేర్లు రాయకపోవడం దారుణమన్నారు. వర్సిటీలో అధికారుల మధ్య విభేదాలకు, వర్గ రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

విభిన్న ప్రతిభావంతులకు న్యాయం చేయాలి

అనంతపురం ఆర్టీసీ: విభిన్న ప్రతిభావంతులకు న్యాయం చేయాలని ఆ సంఘం నాయకులు వసంతకుమార్ కోరారు. సంఘం నేతలు ఆర్టీసీ పీఓ చంద్రాయుడుకు విన్నవించారు. కళ్యాణదుర్గం డిపోలో పని చేస్తున్న క్లర్క్ శివప్రసాద్ విభిన్న ప్రతిభావంతులు బస్సు పాసుల కోసం వెళితే దురుసుగా మాట్లాడారన్నారు. తమకు కేటాయించిన సీట్లలో కూర్చొనే విధంగా అవకాశం కల్పించాలన్నారు.

నేడు దేవాలయ ప్రారంభోత్సవం

అనంత సాంస్కృతికం: హెచ్ఎల్సీ కాలనీలో శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో రు. 1.2 కోట్లు ఖర్చుతో శ్రీరామకృష్ణ విశ్వజనీన దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమవుతాయని సమితి వ్యవస్థాపకుడు శ్రీధరమూర్తి, రాయలసీమ కన్వీనర్ గంగాధర తెలిపారు. ఈనెల 27 నుంచి 4 రోజులు ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గురువారం ఉదయం మహాగణపతి, ఆదిత్యాధి, నవగ్రహ, సుదర్శన, చండికా, దుర్గా పరమేశ్వరి కలశారాధన పూజలు నిర్వహిస్తారు. ఉత్సవానికి రామకృష్ణ మఠం యోగోద్యాన్ స్వామి విమలాత్మనందా మహరాజ్, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు హాజరవుతున్నారని వివరించారు.

పంచాయతీ పదోన్నతుల్లో అవకతవకలు

శ్రీనివాస్‌నగర్: అనంత, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో పంచాయతీ గ్రేడ్-6 నుంచి గ్రేడ్-5గా పదోన్నతి ప్రక్రియలో రోస్టర్ విధానంలో అవకతవకలు జరిగాయని బాధిత ఉద్యోగులు కలెక్టర్ ఆనంద్‌కు వివరించారు. ఈ రెండు జిల్లాల పదోన్నతి వ్యవహారాన్ని ఇక్కడి డీపీఓ చూస్తున్నారని చెప్పారు. సత్వరమే తగిన న్యాయం చేయాలని కోరారు. బుధవారం ఎస్సీ,ఎస్టీ సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, కుంటిమద్ది ఓబిలేసు, తదితరుల సారథ్యంలో బాధిత ఉద్యోగులు కలెక్టర్‌కు సవివరంగా తెలిపారు. ఎస్సీల ఉప వర్గీకరణ ప్రకారం పదోన్నతుల్లో తగిన రోస్టర్ పాయింట్లను కేటాయించాలన్నారు.

ముగిసిన దివ్యాంగుల క్రీడా పోటీలు

పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులు

అనంతపురం క్రీడలు: విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సంజీవరెడ్డి స్టేడియం, డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల ప్రారంభోత్సవానికి డీఎస్‌డీఓ ఎస్ఎం మంజుల, పలువురు శిక్షకులు హాజరై ప్రసంగించారు. అథ్లెటిక్స్ పోటీలు సంజీవరెడ్డి స్టేడియంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో పలువురు దివ్యాంగులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు.

శివకోటిలో భక్తిశ్రద్ధలతో అభిషేకం

అనంత సాంస్కృతికం: నగరంలోని బెంగళూరు రోడ్డు శ్రీశివకోటి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య స్వామికి అత్యంత భక్తి శ్రద్ధలతో భస్మాభిషేకం జరిగింది. మార్గశిర శుద్ధ సుబ్రహ్మణ్య షష్ఠి పురస్కరించుకుని స్వామివారికి ఉదయం విశేష పంచామృతాభిషేకం అనంతరం గంధం, భస్మాభిషేకం జరిపారు. అర్చన, ఆరాధనలు నిర్వహించి ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ట్రస్టు కార్యదర్శి అమరనాథ్ శర్మ, ప్రధాన అర్చకుడు హరికృష్ణ అర్చక బృందం చేసిన వేదమంత్రోచ్చారణ హోరెత్తించింది.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పాపంపేట శాఖ (25411), అనంతపురము జిల్లా.

స్థిరాస్థి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొనబడినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి, దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) & హామీదారు(ల) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **పాపంపేట శాఖ** కు రావాల్సిన బకాయి **Rs.19,07,480.13 (రూపాయలు పంతొమ్మిది లక్షల ఏడు వేల నాలుగు వందల ఎనభై మరియు పదమూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై తదనంతర వడ్డీ ఛార్జీలు మరియు వ్యయాలు రాబట్టుకొనుటకు **11.12.2025** తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"ఏది అక్కడ ఉన్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని అందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. **రిజర్వు ధర, బయానా కూడా దిగువ తెలుపబడినవి.**

రుణగ్రహీత పేరు మరియు చిరునామా/ కో-అప్లికెంట్/గ్యారంటార్లు

1) మెసర్స్ సుహానీ ఎంటర్ ప్రైజెస్, ప్రో॥ శ్రీ షేక్ షేక్షావలి, సర్వే నెం.117/7, ఆజాద్ నగర్, ఎన్.హెచ్.44 సర్వీస్ రోడ్డు, అనంతపురము-515004.
2) శ్రీ షేక్ షేక్షావలి, తండ్రి: షేక్ మహబూబ్ బాషా, డోర్.నెం.4-559, వి.ఆర్. నగర్, పాపంపేట, అనంతపురము-515004.
3) శ్రీ షేక్ మహబూబ్ బీ , భర్త: షేక్ మహబూబ్ బాషా, డోర్.నెం.4-559, వి.ఆర్. నగర్, పాపంపేట, అనంతపురము-515004.

ఆస్థి వివరములు

శ్రీమతి షేక్ మహబూబ్ బీ గారికి చెందిన, అనంతపురము ఆర్.డి మరియు ఎస్.ఆర్.డి, పాపంపేట గ్రామ పొలము, సర్వే నెం.108/1బి, ప్లాటు నెం.13, విద్యారణ్యనగర్, కళ్యాణదుర్గం రోడ్డు నందు కల 5 సెంట్లు లేదా 242 చ॥గ॥ల నివాస స్థలము. **దీనికి హద్దులు:** తూర్పు: ప్లాటు నెం.14, పడమర: ప్లాటు నెం.12, ఉత్తరము: ప్లాటు నెం.9, దక్షిణము: రోడ్డు, కొలతలు: విస్తీర్ణము: 5 సెంట్లు లేదా 242 చ॥గ॥లు. తూర్పు-పడమర:31 అడుగులు లేదా 9.41 మీటర్లు, ఉత్తరము-దక్షిణము:70 అడుగులు లేదా 20.93 మీటర్లు.

వేలం తేది మరియు సమయము

11.12.2025, మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.
రిజర్వు ధర: రూ.55,02,900/- (అక్షరాల యాభై ఐదు లక్షల రెండు వేల తొమ్మిది వందలు మాత్రమే).
చెల్లించవలసిన ధరావత్తు : రూ.5,50,290/-
(అక్షరాల రూపాయలు ఐదు లక్షల యాభై వేల రెండు వందల తొంబై మాత్రమే).
ధరావతు చెల్లించడానికి ఆఖరు తేది:10.12.2025

సవివరమైన నియమ నిబంధనలకొరకు ఈ క్రింద తెలిపిన లింకును రెఫర్ చేయవలెను. రిజిస్ట్రేషన్ తదితర వివరములకు సంప్రదించవలసిన **వెబ్‌సైట్:https://baanknet.com** ధరావత్తు మరియు రీఫండ్ వంటి వివరములకు సంప్రదించవలసిన **ఇ-మెయిల్: ubin0825417@unionbankofindia.bank** లేదా బ్రాంచి మేనేజర్, శ్రీ తులసి నాయక్, సెల్: 8686756072, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాపంపేట బ్రాంచి గారిని సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ నియమములకు చూడవలసిన **వెబ్‌సైట్: https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx**

తేది: 17-11-2025 | **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశము: పాపంపేట శాఖ, అనంతపురము | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు

ఆర్మేనగర్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిర్ నుంచి ర్యాలీ నిర్వహించి ఎల్ఐసీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలో వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక, రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఐదు సంవత్సరాల నుంచి కార్మికులు దేశవ్యాప్తంగా లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని పోరాడుతున్నా స్పందించలేదన్నారు. నాయకులు రాజేశ్, లింగమయ్య, చెన్నప్ప, ఏసురత్నం, కృష్ణుడు, చిరంజీవి, రాజు, చంద్రశేఖర్, బాలరంగయ్య, నాయుడు, శంకర్ పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

రాప్తాడు, న్యూస్‌టుడే : సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్ అని తెదేపా మండల ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి పేర్కొన్నారు. రాప్తాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు తెదేపా వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలు పెట్టి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.

పూజా కార్యక్రమంలో తెదేపా నాయకులు

'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న జిల్లా సాధన సమితి నేతలు

మురిసిన మదనపల్లె

మదనపల్లె కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కూటమి నేతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మండల కేంద్రాల్లో కేకులు కోసి పంచి పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. పలుచోట్ల ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రాలకు క్షీరాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. మన జిల్లా మదనపల్లె అంటూ నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని చంద్రబాబు నిలుపుకొన్నారన్నారు. జిల్లా ఏర్పాటుతో పీలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే యంత్రాంగం

నీరుగట్టువారిపల్లెలో మిఠాయిలు తినిపించుకుంటున్న జనసేన, తెదేపా నాయకులు

అసెంబ్లీలో 'అధ్యక్షా' అన్నారు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో జిల్లా నుంచి పార్థసారథి(నిమ్మనపల్లె మండలం రావవీటివారిపల్లె), కె. తేజశ్రీ(పీలేరు మండలం ఎంజేపీ), జె.అనిల్‌కుమార్(బి.కొత్తకోట), ఎం. సుష్మతాజ్(రాయచోటి మండలం మాసాపేట), కల్లి వీక్షిత(పీలేరు), ఎస్. నూర్ ఆయేషా(పెనగలూరు), పట్నం రెడ్డిసాయి(రాజంపేట మండలం బోయనపల్లె) విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. తమ నియోజకవర్గాల నుంచి ఒక్క రోజు ఎమ్మెల్యేలుగా వీరంతా వ్యవహరించారు. జిల్లాతో పాటు పలు సమస్యలను అధ్యక్షా అంటూ లేవనెత్తారు. ప్రజాస్వామ్య విలువలు, శాసన వ్యవస్థపై అవగాహన పెంపొందించడంలో దోహదపడే ఈ క్రతువులో జిల్లా విద్యార్థులు భాగస్వామ్యం కావడంపై డీఈవో సుబ్రహ్మణ్యం గర్వకారణంగా అభివర్ణించారు. విద్యార్థులను అభినందించారు.

డబ్బాల్లో రోగాలమ్ముతున్నారు

◆ పుట్టగొడుగుల్లా ఆర్వో ప్లాంట్లు
◆ తాగేదంతా మంచినీరు కాదు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంస్థలు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యతపై అపోహలతో పలువురు ప్రైవేట్ ఆర్వో వాటర్ ప్లాంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే అదనుగా చేసుకుని కొందరు నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఆర్వో నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రమాణాలు పాటించకుండా కోట్లలో నీటి వ్యాపారం సాగిస్తున్నారు. మంచినీటిని సరఫరా చేసే క్యాన్లను శుభ్రం చేయడం లేదు. మురుగు కాలువల పక్కనే ప్లాంట్లు, బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తానికి డబ్బాల్లో రోగాలను అమ్ముతున్నారు. అయినా అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

నీటిని ప్లాస్టిక్ సంచుల్లో నింపుతున్న యంత్రం(పాత చిత్రం)

ఇవీ దుష్పరిణామాలు:
● నీటిలో టీడీఎస్(టోటల్ డిజాల్వ్డ్ సాలిడ్స్) సరైన మోతాదులో నిర్వహించాలి. లేకుంటే మెదడు, గుండె, కండరాలపై ఆ ప్రభావం చూపుతుంది. ● కొందరు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీటిని నింపి అధిక వేడిమి ప్రాంతాల్లో నిల్వ ఉంచుతారు. ● డబ్బాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే కంటికి కనిపించని ప్లాస్టిక్ కరిగి తాగినప్పుడు శరీరంలోకి చేరుతుంది. క్రమేపీ అవి పేగు క్యాన్సర్‌కు దారితీస్తుంది. ప్రస్తుతం ఈ తరహా కేసులు అధికంగా నమోదవుతున్నాయని లక్ష్మీ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ యాదవేంద్ర రెడ్డి తెలిపారు.

పట్టణం	జనాభా	రోజుకు అందిస్తున్న నీరు	ప్రజలకు రోజూ అవసరమైన నీరు	పురపాలక సంఘం ఆధ్వర్యంలోని శుద్ధి కేంద్రాలు	ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నవి
మదనపల్లె	2 లక్షలు	11.95 ఎంఎల్‌డీ	11.75 ఎంఎల్‌డీ	11	40 పైచిలుకు
రాయచోటి	1,30,000(సుమారు)	2 కోట్ల లీటర్లు	90 లక్షల లీటర్లు	0	సుమారు 40

● **పరిశీలనాంశం:** మదనపల్లెలోని నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటించడం లేదు. అయినా అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదు. కొందరు నిర్వాహకులు క్యాన్లను శుభ్రం చేయకుండానే నీటిని నింపి సరఫరా చేస్తున్నారు. మినీ వాహనంలో ట్యాంకును ఏర్పాటు చేసుకుని ఇళ్లు, హోటళ్లు, వాణిజ్య వ్యాపార కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు.

● **పరిశీలనాంశం:** పలువురు నీటి శుద్ధి కేంద్రాల నిర్వాహకులు కనీస ప్రమాణాలు పాటించడం లేదు. ఇష్టానుసారం రసాయనాలు వినియోగించి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నారు. అధికారుల తనిఖీలు నామమాత్రంగా ఉంటున్నాయి.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

పంచ సూత్రాలతో ఆర్థికాభివృద్ధి

రాయచోటి గ్రామీణ, పుల్లంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలోని పంచ సూత్రాల అమలుతో అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. రాయచోటి మండల పరిధిలోని ఇందుకూరుపల్లె, సంబేపల్లి మండలం మోటకట్లలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు పంచ సూత్రాలపై అధికారులకు అవగాహన కల్పిస్తున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. రైతులు తమకు పాడి పశువులను అందించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా.. ఆ దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

● **అరటి రైతులూ అధైర్య పడొద్దు:** అరటి రైతులను ఆదుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. అధైర్య పడొద్దని జిల్లా ఉద్యాన శాఖాధికారిణి సుభాషిణి అన్నారు. రాజంపేట, పుల్లంపేట, చిట్వేలి మండలాల్లో రైతులతో ఆమె బుధవారం సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.

6 నుంచి నూరుపోస్తారు

◆ పది విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక

కంభంవారిపల్లె, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఆ మేరకు డిసెంబరు 6 నుంచి వంద రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఏ రోజు ఏ పాఠం బోధించాలి, ఏయే పరీక్షలు నిర్వహించాలనే వివరాలతో పాఠశాల విద్యాశాఖ నుంచి అందే ప్రణాళిక ప్రకారం ఉపాధ్యాయులు తరగతులు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. జిల్లాలో 337 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 14900 మంది విద్యార్థులు ఉన్నారు.


కంభంవారిపల్లెలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

విభజించి.. దృష్టిసారించి

ఎఫ్ఏ 1, 2 పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ, బీ, సీ, డీలుగా విభజించి, సీ, డీ గ్రూపు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. వీరికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోనున్నారు. ఈ విషయమై డీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేస్తామని చెప్పారు. ఇప్పటికే వెనుకబడిన సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఎఫ్ఏ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా బోధన సాగించనున్నట్లు తెలిపారు.

వాడని సిమ్ కార్డులు.. తొలగించుకున్నారా..?

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సైబర్ నేరాల్లో వివిధ మార్గాల్లో మోసగిస్తున్నారు. ఈ క్రమంలో సిమ్ కార్డులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. మనకు తెలియకుండా మన పేరుపై తీసుకున్న సిమ్‌తో మోసాలు, నేరాలు పాల్పడుతున్నారు. కొత్త సిమ్ కార్డుకు దుకాణానికి వెళ్లినప్పుడు వినియోగదారుల నుంచి ఆధార్ కార్డు వేలిముద్రలు తీసుకుంటారు. కొందరు నేరగాళ్లు వేలిముద్రలు, ఐరిస్ సాయంతో రెండో సిమ్ మనకు తెలియకుండా తీసుకుంటారు. వీటిని ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటారు. ఈ తరహా పరిస్థితులు ప్రస్తుతం కలవరపరుస్తున్నాయి. ఇలాంటి అక్రమాలను గుర్తించి అడ్డుకునేందుకు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆధార్ కార్డుతో మన పేరుపై ఎన్ని సిమ్ కార్డులున్నాయో తెలుసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సంచార్ సాథీ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

ఇలా పసిగట్టవచ్చు..

● సంచార్ సాథీ మొబైల్ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్‌లో అందుబాటులో ఉంది. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ఏఎన్‌సీహెచ్ఏఆర్ఎస్ఏఏటీహెచ్ఐ.జీవోవీ.ఐఎన్ వెబ్‌సైట్‌ను సందర్శించి అందులో సిటిజెన్ సెంట్రిక్ సేవలకు సంబంధించి పలు ఐచ్ఛికాలు కనిపిస్తాయి. ● అందులో నో మొబైల్ కనెక్షన్ ఇన్ యువర్ నేమ్‌పై క్లిక్ చేయాలి. ● అక్కడ సూచించిన పది అంకెల చరవాణి సంఖ్య నమోదు చేసి సబ్‌మిట్ చేస్తే ఓటీపీ వస్తుంది. ఆ పై మన పేరుపై నమోదైన సిమ్ కార్డు నంబర్లు కనిపిస్తాయి. ● ఆ నంబర్ ఎంపిక చేస్తే నాట్ మై నంబర్, రిక్వైర్డ్, నాట్ రిక్వైర్డ్ ఎంపికలు వస్తాయి. వీటిలో ఒకటి ఎంచుకుని ఫిర్యాదు చేయడం ద్వారా తొలగించుకోవచ్చు.

తెలుసుకోకుంటే తప్పవు తిప్పలు

ఆస్తుల క్రయ విక్రయాల్లో పారాహుషార్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు క్రయావిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యం. రిజిస్టర్ అయిందా? హక్కుదారు ఎవరు? నిబంధనల ప్రకారం ఉన్నాయా? వంటి విషయాలను అమ్మకం, కొనుగోలు సమయంలో పరిశీలించుకోవాలి. ఈ విషయాలపై అవగాహన లేకపోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. వివాదాలు తలెత్తి పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అందుకే కొనే ముందే ఈ విషయాలను పరిశీలించుకుంటే చాలా వరకు తిప్పలు తప్పుతాయి.

● దస్తావేజుల ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరిది? ఎలా సంక్రమించిందన్న విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ● ఆస్తిని పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) ద్వారా పొందిన వ్యక్తి అమ్మకం చేస్తున్నప్పుడు హక్కులున్నదీ లేనిదీ నిర్ధారించుకోవాలి. ● పురపాలక సంఘం, గ్రామ పంచాయతీల్లో ఇళ్ల స్థలాలు, అసెస్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు ముఖ్యం. ఈ వివరాల మదింపు రిజిస్టర్‌లో ఆస్తికి సంబంధించిన హక్కులను పరిశీలించుకోవాలి. ● కొనుగోలు చేసే ఆస్తిపై వివాదాలు, ఇతరులకు హక్కులు లేవనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి. ● క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

ఏం చేయాలంటే!

● ఆస్తి కొనుగోలు సమయంలో హక్కుదారు, ఏవైనా బకాయిలున్నాయా? అనే విషయం నిర్ధారించుకోవాలి. ● మీ భూమి వెబ్‌సైట్ ద్వారా యాజమాన్య హక్కు పత్రం, అడంగల్ తనిఖీ చేయాలి. తద్వారా ఆస్తి అమ్మకందారు పేరిట ఉందా? లేదా అనేది తెలుసుకోవచ్చు.

మదనపల్లె: రాజ్యాంగ పీఠిక వద్ద ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

రాజ్యాంగం.. అందరికీ గర్వకారణం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బందితో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. పలుచోట్ల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలో ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవాలని కోరారు. ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్న ఘనత మనకే దక్కుందన్నారు.

- న్యూస్‌టుడే యంత్రాంగం

బి.కొత్తకోట: జాతీయ నేతల వేషధారణలో అలరించిన విద్యార్థులు

కోడి గుడ్డు.. కొండెక్కి కూర్చుంది

రాయచోటి, న్యూస్‌టుడే: కార్తీక మాసం ముగియడంతో కోడిగుడ్డు ధరలు అమాంతం పెరిగాయి. ఇప్పటికే కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలో కోడి గుడ్డు ధరలూ కొండెక్కి కూర్చోవడం పేద, మధ్యతరగతి కుటుంబాలను కలవరపరుస్తోంది. రాయచోటి, రాజంపేట, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో పౌల్ట్రీ పరిశ్రమలు క్రమంగా తగ్గడంతో గుడ్ల ఉత్పత్తి పడిపోయింది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఒక్కోటి మార్కెట్‌లో రూ. 6.50కు విక్రయిస్తున్నారు.

పది పరీక్ష ఫీజు చెల్లింపునకు వేళాయె..

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించాలని **డీఈవో కె.సుబ్రహ్మణ్యం** తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించే సమయంలో విద్యార్థి తనకు సంబంధించిన పుట్టిన తేదీ, ఇంటి పేరు, తల్లిదండ్రుల పేర్లు తదితర వివరాలు పరిశీలించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు చివరి తేదీ వరకు చూడకుండా వీలైనంత త్వరగా విద్యార్థుల వివరాలు పంపాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

● **ప్రత్యేక విభాగం ఏర్పాటు:** పరీక్ష ఫీజు చెల్లింపులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కె. శ్రీనివాస రాజు తెలిపారు. కార్యాలయంలోని సెల్‌ను ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవచ్చని, సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

● **సంప్రదించాల్సిన నంబర్లు:** 9440982462(కె. శ్రీనివాస రాజు అసిస్టెంట్ కమిషనర్), ● 9014466800(రవికుమార్, సూపరింటెండెంట్), ● 9398856110(మున్నా, సీనియర్ అసిస్టెంట్), ● 6303380930(రంగనాథ్, జూనియర్ అసిస్టెంట్).

దేవగుడి ఆకట్టుకుంటుంది

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: 'దేవగుడి' చిత్రాన్ని ఆదరించాలని ఆ చిత్ర దర్శక, నిర్మాత బెల్లం రామకృష్ణారెడ్డి, కథానాయకుడు అభినవ్ శౌర్య, కథానాయకి అనుశ్రీ కోరారు. కురబలకోట మండలం అంగళ్లులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాయలసీమ నేపథ్యంలో ఆకట్టుకునేలా సినిమాను తెరకెక్కించినట్లు చెప్పారు. డిసెంబరు 19న ప్రేక్షకుల మధ్యకు చిత్రం రాబోతోందని.. ఇందులో తెలుగు వారే కథానాయకుడు, నాయికగా నటించినట్లు వివరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత ఎన్వీ.రమణారెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్ పేరే ఊరైంది

పేరులో ఏముంది

సుండుపల్లి, న్యూస్‌టుడే: సేవలకు మెచ్చి ఓ కలెక్టర్ పేరునే ఆ గ్రామస్థులు తమ ఊరికి నామకరణం చేసుకున్నారు. 1954లో పింఛ జలాశయం నిర్మాణం చేపట్టారు. ఆ సమయంలో చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకా పరిధిలోని గొంది పల్లె మునిగిపోయింది. పునరావాసంలో భాగంగా ఉమ్మడి కడప జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడుత గ్రామం వద్ద 46 కుటుంబాలకు ఇళ్లు, వ్యవసాయ భూములు కేటాయించారు. అందుకు అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ గోపాలకృష్ణన్ ఎంతగానో కృషిచేశారు. ఆయన సేవలకు కృతజ్ఞతగా ఊరివాసులు తమ గ్రామానికి గోపాలకృష్ణాపురంగా పేరు పెట్టుకున్నారు. పునరావాసం కల్పించిన అధికారి పేరును అలా సదా స్మరించుకుంటున్నారు.

అనాథకు ఆ నలుగురే దిక్కయ్యారు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: గుర్తుతెలియని ఓ వ్యక్తి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆసుపత్రిలోని శవాగారంలో ఉన్న శీతల యంత్రంలో భద్రపరిచారు. అయినా బంధువులు, కుటుంబ సభ్యులు ఎవరూ రాలేదు. దీంతో పోలీసుల అభ్యర్థన మేరకు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి హెల్పింగ్ మైండ్స్ సంస్థ సభ్యులే అన్నీ తామయ్యారు. ఆ సంస్థ నిర్వాహకుడు అబుబకర్ సిద్దిక్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.

తంబళ్లపల్లెకి త్రిమూర్తులు

● దృష్టిసారించిన తెదేపా అధిష్ఠానం
● త్వరలో మండల కమిటీల నియామకం

ఈనాడు, కడప: తంబళ్లపల్లె నియోజకవర్గంపై తెదేపా అధిష్ఠానం ప్రత్యేక దృష్టిసారించింది. గత సాధారణ ఎన్నికల సమయంతో పాటు ఇటీవల నియోజకవర్గంలో చోటు చేసుకున్న పరిణామాలను చక్కదిద్దే చర్యలు చేపట్టింది. ఇప్పటికే నియోజకవర్గ పరిశీలకుడిగా పోలం రెడ్డి దినేష్‌రెడ్డి పని చేస్తుండగా.. ప్రత్యేకంగా ఆర్టీసీ ఛైర్మన్ నాగరాజు, చిత్తూరు జిల్లాకు చెందిన భీమినేని చిట్టిబాబును తాజాగా నియమించింది.

భేటీ.. జాబితా తయారీ

నియమితులైన ముగ్గురూ నియోజకవర్గానికి ఇప్పటికే చేరుకుని నేతలు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. మండలాల వారీగా పార్టీ కమిటీల నియామకానికి కసరత్తు ప్రారంభించారు. మండల కమిటీ పదవులు ఆశిస్తున్న జాబితాను తయారు చేసి అధిష్ఠానానికి నివేదించనున్నారు. త్వరలోనే మండల కమిటీల నియామకం పూర్తి చేసి నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టనున్నారు.

ఇంకా కోవర్టులెవరు!

తంబళ్లపల్లె నియోజకవర్గం గతంలో తెదేపాకు కంచుకోటగా ఉండేది. వైకాపా కోవర్టుల కారణంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో పరిశీలకులు ప్రత్యేక దృష్టిసారించారు. అంకితభావంతో పని చేస్తున్న నేతలను గుర్తించడంతో పాటు, ఇది వరకు పార్టీలో ఉంటూ నేతలు సాగించిన అరాచకాలపై ఆరా తీస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంతో అంటకాగి మేలు చేసే పనులు చేసెందెవరో గుర్తిస్తున్నారు. అదే సమయంలో అంకితభావంతో పని చేసే యువతను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురితో కూడిన త్రిసభ్య కమిటీ ఏర్పాటు కానునన్నట్లు సమాచారం. ఈ విషయాలపై త్వరలోనే ముగ్గురు పరిశీలకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ కానున్నారు.



(c) eenadu

దస్త్రాలను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయంతో పంటల సాగు చేపట్టాలని రైతులకు సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి సూచించారు. మండలంలోని వీకోటపల్లె పంచాయతీ మేకలవారిపల్లెలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఇంటింటా చేపట్టిన సర్వేను సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణ, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రైతులు లబ్ధి సూక్ష్మ నీటి యాజమాన్య పద్ధతులపై చేపట్టిన సర్వే పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించి వరి సాగు తగ్గించే విధంగా రైతుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి పంటలు సాగు చేయాలని, అది ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. అధిక దిగుబడి కూడా పొందచ్చన్నారు. రైతు సంఘాలను ఏర్పాటు చేసుకుంటే సాగు చేసుకున్న పంటలను స్వయంగా విక్రయించి అధిక లాభాలు పొందొచ్చన్నారు. రైతు సంఘం తరపున లైసెన్సు తీసుకుని రాయితీలతో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసుకుని పెట్టుబడి భారం తగ్గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో నవీన్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అదనపు లోడా.. క్రమబద్ధీకరించుకోండి

- డిసెంబరు 31 వరకే గడువు
- 50 శాతం రాయితీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఇంటి అవసరాల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం పెరిగింది. అయితే సర్వీసుకు అదనపు లోడు పడే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని అదనపు లోడుకు డిపాజిట్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. రాయితీ అవకాశం ఈ ఏడాది డిసెంబరు 31 వరకే ఉందని, ఆ తర్వాత అవకాశం ఉండదని స్పష్టం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటో తేదీ నుంచి జూన్ 30 వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించగా స్పందన అంతంత మాత్రంగానే ఉండడంతో ఆ గడువును డిసెంబరు 31 వరకు కూటమి ప్రభుత్వం పెంచింది.

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

★ అదనపు లోడుతో లోవోల్టేజీ సమస్య తలెత్తుతుందని అధికారులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త కనెక్షనుకు ఒక కిలోవాట్, పట్టణ ప్రాంతాల్లో రెండు కిలోవాట్లకు దరఖాస్తులు చేసుకుంటుంటారు. అయితే కనెక్షను పొందిన తర్వాత ఇంట్లో గృహావసరాల కోసం పలు పరికరాలు వాడుతున్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏసీల వాడకం మొదలైంది. ఫలితంగా అదనపు లోడు భారం పడడంతో సమస్యలు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ప్రభుత్వం అదనపు లోడుకు డిపాజిట్ చేయాలని, రాయితీ ఇస్తోంది. వచ్చే ఆదాయంతో అదనపు నియంత్రికలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ప్రభుత్వం కల్పించిన ఈ రాయితీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకుని తమ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలని రాయచోటి డివిజను డీఈ యుగంధర్ కోరుతున్నారు.

★ రాయచోటి డివిజనులో 14 వేల గృహ సర్వీసులున్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం కల్పించిన రాయితీ మార్చి నుంచి జూన్ నెల వరకు డివిజనులో 402 మంది 646 కిలోవాట్లకు డిపాజిట్లను చెల్లించగా రూ.7.80 లక్షలు, జులై నుంచి అక్టోబరు వరకు 114 మంది 184 కిలో వాట్లకు రూ.2.20 లక్షలు చెల్లించారని అధికారులు చెబుతున్నారు. విద్యుత్తు వాడకం బట్టి చూస్తే చాలా మంది తమ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాల్సి ఉందని అన్నారు.

బోడిరెడ్డిగారిపల్లె విద్యుత్తు ఉప కేంద్రం

కట్టాల్సిన రుసుములు ఇలా...

కిలో వాట్	సాధారణ ఛార్జీ (రూ)	రాయితీపోను చెల్లించాల్సింది (రూ.లలో)
1	2250	1250
2	4450	2450
3	6650	3650
4	8850	4850
5	11050	6050

సేంద్రియ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం: కలెక్టర్

సంబేపల్లె, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని రైతులందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోటకట్ల గ్రామం వంగిమళ్లవాండ్లపల్లెలో జరుగుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్, రబీ పంటల సాగు వివరాలపై ఆరా తీశారు. గ్రామంలోని జల వనరుల్లో నీటి లభ్యతపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచ సూత్రాలను ఇంటింటికీ విధిగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. పాడి రైతులకు రుణాలు, ట్రాక్టర్లు, ఉద్యాన పంటల సాగుకు సాయం చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్యాక్‌హౌస్‌ను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో 160 మంది రైతులు 250 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు కలెక్టరుకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివ నారాయణ, ఏపీఎం శ్రీలత, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకట మోహన్, ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సునీల్, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేశ్వరి, నాయకులు శివ ప్రసాద్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వంగిమళ్లవాండ్లపల్లెలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి బాలబాలికల జట్లను ఎంపిక చేసిననట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, బాస్కెట్‌బాల్ క్రీడా పోటీల రాష్ట్ర పరిశీలకుడు త్రినాథ్‌వర్మ తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబరులో హరియాణాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. బాలుర జట్టు.. యోగేశ్వర్, నిఖిల్, సత్య (అనంతపురం), జశ్వంత్‌కుమార్, ఎం.చరణ్ (తూర్పుగోదావరి), దీపేష్, పుష్కర్ (చిత్తూరు), డేనియల్‌నాష్, రోహిత్ (కృష్ణా), వేదాంతరెడ్డి (పశ్చిమగోదావరి), నీల్‌జుబేను (విశాఖపట్నం), ధర్మేందర్ (నెల్లూరు), మోక్షిత్ (కర్నూలు), స్టాండ్ బైలుగా పావన వెంకట దుర్గేష్ (పశ్చిమగోదావరి), షణ్ముఖ (అనంతపురం), సింహాద్రి (తూర్పుగోదావరి), మున్నా (కృష్ణా), భరత్ (చిత్తూరు)లు ఎంపికయ్యారు. బాలికల జట్టు... కావ్య, జెస్సి (కృష్ణా), లాస్య, దివ్యశ్రీ (తూర్పుగోదావరి), నిలిషా, హరిత (చిత్తూరు), సాత్విక, సంజన (పశ్చిమగోదావరి), కావ్య (గుంటూరు), హర్షిత (కర్నూలు), నవ్య (విశాఖపట్నం), లిఖిత (నెల్లూరు), స్టాండ్‌బైలుగా సిద్ర (అనంతపురం), రత్నదీపిక (తూర్పుగోదావరి), నీలిమ (కృష్ణ), కీర్తనశ్రీ (కర్నూలు), అక్షయ (గుంటూరు), లోహిత (విశాఖపట్నం)లు ఎంపికయ్యారు.

బాస్కెట్‌బాల్ రాష్ట్ర విజేతలు అనంత, కృష్ణా

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఎస్‌జీఎఫ్ 29వ రాష్ట్ర స్థాయి అండర్-14 బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలు విజేతలుగా అనంతపురం, కృష్ణా జట్లు నిలిచాయి. మదనపల్లె మండలం సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు బుధవారం ముగిశాయి. బాలికల విభాగం ఫైనల్స్‌లో తూర్పుగోదావరి జిల్లా జట్టుపై 15-29 పాయింట్లతో కృష్ణా జిల్లా జట్టు విజయం సాధించి.. ప్రథమ స్థానంలో నిలిచింది. తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. అలాగే తృతీయ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపై చిత్తూరు జట్టు 13-29 పాయింట్లతో గెలుపొందింది. పశ్చిమగోదావరి జట్టు నాల్గో స్థానంలో నిలిచింది. బాలుర విభాగం ఫైనల్స్‌లో అనంతపురం జిల్లా జట్టు, తూర్పుగోదావరి జట్టుపై 36-26 పాయింట్లతో గెలిచి మొదటి స్థానాన్ని దక్కించుకుంది. తూర్పుగోదావరి జిల్లా జట్టు రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానం కోసం జరిగిన పోటీలో కృష్ణా జిల్లా జట్టుపై చిత్తూరు జట్టు 12-29 పాయింట్లతో విజయం సాధించి మూడో స్థానంలో నిలిచింది. కృష్ణా జిల్లా జట్టు నాల్గో స్థానంతో సరిపెట్టుకుంది. గెలుపొందిన జట్లకు సీటీఎం జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, పోటీల నిర్వహణ రాష్ట్ర పరిశీలకుడు త్రినాథ్‌వర్మ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు విద్యార్థులకు జ్ఞాపికలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి నరేశ్‌బాబు, మోటివేషనల్ స్పీకర్ రామ్మూర్తి, క్రీడల నిర్వాహకులు మోయినుద్దీన్, రమేశ్, ఆసిఫ్, రియాజ్, రాజేశ్వరి, భారతి, లత, వెంకటేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూడో స్థానంలో నిలిచిన చిత్తూరు జిల్లా బాలికల జట్టు

జాతీయ స్థాయి పోటీలకు మదనపల్లె విద్యార్థి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి స్క్వ్యాయ్ పోటీలకు మదనపల్లె శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల (అటానమస్)లో బీబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న మజహర్‌ఆలీ ఎంపికైనట్లు కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. నంద్యాల స్క్వ్యాయ్ స్పోర్ట్స్ అండ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్క్వ్యాయ్ ఛాంపియన్‌షిప్ -2025 పోటీల్లో మజహర్‌ఆలీ బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాండెంట్, ప్రిన్సిపల్‌తో పాటు పీడీలు శరత్‌నాయక్, జగదీశ్‌లు అభినందించారు.

మజహర్‌ఆలీని అభినందిస్తున్న శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపల్ రమాదేవి తదితరులు

అనకాపల్లి ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

ఈనాడు, కడప, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ (83) బుధవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి తీవ్ర విషమంగా ఉండటంతో ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయం మీదుగా స్వగ్రామమైన వైఎస్ఆర్ జిల్లా పోట్లదుర్తి గ్రామానికి మంగళవారం తీసుకొచ్చారు. బుధవారం వేకువజామున 3.40 గంటలకు ఆమె నివాసంలో తుదిశ్వాస విడిశారు. రత్నమ్మకు భర్త సి.మునిస్వామినాయుడు, ఆరుగురు సంతానం. పోట్లదుర్తిలో గురువారం ఉదయం 11 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రత్నమ్మ పార్థివదేహానికి తెదేపా, భాజపా, జనసేన నేతలు పలువురు నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు పలువురితో పాటు తెదేపా, భాజపా, జనసేన కీలక నేతలు ఎంపీకి ఫోన్ చేసి పరామర్శించారు. అంతిమ సంస్కారాలకు పలువురు రాష్ట్ర మంత్రులు గురువారం హాజరుకానున్నారు.

రత్నమ్మ

తెలంగాణా సీఎం సంతాపం

ఈనాడు, హైదరాబాద్: ఎంపీ సీఎం రమేశ్ మాతృమూర్తి రత్నమ్మ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్లను అమలు చేసేందుకు ఇచ్చిన నోటిఫై ఫైల్ తక్షణం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండు చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రిటీష్ కాలంనాడే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాల్లో 29 చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్పు చేశారని, దీన్ని అమలు చేసేందుకు మోదీ ప్రభుత్వం నోటిఫై చేసిందన్నారు. ఈ కోడ్‌లతో కార్మికులకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తిలో కీలకమైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలకంటే కార్పొరేట్ల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్‌లను, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, గోపాల్, కృష్ణమ్మ, వెంకటరమణ, రైతు సంఘం నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల నాయకులు, కార్మికులు

ఆసుపత్రి అభివృద్ధికి సహకారం

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు వంద పడకల ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్వీ విశ్వవిద్యాలయం పాలకమండలి మాజీ సభ్యులు అబ్దుల్‌ఖాదర్ పేర్కొన్నారు. బుధవారం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో పీలేరు వంద పడకల ఆసుపత్రి రూ.లక్ష విలువ చేసే 10 మంచాలు, పడకలు, దుప్పట్లను వితరణగా ఆసుపత్రి సూరింటెండెంట్ పేటా చంద్రశేఖర్‌కు అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోటపల్లె బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న 14 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో శ్రీరౌద్రాల అంకాళమ్మ దేవస్థానం ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, సభ్యులు హరినాథ్, తెదేపా నాయకులు శ్రీనాథరెడ్డి, వెంకట్రమణారెడ్డి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రికి పడకలు ఇస్తున్న తెదేపా నాయకులు కోటపల్లె బాబురెడ్డి, రామ్మూర్తి

భారతీయుల ఆత్మ రాజ్యాంగం

అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎస్పీ ఎం.వెంకటాద్రి

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత భారత రాజ్యాంగానికి దక్కిందని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టరు బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం కేవలం గ్రంథం కాదని 130 కోట్ల మంది భారతీయు ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలందరికి సమాన హక్కులు సంక్రమించాయన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరటి పంటకు మద్దతు ధర వచ్చేలా చేస్తాం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలో సాగు చేస్తున్న అరటి పంటకు మద్దతు ధర వచ్చేలా ఏర్పాట్లు చేస్తామని జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి తెలిపారు. రాజంపేట మండలం వరదయ్యగారిపల్లి, బావికాడపల్లి, గ్రామాలతో పాటు పుల్లంపేట, ఓబులవారిపల్లి, చిట్వేలి, మండలాల పరిధిలో సాగవుతున్న అరటి తోటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అరటి రైతులు అధైర్యపడవద్దని డిసెంబరులో ధరలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం 300 ఎకరాల్లో రెండో పంట కోత దశలో ఉందని ఇప్పటికి 500 ఎకరాల్లో పంట దిగుబడి రావడం జరిగిందన్నారు. మిగిలిన 250 ఎకరాల్లోని అరటి పంట వచ్చే నెలలో దిగుబడి వస్తుందని అప్పటికి మంచి ధర వస్తుందని తెలిపారు. మహారాష్ట్రలో అరటి పంట చివరి దశకు రావడంతో ఇతర ప్రాంతాల్లోని అరటి పంటకు మంచి ధరలు వస్తాయన్నారు. కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల జిల్లాల ఉద్యానశాఖ అధికారులతో కలసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా వ్యాపారులతో మాట్లాడి ఇక్కడి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు రైతులకు వివరించారు. కార్యక్రమంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల ఉద్యాన శాఖ అధికారులు సురేష్, భాస్కర్, లోకేష్, విష్ణురెడ్డిలు పాల్గొన్నారు.

వరదయ్యగారిపల్లి గ్రామంలో సాగు చేస్తున్న అరటి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిణి

జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ప్రతిభ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎం.భవ్యశ్రీకి జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, డీఈఓ సుబ్రహ్మణ్యం ప్రశంసాపత్రం అందజేశారు. తెలిపారు. విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

పారాలీగల్ వాలంటరీలకు దరఖాస్తులు

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు న్యాయస్థానం పరిధిలో పారాలీగల్ వాలంటీర్ల నియామకానికి ఆసక్తిగల వారు గురువారం సాయంత్రంలోగా పీలేరు న్యాయస్థానంలో దరఖాస్తు చేసుకోవాలని 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.మహేశ్ కోరారు. లీగల్ వాలంటీర్లు స్వచ్ఛందంగా పనిచేయాలని ఎన్నికైన వారికి శిక్షణ ఇస్తారని ఇందులో విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, లా విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు చేరవచ్చని చెప్పారు. ఆదర్శవంతులైన వారిని ఎంపిక చేస్తామన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత వాలంటీర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు.

30లోగా భూగర్భజల వనరుల సర్వే పూర్తి చేయాలి

మదనపల్లె గ్రామీణ: భూగర్భ జలాల వనరుల సర్వేను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని జిల్లా ముఖ్యప్రణాళిక శాఖ కార్యాలయ గణాంకాధికారి రాజేంద్రప్రసాద్ వీఆర్వోలను ఆదేశించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చెరువులు, వంకలు, కాలువలు, కుంటలతోపాటు వ్యవసాయ బోర్లను సర్వే చేయాలని, నీటి లభ్యతపై పూర్తి స్థాయిలో ఎంఐసీ యాప్‌లో పొందుపరచాలని సూచించారు. చెరువుల్లో నిల్వ ఉన్న నీటిశాతంతోపాటు, ఆయా ప్రాంతాల్లో నీరులేని బోరుబావులను కూడా నమోదు చేయాల్సి ఉందన్నారు. అయిదేళ్లకోసారి చేపట్టే ఈ గణాంకాలను త్వరతగతిన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు కిశోర్‌కుమార్‌రెడ్డి, మదనపల్లె, రాయచోటి డీవైఎస్‌వో శేషయ్య, రమాదేవి, ఏఎస్‌వో హరినాథ్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జిల్లా గౌరవాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షురాలిగా డి.భాగ్యలక్ష్మిని ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో భాగ్యలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

రానున్నది మళ్లీ మన ప్రభుత్వమే

ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు

ములకలచెరువు, పీటీఎం, న్యూస్‌టుడే : 'రానున్నది మళ్లీ మన ప్రభుత్వామే.. నాయకులు, కార్యకర్తలు నిబద్ధతతో పార్టీ కోసం పనిచేయాలి' అని ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, నియోజకవర్గ పరిశీలకుడు దినేష్‌రెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు కట్టా దొరస్వామినాయుడు అన్నారు. బుధవారం వేర్వేరుగా ములకలచెరువు, పీటీఎం మండలాల్లో సమావేశాలు నిర్వహించారు. స్థానిక కేజేఎన్ ఫంక్షన్ హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పూల నాగరాజు మాట్లాడుతూ క్రమ శిక్షణ కలిగిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో పార్టీ ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో వర్గ విభేదాలు వీడి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దినేష్‌రెడ్డి మాటాడుతూ త్వరలో తంబళ్లపల్లెకు మంచి రోజులు వస్తాయన్నారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉండి భరోసా కల్పిస్తామన్నారు. పార్టీలో ఉన్న వారికి తప్పకుండా పదవులు వస్తాయని, అధికారంలో ఉన్న తెదేపాలోకి వచ్చి పదవులు పొందాలని చూస్తే అధిష్ఠానం ఊరుకోదన్నారు. అనంతరం మండల అధ్యక్ష పదవికి పలువురు ఆశావాహులు పేర్లు ఇచ్చేందుకు ఎగబడ్డారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, దొరస్వామినాయుడు, పరిశీలకుడు రెడ్డిశేఖర్, సింగిల్ విండో ఛైర్మన్ త్యాగరాజు, మండల తెదేపా కన్వీనర్ పాలగిరి సిద్ద, నాయకులు కేవీ రమణ, సురేశ్, మౌలా, మూగి రవిచంద్ర, సుధాకర్‌నాయుడు, చెన్నకృష్ణ, నరసింహారెడ్డి, నాగమల్లప్ప, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, పక్కన దొరస్వామినాయుడు, దినేశ్‌రెడ్డి

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

TO LET

COMMERCIAL

ITI సర్కిల్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ క్రింద పార్క్ దగ్గర BNR రైస్ మిల్ ప్రక్కన 7400 SFT గల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. సెల్: 9848277001, 9110593250.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

పెళ్లికి వెళ్లొస్తూ తిరిగిరాని లోకాలకు

కంటైనర్ - కారు ఢీ : ఇద్దరి దుర్మరణం

ములకలచెరువు, న్యూస్‌టుడే : ములకలచెరువు మండలంలోని వేపూరికోట సమీపంలో కంటైనర్, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మణం చెందారు. పోలీసుల కథనం మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం సాపిరెడ్డిగారిపల్లికి చెందిన చాపిరెడ్డి వెంకటరమణ (68), సి.రాజేశేఖర్ (40)లు గత 15 ఏళ్ల క్రితం మదనపల్లెలో స్థిరపడ్డారు. వీరిలో రాజశేఖర్ నీరుగట్టువారిపల్లిలోని వినాయక నగర్‌లో మగ్గాలు వేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. విశ్రాంత ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణ మదనపల్లెలోని ప్రశాంత్ నగర్‌లో చిల్లర దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరిద్దరూ మంగళవారం రాత్రి శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం తవళంలో బంధువుల పెళ్లికి వెళ్లారు. రాత్రంతా బంధువులు, గ్రామస్థులతో కలిసి పెళ్లిలో సందడిగా గడిపారు. పెళ్లి చూసుకొని ఉదయాన్నే వీరిద్దరూ మదనపల్లెకు కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ములకలచెరువు మండలం వేపూరికోట సమీపాన మదనపల్లె వైపు నుంచి కదిరి వైపు వస్తున్న కంటైనర్, వారి కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరూ తీవ్రంగా గాయపడి కారులోనే ఇరుక్కుని మృతి చెందారు. దీంతో ఇరువురి మృతదేహాలను కారు అద్దాలు పగులగొట్టి బయటకు తీశారు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను చూసి బోరున విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు కుటుంబాల పెద్దలు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటన చూపరులను కలచివేసింది.

నుజ్జునుజ్జు అయిన కారు

స్పెషల్ సబ్‌జైలులో తనిఖీ

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మదనపల్లె స్పెషల్ సబ్‌జైలును జిల్లా జైళ్లశాఖ అధికారి జి.రవిబాబు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పెషల్ సబ్‌జైలు పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుపై సూపరింటెండెంట్ లక్ష్మణరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యారక్‌లో ఉన్న రిమాండు ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలతో పాటు భోజనం ఎలా ఉందని ఆరా తీశారు. అనంతరం ఖైదీలకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. అలాగే సిబ్బంది క్వాటర్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా జైళ్లశాఖ అధికారితో పాటు సిబ్బంది ఉన్నారు.

స్పెషల్ సబ్‌జైలును తనిఖీ చేస్తున్న జిల్లా జైళ్లశాఖ అధికారి రవిబాబు

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై అవగాహన

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రిసోర్స్ పర్సన్ రమాదేవి పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె పురపాలక సంఘం పరిధిలోని శానిటరీ, వెల్ఫేర్ సెక్రటరీలకు సామర్థ్యాల పెంపుపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణ పురపాలక సంఘంలో చాలా కీలకమైన అంశమన్నారు. దీని గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుంచి సంపద పొందవచ్చన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ మదనపల్లె సాధ్యం కావాలంటే తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్రీనివాస్, సచివాలయాల శానిటరీ, వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు పాల్గొన్నారు.

రాకపోకలకు తొలగిన అడ్డంకి

మదనపల్లె గ్రామీణ: మండలంలోని ఎగువ కొనకుంటవారిపల్లె గ్రామానికి సంబంధించిన దారి సమస్యను రెవెన్యూ, పోలీసు, పంచాయతీ అధికారులు పరిష్కరించారు. వేంపల్లె పంచాయతీలోని ఈ గ్రామంలో ప్రైవేటు వ్యక్తులు తమ స్థలంగా పేర్కొంటూ పంచాయతీ అధికారులు నిర్మించిన సిమెంట్ రోడ్డుపై అడ్డుగా మట్టిదిబ్బలు వేసి గ్రామానికి దారిలేకుండా చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల కిందట కనీసం 108 కూడా వెళ్లేందుకు దారి లేక గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. బుధవారం 'రహదారి వివాదం.. రాకపోకలకు ఆటంకం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సీఐ కళావెంకటరమణతోపాటు వీఆర్వో విశ్వనాథ్, కార్యదర్శి బాలాజీలు క్షేత్రస్థాయిలో రెవెన్యూ దస్త్రాలు, రోడ్డును పరిశీలించి గ్రామస్థులతో చర్చించారు. పొక్లెయిన్‌తో రోడ్డుపై అడ్డువేసిన మట్టికుప్పలను తీయించడంతో సమస్య సద్దుమణిగింది.

ఓటర్లు ఎక్కడున్నారో!

ఇంటింటా పరిశీలిస్తున్న రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు

పీలేరులో ఇళ్ల వద్దకు వెళ్లి విచారిస్తున్న ఏఎస్‌వో రెడ్డెప్ప,రెవెన్యూ సిబ్బంది

పీలేరు, న్యూస్‌టుడే : ఓటర్ల జాబితా పరిశీలనలో ఉద్యోగులు బిజీబిజీగా ఉన్నారు. కేంద్రం గత ఎన్నికల ఓటరు జాబితాలో పేర్కొన్న చిరునామాలో ఓటర్లు ఉన్నారా..? ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారా..? నివాసం మారిందా..? అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓటర్ల వివరాలు గతంలో బూత్ స్థాయి అధికారులు రూపొందించిన తరువాత ఎన్నికలు నిర్వహించారు. మళ్లీ పాత జాబితాను పరిశీలించేందుకు అన్ని శాఖల ఉద్యోగులను ఇందులో భాగస్వాములను చేసి ఇంటి నంబరుతో పాటు విచారిస్తున్నారు.

వివరాలు తెలియక గుర్తింపు ఆలస్యం

పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,35,525 మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 78,118 మంది ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేశారు. ఈ ప్రక్రియ బాధ్యతలను రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులకు అప్పగించారు. వారి ఓటర్ల ఇళ్లకు వెళ్లి విచారణ చేస్తున్నారు. జాబితాలో ఉన్న చిరునామా ఇళ్లకు వెళ్లిన సిబ్బందికి కొందరు ఓటర్లు ఎక్కడున్నారో.. ఎక్కడికి వెళ్లారో.. అనే విషయాలు తెలియడం లేదు. వారెక్కడున్నారో అని విచారణ చేయగా సరైన సమాచారం రాకపోవడంతో సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను సులభంగా గుర్తిస్తున్నారు. వలస వెళ్లినట్లయితే గ్రామస్థులు ఆయా వివరాలన్నీ చెబుతున్నారు. ఎటొచ్చీ పట్టణ ప్రాంతాల్లో ఓటర్ల గుర్తింపు సిబ్బందికి చాలా కష్టమవుతోంది. ప్రధానంగా నియోజకవర్గంలో మేజరు పంచాయతీలుగా ఉన్న పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, చింతపర్తి, గుర్రంకొండ ప్రాంతాల్లో ఓటర్ల గుర్తింపు ఆలస్యమవుతోంది. శాశ్వత చిరునామాల్లో ఉన్న వారిలో చాలా మంది పాత నివాసాల్లోనే కాపురం ఉంటుండటంతో వారి గుర్తించడం సులభమవుతోంది. బతుకుదెరువు నిమిత్తం వెళ్లిన, బదిలీ అయిన ఉద్యోగుల వారి వివరాలు గుర్తించడం కష్టమవుతోందని పరిశీలన సిబ్బంది చెబుతున్నారు. దీంతో ఓటరు జాబితా పరిశీలన జాప్యమవుతోందని వారు పేర్కొంటున్నారు.

ఓటరు జాబితా పరిశీలన మండలాల వారీగా

మండలం	మొత్తం ఓటర్లు	మ్యాపింగ్ చేసినవి
గుర్రంకొండ	34,975	13,572
కలకడ	27,986	9,331
కంభంవారిపల్లె	31,917	12,905
వాల్మీకిపురం	36,748	13,304
కలికిరి	40,816	13,223
పీలేరు	63,084	15,784
మొత్తం	2,35,526	78,118

వందశాతం మ్యాపింగ్ లక్ష్యం

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గత ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలను గుర్తించాల్సి ఉంది. ఇది కొంత కష్టమైనా సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఆదేశించాం. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారిని గుర్తించడం ఆలస్యం అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వివరాలు సేకరించడంలో ఇబ్బందుల్లేవు. పట్టణ ప్రాంతాల్లో క్లిష్టంగా ఉంటుందని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించాం.- **శివకుమార్, సహాయ ఓటరు నమోదు అధికారి, పీలేరు**

కూటమి శ్రేణుల సంబరాలు

మదనపల్లె : ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న తెదేపా శ్రేణులు

ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు మదనపల్లెను జిల్లాగా, పీలేరును రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించడంపై కూటమి నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. బుధవారం మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో కూటమి నాయకులు కేకు కోసి అందరికీ పంచి.. సంతోషం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి, ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

కలికిరి : సింగిల్ విండో కార్యాలయ ఆవరణంలో కేకు కోస్తున్న తెదేపా నాయకులు

కలకడలో..

రామసముద్రంలో పాలాభిషేకం...

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం వాల్మీకిపురం శివారులో వెలిసిన శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి కల్యాణాన్ని మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కనులపండవగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవ, గణపతి హోమం, శాంతిహోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని మండపంలో విశేషాలంకరణలో ముస్తాబైన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణాన్ని వేదపండితుల కనులపండువగా జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, అభిరామ్ స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

కలకడ : కలకడలోని శ్రీసిద్ధేశ్వరాలయంలో వెలిసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం బుధవారం సాయంత్రం వేడుకగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలు, ఆభరణాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. సంప్రదాయబద్ధంగా అర్చకులు సారధి స్వామి, సుబ్రహ్మణ్యంస్వామి మాంగళ్యధారణ చేయించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉభయదారులుగా ఆలయ కమిటీ సభ్యులు వెంకట్రమణనాయుడు, కొండమ్మలు వ్యవహరించారు.

ప్రత్యేకాలంకరణలో శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ మల్లారపువాండ్లపల్లెలో బుధవారం వైభవంగా వినాయకుడు సుబ్రహ్మణ్యస్వామిల విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు హోమాలు జరిపి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జ్యోతిష్య శాస్త్ర పండితులు నూకల సత్యనారాయణ విగ్రహ ప్రతిష్ఠ విశేషాలను వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఎంఆర్‌సీ నాయుడు, పూర్ణశంకర నాయుడు, గ్రామస్థులు ఎంజీవీ రమణ, వీరరాఘవులు నాయుడు, నాగ ప్రసాద్ నాయుడు, రాధాకృష్ణ, వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సీపీఐ ఆందోళన

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ములకలచెరువు, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ములకలచెరువులో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి అంజన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా ఇంత వరకూ వృద్ధాప్య, డప్పు కళాకారులకు, కొత్త పింఛన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. అదేవిధంగా దేవళచెరువు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటరమణనాయుడు, సీపీఐ నాయకులు శ్రీదేవి, రామకృష్ణ, రమణప్ప, రమణప్ప, ఉత్తన్న, కృష్ణప్ప పాల్గొన్నారు.

వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

పీలేరు, న్యూస్‌టుడే : విద్యా రంగంలో గణితం, ఆంగ్ల ఉపాధ్యాయులుగా, మండల విద్యా శాఖ అధికారిగా కేఆర్ వెంకట రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన మృతి చెందడంతో అందించిన సేవలను బుధవారం గుర్తు చేసుకున్నారు. పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన ఉపాధ్యాయుడిగా పనిచేశారు. గణితం, ఆంగ్లం పాఠ్యాంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించారు. ఆయన వద్ద విద్యనభ్యసించిన శిష్యులు ప్రభుత్వ ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా, వైద్యులుగా, ఇంజినీర్లుగా, రాజకీయ నాయకులుగా స్థిరపడ్డారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
మదనపల్లె : 8008574955
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 7989663199

?: మండలంలోని మద్దయ్యగారిపల్లె పీటీఎం రోడ్డులో చెత్తచెదారం పేరుకుపోయింది. ఆగారి డంపింగ్ యార్డులో వేయకపోయిన చెత్తతో దుర్వాసన వస్తోంది. -బాబు, మద్దయ్యగారిపల్లె.

✓: పరిశుభ్రత సిబ్బందిని పంపి వెంటనే చెత్తను తొలగిస్తాం. **- నమశివాయరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

?: రామసముద్రం ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల వెనుక వీధి నుంచి మురుగు వెలుపలకు - రామసముద్రం ప్రధాన రహదారికి వస్తోంది. రోడ్డుపై మురుగు పారడంతో వాహన చోదకులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- విజయస్వామి, రామసముద్రం**

✓: రోడ్డు పక్కన కాలువ నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారుల అనుమతులు రావాల్సి ఉంది. త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- గఫూర్, డిప్యూటీ ఎంపీడీవో రామసముద్రం.**

?: పీలేరులోని ప్రశాంత్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. **- నారాయణరెడ్డి, వ్యాపారి, ప్రశాంత్‌నగర్**

✓: ప్రశాంత్‌నగర్‌లో తక్షణమే పరిశుభ్రత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. **- భయ్యారెడ్డి, ఈవో, పీలేరు.**

- న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం, రామసముద్రం, పీలేరు గ్రామీణ

విద్యార్థుల ప్రతిభకు పట్టం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె పట్టణంలోని గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస (స్పీచ్) పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో సోహిత్‌శ్రీ (8వ తరగతి), పి.సుహాన (8వతరగతి), ఎస్.ఎండీ ఆదిల్ (10వ తరగతి) నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.✶ మదనపల్లెలోని సెవెన్ హిల్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస (స్పీచ్) పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని అనర్గళంగా ప్రసంగించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎ.హర్షిత (10వతరగతి), పి.సన (10వతరగతి), ఎస్.హని (9వ తరగతి) నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.✶ మదనపల్లెలోని విద్యోదయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస (స్పీచ్) పోటీలు జరిగాయి. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా పి.లక్ష్మీ (9వతరగతి), పి.సంజన (9వ తరగతి), ఎస్.అల్మాషిఫా (10వ తరగతి) నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ యూన్సీలక్ష్మీ, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో గీతాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు

విజేతలతో సెవెన్ హిల్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

బహుమతులందుకున్న విద్యార్థులతో విద్యోదయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ యూన్సీలక్ష్మీ, ఉపాధ్యాయులు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పీలేరు

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడ మైనది. బ్రాంచ్ కార్యాలయము: పీలేరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖా దారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్న మగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **ఎ.గౌస్ బాషా,** తండ్రి ఎ.బాష, డి.నెం.2/1559, రాజారెడ్డినగర్, పీలేరు, చిత్తూరు జిల్లా - 517214
2) **జి.వెంకట కుమార్,** తండ్రి జి.వి.క్రిష్ణమూర్తి, డి.నెం.2-1247/5, పద్మావతినగర్, పీలేరు, చిత్తూరు జిల్లా - 517214

ఎన్‌పిఏ తేది: **30.06.2018** డిమాండ్ నోటీసు తేది: **15.10.2025**
ఋణ మొత్తం రూ.**15,00,000** (పదహైదు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: **PILERTF1606110001**
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **25,73,419/-** (ఇరవై ఐదు లక్షల డెబ్బై మూడు వేల నాలుగు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
ఎ.గౌస్‌బాషా తండ్రి లేట్ అత్తర్ బాషా పేరున వున్న పత్రంనెం. **1427/2016** ప్రకారం ఆస్తి వివరములు:- చిత్తూరు జిల్లా, పీలేరు సబ్ జిల్లా, పీలేరు మండలం, పీలేరు గ్రామ పంచాయతీ, పీలేరు గ్రామలెక్కదాఖలా వేణుమహల్ థియేటర్ దగ్గర, ఎల్‌బిఎస్ రోడ్డు ఉత్తరం వైపు, దిల్షాద్ నగర్ రెసిడెన్షియల్ ఏరియా, కొత్త డి.నెం.2-1559, అసెస్‌మెంట్ నెం.2331, సర్వేనెం.301-బి2డి5 లోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 43 అ. లేదా 13.115మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 33అ. లేదా 10.065మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 157.66 చ.గ. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఎం.బాబు స్థలం, ఉత్తరం: అత్తర్ బాషా స్థలం, దక్షిణం: షకూర్ పిక్చర్ ప్యాలెస్‌కు వెళ్ళు రోడ్డు.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేసగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: పీలేరు
తేది: **25.11.2025**
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

పీలేరు: మాట్లాడుతున్న 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి మహేశ్, పక్కన న్యాయమూర్తి జయావర్ధన్

మదనపల్లె : నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు, ఉపాధ్యాయులు రాజ్యాంగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

గుర్రంకొండ : సుంకరవాండ్లపల్లె రాజ్యాంగ దినోత్సవంలో విద్యార్థులు

నలుగురు నిందితుల అరెస్ట్

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : మద్యం మత్తులో ఓ యువకుడ్ని కారుతో ఢీకొని అతని మృతికి కారణమైన కలికిరికి చెందిన అబుబకర్, నౌషాద్‌బాషా (బబ్లు), మంద నరేశ్, పాలగిరి అఫ్సర్‌లను బుధవారం అరెస్ట్ చేసినట్లు ఇన్‌ఛార్జి సీఐ యుగంధర్ తెలిపారు. సీఐ వివరాల మేరకు.. ఈ నెల 14న తేదీ రాత్రి మొబైల్ దుకాణం యజమాని అబుబకర్ కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా దుకాణంలో పనిచేస్తున్న వినీత్ కుమార్ రాజును తీసుకెళ్లి నిందితులు బయటి ప్రాంతంలో విందు పార్టీ చేసుకున్నారు. సత్యాపురం వద్ద రోడ్డుపై పడేసినట్లు బాధితుని తల్లి సుకన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్యా నేరం సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సీఐ వివరించారు. దర్యాప్తులో భాగంగా వినీత్‌కుమార్, నిందితుల చరవాణుల కాల్ డేటాతో పాటు సీసీ కెమెరాల పుటేజీల పరిశీలన అనంతరం అందరూ మద్యం తాగినట్లు తేలిందన్నారు. ఈ నెల 14న రాత్రి నౌషాద్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ సత్యాపురం వద్ద వినీత్‌కుమార్‌ను కారుతో ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. భయపడిన నిందితులు సాక్ష్యాధారాలను తారుమారు చేయాలనే ఉద్దేశంతో కారును దాచిపెట్టి అందరూ ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోయినట్లు వివరించారు.

వీఆర్వోపై దౌర్జన్యం చేసినందుకు కేసు నమోదు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : మద్యం మత్తులో వీఆర్వోపై దౌర్జన్యానికి పాల్పడిన అంజనేయరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు బి.కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని దేవానగర్‌కు చెందిన అంజనేయరెడ్డి కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన సర్వే నంబరును వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసుకునేందుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి బుధవారం వచ్చాడు. ఇదే విషయంపై వీఆర్వో రజనీకాంత్ వద్దకు వెళ్లి తాను చెప్పిన పనిని వెంటనే పూర్తి చేయాలని పట్టుపట్టాడు. కార్యాలయ ఇన్‌ఛార్జి తదుపరి చర్యలు తీసుకుంటామని వీఆర్వో సూచించినా వినిపించుకోకుండా గొడవకు దిగాడు. ఈ సమయంలో వీఆర్వో వద్ద ఉన్న ఆఫీసు రికార్డును లాక్కొని బయట పడవేశాడు. ఈ ఘటనపై స్థానిక తహసీల్దార్ బావాజాన్ ఫిర్యాదు మేరకు అంజనేయరెడ్డిపై కేసు నమోదు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లె మండలం పొన్నూటిపాలెం పంచాయతీ ఎగువవడ్డిపల్లెకు చెందిన మునిరాజు (45) కుటుంబ సమస్యలతో బుధవారం ఉదయం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు అతన్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేశారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.✶ కర్ణాటక రాష్ట్రం రాయల్పాడు మండలం బూరగమాకులపల్లెకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు మురగయ్య (32) మద్యం మత్తులో మంగళవారం రాత్రి ఇంట్లోనే చేతిపై, గొంతుపై కోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని రాయల్పాడు పోలీసులకు తెలియజేశారు.✶ చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం అప్పినపల్లెకు చెందిన మంజునాథ్ (35) కుటుంబ విషయమై తన బావతో గొడవపడి బుధవారం ఇంట్లోనే పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను కుటుంబ సభ్యులు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. మదనపల్లి ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని పెద్దపంజాణి పోలీసులకు తెలియజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : పెద్దమండ్యంలో బుధవారం అప్పు మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఆర్.సిద్దారెడ్డి, మండలాధ్యక్షుడిగా ఆర్.కల్యాణ్‌చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా బి.చలపతి, ఆర్థిక కార్యదర్శిగా ఎం.గోపాలకృష్ణనాయక్, ఉపాధ్యక్షుడిగా కె.నవీన్‌కుమార్, కార్యదర్శిగా ఎం.రామ్మోహన్ నాయక్ ఎన్నుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

టమాట మార్కెట్‌లో జాక్‌పాట్ రద్దు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : టమాటా మార్కెట్‌లో జాక్‌పాట్ రద్దుతో రైతులు నష్టపోకుండా ఆదాయం చేకూరుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం పేర్కొన్నారు. కమిటీ తుది నిర్ణయం మేరకు బుధవారం నుంచి మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో జాక్‌పాట్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై మార్కెట్‌లో జరుగుతున్న వేలం నిర్వహణను కమిటీ ఛైర్మన్‌తోపాటు, డైరెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ మండీ వ్యాపారులు జాక్‌పాట్ నిర్వహించకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే సంబంధిత మండీవ్యాపారుల లైసెన్సు రద్దు చేస్తామన్నారు. త్వరలో చిన్న క్రేడ్‌ల విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

టమాటా వేలాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం, కమిటీ డైరెక్టర్లు



జిల్లా గౌరవాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

రాయచోటి గ్రామీణ: ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షురాలిగా డి.భాగ్యలక్ష్మిని ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సీఐటీయూ ముఖ్య నాయకుల సమావేశంలో భాగ్యలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎంపిక

ఓబులవారిపల్లె (పుల్లంపేట): ఎస్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల పరిశీలకుడు కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పదవీ కాలం ముగియడంతో కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల ఎస్టీయూ అధ్యక్షుడిగా సోమేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా నాగేంద్ర, ఆర్థిక కార్యదర్శిగా సురేష్‌లను ఎన్నుకొన్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణరెడ్డి, సీనియర్ నాయకులు బాల సుబ్రహ్మణ్యం ఉదయ్‌భాస్కర్, రవికుమార్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

రత్నమ్మ (పాత చిత్రం)

ఈనాడు, కడప, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ (83) బుధవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి తీవ్ర విషమంగా ఉండటంతో ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయం మీదుగా స్వగ్రామమైన వైఎస్ఆర్ జిల్లా పొట్లదుర్తి గ్రామానికి మంగళవారం తీసుకొచ్చారు. బుధవారం వేకువజామున 3.40 గంటలకు ఆమె నివాసంలో తుదిశ్వాస విడిచారు. రత్నమ్మ భర్త సి.మునిస్వామినాయుడు, ఐదుగురు సంతానం. పొట్లదుర్తిలో గురువారం ఉదయం 11 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రత్నమ్మ పార్థివదేహానికి తెదేపా, భాజపా, జనసేన నేతలు పలువురు నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు పలువురు ఎంపీకి ఫోన్ చేసి పరామర్శించారు. అంతిమ సంస్కారాలకు పలువురు రాష్ట్ర మంత్రులు గురువారం హాజరుకానున్నారు.

తెలంగాణ సీఎం సంతాపం

ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి రత్నమ్మ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యుత్తు అదనపు లోడా.. క్రమబద్ధీకరించుకోండి

- డిసెంబరు 31 వరకే గడువు
- 50 శాతం రాయితీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఇంటి అవసరాల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల వాడకం పెరిగిందా.. అయితే సర్వీసుకు అదనపు లోడు పడే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకొని అదనపు లోడుకు డిపాజిట్ చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు వాడవాడలా ప్రచారం చేస్తున్నారు. రాయితీ అవకాశం ఈ ఏడాది డిసెంబరు 31 వరకే ఉందని, ఆపైన అవకాశం ఉండదని స్పష్టం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటో తేదీ నుంచి జూన్ 30 వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించినా స్పందన అంతంత మాత్రంగానే ఉండడంతో ఆ గడువును డిసెంబరు 31 వరకు కూటమి ప్రభుత్వం పెంచింది.

ఇంట్లో గృహావసరాల కోసం పలు పరికరాలు వాడుతున్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఏసీల వాడకం మొదలైంది. ఫలితంగా అదనపు లోడు భారం పడడంతో సమస్యలు వస్తున్నాయి. దీన్ని నివారించేందుకు ప్రభుత్వం అదనపు లోడుకు డిపాజిట్ చేయాలని, రాయితీ ఇస్తోంది. వచ్చే ఆదాయంతో అదనపు నియంత్రికలు ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ప్రభుత్వం కల్పించిన ఈ రాయితీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకొని తమ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలని రాయచోటి డివిజను డీఈ యుగంధర్ కోరుతున్నారు.

బోడిరెడ్డిగారిపల్లె విద్యుత్తు ఉప కేంద్రం

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

★ అదనపు లోడుతో లోవోల్టేజీ సమస్య తలెత్తుతుందని అధికారులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొత్త కనెక్షనుకు ఒక కిలోవాట్, పట్టణ ప్రాంతాల్లో రెండు కిలోవాట్లకు దరఖాస్తులు చేసుకొంటుంటారు. అయితే కనెక్షను పొందిన తర్వాత

కట్టాల్సిన రుసుములు ఇలా...

కిలో వాట్	సాధారణ ఛార్జీ (రూ)	రాయితీపోను చెల్లించాల్సింది (రూ.లలో)
1	2250	1250
2	4450	2450
3	6650	3650
4	8850	4850
5	11050	6050

★ రాయచోటి డివిజనులో 14 వేల గృహ సర్వీసులున్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వం కల్పించిన రాయితీ మార్చి నుంచి జూన్ నెల వరకు డివిజనులో 402 మంది 646 కిలోవాట్లకు డిపాజిట్లను చెల్లించగా రూ.7.80 లక్షలు, జులై నుంచి అక్టోబరు వరకు 114 మంది 184 కిలో వాట్లకు రూ.2.20 లక్షలు చెల్లించారని అధికారులు చెబుతున్నారు. విద్యుత్తు వాడకం బట్టి చూస్తే చాలా మంది తమ సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాల్సి ఉందని అన్నారు.

సేంద్రియ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం: కలెక్టర్

సంబేపల్లె, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని రైతులందరికీ అవగాహన కల్పించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోటకట్ల గ్రామం వంగిమళ్లవాండ్లపల్లెలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్, రబీ పంటల సాగు వివరాలపై ఆరా తీశారు. గ్రామంలోని జల వనరుల్లో నీటి లభ్యతపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచసూత్రాలను ఇంటింటికీ విధిగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. పాడి రైతులకు రుణాలు, టార్పాలిన్ పట్టలు, ఉద్యాన పంటల సాగుకు సాయం చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్యాక్‌హౌస్‌ను మంజూరు చేస్తామన్నారు. గ్రామంలో 160 మంది రైతులు 250 ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు కలెక్టరుకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శివ నారాయణ, ఏడీఏ శ్రీలత, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు అధికారి వెంకట మోహన్, ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సునీల్, గ్రామ వ్యవసాయ సహాయకులు మహేశ్వరి, నాయకులు శివ ప్రసాద్‌రెడ్డి, శశిధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వంగిమళ్లవాండ్లపల్లెలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

అరటి పంటకు మద్దతు ధర వచ్చేలా చేస్తాం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల పరిధిలో సాగు చేస్తున్న అరటి పంటకు మద్దతు ధర వచ్చేలా ప్రభుత్వం చేస్తుందని జిల్లా ఉద్యాన శాఖాధికారి సుభాషిణి తెలిపారు. రాజంపేట మండలం వరదయ్యగారి పల్లె, బాదికాపల్లి, గ్రామాలతో పాటు పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి, మండలాల పరిధిలో సాగవుతున్న అరటి తోటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అరటి రైతులు ఆర్థికపరమైన ఇబ్బందులు పడకుండా డిసెంబరులో ధరలు పెరుగుతాయని చెప్పారు. ప్రస్తుతం 300 ఎకరాల్లో రెండో పంట కోత దశలో ఉందని ఇప్పటికి 500 ఎకరాల్లో పంట దిగుబడి రావడం జరిగిందన్నారు. మిగిలిన 250 ఎకరాల్లోని అరటి పంట వచ్చే నెలలో దిగుబడి వస్తుందని అప్పటికి మంచి ధర వస్తుందని తెలిపారు. మహారాష్ట్రలో అరటి పంట చివరి దశకు రావడంతో ఇతర ప్రాంతాల్లోనూ అరటి పంటకు మంచి ధర పలుకుతుందన్నారు. కడప, అన్నమయ్య, అనంతపురం, నంద్యాల జిల్లాల ఉద్యానశాఖ అధికారులతో కలిసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా వ్యాపారులతో మాట్లాడి ఇక్కడి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు రైతులకు వివరించారు. కార్యక్రమంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల ఉద్యానశాఖ అధికారులు సురేష్, భాస్కర్, లోకేష్, విష్ణురెడ్డిలు పాల్గొన్నారు.

అరటి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి

మాటల్లో కాదు.. చేతల్లో చూపండి

రాజంపేట, న్యూస్‌టుడే: రైతులను ఆదుకుంటాం.. వారికి ఎంతో మేలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం మాటల్లో గొప్పలు చెప్పుకోవడం కాదు.. చేతల్లో చూపించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తెలిపారు. రాజంపేట రహదారి భవనాల శాఖ అతిథిగృహంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతన్నా మీకోసం కార్యక్రమం వల్ల రైతులకు ఒరిగిందేమీలేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలేక పండించిన పంటలను తోటల్లోనే వదిలేసే పరిస్థితులు ఉన్నాయని, ఈ నేపథ్యంలో వరి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పూల భాస్కర్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కె.నరేష్, మహదేవయ్య, ఎ.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని మర్చిపోయి రాజంపేటకు తీవ్ర అన్యాయం చేసిందని రాజంపేట జిల్లా సాధన సమితి నాయకులు బుధవారం రాజంపేటకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎదుట వాపోయారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సి.రవికుమార్, ప్రభాకర్ నాయుడు, పూల భాస్కర్, నందకిశోర్‌గౌడ్, రవీంద్ర, సికిందర్, శ్రీనాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్యంగా ఉండాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: న్యాయమైన హక్కుల సాధనకు ఎన్జీవోలందరూ ఐక్యంగా పోరాడాలని ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో కోడూరు తాలూకా అధ్యక్షుడు ఓబులేశు ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా నాయకులు ఎన్జీవోల సమస్యలు - సాధనపై సభ్యులకు వివరించారు. కోడూరు సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్న రమేష్‌రెడ్డి ఉద్యోగోన్నతిపై కడప వెళ్లడంతో ఆయనను సత్కరించారు. ఆయన స్థానంలో జయసూర్యను కార్యదర్శిగా ఎంపిక చేశారు. సంయుక్త కార్యదర్శిగా మనోజ్‌కుమార్‌ను నియమించారు. కార్యక్రమంలో కడప జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, సభ్యులు పద్మాకర్, డాక్టర్ దేవేంద్రరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

రాయితీపై పశు దాణా అందజేత

చిన్నమండెం, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం 50శాతం రాయితీపై సరఫరా చేసిన పశుదాణా పంపిణీ కార్యక్రమాన్ని రాయచోటి పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు మాలకొండయ్య, స్థానిక పశువైద్యుడు జి.భాస్కర్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని బోరెడ్డిగారిపల్లె, మండెం రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు ఈ దాణాను అందించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తోందని, వాటి గురించి రైతులకు వివరించారు. దాణా రెండో విడతగా మండలానికి 42.5 మెట్రిక్ టన్నులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల కోసమే లేబర్ కోడ్ల అమలు

రాయచోటి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

రాయచోటి, రాజంపేట, న్యూస్‌టుడే: దేశంలోని కార్పొరేట్ల కోసమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను మార్చిందని కార్మిక, రైతు సంఘాల నేతలు పేర్కొన్నారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు రాయచోటి, రాజంపేటల్లో సీఐటీయూ, ఏఐటీయూసి, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతల ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.విశ్వనాథ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రామాంజులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివ, రైతు వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి, కృష్ణప్ప పాల్గొన్నారు. లేబర్ కోడ్‌లు కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని తెలిపారు.

సృజనకు పదును

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని భారతీ విద్యామందిర్ హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఉపన్యాస పోటీల్లో సబీన (పదో తరగతి), ఇక్రా (తొమ్మిదో తరగతి), ప్రియంవద (ఎనిమిదో తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీల్లో మాట్లాడుతున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి

ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

లక్కిరెడ్డిపల్లె: విజయవాడలో జరిగిన ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డిల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి హాజరై వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు నడిపిస్తున్నారన్నారు. వెంకట్రామరాజు, భాస్కర్, రాజేంద్రరెడ్డి, దండే శ్రీనివాసులు, చీర్ల సుధాకర్ యాదవ్, శ్రీనివాసులు, ధర్మారెడ్డి, జేకే రెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Somalraju Reddi Maheswara Raju, S/o Somalraju Krishnama Raju (Old Name), R/o D.No:70/28, Brahmana Street, Rayachoty, Annamayya Dist., A.P., Have changed my name to SOMALARAJU REDDI MAHESWARA RAJU (New Name). Henceforth, I shall be known as SOMALARAJU REDDI MAHESWARA RAJU (New Name).

అయ్యప్ప భక్తులకు అన్నదానం

లక్కిరెడ్డిపల్లె: ప్రతి ఒక్కరూ భక్తిభావాలు పెంపొందించుకోవాలని వి.కోటలో వెలసిన బండెన్న పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి అన్నారు. బుధవారం నామాలగుట్టపై నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుస్వాములు గంగరాజు, వెంకటేష్, గంగయ్య, రమణ పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణంలోని ఈడిగపాళెంలో వెలసిన గణపతి, బాల సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో, స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు కమనీయంగా జరిగాయి. ఆలయాల్లో స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు హాజరై వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకుని తరించారు.

పుల్లంపేట: పుల్లంపేట, పర్వతవర్ధినీ సమేత శాంతి లింగేశ్వరాలయ ప్రాంగణంలో కొలువైన సుబ్రహ్మణ్య స్వామికి షష్ఠి పూజలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి వారి ఉత్సవ విగ్రహానికి అర్చకుల మంత్రాల నడుమ ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మహిళలు స్వామి వారి పల్లకీని ఊరేగించారు. హాజరైన భక్తులకు దాతల సహకారంతో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


సుబ్రహ్మణ్యంస్వామిని పల్లకీలో ఊరేగిస్తున్న మహిళలు


సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పూజారి నరేంద్రశర్మ

పూజలందుకుంటున్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, గణపతిస్వామి

వైభవంగా కార్తికేయుని కల్యాణం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఓబులవారిపల్లె మండలం బి.కమ్మపల్లె గ్రామంలో వెలసిన శ్రీఉమా సమేత గోకర్ణేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్మార్థ పురోహితుడు పల్లి నరేంద్రశర్మ నేతృత్వంలో భక్తులు విశేషంగా హాజరై ఈ ఉత్సవాలను చేపట్టారు. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైకాపా కౌన్సిలర్ రాజీనామా

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి పురపాలక సంఘం 4వ వార్డు వైకాపా కౌన్సిలర్ కొలిమి హరూన్‌బాషా తన పదవికి రాజీనామా చేశారు. పురపాలక కమిషనర్ జి.రవికి రాజీనామా పత్రం అందచేశారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కొత్తపల్లిలోని 4వ వార్డులో అభివృద్ధి పనులు కొనసాగడం లేదన్నారు. ప్రజలకు తగిన న్యాయం చేయలేకనే తన పదవికి రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో చేస్తున్న తీర్మానాలకు కూడా విలువ లేకుండా పోయిందని మున్సిపల్ ఛైర్మన్ ఎస్.ఫయాజ్‌బాషా వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టం లేదన్నారు. కేవలం తన సొంత ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారన్నారు. తన రాజకీయ భవిష్యత్తు గురించి త్వరలోనే వెల్లడిస్తానని ఆయన తెలిపారు.

రోగులకు నాణ్యమైన సేవలందించాలి

విద్యార్థికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ఎంపీహెచ్‌డబ్ల్యూ, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లు రోగులకు కచ్చిత, నాణ్యమైన సేవలందించాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అప్రెంటిషిప్ పూర్తి చేసిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కల్పన ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ దినేష్ కుమార్, ప్రిన్సిపల్ కల్పన, సాయి ప్రతాప్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రైతన్న మీ కోసం కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన

నందలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆడపూరు గ్రామంలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ భావన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేసిన ఐదు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వివరించారు. రైతులు ఏ పంటలను పండిస్తున్నారు, దాంట్లో రైతులకు ఎలాంటి మద్దతు ధర లభిస్తుంది అన్న విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండ

రాజంపేట గ్రామీణ: కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి వివిధ రకాల రాయితీలతో కూడిన డ్రిప్ పరికరాలు, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు, పశువుల షెడ్లు, అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ బాధ్యుడు యల్లటూరి శ్రీనివాసరాజు తెలిపారు. రాజంపేట మండలం ఊటుకూరులో బుధవారం రైతన్నా... మీకోసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, శాటిలైట్ టెక్నాలజీ ద్వారా పంటల పర్యవేక్షణ, భూముల నమోదు సమస్యలు ఇలా రైతులకు సంబంధించిన అంశాలను ప్రజలకు వివరించారు. మండల వ్యవసాయాధికారి నాగలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిరీష, రాజేశ్వరి, పద్మ, గ్రామ సచివాలయం సిబ్బంది అచ్యుత్, పార్టీ నేతలు వెంకటసుబ్బయ్య, వెంకటరమణ, రాజశేఖర్, వెంకటేష్, వేణుగోపాల్‌రాజు, సమ్మెట సుబ్బరాజు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న యల్లటూరి శ్రీనివాసరాజు, జన సైనికులు

లక్కిరెడ్డిపల్లె: రైతు సంక్షేమమే తెదేపా లక్ష్యమని ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్ తెలిపారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లె పంచాయతీ దళితవాడలో ప్రభుత్వం అందజేసిన పథకాలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రైతాంగానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ రూపేష్ కృష్ణ, అహ్మద్ అలీ, పెద్దపల్లి బాబు, మస్తాన్, ముబారక్ పాల్గొన్నారు.

పౌరులకు రాజ్యాంగమే మార్గదర్శి

రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్వో మధుసూదన్‌రావు, వేదికపై జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజాస్వామ్యంలో పౌరులకు మార్గదర్శి భారత రాజ్యాంగమని సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలోని పీఠికను ప్రతి ఒక్కరు చదివి అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. 1949 నవంబరు 26న ప్రజల అందరి తరపున రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా చదివి అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. దేశంలోని సంస్కృతి, భాషలు, ఇతర వైవిధ్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని తయారు చేసుకున్న ఘనత భారతదేశానికి దక్కిందని ఆయన తెలియజేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు రాజ్యాంగ పీఠికను చదువుతూ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయచోటి: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత భారత రాజ్యాంగానికి దక్కిందని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టరు బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగం కేవలం గ్రంథం కాదని 130 కోట్ల మంది భారతీయు ఆత్మ అని ఆయన ఉద్ఘాటించారు. రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలందరికి సమాన హక్కులు సంక్రమించాయన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

TO LET

COMMERCIAL

ITI సర్కిల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద పార్క్ దగ్గర BNR రైస్ మిల్ ప్రక్కన 7400 SFT గల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. సెల్: 9848277001, 9110593250.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో చమర్తి జగన్మోహన్‌రాజు, నాయకులు

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండ

పాలిమేరపల్లి (సుండుపల్లి): దళితవాడల అభివృద్ధికి తెదేపా ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా రాజంపేట అసెంబ్లీ కన్వీనరు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. యర్రగుట్ట హరిజనవాడలో బుధవారం శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తిభావం మంచి నడవడికకు, జీవనానికి దోహదం చేస్తుందన్నారు. భాజపా నాయకులు మహేశ్వరరాజు, తెదేపా నాయకులు ఎం.శివరాం నాయుడు, జి.మోహన్‌బాబు పాల్గొన్నారు.

ల్యాబ్‌లతో బోధనలో విప్లవం

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు పాల్ ల్యాబ్‌లు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. రాయచోటిలోని డైట్ పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు ఒక రోజు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు ట్యాబులు పంపిణీ చేశామన్నారు. అకడమిక్ అధికారి అసదుల్లా, డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మాట్లాడుతున్న సీఐ శంకర మల్లయ్య

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళ పోలీసు స్టేషన్ సీఐ శంకర మల్లయ్య తెలిపారు. పట్టణంలోని నేతాజీ కూడలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే వీడియో కాల్స్, లోన్ యాప్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బాల్య వివాహాలు, పోక్సో చట్టంపై వివరించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసుల సహాయం కోసం 112 సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన తెలియజేశారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రైల్వేకోడూరు : రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యాన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

రాజంపేట మండలం బోయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్న విద్యార్థులు

దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపమే రాజ్యాంగం అని దానిని రచించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారతీయుల గుండెల్లో చిరస్మరణీయులని వక్తలు, అధికారులు, దళిత సంఘాల నేతలు కొనియాడారు. బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. పౌరులు, పాలకులు, పాలనా యంత్రాంగం పాటించాల్సిన అత్యున్నత చట్టంగా రాజ్యాంగాన్ని పేర్కొంటారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబరు 26వ తేదీని జాతీయ రాజ్యాంగ దినోత్సవంగా ఏటా నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్న వారిని గౌరవించడం, రాజ్యాంగ సూత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం రాజ్యాంగాన్ని అనుసరిస్తామని అందరితో ప్రమాణం చేయించారు. **- న్యూస్‌టుడే, క్లస్టర్ బృందం**

రాజంపేట పట్టణం మన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో భరతమాత వేషధారణలో విద్యార్థిని

సంబేపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

పురాతన ఆలయాల గుర్తింపు

నూలివీడు (గాలివీడు), న్యూస్‌టుడే: మండలంలోని పురాతన ఆలయాల రిజిస్ట్రేషన్, పబ్లికేషన్‌పై చర్యలు తీసుకుంటామని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టరు శివయ్య తెలిపారు. మండలంలోని బుధవారం ఆయన పర్యటించారు. నూలివీడులోని దేవరకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, అరవీడులోని ధనకొండ గంగమ్మ దేవాలయాలను సందర్శించారు. 17 గ్రామాల్లో ఆలయాలను గుర్తిస్తామన్నారు. ఆలయాల స్థితి గతులు, పర్యవేక్షణ, అర్చకులు, పూజా కార్యక్రమాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆలయాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఆలయాల పూర్వ వైభవానికి సహకరించాలని ఆయన కోరారు.











(c) eenadu

సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి మహోత్సవం

కొరిశపాడు మండలం కృష్ణంరాజువారిపాలెంలో బుధవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవం నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవంలో కలశాలు, కావడుల ఊరేగింపు చేపట్టారు. 46 అడుగుల స్వామి ఏకశిల విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. – న్యూస్‌టుడే, మేదరమెట్ల

జాతీయ సమగ్రతకు రాజ్యాంగం రక్ష

బాపట్ల, న్యూస్‌టుడే: రాజ్యాంగం జాతీయ ఐక్యత, సమగ్రతకు రక్షణ కల్పిస్తోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని కలెక్టరేట్లో బుధవారం నిర్వహించారు. అధికారులు, విద్యార్థులతో రాజ్యాంగ పీఠికపై కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని నడపడానికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు రాజ్యాంగం ఎంతో కీలకమన్నారు. డీఈవో పురుషోత్తం, జిల్లా సైన్స్ అధికారి సాధిక్ పాల్గొన్నారు. ● ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలు గౌరవించి దేశాభివృద్ధికి కృషి చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలు వేసి ఎస్పీ, పోలీసు అధికారులు నివాళి అర్పించారు. డీఎస్పీలు విజయసారథి, జగదీష్ నాయక్, శ్రీనివాసరావు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

రహదారుణాలు

న్యూస్‌టుడే, అప్పికట్ల, కంకటపాలెం (బాపట్ల) బాపట్ల వెస్ట్

మొంథా తుపానుకు జిల్లాలో ఆర్అండ్‌బీ రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు కుంగి, కోతకు గురై గోతులు పడి ప్రమాదకరంగా మారాయి. రాకపోకలకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని అంటున్నారు.

బాపట్ల మండలం జమ్ములపాలెం - నరసాయపాలెం రహదారి అధ్వానంగా ఉంది. మూడు కి.మీ. మేర కుంగిపోయింది. తారు లేచిపోయి మెటల్ బయటపడింది. ప్రయాణంలో వాహనదారుల ఒళ్లు హూనమవుతోంది. ఇక రాత్రి వేళ రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంది. ప్రాణాలకే ముప్పు పొంచి ఉంది. జమ్ములపాలెం వాసులు కంకటపాలెం మీదుగా చుట్టూ తిరిగి నరసాయపాలెం వెళ్తున్నారు.

● పిట్టలవానిపాలెం మండలం చందోలు నుంచి ఇంటూరు, ప్యాపర్రు మీదుగా తెనాలి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో ప్రయాణమంటే వాహనదారులు భయపడుతున్నారు. మార్గం సగం కుంగి ప్రమాదకరంగా ఉంది. ఏ మాత్రం అజాగ్రత్తగా నడిపినా పక్కనున్న కాలువలో పడిపోవడం ఖాయం. బాపట్ల నుంచి పాండురంగాపురం, కొత్త ఓడరేవుకు వెళ్లే బీచ్ రోడ్డుకు మెటల్ వేసి తాత్కాలికంగా గోతులు పూడ్చినా సమస్య అలాగే ఉంది. మూలపాలెం- జిల్లెళ్లమూడి దారి గోతులమయంగా మారడంతో వాహనాల రాకపోకలు తగ్గిపోయాయి. ఇంకొల్లు - పర్చూరు రోడ్డు అధ్వానంగా ఉంది. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదు.

చందోలు - తెనాలి రోడ్డు దుస్థితి

● ఈ విషయమై ఆర్అండ్‌బీ డీఈ అరుణ మాట్లాడుతూ ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించామని.. అనుమతులు, నిధులు మంజూరు చేయగానే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.

శాశ్వత మరమ్మతులకు రూ.135 కోట్లు అవసరం

వైకాపా ఐదేళ్ల పాలనలో జిల్లాలోని రోడ్లు రూపురేఖలు కోల్పోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ. 70 కోట్లు ఖర్చుచేసి మరమ్మతులు చేశారు. మొంథా తుపానుతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. 389.13 కి.మీ. పొడవున రహదారులు దెబ్బతిన్నాయి. శాశ్వత మరమ్మతులకు రూ. 139 కోట్లు కావాల్సి ఉంది. ప్రభుత్వం నిధులు కేటాయిస్తేనే రోడ్ల పరిస్థితి మారుతుంది.

2 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తాం

చుండూరు, వేమూరు, కొల్లూరు, న్యూస్‌టుడే: జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. చుండూరు మండలం వలివేరు, వేమూరు మండలం జంపని, కొల్లూరులోని ఆర్ఎస్‌కేల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణ తీరుపై ఆరాతీశారు. వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో తేమ శాతం ఎంత ఉన్నా మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. స్పందించిన కలెక్టర్ మిల్లర్లతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. జిల్లాలో 167 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైస్ మిల్లుల యజమానులు రూ.26.7 కోట్ల బ్యాంకు గ్యారెంటీ ఇచ్చినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలులో సమస్యలుంటే సంబంధిత డీటీకి, వీఆర్వో, వీపీఏలకు తెలియజేయాలని సూచించారు. ఏడీఏ లక్ష్మి, తహసీల్దార్లు నాగరాజారావు, సుశీల, శ్రీనివాసరావు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

జంపనిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

టాస్క్‌ఫోర్స్ కమిటీల ఏర్పాటు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రైతుల నుంచి ధాన్యం సేకరణపై మూడు డివిజన్ల ఆర్డీవోల నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను కలెక్టర్ వినోద్‌కుమార్ బుధవారం ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా తూనికలు, కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ, విద్యుత్తు శాఖ ఈఈ, జీఎస్టీ సహాయ కమిషనర్, సీఎస్‌డీటీలను నియమించారు. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ లవన్న నేతృత్వంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు. సభ్యులుగా పౌరసరఫరాల సంస్థ సాంకేతిక విభాగం ఏఎం, వ్యవసాయ శాఖ బాపట్ల ఏడీఏలను నియమించారు. వీరు రైస్‌మిల్లులు, ఆర్ఎస్‌కేలలో తనిఖీలు చేసి ధాన్యం సేకరణ సజావుగా సాగేలా పర్యవేక్షణ చేయనున్నారు. ☛ పట్టణంలోని వెంకట నాగసాయి ట్రేడర్స్‌ను ఆర్డీవో నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ బృందం బుధవారం తనిఖీ చేసింది. రైస్‌మిల్లును పరిశీలించి ధాన్యం, బియ్యం నిల్వల దస్త్రాలు చూసి వివరాలు సేకరించారు. ఆన్‌లైన్లో కేటాయించిన ధాన్యాన్ని వెంటనే మర ఆడించాలని మిల్లర్‌కు సూచించారు. తహసీల్దారు సలీమా, విద్యుత్తు శాఖ ఏడీ శ్రీనివాస్, సీఎస్‌డీటీ ఫణికుమార్, అగ్నిమాపక శాఖాధికారి సిద్ధార్థ పాల్గొన్నారు.

సేకరణ వేగవంతం

ఈనాడు స్పందన

బాపట్ల, వేమూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో కదలిక వచ్చింది. మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు(బీజీ) సమర్పించక సేకరణ నత్తనడకన సాగుతున్న తీరుపై 'వ్యాపారులకే ధాన్యం' శీర్షికన 'ఈనాడు'లో మంగళవారం ప్రచురితమైన కథనానికి కలెక్టర్ వినోద్‌కుమార్, జేసీ భావన స్పందించారు. బీజీలు తక్షణమే సమర్పించాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం నూర్పిడులు ఎక్కువగా జరుగుతున్న వేమూరు నియోజకవర్గ పరిధిలోని 25 రైతు సేవా కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతమైంది. వెయ్యి మెట్రిక్ టన్నుల వరకు సేకరించారు.

డీఎంగా శ్రీలక్ష్మి.. జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి పూర్తిస్థాయి డీఎంను నియమించాలని పౌరసరఫరాల కమిషనర్‌ను కలెక్టర్ కోరారు. తాడేపల్లిలోని పౌరసరఫరాల రాష్ట్ర కార్యాలయంలో పని చేస్తున్న అధికారిణి శ్రీలక్ష్మిని బాపట్ల డీఎంగా బుధవారం నియమించారు. ఆమె గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు.

అతివకు ఆరోగ్యమస్తు!

పిట్టలవానిపాలెం, కర్లపాలెం, న్యూస్‌టుడే

ఇంటి నిర్వహణ తీరిక లేని పనులతో మహిళలు సతమతమవుతుంటారు. చాలామంది వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో వ్యాధుల బారినపడుతున్నారు. అతివల సంక్షేమానికి వివిధ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. హెల్త్ పాయింట్ పర్సన్ల(హెచ్‌పీపీ)ను నియమించి క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా సన్నాహాలు చేస్తోంది.

2016లో తెదేపా ప్రభుత్వం వెలుగు పథకంలో భాగంగా మహిళల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి నియమించిన హెల్త్ రిసోర్స్ పర్సన్లు విశేషసేవలందించారు. వైకాపా పాలనలో వారిని తొలగించారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా హెచ్‌పీపీల నియామకానికి చర్యలు చేపట్టింది. మహిళా సంఘాల సభ్యుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గ్రామ సంఘానికో హెల్త్ పాయింట్ పర్సన్ నియామకానికి ఆదేశాలొచ్చినట్లు పీవీపాలెం ఏపీఎం చిన్నయ్య తెలిపారు.

హెల్త్ పాయింట్ పర్సన్ల నియామకానికి సన్నాహాలు

మహిళా సంఘాలు	30,538
సభ్యుల సంఖ్య	3,05,682
గ్రామ సంఘాలు	1,039

శత శాతానికి సంకల్పం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 50 రోజుల ప్రణాళిక

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సంకల్ప్-2026 పేరుతో 50 రోజుల ప్రణాళిక అమల్లోకి తెచ్చింది. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల్ని గుర్తించి వారికి కేర్ టేకర్లను నియమిస్తున్నారు. ప్రత్యేక పరీక్షల నిర్వహణతో వీరిని ఉత్తమంగా తీర్చిదిద్దనున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఉచిత పాఠ్య, రాత పుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఏప్రిల్ నెలలోనే నెల రోజులపాటు ద్వితీయ ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ఇలా విద్యార్థుల ఉత్తీర్ణత పెంపునకు ఆరంభం నుంచే ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

జూనియర్ కళాశాలలు 15

విద్యార్థుల సంఖ్య ప్రథమ: 1378

ద్వితీయ: 1397

ప్రత్యేక తరగతిలో రేపల్లె ఇంటర్ విద్యార్థులు

ప్రత్యేక కార్యక్రమాలు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రోజూ ఉదయం 9.10 నుంచి మధ్యాహ్నం 12.40 గంటల వరకు అపరిష్కృత పాఠ్యాంశాలు బోధిస్తారు. మధ్యాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రివిజన్, ఇతర పరీక్షలు నిర్వహిస్తారు. డిసెంబరు 15 నుంచి 20 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. డిసెంబరు 22 నుంచి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తారు. విద్యార్థులను ఏ, బీ, సీ గ్రేడ్లుగా విభజించి.. సీ గ్రేడ్ వారిపై ప్రత్యేక దృష్టి పెడతారు. వారి సామర్థ్యాలను పరీక్షించి ఎందులో తక్కువ మార్కులు వస్తున్నాయో పరిశీలించి.. ఎక్కువ మార్కులు సాధించేలా కృషి చేస్తారు.

➺ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంరక్షకులను నియమిస్తామని డీఐవో జుబేర్ తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు అధ్యయన పుస్తకాలు అందజేశామన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు.

జిల్లా గిరిజన సంక్షేమాధికారి ప్రకాశరావు సస్పెన్షన్

బాపట్ల, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని జిల్లా గిరిజన సంక్షేమాధికారి ప్రకాశరావుపై ఆ శాఖ ఉన్నతాధికారులు బుధవారం వేటు వేశారు. కలెక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించిన గిరిజనుల ప్రత్యేక గ్రీవెన్స్, సమీక్ష సమావేశాలకు ప్రకాశరావు సకాలంలో హాజరుకాలేదు. ఈ క్రమంలో కలెక్టర్ మెమో ఇచ్చారు. పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు అంతర్గత విచారణ జరపగా ఆయన పనితీరు సరిగా లేదని తేలింది. విచారణ నివేదికను గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకుడికి పంపించారు. దీంతో ప్రకాశరావును సస్పెండ్ చేశారు.

సత్తెనపల్లి పట్టణంలోని ఓ ఔషధ దుకాణంలో గుమస్తాగా పనిచేసే యువకుడు అత్యాశకు పోయాడు. బ్యాంకు ఖాతా ఇస్తే లావాదేవీలకు 10 శాతం కమీషన్ పొందవచ్చని ఆశపడ్డాడు. తీరా అతడి బ్యాంకు ఖాతాను సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలు వినియోగించాయి.

బాపట్లకు చెందిన యువకుడు లావాదేవీల్లో కమీషన్‌కు ఆశపడి తన బ్యాంకు ఖాతా ఇచ్చాడు. తనకు కమీషన్ అందిన లావాదేవీ వరకే ఆ యువకుడికి తెలుసు. ఆ తరువాత బ్యాంకు ఖాతాకు సంబంధించి అన్ని వివరాలు తీసుకుని సైబర్ నేరగాళ్లు రూ.కోట్ల లావాదేవీలు నిర్వహించారు.

వివరాలు ఇవ్వొద్దు.. కష్టాలు తెచ్చుకోవద్దు!

సామాన్యుల బ్యాంకు ఖాతాలతో సైబర్ నేరాలు

బాపట్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే

మీ బ్యాంకు ఖాతా నుంచి రూ.25 లక్షలు వేరే ఖాతాకు జమ చేసుకుంటాం.. అందుకు ప్రతిఫలంగా 10 శాతం కమీషన్ ఇస్తామంటే.. ఉత్తినే లక్షల సొమ్ము వస్తుందని.. ఖాతా ఇస్తే పోలా అని కొందరు తప్పులో కాలేస్తున్నారు. చైనాతో పాటు వివిధ దేశాల సైబర్ ముఠాల పన్నాగానికి సామాన్యులు చిక్కుతున్నారు. అత్యాశకు పోయి బ్యాంకు ఖాతాలు సైబర్ నేరస్థులకు అప్పగించి కటకటాలు లెక్కిస్తున్నారు.

చైనాతోపాటు వివిధ దేశాల సైబర్ ముఠాలు

దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలకు సంబంధించిన కీలక ఆధారాలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి దొరికాయి. సత్తెనపల్లికి చెందిన యువకుడు, ఇద్దరు నేపాలీలు మరికొందరు ముఠాగా ఏర్పడి సామాన్యులతో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నట్లు నిఘా అధికారులు గుర్తించారు. సైబర్ నేరగాళ్లు ఆ ఖాతాల్ని మోసాలకు వినియోగిస్తున్నారు. సాఫ్ట్‌వేర్, కాల్‌సెంటర్లలో ఉద్యోగాల పేరుతో కాంబోడియాకు చెందిన ముఠాలు మోసగిస్తున్నాయి. గతంలో కరెంట్ ఖాతాల ద్వారా పెద్దమొత్తంలో నగదు లావాదేవీలు జరిపి ప్రస్తుతం స్తబ్దుగా ఉంచిన వారిపై కూడా సైబర్ నేరగాళ్లు దృష్టిపెట్టి వారిని మభ్యపెడుతున్నారు.

■ వివిధ వర్గాల ప్రజల్ని డిజిటల్, మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్టులంటూ సైబర్ నేరగాళ్లు భయపెట్టి, మభ్యపెట్టి, మాటల్లో దింపి రూ. లక్షలు, కోట్లు ఇలాంటి ఖాతాలకు (మ్యూల్) మళ్లిస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే సామాన్యుల్నే బలిపశువుల్ని చేసేలా సైబర్ నేరగాళ్ల వ్యూహం ఉంటుంది. అది తెలియక కమీషన్‌కు కక్కుర్తి పడి ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కమీషన్ ఆశ చూపించి వివిధ దేశాల ముఠాలు సైబర్ నేరాలకు పాల్పడుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బ్యాంకు లావాదేవీల విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని పోలీసు అధికారులు, సైబర్ భద్రత విభాగం నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం: ఎస్పీ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో 25 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ, పోలీసు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నామ్, ఎన్‌హెచ్ 216ఏ, ఎన్‌హెచ్ 16లపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. అర్ధరాత్రి నుంచి వేకువజాము వరకు 'ఫేస్ వాష్ అండ్ గో' కార్యక్రమం నిర్వహించాలన్నారు. డీటీవో పరంధామ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ ప్రసాద్, డీఎస్పీలు రామాంజనేయులు, శ్రీనివాసరావు, మోయిన్, జగదీష్ నాయక్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తున్న ఛైర్‌పర్సన్ హెని క్రిస్టినా

ప్రతిపాదనలు పట్టవా?

స్థాయీ సంఘ సమావేశాల్లో జడ్పీటీసీ సభ్యుల అసంతృప్తి

గుంటూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై జిల్లాపరిషత్తు స్థాయీ సంఘ సమావేశాలో వాడీవేడిగా చర్చలు నడిచాయి. బుధవారం గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. సభ్యులు పలు అంశాలను ప్రస్తావిస్తూ తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.

❖ ఒకటో కమిటీ ప్రణాళిక, ఆర్థిక స్థాయీ సంఘ సభ్యులు పదముత్తం చిట్టిబాబు, కాట్రగడ్డ మస్తాన్‌రావు, కందుల సిద్ధయ్య, ఈడ్పుగంటి కరుణకుమారి హాజరయ్యారు. అజెండాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్‌పర్సన్‌తో పాటు పలువురు సభ్యులు ప్రతిపాదించిన పనులను, ఛైర్‌పర్సన్ ముందస్తుగా ఆమోదించిన పనులను ర్యాటిఫికేషన్ చేయగా.. వీటిని ఆమోదించడానికి చిట్టిబాబు, మస్తాన్‌రావు అభ్యంతరం చెప్పారు. జడ్పీటీసీల ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఎమ్మెల్యేల సూచనలకే ప్రాధాన్యం ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అందరి ప్రతిపాదనలనూ పరిగణనలోకి తీసుకున్నామని క్రిస్టినా బదులిచ్చారు. ఛైర్‌పర్సన్ ఆమోదించిన పనులనే అజెండాలో పెట్టామని సీఈవో జ్యోతిబసు చెప్పడంతో కొద్దిసేపు వాడీవేడిగా చర్చ జరిగింది. మస్తాన్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలకు 80 శాతం, జడ్పీటీసీలకు 20 శాతం పనులు కేటాయిస్తేనే అజెండాను ఆమోదిస్తామని, లేకుంటే తిరస్కరిస్తామన్నారు. వాటిని తిరస్కరిస్తూ డిసెంట్ నోటీసు ఇవ్వడంతో సమావేశాన్ని ముగించారు.

❖ సంవత్సరాలుగా పనుల కోసం లేఖలు ఇచ్చినా పట్టించుకోలేదని 7వ కమిటీ సమావేశంలో సభ్యులు జువ్వెనబోయిన వెంకట శివయ్య, షేక్ గుల్జార్‌బేగం వాకౌట్ చేశారు. కొద్దిసేపటికి నగరం జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి హాజరయ్యారు. సభ్యులు లేకపోయినా అధికారులతోనే స్థాయీ సంఘ సమావేశం నిర్వహించడం గమనార్హం.



(c) eenadu

మిల్లర్లు పూచీకత్తు సమర్పించాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: రైస్ మిల్లర్లు బ్యాంకు పూచీకత్తు తక్షణమే సమర్పించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. జిల్లాలో ధాన్యం సేకరణపై పౌరసరఫరాల అధికారులు, తహసీల్దార్లతో కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం సేకరణకు రూ.200 కోట్ల బ్యాంకు పూచీకత్తు మిల్లర్లు సమర్పించాలన్నారు. ప్రతి మిల్లులో తేమ యంత్రాలు విధిగా ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు చిత్తశుద్ధితో సరిగ్గా పని చేయాలని సున్నితంగా హెచ్చరించారు. ధాన్యం సేకరణలో పురోగతి లేకపోతే సహించేది లేదన్నారు. మరింత చురుగ్గా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. డీఎస్‌వో జమీర్‌బాషా, డీఎం శివపార్వతి, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మి, చంద్రశేఖర్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రాజ్యాంగం ఆమోదంతోనే స్వేచ్ఛాయుత జీవితం

విద్యార్థికి జ్ఞాపిక అందజేస్తున్న డీఐఈవో జుబేర్

చీరాల అర్బన్,: భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజు నుంచి అందరం స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జీకే జుబేర్ అన్నారు. ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకను పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించగా విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానాచార్యురాలు మధు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు కార్డులో చిరునామా మార్చుకోవచ్చు ఇలా..

న్యూస్‌టుడే, బేతపూడి, నేతాజీనగర్ (రేపల్లె అర్బన్), పిట్టలవానిపాలెం

సాధారణంగా చాలా మంది ఓటరు కార్డు ఎన్నికల సమయంలోనే ఉపయోగపడుతుందని అనుకుంటారు. కానీ దానిని వ్యక్తిగత గుర్తింపు కార్డుగా వినియోగించుకోవచ్చు. అలాగే పట్టణాల్లో అద్దెకు ఉండేవారు తరచూ ఇళ్లు మారుతుంటారు. ఇలాంటి వారు ఆ కార్డులో చిరునామా మార్చుకోవాల్సి ఉంటుంది. గుర్తింపు కార్డుగా దాని ప్రాధాన్యం తెలిసిన వారు అప్‌డేట్ చేసుకుంటారు. అందులోని చిరునామా (ఫారం-8)ని మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఒకప్పుడు ఎన్నికల సంఘం నిర్ణీత సమయాల్లో మాత్రమే అనుమతిచ్చేది. తాజాగా ఆన్‌లైన్లో (ఓటర్స్ సర్వీస్ పోర్టల్) ద్వారా ఎప్పుడైనా మార్చుకునే వెసులుబాటు కల్పించింది.

ఓటరు కార్డు

పేరులో స్వల్పంగా తేడా ఉన్నా

ఆన్‌లైన్లో ఓటరు కార్డు చిరునామా మార్చుకునేందుకు ఆధార్, పాస్‌పోర్ట్, పాన్‌కార్డ్ తదితర గుర్తింపు కార్డులను అనుమతిస్తారు. ఆధార్ కార్డులో పేరు ఎలా ఉందో అలాగే ఓటరు కార్డులోనూ ఉండాలి. చిన్నపాటి మార్పు ఉన్నా రిజెక్ట్ అవుతుంది. ఒక యువకుడి పేరు ఆధార్‌లో అశోక్‌కుమార్ అని ఉంది. కానీ ఓటరు కార్డులో అశోక్ కుమార్ అని పేరులో ఖాళీ ఉంది. ఆన్‌లైన్లో ఫారం-8 దరఖాస్తు మొత్తం పూర్తి చేసిన తరువాత చివరిలో ఓటీపీ వెరిఫికేషన్ ఈ-సైన్ చేయాల్సి ఉంది. దాన్ని క్లిక్ చేయగానే పేరులో మార్పు ఉందని దరఖాస్తు రిజెక్ట్ అవుతుంది. అదేవిధంగా పేరులో స్పెల్లింగ్ తప్పులతో ఒక్క అక్షరం తేడా ఉన్నా రిజెక్ట్ అవుతుంది. ఆన్‌లైన్లో దరఖాస్తు పూర్తి చేసే ముందే ఆధార్, ఓటరు కార్డులో పేర్లు ఒకేలా ఉండాలని సూచన వస్తుంది. పేరులో తేడా ఉంటే ముందే సరిచేసుకుని తరువాత చిరునామా మార్చుకోవాలని చెబుతోంది. పేరులో తేడా ఉన్నవారు బీఎల్వోని సంప్రదించాలి.

ఆన్‌లైన్లోనే చేసుకోవాలి

రెండు కార్డుల్లోనూ పేర్లు ఒకేలా ఉన్న వారి వివరాలను ఆన్‌లైన్లో మార్చుకోవచ్చు. దరఖాస్తు రిజెక్ట్ అయిన వారు వెంటనే స్థానిక బూత్ లెవెల్ అధికారిని సంప్రదించాలి. వారు తమ ప్రాంత సచివాలయంలో ఉన్న బీఎల్వోని సంప్రదించి చిరునామా మార్పుకు తగిన పత్రాలు ఇస్తే ఆన్‌లైన్లో దరఖాస్తు పూరించి చిరునామా మారుస్తారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ జరుగుతోంది. ఆన్‌లైన్లో చిరునామా మార్చుకోవాలంటే ఇప్పుడే దరఖాస్తు చేసుకుంటే సదరు ఓటరు కార్డులో చిరునామా మారుతుంది. కార్డును డౌన్‌లోడ్ చేసుకుంటే గుర్తింపు కార్డుగా ఉపయోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

సైక్లింగ్ జాతీయ పోటీలకు ఎంపిక

దేవప్రసన్నకుమార్

శశికుమార్

నరసరావుపేట క్రీడలు: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో అండర్-16, 18 విభాగాల్లో నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-18 నుంచి జక్కుల దేవ ప్రసన్నకుమార్, అండర్-16 నుంచి ముక్కుర శశికుమార్ డిసెంబరు 2 నుంచి ఒడిశాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరిని కళాశాల డైరెక్టర్లు మద్దుల నరేష్‌కుమార్, కోటేశ్వరరావు, శేషగిరిరావు, రాజారావు, శ్రీకాంత్, పీడీ సురేష్ అభినందించారు.

జాతీయ పోటీల్లో విద్యార్థికి బంగారు పతకం

పతకాన్ని, ధ్రువ పత్రాన్ని ప్రిన్సిపల్ నుంచి అందుకుంటున్న హితేష్

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: ఒంగోలులో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఇసుకదర్శి గ్రామానికి చెందిన కర్పూరపు హితేష్ ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు కరాటే శిక్షకుడు డి.వెంకటేష్ బుధవారం తెలిపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఏడో తరగతి చదువుతున్న హితేష్ జాతీయస్థాయి పోటీల్లో రెండు సార్లు పాల్గొని పతకాలు సాధించారని చెప్పారు. పతకాన్ని, మెరిట్ సర్టిఫికేట్‌ను విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ నుంచి అందుకున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు అనిల్‌కుమార్, శివపార్వతి, పతకం సాధించిన విద్యార్థిని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

జిమ్నాస్టిక్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపిక

విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఈపూరుపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల మండలం ఈపూరుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం.చరణ్, సాహిత్, మహేంద్రప్రసాద్, షాహిద్, రేహాన్ రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారావు తెలిపారు. ఈనెల 25న ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి పాఠశాల ఆటల పోటీల్లో విద్యార్థులు రాణించారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో కాకినాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన సభలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

వాతావరణ మార్పు.. మొక్కజొన్న రైతుల్లో ఆందోళన

కుంకుపాడు కల్లాల్లో ఆరబెట్టిన మొక్కజొన్నలు

అద్దంకి, న్యూస్‌టుడే: మొక్కజొన్నకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర రూ.2,400. అయితే బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం కేవలం రూ.1,800కు కొనుగోలు చేస్తున్నారు. ఓవైపు ఆకాశం మేఘావృతమై ఉన్న నేపథ్యంలో మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. నెల క్రితం సంభవించిన మొంథా తుపాను ప్రభావంతో కొంత పంట దెబ్బతింది. మరో తుపాను బారిన పడకుండా ఉండేందుకు రైతులు కల్లాల్లోని మొక్కజొన్నలు ఆరబెట్టుకుని బస్తాల్లోకి ఎత్తుతున్నారు. అద్దంకి మండలంలో సుమారు ఎనిమిది వేల టన్నుల మొక్కజొన్నలు ఉండగా ఇప్పటికే రెండువేల టన్నుల మొక్కజొన్నల్ని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్నల్ని కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయాధికారి కె.వెంకటకృష్ణను వివరణ కోరగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

శింగరకొండలో కేంద్ర మాజీ మంత్రి ప్రత్యేక పూజలు

శింగరకొండ వద్ద తితిదే సభ్యురాలు పనబాక లక్ష్మితో ట్రస్టీలు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కేంద్ర మాజీ మంత్రి, తితిదే సభ్యురాలు పనబాక లక్ష్మి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఆమెకు పాలకమండలి సభ్యులు స్వాగతం పలికారు. గర్భాలయంలో పూజల అనంతరం అర్చకులు ఆశీర్వదించారు. స్వామి వారి చిత్రపటం అందజేశారు. ట్రస్టీలు నూతి ప్రసాద్, పద్మజ, ధూళిపాళ్ల వెంకటరత్నం, నాగమ్మ, బత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టాలి

రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లు అందిస్తున్న సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఏవో ఫరూక్

ఆరేపల్లి(చెరుకుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టటం ద్వారా భూముల్లో సారాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ తెలిపారు. బుధవారం ఆరేపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం వరిపంట కోత దశలో ఉన్నందున, రబీలో అంతర పంటలుగా సజ్జ,జొన్న, అలసందలు, ఆవాలు సాగు చేయటం ద్వారా కలుపు నివారించుకోవచ్చని చెప్పారు. ఘన, ద్రవ జీవామృతాలు వాడటం ద్వారా భూముల్లో వానపాములు, సేంద్రీయ కర్బన శాతం పెరిగి భూమి సారం పెరుగుతుందని తెలిపారు. ఏవో ఫరూక్ పాల్గొన్నారు.

తెగుళ్లను తట్టుకొనే రకాలు ఎంచుకోండి

రైతులకు విత్తన శుద్ధి మందు అందజేస్తున్న వ్యవసాయాధికారులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రబీలో మినుము సాగు చేసే రైతులు పల్లాకు తెగులు తట్టుకొనే ఎల్బీజీ 904, ఎల్బీజీ 932 రకాలను ఎంపిక చేసుకోవాలని, తద్వారా తెగుళ్ల నుంచి రక్షణ పొంది మంచి దిగుబడులు సాధించే వీలుంటుందని ప్రకృతి వ్యవసాయశాఖ డీపీఎం సయ్యద్ అక్తర్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరేపల్లి గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రబీలో అపరాలు సాగుచేసే రైతులు అంతరపంటగా ఆవాలు, అలసందలు తదితర పంటలు సాగుచేయటం ద్వారా కలుపు నివారణతోపాటు పురుగు వ్యాప్తి తగ్గుతుందన్నారు. తెగుళ్ల నివారణకు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వంటివి వాడటం వల్ల భూమిలో వానపాములు వృద్ధి చెంది సేంద్రియ కర్బనం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఏవో ఫారుక్ మాట్లాడుతూ మినుము చిరు సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంతో అనారోగ్యం

చీరాల అర్బన్: మత్తుపదార్థాలు వినియోగంతో అనారోగ్య సమస్యలు వస్తాయని జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టరు జె.విజయలక్ష్మి అన్నారు. పట్టణంలోని ఎస్ఆర్‌డీఆర్ అండ్ ఎస్‌వీపీ కల్యాణ మండపంలో ది చీరాల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, ఈగల్ టీం ఆధ్వర్యంలో బుధవారం నార్కోటిక్ డ్రగ్స్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.పూర్ణప్రసాద్, కేవీ చెంచయ్య, కోశాధికారి సురేష్‌బాబు, మందుల వ్యాపారులు పాల్గొన్నారు.

సమస్యను వివరించి.. రైతుకు నచ్చజెప్పి

ఫలించిన వ్యవసాయశాఖ అధికారుల ముందుచూపు

రైతు దున్నించిన నల్లబర్లీ పొగాకు పైరు

పర్చూరు, న్యూస్‌టుడే : రైతులు ఎక్కడా నష్టపోకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేసింది. ముఖ్యంగా నల్లబర్లీ పొగాకు రైతులు మరోసారి ఆ సాగు చేపట్టరాదంటూ గ్రామాల్లోనూ ప్రచారాలు చేపట్టారు. రెండ్రోజుల క్రితం మండలంలోని వీరన్నపాలెం గ్రామానికి చెందిన ఓ రైతు తన ఎకరం పొలంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసేందుకు అనుమతులు కావాలంటూ వ్యవసాయాధికారులను కోరారు. ఆ రైతు అప్పటికే ఎకరం పొలంలో పొగాకు సాగు చేపట్టాడు. ఇది గమనించిన మండల వ్యవసాయాధికారి కె.భాస్కరరావు ముందుచూపుతో వ్యవహరించి రైతును పిలిపించి ఇప్పటికే నల్లబర్లీ పొగాకు సాగు చేసి రైతులు పడుతున్న నష్టాన్ని పూడ్చేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మళ్లీ నల్లబర్లీ సాగు చేపడితే మరో నలుగురు రైతులు సాగు చేసే అవకాశాలు ఉన్నాయని, ఈ సమస్య ఒక్కరిది కాదని ఎంతో మంది రైతులతో ముడిపడిందని సూచించారు. దీంతో రైతు ఇటీవల తన పొలంలో సాగు చేపట్టిన నల్లబర్లీ పొగాకు పైరును దున్ని మరోసారి సాగు చేపట్టనని తెలియజేశాడు. అధికారులు, గ్రామంలోని నాయకులు చూపిన చొరవతో అటు ప్రభుత్వ ఆదేశాలు, ఇటు జిల్లా అధికారుల సూచనలు పాటించినట్లైందని పలువురు ప్రజలు తెలుపుతున్నారు.

లక్ష్య సాధనే ధ్యేయంగా అడుగేయండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, దానిని సాధించేందుకు అడుగులు వేయాలని నాబార్డు జిల్లా మేనేజర్ శరత్‌బాబు సూచించారు. గుంటూరులోని కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహంలోని 300 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్ టేబుల్స్ అందజేశారు. శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థినులు కెరీర్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రత్నమణిపాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. నిత్యం దినపత్రికలు చదవడం అలవర్చుకోవాలని సూచించారు. సమితి అధ్యక్షుడు మల్లెల హరీంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు ఉన్నత స్థానాలకు చేరుకున్నాక.. వారి ఉన్నతికి దోహదపడ్డ వసతిగృహానికి సహకారం అందించాలన్నారు. దీనివల్ల మరింత మంది యువతులకు సహాయం చేసిన వారవుతారన్నారు. ఉపాధ్యక్షుడు మాదల రత్నగిరిబాబు మాట్లాడుతూ సెల్‌ఫోన్లు తక్కువగా వినియోగిస్తూ.. పుస్తకాలు ఎక్కువగా చదువుతూ జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, కోశాధికారి కావూరి రవిచంద్ర, సంయుక్త కార్యదర్శి ఘంటా పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను కించపరిచిన వారిపై చర్యలకు డిమాండ్

వినుకొండ, న్యూస్‌టుడే: బ్రాహ్మణులను కించపరిచేలా పాటలు పాడుతున్న పల్లవోలు రమణ, జీడీ సారయ్య, నాస్తిక సమాజం సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వినుకొండ నియోజకవర్గ సేవా సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెదేపా సీనియర్ నేత పీవీ సురేష్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో అన్ని కులాలు, మతాలు ఐక్యంగా జీవనం సాగిస్తున్న తరుణంలో వారు ఈ అరాచకాలకు పాల్పడటం దారుణమన్నారు. సంప్రదాయాన్ని కించపరుస్తూ వస్త్రధారణ, గాయత్రి మాత స్వరూపంగా ధరించే జంధ్యమును అవమానించి, కులాల మధ్య చిచ్చు పెట్టడం తగదని హితవు పలికారు.

పొట్టకూటి కోసం వచ్చి.. ప్రాణాలు కోల్పోయి

సోమని పరిశ్రమలో గ్యాస్ ట్యాంకర్ పేలడంతో ఇద్దరి మృతి

పాండే

పోతురాజు

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: ఉపాధి కోసం ఊరువదిలి వచ్చిన కార్మికులిద్దరు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోగా మరో ముగ్గురు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ విషాద ఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని వెల్లంపాడు సమీపంలోని సోమని టైల్స్ పరిశ్రమలో చోటు చేసుకుంది. టైల్స్ తయారీలో ఉపయోగించే ప్రయోజనిక్ ప్రొఫెన్ యంటీ ట్యాంకులో నైట్రోజన్ సరఫరా ప్రెజర్‌ను తనిఖీ చేస్తున్న క్రమంలో బుధవారం ఉన్నట్లుండి ట్యాంకు పేలడంతో అక్కడే ఉన్న ఒడిశాకు చెందిన అరబిందా పాండే(25), చీరాలకు చెందిన పోతురాజు(31) మృతి చెందాడు. బాలాజీ, రంజన్ నాయక్, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమాచారం బయటకు రాకుండా జాగ్రత్తలు

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం బయటకు రానివ్వకుండా పరిశ్రమ అధికారులు తగుజాగ్రత్తలు తీసుకున్నారు. స్థానికులను లోనికి అనుమతించకపోగా చరవాణిలో చిత్రాలు, వీడియోలను తీయరాదని విధి నిర్వహణలోని కార్మికులకు ఆంక్షలు విధించారు. పరిశ్రమ ప్రతినిధుల తీరుతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

పురుగు మందు తాగి బాలుడు..

పర్చూరు, న్యూస్‌టుడే : మండల పరిధి నూతలపాడు గ్రామంలోని అంకమ్మ నగర్‌కు చెందిన 15ఏళ్ల బాలుడు మంగళవారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బుధవారం స్థానికులు తెలిపారు. చికిత్స నిమిత్తం బాలుడ్ని చీరాలలోని వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యసేవల నిమిత్తం గుంటూరుకు తరలించినట్లు సమాచారం. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడని, మృతదేహాన్ని స్వగ్రామం కారంచేడు మండలం ఆదిపూడికి తరలించినట్లు అక్కడి స్థానికులు తెలుపుతున్నారు. ఈ ఘటనపై పర్చూరు, కారంచేడు మండలాల్లోని పోలీస్‌స్టేషన్లలో కేసు నమోదు కాలేదని పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన ఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రెండో పట్టణ పోలీసుల కథనం ప్రకారం...బాపట్ల జిల్లా అడవి పల్లెపాలేనికి చెందిన వాసిపల్లి మోషే (25) అర్ధరాత్రి తన ఇంటి వద్ద నుంచి వాడరేవు మీదుగా బైపాస్ రోడ్డులో వెళ్తున్నాడు ఈపూరుపాలెం సమీపంలో రోడ్డు పనులు పూర్తికాకపోవడంతో దారికి అడ్డుగా స్టాపర్స్ ఉంచారు. వాటి పక్కగా వెళ్లడంతో రోడ్డుకి అనుసంధానం చేయని బ్రిడ్జిపై నుంచి కిందపడి మృతిచెందాడు. విషయం తెలియడంతో ఘటనా స్థలానికి సీఐ నాగభూషణం తన సిబ్బందితో చేరుకుని పరిశీలించారు. ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

భార్య, అత్తపై దాడి

అబ్బరాజుపాలెం(పెదకూరపాడు), న్యూస్‌టుడే: భార్య, అత్తపై దాడి చేసిన ఘటన మండలంలోని అబ్బరాజుపాలెంలో చోటు చేసుకుంది. ఎస్సై గిరిబాబు, స్థానికుల వివరాల మేరకు మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన దివ్య, అబ్బరాజుపాలెం గ్రామానికి చెందిన చిరుమామిళ్ల ఆంజనేయులు చదువుకునే సమయంలో ప్రేమించుకున్నారు. కులాలు వేరైనా కుటుంబ సభ్యుల అంగీకారంతో 2015లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. ఆంజనేయులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. పొలం అమ్మి డబ్బులు తీసుకురావాలంటూ భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో ఆమె భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నెల 23న ఆంజనేయులు పెద్దలతో మాట్లాడి కాపురాన్ని చక్కదిద్దుకుందామని భార్య, అత్తను అబ్బరాజుపాలేనికి పిలిపించాడు. ఈక్రమంలో వాదన జరిగింది. అనంతరం భార్యతోపాటు అత్తపై దాడి చేసి గాయపరిచాడు. బాధితులు చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు.

తుది దశకు వాలీబాల్ పోటీలు

రెండో రోజు విజేతలుగా నిలిచిన జట్లతో అతిథులు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. రెండో రోజు పోటీలను కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ కోమటి నాసరయ్య, శ్రీ చైతన్య కళాశాల డీన్ కృష్ణ ప్రారంభించారు. రెండో రోజు జరిగిన లీగ్ మ్యాచ్ పోటీల్లో విజేతల వివరాలను కళాశాల పీడీ ఈదర హరిబాబు వెల్లడించారు. చలపతి ఇంజినీరింగ్ కళాశాల(గుంటూరు)పై యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఆర్‌వీఆర్ (గుంటూరు)పై ధనలక్ష్మి కళాశాల, ఏపీ ఆర్‌డీసీ నాగార్జునసాగర్ జట్టుపై ఆతిథ్య కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్లు గెలుపొందాయి. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు విజయం సాధించింది.

ప్రతి పౌరుడు కర్తవ్యాలను నెరవేర్చాల్సిందే

ప్రతిజ్ఞ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అధికారులు ఉద్యోగులు

గోరంట్ల న్యూస్‌టుడే: గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, బ్యాంకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌ఛార్జి హరీష్ బేత మాట్లాడుతూ భారత రాజ్యాంగం.. సమగ్రత, స్థిరత్వం, సౌలభ్యత, నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండడం వంటి అనేక కీలక లక్షణాలను కలిగి ఉందన్నారు. ఈ విలువలను మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో కూడా అనుసరించాలన్నారు. హక్కులను వినియోగించుకునే ముందు ప్రతి పౌరుడు తన కర్తవ్యాలను నెరవేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఎం.అరుణ్‌కుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

N. లక్ష్మీ, హైకోర్ట్ అడ్వకేట్ & సైకాలజిస్ట్, హైదరాబాద్. క్రిమినల్ కేసుల నిపుణులు. ఉచిత న్యాయ సలహాల కొరకు సంప్ర: 80193 43834.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు, GNT.వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

3BHK, 3 బాత్‌రూమ్స్, 140 గజాలు, ఇండిపెండెంట్‌హౌస్ 2nd లైన్, నవభారత్‌కాలనీ, గుంటూరు బస్టాండ్‌కి 500మీటర్ దగ్గరలో. నోబ్రోకర్స్. ✆ 99489 19015.

JOBS

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED
విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.
98493 96765

WANTED
HDFC BANK కొరకు
చీరాల పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికేట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
✆7729989278

తాడికొండ X రోడ్‌లో హోటల్ రూమ్స్ & కన్వెన్షన్ హాల్ నందు లేడి రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవంకల్గిన Designer కావలెను. 9346335097.

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

AGM/RM/BM కావలెను. P.G., వివిధరంగాలలో 10సం|| అనుభవం, 45 సం||ల లోపు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూమ్‌లను kamathamjob@gmail.com కు పంపగలరు.

ఆర్ డాక్టర్ హాస్పటల్, గోరంట్ల, గుంటూరు నందు మేనేజర్, నర్సింగ్ స్టాఫ్, PRO's కావలెను. రెజ్యూమ్ వాట్సాప్. 79814 50441.

గుంటూరులోని కాంట్రాక్టర్ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ ఇంజనీర్ కావలెను. సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

అదనపు ఆదాయం కొరకు హెల్త్ & వెల్త్ ప్రొడక్ట్స్ మార్కెట్ చేయుటకు నిరుద్యోగ యువతీ/ యువకులు, ఉద్యోగస్థులు/ రిటైర్డ్ అయినవారు కావలెను. ✆: 91214 35995.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

FACULTY/ TEACHERS

WANTED: Principal To Run the School, Qul: PG+ B.Ed., need Sy. Experience, Salary: 40 to 50K, Cont: Buchi Reddy Palem Nellore (Dt.) ✆ 94401 22213.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

ఖాజీపాలెం, రేపల్లె, న్యూస్‌టుడే: ఖాజీపాలెం శ్రీ కాశీ విశ్వనాథస్వామి, మంతెనవారిపాలెం శ్రీరామలింగేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో బుధవారం విశేష పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా అభిషేకాలు, అర్చనలు చేశారు. ✦ రేపల్లె మండలం నల్లూరివారిపాలెంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేపు రేపల్లెలో మెగా ఉద్యోగమేళా

రేపల్లె అర్బన్, చెరుకుపల్లి, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 28 ఉదయం 9 గంటలకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో మెగా జాబ్‌మేళా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 17 బహుళజాతి కంపెనీల ప్రతినిధులు హాజరు కానున్నారని, పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంబీఏ పూర్తి చేసిన 18 నుంచి 30 ఏళ్ల వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలు, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోతో హాజరుకావాలని కోరారు. ఈఅవకాశాన్ని నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె 8వ వార్డులో పలుచోట్ల వీధిదీపాలు వెలగడంలేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. -నాంచారయ్య

✓ వెంటనే వెలగని దీపాలు గుర్తించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. -శ్యామ్యూల్ మున్సిపల్ ఏఈ రేపల్లె - న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

స్పందించారు.. తారు పోశారు

స్పందనకు వందనం

భట్టిప్రోలు-తెనాలి మార్గంలో స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపం ఎదుట కొద్దిరోజులుగా రహదారికి తారు రోడ్డు వేయకుండా వదిలేశారు. దీనిపై బుధవారం ఈనాడులో ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఆ ప్రాంతంలో నూతనంగా తారు పోశారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు. - న్యూస్‌టుడే, భట్టిప్రోలు

కల్లాల్లో ధాన్యం.. కళ్లల్లో దైన్యం..!

★ కేంద్రాల్లో ప్రారంభం కాని కొనుగోలు

★ మబ్బులు, సంచుల కొరతతో రైతుల ఆందోళన

కొల్లూరు, న్యూస్‌టుడే

కొల్లూరు: రహదారికి ఇరువైపులా ధాన్యం

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి పది రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఒక్క బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేయలేదు. ఆకాశంలో మబ్బులు, తుపాను హెచ్చరికలు, ధాన్యం నింపుకోవడానికి సంచుల కొరతతో కల్లాల్లో ధాన్యం పెట్టుకున్న రైతుల్లో ఆందోళన నెలకొంది. దీన్నే ఆసరాగా తీసుకుని ప్రైవేటు వ్యాపారులు ధాన్యం ధరలను దారుణంగా తగ్గించారు. ఆయన కాడికి అమ్ముకుంటుంటేనే గిట్టుబాటు కాని విక్రయాలు నిలిపేశారు. పంట కల్లాల్లో ఉంచిన రైతులు దిక్కుతోచని స్థితిలో రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్కే) చుట్టూ కొనుగోలు చేయాలని తిరుగుతున్నా ఫలితం లేదు. దీనికితోడు సంచుల కొరతతో ధాన్యం కుప్పలుగా పోసి ఎదురుచూస్తున్నారు.

ఫోన్ నంబర్లు పనిచేయక..: ఈ నెల 18న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, జిల్లా స్థాయి అధికారులు కొల్లూరు రైతు సేవ కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ రోజు నుంచి మండలంలోని అన్ని ఆర్ఎస్‌కేల ద్వారా కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని సంబంధిత అధికారులు ప్రకటించారు. అప్పటికే మండలంలోని వేలాది ఎకరాల్లో నూర్పిడి చేసిన ధాన్యం రాశులు ప్రమాణాల మేరకు (తేమ శాతం 17 లోపు) కొనుగోలు చేసేందుకు అనువుగా కల్లాల్లోనే ఉండి పోయాయి. జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన రెండు ఫోన్ నంబర్లు పని చేయక పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దళారుల మాయ

కొందరు రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 75 కిలోల ఏ గ్రేడ్ ధాన్యం బస్తాకు మద్దతు ధర రూ.1791.75, కాగా సాధారణ గ్రేడ్ ధర రూ.1776.75గా ఉంది. విధిలేని పరిస్థితుల్లో కొందరు రైతులు బస్తా ధాన్యాన్ని రూ.1400కే దళారులకు అమ్ముకుంటున్నారు. తద్వారా అమ్ముకోవడం వల్ల ఎకరాకు రూ.12,000కు పైగా నష్టపోవాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. వారం క్రితం ధాన్యాన్ని తోలేందుకు సిద్ధమైనా కొనుగోలు ఇంకా ప్రారంభించలేదని వ్యవసాయాధికారులు చెబుతుండటంతో ఆ ధాన్యాన్ని పొలంలోనే ఉంచి పట్టలు కప్పుకోవాల్సి వస్తుందని కొల్లూరు రైతు సుందర రాజబాబు తెలిపారు. ఐదు రోజుల నుంచి సంచుల కోసం ఆర్ఎస్‌కే చుట్టూ తిరుగుతున్నా లభించలేదని కొల్లూరు చెందిన రైతు తుమ్మల శ్రీనివాసరావు వాపోయారు. ★ బ్యాంకు గ్యారంటీ విషయంలో జాప్యం కారణంగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించలేదని, వెంటనే ప్రారంభిస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు. కొందరు రైతుల ఈ-పంట నమోదు జాబితా యాప్‌లో కనిపించడం లేదంటున్నారు.

నేరాల నియంత్రణపై అవగాహన

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై శివకుమార్

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: గ్రామంలో యువత చెడు దారి పట్టకుండా గ్రామస్థులు అందరూ గమనించాలని, ఇతర మాదకద్రవ్యాల వాడకంపై నిఘా ఉంచాలని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని భవనంవారిపాలెంలో నేరనియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఏఎస్సై రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

యోగా పోటీల్లో సత్తా

విద్యార్థి సంపత్‌తో ఉపాధ్యాయులు

భట్టిప్రోలు: రాష్ట్రస్థాయిలో ఈనెల 23 నుంచి 25వరకు జె.పంగులూరులో జరిగిన యోగా పోటీల్లో ఐలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి కె.సంపత్ వెండి పతకం సాధించారు. పాఠశాలలో బుధవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మద్దాల మోహనరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి విద్యార్థిని అభినందించారు.

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం తగదు

జీవో కాగితాలు దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

భట్టిప్రోలు, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించటం తగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పప్పల మనోజ్‌కుమార్ అన్నారు. స్థానిక రథం సెంటరులో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మికుల వ్యతిరేక జీవో కాపీలను బుధవారం దహనం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం బలికాకముందే జీవోలు ఉపసంహరించుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తోందన్నారు. పనిగంటలు పెంచితే ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మురుగుడు సత్యనారాయణ, జి.నాగరాజు, బట్టు నాగమల్లేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు. ✦ రేపల్లె రైల్వేస్టేషన్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ బాపట్ల జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్, ఏఐటీయూసీ నేత కన్నెగంటి రమేష్, ప్రజాసంఘాల ప్రతినిధులు కిశోర్, ఆశీర్వాదం. ధర్మరాజు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వినూత్న బోధన.. విద్యార్థుల్లో సృజన

విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న విజయలక్ష్మి

బాపట్లటౌన్: పేరలి పంచాయతీ ఇస్లాంపేటలో ఉన్న ప్రాథమిక మోడల్ పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు, 60 మంది పైగా విద్యార్థులున్నారు. పాఠశాలలో ప్రేమతో కూడిన విద్యాబోధన అందిస్తున్నారు. ప్రాక్టికల్‌గా బొమ్మల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు, పాటల ద్వారా చదువు నేర్పిస్తున్నారు. ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులతో మమేకమై విద్యను అందిస్తున్నారు. 2023 నుంచి మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మోడల్ స్కూల్‌లో భాగంగా ఉంది. ఇక్కడ కార్యకర్త వెంకటేశ్వరి చిన్నారులకు ఓర్పుతో, నేర్పుతో విద్యను అందిస్తున్నారు. విద్యార్థులు చిత్రాలు జతపరచటం, మానసిక, శారీరక పెరుగుదలకు రోప్‌ల్యాడర్‌పై ఆటలు ఆడిస్తున్నారు. వినూత్నంగా అక్షరాలు గుర్తింపుతో చిన్నారులు ఆసక్తితో విద్యను నేర్చుకుంటున్నారు.

అవగాహన లేకనే హక్కులు కోల్పోతున్నారు

పేటేరులో ప్రతిజ్ఞ చేస్తున్న డీఎల్‌డీవో పద్మ తదితరులు

పేటేరు, చెరుకుపల్లి, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని, దానిపై అవగాహన లేకనే హక్కులు కోల్పోతున్నారని డీఎల్‌డీవో పద్మ అన్నారు. రేపల్లె మండలం పేటేరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవోలు ప్రసాద్‌బాబు, పుష్పకుమారి, హెచ్ఎం బాబూజీ, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ✦ రేపల్లె తహసీల్దారు కార్యాలయం, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. తహసీల్దారు మోర్ల శ్రీనివాసరావు, ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్, అధ్యాపకులు సుభాషిణి, నరసయ్య, బాలజ్యోతి, బుజ్జిబాబు, బాలగురవయ్య, న్యాయవాది కుమార్ పాల్గొన్నారు. ✦ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం బుధవారం రాజధానిలో మాక్ అసెంబ్లీ నిర్వహించింది. ఇందులో చట్టసభలు ఎలా పనిచేస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణ నిర్వహించిన గుర్రం మురళీ మోహన్‌ను మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందించారు. ✦ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే పౌరులందరూ సమాన అవకాశాలు పొందగల్గుతున్నారని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. చెరుకుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు రాజ్యాంగంపై సరైన అవగాహన లేకపోవటంతోనే కొందరు తమ హక్కులు కోల్పోతున్నారని అన్నారు. ✦ దేశంలో ప్రభుత్వం ఎలా పనిచేయాలి, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా ఉండాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్ధారిస్తుందని డీబీఆర్‌సీ బాపట్ల ఏరియా సమన్వయకర్త ఎన్.శ్రీలత అన్నారు. పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

వణికిస్తున్న వాతావరణం

చెరుకుపల్లి న్యూస్‌టుడే: వరుస అల్పపీడనాలు, తుపానుల హెచ్చరికల నేపథ్యంలో రైతులను కలవరానికి గురిచేస్తున్నాయి. మండలంలో అన్ని ప్రాంతాల్లో వరి కోతకు వచ్చింది. పదిశాతం కోతలు కూడా పూర్తి అయ్యాయి. వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతుల్లో అలజడి నెలకొంది. వరి కోతలు పూర్తిచేసిన రైతులు ధాన్యం తడి ఆరకముందే కుప్పగా పోస్తున్నారు. వర్షాల భయంతోనే ఎండక ముందే కుప్పలుగా చేస్తున్నామని రైతులు వాపోతున్నారు.

ప్రతిభకు పురస్కారం

అమృతలూరు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఇటీవల వేమూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో అమృతలూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు షేక్ చాందిని, షేక్ సమీరలు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలు బుధవారం కలెక్టరు వినోద్‌కుమార్, డీఈవో పురుషోత్తం నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందుకున్నారు.

కార్యకర్తలకు అండగా తెదేపా

చెక్కు అందజేస్తున్న తెదేపా నేత అనగాని శివప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆపార్టీ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. చెరుకుపల్లి మండలం ఆరుంబాకకు చెందిన వేము ఆదినారాయణ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాసంలో బుధవారం మృతుని భార్య కవితకు బీమా పరిహారం రూ.5 లక్షల చెక్కు శివప్రసాద్ అందజేశారు. నాయకులు జీవి నాగేశ్వరరావు, ధర్మతేజ ఉన్నారు.

28న సర్వసభ్య సమావేశం

చెరుకుపల్లి: చెరుకుపల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 28న ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. సమావేశంలో మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందని, మండల స్థాయి అధికారులు తమ శాఖల్లో జరుగుతున్న పనుల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు.

ఒరిగిన వరిపైరుకు మొలకలు

ఈస్ట్ బాపట్ల పిన్నిబోయినవారిపాలెంలో ఇటీవల తుపానుకు ముదురు పైర్లు నేలకు ఒరిగాయి. రోజుల పాటు నీటిలో ఉండటంతో ధాన్యం తడిచి మొలకలు వచ్చాయి. ఎకరాకు 25 నుంచి 30 బస్తాలు దిగుబడి వస్తుందనుకుంటే, సాగు ఖర్చు రాకపోగా అప్పులు మిగిలే పరిస్థితి తలెత్తిందని రైతులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, బాపట్లటౌన్

నిర్మించి.. నిరుపయోగంగా ఉంచి..!

పిట్టలవానిపాలెం పంచాయతీ కార్యాలయం సమీపంలో బహుళ ప్రయోజనాల కోసం గోదాము నిర్మించారు. 500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో నిర్మించినా వినియోగంలోకి తేలేదు. పనులు పూర్తయి ఏడాదైనా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. వినియోగంలోకి తీసుకొస్తే ఖరీఫ్‌లో పండించిన ధాన్యం గోదాంలో నిల్వ చేసుకోవడానికి వీలవుతుందని రైతులు భావిస్తున్నారు. ఉన్నతాధికారులకు తెలియజేస్తానని పిట్టలవానిపాలెం పీఏసీఎస్ సీఈవో సుబ్బరాజు పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

మారిన పాలకులు.. మారని రాతలు..!

రాజులు మారినా.. రాతలు మారలేదన్న చందాన ఉంది ప్రజల పరిస్థితి. వైకాపా ప్రభుత్వం మారి ఏడాదిన్నర అయ్యింది. కూటమి ప్రభుత్వంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో రోగులకు జారిచేసిన వ్యక్తిగత ఆరోగ్య సమాచారం ధ్రువపత్రాలను ఇప్పటికీ వినియోగించడమే ఇందుకు నిదర్శనం. 104 వైద్యసేవల నిమిత్తం 2024లో అప్పటి వైకాపా ప్రభుత్వం జారీ చేసిన రోగి వివరాలు తెలిపే ధ్రువపత్రం, వైద్యులు జారిచేసిన వ్యక్తిగత ఆరోగ్య పత్రాల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో ఉన్నవే వినియోగిస్తున్నారు. వాటిని చూసి రోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కాని అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. - న్యూస్‌టుడే, వేమూరు

శిథిలం.. కూలడానికి సిద్ధం

పిట్టలవానిపాలెం మండలంలో పలు చోట్ల పాత భవనాలు బెంబేలెత్తిస్తున్నాయి. శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తున్నా కూల్చడం లేదు. పిట్టలవానిపాలెం నుంచి చందోలు వచ్చే ప్రధాన రహదారి పక్కన ఉన్న జలవనరుల శాఖ అధికారుల నివాస గృహాలు శిథిలమై కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. రాళ్లు ఊడి పడుతున్నాయని, ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలానే నిజాంపట్నం వెళ్లే ప్రధాన రహదారిలో ఖాజీపాలెం వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనంపై వృక్షాలు పెరిగి గోడలను చీల్చేశాయి. చోడిపాలెం రామాలయం పక్కన పాఠశాల గదులు పాడుబడ్డాయి. సంబంధిత అధికారులు ఈ భవనాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చందోలు, ఖాజీపాలెం, (పిట్టలవానిపాలెం)

ప్రతిభ చాటి.. బహుమతులు పట్టి

విజేతలతో ప్రిన్సిపల్ భాగ్యరాణి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులు మహతి ప్రథమ, శాన్వి ద్వితీయ, రిషిత తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ బి.భాగ్యరాణి బహుమతులు అందజేశారు.

వ్యాపారుల ఉపాధి దెబ్బతీయొద్దు

కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కోరుతున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

బాపట్ల, న్యూస్‌టుడే: సూర్యలంకలో వ్యాపారుల ఉపాధి దెబ్బతినకుండా వేరే చోట దుకాణాలు నిర్మించిన తర్వాతే బీచ్ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న కట్టడాలు తొలగించాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ కోరారు. తొలుత సూర్యలంకకు వెళ్లి వ్యాపారులను సతీష్ కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత కలెక్టర్‌ను కలిసి వ్యాపారుల ఆందోళనను తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ అన్ని అంశాలు పరిశీలించి అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు.

ముళ్ల పొదల తొలగింపు

సజ్జావారిపాలెం (నగరం), న్యూస్‌టుడే: సజ్జావారిపాలెం-కనగాల ఆర్అండ్‌బీ రహదారిలో పమిడిమర్రు నుంచి కొలగానివారిపాలెం వరకు రహదారికి ఇరువైపుల ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను రెండు రోజులుగా తొలగిస్తున్నారు. రహదారికి ఇరువైపుల ముళ్ల కంపలు పొదల్లా పెరిగి రోడ్డుపైకి వచ్చాయి. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు అనగాని శివప్రసాద్ ప్రొక్లెయినర్‌ను కేటాయించడంతో ఎంపీడీవో బొర్రా శ్రీను దగ్గరుండి రహదారుల్లో పెరిగిన ముళ్ల పొదలను తొలగిస్తున్నారు.

పంటను కాపాడుకోవాలి



రైతులకు కరపత్రాలు అందిస్తున్న తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో శేషమాంబ

అమృతలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని తహసీల్దారు నెహ్రూబాబు, ఎంపీడీవో శేషమాంబ అన్నారు. బుధవారం మోపర్రు గ్రామంలో వారు పర్యటించారు. రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసే వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులకు అవగాహన కల్పించారు. పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచించారు.

అటీ ఇటీ

బేతపూడిలో వైద్య సేవలు

బేతపూడి(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం బేతపూడిలో రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఐదో రోజు సేవా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె శాఖ ఛైర్మన్, వైద్యుడు వసంతం వీరరాఘవయ్య ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి దాసు, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు

రేపల్లె అర్బన్: రేపల్లె ఓరియంట్ ఉన్నత పాఠశాలలో డిసెంబరు 1న శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఎల్‌కేజీ నుంచి మూడోతరగతి, 4 నుంచి 7, 8 నుంచి 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, వయోజనులకు పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారు.

రహదారులపై చెత్తతో అనారోగ్యం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దకు వచ్చే రిక్షాలో చెత్త వేయాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శేఖర్ సూచించారు. మండలంలోని అల్లూరు సంపద కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. రోడ్లపై చెత్త వేస్తే అనారోగ్యం పాలవుతారన్నారు. సంపద కేంద్రం షెడ్డును పూర్తి వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

పిట్టలవానిపాలెం: రైతన్న శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహిస్తోందని కోమలి పీఏసీఎస్ ఛైర్మన్ వుయ్యూరి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కోమలిలో ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుంటూ భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టనున్న ఐదు కీలక కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

మంత్రిపాలెం(నగరం), న్యూస్‌టుడే: మంత్రిపాలెం, అల్లపర్రు గ్రామాల్లో బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఏవో రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క రైతు సర్వే అధికారులను కలిసి తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు.

విద్యుత్తు కష్టాలపై వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఎదుట మాదాల నారాయణ స్వామి కాలనీలో నివాసం ఉంటున్న పేదల గృహాలకు కరెంటు కనెక్షన్లు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద కాలనీవాసులతో కలిసి నేతలు బుధవారం ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ కరెంటు కనెక్షన్లు లేక రాత్రులు చీకటిగా ఉండి ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఈ ఆంజనేయులును కలిసి వినతిపత్రం అందజేశారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

బాపట్ల, న్యూస్‌టుడే: భావపురి అధిష్ఠాన దేవత పోలేరమ్మ ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ అన్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో పేదరిక నిర్మూలన

అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

బాపట్ల, అమృతలూరు, న్యూస్‌టుడే: బీఆర్ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో పేదరిక నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం కూటమి ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఏఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జమ్ములపాలెం ఆర్వోబీ అంబేడ్కర్ విగ్రహ కూడలి వద్ద బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వేగేశన మాట్లాడుతూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చార్వాక, తెదేపా నేతలు శ్రీనివాసరావు, ఆంద్రేయ, సరోజని, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు. ✦ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో విజయమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికి సమాన హక్కులు ఇచ్చిందన్నారు. పౌరులు తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. *బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో విశ్రాంత రాజనీతి ఆచార్యుడు గోరంట్ల శాంతారామ్, డీన్ నిరంజన్‌బాబు, ఏజీ కళాశాలలో ఇన్‌ఛార్జి ఏడీ ఎస్ఆర్ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏడీ డీడీ స్మిత్, ఎన్టీఆర్ ఫుడ్‌సైన్స్ కళాశాలలో ఏడీ ఎంఎస్ బేగ్ ఆచార్యులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ✦ అమృతలూరు మండలంలోని పాఠశాలల్లో బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రరాజధాని అమరావతి నుంచి ప్రసారమైన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని టీవీల ద్వారా విద్యార్థులకు చూపించారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రాధాన్యతను తెలిపి వారితో ప్రతిజ్ఞ చేపించారు.

మరమ్మతు చేసి నీళ్లు ఇచ్చారు

నగరం, న్యూస్‌టుడే: ధూళిపూడి ఎస్సీ కాలనీలో నాలుగు రోజులుగా రక్షిత మంచి నీటి సరఫరా నిలిచిందని ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నీరందించే మోటారును మరమ్మతులు చేయించడంతో పాటు పక్కనే ఉన్న చెరువును నీటితో నింపారు. కాలనీవాసులకు రక్షిత మంచినీరు సరఫరా చేశారు.

ఎత్తిపోతల నిర్వీర్యం

సకాలంలో నీళ్లులేక నష్టపోతున్న రైతులు

న్యూస్‌టుడే, నగరం

నగరం ఎత్తిపోతల పంప్ హౌస్ దుస్థితి

నగరం ఎత్తిపోతల పథకం నిర్వీర్యం కావడంతో ఆయకట్టు రైతులు సాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఆర్ఎమ్ డ్రెయిన్ కాలువ కట్టపై ఎత్తిపోతల పథకం నిర్మించారు. పథకం నుంచి వచ్చే నీటితో నగరం, పూడివాడ శివారు కాసానివారిపాలెం గ్రామాల్లోని సుమారు 200 ఎకరాల్లో సకాలంలో నాట్లు పడేవి. లిఫ్ట్ కింద సాగు చేస్తున్న రైతులు సమన్వయంతో సుమారు పది సంవత్సరాల పాటు పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఏటా రెండు పంటలు పండించారు. రైతుల్లో విభేదాలు రావడంతో నిర్వహణ గాలికిపోయింది. లిఫ్ట్ మూలన పడింది. గత ప్రభుత్వాధికారులు, నాయకులు దీనిపై దృష్టి సారించక పోవడంతో సకాలంలో నాట్లు పడక రైతులు నష్టాలకు గురయ్యారు. ఎత్తిపోతల పథకం నిర్లక్ష్యానికి గురి కావడంతో సాగునీరందించే మోటార్లు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. ఆరేడు సంవత్సరాలుగా ఆయకట్టు రైతులు సకాలంలో సాగు చేసింది లేదు. ఈ ఏడాది కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈదుపల్లి పంట కాలువకు శివారున ఉన్న సుమారు రెండు వందల ఎకరాల్లో నాట్లు పడటం చాలా కష్టంగా ఉంటోందని, కూటమి నాయకులు, అధికారులు స్పందించి ఎత్తిపోతల పథకాన్ని అందుబాటులోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న శరద్ అహర్

బాపట్లటౌన్, న్యూస్‌టుడే : నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శరద్ అహర్ అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌కు త్వరలో పూర్వవైభవం రానుందని, ఏపీలో తెదేపా, వైకాపా నుంచి ప్రజలను కాంగ్రెస్ వైపు మళ్లించాలన్నారు. ఆమంచి కృష్ణమోహన్, గంటా అంజిబాబు, దోనేపూడి దేవరాజు, రవి, నాగజ్యోతి, వెంకట్రావు, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

చీరాల

•చీరాల •అద్దంకి •పర్చూరు

రూ.2 లక్షలతో సెక్యూరిటీ గది నిర్మాణం

వేటపాలెం, న్యూస్‌టుడే: శ్రీ కనక నాగవరపమ్మ ఆలయం వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉండేందుకు రూ.2 లక్షలతో కుంకలమర్రు గ్రామానికి చెందిన అనిశెట్టి మస్తానరావు, సుబ్బాయమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో గది నిర్మించారు. దీన్ని దాతల కుమారుడు న్యాయవాది వెంకట రాంబాబు దంపతులు బుధవారం ప్రారంభించారు. సంతరావూరు పీఏసీఎస్ ఛైర్మన్ యార్లగడ్డ లక్ష్మి, ఆలయ ఛైర్మన్ వలేటి ఆంజనేయులు, ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు

స్పందనకు వందనం

సంతరావూరు (చినగంజాం), న్యూస్‌టుడే: సంతరావూరు పశువైద్యశాల ప్రాంతంలోని వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను స్థానికులు ఈ నెల 24న 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన గ్రామ కార్యదర్శి కె.కృపారావు సిబ్బందిని పంపి బుధవారం వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు.

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి అన్నారు. ఇంకొల్లు రోటరీ గంగ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రీ స్కూలు కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతిరోజు హాజరు, ప్రీ స్కూలు కార్యక్రమాలు నూరుశాతం పూర్తిచేయాలని, ఉదయం 10నుంచి 12గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, 9.30 సమయంలో పిల్లలకు గుడ్డు, పాలు అందించాలన్నారు. తొలుత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని నిర్వహించారు. పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ వెంకట్రావు, తెదేపా అధ్యక్షుడు హనుమంతరావు సీడీపీవో సులోచనారాణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు పరిశీలన

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న లవన్న

స్వర్ణ(కారంచేడు), పర్చూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను బుధవారం నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న, తహసీల్దార్ జి.నాగరాజు పరిశీలించారు. కారంచేడు, స్వర్ణ గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న కేంద్రాల్లో చేపట్టాల్సిన జాగ్రత్తలు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసే ప్రాంతాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించాలని లవన్న అధికారులకు సూచించారు.

ఓటర్ల నమోదు సక్రమంగా చేపట్టాలి.. ఓటర్ల నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో, రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు వహించాలన్నారు. మృతుల తొలగింపు, నూతన ఓటర్ల నమోదులో అలసత్వం వహించరాదన్నారు. తహసీల్దార్లు పి.బ్రహ్మయ్య, జి.నాగరాజు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అడిగేవారు లేరు.. ఆపేవారు రారు!

గుండ్లకమ్మలో యథేచ్ఛగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే

రామాయపాలెం రీచ్‌లో ఇసుక తవ్వకాలు

అద్దంకి నియోజకవర్గంలో ఇసుక తవ్వకాల విషయంలో నిబంధనలు అమలు కావటం లేదు. వంతెనలు, మంచినీటి ఊట బావులు, రక్షిత మంచినీటి పథకాలు తదితర నీటి వనరులకు 500 మీటర్ల దూరం వరకు ఇసుక తవ్వకాలను చేపట్టకూడదు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక తవ్వుకోవాలి. అది కూడా అధికారులు గుర్తించిన చోట యంత్రాలు ఉపయోగించకుండా మాత్రమే తవ్వకాలు చేసుకోవాలి. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తోంది. అక్రమార్కులు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా అమలు చేయకుండా యథేచ్ఛగా యంత్రాలతో తవ్వకాలు జరుపుతున్నారు. ఇలాంటి పరిస్థితి నియోజకవర్గంలోని అద్దంకి, కొరిశపాడు, బల్లికురవ మండలాల్లో కనిపిస్తోంది. అధికారుల చర్యలు మాత్రం శూన్యం.

అద్దంకిలో రూ.2,300.. బల్లికురవలో రూ.4 వేలు : ట్రాక్టర్ ఇసుక కావాలంటే అద్దంకిలో రూ.2,300 ధర ఉండగా బల్లికురవ మండలంలో రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. అద్దంకి మండలం రామాయపాలెం, మోదేపల్లి, బల్లికురవ మండలం జమ్ములమడక, కొరిశపాడు మండలం అనమనమూరు పరిసరాలలో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. నదిలో ఇసుక తవ్వకాలకు యంత్రాలను ఉపయోగిస్తుండటం విశేషం. గత ప్రభుత్వ హయాంలో డ్రెడ్జర్లు ఉపయోగించి ఇసుక తవ్వకాలు చేయగా ప్రజలు వ్యతిరేకించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. కొందరు అక్రమార్కులు ఏకంగా ఇసుక నిల్వలు పెంచుకుని విక్రయాలు చేస్తున్నారు.

తుపాను ప్రభావంతో పెరిగిన నిల్వలు: మొంథా తుపాను ప్రభావంతో నదుల్లో ఇసుక నిల్వలు భారీగా పెరిగాయి. ఇదే అవకాశంగా భావించిన తవ్వకందార్లు తమ చేతివాటం చూపిస్తున్నారు. రామాయపాలెం, జమ్మలమడక తదితర ప్రాంతాల్లో గుండ్లకమ్మ నదిలో యంత్రాలు ఉపయోగిస్తూ ఇసుక తవ్వేస్తున్నారు. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే దాదాపు గుండ్లకమ్మలో ఇసుక నిల్వలు తరిగిపోయే ప్రమాదం లేకపోలేదు. యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టరాదనే విషయంపై అధికారులు అధికారులు మాటలు చెబుతున్నారు తప్ప తనిఖీలు చేసి నియంత్రించేందుకు ముందుకు రావడం లేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

గళం వినిపించి.. బహుమతులు పొంది

బహుమతులు అందుకున్న విజేతలతో పాఠశాల ప్రతినిధులు

తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే : చరవాణి వినియోగంతో లాభనష్టాలు సమంగా ఉన్నాయని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మనకు తెలియని ఎన్నో ప్రశ్నలకు చరవాణి సమాధానంగా మిగులుతుందన్నారు. అలాగే అవసరం లేని వాటికి సెల్‌ఫోన్ వినియోగించకూడదన్నారు. విద్యార్థులు చరవాణికి దూరంగా ఉంటేనే ప్రగతి సాధించగలరని సూచించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో శ్రీరామినేని లక్ష్మీప్రణతి, మొగిలిపాలెపు అవినాష్, పుట్టంశెట్టి అమృతలక్ష్మి వరుసగా మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రతినిధులు బహుమతులు అందజేశారు.

ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు

మార్టూరు, న్యూస్‌టుడే : విశాఖపట్నంలోని సింహాచల వరాహలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహచర ఎమ్మెల్యేలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవారికి శాస్త్రోక్తంగా ఏలూరితో పూజలు చేయించారు. రాష్ట్రంతోపాటు నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

కొణికి, కొలలపూడి గ్రామాలకు కొత్త సబ్‌స్టేషన్లు

మార్టూరు, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని కొణికి, కొలలపూడి గ్రామాల్లో ప్రజలు లోవోల్టేజీ సమస్య ఎదుర్కొంటున్నారు. సమస్యను ఎమ్మెల్యే ఏలూరి దృష్టిలో ఉంచుకొని రెండు విద్యుత్తు సబ్‌స్టేషన్లు మంజూరయ్యేలా కృషి చేశారని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. కొలలపూడి- బొల్లాపల్లి మధ్య, కొణికి గ్రామాల పరిధిలో ఈ సబ్ స్టేషన్లు మంజూరుకు సహకరించిన సీఎం చంద్రబాబు, విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఏలూరి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి పురపాలక సంఘం నాలుగో వార్డులో ఉండే 30 మంది పేదలకు కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ దుప్పట్లు పంపిణీ చేశారు. ధూళిపాళ్ల వెంకటరత్నం, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

బుర్లవారిపాలెం (చీరాల): రైతన్నకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచి వారి సమస్యలు పరిష్కరిస్తోందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బుర్లవారిపాలెంలో నిర్వహించిన రైతన్న.. మీకోసం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఇచ్చే సూచనలు పాటిస్తూ సాగుచేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, సహాయ వ్యవసాయ సంచాలకురాలు టి.రత్నకుమారి, ఏవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నేతన్నల స్వరం కోటయ్య

చీరాల, న్యూస్‌టుడే : చేనేత పరిశ్రమ అభ్యున్నతికి తన జీవితకాలం పోరాడిన ప్రగడ కోటయ్య నేతన్నల స్వరంలా నిలిచారని వక్తలు పేర్కొన్నారు. ప్రగడ కోటయ్య వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

విగ్రహానికి నివాళి అర్పిస్తున్న తెదేపా నాయకులు

వేటపాలెంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

బొమ్మనంపాడు జడ్పీ పాఠశాలలో ప్రతిజ్ఞ

అద్దంకి: కోర్టులో కేకు కోస్తున్న న్యాయవాదులు

దేశ ప్రగతికి సూచిక రాజ్యాంగం

అద్దంకి, చినగంజాం, గురిజేపల్లి, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, యద్దనపూడి, జె.పంగులూరు, (సంతమాగులూరు), మేదరమెట్ల, వేటపాలెం, న్యూస్‌టుడే: రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు పరిరక్షించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, వక్తలు పేర్కొన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వైద్యశాలల్లో నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటం, విగ్రహాలకు నివాళి అర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. వక్తలు మాట్లాడుతూ దేశ ప్రగతికి సూచిక రాజ్యాంగం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పర్చూరు రెవెన్యూ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

చెరుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పాల్గొన్న డీఈవో పురుషోత్తం

రాజ్యాంగంపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి

చీరాల, న్యూస్‌టుడే : రాజ్యాంగంలోని మౌలిక అంశాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం.సుధ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కోర్టు వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.వెంకట వాహిని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.కాత్యాయని, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీ.రమేష్‌బాబు, ఏజీపీ బోయిన రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు. ✦ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి తెదేపాతో పాటు వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ✦ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టాలి

రైతులకు రైతన్న మీకోసం కరపత్రాలు అందజేస్తున్న శాస్త్రవేత్త మృదుల, ఏడీఏ ప్రవీణ

పర్చూరు, కారంచేడు, నాగులపాడు (అద్దంకి), న్యూస్‌టుడే : రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఎ.మృదుల, ఏడీఏ ప్రవీణ చెప్పారు. బుధవారం కారంచేడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను రైతులు సాగు చేయాలని ఏవో నాగరాజు తెలిపారు. పర్చూరు మండలం అడుసుమల్లి, బోడవాడ గ్రామాల్లో ఏవో కె.భాస్కరరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ✦ మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేసే రైతులు ముందుగా భాస్వరం ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలని ఉద్యానశాఖాధికారిణి ఎస్.దీప్తి అన్నారు. అద్దంకి మండలం లోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె ఈ సూచనలు చేశారు.

రామానాయుడు పార్కులో వెలగని దీపాలు

సినీ నిర్మాత, మాజీ ఎంపీ దివంగత దగ్గుబాటి రామానాయుడు పేరిట పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పార్కు ఏర్పాటు చేశారు. ఇందులో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విశ్రాంత ఉద్యోగులతో పాటు యువకులు నడుస్తుంటారు. ఇక్కడ ఏడు వీధి లైట్లు ఉండగా కేవలం నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలినవి వెలగడం లేదు. దీనివల్ల ఉదయాన్నే, చీకటి పడిన తర్వాత నడిచేందుకు ఇబ్బందిగా మారడంతో పాటు పాములు సంచరిస్తున్నాయని నడకదారులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు గుబురుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, చీరాల అర్బన్**

సుబాబుల్ తోటల్లో వేస్తున్న కోళ్ల వ్యర్థాలు

పట్టణంలోని కోళ్ల వ్యర్థాలను అద్దంకి కొండ ఎదురుగా ఉన్న సుబాబుల్ తోటల్లో పారబోస్తున్నారు. ఆ ప్రదేశం వద్ద వెలువడే దుర్వాసనకు సమీపంలోని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వ్యర్థాలను చెరువుల్లో చేపలకు ఆహారంగా వేసే వారు. ప్రభుత్వ అధికారులు వీటిపై నిఘా ఉంచడంతో వాటిని దారి మళ్లించారు. తాజాగా టిడ్కో దారిలో నూతన విద్యుత్తు ఉపకేంద్రం ఎదురుగా ఉన్న సుబాబుల్ తోటల్లో పారబోస్తున్నారు. వాహనం బయలుదేరిన నుంచి పారబోసే వరకు వెలువడే దుర్వాసన పట్ల స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమంటే తమ పొలంలోనే వ్యర్థాలు పారబోసుకుంటున్నామంటూ బుకాయిస్తుండటం పట్ల వారు విస్తుపోతున్నారు. తక్షణం ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, అద్దంకి**

వంతెన నిర్మించారు.. అప్రోచ్ వదిలేశారు

దండుబాట నుంచి స్వర్ణ వెళ్లే దారిలోని రొంపేరుపై దశబ్దం క్రితం వంతెన నిర్మించారు. నిత్యం దీనిపై వందల మంది రాకపోకలు సాగిస్తారు. ఇది ఎత్తు తక్కువగా ఉండడంతో వర్షాకాలంలో దీనిపై నీరు ప్రవహిచడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్య వల్ల స్వర్ణ వాసులతో పాటు పొలాలకు వెళ్లే రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేయడంతో సుమారు పదేళ్ల క్రితం దాదాపు రూ.5 కోట్లతో నూతనంగా బ్రిడ్జి నిర్మించారు. ఆ తర్వాత నిధులు లేక అప్రోచ్ రోడ్డు నిర్మించలేదు. గత ప్రభుత్వం కూడా దీని నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదు. ఫలితంగా అది కాస్తా నిరుపయోగంగా మారి చుట్టూ చిల్లచెట్లు పెరిగాయి. దీనికి రోడ్డు వేసి వినియోగంలోకి తీసుకురావడానికి డ్రెయినేజీ అధికారులు రూ.20 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు. కూటమి ప్రభుత్వంలోనైనా సమస్య పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నదాతలు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, దండుబాట (చీరాల అర్బన్)

మురుగు పారదు.. దుర్గంధం వీడదు

నాగులపాలెం, అడుసుమల్లి, నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే

నూతలపాడు ఖాళీ స్థలంలో ఇలా..

గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య ప్రజలను వేధిస్తోంది. ఒక్కో గ్రామంలో ఒక్కొక్క రీతిన సమస్యలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

☛ నాగులపాలెంలో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పారిశుధ్యం పరిశుభ్రంగా ఉండగా మరికొన్ని ప్రాంతాల్లోని సైడ్ కాలువల్లో చెత్తా చెదారాలు తొలగక దుర్గంధం వెదజల్లుతూ దోమలకు నిలయాలుగా మారాయని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు సకాలంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ☛ అడుసుమల్లిలో వీధులన్నీ సీసీ రోడ్లు నిర్మించగా గ్రామ శివారు లంబాడీ కాలనీలో నేటి వరకు సైడ్ కాలువలు నిర్మించలేదు. మురుగునీరు రోడ్లపైకి చేరుతుందని, దోమల బెడద ఎక్కువగా ఉంటుందని ఆ ప్రాంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులోనే చెత్తా చెదారాలు వేస్తుండటంతో ఇబ్బందిగా ఉంటోందని వాహన చోదకులు తెలుపుతున్నారు. ☛ నూతలపాడులోని సైడ్ కాలువల్లో మురుగునీరు కదిలే పరిస్థితి లేదు. గ్రామం ప్రారంభంలోని ఖాళీ స్థలంలో వర్షపు నీరు చేరటంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. గ్రామంలో గృహ అవసరాలకు నీటి విడుదల చేస్తున్నప్పటికీ తాగేందుకు వాటర్ ప్లాంట్‌కు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలో టీటీడీ ఆధ్వర్యంలో కల్యాణ మండపాన్ని నిర్మించడం తమకు ఎంతగానో ఉపయోగకరంగా ఉందని, పర్చూరు- ఇంకొల్లు రహదారి వెంబడి ఉన్న వందేళ్ల ఏళ్ల చరిత్ర కలిగిన వేంకటేశ్వర స్వామి దేవాలయం, గ్రామంలోని శివాలయం, రామాలయాన్ని అభివృద్ధి చేసేలా పాలకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మార్టూరు: బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

నల్ల చట్టాలు రద్దు చేయాలని ఆందోళన

ఇంకొల్లు: కేంద్రం తీసుకువచ్చిన నల్ల చట్టాలు రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఇంకొల్లులో మోటారు సైకిలు ర్యాలీ నిర్వహించి, రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. రైతు, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలుచేసి నష్టాల ఊబిలో కూరుకు పోయిన అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షుడు కె.రామకోటేశ్వరరావు, రైతు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మార్టూరు : కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన కార్మిక, వ్యవసాయ రంగ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ బుధవారం పలు రైతు, కార్మిక సంఘాల నాయకులు నిరసన తెలిపారు. బైక్ ర్యాలీ చేపట్టి తహసీల్దార్‌కు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

దత్త జయత్యుత్సవాలు ప్రారంభం

వేటపాలెం, న్యూస్‌టుడే: చీరాల- వేటపాలెం బైపాస్ రోడ్డులో కొత్తపాలేనికి వెళ్లే దారిలోని క్షిప్ర ప్రసన్న దత్త క్షేత్రంలో దత్త జయంతి ఉత్సవాలకు బుధవారం శ్రీకారం చుట్టారు. డిసెంబరు4 వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయాన్నే స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కళశాలతో శోభాయాత్ర చేశారు. క్షేత్ర కన్వీనరు కరణం ప్రమీలాదేవి, అధ్యక్షుడు ప్రత్తి వెంకటసుబ్బారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కలశాల శోభాయాత్రలో భక్తులు

వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి

కారంచేడు:ఊరేగింపులో స్వామి,అమ్మవారు

వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి

జె.పంగులూరులో..

బల్లికురవ, పర్చూరు, జె.పంగులూరు, కారంచేడు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి వేడుక మండలంలోని పలు చోట్ల వైభవంగా నిర్వహించారు. బుధవారం కొణిదెన గ్రామంలోని బ్రహ్మగుండం వద్ద నాగలింగేశ్వర స్వామి ఆలయంలో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ✦ జె.పంగులూరు మండలం రామకూరు కొండపైన ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో సుబ్రమణ్యేశ్వర షష్ఠి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు. ✦ పర్చూరులోని నాగులపాలెం పుట్ట వద్ద, కారంచేడులోని శ్రీ నాగేంద్రస్వామి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కారంచేడులోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను మయూరి వాహనంపై ఉంచి ఊరేగింపు చేశారు.

కారు ఢీ.. ఇద్దరికి గాయాలు

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలైన ఘటన కొరిశపాడు సమీపంలోని అత్యవసర రన్‌వేపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి ఒంగోలు వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం కొరిశపాడు వద్ద రోడ్డు దాటుతుండగా అదే దారిలో వస్తున్న కారు ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో ఒంగోలు కిమ్స్‌కు తరలించారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

వాహనం కనిపించడం లేదని ఫిర్యాదు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న నందకిషోర్ తన ద్విచక్రవాహనం ఈ నెల 19 నుంచి కనిపించడం లేదని బుధవారం అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

అద్దంకి ప్రకాశంలో విలీనంపై సంబరాలు

అద్దంకి, బల్లికురవ, న్యూస్‌టుడే : అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేయడమే కాకుండా, రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించడంపై కూటమి నేతలు సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం తెదేపా కార్యాలయం వద్ద కేకు కోసి మిఠాయిలు పంచారు. ✦ సంతమాగులూరు యార్డ్ వైస్ ఛైర్మన్ దేవినేని నరేంద్ర, అమర్నేని కాశీ విశ్వనాథం, అమర్నేని వినోద్‌కుమార్, చిట్టిపోతు నరేంద్ర, మండలంలోని పలువురు నేతలు ప్రకాశం జిల్లాలో అద్దంకి నియోజకవర్గాన్ని కలపడంపై కృతజ్ఞతలు తెలిపారు. ✦ అద్దంకిని ప్రకాశం జిల్లాలోకి కలపాలని ముఖ్యమంత్రి తీసుకన్న నిర్ణయంపై అద్దంకి తాలుకా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు కోరికను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లడంలో కృషి చేశారని ఉద్యోగులు తెలిపారు.

తెదేపా కార్యాలయం వద్ద కేకు కోస్తున్న కూటమి నేతలు

రాజశేఖర్‌కు లోకేశ్ అభినందన

రాజశేఖర్‌ను అభినందిస్తున్న లోకేశ్

పూసపాడు, (ఇంకొల్లు): రాజ్యాంగ అమలు దినోత్సవం సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీలో పాల్గొని ప్రతిభ చూపిన ఆలూరి రాజశేఖర్‌ను విద్యాశాఖ మంత్రి లోకేశ్ అభినందించారు. పూసపాడు ఎస్‌కేఏవీఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాజశేఖర్ మాక్ అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. మాక్ అసెంబ్లీలో రాజశేఖర్ ప్రోటెం స్పీకరు పాత్ర పోషించి స్పీకరు పదవికి ఎన్నిక నిర్వహించిన తీరును పలువురు ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం లోకేశ్ రాజశేఖర్‌ను అభినందించారు.

అరకు కాఫీ దుకాణం ఏర్పాటుపై ప్రశంస

ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పోస్టు చేసిన అరకు కాఫీ దుకాణం

మార్టూరు: వైకాపా పాలనలో అరకును గంజాయికి కేంద్రంగా మారిస్తే సీఎం చంద్రబాబు పాలనలో అరకు కాఫీకి అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని రాష్ట్రమంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా బుధవారం వెల్లడించారు. చెన్నై-కొల్‌కతా జాతీయరహదారి వెంట మార్టూరుకు చెందిన నిరుద్యోగ ముస్లిం యువకులు అమీర్ బాషా, ఆయాజ్ బాషా ప్రభుత్వ సహకారంతో అరకు కాఫీ కేంద్రాన్ని నెలకొల్పారు. దీన్ని గతనెల 26న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించిన విషయం విదితమే. అరకు కాఫీ దుకాణం ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి తోడ్పాటుగా నిలిచిందని మంత్రి ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి పెట్టుబడుల తెస్తున్న సీఎం చంద్రబాబు అరకు కాఫీకి ప్రత్యేక బ్రాండ్‌గా నిలిచారని ఎక్స్‌లో లోకేశ్ పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మార్టూరు: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మార్టూరులోని వివిధ వార్డుల పరిశీలకులు కుక్కపల్లి ఏడుకొండలు తెలిపారు. బుధవారం పార్టీ ఆదేశాల మేరకు తెదేపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షించారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

స్వర్ణ(కారంచేడు): దాతలు, వైద్యశాలలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ తిరుమలశెట్టి శ్రీహరి చెప్పారు. బుధవారం చీరాల గోరంట్ల సూపర్‌స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 250 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలం

కొత్తపేట(చీరాల అర్బన్): ఎక్సైజ్‌శాఖ స్వాధీనం చేసుకున్న రెండు వాహనాలను జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు సమక్షంలో స్థానిక కార్యాలయం వద్ద బుధవారం వేలం పాట నిర్వహించారు.

చట్టాలపై అవగాహన సదస్సు

పర్చూరు: బాలికలకు వారి చట్టాలపై అహగాహన పెంచుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జాన్‌బాబు చెప్పారు. బుధవారం స్థానిక ఏఎన్‌అండ్ వీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.

(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

ప్రభుత్వ కొలువు వస్తుందా?

ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాను. నా లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగం పొందడం. ఈ కోర్సుతో అవకాశాలు ఎలా ఉంటాయి? – కుమార్

ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్)తో ప్రభుత్వ రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం డిజిటల్ దిశగా వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ సేవలు కూడా కంప్యూటరైజ్ అవుతూ, డేటాను శాస్త్రీయంగా నిర్వహిస్తూ, సైబర్ భద్రత చర్యలను బలోపేతం చేస్తూ, మార్పులకు లోనవుతున్నాయి. దీంతో కంప్యూటర్ సైన్స్ నిపుణుల అవసరం నిరంతరం పెరుగుతుండటమే కాకుండా, ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రభుత్వ విభాగాల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా.. ప్రోగ్రామింగ్, డేటా మేనేజ్‌మెంట్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేషన్, సాంకేతిక సహాయం, సైబర్ భద్రత వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పోస్టులు భర్తీ అవుతున్నాయి.

● ఈ విద్యార్హతతో.. యూపీఎస్సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, ఐటీ ఆఫీసర్ లాంటి సాంకేతిక ఉద్యోగాలు పొందవచ్చు. వీటికోసం కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులో లోతైన అవగాహన, ప్రోగ్రామింగ్ నైపుణ్యం, లాజికల్ థింకింగ్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిల్లా, మండల, సచివాలయ స్థాయిలో డిజిటల్ సేవలకు సంబంధించిన పోస్టులను భర్తీ చేస్తున్నాయి. వాటిలో.. డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఐటీ హెల్ప్ డెస్క్ వంటి ఉద్యోగాలు ముఖ్యమైనవి.

● బ్యాంకింగ్ రంగంలోనూ కంప్యూటర్ సైన్స్ వారికి డిమాండ్ ఉంది. ఆధునిక బ్యాంకులు.. డిజిటల్ బ్యాంకింగ్, కోర్ బ్యాంకింగ్ సిస్టమ్స్, సైబర్ భద్రతా విధానాలు, డేటాబేస్ నిర్వహణ వంటి విధులపై పూర్తిగా ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ ఆఫీసర్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, డేటాబేస్ మేనేజర్, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్ వంటి ఉద్యోగాలకు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ అర్హత ఉన్నవారికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

● ఇస్రో, డీఆర్‌డీవో, బార్క్, ఎన్ఐసీ వంటి దేశంలోని ప్రతిష్ఠాత్మక శాస్త్ర పరిశోధనా సంస్థలు కూడా కంప్యూటర్ సైన్స్ నిపుణులను నియమిస్తున్నాయి. వీటిలో ప్రోగ్రామర్, సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ రిసెర్చ్ ఫెలో వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. వీటికోసం సీ ప్రోగ్రామింగ్, జావా, నెట్‌వర్కింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్, డేటా స్ట్రక్చర్స్ వంటి ప్రాథమిక విషయాలపై పట్టు అవసరం.

● గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు ఏర్పడిన తర్వాత ప్రభుత్వ సేవలు పూర్తిగా డిజిటల్ వైపు మళ్లాయి. డేటా ఎంట్రీ, డేటా మేనేజ్‌మెంట్, టెక్నికల్ సపోర్ట్ వంటి పనుల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రాధాన్యం లభిస్తోంది.

● ఎమ్మెస్సీ తర్వాత గేట్ రాసి మంచి ర్యాంక్ సాధిస్తే, అనేక ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు నేరుగా ఇంటర్వ్యూకు అర్హత ఉంటుంది.

● ఉన్నత విద్యారంగంలో స్థిరపడాలనుకుంటే, నెట్/సెట్ ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్‌గా ఉద్యోగం పొందవచ్చు. పీహెచ్‌డీతో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సహాయ ఆచార్యులుగా సేవలందించవచ్చు.

– ప్రొ.బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

సమస్యా పరిష్కారం.. ఉద్యోగ పురస్కారం

మెరుగైన జీవితం కోసం కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ సమస్యా పరిష్కార నైపుణ్యాలూ ఎంతో అవసరం. ఈ విషయంలో యాజమాన్యాలకు ప్రతి ఉద్యోగిపైనా కొన్ని అంచనాలు ఉంటాయి. కాలేజీల్లో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్ల రూపంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నప్పటికీ, ఇవి ఊహాజనిత ఆధారంగా ఉంటాయి. కార్పొరేట్ ప్రపంచంలో.. కంటికి కనిపించని సమస్యలెన్నో ఉంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కొంటేనే ఉద్యోగ లక్ష్యాలు సాధించడం వీలవుతుంది. ఉద్యోగార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని యాజమాన్యాలు గమనిస్తాయి.

కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగి విజయాన్ని నిర్దేశించే కొన్ని అంశాల్లో.. ఎదురు చూడని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే నైపుణ్యం ప్రధానమైంది. కాలేజీల్లో ఈ నైపుణ్యాలను ప్రత్యేకించి బోధించరు. సంస్థల్లోనూ ప్రత్యేకంగా నేర్పరు. ఇవి పరిణతితో, పరిశీలనతో తెలుసుకోవాల్సిన అంశాలు. ఈ నైపుణ్యం ఉన్నవారు కార్పొరేట్ ఉద్యోగాల్లో వేగంగా అభివృద్ధి సాధించగలరు.

నైపుణ్యం సాధిద్దామిలా..

సమస్యా పరిష్కార నైపుణ్యం సాధించాలంటే.. దాన్ని గుర్తించి, మూల కారణాన్ని అర్థం చేసుకోవాలి. ఒక మార్గంలో పరిష్కారం కనిపించనప్పుడు ప్రత్యామ్నాయ విధానాలను అన్వేషించి, సమస్యను విశ్లేషించాలి. అవసరం మేరకు దాన్ని సీనియర్ల దృష్టిలో ఉంచి, వారి సలహా తీసుకుని, బాధ్యతతో అమలు చేయగల నైపుణ్యాన్ని ప్రతి ఉద్యోగార్థి నుంచీ కార్పొరేట్ యాజమాన్యాలు ఆశిస్తుంటాయని గుర్తించాలి.

ఆలోచిస్తేనే..

హారిక టెక్నాలజీ ఆధారిత 'న్యూ ఏజ్' కంపెనీ లాజిస్టిక్స్ (రవాణా నిర్వహణ) శాఖలో ట్రెయినీగా చేరింది. మెటీరియల్, ఆలస్యంగా డెలివరీ అవుతోందని కస్టమర్ల నుంచి ఫిర్యాదులు అందాయి. సరకు రవాణా అయ్యే సమయాల్లో రహదారి చాలా రద్దీగా ఉండటమే డెలివరీ ఆలస్యానికి మూల కారణమని ఆమె గుర్తించింది. దీనికి పరిష్కారంగా.. 'వేర్ హౌస్' (గిడ్డంగి) టీమ్‌తో మాట్లాడి ప్రత్యామ్నాయ రూట్ మ్యాప్ తయారు చేసి, డెలివరీ వాహనం ప్రయాణించేందుకు కొత్త టైమ్ స్లాట్లు సూచించింది. తనకు ఫిర్యాదులు అందినప్పటి నుంచీ సమస్య పరిష్కారానికి తాను చేసిన సూచనలను క్షుణ్నంగా మేనేజర్‌కు వివరించింది హారిక. వాటికి 'ఇంప్రెస్' అయిన మేనేజర్ ఆమెను అభినందించి, ప్రోత్సాహక బహుమతి ప్రకటించి, అదనపు బాధ్యతలు అప్పగించారు.

వదిలేస్తే..

రాజు ఒక సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చేరాడు. టీమ్ లీడర్ ఇచ్చిన డేటా ఎంట్రీ చేసే ప్రోగ్రాంలో ఎర్రర్ కనిపించింది. ఆ ఎర్రర్‌ను పరిష్కరించలేక నిరుత్సాహానికి గురై, 'తర్వాత చూద్దాంలే' అని వాయిదా వేశాడు. సమస్యను విశ్లేషించినప్పుడు డేటా ఎంట్రీలో జరిగిన పొరపాటును మేనేజర్ గుర్తించారు. ఇదే విషయం గురించి రాజుతో మాట్లాడితే.. తాను సమస్య తీవ్రతను అర్థం చేసుకోలేక పోయానని, తప్పును అంగీకరించాడు. ఆ పొరపాటుకూ, ఇతరుల దృష్టికి తీసుకెళ్లనందుకూ రాజుపై మేనేజర్‌కు నమ్మకం తగ్గి, అతడికి హెచ్చరిక నోటీసు ఇచ్చారు. ఇది రాజు కెరియర్‌లో ఒక తీరని మచ్చగా మిగిలింది.

రాజీపడితే సంజాయిషీ

దిలీప్ కార్పొరేట్ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి, బహుళ జాతి సంస్థలో డెవలపర్‌గా చేరాడు. ఒక కొత్త డిజైన్ అభివృద్ధి చేసే బాధ్యతను అతడికి టీమ్ లీడర్ అప్పగించారు. ఈ ప్రాజెక్టు డిజైన్ రూపకల్పనలో ఏదో లోపం ఉందని దిలీప్‌కు అనుమానం వచ్చింది. ఈ సమస్యను బృంద సభ్యుల, టీమ్ లీడర్ల దృష్టికి తీసుకెళ్లకుండా అలాగే కొనసాగించాడు. టీమ్‌కు ప్రాజెక్టును ప్రజంట్ చేస్తున్నప్పుడు విలువల్లో తేడాలు వచ్చి అది ఫెయిల్ అయింది. సమస్య ఉందన్న అనుమానం వచ్చినప్పటికీ, సమయానికి పరిష్కరించక పోవడంతో ప్రాజెక్టు స్వరూపం మారింది. ఫలితంగా టీమ్ అందరికీ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. దిలీప్ పని తీరుపై అసంతృప్తితో యాజమాన్యం అతడిపై చర్య తీసుకుంది. ఒక విలువైన పని చేస్తున్నప్పుడు తన స్థాయిలో పరిష్కారానికి వీలుకాని సమస్య ఎదురైతే దాన్ని సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడం బాధ్యత అవుతుంది.

పరిష్కరించలేని సమస్య ఎదురైనప్పుడు నిరుత్సాహానికి గురై, సమస్యతో రాజీ పడకుండా, కొత్త ఆలోచనలతో పరిష్కార మార్గాలను అన్వేషిస్తే సృజనాత్మకత మెరుగుపడుతుంది. ఉద్యోగి సమస్యను పరిష్కరించలేనప్పుడు.. జట్టులోని ఇతర సభ్యుల సహకారం కోరడం ద్వారా సహోద్యోగులతో కమ్యూనికేషన్ మెరుగుపడుతుంది. సమస్య మూలాలను తెలుసుకోకుండా రాజీ పడితే ఉద్యోగులు ఆత్మవిశ్వాసం కోల్పోతారు. ఇది కెరియర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్, ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్‌లో 400 అసిస్టెంట్ మేనేజర్లు

రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ లిమిటెడ్.. నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ జోన్‌లలో వివిధ విభాగాల్లో 400 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జీ, కెమికల్, ఐటీ, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మా. **అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ (సివిల్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్, మెకానికల్, ఐటీ, మెటలర్జీ)తో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 40 ఏళ్లు మించరాదు **వేతనం:** నెలకు రూ.42,478. **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీలకు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీలకు రూ.300. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబరు 25. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో **రాత పరీక్ష తేదీ:** జనవరి 11. **పరీక్ష కేంద్రాలు:** దిల్లీ, ముంబయి, బెంగళూరు, కోల్‌కతా, భువనేశ్వర్, హైదరాబాద్, బిలాయ్, చెన్నై, పట్నా, లఖ్‌నవూ. **వెబ్‌సైట్:** https://www.rites.com/Career

బెల్‌లో ఇంజినీర్లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, పుణె.. ఫ్రెష్ ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్: 03
- మెకానికల్ ఇంజినీర్: 02

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్(ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)లో ఉత్తీర్ణత ఉండాలి. **వయసు:** 1-11-2025 నాటికి 30 ఏళ్లు ఉండాలి. ఓబీసీకి 3 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీకి 5 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10 ఏళ్లు సడలింపు ఉంటుంది. **వేతనం:** నెలకు రూ.23,000 - రూ.27,500. **దరఖాస్తుకు చివరి తేదీ:** 2025 డిసెంబరు 20. **ఎంపిక:** రాత పరీక్షతో. **వెబ్‌సైట్:** https://bel-india.in/job-notifications/

ఇంటర్న్‌షిప్స్

హైదరాబాద్‌లో..

బిజినెస్ అనలిస్ట్

సంస్థ: టెక్‌డోమ్ సొల్యూషన్స్ ప్రై.లి. **నైపుణ్యాలు:** బిజినెస్ అనాలిసిస్, బిజినెస్ డెవలప్‌మెంట్, క్లయింట్ ఇంటరాక్షన్, క్లయింట్ రిలేషన్‌షిప్, క్లయింట్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం), రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ **స్టైపెండ్:** రూ.8,000-15,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 18
☛ https://shorturl.at/7xOG3

మార్కెటింగ్

సంస్థ: క్లింక్ **నైపుణ్యాలు:** బ్రాండింగ్, కంటెంట్ రైటింగ్, మార్కెటింగ్, సోషల్‌మీడియా మార్కెటింగ్ **స్టైపెండ్:** రూ.18,000-23,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 19
☛ https://shorturl.at/DJTVB

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: శ్రీకుర్మా ఆటోమొబైల్స్ ప్రై.లి. **నైపుణ్యాలు:** కోల్డ్ కాలింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, **స్టైపెండ్:** రూ.8,000-12,000 **దరఖాస్తు గడువు:** డిసెంబరు 17
☛ https://shorturl.at/ZsevN

పోలీసుశాఖలో 11,639 పోస్టుల భర్తీపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

ఈనాడు, అమరావతి: పోలీసుశాఖలో వివిధ క్యాడర్ల కింద ఖాళీగా ఉన్న 11,639 పోస్టుల భర్తీ విషయంలో ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. స్థాయి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. పోలీసుశాఖలో 19,999 ఖాళీలు ఉన్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

★ ఈ రెండు ప్రజాహిత వ్యాజ్యాలూ బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. వివిధ క్యాడర్ల కింద 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రాధాన్యక్రమంలో భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ డీజీపీ ఈ ఏడాది సెప్టెంబర్ 29న హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

రూ.3 కోట్లతో సింహగిరిపై షెడ్డు

శ్రీ చైతన్య విద్యాసంస్థల తరఫున నిర్మాణం

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై నిర్మించిన టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు ప్రారంభోత్సవం బుధవారం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు పాల్గొని షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్రకుమార్, కె.వి.రమణ, దేవస్థానం అధికారులు పలువురు పాల్గొన్నారు.

నీళ్లన్నీ ఇచ్చేస్తే ఆంధ్రప్రదేశ్ ఏమైపోవాలి?

- రాజధాని లేదు, హైదరాబాద్ లేదు.. పరిశ్రమలూ లేవు
- ఏపీకి కేటాయించిన నీళ్లూ ఇచ్చేస్తే ప్రజలు ఏమవ్వాలి
- ట్రైబ్యునళ్ల కేటాయింపులకు అర్థం లేదంటే ఎలా?
- బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట సీనియర్ న్యాయవాది వాదనలు

ఈనాడు, అమరావతి: 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏపీకి రాజధాని హైదరాబాద్ లేకుండా పోయింది. కొత్తగా రాజధాని నిర్మించుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలూ లేకుండా పోయాయి. ఇప్పుడు మా నీటి కేటాయింపులు తొలగించి తమకు ఇచ్చెయ్యాలని తెలంగాణ అంటే ఎలా? ఏపీలో లక్షల మంది రైతులు, ప్రజలు ఏమైపోవాలి? 130, 150 ఏళ్ల నుంచి అభివృద్ధి చెందిన ఆయకట్టు ఏమైపోవాలి?' అని సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఉద్వేగభరితంగా వాదించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట రెండోరోజూ బుధవారం ఆయన వాదనలు కొనసాగించారు. అనేక కీలక ప్రశ్నలను లేవనెత్తారు. విభజన చట్టం ఏం చెబుతోంది? ట్రైబ్యునళ్లు ఇంతకుముందు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి? విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ఏం చేయాలి? అసలు ఈ ట్రైబ్యునల్‌కు నీటి కేటాయింపులను పునఃపరిశీలించే అధికారం ఎందుకు లేదనే అంశాలను జయదీప్ గుప్తా విశ్లేషించారు. ఆయన వాదనలు ఇలా ఉన్నాయి..

★ ఏపీ ఇప్పటికే బోలెడు నష్టపోయింది. ప్రపంచ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేశారు. రాష్ట్రవిభజనతో ఏపీ హైదరాబాద్‌ను కోల్పోయి ఎంతో నష్టపోయింది. పరిశ్రమలు లేవు.. వ్యవసాయమే మిగిలింది. ఇప్పుడు తెలంగాణ వచ్చి నీటి కేటాయింపుల సమయంలో తాము పార్టీగా లేమని, ఆ నీళ్లన్నీ తమకు ఇచ్చెయ్యాలంటే ఎలా కుదురుతుంది? ఏపీ ప్రజలను తిండి కూడా తినొద్దంటారా?

★ ఏపీలో వ్యవసాయం ఎప్పుడో కృష్ణా తొలి ట్రైబ్యునల్ కేటాయింపుల నాటి నుంచే ఉంది. ఇప్పుడా కేటాయింపులను ఎత్తేసి అసలు నీటి కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారు? కృష్ణా తొలి, రెండో ట్రైబ్యునళ్ల నిర్ణయాలు ఇప్పటికే వెలువడ్డాయి. ఇప్పుడు తెలంగాణ ఆ తీర్పులను బుట్టదాఖలు చేయాలంటుందా? చట్టబద్ధమైన ట్రైబ్యునళ్ల తీర్పులకు, కేటాయింపులకు గుర్తింపు లేకుండా ఎలా ఉంటుంది?

★ ప్రస్తుత ట్రైబ్యునల్ నీటి కేటాయింపులను తిరగతోడటానికి లేదు. ఉమ్మడి ప్రాజెక్టులకు గంపగుత్తగా కేటాయించిన నీళ్లనే ప్రాజెక్టులవారీగా ఎంతెంతో తేల్చి చెప్పాలి. ఉమ్మడి ప్రాజెక్టులు నాలుగే ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్ర, పులిచింతల. వీటివద్ద నీటి ఆవిరి కింద నష్టపోయేది ఎంతో ట్రైబ్యునల్స్ చెప్పాయి. అలా పోయే నీటిలో ఎవరి వాటా ఎంతో ట్రైబ్యునల్ తేల్చాలి.

★ శ్రీశైలంలో నీటి ఆవిరి కింద నష్టపోయేది 33 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 16 టీఎంసీలుగా గతంలో ట్రైబ్యునళ్లు పేర్కొన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ వాటాలను ట్రైబ్యునల్ చెప్పాలి. తుంగభద్రలో ప్రాజెక్టుల వారీగా ఇప్పటికే కేటాయింపులు ఉన్నాయి. నాగార్జునసాగర్ జవహర్ కాలువకు 132 టీఎంసీలు, లాల్‌బహదూర్ కాలువకు 132 టీఎంసీలు ఇచ్చారు. లాల్‌బహదూర్ కాలువలో ఏపీకి 32.25 టీఎంసీలు కేటాయించారు. నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టుల వారీగా ఎవరి వాటా ఎంతో తేల్చాలి. పులిచింతల ప్రాజెక్టు ఏపీలో బ్యాలెన్సింగ్ జలాశయం. ఈ ప్రాజెక్టు నీటి ఆవిరి 9 టీఎంసీలు ఏపీకే కేటాయించాలి.

★ ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులంటే కృష్ణా తొలి ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసి, ప్రస్తుతం నిర్వహణలో ఉన్నవే. విభజన చట్టం 11వ షెడ్యూలులో పేర్కొన్న ఆరు ప్రాజెక్టులు తెలుగుగంగ, హంద్రీ నీవా, వెలిగొండ, గాలేరు నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి... ఇవే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు. ఆ తర్వాతే కొత్త ప్రాజెక్టులు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఆరు ప్రాజెక్టులకే నీళ్లు లేవు. ఇక కొత్త ప్రాజెక్టులకు ఎక్కడి నుంచి వస్తాయి?

★ ఇప్పటికే కృష్ణా ట్రైబ్యునల్ సగటున 2,578 టీఎంసీలను భాగస్వామ్య రాష్ట్రాలకు పంచేసింది. మిగిలిన జలాలపై అత్యంత దిగువ రాష్ట్రానికే హక్కులు ఉంటాయి. అది ఆంధ్రప్రదేశే. మిగులుజలాలు ఏపీకే దక్కుతాయి.

గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ దోహదం

సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు ● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు

వీరవల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: "ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ వ్యవస్థది ప్రత్యేక స్థానం. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు. పాడి రైతుల ప్రగతే లక్ష్యంగా శ్వేత విప్లవ స్ఫూర్తితో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి'' అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా వీరవల్లిలోని విజయా డెయిరీ కామధేను ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 650 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేలా యూనియన్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1965లో 646 లీటర్లతో ప్రారంభమైన కృష్ణామిల్క్ యూనియన్.. ఏటా 11 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తూ రూ.1,220 కోట్ల వ్యాపారం చేయడం శుభపరిణామం అన్నారు. విజయా డెయిరీ అంటే తనకు మండవ జానకిరామయ్య గుర్తుకు వస్తారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ అడుగుజాడల్లో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. అనంతరం రూ.11.06 కోట్ల బోనస్ చెక్కులను వెంకయ్యనాయుడి చేతుల మీదుగా పాల సొసైటీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ

అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ పరిశోధకులు

వడపళని, న్యూస్‌టుడే: ఓడరేవుల కోసం దేశంలో మొదటి స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఐఐటీ మద్రాస్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీనిని అభివృద్ధి చేసినట్లు ఐఐటీ మద్రాస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవస్థను ఇప్పటికే కేరళలోని విఝింజమ్ ఇంటర్నేషనల్ సీపోర్ట్ లిమిటెడ్(వీఐఎస్ఎల్)లో అమలు చేశారు. పశ్చిమ తీరంలోని మరో రెండు ఓడరేవుల్లోనూ అమలుకు ఐఐటీ మద్రాస్‌తో చర్చలు జరుపుతున్నాయి. వివిధ సవాళ్లకు అత్యంత సముచితమైన పరిష్కారాలను అందించడానికి, ముప్పులను వేగంగా ట్రాక్ చేయడానికి తాము రూపొందించిన వ్యవస్థ వీలు కల్పిస్తుందని ఐఐటీ మద్రాస్ ఆచార్యుడు, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) విభాగం అధినేత కె.మురళి తెలిపారు. "ఈ వ్యవస్థతో ఓడల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం లీక్ అవకుండా చూడొచ్చు. దేశంలోని సముద్ర రంగంలో సాంకేతికత, నైపుణ్యాల స్వదేశీకరణకు ప్రోత్సాహం కలిగించడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది'' అని ఆయన వెల్లడించారు.

తితిదేకు మంతెన రామలింగరాజు రూ.9 కోట్ల విరాళం

దాత మంతెన రామలింగరాజుతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మంతెన రామలింగరాజు తన కుమార్తె నేత్ర మంతెన, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదగా రూ.9 కోట్ల విరాళం అందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. విరాళాన్ని తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం 1, 2, 3ల్లో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు వినియోగించాలని దాత సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ తగిన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజును ఆయన అభినందించారు. అనంతరం దాత మాట్లాడుతూ.. 2012లోనూ తితిదేకు రూ.16.06 కోట్లు విరాళంగా అందించామని చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



శ్రీవారి ఆలయం ఎదుట జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శన సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రూప్-1 అక్రమాలు నిగ్గుతేల్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ

హైకోర్టు కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల నిగ్గుతేల్చేందుకు హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ ఛైర్మన్‌గా, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం జరిగిందా లేదా, ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా లేదా అనే విషయాలను కమిటీ సమక్షంలో పరిశీలించేందుకు న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది. డిసెంబరు 4న హైకోర్టు ఆధీనంలో ఉన్న జవాబుపత్రాలు, ఓఎంఆర్ షీట్లను పరిశీలించే సమయంలో రిజిస్ట్రార్ జ్యుడిషియల్, అడ్వొకేట్ జనరల్, ఏపీపీఎస్సీ అధికారులు ఉండాలని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరి హరనాథశర్మలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

(c) eenadu

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తుంది. మంగళవారం శ్రీవారిని 73,677 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.26 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

10 వేల టోకెన్లు జారీ: శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సర్వదర్శన టోకెన్లు బుధవారం 10 వేలు జారీచేశారు. వీరికి గురువారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం లభించనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండు వేల టోకెన్లు జారీ చేశారు.

సిరులతల్లికి విరుల శోభ

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో బుధవారం రాత్రి పుష్పయాగాన్ని కనులపండువగా నిర్వహించారు. కార్తిక బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీకృష్ణస్వామి ముఖమండపంలో ఈ వేడుక చేపట్టారు. 14 రకాల పుష్పాలు, ఆరురకాల పత్రాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం ఉత్సవమూర్తికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. తమిళనాడు, కర్ణాటక దాతలు అందించిన నాలుగు టన్నుల పుష్పాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. - న్యూస్‌టుడే, తిరుచానూరు

సైన్స్ సెంటర్ చూసొద్దామా..!

■ పరిశోధించే గుణం మీదైతే ఎన్నో అవకాశాలు

జూపార్కు రోడ్డులోని సైన్స్ సెంటర్



పిల్లల్లో.. జిజ్ఞాస, ఆసక్తి, లోతుగా శోధించే గుణం సహజంగానే ఉంటాయి. తల్లిదండ్రులుగా మనం వాటిని గుర్తించి ప్రోత్సహించగలిగితే వారిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. ఇందుకు అనువైన ప్రపంచాన్ని తిరుపతిలోని సైన్స్ సెంటర్ పరిచయం చేస్తోంది. చిన్నారులతోపాటు విద్యార్థుల మలి అడుగు బలంగా పడేలా అక్కడి అధికారులు సహకరిస్తున్నారు. పరిశోధనల దిశగా ప్రోత్సహిస్తున్నారు.

న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)

363 రోజులూ తెరిచేలా..

సైన్స్ సెంటర్ వారంలో అన్ని రోజులూ సందర్శకుల కోసం తెరిచే ఉంటుంది. వినాయకచవితి, దీపావళి పండగలకు మాత్రమే సెలవు ఉంటుంది.

చేరుకునేది ఇలా..

‣ ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ నుంచి అలిపిరి మీదుగా సుమారు 7 కి.మీ. దూరంలో తిరుపతి సైన్స్ సెంటర్ ఉంటుంది. అలిపిరి నుంచి జూపార్కు మార్గంలో కిలోమీటరు వెళ్తే సైన్స్ సెంటర్‌ను చేరుకోవచ్చు. ‣ చెర్లోపల్లి క్రాస్ నుంచి సుమారు 8 కి.మీ. ఉంటుంది.

లక్ష్యాలు ఇలా..

● మూఢనమ్మకాలకు స్వస్తిపలికి వైజ్ఞానిక అంశాలతో నిజాలు తెలుసుకునేలా మార్గనిర్దేశం.
● విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా మారేందుకు ప్రేరణ కల్పించడం.
● పాఠశాల దశ నుంచే పరిశోధనల వైపు ప్రోత్సహించడం.
● ఆయా సబ్జెక్టుల్లో పరిశోధనలు చేసేందుకు, ఆవిష్కరణల రూపకల్పనకు ఇన్నోవేషన్ సెంటర్.
● వేసవితోపాటు సంక్రాంతి, దసరా సెలవుల్లో సైన్స్, ఖగోళశాస్త్రం, రోబోల తయారీ, డ్రోన్ రూపకల్పన, రాకెట్ల తయారీ వంటి వాటిపై శిక్షణ.

ప్రత్యేక గ్యాలరీలు

● ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, ఖగోళశాస్త్రం కలబోతగా సైన్స్ సెంటర్‌లో 6 గ్యాలరీలు ఉన్నాయి. ‣ విశ్వాంతరాలు, అంతరిక్ష రహస్యాలు, నక్షత్ర మండళ్లు, పాలపుంతలు, గ్రహాల గమనాన్ని కళ్లముందుకు తీసుకువచ్చే 3డీ డిజిటల్ ప్లానిటోరియం.
‣ మానవశరీర నిర్మాణ రహస్యాలు, శాటిలైట్ వ్యవస్థపై అవగాహన పెంచుకునేలా గ్యాలరీలు. ‣ డైనోసార్స్ కాలంలోని జీవజాతుల గురించి వివరించే ప్రీ హిస్టారిక్ పార్కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

కేంద్రం వేళలు :

ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు. మిగిలిన రోజుల్లో అరగంట ముందే మూసివేస్తారు.

సందర్శకుల రాక :
వారాంతాల్లో : 3000
సాధారణ రోజుల్లో : 1000

ప్రవేశ రుసుం..

● సాధారణ సందర్శకులకు రూ.35, ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారు, బీపీఎల్ కుటుంబాలకు రూ.5., పాఠశాల, కళాశాల నుంచి బృందాలుగా వచ్చే విద్యార్థులకు రూ.20 నిర్ణయించారు. ● 3డీ ఫిలిం షో, ప్లానిటోరియం, సైన్స్ షోకు ప్రత్యేక రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

సభను మరిపించి.. సమాధానంతో మెప్పించి

మాక్ అసెంబ్లీలో అదరగొట్టిన జిల్లా విద్యార్థులు

పాల్గొన్న జిల్లా విద్యార్థులు

చిత్తూరు (విద్య, కలెక్టరేట్), న్యూస్‌టుడే: గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పర్యాయం విద్యార్థులకు అరుదైన అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది విద్యార్థులను ఎంపిక చేసి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. వ్యవసాయ శాఖమంత్రిగా సాగర్ కుమార్ (గూడూరు), రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రిగా చిన్మయిశ్రీ (తిరుచానూరు), ప్రతిపక్ష సభ్యునిగా భవ్యశ్రీ (తిరుపతి), మార్షల్ పాత్రలో వెంకట దినకర్ (సైదాపురం) పాల్గొన్నారు. విజయ్‌కుమార్ (తడుకు-నగరి), నిఖిల్(రొంపిచెర్ల-పుంగనూరు), లిఖిత్ (కాలేపల్లి-జీడీనెల్లూరు), ప్రియదర్శిని (చిత్తూరు), సింధు(అరగొండ-పూతలపట్టు), విష్ణువర్ధన్ (కొలమాసనపల్లి-పలమనేరు), నేత్రావతి (గుడుపల్లె-కుప్పం), గౌతమ్ (గాండ్లపల్లి-చిత్తూరు) పాల్గొన్నారు. బిల్లులపై స్వల్పకాలిక చర్చ జరిపారు.

రైతుల సంక్షేమ చర్యలు వివరించి

రైతేరాజు అయ్యేలా ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యవసాయశాఖ మంత్రిగా వివరించా. మెరుగైన దిగుబడినిచ్చే విత్తనాల ఆవశ్యకత, ప్రభుత్వ పంపిణీ విధానాలను వివరించా. తుపాను సంభవించిన ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు, నష్టపరిహారం చెల్లింపుల గురించి వివరించడం ఆనందంగా ఉంది. - సాగుర్‌కుమార్, గూడూరు

బడిపిల్లలకు దన్నుగా నిర్ణయాలు

పుస్తకాల సంచి బరువు తగ్గించడం, సెమిస్టర్ విధానం అమలుతో విద్యార్థులకు మేలు జరుగుతోంది. అలాగే పాఠశాలలను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉంది. సోషల్ మీడియాతో విద్యార్థులపై చెడు ప్రభావం పడకుండా ఓ బిల్లును విద్యాశాఖ మంత్రిగా ప్రవేశపెట్టడం మరిచిపోలేనిది. - చిన్మయిశ్రీ, తిరుచానూరు

లయన్.. యాపిల్.. సింగం..

‣ చిత్తూరులో లాటరీ టికెట్ల విక్రయాలు పునఃప్రారంభం
‣ ప్రతిరోజూ రూ.17-22 లక్షల మేర కోల్పోతున్న పేదలు

ఈనాడు- చిత్తూరు: జిల్లా కేంద్రం చిత్తూరులో లాటరీ టికెట్ల విక్రయాలు మళ్లీ మొదలయ్యాయి. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో దాదాపు ఆరునెలలపాటు లాటరీ టికెట్ల అమ్మకాలు నిలిచిపోయాయి. అనంతరం చాప కింద నీరులా కార్యకలాపాలు మొదలుపెట్టారు. పోలీసులు సైతం సహకరించారనే ఆరోపణలున్నాయి. ఇది బహిరంగం కావడంతో నెలరోజుల కిందట నిలిపేశారు. మూడురోజులుగా అక్రమార్కులు పాతపంథాలో సాగుతున్నారు.

గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా

ఉమ్మడి చిత్తూరు జిల్లా తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా ఉంది. దాంతో గుడియాత్తం నుంచి పలమనేరు, పుంగనూరు పట్టణాలకు అనధికారిక లాటరీ టికెట్లు వస్తున్నాయి. చిత్తూరు నగరంలో ఈ దందాలో ఆరితేరిన వ్యక్తులే టికెట్లను తయారు చేస్తున్నారు. గతంలో ఫ్యాను పార్టీ నాయకులు, పోలీసులకూ వాటాలు ఇచ్చేవారన్న ఆరోపణలున్నాయి. కూటమి హయాంలోనూ ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారనే విమర్శలున్నాయి.

తిరిగి చెల్లించేది రూ..2 లక్షలే

చిత్తూరు నగరంలో 'లయన్', 'యాపిల్', 'సింగం' తదితర పేర్లను లాటరీ టికెట్లకు పెడుతున్నారు. ప్రతిరోజూ పేదల నుంచి రూ.12-15 లక్షలు వసూలు చేస్తున్నారు. రోజుకు రెండు-మూడుసార్లు డ్రా తీస్తున్నారు. అంతిమంగా అక్రమార్కులు రూ.2 లక్షల వరకే లాటరీ తీసుకున్న వ్యక్తులకు చెల్లిస్తున్నారు. పలమనేరు, పుంగనూరు పట్టణాల్లో మరో రూ.5-7 లక్షల వరకు వ్యాపారం జరుగుతోంది. పోలీసులు అడపాదడపా కేసులతో సరిపెడుతున్నారు.

బాధ్యులపై చర్యలు తప్పవు

లాటరీ విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడ అమ్మకాలు జరిగినా ప్రజలు మా దృష్టికి తీసుకురావచ్చు. పోలీసులకు కూడా ఈ విషయంలో స్పష్టమైన హెచ్చరికలు చేశాం. - తుషార్ డూడీ, ఎస్పీ

భక్తుల సేవే పరమావధిగా పాలన

పాలకమండలి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సురేంద్రబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో పెంచల కిషోర్ తదితరులు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సేవే పరమావధిగా పాలన సాగిస్తామని ఆలయ పాలకమండలి నూతన ఛైర్మన్ వి.సురేంద్రబాబు అలియాస్ మణినాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అధ్వర్యంలో ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి సమష్టిగా కృషిచేస్తామన్నారు. దేశవిదేశాల్లో స్వామివారి కీర్తి ఇనుమడించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరసిద్ధుడి ఆలయ పాలకమండలి సభ్యులుగా నియమితులవడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈవో పెంచల కిషోర్, ఈఈ వెంకటనారాయణ, తెదేపా నేతలు హరిబాబునాయుడు, వెంకటేశ్వర చౌదరి, మురార్జీయాదవ్, దొరబాబు, ఏఈవోలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనుంజయ పాల్గొన్నారు.

'రైతన్నా-మీకోసం'లో 86,996 గృహాల సందర్శన

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో 314 రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న 'రైతన్నా-మీకోసం' కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోంది. మూడ్రోజులుగా ఎమ్మెల్యేలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతుసేవా కేంద్రాల సహాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు 86,996 గృహాలను సందర్శించారని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ బుధవారం తెలిపారు. సీఎం చంద్రబాబు సందేశం, ప్రభుత్వం అమలు చేస్తున్న సాగు పథకాల కరపత్రాల పంపిణీ, ఆధునిక సాగు పద్ధతులు తెలియజేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సమస్యలు నివృత్తి చేస్తూ రైతుల అభిప్రాయాలు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో 2,01,999 గృహాలను సందర్శించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.

నాడు మేత.. నేడు మోత

రూ.16.80 కోట్ల కమీషన్ల పాపం బదిలీకి పన్నాగం

విద్యుత్తు శాఖ గోదాములో వృథాగా బోర్డులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే : గత పాలనలో విద్యుత్తు శాఖలో జరిగిన అక్రమాలు నేడు ప్రజలకు శాపంగా మారుతున్నాయి. జిల్లాకు చెందిన అప్పటి 'పెద్ద'మంత్రి అండదండలతో ఉన్నతాధికారులు అవసరం లేకున్నా పరికరాలు కొనుగోలు చేశారు. తిలాపాపంలా.. స్వాహాచేసి నేడు ప్రజలపై భారం మోపడానికి సిద్ధం కావడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అక్రమాలు ఇలా.. జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తు సర్వీసుకు సంబంధించి 30 మీటర్ల వైరు, ఎంసీబీ పరికరం, మీటరు బోర్డు ఇచ్చారు. అవసరం లేనప్పటికీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇలా 80 వేల గృహాలకు నామమాత్రపు టెండర్ల ద్వారా రూ.2,100 చొప్పున వెచ్చించి వాటిని కొనుగోలు చేశారు. కనీసం ఐదు శాతమైనా నాడు వినియోగించలేదు. ఈ వ్యవహారంలో రూ.16.80 కోట్లు దండుకున్నట్లు అంచనా.

నాసిరకం సర్వీసు వైరు, బోర్డు..

రూ.కోట్ల విలువైన పరికరాలు విద్యుత్తుశాఖ గోదాములో వృథాగా ఉండటంతో వీటి కొనుగోలుకు చేసిన ఖర్చును నూతన సర్వీసులకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి వసూలు చేయాలని పూర్వ సీఎండీ గుట్టుచప్పుడు కాకుండా అప్పట్లోనే ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా వాణిజ్య, గృహసర్వీసులకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పక రూ.2,100 చెల్లించాలనే నిబంధన విధించారు. పరికరాలు నాసిరకంగా ఉండటంతో దరఖాస్తుదారులు ఆసక్తి చూపడం లేదని ఆశాఖ అధికారులే చెబుతున్నారు. వైరు, బోర్డు అవసరం లేదని దరఖాస్తుదారులు స్పష్టం చేస్తుండగా మొత్తం నగదు చెల్లిస్తేనే సర్వీసు జారీ చేస్తామని అధికారులు చెబుతుండటం వివాదాలకు దారితీస్తోంది.

దూరవిద్య ఫలితాలు

తిరుపతి (ఎస్వీయూ) : ఎస్వీయూ దూరవిద్య విభాగానికి సంబంధించిన డిగ్రీ మూడో ఏడాది బీఏ, బీకాం, బీఎస్సీ ఫలితాలను బుధవారం ఎట్టకేలకు విడుదల చేశారు. ఈనెల 21వ తేదీన 'ఈనాడు'లో 'ఎస్వీయూలో దిద్దుకోని తప్పులు' శీర్షికన కథనం వెలువడగా ఉన్నతాధికారులు స్పందించి ఆ విభాగం యంత్రాంగంతో అదేరోజున సెనేట్ హాలులో సమావేశ నిర్వహించారు. కనీసం మూడో ఏడాది ఫలితాలు వెల్లడిస్తే వారి విద్యా సంవత్సరం వృథా కాకుండా ఉంటుందని సూచించడంతో ఫలితాలు ప్రకటించారు.

ఈనాడు కథనానికి స్పందన

డిసెంబరులో విశేష పర్వదినాలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో డిసెంబరులో పలు విశేష పర్వదినాలు నిర్వహించనున్నారు. ● 2న చక్రతీర్థ ముక్కోటి ● 4న కార్తికపర్వ దీపోత్సవం, తిరుమంగైయాళ్వార్ శాత్తుమొర ● 5న తిరుప్పాణాళ్వార్ వర్ష తిరునక్షత్రం ● 16న ధనుర్మాసం ప్రారంభం ● 19న తొండరప్పొడియాళ్వార్ వర్ష తిరునక్షత్రం, అధ్యయనోత్సవాల ప్రారంభం ● 29న చిన్న శాత్తుమొర ● 30న వైకుంఠ ఏకాదశి, శ్రీవారి స్వర్ణ రథోత్సవం ● 31న వైకుంఠ ద్వాదశి, శ్రీవారి చక్రస్నానం.

అమృతం పంచి.. ఆయువుపోసి

ఆదర్శం ఈ మాతృమూర్తులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానం. అలాంటి తల్లిపాలు చిన్నారుల నోటికి అందక ఎందరో వ్యాధుల బారిన పడిపోతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు వెయ్యిమంది శిశువులు తల్లిపాలకు నోచుకోవడం లేదనే అంచనా. వాటిని అవసరమైన బిడ్డలకు అందించేందుకు నెలకొల్పిన 'తల్లిపాల నిధి'కి ఎందరో మాతృమూర్తులు తమ మిగులు పాలను చేరవచేస్తూ అమృతమూర్తులుగా నిలుస్తున్నారు. ● రోటరీ క్లబ్ రూ.35 లక్షల నిధులతో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో తల్లిపాల నిధిని అందుబాటులోకి తెచ్చింది. సుమారు 500 యూనిట్ల తల్లిపాలు భద్రపరిచే సామర్థ్యం ఉంది.

బ్రెస్ట్‌పంపు ద్వారా తల్లిపాలు పడుతున్న మహిళ

రెండుసార్లు నేలపాలు చేశా

తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియక ఇదివరకు జరిగిన రెండు కాన్పుల సందర్భంగా బిగుసుకున్న తల్లిపాలను నేలపాలు చేశానని చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం గల్లవారిపల్లెకు చెందిన **గృహిణి రజని** తెలిపారు. నెలలు తక్కువగా ఉన్న బిడ్డని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తీసుకువచ్చానని, మూడో రోజు నుంచి పాలు పడ్డాయని, ఎక్కువ కావడంతో వారం రోజుల్లో **మూడు** లీటర్లు పైగా ఇచ్చినట్లు వెల్లడించారు.

ఏఎన్ఎం సమాచారంతో..

తిరుపతి అన్నారావు కూడలికి చెందిన గృహిణి **దాసరి సుప్రజ** గతేడాది జూన్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆరోగ్య సలహాలు అందజేసేందుకు వెళ్లిన ఏఎన్ఎం సలహాతో మొదటిసారి బ్రెస్ట్‌పైపు ద్వారా పాలు ఇప్పించింది. రోజూ ఇంటి వద్ద పాలు సేకరించి బాటిల్‌లో పెడితే.. రోటరీ క్లబ్ అధ్యక్షుడు దామోదరంనాయుడు వచ్చి తీసుకెళ్లేవారు. ఇలా ఆరునెలల పాటు **20** లీటర్లు పైగా తల్లిపాలు అందజేశారు.

ఇంట్లో భద్రపరిచి.. ఒకేసారి అందజేసి..

తిరుపతి రాఘవేంద్రనగర్‌కు చెందిన **డాక్టర్ లహరి(30)** రుయా చిన్నపిల్లల విభాగంలో వైద్యురాలిగా పనిచేసేవారు. గతేడాది ఫిబ్రవరిలో మగబిడ్డకు జన్మనిచ్చారు. ఐదునెలల పాటు సేకరించి.. నిల్వ చేశారు. వ్యాపారవేత్త అయిన భర్తతో కలసి కాపురం హైదరాబాద్‌కు మార్చాల్సి వచ్చింది. ఆ సమయంలో **20** లీటర్లను తల్లిపాల నిధికి అప్పగించారు. పాలిండ్లు ఖాళీ చేయడంతో తల్లులు రోగాల బారినపడే అవకాశం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు.

లేని బిడ్డలకు పంచాలనే

తల్లిపాలకు నోచుకోని బిడ్డలకు అమృతంలాంటి పాలను పంచాలనే సంకల్పంతో మిగులు తల్లిపాలు అందజేశానని తిరుపతి విద్యానగర్‌కు చెందిన స్విమ్స్ గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ **డాక్టర్ సోనా తేజస్వి** పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చారు. రెండునెలల్లో **34.215** లీటర్లను నిధికి ఇచ్చారు.

తల్లిపాల నిధి వివరాలు
(2024 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు)

- సేకరించిన తల్లిపాలు - 370 లీటర్లు
- పాలు ఇచ్చిన తల్లులు - 3,056
- తీసుకున్న శిశువులు - 5,975

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు :
మెటర్నటీ ఆసుపత్రి : 0877-2230367, 95663 57503
రోటరీ క్లబ్ : 94914 21999, 99496 53222

విలీనం.. ఎటో?

గూడూరు పట్టణం, వెంకటగిరి గ్రామీణం: జిల్లాల పునర్విభజన అంశాన్ని కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. వైకాపా ప్రభుత్వం జిల్లాల విస్తరణలో భాగంగా రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరులోనే ఉంచి వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలను తిరుపతిలో చేర్చింది. అప్పటి నుంచి డివిజన్ల పరంగా ఆత్మకూరులో కలువాయి.. నెల్లూరులో రాపూరు, సైదాపురం.. తిరుపతి జిల్లా గూడూరులో వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాలు ఉన్నాయి. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలన్న ఆశలు మిణుకుమిణుకుమంటున్నాయి. ఎమ్మెల్యేగా గెలిచిన పాశిం సునీల్‌కుమార్ రెండు సార్లు అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరపున గళం వినిపిస్తూ వచ్చారు. తాజాగా వెంకటగిరిలోని అన్ని మండలాలను తిరుపతి జిల్లాలోకి చేర్చుతూ వాటన్నింటినీ గూడూరు రెవెన్యూ డివిజన్ కిందికి తెచ్చే ప్రతిపాదన ఉంది. మంత్రివర్గం ఆమోదంతో పూర్తి స్పష్టత రానుంది.

నెల్లూరులో కలపాలని మెయిల్ : గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే సునీల్‌కుమార్ బుధవారం మెయిల్ ద్వారా విన్నవించారు.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

గుడిపాలలో హైజాకర్ల ముఠా హల్‌చల్

‣ ఎర్రచందనం వాహనం అటకాయించే యత్నంలో వేధింపులు

ఈనాడు- చిత్తూరు: జిల్లా కేంద్రానికి సమీపంలోని గుడిపాలలో హైజాకర్ల ముఠా హల్‌చల్ చేసింది. కొంతకాలంగా ఎర్రచందనం, గుట్కా అక్రమ రవాణా చేసే వాహనాలను అడ్డగించి డబ్బులు వసూలు చేస్తోన్న ఓ గ్యాంగ్.. రెండు రోజుల కిందట కారులో కుటుంబంతో కలిసి ప్రయాణిస్తున్న మహిళను ఇబ్బంది పెట్టింది. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఎర్రచందనం తరలిస్తోన్న వాహనానికి పైలట్‌గా వస్తోందని భావించి కారును ఆపి ఆమెను వేధించగా ఆమె బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారించి వదిలేశారు. పట్టుబడిన ముఠాలో అత్యధికులు వైకాపా కార్యకర్తలని సమాచారం. గతంలోనూ ఈ బృందం రెండుమూడు వాహనాలను హైజాక్ చేసింది. వీరివెనుక మరో పార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నేత ఉన్నట్టు తెలుస్తోంది. సమాచారం ఇచ్చిన వ్యక్తులు ఫిర్యాదు చేయకపోవడం.. ఒత్తిళ్లు రావడంతో పోలీసులు కేసు నమోదు చేయకుండా మిన్నకుండిపోయారు.

రండి.. వేడివేడిగా భోంచేయండి

■ కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుకు..
■ కూటమి ప్రభుత్వ కీలక నిర్ణయం

పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రాచపాళెంలో ఇస్కాన్ ఏర్పాటు చేసిన వంటశాల

పుత్తూరు, చిత్తూరు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత నాణ్యంగా అందనుంది.. వేడివేడిగా ఆహారాన్ని అందించి కడుపు నిండాభోంచేసేలా రంగం సిద్ధం చేస్తోంది.. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన ఆహారం అందించాలనే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాలకు అనుగుణంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్లు(కేంద్రీకృత వంటశాలలు) ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో, మరి కొన్ని చోట్ల మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకుల ఇళ్ల వద్ద భోజనాన్ని సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి తెచ్చి పిల్లలకు అందించేసరికి ఆహారం అంతగా రుచించడం లేదు. ఈ నేపథ్యంలో సెంట్రలైజ్డ్ కిచెన్లు ఏర్పాటు చేసి నాణ్యమైన భోజనం అందించాలని మంత్రి లోకేశ్ ఆదేశించడంతో నివేదించారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో 14 ఏర్పాటవుతాయి. మండలానికి ఒకటి చొప్పున అయితే 65 ఏర్పాటు కానున్నాయి. మూడునాలుగు మండలాలకు ఒకటి చొప్పున అనుకుంటే.. 20 వరకు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

ప్రయోజనాలు ఇవీ..

● నాణ్యమైన, శుచిగా ఉండే ఆహారం ● సత్వరమే పిల్లలకు అందజేత ● తయారీలో పారదర్శకత

చిత్తూరు జిల్లాలో పాఠశాలలు: 2,575 మొత్తం విద్యార్థులు: 1,62,343 మంది



(c) eenadu

పెచ్చు పడిందా.. ప్రాణాలు గోవిందా!

జీడీ నెల్లూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దుస్థితి ఇది. ఇక్కడ 250 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. కానీ తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయుల విశ్రాంతి గది మరింత ప్రమాదకరంగా మారింది. పెచ్చులు పడతాయేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. వర్షం సమయంలో భవనం కారుతోందని చెబుతున్నారు. భవన పరిసరాలు సైతం పనికిరాని మొక్కలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. - ఈనాడు, చిత్తూరు

ఆటల్లో ఆత్మవిశ్వాసం

షాట్‌పుట్ పోటీలను పర్యవేక్షిస్తున్న అధికారులు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: దివ్యాంగుల శ్రేయస్సు, హక్కుల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని డీఎస్‌డీవో బాలాజీ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం చిత్తూరు డీఎస్‌ఏ మైదానంలో విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి షటిల్, అథ్లెటిక్స్, చెస్ పోటీలను నిర్వహించారు. దివ్యాంగులు ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు డీఎస్‌డీవో బాలాజీ తెలిపారు. జిల్లా పర్యాటక అధికారి నరేంద్ర, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భారతి

చిత్తూరు(న్యాయవిభాగం, విద్య), న్యూస్‌టుడే: రాజ్యాంగ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.ఎస్.భారతి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని బీవీఎస్ కణ్ణన్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయ్యాయన్నారు. ఎంఈవో సెల్వరాజ్, హెచ్‌ఎం కోమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మహిళా వర్సిటీలో ధర్మనిధి సదస్సు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో గురువారం 'శ్రీ పోతూరి వేంకట సుబ్బారావు స్మారక ధర్మనిధి సదస్సు' నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుభాషిణి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ రచయిత్రి ఓల్గా రానున్నట్లు చెప్పారు. తెలుగు విభాగాధిపతి మధుజ్యోతి అధ్యక్షత వహిస్తున్నారన్నారు.

'ప్రజల స్వేచ్ఛను హరించిన వైకాపా'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: నాటి వైకాపా పాలనలో ప్రజల స్వేచ్ఛను హరించారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ ఆరోపించారు. తెదేపా జిల్లా కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన 20 రోజుల్లోనే ప్రజావేదిక కూల్చి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారన్నారు. దేశ ఐక్యత, రాష్ట్ర ప్రగతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, మంజుష్ పాల్గొన్నారు.

దర్శన టికెట్ల జారీలో మార్పులు: అదనపు ఈవో

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు అందించే టోకెన్లు, టికెట్ల జారీ విధానంలో ఈ ఏడాది మార్పులు తీసుకువచ్చామని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీ విధానానికి స్వస్తిపలికి తొలి మూడు రోజులు లక్కీడిప్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు.

సిరులొలికించే.. చిరుధాన్యాలు

సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
- కొర్ర: 1.9
- సామ: 0.3
- సజ్జ: 2251.2
- మొక్కజొన్న: 68.4
- జొన్న: 1.2
- రాగులు: 1.6

ఈనాడు డిజిటల్, తిరుపతి: కరోనా తర్వాత కాలంలో ఎక్కువ మంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. దీంతో జిల్లాలో చిరుధాన్యాల వినియోగం పెరిగింది. రాగి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, సామలు మొదలైన వాటితో తయారయ్యే ఉత్పత్తులను తింటున్నారు. పోషక విలువలు ఎక్కువ, ఖర్చు తక్కువ కావడంతో రైతులు సైతం ఆసక్తి చూపుతున్నారు. కానీ అధిక ఆదాయం ఇచ్చే కొర్ర సాగుపై అవగాహన లేక పూర్తిస్థాయిలో పండించలేకపోతున్నారు.

100 గ్రాముల్లో పోషకాల శాతం..

పంట	మాంసకృత్తులు	పిండిపదార్థం
కొర్ర	1.2	63.2
సామ	9.7	60.9
జొన్న	10.4	70.7
సజ్జ	11.8	67
రాగి	7.7	72.6

ప్రభుత్వం నుంచి సహకారం..

మిల్లెట్లను సాగు చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. ఇవి ఆరోగ్యానికి మంచివి. వీటిని తక్కువ నీటితో పండించొచ్చు. సాగుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుంది. నూతనంగా సాగు చేయాలనుకునే రైతులు ఆయా మండలాల్లోని వ్యవసాయాధికారులను సంప్రదించాలి. - ఎస్.ప్రసాదరావు, జేడీ, తిరుపతి

జిల్లాలో వివరాలు..	పంటలు	సాగు చేస్తున్నది	విస్తీర్ణం	విక్రయశాలలు
	చిరుధాన్యాలు	2,500 మంది	3,200 హెక్టార్లకు పైగా	25 పైగా

తక్కువ ఖర్చుతో సాగు..

- వరి, గోధుమలతో పోలిస్తే కొర్రలకు నీటి అవసరం చాలా తక్కువ.
- తెగుళ్లు, చీడపీడలను సహజంగా తట్టుకునే శక్తి కలిగి ఉండటంతో రసాయన మందుల వినియోగాన్ని విస్మరించొచ్చు.
- 3, 4 వర్షాలకు మూడు నెలల్లోనే పంట కాలం పూర్తవుతుంది.
- జీవామృతం వినియోగిస్తే అధిక దిగుబడి పొందవచ్చు.
- వరితో పోలిస్తే కొర్రలు, ఇతర చిరుధాన్యాల్లో మాంసకృత్తులు, పీచు పదార్థాలు, కాల్షియం, ఇనుము, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి.

రూ.12కే ప్రాసెసింగ్

తిరుపతిలోని ఎస్వీ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో రైతులు తీసుకొచ్చిన ముడి సరకును ప్రాసెస్ చేస్తారు. కిలోకు కేవలం రూ.12 మాత్రమే తీసుకుంటున్నారు. నాలుగు రకాల యంత్రాలతో వడపట్టి అందజేస్తారు. ఏటా ఇక్కడ మూడు నుంచి 5 వేల కిలోల పంట ప్రాసెస్ జరుగుతుంది.

కనులపండువగా లక్ష బిల్వార్చన

విశేష అలంకరణలో అయ్యప్పస్వామి

పుత్తూరు, న్యూస్‌టుడే: శ్రీ కామాక్షీ సమేత సదాశివేశ్వరాలయంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామికి బుధవారం లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో జ్యోతి పూజ చేపట్టారు. స్వామిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుర్తింపులేని దుకాణం సీజ్

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంబీ రోడ్డులో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చెన్నై శరవణ ఆప్టికల్స్‌ను.. తిరుపతి జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం సీజ్ చేశామని గోవిందపాళెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కేఆర్ రమేష్ తెలిపారు. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేశామని చెప్పారు. సామాజిక ఆరోగ్య అధికారి శివయ్య, ఆరోగ్య కార్యకర్త శోభన్‌బాబు, వీఆర్వో బాబు, పోలీసులు పాల్గొన్నారు.

అర్జున తపస్సు అదరహో!

జీవకోనలోని జీవలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 21వ మహాభారత యజ్ఞోత్సవాల్లో బుధవారం అర్జున తపస్సు మాను అధిరోహణ ఘట్టం ప్రదర్శించారు. అర్జున పాత్రధారి మానును అధిరోహించి భక్తులను ఆశీర్వదించారు. మహిళా భక్తులు మానుకు పూజలు చేశారు. భాగవతారిణి డాక్టర్ వి.విజయకుమారి శశిరేఖా పరిణయంతో ఆకట్టుకున్నారు.
- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

విరాళం అందజేస్తున్న రాజేంద్రప్రసాద్, స్వరూపరాణి కుటుంబ సభ్యులు

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌కు చెందిన రాజేంద్రప్రసాద్, స్వరూపరాణి.. రూ.1,00,500 విరాళంగా ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు బుధవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

గణనాథుడి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

జస్టిస్ గోపాలకృష్ణారావుకు జ్ఞాపిక ఇస్తున్న ఈవో కిషోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద వారికి స్వాగతం పలికారు. మూలవిరాట్టు దర్శనం అనంతరం వారికి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు పాల్గొన్నారు.

రైతన్నా-మీకోసం కార్యక్రమంలో పాల్గొనాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతన్నా-మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొనాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. జిల్లా నుంచి 2.02 లక్షల మంది రైతుల్ని కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. సమస్యలు తెలుసుకుని, పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అన్నదాత సుఖీభవ నగదు జమలో ఇబ్బందులు గుర్తించాలని, రాయితీ విత్తనాలు, ఎరువుల సరఫరా సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనే వివరాలు సేకరించాలన్నారు.

మహిళలకు వంటగ్యాస్, పొయ్యిలు అందిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాశ్

మహిళల సంక్షేమానికి కృషి

నగరి, న్యూస్‌టుడే: మహిళల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన కార్యక్రమం ప్రారంభించారు. తొలుత నగరిలోనే పథకం ప్రారంభించామని, 500 మంది దరఖాస్తు చేసుకుంటే, తొలివిడతలో 150 మందికి గ్యాస్ పొయ్యిలు అందిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన వారి ఇళ్లకు పంపిస్తామన్నారు. ఆర్డీవో అనుపమ, కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో వాణి, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు గుణశేఖర్, జవహర్‌రెడ్డి, గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ బాలాజీ, సీఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుధారాణి, చిత్రంలో అధికారులు

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రారంభించనున్న సంజీవని డిజిటల్ నర్వ్ కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో సుధారాణి ఆదేశించారు. చిత్తూరు నగరంలోని సీతమ్స్ కళాశాలలో బుధవారం ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ప్రారంభించారు. సంజీవని కేంద్రంలో గుండె వ్యాధులు, థైరాయిడ్, రక్తపోటు, మధుమేహం, గర్భిణులు, వృద్ధులు, చిన్నపిల్లలకు ఉచిత సేవలు అందిస్తారన్నారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా టీకాల అధికారి హనుమంతరావు, వైద్యులు ప్రవీణ, అనూష, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవం.. వేంకటేశ్వరుడి కల్యాణం

వడమాలపేట మండలంలోని అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం శ్రీదేవి, భూదేవి, ప్రసన్న వెంకటేశ్వరుని ఉత్సవమూర్తులను కల్యాణ వేదిక వద్ద ఉంచారు. పుష్పాలు, పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణం నిర్వహించారు. అధికారి వేణుగోపాల్‌రాజు, అర్చకులు సూర్యకుమారాచార్యులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వడమాలపేట

విద్యుదాఘాతంతో... కార్పొరేషన్ డైరెక్టర్ మృతి

వి.భూపతి (పాతచిత్రం)

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: గృహప్రవేశ వేడుకల కోసం దీపాలంకరణ చేసేందుకు వెళ్లిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు వి.భూపతి (35) విద్యుదాఘాతంతో మృతి చెందారు. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. రామకుప్పం మండలంలోని వీర్నమలకు చెందిన భూపతి శుభకార్యాలకు శామియానాలు, విద్యుదీపాలంకరణ చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కుప్పం మండలంలోని దేవరాజపురంలో పనులు చేసేందుకు బుధవారం వెళ్లారు. సాయంత్రం అలంకరణ చేస్తుండగా ఇంటి సమీపం నుంచి వెళ్తున్న 11కేవీ తీగలు తగలడంతో షాక్‌కు గురై మిద్దెపై కుప్పకూలిపోయారు. కుప్పం పీఈఎస్‌కు తరలించేసరికి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈయన మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంతాపం తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ మేనేజర్ దుర్మరణం

గోపినాథ్ (పాతచిత్రం)

గంగవరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు... బంగారుపాళ్యం మండలం ఊటవంకకు చెందిన గోపినాథ్(35) పలమనేరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పని చేస్తున్నారు. పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేటలో ఉన్న అత్తగారింటికి వెళ్లి కారులో వస్తుండగా బాలేపల్లె వద్ద టిప్పర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయనను పలమనేరు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

నదిలో మునిగి యువకుడి మృత్యువాత

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్నానం చేసేందుకు నదిలో దిగిన యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. జీడీ నెల్లూరు మండలం మహదేవ మంగళానికి చెందిన విజయ్‌కుమార్ (24) శ్రీరంగరాజపురం మండలం చొక్కమడుగులోని బంధువుల ఇంటికి బుధవారం వెళ్లాడు. మధ్యాహ్నం కార్వేటినగరం మండలంలోని కుశస్థలి నదికి వెళ్లి నీటిలో మునిగిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని వెలికితీశారు.

కారు, లారీ ఢీ: ముగ్గురికి గాయాలు

గుడిపాల, న్యూస్‌టుడే: చిత్తూరు-వేలూరు మార్గంలో గొల్లమడుగు వద్ద బుధవారం ఉదయం కారును లారీ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతికి చెందిన మోహిత్(20), రియాజ్(20), దేవేంద్ర(23) శబరిమల వెళ్లి తిరిగి వస్తున్నారు. గొల్లమడుగు వద్ద వేలూరు వెళ్తున్న లారీ ఢీకొనడంతో గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య.. శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు): రైలు కింద పడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాచగున్నేరి సమీపంలో రైలు పట్టాలపై మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు చేరకుని మృతుడిని స్థానిక పరిశ్రమలో పని చేసే ఉత్తరాది రాష్ట్రానికి చెందిన రాబి రాజ్వల్(30)గా గుర్తించారు.

ఉపాధ్యాయుల ఇంట్లో బంగారం చోరీ

పుత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆరేటమ్మ కాలనీలో నివసిస్తున్న ఉపాధ్యాయ దంపతులు బుధవారం తిరుపతిలోని ఇంటికి వెళ్లారు. రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. 44 గ్రాముల బంగారం, 433 గ్రాముల వెండి దోచుకెళ్లారు. గురువారం మధ్యాహ్నం వారు ఇంటికి వచ్చి చూడగా తాళాలు తెరిచి ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇన్‌ఛార్జి బాధ్యతల తొలగింపు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జీడీనెల్లూరు ఇన్‌ఛార్జి సీఐ శ్రీనివాసంతిని బాధ్యతల నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆమె డీటీఆర్‌బీ సీఐగా ఉండగా ప్రస్తుతం జీడీనెల్లూరు నుంచి తొలగించి మళ్లీ పాత స్థానానికే పంపించారు.

ఆలయాల నిర్మాణానికి నిధులు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకారుల కాలనీల్లో ఆలయాల నిర్మాణానికి తితిదే ఆధ్వర్యంలో నిధులు అందించనున్నట్లు దేవదాయ శాఖ సహాయ కమిషనర్ చిట్టెమ్మ బుధవారం తెలిపారు. ఆలయాన్ని నిర్మించే స్థల విస్తీర్ణాన్ని అనుసరించి మూడు కేటగిరీల్లో నిధులు మంజూరు చేస్తామన్నారు. పూర్తి వివరాలకు చిత్తూరులోని జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ- సీపీఎం నాయకులు

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్‌ల అమలుకు ప్రకటన విడుదల చేయడం దారుణమని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు నాగరాజన్, గంగరాజు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా గిరింపేట రోడ్డుపై బుధవారం నిరసన చేపట్టారు. కార్మికశాఖను నిర్వీర్యం చేసేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయన్నారు. నాయకులు దాస్, శివ, మణి, గోపినాథ్, విజయకుమార్, విజయగౌరీ, జమిలాబీ, బాలాజీ, జయశంకర్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ (इंडियन बैंक Indian Bank, इलाहाबाद ALLAHABAD)

దిగువమాఘం బ్రాంచ్, అరగొండ రోడ్డు, దిగువమాఘం, తవణంపల్లి పోస్టు మరియు మండలం, చిత్తూరు జిల్లా, ఫోన్ నెం.: 9490690240

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, దిగువమాఘం బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.02.01.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

1.మెస్సర్స్ సన్ షైన్ స్టీల్ ఇండస్ట్రీ, ప్రొప్రయటర్ : శ్రీమతి ఆర్.లత (ఋణగ్రహీత/తనఖాదారు)
చిరునామా 1: దిగువపూనేపల్లి గ్రామం, ఎగువపూనేపల్లి పోస్టు, పెనుమూరు మండలం, చిత్తూరు జిల్లా.
చిరునామా 2: రిజిస్టర్డు ఆఫీస్: ప్లాట్ నెం.42 ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్క్, గంగాధర నెల్లూరు గ్రామ పంచాయితీ మరియు మండలం, చిత్తూరు జిల్లా.
బకాయి మొత్తం : తేది.24-11-2025 నాటికి : రూ.1,79,25,862.00 + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు
స్థిరాస్తి వివరములు : ఆస్తి 1 : చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ సబ్ జిల్లా, పెనుమూరు మండలం, కలవకుంట గ్రామ పంచాయితీ, కలవకుంట గ్రామ ఖాతాలలోని భూమి మరియు అందలి భవిష్యత్తులో నిర్మించబోవు సూపర్ స్ట్రక్చర్ నిర్మాణాలుతో సహా కలదు.
ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, కలవకుంట గ్రామ పంచాయితీ, సన్యాసిపల్లి గ్రామం, కలవకుంట రెవెన్యూ గ్రామం, సర్వే నెం.657/ఎ మరియుబి 657/బి లలోని శ్రీమతి ఆర్.లత, భర్త : శ్రీ ఆర్.భూపతి గారి ఖాళీ వ్యవసాయేతర భూమి.
1. సర్వే నెం.657/ఎ- మెట్ట - 0.13 సెంట్లు, 2. సర్వే నెం.657/బి-మెట్ట-0.30 సెంట్లు
స్థలమునకు హద్దులు : తూర్పు : శ్రీ కె.రామచంద్రయ్య గారి భూమి (సర్వే నెం.685), పడమర : భాస్కర రెడ్డి గారి భూమి (సర్వే నెం.656), దక్షిణం : ఆర్.భూపతి గారి భూమి (సర్వే నెం.658 మరియు 661), ఉత్తరం : బండి బాట (సర్వే నెం.655).
మొత్తం విస్తీర్ణం భూమి : ఎ.0.43 సెంట్లు లేదా 2081.20 చ.గ.లు.
రిజర్వు ధర : రూ.11,60,000/- ధరావతు : రూ.1,16,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్థి ఐడి నెం.: IDIB6814796989
ఆస్తి 2 : చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ సబ్ జిల్లా, గంగాధర నెల్లూరు మండలం, జి.డి.నెల్లూరు రెవెన్యూ ఖాతాలో, సర్వే నెం.810/2 లోని ఎ.0.20 సెంట్లు విస్తీర్ణం మరియు 810/3 లోని ఎ.0.13 సెంట్లు విస్తీర్ణం.
మొత్తం 0.33 సెంట్లు, ఇండస్ట్రీయల్ పార్కు ప్లాటు నెం.42 శ్రీమతి ఆర్.లత, భర్త : శ్రీ ఆర్.భూపతి గారికి చెందినది.
హద్దులు : తూర్పు : ప్లాటు నెం.561 & 562, పడమర : 15 మీటర్లు వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.43 (సర్వే నెం.810/2), దక్షిణం : ప్లాటు నెం.41 (సర్వే నెం.810/3),
మొత్తం విస్తీర్ణం భూమి : 14468.65 చ.అ.లు లేదా 1344.67 చ.మీ.లు లేదా ఎ.0.33 సెంట్లు.
రిజర్వు ధర : రూ.63,00,000/- ధరావతు : రూ.6,30,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/- ఆస్థి ఐడి నెం.: IDIB6814796989A
* ఆస్థి/లు పై ఋణభారములు ఏమైనా ఉన్నచో : దిగువమాఘం శాఖ మినహాయించి
ఇ-వేలం తేది & సమయం : 02-01-2026 ఉదయం గం.11.00 నుండి సాయంత్రం గం.05.00 ల వరకు
బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్ లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd వారి వెబ్ సైట్ https://baanknet.com ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్ నెంబర్ : 82912 20220 కు కాల్ చెయ్యగలరు. రిజిస్ట్రేషన్ స్టేటస్ కొరకు మరియు EMD స్టేటస్ కొరకు support.BAANKNET@psballiance.com కు E-Mail చెయ్యగలరు.
ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్ కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు-82912 20220 ను సంప్రదించండి.
https://baanknet.com వెబ్ సైట్ లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ప్రాపర్టీ ID నెంబర్ ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.
తేది : 25.11.2025, ప్రదేశం : దిగువమాఘం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

వసతి గృహాల్లో అక్రమాలకు చెక్

పర్యవేక్షణకు ప్రత్యేక యాప్

బీసీ సంక్షేమ వసతిగృహం

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సంక్షేమ వసతిగృహాల్లో అక్రమాలకు అవకాశం లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సాంకేతికతతో కూడిన ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇకపై చేసే పనుల వివరాలు ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. ఇటీవల జిల్లాలోని అన్ని వసతిగృహాల సంక్షేమ అధికారుల చరవాణుల్లో యాప్ డౌన్‌లోడ్ చేసి పనితీరును వివరించారు.

వసతి గృహాల వివరాలు..
- సాంఘిక సంక్షేమం: 57
- విద్యార్థులు: 3,500 మంది
- బీసీ సంక్షేమం: 47
- విద్యార్థులు: 2,382 మంది
- గిరిజన సంక్షేమం: 2
- విద్యార్థులు: 120 మంది

పొరపాటైతే వార్డెన్లకు హెచ్చరికలు..

- వసతి గృహాల్లో పారదర్శకత పెంచేలా హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టమ్ (హెచ్‌పీటీఎస్) పేరుతో యాప్ రూపొందించారు.
- రోజు, వారాంతం, నెలవారీ కార్యక్రమాలను నమోదు చేయాలి.
- కంచాలు కడగడం నుంచి పిల్లల హాజరు, భోజనాలు, వండిన పదార్థాలు, ఆవరణ, మరుగుదొడ్లు, తాగునీరు, గదుల శుభ్రత వివరాలు నిక్షిప్తం చేస్తారు.
- ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా వార్డెన్లకు యాప్ ద్వారా తక్షణమే హెచ్చరికలు జారీ చేస్తారు.

భోజనాల నాణ్యతపై నిఘా..

వసతి గృహాల్లో జరిగే అక్రమాలకు ఇకపై అడ్డుకట్ట పడనుందని అధికారులు భావిస్తున్నారు. భోజనాల సమయంలో ఫొటోలు తీస్తే విద్యార్థుల సంఖ్యకు ఆహారం సరిపోతుందా..? లేదా..? నాణ్యతను ఏఐ ద్వారా తెలుసుకోవచ్చు. అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే ఉన్నతాధికారులు సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమ అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

అడ్డదిడ్డంగా వెళ్లారు.. నడిరోడ్డుపై ఆగారు..

తిరుపతి నగరంలో ప్రయాణికులు గంటపాటు అవస్థలు ఎదుర్కొన్నారు. లీలామహల్ నుంచి కరకంబాడికి వెళ్లే మార్గంలో తిరుమలనంబి మాస్టర్‌ప్లాన్ రహదారి కూడలిలో బుధవారం ఉదయం 8:30 నుంచి 9:45 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించింది. ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు రోడ్డుపై వేచి చూశారు. పాఠశాలలకు వెళ్లే సమయంలో కూడలిలో పోలీసులు లేకపోవడంతో వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. - ఈనాడు, తిరుపతి

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, M CA. Regular/ Lateral Entry. ✆9381287629.

TO LET
COMMERCIAL 3 Sheds for Ware House/ Godown/ Offices Each Shed -1800 sft. Near Taj Hotel, Tiruchanur Bypass Road, Tirupati. Niranjan. 94414 94697. Email: ravi.kambham@gmai.com.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS
తిరుచానూరులోని మా ఇంటివద్ద వున్న అమ్మను రాత్రిపూట చూసుకొనుటకు అనుభవం కల్గిన మహిళ కావలెను. జీతం: 12000-15000. ✆ 94418 86594.

ఎలక్ట్రీషియన్లు కావలెను. AP SPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

వాంటెడ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఫర్ కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్. 8125110304 చిత్తూరు, తిరుపతి.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

వడివేలు యోగేశ్వర నాయుడు

పూతలపట్టు: యూటీఎఫ్ పూతలపట్టు మండల శాఖ ఎన్నికలు బుధవారం నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా చంద్ర, అధ్యక్షుడిగా వడివేలు, ప్రధాన కార్యదర్శిగా యోగేశ్వర నాయుడు, సహాధ్యక్షులుగా మునిరత్నం, శ్వేత, కోశాధికారిగా నాగరాజును ఎన్నుకున్నారు.

హెచ్ఐవీపై అవగాహన తప్పనిసరి

గుడిపాల: విద్యార్థులు హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి సంధ్య అన్నారు. బుధవారం సీఎన్ఆర్ కళాశాలలో హెచ్ఐవీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మానవహారం, ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి చంద్రమహేష్, కళాశాల వ్యవస్థాపకులు లోకేశ్ పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్ష పదవి ఇప్పించాలి

గుడిపాల, న్యూస్‌టుడే: డీసీసీ అధ్యక్ష పదవి తనకు ఇప్పించాలని.. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు జి. సెల్వం విన్నవించారు. జిల్లా పరిశీలకులుగా ఏఐసీసీ నుంచి విచ్చేసిన జయకుమార్, జిల్లా పార్టీ ఇన్‌ఛార్జి రాంభూపాల్‌కు ఆయన వినతిపత్రాన్ని అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, చిత్తూరు నగరం: సమస్య: నీవా నది పరివాహక ప్రాంతంలోని రంగాచారి వీధి వెనక దోమల బెడద ఎక్కువగా ఉంది. **-స్థానికులు**

సమాధానం: దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. **- లోకేష్, ఆరోగ్యాధికారి, నగరపాలక సంస్థ**

న్యూస్‌టుడే, పెనుమూరు : సమస్య: స్థానిక సాయినగర్ కాలనీలో మూడ్రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. **-స్థానికులు**

సమాధానం: సిబ్బందికి సమస్య తెలిపి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **-ప్రభుకిరణ్‌కుమార్, కార్యదర్శి**

న్యూస్‌టుడే, యాదమరి: సమస్య: చిత్తూరు-గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారి నుంచి భూమిరెడ్డిపల్లి, వెంకటాపురం, జన్నావాళ్లమిట్ట, లగడపాటూరుకు వెళ్లే దారిలో లైట్లు వెలగడంలేదు. **- స్థానికులు**

సమాధానం: విద్యుత్తుశాఖ సిబ్బందితో మాట్లాడి దీపాలు వెలిగింపజేస్తాం. **- లోకేష్, పంచాయతీ కార్యదర్శి**

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: శ్రీకావేరిరాజుపురం ఆదిఆంధ్రవాడలో మురుగునీటి కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. **- మురగయ్య, గ్రామస్థుడు**

సమాధానం: కాలువ నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు నివేదించాం. **- సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

న్యూస్‌టుడే, బంగారుపాళ్యం : సమస్య: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల వద్ద ఉన్న చెత్తకుప్ప తొలగించాలి. **- ఓ విద్యార్థి**

సమాధానం: తరగతి గది ముందున్న చెత్తకుప్ప తొలగింపజేస్తాం. **-రాజేంద్ర, హెచ్ఎం**

భూమిపూజ చేస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్రంలో ఎమ్మెల్యే జగన్మోహన్

రోడ్డు విస్తరణతో నగర అభివృద్ధి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణతో చిత్తూరు నగరం అభివృద్ధి దిశగా సాగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. స్థానిక కొంగారెడ్డిపల్లి, పలమనేరు రోడ్డు విస్తరణ పనుల కోసం బుధవారం డీసీసీబీ ప్రధాన కార్యాలయ ఆవరణలో భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దర్గా కూడలి నుంచి ఇరువారం వరకు వంద అడుగుల మేర రోడ్డు విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రైవేటు భవన యజమానులు, ప్రజలు సైతం విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇరువారంలోని నీవానది సప్లై ఛానల్ ద్వారా కాజూరు చెరువుకు నీటి మళ్లింపునకు సంబంధించిన పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. మేయర్ అముద, డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా నేతలు సురేంద్రకుమార్, సునీల్ కుమార్, బాలాజీ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం సాధ్యం

నగరి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంజుల పేర్కొన్నారు. ఏకాంబరకుప్పం దళితవాడలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బుధవారం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి బ్రహ్మానందం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాయామ విద్య.. మిథ్య..!

● కానరాని ఆటస్థలాలు
● దృష్టిసారించని అధికారులు
● క్రీడాకారులకు తప్పని తిప్పలు



చిత్తూరులోని పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలో మైదానం లేదు. క్రీడలు నిర్వహించాలంటే కిలోమీటరు దూరంలోని మెసానికల్ మైదానానికి వెళ్లాల్సిందే. నగరంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో మైదానాల్లేవు. ఆటల కోసం దూరంలో ఉన్న మెసానికల్ మైదానానికి వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇక ప్రైవేట్ పాఠశాలల సంగతి సరేసరి..!

న్యూస్‌టుడే, చిత్తూరు(క్రీడలు)

విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు గంటసేపైనా ఆటలాడాలి.. క్రమం తప్పక వ్యాయామం చేయాలి.. అందుకే పాఠశాలలో వ్యాయామ పీరియడ్ తప్పనిసరి చేశారు.. గత పాలకుల పుణ్యమా అని చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేకపోవడంతో వ్యాయామ విద్య మిథ్యగా మారింది.. పిల్లలను పుస్తకాలకే పరిమితమయ్యారు.. ప్రస్తుతం ఆయా పాఠశాలల్లో కనీస వసతులు కల్పిస్తే భావి క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

నియోజకవర్గం	ప్రభుత్వ పాఠశాలలు	మైదానాలు ఉన్నవి
చిత్తూరు	23	13
పూతలపట్టు	41	16
జీడీనెల్లూరు	47	26
నగరి	33	25

ప్రభుత్వ పాఠశాలల్లో ఇలా..!

చిత్తూరు, పూతలపట్టు, జీడీనెల్లూరు, నగరి నియోజవర్గాల్లో జడ్పీ, నగర పాలక, ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 144 వరకూ ఉన్నాయి. వీటిల్లో 80 పాఠశాలల్లో మైదానాలు ఉన్నాయి. మిగిలిన చోట్ల లేవు. ఆ పాఠశాలల్లో విద్యార్థులు క్రీడా సాధన కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చిత్తూరు నగర పరిధిలో పీఎన్‌సీ నగరపాలకోన్నత పాఠశాల, బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మాత్రమే క్రీడా స్థలం ఉంది. మిగిలిన పాఠశాలల్లో లేవు. కట్టమంచి, గాండ్లపల్లి, గిరింపేట, వరదప్పనాయుడు నగరపాలకోన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, పీసీఆర్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆటలు ఆడుకోవాలంటే మెసానికల్ మైదానానికి వెళ్లాలి.

ప్రైవేట్ పాఠశాలల్లో..

చిత్తూరు నగరంలో సుమారు 50 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో పేరొందినవి ఎన్నో ఉన్నాయి. కానీ వీటిలో 95 శాతం పాఠశాలల్లో ఆటస్థలాలే లేవు. వీటన్నిటికీ మెసానికల్ మైదానమే ఆటస్థలం. పేరుకు మాత్రం పెద్దపెద్ద విద్యాసంస్థలు ఇక్కడ ఉన్నా క్రీడలను ప్రోత్సహిస్తోంది కొందరే. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇతర ప్రాంతాల్లో ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. పూతలపట్టు నియోజకవర్గంలో 20 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లోనూ అదే పరిస్థితి. అసలు ఆట స్థలాల ఏర్పాటుపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. ఏదో ఒకటి అరా తప్ప ఎవరూ అంతగా దీన్ని పట్టించుకోవడం లేదు.

క్రీడలు తప్పనిసరి..

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలి. శారీరక, మానసికోల్లాసం కోసం వ్యాయామ పీరియడ్లలో క్రీడల్లో తప్పక సాధన చేయించాలి.

- బాలాజీ, డీఎస్‌డీవో

సమస్యలపై దృష్టి సారించాలి

పాలసముద్రం, న్యూస్‌టుడే: మండల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, ఎస్ఎస్ ఏపీసీ వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీలో మండల అధికారులతో బుధవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ గురప్ప, ఎంపీడీవో సతీష్, ఎంఈవో గిరిజ, వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ. ఏవో ఢిల్లీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలతో కరస్పాండెంట్ సాహిత్య

ప్రతిభ చూపి.. విజేతలుగా నిలిచి

పుత్తూరు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పట్టణంలోని స్వామి వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో బుధవారం 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అంశంపై 7, 8, 9, 10 విద్యార్థులకు ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కృతిక్, పద్మావతి, మహమ్మద్ నఫీల్ విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ సాహిత్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, ప్రశాంత్, జరీనా, నదియా పాల్గొన్నారు.

దాతల ఔదార్యం హర్షణీయం

ఐరాల, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం హర్షణీయమని డీఈవో వరలక్ష్మి తెలిపారు. కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలకు యాక్షన్ ఫర్ కమ్యూనిటీ సర్వీస్ సొసైటీ.. 10 కంప్యూటర్లు, ఒక ప్రింటర్ విరాళంగా బుధవారం అందజేశారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ విద్యపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. సంస్థ సీఈవో దశరథరెడ్డి, హెచ్ఎం గోపీనాథ్‌రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ భానుప్రకాష్, ఉప సర్పంచి విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు ప్రారంభిస్తున్న సీఈవో దశరథరెడ్డి, చిత్రంలో డీఈవో వరలక్ష్మి

ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను సత్కరిస్తున్న విజయలక్ష్మి

మండల అభివృద్ధికి సహకరించండి

వడమాలపేట, న్యూస్‌టుడే: తమ మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ విజయలక్ష్మి.. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు విన్నవించారు. తిరుపతిలోని ఆయన స్వగృహానికి బుధవారం ఆమె వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఎంపీపీ వినతికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఇటీవల అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన అనంతరం ఆమె.. ఎమ్మెల్యేను కలవడం విశేషం. ఆమె వెంట జడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి ఉన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ కోర్సులతో సత్ఫలితాలు

పుత్తూరు, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి శిక్షణ కోర్సుల్లో తర్ఫీదు పొందితే మంచి ఫలితాలు సాధించవచ్చని జనశిక్షణా సంస్థ కార్యక్రమాల అధికారి హరిబాబు పేర్కొన్నారు. స్వయం ఉపాధి పెంపొందించేందుకు రాస్ ఆధ్వర్యంలో ఆపిల్ కంప్యూటర్స్‌లో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు, ఆర్థికంగా, స్వయం సమృద్ధి సాధించేందుకు వృత్తివిద్యా కోర్సుల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో వద్ద నిరసన తెలియజేస్తున్న నాయకులు

డ్రైవర్లు, కండెక్టర్లకు నూతన చార్టు వేయాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అన్ని డిపోల్లో కండెక్టర్లు, డ్రైవర్లకు నూతన చార్టు వెంటనే వేయాలని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆర్‌హెచ్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏడీసీలను సీనియారిటీ ప్రకారం మార్పుచేయాలన్నారు. అలిపిరి డిపోలో కండెక్టర్ లూథియానా, గూడూరు డిపోలో ఎన్ఎంకే బాషాపై విధించిన అక్రమ సస్పెన్షన్ వెంటనే రద్దు చేయలన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు రఘుపతి, హేమంత్‌కుమార్, సుందరం, శివకుమార్, రమేష్‌బాబు, వినోద్‌కుమార్, దొరబాబు, వాసు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పుత్తూరు: కేకేసీ న్యాయ కళాశాలలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

తవణంపల్లె: వినాయక విద్యామందిర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పుత్తూరు: కార్వేటినగరం రోడ్డులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, దళిత సంఘ నాయకులు

కలెక్టరేట్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వినాయకం తదితరులు

దేశ ఐక్యత చాటిన రాజ్యాంగం

తవణంపల్లె, న్యూస్‌టుడే: రాజ్యాంగం దేశ ఐక్యత చాటుతుందని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐరాల క్రాస్‌లోని శ్రీవినాయక విద్యామందిర్‌లో బుధవారం విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. అసెంబ్లీలో నిర్వహణ, వాదోపవాదాలు, బిల్లుల ఆమోదం కళ్లకు కట్టినట్లు చూపారు. కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. కరస్పాండెంట్ గణపతినాయుడు, ఎంఈవో హేమలత, ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్వరచౌదరి, హరిబాబునాయుడు, దిలీప్, గిరిబాబు, రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు. **చిత్తూరు(సంతపేట):** భారతీయుల మనుగడకు ఆధారం రాజ్యాంగమని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం అన్నారు. దర్గా కూడలిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సులోచన, ఓబులేశు, సంతానం, సంగీత, కుమారి ఉన్నారు. ● విజయం, బృందావన్ పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. **చిత్తూరు గ్రామీణ:** సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ ఆధ్వర్యంలో నాయకులు దర్గా కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. **గుడిపాల:** సీఎన్ఆర్ కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. **పెనుమూరు:** స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారం చేపట్టారు. **బంగారుపాళ్యం:** రాగిమానుపెంట జడ్పీ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. **పుత్తూరు, నగరి:** రాజ్యాంగం అత్యున్నతమైనదని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. కేకేసీ న్యాయ కళాశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్వేటినగరం రోడ్డు కూడలిలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం దళితసంఘ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విజయబాబు అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్డీవో అనుపమ, డీఎస్పీ అజీజ్, ప్రిన్సిపల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు. కేకేసీ విద్యా సంస్థల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి, వైస్ ఛైర్మన్ నరసింహారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, అంబేడ్కర్ ట్రస్టు భవన్ కార్యదర్శి అపరంజి, కోశాధికారి కుప్పయ్య, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో లోక్అదాలత్ సభ్యులు సరళ, వైస్ ప్రిన్సిపల్ నరసింహులు పాల్గొన్నారు.

నగరి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఆర్డీవో అనుపమ, డీఎస్పీ అజీజ్

ప్రజల సమస్యలు పరిష్కరించాలి

నగరి, న్యూస్‌టుడే: నూతన సీఐ మల్లికార్జునరావును నియోజకవర్గ కాపు సంఘం ప్రతినిధులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆయనకు విన్నవించారు. అధికంగా ద్విచక్ర వాహనాల చోరీలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు. సీఐ మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాపు సంఘం అధ్యక్షుడు ఎం.వి.బాబు, శేఖర్, అయ్యప్పన్, వేలు తదితరులు ఉన్నారు.

యార్డు అభివృద్ధికి నిధులు ఇవ్వండి

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: అసంపూర్తిగా ఉన్న మంగసముద్రం యార్డు నిర్మాణ పనులకు రూ.9 కోట్లు మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని పలువురు నేతలు కలిసి విన్నవించారు. బుధవారం అమరావతిలో తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్‌యాదవ్, చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగినాయుడు మంత్రిని కలిశారు. మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెంకటేష్ యాదవ్ తెలిపారు.

రసాయన ఎరువులతో భూములు నిస్సారం

పుత్తూరు : రసాయన ఎరువులతో భూములు నిస్సారం అవుతున్నాయని, రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని తద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని తిరుపతి జిల్లా వ్యవసాయ పరిశోధనా సంస్థ సహ సంచాలకులు డాక్టర్ సుమతి పేర్కొన్నారు. అమరం కండ్రిగలో బుధవారం రైతన్నా-మీకోసంలో పాల్గొని మాట్లాడారు. చిత్తూరు జిల్లా ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణారావు, ఏడీఏ లక్ష్మీదేవి, ఏవో కోదండయ్య, శాస్త్రవేత్తలు రెడ్డికుమార్, సంధ్యారాణి, సతీష్, రైతు సేవా కేంద్రం వీఏఏ ప్రియాంక ఉన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి.. నగరి: కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వేలన్, బాషా, సుబ్రహ్మణ్యం, ఏసయ్య, నాగరాజు, నందకుమార్, రాజేంద్రన్, ముత్త, నేతాజీ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి.. నింద్ర: రాష్ట్రంలో రైతు కుటుంబాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అన్నారు. ఒరూరుపేటలో బుధవారం జరిగిన రైతన్నా-మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాలు గుర్తించండి.. న్యూస్‌టుడే, చిత్తూరు గ్రామీణ: పేదలకు కేటాయించిన జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టని ఖాళీ స్థలాల వివరాల్ని సేకరించాలని అర్బన్ తహసీల్దారు కులశేఖర్ సూచించారు. తన కార్యాలయంలో బుధవారం వీఆర్ఏ, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. డీటీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై దాడి.. కేసు .. బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని బలిజపల్లె గ్రామానికి చెందిన సరోజమ్మ(70) 20 ఏళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన గజేంద్ర బంధువుల వద్ద భూమి కొనుగోలు చేశారు. ఆ భూమిని మళ్లీ తమ బంధువులకు ఇచ్చేయాలని గజేంద్ర.. సరోజమ్మపై దాడి చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.

కంటెయినర్లు ఢీ- డ్రైవర్‌కు గాయాలు .. బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: పలమనేరు నుంచి చిత్తూరు వెళ్తున్న కంటెయినర్‌ను.. ముందు వెళ్తున్న మరో కంటెయినర్ అదుపుతప్పి మొగిలి ఘాట్‌రోడ్డులో దొరచెరువు వద్ద బుధవారం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ కంటెయినరు డ్రైవరు పాల్‌కు తీవ్రగాయాలవడంతో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

చర్చిలో కార్యక్రమ విషయమై గొడవ.. పాలసముద్రం: తిరుమలరాజుపురం పంచాయతీలోని ఓ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించాల్సిన స్వీకారకొడి విషయమై ఇరువర్గాలు గొడవ పడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన భానుప్రియ ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



ఇలా ఉంటే రాకపోకలు ఎలా..?

పుత్తూరు-చిత్తూరు మార్గంలో పిచ్చి మొక్కలు పెరిగి మార్జిన్ దాటి వస్తున్నాయి. ఏటా ఆర్అండ్‌బీ అధికారులు వీటిని తొలగిస్తుండటంతో అక్కడ ప్రమాదాలు చోటుచేసుకునేవి కావు. ప్రస్తుతం అవన్నీ పెరిగి రోడ్లపైకి వస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. భారీ ప్రమాదాలు చోటుచేసుకోకమునుపే సంబంధిత అధికారులు వీటిని తొలగింపజేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పుత్తూరు**

ఈ అవస్థలు తొలగేనా..?

పెనుమూరు బస్టాండు వద్ద రోజూ ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు. పనుల నిమిత్తం వచ్చేవారు వాహనాలు రోడ్డుపై ఇష్టారాజ్యంగా నిలిపేస్తుండటంతో ఈ మార్గంలో వెళ్లేవారు నానా తిప్పలు పడుతున్నారు. ఇటీవల ఓ లగేజీ వాహనం ఇక్కడ నిలపడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ట్రాఫిక్ స్తంభించినా ఎవరూ కనీసం అటుగా చూడలేదు. ఇక పండగ రోజుల్లో మటన్ మార్కెట్ ఇక్కడి రోడ్డుపై నిర్వహిస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, పెనుమూరు



పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

శిబిరానికి హాజరైన జనం

దివ్యాంగుల శిబిరానికి స్పందన

శాంతిపురం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన దివ్యాంగుల సహాయ పరికరాల లబ్ధిదారుల గుర్తింపు శిబిరానికి చక్కటి స్పందన లభించింది. మండల పరిధి 23 పంచాయతీల నుంచి 1,250 మంది దివ్యాంగులు, వృద్ధులు హాజరయ్యారు. వీరిలో 870 మందికి సహాయ పరికరాలను కాన్పూర్‌కు చెందిన అలిమ్‌కో సంస్థ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో పి.ఆర్.కుమార్ తెలిపారు.

పట్టణాన్ని కప్పేసిన మంచు దుప్పటి

జిల్లాలో మంచు కురవడం ప్రారంభమైంది. బుధవారం ఉదయం 9గంటలైనా మంచు తెరలు వీడలేదు. పట్టణంలో వీధులను పొగ మంచు కప్పేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

బహుమతులు పొందిన జీఎల్ఎస్‌ఫారం పాఠశాల విద్యార్థులు

ప్రతిభతో బహుమతులు సాధించారు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవాణి జూనియర్ ప్రైవేటు కళాశాలలో ఈనాడు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. సంజన, ఆఫ్ఘా, అయిమన్‌లు వక్తృత్వ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ దినేష్‌రెడ్డి బహుమతులు ఇచ్చారు. జీఎల్ఎస్ ఫారం పాఠశాలలో సమీరబాను, మిజ్బా, ఆయేషా బాను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టాభిరామ్ బహుమతులు పంపిణీ చేశారు.

బహుమతులు అందుకున్న శ్రీవాణి కళాశాల విద్యార్థులు

ఈసారైనా రైతన్నలకు వరి దక్కేనా

గతేడాది ఎడతెరిపిలేని వర్షాలతో దెబ్బతిన్న పంట

పుంగనూరు, న్యూస్‌టుడే: త్వరలో వర్షాలు కురుస్తాయని వాతావరణ నిర్వహణ సంస్థ హెచ్చరికలతో జిల్లాలోని పుంగనూరు, పలమనేరు, కుప్పం, చిత్తూరు, జీడీనెల్లూరు, పూతలపట్టు, నగరి నియోజకవర్గాల్లోని వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది ఖరీఫ్‌లో ఎడతెరిపి లేని వర్షాలతో వరి రైతులు నష్టపోయారు. వర్షాలకు పంటలు పడిపోవడం, పలుచోట్ల పొలాల్లోనే మొలకెత్తడంతో ఇబ్బందుల పాలయ్యారు. ఈ ఏడాదైనా పంట చేతికందుతుందేమోనని జిల్లాలో అధికంగా ఎకరాల్లో వరి సాగు చేశారు.

తొలగని ముసురు

పది రోజులుగా అడపాదడపా వర్షాలు కురవడంతో పాటు ముసురు నెలకొంటున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేయడానికి వాతావరణం అనుకూలించడం లేదు. కొందరు మెట్ట ప్రాంత రైతులు సాహసించి కోతలు మొదలు పెట్టినా ధాన్యం, గడ్డి పొలాల్లోనే మగ్గుతోంది. ఎండ తగిలిన సమయంలో ఆరబెట్టడం తుంపర్లు రాలినపుడు పట్టలతో కప్పి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. గడ్డిని మాత్రం పొలాల్లోనే ఉంచుతున్నారు. ఎకరా వరి సాగుకు రూ.25వేలు ఖర్చవుతుండటే నూర్పిడికే రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఖర్చవుతోంది. ధాన్యం.. సాగు ఖర్చులకు జమ చేసుకున్నా.. రూ.10వేల నుంచి రూ.15వేల విలువ చేసే గడ్డి దక్కుతుందని రైతులు ఆశించే వారు. అయితే గతేడాది వర్షాలతో గడ్డి పొలాల్లోనే కుళ్లిపోయింది. ఈ ఏడాది వాతావరణం ఏం చేస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

మేలుపట్ల వద్ద పొలంలో వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

ప్రభుత్వం ఆదుకోవాలి

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. సాగు ప్రారంభంలో వర్షాలు లేక నార్లు వేయడం, దుక్కులు చేయడం కష్టంగా మారింది. పైరు పచ్చగా కాగానే యూరియా వేద్దామంటే యూరియా కొరత వచ్చింది. కోతకు వచ్చిన సమయంలో వాతావరణం అనుకూలించడం లేదు. ధాన్యం కాపాడుకోవడానికి పట్టలు అందుబాటులో లేవు. ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రబీలో రైతన్నలను ప్రభుత్వం అండగా నిలిచి విత్తనాలు, ఎరువులు, పట్టలు రాయితీపై ఇచ్చి ఆదుకోవాలి. **- నారాయణ, రైతు, మేలుపట్ల**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమస్య: బైరెడ్డిపల్లె చంద్రబాబు కాలనీ శివారు వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తోంది. దోమల వ్యాప్తితో ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. **– స్థానికులు**

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **– మహేష్, కార్యదర్శి**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బాలికోన్నత పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం ఉంటోంది. సమీప దుకాణాల వారు వ్యర్థాలను పాఠశాల ఎదురుగా వేయడంతో దుర్వాసన వస్తోంది. **– కుమార్, పలమనేరు**

సమాధానం: పాఠశాల పరిసరాల్లో చెత్త వేయకుండ చర్యలు తీసుకుంటాం. **– ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ గంగిరెడ్డిగారిపల్లె గ్రామానికి నీరు సరఫరా చేసే బోరు మరమ్మతుకు గురికావడంతో నీటి సమస్య ఏర్పడింది. **– స్థానికులు, గంగిరెడ్డివారిపల్లె**

సమాధానం: బోరుమోటారును మరమ్మతు చేసేందుకు చొరవ తీసుకుంటాం. **– రెడ్డెప్ప, సర్పంచి, ఇరికిపెంట**

వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులతో తెదేపా ఇన్‌ఛార్జి చల్లాబాబు

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుద్దాం

రొంపిచెర్ల, కల్లూరు, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడానికి అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20వేలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని పుంగనూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లారామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రొంపిచెర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుజాత, వైస్ ఛైర్మన్ త్యాగరాజు, 17మంది కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంక్షేమ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, జిల్లా భాజపా అధ్యక్షుడు జగదీష్‌నాయుడు, భాజపా జిల్లా కార్యదర్శి మోహన్ లోకేష్, పుంగనూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి చిన్నారాయల్, మార్కెట్ యార్డు కార్యదర్శి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తేజశ్రీని సత్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర బాబు

క్రీడల్లో ప్రతిభ కనబరచాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, తమకు ఆసక్తిగల రంగాల్లో ప్రతిభ కనబరచాలని కుప్పం జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరబాబు అన్నారు. జిల్లేడ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో తృతీయ స్థానం సాధించిన పాఠశాల 8వ తరగతి విద్యార్థిని తేజశ్రీని సత్కరించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుని పుష్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతే లక్ష్యం

పుంగనూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పంచాయతీ, మండల, పురపాలక స్థాయిలో పార్టీని పటిష్టపరచడమే కమిటీల లక్ష్యమని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. బుధవారం పుంగనూరు పట్టణ, మండల కమిటీల ఎన్నిక కోసం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దేశాది ప్రకాష్, లక్ష్మణరాజు, సద్దాం, నాగరాజ, శివ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

విద్యార్థులు చరవాణులకు బానిసలు కావద్దు

సోమల, న్యూస్‌టుడే: విద్యార్థులు చరవాణులకు, దురలవాట్లకు బానిసకావద్దని ఎస్సై శివశంకర్ సూచించారు. మండలంలోని కందూరు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. చదువుల్లో పోటీతత్వం అలవరచుకోవాలన్నారు. బాల్యవివాహాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. షకీల్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు కడపనత్తం విద్యార్థులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని మాంచాల తెలిపారు. పాఠశాల విద్యార్థులు పరమేష్ కుమార్, బిందుమేఘన, గాయత్రి ఈ నెల 21న తిరుపతిలో జరిగిన అండర్-17 బేస్‌బాల్ పోటీల ఎంపికలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని చెప్పారు. నంద్యాల జిల్లా అహోబిలంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు వివరించారు. పీడీ చిరంజీవి, విద్యార్థులకు అభినందించారు.

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని మాంచాల, పీడీ చిరంజీవి

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళలు స్వశక్తితో ఎదగాలని రాయలసీమ అధ్యక్ష మండలి బిషప్ ఐజక్ వర ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక హెచ్‌ఎం చర్చి కమ్యూనిటీ హాల్ ముగింపు సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఉచిత కుట్టు మిషన్లు, పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో డివిజనల్ ఛైర్మన్ ఆనందబాబు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న బిషప్ ఐజాక్ వరప్రసాద్

పోటీలకు పేర్లు నమోదు చేసుకోవాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక సుజ్ఞానంద ఆశ్రమంలో శ్రీమద్ భగవద్గీతా జయంతి సందర్భంగా డిసెంబరు 1న నిర్వహిస్తున్న శ్రీమద్‌భగవద్గీత కంఠస్థ పోటీలకు గురువారం లోపు పేర్లు నమోదు చేసుకోవాలని శ్రీప్రజ్ఞానంద సరస్వతి, ఆశ్రమం నిర్వాహకులు రాజు బుధవారం తెలిపారు.

విద్యార్థులకు తప్పని నిరీక్షణ

కుప్పంలోని విద్యా సంస్థల్లో చదువుల కోసం శాంతిపురం మండలం నుంచి వందలాది సంఖ్యలో విద్యార్థులు వస్తుంటారు. మండల కేంద్రం నుంచి కుప్పం వెళ్లేందుకు ఉదయం వేళల్లో ఆర్టీసీ బస్సులు సక్రమంగా లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకే దఫా రెండు.. మూడు బస్సులు రావడం.. లేని పక్షంలో గంటల తరబడి రాకపోవడంతో సమయానికి కళాశాలలకు వెళ్లలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. విధిలేని పరిస్థితుల్లో ప్రైవేటు బస్సుల్ని ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసీలో స్త్రీశక్తి పథకం ద్వారా బాలికలకు ఉచిత ప్రయాణ వసతి ఉన్నా.. సమయానికి బస్సులు రానందున ప్రైవేటు బస్సులు, ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శాంతిపురం**

లేబర్‌కోడ్ రద్దు చేయాలంటూ ధర్నా

నిరసన తెలుపుతున్న నాయకులు

పలమనేరు, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించే లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలని పలమనేరు సీఐటీయూ నాయకులు ధర్నా చేశారు. బుధవారం పట్టణంలోని సిల్కుఫారం ఎదుట నిరసన తెలిపారు. కేంద్రం తీసుకొస్తున్న ఈ కోడ్ కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గిరిధరగుప్త అన్నారు. నాయకులు రాజా, జయంతి, శాంతమ్మ, ప్రతాప్, హైదర్ పాల్గొన్నారు. ● పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ రద్దు కోరుతూ నిరసన తెలిపారు.

నత్తనడకన పనులు.. అందని సేవలు

● పూర్తికాని ఆరోగ్య భవనాలు
● పట్టించుకోని అధికారులు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కోసం చేపట్టిన రెండు భవన నిర్మాణాల్లో ఒకటి ఇంకా పూర్తవలేదు. గత వైకాపా ప్రభుత్వ కాలంలో 2019 నుంచి ఇప్పటి వరకు వివిధ కారణాలతో నిర్మాణాలు జాప్యమవుతూ వచ్చాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం అందులో ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. మరో భవనం పనులు నత్తనడకన సాగుతున్నాయి.

గంటావూరు కాలనీలో అసంపూర్తిగా భవనం

ఎలాంటి వైద్యసేవలు

ఈ యూపీహెచ్‌సీ భవనాల్లో అన్ని రకాల వైద్య సేవలను అందిస్తారు. 122 రకాల రక్తపరీక్షలను చేస్తారు. ప్రసవాలనూ చేస్తారు. అయితే ప్రస్తుతం సరిపడా వైద్య సిబ్బంది లేనందున ప్రసవాలు చేయలేకపోతున్నారు.

ఎక్కడెక్కడ

పట్టణంలోని కాకతోపులో ఒకటి, గంటావూరు కాలనీలో ఒక కేంద్రం మంజూరైంది. కాకతోపులో భవన నిర్మాణానికి స్థలం లేనందున మున్సిపల్ పంప్‌హౌస్ వద్ద ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేశారు. గంటావూరు కాలనీలో భవనం ఇంకా అసంపూర్తిగా ఉంది. ఈ కాలనీలో 2 వేల కుటుంబాలు ఉన్నాయి. అంతా పేదవారు కావడంతో వారికి అక్కడ నిర్మిస్తున్న యూపీహెచ్‌సీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వారు వైద్యం కోసం పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడ త్వరగా భవన నిర్మాణం పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

వైద్యసేవలు అందక

భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నాం. చిన్న పనులు మినహా దాదాపు అంతా పూర్తయింది. మరో నెల రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాము. **-సురేష్‌బాబు, డీఈ, మున్సిపల్ కార్యాలయం, పలమనేరు**

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

బైరెడ్డిపల్లె: తీర్థం జడ్పీఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ❖ పుంగనూరు గ్రామీణ: శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

శాంతిపురం: ప్రతిజ్ఞ చేస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ డీడీ త్రివిక్రమ్, ఆర్డీవో శ్రీనివాసరాజు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం సమానత్వం, న్యాయం, సౌభాతృత్వం, స్వేచ్ఛ అని వైస్‌ప్రిన్సిపల్ రాజశేఖర్ విద్యార్థులకు వివరించారు. బుధవారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **పెద్దపంజాణి:** స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి తహసీల్దార్ హనుమంతు, మండల మాలమహానాడు అధ్యక్షుడు మంజునాథ్ నివాళులు అర్పించారు. **కల్లూరు, సదుం,** **పలమనేరు:** సదుం మండలంలోని కేకేపేట నందవనం ప్రభుత్వ ఇంటర్ కళాశాల, సదుం జడ్పీ ఉన్నత పాఠశాల, పలమనేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ కన్నయ్యశెట్టి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా నిరసన

చౌడేపల్లె, న్యూస్‌టుడే: కార్మిక చట్టాలను నిరసిస్తూ స్థానిక డీసీసీబీ సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, బ్యాంకు మేనేజరు ఆశీయా, సూపర్‌వైజరు జయప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు ముందు నిరసన తెలుపుతున్న సిబ్బంది

సందడిగా ప్రమాణస్వీకారోత్సవం

కుప్పం గ్రామీణ: కుప్పం మండలం మల్లానూరుకు చెందిన ప్రేమ్‌కుమార్ బుధవారం అమరావతిలో ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బాబు, గుడుపల్లె మండల తెదేపా అధ్యక్షులు సుబ్రమణి పాల్గొని ఆయన్ను సత్కరించారు.

మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్సీ శ్రీకాంత్‌తో ప్రేమ్‌కుమార్, నాయకులు

కష్టపడిన వారికి సముచిత స్థానం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: పార్టీ కోసం కష్టపడినవారిందరికీ సముచిత స్థానం ఉంటుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. మండలంలోని బోయకొండ వద్ద బుధవారం తెదేపా మండల కమిటీల ఎన్నిక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కార్యకర్తలు అక్రమ కేసులతో అవస్థలు పడ్డారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పంచాయతీ వార్డులన్నీ తెదేపానే గెలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిశీలకులు నాగేశ్వరనాయుడు, అమరనాథరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు పగడాల హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, తదదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవినాయుడు

బస్సు ఢీకొని వివాహితకు గాయాలు

కుప్పం గ్రామీణ, గుడుపల్లె, న్యూస్‌టుడే: గుడుపల్లె మండలం గుండ్లసాగరానికి చెందిన ధనలక్ష్మి కాలినడకన వెళ్తుండగా ప్రైవేటు పాఠశాల బస్సు ఢీకొంది. గాయపడిన ఆమెను స్థానికులు కుప్పం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

● **శెట్టిపల్లెలో..** కుప్పం-పలమనేరు జాతీయ రహదారిలో బుధవారం ఓ కారు, బస్సు ఢీకొన్నాయి. వేగంగా వస్తున్న బస్సుకు కారు అడ్డుగా రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలుకాలేదు.

రోడ్డు దాటుతుండగా మహిళకు..

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టణంలోని కొత్తయిండ్లు మున్సిపల్ ఉన్నత పాఠశాల సమీపంలో బుధవారం రోడ్డు దాటుతున్న పార్వతమ్మను ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో పార్వతమ్మకు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

పుంగనూరు, న్యూస్‌టుడే: బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.అంబేడ్కర్ అని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ఆర్ అశోక్ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేశారు. కులవివక్షతను రూపుమాపడం, దళితులకు విద్య, ఉపాధి కల్పించడానికి ఆయన కృషి చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలని కోరారు.

అంబేడ్కర్ కూడలిలో నినాదాలు చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

తెదేపా నాయకుల సంతాపం

రామకుప్పం, కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భూపతి బుధవారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఆయన మృతికి ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, రామకుప్పం మండల అధ్యక్షులు వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.ఎం.రాజు, తిరుపతి గంగమ్మ గుడి ఛైర్మన్ రవిచంద్రబాబు, నాయకులు మునస్వామి, ఆనందరెడ్డి, ఆంజనేయరెడ్డి, వెంకటరమణ, పత్ర నారాయణ, చలపతి, చిన్నికృష్ణ సంతాపం వ్యక్తం చేశారు.

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీలోని దిగువమూర్తివారిపల్లె, చిన్ననగరి గ్రామాల్లో మంగళవారం రాత్రి ఒంటరి ఏనుగు పంట పొలాలపైకి వచ్చింది. వరి, మామిడి, రాగి పొలాల్లో నష్టం చేసింది. అటవీ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు వాపోతున్నారు.

వరిపంటను తొక్కేసిన ఏనుగు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పీలేరు

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేదీ: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. **బ్రాంచ్ కార్యాలయము: పీలేరు**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **కె.గోవర్ధన్‌రెడ్డి** తండ్రి కె.వెంకటరామిరెడ్డి, యర్రాతివారిపల్లి, సదుం, పీలేరు, చిత్తూరు జిల్లా -517214
2) **కె.పి.నిరంజన్‌రెడ్డి** తండ్రి కె.ప్రభాకర్, డి.నెం.4-435, కాలేజ్ రోడ్డు, సదుం, చిత్తూరుజిల్లా -517214

ఎన్‌పిఏ తేది: **28.02.2013** డిమాండ్ నోటీసు తేది: **15.10.2025**
ఋణ మొత్తం రూ.**10,00,000** (పది లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: **PILERTF1203310013**
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. **37,32,737/-** (ముప్పై ఏడు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

కె.గోవర్ధన్‌రెడ్డి తండ్రి వెంకట్రామిరెడ్డి పేరున వున్న పత్రంనెం. 1540/2012 ప్రకారం ఆస్తి వివరములు:- చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్ జిల్లా, పుంగనూరు మండలం, పుంగనూరు మున్సిపాలిటీ, మేలుపట్ల, ఉబ్బాండ్లపల్లె దిన్నె గ్రామ లెక్కదాఖలా సర్వేనెం.16/2 లో ఎ.1.36 సెంట్లలో ఎ.0.15 సెంట్లు హద్దులు: తూర్పు: శ్రీరాములు భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ఎస్.ఫజీలుద్దీన్ విక్రయించిన భూమి, దక్షిణం: జయచంద్ర భూమి

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: పీలేరు సం/- అధీకృత అధికారి,
తేది: 25.11.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

పోక్సో ఈ-బాక్స్.. ఆకతాయిలకు చెక్

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

విద్యార్థినులపై లైంగిక దాడులు, వేధింపులు, బెదిరింపులు జరుగుతున్న సంఘటనలు తరచూ చూస్తున్నాం. బాధితులు సామాజిక, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో భయపడి ఫిర్యాదు చేయడానికి ముందుకురావడం లేదు. దీంతో ఆకతాయిలు చెలరేగిపోతున్నారు. వీటికి అడ్డుకట్ట వేసే దిశగా కేంద్రం 'పోక్సో ఈ-బాక్స్ యాప్'ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌లో ఫిర్యాదు చేస్తే బాధితుల వివరాలను గోప్యంగా ఉంచడం తోపాటు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారు.



మీ కోసం

ఫిర్యాదు ఇలా.. ☛ చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి pocso e box అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ☛ హోం పేజీలో ఎర్రరంగు బటన్‌పై క్లిక్ చేయాలి. క్రీడా ప్రాంగణం, దుకాణం, రహదారి, పాఠశాల, ట్యూషన్, బ్లాక్ మెయిల్, స్కూల్ బస్, వ్యాన్, కుటుంబ సభ్యులు, బంధువులు, ఇంటర్నెట్, చరవాణి, ఇలా రకరకాల చిత్రాలతో ఐచ్ఛికాలు కనిపిస్తాయి. బాధితులు తమ ఇబ్బందికి సంబంధించిన ఐచ్ఛికంపై క్లిక్ చేసి పేరు, ఈ-మెయిల్, చరవాణి నంబరు నమోదు చేయాలి. ఘటన సమాచారాన్ని నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి. ప్రతి ఫిర్యాదుకూ రిఫరెన్స్ నంబరు ఉంటుంది. ఆన్‌లైన్‌లో https:///ncpcr.gov.in/pocso// ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఈ యాప్ నిర్వహణ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పరిధిలో ఉంటుంది.

జాయింట్ ఎల్‌పీఎంలు ప్రతిపాదించొద్దు

కాకినాడ కలెక్టరేట్: భూముల రీ-సర్వేలో జాయింట్ ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ప్రతిపాదించవద్దని సర్వే, ల్యాండ్ రికార్డులశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు సీహెచ్‌వీఎస్ఎన్ కుమార్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఇద్దరు, ముగ్గురు రైతులకు కలిపి జాయింట్ ఎల్‌పీఎంలు జారీ చేయొద్దన్నారు.. రీ-సర్వేలో నిర్లక్ష్యం వహించినా, రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.

సుబ్రహ్మణ్యాయ నమామి

మండపేట మండలం ఏడిద సంగమేశ్వరాలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యషష్ఠి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. -న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

సంక్రాంతికి రావాలంటే.. జేబుకు చిల్లే!

భారమవుతున్న హైదరాబాద్-కోనసీమ బస్సు ప్రయాణం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సంక్రాంతికి హైదరాబాద్ నుంచి కోనసీమకు రావాలంటే రెండు నెలల ముందే ప్రయాణానికి అన్ని సిద్ధం చేసుకోవాల్సి ఉంటోంది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో బస్ టికెట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ ధరలు చూస్తే కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేటు బస్సుల సంఖ్య రోజుకు 20 ఉంటే సంక్రాంతి నేపథ్యంలో 50కు పెరిగాయి. హైదరాబాద్ నుంచి జిల్లాకు వచ్చేవారు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఎక్కువగా ఆశ్రయిస్తుంటారు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు టికెట్ల ధరలను పెంచేస్తున్నాయి.

ఆర్టీసీ ధరలతో పోల్చుకుంటే..

అమలాపురం, రావులపాలెం, రాజోలు, రామచంద్రపురం ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి ఆర్టీసీ నాన్ ఏసీ బస్సుల్లో రావాలంటే రూ.1000లోపే టికెట్ల ధరలు ఉన్నాయి. అదే ప్రైవేటు ట్రావెల్స్ నాన్ ఏసీ బస్సుల్లో రావాలంటే రూ.2 వేలు నుంచి రూ.3 వేలకు పైగాధరలు ఉన్నాయి. ఇక స్లీపర్ బెర్త్‌ల టికెట్లయితే దారుణం.

చర్యలు తీసుకుంటాం..

సంక్రాంతి నేపథ్యంలో టికెట్ల ధరల పెంపుపై యాజమాన్యాలను హెచ్చరిస్తాం. ఫిర్యాదులొస్తే చర్యలు తీసుకుని రూ.25 వేలు జరిమానా విధిస్తాం.

- దేవిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా రవాణాధికారి

వచ్చే ఏడాది సంకాంత్రికి బస్సుల టికెట్ల ధరలు (రూ.లలో)

తేదీ	ప్రాంతం	ఆర్టీసీ	ప్రైవేటు
జనవరి 10	హైదరాబాద్-రాజోలు	785	1925-2925
జనవరి 11	హైదరాబాద్ -రావులపాలెం	704	1624-2925
జనవరి 12	హైదరాబాద్ - అమలాపురం	941	1214-3425
జవవరి 13	హైదరాబాద్- రామచంద్రపురం	744	1500-1924

కొబ్బరిని రక్షించుకుందాం

☛ జిల్లా అభివృద్ధికి రూ.100 కోట్లు

☛ రాజోలు నా గుండెల్లో ఉంది

-ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు, అల్లవరం : 'నేను పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచినా.. పార్టీకి తొలి విజయం అందించి చిరుదీపంలా వెలుగులు నింపిన రాజోలు నా గుండెల్లో ఉంది' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మలికిపురం మండలం కేశనపల్లిలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను, శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలించారు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. 45 రోజులు సమయమివ్వాలన్నారు. రాజోలు మండలం శివకోటిలో పల్లెపండగ 2.0కు శ్రీకారం చుట్టి ప్రసంగించారు.

● కోనసీమ జిల్లా అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన పవన్‌కల్యాణ్, అసంపూర్తిగా ఉన్న కూనవరంలోని శివాలయాన్ని ఏడాదిలో పూర్తి చేస్తానని భరోసానిచ్చారు.

● 'నాకు సినిమాలు బతుకుదెరువు.. రాజకీయం బాధ్యత. నేను ఒక్కడినే నిర్ణయం తీసుకుని క్రమశిక్షణగా నిలబడితే.. ఇంతమంది అండగా నిలిచారు. అది ఒక దేశ ప్రధాని వద్ద మనకు ప్రత్యేక స్థానం వచ్చేవరకు వెళ్లింది. మీ అందరి బాధ చూడలేకే 'ఓజీ' చిత్రం చేశా.' అని పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

● కోనసీమ జిల్లా మినీ గూడ్స్ యూనియన్ ఫ్లెక్సీతో ఆటో డ్రైవర్లు బ్యానర్లు ప్రదర్శించారు. గత ప్రభుత్వం హరిత పన్ను వేస్తే తాము రద్దు చేశామని పవన్ తెలిపారు. వీరి సమస్యపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు 7 కిలోమీటర్ల మేర ఏటిగట్టు రహదారి నిర్మాణానికి గతంలో కొత్తపేట శాసనసభ్యుడు బండారు సత్యానందరావు విన్నవించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రూ.6 కోట్లు మంజూరు చేశానని.. తద్వారా రావులపాలెంలో సైతం ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని అన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అవసరం

రాజోలు గతంలో కేరళను తలపించేది. ప్రస్తుతం అనేక సమస్యలతో సతమతమవుతోంది. డ్రెయిన్ల ఆక్రమణల వల్ల తీర గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. గతంలోకంటే వరి సాగు సైతం పడిపోయింది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 300 అంతర్గత రహదారులు నిర్మించాం. మరో 200 రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి. ఇక్కడ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ పార్కులు అవసరం.

- దేవ వరప్రసాద్, రాజోలు ఎమ్మెల్యే

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

కొబ్బరి రైతులను ఆదుకోవాలి. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతే లేదు. దానిని రక్షించుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితిని చక్కదిద్దాలంటే కనీసం రెండేళ్లు పడుతుంది

శంకరగుప్తం డ్రెయిన్ నష్ట తీవ్రతను మ్యాప్‌ల ద్వారా ఉప ముఖ్యమంత్రికి వివరిస్తున్న అధికారులు, ఎంపీ హరీష్

సభలో సందడి చేసిన మలికిపురం వీర మహిళలు

రైతు సమస్యను వింటున్న పవన్.. వేదికపై కలెక్టర్ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే, ఎంపీలు

అధ్యక్షా.. యూత్ పార్కులపై ప్రతిపాదనలు పరిశీలిస్తాం..

మాక్ అసెంబ్లీలో విద్యార్థి వాణి

ఇసాక్ కుమార్

? సభ్యుడు: పర్యావరణ హక్కులో భాగంగా ఆడుకునే హక్కును నగర ప్రణాళికలో తప్పనిసరి చేసే ప్రణాళిక ఉందా..?

✓ మంత్రి జవాబు: ఆడుకునే హక్కు చేర్చడంపై మార్గదర్శకాలు పరిశీలనలో ఉన్నాయి.

? ప్రతి మున్సిపాలిటీలో యూత్ పార్క్ ఏర్పాటు చేసే ప్రస్తావన ఏమైనా ఉందా?

✓ యూత్ పార్కుల ఏర్పాటు ప్రతిపాదనలను పట్టణ సంస్థలు పరిశీలిస్తున్నాయి.

? కాలనీల్లో నో ఫ్లేయింగ్ బోర్డులు పెట్టడంపై ఏమైనా చర్యలు తీసుకుంటారా.. లేదా.?

✓ అలాంటి బోర్డులపై స్థానిక సంస్థలకు సరైన మార్గదర్శకాలు జారీ అవుతాయి.

ఈ ప్రశ్నజవాబులు చూస్తుంటే అసెంబ్లీలో సమావేశం రసవత్తరంగా జరిగినట్లు అనిపిస్తుంది కదూ. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించింది. రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ స్కూలు విద్యార్థి కాండ్రేగుల ఇసాక్ పట్టణాభివృద్ధి శాఖా మంత్రిగా వ్యవహరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంతో చక్కగా బదులు ఇచ్చారు. ఇసాక్ మాట్లాడుతూ ప్రసంగించడం గర్వంగా ఉందన్నారు. – న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

మన స్వాతి.. సభాపతి

శంఖవరం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో సభాపతిగా శంఖవరం ఆం.ప్ర. ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని స్వాతి బాధ్యతలను నిర్వహించింది. స్పీకర్ విధులను తూచా తప్పకుండా అమలు చేసి సభ్యులందరి చేత మాట్లాడించిన తీరు ఆకట్టుకుంది. అతిరథ మహారథుల సమక్షంలో ఎంతో నైపుణ్యంతో నిండు సభలో స్వాతి నడిపించిన సభ పలువురి చేత శెభాష్ అంటూ ప్రశంసలు పొందింది. స్వాతిని ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంఈవో ఎస్వీ రమణ, ఉపాధ్యాయులు, మండలవాసులు అభినందించారు.

రొయ్య వెలవెల.. రైతు విలవిల

న్యూస్‌టుడే, అల్లవరం

డాలర్ల పంటగా పేరొందిన రొయ్యల సాగు 9 నెలలుగా రైతులకు కాలం కలిసి రావడం లేదు. రూ.లక్షల్లో పెట్టుబడి పెట్టినా కనీసం వేలల్లో సొమ్ము చేతికి అందక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఒక పంట కాకపోతే మరో పంట అంటూ సాగు చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. వర్షాలు, పొగ మంచు కారణంగా రొయ్యలకు తెల్ల మచ్చ వ్యాధి సోకుతోంది.

నాణ్యత లేక..

సీడ్‌లో నాణ్యత లేక పోవడంతో రొయ్యలు తక్కువ కాలానికే వ్యాధుల బారిన పడుతున్నాయి. తల్లి రొయ్య నుంచి ఎక్కువ సార్లు సీడ్ ఉత్పత్తి చేయడంతో నాణ్యత తగ్గుతోంది. వేసవిలో విబ్రియో, వైట్ గట్, ఈహెచ్‌పీలు వెంటాడితే, మార్చి, జూన్, జులై ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో తెల్లమచ్చల వ్యాధి(వైట్ స్పాట్) విజృంభించింది.

అల్లవరంలో సాగులో ఉన్న రొయ్యల చెరువులు

సమన్వయం కొరవడి..

రొయ్యల సాగు సమష్టిగా చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయి. రైతుల మధ్య సమన్వయం లోపించి వ్యాధులు సోకిన చెరువుల్లో మందులు పిచికారీ చేయడం లేదు. కనీసం చుట్టు పక్కల రైతులను అప్రమత్తం చేయక పోవడంతో వైరస్ ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వేగంగా విస్తరిస్తోంది. చెరువులో సీడ్ వేసిన నెల రోజుల్లో పంట నష్ట పోతే ఎకరాలకు రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లుతుంది.

వివరాలు.. (విస్తీర్ణం వేల ఎకరాల్లో..)

- జిల్లాలో ఆక్వాసాగు విస్తీర్ణం: 45
- రైతులు: 29 వేల మంది
- ప్రస్తుతం సాగులో ఉన్నవి: 18
- సాగుకు సమాయత్తం చేస్తున్నవి: 22
- ఖాళీగా ఉన్నవి: 5

అప్రమత్తత అవసరం

రొయ్యల సాగులో అప్రమత్తత ఎంతో అవసరం. పూర్తి స్థాయి శాస్త్రీయ పద్ధతులు పాటించాలి. సీడ్ వేసే ముందే నాణ్యత పరీక్షించాలి. ఎకరాకు తగినంత మోతాదులోనే సీడ్ వేసి సాగు చేపట్టాలి. వైరస్ వచ్చిన చెరువులను పూర్తి స్థాయిలో శుద్ధి చేయాలి.

-పీవీ శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి

బౌద్ధ చరితకు నిర్లక్ష్యపు బూజు

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం కాపవరం పరిధిలోని పాండవుల మెట్టగా పిలిచే బౌద్ధ క్షేత్రంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. దీంతో ఇక్కడ ఉన్న ప్రాచీన కాలం నాటి పాండవుల మెట్టగా పిలిచే ఇది పర్యాటకానికి నోచుకోవడం లేదు. సుమారు 25 ఏళ్ల క్రితమే ఈ కొండపై కేంద్ర పురావస్తు శాఖ తవ్వకాలు జరిపి బౌద్ధ సన్యాసులు నివసించినటువంటి ఆనవాళ్లను కనుగొన్నారు. అప్పటి నుంచి ఈ క్షేత్రం పర్యాటకంగా అభివృద్ధి చెందాల్సి ఉన్నా పట్టించుకోకపోవడంతో మరుగున పడుతోంది.

మెట్ల మార్గం దుస్థితి

తగ్గుతున్న పర్యాటకులు..

దీని వద్దకు కాపవరం-మునగాల ప్రధాన రహదారికి ఆనుకుని వెళ్లాలి. ఇది అధ్వానంగా మారడంతో పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. కొండపైకి సుమారు 300 మెట్లు ఉన్నాయి. ఇవి పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా మారాయి. ప్రాచీన బౌద్ధ క్షేత్రానికి రోడ్డు కూడా లేకపోవడం బాధాకరమని ఇటీవల ఇక్కడ జరిగిన వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన అంబేడ్కర్ ముని మనుమడు రాజారత్న అశోక్ అంబేడ్కర్ అన్నారు.



భవనం.. క్రమబద్ధీకరించుకుందాం!

అమలాపురం, కలెక్టరేట్, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల పరిధిలో అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్) కింద సరిచేసుకోవడానికి అనుమతించింది. జిల్లాలో అక్రమ కట్టడాలను అధికారులు గుర్తిస్తున్నారు. ప్లాన్‌కు విరుద్ధంగా కట్టిన భవనాలు బీపీఎస్ కింద క్రమబద్ధీకరించుకోవచ్చు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాల యజమానులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పత్రాలు అవసరం..

● రిజిస్టర్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ విలువను ధ్రువీకరించే పత్రం. ● భవనం ప్లాను ● స్ట్రక్చర్ ఇంజినీర్ నుంచి భవన నాణ్యత పత్రం ● ఎన్‌క్లూజర్-4 పత్రం. ● దరఖాస్తు సమయంలో రూ.10 వేలు చెల్లించాలి. మార్కెట్ విలువ మేరకు చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.200, వాణిజ్య సముదాయాలకు రూ.80 నుంచి రూ.400 వరకు ఉంటుంది.

పురపాలక సంఘం	అమలాపురం	మండపేట	రామచంద్రపురం	ముమ్మిడివరం
అసెస్‌మెంట్లు	17,465	15,463	13,682	8,278
గుర్తించిన అక్రమ నిర్మాణాలు	118	119	220	29

దరఖాస్తు ఇలా..

యజమానులు రిజిస్టర్ సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ పత్రాలు, ప్లాన్, భవనాల ఫొటోలతో www.bps.ap.gov.in వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి.

☛ 1997 డిసెంబరు 31లోపు భవనాలకు 25 శాతం, మురికివాడల ప్రాంతాల్లో ఉన్నవాటికి 50 శాతం రాయితీ ఇస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి..

క్రమబద్ధీకరణకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు, రుణాలు, తదితర అంశాల్లో ఇబ్బందులు లేకుండా ఉంటుంది.

- నిర్మల్ కుమార్, కమిషనర్, అమలాపురం



ఆలయ కంప్యూటర్లనూ వదల్లేదు

అన్నవరంలో ఓ పొరుగు సేవల ఉద్యోగి హవా

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా పెరిగిపోతోంది. కొద్ది నెలల క్రితం ఆలయ సీసీ కెమెరాల పర్యవేక్షణ ఓ ప్రైవేటు వ్యక్తి చేతికి వెళ్లింది. తాజాగా పలు విభాగాల అధికారులకు చెందిన కంప్యూటర్లలో ఏ సమాచారం ఉందో ఓ పొరుగు సేవల ఉద్యోగి పర్యవేక్షించినట్లు చర్చ జరుగుతోంది. ఓ అధికారి, మరో ఉద్యోగి వారి వాట్సాప్ చూడకపోయినా చూసినట్లు తేలడంతో అనుమానం వచ్చి దృష్టిసారించగా విషయం బయటకు తెలిసింది. కొందరు అధికారులు ప్రశ్నించగా వాస్తవమేనని అతను అంగీకరించడంతో వారు కంగుతిన్నారని సమాచారం. ఓ ఉన్నతాధికారి కంప్యూటర్ ఆ ఉద్యోగి నియంత్రణలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత లాగిన్లు అన్నీ తీయించివేశారని సమాచారం. ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు.

(c) eenadu

కార్తికేయా.. బిడ్డనివ్వయ్యా

గొల్లప్రోలు, (పిఠాపురం) న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి గ్రామంలో వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుంచి సర్వ దర్శనాలకు భక్తులను అనుమతించి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయం వెనుక ఉగ్ర షష్ఠి మండపంలో చిత్రంలో మాదిరి సంతానం కోసం నాగులచీరతో మహిళలు నిద్రించారు.

నిలువెత్తు రూపం.. భక్తులకు అభయం

సుబ్రహ్మణ్య షష్ఠి వేడుక నేత్రపర్వంగా సాగింది. కపిలేశ్వరపురం మండలం అంగరలో స్వామివారి నిలువెత్తు విగ్రహాన్ని పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్లీ దేవసేనలతో స్వామివారి కల్యాణాన్ని వేడుకగా జరిపించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, అంగర

నేత్రానందం.. సుబ్బారాయుడి కల్యాణం

పూర్ణాలంకారంలో ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సుబ్బారాయుడి షష్ఠి సందర్భంగా ఆత్రేయపురంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం బుధవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ క్రతువు రమణీయంగా సాగింది. ఉదయం అభిషేకం దర్శనాలు, సాయంత్రం గ్రామోత్సవం ఆకట్టుకుంది. మంగళవారం రాత్రి పేరవరం, వాడపల్లి, నార్కెడుమిల్లి గ్రామాల్లో స్వామివారి కల్యాణాలు కమనీయంగా జరిపించారు.

జగన్మోహనుడి ఉత్సవం.. జగదానందం

జగన్మోహినీ కేశవస్వామి మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: చరిత్రప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి, ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరుని మాస కల్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణధారణ, మధుపర్క ప్రాశన, కన్యాదానం, పాద ప్రక్షాళన, సూత్ర, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాల క్రతువును అర్చకులు భక్తిశ్రద్ధలతో జరిపించారు. దేవస్థానం ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో బి.వి.రమణమూర్తి, గోరింట వినయ్‌కుమార్‌రాజు స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.

పతకాలు సాధించిన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

ముగిసిన ఫెన్సింగ్ క్రీడా పోటీలు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: సఖినేటిపల్లి మండలం మోరి జడ్పీ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి మొత్తం 360 మంది బాలబాలికలు హాజరయ్యారు. వీరిలో 36 మందిని జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ వెల్లడించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మందికి స్వర్ణం, 12 మందికి రజతం, 24 మందికి కాంస్య పతకాలు అందించారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు.

30న విజయవాడలో కాపునాడు స్వర్ణోత్సవ సభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ఈనెల 30న కాపునాడు స్వర్ణోత్సవ సభ జరుగుతుందని కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘునరేష్ తెలిపారు. బుధవారం ఉదయం దేవీచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. రఘునరేష్ మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షుడు గాళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే సభకు కాపు సామాజిక వర్గీయులు పాల్గొనాలన్నారు. స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ముమ్మిడి వీరబాబు, దేశినీడి రాంబాబు, రుద్ర ప్రసాద్, పిల్లా దుర్గాప్రసాద్, ర్యాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 1న భగవద్గీత పోటీలు

రాయవరం: మండలంలో లొల్లలోని విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీలు ఆన్‌లైన్ విధానంలో డిసెంబరు ఒకటిన సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లూరి శ్రీనివాస్ చౌదరి తెలిపారు. గీతాజయంతిని పురస్కరించుకుని చిన్నారులు, యువతలో నైతిక విలువలు, సేవాభావం, సంయమనం తదితర అంశాలు పెంపొందించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాల్గొనదలచిన ఔత్సాహిక యువత జూమ్ ఐడీ: 903303374, పాస్‌వర్డ్ 12345 ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుందన్నారు. నేరుగా ప్రత్యక్ష పోటీల్లో పాల్గొనే వారికి ఈ నెల 30న రాయవరం మండలం లొల్ల ఆశ్రమంలో, డిసెంబరు 7న తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం నాటవల్లిలో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. భగవద్గీతలోని 12, 16 అధ్యాయాల నుంచి ఏవైనా పది శ్లోకాలు చెప్పగలిగి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న చిన్నారులు, యువత ఈ నెల 28లోగా పేర్లను 99666 73283 లేదా website:www.manavata.org వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

గేటు పడితే గంటలే..

- సామర్లకోట - రాజమహేంద్రవరం మధ్య రెండు గేట్లు
- రైళ్ల రాకపోకల సమయాల్లో వాహనాల బారులు

న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలంలోని కేశవరం, జడ్.మేడపాడు కేంద్రాల్లోని రైల్వే గేట్లు మూస్తే గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం మధ్యలోని ఈ రెండు గేట్లు ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఒకేసారి రెండు, మూడు రైళ్లు వస్తే అరగంట నుంచి 45 నిమిషాల వరకు మూసివేయడంతో వందల సంఖ్యలో వాహనాలు కెనాల్‌రోడ్డులో నిలిచిపోతున్నాయి. గేటు తీసిన తరవాత అటు, ఇటు వాహనాలు వెళ్లడానికి మరో 30 నిమిషాల వరకు పడుతుండటంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి వాహనాలు పట్టాలపై ఉన్నప్పుడే మరో రైలు వస్తుందని గేటు కాపలాదారు హెచ్చరికలు జారీచేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

ఇదీ సమస్య..

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ముందుగా కేశవరం గ్రామంలోకి రైల్వే గేటు మీదుగా ప్రవేశిస్తాయి. దీంతో ఇక్కడే సమస్య ఏర్పడుతుంది. నిత్యం పనులపై రాజమహేంద్రవరం వెళ్లే మండపేట, రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాల్లోని వ్యాపారులు, విద్యార్థులకు ఇదే దగ్గర మార్గం కావడంతో కేశవరం రైల్వేగేటు దాటుకుని రాకపోకలు సాగిస్తారు. ఇటు రాజానగరం వైపు, ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారు జడ్.మేడపాడు రైల్వే గేటు దాటుకుని వెళ్లాలి. రాజమహేంద్రవరం వెళ్లేవారికి 6 కిలోమీటర్లు రాజానగరం వెళ్లేవారికి 20 కిలోమీటర్ల దూరం ఇలా కలిసి వస్తుంది. ఇది ప్రధాన రైల్వే మార్గం కావడంతో ప్రతి 15 నిమిషాలకు ఓసారి గేటు మూతపడుతుంది.

రైల్వే గేటు వద్ద నిలిచిపోయిన వాహనాలు

ప్రతిపాదనలు..

కేశవరం, జడ్.మేడపాడులో పైవంతెనల నిర్మాణానికి 2017లోనే ప్రతిపాదించి 2019 నాటికి కనీసం కేశవరం వద్ద నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు ప్రకటించినా ఎలాంటి కదలిక లేదు. 2023 సెప్టెంబరు 22న వైకాపా ప్రభుత్వంలో రైల్వే అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించి పైవంతెన నిర్మాణానికి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తయినా స్థల సేకరణ జరగక సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. రాజమహేంద్రవరం, అమలాపురం ఎంపీలు పురందేశ్వరి, హరీష్ మాథుర్, మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి చొరవతో వంతెనలు వస్తాయని స్థానికులు భావిస్తున్నారు.

స్థల సేకరణకు లేఖ రాశాం..

కేశవరం వద్ద 6.53 ఎకరాలు, జడ్.మేడపాడు వద్ద 5.72 ఎకరాల స్థలం సేకరించాల్సి ఉంది. దీని కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ రామచంద్రపురం ఆర్డీవో ద్వారా సికింద్రాబాద్ డివిజన్ రైల్వే చీఫ్ ఇంజినీర్‌కి ప్రతిపాదనలు పంపాం. నోటిఫికేషన్ జారీచేసిన వెంటనే స్థల సేకరణ పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం. - పి.తేజేశ్వరరావు, తహసీల్దార్, మండపేట

పాండిచ్చేరి యూనివర్సిటీ ర్యాంకు మెరుగు

యానాం: లండన్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ పరిశోధన సంస్థ క్వాక్వారెల్లీ సైమండ్స్ నిర్వహించిన తాజా పరిశీలనలో పుదుచ్చేరి కేంద్రంగా నిర్వహిస్తున్న పాండిచ్చేరి యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకు సాధించినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ మహేష్ బుధవారం తెలిపారు. 1,994 యూనివర్సిటీల ప్రమాణాలను సంస్థ పరిశీలించగా పాండిచ్చేరి వర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో 1,021- 1,030 మధ్య నిలిచిందన్నారు. ఈ ర్యాంకు సాధించడం విశేషమైన ప్రగతి అని ఆయన పేర్కొన్నారు. ఆసియా రీజియన్ విభాగంలో 827 విద్యాసంస్థల్లో 361వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 103వ 45వ స్థానం, సెంట్రల్ యూనివర్సిటీ విభాగంలో 56వ 7వ స్థానం దక్కించుకున్నారు. పరిశోధన రంగంలో సాధిస్తున్న ప్రగతి, సమర్థమైన పాలన, నిపుణులైన సిబ్బంది, పర్యావరణ రక్షణ కార్యక్రమాల వల్లే ఇది సాధ్యమైందని ఆయన వివరించారు.

రూ.11 లక్షల విలువైన బంగారం అందిస్తున్న కంబాల శ్రీనివాసరావు

వేలాయుధం తయారీకి బంగారం సమర్పణ

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రూ.25 లక్షలతో స్వర్ణ వేలాయుధం తయారు చేయిస్తున్నట్లు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా రూ.11 లక్షల విలువైన వంద గ్రాముల బంగారాన్ని ఆలయ కమిటీకి ఆయన బుధవారం అందజేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ ఆయుధం తయారీలో భాగస్వామిని అవుతానన్నారు.

నిర్ణీత గడువులోగా ప్యాకేజీ-2 పనులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): గోదావరి పుష్కరాల దృష్ట్యా ఎన్‌హెచ్-365బీబీ అప్‌గ్రేడేషన్ ప్యాకేజీ-2 పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై బుధవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్రం తరపున అవసరమైన అనుమతులు, సాంకేతిక ఆమోదాలు, నిధుల విడుదలపై సమన్వయం చేసే బాధ్యతను తాను తీసుకున్నట్లు తెలిపారు. మార్పులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్యాకేజీ-2 పరిధిలోని బుట్టాయిగూడెం-ఎల్ఎన్‌డీపేట-పట్టిసం-కొవ్వూరు వరకు 44.845 కి.మీ. రహదారి నిర్మాణం పుష్కరాలకు అత్యవసరమన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను సంబంధిత శాఖలకు పంపుతామన్నారు. జిల్లాలో అవసరమైన 74.055 ఎకరాల భూస్వాధీన ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు.

ప్రజాప్రతినిధులు ఏమన్నారంటే..

ఎమ్మెల్యే ముప్పిడి వెంటేశ్వరరావు మాట్లాడుతూ పనులను విభజించి వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రెండు వైపులా ఒకేసారి పనులు మొదలు పెడితే వేగంగా జరుగుతాయన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, కల్వర్టులు, బైపాసుల నిర్మాణ పనుల్లో నాణ్యత అవసరమన్నారు. సమావేశంలో జేసీ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, ఎన్‌హెచ్ఏఐ పీడీ బి.కృష్ణమూర్తి, ఆర్డీవోలు కృష్ణనాయక్, రాణిసుస్మిత, అదనపు ఎస్పీ సుబ్బరాజు, ఇరిగేషన్ ఎస్ఈ గోపినాథ్, ఇతర సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులపై అవగాహన అవసరం

అమలాపురం కలెక్టరేట్: భారత పౌరులకు రాజ్యాంగం అనేక రకాల హక్కులను కల్పించిందని జేసీ నిశాంతి అన్నారు. వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి రాజ్యాంగంపై అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజ్యాంగంపై నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డీఈవో సలీం బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థులతో జేసీ నిశాంతి

భక్తి, దేశభక్తి చాటేలా స్మారక స్తూపం

ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరుని కల్యాణం, రథోత్సవాల్లో 1936లో బ్రిటిషు పాలకుల కాల్పుల్లో మృతిచెందిన స్వాతంత్ర్య సమరయోధుల గుర్తింపుగా ఆలయ ఆవరణలో స్మారక స్తూపం నిర్మిస్తున్నారు. భక్తులను ఆకట్టుకునేలా ఓ సెల్ఫీ పాయింట్‌గా తీర్చిదిద్దే పనులు చేస్తున్నారు. అప్పట్లో తీర్థానికి వచ్చిన యాత్రికులు రథంపై బాపూజీ వంటి దేశ నాయకుల చిత్రాలతో పాటు జాతీయజెండా ఉంచారు. బ్రిటిషు పాలకులు వాటిని తొలగించడంతో యాత్రికులు మళ్లీ ఏర్పాటుచేయగా బ్రిటిషు పాలకుడు ఆగ్రహంతో జరిపిన కాల్పుల్లో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సాక్ష్యంగా నిర్మాణం చేపట్టగా బుధవారం దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఇంజినీరింగ్ అధికారులు పరిశీలించి తగిన సూచనలు చేశారు.

నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది

మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల వివరాల సేకరణ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఓటర్ల డేటా వివరాలు సేకరించాలని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కరరెడ్డి బూత్‌స్థాయి అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల ప్రోత్సాహక సవరణ(ఎస్ఎల్ఆర్-2026)కు సంబంధించిన శిక్షణను బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. బీఎల్వో యాప్‌లో ఎలక్టర్ మ్యాపింగ్, ఈఎఫ్ ఫారం పంపిణీ-సేకరణ విధానం, 2002 ఎస్ఎల్ఆర్ డేటాతో మ్యాచింగ్-లింకింగ్, ఫారం-6 సేకరణ, ఓటర్ల గుర్తింపు వంటి కీలక అంశాలను వివరించారు. ప్రతి ఓటరు ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి ఈఎల్ ఫారమ్‌లు సేకరించాలని బీఎల్వోలకు సూచించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి.సీతారామమూర్తి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రత్యేక ఓటర్ల ప్రోత్సాహక సవరణపై వారికి వివరించారు. ఎస్ఎల్ఆర్-2026లో రాజకీయ పార్టీలు బూత్‌స్థాయిలో సహకారం అందించాలన్నారు.

సర్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్వేశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. బుధవారం కాకినాడ వచ్చిన సర్వేశాఖ ఆర్జేడీ సీహెచ్‌వీఎస్ఎన్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామ సర్వేయర్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, గ్రేడ్-1 సర్వేయర్లకు టెక్నికల్ క్యాడర్ పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంపీ దేవుడు, కార్యదర్శి పైడిమళ్ల నాగేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం డివిజన్ ప్రతినిధులు ఆకుల నాగేశ్వరరావు, జేవీ ప్రసాద్, బషీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో శిక్షకులకు దరఖాస్తుల ఆహ్వానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లోని స్కిల్ హబ్‌లో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్ల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపికృష్ణ తెలిపారు. వెబ్ డెవలపర్, క్లౌడ్ కంప్యూటింగ్ విత్ అమెజాన్ వెబ్ సర్వీస్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సంక్రాంతి సంబరాలకు సహకరించండి

దుకాణదారులకు సూచనలిస్తున్న అధికారులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురంలో వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు పూతరేకుల తయారీదారులు సహకరించాలని తహసీల్దారు టి.ఆర్.రాజేశ్వరరావు, ఎంపీడీవో బీకేఎస్ఎస్ వెంకటరామన్ కోరారు. బుధవారం వారి ద్దరూ దుకాణదారులతో మాట్లాడారు. ప్రధాన కాలువరేవులో ఈత, పడవ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుగుతాయని, వేల మంది తిలకించేందుకు వస్తారని వివరించారు. ఆయా పోటీలకు ఆటంకాలు కలిగించకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించారు. రహదారిని ఆక్రమించి వ్యాపారం చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. దుకాణాల వద్ద పరిశుభ్రత పాటించాలని, ఆత్రేయపురం పూతరేకులకున్న ప్రతిష్ఠ దెబ్బతినకుండా స్వచ్ఛమైన నెయ్యి, ఎండుఫలాలు వాడాలన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH: :MEDICAL & HEALTH DEPARTMENT
Rangaraya Medical College, Kakinada
Rc.No.HV/Vehicles/A3/RMC/2025 Date 26/11/2025
HIRE VEHICLE TENDER
The Principal, Rangaraya Medical College, Kakinada invites sealed tenders from the competent and eligible agencies (tenderers) for the award of the contract for Supply of Vehicles on hire basis for usage of Principal/Addl.Director, Rangaraya Medical College, Kakinada for one year. For further information, visit https://rmckakinada.com/
Sd/- Principal/Addl.Director, Rangaraya Medical College, Kakinada

మధురమే.. మధురమే.. మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా...
అయితే వారికి అభినందనలు, అభివందనాలు చెప్పండి.
ఈనాడు ద్వారా వారికి అందించండి.
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు:
80085 97607

పెళ్లి వేడుకల్లో అపశ్రుతి

- కల్యాణ మండపం ఏసీ గదిలో మంటలు

మంటలు ఆర్పుతున్న సిబ్బంది

తుని: పట్టణంలోని బెల్లపువీధి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం అపశ్రుతి చోటుచేసుకుంది. పెళ్లితంతు జరుగుతుండగా ఒక్కసారిగా విశ్రాంతి గదిలో ఉన్న ఏసీ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో మండపం అంతా దట్టమైన పొగలు అలుముకున్నాయి. పెళ్లిబృందం సభ్యులు వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. ఈలోగా అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులు నార్ల రత్నాజీ, కుక్కడపు బాలాజీ, కడిమిశెట్టి రాజు తదితరులు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ క్రమంలో ఓ వృద్ధురాలు పొగలో చిక్కుకుపోయి ఇబ్బంది పడ్డారు. గాలి వచ్చేందుకు కొన్ని అద్దాలు పగలగొట్టారు. ఏ విధమైన ప్రాణ నష్టం జరగలేదు. లోపల ఉన్న సామగ్రి కొంతమేర కాలిపోయాయి. పొగతో మండపంలోని గదులు పాడయ్యాయి. ఈ వివాహ వేడుక అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రాంతానికి చెందినవారిదని తెలిసింది. సకాలంలో స్పందించడంతో రూ.లక్షలు విలువైన సామగ్రిని కాపాడగలిగామని అగ్నిమాపక అధికారి రాముడు తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	103-00
రిటైల్ లైవ్	130-00
డ్రెస్డ్	189-00
స్కిన్‌లెస్	215-00

మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం

నిందితుడికి పదేళ్ల జైలు

కొత్తపేట, న్యూస్‌టుడే: నిస్సహాయ స్థితిలో ఉన్న మానసిక దివ్యాంగురాలిపై గత ఏడాది మే 26న అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి పదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ 8వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వై.బెన్నయ్యనాయుడు తీర్పు చెప్పారు. బాధితురాలికి పరిహారం నిర్ణయించి చెల్లించాల్సిందిగా రాజమహేంద్రవరం జిల్లా న్యాయసేవల సంస్థకు సిఫార్సు చేశారని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ అందించిన వివరాల ప్రకారం. అంబాజీపేట మండలం ఓ గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలు (25) ఆ రోజు రాత్రి 8 గంటలకు ఆహార పదార్థాలతో ఇంటికి వస్తుండగా జన సంచారం లేని సమయంలో మోడేకుర్రు గ్రామం కడలివారిపాలేనికి చెందిన కట్టా పాటియ్య (55) ఆమెను అడ్డుకుని సమీపంలోని కొబ్బరితోటలోకి ఎత్తుకుపోయి చంపుతానని బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి అంబాజీపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ డి.ప్రశాంత్ కుమార్, ఎస్సై కె.చిరంజీవి కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుత గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయడంతో 8వ అదనపు జిల్లా కోర్టు పీపీడీ రాధాకృష్ణంరాజు వాదనలు వినిపించారు. నేరం రుజువుకావడంతో పదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసు దర్యాప్తులో ప్రతిభకనబరిచిన కొత్తపేట డీఎస్పీ ఎస్.మురళీమోహన్, గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవిని ఎస్పీ అభినందించారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Contact: 98486 18417.

Kubota Harvester-DC-68G 2020 Model ★ New Hoiland 4710 2023 Model, AP40H5778 ★ Kubota Mu4501 2022 Model. AP 39RN 4642 నంబర్లు గల వాహనాలు ఏ కండిషన్‌లో ఉన్నయో, అదే కండిషన్‌లో అమ్మకమునకు కలవు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No 76-5-29. గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి - 533 103. Cont: ✆ 94935 45723.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్, ✆ 9849138626.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ, ✆ 73862 01191.

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, Cont: 93969 99669.

REAL ESTATE
HOUSE FOR SALE
KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.

PLOT FOR SALE
GENERAL

వైజాగ్ ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు దగ్గరలో 40'రోడ్ ఫేసింగ్ కమర్షియల్ 869గజాలు VMRDA ప్లాటు అమ్మకం. 9493244471, 9396972239.

TO LET
COMMERCIAL

Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry, Contact Cell: 91677 10265.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

రాజమండ్రి కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర.కం., ప్రాజెక్టులు, షోరూమ్స్‌లో సె॥ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ కావలెను. రూం+ భో., జీ: 12-15 వేలు. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, RJY, 93922 69369.

టీ-షాపులో చేయుటకు 40 సం॥ లోపు స్త్రీ కావలెను. ఉ॥ 8.30 నుండి సా॥ 6.30 వరకు, జీతం 8 to 9 వేలు. రాజమండ్రి శ్రీరాంపురం రోడ్, తారకరామనగర్, ✆ 63025 71428.

రాజమండ్రి- మహిళలకు మాత్రమే. ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, 9 am - 5 pm, శాలరీ + ఇన్సెంటివ్, అనుభవం అవసరం లేదు. Contact Cell: 73969 46490.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

పాఠశాలల్లో సామాజిక తనిఖీలకు శిక్షణ

కొత్తపేట: పాఠశాల స్థాయిలో సామాజిక తనిఖీ ఎమ్మార్సీ, ఎస్ఎంసీ ఛైర్మన్ వ్యవహారిస్తారని, హెచ్ఎంలు, సీఆర్ఎంటీలు కీలకపాత్ర పోషిస్తారని జిల్లా అకడమిక్ మానటరింగ్ అధికారి పిల్లి రాంబాబు అన్నారు. బుధవారం కొత్తపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డివిజన్ పరిధిలోని ఏడు మండల ఎంఆర్సీ, సీఆర్ఎంటీలకు సామాజిక తనిఖీపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎం.హరిప్రసాద్, కె.లీలావతి, సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బోరుసు సుబ్రహ్మణ్యం, అయినవిల్లి, పి.గన్నవరం సీఆర్ఎం టీలు వెంకట్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి హామీపై హర్షం

రాజోలు: కూనవరంలో అసంపూర్తిగా నిలిచిపోయిన శివాలయం నిర్మాణానికి కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇవ్వడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం శివకోటిలో నిర్వహించిన బహిరంగ సభావేదిక వద్ద కొంతమంది గ్రామస్థులు శివాలయం నిర్మాణం నిలిచిపోవడంపై బ్యానర్లు ప్రదర్శించారు. స్పందించిన ఆయన సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో సొంత నిధులు వెచ్చించి ఆలయ నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. దీంతో గ్రామస్థులు పవన్‌కల్యాణ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ సర్పంచి కుడుపూడి గణేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ, చెల్లింగి శ్రీనివాస్, బోణం సుబ్బారావు, మల్లిపూడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఈ 10 - మీ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

విద్యుత్తు స్తంభాల తరలింపు

స్పందనకు వందనం

మామిడికుదురు: పాశర్లపూడి సంతపేట వద్ద కొత్తగా వేయనున్న సిమెంట్ రహదారికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలతో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని స్థానికులు చెప్పిన సమస్యను ఏఈ వెంకటేశ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. అక్కడున్న స్తంభాలను దూరంగా తరలించారు.

డ్రెయిన్లో పూడికతీత

రావులపాలెం (గ్రామీణం): రావులపాలెం మండలం లక్ష్మీ పోలవరం డ్రెయిన్లో పూడిక పేరుకుపోవడంతో మురుగు నీరు పారక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సవిత దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందితో పూడిక తీయించారు.

తొలగించి చెత్త

రావులపాలెం పట్టణం: రావులపాలెం ఇందిరాకాలనీలో రోడ్డు వెంట చెత్త పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన స్పందించి సిబ్బందిని పంపించి చెత్తను తొలగించే పనులు చేయించారు.

పవన్ రాక.. అభిమానుల జోరు

అభిమానుల హుషారు..

రాజోలు, మామిడికుదురు, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన బుధవారం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. శివకోటిలో నిర్వహించిన పల్లె పండగ 2.0 బహిరంగ సభకు జనం పోటెత్తారు. ఆ ప్రదేశమంతా సందడి వాతావరణం నెలకొంది. తమ అభిమాన నాయకుడిని చూసేందుకు యువకులు, మహిళలు పోటీపడ్డారు. రాజోలు, శివకోటిలో రోడ్డున్న బ్యానర్లు, కటౌట్లతో నిండిపోయాయి. సమీప గ్రామాల్లోని కూడళ్లు, కల్వర్టుల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సభా వేదిక వద్ద పవన్‌కల్యాణ్‌కు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. పలువురు జనసైనికులు పవన్ కటౌట్లతో బైక్‌పై ర్యాలీలు చేశారు. ఆయన ప్రసంగంతో అభిమానుల కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగింది. అధికారులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పర్యటన ప్రశాంతంగా, సజావుగా సాగింది.

కేశనపల్లిలో యువతుల సందడి

జ్యోతి వెలిగిస్తున్న పవన్‌కల్యాణ్, చిత్రంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు

సభకు సొంతంగా తయారు చేసిన వాహనంపై యువకుడి రాక

ఉప ముఖ్యమంత్రికి ప్రసాదం అందజేత

కొత్తపేట: రాజోలు నియోజకవర్గంలో బుధవారం పర్యటించేందుకు శివకోటి హెలిప్యాడ్‌కు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వాడపల్లి వెంకటేశ్వరస్వామి చిత్రపటం, ప్రసాదం ఆయనకు అందించారు. స్వామివారి దర్శనానికి ఆహ్వానించగా త్వరలో వస్తానని పవన్‌కల్యాణ్ చెప్పారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందిస్తున్న ఎమ్మెల్యే బండారు

రైతుల ఆవేదన ఆలకించి

కేశనపల్లి వద్ద 13 గ్రామాలకు చెందిన 240 మంది కొబ్బరి రైతులతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. ✦ 'గతంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం గురించి మాట్లాడం.. అప్పటి కలెక్టర్‌కు పలుమార్లు విన్నవించాం.. అడిగో ఇదిగో అన్నారు.. ఏమీ చేయలేదు. ఇది సుక్షేమ రాజ్యం. శంకరగుప్తం డ్రెయిన్‌తో లక్షలాది కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయి. గతంలో ఈ ప్రాంతం కోనసీమ విడిదిగా ఉండేది. ఇప్పుడు కాలనీదింగాలా మారింది' అని కేశనపల్లి సర్పంచి యేసుమూల నాగ వివరించారు. ఓఎన్‌జీసీ, గెయిల్ ఆయిల్ తవ్వకాలు సమస్యకు ప్రధాన కారణమని తెలిపారు. ✦ 'మేజర్ డ్రెయిన్ల ఆక్రమణలు చాలా ఉన్నాయి. అక్కా చెరువులు విస్తరించడంతో తీరమంతా ఉప్పు జలాలతో నిండిపోయాయి. నాటిన 15 కొబ్బరి చెట్ల నుంచి గతంలో రూ.24 వేల ఆదాయం రాగా ప్రస్తుతం రూ.2 వేలు కూడా అందడం లేదు' అని రైతు రాపాక కిరణ్‌బాబు వాపోయారు.

కేశనపల్లిలో సభకు హాజరైన రైతులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడకు చెందిన సూరి సూర్యనారాయణ, సత్యవతి దంపతులు, కుమారుడు సాయిసంతోష్ బుధవారం రూ.1,00,116 విరాళం అందించారు. వీరికి స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను దేవస్థానం పర్యవేక్షకుడు పులపర్తి రాంబాబు అందించి అభినందించారు.

దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ పర్యవేక్షకుడు రాంబాబు

'కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు'

అమలాపురం కలెక్టరేట్: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా దేశ వ్యాప్తంగా కార్మిక, కర్షకుల హక్కులు కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని సీపీఐ, సీపీఎం నాయకులు ఆరోపించారు. బుధవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేట్ సంస్థలకు తలొగ్గి శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజువారీ వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వరరావు, సత్తిబాబు, బలరాం, దుర్గారావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కొత్తపేట, న్యూస్‌టుడే: ముక్కామల ఫీడర్‌లో మరమ్మతుల నిమిత్తం అవిడి గ్రామంలో గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె.రాంబాబు తెలిపారు. 11 కేవీ కొర్లు ఫీడర్ లైన్ మరమ్మతుల నిమిత్తం కమ్మిరెడ్డిపాలెం, వాడపాలెంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చారు

కేశనపల్లి-చింతలమోరి ప్రధాన ర.భ.శాఖ రహదారి నుంచి పడమటిపాలెం గ్రామంలోకి వెళ్లే మార్గంలో ఏర్పడిన గుంతలను పూడ్చారు. ఇక్కడ భారీ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచిపోతోంది. కనీసం మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు స్పందించిన పంచాయతీ సర్పంచి, కార్యదర్శులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, మలికిపురం**

నేలకొరిగిన సరుగుడు తోటలు

శంకరగుప్తం, పడమటిపాలెం, కేశనపల్లి, తూర్పుపాలెం, గొల్లపాలెం తదితర తీర గ్రామాల్లో సరుగుడు తోటల్లో పలు చెట్లు ఎండిపోయి రైతులు నష్టాలకు గురయ్యారు. సుమారు 3 సంవత్సరాల వయసు ఉన్న చెట్లు నేలకొరిగాయి. ఇవి పొట్ట సాగుకు పనికిరావని వాపోతున్నారు. ఉప్పు నీటి వల్ల దారుణ విక్రయించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మలికిపురం**

భక్తిశ్రద్ధలతో సుబ్బారాయుడి షష్ఠి

రావులపాలెంలో..

చింతలలంకలో..

అయినవిల్లి, అంబాజీపేట, ఆలమూరు, పి.గన్నవరం, రావులపాలెం గ్రామీణం, రావులపాలెం పట్టణం, రాజోలు, మామిడికుదురు, కొత్తపేట, అంతర్వేది: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం జరిపించారు. పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి. ఆయా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

కడలి: కపోతేశ్వరస్వామి

పెదపట్లలో..

గృహ నిర్మాణంపై ఎమ్మెల్యే సమీక్ష

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నియోజకవర్గంలో గృహ నిర్మాణాల పురోగతిపై ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆ శాఖ అధికారులతో మురమళ్ల క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణాల్లో ఆలస్యం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, వేగవంతం చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ డీఈ నరసింహారావు, ఈఈ జె.సత్యనారాయణ, డీఈ రమణకుమార్, జేఈ వేణు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ● పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ కమిటీ సమన్వయంతో ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నిరంతర వెలుగులు

అయినవిల్లిలంకలోని పలు కాలనీలు, ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. దీంతో పంచాయతీకి బిల్లుల భారంతో పాటు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో లైన్లను మార్పు చేసి దీపాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణ మూర్తి తెలిపారు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి**

ఏళ్లుగా అసంపూర్తిగానే..

కేశనపల్లిలో గ్రామీణ పశువైద్యశాల భవనం పైఅంతస్తు నిర్మాణం సంవత్సరాల తరబడి అసంపూర్తిగా ఉండిపోయింది. 2006-07లో పైఅంతస్తు నిర్మాణం ప్రారంభించారు. స్లాబు వేసిన తర్వాత నిధులు సరిపోక పనులు నిలిచిపోయాయి. దీనిపై మండల పశువైద్యాధికారి డి.శివకుమార్‌ను వివరణ కోరగా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. **- న్యూస్‌టుడే, మలికిపురం**

కుంగిన అంచు.. వీడని అవస్థ

కొర్లగుంట ఏటిగట్టు నుంచి అప్పనపల్లి వరకు రెండున్నర కిలోమీటర్ల సిమెంటు రహదారికి ఇరువైపులా నాలుగుచోట్ల అంచులు కుంగిపోవడంతో స్థానికులు, వాహనచోదకులు బెంబేలెత్తిపోతున్నారు. ఉచ్చులవారిపేట, మొల్లేటివారిపాలెంలో ప్రమాదకరంగా ఉంది. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఏఈఈ ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రతిపాదనలు చేసి పంపిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, మామిడికుదురు**

అల్లుకున్న పాదులు

రావులపాలెం మండలం కొమరాజులంక అగ్రహారం నుంచి శ్రీనివాసనగర్ రహదారిలో విద్యుత్తు స్తంభానికి పచ్చని పాదులు, తీగలు అల్లుకున్నాయి. వర్షాలు కురిసే సమయాల్లో విద్యుత్తుకు అంతరాయంతో పాటు విద్యుదాఘాతంతో ప్రమాదం జరుగుతుందనే భయాందోళనలో స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. అధికారులు స్పందించి పాదులు తొలగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం**

మురుగు పారేదెలా?

ఆత్రేయపురం మీదుగా వెళ్తున్న డ్రెయిన్‌లో గుర్రపుడెక్క, వ్యర్థాలు పేరుకుపోయాయి. చేలల్లోని ముంపునీరు పారడం లేదు. దాళ్వా సాగు పనులు ప్రారంభమైనా నిర్వహణ పనులు చేయకపోవడం, దీనికితోడు చెంతనే ఉన్న ఆక్రమణదారులు చెత్తను డ్రెయిన్‌లో వేయడంతో ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయిన్స్ ఏఈ జయలక్ష్మి వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్రేయపురం: విద్యార్థులకు అండగా ఉంటామని రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. మెర్లపాలెం గ్రామానికి చెందిన ములగలేటి సూర్యచంద్రశేఖర్ రావులపాలెం కళాశాలలో చదువుతున్నాడు. అతని గృహం ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోగా కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పి.కనికిరెడ్డి తదితరులు రూ.17 వేల సాయం అందజేశారు. ● ఆత్రేయపురం చిన్నపేట అగ్నిప్రమాద బాధితులకు బుధవారం నియోజకవర్గం నాయకులు ఎంఎస్ఆర్ తనయుడు సిద్ధార్థ రూ.15 వేల నగదు, 75 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు.

పుస్తకావిష్కరణ

మామిడికుదురు: మామిడికుదురు మండలం నగరంలోని ఎడ్యుకేర్ విద్యాసంస్థల అధినేత కె. మురార్జీ రాసిన 'ది రియల్ పేరెంటింగ్ వితిఇన్' పుస్తకావిష్కరణ దిల్లీలో బుధవారం జరిగింది. టైమ్స్ అప్లైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత చేతన్‌భగత్ చేతుల మీదుగా దీనిని ఆవిష్కరించినట్లు ఆయన స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ కె.సత్యవాణి, ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయిత చేతన్‌భగత్

ప్రకృతి సాగుపై దృష్టి సారించాలి

ఐ.పోలవరం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే నాణ్యమైన దిగుబడులకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే బుచ్చిబాబు అన్నారు. ఐ.పోలవరం మండలం కొమరగిరిలోని పీఏసీఎస్ వద్ద ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యకరమైన పంటలను పండించే పద్ధతులు, ఆరోగ్య రక్షణ, పర్యావరణ హిత వ్యవసాయం తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు

అంబాజీపేట, పి.గన్నవరం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం పట్టణం, రాజోలు, మామిడికుదురు, ఆత్రేయపురం, అయినవిల్లి: భావితరాలకు ఉపయోగపడాలనే ముందుచూపుతో భారత రాజ్యాంగ రచన జరిగిందని, ఆ ఫలాలను నేడు అన్నివర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. బుధవారం అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో మాలమహానాడు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ప్రతిజ్ఞ చేశారు. జడ్పీటీసీ సభ్యురాలు బుడిద వరలక్ష్మి, ఎంపీడీవో మమత, నాగవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు. ● పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయం, స్థానిక మూడు రహదారుల కూడలి వద్ద జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ● అయినవిల్లిలంకలో సర్పంచి కుమ్మరి మాధవి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, వస్కా శ్యామ్, గిడ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, నాయకుల ప్రతిజ్ఞ

మామిడికుదురులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దళిత సంఘాల నాయకులు

రావులపాలెంలో విద్యార్థుల మానవహారం

ఉప్పునీటి ఛాయలతో ఆందోళన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఇరుపక్కలా గోదావరి, మధ్యలో ప్రధాన కాలువ నీరు ప్రవహిస్తున్నా ఉచ్చిలి, చిన్నవంతవాడ గ్రామాల్లో ఉప్పు నీటి ఛాయలతో స్థానికులు బేంబేలెత్తుతున్నారు. చేపల చెరువుదారులు నీటి వనరుల కోసం 200 అడుగులపైగా తవ్వి బోర్లువేసి నీటిని మళ్లించడమే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. చెరువుల సమీపంలోని గృహాల బోర్లలోకి ఉప్పు నీరు రావడంతో వినియోగించుకోలేకపోతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఛాయలు కనిపించలేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సమాయత్తమవుతున్నారు. మరోవైపు పేరవరం వద్ద కొత్త చెరువులు తవ్వి లోతుగా బోర్లు వేశారు. అవి కూడా వినియోగంలోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని పంటపొలాల బోర్లలోకి ఉప్పు నీరు చేరే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలా ఒక్కో గ్రామంలోకి ఆక్వా భూతం ప్రవేశిస్తుండటంతో ఆయా గ్రామాల్లో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మత్స్య శాఖ అధికారి డేవిడ్‌రాజు వద్ద ప్రస్తావించగా తాగునీటి వనరులకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పి.గన్నవరం గ్రామానికి చెందిన సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పైడి రాజేష్ కేంద్ర మంత్రి జీతన్‌రామ్ మాంఝి చేతుల మీదుగా బి.ఆర్.అంబేడ్కర్, మహాత్మా జ్యోతిబాపులే జాతీయ అవార్డును అందుకున్నారు. తాను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అంబేడ్కర్-పులె ఫౌండేషన్ ఈ అవార్డుకు ఎంపిక చేసిందని స్థానిక విలేకర్లకు వివరించారు. దిల్లీలోని ఆంధ్రా భవన్‌లో బుధవారం ఈ కార్యక్రమం జరిగిందన్నారు.

పురస్కారం స్వీకరిస్తున్న రాజేష్

విజేతలను అభినందిస్తున్న ముల్లారావు

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు, న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని ఇంద్రపాలెం ద్రోణ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభచూపిన ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ ముల్లారావు బుధవారం అభినందించారు. బాలికల జూనియర్స్ గ్రీన్‌బెల్ట్ కత్తి మూమెంట్ ఏ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన అనుశ్రీ కార్తిక, నాన్‌చాక్ కటాస్ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచిన బండి ధైవిక్ ఆశిష్, తైక్వాండో ఎల్లో బెల్ట్ కటాస్ ఏ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన పాతూరు సంతోష్‌కుమార్, ద్వితీయ స్థానంలో నిలిచిన లంకే దానేస్, బీ విభాగంలో ప్రథమంలో నిలిచిన ఎస్.వి. దుర్గసాకేత్, ద్వితీయ స్థానం సాధించిన బల్లిరెడ్డి ప్రవళికలను ఆయన ప్రశంసించారు.

CHANGE OF NAME

I. CHITTURI VEERA RAGHAVULU, S/o CHITTURI SATYANARAYANA, Resident of D.No.1-12/1, Agraharam, Komarajulanka Village, Ravulapalem Mandal, Dr. BR Ambedkar Konaseema District, A.P, hereby declare that my previous name is CHITTUTRI VEERA RAGHAVULU. But after changed my name is CHITTURI VEERA RAGHAVULU. The name of CHITTUTRI VEERA RAGHAVULU is changed to CHITTURI VEERA RAGHAVULU and I further declare that the said name CHITTUTRI VEERA RAGHAVULU and changed name CHITTURI VEERA RAGHAVULU is one and the same person. My name may please be changed as CHITTURI VEERA RAGHAVULU.

మరో అవకాశం

విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

ఇళ్లల్లో విద్యుత్తు వినియోగం సాధారణ స్థాయి కంటే అధికంగా వాడితే బిల్లు పెరుగుతుంది. దీని నుంచి ఉపశమనం పొందేందుకు అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవడం ఒక్కటే మార్గమని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందు కోసం మార్చి నుంచి జూన్ 30 వరకు 50 శాతం రాయితీతో అవకాశం కల్పించారు. పలువురు వినియోగదారులు సద్వినియోగం చేసుకున్నారు. మరింత మందికి లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో ఈ గడువును ఈ ఏడాది డిసెంబరు 31 వరకు ప్రభుత్వం పొడిగించింది. దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పెరిగిన వినియోగం

రావులపాలెం నియోజకవర్గంలో లక్షకు పైగా అన్ని రకాల విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. పలు చోట్ల ఇళ్లను ఆధునికీకరించడంతో పాటు పలు రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగిస్తుండటంతో విద్యుత్తు వినియోగం ఇటీవల గణనీయంగా పెరిగింది. లోడు క్రమబద్ధీకరించకుండా వాడుకుంటున్న వినియోగదారులను గుర్తించి అధికారులు అపరాధ రుసుము విధిస్తున్నారు. చాలా మందికి కనెక్షన్ లోడు ఎంతో తెలియదు. దరఖాస్తు చేసుకున్న సమయంలో నమోదు చేసిన లోడుకంటే ఏసీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, గీజర్, ఐరన్‌బాక్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగంతో నియంత్రికలపై భారం పడుతోంది. ఫలితంగా లోవోల్టేజీ, సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది.

రాయితీ వివరాలు (రూ.లలో)

కిలో వాట్స్	సాధారణ ఛార్జి	రాయితీ పోగా చెల్లించాల్సింది
1	2250	1250
2	4450	2450
3	6650	3650
4	8850	4850
5	11050	6050

విద్యుత్తు మీటర్

సద్వినియోగం చేసుకోవాలి

లోడు క్రమబద్ధీకరించుకునేందుకు మరో అవకాశం ఇచ్చినందున సద్వినియోగం చేసుకోవాలి. లేకుండా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీనిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నాం. వినియోగదారుల ఇళ్లకు వెళ్లి వివరిస్తున్నాం.

- అశోక్, ఏఈ, ఆత్రేయపురం

(c) eenadu

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం

జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు పూర్ణిత ఎంపిక

యానాం, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో డిసెంబరు 1 నుంచి 4 వరకు జరిగే 69వ జాతీయ స్కూల్‌గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకు రీజెన్సీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థిని డి.స్వాతి పూర్ణిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు, అథ్లెటిక్స్ కోచ్ పబ్బినీడి శేఖర్ బుధవారం తెలిపారు. 100, 200 మీటర్ల పరుగు, రిలే అండర్-14 విభాగంలో పాల్గొంటుందన్నారు. మొత్తం ఎనిమిది మంది బాల, బాలికలు పుదుచ్చేరి తరఫున పోటీల్లో పాల్గొనేందుకు బయల్దేరి వెళ్లారని విద్యాశాఖ జేడీ డా. శివగామి తెలిపారు.

అమలాపురం తులిప్స్ పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

ఉపన్యాసం అదిరింది.. బహుమతి దక్కింది

విజేతలతో తులిప్స్ పాఠశాల డైరెక్టర్ రమేష్, ప్రిన్సిపల్ సబిత

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఈనాడు ఉపన్యాస పోటీల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందని తులిప్స్ పాఠశాల డైరెక్టర్ నెల్లి రమేష్ పేర్కొన్నారు. అమలాపురం తులిప్స్ పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు బుధవారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా ఉపన్యసించారు. మొదటి మూడు స్థానాల్లో వై.అలేఖ్య, బి.లాస్య, జీబీ. నాగవేణిలు విజేతలుగా నిలిచారు. ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసా పత్రాలను డైరెక్టర్ నెల్లి రమేష్, ప్రిన్సిపల్ నెల్లి సబితలు అందజేశారు.

ఎస్ఐఆర్ మరో 15 రోజులు పొడిగించాలి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి వ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియను మరో 15 రోజులు పొడిగించాలని అన్నాడీఎంకే పార్టీ కార్యదర్శి ఎ.అన్బళగన్ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. పుదుచ్చేరిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ కోసం ఇచ్చిన దరఖాస్తుల్లో ఇంకా 4 లక్షలు తిరిగి వెనక్కు ఇవ్వలేదని, ఇది మొత్తం ఓటర్లలో 43శాతమన్నారు. 10రోజుల్లో ఇది పూర్తయ్యే అవకాశం లేనందున మరో 15రోజులు పొడిగించాలన్నారు.

బసవేశ్వరస్వామి సంబరం

అంగర, న్యూస్‌టుడే: నెలటూరులో నీలాంబిక సమేత బసవేశ్వర స్వామి సంబరాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.

ప్రకృతి సాగుపై దృష్టి సారించాలి

ఐ.పోలవరం: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే నాణ్యమైన దిగుబడులకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే బుచ్చిబాబు అన్నారు. ఐ.పోలవరం మండలం కొమరగిరిలోని పీఏసీఎస్ వద్ద ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యకరమైన పంటలను పండించే పద్ధతులు, ఆరోగ్య రక్షణ, పర్యావరణ హిత వ్యవసాయం తదితర అంశాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

రిక్షాను ప్రారంభిస్తున్న ఊర్మిళాదేవి

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని విలసవిల్లి సర్పంచి సలాది ఊర్మిళా దేవి అన్నారు. గ్రామంలో తడి చెత్త-పొడిచెత్త సేకరణకోసం తయారు చేసిన రిక్షాను ఆమె బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి. శివప్రసాద్, సలాది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, **VADDELLA SUVARNA** (Old Name) W/o **SASIDHAR** MIG-2, NEAR RED BRIDGE, Housing Board Colony, Amalapuram Municipality & Mandal, Dr. B.R. Ambedkar Konaseema District, A.P. I have changed my name as **VADDELLA SUVARNA RAJITHA** (New Name). Hereafter my name is known as **VADDELLA SUVARNA RAJITHA** (New Name).

ఆరోగ్య భవనాలు.. పూర్తవ్వక అవస్థలు

పరిశీలన

కాట్రేనికోన, ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచే లక్ష్యంతో అయిదేళ్ల క్రితం గ్రామాల్లో ఆరోగ్య భవనాల (వెల్‌నెస్ సెంటర్లు) నిర్మాణం ప్రభుత్వాలు చేపట్టాయి. గత వైకాపా ప్రభుత్వం సక్రమంగా నిధులు మంజూరు చేయకపోవడంతో ఇవి చాలా గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలిపోయాయి. దీంతో ఆ భవనాల చుట్టూ తుప్పలు పెరిగి అధ్వానంగా మారాయి. కొన్ని చోట్ల వీటిలో పశువులను కడుతున్నారు. సిబ్బంది అద్దె భవనాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వీటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కొన్ని చోట్లే పూర్తి..

ఉప్పలగుప్తం మండలం 17 గ్రామాల పరిధిలో నంగవరం, భీమనపల్లి-2 గ్రామాల్లో మాత్రమే వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం పూర్తయ్యింది. ● చినగాడవిల్లి, ఎన్.కొత్తపల్లి-2, విలసవిల్లి గ్రామాల్లో ఆరోగ్య భవనాల నిర్మాణం చివరి దశకు చేరుకున్నాయి. ● వాసాలతిప్ప, గొల్లవిల్లి, ఉప్పలగుప్తం, వానపల్లిపాలెం భవనాలు స్లాబుదశకు చేరుకున్నాయి. ● గోపవరంలో పునాదిదశ దాటలేదు. చల్లపల్లి-1, చల్లపల్లి-3 సచివాలయాల పరిధిలో నిర్మాణం ప్రారంభంకాలేదు. ● కాట్రేనికోన-1 సచివాలయం పరిధిలో మాత్రమే నిర్మాణం పూర్తయ్యి వినియోగంలోకి వచ్చింది. చెయ్యేరులో నిర్మాణం పునాది దశలోనే ఉంది. ఇక్కడ 25 ఏళ్ల క్రితం నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్ర భవనం శిథిలస్థితికి చేరి వర్షం కురిసినప్పుడు స్లాబ్ నుంచి నీరు లీకవుతోంది. ● గచ్చుకాయలపోర, వేట్లపాలెం, పల్లంకుర్రు, కొప్పిగుంట, పెనుమల్ల, ఉప్పూడి తదితర గ్రామాల్లో నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి.

గచ్చకాయలపోరలో అసంపూర్తి నిర్మాణం

త్వరలో చర్యలు

నిలిచిన వెల్‌నెస్ సెంటరు భవనాలను పూర్తిచేయడానికి అనుమతులు వచ్చాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల పరిధిలోని నిర్మాణంలో ఉన్న దశను బట్టి అంచనాలు రూపొందించాం. నిధులు రాగానే పనులు మొదలుపెడతాం. కాట్రేనికోనలో 4 వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. త్వరలోనే నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– రాధాకృష్ణ (పీఆర్ ఏఈ, ఉప్పలగుప్తం), నరహరి(ఏఈ, కాట్రేనికోన)

ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద..

భీమనపల్లిలో రాజ్యాంగ పీఠికను చదువుతున్న ఉద్యోగులు, గ్రామస్థులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ముమ్మిడివరం, అమలాపురం పట్టణం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, యానాం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి కమిషనర్ పి.రవివర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులో ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ మూలస్తంభం లాంటిదని జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రఫీ అన్నారు. ● సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే రాజ్యాంగ విలువలను రక్షించుకోవాలని మానవ హక్కుల వేదిక నాయకుడు వీఎస్ కృష్ణ పిలుపునిచ్చారు. అమలాపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా అంబేడ్కర్ భవనంలో 'రాజ్యాంగ విలువలను రక్షించుకోకపోతే ప్రజాస్వామ్యానికి ముప్పు' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమలాపురం పట్టణంలో జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా మాట్లాడారు.

త్రిరత్న బుద్ధవిహార్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అమలాపురం న్యాయవాదుల బార్ సంఘ భవనంలో సంఘ అధ్యక్షుడు చింత [illegible]

పాత ఇంజరం వద్ద మండల మాలమహానాడు ఆధ్వర్యంలో..

పల్లి అజేయకుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి పి.రమణారెడ్డి మాట్లాడారు. ● కాట్రేనికోనలో మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు గంటి సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు రాజ్యాంగం విశిష్టతను వివరించారు.

దేశాభివృద్ధిలో కీలక పాత్ర..

ముమ్మిడివరంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో రాజ్యాంగం కీలకపాత్ర పోషించిందన్నారు. పాత ఇంజరంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షుడు శ్రీను పౌర హక్కులపై అవగాహన కల్పించారు. న్యాయవాది ఎం.టి.ప్రసాద్‌ను సన్మానం చేశారు. ● ముమ్మిడివరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు నివాళులర్పించారు. ● ఏపీ పెన్షనర్ల కులాల సంక్షేమ సంఘం ముమ్మిడివరం మండల శాఖ ఆధ్వర్యంలో మల్లా శ్రీనివాసరావు రాజ్యాంగ విశిష్టతను వివరించారు. యానాంలో పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, కమిషనర్ అర్జున్ మల్లికార్జునరావు, విద్యుత్ శాఖ ఈఈ ముగ్గళ్ల వీర వెంకట సత్యనారాయణ రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు.

అమలాపురం ఎర్రవంతెన వద్ద..

షష్ఠి ఉత్సవం.. భక్తుల కోలాహలం

న్యూస్‌టుడే, బృందం: వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలు బుధవారం షష్ఠి వేడుకల సందర్భంగా భక్తులతో కలకలలాడాయి. స్వామి, అమ్మవార్లను వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

గుత్తెనదీవి, మురమళ్ల వీరేశ్వరస్వామి, ఐ.పోలవరం, కేశనకుర్రు, రంగాపురం, బండారులంక, ఎ.వేమవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, క్రాపచింతలపూడి తదితర గ్రామాల్లో స్వామిని వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమలాపురం కాలేజీ రోడ్డులో స్వామి వారి ఆలయ కార్య నిర్వహణాధికారి ఆర్.శ్రీనివాసరావు, ఉత్సవ నిర్వహణ ఈవో కోనేటి కార్తిక ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. పట్టణ సీఐ వీరబాబు పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ● యానాంలోని శివాలయం ప్రాంగణంలో స్వామివారికి అర్చకుడు మానేపల్లి శివయ్య బృందం పూజలు నిర్వహించింది. ● కనకాలపేట గణప తినగర్లో నిర్మించిన స్వామివారి ఆలయ అభివృద్ధికి పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. కోన కొండబాబు, దవులూరి సత్తిబాబు పాల్గొన్నారు. కొత్తలంకలో అర్చకులు ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో లక్ష చామంతి పూజ చేశారు.

రంగాపురంలో..

కాట్రేనికోనలో..

అమలాపురం కాలేజీరోడ్డులో బారులు తీరిన భక్తులు

కొత్తలంక ఆలయంలో భక్తులు..

మురమళ్లలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి..

పునాదుల్లోనే తాగునీటి ట్యాంకు



నంగవరం గ్రామంలో జల జీవన్ మిషన్‌లో భాగంగా నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంకు పునాదుల్లోనే నిలిచిపోయింది. గత కొన్ని నెలలుగా పనులు నిలిచిపోవడంతో దీని చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. నిర్మాణం పూర్తిచేసి గ్రామానికి తాగునీరు అందించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఆ శాఖ జేఈ సురేష్‌ను అడుగగా గుత్తేదారులకు బిల్లులు నిలిచిపోవడంతో పనులు ఆగాయని తెలిపారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రహదారి పనులకు శంకుస్థాపన

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకకృషి చేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం మండలం సవరప్పాలెం నుంచి ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి వరకు రూ. 1.5 కోట్లతో 6.4 కి.మీల మేర నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎస్.యానాం సముద్రతీరంలో జరగబోయే సంక్రాంతి సంబరాలను ప్రజలు సురక్షితంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అముడా ఛైర్మన్ అల్లాడ సోంబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, చొల్లంగి సాయిబాబు, నడింపల్లి ఉదయబాబు, ఏరుబండి వెంకటేశ్వరరావు, సత్తి శ్రీను, అనిల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సవరప్పాలెంలో భూమిపూజ చేస్తున్న ఆనందరావు, తదితరులు

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తూ, వారికి బహుమతులు ప్రదానం చేయడంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని ముమ్మిడివరం ఎంఈవో గౌరీశంకర్ అన్నారు. జీఎస్‌బీఎన్ రెడ్డి ట్రస్ట్ 29వ వార్షికోత్సవం సందర్భంగా ముమ్మిడివరం జడ్పీ బాలికోన్నత పాఠశాల వద్ద ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్.మునేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గిడ్డి ప్రభాకరరెడ్డిని అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ పరిమళ, జేవీఎల్ నరసింహారావు, ఎం.ఆశీర్వాదం, విత్తనాల వరప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎంఈవో గౌరీశంకర్

గృహ నిర్మాణంపై సమీక్ష

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నియోజకవర్గంలో గృహ నిర్మాణాల పురోగతిపై ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆ శాఖ అధికారులతో మురమళ్ల క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ఇంటిని మంజూరు చేయాలన్నారు. గృహ నిర్మాణశాఖ పీడీ నరసింహారావు, ఈఈ జె.సత్యనారాయణ, డీఈ రఘురామ్‌కుమార్, జేఈ వేణు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. ● పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ సమన్వయంతో ప్రతి బూత్ స్థాయిలోనూ పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు

అమలాపురం కలెక్టరేట్: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా దేశ వ్యాప్తంగా కార్మిక, కర్షకుల హక్కులు కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని సీపీఐ, సీపీఎం నాయకులు ఆరోపించారు. బుధవారం వారు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేట్ సంస్థలకు తలొగ్గి శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారీ వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. వెంకటేశ్వరరావు, సత్తిబాబు, బలరాం, దుర్గారావు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద కార్మికులు, సంఘ నాయకుల ఆందోళన

చదువు సాగే దారేది..?
డిగ్రీ కళాశాల విద్యార్థుల దుస్థితి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిథిల భవనాల్లో కొనసాగుతోంది. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో నాలుగేళ్ల క్రితం ఈ కళాశాలను ఏర్పాటు చేశారు. భవనం లేకపోవడంతో స్థానిక డా.ఎంజీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు భవనాలను కేటాయించారు. ఈ భవనాలు శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు భయంభయంగా చదువులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో మూడు సంవత్సరాలకు గానూ 160 మంది చదువుకుంటున్నారు.

పెచ్చులూడిపోతున్న స్లాబ్

రూ.కోటి నిధులు మంజూరు..

ముమ్మిడివరంలో డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలం లేకపోవడంతో భవన నిర్మాణాలకు నిధులు తీసుకురావడంలో జాప్యం ఏర్పడింది. ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు చొరవతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న 1.80 ఎకరాల భూమిని డిగ్రీ కళాశాల నిర్మాణానికి బదలాయించారు. దీంతో భవన నిర్మాణాలకు స్థలం సమకూరింది. కళాశాల భవన నిర్మాణానికి రూ.కోటి సీఎస్ఆర్ నిధులు మంజూరు అయ్యాయి. వీటితో పనులు చేపట్టి భవనాలను అందుబాటులోకి తీసుకువస్తే ప్రయోజనం కలుగుతుంది.

– డా.ప్రభాకర్, ప్రిన్సిపల్

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

యానాం, న్యూస్‌టుడే: యానాం నియోజకవర్గంలో దరియాలతిప్ప గ్రామాన్ని ఆనుకుని గోదావరిలో జరిగిన ఓఎన్‌జీసీ పైపులైను లీకేజీకి సంబంధించి నష్టపరిహారంపై అసత్యప్రచారాలు నమ్మొద్దని, అందరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అన్నారు. పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దరియాలతిప్పలో 4 గ్రామాల ప్రజలు 42 రోజులపాటుగా చేస్తున్న ఆందోళన నేపథ్యంలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరామన్నారు. దీనిపై కాకినాడ కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో పరిహారంపై చర్చించారన్నారు. పైపులైను పగిలిన ప్రాంతాన్ని సర్వేచేయాల్సి ఉందని, దానిని జరగకుండా అడ్డుకుంటున్నారని చమురు సంస్థ ప్రతినిధులు తెలిపారన్నారు. ప్రజలు సంయమనం పాటించాలన్నారు. మరోసారి లెఫ్టినెంట్ గవర్నర్ దృష్టికి సమస్య తీసుకెళ్తామన్నారు. యానాం ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

విశాఖ పర్యటనలో అంచనాల కమిటీ ఛైర్మన్

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

మండపేట, న్యూస్‌టుడే: విశాఖపట్నంలోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన రాష్ట్ర అంచనాల కమిటీ సమావేశంలో ఛైర్మన్ హోదాలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనకు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అంతకు ముందు సింహాచలంలో లక్ష్మీనరసింహస్వామి వేగుళ్ల దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

ఘనంగా బసవేశ్వరస్వామి సంబరం

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం నేలటూరులో నీలాంబిక సమేత బసవేశ్వరస్వామి సంబరాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి అరటిగెలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని, అమ్మవారిని వివిధ రకాల పూలు, పండ్లు, కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. సంబరంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేలటూరులో బసవేశ్వర స్వామి అలంకరణ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191

వ్యర్థాలు తొలగించారు..

మండపేట గ్రామీణం: అర్తమూరులోని వినాయక గుడి వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని కె. స్వామి తెలిపిన సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్‌కు తెలియజేయగా స్పందించారు. సిబ్బందిని పంపి వ్యర్థాలను తీయించారు.

కోర్టులో లోక్ అదాలత్‌పై సమీక్షిస్తున్న జడ్జి వెంకటేశ్వరరావు

డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం సాయంత్రం రామచంద్రపురం సబ్ కోర్టులో న్యాయవాదులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశం ఆయన మాట్లాడుతూ సివిల్, భార్యాభర్తల వివాదాలు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావునాయక్, ఏజీపీ లకాని పద్మకమలకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవిల్లి గోపాలరావు, కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, ఉపాధ్యక్షుడు గోవర్ధన మల్లేశ్వరరావు, స్పోర్ట్స్ కార్యదర్శి సాదే నారాయణరావు, కోశాధికారి చింతపల్లి శ్రీనివాసు, మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, పలివెల సత్యనారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

'పది' ఉత్తీర్ణత లక్ష్యం.. వంద రోజుల్లో సాధ్యం

న్యూస్‌టుడే - రాయవరం

పసలపూడిలో ప్రత్యేక తరగతిలో పది విద్యార్థులు

పదో తరగతి పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి నిర్వహించేందుకు ప్రభుత్వం ఇటీవల షెడ్యూలు విడుదల చేసింది. దాదాపు వంద రోజుల సమయం ఉండటంతో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యాశాఖాధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. నెలాఖరులోగా ప్రభుత్వ, పురపాలక, జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షలు నిర్వహించనున్నారు. తగిన ప్రణాళిక, సమయపాలనతో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

ఉపాధ్యాయుల బాధ్యతలు..

● విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడులుగా విభజించి సి, డి గ్రేడుల్లో ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ● ఎస్ఏ ఫలితాల్లో వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకుని అవసరమైన విద్యా సామగ్రి అందించాలి. ● రోజూ ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరు పిరియడ్లు, స్టడీ అవర్స్, చివరగా స్లిప్ టెస్టులు నిర్వహించాలి. ● రోజూ పాఠ్యాంశ నిపుణులు తయారు చేసిన ప్రశ్నాపత్రాలను ఆన్‌లైన్‌లో తీసుకుని విద్యార్థులతో పరీక్షలు రాయించాలి. 2025 జనవరి, ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్, గ్రాండ్ టెస్ట్, మార్చిలో జరిగే తుది పరీక్షల వరకు రోజూ నమూనా పరీక్షలు నిర్వహించాలి. ● అంతర్గత పరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను తల్లిదండ్రులకు తెలియజేయాలి.

వివరాలివీ..

పురపాలక సంఘాలు: మండపేట, రామచంద్రపురం

మండలాలు: మండపేట, రామచంద్రపురం, రాయవరం, కపిలేశ్వరపురం, గంగవరం

మొత్తం పాఠశాలలు: 96

బాలురు: 2,636 బాలికలు: 2,558

మొత్తం విద్యార్థులు: 5,194

విద్యార్థులు పాటించాల్సినవి..

● రోజూ వేకువజామున 4 గంటలకే నిద్రలేచి చదువుకోవాలి. ● క్లిష్టమైన పాఠ్యాంశాలను రెండు, మూడు భాగాలుగా విభజించి పునశ్చరణ చేయాలి. మిగిలిన వాటిని నిత్యం చదవడానికి కేటాయించాలి. ● గత పబ్లిక్ పరీక్షల్లో ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చదివి సాధన చేయాలి. ● బిట్ పేపర్‌పై శ్రద్ధ చూపాలి. ● పాఠ్యాంశాల్లో ఉన్న సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలి. ● చరవాణిలో రీల్స్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమలకు దూరంగా ఉండాలి.

ఉత్తమ ఫలితాల కోసం..

వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేస్తాం. వారాంత, మాసాంత పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతి తెలుసుకుంటాం. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధించేందుకు ఉపాధ్యాయులకు సమయం కేటాయించాం. వేకువజామునే ఇంటి వద్ద విద్యార్థులు పాఠ్యాంశాలను పునశ్చరణ చేసేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాం.

- విపర్తి శాంతిసునీత, ప్రధానోపాధ్యాయిని, శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల, రాయవరం

ఉప్పునీటి ఛాయలతో ఆందోళన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఐరుమళ్ల గోదావరి, మద్దులో ప్రధాన కాలువ నీరు ప్రవహిస్తున్నా ఉప్పునీటి, చిన్నపంతవరం గ్రామాల్లో ఉప్పునీటి ఛాయలతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చేపల చెరువులకు వినియోగించే నీటి కోసం 200 అడుగులపైగా తవ్విన బోర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో ఆ ప్రభావం తాగునీటి గృహాల బోర్లలోకి ఉప్పునీరు రావడంతో వినియోగించుకోలేకపోతున్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఛాయలు కనిపించలేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సమాయత్తమవుతున్నారు. మరోవైపు పేరవరం వద్ద కొత్త చెరువులు తవ్వి లోతుగా బోర్లు వేశారు. అవి కూడా వినియోగంలోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని పంటపొలాల బోర్లలోకి ఉప్పునీరు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇలా ఒక్కో గ్రామంలోకి ఉప్పు భూతం ప్రవేశిస్తుండటంతో ఆయా గ్రామాల్లో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మత్స్య శాఖ అధికారి డేవిడ్‌రాజు వద్ద ప్రస్తావించగా తాగునీటి వనరులకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మండపేటలో అంబేడ్కర్‌కు పూలమాల వేస్తున్న ఛైర్‌పర్సన్

రాయవరంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ వెంకటరమణ, అధికారులు

రామచంద్రపురంలో రాజ్యాంగ ప్రతిని ప్రదర్శిస్తున్న నాయకులు

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

మండపేట, రామచంద్రపురం, మండపేట గ్రామీణం, అంగర, ద్రాక్షారామ, రాయవరం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండపేటలోని కరాచి సెంటరులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పూలమాల వేసి నివాళి అర్పించారు. ● రామచంద్రపురంలో అధ్యాపకుడు పిల్లి రాంబాబు ఆధ్వర్యంలో న్యాయవాది కొండేపూడి భరత్‌కుమార్ అధ్యక్షతన రామచంద్రపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ప్రభుత్వ ఉద్యోగ, విద్యార్థి, ప్రజా సంఘాలు రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాయి. పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.రామకృష్ణ, రాజనీతిశాస్త్ర విభాగ అధ్యాపకుడు కె.రవిబాబు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినత్సోవం జరిగింది. ● మండపేట మండలం కేశవరంలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ● కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో హెచ్.భానోజీరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● ద్రాక్షారామలో సర్పంచి కొత్తపల్లి అరుణ ఆధ్వర్యంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది అంబేడ్కర్, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● రాయవరం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, అధికారులు రాజ్యాంగ ప్రతిజ్ఞ నిర్వహించారు. గాంధీజీ, అంబేడ్కర్ విగ్రహాలకు ఎంపీడీవో ఎస్.కీర్తి స్పందన పూలమాలలు వేశారు.

ద్రాక్షారామలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచి అరుణ

ఉపన్యాసం.. ఆలోచన వినూత్నం

● ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మండపేట, న్యూస్‌టుడే: ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శశి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్‌లో వచ్చే మార్పులపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో పలు అంశాలను ప్రస్తావించి ఆలోచింపచేసే విధంగా అనర్గళంగా మాట్లాడారు. జూనియర్ ఎంపీసీ విద్యార్థిని ఎస్ కీర్తిభావన ప్రథమ బహుమతి, సీనియర్ ఎంపీసీ విద్యార్థిని టి.లక్ష్మిఅశ్రిత ద్వితీయ బహుమతి, జూనియర్ ఎంపీసీ విద్యార్థిని పి.దీప్తిమాధురి తృతీయ బహుమతి సాధించారు. వీరికి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులకు కళాశాల ప్రిన్సిపల్ ఎ.రవికుమార్ అందజేశారు. సిహెచ్ గోపాల్, వి.శివనాగరాజు బి.ఉమామహేశ్వరి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రవికుమార్

విజ్ఞానయాత్రలతో విషయ పరిజ్ఞానం

అంగర, న్యూస్‌టుడే: విజ్ఞాన, విహార యాత్రలతో విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సమకూరుతుందని ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి శ్రీధర్ అన్నారు. కపిలేశ్వరపురం మండలం వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను బుధవారం ఆయన విజ్ఞానయాత్రకు తీసుకెళ్లారు. బొమ్మూరులోని సైన్స్ విజ్ఞాన కేంద్రం, వేమగిరి కోకాకోలా కర్మాగారం, ద్వారపూడి అయ్యప్పస్వామి కోవెలను చూపించి, అక్కడి విశేషాలను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.

బొమ్మూరు విజ్ఞాన కేంద్రం వద్ద విద్యార్థులు

ఆసుపత్రి ప్రాంగణంలో పాములు

పామర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో తుప్పలు పెరిగిపోవడంతో పాములు సంచరిస్తున్నాయి. రెండు రోజుల కిందట తాచు పాము ప్రధాన ద్వారం వద్దకు రావడంతో రోగులు, సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. దీనిపై వైద్యాధికారిణి డా.అలేఖ్యను అడగ్గా పాముల సంచారంపై ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, పంచాయతీ వారికి తెలియచేశామని తగిన చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. కుక్క, పాముకాటు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. - న్యూస్‌టుడే, పామర్రు

ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో..

హసనబాదలో రథోత్సవం

ద్వారపూడిలో..

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు

శరవణభవ.. పాహిమాం

న్యూస్‌టుడే బృందం: రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లోని గ్రామాల్లో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను సుందరంగా అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పలు ఆలయాల్లో కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారికి పాముపడగ, పాలు సమర్పించుకున్నారు. ● ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం గ్రామోత్సవం, రాత్రి కల్యాణం నిర్వహించారు. ● రామచంద్రపురం పట్టణం, రాయవరం, పామర్రు, కపిలేశ్వరపురం, మండపేట మండలాల్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

యండగండిలో వల్లీదేవసేనతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

వృద్ధుల ఇళ్లకే రేషన్ అందించండి

అంగర, న్యూస్‌టుడే: అరవైఏళ్ల వయసుదాటిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని తహసీల్దార్ జి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన కపిలేశ్వరపురం మండలం వల్లూరులో రేషన్ సరకుల పంపిణీని పరిశీలించారు. మండలంలో 65 ఏళ్ల వయసు దాటిన 3,292 కార్డుదారులకు 42 చౌక దుకాణాల ద్వారా సరకులు అందిస్తున్నట్లు చెప్పారు. పలువురికి సరకులు పంపిణీ చేశారు. డోర్ డెలివరీ ప్రక్రియ పర్యవేక్షణకు ఒక్కో దుకాణానికి ఒక సచివాలయ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.

వల్లూరులో వృద్ధుడికి రేషన్ అందిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ప్రచారం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కందులపాలెంలో బుధవారం భీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. 16 రోజులపాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో రెండో రోజు బుధవారం ర్యాలీ చేశారు. కోఆర్డినేటరు డి.అర్జునరావు మాట్లాడుతూ మహిళలపై జరిగే హింసను నిరోధించేందుకు చేపట్టవలసిన అంశాలపై వివరించారు. మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలన్నారు. సభ్యులు ఎ.నూకలక్ష్మీ, అనిత, చంద్రకళ పాల్గొన్నారు.

కందులపాలెంలో మహిళల ర్యాలీ

తూర్పులో విలీనంపై సంబరాలు

అఖిలపక్ష సమావేశంలో జేఏసీ సభ్యులు

మండపేట గ్రామీణం: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయడానికి సబ్ కమిటీ చేసిన సిఫార్సులకు చంద్రబాబు ఆమోదం తెలపడంపై ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు అఖిలపక్ష కమిటీ ఛైర్మన్ కామన ప్రభాకరరావు తెలిపారు. ఏడిదలోని డాక్టర్ దాసరి నారాయణరావు ట్రస్ట్ భవన్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీనానికి కృషి చేసిన మండపేట ఎమ్మెల్యే వేగుళ్లకు జేఏసీ తరపున అభినందనలు తెలిపారు. జేఏసీ సభ్యులు కోన సత్యనారాయణ, దూళి జయరాజు, గుండు తాతరాజు తదితరులు పాల్గొన్నారు.

రాయవరం: విలీనంపై రాయవరం, వి.సావరం, వెదురుపాక, సోమేశ్వరం, మాచవరం, పసలపూడి, వెంటూరులో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానికులకు మిఠాయిలు పంచారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కోట వెంకటరమణ, నూలు సత్యనారాయణ, దొంతంశెట్టి బాల, మల్లిపూడి చిన్ని, రిమ్మలపూడి వేణుగోపాలదొర, వైఆర్కే పరమహంస, మేడపాటి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

మండపేట గ్రామీణం: ఏడిద గ్రామంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేసి సంబరాలు చేసుకున్నారు. అర్తమూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. ఏడిద గ్రామ సర్పంచి బూరిగ ఆశీర్వాదం, పర్వతిన వీర్రాజు, నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి.శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆయన కపిలేశ్వరపురం మండలం వడ్లమూరు, నిడసనమెట్ట గ్రామాల్లో ఏర్పాటుచేసిన గ్రామసభల్లో పాల్గొన్నారు. రీసర్వేలో తప్పుగా నమోదైన అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల 18 వరకు సర్వే సభ్యులు గ్రామాల్లో అందుబాటులో ఉంటారని, వారికి సమస్యలను తెలియజేయాలని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రసాయనాల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం చేయడంపై గ్రామాల్లో రైతుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారి కె.ప్రభాకర్ సిబ్బందికి సూచించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండపేట మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక పద్ధతులు ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించే దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, ఎంపీపీ వుండమట్ల వాసు, నాయకులు కర్రి తాతారావు, కంటిపూడి శ్రీను, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు కరపత్రం అందిస్తున్న ఏఎంసీ ఛైర్మన్, ఎంపీపీ తదితరులు

చురుగ్గా వరికోతలు.. ధాన్యం విక్రయాలు

● తుపాను హెచ్చరికలతో అన్నదాతల హైరానా

న్యూస్‌టుడే - మండపేట

తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరికోతలను ముమ్మరం చేశారు. ఇప్పటికే 80 శాతానికిపైగా వరి కోతలు పూర్తికాగా, మిగిలిన పంటను ఒబ్బిడి చేసుకోవడంతో అన్నదాతలు నిమగ్నమయ్యారు. మొంథా తుపాను ప్రభావానికి కొంత నష్టపోవడంతో మిగిలిన పంటను దక్కించుకునేందుకు హైరానా పడుతున్నారు. అందరూ ఒకేసారి వరికోతలకు సన్నద్ధం కావడంతో కోత యంత్రాలకు డిమాండ్ పెరిగింది. యంత్రంతో కోస్తే గంట సమయంలో ఒక ఎకరం పూర్తవుతుంది. ప్రస్తుతం వరి చేలు పడిపోయిన నేపథ్యంలో సుమారు మూడు గంటల సమయం పడుతోందని రైతులు చెబుతున్నారు. యంత్రానికి గంటకు రూ.3 వేలు చొప్పున తీసుకుంటుండంతో మూడు గంటలకు సుమారు రూ.10 వేల వరకు వెచ్చించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వర్ణ రకంకన్నా 1318 రకం ధాన్యం దిగుబడి 15 నుంచి 20 రోజులు ఆలస్యంగా చేతికి వచ్చే దశలో ఉన్నందున తుపాను వస్తే నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో నెలకొంది.

మండపేటలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం బస్తాలతో ట్రాక్టర్లు

తగ్గిన దిగుబడి..

ఆలమూరు డివిజన్ పరిధిలో మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, ఆలమూరు మండలాల పరిధిలో 59 వేల ఎకరాల్లో వరి పంట వేయగా దిగుబడి లక్ష్యం 1,21,444 మెట్రిక్ టన్నులుగా నిర్ణయించారు. ఇప్పటికే సగానికిపైగా ధాన్యం సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా ఆరబోసిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువెళ్లి తేమ శాతం నమోదు చేయించి సంబంధిత మిల్లులకు తరలిస్తున్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ఒక రోజులోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని ఆలమూరు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మొంథా తుపాను కారణంగా 15 నుంచి 25 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చే అవకాశముంది. ఇటీవల తుపాను బాధితుల పేర్లు నమోదు చేసిన నేపథ్యంలో దిగుబడితో సంబంధం లేకుండా ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని అధికారులు అంటున్నారు.

ఆందోళన వద్దు..

ప్రస్తుతం తుపాను ప్రభావం అంతగా లేనందున ప్రభుత్వం నుంచి ఎటువంటి హెచ్చరికలు రాలేదు. దీని ప్రభావం ఎలా ఉంటుందో కూడా తెలియదు. అయినప్పటికీ వీలైనంత త్వరగా కోతలు పూర్తి చేసుకోగలిగితే మంచిది. ఒకవేళ ధాన్యం కళ్లాల్లో ఉంటే నీరుపోయే విధంగా మెరక ప్రాంతంలో ఆరబోసుకుని బరకాలు కప్పి ఉంచితే ధాన్యం తడవకుండా చూసుకోవచ్చు.

- సీహెచ్‌కేవీ చౌదరి, వ్యవసాయ సహాయ సంచాలకుడు, ఆలమూరు డివిజన్

మాట్లాడుతున్న కమిషనర్ రంగారావు

టిడ్కో లబ్ధిదారులకు బ్యాంకు రుణాలపై అవగాహన

మండపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ బ్యాంకుల ద్వారా రుణాలు అందని టిడ్కో లబ్ధిదారులకు ప్రైవేటు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సత్వరమే రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, ఈజీ హోమ్ ఫైనాన్స్ సిబ్బంది, మెప్మా సీఎంఎం సుజాత, టిడ్కో సీఎల్‌టీసీ బిందుమాధవి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆలమూరు, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెంలోని ద్రోణ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభచూపిన ఆలమూరు శ్రీసిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులను కరస్పాండెంట్ ముల్లారావు బుధవారం అభినందించారు. బాలికల జూనియర్స్ గ్రీన్‌బెల్ట్ కత్తి మూమెంట్ ఏ విభాగంలో అనుశ్రీ కార్తిక, నాన్‌చాక్ కటాస్ విభాగంలో బండి దైవిక్ ఆశిష్ ప్రథమ స్థానం సాధించారు. తైక్వాండో ఎల్లో బెల్ట్ కటాస్ ఏ విభాగంలో పాతూరు సంతోష్‌కుమార్ ప్రథమ, లంకే దానేస్ ద్వితీయ, బీ విభాగంలో ఎస్.వి.దుర్గసాకేత్ ప్రథమ, బల్లిరెడ్డి ప్రవళిక ద్వితీయ స్థానం పొందారు. వీరిని ముల్లారావుతోపాటు పలువురు అభినందించారు.

కొబ్బరిని రక్షించుకుందాం

● కోనసీమ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

హాజరైన ప్రజలు

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు, అల్లవరం : 'నేను పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచినా.. పార్టీకి తొలి విజయం అందించి చిరుదీపంలా వెలుగులు నింపిన రాజోలు నా గుండెల్లో ఉంది' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మలికిపురం మండలం కేశనపల్లిలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను, శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలించారు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. 45 రోజులు సమయమివ్వాలన్నారు. రాజోలు మండలం శివకోటిలో పల్లెపండుగ 2.0కు శ్రీకారం చుట్టి ప్రసంగించారు.

● జిల్లా అభివృద్ధికి రూ. 100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన పవన్ కల్యాణ్, అసంపూర్తిగా ఉన్న కూనవరంలోని శివాలయాన్ని ఏడాదిలో పూర్తి చేస్తానని భరోసానిచ్చారు.

'కొబ్బరి రైతులను ఆదుకోవాలి. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదు. దానిని రక్షించుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితిని చక్కదిద్దాలంటే కనీసం రెండేళ్లు పడుతుంది'

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

● వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు 7 కి.మీ మేర ఏటి గట్టు రహదారి నిర్మాణానికి గతంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విన్నవించారన్నారు. రూ.6 కోట్లు మంజూరు చేశానని.. తద్వారా రావులపాలెంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందన్నారు.

● నాకు సినిమాలు బతుకు దెరువు.. రాజకీయం బాధ్యత. నేను ఒక్కడినే నిర్ణయం తీసుకుని క్రమశిక్షణగా నిలబడితే.. ఇంతమంది అండగా నిలిచారు. అది ఒక దేశ ప్రధాని వద్ద మనకు ప్రత్యేక స్థానం వచ్చేవరకు వెళ్లింది. మీ అందరి బాధ చూడలేకే 'ఓజీ' చిత్రం చేశా.' అని పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.

అన్నవరంలో కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న వైదిక బృందం

కార్తికేయం.. నిఖిలవరదం

బిక్కవోలు, అన్నవరం: జిల్లాలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయాల్లో ఉదయం నుంచి విశేష పూజలు, కల్యాణాలు, రథోత్సవం, గ్రామోత్సవాలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో బారులుదీరారు. బిక్కవోలులో శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులు దర్శించుకున్నారు.

బిక్కవోలులో అలంకరణ

బౌద్ధ చరితకు నిర్లక్ష్యపు బూజు

కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం కాపవరం పరిధిలోని పాండవుల మెట్టగా పిలిచే బౌద్ధ క్షేత్రంలో సుమారు 25 ఏళ్ల క్రితమే కేంద్ర పురావస్తు శాఖ తవ్వకాలు జరిపి బౌద్ధ సన్యాసులు నివసించిన ఆనవాళ్లను కనుగొన్నారు. ఉమ్మడి జిల్లాలో బౌద్ధ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్లు సైతం ఎప్పటి నుంచో ఉన్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో కార్యక్రమాలు సైతం జరిగాయి. కాని పర్యవేక్షణ లోపంతో ఎలాంటి పనులు జరగకపోవడం గమనార్హం.

రోడ్డు కూడా లేకపోవడం బాధాకరం..

'ప్రాచీన బౌద్ధ క్షేత్రానికి రోడ్డు కూడా లేకపోవడం బాధాకరం. పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు చేపట్టాలి. కొండను పరిరక్షించాలి' అని ఇటీవల ఇక్కడ జరిగిన వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన అంబేడ్కర్ ముని మనుమడు రాజారత్న అశోక్ అంబేడ్కర్ అన్నారు.

ఏదీ రక్షణ..

కొండపైన బౌద్ధ సన్యాసులు నివసించిన ప్రాంతం అధ్వానంగా మారింది. తవ్వకాల్లో బయట పడిన బౌద్ధారామాలు, చైత్యాలు, బౌద్ధ సన్యాసులు నివసించిన గదులు, డ్రెయినేజీ, కల్లం తదితర వాటికి జీర్ణోద్ధరణ పనులు చేసి వదిలేశారు. ఇవి చెల్లాచెదురుగా మారుతున్నా సంరక్షణకు నోచుకోవడం లేదు. ఈ ప్రాంతంలో 20 ఏళ్ల క్రితం గార్డెన్‌ను సుందరంగా తీర్చిదిద్ది ఆ తరువాత పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోయాయి.

తగ్గుతున్న పర్యాటకులు..

కాపవరం- మునగాల ప్రధాన రహదారికి ఆనుకుని సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లాలి. ఈ మార్గం అధ్వానంగా మారడంతో పర్యాటకుల సంఖ్య తగ్గిపోతోంది. కొండపైకి సుమారు 300 మెట్లు ఉన్నాయి. ఇవి పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా మారాయి. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉన్న ఈ బౌద్ధ క్షేత్రాన్ని పరిరక్షించేందుకు సుమారు ఆరేళ్ల క్రితం ఇనుప ఫెన్సింగ్, రాతి కట్టడంతో పునాదులు, గేట్లు, ఇనుప చట్రాలు ఏర్పాటు చేశారు. కొండ చుట్టూ ఇవి కొంత భాగం వేసి వదిలేశారు. దీనిపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పనులపై డీపీఆర్ ఇచ్చామన్నారు.

ఈ-ఔషధం.. ప్రాణాలతో చెలగాటం

ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయని మందుల వివరాలు

– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

కాకినాడలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి వివిధ ఆరోగ్య కార్యక్రమాల కోసం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయాలకు వచ్చే ఔషధాల నిర్వహణ సక్రమంగా లేదు. 'ఈ-ఔషధి' ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయక ఏ బ్యాచ్ మందులు ఏ ఆసుపత్రికి పంపించారో తెలియక అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల ఏపీఎంఎస్ఐడీసీ ఉన్నతాధికారి విచారణలో ఈ విషయం స్పష్టమైంది. దీంతో ముందుగా కాలం చెల్లిపోయే మందుల వివరాలు ఆఫ్‌లైన్‌లో తెలియట్లేదు. ఒక్కోసారి నెల రోజుల్లోపే కాలం చెల్లే మందులను రోగులకు అందజేస్తున్నారు. ఇటీవల కాలం చెల్లిన మందులు ఇచ్చారంటూ ఎక్స్ వేదికగా వచ్చిన ఫిర్యాదుపై చెలరేగిన దుమారాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలి.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

● సెంట్రల్ డ్రగ్ స్టోర్(సీడీఎస్) నుంచి జిల్లాలోని అన్ని పీహెచ్‌సీలు, జీజీహెచ్‌లకు ఇండెంట్ మేర మందులు సరఫరా అవుతాయి. ● వీటితో పాటు డిమాండ్ పెట్టకుండా రాజమహేంద్రవరం డీఎంహెచ్‌వో కార్యాలయానికి వివిధ ఆరోగ్య కార్యక్రమాలకు మందులు అధికంగా పంపిస్తారు. ● ఆయా మందుల వివరాలను వారు ఆన్‌లైన్‌లోని ఈ-ఔషధి పోర్టల్‌లో సక్రమంగా నిర్వహించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ● దాంతోపాటు పీహెచ్‌సీల్లో రోగి పేరు, ఓపీ కార్డు నంబరు నమోదు చేసి.. వారికి వైద్యుడు రాసిన మందులు, వాటి బ్యాచ్ నంబర్లు నిక్షిప్తం చేస్తే ఆటోమేటిక్‌గా దాని కాలం చెల్లే తేదీ చూపిస్తుంది. ● ఓపీ రద్దీ, ఇతర కారణాలతో ఒక్కోసారి ఫార్మాసిస్టులు వీటిని సక్రమంగా చేయట్లేదని తెలుస్తోంది.

జీజీహెచ్‌లోనూ ఇంతే..

రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోనూ ఆన్‌లైన్‌లో వివరాల నమోదు సక్రమంగా లేదని తెలుస్తోంది. దీనికి సంబంధించి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ ఇప్పటికే జీజీహెచ్ ఫార్మాసిస్టులకు పలు సూచనలు చేశారు.

శిక్షణ ఇవ్వాలని ఆదేశం..

ఆన్‌లైన్ నమోదుకు సంబంధించి వైద్యాధికారులు, ఫార్మాసిస్టులకు శిక్షణ ఇవ్వాలని విచారణలో సూచించారు. పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఔషధాల వివరాలు ఇకపై ఆన్‌లైన్ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. దీనిపై ఇప్పటికే జీజీహెచ్‌లో ఫార్మాసిస్టులకు శిక్షణ ఇవ్వాలని ఉత్తర్వులిచ్చారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ సైతం దీనిపై పూర్తిస్థాయి కసరత్తు ప్రారంభించింది. ఈ-ఔషధి పోర్టల్‌లో పక్కాగా వివరాలు నమోదయ్యేలా చర్యలు చేపడతామని డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వరరావు వివరించారు.

వజ్రోత్సవ కాంతుల్లో నిడదవోలు పురపాలిక

స్తూపం ఆవిష్కరణలో మంత్రులు నారాయణ, దుర్గేష్, మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణ, కలెక్టర్ కీర్తి చేకూరి, ఆర్డీవో రాణి సుస్మిత

నిడదవోలు: నిడదవోలు పురపాలక సంఘ వజ్రోత్సవాలు మంత్రి నారాయణ జ్యోతిప్రజ్వలనతో బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేశారు. వజ్రోత్సవ స్తూపాన్ని, పట్టణ ప్రజలకు గోదావరి జలాలు అందించే ప్రాజెక్టు, మాలకోడు చెరువు ఆధునికీకరణ, ప్రధాన రహదారులు నిర్మాణ పనుల శిలాఫలకాలు ఆవిష్కరించారు. కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాస్, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, కమిషనర్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి..: నిడదవోలు పురపాలక సంఘం ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీవో కాపీని వజ్రోత్సవాల ముగింపు రోజున అందజేస్తామని హామీ ఇచ్చారు.



అధ్యక్షా.. యూత్ పార్కులపై ప్రతిపాదనలు పరిశీలిస్తాం..

మాక్ అసెంబ్లీలో జిల్లా విద్యార్థి వాణి

ఇసాక్ కుమార్

? సభ్యుడు: పర్యావరణ హక్కులో భాగంగా ఆడుకునే హక్కును నగర ప్రణాళికలో తప్పనిసరి చేసే ప్రణాళిక ఉందా..?

✓ మంత్రి జవాబు: ఆడుకునే హక్కు చేర్చడంపై మార్గదర్శకాలు పరిశీలనలో ఉన్నాయి.

? ప్రతి మున్సిపాలిటీలో యూత్ పార్క్ ఏర్పాటు చేసే ప్రస్తావన ఏమైనా ఉందా?

✓ యూత్ పార్కుల ఏర్పాటు ప్రతిపాదనలను పట్టణ సంస్థలు పరిశీలిస్తున్నాయి.

? కాలనీల్లో నో ప్లేయింగ్ బోర్డులు పెట్టడంపై ఏమైనా చర్యలు తీసుకుంటారా.. లేదా.?

✓ అలాంటి బోర్డులపై స్థానిక సంస్థలకు సరైన మార్గదర్శకాలు జారీ అవుతాయి.

ఈ ప్రశ్నాజవాబులు చూస్తుంటే అసెంబ్లీలో సమావేశం రసవత్తరంగా జరిగినట్లు అనిపిస్తుంది కదూ. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం అమరావతిలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించింది. రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ స్కూలు విద్యార్థి కాండ్రేగుల ఇసాక్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా వ్యవహరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంతో చక్కగా బదులు ఇచ్చారు. ఇసాక్ మాట్లాడుతూ ప్రసంగించడం గర్వంగా ఉందన్నారు. – న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం: ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్థానిక తాడితోట వద్ద ఉన్న అర్బన్ నియోజకవర్గ మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో ఈనెల 28న ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే ఈ మేళాలో సెరాకేర్ హెల్ప్‌లైన్, గూగుల్‌పే సంస్థల్లో ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి హరీష్‌చంద్రప్రసాద్ తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హతలు, 19 నుంచి 30 ఏళ్లలోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్, విద్యార్హతల జిరాక్సు పత్రాలతో హాజరుకావాలన్నారు.

వివరాలకు 9533221189

నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణపై దృష్టి: ఎంపీ

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, ముఖ్యంగా పశ్చిమ-తూర్పు డెల్టాలో చేపట్టాల్సిన మరమ్మతులపై దృష్టి పెట్టాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సూచించారు. రబీ సీజన్ 2025-26 నేపథ్యంలో గోదావరి డెల్టా సిస్టం పరిధిలో నీటి లభ్యత, ఆయకట్టు, సాగు ప్రణాళికలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై బుధవారం జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశం కలెక్టరేట్‌లో జరిగింది. గోదావరి డెల్టా మొత్తం 8,96,507 ఎకరాలకు అవసరమయ్యే 93.26 టీఎంసీల నీటి లభ్యత, సీలేరు, పోలవరం నిల్వలు, డిసెంబరు-మార్చిలో అంచనా ఇన్‌ఫ్లో వంటి అంశాలపై సమీక్షించారు.

సూచనలు చేస్తున్న ఎంపీ పురందేశ్వరి, చిత్రంలో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముప్పిడి, నల్లమిల్లి, బత్తుల, ఎమ్మెల్సీ సోము

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ఇంజినీర్లు కలిసి సమీక్షిస్తేనే ఈ సంక్లిష్ట వ్యవస్థ స్థిరత్వం సాధ్యమవుతుందన్నారు.

వీటిపై నివేదికలు..: కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ నీటి పంపిణీ, కాలువల సంరక్షణ, ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన వివరాలను శనివారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. షట్టర్ మరమ్మతులు, బండ్ల బలోపేతం, కాటన్ మ్యూజియం నిర్వహణ వంటి అంశాల్లో దీర్ఘకాలిక పరిష్కారాల కోసం ప్రత్యేక నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ● ఇరిగేషన్ ఎస్ఈ కె.గోపినాథ్ మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ డెల్టా, తొర్రిగెడ్డ పంపింగ్ సిస్టం, కొవ్వాడ కాలువల కోసం 73,236 ఎకరాలకు 7.342 టీఎంసీ నీరు అవసరమన్నారు.

ప్రధానంగా ఈ సమస్యలపై..: బురద కాలువ, తొర్రిగెడ్డ, చాగల్నాడు, పుష్కర ప్రాజెక్టుల సమస్యలు, గోదావరి ఘాట్‌లు, ధవళేశ్వరం బ్యారేజీలోని గేట్ల మరమ్మతులపై ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడారు.

స్మార్ట్ ఆలోచనకు దూరం.. దూరం..

సచివాలయాల్లోనే 29,107 రైస్‌కార్డులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంకా పంపిణీ కాని స్మార్ట్ రైస్‌కార్డులు 29,107 ఉండిపోయాయి. జిల్లాకు 5,59,348 కార్డులు రాగా ఇప్పటివరకు 5,30,241 కార్డులు అందజేశారు. కొంతమంది రేషన్ లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వెళ్లడం, మరికొందరికి తమ కార్డులు ఏ సచివాలయంలో ఉన్నాయో తెలియకపోవడం వంటి కారణాలతో కొన్నికార్డులు ఆయా సచివాలయాల్లోనే ఉండిపోయాయి.

నెలాఖరు వరకు పొడిగింపు..: కార్డుల పంపిణీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు జేసీ వై.మేఘాస్వరూప్ బుధవారం తెలిపారు. ఇప్పటివరకు స్మార్ట్ రైస్‌కార్డు పొందనివారు తమ సమీపంలోని సచివాలయంలో సిబ్బందిని సంప్రదించి కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఒకరు వేలిముద్ర లేదా ఓటీపీ ధ్రువీకరణ ద్వారా వెంటనే స్మార్ట్ రైస్‌కార్డు పొందాలని ఆయన సూచించారు.

ఈకేవైసీ కానివారు 57,022 మంది..: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా రేషన్ సరకులు పొందుతున్న జిల్లాలోని లబ్ధిదారు కుటుంబాల్లో మొత్తం 15,85,090 మంది సభ్యులు ఉండగా వీరిలో 57,022 మంది ఇప్పటివరకు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని జేసీ తెలిపారు. ఇంకా ఈకేవైసీ పూర్తికాని రేషన్ లబ్ధిదారులు తమ దగ్గరలోని చౌకధరల దుకాణంలో ఈపోస్ యంత్రం ద్వారా వెంటనే పూర్తి చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



గృహ సర్వే @ 84 శాతం

వి.ఎల్.పురం: సొంత ఖాళీస్థలం ఉండి గృహాలు నిర్మించుకునేందుకు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన-2.0(గ్రామీణ్) పథకం కింద దరఖాస్తు చేసిన వారిలో అర్హుల గుర్తింపు, ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా వారి వివరాల నమోదుకు చేపడుతున్న క్షేత్రస్థాయి సర్వే వేగవంతానికి చర్యలు తీసుకున్నామని జిల్లా హౌసింగ్ పీడీ నాతి బుజ్జి తెలిపారు. 'ఈనాడు'లో బుధవారం 'గృహ యోగం ఎంతెంత దూరం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై పీడీ స్పందించారు. పలు గ్రామాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ ఏఈలు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వేను బుధవారం ఆమె పరిశీలించారు. అర్హులైన గృహలబ్ధిదారుల గుర్తింపు సర్వే 84 శాతం పూర్తయిందన్నారు. 16,692 మంది దరఖాస్తు చేసుకోగా 12,581 మందిని అర్హులుగా గుర్తించామన్నారు. మిగిలిన 4,353 మంది లబ్ధిదారుల వివరాలు గడువుతేదీలోగా నమోదు చేస్తామన్నారు.

(c) eenadu

కార్తికేయా.. బిడ్డనివ్వయ్యా

గొల్లప్రోలు, (పిఠాపురం) న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తి గ్రామంలో వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుంచి సర్ప దర్శనానికి భక్తులను అనుమతించి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయం వెనుక ఉన్న షష్ఠి మండపంలో చిత్రంలో మాదిరి సంతానం కోసం నాగులచీరతో మహిళలు నిద్రించారు.

నిలువెత్తు రూపం.. భక్తులకు అభయం

సుబ్రహ్మణ్య షష్ఠి వేడుక నేత్రపర్వంగా సాగింది. కపిలేశ్వరపురం మండలం అంగరలో స్వామివారి నిలువెత్తు విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్లీ దేవసేనలతో స్వామివారి కల్యాణాన్ని వేడుకగా జరిపించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, అంగర

నేత్రానందం.. సుబ్బారాయుడి కల్యాణం

పూర్ణాలంకారంలో ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: సుబ్బారాయుడి షష్ఠి సందర్భంగా ఆత్రేయపురంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం బుధవారం రాత్రి వైభవోపేతంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ క్రతువు రమణీయంగా సాగింది. ఉదయం అభిషేకం దర్శనాలు, సాయంత్రం గ్రామోత్సవం ఆకట్టుకుంది. మంగళవారం రాత్రి పేరవరం, వాడపల్లి, నార్కెడుమిల్లి గ్రామాల్లో స్వామి వారి కల్యాణాలు కమనీయంగా జరిపించారు.

జగన్మోహనుడి ఉత్సవం.. జగదానందం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: చరిత్రప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహిని కేశవస్వామి, ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరుని మాస కల్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణధారణ, మధుపర్క, ప్రాశన, కన్యాదానం, పాద ప్రక్షాళన, సూత్ర, యజ్ఞోపవీత ధారణ, తలంబ్రాల క్రతువును అర్చకులు భక్తిశ్రద్ధలతో జరిపించారు. దేవస్థానం ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో బి.వి.రమణమూర్తి, గోరింట విజయకుమార్‌రాజు స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.

జగన్మోహినీ కేశవస్వామి మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

30న విజయవాడలో కాపునాడు స్వర్ణోత్సవ సభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఈనెల 30న కాపునాడు స్వర్ణోత్సవ సభ జరుగుతుందని కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుడే రఘునరేష్ తెలిపారు. బుధవారం ఉదయం దేవీచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. రఘునరేష్ మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షుడు గాళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే సభకు కాపు సామాజిక వర్గీయులు పాల్గొనాలన్నారు. స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ముప్పిడి వీరబాబు, దేశిరెడ్డి రాంబాబు, రుద్ర ప్రసాద్, పిల్లా దుర్గాప్రసాద్, ర్యాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది

మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల వివరాల సేకరణ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఓటర్ల డేటా వివరాలు సేకరించాలని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కర్‌రెడ్డి బూత్‌స్థాయి అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల ప్రోత్సాహక సవరణ(ఎస్ఐఆర్-2026)కు సంబంధించిన శిక్షణను బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. బీఎల్వో యాప్‌లో ఎలక్టర్ మ్యాపింగ్, ఈఎఫ్ ఫారం పంపిణీ-సేకరణ విధానం, 2002 ఎస్ఐఆర్ డేటాతో మ్యాపింగ్-లింకింగ్, ఫారం-6 సేకరణ, ఓటర్ల గుర్తింపు వంటి కీలక అంశాలను వివరించారు. ప్రతి ఓటరు ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి ఈఎఫ్ ఫారాలు సేకరించాలని బీఎల్వోలకు సూచించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) టి.సీతారామమూర్తి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రత్యేక ఓటర్ల ప్రోత్సాహక సవరణపై వారికి వివరించారు. ఎస్ఐఆర్-2026లో రాజకీయ పార్టీల బూత్‌స్థాయిలో సహకారం అందించాలన్నారు.

గేటు పడితే గంటలే..

- సామర్లకోట - రాజమహేంద్రవరం మధ్య పరిస్థితి
- రైళ్ల రాకపోకల సమయాల్లో వాహనాల బారులు

న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలంలోని కేశవరం, జడ్.మేడపాడు కేంద్రాల్లోని రైల్వే గేట్లు మూస్తే గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం మధ్యలోని ఈ రెండు గేట్లు ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఒకేసారి రెండు, మూడు రైళ్లు వస్తే అరగంట నుంచి 45 నిమిషాల వరకు మూసివేయడంతో వందల సంఖ్యలో వాహనాలు కెనాల్‌రోడ్డులో నిలిచిపోతున్నాయి. గేటు తీసిన తర్వాత అటు, ఇటు వాహనాలు వెళ్లడానికి మరో 30 నిమిషాల వరకు పడుతుండటంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి వాహనాలు పట్టాలపై ఉన్నప్పుడే మరో రైలు వస్తుందని గేటు కాపలాదారు హెచ్చరికలు జారీచేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

ఇదీ సమస్య..

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ముందుగా కేశవరం గ్రామంలోకి రైల్వే గేటు మీదుగా ప్రవేశిస్తాయి. దీంతో ఇక్కడే సమస్య ఏర్పడుతుంది. నిత్యం పనులపై రాజమహేంద్రవరం వెళ్లే మండపేట, రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాల్లోని వ్యాపారులు, విద్యార్థులకు ఇదే దగ్గర మార్గం కావడంతో కేశవరం రైల్వేగేటు దాటుకుని రాకపోకలు సాగిస్తారు. ఇటు రాజానగరం వైపు, ఎయిర్‌పోర్టుకు వెళ్లేవారు జడ్.మేడపాడు రైల్వే గేటు దాటుకుని వెళ్లాలి. రాజమహేంద్రవరం వెళ్లేవారికి 6 కిలోమీటర్లు రాజానగరం వెళ్లేవారికి 20 కిలోమీటర్ల దూరం ఇలా కలిసి వస్తుంది. ఇది ప్రధాన రైల్వే మార్గం కావడంతో ప్రతి 15 నిమిషాలకు ఓసారి గేటు మూతపడుతుంది.

రైల్వే గేటు వద్ద నిలిచిపోయిన వాహనాలు

ప్రతిపాదనలు..

కేశవరం, జడ్.మేడపాడులో పైవంతెనల నిర్మాణానికి 2017లోనే ప్రతిపాదించి 2019 నాటికి కనీసం కేశవరం వద్ద నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు ప్రకటించినా ఎలాంటి కదలిక లేదు. 2023 సెప్టెంబరు 22న వైకాపా ప్రభుత్వంలో రైల్వే అధికారులు పర్యటించి పరిస్థితిని సమీక్షించి పైవంతెన నిర్మాణానికి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తయినా స్థల సేకరణ జరగక సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. రాజమహేంద్రవరం, అమలాపురం ఎంపీలు పురందేశ్వరి, హరీష్ మాథుర్, మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి చొరవతో వంతెనలు వస్తాయని స్థానికులు భావిస్తున్నారు.

స్థల సేకరణకు లేఖ రాశాం..

కేశవరం వద్ద 6.53 ఎకరాలు, జడ్.మేడపాడు వద్ద 5.72 ఎకరాల స్థలం సేకరించాల్సి ఉంది. దీని కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ రామచంద్రపురం ఆర్డీవో ద్వారా సికింద్రాబాద్ డివిజన్ రైల్వే చీఫ్ ఇంజినీర్‌కి ప్రతిపాదనలు పంపాం. నోటిఫికేషన్ జారీచేసిన వెంటనే స్థల సేకరణ పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం. **- పి.తేజేశ్వరరావు, తహసీల్దార్, మండపేట**

పురస్కారం అందుకుంటున్న గన్ని భాస్కరరావు

జీవనసాఫల్య పురస్కారం అందజేత

రాజానగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విద్య, వైద్య రంగాలకు చెందిన ప్రముఖుల కలయికతో కజకిస్థాన్‌లోని అల్మాటీ నగరంలో నవభారత్ ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్సలెన్స్ సమ్మిట్-2025 బుధవారం ఉత్సాహంగా జరిగింది. ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై జీఎస్ఎల్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల వ్యవస్థాపకులు డా.గన్ని భాస్కరరావును జీవన సాఫల్య పురస్కారం (లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు)తో ఘనంగా సత్కరించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి, సామాజికవేత్త అమృతా ఫడ్నవీస్, కజికిస్థాన్ దౌత్యవేత్త ఎస్.బులాట్, నవభారత్ గ్రూప్ డైరెక్టర్ వైభవ్‌మహేశ్వరి చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు.

వేలాయుధం తయారీకి బంగారం సమర్పణ

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రూ.25 లక్షలతో స్వర్ణ వేలాయుధం తయారు చేయిస్తున్నట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో భాగంగా రూ.11 లక్షల విలువైన వంద గ్రాముల బంగారాన్ని ఆలయ కమిటీకి ఆయన బుధవారం అందజేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ ఆయుధం తయారీలో భాగస్వామిని అవుతున్నానన్నారు.

బంగారం అందిస్తున్న కంబాల శ్రీనివాసరావు

భారం తప్ప వసతుల ఊసెత్తలేదు!

- నగరాలు, పట్టణాల్లో చెత్త తొలగించలేకపోయారు
- గత వైకాపా పాలకుల తీరుపై మంత్రి నారాయణ ధ్వజం

మాట్లాడుతున్న మంత్రి నారాయణ. వేదికపై మంత్రి దుర్గేష్, మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణ వాసులకు కనీస సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యతను గత వైకాపా ప్రభుత్వం విస్మరించిందని, చెత్తపై పన్ను విధించి వారిపై భారం మోపిందని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పి.నారాయణ విమర్శించారు. కనీస వసతుల కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కార్పొరేషన్లు, పురపాలికల్లో 85 లక్షల టన్నుల చెత్త పేరుకుపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించిందన్నారు. నిడదవోలు పురపాలక సంఘ వజ్రోత్సవాలను బుధవారం ఆయన ప్రారంభించి, కొత్తపల్లి శ్రీరాములు కనకమ్మ లయన్స్ ఆడిటోరియంలో జరిగిన సభలో మాట్లాడారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 10 వరకు చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు కాగా తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పాలకులు గుంటూరు, విశాఖల్లో మాత్రమే యూనిట్లు పూర్తి చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరో 6 యూనిట్లు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వ అరాచక విధానాల వల్ల అనేక పరిశ్రమలు వెనక్కి పోయాయన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 51 వేల జనాభా, రూ.10 కోట్ల ఆదాయంతో ద్వితీయ శ్రేణి పురపాలక సంఘంగా ఉన్న నిడదవోలును గ్రేడ్ వన్‌గా సంఘంగా గుర్తించాలని మంత్రి నారాయణను కోరారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం, కొవ్వూరు ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కమిషనర్ తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH: MEDICAL & HEALTH DEPARTMENT
Rangaraya Medical College, Kakinada
Rc.No.HV/Vehicles/A3/RMC/2025 Date 26/11/2025
HIRE VEHICLE TENDER
The Principal, Rangaraya Medical College, Kakinada invites sealed tenders from the competent and eligible agencies (tenderers) for the award of the contract for Supply of Vehicles on hire basis for usage of Principal/Addl.Director, Rangaraya Medical College, Kakinada for one year. For further information, visit https://rmckakinada.com/
Sd/- Principal/Addl.Director,
Rangaraya Medical College, Kakinada

స్కిల్ హబ్‌లో శిక్షకుల నియామకానికి దరఖాస్తులు

గాంధీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లోని స్కిల్ హబ్‌లో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్ల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపికృష్ణ తెలిపారు.

సర్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కాకినాడ కలెక్టరేట్: సర్వేశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. బుధవారం కాకినాడ వచ్చిన ఆర్జేడీ సీహెచ్‌వీఎస్ఎన్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంపీ దేవుడు, కార్యదర్శి పైడిమళ్ల నాగేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం డివిజన్ ప్రతినిధులు ఆకుల నాగేశ్వరరావు, జేవీ ప్రసాద్, బషీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా ప్యాకేజీ-2 పనులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): గోదావరి పుష్కరాల దృష్ట్యా ఎన్‌హెచ్-365బీబీ అప్‌గ్రేడేషన్ ప్యాకేజీ-2 పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై బుధవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్రం తరఫున అవసరమైన అనుమతులు, సాంకేతిక ఆమోదాలు, నిధుల విడుదలపై సమన్వయం చేసే బాధ్యతను తాను తీసుకున్నట్లు తెలిపారు. మార్పులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్యాకేజీ-2 పరిధిలోని బుట్టాయిగూడెం-ఎల్ఎన్‌డీపేట-పట్టిసం-కొవ్వూరు వరకు 44.845 కి.మీ. రహదారి నిర్మాణం పుష్కరాలకు అత్యవసరమన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను సంబంధిత శాఖలకు పంపుతామన్నారు. జిల్లాలో అవసరమైన 74.055 ఎకరాల భూస్వాధీన ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు.

ప్రజాప్రతినిధులు ఏమన్నారంటే..

ఎమ్మెల్యే ముప్పిడి వెంటేశ్వరరావు మాట్లాడుతూ పనులను విభజించి వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రెండు వైపులా ఒకేసారి పనులు మొదలు పెడితే వేగంగా జరుగుతాయన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, కల్వర్టులు, బైపాసుల నిర్మాణ పనుల్లో నాణ్యత అవసరమన్నారు. సమావేశంలో జేసీ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, ఎన్‌హెచ్ఏఐ పీడీ బి.కృష్ణమూర్తి, ఆర్డీవోలు కృష్ణనాయక్, రాణిసుస్మిత, అదనపు ఎస్పీ సుబ్బరాజు, ఇరిగేషన్ ఎస్ఈ గోపినాథ్, ఇతర సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	103-00
రిటైల్ లైవ్	130-00
డ్రెస్డ్	189-00
స్కిన్‌లెస్	215-00

కార్యకర్తల మనోభీష్టమే అధిష్ఠాన నిర్ణయం

- ఏఐసీసీ కార్యదర్శి, జిల్లా పరిశీలకురాలు అంబా ప్రసాద్

కొవ్వూరు పట్టణం: కాంగ్రెస్ అంటే కార్యకర్తల పార్టీ అని.. వారి మనోభీష్టమే అధిష్ఠాన నిర్ణయమని ఏఐసీసీ కార్యదర్శి, పార్టీ జిల్లా పరిశీలకురాలు అంబా ప్రసాద్ అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని కాపవరంలోని ఏఐసీసీ సభ్యురాలు అమర్ జహబేగ్ నివాసంలో బుధవారం నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబా ప్రసాద్ మాట్లాడుతూ గ్రామం నుంచి జాతీయ స్థాయి వరకు కార్యవర్గాల నిర్మాణం జరగనుందన్నారు. ప్రతి కార్యకర్తను స్వయంగా కలిసి పార్టీ పటిష్ఠం, కార్యాచరణపై చర్చించే ప్రక్రియ నడుస్తోందన్నారు. అన్ని పార్టీలకు భిన్నంగా కాంగ్రెస్‌లో పదవుల ఎంపిక జరగనుందన్నారు. కార్యకర్తలు వారి అభిప్రాయాలను నిరభ్యంతరంగా చెప్పవచ్చన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఇన్‌ఛార్జి అతిథి స్వప్న, పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, ఉమ్మడి పశ్చిమ పూర్వాధ్యక్షుడు రఫీయుల్లాబేగ్, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి షఫీయుల్లాబేగ్, కొవ్వూరు పట్టణ, గ్రామీణ, చాగల్లు మండల పార్టీ అధ్యక్షులు బచ్చు బుజ్జిబాబు, సుంకర కృష్ణ, మట్టా సుబ్బారావు, పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాకా పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101.

డిమాండ్ నోటీస్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలవబడేది). NCLT, చెన్నై, తేది.09.11.2022 సి.పి.నెం.69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు (శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ గా మార్చబడినది) మరియు తర్వాత 30.11.2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నామని మీకు తెలియజేయడమైనది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ నడుపుటకు ఆర్‌బిఐ వద్ద రిజిస్టరై ఉన్నాము. రిజిస్టర్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు మా బ్రాంచ్ కార్యాలయం: రాజమండ్రి-II, డి.నెం.12-22-16, 1వ అంతస్తు, కళావతి కళ్యాణ మండపం ఎదురుగా, మెయిన్ రోడ్డు, ఆర్యాపురం, రాజమహేంద్రవరం-533104, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ కలిగియున్న మేము ఈ నోటీసు జారీచేస్తున్నాము.
దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణ సహాయాన్ని వినియోగించుకున్నారు. ఋణ సహాయాన్ని వినియోగించుకున్నప్పటికీ, ఋణగ్రహీతలు / హామీదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాల తిరిగి చెల్లింపులో పలుమార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సదరు ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి, దాని వలన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన సంబంధిత తేదీ నాడు డిమాండ్ నోటీసులు జారీ చేసి, నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులలో తెలిపిన మొత్తం పై అంగీకరించిన రేటు వంతుల తదుపరి వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయం, ఛార్జీలు మొదలైన వాటితో పాటు నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖా పెట్టిన వ్యక్తులను కోరారు.
చివరిగా తెలిసిన వారి చిరునామాలకు జారీ చేసిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి మరియు అందువలన దాని గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) పేర్లు
Enterprise Finance Loan Agreement No: RAJA2TF1903220006, Dated : 22.03.2019
1. **అశోక్ కుమార్ జైన్ @ పరశ్మల్ అశోక్ కుమార్ జైన్, తండ్రి: పరశ్మల్ జైన్, లోటస్ ఎలక్ట్రికల్ షాప్ బిజినెస్, నివాస చిరునామా:** డి.నెం.32-7-21, రచ్చబండ స్ట్రీట్, ఉల్లిపాయల మార్కెట్ దగ్గర, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.
2. **శీతల్ జైన్, భర్త: అశోక్ కుమార్ జైన్,** గృహిణి, డి.నెం.32-7-21, రచ్చబండ స్ట్రీట్, ఉల్లిపాయల మార్కెట్ దగ్గర, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.
3. **మట్టపర్తి సాయి, తండ్రి: కృష్ణ,** ఎలక్ట్రికల్ సేల్స్ బిజినెస్, డి.నెం.44-14-16/2, తోట స్ట్రీట్, అన్నపూర్ణమ్మపేట, రాజమహేంద్రవరం-533101, తూర్పు గోదావరి జిల్లా.

NPA తేదీ: 31.03.2021	ఋణ మొత్తం: రూ.15,00,000/-	డిమాండ్ నోటీసు తేదీ: 24.10.2025

బకాయి మొత్తం: తేదీ.23.10.2025 నాటికి రూ.48,22,916/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు మాత్రమే)

RAJA2TF1903220006 స్థిరాస్తి షెడ్యూల్ వివరణ:
ఐటమ్ నెం.01: (డాక్యుమెంట్ నెం.2207/2013 ప్రకారము ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-జిల్లా, పెద్దాపురం మునిసిపల్ ఏరియా, వార్డు నెం.6, పాత టి.యస్.నెం.2-3-1157, సమీప డి.నెం.8-2-12, న్యూ టి.యస్.నెం.2-3-181 నందు య॥ 1.90 సెం॥ విస్తీర్ణములో 219 చ॥గ॥ లేదా 184.38 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **హద్దులు:** టి.యస్.నెం.2-3-1157; **తూర్పు:** నల్లమిల్లి వెంకట నారాయణ రెడ్డి యొక్క స్థలము - 43 అ॥; **దక్షిణం:** కిలాంబి వంశీ శ్రీనివాస్ - 46 అ॥; **పడమర:** రోడ్డు - 42.4 అ॥; **ఉత్తరం:** చండేశ్వర స్వామి యొక్క స్థలము - 46.6 అ॥.
ఐటమ్ నెం.02: (డాక్యుమెంట్ నెం.2208/2013 ప్రకారము ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-జిల్లా, పెద్దాపురం మునిసిపల్ ఏరియా, వార్డు నెం.6, పాత టి.యస్.నెం.2-3-1157, సమీప డి.నెం.8-2-12, న్యూ టి.యస్.నెం.2-3-181 నందు య॥ 1.90 సెం॥ విస్తీర్ణములో 305 చ॥గ॥ లేదా 256.20 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **హద్దులు: తూర్పు:** అయాతి మూర్తి యొక్క ఇల్లు - 45 అ॥; **దక్షిణం:** మార్గము - 64 అ॥; **పడమర:** నల్లమిల్లి వెంకట నారాయణ రెడ్డి యొక్క స్థలము - 45 అ॥; **ఉత్తరం:** తోట ఇషాక్ యొక్క స్థలము - 61 అ॥.
ఐటమ్ నెం.03: (డాక్యుమెంట్ నెం.2209/2013 ప్రకారము ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-జిల్లా, పెద్దాపురం మునిసిపల్ ఏరియా, వార్డు నెం.6, పాత టి.యస్.నెం.2-3-1157, సమీప డి.నెం.8-2-12, న్యూ టి.యస్.నెం.2-3-181 నందు య॥ 1.90 సెం॥ విస్తీర్ణములో 185 చ॥గ॥ లేదా 155.40 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **హద్దులు: తూర్పు:** కంద్రకోటకు పోవు రోడ్డు - 41 అ॥; **దక్షిణం:** మార్గము - 41 అ॥; **పడమర:** ఇతరుల స్థలము - 39 అ॥; **ఉత్తరం:** పబ్లిక్ లావటరీ - 42 అ॥.
ఐటమ్ నెం.04: (డాక్యుమెంట్ నెం.2210/2013 ప్రకారము ఆస్తి). తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం సబ్-జిల్లా, పెద్దాపురం మునిసిపల్ ఏరియా, వార్డు నెం.6, పాత టి.యస్.నెం.2-3-1157, సమీప డి.నెం.8-2-12, న్యూ టి.యస్.నెం.2-3-181 నందు య॥ 1.90 సెం॥ విస్తీర్ణములో 61 చ॥గ॥ లేదా 51.24 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **హద్దులు: తూర్పు:** కుండి స్థలము - 27 అ॥; **దక్షిణం:** పబ్లిక్ లావటరీ - 21 అ॥; **పడమర:** మార్గము - 29 అ॥; **ఉత్తరం:** మార్గము - 18 అ॥.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.
ప్రదేశం: రాజమహేంద్రవరం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
80085 97607

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Contact: 98486 18417.
Kubota Harvester-DC-68G 2020 Model ★ New Hoiland 4710 2023 Model, AP40H5778 ★ Kubota Mu4501 2022 Model, AP 39RN 4642 నంబర్లు గల వాహనాలు ఏ కండిషన్‌లో ఉన్నయో, అదే కండిషన్‌లో అమ్మకమునకు కలవు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No 76-5-29, గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి - 533 103. Cont: ✆ 94935 45723.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.
బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్, ✆ 9849138626.

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, Cont: 93969 99669.

REAL ESTATE
HOUSE FOR SALE
KAKINADA RURAL
కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.
PLOT FOR SALE
GENERAL
వైజాగ్ ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు దగ్గరలో 40'రోడ్ ఫేసింగ్ కమర్షియల్ 869గజాలు VMRDA ప్లాటు అమ్మకం. 9493244471, 9396972239.

TO LET
COMMERCIAL
Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry, Contact Cell: 91677 10265.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS
రాజమండ్రి కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర.కం., ప్రాజెక్టులు, షోరూమ్స్‌లో సె॥ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ కావలెను. రూం+ బో., జీ: 12-15 వేలు. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, RJY, 93922 69369.
టీ-షాపులో చేయుటకు 40 సం॥ లోపు స్త్రీ కావలెను. ఉ॥ 8.30 నుండి సా॥ 6.30 వరకు, జీతం 8 to 9 వేలు. రాజమండ్రి, శ్రీరాంపురం రోడ్, తారకరామానగర్, ✆ 63025 71428.
రాజమండ్రి- మహిళలకు మాత్రమే. ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, 9 am - 5 pm, శాలరీ + ఇన్సెంటివ్, అనుభవం అవసరం లేదు. Contact Cell: 73969 46490.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-45** పై
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

లేబర్ కోడ్‌ల అమలుపై నిరసన

వి.ఎల్.పురం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శ్యామలా సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, రైతుకూలీ సంఘం, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలకు పురస్కారాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: అమలాపురంలో జరిగిన వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 215ఎ కాన్ఫరెన్స్‌లో ఈ ఏడాది జరిగిన సేవలకు గుర్తింపుగా జిల్లా గవర్నర్ రాఘవ కుమారి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. రాజమహేంద్రవరం వాసవీ క్లబ్ అధ్యక్షురాలు శిఖాకొల్లి శైలజకు సూపర్ బెస్ట్ క్లబ్ ప్రెసిడెంట్‌గా పురస్కారం, సూపర్ బెస్ట్ సెక్రటరీగా కె.మురళీకృష్ణ, సూపర్ బెస్ట్ ట్రెజరర్‌గా లక్ష్మీకాంతం అందుకున్నారని ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కరుణ కుమార్ తెలిపారు.

విజేతలతో పాఠశాల యాజమాన్యం

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చిన్నారుల ప్రసంగం.. ఆద్యంతం ఉత్సాహభరితం

ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో సిటీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉపన్యాస పోటీలు బుధవారం జరిగాయి. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జీవితాలపై సెల్‌ఫోన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. నిద్ర, చదువు పాడవుతుందన్నారు. సీహెచ్.తనీక్ష (9వ తరగతి), కె.శ్యామ్యూల్ ప్రవీణ్ (8వ తరగతి), కేఎల్ చరణ్ (10వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఈనాడు సమకూర్చిన బహుమతులను పి.దుర్గాప్రసాద్, ఇంఛార్జి హెచ్ఎం ఎన్.గౌరిశంకర్ అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా ఐ.గోవింద్ వ్యవహరించారు.

కళాశాల నుంచే కొలువు బాటలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బీబీఏ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగ నైపుణ్యాన్ని సంపాదిస్తున్నారు. తృతీయ సంవత్సరం 5, 6 సెమిస్టర్లలో అప్రెంటిస్‌షిప్ తప్పని సరికావడంతో ఏడాదిపాటు వివిధ సంస్థల్లో శిక్షణ పొందుతూ ఉద్యోగ నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. అలాగే ఉపకార వేతనాలు సైతం అందుకుంటున్నారు. డిగ్రీ పూర్తి కాకుండానే ఓవైపు ఉద్యోగ నైపుణ్యంతో పాటు ఉపకారవేతనం కూడా పొందుతున్నారు. కళాశాలలో 2019-20లో బీబీఏ లాజిస్టిక్ కోర్సును ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు నాలుగు బ్యాచ్‌లు కోర్సు పూర్తి చేశాయి. ప్రస్తుతం 42 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు రాజమహేంద్రవరంతోపాటు విజయవాడలోని వివిధ సంస్థల్లో అప్రెంటిషిప్ చేస్తున్నారు. వీరికి శిక్షణతోపాటు రూ.8వేల నుంచి రూ.15వేల వరకు ఆయా సంస్థలు ఉపకారవేతనం అందిస్తున్నాయి.

ఇవీ ప్రయోజనాలు..

లాజిస్టిక్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ సమన్వయకర్త సుజాత తెలిపారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్, వేర్‌హౌసింగ్, ఈ-కామర్స్, రవాణా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీం(ఎన్ఏపీఎస్) నుంచి కూడా సర్టిఫికెట్ లభిస్తుందన్నారు.

రైల్వేలో చేశాను..

ఈ విధానంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. బీబీఏ లాజిస్టిక్ ఆర్ట్స్ కళాశాలలో చేరడంతో స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా విశాఖపట్నంలోని వేరు కళాశాలకు వెళ్లాల్సి వచ్చింది. రైల్వే, విమానాశ్రయంలో చేయడం వల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ వచ్చింది.

\- ఎం.ధర్మరాజు

ప్రయోగాత్మకంగా నేర్చుకునేలా..

అప్రెంటిస్‌షిప్‌తో ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం లభించింది. నిర్వహణ, సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలి, వినియోగదారులతో ఎలా నడుచుకోవాలి తదితర అంశాల గురించి తెలిసింది. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

\- కె.సాయి

స్పష్టమైన తేడా..

వివిధ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్‌తో చేయడం వల్ల విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడుతుంది. కళాశాలలో నేర్చుకున్న దానికి, క్షేత్రస్థాయిలో పనిచేయడానికి స్పష్టమైన తేడా తెలిసింది. శిక్షణలో సాఫ్ట్ స్కిల్స్, సమయపాలన గురించి తెలుసుకున్నాను.

\- ఆర్ఎస్ఎస్ శ్యామలా దీప్తి

వినియోగదారులతో ఎలా వ్యవహరించాలి..

చదువుకుంటూనే ఉద్యోగానుభవం సంపాదించవచ్చు. వినియోగదారులతో ఎలా వ్యవహరించాలి. పరిస్థితులకు తగ్గట్టు ఎలా వ్యవహరించాలి, ఎటువంటి నిర్ణయం తీసుకోవాలి వంటి అంశాలపై నైపుణ్యం పెరిగింది.

\- పి.వాసవి

నగరంలోని ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న విద్యార్థి

శరవణభవ

కోరుకొండ రోడ్డులోని ఆలయంలో..

రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు: రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి సందర్భంగా విశేష పూజలు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఆలయంలో స్వామివారికి తొలి అభిషేకం నిర్వహించి భక్తులను దర్శనానికి అనుమతించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ✦ గోదావరి గట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి శ్రీసుబ్రహ్మణ్య స్వామివారి మూలవిరాట్‌కు క్షీరాభిషేకాలు మొదలయ్యాయి.

మార్కండేయస్వామి ఆలయంలో

ఆర్టీసీ ఖాళీస్థలాల లీజుపై అవగాహన సదస్సు నేడు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయా బస్టాండ్ల వద్ద 13 ఖాళీస్థలాలను 15 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు. ఖాళీస్థలాల లీజు ఒప్పందం, నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ఔత్సాహిక బిడ్డర్లతో సదస్సు నిర్వహించనున్నారు. రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ఆవరణలోని రీజనల్ ట్రైనింగ్ కళాశాల వద్ద గురువారం ఉదయం 11కు సదస్సు జరుగుతుందని డీపీటీవో వై.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని నాలుగు, కాకినాడ జిల్లా పరిధిలోని ఏడు, కోనసీమ జిల్లా పరిధిలోని రెండు ఖాళీ స్థలాలను 15 ఏళ్ల లీజు ప్రతిపాదికన ఇచ్చే అంశంపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

రాజ్యాంగ స్ఫూర్తితోనే దేశ నిర్మాణం

కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో..

కలెక్టరేట్, టి.నగర్, దేవీచౌక్, రాజమహేంద్రవరం సాంస్కృతికం, ఏవీఏ రోడ్డు, కోటగుమ్మం: రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నీతి, నిజాయతీలతో నడుచుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జేసీ మేఘా స్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌రెడ్డి, డీఈవో వాసుదేవరావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జ్యోతి, అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి తదితరులు పాల్గొన్నారు. ● రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ● కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ, ఎస్‌కేవీటీ, ఆర్ట్స్ కళాశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ● జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఏఐసీసీ పరిశీలకురాలు అంబాప్రసాద్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ బాధ్యురాలు అదితి స్వప్న, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, నాయకులు బాలేపల్లి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. ● దానవాయిపేట నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. 8వ తరగతి విద్యార్థి వి.కుమార్ అంబేడ్కర్ వేషధారణ అందరిని ఆకట్టుకుంది. ● సిటీ మున్సిపల్ హైస్కూల్లో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు.

పరిరక్షణ ర్యాలీ

నగరంలో వివిధ సంఘాల ప్రదర్శన

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: ప్రజాస్వామ్య రక్షణ, ప్రజల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా రాజ్యాంగం స్ఫూర్తి ఇచ్చిందని వక్తలు పేర్కొన్నారు. అంబేడ్కర్ సేవా కేంద్రం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాలమహానాడు రాష్ట్ర నాయకుడు అజ్జరపు వాసు, అంబేడ్కర్ సేవా కేంద్రం వ్యవస్థాపకుడు గుబ్బల రాంబాబు మాట్లాడారు. ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యతిరేకంగా పాలన సాగించినా, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొంటున్న సమయంలో మేధావులు, ప్రజల తరఫున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నగరపాలక సంస్థ పూర్వ కమిషనర్ జితేంద్ర జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

విజేతలకు ప్రశంసలు

వి.ఎల్.పురం: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీల్లోని విజేతలకు కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో మెమోంటోలు, ప్రశంసపత్రాలను అందజేశారు. మండలం నుంచి ఒకరు చొప్పున 21 మందిని విజేతలుగా ఎంపిక చేసినట్లు డీఈవో వాసుదేవరరావు తెలిపారు. వీరిలో రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీలో ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

'పీఎం స్వానిధి'లో రుణాల మంజూరు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి స్వానిధి-2 పథకంలో చిరువ్యాపారులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పీడీ టి.కనకరాజు తెలిపారు. స్వానిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని ఎస్బీఐ తాడితోట బ్రాంచి ఆధ్వర్యంలో రుణాల మంజూరు పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ నగరంతోపాటు కొవ్వూరు, నిడదవోలు పట్టణ పరిధిలో మొత్తం 214 మందికి రూ.52.30 లక్షలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రుణాలు త్వరితగతిన అందించే లక్ష్యంతో ప్రతి వారం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందన్నారు. చిరు, వీధి వ్యాపారులకు లక్ష్యబద్ధంగా రుణాలు అందించేందుకు బ్యాంకర్ల సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు.

దస్తావేజులు పోయినవి

ది. 1-5-1979 సం॥రం నెం. 1973 రిజిస్టర్ సెటిల్‌మెంట్ దస్తావేజున్ను, ది. 25-4-1979 సం॥రం నెం. 1880 పారీఖత్తు దస్తావేజున్ను, నెం. 4180/1961, నెం. 4506/1959, నెం. 2234/1949, నెం. 3006/1953, నెం. 4233/1960 దస్తావేజులున్ను ఫొటోస్టాట్ తీయించడానికి గోకవరం బస్టాండ్ ఏరియాలో వెళుతుండగా దారిలో పడిపోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తీసుకొని వచ్చినయెడల తగిన బహుమతి ఇవ్వబడును.

రెడ్డి విజయలక్ష్మి W/o రెడ్డి గణేశ్వరరావు (లేటు)
P-2, R.K.Towers, Swaroop Nagar, Behind Police Quarters, NH-16 Road, Rajahmundry

శ్రీవారికి శ్రవణా నక్షత్ర పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం నల్లమందుసందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు జరిగాయి. బుధవారం ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిపించారు. తులసి మాలలు, వివిధ రకాల పూలతో అలంకరించి హారతి సమర్పించారు.

పొంచి ఉన్న ప్రమాదం..

నగరంలో నందంగనిరాజు జంక్షన్ నుంచి జాంపేట గాంధీ బొమ్మ సెంటర్‌కు వెళ్లే దారిలో విద్యుత్తు ఫీజుబాక్స్‌కు మూతలు లేవు. తీగలు బయటకు వేలాడుతున్నాయి. అక్కడే ద్విచక్ర వాహనాలను నిలుపుతున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాపోతున్నారు. అధికారులు స్పందించి మూత ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

\- న్యూస్‌టుడే, కోటగుమ్మం

కానరాని రక్షణ

కంబాలచెరువు జంక్షన్ నుంచి స్వతంత్ర ఆసుపత్రి, ఆర్యాపురం వెళ్లే దారిలో పెద్ద మురుగు నీటి కాలువ ప్రమాదకరంగా ఉంది. గతంలో ఇక్కడ రక్షణ పైపులు, గోడ ఉండేవని పాడైపోవడంతో కాలువలో పడిపోయాయని స్థానికులు వాపోతున్నారు. ఆదమరిస్తే పడిపోయే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

\- న్యూస్‌టుడే, కోటగుమ్మం

గుంతల మార్గం

వి.ఎల్.పురంలో అంతర్గత రోడ్లు దెబ్బతిని స్థానికులు అవస్థలు పడుతున్నారు. తెలుకుల వారి చెరువు పార్కుకు ఆనుకుని ఉన్న వీధిలో గుంతలమయంగా మారింది. వాహనదారులు, పాదచారులతో రద్దీగా ఉండే ఈ దారిలో రోడ్డుపై భారీ గొయ్యిలు పడటంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No. 8/2017

పిటీషనర్: ఆళ్ళ వెంకట రామ గంగాధరరాజ, S/o. బ్రహ్మానందరావు, సా॥ D.No. 22-4-5/4, సజ్జాపురం, తణుకు మండలం.

మరియు

రెస్పాండెంట్లు: R1 to R16 } మాకినీడి పద్మావతి వగైరా

R16: దొడ్డి వాణి, W/o. వెంకటేశ్వరరావు, స్త్రీ, 59 సం॥, సా॥ రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పిటీషనర్ వేయించిన ప్రకటన

ఈ నెంబరు పిటీషన్‌లోని పిటీషనర్ అయిన ఆళ్ళ వెంకట రామగంగాధరరాజ గారికి మాకినీడి సూరిబాబు ది. 1-7-2016న తీసుకున్న ప్రోనోటు బాకి రాబట్టుకునే నిమిత్తం 1 to 7 రెస్పాండెంట్లు లాలూచీగా వ్రాసుకున్న దస్తావేజులును Doc. No. 4053/2016, 4054/2016, SRO సజ్జాపురం రిజిస్టర్ కాబడిన దస్తావేజును రద్దు పరిపించవలసినదిగా కోరుచూ సదరు పిటీషన్‌ను దాఖలు చేయగా సదరు పిటీషన్‌లోని 7వ రెస్పాండెంట్ అయిన దాసం సూర్యనారాయణ ది. 20-4-2022న చనిపోయినందున వారి వారసులుగా మిమ్ములను 16వ రెస్పాండెంటుగా చేర్పినందున శ్రీ కోర్టు వారు నోటీసులను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు శ్రీ కోర్టు వారు నోటీసులను అమలు జరుపుటకు గాను ది. 5-12-2025 ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని మీ తరపు అడ్వకేట్ గారు స్వయముగా హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరుచుకోగలరు. లేనియెడల పిటీషనర్ తరపున పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

తణుకు 25-11-2025 Sd/- G.N.V.S.Ch.Y.Prasad, Advocate Tanuku, Cell: 77992 35999, 92480 11366

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాటా-34, వంకాయలు నలుపు-30/ గులాబీ-52/తెలుపు-36/దొమ్మేరు-50, బెండ-36, కాకర-34, బీర పందిరి-44, దొండ-26, క్యారెట్-52, బీట్‌రూట్-50, గోరు చిక్కుళ్లు-54, దోస-30, ఆనపకాయ-24, చిక్కుళ్లు-84/సన్నాలు-96, పచ్చిమిర్చి-40, బంగాళదుంపలు-21, ఉల్లిపాయలు-18.

చేనేత పితామహుడు కోటయ్యకు నివాళి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా చేనేత సంఘీయులు, వీవర్స్ ఫ్రంట్ నాయకులు నివాళి అర్పించారు. బుధవారం ఉదయం రాజమండ్రి వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తుమ్మలావలోని భావనారుషి గుడి ఆవరణలోని పద్మశాలీ సంక్షేమ సంఘ కార్యాలయంలో జరిగిన సభలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కె.సంజీవరావు మాట్లాడుతూ చేనేత కులంలో పుట్టిన కోటయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా సేవలందించారన్నారు. వీవర్స్ ఫ్రంట్ నాయకులు సప్పా దుర్గాప్రసాద్, తంగెళ్ల బాబి, బళ్లా శ్రీనివాసరావు, మత్సేటి శివప్రసాద్, బత్తుల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కరాటే పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జరుగుతున్న కరాటే పోటీలు బుధవారం ముగిశాయి. అండర్-14, 17, 19 బాలికల విభాగంలో జరుగుతున్న పోటీలకు పలు జిల్లాలకు చెందిన క్రీడాకారిణులు హాజరయ్యారు. విజేతలకు మెగా జూనియర్ కళాశాల డైరెక్టర్ చుండ్రు గంగాధర చౌదరి, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘ సభ్యులు బహుమతి ప్రదానం చేశారు. అండర్-17, 19 విజేతలు పూణె, అండర్-14 విజేతలు ఇండోర్‌లో జరిగే జాతీయస్థాయిలో పాల్గొంటారని జిల్లా సంఘ కార్యదర్శి ఏవీడీ ప్రసాద్ తెలిపారు. కార్యదర్శి భువనేశ్వరి, పీడీలు నాగరాజు, సింహాద్రి, వీరబాబు, జయకుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

కేసుల పురోగతిపై ఆరా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం డీఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎం.మాధురి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వివిధ కేసుల్లో ఉచిత న్యాయ సహాయం అందించేందుకు నియమించిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ కేసులను సత్వరమే పరిష్కరించాలని, దీనికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా డీఎల్ఎస్ఏకు తెలియజేయాలన్నారు. క్రిమినల్ కేసులకు సంబంధించి బెయిల్ కోసం వేసిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి మాధురి

'ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులకు వారి శాఖలకు సంబంధించిన విధులతోపాటు వివిధ సర్వేలు ఇతర అదనపు పనులు అప్పగించడంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, పనిఒత్తిడి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం ఏపీజీఈఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీఆర్వో సీతారామమూర్తికి ఆ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్‌వర్మ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో సర్వేలు చేయలేదని 40 మంది సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. ప్రధానంగా అర్బన్ హెల్త్ సెక్రటరీలు, గ్రామాల్లో ఏఎన్ఎంలను వైద్యఆరోగ్య విధులకే పరిమితం చేయాలన్నారు. ఏపీజీఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య, నగర ఉపాధ్యక్షుడు ఆదివిష్ణుబాబు, మహ్మద్‌రెహ్మాన, మహిళావిభాగం కోకన్వీనర్ సీత తదితరులు ఉన్నారు.

డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్యదర్శులు

ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

దేవీచౌక్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ ఎల్ఐసీ ఉద్యోగులు బుధవారం రాజమహేంద్రవరం మోరంపూడి సమీపంలోని డివిజనల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లతో భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి ఉండదన్నారు. ఇప్పటికే కెనరా బ్యాంక్, ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో అప్రెంటీస్ పేరుతో తాత్కాలిక ఉద్యోగుల నియామకాలు ఊపందుకున్నాయన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, అధ్యక్షుడు మాథ్యూస్, ఈశ్వరయ్య, పి.ఎస్.ఎస్.రాజు, జి.శ్రీనివాసరావు, సత్యదేవా, గన్నయ్య, డి.శ్రీనివాస్, శిరీషా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పలు రైళ్ల రద్దు

విజయవాడ(రైల్వేస్టేషన్): విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమహేంద్రవరం, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం(జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు) ● 67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ) ● 17249/17250 రేణిగుంట-కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో) ● 12805/12806 లింగంపల్లి-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30 వరకు), ● 17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో), ● 12775/12776 కాకినాడటౌన్-లింగంపల్లి(27, 28 తేదీల్లో), ● 22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో), ● 17257/17258 విజయవాడ-కాకినాడపోర్ట్(29వ తేదీ నుంచి 31 వరకు), ● 67201/67202 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ).

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

నెలాఖరు లోపు సర్వే పూర్తిచేయాలి

రాజానగరం: పీఎంఏవై-2.0(గ్రామీణం) సర్వే ఈ నెల 30లోగా పూర్తి చేయాలని గృహనిర్మాణశాఖ పీడీ నాతి బుజ్జి అన్నారు. రాజానగరం మండలంలో బుధవారం నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. సొంత స్థలం ఉండి, ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేసిందన్నారు. అర్హులను ఎంపిక చేసి ఒక్కో నిర్మాణానికి రూ.2.50 లక్షలు ఇస్తారన్నారు. ఇప్పటివరకు 70 శాతం మంది వివరాలు నమోదు చేశారని చెప్పారు. రాజానగరం హౌసింగ్ ఏఈ రామారావు, ఎంపీడీవో జె.ఎ.ఝాన్సీ, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, వర్క్ఇన్‌స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంత.. ప్రజలకు చింత



పిడింగొయ్యి పంచాయతీ, కవలగొయ్యిలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రధాన రహదారిలో గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో కనీస మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మోరంపూడి

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637

అధ్వానంగా రహదారి

సమస్య: బొమ్మూరు నేతాజీనగర్ మూడో వీధి పక్కన మట్టిరోడ్డులో పరిస్థితి అధ్వానంగా ఉంది. గుంతల మార్గంలో రాకపోకలు సాగించలేకపోతున్నాం. - రవి, స్థానికుడు

సమాధానం: నిధుల వెసులుబాటు బట్టి రోడ్డు నిర్మిస్తాం. - కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

కోరుకొండలో నాగబంధానికి అభిషేకం

స్వామివారి గ్రామోత్సవం

బొమ్మూరు శివాలయంలో

కడియంలో స్వామివారు

షష్ఠి వేడుకలు

బిక్కవోలు, కడియం, బొమ్మూరు, గోకవరం, కోరుకొండ, రాజానగరం, న్యూస్‌టుడే: బిక్కవోలులో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రధాన వీధులన్నీ జనాలతో నిండిపోయాయి. పూజల అనంతరం నెమలి వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి జరిగిన పలు కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది. సాయంత్రం నిర్వహించిన బాణసంచా కార్యక్రమం ఆకట్టుకుంది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలు పాలు బిస్కెట్లు అందించాయి. ● కడియంలో శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి భక్తులు బారులుదీరారు. కడియపులంక, వేమగిరి, వీరవరం, దుళ్ల, గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, రథోత్సవం జరిగాయి. బొమ్మూరులో గౌరీచంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు చేశారు. గోకవరం ఫజుల్లాబాద్ వెళ్లే దారిలో అన్నసమారాధన నిర్వహించారు. కోరుకొండలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. రాత్రి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించి పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. కల్యాణ వేదికలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాజానగరంలో సంతానంలేని మహిళలు నారచీరలు ధరించి దీక్ష చేపట్టారు.

పరిశ్రమల స్థాపనకు కృషి



మంత్రి సత్యకుమార్‌తో సత్యనారాయణ తదితరులు

కడియం: రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పర్యావరణ హితానికి కృషి చేస్తానని మార్గాని సత్యనారాయణ పేర్కొన్నారు. కడియపులంక గ్రామానికి చెందిన సత్యనారాయణ ఏపీఐఐసీ డైరెక్టర్‌గా మంగళగిరిలో బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు ఆయనకు అభినందనలు తెలిపారు. తనకు ఇంతటి గురుతర బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు కందుల దుర్గేశ్, సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనగళ్ల సత్యనారాయణ, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన వివరించారు.

నన్నయలో అవగాహన సదస్సు

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న అవధాని

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ స్కిల్స్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వరరావు, డీన్ పి.సురేష్‌వర్మ హాజరయ్యారు. ఏయూలోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ విభాగం విశ్రాంత ప్రొఫెసర్ పి.ఎస్.అవధాని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రోగ్రామింగ్ బేసిక్స్, సమస్య పరిష్కార వ్యూహాలు, సాఫ్ట్‌వేర్ పరిశ్రమ భవిష్యత్తు డిమాండ్లపై అంతర దృష్టితో కూడిన దృక్పథాలను వివరించారు. అనంతరం వీసీ ఎస్.ప్రసన్నశ్రీని మర్యాదపూర్వకంగా కలిసి వర్సిటీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

'పీఎం స్వానిధి'లో రుణాల మంజూరు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి స్వానిధి-2 పథకంలో చిరువ్యాపారులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పీడీ టి.కనకరాజు తెలిపారు. స్వానిధి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని ఎస్బీఐ తాడితోట బ్రాంచి ఆధ్వర్యంలో రుణాల మంజూరు పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ నగరంతోపాటు కొవ్వూరు, నిడదవోలు పట్టణ పరిధిలో మొత్తం 214 మందికి రూ.52.30 లక్షలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రుణాలు త్వరితగతిన అందించే లక్ష్యంతో ప్రతి వారం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందన్నారు. చిరు, వీధి వ్యాపారులకు లక్ష్యబద్ధంగా రుణాలు అందించేందుకు బ్యాంకర్ల సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: సంపత్‌నగరం, నామవరం, కొండగుంటూరు ఫీడర్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 27న విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ జె.పి.బి.నటరాజన్ బుధవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంపత్‌నగరం, నామవరం, పుణ్యక్షేత్రం, భూపాలపట్నం, జి.యర్రంపాలెం గ్రామాల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీవారికి శ్రవణా నక్షత్ర పూజలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం నల్లమందుసందు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు జరిగాయి. బుధవారం ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిపించారు. తులసి మాలలు, వివిధ రకాల పూలతో అలంకరించి హారతి సమర్పించారు.

పూల పరిశోధనా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ

మట్టి రహిత మొక్కల తయారీని ఎంపీకి వివరిస్తున్న శాస్త్రవేత్తలు

కడియం, న్యూస్‌టుడే: వేమగిరిలోని పూలపరిశోధన కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సూచించారు. ఐకార్ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న కేంద్రాన్ని ఎంపీ పురందేశ్వరి బుధవారం సందర్శించారు. ఆమెకు ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ డీవీఎస్ రాజు స్వాగతం పలికారు. యాజమాన్య పద్ధతులు, ఆధునిక యంత్ర పరికరాల పనితీరును శాస్త్రవేత్తలు డాక్టర్ రాంపాల్, డాక్టర్ శిరీష, డాక్టర్ లక్ష్మీపతి, డాక్టర్ మాధవన్ వివరించారు. ఉమ్మడి జిల్లాలో రైతులకు మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎంపీ సూచించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, ఎంపీపీ సత్యప్రసాద్, ఇన్‌ఛార్జి కృష్ణ, పరిమి రాధ, ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాయర్ బోర్డు సమస్య పరిష్కారానికి కృషి..

రాజమహేంద్రవరం అల్కట్‌గార్డెన్స్‌లోని కాయర్‌బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి బుధవారం సందర్శించారు. అక్కడి దీర్ఘకాలిక సమస్యలపై ఆరా తీశారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నివేదిక రూపంలో పూర్తి వివరాలు అందించాలని సిబ్బందికి సూచించారు.

కళాశాల నుంచే కొలువు బాటలు

నగరంలోని ఒక ప్రైవేటు సంస్థలో అప్రెంటిస్ చేస్తున్న విద్యార్థి

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బీబీఏ లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు చదువుతోపాటు ఉద్యోగ నైపుణ్యాన్ని సంపాదిస్తున్నారు. తృతీయ సంవత్సరం 5, 6 సెమిస్టర్లలో అప్రెంటిస్‌షిప్ తప్పని సరికావడంతో ఏడాదిపాటు వివిధ సంస్థల్లో శిక్షణ పొందుతూ ఉద్యోగ నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. అలాగే ఉపకారవేతనాలు సైతం అందుకుంటున్నారు. డిగ్రీ పూర్తి కాకుండానే ఓవైపు ఉద్యోగ నైపుణ్యంతో పాటు ఉపకారవేతనం కూడా పొందుతున్నారు. కళాశాలలో 2019-20లో బీబీఏ లాజిస్టిక్ కోర్సును ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు నాలుగు బ్యాచ్‌లు కోర్సు పూర్తి చేశాయి. ప్రస్తుతం 42 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు రాజమహేంద్రవరంతోపాటు విజయవాడలోని వివిధ సంస్థల్లో అప్రెంటిషిప్ చేస్తున్నారు. వీరికి శిక్షణతోపాటు రూ.8వేల నుంచి రూ.15వేల వరకు ఆయా సంస్థలు ఉపకారవేతనం అందిస్తున్నాయి.

లాజిస్టిక్ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయని లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ సమన్వయకర్త సుజాత తెలిపారు.

ఇవీ ప్రయోజనాలు.. కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ట్రాన్స్‌పోర్ట్, వేర్‌హౌసింగ్, ఈ-కామర్స్, రవాణా రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. డిగ్రీ సర్టిఫికెట్‌తో పాటు నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీం(ఎన్‌ఏపీఎస్) నుంచి కూడా సర్టిఫికెట్ లభిస్తున్నాయన్నారు.

రైల్వేలో చేశాను..

ఈ విధానంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. బీబీఏ లాజిస్టిక్ ఆర్ట్స్ కళాశాలలో చేరినప్పటికీ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా విశాఖపట్నంలోని వేరు కళాశాలకు వెళ్లాల్సి వచ్చింది. రైల్వే, విమానాశ్రయంలో చేయడం వల్ల ప్రాక్టికల్ నాలెడ్జ్ వచ్చింది. - ఎం.ధర్మరాజు

ప్రయోగాత్మకంగా నేర్చుకునేలా..

అప్రెంటిస్‌షిప్‌తో ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశం లభించింది. నిర్వహణ, సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలి, వినియోగదారులతో ఎలా నడుచుకోవాలి తదితర అంశాల గురించి తెలుసుకున్నాను. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. - కె.సాయి

స్పష్టమైన తేడా..

వివిధ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ చేయడం వల్ల విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడుతుంది. కళాశాలలో నేర్చుకున్న దానికి, క్షేత్రస్థాయిలో పనిచేయడానికి స్పష్టమైన తేడా తెలిసింది. శిక్షణలో సాఫ్ట్ స్కిల్స్, సమయపాలన గురించి తెలుసుకున్నాను. - ఆర్ఎస్ఎస్ శ్యామల దీప్తి

వినియోగదారులతో ఎలా వ్యవహరించాలి..

చదువుకుంటూనే ఉద్యోగానుభవం సంపాదించవచ్చు. వినియోగదారులతో ఎలా వ్యవహరించాలి, పరిస్థితులకు తగ్గట్టు ఎలా వ్యవహరించాలి, ఎటువంటి నిర్ణయం తీసుకోవాలి వంటి అంశాలపై నైపుణ్యం పెరిగింది. - పి.వాసవి

గణపతి ఆలయం ప్రారంభం

ఆలయంలో రుడా ఛైర్మన్ చౌదరి తదితరులు

కోరుకొండ: శ్రీరంగపట్నంలో నూతన వరసిద్ధి వినాయక ఆలయ ప్రారంభోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. విగ్రహం, ఆలయ నిర్మాణం కోసం స్థానిక ట్రైల్స్, గ్రానైట్ సంఘం వారు రూ.3.20 లక్షలు వితరణగా అందించి అన్నసమారాధనను నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బీఓబీ చౌదరి, తనకాల నాగేశ్వరరావు, కంటే కేశవరావు, మల్ల అప్పలనరసారావు, ఆడపా వీరబాబు, బద్దిరెడ్డి రాజా పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి సర్కారు

అవగాహన కల్పిస్తున్న అధికారులు

బొమ్మూరు: రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.సూర్యరమేష్ అన్నారు. బొమ్మూరులో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది రూ.14 వేలు రైతు ఖాతాలకు జమ అయ్యాయన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో సొమ్ములు జమ అవుతున్నాయన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, సీనియర్ నాయకుడు కామిని ప్రసాద్ చౌదరి, హుకుంపేట సొసైటీ అధ్యక్షుడు బొప్పన శ్రీనివాస్, పీటర్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన కేరళ బృందం

కడియం, న్యూస్‌టుడే: కడియపులంకలోని శ్రీసత్యదేవా నర్సరీని కేరళకు చెందిన గ్రామీణ లైవ్లీహుడ్ మిషన్ బృంద సభ్యులు బుధవారం సందర్శించారు. స్వదేశీ, విదేశీ మొక్కల పెంపకంలో పాటించాల్సిన పద్ధతులు, భూమి వివరాలను రైతులు వారికి వివరించారు. డీఆర్‌డీఏ పీడీ ఎస్‌వీవీఎన్ మూర్తి, ఏపీఎం నాగలక్ష్మి, హేమంత్, తిలక్, పుల్లా రామకృష్ణ, పుల్లా పెద్ద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పితామహుడు కోటయ్యకు నివాళి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా చేనేత సంఘీయులు, వీవర్స్ ఫ్రంట్ నాయకులు నివాళి అర్పించారు. బుధవారం ఉదయం రాజమండ్రి వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తుమ్మలావలోని భావనారుషి గుడి ఆవరణలోని పద్మశాలీ సంక్షేమ సంఘ కార్యాలయంలో జరిగిన సభలో సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కె.సంజీవరావు మాట్లాడుతూ చేనేత కులంలో పుట్టిన కోటయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా సేవలందించారన్నారు. వీవర్స్ ఫ్రంట్ నాయకులు సప్పా దుర్గాప్రసాద్, తంగెళ్ల బాబి, బళ్లా శ్రీనివాసరావు, మత్సేటి శివప్రసాద్, బత్తుల నరసింహమూర్తి పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలి

నన్నయ వర్సిటీలో వీసీ ప్రసన్నశ్రీ..

హుకుంపేట ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ

అనపర్తి గ్రామీణం, రంగంపేట, బిక్కవోలు, ధవళేశ్వరం, కడియం, మోరంపూడి, బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అనపర్తి మండలం రామవరంలో అంబేడ్కర్ చిత్రపటానికి బుధవారం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ● రాజానగరంలోని నన్నయ విశ్వవిద్యాలయంలో వీసీ ఎస్.ప్రసన్నశ్రీ, ప్రిన్సిపల్ వి.జ్యోతిర్మయి, వర్సిటీ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. జీజీయూ ప్రాంగణంలోని గైట్ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వీసీ కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ పాల్గొని రాజ్యాంగంపై ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్లు చిత్రీకరించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ● బొమ్మూరు డైట్ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్జేడీ రాజు, ధవళేశ్వరంలోని జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో డా.కె.వెంకటేశ్వరరావు, శ్రీసత్యసాయి గురుకులంలో ప్రిన్సిపల్ కె.గిరిప్రసాద్ ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రంగంపేట కోర్టు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, కందులే వెంకటరమణ, కడియం మండలం పొట్టిలంకలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు నివాళి అర్పించారు. ● కాపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. భారత చిత్రపటం ఆకారంలో నిలబడి ఆకట్టుకున్నారు. ● అనపర్తిలోని శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ● హుకుంపేట బొప్పన సావిత్రమ్మ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

రామవరంలో నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

బొమ్మూరు డైట్ కళాశాలలో ప్రిన్సిపల్, సిబ్బంది

జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో..

కాపవరంలో చిత్రపటాలతో..

విలువలను పరిరక్షించుకోవాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి వంశీకృష్ణ

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: విలువలను ప్రతిఒక్కరూ పరిరక్షించుకోవాలని అనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వంశీకృష్ణ అన్నారు. అనపర్తి కోర్టు ప్రాంగణంలో బుధవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. డిసెంబర్ 13న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

కేసుల పురోగతిపై ఆరా

సమావేశంలో మాట్లాడుతున్న తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి మాధురి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం డీఎల్ఎస్ఏ ప్యానల్ న్యాయవాదులు, డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎం.మాధురి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వివిధ కేసుల్లో ఉచిత న్యాయ సహాయం అందించేందుకు నియమించిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ కేసులను సత్వరమే పరిష్కరించాలని, దీనికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా డీఎల్ఎస్ఏకు తెలియజేయాలన్నారు. క్రిమినల్ కేసులకు సంబంధించి బెయిల్ కోసం వేసిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు.

ముగిసిన కరాటే పోటీలు

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జరుగుతున్న కరాటే పోటీలు బుధవారం ముగిశాయి. అండర్-14, 17, 19 బాలికల విభాగంలో జరుగుతున్న పోటీలకు పలు జిల్లాలకు చెందిన క్రీడాకారిణులు హాజరయ్యారు. విజేతలకు మెగా జూనియర్ కళాశాల డైరెక్టర్ చంద్రు గంగాధర చౌదరి, జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘ సభ్యులు బహుమతి ప్రదానం చేశారు. అండర్-17, 19 విజేతలు పూణె, అండర్-14 విజేతలు ఇండోర్‌లో జరిగే జాతీయస్థాయిలో పాల్గొంటారని జిల్లా సంఘ కార్యదర్శి ఏవీడీ ప్రసాద్ తెలిపారు. కార్యదర్శి భువనేశ్వరి, పీడీలు నాగరాజు, సింహాద్రి, వీరబాబు, జయకుమార్, రాజశేఖర్, శ్రీనివాస్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై పనిఒత్తిడి తగ్గించాలి

డీఆర్వోకు వినతి అందజేస్తున్న ఏపీజీఈఏ నాయకులు, అర్బన్‌హెల్త్ కార్యదర్శులు

వి.ఎల్.పురం: గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులకు వారి శాఖలకు సంబంధించిన విధులతో పాటు వివిధ సర్వేలు ఇతర అదనపు పనులు అప్పగించడంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, పనిఒత్తిడి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. బుధవారం ఏపీజీఈఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో డీఆర్వో సీతారామమూర్తికి ఆ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్ వర్మ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ పేరుతో సర్వేలు చేయలేదని 40 మంది సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం అన్యాయమన్నారు. ప్రధానంగా అర్బన్ హెల్త్ సెక్రటరీలు, గ్రామాల్లో ఏఎన్ఎంలను వైద్యఆరోగ్య విధులకే పరిమితం చేయాలన్నారు. ఏపీజీఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్య, నగర ఉపాధ్యక్షుడు ఆదివిష్ణుబాబు, మహ్మద్‌రెహ్మాన, మహిళావిభాగం కోకన్వీనర్ సీత తదితరులు ఉన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, అనపర్తి గ్రామ కాపురస్తులు లేటు సత్తి శివన్నారాయణ రెడ్డి గారి కుమారులు 1.సత్తి నాగ వినయ్ రెడ్డి, 2. సత్తి నాగ అజయ్‌రెడ్డి గార్లు ఇచ్చిన సంజాయిషీపై జనరల్ పబ్లిక్ యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లైంట్లు ఇరువురు అనపర్తి గ్రామానికి చెందిన బంగారు నారాయుడు అనే నారాయణ గారి కుమారులు 1.బంగారు రామ్మోహన్ రావు, 2. బంగారు రమేష్ గార్ల వద్ద అనపర్తి సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన అనపర్తి గ్రామ పంచాయతీ తాలూకు రివిజన్ సర్వే నంబర్ 259/2C నందలి అనపర్తి గ్రామ పంచాయతీ తాలూకు 4వ వార్డులో గల పాత డోర్ నెంబర్ 4-461కి కొత్త డోర్ నంబర్ 4-222 గల పెంకుటిల్లును నా క్లైంట్లు ఇరువురూ కొనుగోలు చేయుచున్నారు. ఇందుపై జనరల్ పబ్లిక్ ఎవరికైనా కానీ లేదా సదరు ఆస్తిపై ఇతరత్రా వారసులు ఎవరైనా ఉన్నట్లయినా ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల్లోగా వారి అభ్యంతరాలు నా క్లయింట్లకు గాని, (9966974655)నాకు గాని తెలియజేయగలరు. లేనిచో సదరు ఆస్తిపై ఎట్టి వివాదములు లేవని నిర్వివాదమైన నిష్పేచితిమైన ఆస్తి అని నా క్లైంట్లు కొనుగోలు చేయుదురు అని, దరిమిలా వచ్చిన ఎట్టి అభ్యంతరములు నా క్లైంట్లును బైండ్ చేయవని జనరల్ పబ్లిక్ యావన్మందికి తెలియజేయడమైనది.

అనపర్తి, 26-11-2025. S.లక్ష్మి, అడ్వకేట్ అనపర్తి, 83741 24335.

లేబర్ కోడ్‌ల అమలుపై నిరసన

వి.ఎల్.పురం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శ్యామలా సెంటర్ నుంచి కోటిపల్లి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లు, ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, రైతుకూలీ సంఘం, ఉద్యోగ సంఘాల నాయకులు అరుణ్, మధు, వెంకటేశ్వరరావు, దేవేంద్రగౌడ్, ఏవీ.రమణ, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వాసవి పెనుగొండగా పేరు మార్పు చారిత్రాత్మకం

కొవ్వూరు పట్టణం: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక క్షేత్రమైన వాసవి ధామం ఖ్యాతిని పెంచేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చి గెజిట్‌లో పొందుపర్చడం, మంత్రిమండలి ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. సంఘ అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మంచితనం, ప్రేమ, ఆప్యాయతతో మా అందరి మనస్సులలో చిరస్థాయిగా నిలిచి, సుదీర్ఘకాలం వివిధ గ్రామ పంచాయతీలలో ప్రజలకు విశేషమైన సేవలందించిన మంచిమనిషి శ్రీ బద్దిరెడ్డి రాంబాబు గారి మరణం మాకు తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ బద్దిరెడ్డి రాంబాబు గారు మరణం: 16-11-2025

పెద్దకర్మ: ది.27-11-2025 గురువారం

(c) eenadu

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

వేడుకగా ఆలయాల ప్రారంభం

పూజలు చేస్తున్న వేదపండితులు

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రు పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన గణపతి, పార్వతీదేవి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, సూర్యభగవానుడు, కాలభైరవస్వామి, నవగ్రహ ఆలయాల ప్రారంభోత్సవం, విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం యాగశాలల వద్ద హోమాలు, పూజలు చేశారు. విగ్రహాలకు సంప్రోక్షణ చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ నెల 27న విగ్రహాల ప్రతిష్ఠ, అన్నసమారాధన జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

కనీస మద్దతు ధర ప్రకటించాలని ధర్నా

నినాదాలు చేస్తున్న నాయకులు

నిడదవోలు: బీకేఎంయూ, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరుతూ నిడదవోలు పశువులసంతస్థలి కూడలిలో బుధవారం ధర్నా నిర్వహించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతులు, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని సంఘ నాయకులు పామర్తి సత్యనారాయణ, గెడ్డం రవీంద్రబాబు విమర్శించారు. కార్యక్రమంలో తీపర్తి వీర్రాజు, మల్లిడి రామిరెడ్డి, పిచ్చా సూర్యకిరణ్, పాలంశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉ॥ 10 - మ॥ 1 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

ప్రధాన కూడలి శుభ్రం..

స్పందనకు వందనం

తాళ్లపూడి: స్థానిక గాంధీ బొమ్మ వీధి నుంచి గీతా మందిరానికి వెళ్లే నాలుగు రహదారుల కూడలిలో పేరుకుపోయిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది శుభ్రం చేశారు. ఈనెల 24న 'మేమున్నాం..మీకుతోడుగా'లో 'కూడలిలో వ్యర్థాలు' శీర్షికన ప్రచురితమైన సమస్యపై పంచాయతీ కార్యదర్శి వీరన్న స్పందించి ఈ పనులు చేయించారు.

సమస్య: గోపాలపురం వారపు సంత మార్కెట్ వద్ద రోడ్డు పక్కన ఉన్న డ్రెయిన్ పూడ్చి వేయడంతో నీరు బయటకెళ్లే మార్గం లేక ఇబ్బంది పడుతున్నాం. - ప్రసాద్, గోపాలపురం

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయిన్ శుభ్రం చేయించి నీరు పారే విధంగా చర్యలు తీసుకుంటాం. - అనూరాధ, పంచాయతీ కార్యదర్శి

అధ్వాన రోడ్డుపై అవస్థలు

సమస్య: బీమోలు నుంచి గుడ్డిగూడెం మీదుగా జగన్నాథపురం వెళ్లే ప్రధాన రోడ్డు పెద్దపెద్ద గుంతలతో అధ్వానంగా ఉంది. గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం ఈ రహదారి మీదుగా లారీలపై మట్టి తరలిస్తుండటంతో దుమ్ము లేచి ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. - ఎం.చంటిబాబు, నందిగూడెం

సమాధానం: ఆ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే పనులు చేపడతాం. - వెంకటరమణ, డీఈ, ఆర్.అండ్.బీ

- న్యూస్‌టుడే, గోపాలపురం

కలల గూడు సాకారానికి అడుగులు..!

• క్షేత్రస్థాయి సర్వేలో గృహనిర్మాణశాఖ
• ఈనెల 30 వరకు దరఖాస్తు గడువు

న్యూస్‌టుడే, తాళ్లపూడి

పేదల సొంతింటి కల సాకారం దిశగా ప్రభుత్వ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 కింద ఇళ్ల మంజూరుకు చర్యలు చేపట్టింది. ఇందుకుగాను అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రత్యేకంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్‌తో ఇంటింటా సర్వే చేపడుతున్నారు. ఈ నెలాఖరుతో ముగియనుందని, అర్హులంతా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు అంటున్నారు.

ఈ పత్రాలు అందించాలి..

జాబ్, ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం వివరాలను సచివాలయంలో సమర్పించాలి. వాటిని సచివాలయ, మండల ఇంజినీరింగ్ సహాయకులు పరిశీలన చేస్తారు. వారు ఇళ్ల వద్దకు వచ్చి ముఖ గుర్తింపు ద్వారా యాప్‌లో వివరాలను నమోదు చేస్తారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే రానున్న కాలంలో ఇళ్లతోపాటు స్థలాలను కేటాయించి నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది.

ప్రాధాన్యక్రమంలో మంజూరు..

దరఖాస్తుదారుల్లో మొదట అత్యంత పేదలకు ఇళ్లు మంజూరయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం ఈ యాప్‌ను రూపొందించింది. అందులో నమోదైన వివరాలు ఆధారంగా అర్హుల జాబితా సిద్ధమవుతుంది. మొదట సొంత స్థలంలో ఇల్లు కట్టుకునేవారిని పరిగణనలోకి తీసుకుంటారు. ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రాధాన్యమిస్తున్నారు. అయితే సొంత స్థలం ఉన్నా...లేకపోయినా ఇంటి నిర్మాణానికి దరఖాస్తు అందించాలని గృహనిర్మాణశాఖ అధికారులు చెబుతున్నారు.

తాళ్లపూడి: దరఖాస్తుదారుల ఫొటో తీసి యాప్‌లో నమోదు చేస్తున్న గృహనిర్మాణశాఖ సిబ్బంది

కొవ్వూరు డివిజన్లో ఇలా..

డివిజన్‌లోని కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో ఇళ్ల నిర్మాణానికి ఇప్పటి వరకు 8,452 దరఖాస్తులు అందాయి. వీటిపై ప్రత్యేక యాప్‌తో అధికారులు సర్వే చేస్తున్నారు. ఇప్పటి వరకు 5,174 దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తిచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇంకా 3,278 దరఖాస్తులకు సంబంధించినవి సర్వే చేపట్టాల్సి ఉంది. మరోవైపు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

తాళ్లపూడి: అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు రైతన్నా.. మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళుతున్నట్లు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. వేగేశ్వరపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతుల సమస్యలు తెలుసుకుని, కరపత్రాలు అందించారు. అన్నదాత సుఖీభవ, ధాన్యం రవాణా, డబ్బులు జమ, ఆర్ఎస్‌కేల పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ శ్రీరామ్, కైగాల శ్రీనివాసరావు, కూచిపూడి గణపతి, చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని ఆవపాడులో రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు ప్రారంభించారు. నాయకులతో కలిసి రైతుల ఇళ్లకు వెళ్లి పంచసూత్రాల సందేశాన్ని వివరించారు. హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా వజ్రోత్సవం

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

నిడదవోలు, న్యూస్‌టుడే: పురపాలక సంఘ వజ్రోత్సవ వేళ నిడదవోలు పట్టణంలో బుధవారం ఉత్సాహం వెల్లివిరిసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్న కార్యక్రమాల్లో కూటమి శ్రేణులు సందడి చేశారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పట్టణ ప్రత్యేకతలతో నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి తీరును వివరిస్తూ రూపొందించిన వీడియో ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

కాలినడకన సింహాచలం అప్పన్న సన్నిధికి..

నల్లజర్ల: ద్వారకాతిరుమల నుంచి జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి సింహాచలం అప్పన్న ఆలయానికి సుమారు 300 కి.మీ. కాలినడకన యాత్ర చేపట్టారు. బుధవారం నల్లజర్ల చేరుకున్న ఆమెకు స్థానిక తెదేపా శ్రేణులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాలినడకన సింహాచలం వస్తానని మొక్కుకున్నానని, చెల్లించుకునేందుకు యాత్ర చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయానికి బీరువా బహూకరణ

నల్లజర్ల: అనంతపల్లిలోని రుక్మిణీ, సత్యభామ సమేత మదనగోపాలస్వామి ఆలయానికి స్థానికులు సీహెచ్.భవానిశేఖర్, పిసిని శ్రీనివాస్ రూ.15 వేలు విలువ చేసే ఇనుప బీరువాను బుధవారం బహూకరించారు. కార్యక్రమంలో సూర్నీడి రామకృష్ణ, దాసు రాజా, చందూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు

వాసవి పెనుగొండగా పేరు మార్పు చారిత్రాత్మకం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక క్షేత్రమైన వాసవి ధామం ఖ్యాతిని పెంచేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ అన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా పేరు మార్చి గెజిట్‌లో పొందుపర్చడం, మంత్రిమండలి ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి బుధవారం క్షీరాభిషేకం చేశారు. సంఘ అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, అర్బన్‌బ్యాంకు అధ్యక్షుడు మద్దిపట్ల శివరామకృష్ణ, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్లు అప్పగింత

మంత్రి నారాయణ

వచ్చే ఏడాది జూన్ నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి పట్టణంలోని 1150 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి నిడదవోలు తీరుగూడెంలోని టిడ్కో గృహాలను ఆయన బుధవారం పరిశీలించారు. తొలుత దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు చేయించాలని, చెత్తాచెదారం, ముళ్లపొదలు తొలగించాలని సూచించారు. వచ్చే నెల 3, 4 తేదీల్లో పనులు తిరిగి ప్రారంభించి జూన్ 2026 చివరి నాటికి లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచి, వారిపై పని భారం తగ్గించాలని కోరుతూ పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంత్రి నారాయణకు వినతి పత్రం అందించారు.

స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి

మంత్రి నాదెండ్ల

నిడదవోలు పట్టణాభివృద్ధికి సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పురపాలకులకు సూచించారు. వజ్రోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని, ఆర్టీసీ డిపో నుంచి రామదాసు వీధి మీదుగా వారపుసంత జంక్షన్ వరకు రూ.1.21 కోట్లతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. సీహెచ్‌సీని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు తమ సహకారం ఉంటుందన్నారు. పట్టణంలో రహదారులు, ఎల్ఈడీ దీపాల సంఖ్య పెంపు, పట్టణ ప్రజలకు భద్రత కల్పించడంతోపాటు ట్రాఫిక్ మళ్లించాల్సిన అవసరం ఉందన్నారు. పురపాలక సంఘం ఆదాయాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ సుందరీకరణపై శ్రద్ధ వహించాలని, ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీసీ రహదారిని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్. చిత్రంలో మంత్రి దుర్గేష్, పురపాలక సంఘ ఛైర్మన్ ఆదినారాయణ

కొవ్వూరులో సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకం

దేవరపల్లిలో దర్శనానికి వచ్చిన భక్తులు

భక్తిప్రపత్తులతో సుబ్రహ్మణ్య షష్ఠి

న్యూస్‌టుడే బృందం: సుబ్బారాయుడి షష్ఠి వేడుకలు కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో బుధవారం వైభవంగా జరిగాయి. సుబ్రహ్మణేశ్వరుని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునే స్వామిని దర్శించుకుని వెండిపూలు, పడగలు సమర్పించారు. స్వామి వారి కల్యాణం అంతటా వైభవంగా జరిగింది. అన్నదానాలు చేశారు. ● కొవ్వూరులోని శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, సుందరేశ్వరస్వామి, గోష్పదేశ్వర స్వామి ఆలయాల్లోని ఉపాలయాలైన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో తెల్లవారుజామున 3 గంటలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేషాలంకరణలు చేశారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ● నిడదవోలు పట్టణంలోని చిన్నకాశీరేవులో వేంచేసిఉన్న సుబ్రమణ్యేశ్వరస్వామిని దర్శించుకునేందుకు తెల్లారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. చాగల్లు, తాళ్లపూడి, ఉండ్రాజవరం, పెరవలి, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లో పూజలు నిర్వహించారు. ● నల్లజర్లలో షష్ఠి మహోత్సవాల్లో భాగంగా జెయింట్‌వీల్, కొలంబస్ తదితరాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

చాగల్లులో ప్రత్యేకాలంకరణ

చిట్యాలలో..

నిడదవోలులో..

కొవ్వూరులో ఎంపీ పురందేశ్వరి పూజలు

ఉండ్రాజవరం తీర్థంలో భక్తుల సందడి

మూడేళ్లుగా మూలనే

కొవ్వూరు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో హైడ్రాలిక్ ఆర్మ్ మూలకు చేరి ఏళ్లు గడిచిపోతున్నా పట్టడం లేదు. బాబ్‌కార్ట్‌కు ఈ ఆర్మ్‌ను అనుసంధానం చేసి చిన్న మురుగు కాలువల్లో చెత్త, పూడిక తీత, గుంతలను పూడ్చే పనులు చేయవచ్చు. సాంకేతిక లోపంతో పాటు సెన్సారు సెక్షను కూడా పాడైనందున మూడేళ్ల నుంచి పని చేయడం లేదు. ఈ విషయం కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా పరికరాన్ని పరిశీలించి మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

వినియోగంలోకి వచ్చేదెన్నడో..?

గత ప్రభుత్వం హయాంలో సచివాలయాల ఆవరణంలో ఉద్యోగులు, అక్కడికి వచ్చే ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.3 లక్షల చొప్పున కేటాయించి సామూహిక పారిశుద్ధ్య సముదాయాలు ఏర్పాటు చేశారు. అప్పట్లో హడావుడిగా నిర్మాణాలు పూర్తి చేసినా.. ఇంత వరకు వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రస్తుతం చాలా వరకు తాళం వేసి కనిపిస్తున్నాయి. కార్యాలయ మహిళ సిబ్బంది, అక్కడకు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. - న్యూస్‌టుడే, గోపాలపురం

చెత్త పేరుకుపోతున్నా పట్టదా..?

దేవరపల్లి మండలం యాదవోలులోని గోపాలపురం వెళ్లే రహదారిలోని ఎస్సీ ప్రాంతంలో చెత్తచెదారం పేరుకుపోతోంది. అందులో పందులు, శునకాలు చేరి చిందరవందర చేస్తుండటంతో రోడ్డుపైకి చేరుతోంది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వస్తోందని, దోమలు పెరిగిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చెత్తచెదారం తరలింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌ను సంప్రదించగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, దేవరపల్లి

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు వైష్ణవి ఎంపిక

తాళ్లపూడి : మండలంలోని పెద్దేవం జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని జవ్వాది వైష్ణవి వీర సాయిశ్రీ ఖోఖో అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర తెలిపారు. ఈ నెల 28 నుంచి 30తేదీ వరకు అనకాపల్లి జిల్లా లంకెలపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందన్నారు. వైష్ణవిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పోలవరం ఏజెన్సీ ప్రజలకు అన్యాయం

కొవ్వూరు పట్టణం: కూటమి ప్రభుత్వం పోలవరం ఏజెన్సీ ప్రాంతాల ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర పౌర హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ అన్నారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటయ్యే జిల్లాకు పోలవరం పేరు పెట్టి ఆ నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాలను కలపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజనేతర నాయకులు, ఆధిపత్య శక్తుల ప్రభావం ప్రభుత్వ నిర్ణయం వెనుక ఉందని సందేహం కలుగుతోందన్నారు. మన్యం మండలాలన్నీ ఒకే జిల్లాలో ఉండేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.

ఆయిల్ లీకై.. ఆగిన బస్సు

దేవరపల్లి: మండలంలోని సంగాయిగూడెం గ్రామ శివారులో 20 మంది ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆయిల్ లీకవడంతో బుధవారం నిలిచిపోయింది. నిడదవోలు నుంచి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం వెళుతున్న బస్సు సంగాయిగూడెం వద్దకు వచ్చే సరికి మధ్యాహ్నం 12 గంటల సమయంలో డీజిల్ ఆయిల్ లీక్ అవుతుండడాన్ని డ్రైవర్ గమనించి నిలుపుదల చేశారు. ప్రయాణికులను మరో బస్సులో గమ్య స్థానాలకు తరలించారు.

స్తంభాన్ని సరి చేశారు..

ఈనాడు కథనానికి స్పందన

తాళ్లపూడి: కుకునూరులోని ప్రధాన పుంత రహదారి పక్కన పంట చేను గట్టుపై ఒరిగిపోతున్న విద్యుత్తు స్తంభాన్ని నిలబెట్టి, తెగిన తీగను సిబ్బంది సరిచేశారు. ఈనెల 26న 'ఈనాడు'లో 'పడిపోతున్నా...పట్టదా..' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు ఏఈ శ్రీనివాసు స్పందించి ఈ పనులు చేయించారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి

బి.ఆర్.అంబేడ్కర్ కృషి ఎనలేనిది

కొవ్వూరు పట్టణం : రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి అన్నారు. కొవ్వూరు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాపవరంలోని తిరుమల పాఠశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జడ్జి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో బీఆర్ అంబేడ్కర్ కృషి ఎనలేనిదని ప్రశంసించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, చట్టాలు, న్యాయ సహాయం వంటి అంశాలను వివరించారు. రాజ్యాంగంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతో ప్రజాస్వామ్య పరిరక్షణ

న్యూస్‌టుడే బృందం: సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వాలకు ప్రాధాన్యమిచ్చి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భారత రాజ్యాంగం ప్రధాన భూమిక పోషిస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేస్తామని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పునరంకితం అవుతామని, శాంతి, సమానత్వం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ● కొవ్వూరు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు, పురపాలక కార్యాలయంలో ఛైర్‌పర్సన్ రత్నకుమారి, గ్రంథాలయంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు అంబేడ్కర్ చిత్రపటాలకి పూలమాల వేసి నివాళులర్పించారు. ● తిరుగుడుమెట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజ్యంగ దినోత్సవం అక్షరాలతో ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. ● దేవరపల్లి సొసైటీ ఆధ్వర్యంలో రామన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'రాజ్యాంగం-సహకారం' అంశంపై వ్యాస రచన పోటీలు జరిపారు. మొదటి బహుమతి సిరివల్లిక రూ.1,000, రెండో బహుమతి నాగజ్యోతికి రూ.800, మూడో బహుమతి లతిపాకు రూ.600 సొసైటీ ఛైర్మన్ ఉప్పులూరి రామారావు అందజేశారు.

నిడదవోలు ఎస్వీడీ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధ్యాపకులు

కొవ్వూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఛైర్‌పర్సన్ రత్నకుమారి

నల్లజర్లలో విద్యార్థులు..

అశ్రుతాంజలి

మూర్తీభవించిన వ్యక్తిత్వం, అవధులులేని దాతృత్వంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించిన మీ ఘనత, మీ ధృడసంకల్పం మాకు ఆదర్శనీయం..

మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ కొయ్యలమూడి సూర్యారావు గారు
మరణం: 17-11-2025

కుమారుడు - కోడలు:
కొయ్యలమూడి వీరసూర్యభాస్కరరావు - వీర వెంకట నాగజ్యోతి
మనుమరాలు: సూర్య లక్ష్మీప్రణతి
కుమార్తె - అల్లుడు: రెడ్డి వీరవెంకట సత్యవతి - రామకృష్ణ
మనుమరాండ్రు: రీతి - సందీప్ (USA), గీతిక - శశికాంత్ (USA)
మునిమనుమరాండ్రు: ఐల, విహా

పెద్దకర్మ: ది.27-11-2025 గురువారం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం సమిశ్రగూడెం గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

ప్రధాని పర్యటనవేళ గట్టి భద్రత

ఉడుపి, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్యాత్మిక నగరి ఉడుపి పర్యటనకు అధికారులు సకల చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఆయన ఇక్కడికి విచ్చే యనున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. శ్రీకృష్ణ ఆలయ పరిసరాల్లో సాయుధ కాపలా మొదలైంది. రాకపోకలకు ఆటంకం లేకుండా ఉడుపిలోని అన్ని విద్యాసం స్థలకు శుక్రవారం సెలవు ఇస్తూ జిల్లాధికారి స్వరూప ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని వచ్చి- వెళ్లే మార్గంలో కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని ఆమె తెలిపారు. ఉడుపితో పాటు అష్ట మఠాల పరిధిలో ఇప్పటికే డ్రోన్ వినియోగాన్ని నిషే ధాన్ని విధించామని చెప్పారు. శుక్రవారం ఉదయం దిల్లీ నుంచి మంగళూరుకు ప్రధాని 11.05కి చేరుకుంటారు. అక్కడి నుంచి ఉడుపికి హెలికాప్టర్‌లో 11.35కు చేరుకుంటారు. ఆలయానికి చేరుకుని కృష్ణ మఠంలో సువర్ణ ముఖమండపాన్ని, కనకనకిండికి స్వర్ణ కవచాన్ని లోకార్పణ చేస్తారు. అనంతరం లక్ష గీతా గాయన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు.

గర్జించిన మట్టిమనిషి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన అన్నదాతలు బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో బుధ వారం ధర్నాకు దిగారు. జీవన వేతన చట్టాలకు అనుగుణంగా రైతు కూలీలకు ఉపాధి అవకాశా లను కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రమశక్తి విధానం-2025 లోని లోపాలను పరిష్కరించాలని రైతులు నినాదాలు చేశారు. రైతుల ఆందోళనకు కొన్ని కార్మిక సంఘాలు మద్దతు పలికాయి.

బెంగళూరులో నిర్వహించిన ధర్నాలో రైతులు, కూలీల నినాదాలు

కుక్కెలో కార్తికేయ వైభవం!

కుక్కెలో రథోత్సవంలో పాల్గొన్న వేలాది భక్తులు

మంగళూరు, న్యూస్‌టుడే : సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని దక్షిణ కన్నడ జిల్లాలోని చారిత్రక కుక్కె సుబ్రహ్మణ్యుడి భక్తులు పోటెత్తారు. రథోత్సవా నికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ నుంచి భక్తులు మంగళవారం రాత్రికే కుక్కెకు చేరుకున్నారు. కుమారధార నదిలో స్నానాలు చేసి, ఆల యంలో సర్పదోష నివారణ, రాహు- కేతు పూజలు చేయిం చుకున్నారు. భక్తుల దర్శనాల కోసం ఆలయ సమితి ప్రతిని ధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువ జాము నుంచి రాత్రి పొద్దుపోయేంత వరకు భక్తులు దర్శనాలు చేసుకున్నారు. పుట్టమన్నును ప్రసా దంగా వితరణ చేశారు.

ఘనంగా సుబ్రహ్మణ్య వేడుక

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : భక్తుల కొంగుబంగారం.. సజ్జనరావు కూడలి సమీపంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి ఆలయం వీధిలో బుధవారం రథో త్సవాన్ని నిర్వహించారు. బెంగళూరు నగ రంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన భక్తులు ఈ వేడుకలకు కదలివచ్చారు. కొందరు భక్తులు కావళ్లతో వచ్చి మొక్కు చెల్లించుకుని ఇక్కడి నుంచి తమిళనాడు లోని పళనికి బయలుదేరి వెళ్లారు.

సుబ్రహ్మణ్య షష్ఠిలో పాల్గొన్న భక్తులు

పూటకో మాట.. అంతుచిక్కని ఆట

తెరపడని రాజకీయ జగన్నాటకం

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక కాంగ్రెస్‌లో ఏ ఒక్కరి మాటకూ నిలకడ లేకుండా పోతోంది. ఓసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు మద్దతుగా, మరోసారి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో గంటల కొద్దీ చర్చలతో ఎవరి ధోరణి ఎలా మారుతుందో తెలియని పరిస్థితి. ఇదే అదునుగా విపక్షాలు సర్కారుపై విరు చుకుపడుతూ ముఖ్యమంత్రి రాజీనామా కోసం డిమాండ్ చేస్తున్నాయి. ఇంత జరు గుతున్నా ఏమీ పట్టనట్లు సిద్ధరామయ్య రూ.వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. మరోవైపు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణపై ఉపన్యసిస్తున్న నేతలు ఇవన్నీ ప్రసం గానికే తప్ప ఆచరణకు సాధ్యపడవని తమ చేత లతో నిరూపిస్తున్నారు. బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని అధిష్ఠానం హెచ్చరిస్తున్నా ఏమాత్రం ఖాతరు చేయకుండా నేతలంతా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఎవరి లెక్కలు వారివి.. ఓ కార్యక్రమంలో సిద్ధు- డీకే (పాతచిత్రం)

డీకే మంతనాలు..

రాహుల్‌గాంధీ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చాక డీకే శివకుమార్ శిబిరంలో సందడి మొదలైంది. బహుశా రాహుల్‌గాంధీ నుంచి వచ్చిన సందేశ ప్రభావం కాబోలు. అధికార పంపిణీ అనివార్యమైతే అందుకు తగిన అర్హతలు డీకేకు అవసరం. అందులో కీలకమైనది ఎమ్మెల్యేల మద్దతు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు బలంగా ఉన్న ఈ అంశమే డీకేకు అధికార పగ్గా లను అందకుండా చేస్తోంది. ఆ బలాన్ని సాధిం చుకునేందుకా? అన్నట్లు డీకే మంత్రులు, ఎమ్మె ల్యేలతో మంతనాలు సాగిస్తున్నారు. ఇప్పటికే తనకు మద్దతిచ్చే ఎమ్మెల్యేల సంఖ్యను పెంచు కుంటున్న డీకే.. ఆ సంఖ్యను 50కి చేర్చాలని ప్రయత్నిస్తున్నారు. మొన్నటి వరకు తాను పార్టీకి సైనికుడిగా పని చేశానని పదేపదే వ్యాఖ్యానించిన డీకే.. ఇటీవల ఆ స్వరాన్ని తగ్గించి నాతో పాటు అందరి శ్రమ ఉందన్నారు. పార్టీలో వ్యక్తిపూజ లేదని చెబుతున్నారు. ఇక ముఖ్యమంత్రితో కలిసి 2028 ఎన్నికల్లో పార్టీని గెలిపించి, 2029 నాటికి రాహుల్ గాంధీని ప్రధా నిని చేద్దామని 140 మంది ఎమ్మెల్యేలకు పిలుపు నిచ్చి ఐక్య రాగాన్ని ఆలపిస్తున్నారు.

అధిష్ఠానానికే సవాలు

లౌకికతత్వం, సమైక్యనాదాలే ప్రాణంగా భావించే కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు వంటి అత్యంత కీలకమైన ఘట్టాన్ని నాలుగు గోడల మధ్య నిర్ణయించటమేమిటని కొందరు సీనియర్లు నిలదీస్తున్నారు. ఎమ్మెల్సీ బీకే హరి ప్రసాద్ ఈ విషయంపై తీవ్రంగా స్పందిస్తూ శాసనసభ పక్ష నేతగా ఎన్నుకునేందుకు ఏఐ సీసీ నుంచి ఓ పర్యవేక్షకుడు వచ్చి అందరి అభిప్రాయాలు సేకరిస్తారు. ఓటింగ్ ప్రకారమే నాయకుడిని ఎన్నుకుంటారు. నలుగురి మధ్య వ్యాపారంలా నాయకుడిని మార్చటమేమిటని ప్రశ్నించారు. మరో సీనియర్ నేత, ముఖ్య మంత్రి ఆర్థిక సలహాదారులు బసవరాజ రాయ రెడ్డి సైతం.. 2023లో సీఎల్‌పీ సమావేశంలో ఓటింగ్ ద్వారా ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఎన్నుకున్నాం. ఆ సమావేశంలో రెండున్నరేళ్ల నియమాలేమిటో చర్చించలేదు. అంటే.. ఐదేళ్లు సిద్ధరామయ్యే ముఖ్యమంత్రి అని ఎమ్మెల్యేల అభిప్రాయమన్నారు. మాజీ మంత్రి కె.రాజణ్ణ సైతం అధికార పంపిణీ చర్చల కంటే విధానస భను రద్దు చేసి ఎన్నికలు వెళ్దాం. ఈ ఎన్నికల్లో డీకే గెలిస్తే ఆయననే ముఖ్యమంత్రిని చేద్దామని సవాలు విసిరారు. వీరి వాదనలను మంత్రి ప్రియాంక్ ఖర్గే కొట్టివేస్తూ.. ఎమ్మెల్యేలకు బీ ఫార్మ్ ఇచ్చిందే పార్టీ. అధిష్ఠానం సూచనతోనే టికెట్లు ఇస్తామన్నారు. నిర్ణయాధికారం అధిష్ఠా నానిదేనంటూ బదులిచ్చారు. నాలుగు గోడల మధ్య నాయకత్వ మార్పు నిర్ణయం తీసుకో వటం పార్టీ విధానాల ఉల్లంఘనగా నేతలు భావిస్తున్నారు.

చీలికల పార్టీగా..

మొన్నటి వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్యనే నాయకత్వ పోరు కని పించేది. క్రమంగా ఈ పోరులో సీనియర్లు అడు గుపెడుతున్నారు. ఇప్పటికే హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ తానూ సీఎం పోటీదారుడినని ప్రకటించగా, తాజాగా సతీశ్ జార్కిహొళి తన మద్దతుదారులతో ప్రత్యేక విందు సమావేశాలతో అలజడి రేపుతున్నారు. బుధవారం ఆయన బెంగళూరులోని ఓ హోటల్‌లో ప్రకాశ్ కోళివాడ్, వెంకటేశ్, ఆసిఫ్ పఠాన్, విశ్వాస్ వైద్య, గణేశ్, బాబాసాహెబ్ పాటిల్ తదితరులతో ప్రత్యేకంగా సమావేశమవటం ఆసక్తికరం. పైగా డీకేతో మంతనాల తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో రాష్ట్ర రాజకీయాలు మరింత రక్తిక ట్టాయి. డీకే శిబిరానికి పోటీగా తాను కూడా కనీసం 20-30మంది ఎమ్మెల్యేలతో అధిష్ఠానానికి సందేశాన్ని పంపాలని సతీశ్ జార్కిహొళి ప్రయత్ని స్తున్నారు. ఈ రాజకీయ కోలాటం కాంగ్రెస్‌కే పరిమితమైతే ఫర్వాలేదు. భాజపా వైపు దారిమ ళ్లక ముందే అధిష్ఠానం మేలుకోవాలని ఏ శిబి రంలో కనిపించని తటస్థులు హెచ్చరిస్తున్నారు.

జన స్వేచ్ఛకు రక్షణ కవచం

రాజ్యాంగమే దేశానికి మహాబలం

రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పుష్పార్చన చేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : దేశభక్తి నినాదాలతో కన్నడనాడు మార్మోగిపోయింది. రాజ్యాంగ దినోత్సవం నేపథ్యంలో ఇటు బెంగళూరు నుంచి అటు బీదర్ వరకు అవగాహన, చైతన్య ప్రదర్శనలు మిన్నం టాయి. రాజ్యాంగ మూలసూత్రాలను వ్యతిరేకించే మను వాదులను గుర్తించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెచ్చరించారు. రాజ్యాంగం రాకముందు దేశంలో అలిఖిత మనుస్మృతి అమలులో ఉండేదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసం తనగరలోని డాక్టర్ అంబేడ్కర్ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవం-2025 కార్యక్రమాన్ని మని గుర్తుచేశారు. మన దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిగణలోనికి తీసుకుని అన్ని వర్గాలకూ న్యాయం చేయ డానికి ఉపకరించే సూత్రాలను పొందుపరిచారన్నారు. కుల వ్యవస్థ వల్ల సమాజానికి కలిగే నష్టాలను అంబే డ్కర్ గుర్తించడంతో పాటు అర్థం చేసుకున్నారని తెలి పారు. సమానత కోసం రిజర్వేషన్లకు అవకాశం కల్పిం చారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరా లయ్యాక.. ఇపుడీ రాజ్యాంగానికి ముప్పు ఏర్పడుతోంద న్నారు. బసవణ్ణతో పాటు అనేక మంది సంస్కర్తలు కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని వివరం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రాజ్యాంగానికి రూపునివ్వకముందు సాగిన పాలన భారతీయులు ఓ చేదు జ్ఞాపకంగా గుర్తుపెట్టుకున్నారన్నారు. మనుస్మృతిలో మానవత్వం లేదు, సమానత నాస్తి అని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత, స్వాతంత్ర్యాలకు కొదవేలేదన్నారు. మనిషి మనుగ డకు అవెంతో ఉపకరిస్తాయన్నారు. సమసమాజ నిర్మాణం ఆయన లక్ష్య చారు. దళితులు, శూద్రులు, వెనుకబడిన వర్గాలు, ముస్లిం లను ద్వేషించాలని ఏ మతమూ చెప్పదన్నారు. కార్యక్ర మంలో మంత్రులు డాక్టర్ మహదేవప్ప, కె.హెచ్.ముని యప్ప, డాక్టర్ ఎంసీ సుధాకర్, ముఖ్యమంత్రి న్యాయ సల హాదారుడు ఎ.ఎస్.పొన్నణ్ణ, రాజకీయ కార్యదర్శి నసీర్‌అ హ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మహా పతాకం : జాతీయ పతాకాన్ని చిక్కమగళూరు వీధుల్లో ఊరేగిస్తూ.. దేశభక్తి నినాదాలతో ముందుకు సాగుతున్న విద్యార్థులు

విధానసౌధ ముంగిట రాజ్యాంగ అవగాహన ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు, యువ ప్రతినిధులు

బెళగావి నగర వీరనారి కిత్తూరు రాణి చెన్నమ్మ కూడలిలో 'రాజ్యాంగం'పై అవగాహన కల్పిస్తూ ఊరేగింపు

పాపం.. చిన్నారి తల్లి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆమె.. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని. కొందరి వంచనల బారినపడి నిలువునా మోసపోయింది. ఫలితంగా.. కొప్పళ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మగబిడ్డకు జన్మనిచ్చింది. కుకనూరులోని వసతిగృహంలో ఉంటున్న ఆమెకు పురిటి నొప్పులు రావడంతో తక్షణమే ఆసుప త్రికి తరలించారు. ఆమె గర్భిణి అయ్యేందుకు కారకుడైన ఒక వ్యక్తిని అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని కొప్పళ జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ అరసిద్ధి తెలిపారు. ఆ వ్యక్తికి సహకరించారనే అనుమానంతో మొత్తం ఆరుగురి పాత్రపై దర్యాప్తు చేస్తున్నారని సమాచారం.

అత్యాచార కేసులో కఠిన కారాగార శిక్ష

కలబురగి, న్యూస్‌టుడే: ఒక బాలిక (16)ను అపహరించి అత్యాచారానికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న మహ్మద్ గౌస్ అనే నిందితునికి 20 ఏళ్ల కఠిన శిక్ష, రూ.1.75 లక్షల జరి మానా విధిస్తూ జిల్లా ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. చిత్తాపుర ఆశ్రయ కాలనీకి చెందిన బాలికకు మాయమా టలు చెప్పి నిందితుడు ఏడాదిన్నర కిందట అత్యాచారానికి పాల్ప డ్డాడని నేరం రుజువు కావడంతో శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

సేవలందిస్తూ.. చేతివాటం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : కేర్‌టేకర్‌గా సేవలు అందిస్తున్న ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఆరోపణలపై సోనియా (26) అనే యువతిని కోణనకుంటె ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.8 లక్షల విలువైన ఆభరణాలను బుధ వారం జప్తు చేసుకున్నారు. మైలసంద్ర సమీపంలోని బేగూరుకు చెందిన ఆమె రాజీ అయ్యర్ అనే మహిళ నివాసంలో ఒక వృద్ధు రాలిని చూసుకునేందుకు నియమితులయ్యారు. సమయం దొరికిన పుడల్లా చిన్న ఆభరణాలను దొంగిలించేదని తేలింది.

మాజీ ఎమ్మెల్యే కన్నుమూత

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : యలబుర్గ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శివశరణప్ప గౌడ పాటిల్ (79) బుధవారం కన్ను మూశారు. కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పాటిల్‌ను చికిత్స కోసం తుమకూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. గురువారం సాయంత్రం యలబుర్గ సమీపంలోని హుణిస్యాళలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. పాటిల్ మృతికి సిద్ధరామయ్య, డీకే శివకుమార్, పార్టీలోని ఇతర నాయకులు సంతాపాన్ని ప్రకటించారు.

శివమూర్తిస్వామి నిర్దోషి

పోక్సో కేసులో కోర్టు తీర్పు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పేరొం దిన చిత్రదుర్గంలోని మురుఘరాజేంద్ర బృహ న్మఠం పీఠాధిపతి శివమూర్తిస్వామిపై నమోదైన పోక్సో కేసును విచారించిన చిత్రదుర్గం జిల్లా రెండో అదనపు సెషన్స్ కోర్టు ఆయనను నిర్దో షిగా ప్రకటించింది. కిక్కిరిసిన కోర్టు హాలులో న్యాయమూర్తి గంగాధరప్ప చెన్నబసప్ప హద పద రిజర్వు చేసిన ఈ తీర్పు సారాంశాన్ని ప్రక టించారు. పీఠాధిపతి శివమూర్తిస్వామి, వసతి గృహం వార్డన్ రశ్మి, మఠం పరిపాలనాధికారి పరమశివయ్యను ఈ కేసులో నిర్దోషులని తేల్చారు. వివరాలు.. మఠం ఆధ్వర్యంలో అనాథ బాలికల కోసం నిర్వహిస్తున్న వసతి గృహానికి రశ్మి వార్డన్. అక్కడ ఆశ్రయం పొందిన ఇద్దరు బాలికలు 2022 ఆగస్టు 26న మైసూరులోని ఒడనాడి స్వచ్ఛంద సంస్థ సహ కారంతో నజరాబాద్ పోలీసు ఠాణాలో శివమూ ర్తిస్వామి వ్యవహారశైలిపై ఫిర్యాదు చేశారు. ఆ మరుసటి నెల ఒకటోతేదీన పోలీసులు స్వామిని అరెస్టు చేసి, అభియోగపత్రాలను దాఖలు చేశారు. హైకోర్టులో జామీను పొందిన శివమూ ర్తిస్వామి దావణగెరెలోని మఠానికి చెందిన ఆశ్ర మంలో కాలం నెట్టుకొస్తూ, వాయిదాలకు హాజ రయ్యారు. అభియోగాలకు ప్రాసిక్యూషన్ సరైన సాక్ష్యాధారాలను చూపించక పోవడంతో కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

● న్యాయాలయం తీర్పు ప్రకటించాక శివమూ ర్తిస్వామి విలేకరులతో మాట్లాడుతూ 'సత్యా మేవ జయతే' అంటూ ప్రతిస్పందించారు. దేశం లోని చట్టాలు, న్యాయాలపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కేసు తీర్పు ప్రకటన కోసం ఉదయం నుంచి కోర్టు ముంగిట జనం పెద్ద సంఖ్యలో పోగయ్యారు. పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. నిందితుల తరపున సీనియర్ న్యాయవాది నాగేశ్, ప్రతాప్ జోగి తది తరులు వాదించారు.



చిత్రదుర్గం న్యాయాలయం నుంచి వెలుపలికి వస్తున్న శివమూర్తిస్వామి

న్యాయపోరాటం కొనసాగింపు..

మైసూరు: పోక్సో కేసులో మురుఘా మఠా ధిపతి నిర్దోషి అని న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తమకు అసంతృప్తి కలిగించిందని మైసూరులోని ఒడనాడి సంస్థ వ్యవస్థాపకుడు స్టాన్లీ వ్యాఖ్యా నించారు. తాము శ్రమతో పలు దాఖలాలు అందించినా.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నిరాశ కలిగించిందన్నారు. పోలీసుల దర్యాప్తులో పలు లోపాలు ఉన్నాయని పెదవి విరిచారు. అధికారులు ఒకే రోజు 90 మంది బాలల విచా రణ, కౌన్సెలింగ్ పూర్తి చేశారని గుర్తు చేశారు. తీర్పును ప్రశ్నిస్తూ తాము న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కారాగారంలోనే మద్యం కుంపటి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : పరప్పన అగ్రహార కారాగారంలో కొందరు ఖైదీలు సొంతంగా మద్యం తయారు చేసుకుంటున్నట్లు అధికారులు గుర్తించి.. హడలిపోయారు. ములాఖ త్‌లో తమను భేటీ అయ్యేందుకు వచ్చే వారితో యాపిల్, ద్రాక్ష, అనాస, అరటిపం డ్లను ఖైదీలు తెప్పించుకుంటున్నారు. వాటిని ముక్కలు చేసి, పాత్రల్లో నిలువ ఉంచుకుని, కారాగారంలో బేకరీ నుంచి ఈస్ట్ తీసుకుని దానికి కలుపుతున్నారు.

కొద్ది రోజుల అనంతరం ఈ పండ్ల ముక్కలు కుళ్లి, మద్యం తయారవుతోంది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి బయటకు రావడంతో కారాగారంలో అధి కారులు సోదాలు నిర్వహించారు. ఇటీవల కాలంలో పరప్పన అగ్రహార కారాగారంపై వచ్చినన్ని విమర్శలు, అపవాదులకు లెక్కేలేదు. ఓ సినీనటుడు కారాగారం మెట్లెక్కాక.. కొందరు అనేకానేక పార్టీలు చేసుకున్నారని, విచ్చలవిడిగా సెల్‌ఫోన్లు వాడారనే విమర్శలు వచ్చాయి. ఖైదీల నృత్యాల వీడియో మరో అంకం. ఇపుడీ అపవాదు.. కారాగార దుస్థితిని చెప్పకనే చెబుతోంది.

ఈసారి పోటీకి సిద్ధం

సుమలత ప్రకటన

మండ్య, న్యూస్‌టుడే : రానున్న (2028) అసెంబ్లీ ఎన్నికల్లో తాను తప్పనిసరిగా పోటీ చేస్తా నని మాజీ ఎంపీ సుమ లతా అంబరీశ్ స్పష్టం చేశారు. మద్దూరులో తనను కలుసుకున్న విలేకరులతో ఆమె బుధ వారం మాట్లాడారు. మండ్య జిల్లాలో ఏ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయాలో భాజపా అధిష్ఠానం తీర్మానిస్తుందని చెప్పారు. మద్దూరు నుంచి పోటీ చేసేందుకు తాను ప్రాధాన్యమిస్తున్నానని చెప్పారు. తాను కానీ, తన కుమారుడు అభిషేక్ పోటీ చేసే అవ కాశం ఉందని సూచన ప్రాయంగా తెలిపారు.

బీళగి ఇంట దుఃఖసాగరం

రామదుర్గలో ముగిసిన అంత్యక్రియలు

కలబురగి, న్యూస్‌టుడే : బంధువుల ఇంట్లో వివాహానికి హాజరయ్యేందుకు వెళుతున్న సమయంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన సీనియరు ఐఏఎస్ అధికారి మహంతేశ్ బీళగి (51) భౌతికకాయానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. రామదుర్గలోని తల్లి సమాధి పక్కనే ఆయన మృతదేహాన్ని ఖననం చేశారు. రామదుర్గ నుంచి కలబురగి జిల్లా జీవ ర్గిలో నిర్వహించే ఓ వివాహానికి హాజరయ్యేం దుకు వెళుతున్న సమయంలో మంగళవారం రాత్రి వారి కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆయనకు సోదరుని వరుస అయ్యే శంకర్ బీళగి, ఈరణ్ణ బీళగి ప్రమాదస్థలిలో మరణించగా, బంధువు ఈరణ్ణ సిరసంగి (62) చికిత్స పొందుతూ మరణించారు. కారు నడుపుతున్న రాజు పరిస్థితి విష మంగా ఉందని వైద్యులు తెలి పారు. ఐఏఎస్ అధికారులు, బెస్కాం సిబ్బంది, స్థానిక నాయ కులు బీళగి మృతికి సంతాపాన్ని ప్రకటించారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన మహంతేశ్ బీళగిని తల్లి శ్రమించి చదివించింది. ఆయన చిన్నతనంలో.. తల్లికి వితంతువు పింఛను నెలకు రూ.25 ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఆ మొత్తాన్ని పొందేందుకు రూ.100 లంచాన్ని ఇవ్వవలసి వచ్చింది. ఉపాధ్యాయులు, స్థానికులు ఇచ్చిన మద్దతుతో ఆయన విద్యాభ్యా సాన్ని పూర్తి చేశారు. ఐఏఎస్‌గా బాధ్యతలు చేప ట్టిన అనంతరం దావణగెరె జిల్లాకు జిల్లాధికా రిగా సేవలు అందించారు. ఆ సమయంలో స్థానిక వితంతువుల కోసం ప్రత్యేక మేళాను నిర్వ హించి, వారికి ప్రభుత్వం తరపున రావలసిన బకాయిలు, పింఛను త్వరగా విడుదల అయ్యేలా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. తన సహ సిబ్బందిని ప్రేమగా చూసుకోవడంతో పాటు, వారి వ్యక్తిగత సమస్యలను పరిష్కరించేం దుకు పెద్ద పీట వేసేవారని మహంతేశ్‌తో పని చేసిన ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు.

మంచి అధికారి.. మహంతేశ్ బీళగి

కల్తీ నెయ్యి తయారీదారుల అరెస్టు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : 'నందిని బ్రాండ్' పేరిట నకిలీ నెయ్యి, ఇతర ఉత్ప త్తులను తయారు చేసి విక్రయిస్తున్న కేసులో మైసూరుకు చెందిన దంపతులు శివకుమార్, రమ్యలను సీసీబీ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితు లను పోలీసులు కటకటాల వెనక్కి నెట్టారు. మైసూరుకు చెందిన ఈ దంపతులు గత 12 రోజు లుగా పరారీలో ఉన్నారు. తమిళనాడులో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసుకుని అక్కడే వీరు నకిలీ బ్రాండెడ్ ఉత్పత్తులను తయారు చేసేవారని పోలీ సులు గుర్తించారు. నకిలీ నేతిని విక్రయించే ప్రయ త్నంలో ఉన్న మహేంద్ర, దీపక్, మునిరాజు, మరో వ్యక్తిని అరెస్టు చేసి 8,136 లీటర్ల నకిలీ నెయ్యిని జప్తు చేసుకున్నారు. శివకుమార్, రమ్య దంపతుల బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.60 లక్షలను ఇప్పటికే జప్తు చేశారు. గతంలోనూ వీరిద్దరిపై మైసూరు లోనూ ఇదే తరహా కేసులు ఉన్నాయని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

నిందితులు రమ్య, శివకుమార్

వారంలో రాజకీయాలు కొలిక్కి..

బెళగావి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఒక వారంలో వివరాలు అందరికీ తెలుస్తాయని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వ్యాఖ్యానించారు. ఆయన బెళగావిలో విలేకరులతో బుధ వారం మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టు బడి ఉంటామని చెప్పారు. బెళగావిలో డిసెంబరు ఎనిమిది నుంచి ప్రారంభ మయ్యే శాసనసభ సమావేశాలకు కల్పించవలసిన భద్రతకు సంబంధించి అధి కారులతో సమావేశమయ్యానని చెప్పారు. దళిత నాయకుడిగా, పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని కొందరు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న విషయం తన వరకు వచ్చిందన్నారు. వారికి ధన్యవాదాలు చెప్పడం మినహా తానేం చేయలేనని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

పునీత్‌రాజ్‌కుమార్ కూడలిలో నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల కార్యకర్తలు

కేంద్రచట్టాలకు రాష్ట్రం మద్దతివ్వరాదు

హొసపేటె: కేంద్రం అమల్లోకి తీసుకొచ్చే నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కోడ్‌లకు సంబంధించి నియమాలు రూపొందించరాదని డిమాండ్ చేస్తూ బుధవారం సీఐటీయూ నేతృత్వంలో పలు కార్మిక, విద్యార్థి సంఘాలు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా నేతృత్వం వహించిన భాస్కర్‌రెడ్డి, జంబయ్య నాయక మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 60 శాతం కార్మికులే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమాన్ని విస్మరించి, వారి పొట్టకొట్టే కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేపట్టిందని దుయ్యబట్టారు.

సందడిగా అమరేశ్వరుడి జాతర

అమరేశ్వర క్యాంపు,(మాన్వి): స్థానిక అడవి అమరేశ్వరుడి 70వ కార్తికోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అమరేశ్వర జాతరను పురస్కరించుకుని మఠంలో వివిధ పూజా, ధార్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అడవి అమరేశ్వర విగ్రహానికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. సువర్ణగిరి విరక్తమఠం యద్దలదొడ్డి మహాలింగ మహాస్వామీజీ దీపం వెలిగించి కార్తికోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. అమరేశ్వరుడి మహిమను భక్తులకు విపులీకరించారు. మఠం తోంటదార్య స్వామి తదితరులు పాల్గొన్నారు. అడవి అమరేశ్వర చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల నుంచి భక్తులు అధికంగా తరలివచ్చారు. హాజరైన భక్తులకు నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

రాజ్యాంగం అత్యున్నత శాసనం

బళ్లారి : కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు, మేయర్ పూజారి గాదెప్ప, డీసీ, ఎస్పీ, జడ్పీ సీఈవో తదితరులు

బళ్లారి : జాతాలో పాల్గొన్న విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం మన దేశానికి గుండెలాంటిదని లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, సాంఘిక సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వాల్మీకి భవనంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారతదేశం వైవిధ్యభరితమైన దేశం. భారత రాజ్యాంగాన్ని రూపొందించడం అంత తేలికైన పని కాదన్నారు. అన్ని మతాలు, నమ్మకాలు, కులాలు, విభిన్న సిద్ధాంతాలు ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడం కష్టమన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు, సామాన్యుల జీవితాలను మెరుగుపరిచే సూత్రాలను చేర్చి రూపొందించారన్నారు. జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగం తెలుసుకుని అర్థం చేసుకోవాలన్నారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతీయులకు అందించారని తెలిపారు. జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో దాని విలువలను స్వీకరించినప్పుడే దేశం స్థిరమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. అధ్యాపకుడు బారిక పణిరాజ రాజ్యాంగంపై ప్రత్యేక ఉపన్యాసం చేశారు. మేయర్ పూజారి గాదెప్ప, చిదానందప్ప, ఎస్పీ డా.శోభారాణి, అధికారులు శషు మోదీన్, జలాలప్ప, కందకూరు రాముడు, హనుమంతప్ప, మానయ్య, మారెణ్ణ, వెంకమ్మ, కమల మర్రిస్వామి పాల్గొన్నారు.

బళ్లారి : రాజ్యాంగంపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బళ్లారి గ్రామీణ: రాజ్యాంగ నియమాలకు కట్టుబడి మన హక్కులను సాధించుకోవాలని సీనియర్ పాత్రికేయులు వీరభద్రగౌడ పేర్కొన్నారు. వీరశైవ కళాశాలలో రాజ్యాంగదినోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ విలువలను పాటించి న్యాయంగా సమాజానికి సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను కళాశాల ఉపన్యాసకులు, సిబ్బంది, యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రధానాచార్యులు డా.మల్లనగౌడ, ఉపన్యాసకులు మహలింగమ్మ, డా.శరణ, డా.రవినాయక్, మనోహర్ పాల్గొన్నారు.

కురుగోడు (బళ్లారి): కురుగోడు యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని తహసీల్దార్ నరసప్ప, సీఐ విశ్వనాథ కె.హిరేగౌడర్, సంఘం సభ్యులు సిద్ధప్ప, ఉప తహసీల్దార్ మల్లేశప్ప, పురసభ ముఖ్య అధికారి దత్తాత్రేయ హెగ్డే, ప్రధాన ఆచార్యులు వేణుగోపాల్, సంతోష్ పాటిల్ తదితరులు పాల్గొని రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చెళ్లకెర: ప్రపంచంలోనే ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య ప్రభుత్వ రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే టి.రఘుమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ తాలూకా కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో ప్రతిజ్ఞ స్వీకరించి మాట్లాడారు. తహసీల్దార్ రెహాన్ పాషా, తాలూకా పంచాయతీ ఈవో శశిధర్, డీవైఎస్పీ సత్యనారాయణరావు, తాలూకా విద్యాశాఖ అధికారి సురేశ్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమార్, నగరసభ కమిషనర్ జగ్గరెడ్డి పాల్గొన్నారు.

కంప్లి: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కంప్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీసీవీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాయక్ విద్యార్థులకు రాజ్యాంగ పీఠికను బోధించారు. ఉపన్యాసకుడు సిద్ధణ్ణ పరమేశ్వర రాజ్యాంగం గురించి వివరించారు. దిశా రాష్ట్ర సమితి సభ్యుడు ఎ.సి.దానప్ప, దళిత నాయకులు కె.లక్ష్మణ, సణాపుర మరిస్వామి తదితరులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్నారు. నాయకులు హబీబ్ రహమాన్, షణ్ముఖ, శ్రీకుమార్, సి.ఎ.చెన్నప్ప, మాయప్ప తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

సిరుగుప్ప: దేశంలో ప్రతిఒక్కరూ సార్వభౌమత్వంతో జీవించేందుకు రాజ్యాంగం దోహదపడుతుందని తహసీల్దార్ గౌసియాబేగం పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని తాలూకా క్రీడా మైదానంలో ఆచరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. అధ్యాపకుడు ఎం.పంపాపతి, టీపీఈవో పవన్‌కుమార్, విద్యాశాఖాధికారి గుర్రప్ప, సీఐ హనుమంతప్ప, నిర్దేశకులు సిద్ధయ్య, మల్లికార్జున, రాఘవేంద్ర వర్మ పాల్గొన్నారు.

కంప్లి: వివిధ వేషధారణల్లో ఉన్న చిన్నారులతో అధికారులు, నాయకులు

కంప్లి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బళ్లారి గ్రామీణ: సీనియర్ పాత్రికేయుడు వీరభద్రగౌడను సత్కరిస్తున్న వీరశైవ కళాశాల ఉపన్యాసకులు, సిబ్బంది.

బళ్లారి : రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్, సీఐ తదితరులు

సిరుగుప్ప: ప్రమాణ వచనం చేస్తున్న తహసీల్దార్ గౌసియాబేగం , అధికారులు, విద్యార్థులు

చెళ్లకెరలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రఘుమూర్తి, తదితరులు

డీసీ కార్యాలయానికి ప్రదర్శనగా వస్తున్న కార్మిక సంఘం సభ్యులు

చట్టాలను వెనక్కి తీసుకోవాలని ధర్నా

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఏఐయూటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం బళ్లారిలో కార్మికులు ఆందోళన నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శి డా.ప్రమోద్ నేతృత్వంలో వారు స్థానిక గడిగి చెన్నప్ప కూడలి నుంచి డీసీ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకుని వచ్చి ప్రజాప్రభుత్వాన్ని ఖూనీ చేసిందని ఆరోపించారు. సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసినట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ, శాంత, సురేశ్, కిరణ్‌కుమార్, చైతన్య, హొన్నూరు, సురేశ్, మురళీ, కృష్ణ, ప్రవీణ్, ఖాజాసాబ్ పాల్గొన్నారు.

క్రస్ట్ గేట్ల పనులు త్వరగా ప్రారంభించండి

శ్రీరామనగర్: ఈ ప్రాంత ప్రజల జీవనాడి తుంగభద్ర క్రస్ట్ గేట్ల పనులు త్వరగా ప్రారంభించాలని భాజపా రైతు మోర్చా నాయకుడు యడ్లపల్లి ఆనందరావు కోరారు. ప్రస్తుతం జలాశయంలో నీరున్నా క్రస్ట్ గేట్ల మరమ్మతుల వల్ల రెండో పంట లేకుండా పోయింది. దీనివల్ల ఆయకట్టు రైతులకు, కూలీలకు పని లేకపోవడంతో కూలీలు, చిన్న సన్నకారు రైతులు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. జలాశయ పై భాగంలో జూన్ లోనే వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.

ఘనంగా చన్నవీరేశ్వర మహోత్సవం

భక్తులతో కోలాహలంగా మారిన ప్రాంగణం

సిరివార, (మాన్వి): పట్టణంలోని గద్దుగె మఠం చన్నవీరేశ్వరస్వామి జాతరని పురస్కరించుకుని చన్నవీరేశ్వరుడి ఉచ్ఛాయ మహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈశ్వర, గురు చన్నవీరేశ్వర స్వామివార్ల విగ్రహాలకు రుద్రాభిషేకం పూజ ఘనంగా జరిగింది. పల్లకి సేవ, పురవంతిక సేవ, నందికోలు సేవ తదితర పూజా కార్యక్రమాలు రెండు రోజుల పాటు నిర్వహించారు. సాయంత్రం హాజరైన భక్తుల సమక్షంలో స్వామివారి ఉచ్ఛాయ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

Site for Sale 1800 sqft Akhatha, Only 150 Feet From Hosur Main Road, Near Bommanahalli Metro Station, Suitable for Hotel, Automobile Service Center, Nursing Home, Travel Office & PG More Cont: 76766 66616.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

ఏకగ్రీవంగా ఎన్నికైన లింగప్పను అభినందిస్తున్న నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: హొసదరోజి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడిగా పి.ఎస్.లింగప్ప బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష స్థానానికి లింగప్ప ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి నాగరాజ్ ప్రకటించారు. సంఘం ఉపాధ్యక్షుడు వలీ మసీది, ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.మల్లికార్జున, నిర్దేశకులు, నాయకులు, రైతులు లింగప్పను అభినందించారు.

కళాకారులకు పుట్టినిల్లు బళ్లారి

కళా ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ, మేయర్ పూజారి గాదెప్ప తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి అంటే మైనింగ్...జీన్స్ పరిశ్రమలే కాదు...అనేక మంది కళాకారులకు పుట్టినిల్లు. ఈ జిల్లాకు చెందిన కళాకారులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బళ్లారికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చారని లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కళా ఉత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బళ్లారి జిల్లాకు చెందిన ప్రముఖ కళాకారులు బళ్లారి రాఘవ, దొడ్డనగౌడ, బెళగల్లు వీరణ్ణ, సుభద్రమ్మ మన్సూర్ వంటి కళాకారులు పుట్టిన గడ్డ అన్నారు. కళాకారుల్లో దాగి ఉన్న కళను ప్రదర్శించడానికి మంచి వేదికను ఏర్పాటు చేశారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్ పూజారి గాదెప్ప మాట్లాడుతూ విద్యార్థుల కళను గుర్తించి గురువులు, తల్లిదండ్రులు వెన్నుతట్టి ప్రోత్సహించాలన్నారు. అనంతరం మండలి అధ్యక్షుడు చిదానందప్ప మాట్లాడారు.

చిన్నారులు నృత్య ప్రదర్శన

వీణా వాయిస్తున్న బాలిక

కళాకారుల ప్రదర్శన

రంగమందిరంలో నిర్వహించిన కళ ఉత్సవానికి తరలివచ్చిన కళాకారులు శాస్త్రీయ నృత్యం, సుగమ సంగీతం జానపద పాటలు, సుభద్రమ్మ మన్సూర్ వేదికపై చిత్రకళ ప్రదర్శన, హిందూస్థానీ సంగీతం, కర్ణాటక సంగీతం, వాద్యం, తదితర సంగీత పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 60మందికి పైగా కళాకారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. కళాకారులు వీణాకుమారి, వనమాల కులకర్ణి, జిలానీ బాషా, తిప్పేస్వామి, యల్లనగౌడ శంకరబండ, శకుంతలమ్మ, జాధవ్, చోరనూరు కొట్రప్ప, నాగరాజ పాల్గొన్నారు.

వచ్చే నీటి ఏడాదికల్లా గేట్ల బిగింపు పూర్తికావాలి

తుంగభద్ర సమీపంలో తయారవుతున్న గేట్లను పరిశీలిస్తున్న విపక్షనేత అశోక్, పార్టీ నాయకులు

హొసపేటె, న్యూస్‌టుడే: వచ్చే నీటి ఏడాది జూన్‌కల్లా తుంగభద్ర కొత్త గేట్ల బిగింపు పూర్తికావాలని విపక్షనేత ఆర్.అశోక్ మునిరాబాద్ నీటిపారుదల, తుంగభద్ర మండలి అధికారులకు సూచనలిచ్చారు. బుధవారం హొసపేటె పర్యటనలో భాగంగా ఆయన డ్యాం సమీపంలో గేట్ల తయారీని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఇప్పటికే గేట్ల బిగింపు చర్యలు తీవ్ర ఆలస్యమయ్యాయని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమం పట్టని ఈ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందన్నారు. రెండో పంటకు నోచుకోకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని విచారం వ్యక్తంచేశారు. గేట్ల బిగింపు ఆలస్యమైతే రైతులు, విపక్షం వారు చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం డ్యాంలో నిల్వ ఉన్న జలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితువు పలికారు. ఎమ్మెల్సీ రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్ రెడ్డి, దడేసూగూరు బసవరాజ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

జిందాల్ టౌన్‌షిప్‌లో భల్లూకం

జిందాల్ టౌన్‌షిప్‌లో పట్టుకున్న భల్లూకానికి చికిత్స చేస్తున్న పశు వైద్యులు, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: సండూరు తాలూకా తోరణగల్లు సమీపంలోని జిందాల్ టౌన్‌షిప్‌లో సంచరిస్తున్న భల్లూకాన్ని అటవీశాఖాధికారులు సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. జిందాల్‌లోని టౌన్‌షిప్‌లో భల్లూకం తమ పిల్లలతో రహదారులపై తిరుగుతున్న వీడియో కొద్ది రోజులు కిందట చక్కర్లు కొట్టింది. దీనిపై అటవీశాఖాధికారులు, పశుసంవర్ధక శాఖాధికారులు ప్రత్యేక పెట్టారు. బన్నేరుఘట్ట వన్యజీవి భల్లూకాల సంరక్షణ కేంద్రం నిపుణులు జీపీఎస్ ఆధారిత రేడియో-కాలర్ ఆధారంగా పట్టుకున్నారు. చికిత్స అనంతరం బెంగళూరు ముఖ్య వన్యజీవి పరిపాలన అనుమతి తీసుకుని సూచనలతో అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. అటవీశాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు జిల్లా అటవీశాఖ ఉప సంరక్షణాధికారి డా.కె.ఎన్.బసవరాజ్ తెలిపారు.

చెరువుకు వాయనం సమర్పణ

లక్ష్మీదేవి చెరువుకు వాయనం సమర్పిస్తున్న మంత్రి శివరాజ్ తంగడగి, ఎంపీ రాజశేఖర హిట్నాళ

కారటగి, న్యూస్‌టుడే: కనకగిరి హిరేహళ్ల బసవేశ్వర ఆలయ సమీపంలోని లక్ష్మీదేవి చెరువుకు స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి, ఎంపీ రాజశేఖర హిట్నాళ వాయనం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శివరాజ్ తంగడగి మాట్లాడుతూ కనకగిరి క్షేత్రంలో అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల ప్రజల రుణం తీర్చుకుంటున్నాను. ఈ ప్రాంత రైతులు వర్షాధారంగా పంటలు పండిస్తారు. వారి అనుకూలం కోసం చిక్కజంతకల్ సమీపంలోని తుంగభద్ర నది నుంచి లక్ష్మీదేవి చెరువుకు నీరు మళ్లించామన్నారు. ఎంపీ రాజశేఖర హిట్నాళ మాట్లాడారు. అంతకుముందు మహిళలు నిండు కలశాలతో వెంట రాగా కనకాచలపతి ఆలయం నుంచి రాజవీధి మార్గంలో ఎదురు ఆంజనేయ స్వామి ఆలయం గుండా లక్ష్మీదేవి చెరువు వరకు ఊరేగింపుగా వెళ్లారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

స్త్రీ, పురుషుల మధ్య సత్సంబంధాలు అవసరం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జె.శాంతి తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: మహిళలు తమ కార్యాలయంలో, ఇంట్లో మంచి సంబంధాలు కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాప్రాధికార సంస్థ జస్టిస్ కె.జి.శాంతి పేర్కొన్నారు. న్యాయశాఖ, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ సంయుక్తంగా మంగళవారం సాయంత్రం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, పురుషులు ఒకరినొకరు గౌరవంగా చూసుకోవాలి. ఒక మహిళకు ఏదైనా సమస్య ఉంటే ఆమెను రక్షించడానికి చట్టం ఉందన్నారు. ఇలాంటి చట్టాలపై మహిళలు అవగాహన పొందాలన్నారు. న్యాయవాదుల సంఘం సభ్యురాలు శివలీల మాట్లాడుతూ 10 మందికిపైగా మహిళలు పనిచేసే ప్రదేశంలో మహిళా అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉండాలన్నారు. ఒక మహిళపై శారీరక, మానసిక వేధింపులకు గురైతే ఆమె మూడు నెలల్లోపు అంతర్గత కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ తర్వాత కమిటీ ఈ విషయాన్ని సమీక్షిస్తుందన్నారు. ఇక్కడే సామరస్యం కోసం రాజీపడవచ్చు, ఇద్దరు గౌరవంతో జీవనం సాగించడానికి దోహదపడుతుందన్నారు. కర్ణాటక రాష్ట్ర న్యాయసేవా ప్రాధికార సంస్థ ద్వారా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

కీ. శే. శ్రీ డా. దండమూడి రాధాకృష్ణ గారు

శ్రీ పద్మ పబ్లిక్ హోమ్, సింధనూరు

సంస్థ పాలకమండలి

బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు

శ్రీ కృష్ణదేవరాయ విద్యాసంస్థ (రి)

శ్రీకృష్ణదేవరాయ స్కూల్ CBSE & కాలేజ్

శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్

హొసళ్లిక్యాంపు, (E.J), సింధనూరు.

కేపీఎస్ బడులు అవసరం లేదు

మూసివేసే పాఠశాలల జాబితాను విడుదల చేస్తున్న ఏఐడీఎస్‌వో నాయకుడు రవికిరణ్

హొసపేటె, న్యూస్‌టుడే: వచ్చే విద్యాసంవత్సరంలో సుమారు ఆరువేల కర్ణాటక పబ్లిక్ స్కూళ్లను ప్రారంభించి, అదే సమయంలో 40 వేల ప్రభుత్వ బడులను మూసివేసే రాష్ట్ర విద్యాశాఖ ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏఐడీఎస్‌వో) జిల్లా సంచాలకుడు జె.పి.రవికిరణ్ పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పబ్లిక్ స్కూళ్ల ప్రారంభానికి తమ వ్యతిరేకత లేదు. 40 వేల స్కూళ్లను మూసివేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఒక్కో పబ్లిక స్కూల్లో సుమారు నాలుగైదు బడులను విలీనం చేయటానికి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తూ, దీనికి సంబంధించిన నియమావళి కూడా విడుదల చేసిందని వాపోయారు. విద్యారంగంపై కొంతకూడా అనుభవం లేదని మంత్రి మధుబంగారప్ప తీసుకుంటున్న నిర్ణయాలు అశాస్త్రీయమని ధ్వజమెత్తారు. విజయనగర జిల్లాలో సుమారు 738 స్కూళ్లను మూసివేసి, వాట స్థానంలో 200 పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఈ నిర్ణయాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర పోరాటాలు చేపడుతున్నామని తెలిపారు. సంఘం ప్రముఖులు ఉమాదేవి, ఆకాశ్ పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న బస్సు.. 10 మందికి గాయాలు

ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర - చిత్రదుర్గం రహదారిలో దండిన కురుబరహట్టి వద్ద ఓ ప్రైవేటు బస్సు రహదారి పక్కనున్న చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు చోదకునితో పాటు పదిమంది ప్రయాణికులు గాయపడ్డారని బుధవారం పోలీసులు తెలిపారు. చెళ్లకెర నుంచి చిత్రదుర్గానికి బయలుదేరిన బస్సును వెనుక వైపు నుంచి మరో బస్సు ఓవర్‌టేక్ చేయబోయి దూసుకొచ్చింది. ఈ క్రమంలో దాన్ని తప్పించే క్రమంలో చోదకుడు బస్సును కుడివైపునకు తిప్పడంతో రోడ్డు మలుపులో రహదారి పక్కనున్న చింత చెట్టును ఢీకొని ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ దుర్ఘటనలో బస్సు చోదకుడి రెండు కాళ్లకు తీవ్రగాయాలవగా బస్సులోని పదిమంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని చిత్రదుర్గం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు.

తహసీల్దార్ తీరుపై న్యాయవాదుల నిరసన

తహసీల్దార్ గౌసియాబేగంతో వాదనకు దిగిన న్యాయవాదులు షరీఫ్‌సాబ్, శివకుమార్, తదితరులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: తహసీల్దార్ గౌసియాబేగంకు వ్యతిరేకంగా న్యాయవాదులు నిరసనకు దిగిన సంఘటన మంగళవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లే..తహసీల్దార్ కోర్టులో ఆరు నెలలుగా అన్నదమ్ముల భూమి మ్యుటేషన్‌కు సంబంధించి కేసును తీసుకోకపోవడంపై ఓ న్యాయవాది నిలదీశారు. ఆరు నెలలుగా కేసును ఎందుకు ఫైల్ చేయలేదని ప్రశ్నించగా తహసీల్దార్ గౌసియాబేగం మీరేమైనా బ్రోకర్లా, రౌడీలా, మధ్యవర్తులా అని వ్యాఖ్యానించడంతో వివిధ కేసుల వాదనకు వచ్చిన న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు షరీఫ్ సాబ్, కార్యదర్శి శివకుమార్, మాజీ అధ్యక్షుడు మంజునాథ, ఇతర న్యాయవాదులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కూడా చట్ట పరిధిలో కక్షిదారుల తరపున వాదనలు వినిపించేందుకు వస్తే ఇలాంటి పదాలతో దూషిస్తారా అని ప్రశ్నించారు. ఆమె అక్కడి నుంచి బయటకు వెళ్లేందుకు తమ వాహనంలో వెళ్తుండగా, న్యాయవాదులు వాహనానికి అడ్డంగా బైఠాయించారు. సీఐ హనుమంతప్ప, ఎస్ఐ.పరుశురామ్ రావడంతో న్యాయవాదులు తాము రైతులు, కక్షిదారుల పక్షాన వాదనలు వినిపించేందుకు చట్ట పరిధిలో పని చేస్తున్నాం, బహిరంగంగా తమను దూషించిన తహసీల్దార్ క్షమాపణలు చెప్పేంత వరకు తాము ఆందోళన విరమించబోమని పేర్కొన్నారు. వాదనలు జరిగిన తర్వాత తహసీల్దార్ గౌసియాబేగం మాట్లాడుతూ అందరూ ప్రజల కోసం పని చేస్తున్నాం. ఏమైనా తప్పుగా మట్లాడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నానని పేర్కొనడంతో వివాదం సద్దుమణిగింది.

(c) eenadu

శ్రద్ధాంజలి

కీ॥ శే॥ శ్రీ డా॥ దండమూడి రాధాకృష్ణ గారు

సింధనూరు

జననం: 21-08-1944

మరణం: 15-11-2025

మానవసేవే మాధవ సేవగా భావించి అంకిత భావంతో సుదీర్ఘకాలం వైద్య సేవలందించి సింధనూరు ప్రజలకు ప్రజావైద్యునిగా జనం హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారు. కుటుంబ ఉన్నతికి సదాకాలం శ్రమించి మమ్మల్ని ప్రయోజకుల్ని చేశారు. మీరు లేని లోటు తీర్చలేనిది. మా హృదయాల్లో మీ స్థానం ఎల్లప్పుడూ పదిలం.. మీ పవిత్ర ఆత్మకు శాంతి లభించాలని భగవంతున్ని కోరుకుంటూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం...

భార్య: **శ్రీమతి శిరోమణి**

కుమారుడు: డా॥ దండమూడి సుధీర్
కోడలు: డా॥ నాగమణి
అవినాశ్ & అఖిల్,
సింధనూరు

కుమార్తె: సునీత
అల్లుడు: మాదాల రమేష్, ఇంజనీర్
దివ్య & ఇషిక
హైదరాబాద్

కుమార్తె: డా॥ సుజాత
అల్లుడు: డా॥ శ్రీనివాస్
మేఘనాథ్
హైదరాబాద్

మరియు సమస్త కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 27-11-2025 గురువారం మధ్యాహ్నం 12 గం॥లకు IMA మెడికల్ హాల్, శ్రీపురం జంక్షన్ నందు జరుపబడును గాన తెలియచేయడమైనది.

శ్రీ పద్మా నర్సింగ్ హోమ్, సింధనూరు
మెటర్నిటీ & ఆర్థోకేర్ సెంటర్

పోలీసుశాఖలో 11,639 పోస్టుల భర్తీపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

ఈనాడు, అమరావతి: పోలీసుశాఖలో వివిధ క్యాడర్ల కింద ఖాళీగా ఉన్న 11,639 పోస్టుల భర్తీ విషయంలో ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. స్థాయి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ 'హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్' మేనేజింగ్ ట్రస్టీ కేసిరెడ్డి అఖిల్ శ్రీగురుతేజ గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. పోలీసుశాఖలో 19,999 ఖాళీలు ఉన్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

★ ఈ రెండు ప్రజాహిత వ్యాజ్యాలు బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. వివిధ క్యాడర్ల కింద 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రాధాన్యక్రమంలో భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ డీజీపీ ఈ ఏడాది సెప్టెంబర్ 29న హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

రూ.3 కోట్లతో సింహగిరిపై షెడ్డు

శ్రీ చైతన్య విద్యాసంస్థల తరఫున నిర్మాణం

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై నిర్మించిన టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు ప్రారంభోత్సవం బుధవారం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు పాల్గొని షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్రకుమార్, కె.వి.రమణ, దేవస్థానం అధికారులు పలువురు పాల్గొన్నారు.

నీళ్లన్నీ ఇచ్చేస్తే ఆంధ్రప్రదేశ్ ఏమైపోవాలి?

- రాజధాని లేదు, హైదరాబాద్ లేదు.. పరిశ్రమలూ లేవు
- ఏపీకి కేటాయించిన నీళ్లూ ఇచ్చేస్తే ప్రజలు ఏమవ్వాలి
- ట్రైబ్యునళ్ల కేటాయింపులకు అర్థం లేదంటే ఎలా?
- బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట సీనియర్ న్యాయవాది వాదనలు

ఈనాడు, అమరావతి: 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏపీకి రాజధాని హైదరాబాద్ లేకుండా పోయింది. కొత్తగా రాజధాని నిర్మించుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలూ లేకుండా పోయాయి. ఇప్పుడు మా నీటి కేటాయింపులు తొలగించి తమకు ఇవ్వాలని తెలంగాణ అంటే ఎలా? ఏపీలో లక్షల మంది రైతులు, ప్రజలు ఏమైపోవాలి? 130, 150 ఏళ్ల నుంచి అభివృద్ధి చెందిన ఆయకట్టు ఏమైపోవాలి?' అని సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఉద్వేగభరితంగా వాదించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట రెండోరోజూ బుధవారం ఆయన వాదనలు కొనసాగించారు. అనేక కీలక ప్రశ్నలను లేవనెత్తారు. విభజన చట్టం ఏం చెబుతోంది? ట్రైబ్యునళ్లు ఇంతకుముందు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి? విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ఏం చేయాలి? అసలు ఈ ట్రైబ్యునల్‌కు నీటి కేటాయింపులు పునఃపరిశీలించే అధికారం ఎందుకు లేదనే అంశాలను జయదీప్ గుప్తా విశ్లేషించారు. ఆయన వాదనలు ఇలా ఉన్నాయి..

★ ఏపీ ఇప్పటికే భౌతికంగా నష్టపోయింది. ప్రపంచ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేశారు. రాష్ట్రవిభజనతో ఏపీ హైదరాబాద్‌ను కోల్పోయి ఎంతో నష్టపోయింది. పరిశ్రమలూ లేవు.. వ్యవసాయమే మిగిలింది. ఇప్పుడు తెలంగాణ వచ్చి నీటి కేటాయింపుల సమయంలో తాము పార్టీగా లేమని, ఆ నీళ్లన్నీ తమకు ఇవ్వాల్సిందేనంటే ఎలా కుదురుతుంది? ఏపీ ప్రజలను తిండి కూడా తిననివ్వరా?

★ ఏపీలో వ్యవసాయం ఎప్పుడో కృష్ణా తొలి ట్రైబ్యునల్ కేటాయింపుల నాటి నుంచే ఉంది. ఇప్పుడు కేటాయింపులను ఎత్తేసి అసలు నీటి కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారు? కృష్ణా తొలి, రెండో ట్రైబ్యునళ్ల నిర్ణయాలు ఇప్పటికే వెలువడ్డాయి. ఇప్పుడు తెలంగాణ ఆ తీర్పులను బుట్టదాఖలు చేయాలంటుందా? చట్టబద్ధమైన ట్రైబ్యునళ్ల తీర్పులకు, కేటాయింపులకు గుర్తింపు లేకుండా ఎలా ఉంటుంది?

★ ప్రస్తుత ట్రైబ్యునల్ నీటి కేటాయింపులను తిరగతోడలేదు. ఉమ్మడి ప్రాజెక్టులకు గంపగుత్తగా కేటాయించిన నీటిని ప్రాజెక్టువారీగా ఎంతెంతో తేల్చి చెప్పాలి. ఉమ్మడి ప్రాజెక్టులు నాలుగే ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్ర, పులిచింతల. వీటివద్ద నీటి ఆవిరి కింద నష్టపోయేది ఎంతో ట్రైబ్యునల్స్ చెప్పాయి. అలా పోయే నీటిలో ఎవరి వాటా ఎంతో ట్రైబ్యునల్ తేల్చాలి.

★ శ్రీశైలంలో నీటి ఆవిరి కింద నష్టపోయేది 33 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 16 టీఎంసీలుగా గతంలో ట్రైబ్యునళ్లు పేర్కొన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ వాటాలను ట్రైబ్యునల్ చెప్పాలి. తుంగభద్రలో ప్రాజెక్టుల వారీగా ఇప్పటికే కేటాయింపులు ఉన్నాయి. నాగార్జునసాగర్ జవహర్ కాలువకు 132 టీఎంసీలు, లాల్‌బహదూర్ కాలువకు 132 టీఎంసీలు ఇచ్చారు. లాల్‌బహదూర్ కాలువలో ఏపీకి 32.25 టీఎంసీలు కేటాయించారు. నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టుల వారీగా ఎవరి వాటా ఎంతో తేల్చాలి. పులిచింతల ప్రాజెక్టు ఏపీలో బ్యాలెన్సింగ్ జలాశయం. ఈ ప్రాజెక్టు నీటి ఆవిరి 9 టీఎంసీలు ఏపీకే కేటాయించాలి.

★ ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులకే కృష్ణా తొలి ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసి, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవే. విభజన చట్టం 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆరు ప్రాజెక్టులు తెలుగుగంగ, హంద్రీనీవా, వెలిగొండ, గాలేరు నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి... ఇవే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఆరు ప్రాజెక్టులకే నీళ్లు లేవు. ఇక కొత్త ప్రాజెక్టులకు ఎక్కడి నుంచి వస్తాయి?

★ ఇప్పటికే కృష్ణా ట్రైబ్యునల్ సగటున 2,578 టీఎంసీలను భాగస్వామ్య రాష్ట్రాలకు పంచేసింది. మిగిలిన జలాల్లో అత్యంత దిగువ రాష్ట్రానికే హక్కులు ఉంటాయి. అది ఆంధ్రప్రదేశ్. మిగులుజలాలు ఏపీకే దక్కుతాయి.

తితిదేకు మంతెన రామలింగరాజు రూ.9 కోట్ల విరాళం

దాత మంతెన రామలింగరాజుతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మంతెన రామలింగరాజు తన కుమార్తె నేత్ర మంతెన, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదుగా రూ.9 కోట్ల విరాళం అందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. విరాళాన్ని తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం 1, 2, 3ల్లో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు వినియోగించాలని దాత సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ తగిన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజును ఆయన అభినందించారు. అనంతరం దాత మాట్లాడుతూ.. 2012లోనూ తితిదేకు రూ.16.06 కోట్ల విరాళం అందించానని చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీవారి ఆలయం ఎదుట జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శన సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రూప్-1 అక్రమాలు నిగ్గుతేల్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ

హైకోర్టు కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల నిగ్గుతేల్చేందుకు హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ ఛైర్మన్‌గా, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం జరిగిందా లేదా, ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా లేదా అనే విషయాలను కమిటీ సమక్షంలో పరిశీలించేందుకు న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది. డిసెంబరు 4న హైకోర్టు ఆధీనంలో ఉన్న జవాబుపత్రాలు, ఓఎంఆర్ షీట్లను పరిశీలించే సమయంలో రిజిస్ట్రార్ జ్యుడిషియల్, అడ్వొకేట్ జనరల్, ఏపీపీఎస్సీ అధికారులు ఉండాలని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ దోహదం

సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు • మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు

వీరవల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: "ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ వ్యవస్థది ప్రత్యేక స్థానం. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు. పాడి రైతుల ప్రగతే లక్ష్యంగా శ్వేత విప్లవ స్ఫూర్తితో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి" అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా వీరవల్లిలోని విజయా డెయిరీ కామధేను ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 650 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేలా యూనియన్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1965లో 646 లీటర్లతో ప్రారంభమైన కృష్ణామిల్క్ యూనియన్.. ఏటా 11 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తూ రూ.1,220 కోట్ల వ్యాపారం చేయడం శుభపరిణామం అన్నారు. విజయా డెయిరీ అంటే తనకు మండవ జానకిరామయ్య గుర్తుకు వస్తారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ అడుగుజాడల్లో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. అనంతరం రూ.11.06 కోట్ల బోనస్ చెక్కులను వెంకయ్యనాయుడి చేతుల మీదుగా పాల సొసైటీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ

అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ పరిశోధకులు

వడపళని, న్యూస్‌టుడే: ఓడరేవుల కోసం దేశంలో మొదటి స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఐఐటీ మద్రాస్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీనిని అభివృద్ధి చేసినట్లు ఐఐటీ మద్రాస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవస్థను ఇప్పటికే కేరళలోని విఝింజమ్ ఇంటర్నేషనల్ సీపోర్ట్ లిమిటెడ్(వీఐఎస్ఎల్)లో అమలు చేశారు. పశ్చిమ తీరంలోని మరో రెండు ఓడరేవుల్లోనూ అమలుకు ఐఐటీ మద్రాస్‌తో చర్చలు జరుపుతున్నాయి. వివిధ సవాళ్లకు అత్యంత సముచితమైన పరిష్కారాలను అందించడానికి, ముప్పులను వేగంగా ట్రాక్ చేయడానికి తాము రూపొందించిన వ్యవస్థ వీలు కల్పిస్తుందని ఐఐటీ మద్రాస్ అచార్యుడు, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) విభాగం అధినేత కె.మురళి తెలిపారు. "ఈ వ్యవస్థతో ఓడల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం లీక్ అవకుండా చూడొచ్చు. దేశంలోని సముద్ర రంగంలో సాంకేతికత, నైపుణ్యాల స్వదేశీకరణకు ప్రోత్సాహం కలిగించడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది" అని ఆయన వెల్లడించారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మల్లికార్జున(59) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి పనికి బయటకు వెళ్లిన మల్లికార్జున తిరిగి రాలేదు. పలు చోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: వెనుకబడిన వర్గాల కల్యాణశాఖ పీయూసీ మిగిలిన కోర్సుల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు శిష్యవేతనానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను డిసెంబరు 20వ తేదీలోపు సమర్పించాలని కోరారు.

28న ట్రేడ్స్, పరిసర నిర్వహణపై అవగాహన

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా వాణిజ్య, పరిశ్రమల శాఖ, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈలు నిర్వహిస్తున్న వారికి ఈ నెల 28న ఉదయం 10.30లకు స్థానిక నల్లచెరువు కౌల్‌బజార్‌లోని జిల్లా క్రీడామైదానం రహదారిలోని మహమ్మదీయ కళాశాల వద్ద ఉన్న గార్మెంట్స్ పరిశోధన శిక్షణ కేంద్రంలో ట్రేడ్స్, పరిసర నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

భక్తిశ్రద్ధలతో కలశ ధారణ

కలశ, కంకణ ధారణలో పాల్గొన్న ఆలయ సమితి సభ్యులు భక్తులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి ప్రజల ఆరాధ్య దైవం పేటె బసవేశ్వర నీలమ్మ జోడు రథోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలయంలో కలశ, కంకణ ధారణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. బసవణ్ణ కలశాన్ని రూ.26.501కి పత్రయ స్వామి, నీలమ్మ కలశాన్ని రూ.23,001కి మఫత్ లాల్, బసవణ్ణ, నీలమ్మ కంకణ ధారణను రూ.20,101కి వాలి కొట్రప్ప భక్తి సేవతో స్వీకరించారు. జోడు కలశాలను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి రథాలకు అమర్చారు. ఆలయ సమితి సభ్యులు, వీర శైవ, వివిధ సముదాయాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పోలియో రహిత దేశమే లక్ష్యం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.యల్లా రమేష్‌బాబు. చిత్రంలో వైద్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: దేశంలో పోలియో పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా, ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరినీ ఈ వైరస్ నుంచి రక్షించడానికి డిసెంబరు 21 నుంచి జిల్లాలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృతం ప్రచారం చేయాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు అధికారులకు సూచించారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా స్థానిక ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సభాభవనంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 5 ఏళ్లలోపు కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోలియో చుక్కల మందు వేయించుకోవడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. దేశంలో చివరి సారిగా 2011 జనవరి 13న వెలుగులోకి వచ్చిందన్నారు. 14 ఏళ్లుగా దేశంలో పోలియో కేసులు నమోదు కాలేదన్నారు. ఆర్.సి.హెచ్. అధికారి డా.హనుమంతప్ప మాట్లాడుతూ జిల్లాలో నివాస ప్రాంతాలు, వలస ప్రాంతాలు, నిర్మాణ ప్రాంతాలు, ఇటుక బట్టీలు, గొర్రెల కాపరుల గుడారాలు, మురికివాడలు, వ్యవసాయ పొలాలు, తదితర ప్రాంతాలను గుర్తించి ప్రతి ఒక్కరి చిన్నారికి చుక్కల మందు వేయాలని సూచించారు. సమావేశంలో వైద్యులు శ్రీధర్, బసరెడ్డి, అబ్దుల్లా, బసవరాజ్, అరుణ్, మంజునాథ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆందోళన

ఏడీసీ మహమ్మద్ ఝుభేరకు వినతిపత్రం అందజేస్తున్న సత్యబాబు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఈ నెల 21న తీసుకుని వచ్చిన నూతన నాలుగు కార్మిక చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ నేతృత్వంలో బుధవారం డీసీ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యబాబు నేతృత్వంలో డీసీ కార్యాలయ ఆవరణలో నిరసన తెలియజేసి ఏడీసీ మహమ్మద్ ఝుభేరకు వినతిపత్రం అందజేశారు. ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను వెనక్కి తీసుకోకుంటే దేశ వ్యాప్తంగా ఆందోళన చేస్తూ పార్లమెంట్‌ను ముట్టడిస్తామన్నారు. సభ్యులు మల్లమ్మ, తిప్పేస్వామి, లేశప్ప, ఈరణ్ణ, హులియప్ప, చంద్రకుమారి, మహంతమ్మ, రుద్రమ్మ, మల్లమ్మ, విఠల్, గురు సిద్ధమూర్తి పాల్గొన్నారు.

వీఎస్కేయూ బాధ్య రిజిస్ట్రార్‌గా దినేశ్

బళ్లారి వీఎస్కేయూ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జి.పి.దినేశ్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిపాలన విభాగం బాధ్య రిజిస్ట్రార్‌గా డా.జి.పి.దినేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పరిపాలన రిజిస్ట్రార్‌గా ఉన్న నాగరాజు బదిలీ కావడంతో విశ్వవిద్యాలయం నిర్వహణా శాస్త్రం విభాగం ఆచార్యుడు డా.జి.పి.దినేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

28న నర్బదా పాఠశాలలో ఆధ్యాత్మిక వస్తుప్రదర్శన

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణ పరిధి చిత్తవాడ్గీలో ఉన్న నర్బదాదేవి స్మారక పాఠశాలలో 28న ఆధ్యాత్మిక వస్తుప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయిని విశాలాక్షి, విద్యా సలహాదారు అనురాధ ఈశ్వరన్ తెలిపారు. బుధవారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ పాఠశాలా విద్యార్థులు ఈ ప్రదర్శన ఇవ్వబోతున్నారు, పట్టణంలోని సుమారు 20 పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని వివరించారు. ప్రాథమిక దశలోనే విద్యార్థులపై ఒత్తిడి పెరిగి, ఏకాగ్రత క్షీణిస్తోంది, ఈ నేపథ్యంలో వారిని ఆధ్యాత్మిక రంగంవైపు తిప్పడంతో మార్పు తీసుకువచ్చే ప్రయత్నం ఈ ప్రదర్శన ద్వారా చేస్తున్నామని వివరించారు. సుమారు 12 ఏళ్లనుంచి తమ పాఠశాలలో రోజూ అరగంట ఆధ్యాత్మిక బోధన చేస్తున్నాం. ఈ నేపథ్యంలో వారిలో చాలా మార్పులు వచ్చాయని హర్షం వ్యక్తంచేశారు. పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1623.40	1630.24
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,453	3,287
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,239	6,968
నీటి నిల్వ (టి.ఎం.సి)	71.389	94.971

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

బళ్లారి : సుబ్రహ్మణ్య స్వామికి పూజలు

బళ్లారి : శివుడికి అలంకరణ

బళ్లారి : గణపతికి విశేష పూజలు

శ్రీరామనగర్‌లో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

కుమారస్వామికి సువర్ణకవచ అలంకరణ

కప్పగల్లురోడ్డు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామి,అమ్మవార్లకు పూజలు

మోకారోడ్డు సుబ్రహ్మణ్య స్వామికి పుష్పాలంకరణ

పూజలు అందుకున్న సుబ్రహ్మణ్యస్వామి

సిరుగుప్ప: పూలదండలో స్వామి ముస్తాబు

కనులపండువగా.. సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

బళ్లారి : స్వామిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర ప్రజలు ఆరాధ్యదైవంగా కొలిచే కుమారస్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. షష్ఠి కార్యక్రమం సందర్భంగా తెల్లవారుజామున 3 గంటలకు సుబ్రహ్మణ్యం స్వామికి అభిషేకం చేసి అలంకరించారు. మహా పంచామృత అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం 11.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వామిని దర్శనం చేసుకోవడానికి భక్తులకు అవకాశం కల్పించారు. వేలాదిగా తరలించి వచ్చిన భక్తులు స్వామిని దర్శనం చేసుకుని ప్రసాదం స్వీకరించారు. అయ్యప్ప భక్తులు తరలివచ్చిన వారికి అన్నదానం చేశారు. సాయంత్రం పల్లకీ ఉత్సవం నిర్వహించారు.

శ్రీరామనగర్: శ్రీరామనగర్‌లోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఉదయం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకవార అభిషేకం, బలి హరణ అనంతరం స్వామి వారిని అలంకరించి పూజలు జరిపారు. భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. మంగళవారం రాత్రి రుద్రరాజు నాగరాజు, శ్రీవల్లి దంపతుల చేతుల మీదుగా స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

కంప్లిలో: స్థానిక సత్యనారాయణ పేటెలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు జరిగాయి. ఉదయం అభిషేకం అనంతరం వివిధ పూజలు జరిగాయి. శ్రీమన్నారాయణ ఆశ్రమ విద్యా భారతి స్వామి సాన్నిధ్యం వహించారు. అన్న సంతర్పణ ఏర్పాటుచేశారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరామనగర్: ధ్వజ స్తంభానికి భక్తుల పూజలు

కంప్లి: వేంకటేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి పూజల్లో పాల్గొన్న భక్తులు

బళ్లారి గ్రామీణ: స్కందషష్ఠిని పురస్కరించుకుని బుధవారం కురుబ వసతిగృహం సమీప కుమారస్వామి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేకాలు చేపట్టారు. పుష్పాలు, ఆభరణాలు, సువర్ణకవచంతో అలంకరించారు. భక్తులందరికీ అన్నసంతర్పణ చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని నాగదేవతలకు పాలుపోశారు. కుమారస్వామిని దర్శించుకున్నారు. కప్పగల్లురోడ్డు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలోని శ్రీవల్లిదేవసేనసమేత సుబ్రహ్మణ్యస్వామికి షష్ఠి పూజలు వైభవంగా జరిపారు. మోకారోడ్డు కార్తికేయుడికి పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి హనుమంతప్ప, కమిటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, అర్చకులు రాజేష్ ఆచార్య, నాగరాజు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చెళ్లకెర(చిత్రదుర్గం): మార్గశిర శుద్ధ షష్ఠి పర్వదినం సందర్భంగా బుధవారం నాగదేవతలకు పాలతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

సిరుగుప్ప: సుబ్రహ్మణ్య షష్ఠిని తాలూకా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఆచరించారు. సిరుగుప్ప, తెక్కెలకోట పట్టణాలతో పాటు తెలుగు క్యాంపుల్లో బుధవారం ఉదయమే భక్తులు సమీపంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు తరలి వెళ్లి పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

(c) eenadu

భాజపా కార్యాలయంలో ప్రమాణం చేస్తున్న కార్యకర్తలు, నాయకులు

జ్ఞానజ్యోతి ఆడిటోరియంలో డోలు వాయిస్తున్న సిద్ధరామయ్య

జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో ప్రమాణం చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వ శకటంపై రాజ్యాంగ ప్రతి నమూనాతో కళాకారులు

రాజధానిలో రాజ్యాంగ రాజసం!

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ప్రత్యేక ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, రాజ్యాంగ పీఠిక పఠనం, ప్రమాణ వచన కార్యక్రమాలను నిర్వహించారు. బెంగళూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో, జ్ఞాన జ్యోతి ఆడిటోరియం, విధానసౌధ, భాజపా కార్యాలయం, పోలీసు కమిషనర్, ఎన్నికల కార్యాలయాల్లో రాజ్యాంగ పీఠిక చదివి ప్రమాణాన్ని స్వీకరించారు. విధానవీధిలో జాతీయ పతాకాలు, రాజ్యాంగ ప్రతి నమూనాతో కళాకారులు జాగృతి జాథాలు నిర్వహించారు.

ఎదురుపడని సిద్ధు- శివుడు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పాల్గొంటున్న ప్రతి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పాల్గొంటూ వస్తున్నారు. అధికార పీఠం కోసం జరుగుతున్న అంతర్గత పోరులో పైచేయి సాధించేందుకు తెరవెనుక ప్రయత్నాలు కొనసాగుతున్న వేళ ఇద్దరూ హస్తినకు వెళ్లి బెంగళూరుకు తిరిగి వచ్చారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేపీసీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శివకుమార్ పాల్గొనగా.. జ్ఞానజ్యోతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వం వహించారు. పార్టీ కార్యాలయం ముందు నుంచే వెళ్లవలసి వచ్చినా.. అక్కడ ఆగకుండా సీఎం ముందుకు వెళ్లారు.

కాంగ్రెస్ కార్యాలయం ముందు నుంచి వెళుతున్న ముఖ్యమంత్రి కారు

ప్రమాదాల నివారణకు సెల్‌ఫోన్ల కట్టడి

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : రహదారులపై ప్రమాదాల సంఖ్య పెరిగిపోతున్నందున బీఎంటీసీ డ్రైవర్లు, కండక్టర్లు విధి నిర్వహణలో ఉన్నప్పుడు సెల్‌ఫోన్లు వినియోగించకూడదని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. చరవాణితో పాటు బ్లూటూత్, ఇయర్ ఫోన్లను కూడా వినియోగించవద్దని సంగీతాన్ని ఆలకించేందుకు కూడా వినియోగించరాదని ఆదేశాల్లో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

గుత్తేదారుల భవిత అగమ్యగోచరం: భాజపా

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గుత్తేదారులను హత్య చేస్తోందని కర్ణాటక భాజపా శాఖ ఆరోపించింది. గుత్తేదారులకు రూ.36 వేల కోట్ల బకాయిలు విడుదల చేయడంలేదు, వారి జీవితాలతో ఆటలాడుతుందని ట్వీట్ చేసి విమర్శలు గుప్పించింది. బిల్లులు విడుదల చేసేందుకు 60 శాతం కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని, వాటిని ఇవ్వలేక కొందరు గుత్తేదారులు బలవన్మరణాలకు పాల్పడుతున్నా, ప్రభుత్వానికి పట్టడం లేదని ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది.

ప్రియాంక్ ఆధ్వర్యంలో ప్రతిన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నుంచి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ రాజ్యాంగ చైతన్య యాత్రను ప్రతి గ్రామ పంచాయతీలో చేపడుతున్నట్లు ఆ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ప్రకటించారు. బెంగళూరు వికాససౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రాజ్యాంగ చైతన్య యాత్ర అభియాన్‌ను ఆయన ప్రారంభించారు. అధికారులు, ఉద్యోగుల చేత ఆయన రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. స్వాతంత్ర్యం, సమానత, సంబంధాలు, దాతృత్వం, న్యాయం, గౌరవం తదితర వాటిపై అభియాన్ ద్వారా గ్రామీణ ప్రజలను చైతన్యవంతులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని 5,884 గ్రామ పంచాయతీల్లో అధికారులు కొనసాగిస్తారని వివరించారు. శాంతి, ఆర్థికాభివృద్ధి సమాజంలో ప్రధానమన్నారు. అలాంటి సమాజంలోనే ప్రజలు తమ హక్కులు తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అభివృద్ధి సాధనలో కర్ణాటక ముందంజలో ఉంటుందన్నారు. అధికారులతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళా కార్యకర్తలు, నరేగా కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశా సిబ్బంది పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో శిగ్గావి ఎమ్మెల్యే యాసీర్ అహ్మద్‌ఖాన్, రాష్ట్రఅభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఉమామహదేవన్, ఆ శాఖ కార్యదర్శులు సమీర్‌శుక్లా, రందీప్, కమిషనర్ డాక్టర్ అరుంధతి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి ప్రియాంక్‌ఖర్గే

ప్రజాస్వామ్యానికి పెను ముప్పు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసేందుకు ప్రస్తుతం కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఉపముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ శక్తుల ఆటకట్టించేందుకు సామాజికవాదులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బెంగళూరులోని భారత్ జోడో భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పరిరక్షణ యాత్రలు కాంగ్రెస్ నిరంతరం చేపడుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ మాత్రమే ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగాన్ని రక్షిస్తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ చేసిన త్యాగాలు చరిత్రబద్ధమని వివరించారు. ప్రపంచ మేధావి డాక్టర్ అంబేడ్కర్ గొప్ప రాజ్యాంగాన్ని అందించారని నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయ శాఖ మంత్రి హెచ్.కె. పాటిల్, కేపీసీసీ కార్యాధ్యక్షుడు జీసీ చంద్రశేఖర్, ప్రచార సమితి అధ్యక్షుడు వినయ్ సొరకె, ముఖ్యమంత్రి న్యాయ సలహాదారుడు పొన్నణ్ణ, మాజీ మంత్రి హెచ్.ఎం.రేవణ్ణ, ఎమ్మెల్సీ రమేశ్‌బాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠికకు పుష్పార్చన చేస్తున్న డీకే

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	100
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	95
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	60
టమాటా(సాధారణ)-	50
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	65
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	155
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	70
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

Site for Sale 1800 sqft Akhatha, Only 150 Feet From Hosur Main Road, Near Bommanahalli Metro Station, Suitable for Hotel, Automobile Service Center, Nursing Home, Travel Office & PG More Cont: 76766 66616.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఘాటి రథోత్సవానికి ప్రణాళిక

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఈ ఏడాది డిసెంబరు 25న ఘాటి సుబ్రహ్మణ్య ఆలయంలో బ్రహ్మ రథోత్సవాన్ని నిర్వహిస్తామని దేవాదాయ శాఖ మంత్రి రామలింగారెడ్డి వెల్లడించారు. డిసెంబరు ఒకటి నుంచే ఆలయానికి వచ్చే మార్గంలో ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను ఒక నెల పాటు మూసి వేస్తామని చెప్పారు. సీనియరు సిటిజన్లు, దివ్యాంగులు, ఒక ఏడాది లోగా వయసున్న చిన్నారులతో వచ్చే మహిళలు, గర్భిణులకు ప్రత్యేక దర్శన వ్యవస్థను కల్పిస్తున్నామని చెప్పారు. ఘాటిలో అభివృద్ధికి తమ శాఖ రూ.29 కోట్లు కేటాయించిందని ప్రకటించారు. అందులో రూ.16 కోట్లతో అన్నదానసత్రం, రూ.1.96 కోట్లతో కాంక్రీటు రహదారి నిర్మాణం, రూ.3.53 కోట్లతో రథవీధి అభివృద్ధి, రూ.1.62 కోట్లతో యాత్రినివాస్‌ను ఉన్నతీకరించడం, రూ.28 లక్షలతో లక్ష లీటర్ల సామర్థ్యం ఉన్న నీటి ట్యాంకు నిర్మాణం, రూ.43 లక్షలతో కొత్తగా మరుగుదొడ్లు నిర్మిస్తామని వివరించారు.

మైసూరులో యువకుడి హత్య

మైసూరు, న్యూస్‌టుడే : రాచనగరి పరిధి శాంతినగరలో బుధవారం వేకువజామున టీ తాగేందుకు వెళ్లిన సయ్యద్ సూఫియాన్ (19) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. స్నేహితులతో కలిసి వెళ్లిన సమయంలో హఠాత్తుగా దుండగులు దాడికి తెగబడ్డారు. వెన్నులో కత్తిపోటు పొడవడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. దాడి మొదలుకాగానే అతనితో ఉన్న స్నేహితులు అక్కడి నుంచి పరారయ్యారు. పాత కక్షలే హత్యకు కారణమని ఉదయగిరి ఠాణా పోలీసులు అనుమానిస్తున్నారు.

ఎక్సైజ్ శాఖ రాబడి తగ్గుముఖం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కొన్నేళ్లుగా బీరు, ఇతర మద్యం విక్రయాలు రికార్డు స్థాయిలో కొనసాగుతూ వచ్చాయి. ఈ ఏడాది బీర్ల విక్రయాలు గణనీయంగా పడిపోయాయని ఎక్సైజ్ శాఖ అధికారులు పెదవి విరిచారు. నిరుడు ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు 278.79 లక్షల బాక్సుల బీర్లు అమ్ముడయ్యాయి. ఈ ఏడాది అదే ఏడు నెలల అవధిలో 227.62 లక్షల బాక్సుల బీర్లు విక్రయించారు. ఒక బాక్సులో 7.80 లీటర్ల బీరు ఉంటుంది. భారతీయ తయారీ సరకు విక్రయాలు కూడా తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది ఏప్రిల్-అక్టోబరు మధ్యలో ఈ తరహా సరకు 407.40 లక్షల బాక్సుల మద్యం విక్రయం కాగా, ఈ ఏడాది 403.04 లక్షల బాక్సుల మద్యం విక్రయమైంది. ఒక బాక్సులో 8.64 లీటర్ల మద్యం ఉంటుంది. మద్యం విక్రయాలు మందగించడంతో ప్రభుత్వానికి వచ్చే రాబడి కూడా కొంత తగ్గింది.

'డీకేను భాజపాలో చేర్చుకోం'

బీదర్, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రిగా అవకాశం దక్కకపోతే డీకే శివకుమార్ భాజపాలో చేరతారని జరుగుతున్న ప్రచారాన్ని పార్టీ నాయకుడు ఎన్.రవికుమార్ ఖండించారు. సంఖ్యాబలం లేకుండా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడితే బయట నుంచి కూడా భాజపా, దళ్ మద్దతు ఇవ్వబోవని స్పష్టం చేశారు. తాము 'ఆపరేషన్ కమల' నిర్వహించబోమని, రాష్ట్రపతి పాలన కోరి, అనంతరం ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. భాజపాకు చెందిన ఎమ్మెల్యేలు ఎవరూ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని తెలిపారు.

రాహుల్‌తో హరిప్రసాద్ భేటీ

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఏఐసీసీ సీనియరు నాయకుడు, ఎమ్మెల్సీ బీకే హరిప్రసాద్ హస్తినలో కాంగ్రెస్ కీలక నేత రాహుల్‌గాంధీతో మంగళవారం చర్చలు జరిపారు. తన శిష్యుడు డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే.. తాను మంత్రిగా చక్రం తిప్పవచ్చని ఆయన భావిస్తున్నారు. గతంలో తనకు మంత్రిగా దక్కవలసిన అవకాశాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తప్పించారని పలుసందర్భాల్లో హరిప్రసాద్ పరోక్ష వ్యాఖ్యలు చేస్తూ వచ్చిన విషయం తెలిసిందే.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : నెలమంగల-కుణిగల్ రహదారిలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో రాజస్థాన్‌కు చెందిన సూరజ్ కుమార్ (22) మరణించాడు. అతని స్నేహితురాలు మానసి (19) తీవ్రంగా గాయపడింది. బీకాం చదువుతున్న మానసి మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటల అనంతరం సూరజ్‌కుమార్‌తో కలిసి బైకుపై వెళుతుండగా, ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొనడంతో ఇద్దరూ కిందపడ్డారు. తీవ్రంగా గాయపడిన సూరజ్ కుమార్ అక్కడికక్కడే మరణించగా, మానసిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు.

★ సీతారామభట్టరపాళ్య వద్ద బుధవారం వేకువ జామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవరు దర్శన్ (19) మరణించాడు. వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న పల్లానికి జారిపోయింది. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మార్గమధ్యంలో మరణించాడు. ఈ రెండు కేసులను నెలమంగల ట్రాఫిక్ ఠాణా పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

వంచకునికి కటకటాలు

బెంగళూరు (సదాశివనగర): బాడుగ ఇస్తానని రైతుల నుంచి ట్రాక్టర్లు తీసుకుని వంచనలకు పాల్పడుతున్న దేవరాజ (35)ను చిక్కజాల ఠాణా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.70 లక్షల విలువైన 17 ట్రాక్టర్లు, ట్రాలీలను జప్తు చేసుకున్నామని డీసీపీ సజిత్ తెలిపారు. రైతుల నుంచి తీసుకున్న ట్రాక్టర్లకు గత ఐదు నెలల నుంచి బాడుగకు ఇవ్వకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. బాధితులు కొందరు ఫిర్యాదు చేయడంతో అతన్ని అదుపునకు తీసుకుని విచారణ చేపట్టామని ఆయన తెలిపారు.

ధర్నాలో కార్మిక సంఘాల కార్యకర్తలు, నాయకులు

కార్మిక సంఘాల ఆందోళనబాట

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : కార్మిక చట్టాలు, విధానాల్లో మార్పులు చేస్తూ తీసుకు వచ్చిన సవరణలు రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కేంద్రం అమలులోకి తీసుకువచ్చిన నాలుగు సవరణలు, చట్టాలు కార్పొరేట్ సంస్థలకు మద్దతుగా ఉన్నాయని దేశ వ్యాప్తంగా వామ పక్షాలు, కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ ధర్నాలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి బెంగళూరుకు చేరుకున్న కార్మిక నాయకులు, కార్యకర్తలు స్వాతంత్ర్య ఉద్యానవనంలో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నా నిర్వహించారు.

నారాయణస్వామిపై కేసు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేల కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆరోపించిన విధానపరిషత్‌లో విపక్ష నాయకుడు చలువాది నారాయణస్వామిపై విధానసౌధ ఠాణాలో కేసు నమోదైంది. ముఖ్యమంత్రి పదవిపై కన్నేసిన ఒక నాయకుడు ఎమ్మెల్యేలకు తలా రూ.50 కోట్ల నగదు, ఒక ఫ్లాట్, ఒక ఫార్చునర్ కారు ఇస్తున్నాడని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. ఆధారరహిత ఆరోపణలు చేసి కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆ పార్టీ యంగ్ బ్రిగేడ్ సేవాదళం అధ్యక్షుడు పీకే జునైద్ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం ఇచ్చిన ఫిర్యాదుతో విధానసౌధ ఠాణాలో కేసు నమోదైంది.

ఆత్మహత్యకు ప్రేరేపించి.. కారాగారం పాలయ్యాడు

శివమొగ్గ, న్యూస్‌టుడే : శ్రీధర్ (21) అనే యువకుడు ఆత్మహత్య చేసుకునేలా రెచ్చగొట్టిన ఆరోపణలు రుజువు కావడంతో చంద్రప్ప (50) అనే వ్యక్తికి పదేళ్ల కారాగార శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ భద్రావతిలోని అదనపు ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అగరదహళ్లి క్యాంప్‌నకు చెందిన శ్రీధర్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించడంతో అతను 2019 జనవరి 12న క్రిమినాశకాన్ని తాగి చనిపోయాడు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఇందిరా మైలస్వామి చెట్టియార్ నిందితునికి శిక్ష జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

సతాయించి.. పరారయ్యాడు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : బస్సు కోసం వేచి చూస్తున్న ఒక యువతి వద్దకు వచ్చిన ఆగంతకుడు ఆమెను వేధించి పరారయ్యాడు. మెజెస్టిక్‌కు వెళ్లాలని రూ.100 ఇవ్వాలంటూ మాట కలిపి, అనంతరం ఆమె శరీరాన్ని తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడు. ఫోన్ నంబరు ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. ఆమె అంగీకరించకపోవడంతో నోటికి పని చెప్పాడు. బాధిత యువతి ఈ ఘటనను తన చరవాణిలో రహస్యంగా రికార్డు చేసుకుంది. స్థానికులు బస్టాప్ వద్దకు వస్తుండడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. వైట్‌ఫీల్డ్ ఠాణాలో బాధితురాలు మౌఖిక ఫిర్యాదు చేసింది. వీడియో ఆధారంగా నిందితుని కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ప్రమాదంలో డ్రైవరు మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : రహదారిపై గుంతను తప్పించబోయి కంకరలోడుతో వస్తున్న లారీ డ్రైవరు నేరుగా చెరువులోకి వెళ్లిపోయాడు. బిదరగుప్పె చెరువులో సోమవారం అర్ధరాత్రి పడిన లారీతో పాటు డ్రైవరు మహేశ్ (37)కూడా జలసమాధి అయ్యాడు. క్రేన్ సహాయంతో లారీని బయటకు తీసే ప్రక్రియ మంగళవారం రాత్రి వరకు కొనసాగింది. రాత్రి పొద్దుపోయాక మృతదేహాన్ని వెలికితీశారు. అత్తిబెలె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కాలిపోయిన దుకాణాలు

హావేరి, న్యూస్‌టుడే : విద్యుదాఘాతంతో పక్కపక్కనే ఉన్న రెండు మొబైల్ ఫోన్ విక్రయ దుకాణాలు కాలి బుగ్గయ్యాయి. హావేరి బస్టాండ్ సమీపంలో రఫీక్ బోర్గల్, సాహిల్ మాణిక్‌కు చెందిన దుకాణాల్లోని చరవాణులు, పీటోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన అనంతరం దుకాణాల్లో నుంచి వస్తున్న పొగ చూసి స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో రెండు వాహనాల్లో వచ్చిన అగ్నిమాపకదళ సిబ్బంది మంటల్ని అదుపు చేశారు. హావేరి నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జిందాల్ టౌన్‌షిప్‌లో భల్లూకం

బళ్లారి, న్యూస్‌టుడే: సండూరు తాలూకా తోరణగల్లు సమీపంలోని జిందాల్ టౌన్‌షిప్‌లో సంచరిస్తున్న భల్లూకాన్ని అటవీశాఖాధికారులు సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచి పెట్టారు. జిందాల్‌లోని టౌన్‌షిప్‌తో భల్లూకం తమ పిల్లలతో రహదారులపై తిరుగుతున్న వీడియో కొద్ది రోజులు కిందట చక్కర్లు కొట్టింది. దీనిపై అటవీశాఖాధికారులు, పశుసంవర్ధక శాఖాధికారులు ప్రత్యేక పెట్టారు. బన్నేరుఘట్ట వన్యజీవి భల్లూకాల సంరక్షణ కేంద్రం నిపుణులు జీపీఎస్ ఆధారిత రేడియో-కాలర్ ఆధారంగా పట్టుకున్నారు. చికిత్స అనంతరం బెంగళూరు ముఖ్య వన్యజీవి పరిపాలన అనుమతి తీసుకుని సూచనలతో అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. అటవీశాఖాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నట్లు జిల్లా అటవీశాఖ ఉప సంరక్షణాధికారి డా.కె.ఎన్.బసవరాజ్ తెలిపారు.

భల్లూకానికి చికిత్స చేస్తున్న పశు వైద్యులు, అధికారులు

వచ్చే నీటి ఏడాదికల్లా గేట్ల బిగింపు పూర్తికావాలి

హొసపేటె, న్యూస్‌టుడే: వచ్చే నీటి ఏడాది జూన్‌కల్లా తుంగభద్ర కొత్త గేట్ల బిగింపు పూర్తికావాలని విపక్షనేత ఆర్.అశోక్ మునిరాబాద్ నీటిపారుదల, తుంగభద్ర మండలి అధికారులకు సూచనలిచ్చారు. బుధవారం హొసపేటె పర్యటనలో భాగంగా ఆయన డ్యాం సమీపంలో గేట్ల నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఇప్పటికే గేట్ల బిగింపు చర్యలు తీవ్ర ఆలస్యమయ్యాయని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమం పట్టని ఈ ప్రభుత్వానికి వారి ఉసురు తగులుతుందన్నారు. రెండో పంటకు నోచుకోకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని విచారం వ్యక్తంచేశారు. గేట్ల బిగింపు ఆలస్యమైతే రైతులు, విపక్షం వారు చూస్తూ ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం డ్యాంలో నిల్వ ఉన్న జలాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఎమ్మెల్సీ రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాలి సోమశేఖర్ రెడ్డి, దదేసూగూరు బసవరాజ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

తుంగభద్ర సమీపంలో నిర్మాణమవుతున్న గేట్లను పరిశీలిస్తున్న విపక్షనేత అశోక్, పార్టీ నాయకులు

కబడ్డీ పోటీలకు ఆనంద్, లక్ష్మీ ఎన్నిక

ఆనంద్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : హరియాణాలో గురువారం ప్రారంభం కానున్న 35వ సబ్‌జూనియర్ జాతీయ కబడ్డీ పోటీల్లో పురుషుల విభాగంలో సి.ఆనంద్, మహిళల విభాగంలో ఎస్.లక్ష్మీ కర్ణాటక జట్టు తరపున ఎన్నికయ్యారు. లక్ష్మీ గ్యాలరీ స్పోర్ట్స్ క్లబ్ జట్టుకు చెందిన సి.ఆనంద్, హెచ్.ఎం.టి. కాలోనీ బాయ్స్, కేశవ క్రీడా మండలి తరపున శిక్షణ పొందిన లక్ష్మీ స్పోర్ట్స్ క్లబ్ జట్టుకు చెందిన ఎస్.లక్ష్మీ జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈనెల ముప్పై దాక ఈ పోటీలు జరగనున్నాయి. కర్ణాటక కబడ్డీ సంఘం బెంగళూరు అర్బన్ కార్యదర్శి ఆర్.శేఖర్, వి.స్వామినాథన్, వివేకానందశెట్టి, జి.టి.మునిరాజు, కె.జి.సిద్ధరాజు, ఫజల్ రాష్ట్ర జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లను బుధవారం అభినందించారు.

లక్ష్మీ

దర్శన్.. కారాగారానికే పరిమితం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో బెయిలు రద్దు కావడంతో నటుడు దర్శన్ మరోసారి కారాగారానికి వెళ్లి 100 రోజులు దాటింది. బుధవారానికి 105 రోజులు అవుతోంది. మొదట పరప్పన అగ్రహార కారాగారంలో 67 రోజులు, అక్కడి నుంచి బళ్లారి కారాగారంలో 69 రోజులు విచారణ ఖైదీగా ఉన్నారు. సర్వోన్నత న్యాయస్థానం బెయిలు రద్దు చేయడంతో మరోసారి కారాగారానికి వెళ్లారు. ఏ సినిమాకు అయినా 70 రోజుల కన్నా ఎక్కువ కాల్ షీట్లు ఇవ్వని దర్శన్.. ఇప్పుడు కారాగారానికే పరిమితం కావడం ఆయన అభిమానులను ఆవేదనకు గురిచేస్తోంది. డిసెంబరు 11న డెవిల్ సినిమా విడుదల నాటికి తమ అభిమాన నటునికి బెయిలు లభిస్తుందని అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

అపహరణ కేసులో రౌడీ ఆటకట్టు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : నిర్మాత, భూవ్యాపారి మనోజ్‌ను అపహరించిన కేసులో ప్రధాన నిందితుడు రఘు అలియాస్ బేకరి రఘును సీసీబీ పోలీసులు మంగళవారం అర్ధరాత్రి మండ్య సమీపంలో అరెస్టు చేశారు. కోకా చట్టం కింద నిందితులు శ్రీనివాస్, లోకి, సోమ, ఇతర నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి కారాగారానికి పంపించారు. గత కొద్ది రోజులుగా పోలీసులకు దొరక్కుండా రఘు అజ్ఞాతంలోకి వెళ్లాడు. మనోజ్‌ను అపహరించి, నెలమంగల వద్ద దాడి చేసి, నగదు, ఆభరణాలను తీసుకుని నిందితులు విడిచి పెట్టారు. బాధితుని ఫిర్యాదుతో పోలీసులు కార్యాచరణ చేపట్టి, ఈ ఘటనకు కారకులు అందరినీ అరెస్టు చేశారు.

సహకార ఎన్నికల్లో ఓటేసిన డీకే

ఓటు వేస్తున్న శివకుమార్

రామనగర, న్యూస్‌టుడే : తీరిక లేని పని ఒత్తిడి, ముఖ్యమంత్రి స్థానం కోసం పోటీ పడుతున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కనకపురలో మంగళవారం పర్యటించారు. కనకపుర తాలూకా వ్యవసాయోత్పన్న విపణి సహకార సంఘం పాలక మండలిని ఎన్నుకునేందుకు నిర్వహించిన ఎన్నికల్లో ఓటు వేశారు. పాలక మండలి ఐదేళ్ల పాటు కొనసాగనుంది. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఆయన డ్రిప్ వేయించుకున్నారు. డ్రిప్‌కు సంబంధించిన ప్లాస్టరు చేతికే ఉంచుకుని ఆయన ఫొటోలకు ఫోజిచ్చారు. స్థానిక ఆలయంలో పూజల అనంతరం నగరానికి తిరిగిరావడం ప్రస్తావనార్హం.

కళాకారులకు పుట్టినిల్లు బళ్లారి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి అంటే మైనింగ్...జీన్స్ పరిశ్రమలే కాదు... అనేక మంది కళాకారులకు పుట్టినిల్లు. ఈ జిల్లాకు చెందిన కళాకారులు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బళ్లారికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొచ్చారని లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో డా.జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కళా ఉత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బళ్లారి జిల్లాకు చెందిన ప్రముఖ కళాకారులు బళ్లారి రాఘవ, దొడ్డనగౌడ, బెళగల్లు వీరణ్ణ, సుభద్రమ్మ మన్సూర్ వంటి కళాకారులు పుట్టిన గడ్డ అన్నారు. కళాకారుల్లో దాగి ఉన్న కళను ప్రదర్శించడానికి మంచి వేదికను ఏర్పాటు చేశారు. సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్ పూజారి గాదెప్ప మాట్లాడుతూ విద్యార్థులు కళను గుర్తించి గురువులు, తల్లిదండ్రులు వెన్నుతట్టి ప్రోత్సహించాలన్నారు. అనంతరం మండలి అధ్యక్షుడు చిదానందప్ప మాట్లాడారు.

కళాకారుల ప్రదర్శన: రంగమందిరంలో నిర్వహించిన కళ ఉత్సవానికి తరలివచ్చిన కళాకారులు శాస్త్రీయ నృత్యం, సుగమ సంగీతం జానపద పాటలు, సుభద్రమ్మ మన్సూర్ వేదికపై చిత్రకళ ప్రదర్శన, హిందూస్థానీ సంగీతం, కర్ణాటక సంగీతం, వాద్యం, తదితర సంగీత పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 60మందికిపైగా కళాకారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. కళాకారులు వీణాకుమారి, వనమాల కులకర్ణి, జిలానీ బాషా, తిప్పేస్వామి, యల్లనగౌడ శంకరబండ, శకుంతలమ్మ, జాధవ్, చోరనూరు కొట్రప్ప, నాగరాజ పాల్గొన్నారు.

కళా ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న లిడ్కర్ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ముండరగి నాగరాజ, మేయర్ పూజారి గాదెప్ప తదితరులు

వీణా వాయిస్తున్న బాలిక

చిన్నారి నృత్య ప్రదర్శన

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు



30న అల్లమ కథన పుస్తకావిష్కరణ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరానికి చెందిన అంకిత పుస్తక ప్రచురణ సంస్థ బుక్ బ్రహ్మ, శ్రీప్రభులింగేశ్వర శిక్షణ సంస్థ(జమఖండి) సహకారంతో ఆదివారం ఉదయం ఆచార్య మల్లేపురం జి వెంకటేశ్ రచించిన అల్లమ కథన .. (అల్లమప్రభు ఆధ్యాత్మిక జీవన యానం) పుస్తకాన్ని ఆవిష్కరించనుంది. ఇది అంకిత సంస్థ విడుదల చేస్తున్న 999వ పుస్తకం. సిద్ధగంగా మఠాధపతి సిద్ధలింగస్వామి సమక్షంలో ఈ గ్రంథాన్ని న్యాయమూర్తి, కర్ణాటక సరిహద్దు, జల న్యాయ ప్రాధికార అధ్యక్షుడు డాక్టర్ శివరాజ వి పాటిల్ ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆహ్లాదంపై క్లాస్ సాథి

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకునే వాతావరణాన్ని తరగతుల్లో కల్పించాలని హార్వార్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, ట్యాగ్ హైవ్ ఇంక్ వ్యవస్థాపకురాలు పంకజ్ అగర్వాల్ సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందన్నారు. అందుకోసమే క్లాస్ సాథి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తరగతుల్లో ఆహ్లాదం గురించి బుధవారం నగరంలో కేంద్రీయ విద్యాలయ, నవోదయా తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఆమె ప్రారంభించారు. తరగతులు విద్యార్థి వికాసం కోసం ఉన్నతంగా ఉండాలని తెలిపారు. కంప్యూటర్ డేటా, కృతిమ మేధో(ఏఐ) ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తేవాలన్నారు.

హోసూరు కబుర్లు

ఈ మూడు నియోజకవర్గాల్లో గెలుపు ఖాయం

హోసూరు, న్యూస్‌టుడే: బాగలూరు రోడ్డులోని ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. జిల్లా కమిటీ కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామితో వీడియో కాన్ఫరెన్సులో మాజీ మంత్రి, జిల్లా కార్యదర్శి పి.బాలకృష్ణారెడ్డితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు. హోసూరు, తళి, వేపనహళ్లి అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ బలాన్ని బాలకృష్ణారెడ్డి వివరించారు. ఈ మూడు అసెంబ్లీ స్థానాల్లో ఎం.జి.ఆర్., జయలలిత, పళనిస్వామి ప్రభావం కచ్చితంగా ఉన్నందున 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

వీడియో కాన్ఫరెన్సులో బాలకృష్ణారెడ్డితో మాట్లాడుతున్న మాజీ సీఎం పళనిస్వామి

ఎంపీకి కార్పొరేటర్ల విన్నపం

హోసూరు,న్యూస్‌టుడే: హోసూరు నగరపాలికెకు చెందిన ముగ్గురు మహిళా కార్పొరేటర్లు ఎంపీ గోపీనాథ్‌ను బుధవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్లు ఇంద్రాణి (కాంగ్రెస్) దేవి, డాక్టర్ లక్ష్మీ(డి.ఎం.కె.) విన్నవించారు. ఈ సందర్భంగా వీరు గోపీనాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 45 మంది కార్పొరేటర్లున్న పాలికెలో కాంగ్రెస్ నుంచి ఎన్నికైన ఏకైక ప్రతినిధి ఇంద్రాణి. సమస్యల అంశాన్ని ఎ.ఐ.సి.సి. నేతలు, కాంగ్రెసు అగ్రనేత రాహుల్‌గాంధీతో, రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు శెల్వపెరుందగైతో చర్చించి పరిష్కరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.

ఎంపీ గోపీనాథ్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న కార్పొరేటర్లు ఇంద్రాణి, దేవి, డాక్టర్ లక్ష్మీ

విద్యార్థులకు రూ.8.30 కోట్ల బ్యాంకు రుణ వితరణ

హోసూరు,న్యూస్‌టుడే: ఎం.జి.ఆర్.నగరులోని సెయింట్ పీటర్స్ వైద్య కళాశాల్లో అర్హత కలిగిన 92 మంది విద్యార్థులు తమ పైచదువులు కొనసాగించడానికి రూ.8.30 కోట్ల రుణ వితరణ పొందారు. బ్యాంకు చెక్కును ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయరు ఎస్.ఎ.సత్య చేతులు మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవరుసీస్ బ్యాంకు, ధనలక్ష్మి బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు పాల్గొన్నారు. విద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా రుణం కావాలని విద్యార్థులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి రుణ సాయం అందిస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు.

సమస్యలు తీర్చాలని నిరసన

డెంకణీకోట, న్యూస్‌టుడే: ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు బుధవారం పట్టణంలో ప్రచారోద్యమం ప్రారంభించారు. వచ్చే నెల 4న అన్ని జిల్లాల ప్రధాన నగరాల్లో ఆందోళనలు చేపడతామని తెలిపారు. అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వోద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆందోళనలో ఉప కార్యదర్శి కుబేరన్, జిల్లా ఉప కార్యదర్శి మురుగేశన్, జిల్లా అధ్యక్షుడు శక్తివేల్, గ్రామ నిర్వాహణాధికారుల సంఘ అధ్యక్షుడు బాలసుబ్రమణి, మోహన్, కదిరవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఉద్యమం చేపట్టిన ప్రభుత్వోద్యోగులు .

నాటు తుపాకుల కలకలం

డెంకణీకోట, న్యూస్‌టుడే: పట్టణ శివార్లలో తుపాకులు కలకలం రేపాయి. రహస్య సమాచారం ఆధారంగా డెంకణీకోట సీఐ శివారు ఒసళ్లి గ్రామానికి చెందిన మాదేశ్(47), ఎనిబండ గ్రామానికి చెందిన పచియప్పన్(40)లను అదుపులోకి తీసుకుని వారి ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. ఇద్దరి వద్ద నుంచి రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిందితుల నుంచి నాటు తుపాకుల స్వాధీనం

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

ప్రతిజ్ఞ చేయిస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

కేజీఎఫ్: ప్రమాణం చేయిస్తున్న శివాంశు రాజపుత్

కార్యక్రమంలో పాటిల్, రమేశ్, జలజా తదితరులు

సిబ్బందితో ప్రమాణం చేయించిన ఎస్పీ

కోలారు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేజీఎఫ్ ఛాంపియన్స్ రీఫ్‌లోని ఎస్పీ కార్యాలయంలో సిబ్బందితో ఎస్పీ శివాంశు రాజపుత్ బుధవారం ప్రమాణం చేయించారు. రాజ్యాంగ ప్రతిలోని పీఠికను చదువుతూ వారు ప్రమాణం ఆచరించారు. భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు తమ హక్కులు సాధించుకునేందుకు అవకాశం కలిగిందన్నారు. పోలీసు అధికారులు వి లక్ష్మయ్య, నాగప్ప ఖానాపుర, సురేశ్ సింగ్, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

అందరికీ న్యాయం:మంత్రి పాటిల్

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: ఉద్యోగం, రిజర్వేషన్ అంశాల్లో ప్రైవేట్ కాంట్రాక్ట్ వ్యవస్థల్లో జరుగుతున్న అన్యాయం గురించి సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని న్యాయ శాఖ మంత్రి ఎచ్.కె.పాటీల్ తెలిపారు. బుధవారం డా.మన్‌మోహన్‌సింగ్ బెంగళూరు నగర విశ్వవిద్యాలయం, డా.బి.ఆర్.అంబేడ్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.బి.రమేశ్, జి.శ్రీధర్, డా.బి.ఆర్.అంబేడ్కర్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొ.కె.జలజా, డా.రేవయ్య, రిజిస్ట్రార్లు నవీన్‌జోసెఫ్, రమేశ్ బి.కుడేనట్టి, సిండికేట్ సభ్యులు అయిషాఫర్జానా, కె.పి.పాటిల్, డా.హెచ్.కృష్ణరామ్, వి.ఎన్.శిల్పశ్రీ పాల్గొన్నారు.

పావగడలో..

పావగడ,న్యూస్‌టుడే: తాలూకా అధికారులు, దళిత సంఘ నాయకులు భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మొదట స్థానిక గురుభవన మైదానంలో బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటం ఊరేగింపు, జాతా కార్యక్రమాన్ని తహశీల్దారు వై.రవి, ఈఓ ఉత్తమ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం టోల్‌గేటులో వున్న అంబేద్కర్ విగ్రాహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మనకు అందించారని చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఇక్కడ గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ఐదు నగర పాలికెల పరిధిలో ఉన్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులతో కలిసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. వారితో ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను అందరూ కలిసి అమలు చేయాలన్నారు.

అందరికీ సమన్యాయం

బెంగళూరు(పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే: భారతీయులందరికీ సమ న్యాయం సత్వరమే జరగాలన్నదే సంవిధానం ముఖ్య లక్ష్యమని దాసరహళ్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఎస్.మునిరాజు పేర్కొన్నారు. శెట్టిహళ్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు సోమశేఖర్, నాయకులు భాస్కర్, మంజునాథ్, దక్షణమూర్తి తదితరులు పాల్గొన్నారు

తుమకూరు: పాలికె ఆవరణలో రాజ్యాంగ ప్రతులను చేతపట్టి మహానేతకు పుష్పాంజలి ఘటించిన ప్రముఖులు

వాడవాడలా ప్రతిజ్ఞలు..

తుమకూరు, న్యూస్‌టుడే: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ ముసాయిదా సమితి అధ్యక్షుడిగా రూపొందించిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ పేర్కొన్నారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చేపట్టిన భారత రాజ్యాంగ దినోత్సవంలో కేపీసీసీ ప్రధానకార్యదర్శి ఆర్.రామకృష్ణ, ప్రతి నిధి ఇబ్రహిం ఖలీద్ ఇక్బాల్ అహమ్మద్, రేవణ్ణ సిద్ధయ్య అతిక్ అహమ్మద్ రంగశామయ్య తదితరులతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఎంప్రెస్ పాఠశాల్లోని సభాంగణంలో జిల్లాధికారి శుభాకల్యాణ్, సీఈఓ ప్రభు తదితర అధికారులు అంబేడ్కర్ చిత్రపటాలకు పుష్పార్చన చేశారు. శిరలో ఎమ్మెల్యే టి.బి.జయచంద్ర నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారి సేవలను కొనియాడారు.

చిత్రదుర్గం: ఊరేగింపు నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజ్యాంగం ప్రధానం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని సంరక్షించాల్సిన అవసరం ప్రతి వ్యక్తిపై ఉందని డీఎస్ఎస్ నేత వెంకటరత్నం తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఇక్కడ రామచంద్రపురలో ఆయన కార్యకర్తలతో కలిసి డాక్టర్ అంబేడ్కర్ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు.

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: అనాదిగా వేధింపులకు గురవుతున్న మహిళలు, పీడిత వర్గాల వారికి నిజమైన స్వాతంత్ర్యం రాజ్యాంగం ద్వారానే లభించిందని.. మన రాజ్యాంగము ఆశయం కూడా ఇదేనని మాజీ మంత్రి హెచ్.ఆంజనేయ పేర్కొన్నారు. ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు పట్టణ వీధుల్లో అంబేడ్కర్ ప్రతిమ, రాజ్యాంగ పీఠిక ప్రతితో వేలాది మంది విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు.

యలహంక: పుష్పార్చన చేస్తున్న డీఎస్ఎస్ కార్యకర్తలు

పావగడ: జాతా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దారు రవి,ఈఓ ఉత్తమ్

జాలహళ్లి: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు

నగరాభివృద్ధికి పెద్దపీట

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: ఉపరితల వంతెనల కింద ఉన్న ప్రదేశాలను శుభ్రం చేసి అందంగా సిద్ధం చేయాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు అధికారులకు సూచించారు. బుధవారం ఇక్కడ ఆయన బెంగళూరు తూర్పు నగరపాలికె పరిధిలోని గుంజూరు, పణతూరు, బళగెరె, కాంరనహళ్లి, ఇబ్లూరు, కార్మాలరామ్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఇబ్లూరు కూడలి తరహాలో ఉపరితల వంతెన కింద ప్రదేశాన్ని అందంగా మార్చాలని,కార్మాలరామ్ ఉపరితల వంతెన కింద ఎల్‌అండ్‌టీ నిర్మించిన చదరంగాన్ని మిగతా వంతెనలు కింద కూడా నిర్మించాలని తెలిపారు. చదరంగం ఉండడంతో చుట్టు పక్కల ప్రజలు వచ్చి విశ్రాంతి తీసుకోవడంతో పాటు ఆట ఆడుకుంటున్నారని గుర్తు చేశారు. దీనివల్ల ప్రజలకు విశ్రాంతి ధామాతో పాటు ఆటలు ఆడుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయా ప్రదేశాల్లో చెట్లు, విద్యుత్తు స్తంభాలకు వేలాడుతున్న ఓఎఫ్‌సీ తీగలను తొలగించాలని సూచించారు. రాజకాలువల్లో పూడిక తొలగించాలని రహదారి విస్తరణ పనులు, గుంతలు పూడ్చివేత తదితర పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పాలికె కమిషనర్ డి.ఎస్.రమేశ్ తదితరులు ఉన్నారు.

ఇబ్లూరు వంతెన కింద కొనసాగుతున్న పనులు

28 నుంచి హాకీ జూనియర్ ప్రపంచకప్ షురూ!

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: తమిళనాడులో ఈనెల 28 నుంచి డిసెంబరు 10 వరకు జరగనున్న జూనియర్ ప్రపంచ కప్ పురుషుల హాకీ ట్రోఫీని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆవిష్కరించారు. విధానసౌధ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమ సందర్భంగా కర్ణాటక ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు కె.గోవిందరాజు, మాజీ అంతర్జాతీయ హాకీ క్రీడాకారులు పద్మశ్రీ పురస్కార గ్రహీత ధనరాజ్ పిళ్లై, అర్జున ప్రశస్తి విజేత డా.ఎ.బి.సుబ్బయ్య, కర్ణాటక హాకీ సంఘం కార్యదర్శి వి.ఆర్.గోపీనాథ్, ఎమ్మెల్యే తరికెరె శ్రీనివాస్, హంపనాగౌడ తదితరులు ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్నారు. తమిళనాడు మదురై, చెన్నైల్లో జరగనున్న ఈ పోటీల్లో మొత్తం 24 జట్లు పాల్గొంటున్నాయి. భారత జట్టు గ్రూపు-బిలో స్విట్జర్లాండ్, ఒమన్ జట్లతో తలపడనుంది.

ప్రపంచకప్ ట్రోఫీని ఆవిష్కరిస్తున్న సిద్ధరామయ్య, గోవిందరాజు తదితరులు

ప్రతిభకు గుర్తింపు ముదావహం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న డి సురేశ్ గౌడ, హేమలతా సతీశ్ శెట్, గణేశ్ రావు కేస్కర్, క్షమ కృష్ణలను కేంద్ర మంత్రి శోభా కరందాజ్లె సత్కరించారు. మల్లేశ్వరం 5కె రన్ ఫౌండేషన్ నాల్గో ఏడాది నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాలు విశ్రాంత ఐపీఎస్ అధికారి కస్తూరి రంగన్, ఫౌండేషన్ అధ్యక్షుడు రంగనాథ్, ఉపాధ్యక్షుడు అర్జున్, కోశాధికారి వేద నంబిలతో కలిసి పురస్కారాలను ప్రదానం చేశారు. మల్లేశ్వరంలో స్థానిక ప్రతిభను గుర్తించి 'మల్లేశ్వరం రత్న పురస్కారాలు' అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులను ఆమె అభినందించారు. క్రమం తప్పకుండా మారథాన్, వాకథాన్‌లు నిర్వహించడం, చిరువ్యాపారులకు సహకారం, ఆరోగ్య శిబిరాలు, సామాజిక జాగృతి కల్పించే కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఫౌండేషన్ ప్రతినిధులకు ఆమె పిలుపునిచ్చారు.

దోపిడీ దొంగల బీభత్సం..వృద్ధుడి దారుణ హత్య

ముళబాగిలు, న్యూస్‌టుడే: కోలారు తాలూకా సీసంద్ర గ్రామంలో వృద్ధుడి దారుణహత్యా ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వెంకటరామప్ప(70)పై దుండగులు దాడికి పాల్పడ్డారు. తలపై కర్రతో కొట్టి గొంతు కోసి చంపి సొత్తు దోచుకుని పారిపోయారు. మృతదేహంపై గన్‌పౌడర్ చల్లిన ఆనవాళ్లు ఉన్నాయి. భార్య పని ముగించుకొని ఇంటికి తిరిగి వచ్చేసరికి భర్త రక్తపు మడుగులో పడిఉండటాన్ని చూసి నిర్ఘాంతపోయింది. దుండగులు ఇంట్లో నుంచి రూ.5 లక్షల నగదు, 90 గ్రాముల బంగారు ఆభరణాలు దోచుకుపోయినట్లు ఆమె కోలారు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

దుండగుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వెంకటరామప్ప, ఇంటి వద్ద గుమిగూడిన బంధువులు, స్థానికులు

ఒకరు దుర్మరణం, మరొకరు బలవన్మరణం

ముళబాగిలు, న్యూస్‌టుడే: మాలూరులోని కోలారు రస్తాలో ఎస్ఎఫ్ స్కూల్ వద్ద మంగళవారం సాయంత్రం టెంపో ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అతణ్ని మరియప్పన్ గ్రామానికి చెందిన డ్రైవర్ నారాయణస్వామి(38)గా గుర్తించారు. మాలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. మరో ఘటనలో ముళబాగిలు తాలూకా కాంతరాజ సర్కిల్ వద్ద బాలకృష్ణ(24) అనే యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. బెంగళూరులో ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న అతను ప్రేమ విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ముళబాగిలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాల్య వివాహాలకు అడ్డుకట్ట

ముళబాగిలు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను సంపూర్ణంగా నియంత్రించేందుకు అధికారులు ప్రయత్నించాలని కలెక్టర్ ఎం.ఆర్.రవి సూచించారు. నగర శివార్లోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వివిధ శాఖల ప్రగతి పరిశీలన సభలో ఆయన మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టడానికి కిందిస్థాయిలో సాంత్వన కేంద్రాల ఏర్పాటుకు శిశు అభివృద్ధి అధికారులు కీలక పాత్ర వహించాలన్నారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణా అరికట్టడానికి అన్ని శాఖలు మరింత చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోక్సో అమలు, బాల్య వివాహాలు, వివాహేతర సంబంధాల వంటి కేసులు విషయంలో అప్రమత్తంగా మెలగాలని కోరారు. పాఠశాల, కళాశాలల్లో జాగృతి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో సీఈఓ డాక్టర్ ప్రవీణ్, ఎస్పీ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

డీసీఎంను కలిసిన ఒక్కలిగర పదాధికారులు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: ఒక్కలిగర సంఘం నూతన పదాధికారులు బుధవారం ఇక్కడ సదాశివనగరలో ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్‌ను కలిశారు. సంఘం నూతన అధ్యక్షుడు ఎల్.శ్రీనివాస్ నేతృత్వంలోని ప్రతినిధులు బృందం డీసీఎంను భేటీ అయ్యారు. సంఘం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఒక్కలిగర ప్రజల ఆర్థిక సామాజికంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలు చేయాలని డీసీఎం సూచించారు.

డీకేశివకుమార్‌ను సన్మానిస్తున్న ఒక్కలిగర సంఘం నూతన అధ్యక్షుడు ఎల్.శ్రీనివాస్ తదితరులు

నిర్మాణ కార్మికులకు పరికరాల వితరణ

కిట్ వితరణలో సోమశేఖర్ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: హెరోహళ్లిలోని తన కార్యాలయంలో కట్టడ కార్మికులకు పని పరికరాలను యశ్వంతపుర ఎమ్మెల్యే ఎస్.టి.సోమశేఖర్ వితరణ చేశారు. బుధవారం కర్ణాటక కార్మికశాఖ తరపున భవన నిర్మాణ, ఇతర కట్టడాల కార్మికులకు, కార్మిక సంఘంలో నమోదైన వారికి ఉచితంగా వీటిని అందించారు. కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు హైటెక్ సంచార వైద్య వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికశాఖ తరపున ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

సంగీత, సాహిత్యాల్లో ఆసక్తి పెంపొందాలి

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: ప్రజలు చరవాణి, టీవీల నుంచి దూరమై సంగీత, సాహిత్య రంగాల్లో ఆసక్తి పెంచుకోవాలని ప్రముఖ జానపద గాయకుడు అప్పగెరె తిమ్మరాజు తెలిపారు. శంకర మఠంలో గల కిర్లోస్కర్ లేఔట్ క్షేమాభివృద్ధి సంఘం తరపున ఏర్పాటు చేసిన 70వ కన్నడ రాజ్యోత్సవాలను అప్పగెరె తిమ్మరాజు, పాలన పక్షం మాజీ నాయకుడు ఎం.శివరాజు, ప్రిన్సిపల్ పరిమళ, సీనియర్ రంగభూమి కళాకారుడు నారాయణప్ప, సంఘం అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీధర్ శ్రీభువనేశ్వరిదేవి చిత్రపటానికి పూలు సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పగెరె తిమ్మరాజు మాట్లాడుతూ సహనం, వినయంతో గొప్ప వ్యక్తులు కాగల్గుతారన్నారు. జానపద కళను కాపాడి అభివృద్ధి చేయాలన్నారు. కన్నడ పుస్తకాలను కొని, చదివి ఆ సారాంశాన్ని సంగ్రహించి సాహిత్య కళాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకల సందర్భంగా 40 మందికి పైగా ప్రముఖులను సన్మానించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అప్పగెరెతిమ్మరాజు తదితరులు

కరాటేతో శారీరక దృఢత్వం

బెంగళూరు(జాలహళ్లి),న్యూస్‌టుడే: కరాటేతో శారీరక దృఢత్వంతో పాటు స్వీయరక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి శోభాకరంద్లాజే పేర్కొన్నారు. ఇక్కడ దాసరహళ్లి నియోజకవర్గంలో నిర్వహించిన కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన షన్‌ఫైన్ కరాటే శిక్షణ కేంద్ర క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నవయసులోనే కరాటేలో రాణిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలవుతారన్నారు.

చెత్తతో గుణపాఠం

బెంగళూరు(ఆడుగోడి),న్యూస్‌టుడే: దుకాణంలో పోగైన చెత్తనుతెచ్చి పాదచారి మార్గంలో వేసి చేతులు దులుపుకొన్నాడు ఓ యజమాని. చిర్రెత్తిన గ్రేటర్ బెంగళూరు ప్రాధికార సిబ్బంది అదే చెత్తను తెచ్చి అతని దుకాణంలోనే వేసి బుద్ధి చెప్పారు. అంతేకాకుండా సదరు దుకాణ యజమానికి జరిమానా కూడా కొసరుగా విధించారు. ఈ ఘటన హెడ్సన్ కూడలిలో చోటుచేసుకుంది. శాంతినగర పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతంలో ప్రాధికార అధికారులు పాదచారి మార్గంలోని చెట్టు మొదలులో పాడైన హెల్మెట్లు ఇతర వస్తువులను వేసినట్లు గుర్తించారు. చుట్టుపక్కల హెల్మెట్లు విక్రయించే దుకాణాన్ని గుర్తించి చెత్తను గురించి వాకబు చేశారు. దుకాణదారుడు రాత్రిళ్లు ఆచెత్తను తెచ్చి చెట్టు మొదట్లో వేసినట్లు గమనించారు. ఆచెత్తను తెచ్చి దుకాణంలో వేసి రూ.15వేలు జరిమానా కూడా విధించి అతనికి తగిన గుణపాఠం చెప్పారు. తమ దుకాణాల వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు పోగవుతున్న చెత్తను అందించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

పాలికె సిబ్బంది తెచ్చి దుకాణంలో వేసిన చెత్త

సాధకులకు ఘన సత్కారం

మండ్య, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా పురస్కారం అందుకున్న మేలుకోటె ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్థానికం సంతానరామన్, కన్నడ భాషాభివృద్ధికి శ్రమిస్తున్న బెట్టస్వామి గౌడలను స్థానిక కన్నడ సంఘాల కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. జక్కనహళ్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 అడుగుల ధ్వజస్తంభంపై కన్నడ ధ్వజాన్ని ఎగురవేసి కన్నడ భాషను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని బెట్టస్వామిగౌడ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరసిద్ధి సేవా సమితి, కన్నడ యువగెళయర బళగ, రైతు-కార్మిక హితరక్షణ వేదికె ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

రంగవల్లుల్లో రాష్ట్ర పటం, పతకాల వద్ద కన్నడ సంఘాల ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో స్కంధ షష్టి పూజలు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: బుధవారం స్కంధ షష్టి సందర్భంగా నగరంలో గల అనేక సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాల్లో ఘనంగా పూజలు, హోమాలు, అలంకారాలు అభిషేకాలు జరిగాయి. శ్రీమంజునాథ స్వామి దేవస్థానంలో ఆదిశేషుడు, శేషమహాగణపతి దేవస్థానంలో సుబ్రహ్మణ్యస్వామి, హనుమంత నగర్‌లో కొండపైగల సుబ్రమణ్యస్వామి తదితర వందల దేవాలయాలలో స్కంధుడికి క్షీరాభిషేకాలు నిర్వహించారు.

పావగడ,న్యూస్‌టుడే: తాలూకాలోని నాగలమడక గ్రామంలో వెలసిన శ్రీ అంత్య సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో షష్టి నిర్వహించారు. దాదాపు 10 వేల మంది భక్తులు పాల్గొన్న ఈ పూజలు వైభవంగా నిర్వహించారు. తహసీల్దారు వై.రవి, ఉప తహసీల్దారు పి.ఆర్.ప్రసాద్, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్య మూల విగ్రహానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ప్రాకారోత్సవాలు చేశారు. అన్న సంతర్పణ నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు నిర్వహించిన ఉత్సవంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుంచి వేల మంది భక్తులు హాజరయినట్లు ఆలయ ప్రధాన అర్చకులు బద్రీనాథ్ తెలిపారు.

శ్రీవల్లీ సేనా సమేత శ్రీ కుమారస్వామి

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

దర్శన్.. కారాగారానికే పరిమితం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో బెయిలు రద్దు కావడంతో నటుడు దర్శన్ మరో సారి కారాగారానికి వెళ్లి 100 రోజులు దాటింది. బుధవారానికి 105 రోజులు అవుతోంది. మొదట పరప్పన అగ్రహార కారాగారంలో 67 రోజులు, అక్కడి నుంచి బళ్లారి కారాగారంలో 69 రోజులు విచారణ ఖైదీగా ఉన్నారు. సర్వోన్నత న్యాయ స్థానం బెయిలు రద్దు చేయడంతో మరోసారి కారా గారానికి వెళ్లారు. ఏ సినిమాకు అయినా 70 రోజుల కన్నా ఎక్కువ కాల్‌షీట్లు ఇవ్వని దర్శన్.. ఇప్పుడు కారాగారానికే పరిమితం కావడం ఆయన అభిమానులను ఆవేదనకు గురిచేస్తోంది. డిసెం బరు 11న డెవిల్ సినిమా విడుదల నాటికి తమ అభిమాన నటునికి బెయిలు లభిస్తుందని అభిమా నులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

సందడిగా అమరేశ్వరుడి జాతర

అమరేశ్వర క్యాంపు(మాన్వి): స్థానిక అడవి అమరేశ్వరుడి 70వ కార్తికోత్సవాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. అమరేశ్వర జాతరను పుర స్కరించుకుని మఠంలో వివిధ పూజా, ధార్మిక కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. అడవి అమరే శ్వర విగ్రహానికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. సువర్ణగిరి విరక్తమఠం యద్దలదొడ్డి మహాలింగ మహాస్వామీజీ దీపం వెలిగించి కార్తికోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. అమరేశ్వరుడి మహి మను భక్తులకు విపులీకరించారు. మఠం తోంట దార్య స్వామి తదితరులు పాల్గొన్నారు. అడవి అమ రేశ్వర చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల నుంచి భక్తులు అధికంగా తరలివచ్చారు. హాజరైన భక్తు లకు నిర్వాహకులు ప్రసాదాలు పంపిణీ చేశారు.

పటిష్ఠ రాజ్యాంగమే ప్రజాస్వామ్య పునాది

మహర్షి విశ్వవిద్యాలయంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న శివానంద తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ రచించిన శక్తిమంతమైన రాజ్యాంగం అంతర్జాతీయంగా గుర్తింపునకు నోచుకుందని మహర్షి వాల్మీకి విశ్వవి ద్యాలయం (రాయచూరు) ఉపకులపతి ఆచార్య శివానంద పేర్కొన్నారు. బుధవారం వీవీ సభా భవనంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఉప కులపతి పూలమాల వేసి, ముఖ్య అధికారులతో కలసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ఆశ యాల ప్రకారం నడుచుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఉప రిజిస్ట్రార్ వెంకటేష్, మూల్యాంకనం రిజిస్ట్రార్ ఆచార్య జ్యోతి ధమ్మ ప్రకాష్, ఆర్థిక విభాగం అధికారి సుయిమీంద్ర కుల కర్ణి, విద్యార్థి సంక్షేమశాఖ అధికారిణి ఆచార్య పార్వతి, ఎన్.ఎస్.ఎస్ సంయోజనాధికారిబిరాదార్, అధ్యాపకులు భాస్కర్, లతా పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో..

బలమైన రాజ్యాంగం వల్లనే దేశంలో ప్రజా స్వామ్యం బలోపేతంగా ఉందని కేపీసీసీ ప్రధాన కార్యదర్శి కె.శాంతప్ప అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 'సంవిధాన్ బచావో దివస్'ను ఆచరించారు. అంబేడ్కర్ చిత్రపటం వద్ద నాయ కులు, కార్యకర్తలు పీఠికలోని అంశాలను చది వారు. అనంతరం శాంతప్ప ప్రసంగిస్తూ అణగా రిన వర్గాలు, పేదలు, దళితులు స్వావలంబన జీవనాన్ని కొనసాగించటానికి అంబేడ్కర్ కారణ మని తెలిపారు. కాంగ్రెస్ ప్రతినిధులు తాయన్న నాయక్, శ్రీదేవి నాయక్, శివమూర్తి, అమరేగౌడ హంచినాళ, ఆంజనేయ కురుబదొడ్డి, రాజశేఖర్ రంగా తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో..

రాజ్యాంగ హక్కులను, ప్రయోజనాలను సద్వి నియోగం చేసుకోవాలని మహర్షి విశ్వవిద్యా లయం అధ్యాపకురాలు నాగవేణి కోరారు. పీసీ పీబీ డిగ్రీ కళాశాల, ఎంపీ ప్రకాష్ పీయూసీ కళా శాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాళ్లు ఎం.జి. మారుతి, భీమరాయ రస్తాపుర, అధ్యాపకులు రేఖా బడిగేరా, సుప్రియా కులకర్ణి, తిమ్మప్ప వేది కను అలంకరించారు. నగరం అల్లం ప్రభు కాల నీలోని ప్రభుత్వ పాఠశాలలో దినోత్సవాన్ని నిర్వ హించారు. క్షేత్ర విద్యాధికారి ఈరణ్ణ కోసిగి, విద్యా సంయోజకుడు రాఘవేంద్ర, ముఖ్య గురువు శైలజాకుమారి పాల్గొన్నారు.

వాడవాడలా..సంబరాలు

మాన్వి: రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలతో నిమిత్తం లేకుండా రాజ్యాంగ దినోత్సవాన్ని వాడ వాడలా ఘనంగా ఆచరించారు. తాలూకా అధి కార యంత్రాంగాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాలు, పురపాలక సంఘాలు, పట్టణ పంచాయతీలు, ప్రభుత్వ ప్రైవేట్ శిక్షణ సంస్థలలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. లయోలా పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యా ర్థులకు ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అంబేడ్కర్ చిత్ర పటాలను పట్టణకేంద్రాల్లో ఊరేగించారు. సర్వధర్మ సేవా వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో మాజీ సైనికులు, రైతులు, సాధకులను ఘనంగా సత్క రించారు. వక్తలు ఆయా వేదికలపై మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో జడ్జీలు శివరాజ్ వి సిద్దే శ్వర, ఆనంద్ హెచ్ కణ్ణూరు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే రాజావెంకటప్పనాయక్, తహసీల్దార్లు భీమరాయ రామసంద్ర, అశోక్ పవార్, అబ్దుల్ వాహిద్, పట్టణ పంచాయతీ అధ్యక్షుడు వై.భూప నగౌడ, హనుమంత కోటె, శిక్షణ సంస్థల నిర్వా హకులు, సంఘ సంస్థల నిర్వాహకులు, అధికా రులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న శాంతప్ప

మాన్వికోర్టులో రాజ్యాంగ దినోత్సవం ఆచరణ

ప్రసంగిస్తున్న జిల్లా పాలనాధికారి నీతీష్

రాయచూరు: సామాజిక న్యాయం, సమానత పరికల్పన ఉద్దేశంతోనే అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రాశారని జిల్లా పాలనాధికారి నీతీష్ కొనియా డారు. రాజ్యాంగ ప్రాధాన్యాన్ని చాటి చెప్పేందుకు జిల్లా యంత్రాంగం బుధవారం నగరంలోని బస వేశ్వర కూడలి నుంచి రంగమందిరం వరకు జాతాను నిర్వహించింది. జాతా మధ్యలో అంబే డ్కర్ కూడలి వద్ద ఎమ్మెల్యేలు శివరాజ్ పాటిల్, బసనగౌడ దద్దల్, జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ, ఎస్పీ కుమారస్వామి, సహాయక కమి షనర్ గజానన బాళె, తహసీల్దార్ సురేష్ వర్మ, సంఘాల ప్రతినిధులు రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు.

ఘనంగా చన్నవీరేశ్వర మహోత్సవం

సిరివార,(మాన్వి): పట్టణంలోని గద్దుగె మఠం చన్నవీరేశ్వరస్వామి జాతరను పుర స్కరించుకుని చన్నవీరేశ్వరుడి ఉత్సావ మహోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వ హించారు. ఈశ్వర, గురు చన్నవీరేశ్వర స్వామివార్ల విగ్రహాలకు రుద్రాభిషేకం పూజ ఘనంగా జరిగింది. పల్లకి సేవ, పుర వంతిక సేవ, నందికోలు సేవ తదితర పూజా కార్యక్రమాలు రెండు రోజుల పాటు నిర్వహించారు. సాయంత్రం హాజరైన భక్తుల సమక్షంలో స్వామివారి ఉత్సావ మహోత్స వాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ చేశారు.

భక్తులతో కోలాహలంగా మారిన ప్రాంగణం

భక్తి,శ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి

మాన్వి,న్యూస్‌టుడే: పట్టణంలోని సుబ్రహ్మణ్యే శ్వరస్వామివారి ఆలయంతో పాటు తాలూకా లోని వివిధ క్యాంపుల్లో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారి ఆల యాలకు వచ్చి పాలు, పువ్వులు, పండ్లు సమర్పిం చుకున్నారు. స్వామివారికి పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. అర్చకుల ఆధ్వర్యంలో ఆలయాల్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి విగ్ర హాలకు విశేష అలంకరణలు నిర్వహించారు.

కనుల పండువగా కల్యాణం

మాన్వి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆరెళ్ క్యాంపు రోడ్డు వద్ద ఉన్న సుబ్ర హ్మణ్య స్వామి ఆలయంలో రాత్రి స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. రమేశ్ దంప తులు పీటలపై కూర్చుని కల్యాణం జరి పించారు. అర్చకులు సాయిప్రసాద్, శర్మల సాన్నిధ్యంలో కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి పట్ట ణానికి చెందిన భక్తులు, అనేక మంది ప్రము ఖులు హాజరై కల్యాణాన్ని వీక్షించారు. హాజ రైన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణం

ప్రధాని పర్యటన వేళ గట్టి భద్రత

ఉడుపి, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్యాత్మిక నగరి ఉడుపి పర్యటనకు అధికారులు సకల చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఆయన ఇక్కడికి విచ్చేయనున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. శ్రీకృష్ణ ఆలయ పరిసరాల్లో పోలీసు పహారా మొదలైంది. రాక పోకలకు ఆటంకం లేకుండా ఉడుపిలోని అన్ని విద్యాసంస్థలకు శుక్రవారం సెలవు ఇస్తూ జిల్లాధికారి స్వరూప ఆదేశాలు జారీ చేశారు. ప్రధాని వచ్చి వెళ్లే మార్గంలో కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని ఆమె తెలిపారు. ప్రధాని పర్యటన సమయంలో ఆలయంలో భక్తుల దర్శనాలు కూడా కొంత సమయం నిలిపి వేస్తామన్నారు. ఆలయంతో పాటు అష్ట మఠాల పరిధిలో ఇప్పటికే డ్రోన్ల వినియోగంపై నిషేధాన్ని విధించామని చెప్పారు. శుక్రవారం ఉదయం దిల్లీ నుంచి మంగళూరుకు ప్రధాని 11. 05కే చేరుకుంటారు. అక్కడి నుంచి ఉడుపికి హెలికాప్టర్‌లో 11.35కు చేరుకుంటారు. ఆయనిక్కడికి చేరుకుని కృష్ణ మఠంలో సువర్ణ ముఖమం డపాన్ని, కనకనకిండికి స్వర్ణ కవచాన్ని లోకార్పణ చేస్తారు. అనంతరం లక్ష గీతా గాయన కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు.

అంగరంగ వైభవంగా సూగూరేశ్వర రథోత్సవం

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరు తాలూకా దేవసూగురులో సూగూరేశ్వర స్వామి జాతర మహోత్సవం రమణీయంగా కొనసాగింది. బుధవారం సాయంత్రం 5 గంటలకు రథోత్సవం మొదలైంది. స్వామి వారిని రెండు గంటలు గ్రామంలో ఊరేగించారు. కర్ణాటక నుంచే కాక ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి అసంఖ్యాకంగా భక్తులు జనం తరలి వచ్చారు. రాయచూరు ఎమ్మెల్యే శివరాజ్ పాటిల్, గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్ గర్భగుడిలోని దేవుడిని దర్శించుకుని పూజలు చేయించారు. అర్చకులు కృష్ణా నది జలాలతో అభి షేకం చేశారు.పంచామృతాభిషేకం తర్వాత ఆభరణాలతో అలం కరించారు. ఏటా ఈ మాసంలో జాతర నిర్వహిస్తారు.

జాతరకు తరలివచ్చిన భక్తులు

నూతన చట్టాల అమలు వద్దు

రాయచూరు, న్యూస్‌టుడే: 'శ్రామిక వర్గా నికి వ్యతిరేకంగా ఉన్న నాలుగు చట్టాలను వెనక్కి తీసుకోవాలి. కర్ణాటకలో కొత్త చట్టా లను అమలు చేయొద్దు. బలవంతపు భూస్వా ధీన ప్రక్రియను నిలిపివేయాలని' కోరుతూ కార్మిక సంఘాల సంయుక్త సమితి, సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశాయి. ఆయా సంఘాల ప్రతిని ధులు కె.జి.వీరేశ్, ఎన్.ఎస్.వీరేశ్, శ్రీశైలరెడ్డి, హెచ్.పద్మా, కరియప్ప అచ్చోళి, అజీజ్ జాగీ ర్దార్, జిందప్ప, శ్రీనివాస కలవలదొడ్డి, డి.రంగ నాథ్ నాయకత్వంలో బుధవారం స్థానిక అంబే డ్కర్ కూడలి వద్ద ప్రదర్శన చేపట్టారు. మధ్యాహ్నం సంబంధిత అధికారికి వినతిపత్రాన్ని అందజేసి ప్రధాని, ముఖ్యమంత్రికి పంపాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను పెంచాలని, కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు చేసే పంట గరిష్ఠ మొత్తాన్ని రెట్టింపు చేయాలని, అసం ఘటిత కార్మికుల సంక్షేమం కోసం మండలిని నెల కొల్పాలని, పని వేళలను ఎనిమిది గంటలకు పరి మితం చేయాలని కోరారు.

ప్రతులను తగులబెడుతున్న సీఐటీయూ సభ్యులు

నల్ల చట్టాలు ఉపసంహరించాలి

రాయచూరు, న్యూస్‌టుడే: మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై కార్మికులకు కీడు చేసే నాలుగు నల్ల చట్టాలను జారీ చేశారని సీఐటీయూ నాయకులు ఆరోపించారు. నూతన చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వ ర్యంలో కార్మికులు బుధవారం టిప్పు సుల్తాన్ ఉద్యానవనం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కూడలి వద్ద చట్టాల ప్రతులను తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్య క్షురాలు హెచ్.పద్మ, ప్రధాన కార్యదర్శి డి. ఎస్.శరణబసవ ప్రసంగిస్తూ ముసాయిదా రూపకల్పనకు ముందు నుంచే దేశ వ్యాప్తంగా వివిధ సంఘాలు చేసిన పోరా టాలను కేంద్రం పరిగణనలోకి తీసుకోక, యూనియన్లతో చర్చలు జరపకనే ఏకపక్షంగా బిల్లును ఆమోదించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రామిక వర్గాలకు శరాఘాతం కానున్న చట్టాలను రాష్ట్రంలో అమలు చేయవద్దని సర్కా రుపై ఒత్తిడి తెచ్చారు. కోశాధికారి షబ్బీర్ జాల హళ్లి, ముఖ్యులు గిరియప్ప, షంషుద్దీన్, మహ్మద్ హనీఫ్, అన్వర్ పాషా పాల్గొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

Site for Sale 1800 sqft Akhatha, Only 150 Feet From Hosur Main Road, Near Bommanahalli Metro Station, Suitable for Hotel, Automobile Service Center, Nursing Home, Travel Office & PG More Cont: 76766 66616.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచా రించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవి ధమైన సంబంధం లేదు. ప్రకటనదా రులు సరుకుల అమ్మకం లేదా అందిం చిన సేవల విషయంలో తప్పు, ప్రకట నల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కేంద్రం తెరిచారు.. ధర మరిచారు

రాయచూరు కాటన్ మార్కెట్‌లో పత్తి

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలు తెరిచినా సరే ధర ఊపందు కోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు నిర్ణ యించిన మద్దతు ధర రూ.8110. రాయచూరు ఏపీఎంసీ కార్యాలయం బుధవారం అధీకృతంగా వెల్లడించిన వివరాల ప్రకారం.. జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా సాగు చేసే హైబ్రీడ్ పత్తి 22,734 క్వింటాళ్లను జిల్లా కేంద్రానికి సమీపంలోని హైదరా బాద్ రహదారికి దగ్గర్లోని పత్తి మార్కెట్లో విక్రయిం

ఇంకా పత్తి రైతులకు నష్టాలే

చారు. వ్యాపారులు కనిష్ఠంగా రూ.6000, గరిష్ఠంగా రూ.7450, మాదిరి ధర రూ.7110 చెల్లించారు. గరిష్ఠ ధరతో పోలిస్తే రూ.వెయ్యి తక్కువకే అమ్ము కున్నారు. అన్ లోడింగ్ ఛార్జీలు క్వింటాలుకు రూ. 300 వరకు చెల్లించాలి. వ్యాపారులు సూట్ పేరుతో క్వింటాలుకు 2 కిలోల పత్తిని ఉచితంగా తీసుకుం టారు. ఇవన్నీ పోతే రైతన్నకు మిగిలేది రూ.6600. సరకును తీసుకెళ్లలేక అన్నదాతలు నష్టానికి అమ్ము కుంటున్నారు. గిట్టుబాటు ధర లేనప్పుడు కేంద్రాల వల్ల ప్రయోజనం ఏమిటని రైతు సంఘాలు నిలదీ స్తున్నాయి.

22 వేల మంది నమోదు

జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన కేంద్రాల్లో 22 వేల మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకోగా.. ఇందులో 13,747 మంది అమ్ముకోవటానికి అనుమతి లభించింది. ప్రతి రోజూ 15 వేల క్వింటాళ్ల ఖరీదుకు అవకాశం ఉంది. కేంద్రాలు డిసెంబరు 31 వరకు పనిచేస్తాయని జిల్లా పాలనాధికారి నీతీష్ తాజాగా ప్రకటించారు. కపాస్ కిసాన్ యాప్‌లో దాఖలాలు పొందుపరిచే సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని రైతు సంఘం జిల్లా పాలనాధి కారి దృష్టికి తీసుకొచ్చింది. ఉదాహరణకు మాన్వి తాలూకా కుర్ది కేంద్రంలో స్లాట్ బుక్ చేస్తే రాయచూ రులో విక్రయించుకోవాలని సూచిస్తోందని, రాయచూ రుకు వస్తే తమ పరిధిలోనిది కాదని అంటున్నారని రైతులు వాపోతున్నారు. రైతులు ఒకేసారి నమోదు చేస్తున్నందున సమస్యకు కారణమని అధికారులు వివరణ ఇస్తున్నారు.

యాప్‌ను సులభతరం చేయాలి

కిసాన్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకునే ప్రక్రియ సుల భంగా ఉండాలి. దాఖలాల నవీకరణ క్లిష్టంగా ఉంది. పత్తిని అత్యధికంగా సాగు చేసే రాయచూరు తాలూకాలో ఒక కేంద్రాన్ని మాత్రమే ఉంది మరో మూడు అవసరం. కాటన్ మార్కెట్‌లో మోసాలను అరికట్టడానికి ఏపీఎంసీ అధికారులు చర్యలు చేపట్టాలి.

- ప్రభాకర్ పాటిల్(రైతు సంఘం జిల్లాధ్యక్షుడు)

శివమూర్తిస్వామి నిర్దోషి

పోక్సో కేసులో కోర్టు తీర్పు

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పేరొందిన చిత్రదుర్గంలోని మురుఘరాజేంద్ర బృహన్మఠం పీఠాధిపతి శివమూర్తిస్వామిపై నమోదైన పోక్సో కేసును విచారించిన చిత్రదుర్గం జిల్లా రెండో అద నపు సెషన్స్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటిం చింది. కిక్కిరిసిన కోర్టు హాలులో న్యాయమూర్తి గంగాధరప్ప చెన్నబసప్ప హదపద రిజర్వు చేసిన ఈ తీర్పు సారాంశాన్ని ప్రకటించారు. పీఠాధిపతి శివమూర్తిస్వామి, వసతి గృహం వార్డెన్ రశ్మి, మఠం పరిపాలనాధికారి పరమశివయ్యను ఈ కేసులో నిర్దోషులని తేల్చారు. వివరాలు.. మఠం ఆధ్వర్యంలో అనాథ బాలికల కోసం నిర్వహిస్తున్న వసతి గృహానికి రశ్మి వార్డెన్. అక్కడ ఆశ్రయం పొందిన ఇద్దరు బాలికలు 2022 ఆగస్టు 26న మైసూరులోని ఒడనాడి స్వచ్ఛంద సంస్థ సహకా రంతో నజరాబాద్ పోలీసు ఠాణాలో శివమూర్తి స్వామి వ్యవహారశైలిపై ఫిర్యాదు చేశారు. ఆ మరుసటి నెల ఒకటోతేదీన పోలీసులు స్వామిని అరెస్టు చేసి, అభియోగపత్రాలను దాఖలు చేశారు. హైకోర్టులో జామీను పొందిన శివమూర్తిస్వామి దావణగెరెలోని మఠానికి చెందిన ఆశ్రమంలో కాలం నెట్టుకొస్తూ, వాయిదాలకు హాజరయ్యారు.

చిత్రదుర్గం న్యాయాలయం నుంచి వెలుపలికి వస్తున్న శివమూర్తిస్వామి

అభియోగాలకు ప్రాసిక్యూషన్ సరైన సాక్ష్యాధారా లను చూపించక పోవడంతో కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

● న్యాయాలయం తీర్పు ప్రకటించాక శివ మూర్తిస్వామి విలేకరులతో మాట్లాడుతూ 'సత్యా మేవ జయతే' అంటూ ప్రతిస్పందించారు. దేశం లోని చట్టాలు, న్యాయాలపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ కేసు తీర్పు ప్రకటన కోసం ఉదయం నుంచి కోర్టు ముంగిట జనం పెద్ద సంఖ్యలో పోగయ్యారు. పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. నిందితుల తరపున సీనియర్ న్యాయవాది నాగేశ్, ప్రతాప్ జోగి తదితరులు వాదించారు.

శ్రద్ధాంజలి

కీ॥ శే॥ శ్రీ డా॥ దండమూడి రాధాకృష్ణ గారు

శ్రీ పద్మా నర్సింగ్ హోమ్, సింధనూరు

శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థల పాలక మండలి సంస్థాపక సభ్యులు, వైద్యులు, తాలూకా తెలుగు ప్రముఖులు కీ॥శే॥ శ్రీ డా॥ దండమూడి రాధాకృష్ణ గారు లేనిలోటు తీర్చలేనిది. మానవసేవే మాధవసేవగా వైద్య సేవలందించి, ప్రజా వైద్యునిగా కీర్తి పొందిన మీరు వ్యవసాయ, సాంస్కృతిక, విద్యారంగాల్లో తెలుగువారి ఐఖ్యతను ఇనుమడింపజేశారు. మీ వంటి పెద్దల మార్గదర్శనంతో వెలసిన శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థ చదువుల నిలయంగా విలసిల్లుతూ నేడు తాలూకాకు ప్రతిష్ఠగా 'సైనిక్ స్కూల్'గా ఎదిగింది. ఈ సంస్థ సంస్థాపక సభ్యులుగా మీరు అందించిన సేవలు మరువలేనివి. నేడు మీరు మా చెంత లేకున్నా... మీ ఆదర్శభావాలు పదిలంగా ఉంటాయి. మీ పవిత్రాత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి లభించాలని కోరుకుంటూ.. అంజలి ఘటిస్తున్నాం.

సంస్థ పాలకమండలి

బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు

శ్రీ కృష్ణదేవరాయ విద్యాసంస్థ (రి)

శ్రీకృష్ణదేవరాయ స్కూల్ CBSE & కాలేజ్

శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్

హొసళ్లిక్యాంపు, (E.J), సింధనూరు.

ప్రియాంక్ ఆధ్వర్యంలో ప్రతిన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నుంచి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ రాజ్యాంగ చైతన్య యాత్రను ప్రతి గ్రామ పంచాయతీలో చేపడుతున్నట్లు ఆశాఖ మంత్రి ప్రియాంక్‌ఖర్గే ప్రకటించారు. బెంగళూరు వికాససౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రాజ్యాంగ చైతన్య యాత్ర అభియాన్‌ను ఆయన ప్రారం భించారు. అధికారులు, ఉద్యోగుల చేత ఆయన రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. స్వాతంత్ర్యం, సమానత, సంబంధాలు, దాతృత్వం, న్యాయం, గౌరవం తదితర వాటిపై అభియాన్ ద్వారా గ్రామీణ ప్రజలను చైతన్యవం తులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని 5,884 గ్రామ పంచా యతీల్లో అధికారులు కొనసాగిస్తారని వివరించారు. శాంతి, ఆర్థికాభివృద్ధి సమాజంలో ప్రధానమన్నారు. అలాంటి సమా జంలోనే ప్రజలు తమ హక్కులు తెలుసుకునే అవకాశం కలు గుతుందన్నారు. అభివృద్ధి సాధనలో కర్ణాటక ముందంజలో ఉంటుందన్నారు. అధికారులతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళా కార్యకర్తలు, నరేగా కార్మికులు, అంగన్‌వా డీలు, ఆశా సిబ్బంది పాల్గొంటారని వివరించారు. కార్యక్ర మంలో శిగ్గావి ఎమ్మెల్యే యాసీర్ అహ్మద్‌ఖాన్, రాష్ట్రఅభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఉమామహదేవన్, ఆ శాఖ కార్యదర్శులు సమీర్‌శుక్లా, రందీప్, కమిషనర్ డాక్టర్ అరుంధతి చంద్రశే ఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి ప్రియాంక్‌ఖర్గే

పాపం.. చిన్నారి తల్లి

వంచించిన వ్యక్తిపై కేసు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆమె.. పదో తరగతి చదువుతున్న విద్యార్థిని. కొందరి వంచనల బారినపడి నిలువునా మోస పోయింది. ఫలితంగా.. కొప్పళ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక మగబిడ్డకు జన్మనిచ్చింది. కుకనూరులోని వసతిగృహంలో ఉంటున్న ఆమెకు పురిటి నొప్పులు రావడంతో తక్షణమే ఆసుపత్రికి తరలించారు. ఆమె గర్భవతి అయ్యేందుకు కారకుడైన ఒక వ్యక్తిని అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశా మని కొప్పళ జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ అర సిద్ధి తెలిపారు. ఆ వ్యక్తికి సహకరించారనే అనుమానంతో మొత్తం ఆరుగురి పాత్రపై దర్యాప్తు చేస్తున్నారని సమాచారం.

సేవలందిస్తూ.. చేతివాటం

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : తిన్నింటికే వాసాలు లెక్కపెట్టిన చందంగా నగరంలో చోరీ చోటుచేసుకుంది. కేర్‌టేకర్‌గా సేవలు అందిస్తున్న ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఆరోపణలపై సోనియా (26) అనే యువతిని కోణనకుంటె ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.8 లక్షల విలువైన ఆభరణాలను బుధవారం జప్తు చేసుకున్నారు. మైలసంద్ర సమీపంలోని బేగూరుకు చెందిన ఆమె రాజీ అయ్యర్ అనే మహిళ నివాసంలో ఒక వృద్ధురాలిని చూసు కునేందుకు నియమితులయ్యారు. సమయం దొరికినప్పుడల్లా చిన్న ఆభరణాలను దొంగి లించేదని తేలింది. రాజీ అయ్యర్ ఫిర్యాదుతో దర్యాప్తు పూర్తి చేసిన కోణనకుంటె ఠాణా పోలీసులు నిందితురాలిని అరెస్టు చేశారు.

వారంలో రాజకీయాలు కొలిక్కి..

బెళగావి, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఒక వారంలో వివరాలు అందరికీ తెలుస్తాయని హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్ వ్యాఖ్యానిం చారు. ఆయన బెళగావిలో విలేకరులతో బుధ వారం మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని చెప్పారు. బెళగావిలో డిసెంబరు ఎనిమిది నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశా లకు కల్పించవలసిన భద్రతకు సంబంధించి అధి కారులతో సమావేశమయ్యానని చెప్పారు. దళిత నాయకుడిగా, పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని కొందరు సామాజిక మాధ్య మాలలో ప్రచారం చేస్తున్న విషయం తన వరకు వచ్చిందన్నారు. వారికి ధన్యవాదాలు చెప్పడం మినహా తానేం చేయలేనని పేర్కొన్నారు.

న్యాయపోరాటం కొనసాగింపు..

మైసూరు, న్యూస్‌టుడే : పోక్సో కేసులో మురుఘా మఠాధిపతి నిర్దోషి అని న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తమకు అసంతృప్తి కలిగించిందని మైసూరులోని ఒడనాడి సంస్థ వ్యవస్థాపకుడు స్టాన్లీ వ్యాఖ్యానించారు. తాము శ్రమతో పలు దాఖలాలు అందించినా.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నిరాశ కలిగించిందన్నారు. పోలీసుల దర్యాప్తులో పలు లోపాలు ఉన్నాయని పెదవి విరిచారు. అధికారులు ఒకే రోజు 90 మంది బాలల విచారణ, కౌన్సెలింగ్ పూర్తి చేశారని గుర్తు చేశారు. తీర్పును ప్రశ్నిస్తూ తాము న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1623.40	1630.24
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,453	3,287
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,239	6,968
నీటి నిల్వ (టి.ఎం.సి)	71.389	94.971

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

శ్రద్ధాంజలి

కీ॥ శే॥ శ్రీ డా॥ దండమూడి రాధాకృష్ణ గారు

సింధనూరు

జననం: 21-08-1944

మరణం: 15-11-2025

మానవసేవే మాధవ సేవగా భావించి అంకిత భావంతో సుదీర్ఘకాలం వైద్య సేవలందించి సింధనూరు ప్రజలకు ప్రజావైద్యునిగా జనం హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారు. కుటుంబ ఉన్నతికి సదాకాలం శ్రమించి మమ్మల్ని ప్రయోజకుల్ని చేశారు. మీరు లేని లోటు తీర్చలేనిది. మా హృదయాల్లో మీ స్థానం ఎల్లప్పుడూ పదిలం.. మీ పవిత్ర ఆత్మకు శాంతి లభించాలని భగవంతున్ని కోరుకుంటూ... అశ్రునయనాలతో అంజలి ఘటిస్తున్నాం...

భార్య: **శ్రీమతి శిరోమణి**

కుమారుడు: డా॥ దండమూడి సుధీర్
కోడలు: డా॥ నాగమణి
అవినాశ్ & అఖిల్,
సింధనూరు

కుమార్తె: సునీత
అల్లుడు: మాదాల రమేష్, ఇంజనీర్
దివ్య & ఇషిక
హైదరాబాద్

కుమార్తె: డా॥ సుజాత
అల్లుడు: డా॥ శ్రీనివాస్
మేఘనాథ్
హైదరాబాద్

మరియు సమస్త కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 27-11-2025 గురువారం మధ్యాహ్నం 12 గం॥లకు IMA మెడికల్ హాల్, శ్రీపురం జంక్షన్ నందు జరుపబడును గాన తెలియచేయడమైనది.

శ్రీ పద్మా నర్సింగ్ హోమ్, సింధనూరు
మెటర్నిటీ & ఆర్థోకేర్ సెంటర్

(c) eenadu

నేడు అసెంబ్లీలో రాష్ట్రపతి ప్రసంగం

● ప్రారంభం కానున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ శీతాకాల సమావేశాలు గురువారం (27) నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు సభలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో గవర్నర్ కంభంపాటి హరిబాబు కూడా పాల్గొంటారు. ఈసారి సభ 29 రోజులు (డిసెంబరు 31 వరకు) కొలువు దీరనుంది. శుక్రవారం (28న) ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి 2025-26 సంవత్సరానికి అదనపు బడ్జెట్ పద్దులు సమర్పించనున్నారు. డిసెంబరు 10న వ్యయ మంజూరీ బిల్లులు ఆమోదం పొందే అవకాశం ఉంది. మరోవైపు మోహన్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రస్తావించడానికి విపక్షాలు బిజద, కాంగ్రెస్ సిద్ధమయ్యాయి. నువాపడ అసెంబ్లీ ఉప ఎన్నికలో తిరుగులేని ఆధిక్యతతో భాజపా విజయం సాధించిన నేపథ్యంలో విపక్షాలను ధీటుగా ఎదుర్కోవడానికి అధికార పక్షం సన్నద్ధమైంది.

నవీన్ వస్తారా?

విపక్షనేత సభా కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఉపనేత ప్రసన్న ఆచార్య, చీఫ్ విప్ ప్రమీలా మల్లిక్, ఇతర సీనియర్ నేతలు తర్వాత పాల్గొంటున్నారు. సభకు రావడం లేదని విమర్శలు ఎదుర్కొంటున్న నవీన్ ఈసారి తన బాధ్యత నిర్వహిస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా ఉంది. అసెంబ్లీలో ప్రధాన విపక్షాన్ని దాటి కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. సంఖ్యాబలం 14 అయినా తమదే ప్రజల పక్షం అంటున్న కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తామంటున్నారు.

రామచంద్ర

'ఉప ఎన్నిక' ప్రధానాస్త్రం

నువాపడ ఉప ఎన్నికలో భాజపా దుర్వినియోగానికి పాల్పడిందని, ఓట్ల చోరీ, ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని అసెంబ్లీ వెలుపల ఆరోపించిన విపక్షాలు సభలో ఈ అంశం లేవనెత్తాలన్న ధ్యేయంతో ఉన్నాయి. బ్రహ్మపురలో న్యాయవాది పితబాస పండా హత్య, జైళ్ల నుంచి ఖైదీల పరారీ, ఉద్యోగాల భర్తీలో రాత, మౌఖిక పరీక్షల్లో అవినీతి, అక్రమాలు, ఎస్సై రాత పరీక్షల కోసం చేతులు మారిన సొమ్ము, మహిళలపై తరచూ అత్యాచారాలు, క్షీణించిన శాంతిభద్రతలను ప్రస్తావించనున్నాయి. ఇసుక ఈ-వేలం రద్దు చేసి ఈ-లాటరీకి గేట్లు తెరవడాన్ని విపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలు ధాన్యం విక్రయించడానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సక్రమంగా జరగలేదని, లోపాలు జరిగాయని ఆరోపిస్తున్న బిజద నేతలు ఈ అంశాన్ని లేవనెత్తనున్నారు.

ఈసారి సమావేశాలు చరిత్రాత్మకం

ఈసారి అసెంబ్లీ సమావేశాలు చరిత్రలో నిలిచిపోనున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము తొలిసారిగా సభా కార్యక్రమాల్లో గురువారం సాయంత్రం 4.30 గంటలకు సభ్యులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గతంలో తొమ్మిదేళ్ల అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించిన ద్రౌపదీముర్ము రాష్ట్రపతి హోదాలో రావడం అద్భుత ఘటన అని భాజపా పెద్దలంటున్నారు.

ద్రౌపదీ ముర్ము

శాసనసభ భవనం

హరిబాబు

మోహన్ చరణ్

మంచి పనులు జరిగాయి

17 నెలల డబుల్ ఇంజిన్ పాలనలో మోహన్ సర్కార్ విజయాలెన్నో సాధించిందని, అభివృద్ధి పనులు పుంజుకోగా ఒడిశాలో విపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయంటున్న భాజపా పెద్దలు తిప్పికొట్టడానికి సిద్ధంగా ఉన్నామని పునరుద్ఘాటిస్తున్నారు. దీంతో శీతాకాల సమావేశాలు వాడివేడిగా ఉంటాయని పరిశీలకులు అంటున్నారు.

కార్యక్రమాలకు సహకరించండి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ శీతాకాల సమావేశాలు రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమంతో ముడిపడి ఉన్నందున సభ్యులంతా సహకరించాలని సభాపతి సురమాపాడి కోరారు. బుధవారం అసెంబ్లీ భవనంలోని అతిథి గృహంలో ఆమె అఖిలపక్ష సమావేశం చేపట్టారు. కార్యక్రమంలో సీఎం మోహన్‌చరణ్ మాఝి, ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, బిజద చీఫ్‌విప్ ప్రమీలా మల్లిక్, కాంగ్రెస్ సభాపక్షం నేత రామచంద్రకడం తదితర నాయకులు పాల్గొన్నారు. గురువారం (27) నుంచి సభ కొలువుదీరనుండగా పాలకపక్షంతో సమానంగా తమకూ మాట్లాడేందుకు సమయం కేటాయించాలని విపక్ష నేతలు కోరారు. సభలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని, వాయిదా తీర్మానాలు, శూన్యగంట, బిల్లులపై జరిగే చర్చల్లో అందరికీ అవకాశం ఉంటుందని సభాపతి చెప్పారు. సభ గౌరవం పెంచేలా హుందాగా మెలగాలని కోరారు.

అఖిలపక్ష సమావేశంలో సురమాపాఢి, పాలక, విపక్షాల నేతలు

అసెంబ్లీకి గట్టి బందోబస్తు

శాసనసభ సమావేశాల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు చేపట్టింది. గురువారం (27) రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రానుండగా అసెంబ్లీ ఆవరణలో 55 ప్లటూన్ల బలగాలను నియమిస్తున్నారు. డిసెంబరు 31 వరకు కార్యకలాపాలు కొనసాగనుండగా 35 ప్లటూన్లతో మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా చెప్పారు. బుధవారం పోలీసు ఉన్నతాధికారులతో అసెంబ్లీ ఆవరణలో భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ... నిరంతరం 250 మంది అధికారుల పర్యవేక్షణ ఉంటుందని, కొందరు సివిల్ దుస్తుల్లో తిరుగుతూ నిఘా ఉంచుతారన్నారు. శాసనసభకు చేరువగా ఆందోళనలు, ఉద్యమాలు నిషేధించామన్నారు. ఆత్మాహుతి ప్రయత్నాలు చేసే వారిపైనా నిఘా ఉంటుందన్నారు.

విలక్షణం భారత రాజ్యాంగం

● గవర్నరు హరిబాబు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం విలక్షణమని, దేశ అఖండత, సమగ్రతకు స్ఫూర్తిగా నిలుస్తున్నట్లు గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ అందరూ రాజ్యాంగ విలువలు, ఆదర్శాలు పాటించాలని, స్వచ్ఛంగా మెలగాలని కోరారు. రాజ్యాంగ రూపకర్త బి.ఆర్.అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. రాజ్‌భవన్ అధికారులు, సిబ్బందితో రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు.

రాజ్‌భవన్ అధికారులు, సిబ్బందితో ప్రమాణం చేయిస్తున్న హరిబాబు

ప్రణమిల్లిన ముఖ్యమంత్రి మోహన్‌చరణ్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం శాసనసభ భవనంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్‌మాఝి, ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, సభాపతి సురమాపాఢి, మంత్రులు తదితర సీనియర్ సభ్యులు రాజ్యాంగ ప్రతులు చదివారు. దీనికి ముందుగా సీఎం రాజ్యాంగ గ్రంథానికి, రూపకర్త బి.ఆర్.అంబేడ్కర్‌లకు ప్రణమిల్లారు.

ప్రతులు చదువుతున్న సభాపతి సురమా, సీఎం మోహన్, ఉపముఖ్యమంత్రి తదితరులు

ఐస్‌క్రీం ఇచ్చి ముగ్గురు చిన్నారులపై అత్యాచారం

● ఠాణాలో ఫిర్యాదు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా కలిమెల సమితిలో ముగ్గురు చిన్నారులకు ఐస్ క్రీం ఇచ్చి వాళ్లపై అత్యాచారం చేసినట్లు ఠాణాలో చిన్నారుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే. . కలిమెల సమితిలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తన ఇంటి సమీపంలో ఉన్న ముగ్గురు చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో ఐస్ క్రీం ఇస్తానని చెప్పి పిలిచాడు. ముగ్గురిని తన ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడి చేయడంతోపాటు ఈ విషయంపై ఇంట్లో ఎవరికి చెప్పొద్దని చిన్నారులను బెదిరించాడు. చిన్నారులు ఈ ఘటనపై కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు మంగళవారం ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ చిన్నారుల వయసు 9 సంవత్సరాలు లోపల ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది.

పట్టుతప్పితే ప్రమాదం.. పట్టించుకోని ప్రభుత్వం

మల్కాన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి స్వాభిమాన్ ప్రాంతంలో స్థానికులు సంవత్సరాలుగా కర్రల వంతెనపై రాకపోకలు చేస్తున్నారు. ఇలాంటి దృశ్యం చిత్రకొండ సమితి రలెగెడ పంచాయతీ కోంటగుడ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ గ్రామంలో 30 కుటుంబాలు ఉంటున్నారు. వాళ్ల సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఈ గ్రామంలో అంగన్‌వాడీ, పాఠశాల లేకపోవడంతో గర్భిణులు, చిన్నారులు ఈ కర్రల వంతెనపైనే రాకపోకలు చేస్తున్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైతే అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితిలో జీవిస్తున్నారు. ఇప్పటికైనా తమని పట్టించుకోవాలని, ఈ నదిపై వంతెన నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మల్కాన్‌గిరి

రాష్ట్రంపై 'సెన్యార్' ప్రభావం ఉండదు: ఐఎండీ

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో మలక్కా వద్ద కొనసాగుతున్న వాయుగుండం బుధవారం తుపానుగా మారిందని, దీనికి 'సెన్యార్'గా నామకరణం చేసినట్లు గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. దక్షిణ అండమాన్ వద్ద మరో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది 24 గంటల్లో వాయుగుండంగా మారి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి సరిహద్దు తీరానికి చేరువయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రెండు విపత్తుల ప్రభావం రాష్ట్రంపై ఉండదని, వాతావరణంలో మరో వారం రోజుల వరకు ఎలాంటి మార్పులుండవన్నారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతాయని, మళ్లీ చలి పెరుగుతుందని చెప్పారు. కొంధమాల్ జిల్లా జి.ఉదయగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రత 8.6 డిగ్రీలుగా నమోదు కాగా, రవుర్కెలాలో 10.1గా ఉందన్నారు. మిగతా కేంద్రాల్లో 11 నుంచి 19 డిగ్రీలుగా నమోదైందన్నారు.

రూ.4,353 కోట్ల విలువైన ప్రాజెక్టులకు పచ్చజెండా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా అధ్యక్షతన మంగళవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఏకగవాక్ష సంఘం (సింగిల్ విండో) సమావేశం జరిగింది. రూ.4,353 కోట్ల వ్యయంతో కూడిన 20 ప్రాజెక్టులు 11 జిల్లాల్లో నిర్మాణానికి అనుమతులిచ్చారు. అనుగుల్, ఢెంకనాల్, జగత్సింగ్‌పూర్, జాజ్‌పూర్, ఝార్సుగుడ, కేంఝర్, ఖుర్దా, కొరాపుట్, పూరీ, సంబల్‌పూర్, సుందరగఢ్ జిల్లాల్లో ఎల్ఈడీ బల్బుల తయారీ, నక్షత్రాల హోటళ్లు, రసాయన, బిస్కట్, ప్లాస్టిక్ తదితర మధ్యతరహా నిర్మాణాలు జరుగుతాయి. 7,815 మందికి ఉపాధి అవకాశాలుంటాయని సమావేశానంతరం పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హేమంత్‌శర్మ విలేకర్లకు చెప్పారు.

ఏకగవాక్ష సంఘం సమావేశం

సాయి ఇంటర్నేషనల్ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులతో సీఎం మోహన్, శుభాంశు శుక్లా

అంతరిక్షంపై పరిశోధనలు చేయండి: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఖగోళం వింతల సమాహారమని, అంతరిక్షంపై పరిశోధనలు చేయడానికి ఇప్పుడు అవకాశాలు పుష్కలమని, ప్రధాని నరేంద్రమోదీ ఈ దిశగా ప్రోత్సహిస్తున్నారని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లోని సాయి ఇంటర్నేషనల్ పాఠశాలలో అంతరిక్ష పరిశోధనకు సంబంధించి శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్పేస్‌కు వెళ్లొచ్చిన శుభాంశు శుక్లా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. సాయంత్రం ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొని అంతరిక్ష పరిశోధనలు చేసేవారికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో బృంద చిత్రం తీయించుకున్నారు.

2040 నాటికి మనం చంద్రుని వద్దకు..

చంద్రుని వద్దకు వెళ్లడానికి ముమ్మర సన్నాహాలు జరుగుతున్నాయని, 2040 నాటికి ఆశయం నెరవేరుతుందని స్పేస్ సెంటర్‌కి వెళ్లి వచ్చిన శుభాంశు శుక్లా చెప్పారు. బుధవారం భువనేశ్వర్‌లోని సోవా విద్యాలయంలో ఆయన మాట్లాడారు. అంతరిక్షంలో తాను గడిపిన రోజులు, అనుభవాలు విపులంగా వివరించారు. ప్రస్తుతం గగన్‌యాన్ ప్రాజెక్టు సన్నాహాలు జరుగుతున్నాయని, అంతరిక్ష పరిశోధనా రంగంలో భారత్ అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతోందని, యువత ఈ దిశగా ముందంజ వేయాలని శుభాంశు శుక్లా చెప్పారు.

వృక్షం.. ఆధ్యాత్మిక బంధం

ఒకచోట తొలగించి మరో చోట నాటిన వైనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లాలోని సుప్రసిద్ధ శక్తిపీఠాల్లో మొహురి కాళువ ఒకటి. మొహురి రాజవంశీయుల ఆరాధ్య దైవమైన మొహురి కాళువ పీఠం పరిసరాలు శీతాకాలంలో వన భోజనాలతో వచ్చే సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఈ శక్తి పీఠం అభివృద్ధికి మందిరం నిర్వహణ కమిటీ నడుం బిగించింది. మందిరం ఆవరణలో దశాబ్దాలుగా పూజలందుకుంటున్న సుమారు ముప్పై అడుగుల ఎత్తయిన భారీ చెట్టు విస్తరణ పనులకు అడ్డంకిగా మారింది. భక్తుల మనోభావాలతో ముడిపడిన చెట్టును నరకకుండా, దాన్ని సురక్షితంగా మరో చోటకు తరలించడంపై కమిటీ దృష్టిపెట్టింది. కమిటీ ప్రతినిధులు ప్రమోద్ కుమార్ జెనా, హరికృష్ణ కొరియా పచ్చదనం కోసం ఉద్యమిస్తున్న బ్రహ్మపుర సబుజ వాహిని ప్రతినిధులతో ఈ విషయమై మాట్లాడారు. దీంతో బుధవారం కమిటీ ప్రతినిధుల సహకారంతో సబుజ వాహిని అధ్యక్షుడు శిబరామ్ పాణిగ్రహి నాయకత్వంలో ప్రతినిధులు భారీ యంత్రాలతో చెట్టును కూకటి వేళ్లతో పెకిలించి, దాన్ని సుమారు వంద మీటర్ల దూరంలో అయిదు అడుగులకుపైగా తవ్విన భారీ గోతిలో పాతి పూజలు చేశారు. గతంలో పలుమార్లు ఇలా నాటిన చెట్లు చాలావరకు చిగురించాయని, ఈ భారీ చెట్టు కూడా బతుకుతుందన్న ఆశాభావంతో ఉన్నామని శిబరామ్ మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

వేళ్లతో సురక్షితంగా పెకిలించిన చెట్టును యంత్రంతో తరలిస్తూ..

మరో చోట సురక్షితంగా పాతుతున్న ప్రతినిధులు

గుండె చికిత్సలకు ముంబయికి 30 మంది చిన్నారులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ్' (ఆర్‌బీఎస్‌కే) కింద గంజాం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 30 మంది చిన్నారులు గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించారు. వీరికి ముంబయిలోని ఎస్ఆర్‌సీసీ ఆసుపత్రిలో చికిత్సలు చేయించేందుకు జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌వో) కార్యాలయం అధికారులు ఏర్పాట్లు చేశారు. బాలలతోపాటు వారి కుటుంబ సభ్యుల్ని అధికారులు మంగళవారం రైల్లో ముంబయికి తరలించారు. వారి వెంట నలుగురు ఆయుష్ వైద్యులు, చిన్నారుల కుటుంబ సభ్యులు కూడా వెళ్లారని సీడీఎం, పీహెచ్‌వో కార్యాలయ అధికారులు రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

ముంబయి బయలుదేరిన బాలలు, వారి కుటుంబ సభ్యులు, ఆయుష్ వైద్యులు

మహనీయుల విగ్రహాలకు పూలమాలలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా బుధవారం 'జాతీయ రాజ్యాంగ దినోత్సవాలు' బ్రహ్మపురలో జరిగాయి. గంజాం జిల్లా కాంగ్రెస్ కమిటీ (తూర్పు) ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని కాపాడాలంటూ పాదయాత్రలు జరుపుతూ నగరంలో వివిధ ప్రాంతాల్లోని స్వాతంత్ర్య యోధులు, ఇతర మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. డీసీసీ (తూర్పు) అధ్యక్షుడు రశ్మిరంజన్ పట్నాయక్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ త్రినాథ బెహర, ఇతర నాయకులు బనజా పండా, సుభాషిణి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు జడ్జిలు ఇతరులు పాల్గొన్నారు.

టౌన్ హాలు కూడలిలోని నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసిన డీసీసీ (తూర్పు) నాయకులు, ఇతరులు

మహిళా సమస్యల పరిష్కారానికి చర్యలు

బ్రహ్మపురలో మహిళా కమిషన్ క్యాంపు కోర్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్రహ్మపురలో క్యాంపు కోర్టు నిర్వహించారు. బ్రహ్మపుర సబ్‌కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో కమిషన్ అధ్యక్షురాలు శోభన మహంతి పాల్గొన్నారు. కమిషన్ సభ్యురాలు ముక్తా సాహు, కౌన్సిలర్లు బందనా మహంతి, ప్రియదర్శిని ఆచార్య, సబ్‌కలెక్టరు బాధ్యతల్లో ఉన్న అదనపు సబ్‌కలెక్టరు రీనాకుమారి నాయక్, బ్రహ్మపుర పోలీసు జిల్లా అదనపు ఎస్పీ కైలాస్‌చంద్ర బురుదా పాల్గొన్నారు. గంజాం, గజపతి జిల్లాలకు చెందిన 35 కేసులకు సంబంధించి ఫిర్యాదుదారులు హాజరు కావాల్సి ఉండగా, 25 కేసుల ఫిర్యాదుదారులు హాజరయ్యారని కమిషన్ మధ్యాహ్నం ఒక ప్రకటనలో తెలిపింది. వీటిలో నాలుగు కేసుల్ని సామరస్యంగా పరిష్కరించామని, రెండు కేసుల్ని ఎస్పీకి రిఫర్ చేశామని, మరో మూడు కేసుల్ని సంరక్షణ అధికారి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ)కు రిఫర్ చేసినట్లు కమిషన్ ఆ ప్రకటనలో పేర్కొంది.

న్యాయం చేయండి

'నా చిన్న కొడుకు నా స్థిర, చరాస్తుల్ని ఆక్రమించి వేధిస్తున్నాడు. నాకు న్యాయం చేయండి' అని గంజాం జిల్లా జగన్నాథప్రసాద్ ఠాణా పరిధిలోని చికిలి గ్రామానికి చెందిన **సుభాషిణి ప్రధాన్** (62) అనే వృద్ధురాలు వేడుకుంది. కమిషన్ క్యాంపు కోర్టుకు పెద్ద కొడుకు పితబాస ప్రధాన్‌తో కలిసి వచ్చిన ఆమె కమిషన్ అధ్యక్షురాలు ముందు కన్నీరుమున్నీరుగా విలపించింది. తనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలని, అందరికీ పెళ్లిళ్లు జరిగాయని తెలిపింది. తన భర్త బిజయ కుమార్ ప్రధాన్ పదేళ్ల కిందట మృతిచెందారని పేర్కొంది. కొన్నేళ్లుగా చిన్న కొడుకు సుశాంత ప్రధాన్ ఆస్తుల్ని ఆక్రమించాడని, ప్రశ్నిస్తే శారీరకంగా హింసిస్తున్నాడని, దీనిపై న్యాయం చేయాల్సిన జగన్నాథప్రసాద్ ఠాణా పోలీసులు కూడా తనను వేధిస్తున్నారని వృద్ధురాలు సుభాషిణి కమిషన్‌కు విన్నవించింది.

క్యాంపు కోర్టులో ఫిర్యాదులు వింటున్న మహిళా కమిషన్ అధ్యక్షురాలు, ఇతర ప్రతినిధులు

తల్లి శ్రాద్ధకర్మలకు వెళ్తూ.. ప్రమాదానికి గురైన అన్నదమ్ములు

● తమ్ముడి దుర్మరణం... అన్నయ్యకు తీవ్ర గాయాలు

ఘటనా స్థలంలో అన్నదమ్ములు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: తల్లి శ్రాద్ధకర్మలకు ద్విచక్ర వాహనంపై సొంతూరు వెళుతున్న అన్నదమ్ములు మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. క్షణాల్లోనే తమ్ముడు మిటు మహరణా మృతిచెందగా, అన్నయ్య అరుణ్ మహరణా చికిత్స పొందుతున్నాడు. గంజాం జిల్లా దిగపోహండి సమితిలోని సహదేవ్ టికరపడా గ్రామానికి చెందిన మిటు దుబాయ్‌లో పని చేస్తున్నాడు. అన్నయ్య అరుణ్ కుకుడాఖండి సమితిలో లంజియా సమితిలోని బాలకృష్ణపూర్ గ్రామంలో నివాసముంటున్నాడు. వీరి తల్లి ఇటీవల మృతిచెందింది. దీంతో బుధవారం గ్రామంలో ఆమె శ్రాద్ధకర్మలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మంగళవారం రాత్రి అన్నదమ్ములు బాలకృష్ణపూర్ నుంచి సొంతూరు సహదేవ్ టికరపడకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. దిగపోహండి ఠాణా పరిధిలో దిగపోహండి-రాయగడ 326వ నెంబరు జాతీయ రహదారిపై మౌళాభంజ సమీపాన సాతొభవుణి మందిరం ప్రాంతంలో వీరి ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఓ మినీ సరకు వాహనం బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న అన్నదమ్ములు తుళ్లి రోడ్డుపై పడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుల్ని దిగపోహండి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అప్పటికే తమ్ముడు మిటు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తీవ్రంగా గాయపడిన అరుణ్‌కు ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. దిగపోహండి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని మిటు మృతదేహానికి బుధవారం ఆసుపత్రిలో పరీక్ష జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రమాదానికి గురైన రెండు వాహనాల్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దుర్ఘటన అనంతరం మినీ సరకు వాహనం చోదకుడు పరారయ్యాడు.

(c) eenadu

వంద కిలోమీటర్ల సైక్లింగ్ రోడ్‌రేస్ విజేత స్వస్తి సింగ్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని బికనీర్‌లో ఈ నెల 23వ తేదీన జరిగిన మహిళా ఎలైట్ 100 కిలోమీటర్ల సైక్లింగ్ రోడ్‌రేస్ పోటీలో ఒడిశాకు చెందిన స్వస్తి సింగ్ విజేతగా నిలిచింది. బికనీర్ వద్ద నౌరంగ్‌దేశర్ నుంచి దేస్‌నోఖ్ వరకు నిర్వహించిన రోడ్ రేస్‌లో ఆమె ఈ దూరాన్ని మూడుగంటల రెండు నిమిషాల వ్యవధిలో చేరుకుని మొదటిస్థానంలో నిలిచింది. ఆమెకు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతోపాటు రూ.1.25 లక్షల నగదు పురస్కారం అందజేశారు.

బహుమతితో స్వస్తి సింగ్

కరాటే పోటీల్లో లోమాకు కాంస్యం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: జపాన్‌లోని టోక్యోలో ఈ నెల 24న జరిగిన 25వ బధిర (డెఫ్) క్రీడాకారుల కరాటే పోటీల్లో ఒడిశాకు చెందిన క్రీడాకారిణి లోమా స్వయిన్ పతకం గెలుచుకుంది. పోటీల్లో నిర్వహించిన 50 కిలోల మహిళా కేటగిరీలో కుమితె అంశంలో ఉక్రెయిన్, బ్రెజిల్ క్రీడాకారిణులతో తలపడిన ఆమె తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఉత్కళ కరాటే స్కూల్ (భువనేశ్వర్) వ్యవస్థాపకుడు, కోచ్ హరి ప్రసాద్ పట్నాయక్ ఆ వివరాలను బుధవారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

కాంస్య పతకంతో లోమా స్వయిన్

జాతీయ బ్యాడ్మింటన్‌లో తన్వికి కాంస్యం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ 48వ అంతర్‌రాష్ట్ర, అంతర జోనల్, జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఒడిశాకు చెందిన క్రీడాకారిణులు తన్విపత్రి కాంస్య పతకం గెలుచుకోగా, విశాఖ టొప్పో జోడి రన్నర్‌గా నిలిచింది. పోటీల్లో నిర్వహించిన అండర్-19 బాలికల సింగిల్స్ మ్యాచులో తన్వి తృతీయ స్థానంలో నిలవగా డబుల్స్ మ్యాచులో ద్వితీయస్థానం పొందిన విశాఖ టొప్పో, తన్వి జోడి ఆయా పతకాలు కైవసం చేసుకున్నారు.

కాంస్య పతకంతో తన్విపత్రి

రూపం విదేశీ... సంప్రదాయం స్వదేశీ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: తాను రూపంలో విదేశీయురాలయినా మన సంప్రదాయాన్ని గౌరవించి హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్న సంఘటన పర్లాఖెముండిలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఒకటో వార్డులోని సుభాష్‌నగర్‌కు చెందిన రాజీవ్ మీసాల్, యూరోప్‌లోని స్లోవేకియా ప్రాంతానికి చెందిన ఏనా బుధవారం పట్టణ శివారులో ఉన్న రామలింగేశ్వర ఆలయంలో హిందూ సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకున్నారు. యూరోప్‌లోని స్లోవేకియా ప్రాంతానికి చెందిన ఏనా సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. రాజీవ్ ఆ ప్రాంతంలోనే పనిచేస్తుండేవాడు. ఇద్దరికీ పరిచయం ఏర్పడగా వారి పరిచయం ప్రేమగా మారింది. ఏనాకు హిందూ సంప్రదాయాలు, అలవాట్లు నచ్చడంతో వివాహం చేసుకునేందుకు అంగీకరించింది. దీంతో సప్తసముద్రాలు దాటి పట్టణానికి చేరుకుంది. 13 ఏళ్ల ప్రేమ చివరకు తల్లిదండ్రుల సమక్షంలో పెళ్లిగా మారింది.

మండపంపై రాజీవ్, ఏనా దంపతులు

మజ్జిగౌరి ఆలయంలో పూజల వివరాలు

ఉదయం 5 గంటలకు తొలిపూజ ధూప దీప నివేదన, హారతి. 5:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అమ్మవారి సర్వ దర్శనం. 12:30 నుంచి 1:30 వరకూ మహా నైవేద్యం ఆలయం మూత. 1:30 నుంచి రాత్రి 9:00 గంటల వరకు సర్వ దర్శనం. సాయంత్రం 6:30 గంటలకు సంధ్యాహారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

వేడుకగా రాజ్యాంగ దినోత్సవం

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. పాఠశాలలు, కార్యాలయాల్లో రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. – న్యూస్‌టుడే బృందం

సిమిలిగుడలో పాల్గొన్న విద్యార్థులు

రాయగడ, గుణుపురం: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పర్లాఖెముండిలో అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏడీఎం మునీంద్రా

కొరాపుట్: ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కలెక్టర్ భక్తబంధు జనార్దన్

సందడిగా అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి బ్రాహ్మణ సీతాపురం గ్రామంలో ఓఎస్ఏపీ థర్డ్ బెటాలియన్ క్యాంపు కార్యాలయం ఆవరణలో నిర్మించిన శ్రీశ్రీ మాత సతభవుణి దుర్గామాత మందిర ప్రారంభోత్సవాలు బుధవారంతో ముగిశాయి. బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల్లో ఊరేగింపు కార్యక్రమం చేపట్టిన అనంతరం మందిరంలో ప్రతిష్ఠించారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

ఆలయ ప్రాంగణంలో భక్తులు

మూడు బొగ్గు క్షేత్రాల వేలం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర బొగ్గు శాఖ బుధవారం ఝార్ఖండ్‌లో 2, ఒడిశాలో 1 బొగ్గు క్షేత్రాన్ని వేలం ప్రక్రియ పూర్తి చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీని ద్వారా రూ.4,620.69 కోట్ల ఆదాయం సమకూరుతుంది. 66,248 మందికి ఉపాధి అవకాశం కలుగుతుంది. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ అత్యధిక బిడ్ వేసి ఝార్ఖండ్‌లోని పిర్‌పైంతి బరహత్, ధులియా, ఒడిశాలోని మందాకిని-బి సొంతం చేసుకుంది.

వరల్డ్ హెరిటేజ్ వీక్ పాలన

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో వరల్డ్ హెరిటేజ్ వారోత్సవం ఘనంగా సాగుతోంది. ఇందులో భాగంగా ఖరగ్‌పూర్, సంత్రాగాచి, బారీపదా రైల్వేస్టేషన్లను అలంకరించారు. ఆకట్టుకునే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

రైల్వే మ్యూజియం

చెత్త నియంత్రణపై అవగాహన

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ అధికారులు సుదూర ప్యాసింజర్ రైళ్లలో అత్యంత పరిశుభ్రత పాటించేలా పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ సిబ్బందికి అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

అసత్య ఆరోపణలు తగవు

రాయగడ, న్యూస్‌టుడే: కొరాపుట్ పార్లమెంట్ సభ్యుడు సప్తగిరి ఉలక స్థానిక భాజపా ప్రతినిధులపై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకర్ ఉలక అన్నారు. మంగళవారం జరిగిన జిల్లా పరిషత్తు సమావేశంలో ఉలక మాట్లాడుతూ భాజపా నాయకులు అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. ప్రభుత్వ సమావేశంలో పాల్గొని రాజకీయ సభలా ఆరోపణలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బసంత్ ఉలక, కాళీరామ్ మాఝి పాల్గొన్నారు.

వేదికపై బసంత్, శివశంకర్, కాళీరామ్

జిల్లా రక్తదాతల సంఘం అత్యవసర సమావేశం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా రక్తదాతల సంఘం సర్వసభ్య సమావేశం దమన్‌జోడిలో సాయి మందిరంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. బ్లడ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఒడిశా శాఖ అధ్యక్షులు నరేష్ చంద్ర సాహు అధ్యక్షతన జిల్లా సహాధ్యక్షులు విజయ్‌కుమార్ సాహు, కార్యదర్శి స్నిగ్ధరాణి మిశ్ర, సలహాదారు అజయ్ కుమార్ సాహు, సహాయక కార్యదర్శి ప్రదీప్‌కుమార్ త్రిపాఠి పాల్గొన్నారు. జిల్లాలో తాజా పరిస్థితుల్లో రక్తం కొరత లేకుండా చూడాలని, రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తీర్మానించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆరోగ్య సూత్రాలపై చైతన్య కార్యక్రమం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ హాల్ టౌన్‌షిప్‌కు చెందిన వీఎస్ విద్యాలయాల్లో బుధవారం ఆరోగ్య సూత్రాలపై చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. హాల్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సువాసిని ప్రధాన్ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై చైతన్యం కలిగించారు. వ్యాధులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

బాల్య వివాహాల్లేని జిల్లాగా మార్చడమే లక్ష్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండిలోని ఐటీడీఏ సమావేశ భవనంలో బుధవారం ఏక్తా, జీయూసీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జిల్లాను బాల్య వివాహాల్లేని జిల్లాగా మార్చేందుకు 100 రోజుల అవగాహన సమావేశం నిర్వహించారు. శిశు సంరక్షణ అధికారి అరుణ్‌కుమార్ త్రిపాఠి మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ సహకరించాలని కోరారు. బాల కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు అశ్విన్‌కుమార్ మహాపాత్ర, ఏఎస్ఐ గిరిజ పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శిశు సంరక్షణ అధికారి అరుణ్‌కుమార్ త్రిపాఠి

దశమంత్‌పూర్ సమితిలో కలెక్టర్ పర్యటన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ సబ్ డివిజన్ పరిధిలోని దశమంత్‌పూర్ సమితిలో పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ బుధవారం పర్యటించారు. సమితిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించారు. గిల్లిగుమ్మలో పంచాయతీ స్థాయి ఫెడరేషన్ కార్యాలయానికి వెళ్లి దాని పనితీరు పరిశీలించారు. మెగా వాటర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వీటితో పాటు పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. జిల్లా పరిషత్తు కార్యనిర్వాహక అధికారి వేణుధర్ సబర్ పాల్గొన్నారు.

మెగా వాటర్ ప్రాజెక్ట్ వివరాలు పరిశీలిస్తున్న పాలనాధికారి మనోజ్

రామేశ్వరి నందోకు అవార్డు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'అటల్ స్మృతి కమిటీ' ఆధ్వర్యంలో కటక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో భారత దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ స్మారకంగా 'అటల్ ఫెస్ట్-2025', 'అటల్ ఒడిశా ఐకాన్ అవార్డుల' ప్రదానోత్సవాలు ఇటీవల జరిగాయి. ఈ వేడుకల్లో కేంద్ర ఆదివాసీ వ్యవహారాల మంత్రి జోయల్ ఓరం, రాష్ట్ర న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, ఇతర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. వేడుకల్లో ఒడిశా కళలు, సాహిత్యం, సంప్రదాయాలు, వ్యాపారం, సామాజిక సేవ, విద్య, పాత్రికేయ తదితర రంగాల్లో విశేష సేవలందించిన వారికి అటల్ ఒడిశా ఐకాన్ అవార్డులు అందజేశారు.

మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రామేశ్వరి నందో

కార్మికుల చట్టాలపై అవగాహన

పాల్గొన్న ఒప్పంద కార్మికులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడిలోని నాల్కో కర్మాగారంలో కార్మిక చట్టాలపై బుధవారం అవగాహన శిబిరం నిర్వహించారు. శిబిరంలో వందమందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని సార్వత్రిక సామాజిక భద్రత, చట్టబద్ధమైన కనీస వేతనాలు, మెరుగైన ఆరోగ్యం, భద్రతా చర్యలు వంటి కీలక నిబంధనలపై అవగాహన పెంచుకున్నారు. టిట్లాగఢ్‌కు చెందిన కార్మిక అధికారి డాక్టర్ బాబులి నాయక్, కర్మాగారం హెచ్‌ఆర్‌డీ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకే సర్గిపులో

రాయగడ, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకే సర్గిపులో కార్యక్రమం నిర్వహించారని గుణుపురం ఎమ్మెల్యే సత్యజిత్ గొమాంగో అన్నారు. మంగళవారం గుణుపురం ఏకలవ్య ఆదర్శ విద్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సర్గిపులో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రిన్సిపల్ అనంత త్రిపాఠి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆశిమామా పద్మపూర్ సమితి అధ్యక్షురాలు మణిమాల సబర్ తదితరులు ప్రసంగించారు.

వేదికపై త్రిపాఠి, ఆశిమా, గొమాంగో తదితరులు

భయపెడుతున్న భల్లూకాల సంచారం

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్రా సమితిలో పలుచోట్ల ఎలుగుల సంచారం ప్రజలను భయపెట్టిస్తోంది. అటవీశాఖ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రజలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అటవీ శాఖాధికారి దేవేంద్ర నాయక్ మాట్లాడుతూ.. బాలిసాహి, బడేయిసాహి, జగన్నాథ్ కాలనీ, నువాగూడ ప్రాంతాల్లో అధికంగా భల్లూకాలు సంచరిస్తున్నాయని, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రధాన రహదారిపై తిరుగుతున్న ఎలుగుబంటి

ఆకట్టుకున్న బాల విజ్ఞాన ప్రదర్శన

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక కేంద్రీయ విద్యాలయంలో బాల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు స్థానికులను ఆకట్టుకున్నాయి. విద్యాలయ ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.దాస్ విద్యార్థులను అభినందించారు. ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు అమితంగా ఆకట్టుకున్నట్లు తెలిపారు.

ప్రదర్శనలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.దాస్

జిల్లాస్థాయి వరి సేకరణ కమిటీ సమావేశం

సమావేశంలో పాల్గొన్న పాలనాధికారి, ఇతర అధికారులు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లాస్థాయి వరి సేకరణ కమిటీ సమావేశం పాలనాధికారి సోమేశ్ కుమార్ ఉపాధ్యాయ అధ్యక్షతన డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని చర్చించారు. వచ్చే డిసెంబర్ 17 నుంచి మల్కాన్‌గిరి జిల్లాలో 67 మండీలు ప్రారంభిస్తామని కలెక్టర్ చెప్పారు. అధికారులు లింగరాజ్ బెహర తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల నుంచి తరగతి గదులకు విముక్తి

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఆక్రమణలకు గురైన ఒడిశా మైనింగ్ ఆదర్శ విద్యాలయంలో ఉన్న మూడు తరగతి గదులను బుధవారం తహసీల్దార్ సబ్యసాచి జెన్నా నేతృత్వంలో తెరిచారు. గదుల్లో ఉన్న సామగ్రిని బయటకు తీసి గదులను ప్రారంభించారు. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫుల్‌బాడ్ ప్రాంతంలో రెండేళ్ల కిందట కళింగ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం బాధ్యతలను ఒక గుత్త సంస్థకు అప్పగించారు. ఆ తరువాత కళింగ మోడల్ స్కూల్ ఓఎంఏవీగా మార్చారు. 2023 అక్టోబరులో నిర్మాణం పూర్తికాగా బిల్లులు పూర్తిగా ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్ మూడు గదులకు తాళాలు వేశాడు. స్కూల్ తరఫున చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు స్నేహమయి టక్రి ఇటీవల సబ్ కలెక్టర్ సస్యరెడ్డికి ఫిర్యాదు చేయగా, ఆమె ఆదేశాల మేరకు తహసీల్దార్, ఐఐసీ గదులను తెరిచారు.

గదిని ఖాళీ చేయిస్తున్న తహసీల్దారు, ఐఐసీ తదితరులు

కార్మిక కోడ్‌లను ఉపసంహరించాలి

బ్రహ్మపుర నగరం, పర్లాఖెముండి, రాయగడ, న్యూస్‌టుడే: దేశంలో అమల్లోకి వచ్చిన నాలుగు కార్మిక కోడ్‌ల వల్ల కార్మిక సంఘాల ఏర్పాటు, కనీస వేతనం, సమ్మె, సామాజిక భద్రత, మహిళా కార్మికుల భద్రత తదితరాలు ప్రశ్నార్థకంగా మారుతాయని వివిధ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఆవేదన వ్యక్తం చేశాయి. ● కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులకు అమలుచేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం పర్లాఖెముండిలో వామపక్షాలు ర్యాలీ చేపట్టాయి. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పలు డిమాండ్లతో రాష్ట్రపతి పేరిట రాసిన వినతి పత్రాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్, రెవెన్యూ ఏడీఎం మునీంద్రకు అందజేశారు. ● కార్మికుల స్వేచ్ఛను హరించే చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ కార్మిక సంఘాలు ఆందోళన చేపట్టాయి. బుధవారం యునైటెడ్ కిసాన్ మోర్చా, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గుణుపురం బస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

పర్లాఖెముండి: కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు

రాయగడ: ఆందోళనలో పాల్గొన్న కార్మికులు, నాయకులు

బ్రహ్మపుర నగరం: కొత్త బస్టాండు సమీపంలో కేంద్ర కార్మిక సంఘాలు, మోర్చా ప్రతినిధులు

ఉత్కళ దీపిక అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గాయకుడు అభినవ్‌సింగ్ భార్య ఉత్కళ దీపికను కటక్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. 2025 ఫిబ్రవరి 9న బెంగళూరులోని ఒక అపార్ట్‌మెంట్‌లో అభినవ్ విషం తాగి ఆత్మహత్య చేసుకోగా, కటక్ లాల్‌బాగ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన భార్యను కస్టడీలోకి తీసుకున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

సీనియర్ న్యాయవాది కన్నుమూత

జయపురం, న్యూస్‌టుడే: కొట్పాడ్ న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు ప్రకాష్‌చంద్రరథ్(73) మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ జయపురం ఉషా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి కొట్పాడ్ సమితి మొదట అధ్యక్షుడిగా ప్రజలకు సేవలు అందించారు.

ప్రకాష్‌చంద్రరథ్

సిమిలిగుడలో మినీ మారథాన్

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పురపాలక సంస్థ ఆధ్వర్యంలో పరబ్ వేడుకలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా బుధవారం మినీ మారథాన్ కార్యక్రమాన్ని అధ్యక్షులు రాజేంద్ర కుమార్ పాత్ర్ ప్రారంభించారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంఘ సేవకులు అధికారులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు ఈ కార్యక్రమం ప్రారంభించారు.

అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృత్యువాత

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కాశీపూర్ సమితి తొలజొరి పంచాయతీ తొలియాతి గ్రామంలో రహదారిపై వెళుతున్న యువకుడ్ని మోటార్ సైకిల్ ఢీకొనడంతో బుధవారం ఉదయం ఉమాశంకర్(28) అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు మృతదేహాన్ని రహదారిపై ఉంచి ఆందోళన చేశారు. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడ్ని అదుపులోకి తీసుకొని నష్ట పరిహారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కారు బోల్తా.. వ్యక్తి దుర్మరణం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా పోడియ సమితి కోతగుడ సమీపంలో కారు బోల్తాపడి ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం మల్కాన్‌గిరి నుంచి ముగ్గురు యువకులు పోడియా గ్రామం బజారుకు వెళ్లారు. అక్కడ నుంచి తిరిగి వస్తున్న సమయంలో కోతగుడ గ్రామం సమీపం ఓ మలుపు దగ్గర కారు అదుపు తప్పి దగ్గరలో ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడింది. పోడియా అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని వారిని స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అమరేశ్ దేవ్ మండంగి(24) అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

నదిలో మహిళ మృతదేహం లభ్యం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నదిలో మహిళ మృతదేహాన్ని నవరంగపూర్ జిల్లా కొసగుముడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐఐసీ ఉమేష్ చంద్రనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. సదరు సమితి సానయాంబడ పంచాయతీ గుండారిగూడ గ్రామంలో ఉన్న ఇంద్రావతి నదిలో బుధవారం ఉదయం మహిళ మృతదేహాన్ని గుర్తించి సర్పంచి నవఘన్‌పూజారి పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఉమ్మర్‌కోట్ సబ్‌డివిజనల్ ఆసుపత్రి శవాల గదిలో భద్రపరిచారు. 96 గంటల్లో మృతురాలి బంధువులు రాకపోతే శాఖ తరఫున అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యం: బాలుడి మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బౌద్ధ్ జిల్లా బీరమహరాజపూర్ ప్రాథమిక ఆసుపత్రిలో సత్యనారాయణ మల్లిక్ అనే బాలుడు అనారోగ్యంతో చేరాడు. వాంతులు చేసుకుంటున్న ఆయనకు వైద్యులు సకాలంలో చికిత్స చేయకపోవడంతో మంగళవారం మృతిచెందినట్లు ఆయన తండ్రి రామ్‌మల్లిక్ చెప్పారు. దీనిపై ఆసుపత్రి వర్గాలు ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

వ్యసన విముక్తి కేంద్రంలో యువకుడి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా నిమ్మఖండి ఠాణా పరిధిలోని ఓ ప్రైవేటు వ్యసన విముక్తి (డ్రగ్-డీ అడిక్షన్) కేంద్రంలో మిలన్ నాయక్ (25) అనే యువకుడు మృతిచెందాడు. ఈ ఘటనపై ఆయన తల్లి సాయిబాని నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేంద్రం నిర్వాహకుడు అశ్విని కుమార్ పాత్ర్ (29), ఆయన సహాయకుడు అన్నుమాన్ చౌధురి (27)లను అరెస్టు చేసి మంగళవారం న్యాయస్థానానికి తరలించామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. శాస్త్రీయ బృందంతో చేపట్టిన దర్యాప్తులో కేంద్రంలో మత్తుకు బానిసైన మిలన్ ఇటీవల అతిగా ప్రవర్తించడంతో నిందితులు ఆయన కాళ్లు, చేతులు కట్టి, లాఠీతో మెడ మీద గట్టిగా నొక్కిపెట్టి ఉంచడంతో మిలన్ మృతి చెందినట్లు తేలిందని పేర్కొన్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

నాటుబాంబుతో దాడి

బ్రహ్మపుర గుసానినువాగాం ఠాణా పరిధిలోని అడువా వీధికి చెందిన సిపున్ పండా (23) అనే యువకుడిపై మంగళవారం ఉదయం స్థానిక డెప్పో వీధి కూడలిలో ద్విచక్ర వాహనంపై వచ్చిన కొందరు యువకులు నాటుబాంబుతో దాడి చేసినా త్రుటిలో తప్పించుకున్నాడు. అంతకుముందు దాడికి పాల్పడిన యువకులు నెహ్రూనగర్‌లో సిపున్‌ను అటకాయించి హత్య చేస్తామని బెదిరించారు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించారు. నిందితుల నుంచి ఒక ఇనుప పంచ్, నల్లటి ముసుగులు, కేబుల్ వైర్, ఓ ద్విచక్ర వాహనం తదితరాలు స్వాధీనం చేసుకున్నామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

జూద శిబిరంపై దాడి

గంజాం జిల్లా ధారాకోట ఠాణా పరిధిలోని ఓ ప్రాంతంలో సాగుతున్న జూద శిబిరంపై మంగళవారం పోలీసులు దాడి చేశారు. ఐదుగురిని పట్టుకుని, వారి నుంచి రూ.12,300ల నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, చరవాణులు తదితరాలు స్వాధీనం చేసుకున్నట్లు గంజాం ఎస్పీ కార్యాలయం అధికారులు రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: దంపతులు గొడవపడి భార్య కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన మల్కాన్‌గిరి పట్టణం తామిల్ క్యాంపు కూడలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణానికి చెందిన నరేంద్ర కచిం, భార్య మాధురి కచింలకు మంగళవారం రాత్రి గొడవ జరిగింది. వాదన పెరగడంతో భార్య కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. నరేంద్ర ఆపడానికి ప్రయత్నించగా ఆయన చేతులు కాలిపోయాయి. వెంటనే స్థానికులు మంటలు ఆపి ఇద్దరిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో మాధురి సుమారు 70 శాతం కాలిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి కొంచెం కుదుట పడినట్లు వైద్యులు చెప్పారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని మల్కాన్‌గిరి ఠాణా అధికారి రిగాన్ కిండో తెలిపారు.

ఇద్దరికి గాయాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా కేసియాడి నియోజకవర్గంలోని కాలాబనీ జాతీయ రహదారి వద్ద మంగళవారం ఒక ఆయిల్ ట్యాంకర్, ట్రక్కు ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు గాయపడగా పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించారు.

హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్ పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) ఆధ్వర్యంలో నగరంలోని వివిధ చోట్ల జరుగుతున్న ఎంపీ క్రీడోత్సవాల్లో సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీపడుతున్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో హ్యాండ్‌బాల్‌లో పదమూడు జట్ల బాలబాలికలు, ఫుట్‌బాల్‌లో పది జట్ల బాలురు పోటాపోటీగా తలపడుతున్నారు. బీఈఎంసీ ఉపకమిషనర్లు కల్యాణి సంఘమిత్ర, ఆశీర్వాద్ పరిడా, గంజాం జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం, జీడీఏఎల ప్రతినిధులు ఆయా మ్యాచులు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య పూజలు

రాయగడ, ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం కస్తూరినగర్ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో ఉదయం క్షీరాభిషేకం, విశేష పూజలు జరిగాయి. ● ఖరగ్‌పూర్ పట్టణంలో శ్రీవేంకటేశ్వర ఆలయాల్లో, కొత్త కోళీ శ్రీ కోదండ రామలింగేశ్వర ఆలయం, నింపురా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, ఇతర ఆలయాల్లో పూజలు జరిగాయి.

(c) eenadu

45 ఇళ్లు.. 30 మంది ప్రభుత్వ ఉద్యోగులు

జిల్లాకే ఆదర్శంగా పాలనాయుడుపేట గ్రామం

పాలనాయుడుపేట గ్రామం

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

సంతబొమ్మాళి మండలంలోని పాలనాయుడుపేట రెండంటే రెండు వీధులున్న ఓ చిన్న కుగ్రామం. ఏ పోటీ పరీక్ష ఫలితాలు విడుదలైనా ఈ ఊరు పేరు వినిపిస్తుంది. ఇటీవల ఇద్దరు యువకులు పోలీసు, ఉపాధ్యాయ కొలువులు సాధించారు. 60 ఏళ్ల కిందట ఏర్పడ్డ ఈ ఊరిలో చాలా ఏళ్ల వరకు చదువుకున్న వారే లేరు. వ్యవసాయం, ఉప్పు గల్లీలు, పశుపోషణ చేస్తూ జీవనం సాగించేవారు. 1982లో పాల రామారావు అనే వ్యక్తి మొదటిగా ఎయిర్‌ఫోర్స్‌లో కొలువు సాధించారు. దీంతో గ్రామస్థులకు సర్కారీ కొలువులపై గురి కుదిరింది.

విద్యతో మార్పు.. స్థానికంగా మౌలిక సదుపాయాలు లేకపోయినా పిల్లలకు చదువు ముఖ్యమని గ్రామస్థులు గుర్తించారు. దీంతో గ్రామానికి 2 కి.మీ.దూరంలో ఉన్న నౌపడ మండల పరిషత్తు ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో ఒక తరం వారు చదువు నేర్చుకున్నారు. అనంతరం గ్రామానికి సమీపంలో జగన్నాథపురంలో ప్రాథమిక ఆదర్శ పాఠశాల ఏర్పాటు చేయడంతో పిల్లలను అక్కడ చేర్పించారు. యువత తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, అహర్నిశలు శ్రమించారు. ఫలితంగా 45 ఇళ్లలో 30 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. పోలీసు, శాస్త్రవేత్త, సచివాలయం, పంచాయతీరాజ్, ఆర్మీ, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ రంగంతో పాటు ప్రైవేటు విభాగాల్లో మరి కొంతమంది పని చేస్తున్నారు. 'గ్రామాభివృద్ధే ధ్యేయంగా కొలువులు సాధించిన వారంతా రూ.లక్షలతో సామాజిక భవనం నిర్మాణం చేపట్టారు. ఏటా వినాయక, అయ్యప్పస్వామి పూజలు, జాతరలు ఐకమత్యంతో చేపడుతున్నాం.' అని గ్రామ పెద్దలు నీలాపు అప్పలస్వామి, పిన్నింటి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థికి అభినందన: పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బిల్లకుర్తి నవీన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపాడు. రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం సాధించిన సందర్భంగా బుధవారం విద్యార్థిని హెచ్.ఎం., ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

డిసెంబరు 1 నుంచి గుండిచా దర్శనం

గోపాలపూర్, న్యూస్‌టుడే: భక్తుల నిరీక్షణ ఫలించనుంది. డిసెంబరు 1 నుంచి పూరీలోని చారిత్రక గుండిచా ఆలయం తెరుచుకోనుంది. భక్తులు జగన్నాథుని జన్మ క్షేత్రాన్ని మళ్లీ దర్శించుకోగలుగుతారు. ఆరేళ్లుగా ఇది మూతబడి ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాలంలో పురావస్తు శాఖ (ఏఎస్‌ఐ) అధికారులు మరమ్మతులు చేయించారు. శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులు గుండిచా సందర్శించగలుగుతారని, రూ.10లు టిక్కెట్టు నిర్ణయించామని, దివ్యాంగులకు ఉచిత ప్రవేశం కల్పిస్తామని చెప్పారు.

ఆహ్లాదం.. స్వర్గధామం

● రూ.30 లక్షలతో అభివృద్ధి

స్వర్గధామం వద్ద కొలువైన శివుడి విగ్రహం

ఉద్దానం జీడి, కొబ్బరి తోటల మధ్య ఆహ్లాదకరంగా ఉన్న వజ్రపుకొత్తూరు మండలం అమలపాడు గ్రామంలో సైనికులు.. ప్రవాసాంధ్రులతోపాటు కొబ్బరి, జీడి పంటలపై ఆధారపడిన రైతులే అందరూ. వారు అభివృద్ధి చెందడమే కాదు.. ఆఖరి మజిలీని మైమరపించే రీతిలో ఆహ్లాదానికి చిరునామాగా మార్చి స్వర్గధామాన్ని పార్కుగా తీర్చిదిద్దారు. దీనికి ఊరంతా ఏకమయ్యారు. ముందుగా గ్రామ సింహ ద్వార నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో మిగిలిన సొమ్ముతో సుమారు రూ.30 లక్షలకు పైగా ఖర్చుచేసి 40 సెంట్లలో విస్తరించిన శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టి, మొక్కలు నాటారు. దీంతోపాటు 15 అడుగుల శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మరో వైపు ప్రధాన రహదారి చెంతనే విశ్రాంతి మండపం, దహనవాటిక నిర్మించారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వైభవంగా అంబలం పూజ

పూండి బస్టాండ్‌లో కెల్లి బాలస్వామి సన్నిధిలో గురుస్వాములు రమణ, నారాయణమూర్తి నేతృత్వంలో అయ్యప్ప అంబలం పూజ వైభవంగా నిర్వహించారు. అరటి కర్రలతో అంబలం ఏర్పాటు చేసి పూలతో అలంకరించారు. 18 మెట్లకు పడి వెలిగించి అభిషేకాలు, భజనలు చేశారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

కంచిలి గ్రామీణం: చిన్నశ్రీరాంపురంలో నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో 13 విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో బుధవారం అష్టలక్ష్ముల తోపాటు మిగిలిన విగ్రహాలను పురోహితులు శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు.

అక్కడ అబ్బాయి పుడితే పోలీసు అయిపోయినట్లే..!

శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకార గ్రామాల్లోకి వెళ్లి పోలీసు అని పిలిస్తే ఇప్పటికీ చాలా మంది పలుకుతారు. గంగపుత్రులు కులదైవమైన పోలేరమ్మపై నమ్మకంతో అబ్బాయి పుడితే పోలీసు అని, ఆడపిల్ల పుడితే పోలమ్మ అని పేర్లు పెడతారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఈ ఆనవాయితీని నేటికీ కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పథకాలు, ఓటర్ల జాబితాలు చూస్తే అధికారులు తికమకపడుతుంటారు. రణస్థలం మండలంలోని మత్స్యకార గ్రామం కొవ్వాడ, చినకొవ్వాడ గ్రామాల్లో 5 వేల మంది జనాభా ఉంటే.. వారిలో పోలీసు అన్న పేరున్నవాళ్లే 300 నుంచి 400 మంది ఉంటారు. కొన్ని కుటుంబాల్లోని ఆధార్, రేషన్ కార్డులు చూస్తే కుమారుడు పోలీసైతే.. తండ్రి పేరు కూడా అదే ఉంటుంది. కాలం మారుతున్న కొద్దీ యువత వారి పిల్లలకు ఆధునిక పేర్లు పెడుతున్నారు. అయినప్పటికీ ముందు పోలీసు, పోలమ్మ అని నామకరణం చేసి తర్వాత నచ్చిన పేర్లతో పిలుచుకుంటూ.. రికార్డుల్లో అవే నమోదు చేయిస్తున్నారు. - న్యూస్‌టుడే, రణస్థలం

ఎరువుల దుకాణం సీజ్: పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలోని కార్గిల్ కూడలి వద్ద ఉన్న శ్రీసాయి రైతు డిపోను సీజ్ చేస్తున్నట్లు సాలూరు వ్యవసాయశాఖ ఏడీ జి.సత్యవతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. శ్రీసాయి రైతు డిపోలో లైసెన్స్ తప్ప ఎటువంటి రికార్డులు చూపలేని కారణంగా విక్రయాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. ఇతర స్టాకు రిజిస్టర్లు, బోర్డులో ఎరువుల రేట్లు సక్రమంగా చూపకపోవడంతో చర్యలు తీసుకున్నామన్నారు. పాలకొండ వ్యవసాయశాఖ ఏడీ రత్నకుమారి ఉన్నారు.

అక్రమానికి వెదురు లేదు..!

– న్యూస్‌టుడే, సోంపేట

మహేంద్రగిరుల నుంచి వెదురు అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. గతంలో వన సంరక్షణ సమితుల ఆధ్వర్యంలో పెంచిన వనాలు క్రమేపీ కనుమరుగవుతున్నాయి. దళారులు గిరిజనులతో చెట్లు కొట్టించి కోరిన చోటుకు కర్రలు రప్పిస్తున్నారు. అక్రమార్కులు వారికి కూలి మాత్రమే ఇచ్చి పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్నారు. బహిరంగంగానే దందా సాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

కొర్లాం తోటల్లో నిల్వ ఉంచిన కర్రలు

మహేంద్రగిరుల నుంచి అక్రమ రవాణా

● కంచిలి మండలం అంపురం, మకరాంపురం, బలియాపుట్టుగ, సోంపేట మండలం బేసిరామచంద్రపురం, కొర్లాం, పాలవలస, మందస మండలం కొత్తపల్లి, బి.మదనాపురం, బాలిగాం, పలాస మండలం రామకృష్ణాపురం, కొబ్బరిపుర సమీపంలోని జాతీయ రహదారి కూడలి ప్రాంతాల్లో కర్రలు నిల్వ చేసి గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు.

విధ్వంసం ఇక్కడే..

● జిల్లాలో 10 వేల ఎకరాల్లో వెదురు వనాలున్నాయి. అంచనా. ఇక్కడ సహజ సిద్ధంగా పెరిగే రకాలు ఎక్కువ. ఒడిశా సరిహద్దు గ్రామం నుంచే ఆ రాష్ట్రం, జిల్లా పరిధిలో నరికేసిన చెట్లను అక్రమంగా తరలిస్తున్నారు.

● కంచిలి మండలం సువాగడ, రేజాడేపురం, క్రాంతినగర్, సుంకిలి, సోంపేట మండలం బాతుపురం, రామకృష్ణాపురం, ఎంజీపురం, బుషాభద్ర, సుంకిడి, పైడిగాం, మందస మండలం కృష్ణాపురం, కళింగదళ్, డబార్సింగి, భోగాపురం, చినకోష్ఠ, పెదకోష్ఠ, పొత్తంగి, సిరిపురం తదితర ప్రాంతాల్లో విధ్వంసం సృష్టిస్తున్నారు. ఒడిశా సరిహద్దు గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో వనాలను ఇష్టానుసారం నరికేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

★ మహేంద్రగిరుల్లోని వనాల నుంచి గిరిజనులు సేకరించిన వెదురు కర్రలను సరిచేసి రెండు, మూడు రోజుల పాటు గ్రామాల్లో నిల్వ చేస్తున్నారు.

★ వినియోగానికి సిద్ధమైన తర్వాత వాటిని సైకిళ్లపై కంచిలి, సోంపేట, మందస, పలాస మండలాల పరిధిలో జాతీయ రహదారి వద్దకు తీసుకొచ్చి వ్యాపారులకు అందజేస్తున్నారు.

★ సరకు తెచ్చిన వారికి ఒక్కో కట్టకు రూ.200 చెల్లిస్తున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, బ్రహ్మపుర, గంజాం, పర్లాఖెముండి తదితర ప్రాంతాలకు రోజూ వాహనాల్లో తరలిస్తున్నారు.

★ ఇతర ప్రాంతాల్లో ఒక్కో కట్ట రూ. వెయ్యి నుంచి రూ.1,200 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

లారీలు, ఇతర వాహనాల పై భాగం, కంటెయినర్లలో ఎక్కువగా తరలిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

ఒడిశా సరిహద్దు గ్రామాల్లోని అటవీ ప్రాంతాల నుంచి వెదురు కర్రల్ని జిల్లా మీదుగా తరలిస్తున్నారు. వృత్తి పని చేస్తున్న వారు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా నరకడం, రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. – ఐ.రాము, డిప్యూటీ రేంజ్ అధికారి, అటవీ శాఖ

అటకెక్కిన ప్రయోగం..!

● నిరుపయోగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు

జి.సిగడాం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 320 మంది చదువుతున్నారు. ఇక్కడి అటల్ టింకరింగ్ ల్యాబ్ మూడేళ్లుగా నిరుపయోగంగా మారింది. శిక్షకులు లేకపోవడంతో విద్యార్థులు ప్రయోగాలకు దూరమయ్యారు.

బోధకులకు శిక్షణ

● కేంద్ర ప్రభుత్వం ఒక్కో ల్యాబ్ ఏర్పాటుకు రూ.12 లక్షలు ఖర్చు చేసింది. ● ఏటీఎల్ ప్రతినిధులు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించేవారు. ● ప్రస్తుతం పరికరాలను వినియోగించే పరిస్థితి లేకపోవడంతో ల్యాబ్‌లు తెరుచుకోవడం లేదు. ● ఏటీఎల్‌లను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో బోధకులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించింది.

న్యూస్‌టుడే, పొందూరు, సరుబుజ్జిలి

విద్యార్థుల్లో సైన్స్‌పై జిజ్ఞాస పెంచి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ (ఏటీఎల్)లను ఏర్పాటు చేసింది. రూ.లక్షలు వెచ్చించి అవసరమైన సామగ్రి సమకూర్చింది. సృజనాత్మక విద్య అందించడానికి ప్రణాళికలు రూపొందించింది. గతంలో కొన్ని నెలల పాటు తరగతులు బాగా జరిగాయి. ఆ తర్వాత బోధకులు లేకపోవడం, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ల్యాబ్‌ల్లో పరికరాలు మూలకు చేరాయి.

సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్

చర్యలు తీసుకుంటున్నాం

అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే బోధకులకు శిక్షణ తరగతులు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం. గతంలో ఉపాధ్యాయుల బదిలీలు, ఇతర కారణాలతో ఇబ్బందులు తలెత్తాయి. ఇక నుంచి విద్యార్థులకు ల్యాబ్‌ల ద్వారా పూర్తిస్థాయిలో సైన్స్ అంశాలపై అవగాహన కల్పించేలా పర్యవేక్షిస్తాం. – కుమార్‌స్వామి, జిల్లా సమన్వయకర్త, అటల్ టింకరింగ్ ల్యాబ్, శ్రీకాకుళం

23 పాఠశాలల్లో ఏర్పాటు

● జిల్లాలో 2019 నుంచి పలు విడతల్లో 19 ప్రభుత్వ, 4 ప్రైవేటు పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు.

● విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తూ కొత్త ఆవిష్కరణలతో వారిని రోబోటిక్ పరిశోధనల వైపు మళ్లించారు.

● కొన్ని నెలల పాటు ప్రైవేటు సంస్థల నుంచి ఏటీఎల్ ప్రతినిధులు వచ్చి రోబోటిక్ పరికరాలపై విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో అవగాహన కల్పించారు.

● 2022లో వేరే వారికి నిర్వహణ బాధ్యతలు అప్పగించడం.. ఉపాధ్యాయుల బదిలీలతో ల్యాబ్‌లను పట్టించుకునే వారు లేకుండాపోయారు.

విధి ఓడించింది.. సంకల్పం గెలిపిస్తోంది..!

● పారా బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న సిక్కోలు క్రీడాకారుడు

ఆరేళ్ల వయసులో విద్యుత్తు ప్రమాదం జరిగింది. వైద్యులు కుడి చేతి భుజాన్ని తొలగించారు. అయినా కుంగిపోలేదు.. ధైర్యం కోల్పోలేదు.. జీవితంలో గెలవాలని చిన్నప్పుడే అనుకున్నాడు.. ఆటతో అందుకు బాటలు వేసుకున్నాడు.. సడలని సంకల్పంతో విజయ పరంపర కొనసాగిస్తున్నాడు.. ఆయనే సిక్కోలు పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హిమసాయిశేఖర్.. ఈ యువకుడి స్ఫూర్తి ప్రస్థానం తెలుసుకుందాం రండి..

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

శ్రీకాకుళం నగరానికి చెందిన సతివాడ హిమసాయిశేఖర్ తండ్రి రమణయ్య ప్రైవేటు స్కూల్‌లో ఉపాధ్యాయుడు. తల్లి లీలారత్నకుమారి అంగన్‌వాడీ కార్యకర్త. చిన్నతనంలోనే ఓ చేతిని పోగొట్టుకున్నాడు. ఓ రోజు వీధిలో తోటి పిల్లలు బ్యాడ్మింటన్ ఆడుతుంటే చూశాడు. తాను కూడా ఆడగలననే ఆత్మవిశ్వాసంతో రాకెట్ చేతపట్టుకున్నాడు. హిమసాయి ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు, బ్యాడ్మింటన్ సంఘ ప్రతినిధులు ప్రోత్సహించడంతో ప్రస్తుతం మెరుపులు మెరిపిస్తున్నాడు.

● ఈ ఏడాది జులైలో థాయిలాండ్ వేదికగా జరిగిన ఏషియన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో, జనవరిలో ఈజిప్టులో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో కాంస్య పతకాలు సాధించాడు.

● ప్రస్తుతం విక్రాంత్ బ్యాడ్మింటన్ అకాడమీ శిక్షకుడు కోరుకొండ విక్రాంత్ తర్ఫీదులో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ ప్రపంచ పారా బ్యాడ్మింటన్ పోటీలకు సన్నద్ధమవుతున్నాడు.

దాతలు సహకరిస్తే మరిన్ని విజయాలు సాధిస్తానని, పారాలింపిక్స్‌లో దేశం తరపున పాల్గొని పతకం సాధించడమే తన లక్ష్యమని చెబుతున్నాడు హిమసాయి.

సాధించిన ఘనతలిలా..

● నైజీరియా(దక్షిణాఫ్రికా)లో గత నెల జరిగిన అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో మూడు రజతాలు సొంతం చేసుకున్నాడు.

రైతే దేశానికి వెన్నెముక

కవిటి గ్రామీణం, సోంపేట, న్యూస్‌టుడే: రైతే దేశానికి వెన్నెముకని, వారి శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అశోక్ అన్నారు. కవిటి మండలం రాజపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయం మెలకువలు నేర్చుకుని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశ పత్రాలను రైతులకు అందించారు. తహసీల్దార్ బి.మురళీమోహనరావు, ఏవో పి.శిరీష, తెదేపా మండలాధ్యక్షులు కృష్ణారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవు ప్రధాన్, వెంకటరమణ పాల్గొన్నారు. ● ఏవో నర్సింహమూర్తి ఆధ్వర్యంలో గొల్లగండి, బారువ, తాళ్లభద్ర, మామిడిపల్లి గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్యమంత్రి సందేశ పత్రాలను రైతులకు అందిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

రాష్ట్రస్థాయి రేస్‌వాక్‌లో నీరజ్‌కు కాంస్యం

సోంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రేస్‌వాక్ పోటీల్లో బారువ విద్యార్థి జి.నీరజ్ మూడో స్థానంలో నిలిచాడు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నీరజ్ ఈ నెల 24, 25 తేదీల్లో బాపట్లలో జరిగిన పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. సోంపేట మోడల్ స్కూలులో పదోతరగతి చదువుతున్న నీరజ్‌ను ప్రిన్సిపల్ డి.చిన్నాజీవర్మ, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

స్వర్ణ, రజత పతకదారులతో నీరజ్

మట్టి కాదు.. కంకర వేయండి

బెండిగేటు నుంచి బెండి వరకు రెండు వరుసల తారు రోడ్డు విస్తరణాభివృద్ధి పనులు చేపట్టారు. రహదారి ఇరువైపులా బెర్మ్‌లకు మాత్రం కంకర బదులు మట్టి వినియోగిస్తుండటంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షం పడితే మట్టి కొట్టుకుపోతుందని, రోడ్డు పాడయ్యే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి బెర్మ్‌ల్లో నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

తీరు మారదు.. మురుగు కదలదు..

మండపల్లి నుంచి మునిభద్ర వెళ్లే దారిలో మురుగు తిష్ఠ వేసింది. దీంతో గ్రామస్థులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఇళ్ల మధ్య మురుగు, వ్యర్థాలతో రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మధును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కాలువలు లేక అస్తవ్యస్తం

పలాస-కాశీబుగ్గ పుర పరిధి శ్రీనివాసనగర్‌లో కాలువల వ్యవస్థ సక్రమంగా లేదు. ఈ ప్రాంతంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో టీచర్స్‌కాలనీగా పేరు పెట్టుకున్నా పురపాలక దస్త్రాల్లో శ్రీనివాసనగర్‌గా పేరుంది. ఇళ్ల నిర్మాణాలతో రోడ్డు వేసినా కాలువలు నిర్మించకపోవడంతో మురుగునీరు నిల్వ ఉంటోంది. ఈ ప్రాంతంలో మురుగు వెళ్లేందుకు సరైన స్థలం లేకపోవడంతో కాలువల నిర్మాణ పనులకు ప్రతిపాదించడం లేదని, స్థలం కేటాయిస్తే పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

రోడ్డుపై సంత.. రాకపోకలకు చింత

మందసలో సంత నిర్వహించడానికి స్థలాభావం నెలకొంది. ప్రతి సోమవారం దుకాణాలు రహదారిపై పెడుతున్నారు. వినియోగదారులతో రద్దీగా ఉండటంతో వాహనాలు తిరగడానికి అసౌకర్యంగా ఉంటోంది. బజారువీధి నుంచి బస్టాండు వరకు ఇదే పరిస్థితి. సంత నిర్వహణకు కేటాయించిన స్థలంలో దుకాణాలు పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా కృషి చేస్తామని సర్పంచి ఎల్లమ్మ తెలిపారు.

– న్యూస్‌టుడే, మందస

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

ఇచ్ఛాపురం పట్టణం బెల్లుపడ ఉప్పాడవీధి కూడలిలోని విద్యుత్తు స్తంభం ఒకవైపు వాలిపోయి ప్రమాదకరంగా ఉంది. ఒకే చోట రెండు స్తంభాలున్నాయి. ఒక దానికి నియంత్రికతోపాటు ప్రధాన విద్యుత్తు సరఫరా తీగలున్నాయి. ఇతర ప్రాంతాలకు విద్యుత్తు చేరవేసే తీగలు మరో స్తంభానికి ఏర్పాటుచేశారు. ఈ స్తంభం రోడ్డు వైపు వాలిపోయి ఊగిసలాడుతోంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఏఈ కేవీ గోవిందరావును వివరణ కోరగా స్తంభాన్ని పటిష్ఠపరుస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థులు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: డొంకూరు పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లాస్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని హేమకుమారి తెలిపారు. అండర్-14 విభాగంలో బి.కార్తీక్, డి.శరత్, డి.గణేష్, సీహెచ్.కార్తీక్, డి.హేమంత్, టి.కోకిల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 28 నుంచి 30 వరకు అనకాపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వీరిని పాఠశాలలో సత్కరించారు. స్కూల్ కమిటీ ఛైర్మన్ కె.జానకిరావు, పాఠశాల సిబ్బంది వెంకటరమణ, శంకర్ రెడ్డి, కమలాకర్, గోవిందరావు, వ్యాయామోపాధ్యాయుడు వజీర్ పాల్గొన్నారు.

విరిసిన పింఛంలా.. విరుల ప్రపంచంలా..!

ఇదేదో పూల నర్సరీ అనుకుంటే మీరు పొరబడినట్లే. సముద్ర తీరాన ఇసుక తిన్నెలపై కనువిందు చేస్తున్న సముద్రపు జాతికి చెందిన గడ్డి మొక్కలివి. ప్రస్తుతం పూత దశకు రావడంతో అంతా ఒకేసారి తెలుపు, నీలి వర్ణాలతో పూసి ఇచ్ఛాపురం మండలం పరిధి డొంకూరు తీరంలో కనువిందు చేస్తున్నాయి. తీర ప్రాంతమంతా ఇలాగే ఉండటంతో సందర్శకులు ఫొటోలు దిగుతూ సందడి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: ధాన్యం విక్రయాల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు రైతులు పాటించాలని పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని హుస్సేనుపురం గ్రామంలో బుధవారం ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. 17శాతం తేమ పాటించాలని చెప్పారు. అంతకుముందు యు.వెంకంపేట పొలాల వద్ద రైతులతో మాట్లాడారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న పౌరసరఫరాల శాఖ డీఎం

24 గంటలు... 250 సమస్యలు!

సమస్య పరిష్కరిస్తున్న గోపాలపురం సర్పంచి జగదీష్

పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు చేసిన నూతన ప్రయత్నానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. గడిచిన 24 గంటల్లో 250 వరకు సమస్యలు వచ్చాయి. ప్రధానంగా రహదారుల విస్తరణ, తల్లికి వందనం, పాఠశాలలో మహిళలకు మరుగుదొడ్ల సమస్య, ధాన్యం విక్రయాలు ఇలా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున సమస్యలు వస్తున్నాయి. పరిష్కారానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

(c) eenadu

తమిళనాడు డాక్టర్ అంబేడ్కర్ లా యూనివర్సిటీ పెరుంగుడి ప్రాంగణంలో బుధవారం జరిగిన రాజ్యాంగ దినోత్సవాన్ని గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభించి అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. -న్యూస్‌టుడే, చెన్నై

మనోస్థైర్యాన్ని చాటుదాం

ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: అంబేడ్కర్ విశాల దృక్పథాన్ని కుదించడానికి ప్రయత్నించే అన్ని శక్తులకు వ్యతిరేకంగా పోరాడే మన మనోస్థైర్యాన్ని మళ్లీ దృఢంగా చాటుదామంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆయన తన 'ఎక్స్' పేజీలో... ఇండియా అనేది సంస్థలకో, భావజాలానికో మాత్రమే కాదని ప్రజలందరికీ చెందిందని తెలిపారు. రాజ్యాంగంలో పేర్కొన్న సమాఖ్య పాలనను సుస్థిరం చేయడం, అన్ని రాష్ట్రాల హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్నింటినీ చేపడదామన్నారు. రాజ్యాంగం భరోసా కల్పించే న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలను చూసి భయపడేవారి నుంచి మన గణతంత్రాన్ని కాపాడటమే రాజ్యాంగానికి చెల్లించే నిజమైన గౌరవమని పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కులను కాపాడుదాం: విజయ్

చెన్నై: రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేద్దామంటూ టీవీకే అధ్యక్షుడు విజయ్ పిలుపునిచ్చారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. అంబేడ్కర్ నాయకత్వంలోని కమిటీ ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించి అందించిందన్నారు. సార్వభౌమత్వం, సమానత్వం, సోదరభావం వంటివాటికి ప్రాధాన్యం కల్పించిందని తెలిపారు. బహుభాష, సంస్కృతులకు ఏక విలువను అందించి లౌకికవాదాన్ని కాపాడిందని పేర్కొన్నారు. సంపూర్ణ ప్రజాస్వామ్యంతో భిన్నత్వంలో ఏకత్వాన్ని చూసేందుకు మార్గం సుగమం చేసిందన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం రోజున రాజ్యాంగం విలువల్ని, అది మనకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాపాడేందుకు ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు.

రహదారులకు కొత్తరూపు

- రూ.22,522 కోట్లతో కుమ్‌టా ప్రతిపాదన
- సీఎంఏ పరిధిలో దశలవారీగా వృద్ధికి సన్నాహాలు

కొత్తగా విస్తరిస్తున్న చెన్నై మెట్రోపాలిటన్ ఏరియా (సీఎంఏ) పరిధిలోని ప్రాంతాలు చక్కటి రోడ్లతో అనుసంధానమయ్యేందుకు చెన్నై యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ(కుమ్‌టా) ప్రణాళికలు సిద్ధం చేసింది. ఎక్కువ కాలం మన్నికగా ఉండటం, అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్లు రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈనాడు-చెన్నై : సీఎంఏ పరిధిలో 1153 కి.మీ మేర రోడ్లను వృద్ధి చేసేందుకు, కొత్త రహదారుల నిర్మాణానికి కుమ్‌టా ప్రతిపాదనలు చేసింది. వాటితో పాటు రహదారుల్లో వంతెనలు, కూడళ్ల వృద్ధితో కలిపి 2048లోపు మొత్తంగా రూ.22,522 కోట్లు ఖర్చుచేసేందుకు ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఇది వరకు 2, 4 వరుసలుగా ఉన్నవాటిని, 4, 6 వరుసలుగా మార్చనుంది. నగరం నుంచి సీఎంఏ పరిధిలోని శివారు ప్రాంతాలకు రోడ్ల అనుసంధానం పెరిగేలా చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఉన్న దారుల్లోని లోపాలు సరిచేయడంతో పాటు అనుసంధాన ప్రక్రియ సరిగా లేనిచోట్ల మార్చడం, కొత్తగా అవసరమైనచోట నిర్మాణాలు చేపట్టనుంది. భూ సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనుంది.



ప్రతిపాదిత రహదారుల మ్యాప్
ఎరుపురంగు పైవంతెన మార్గాలు
నీలం కొత్తగా రానున్న రహదారులు
ఆకుపచ్చ ఉన్నతీకరించనున్న రోడ్లు

ఉద్గారాలు 45శాతం తగ్గేలా..

ప్రస్తుతం రహదారుల కారణంగా సీఎంఏ పరిధిలో రోజుకు 8,118 టన్నుల కార్బన్‌డయాక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. 2048లోపు 45శాతం తగ్గించేలా రోడ్ల నిర్మాణం, నిర్వహణ ఉంటుందని కుమ్‌టా పేర్కొంది. అన్ని రోడ్లలోనూ చెట్లు ఉండేలా, హరితం పెరిగేలా చూడనున్నారు.

ప్రమాదరహిత మార్గాలు

2024లో చెన్నై, ఆవడి, తాంబరం పోలీస్ కమిషనరేట్ల పరిధిలో జరిగిన ప్రమాదాల్లో 1500 మంది మృత్యువాతపడ్డారు. దీన్ని 100శాతం తగ్గించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. రోడ్లు భద్రతా చర్యల్ని పక్కాగా అమలుచేసేలా తీర్మానించారు. ప్రమాదాల్ని నివారించేలా అన్ని విభాగాల్ని ఏకంచేసి లోపాల్ని సరిచేయడం, అదనంగా వసతుల్ని వృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

రోడ్లకు 'డిజిటల్ రిజిస్ట్రేషన్'

ఈసారి అధునాతన పద్ధతుల్ని అందిపుచ్చుకోనున్నారు. ప్రతి రోడ్డుకు డిజిటల్ రిజిస్ట్రీ రూపొందించనున్నారు. ఎప్పుడువేశారు, ఎప్పుడెప్పుడు నిర్వహణ చేయాలి, మళ్లీ కొత్తగా ఎప్పుడు వేయాలనేది అధికారులు తెలుసుకునేలా ఈ రిజిస్ట్రీ ఉండనున్నట్లు వెల్లడించారు. రోడ్ల నిర్మాణం, నిర్వహణలో అంతర్జాతీయ ప్రమాణాలు అమలుచేయాలనే ఆలోచనకు వచ్చారు.

పరందూర్ విమానాశ్రయానికి..

చెన్నైకి ప్రత్యామ్నాయంగా 2030-48 మధ్య రానున్న పరందూర్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి అనుబంధంగా పలు కీలకరోడ్లను వృద్ధి చేయనున్నారు.

ఇదివరకే ఉన్న పాలూరు-పరందూర్ రోడ్డును 2 వరుసల నుంచి 6 వరుసలకు మారుస్తున్నారు. పొన్నేరి కరై-పరందూర్ మార్గాన్ని 4 లేన్లుగా ఉన్నతీకరిస్తున్నారు.

చెన్నై, తాంబరం నుంచి ఆ విమానాశ్రయానికి అనుబంధంగా రోడ్లను 4, 6 వరుసలుగా మారుస్తున్నారు.

2048లోపు ఈ విమానాశ్రయం కోసం 4 కొత్త రోడ్లను నిర్మించేలా ప్రణాళికలు చేశారు. ఇవన్నీ 110 కి.మీ మేర 6 వరుసల దారులుగా రానున్నాయి. ఆవడి, తాంబరం, చెంగల్పట్టు నుంచే పరందూర్‌కు చేరే దగ్గర మార్గాలుగా ఇవి మారనున్నాయి.

పని వివరం	పొడవు/ సంఖ్య (కి.మీలలో)	2030	2040	2048
		(అంచనా వ్యయం రూ.కోట్లలో)		
రోడ్ల ఉన్నతీకరణ	635	1,605	1,643	544
కొత్త రోడ్లు	416	1,286	1,902	1,208
ఎలివేటెడ్ కారిడార్లు	101.6	1,008	4,248	6,936
కూడళ్ల వృద్ధి	71	75	50	0
ఆర్‌యూబీ/ఆర్‌వోబీలు	31	1,560	0	0

కొత్త దారులివీ..

మార్గం	పొడవు (కి.మీ.లో)
అంబత్తూరు-ఓఆర్ఆర్	11.8
ఎన్‌హెచ్716-ఓఆర్ఆర్ లింక్‌రోడ్డు	4.9
అరక్కోణం లూప్‌రోడ్డు	15.6
చెంగల్పట్టు లూప్‌రోడ్డు	24
కాంచీపురం లూప్‌రోడు	10.9
మహాబలిపురం లూప్‌రోడ్డు	15.3
పరందూర్ లూప్‌రోడ్డు	8.2
తిరుత్తణి లూప్‌రోడ్డు	3.8
పెరియపాళయం/ తిరువళ్లూరు లూప్‌రోడ్డు	10.6
తిరుత్తణి రామంజేరి వద్ద రింగురోడ్డు భాగం	63.8
ఓఆర్ఆర్ వరదరాజాపురం నుంచి మణిమంగళం	5.9
కరసంగల్ నుంచి ఓసీఐసీని కలిపేలా రోడ్డు	1.5
పడప్పై-పరందూర్ వయా వల్లకోట్టై	32.2
అరుగిలపాడి-తొక్కలం రోడ్డు నుంచి పరందూర్ ఎయిర్‌పోర్టుకు లింకు	8.6
ఎస్పీకోయిల్ నుంచి పరందూర్ వయా ఎస్‌హెచ్58	36.5
ఓఆర్ఆర్ నుంచి పరందూర్ విమానాశ్రయానికి లింక్	32.5

ప్రణాళిక ఇదీ..

ఏయే గడువులోపు సీఎంఏ పరిధిలో రోడ్ల అభివృద్ధికి ఎంతెంత ఖర్చుకు చేయనున్నారో ఆ వివరాలు రూ.కోట్లలో.. ఇలా

రైతులకు పంట బీమా కూడా అందించలేదు: ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో రైతులకు పంట బీమా కూడా అందించలేదని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి విమర్శించారు. స్టాలిన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఏం జరిగినా పళనిసామి పదవి నుంచి వైదొలగాలని డిమాండ్ చేసేవారని, ఇప్పుడు కూడా ఆ అలవాటు మారలేదన్నారు. పచ్చ కండువా వేసుకుని, డెల్టాకు చెందిన వ్యక్తినని తరచూ చెప్పే స్టాలిన్ మీథేన్, హైడ్రో కార్బన్ పథకాలకు ఎందుకు సంతకాలు చేశారని ప్రశ్నించారు. జనంవైపు తిరిగి అడిగితే ఎవరు ఏం చేశారో వారే చెబుతారని బుధవారం ప్రకటనలో తెలిపారు.

విళుపురం సమీపంలో చిరుత సంచారం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం సమీపం సహాదేవన్ పేట ప్రాంతంలో చిరుత సంచరిస్తోంది. రోడ్డుపక్కన, పాళెయం చెరువుగట్టున చిరుతను చూసిన గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖకు సమాచారం అందించినా చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు.

జనవరి 6 నుంచి నిరవధిక సమ్మె: జాక్టో-జియో తీర్మానం

చెన్నై, న్యూస్‌టుడే: పలు డిమాండ్లతో జనవరి 6 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు జాక్టో-జియో తీర్మానించింది. పాత పింఛను పథకం అమలు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, వేతన అసమానతలు తొలగించాలని, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని తదితర 10 డిమాండ్లతో జాక్టో-జియో తరచూ ఆందోళనలు చేస్తోంది. ఈనెల 18న సమ్మె కూడా చేసింది. తర్వాతి దశ చర్యలను నిర్ణయించడానికి జాక్టో-జియో రాష్ట్ర సమన్వయకర్తల సమావేశం చెన్నైలో జరిగింది. తమ డిమాండ్ల సాధన కోసం అన్ని జిల్లా కేంద్రాల్లో డిసెంబరు 13న నిరసనలు, 27న సమ్మె సన్నాహక మహానాడు నిర్వహించాలని, 2026 జనవరి 6 నుంచి నిరవధిక సమ్మె చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

దేశంలో వేగంగా అధికార కేంద్రీకరణ

ఉదయనిధి స్టాలిన్

సైదాపేట, న్యూస్‌టుడే: దేశంలో అధికార కేంద్రీకరణ వేగంగా జరుగుతోందని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. 'ది సదరన్ రైజింగ్ సమ్మిట్ 2025' పేరుతో సమావేశం చెన్నైలో మంగళవారం జరిగింది. ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. దేశంలో హక్కులను నిరాకరిస్తున్నారని, రాష్ట్రాలను కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. వాటికి వ్యతిరేకంగా డీఎంకే, ఆ పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ మాట్లాడుతూనే ఉంటారని తెలిపారు. ఇది తమిళనాడు కోసం మాత్రమే కాదని రాజ్యాంగ చట్టాన్ని చూడాలనుకునే ఇండియాకు సంబంధించిందని అన్నారు.

వాయుగుండంగా బలపడనున్న తీవ్ర అల్పపీడనం

రాష్ట్రానికి అత్యంత భారీవర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడుతుందని, రాష్ట్రంలో అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ విషయమై విడుదల చేసిన ప్రకటనలో.. మలాక్కా జలసంధి ప్రాంతాల్లో నెలకొన్న వాయుగుండం తుపానుగా బలపడి ఇండోనేషియా వద్ద తీరం దాటింది. నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న ఆగ్నేయ శ్రీలంక, హిందూ మహాసముద్రంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర వాయువ్యదిశలో కదిలి గురువారం వాయుగుండంగా బలపడుతుంది. ఆ తర్వాత 48 గంటల్లో మరింత బలపడి అదే దిశలో నైరుతి బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి సముద్రతీరాల వైపు పయనిస్తుంది. గురువారం రామనాథపురం, పుదుక్కోట్టై, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం జిల్లాల్లో భారీవర్షాలకు అవకాశం ఉంది. ● 28న తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కారైక్కల్‌లో భారీనుంచి అతిభారీ వర్షాలు, రామనాథపురం, శివగంగై, పుదుక్కోట్టై, మైలాడుతురై, కడలూరు, అరియలూరు జిల్లాల్లోనూ భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ● 29న తిరువళ్లూరు, నాగపట్టినం, మైలాడుతురై కడలూరు, విళుపురం, చెంగల్పట్టు, పుదుచ్చేరి, కారైక్కల్‌లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీవర్షం, ఒకటి రెండు చోట్ల అత్యంత భారీవర్షం. తిరువళ్లూరు, చెన్నై, కాంచీపురం, రాణిపేట, తిరువణ్ణామలై, కళ్లకురిచ్చి, అరియలూరు, పెరంబలూరు, తంజావూరులో భారీ నుంచి అతి భారీవర్షానికి అవకాశం ఉంది. పుదుక్కోట్టై, తిరుచ్చి, తిరుప్పత్తూర్, వేలూర్, ధర్మపురి, సేలం జిల్లాల్లో భారీవర్షానికి అవకాశం ఉంది. ● 30న తిరువళ్లూరు జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ నుంచి అత్యంత భారీవర్షం. చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షం, విళుపురం, తిరువణ్ణామలై, వేలూర్, పుదుచ్చేరిలో భారీవర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

చెన్నై ఎళిలగంలోని విపత్తు నిర్వహణ కేంద్రాన్ని బుధవారం రెవెన్యూశాఖ మంత్రి రామచంద్రన్ సందర్శించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం గురించి ఆయనకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పి.అముద వివరించారు. -వేళచ్చేరి, న్యూస్‌టుడే

చేపల వేటకు నిషేధం

పొన్నేరి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని జిల్లా మత్స్యశాఖ అధికారి అజయ్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పళవేర్కాడు, ఎన్నూరు, తిరువొత్తియూరు తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని తదుపరి ప్రకటన వెలువడే వరకు జాలర్లు చేపల వేటకు నిషేధం విధించినట్లు పేర్కొన్నారు.

నేడు అధికారులతో సీఎం సమావేశం

సైదాపేట: రాష్ట్రంలో 28, 29వ తేదీల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర హెచ్చరించింది. చెంగల్పట్టు, విళుప్పురం, కడలూరు, మైలాడుదురై, తిరువారూరు, నాగపట్నం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురుస్తుందని ప్రకటించిన నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ అధికారులతో సమావేశమవనున్నారు.

భూత వాహనంపై చంద్రశేఖరస్వామి

ఊరేగుతున్న చంద్రశేఖరస్వామి

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం వినాయకస్వామిని ప్రత్యేకంగా అలంకరించి మూషికవాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి భూత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం రాత్రి వినాయకస్వామి, సుబ్రమణ్యస్వామి, ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి, పరాశక్తి అమ్మవారు, చండికేశ్వరర్‌లను వేర్వేరు వాహనాలలో ఊరేగించారు. పంచమూర్తుల వాహనాలు బంగారు ధ్వజస్తంభం వద్ద భక్తులకు దర్శనమిచ్చాయి.

బంగారు ధ్వజస్తంభం వద్ద భక్తులకు దర్శనమిస్తున్న పంచమూర్తుల వాహనాలు

మదురై మెట్రోరైలు ప్రాజెక్టుపై ప్రభుత్వాలు జవాబివ్వాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురై మెట్రో రైలు ప్రాజెక్టు వ్యవహారమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. మదురైకి చెందిన కదిర్ దాఖలు చేసిన పిటిషన్‌లో .. మదురైలో మెట్రో ప్రాజెక్టు వ్యవహారమై ప్రాజెక్టు నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపగా తిరస్కరించిందన్నారు. 20 లక్షలు, అంతకుమించి జనాభా ఉన్న నగరాల్లో ప్రాజెక్టు ప్రారంభించడం కుదురుతుందని కేంద్రం తెలిపిందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మదురై జనాభా సుమారు 15 లక్షల మంది మాత్రమే అన్నారు. మదురై జిల్లాలో సుమారు 27 లక్షల మంది ఓటర్లు ఉన్నారని, ఆ లెక్కన 20 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్నారన్నారు. ఈ పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ అనితా సుమంత్, జస్టిస్ కుమరప్పన్ ధర్మాసనంలో బుధవారం విచారణకు వచ్చింది. ప్రాజెక్టును తిరస్కరించలేదని, వివరణ కోసం వెనక్కి పంపినట్లు న్యాయమూర్తులు తెలిపారు. విచారణ డిసెంబరు 16కి వాయిదా వేశారు.

ఈ ఇంట్లో రూపాయి లేదు.. దొంగతనానికి రాకండి

లేఖ రాసి వెళ్లిన దొంగ



టీనగర్, న్యూస్‌టుడే: ఇంట్లో దొంగతనానికి వచ్చి రూపాయి కూడా దొరక్కపోవడంతో ఓ దొంగ తీవ్ర నిరాశకు లోనయ్యాడు. ఇంటి యజమానికి, ఇతర దొంగలకు లేఖ రాసి వెళ్లిన ఘటన తిరునెల్వేలి జిల్లాలో చోటుచేసుకుంది. పాతపేటకు చెందిన జేమ్స్‌బాండ్ ఇటీవల ఇంటికి తాళం వేసి మధురైలోని కుమార్తె వద్దకు వెళ్లాడు. ఈ సమయంలో ఇంట్లోకి చొరబడిన దొంగలు బీరువా, ఇతర ప్రాంతాల్లో నగలు, డబ్బు కోసం వెదికారు. రూపాయి కూడా దొరకలేదు. సీసీటీవీ కెమెరాలకు చెందిన హార్డ్‌డిస్క్ తీసుకెళ్లిపోయారు. వెళ్లే ముందు ఓ దొంగ తన ఆవేదన వ్యక్తం చేస్తూ లేఖ రాసి పెట్టాడు. ఈ ఇంట్లో రూపాయి లేదు. నాలాంటి దొంగలు వచ్చి మోసపోకండని అందులో తెలిపాడు. ఇంటి యజమానిని ఉద్దేశించి.. ఇంట్లో రూపాయి కూడా పెట్టనప్పుడు సీసీటీవీ కెమెరాలు ఎందుకని దూషించాడు. మదురై నుంచి ఇంటికి చేరుకున్న యజమాని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ప్రజలు, ప్రభుత్వం మధ్య బంధం దెబ్బతీయటానికి గవర్నర్ కుట్ర

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఆధునిక తమిళనాడుకు బీజం వేసిన తండ్రై పెరియార్‌ను అందించిన ఈరోడ్‌కి రావడం గౌరవంగా ఉందని ముఖ్యమంత్రి స్టాలిన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఈరోడ్ జిల్లాలో పర్యటించారు. రూ.91.9 కోట్ల అంచనాతో 23 కొత్త పథకాలకు శంకుస్థాన చేసి, పూర్తయిన రూ.235.73 కోట్ల విలువైన 790 అభివృద్ధి పనులను ప్రారంభించారు. 1,84,491 మందికి రూ.278.62 కోట్ల విలువైన సంక్షేమ సాయాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈరోడ్ నగరపాలక సంస్థ పరిధిలో 106.78 కి.మీ మేర రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు గతంలో ప్రకటించగా ప్రస్తుతం 79.83 కి.మీ పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలినవి డిసెంబరు 10 లోపు ముగించనున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం ద్రావిడ మోడల్ ప్రభుత్వ ప్రత్యేకతని చెప్పారు. తమిళభాష గురించి గవర్నర్ తమకు నీతిబోధ చేయాల్సిన అవసరం లేదని స్టాలిన్ తెలిపారు. ప్రజలు, డీఎంకే ప్రభుత్వం మధ్య బంధాన్ని దెబ్బతీయటానికి ఆయన కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో భద్రతపై ఆయన అసత్యాలు చెబుతున్నారన్నారు. ఇది ఆయనకు తగదని హితవు పలికారు.

సంక్షేమ సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

ఘనంగా నేవీ డే

రేవుకు చేరుకున్న యుద్ధ నౌక

వడపళని, న్యూస్‌టుడే: నేవీ డే వేడుకలు చెన్నైలో ఘనంగా జరిగాయి. చెన్నై తూర్పు నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ హిమగిరి, ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ రణ్‌వీర్, ఐఎన్ఎస్ సాత్పురా యుద్ధనౌకలు నగర రేవుకు చేరుకున్నాయి. 23 నుంచి 25 వరకు జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, నౌకాదళ కుటుంబాలు సహా 3 వేల మందికి పైగా విచ్చేశారని రక్షణ శాఖ బుధవారం ప్రకటనలో పేర్కొంది. నౌకాదళ బలం, సముద్ర సాంకేతిక నైపుణ్యాలను సందర్శకులు ప్రత్యక్షంగా తిలకించారు.

తాత్కాలిక బస్టాండ్ల పరిశీలన

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై కార్తిక మహా దీపోత్సవానికి వచ్చే భక్తుల కోసం స్థానికంగా తాత్కాలిక బస్టాండ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఆ పనులను కలెక్టరు తర్పగరాజ్ బుధవారం పరిశీలించారు. మనలూరుపేట రోడ్డులో, చెంగంరోడ్డు అత్తియందల్ ప్రాంతాల్లోని తాత్కాలిక బస్టాండ్లను పరిశీలించారు. వర్షం కురిసినా నీళ్లు నిలవకుండా వెంటనే తొలగించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ సుధాకర్, జిల్లా రెవెన్యూ అధికారి సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ సెల్వ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అత్తియందల్ ప్రాంతంలో పరిశీలిస్తున్న కలెక్టరు తర్పగరాజ్

ఎమ్మెల్యే పదవికి సెంగోట్టైయన్ రాజీనామా

సభాపతికి లేఖ సమర్పణ

చెన్నై, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే బహిష్కృత సీనియర్ నేత, మాజీ మంత్రి సెంగోట్టైయన్ తన ఎమ్మెల్యే పదవికి బుధవారం రాజీనామా చేశారు. అన్నాడీఎంకే ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామితో కొద్ది నెలలుగా చోటుచేసుకున్న అభిప్రాయ భేదాలు పరాకాష్ఠకు చేరడంతో అక్టోబరు 30న పార్టీ నుంచి సెంగోట్టైయన్ బహిష్కరణకు గురయ్యారు. దేవర్ గురుపూజలో అన్నాడీఎంకే బహిష్కృత నేతలైన ఒ.పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్‌లను ఆయన కలిసి మాట్లాడటమే అందుకు కారణంగా తెలిసింది. టీవీకేలో ఆయన చేరనున్నట్లు, ఈ విషయమై మంతనాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై మంగళవారం పాత్రికేయులు ప్రశ్నించగా ఆయన సమాధానం దాటవేశారు. కోయంబత్తూర్ నుంచి చెన్నై చేరుకున్న ఆయన బుధవారం ఉదయం సచివాలయంలో సభాపతి అప్పావును కలిసి రాజీనామా లేఖ సమర్పించారు.

తొమ్మిదిసార్లు గెలిచి..

ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల్లో డీఎంకే ప్రధానకార్యదర్శి దురైమురుగన్‌కు తర్వాత అత్యధికసార్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి సెంగోట్టైయన్. పదిసార్లు శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన 1996 ఎన్నికలు మినహా 9సార్లు గెలిచారు.

● 1977వ ఏడాది తొలిసారి సత్యమంగళం శాసనసభ నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే తరపున పోటీ చేసి ఎన్నికయ్యారు.

● 2021 శాసనసభ ఎన్నికల్లో ఈరోడు జిల్లా గోబిచెట్టిపాళెయం నుంచి విజయం సాధించారు. అన్నాడీఎంకే హయాంలో అటవీ, రవాణా, వ్యవసాయ, ఐటీ, రెవెన్యూశాఖల మంత్రిగా పనిచేశారు. అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు ఎంజీఆర్‌కు ఇష్టుడుగా ఉన్న ఆయన తర్వాత పార్టీ నాయకత్వ పగ్గాలను జయలలిత చేపట్టడంతో ఆమెకు అత్యంత విశ్వాసపాత్రుడిగా మారారు.



సభాపతి అప్పావుకి రాజీనామా లేఖ అందిస్తున్న సెంగోట్టైయన్

● 2011వ ఏడాది ఎన్నికల్లో గెలిచి మంత్రివర్గంలోకి చేరిన ఆయన్ను కొన్ని వ్యక్తిగత కారణాలతో మంత్రి పదవి నుంచి జయలలిత తొలగించినా విశ్వాసాన్ని మాత్రం దక్కించుకున్నారు.

● జయలలిత మరణానంతరం పార్టీ నాయకత్వాన్ని పలువురు కైవసం చేసుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేపట్టినా మౌనం వహించారు.

● శశికళ వర్గంతో, తర్వాత ఎడప్పాడి పళనిసామి నాయకత్వంతో కలిసి పనిచేశారు. పార్టీలో సీనియారిటీకి తగిన ప్రాధాన్యత తనకు ఇవ్వడంలేదని అసంతృప్తితో ఉన్న ఆయన ఈ విషయాన్ని పలుమార్లు బహిరంగంగా వెల్లడించారు. ఈ విషయంలో ఎడప్పాడి పళనిసామితో చోటుచేసుకున్న అభిప్రాయ భేదాలు చినికి చినికి గాలి వానగా మారింది.

టీవీకేలో చేరిక?

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సెంగోట్టైయన్ తన మద్దతుదారులతో కలిసి టీవీకే అధ్యక్షుడు విజయ్ సమక్షంలో ఆ పార్టీలో గురువారం చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించి పనైయూర్‌లోని టీవీకే ప్రధానకార్యాలయంలో కార్యక్రమం జరగనుందని, ఆయన సీనియారిటీ దృష్ట్యా కీలక పదవి అప్పగించవచ్చని చెబుతున్నారు. సమన్వయ ప్రధానకార్యదర్శి లేక వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి అనే కొత్త పదవిని సృష్టించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం పట్టినంపాక్కంలోని నివాసంలో విజయ్‌తో సెంగోట్టైయన్ భేటీ కావడం ఈ వార్తలకు బలాన్ని చేకూర్చింది.

భాజపా విషయంలో విజయ్ జాగ్రతగా ఉండాలి: తిరుమా

సైదాపేట, న్యూస్‌టుడే: స్నేహితుడు విజయ్ భాజపా విషయంలో జాగ్రత్తగా ఉండాలని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ తెలిపారు. బుధవారం చెన్నై విమానాశ్రయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనుభవజ్ఞుడైన సెంగోట్టైయన్ బయటకు వెళ్లటం అన్నాడీఎంకేకు నష్టమేనని చెప్పారు. ఆయన రాజీనామా వెనుక భాజపా హస్తం ఉందా అనే అనుమానం కలుగుతోందన్నారు. పార్టీలోకి వచ్చేవారి విషయంలో విజయ్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

(c) eenadu

సర్ ప్రక్రియ పరిశీలన

ఎస్ఐఆర్ శిబిరంలో కలెక్టరు చంద్రకళ

శోళింగర్, న్యూస్‌టుడే: శోళింగర్ మున్సిపాలిటీలోని ఎం.ఎం.నగర్, కామరాజ్‌నగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) కేంద్రాలను రాణిపేట జిల్లా కలెక్టరు చంద్రకళ బుధవారం పరిశీలించారు. 'సర్' పత్రం భర్తీకి పలు సూచనలు చేశారు. ఆమె వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

దిండివనంలో ఆర్ఐకి అస్వస్థత..

వేళచ్చేరి: దిండివనం ఆర్ఐగా పనిచేస్తున్న ఆనందన్ 'సర్' ప్రక్రియ సూపర్‌వైజర్‌గా వ్యవహరిస్తున్నారు. మంగళవారం సాయంత్రం విధులు ముగిసిన తర్వాత రాత్రి 9 గంటల సమయంలో దిండివనం పురపాలక సంఘంలో 'సర్' పనుల పరిశీలనకు వెళ్లారు. అస్వస్థతకు గురవడంతో పురపాలక సంఘం సిబ్బంది చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బీపీ ఎక్కువైనట్లు గుర్తించి మందులు అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది.

హత్యాచారం కేసులో దష్వంత్ విడుదలపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: బాలిక హత్యాచారం కేసులో దష్వంత్ విడుదలకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. పోరూర్ వద్ద 2017లో ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసి మృతదేహాన్ని కాల్చివేసిన వేసిన కేసులో దష్వంత్ అరెస్టయ్యాడు. తర్వాత బెయిల్‌పై బయటికొచ్చిన అతను తల్లిని కూడా హత్య చేసి పారిపోవడంతో ముంబయిలో పోలీసులు అరెస్టు చేశారు. బాలిక హత్యాచారం కేసు విచారించిన చెంగల్పట్టు మహిళా కోర్టు 2018లో దష్వంత్‌కు మరణశిక్ష విధించింది. తల్లిని హత్య చేసిన కేసులో సరైన ఆధారాలు లేకపోవడంతో విడుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హత్యాచారం కేసులో దష్వంత్‌కు విధించిన మరణశిక్షను మద్రాసు హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. ఆరోపణలు రుజువు చేసేందుకు తగిన ఆధారాలు లేవని తెలిపిన సుప్రీంకోర్టు అతనికి విధించిన మరణశిక్షను రద్దు చేసి, విడుదలకు ఉత్తర్వులిచ్చింది. ఈ తీర్పును పునఃపరిశీలించాలని తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది.

శుభ్రతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శుభ్రతా కార్మికులతో మాట్లాడుతున్న బుస్సీ ఆనంద్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై కార్పొరేషన్‌లో 5, 6వ వార్డుల్లో చెత్తను సేకరించే ప్రక్రియను ప్రైవేటీకు అప్పగించకూడదనే డిమాండుతో పారిశుద్ధ్య కార్మికులు జులై 31న నిరవధిక దీక్ష ప్రారంభించారు. బుధవారం దీక్ష 119వ రోజుకు చేరింది. కార్మికులను టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఉప ప్రధాన కార్యదర్శి రాజ్‌మోహన్, ఆదవ్ అర్జున పరామర్శించారు. బుస్సీ ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శుభ్రత కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఇంటి పట్టాలు కోరుతూ సీపీఎం ఆందోళన

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం మెయ్యూరు, వేంబేడు, గురుపురం, దేవేంద్రవాక్కం, వాళవందాన్‌కోట్టై తదితర ప్రాంతాల్లో ఆది ద్రావిడ, గిరిజన తెగకు చెందిన వారు, బీడీ కార్మికులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. వీరు తమకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సుమారు 30 ఏళ్లుగా ఆందోళన చేపట్టినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీనికి నిరసనగా వారు ఊత్తుకోట తాలూకా కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళనకు దిగారు. జిల్లా కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించారు.

ఎల్‌హెచ్‌బీ బోగీలు ఎక్కడ ఆగుతాయో!

✦ పొడవుగా ఉండటంతో మారుతున్న స్థానాలు ✦ స్టేషన్లలో ఎక్కేందుకు తికమకపడుతున్న ప్రయాణికులు

\- న్యూస్‌టుడే, వడపళని

దేశవ్యాప్తంగా అన్ని జోన్లలో 'లింక్ - హాఫ్‌మన్ బుష్' (ఎల్‌హెచ్‌బీ) బోగీలు అందుబాటులోకి వచ్చాయి. దక్షిణ రైల్వేలో కూడా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఎల్‌హెచ్‌బీ బోగీలుగా మార్చారు. ఈ క్రమంలో ముఖ్యంగా చెన్నై-అరక్కోణం సెక్షనులో ప్రయాణికులు సమస్యలు చవిచూస్తున్నారు. ప్రయాణికులు డిజిటల్ సైన్ బోర్డు సూచిక మేరకు తమ రిజర్వేషన్ బోగి వచ్చి ఆగే చోట నిలబడితే అది పొరబాటే. కారణం ఎల్‌హెచ్‌బీ బోగీలు పొడవుతో కూడుకున్నవి. ఈ బోగీలు సూచిక బోర్డుకు 10 నుంచి 20 మీటర్ల దూరంలో ఆగుతున్నాయి. ఐసీఎఫ్‌లో తయారైన 24 బోగీలు, ఎల్‌హెచ్‌బీ బోగీలు 22 దాదాపు ఒకే పరిమాణంలో కనిపిస్తాయి. బోగీలకు జర్మనీలో డిజైన్ జరగ్గా మన దేశంలో తయారు చేశారు. ఈ బోగీల్లో యాంటీ క్లైంబింగ్ పరికరాలు, అగ్ని నిరోధక పదార్థాలు, డిస్క్ బ్రేక్‌లు, ఆరు గంటల బ్యాకప్‌తో కూడిన అత్యవసర లైట్ యూనిట్, అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లడానికి వీలుగా నాలుగు తలుపులు వంటి సౌకర్యాలు ఉన్నాయి. గంటకు 160 కి.మీ నుంచి 200 కి.మీ వరకు వెళ్లగలిగే విధంగా డిజైన్ చేశారు.

ఎల్‌హెచ్‌బీ బోగీ

సమస్యలు సరిచేస్తాం

దీనిపై దక్షిణ రైల్వే అధికారులు మాట్లాడుతూ.. కోచ్ నంబర్లు తప్పుగా ఏర్పాటు చేయడంపై తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, దీనిపై తనిఖీలు నిర్వహించి, ఏదైనా సమస్యలుంటే వాటిని సరిచేస్తామని తెలిపారు.

పొడవైన ప్లాట్‌ఫారాలు

దక్షిణ రైల్వే భవిష్యత్తులో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఎల్‌హెచ్‌బీ బోగీలతో మార్చడానికి ప్రణాళికలు చేస్తోంది. ఈ క్రమంలో బోగీలు పొడవుతో కూడుకున్నందున ప్లాట్‌ఫారం పొడిగింపు, అందుకు తగినట్టుగా రిజర్వేషన్ బోగీలను తెలియజేసే డిజిటల్ సూచిక సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కార్యకర్తలు, ప్రయాణికులు కోరుతున్నారు. ప్లాట్‌ఫారం పొడవు తక్కువ కావడంతో, సరైన ప్రణాళిక లేకపోవడంతో అందరికీ ఇబ్బంది కలుగుతోందని పేర్కొంటున్నారు. దక్షిణ ప్రాంతం వైపు వెళ్లే రైళ్లకు పలు స్టేషన్లలో ప్రాథమిక వసతులు, సమగ్ర పునరాభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక లేదు. ఐసీఎఫ్‌లో ఎల్‌హెచ్‌బీ బోగీలకు మారుతున్న సమయంలో మొత్తం సీట్ల సంఖ్య దాదాపు 140 వరకు తగ్గుతుందని, ఇది టికెట్ల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వెయిటింగు లిస్టు ప్రయాణికుల సంఖ్యను పెంచవచ్చని చెబుతున్నారు. ఎల్‌హెచ్‌బీ బోగీలతో కూడిన రైలు ఆగినప్పుడు తమ కోచ్ ఎక్కడికొస్తుందో ఊహించలేక పోతున్నామని, లగేజీతో ఇబ్బంది పడుతున్నామని అంటున్నారు. కావున ఎల్‌హెచ్‌బీ బోగీ పొడవుకు తగినట్టు కోచ్‌ను తెలిపే సూచిక బోర్డులను అన్ని స్టేషన్లలో క్రమంగా అమలు చేయాలని కోరుతున్నారు.

హోటళ్ల కార్మికులకు భద్రత కల్పించాలి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తేని జిల్లా ఆండిపట్టిలో తమిళనాడు హోటల్ యజమానుల సంఘం తేని జిల్లా కార్యవర్గ సమావేశాన్ని, సంఘ 31వ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసన్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రంలో సంఘవిద్రోహ శక్తులు హోటళ్లపై దాడులు జరుపుతున్నందున కార్మికులకు భద్రత కల్పించేలా చట్టాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా టీ దుకాణాలు, హోటళ్లు, వ్యాపార సంస్థలు ఏడాది పొడవునా రాత్రి సమయాల్లో తెరచి ఉంచవచ్చని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో తగిన భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యా రుణాలు అందజేత

చెక్కు అందిస్తున్న మంత్రి నాజర్

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లోని టీజేఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రుణాలు అందజేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కలెక్టర్ ప్రతాప్ అధ్యక్షత వహించగా రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి నాజర్ ముఖ్య అతిథిగా పాల్గొని 115 మంది విద్యార్థులకు రూ.4.31 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గోవిందరాజన్, పలు బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

గ్రామ సహాయకుల ఉద్యోగాలకు ముఖాముఖి వాయిదా

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లాలో ఖాళీగా ఉన్న 151 గ్రామ సహాయకులు పోస్టుల భర్తీకి ఈనెల 29న నిర్వహించాల్సిన ముఖాముఖి వాయిదా పడింది. అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నామని, తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని జిల్లా కలెక్టర్ ప్రతాప్ ప్రకటనలో పేర్కొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకానికి సన్నాహాలు

ప్రసంగిస్తున్న కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం

శోళింగర్, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా కాంగ్రెస్ నిర్వాహకుల సమావేశం బుధవారం శోళింగర్‌లో జరిగింది. ఎమ్మెల్యే మునిరత్నం అధ్యక్షత వహించారు. కేంద్ర మాజీ సహాయ మంత్రి జేడీ శీలం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. దేశంలో రాహుల్‌గాంధీ అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు పార్టీ శ్రేణులు సంపూర్ణ మనసుతో పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమిళనాడులో జిల్లాల వారీగా పార్టీలో మార్పులు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం పదిమంది వద్ద దరఖాస్తులు స్వీకరించామని, ముగ్గురిని ఎంపిక చేసి దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపుతామన్నారు. ఆ ముగ్గురిలో ఒకరిని పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసి ప్రకటిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచాక్షరం, శోళింగర్ పట్టణ అధ్యక్షుడు గోపాల్, జిల్లా ఉప కార్యదర్శి అరుణ్, కల్పన మేఘనాథన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల ఆస్పత్రికి మృతదేహాలు అందజేత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: వృద్ధాప్యంతో మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను మంగళవారం ఈరోడ్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి దానంగా అందజేశారు. ఈరోడ్ నగరం శూరంపట్టి అంబేడ్కర్ వీధికి చెందిన వ్యాపారి రాధాకృష్ణన్(80) కొన్నేళ్లుగా ఇంటికే పరిమితమయ్యారు. ఆరోగ్యం క్షీణించడంతో కోవైలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చగా చికిత్స ఫలించక ఈనెల 23న రాత్రి మృతి చెందారు. మృతదేహాన్ని వైద్య కళాశాల ఆస్పత్రికి దానంగా ఇవ్వాలని గతంలో కుటుంబీకులకు చెప్పడంతో ఈరోడ్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి అందజేశారు. ఈరోడ్ వళైయక్కార వీధికి చెందిన రామానుజం(88) ఈనెల 23న మృతి చెందగా మృతదేహాన్ని ఈరోడ్ ప్రభుత్వ కళాశాల ఆస్పత్రికి దానం చేశారు. రామానుజం 20 ఏళ్లకు ముందే తన మృతదేహాన్ని ఆసుపత్రికి ఇచ్చేలా నమోదు చేసుకున్నట్లు బంధువులు తెలిపారు.

ఆరుద్ర మోసం కేసులో ఈడీ సోదాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆరుద్ర ఫైనాన్స్ సంస్థ మోసం కేసు వ్యవహారమై చెన్నై సహా 15 చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) సోదాలు చేపట్టింది. చెన్నై అమింజకరైలో ఆరుద్ర గోల్డ్ పేరుతో ఫైనాన్స్ సంస్థ నడిపి రూ.2438 కోట్లకు పైగా మోసానికి పాల్పడింది. అమింజకరై, విల్లివాక్కం, అన్నానగర్, వేలూర్, తిరువణ్ణామలై తదితర 26 చోట్ల 2022లో తనిఖీలు చేపట్టిన ఆర్థికనేర విభాగం పోలీసులు పత్రాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.లక్ష చెల్లిస్తే వడ్డీగా రూ.36 వేలు ఇస్తారని తెలిపి వేల మంది ప్రజల నుంచి నగదు వసూలు చేసి, తిరిగివ్వకుండా మోసానికి పాల్పడినట్లు పోలీసులు జరిపిన దర్యాప్తులో తెలిసింది. మోసానికి పాల్పడిన నగదును చట్ట విరుద్ధంగా విదేశాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈడీ అధికారుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఈడీ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు.

మరుదుమలై మురుగన్ ఆలయంలో పనులపై సమీక్ష

మాట్లాడుతున్న మంత్రి శేఖర్‌బాబు, హాజరైన అధికారులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కోవై జిల్లా మరుదమలైలోని మురుగన్ ఆలయంలో రూ.57.05 కోట్లతో చేపడుతున్న పనుల పురోగతిపై చెన్నై దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో మంత్రి శేఖర్‌బాబు అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. రూ.40.53 కోట్లతో మూడు దశల్లో చేపడుతున్న అన్నదాన సత్రం, మంటపం, 11 మెట్ల మంటపాలు, ప్రహరీ తదితర పనులపై చర్చించారు. కమిషనర్ శ్రీధర్, అదనపు కమిషనర్లు దురై రవిచంద్రన్, సి.హిలరీ ప్రియ, ఎం.కవిత, జయరామన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎల్‌కు పురస్కారం

పురస్కారంతో ఎంఏ సిద్ధిక్ తదితరులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ (సీఎంఆర్‌ఎల్)కు 'గ్లోబల్ సస్టెయినబుల్ అర్బన్ మొబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్ 2025' పురస్కారం లభించింది. దిల్లీలో 20న జరిగిన కార్యక్రమంలో సీఎంఆర్‌ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఏ సిద్ధిక్ పురస్కారాన్ని అందుకున్నట్లు సంస్థ బుధవారం ప్రకటనలో పేర్కొంది.

అన్నాడీఎంకే నేతల సమావేశం

సమావేశంలో ఎస్పీ వేలుమణి, పొల్లాచ్చి జయరామన్, డి.జయకుమార్ తదితరులు

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై రాయపేటలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో అన్నాడీఎంకే సీనియర్ నేతలు ఆలోచన సమావేశం నిర్వహించారు. పార్టీ సర్వసభ్య, కార్యవర్గ సమావేశం డిసెంబరు 10న జరుగుతుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్వసభ్య సమావేశంలో ఆమోదించాల్సిన తీర్మానాలపై చర్చించారు. మాజీ మంత్రులు ఎస్పీ వేలుమణి, పొల్లాచ్చి జయరామన్, డి.జయకుమార్, సీవీ షణ్ముగం, సెమ్మలై, ఓఎస్ మణియన్, ఆర్బీ ఉదయకుమార్, అగ్రి ఎస్ఎస్ కృష్ణమూర్తి, వైగైసెల్వన్ తదితర నేతలు పాల్గొన్నారు.

తంజై పెరియకోయిల్‌ను సందర్శించిన విదేశీయులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తంజావూరులో రాజరాజచోళుడి కాలంలో నిర్మించిన ప్రసిద్ధ పెరియ కోవిల్‌ను బుధవారం నెదర్లాండ్‌కు చెందిన వంద మంది సందర్శించారు. ఆధునిక వసతులతో కూడిన సైకిళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాంతాలను తిలకించేందుకు బయలుదేరివెళ్లారు.

టిక్కెట్ ఉన్నా ప్రయాణికుడికి జరిమానా

పరిహారం చెల్లించాలని దక్షిణ రైల్వేకు వినియోగదారుల కమిషన్ ఆదేశం

వడపళని, న్యూస్‌టుడే: టిక్కెట్ ఉన్నా రైల్వే ప్రయాణికుడి నుంచి టీటీఈ జరిమానా వసూలు చేయడంపై దక్షిణ రైల్వేపరిహారం చెల్లించాలని చెన్నై(ఉత్తరం) జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఆదేశించింది. కీల్పాక్‌కు చెందిన చెల్లప్పన్, కుటుంబీకులు దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు.. సిలంబు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20631)లో గత ఏడాది డిసెంబరు 20న ఎగ్మూరు, దేవకోట్టై రోడ్డు మధ్య ప్రయాణానికి స్లీపర్ క్లాస్ టిక్కెట్ బుక్ చేసుకున్నారు. ప్రయాణతేదీ రోజున సదరు రైలు తాంబరం నుంచి బయలుదేరుతుందని ఎస్ఎంఎస్ వచ్చింది. సాయంత్రం రద్దీ సమయంలో లగేజీతో తాంబరం వరకు ప్రయాణించి రైలు ఎక్కామని కుటుంబీకులు పేర్కొన్నారు. రైలెక్కిన తర్వాత చెల్లప్పన్ ఎగ్మూరు, తాంబరం వరకున్న దూరానికి రీఫండ్ చెల్లించాలని కోరుతూ ఐఆర్సీటీసీ యాప్ ద్వారా టికెట్ డిపాజిట్ రసీదు(టీడీఆర్) దాఖలు చేశాడు. టీటీఈ సరిచూసే సమయంలో హ్యాండ్‌హెల్డ్ టెర్మినల్(హెచ్‌హెచ్‌టీ) పరికరంలో రెండు టిక్కెట్లు రద్దు చేసినట్లు కనిపించాయని చెప్పారు. ఇది పాక్షిక రీఫండ్ అని టీటీఈకి వివరించారు. టీటీఈ రూ.1,800 జరిమానా చెల్లించాలని నిర్బంధించడంతో చెల్లించామని, ఆ తర్వాత రైల్వే నుంచి రూ.45 అందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. సిస్టమ్ సింక్రనైజేషన్ పూర్తయ్యే వరకు టీడీఆర్ దాఖలు చేసిన బెర్త్‌లను రద్దు చేసినట్లు హెచ్‌హెచ్‌టీలో కనిపిస్తుందని దక్షిణ రైల్వే సమర్థిస్తూ, 2024 మే 16న రైల్వే బోర్డు విడుదల చేసిన సర్క్యులర్‌ను ఉదహరించింది. వినియోగదారుల ఫోరమే కాకుండా రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అధికార పరిధిలోకి వస్తుందని కూడా వాదించింది. చెల్లప్పన్ దాఖలు చేసిన ఫిర్యాదుపై కమిషన్ అధికార పరిధి అభ్యంతరాన్ని తిరస్కరించి, పరిహారం, వ్యాజ్యం ఖర్చుల నిమిత్తం రూ.20వేలు చెల్లించాలని ఆదేశించింది.

దక్షిణ రైల్వేలో రాజ్యాంగ దినోత్సవం

ప్రవేశిక చదువుతున్న విపిన్ కుమార్, ఇతర అధికారులు ● విద్యార్థులతో హసన్ ఫజల్, టీచర్లు

వడపళని, న్యూస్‌టుడే: దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయం, ఆరు డివిజన్లలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం జరిగింది. అదనపు జనరల్ మేనేజరు విపిన్ కుమార్, ఇతర డివిజన్లలోని మేనేజర్లు ప్రవేశిక చదివి వినిపించారు. దక్షిణ రైల్వే వర్క్ షాపుల్లో సైతం రాజ్యాంగ దినోత్సవాలు జరిగాయి.

వడపళని: ఎక్స్‌నోరా గ్రేటర్ చెన్నై, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంట్రల్ మద్రాస్' సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌కేపీడీ బాలుర మహోన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మద్రాస్ హైకోర్టు అదనపు ప్రభుత్వ న్యాయవాది ఎల్ఎస్ఎం హసన్ ఫజల్ రాజ్యాంగం గుర్తించి పలు అంశాలు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఎక్స్‌నోరా గ్రేటర్ చెన్నై అధ్యక్షుడు ఆర్.గోవిందరాజ్, టీచరు డాక్టర్ జి.వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న తమిళిసై

సైదాపేట: తమిళనాడు భాజపా దళిత విభాగం తరఫున కమలాలయంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం జరిగింది. తెలంగాణా, పుదుచ్చేరి మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. తమిళిసై మాట్లాడుతూ.. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేడ్కర్‌కు శిరసు వంచి నమస్కారం చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ వేడుకగా జరుపుకునేందుకు ఏర్పాటు చేసిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర దళిత సామాజికవర్గ విభాగ అధ్యక్షుడు సంపత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్పీఎఫ్ అధికారి పర్స ప్రవీణ్

శ్రీకనకదుర్గా మహోన్నత పాఠశాలలో..

వడపళని: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని విల్లివాక్కం శ్రీ కనకదుర్గా తెలుగు మహోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమానికి ఆర్పీఎఫ్ అధికారి పర్స ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజాస్వామ్యం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంఘ నిర్వాహకులు, సభ్యులు

టీనగర్: చెన్నైలోని కస్టమ్స్ హౌస్‌లో మద్రాస్ కస్టమ్స్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజాజీ సాలైలోని కస్టమ్స్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఆదిలక్ష్మణన్, కోశాధికారి ఎంఎస్ కార్తికేయన్ నేతృత్వంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. చెన్నై కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ ఎన్.మోహన్, అసిస్టెంట్ కమిషనర్ రాధాకృష్ణన్, రమేశ్‌బాబు, మునుస్వామి, ఇందిర, శశిరేఖ, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ సభ్యుడిగా దివ్యాంగుడు

మేఘనాథన్‌కు నియామక ఉత్తర్వు అందజేస్తున్న దృశ్యం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఉత్తర్వు జారీ చేసిన నేపథ్యంలో తిరుత్తణి నగరపాలక సంస్థలో దివ్యాంగుడైన జె.మేఘనాథన్ బుధవారం నామినేటెడ్ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ శరవణకుమార్ నియామక ఉత్తర్వులను అందజేసి పదవీ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధ్యక్షురాలు సరస్వతి భూపతి, ఉపాధ్యక్షుడు సామిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌కుమార్ పిటిషన్‌పై ఈడీ జవాబివ్వాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: తనపై జారీచేసిన లుక్ అవుట్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ తమ్ముడు అశోక్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై జవాబివ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ)కి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. సెంథిల్‌బాలాజీ, అశోక్‌కుమార్ తదితర 13 మందిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. అశోక్‌కుమార్ దర్యాప్తునకు హాజరుకాకుండా పరారీలో ఉండడంతో లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని అశోక్‌కుమార్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనం విచారణ జరిపింది.

వివాహితను ప్రియుడితో పంపిన పోలీసులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: దిండుగల్ జిల్లా వేడచందూరుకు చెందిన వైష్ణవికి బంధువుతో వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. వేడచందూరులో కొద్దినెలల క్రితం తిరునాల నిర్వహించగా దిండుగల్‌కు చెందిన సూర్య అనే వ్యక్తి అక్కడికి రాగా అతనితో వైష్ణవి వివాహేతర సంబంధం పెట్టుకుంది. విషయం ఇద్దరి బంధువులకు తెలియడంతో మందలించారు. సూర్య వైష్ణవితో తిరుప్పూరులో వేరు కాపురం పెట్టాడు. ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరిని బుధవారం పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి విచారించారు. వైష్ణవి తన భర్తతో కాదని సూర్యతోనే కాపురం చేస్తానని తేల్చి చెప్పింది. దీంతో ఆమెను ప్రియుడి వెంట పంపించారు.

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)
O.S.No. 472 of 2023
చెవుల సత్యనారాయణ ... వాది
Vs.
1. చెవుల యుగంధర్
మరియు ఇతరులు ... ప్రతివాదులు
నోటీసు
To: D17 :- పి.యస్. రాధ జయశీలా, W/o. నాగరాజన్ రాజశీలన్, D/o. శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (స్కూల్ ఆఫ్ లా), వెల్టాప్స్, నెం: 11 A, పి.జి. మాణిక్కమ్‌నగర్, 1వ వీధి, జామిన్ పల్లవరమ్, గాందీబొమ్మ దగ్గర, చెన్నై, తమిళనాడు - 600117.
పై తెలిపిన వాది మీ మరియు ఇతరుల మీద పై నెంబరు కేసును పై వారి కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం తే 01-12-2025దీకి వాయిదా అయియున్నది. కావున ఆరోజు ఉ. 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
యస్. శ్రీనివాసమూర్తి, B.A., B.L.,
వాది తరఫు అడ్వకేట్, నెల్లూరు.

క్రిమినల్ కేసుతో ఉద్యోగం కోల్పోయిన వ్యక్తి

రూ.8 లక్షలు పరిహారం ఇవ్వాలి: మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: క్రిమినల్ కేసు కారణంగా ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన వ్యక్తికి పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. తంజావూరు జిల్లా మదుక్కూర్‌కి చెందిన శరత్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. తనతో పాటు ఐదుగురు దోపిడీ చేయాలనే ఉద్దేశంతో గుమిగూడినట్లు 2017లో పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎనిమిదేళ్లుగా ఇప్పటి వరకు పోలీసులు అభియోగపత్రం దాఖలు చేయలేదని, కేసు రద్దు చేయాలని ఓకోరారు. ఈ పిటిషన్ న్యాయమూర్తి జస్టిస్ పుగళేంది ఎదుట విచారణకు వచ్చింది. కేసు కారణంగా పిటిషనర్ ఉద్యోగానికి వెళ్లలేకపోయాడని, వీసా దరఖాస్తులు నిరాకరించారని పిటిషనరు తరఫున తెలిపారు. పిటిషనర్‌పై కేసు నమోదు చేసినప్పటి నుంచి మదుక్కూర్ పోలీస్ స్టేషన్‌లో 10 మంది ఇన్‌స్పెక్టర్లు విధులు నిర్వహించారని తంజావూరు ఎస్పీ తరఫున దాఖలైన జవాబు పిటిషన్‌లో పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసేందుకు చర్యలు చేపట్టలేదన్నారు. సంబంధిత 10 మంది ఇన్‌స్పెక్టర్లపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి ఆధారాల్లేవని, అబద్ధపు కేసుగా పేర్కొంటూ న్యాయమూర్తి కొట్టివేశారు. కేసు రద్దు చేస్తే పిటిషనర్‌కు న్యాయం దక్కదని, ఎనిమిదేళ్లు ఉద్యోగ అవకాశాలు, సమాజంలో మంచి పేరుతో జీవించే హక్కు కోల్పోయాడని తెలిపారు. ప్రభుత్వం మూడు నెలల్లో రూ.8 లక్షల పరిహారం ఇవ్వాలని, నగదుని సంబంధిత పోలీసు అధికారుల నుంచి వసూలు చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పాఠశాల భవనాలు ప్రారంభం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీప చోళవరం ప్రభుత్వ బాలికల మహోన్నత పాఠశాలలో రూ.3.76 కోట్లతో 16 తరగతి గదులు కొత్తగా నిర్మించారు. ఎమ్మెల్యే సుదర్శనం బుధవారం ప్రారంభించారు. పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని వృథా చేయక శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. చోళవరం యూనియన్ డీఎంకే కార్యదర్శి కరుణాకరన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని గదిలో పెట్టి తాళం వేసిన ఉపాధ్యాయులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రం ఇడుక్కి జిల్లా గడేసిగడువుకు చెందిన కార్తిక్ తేయాకు ఎస్టేట్‌లో పని చేస్తున్నాడు. ఈయన కుమారుడు రామ్(9) తేని జిల్లా గూడలూరు సమీపం కరునాక్కముత్తన్‌పట్టిలోని వసతిగృహంలో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం బడి ముగియడంతో విద్యార్థులందరూ ఇళ్లకు వెళ్లిపోయారు. రామ్ హాస్టల్‌కు చేరుకోకపోవడంతో సిబ్బంది సుమారు 2 గంటల పాటు అనేక చోట్ల వెతికినా కనిపించలేదు. అనుమానంతో పాఠశాలకు చేరుకోగా ఓ గది నుంచి ఏడుపు శబ్దం వినిపించి కిటికీల ద్వారా పరిశీలించగా రామ్ గదిలో ఉన్నట్లు గుర్తించారు. ప్రధానోపాధ్యాయుడికి సమాచారం అందించడంతో ఆయన అక్కడకు చేరుకుని తాళం తీసి రామ్‌ను హాస్టల్‌కు పంపించారు. పాఠశాల ముగియడంతో రామ్ బల్లపై నిద్రించడాన్ని ఉపాధ్యాయులు గమనించక పొరబాటున గదికి తాళం వేసినట్లు తేలింది.

ఏఐ సాయంతో బాలుడి కోసం గాలింపు

క్రిష్వంత్ ఏఐ చిత్రం

మహాబలిపురం, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలుడిని గుర్తించేందుకు పోలీసులు ఏఐ సాయం తీసుకుంటున్నారు. చెంగల్పట్టు జిల్లా తాంబరం సమీప సేలయూర్ వడువంజేరి అన్నావీధికి చెందిన సతీష్ కుమార్, ఉషా దంపతుల 13 ఏళ్ల కుమారుడు క్రిష్వంత్ 2023 ఆగస్టు 8న పాఠశాలకు వెళ్లి తిరిగొచ్చి సాయంత్రం బయటికెళ్లాడు. తిరిగిరాకపోవడంతో తల్లిదండ్రులు పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సేలయూర్ పోలీసులు సీసీటీవీ దృశ్యాలను పరిశీలించినా ఫలితం లేకపోయింది. కుమారుడిని కనిపెట్టి అప్పగించాలని బాలుడి తండ్రి మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తును యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీసులు చేపట్టారు. ప్రస్తుతం 15 ఏళ్ల వయసులో బాలుడు ఎలా ఉంటాడో ఏఐ సాయంతో చిత్రం రూపొందించి గాలింపు ముమ్మరం చేశారు.

విలన్ పాత్రలో నటించడమే ఇష్టం

హీరో మునీష్‌కాంత్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కిషోర్ ముత్తురామలింగం దర్శకత్వంలో మునీష్‌కాంత్ హీరోగా నటించిన 'మిడిల్‌క్లాస్' చిత్రం గతవారం విడుదలై ప్రేక్షకాదరణ పొందింది. తిరుచ్చి ఎల్ఏ థియేటర్‌లో బుధవారం సినిమా తిలకించిన అనంతరం మునీష్‌కాంత్ విలేకరులతో మాట్లాడారు. ఓటీటీ హవా నడుస్తున్న ప్రస్తుత తరుణంలో మిడిల్ క్లాస్ లాంటి మంచి సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు థియేటర్లకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. తనకు హీరో కన్నా విలన్‌గా నటించడమే ఇష్టమని వెల్లడించారు. నటుడు విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'లో నటించేందుకు ఆసక్తి కనబరచినా నిరాశే మిగిలిందన్నారు. ధనుష్‌తో మరోసారి కలిసి నటించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. రాజకీయాల్లో ప్రవేశించే అవకాశంలేదని స్పష్టం చేశారు.

EENADU Classifieds
REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
TUDA APPROVED Plots available with all Modern Amenities & Ready to Construction Suitable for Commercial Building for more Rental Purpose at Sri City TADA, Tirupati (Dist). 99592 21918.

(c) eenadu

సంతోష్ ప్రతాప్, ప్రవీణ్ ప్రధానపాత్రల్లో కొత్త చిత్రం

చెన్నై, న్యూస్‌టుడే: సినిమా టూర్ ఎంటర్‌టైన్‌మెంట్, బి స్క్వేర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'ప్రొడక్షన్ నంబరు1' చిత్రాన్ని నిర్మాత సూర్యదేవి బాబు నిర్మిస్తున్నారు. దర్శకులు నక్కీరన్, ఆనంద్ సంయుక్తంగా దర్శకత్వం వహించనున్నారు. చిత్రీకరణ పూజా కార్యక్రమంతో బుధవారం ప్రారంభమైంది. నటుడు సెంథిల్ క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు. ఇద్దరు హీరోలకు ప్రాధాన్యత ఉన్న ఈ చిత్రంలో సంతోష్ ప్రతాప్, 'అప్పుచ్చి గ్రామం' నటుడు ప్రవీణ్ ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. నాయికల్లో ఒకరిగా చిత్ర నిర్మాత సూర్యదేవి బాబు నటిస్తుండగా మరొక నాయికను త్వరలో ఎంపిక చేయనున్నారు. జయప్రకాశ్, వినోదిని, విజయ్ టీవీ ఫేమ్ దీప, సాయి దీన, 'కల్లూరి' వినోద్, ఆదిత్య టీవీ కదిర్, మదన్, 'నాన్ మగాన్ అల్ల' మహేంద్రన్ తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటించనున్నారు. ఈ చిత్రం సరదాగా ఉండే వినోదాత్మకమైన, క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందనుందని చిత్రబృందం తెలిపింది. తంజావూర్, పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణను డిసెంబరు తొలి వారంలో చేపట్టనున్నారు.

కార్యక్రమంలో సంతోష్ ప్రతాప్, సూర్యదేవి బాబు, ప్రవీణ్ తదితరులు

డిసెంబరు 5న థియేటర్లలోకి లాక్‌డౌన్

చెన్నై, న్యూస్‌టుడే: నటి అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రధారిగా నటిస్తున్న చిత్రం 'లాక్‌డౌన్'. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న చిత్రానికి ఎ.ఆర్.జీవా దర్శకత్వం వహిస్తున్నారు. కరోనా సమయంలో జరిగిన యథార్థ ఘటన ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం డిసెంబరు 5న విడుదల కానుంది. చిత్రంలోని 'కనా కలైందుమే పోనదే' పాటను చిత్రబృందం విడుదల చేసింది.

చిత్రం పోస్టరు

మనసు వలికిదు... పాట విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు విజయ్ ఆంటోని సోదరి కొడుకు అజయ్ దీషన్, ధనుష జంటగా నటిస్తున్న చిత్రం 'పూకి'. పాండియరాజన్, సునీల్, ఇందుమతి మణికంఠన్, వివేక్ ప్రసన్న, బ్లాక్ పాండి, ఆదిత్య కదిర్, ప్రియాంక తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ ఆంటోని నిర్మిస్తున్న చిత్రానికి 'సలీం' చిత్ర ఛాయాగ్రాహకుడు గణేశ్ చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న విడుదల కానున్న చిత్రం నుంచి తొలి సింగిల్ 'మనసు వలికిదు'ను చిత్రబృందం విడుదల చేసింది. ప్రేమ ఎడబాటు ప్రధానంగా ఈ పాట సాహిత్యం ఉంది. పాటను విజయ్ ఆంటోని, కరేష్మా రవిచంద్రన్ కలిసి పాడారు.

పాటలోని ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై సెంట్రల్-షాలిమార్ ప్రత్యేక రైలు సేవలు పొడిగింపు

వడపళని, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-షాలిమార్-డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ వీక్లీ ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగించినట్లు దక్షిణ రైల్వే బుధవారం ప్రకటన విడుదల చేసింది. ● 02841 షాలిమార్‌లో డిసెంబరు 1, 8, 15, 22, 29 (సోమవారం) 18.30కు బయలుదేరి మరుసటి రోజు 23.30కి చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది. ● 02842 చెన్నై సెంట్రల్‌లో 3, 10, 17, 24, 31 (బుధవారం) 04.30కి బయలుదేరి మరుసటి రోజు 11.20 గంటలకు షాలిమార్ వెళ్తుంది. రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయి.

జాలర్ల సంఘం సమావేశం

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీప పళవేర్కాడు ప్రాంతం బంగాళాఖాతానికి ఆనుకుని ఉంది. ఈ ప్రాంతంలో 40కి పైగా జాలరి గ్రామాల్లో సుమారు 36 వేల మంది జాలర్లు ఉన్నారు. జాలర్ల సంఘ ప్రతినిధుల సమావేశం పళవేర్కాడులో బుధవారం నిర్వహించారు. ఏపీలోని శ్రీహరికోటలోని ఇస్రో నుంచి శాటిలైట్లు ప్రయోగించే సమయంలో చేపల వేటకు నిషేధం విధిస్తుండడంతో ఉపాధి కోల్పోతున్నామని, అలాంటి సందర్భాల్లో తమకు పరిహారం అందజేయాలని కోరారు. పళవేర్కాడులోని టాస్మాక్ దుకాణాన్ని తొలగించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వివిధ సమస్యలు పరిష్కరించాలనే డిమాండుతో డిసెంబరు ఒకటిన పళవేర్కాడులో దీక్ష చేపట్టేందుకు తీర్మానించారు.

సమావేశంలో మంత్రి మెయ్యనాథన్, అధికారులు

సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై డీఎంఎస్ ప్రాంగణంలోని సీర్‌మరబినర్ సంక్షేమ బోర్డు సమావేశ హాలులో బోర్డు నాలుగో సమావేశం బుధవారం జరిగింది. దీనికి వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖ మంత్రి, సీర్‌మరబినర్ బోర్డు అధ్యక్షుడు మెయ్యనాథన్ అధ్యక్షత వహించారు. వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, సీర్‌మరబినర్ సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి శరవణవేల్‌రాజ్, వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. బోర్డు ద్వారా సీర్‌మరబినర్ సామాజికవర్గ ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు. పలు సూచనలు చేశారు.

ఎడప్పాడి నియోజకవర్గంలో వివాదం

బీఎల్వోలపై డీఎంకే ఎంపీ ఒత్తిడి

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఎడప్పాడి శాసనసభ నియోజకవర్గం పరిధిలోని సిత్తూర్ గ్రామ పంచాయతీ ప్రాంతంలో జరిగిన సమావేశంపై తీవ్ర వివాదం రేగుకుంది. సర్వే చేస్తున్న పోలింగ్ బూత్ స్థాయి అధికారులు తమకు అనుకూలంగా వ్యవహరించాలని డీఎంకే ఎంపీ ఆదేశించినట్లు ఆరోపిస్తూ అన్నాడీఎంకే నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సిత్తూర్ గ్రామంలో 25న బీఎల్‌వోలతో సమావేశం జరిగింది. సుమారు 15 మంది పోలింగ్‌బూత్ స్థాయి అధికారులు, ఇద్దరు మండల అభివృద్ధి అధికారులు హాజరైనట్లు సమాచారం. డీఎంకే ఎంపీ సెల్వగణపతి బీఎల్‌ఓలను ఉద్దేశించి మాట్లాడుతూ డీఎంకే వర్గాలు చెప్పిన విధంగా 'సర్' పనులు నిర్వహించాలని, రెండుసార్లు ఓట్లు నమోదు చేసుకున్న వారిని, వలస వెళ్లిన వారిని, చనిపోయిన వారి ఓట్లను తొలగించవద్దని ఎంపీ ఆదేశించినట్లు అన్నాడీఎంకే వర్గాలు ఆరోపించాయి. ఎడప్పాడి నియోజకవర్గ ఎమ్మెల్యే రాజమాణిక్యం, అన్నాడీఎంకే బూత్ లెవల్ ఏజెంట్ మునికుమార్‌తో పాటు ముఖ్య నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ బృందాదేవిని కలిసి ఫిర్యాదు అందించారు. చట్టవిరుద్ధంగా ఈ సమావేశం నిర్వహించారని, ఇది ఎన్నికల విధుల్లో జోక్యం చేసుకోవడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కలెక్టర్ బృందాదేవికి వినతిపత్రం అందిస్తున్న అన్నాడీఎంకే నేతలు

ముదుమలైలో ఆడ ఏనుగు మృతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ముదుమలై టైగర్ రిజర్వు ఫారెస్టులోని క్రాస్‌కట్ అబ్జర్వేషన్ టవర్ ప్రాంతంలో మంగళవారం అటవీ శాఖ గస్తీ చేపడుతుండగా 32 ఏళ్ల వయసు ఉన్న ఆడ ఏనుగు కళేబరం కనిపించింది. ముదుమలై టైగర్ రిజర్వు పశు వైద్యుడు రాజేష్ నేతృత్వంలోని బృందం కళేబరానికి శవపరీక్ష నిర్వహించి అక్కడే ఖననం చేశారు.

తల్లిని కోల్పోయిన అంధ యువతికి ప్రభుత్వ ఉద్యోగం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తెన్కాసి జిల్లా కడయనల్లూర్ సమీపం తిరుమంగళం-కొల్లం జాతీయ రహదారిపై జీవల రెండు ప్రైవేట్ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఆరుగురు మృతి చెందగా 30 మందికిపైగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రమాదంలో తల్లిని కోల్పోయిన అంధురాలైన యువతి కీర్తన తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని ముఖ్యమంత్రి స్టాలిన్‌ను కోరారు. సీఎం ఆదేశం మేరకు తెన్కాసి కలెక్టర్ ఏకే కమల్ కిషోర్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ఆ యువతికి ప్రభుత్వ ఉద్యోగ నియామకపత్రాన్ని బుధవారం అందజేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పులియంగుడికి చెందిన మల్లిక భర్త గతంలో మృతి చెందగా బీడీలు చుడుతూ కుమార్తె కీర్తనను బీఎడ్ వరకు చదివించింది.

నియామకపత్రం అందిస్తున్న కలెక్టర్ కమల్ కిషోర్

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌కు చెందిన రాజేంద్రప్రసాద్, స్వరూపరాణి.. రూ.1,00,500 విరాళంగా ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు బుధవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

విరాళం అందజేస్తున్న రాజేంద్ర ప్రసాద్, స్వరూపరాణి కుటుంబ సభ్యులు

ఘనంగా కుంభాభిషేక వేడుకలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆగ్నేయ గణపతి ఆలయంలో కుంభాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బేరివారి మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన యాగ కలశాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రోచ్చారణల మధ్య వినాయకస్వామి విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేశారు. ఆలయ ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యురాలు విశాలి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ, సూపరింటెండెంట్ నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు

వేడుకల్లో పాల్గొన్న ఆలయ ఈవో, ట్రస్టుబోర్డు సభ్యులు

వైభవంగా లక్ష బిల్వార్చన

పుత్తూరు, న్యూస్‌టుడే: శ్రీ కామాక్షీ సమేత శ్రీ సదాశివేశ్వరాలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం 49వ లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో జ్యోతి పూజ నిర్వహించారు. స్వామిని విశేషంగా అలంకరించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ అయ్యప్ప స్వామి ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

అలంకరణలో అయ్యప్పస్వామి

ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం చెన్నై నుంచి కోవైకు వెళ్లి అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రాత్రి ఈరోడ్‌కు చేరుకోగా స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు, ప్రజలు -వేళచ్చేరి, న్యూస్‌టుడే

వ్యాను, కారు ఢీ

ఇద్దరు ఏపీ భక్తులు దుర్మరణం

ప్యారిస్: రామేశ్వరం సమీపంలో వ్యాను, కారు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు భక్తులు మృతి చెందారు. పోలీసుల వివరాల మేరకు.. హరియాణాకు చెందిన అయ్యప్ప భక్తులు మంగళవారం రాత్రి రామేశ్వరానికి చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజామున స్వామి దర్శనం ముగించుకుని టెంపోలో చెన్నైకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి రామేశ్వరానికి పర్యాటకులతో ఓ కారు వచ్చింది. రామనాథపురం జిల్లా ఉచ్చిపుళ్లి ప్రాంతంలోని నాగాచ్చి సమీపంలోని హైవేపై టెంపో వ్యాను, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కారు ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. అందులో ప్రయాణించిన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన పైడి సాయికుమార్(24), నవీన్‌కుమార్(23) అక్కడికక్కడే మృతి చెందారు. కారులోని నలుగురు ప్రయాణికులు, టెంపో వ్యానులోని 9 మంది తీవ్రంగా గాయపడ్డారు.

చిన్నారిని చంపిన కసాయి తల్లి

వేలూరు, న్యూస్‌టుడే: నవమాసాలు మోసిన కన్నతల్లే మాతృత్వాన్ని మరిచి కసాయిగా మారింది. ముక్కుపచ్చలారని పసికందును నీటితొట్టిలో పడేసి హత్యకు పాల్పడింది. తిరుపత్తూరు జిల్లా ఆంబూరు మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డితోపు ప్రాంతానికి చెందిన అక్బర్‌బాషా ఆస్లియాదాస్మిన్ భార్యాభర్తలు. వారికి అభిమాఫాతిమా(5) మహ్మద్‌ఆదినాన్(2), హర్బాఫాతిమా(మూడు నెలలు) సంతానం ఉన్నారు. తుట్టిపట్టు వద్ద ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో అక్బర్‌బాషా పనిచేస్తున్నాడు. ఆయన ఎప్పటిలాగే మంగళవారం ఫ్యాక్టరీకి వెళ్లగా భార్య ముగ్గురు పిల్లలతో ఇంట్లో ఒంటరిగా ఉంది. మంగళవారం మధ్యాహ్నం మూడు నెలల బిడ్డ కనిపించడం లేదని ఇంటి యజమానురాలు ఆస్లియాను అడిగింది. మెట్ల కింద ఉన్న నీటి ట్యాంక్‌లో పసికందు తేలియాడుతుండగా గుర్తించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు చిన్నారి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని శవపరీక్ష నిమిత్తం తరలించారు. తల్లిదండ్రులను పోలీసులు విచారించగా ముగ్గురు పిల్లలను పెంచలేకే చిన్నారిని హత్య చేసినట్లు తల్లి అంగీకరించింది. ఆస్లియాదాస్మిన్‌ను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు.

భర్తను హత్య చేసిన భార్య అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: భర్తను హత్య చేసిన భార్యను పోలీసులు అరెస్టు చేశారు. చెన్నై కొడుంగైయూర్‌కు చెందిన మణికంఠన్(34)కు భార్య శరణ్య, ఇద్దరు పిల్లలున్నారు. మద్యం అలవాటు ఉన్న మణికంఠన్ కొద్ది నెలల కిందట శరణ్య తరచూ ఎవరితోనో సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించి మందలించాడు. ఈనెల 23న మణికంఠన్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు శరణ్య అతని అక్క ఉమామహేశ్వరికి ఫోన్‌లో చెప్పింది. ఆమె ఇంటికి వచ్చి చూసి తన తమ్ముడి మృతిలో అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మణికంఠన్‌ను శరణ్య గొంతునులిమి హత్య చేసి, ఆత్మహత్య చేసుకున్నట్లు నాటకం ఆడినట్లు దర్యాప్తులో తెలిసింది.

శరణ్య

శిశువు మృతదేహం లభ్యమైన ఘటనలో ఇద్దరు..

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపంలోని ఓ ఆస్పత్రి పక్కనే ఉన్న మురుగుకాలువలో ఇటీవల శిశువు మృతదేహం లభ్యమైన ఘటనకు సంబంధించి ఇద్దరి అరెస్టు చేశారు. రాణిపేట జిల్లా ఆర్కాడు సమీపంలోని తాయనూరుకు చెందిన వినోద్ కుమార్(25) చెన్నైలో భవన నిర్మాణ కార్మికుడు. ఆయన భార్య మునియమ్మాళ్(24) ఈనెల 22న రాత్రి నెలలు నిండకుండానే ప్రసవించడంతో శిశువు మృతి చెందింది. మృతదేహాన్ని వినోద్ అతని తల్లి సుమతికి అప్పగించగా ఆమె పక్కనే ఉన్న మురుగుకాలువలో పడేసినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా తెలిసింది. వినోద్, సుమతిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు.

ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం చేసిన మహిళ..

వేలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన మహిళను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వేలూరు జిల్లా గుడియాత్తం సమీపంలోని భువనేశ్వరీపేటై ప్రాంతానికి చెందిన సంతోష్, కల్లూరు ప్రాంతానికి చెందిన వెంకటేశన్, చెంగల్పట్టు వద్ద ఉన్న ఓ సెల్‌ఫోన్ దుకాణంలో పనిచేస్తున్నారు. చెంగల్పట్టు ప్రాంతానికి చెందిన సుమతి అనే ఓ మహిళ తరచూ దుకాణానికి వచ్చిపోతుండగా వారితో పరిచయం ఏర్పడింది. ఆమె రెవెన్యూ డిపార్టుమెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగాలను ఇప్పిస్తానని సంతోష్, వెంకటేశన్‌లను నమ్మించి రూ.17.5 లక్షలు తీసుకుని నియామక పత్రాలు, గుర్తింపు కార్డులు పోస్టు ద్వారా యువకులకు పంపించింది. అవి నకిలీవిగా గుర్తించిన సంతోష్, వెంకటేశన్ గుడియాత్తం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చెంగల్పట్టులో సుమతిని అరెస్టుచేసి సెల్‌ఫోన్, ఏటీఎం కార్డు, నకిలీ రబ్బరు స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.

కారు విడిభాగాలు చోరీ కేసులో నలుగురు..

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపంలోని ధర్వాజీ ప్రాంతానికి చెందిన హర్షద్ ఈనెల 22న కాంచీపురం సమీపంలోని ఒరగడం ప్రాంతం నుంచి బెంగుళూరుకు కంటైనర్ లారీలో కారు విడిభాగాలు తీసుకుని బయలుదేరాడు. లారీని ఆంబూరు సమీపం జమీన్ వద్ద ఉన్న దాబా పక్కన ఆపి ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో కారులో దాబాకు వచ్చిన కొందరు యువకులు కంటైనర్ తలుపు తాళం పగులగొట్టి రూ.13 లక్షల విలువైన కారు విడిభాగాలను ఎత్తుకెళ్లారు. డ్రైవర్ హర్షద్ ఆంబూరు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా సీసీటీవీ పుటేజీల ఆధారంగా గుడియాత్తం ప్రాంతానికి చెందిన జునెత్, షఫిక్‌మహ్మద్, మహ్మద్ అహ్మద్, హబీబ్‌పూర్‌కు చెందిన రెహమాన్ అనే నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు.

హత్య కేసులో వృద్ధురాలికి జీవితఖైదు

వేళచ్చేరి, అరక్కోణం, న్యూస్‌టుడే: హత్య కేసులో 70 ఏళ్ల వృద్ధురాలికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పునిచ్చారు. తేని జిల్లా తేవారం ప్రాంతానికి చెందిన మారిసెల్వం, ఇతని ఇంటి సమీపంలో ఇరుమాయి(70) అనే వృద్ధురాలు నివాసం ఉండేవారు. ఇద్దరి ఇళ్ల మధ్య ఉన్న ప్రహరీ నుంచి నీటి లీకేజీ కారణంగా వారిద్దరూ గొడవపడేవారు. మారిసెల్వం ఇంటిని ఖాళీ చేసి మరోచోటుకు మారాడు. మారిసెల్వం బంధువు గతేడాది మృతి చెందడంతో గతంలో నివాసం ఉన్న ప్రాంతానికి వెళ్లాడు. అక్కడికి వచ్చిన ఇరుమాయి తన వెంట తీసుకొచ్చిన పెట్రోల్‌ను మారిసెల్వంపై పోసి నిప్పంటించింది. తీవ్రంగా గాయపడిన అతను తేని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. తేవారం పోలీసులు కేసు నమోదు చేసి ఇరుమాయిని అరెస్టు చేసి తేని జిల్లా ప్రన్సిపల్ సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ ముగియడంతో ఇరుమాయిని దోషిగా నిర్ధారించిన న్యాయమూర్తి జె.నటరాజన్ ఆమెకు జీవిత కారాగార శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పెరుమాయి

అత్యాచారం కేసులో 20 ఏళ్లు...

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మైనర్ బాలికను లైంగికంగా వేధించిన వ్యక్తికి 20 ఏళ్ల కారాగార శిక్ష విధిస్తూ ఈరోడ్ మహిళా కోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరువణ్ణామలై జిల్లా కడలాడి కేట్టవరంపాళయం కూత్తాండవర్ కోయిల్ వీధికి చెందిన కార్మికుడు సెల్వం వరపు అలియాస్ కరడి సెల్వం(38) మొడక్కురిచ్చిలో చెరకు కొట్టే పనులకు వెళ్లాడు. వివాహితుడైన అతను అక్కడ 14 ఏళ్ల బాలికతో పరిచయం ఏర్పరచుకుని పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, బంధువులు సెల్వంను ఊరి నుంచి తరిమేశారు. సేలం ఇరుంబాలై అళగుచత్రం పచ్చయమ్మన్ కోయిల్‌వీధికి చెందిన సుబ్రమణికి రెండు కుటుంబాల సమ్మతంతో బంగ్లా పుదూర్‌లోని ఓ ఆలయంలో 2022 మార్చి 3న బాలికకు వివాహం చేశారు. సమాచారం తెలుసుకున్న సత్యమంగళం మహిళా పోలీసులు సుబ్రమణిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బాలిక నాలుగు నెల గర్భవతి అని వైద్యపరీక్షలో తెలిసింది. అందుకు కారణం సెల్వం అని బాలిక పోలీసులతో చెప్పడంతో అతన్ని పోక్సో చట్టం కింద అరెస్ట్ చేశారు. తుది విచారణ మహిళా కోర్టులో జరిగింది. బాలికపై అత్యాచారానికి పాల్పడిన కరడి సెల్వంకు 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి స్వర్ణకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అత్యాచారానికి గురైన బాధిత బాలికకు రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని సిఫారసు చేశారు.

హత్య కేసులో ముగ్గురికి...

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రదీప్ అంబత్తూరులోని ప్రైవేటు కంపెనీలో పని చేశాడు. ఈయన పూందమల్లి సమీప కాట్టుపాక్కంలో 2017లో హత్యకు గురయ్యాడు. పూందమల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టి చెన్నైకి చెందిన హరికుమార్, పశ్చిమబెంగాల్‌కు చెందిన రాజూన్ కిన్ను, అన్సారీ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. మద్యం మత్తులో ఏర్పడిన తగాదాలో ప్రదీప్ హత్యకు గురైనట్లు తేలింది. దీంతో నిందితులు ముగ్గురిని పోలీసులు పూందమల్లి కోర్టులో కేసు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో హరికుమార్‌కు ఏడేళ్లు, రాజూన్ కిన్ను, అన్సారీలకు రెండేళ్ల చొప్పున జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి విజయకుమార్ బుధవారం తీర్పు ఇచ్చారు.

రూ.3 లక్షల సామగ్రి చోరీ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మప్పేడు సమీపం గోవిందమిట్టలో ప్రైవేటు సంస్థకు చెందిన కాగితాల తయారీ కర్మాగారం ఉంది. ఇందులో రూ.3 లక్షల విలువ చేసే సామగ్రి చోరీకి గురైంది. మేనేజర్ శివశంకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి చెవులు కోసి కమ్మలు...

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట వద్ద ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలి చెవులు కోసి కమ్మలను ఎత్తుకుపోయిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. రాణిపేట జిల్లా సిప్కాట్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... వాలాజాపేట పంచాయతీ యూనియన్ అగ్రహారం సమీపంలోని మలమేడు గ్రామానికి చెందిన మురుగన్ భార్య సాలమ్మాళ్(70) ఉంటోంది. వృద్ధాప్యం కారణంగా భర్త మురుగన్ ఏడేళ్ల కిందట మృతి చెందాడు. అప్పటి నుంచి ఆమె ఒంటరిగా నివసిస్తుంది. బుధవారం తెల్లవారుజామున ఈ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. గుర్తు తెలియని దుండగులు సాలమ్మాళ్ ఇంట్లోకి ప్రవేశించి రెండు చెవులు కోసి బంగారు కమ్మలను చోరీ చేశారు. గాయాలతో పడిఉన్న వృద్ధురాలిని స్థానికులు 108 ద్వారా వాలాజాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గర్భిణీ బలవన్మరణం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: నాగపట్నం జిల్లా అగరకొందగైకి చెందిన నందిని(27) చెన్నైలోని ఓ ప్రైవేటు కంపెనీ ఉద్యోగి. ఈమె తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం చోళవరం గాంధీనగర్‌కు చెందిన రాహుల్‌ను ప్రేమించింది. ఆగస్టు 29న చెన్నై వడపళనిలోని ఆలయంలో ప్రేమవివాహం చేసుకుంది. ప్రస్తుతం ఆమె 2 నెలల గర్భవతి. సరిగా అన్నం తినకపోవడంతో అత్త మందలించింది. మనస్తాపం చెందిన నందిని పడకగదిలో మంగళవారం రాత్రి ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందింది. చోళవరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. నందిని మృతిలో అనుమానం ఉందని బంధువులు చోళవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చోరీకి పాల్పడిన ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చోరీకి పాల్పడిన ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేశారు. శివగంగై జిల్లా కాళైయార్‌కోవిల్ సమీపం వళయంపట్టి అరుళ్‌నగర్‌కు చెందిన జాన్‌కెన్నడి అక్టోబరు 30న చెన్నై నుంచి పాండ్యన్ ఎక్స్‌ప్రెస్ రైల్లో రూ.60 లక్షల నగదుతో తిరుచ్చికి చేరుకున్నాడు. తిరుచ్చి జంక్షన్ రైల్వేస్టేషన్‌లో ఓ ముఠా తాము పోలీసులని, నగదుకు లెక్కలు చూపాలంటూ బెదిరించగా నగదును వారికి ఇచ్చాడు. ముఠా అక్కడ నుంచి పారిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి తిరుచ్చికి చెందిన రైల్వే పోలీసులు జాన్సన్ క్రిస్టోఫర్, దీనదయాళన్, తిరువెరుంబూరుకు చెందిన రంజిత్, రాజేంద్రన్‌ను ఇటీవల అరెస్టు చేసి తిరుచ్చి కేంద్ర కారాగారానికి తరలించారు. జాన్సన్ క్రిస్టోఫర్, దీనదయాళ్‌ను సస్పెండు చేస్తూ తిరుచ్చి రైల్వే ఎస్పీ రాజన్ బుధవారం ఆదేశించారు.

కాలువలో పడి వృద్ధుడి మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా చోళవరం సమీప పన్నీరువాక్కానికి చెందిన గోవిందన్(76) పుళల్ చెరువు నుంచి అదనపు నీటిని తెరచి వదిలే కాలువలో బుధవారం చేపలు పడుతుండగా అదుపు తప్పి పడి మృతి చెందాడు. రెడ్‌హిల్స్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఎగ్మూరు స్టేషనులో గంజాయి స్వాధీనం

స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు

వడపళని, న్యూస్‌టుడే: పలు రైళ్లలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని చెన్నై ఆర్పీఎఫ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జెబాస్టిన్ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం ఎగ్మూరు స్టేషనులో తనిఖీ చేపట్టింది. పశ్చిమ బెంగాల్‌లోని ఆరా నుంచి ఎగ్మూరు మీదుగా కన్నియాకుమారికి వెళ్లే ప్రత్యేక రైలు బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్లాట్‌ఫారం వద్దకు వచ్చింది. ఓ వ్యక్తి పెద్ద సంచితో రావడం, పొంతనలేని సమాధానాలివ్వడంతో స్వాధీనం చేసుకుని పరిశీలించారు. రూ.5 లక్షల విలువైన 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన షేక్ నసీమ్(32) గంజాయి అక్రమంగా తరలిస్తుండగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ నుంచి ఎగ్మూరు మీదుగా చెంగల్పట్టుకు వెళ్తున్న సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీ చేయగా తంజావూరు జిల్లాకు చెందిన సరస్వతి(50) బ్యాగుతో అనుమానాస్పదంగా కనిపించింది. ఆమె నుంచి రూ.4 లక్షల విలువైన 8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కాచిగూడ నుంచి ఎగ్మూరు మీదుగా చెంగల్పట్టుకు వెళ్లే కాచిగూడ ఎక్స్‌ప్రెస్‌లో 12 ప్యాకెట్లలో దాచిన దాదాపు 19 కిలోల గంజాయిని గుర్తించారు.

భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని..

సోదరులను హత్య చేసిన భర్త

ప్యారిస్, న్యూస్‌టుడే: భార్య తనను విడిచి వెళ్లిందన్న కోపంతో ఆమె సోదరులను భర్త హత్య చేశాడు. పోలీసుల వివరాల మేరకు.. తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టికి చెందిన గోము(58), తంగత్తాయ్ దంపతులు. గోముకి మద్యం అలవాటు ఉండడంతో తరచూ దంపతుల మధ్య గొడవలు జరిగేవి. కొద్దిరోజుల కిందట గోముపై కోపంతో తంగత్తాయ్ ఇంటి నుంచి వెళ్లిపోయింది. తంగత్తాయ్‌కి వరసకి సోదరులైన కొప్పులింగంపట్టికి చెందిన మందిరం(40), మురుగన్(50) తన భార్యను దాచి ఉంచారన్న అనుమానంతో గోము పలుసార్లు అడిగాడు. వారు లేదని చెప్పారు. మంగళవారం రాత్రి గోము స్థానికంగా ఉన్న మద్యం దుకాణానికి వెళ్లాడు. అక్కడ మందిరం, మురుగన్ ఉండడంతో గొడవపడ్డాడు. తన వద్ద ఉన్న కత్తితో వారిపై దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిచంగా అక్కడ మృతిచెందారు. పరారీలో ఉన్న గోము కోసం పోలీసులు గాలిస్తున్నారు.

బాలికను కొట్టిన ఉపాధ్యాయినిపై కేసు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: బాలికను బెత్తంతో కొట్టి గాయపరచిన ఉపాధ్యాయురాలిపై పోలీసులు కేసు నమోదైంది. ఊర్వశితోట చెన్ని ఆండవర్ ఆలయ ఎలచ్చిపాళ్యం రోడ్డు కరుత్తంబట్టికి చెందిన శ్రీరామ్ పరిమళ దంపతుల కుమార్తె షాషిని(7) అదే ప్రాంతంలోని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలో 2వ తరగతి చదువుతోంది. ఈనెల 7వ తేదీ షాషిని తన స్నేహితురాళ్లతో ఆడుకొంటుండగా ఉపాధ్యాయిని పెరియనాయకి బెత్తంతో కొట్టి మోకాళ్లపై నిల్చోబెట్టింది. బాలిక చేతిలో రక్తం కారుతుండడాన్ని తల్లి గమనించి ప్రశ్నించగా జరిగిన విషయాన్ని తెలిపింది. మరుసటి రోజు బాలిక తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయినిని అడగ్గా ఆమె ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించండి ఖర్చులు భరిస్తామని చెప్పడంతో 13న తిరుప్పూర్ జిల్లా అవినాశిలోని సీఎస్ఎస్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. విషయం తెలిసిన పోలీసులు బాలిక తల్లిదండ్రుల వద్ద విచారించగా కేసు వద్దని తెలిపారు. వైద్య బాలికకు మళ్లీ చేతిలో నొప్పి రావడంతో 21న కోవై ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్పించారు. కరుత్తంబట్టి పోలీసులకు తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూళూర్ క్రిమినల్ న్యాయమూర్తి అనుమతితో పెరియనాయకిపై వివిధ చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్సపొందుతున్న బాలిక

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ఈనాడు
ఏలూరు
గురువారం నవంబరు 27, 2025 5

నేటి నుంచి అంతరాలయ దర్శనం పునఃప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి అంతరాలయ, ముఖ మండప దర్శనాలను గురువారం నుంచి పునఃప్రారంభించనున్నట్లు ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అంతరాలయ దర్శనానికి ఒక్కరికి రూ.500 టిక్కెట్ నిర్ణయించామన్నారు. ఒక్కో టిక్కెట్‌పై రెండు చిన్న లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఇస్తామన్నారు. ప్రతి శని, ఆదివారాలు, విశేష పర్వదినాలలో రద్దీ దృష్ట్యా అంతరాలయం, ముఖ మండపం దర్శనం అనుమతించమని ఈవో వెల్లడించారు.

సుబ్రహ్మణ్యాయ.. నాగేంద్రాయ!

కైకరం: పుష్పాలంకరణలో స్వామివారు

ఉంగుటూరు, ముదినేపల్లి, న్యూస్‌టుడే: కైకరం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నాగమ్మ తల్లి) ఆలయంలో షష్ఠి ఉత్సవాలు బుధవారం వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు బారులుదీరారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పలువురు పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

చేవూరుపాలెం - సింగరాయపాలెం సెంటరులోని ఆలయం వద్ద నాగ ప్రతిమలకు పూజలు చేస్తున్న భక్తులు

ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నసమారాధన చేపట్టారు. చేవూరుపాలెం - సింగరాయపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పుట్టలో పాలు పోయడానికి తరలివచ్చారు.

మీది వెటకారం.. మాది మమకారం

❖ ఆకట్టుకున్న పెదనింద్రకొలను విద్యార్థి ప్రసంగం
❖ నమూనా శాసనసభలో జిల్లా బాలల ప్రతిభ

❒ 'ఒలింపిక్స్‌లో గోడలు దూకడం, కుర్చీలాట పెడితే మన ప్రతిపక్ష నాయకులకే పతకాలు వరిస్తాయి. మాది ఆడుకునే ప్రభుత్వం కాదు.. ఆడించే ప్రభుత్వం. ఆరోగ్యాన్ని పెంచే ప్రభుత్వం. ప్రతిపక్షానికి వెటకారం ఎక్కువ. మాకు మమకారం ఎక్కువ. ప్రతిపక్షానికి సెల్ఫీలు ముఖ్యం. మాకు సొల్యూషన్ ముఖ్యం. మా ముఖ్యమంత్రి ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులకు రూ.50 లక్షలు.. స్వర్ణ పతకం సాధిస్తే రూ.7 కోట్లు, రజతం గెలిస్తే రూ.5 కోట్లు, కాంస్యం పట్టుకొస్తే రూ.3 కోట్లు ఇస్తామని ప్రకటించారు. క్రీడాకారుల నైపుణ్యం గల్లీ నుంచి దిల్లీ వరకూ.. అక్కణ్నుంచి ఒలింపిక్స్ పతకం సాధించే వరకూ తీసుకెళ్తుంది మా ప్రభుత్వం' అని.. నమూనా శాసనసభలో క్రీడా శాఖ మంత్రిగా వ్యవహరించిన పెదనింద్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థి గంధం గురుప్రసాద్ ప్రసంగం విశేషంగా ఆకట్టుకుంది.

పతకాలు, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు

❒ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతిలో నిర్వహించిన నమూనా శాసనసభలో జిల్లా విద్యార్థులు పలు సమస్యలను ప్రస్తావించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో అయిదుగురు బాలలు, ముగ్గురు బాలికలున్నారు. ఉంగుటూరు నియోజకవర్గం నిడమర్రు మండలం పెదనింద్రకొలను విద్యార్థి గంధం గురుప్రసాద్ క్రీడా శాఖ మంత్రిగా వ్యవహరించారు. సలాది నాగ వెంకటశ్రీ మణికంఠ, ఎం.పూర్ణగణేశ్(దెందులూరు) జి.లిఖిత(ఏలూరు), కె.నిఖిల్ సాయి(పోలవరం), కె.వంశిక(చింతలపూడి), బి.గోపీ నాగచైతన్య(నూజివీడు), బి.అస్మిత సాయి(కైకలూరు) ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారు. కె.సుబ్బరాజు (పెదనింద్రకొలను), జి.రమణి(రంగాపురం) గైడ్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. నమూనా శాసనసభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ వెట్రిసెల్వి, డీఈవో వెంకట లక్ష్మమ్మ, ఏఎంవో రెడ్డి రామారావు అభినందించారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు**

సంక్రాంతికి పట్టాలు... మార్చికల్లా గృహ ప్రవేశాలు

✪ రెండు వారాల్లో రహదారి గుంతల్ని పూడ్చాలి
✪ జిల్లా సమీక్షా సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి మనోహర్

వేదికపై ప్రసంగిస్తున్న నాదెండ్ల, పక్కన పార్థసారథి, మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పక్కన రోషన్‌కుమార్, చంటి, ధర్మరాజు

ఈనాడు-ఏలూరు : వచ్చే మార్చికల్లా జిల్లాలో పురోగతిలో ఉన్న 38 వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. పేదల ఇళ్ల స్థలాలకు అర్హులైన 2602 మందికి సంక్రాంతికల్లా పట్టాలు అందజేసి వారు నిర్మాణాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం ఏలూరులో జిల్లా సమీక్షా కమిటీ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరు, ఎరువుల సరఫరాలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాబోయే రెండు వారాల్లో రహదారుల గుంతలు పూడ్చాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు 22ఏ జాబితా వివరాల నమోదుకు రికార్డు నిర్వహించాలని సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి మంత్రి తదితరులు నివాళులు అర్పించారు. చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ పద్మశ్రీ, కలెక్టర్ వెట్రి సెల్వి, జేసీ అభిషేక్ గౌడ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు పలు అంశాలపై అధికారులను ప్రశ్నించారు.

● గత ప్రభుత్వంలో రాక్రీట్ సంస్థ ఇళ్లు నిర్మించకుండానే బిల్లులు సొమ్ము చేసుకుంది. ఆ సంస్థపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నాం. ఆ మాదిరి జిల్లాలో గుత్తేదారులు ఎవరైనా ఇళ్లు పూర్తికాకుండా బిల్లులు పొందితే గుర్తించి వారితోనే నిర్మించేలా చర్యలు తీసుకోండి. స్పందించకపోతే ఆర్ఆర్ యాక్టు కింద రికవరీ చేయాలి.
-పార్థసారథి, గృహనిర్మాణశాఖ మంత్రి

● తాడేపల్లిగూడెం వైఎస్సార్ ఉద్యానవర్సిటీ కోకో అండ్ అగ్రి రీసెర్చ్ సెంటర్ ద్వారా సీడ్ తయారీలో రూ.కోట్లలో దుర్వినియోగం జరిగింది. జగనన్న కాలనీలకు అధిక ధరలకు భూములు కొనుగోలు చేసి సొమ్ము చేసుకున్నవారిపై చర్యలు తీసుకోలేదు.
-చింతమనేని ప్రభాకర్, ఎమ్మెల్యే, దెందులూరు

● ఏలూరులో కొన్ని కాలనీలో ఇళ్లు నిర్మించారు. అక్కడ రహదారులు, డ్రెయిన్లు నిర్మించలేదు. మౌలిక వసతులు కల్పించాలి. గతంలో ధాన్యం సేకరించిన వాహనదారులకు రవాణా ఛార్జీల బకాయిలున్నాయి. వాటిని చెల్లించాలి.
-బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యే, ఏలూరు

● నియోజకవర్గంలో 2016లో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి తర్వాత రద్దు చేశారు. ప్రస్తుతం వారిలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. అనేక కాలనీల్లో అసంపూర్తి పనులను పూర్తి చేయాలి.
-పత్సమట్ల ధర్మరాజు, ఎమ్మెల్యే, ఉంగుటూరు

● పోలవరం మండలంలో కొన్ని సొసైటీల పరిధిలో ఎరువులు చాలా తక్కువగా ఇస్తున్నారు. అలాకాకుండా రబీకి అవసరమైన ఎరువులు ఒకేసారి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. వేలేరుపాడులో నకిలీ విత్తనాలతో కొందరు రైతులకు దిగుబడులు రాలేదు. వారికి నష్టపరిహారమివ్వాలి. **-చిర్రి బాలరాజు, ఎమ్మెల్యే, పోలవరం**

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు తెలిపారు. డిసెంబరు 4 నుంచి మార్చి 26 వరకు ప్రతి గురువారం సికింద్రాబాద్-అనకాపల్లి(07055), డిసెంబరు 5 నుంచి మార్చి 27 వరకు ప్రతి శుక్రవారం అనకాపల్లి-సికింద్రాబాద్(07056) రైళ్లు తిరుగుతాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏలూరులో ప్రత్యేక గ్రీవెన్స్

22ఏ జాబితా.. భూ సమస్యల పరిష్కారానికి

✦ వచ్చే నెల 16న నిర్వహించాలని మంత్రి మనోహర్ ఆదేశం
✦ 'ఈనాడు' కథనానికి స్పందన

ఈనాడు-ఏలూరు: యంత్రాంగం తప్పిదాల కారణంగా కొన్ని పట్టా భూములు 22ఏ జాబితాలో చేర్చారు. ఆ భూములు రిజిస్ట్రేషన్ కాక, అత్యవసరానికి అమ్ముకోలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో 'చెప్పటమేనా.. పరిష్కారమేదీ?' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు స్పందించారు. అసలు ఈ భూసమస్యలకు పరిష్కారం ఉందా? లేదా చెప్పాలని మంత్రి కొలుసు పార్థసారథి సహా ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ బుధవారం జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో యంత్రాంగాన్ని నిలదీశారు. దీనిపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ 'ఈ భూ సమస్యల పరిష్కారానికి ఏలూరు నుంచే శ్రీకారం చుట్టి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుద్దాం.. అందుకు ప్రత్యేకించి 22ఏ భూబాధితుల కోసం డిసెంబరు 16న ఒక రోజు గ్రీవెన్స్ ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించాలి' అని కలెక్టర్‌ను ఆదేశించారు. అందిన అర్జీలను నెల రోజుల్లోపు పరిష్కరించాలని యంత్రాంగానికి గడువు విధించారు.

జిల్లాలో 22ఏ సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి పలుమార్లు చెప్పారని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. 'యంత్రాంగం మాత్రం చుక్కల భూములు, గ్రామ కంఠం, దేవాదాయ, పోరంబోకు, సైనిక భూములు అని ప్రజలను ఇబ్బంది పెడుతోంది. బాధితులకు న్యాయం చేసే దిశగా ఏలూరు నుంచే శ్రీకారం చుట్టాలని నిర్ణయించాం. జిల్లాలో బాధితులు ఎంతమంది ఉన్నా ఏలూరు కలెక్టరేట్‌కు వచ్చి అర్జీలు అందజేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. కలెక్టర్ నుంచి తహసీల్దారు దాకా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, దేవాదాయ, పంచాయతీశాఖల అధికారులు అందరూ ఆ రోజు అందుబాటులో ఉండి భూ సమస్యలను పరిష్కరిస్తారు' అని తెలిపారు.



(c) eenadu

సెక్టోరల్ అధికారుల నియామకం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో నూతన సెక్టోరల్ అధికారులను నియమించారు. ఇప్పటి వరకు సీఎంవోగా పని చేసిన రవీంద్ర స్థానంలో యోహోషువా, ఏఎల్ఎస్ సమన్వయకర్తగా విధులు నిర్వర్తించిన రాధాకృష్ణ స్థానంలో ఎస్.నాగేశ్వరరావు, ఏపీవోగా పని చేసిన రమేష్ స్థానంలో ఆర్.రామకృష్ణారావు నియామకం అయ్యారు.

ఫారం నెం.I

ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా)

తణుకు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన

అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.

ఆర్.సి.నెం. 721/PLNG/EUDA/2025 తేది: 26-11-2025

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్-2016లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్ (1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూలు (3) క్రింద జారీచేయబడిన నోటీసు.

1. ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా) పరిధిలోని తణుకు మున్సిపాలిటీలు, ఈ దిగువ కనబరచిన షెడ్యూలులోని విస్తీర్ణముకు యుడా తయారు చేయబడిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును, ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్ - 2018లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.

2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారి కార్యాలయం, పశ్చిమ గోదావరి జిల్లా, శ్రీయుత ఉపాధ్యక్షులు, ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా), ఏలూరు, శ్రీయుత కమిషనర్, తణుకు మున్సిపాలిటీ, శ్రీయుత తహసీల్దార్, తణుకు, ఇరగవరం మండలాలు మరియు శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తణుకు మరియు ఇరగవరం వారి కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును.

3. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రతిపాదనలయందు ఆసక్తిగలవారు ఎవరైనను, తమ అభ్యంతరాలను మరియు సూచనలను శ్రీయుత ఉపాధ్యక్షులు, ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా) ఏలూరు వారికి లేదా శ్రీయుత కమిషనర్, తణుకు మున్సిపాలిటీ వారికి వ్రాతపూర్వకముగా గానీ లేదా ఇ-మెయిల్ vceluda.tanuku.mp.objcts.suggns@gmail.com లేదా tanukumasterplan2025@gmail.com ద్వారా గాని ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 30 రోజులలోగా అనగా తేది 26-11-2025 నుండి 25-12-2025 లోపు పంపవచ్చును.

తణుకు ప్రతిపాదిత జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాను ఏరియా సరిహద్దులు:

ఉత్తరం: సత్యవాడ, చికపాడు, మోర్ల గ్రామములు
తూర్పు: వెలగదుర్రు, తాడిపర్రు, పెరవలి, తూర్పువిప్పర్రు గ్రామములు
దక్షిణం: సూరంపూడి, ఇరగవరం, సోమరాజు ఇల్లిందలపర్రు, పాలి, యర్రాయి చెరువు గ్రామములు
పడమర: అత్తిలి, బల్లిపాడు, గుమ్మంపాడు, వరిఘేడు, దువ్వ, సూర్యారావుపాలెం గ్రామములు

సం/- ఉపాధ్యక్షులు
ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ, ఏలూరు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

అంబా.. అన్నా.. ఆలకించరేమి!

● శ్రీవారి క్షేత్రంలో గోవుల సంరక్షణపై నిర్లక్ష్యం ● సెప్టిక్ ట్యాంక్‌లో పడి మరో ఆవు మృత్యువాత

☛ ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలోని ఓ ఆవు కొండపై శిథిలస్థితిలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో పడి బుధవారం మృతి చెందింది.

☛ గత నెల 30వ తేదీన శ్రీవారి సప్తగోకుల వద్ద రెండు గోవులు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వాటితో పాటు మూడు పాములు కూడా మృత్యువాత పడ్డాయి. పాముల కాటుతోనే ఆవులు మృతి చెంది ఉంటాయని ఆలయ అధికారులు చెప్పుకొచ్చారు. పోస్టుమార్టం నివేదికలో విద్యుదాఘాతంతోనే ఆవులు చనిపోయినట్లు తేలింది. ఈ ఘటనపై ఆలయ ఈవో ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

☛ రెండు నెలల కిందట శ్రీవారి గోశాలలో ఆవు ఈనిన తర్వాత గుడ్ల మెయ్యి వచ్చి మృతి చెందింది. గోవులకు సరైన పోషకాలు అందక, బక్కచిక్కిపోవడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని పశువైద్యులు చెబుతున్నారు.

ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలోని ఆవుల సంరక్షణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. దీంతో గోవులు మృత్యువాత పడిన ప్రతిసారి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. శ్రీవారి గోశాలలో 300పైగా గోవులు ఉన్నాయి. వీటి సంరక్షణ నిమిత్తం దాదాపు 40 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దేవస్థానం శ్రీవారి గోసంరక్షణ ట్రస్టు ఏర్పాటు చేసి భక్తుల నుంచి విరాళాలు సేకరిస్తోంది. శ్రీవారి గోశాల నుంచి గోవులను రైతులకు దత్తత ఇవ్వడం, రైతుల వద్ద నుంచి గోవులను దానం తీసుకోవడం వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేవస్థానం గోవులను దానం తీసుకునే సమయంలో దాని పోషణ నిమిత్తం రైతు నుంచి రూ.10,116 తీసుకుంటున్నారు. గోవులకు అందించే మేత, సంరక్షణ విషయంలో మాత్రం సరైన శ్రద్ధ తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కప్పిపుచ్చే ప్రయత్నాలు.. ప్రమాదాలకు గురై గోవులు మృత్యువాత పడినపుడు అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం లేదు. ఆవులు కుమ్ముకోవడం వల్ల ఆవు సెప్టిక్ ట్యాంక్ మీద పడటంతో పైమూత విరిగి ఆవు అందులో పడి మృతి చెందిందని ఆలయ ఈవో ఎన్‌వీ ఎస్ఎన్ మూర్తి చెప్పడం గమనార్హం.

చర్యలు తీసుకుంటాం గత నెలలో రెండు ఆవులు చనిపోయిన విషయంపై పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని ఆ విభాగం ఏఈవో దుర్గారావు తెలిపారు. ఇప్పటి వరకు ఆ నివేదిక చూడలేదని చెప్పారు.

అవినీతితో అభివృద్ధికి విఘాతం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి అవినీతి రాచపుండు వంటిదని.. అది చాపకింద నీరులా మొత్తం చుట్టేస్తే ప్రమాదమని వయోవృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ సలహాదారు వెంపలు నారాయణమూర్తి అన్నారు. స్థానిక సీనియర్ సిటిజన్స్ సంఘ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. నారాయణమూర్తి మాట్లాడారు. సమాజంలో అవినీతి, అక్రమాలను నిర్మూలించాల్సిన బాధ్యత ఇటు ప్రభుత్వం, అటు అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే రాజ్యాంగానికి సార్థకత చేకూరుతుందన్నారు. నేరాలకు పాల్పడిన దోషులకు త్వరితంగా శిక్షలు పడేలా న్యాయస్థానాలు పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంఘ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు బాపినీడు చౌదరి, నారాయణరావు, ఉపాధ్యక్షుడు సీతారామబ్రహ్మం, నాయకులు భాస్కరరావు, గణేశ్‌బాబు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోండి: కలెక్టర్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని.. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా.. ఒక్కో నియోజకవర్గం నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. వారిలో నమూనా శాసనసభకు ఎంపిక కాగా, మిగతా 13 మందికి కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ, సమగ్ర శిక్ష ఏపీసీ కె.పంకజ్‌కుమార్, ఏఎంవో రెడ్డి రామారావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

పతకాలు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో వెట్రిసెల్వి

నవ సమాజ నిర్మాణానికి కృషి

ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నవ సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషి చేద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి పిలుపునిచ్చారు. స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ భవన్‌లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. శ్రీదేవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ విషయంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు చొరవ తీసుకోవాలని ఆమె సూచించారు. న్యాయమూర్తులు రామకృష్ణంరాజు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించండి: ఎస్టీయూ

ఏలూరు విద్య విభాగం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఫ్యాప్టో ఛైర్మన్ సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక బీజేబీఎం ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై మాట్లాడారు. ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, 11వ పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని, 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని విజ్ఞప్తి చేశారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణ, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కస్టాలకు) (కిలో 1 కి చొప్పున)

వెనామ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 లైవ్ ఫిట్ స్కిన్ - 189, స్కిన్ లెస్ - 215. ఆమ్నాద పౌల్ట్రీ ప్రోడ్యూసర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 లైవ్ ఫిట్ స్కిన్ - 232 లైవ్ స్కిన్‌లెస్ - 242

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి కండిషన్ కండిషన్‌లో ఉన్నది అమ్మబడును. Cont: 98496 18417.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేస్తున్న క్లెయిములకు ఈనాడు పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు పత్రికకు లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనలవల్లగాని ప్రజల నుండి ఏదే డబ్బుకు మోసాలు చేస్తారో ఏ విధమైన నష్టం కలిగితే పత్రికకు బాధ్యత ఉండదు ఏ ప్రకటన మరియు క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు కూడా యాజమాన్యానిదే కాదు.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టు ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

నేక్ సూచించిన కోడిగుడ్ల ధర
• For the information of Trade & Industry
• గోదావరి జోన్ ఫ్యాక్టరీ ట్రేడ్ ఆఫ్ సర్వీస్ ఛార్జీ ప్రకారం
గుడ్డు ధర రూ. 6.45 పై
తణుకు ఆఫీసు: 08819-224254

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఋణాలు: పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

మానవత్వం చాటుకున్న మంత్రి

గాయపడిన మహిళతో మాట్లాడుతున్న మనోహర్

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని.. తిరిగి విజయవాడ వెళ్తున్న క్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మానవత్వం చాటుకున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి.. తన కాన్వాయ్‌ను ఆపి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పెదపాడు మండలం కలపర్రు వద్దనున్న ఓ హోటల్‌లో పెదవేగి మండలం అమ్మపాలేనికి చెందిన నక్షత్రమ్మ కార్మికురాలిగా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా.. మార్గం మధ్యలో మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఇదే సమయంలో విజయవాడ వెళ్తున్న మంత్రి.. క్షతగాత్రులను చూసి కాన్వాయ్ ఆపి వారి పరిస్థితి గురించి మాట్లాడారు. 108 వాహనానికి సమాచారమిచ్చి... అంబులెన్స్‌లో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆయన విజయవాడ బయలుదేరి వెళ్లారు.

సదుపాయాలున్నాయా.. సేవలందుతున్నాయా!

భీమడోలు సీహెచ్‌సీలో ఇక్యాస్ బృందం తనిఖీలు

సౌకర్యాలపై ఆరా తీస్తున్న వైద్యాధికారులు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వ ఇక్యాస్ బృందం బుధవారం తనిఖీ చేసింది. ఆసుపత్రిలోని సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది పని తీరు తదితరాలపై ఆరా తీసింది. అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, దస్త్రాలు తనిఖీ చేసింది. అనంతరం రోగుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. అంతకుముందు బృంద అధికారి మహేంద్ర బెహరా, శ్రీరామ శర్మకు సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు సుబ్రహ్మణ్యం, నాగశ్రీనివాస్, సూపరింటెండెంట్ సునీత పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్‌లోన్ సెంటర్-64187 (RACPC), మొదటి అంతస్తు, రవి కాంప్లెక్స్, బిల్డింగ్, డి.నెం.17-5-5, ఎస్.ఆర్.కె. స్టేడియం రోడ్డు, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా-534005.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద స్థిరాస్తుల అమ్మకం

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన బ్యాంకు అధీకృత అధికారిచే దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేయబడిన స్థిరాస్తిని ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించడమైనది.

ఋణగ్రహీత/ల పేరు: శ్రీమతి బాపట్ల జయలక్ష్మి, భర్త: వి.ఎస్.ఆర్.మూర్తి, ఫ్లాట్ నెం.ఎస్‌ఎఫ్-4, ఫ్రెండ్స్ ప్లాజా, 75 రోడ్డు, శ్రీరామనగర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు/హామీదారుల పేరు: శ్రీ వి.ఎస్.ఆర్.మూర్తి, తండ్రి: పేరు, ఫ్లాట్ నెం.302, యస్.ఆర్.ఎమ్.ఎం. అపార్ట్‌మెంట్, ఇంజినీరింగ్ కాలేజ్, నర్సాపురం, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా (Housing Loan A/c No.33553294905)

బకాయి మొత్తం: తేది.19.05.2025 నాటికి రూ.12,16,115/- (అక్షరాలా ...) మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రేషన్, ఏలూరు మండలం, దుగ్గిరాల గ్రామం, ... డోర్ నెం.29, ఫ్లాట్ నెం.15 వద్ద ఆర్.ఎస్.నెం.429/6 లోని 194.4 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం అస్తి యావత్తు శ్రీమతి బాపట్ల జయలక్ష్మి, భర్త: వి.ఎస్.ఆర్.మూర్తి గారి (రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు నెం.11/2014, తేది.02-01-2014 ద్వారా) చెందినది. హద్దులు: తూర్పు: ప్లాటు నెం.16 భూమి, ఉత్తరం: 24 అ.లు వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం.14 భూమి, పశ్చిమం: 30 అ.లు వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ.24,50,000/- ధరావత్తు: రూ.2,45,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేది: 30.12.2025, సమయం: ఉ॥ 11.00 నుండి సా॥ 04.00 గం॥ వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.28.11.2025 నుండి ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు:

ఆక్షన్ బిడ్డరుకు తెలిసిన ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారి వారు స్వేచ్ఛను చేకూర్చుకోవాలి, విక్రేత అయిన బ్యాంకు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్ము ... ఇ-వేలం ప్రక్రియ "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. బిడ్డర్లు తమ బిడ్లను M/s PSB Alliance వారి వెబ్ పోర్టల్ https://ebkray.in/eauction-psb/bidder-registration ద్వారా సమర్పించవలెను. ఫోన్ నెం. 8291220220 ... అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్‌లోన్ సెంటర్-64187 (RACPC), ఏలూరు, ఫోన్: 81304 88663, ఇ-మెయిల్ ఐడి: sbi.64187@sbi.co.in ... మెస్సర్స్ జె.ఆర్.అసోసియేట్స్, ఫోన్: 9553496667, 8885353700 ...

గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషం ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకొవాలనీ సూచించటమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత/సహ బాధ్యత గల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది: 26.11.2025, ప్రదేశం: ఏలూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

07191- అశోక్ నగర్ బ్రాంచి, ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534002

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8 (6) / Rule 9 (1) of the Security Interest (Enforcement) Rules, 2002.

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో-అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్ బ్రాంచి (07191) ఏలూరు వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం: 30-12-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 29-12-2025 (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపుతో)

అశోక్ నగర్ బ్రాంచి (07191) ఫోన్ నెం. 9948276028 ఇ-మెయిల్: UBIN0807192@UNIONBANKOFINDIA.BANK

1 ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీమతి ఆబోతుల్లా జయలక్ష్మి, ఆబోతుల్లా రాజేష్ కుమార్, ప్లాట్ నెం. 8, శ్రీ విజయ ఎన్‌క్లేవ్, ఫాతుల్‌గూడ, నాగోల్ రోడ్డు, ఆనంద నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500068. 2) శ్రీ ఆబోతుల్లా రాజేష్ కుమార్, తండ్రి: ఆబోతుల్లా రామారావు, ప్లాట్ నెం. 8, శ్రీ విజయ ఎన్‌క్లేవ్, ఫాతుల్‌గూడ, నాగోల్ రోడ్డు, ఆనంద నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500068. 3) శ్రీ సుధాబత్తుల శ్రీనివాసరావు, తండ్రి: సుధాబత్తుల రమేష్‌బాబు, హెచ్.నెం. 3, వాటర్ వర్క్స్ దగ్గర, రోజ్ గార్డెన్, ఏలూరు, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534001.

బకాయి మొత్తం: ది. 07-04-2025 నాటికి రూ. 30,41,241.85/- (అక్షరాలా ముప్పై లక్షల నలభై ఒక్క వేయి రెండు వందల నలభై ఒక్క రూపాయి ఎనభై ఐదు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు & ఖర్చులు

ఆస్తి వివరములు: శ్రీమతి ఆబోతుల్లా జయలక్ష్మి, భర్త: ఆబోతుల్లా రాజేష్ కుమార్ గారి పేరిట ఆంధ్రప్రదేశ్, ఏలూరు మున్సిపాలిటీ, వెంకటాపురం పంచాయితీ, ఏలూరు బ్లాక్ నెం. 1, మినీ బైపాస్ రోడ్డు దగ్గర, ఆర్.ఎస్.నెం. 148, డి.నెం. 22-136 వద్ద మొత్తం 978.77 చ॥గ॥ల ఆస్తి నందు అవిభక్త ఏరియా 68.15 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన అక్షయ అవెన్యూ నందు ప్లింత్ ఏరియా 1225.00 చ॥అ॥లు (కామన్ ఏరియా & బాల్కనీతో కలిపి) విస్తీర్ణంతో నాల్గవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 501కి చెందిన నివాస ఫ్లాట్. ఆస్తికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 3కి చెందిన మిగిలిన ఆస్తి, దక్షిణం: 60 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: శ్రీ తాడిశెట్టి వెంకయ్య గారి స్థలము, ఉత్తరం: 40 అ॥ వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం. 501కి చెందిన హద్దులు: తూర్పు: ఖాళీ స్థలము మరియు కామన్ కారిడార్ & కామన్ మెట్లు, పడమర: ఖాళీ స్థలము, ఉత్తరం: ఖాళీ స్థలము, దక్షిణం: ఖాళీ స్థలము.

(గమనిక: సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక (Physical) స్వాధీనంలో ఉన్నది)

రిజర్వు ధర: రూ. 25,50,000/- ధరావత్తు (10%): రూ. 2,55,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 30,000/-

ధరావత్తు చెల్లించు ఖాతా నెం. 071911980050000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అశోక్ నగర్ బ్రాంచి, IFSC Code - UBIN0807192

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం సంప్రదించవచ్చు.

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది: 17-11-2025 అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం: ఏలూరు (అశోక్ నగర్) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: లెవెల్-3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in/auction. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీటవర్స్, 14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. కార్యాలయం చిరునామా: శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002.

అనుబంధం - IV-A - (రూల్ 8 (6) మరియు 9 (1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

శ్రీ మల్లి చెంచు కృష్ణ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ, ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్' (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీన పర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు ది.30-12-2025న ఉ॥ 11-00 గం. నుండి మ. 1.00 గం. మధ్య ఈ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది లానే" ప్రాతిపదికన విక్రయించబడును. ఋణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావత్తు మరియు పెంపుదల దిగువనీయబడినవి.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదారులు /తనఖాదారు పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	శ్రీ మల్లి చెంచు కృష్ణ గారికి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. వెంస్సర్స్ కృష్ణ వెంటల్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని మల్లి రమేష్ కుమార్, తండ్రి: చెంచయ్య, డోర్ నెం: 8-14-2, 25వ వార్డు, బెనర్జీ పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. 2. మల్లి చెంచు కృష్ణ, తండ్రి: చెంచయ్య, డోర్ నెం: 8-14-2, 25వ వార్డు, బెనర్జీ పేట, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001.	చెల్లించాల్సిన మొత్తం రూ. 1,65,35,319/- (అక్షరాలా ఒక కోటి అరవై ఐదు లక్షల ముప్పై ఐదు వేల మూడు వందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే) మరిన్ని వడ్డీ + చెల్లించాల్సిన ఛార్జీలు పరిమిత రుణం క్రింద లోన్ అకౌంట్ నెం. ELRUBTF1204020001 డిమాండ్ నోటీసు తేది.22.07.2023.	16-11-2023 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబ్రెన్స్‌లు: లేవు	పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రీ, ఏలూరు మండలం, కొమడవోలు పంచాయతీ మరియు గ్రామం ద్వారా కవర్ చేయబడిన ఖాతాలు, ఆర్.ఎస్. నెం. 15 నందు ఎకరా 2.34 సెంట్ల విస్తీర్ణం మరియు ఆర్.ఎస్. నెం. 48 నందు ఎకరా 0.54 సెంట్ల విస్తీర్ణం. ఈ మొత్తం ఎకరా 2.88 సెంట్ల విస్తీర్ణంలో తూర్పు వైపున గల ఎకరా 1.88 సెంట్ల విస్తీర్ణం నుండి దాని పశ్చిమ వైపున ఉన్న ఎకరా 0.40 సెంట్లు లేదా 0.160 హెక్టార్లు లేదా 1936 చదరపు గజాలు విస్తీర్ణంలో గల ఖాళీ స్థలం అన్ని సులభ హక్కులతో పాటు. హద్దులు: తూర్పు: కొరుపల్లి రాజేశ్వరి గారి స్థలం, దక్షిణం: అలుమిల్లి రేవతి అప్పారావు గారి ఆస్తి మరియు పొలం కాలువ, పడమర: ఈ రోజు మల్లి రమేష్ కుమార్‌కు అమ్మిన స్థలం, ఉత్తరం: రోడ్డు.	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: బాంద్రా, కుర్లా కాంప్లెక్స్, ముంబాయి -400710 అకౌంట్ నెం. 230010200005265 IFSC కోడ్: UTIB0000230	30 డిసెంబర్, 2025 సమయం: ఉ. 11.00 గం.ల నుండి మ. 1.00 గం.ల వరకు	అధీకృత అధికారి శ్రీ ఆర్.పెద్దబ్బాయి సెల్: 9652519891. కె.వై విఘ్నేశ్వరరావు సెల్: 8047244674 కస్టమర్ కేర్: 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది: 24-12-2025, సమయం: ఉ.11.00 గంల నుండి సా. 5.00 గం. వరకు

రిజర్వ్ ధర: రూ. 1,07,10,000/- ధరావత్తు మొత్తం: రూ. 10,71,000/-
బిడ్ పెంపుదల: రూ. 25,000/- మరియు అలాంటి గుణిజాలలో గల పెంపుదల, ధరావత్తు సమర్పించుటకు చివరి తేది: 27.12.2025, సమయం: ఉ. 10 గం నుండి సా. 5 గం.ల వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద 30 రోజుల చట్టబద్ధ ప్రకటన

ఈ-వేలం తేది అనగా ఈ-వేలం ప్రకియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 30-12-2025 లోగా పైన తెలిపిన మొత్తములో పాటు చెల్లింపు తేదీ నాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేస్తున్నాము.

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం. 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ ఆర్.పెద్దబ్బాయి, మొబైల్ నెం. 9652519891, నందు సంప్రదించగలరు.

మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం: ఏలూరు, తేది: 26.11.2025. సం/- (అధీకృత అధికారి)

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: లెవెల్ -3, ఓక్ హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్) ముంబాయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: https://www.shriramfinance.in./auction రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032. జోనల్ ఆఫీస్ & ఆథరైజ్డ్ ఆఫీసర్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్ పేట, ఏలూరు - 534002. ఏలూరు జిల్లా. బ్రాంచి ఆఫీస్: ఏలూరు

శ్రీ మల్లి చెంచు కృష్ణ & మల్లి రమేష్ కుమార్ గార్లకి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) నందలి నిబంధనలతో చదువకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా జారీ చేయబడిన నియమం 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేం అమ్మకం నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల చట్టం, 2002 ప్రకారం ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడింది. ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు / సహ దరఖాస్తుదారులకు తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు/హామీదారులు / తనఖాదారు పేరు	తేది & మొత్తం 13 (2) డిమాండ్ నోటీసు	శ్రీ మల్లి చెంచు కృష్ణ మరియు మల్లి రమేష్ కుమార్ గార్లకి చెందిన ఆస్తి వివరాలు	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1) మల్లి చెంచు కృష్ణ, తండ్రి: చెంచయ్య, డి.నెం. 8-1-15, బెనర్జీ పేట, దుర్గా లాడ్జి దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. 2) మల్లి రమేష్ కుమార్, తండ్రి: చెంచయ్య, డి.నెం. 8-1-15, బెనర్జీ పేట, దుర్గా లాడ్జి దగ్గర, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. 3) ప్రసాదపు సాయిబాబ, తండ్రి: నాగభూషణం, డి.నెం. 5-21, చర్చి ఎదురు, మాదేపల్లి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001.	చెల్లించాల్సిన మొత్తం రూ. 1,44,83,324/- (అక్షరాలా ఒక కోటి నలభై నాలుగు లక్షల ఎనభై మూడు వేల మూడు వదల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు, చట్టపరమైన ఛార్జీలతోపాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. A/c No. ELRUBTF1209300004 డిమాండ్ నోటీసు తేది: 22-07-2023	ఐటమ్ నెం. 01: (శ్రీ మల్లి రమేష్ కుమార్ గారిపేరిట గల ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 7545/2008, తేది: 29-11-2008) పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు సబ్ డిస్ట్రిక్ట్, ఏలూరు మున్సిపల్ ఏరియా, రామచంద్రరావు పేట, గుబ్బలవారి వీధి, డబ్ల్యూ పి వార్డు, టి.ఎస్.నెం. 179, 321, 318, 319 & 320 వద్ద మొత్తం విస్తీర్ణం 1214 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తినందు 90 చ॥గ॥లు లేదా 74 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము దానికి సమీప డి.నెం. 23ఎ-5-50. హద్దులు: తూర్పు: కదలి సుశీలాదేవి గారి స్థలము, దక్షిణం: జల్లవరపు సూర్యారావు గారి స్థలము, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మల్లి చెంచుకృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి. ఐటమ్ నెం. 01: (శ్రీ మల్లి చెంచు కృష్ణ గారిపేరిట గల ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 7544/2008, తేది: 29-11-2008) పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు సబ్ డిస్ట్రిక్ట్, ఏలూరు మున్సిపల్ ఏరియా, రామచంద్రరావు పేట, గుబ్బలవారి వీధి, డబ్ల్యూ పి వార్డు, టి.ఎస్.నెం. 179, 321, 318, 319 & 320 వద్ద మొత్తం విస్తీర్ణం 1214 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తినందు 90 చ॥గ॥లు లేదా 74 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము దానికి సమీప డి.నెం. 23ఎ-5-50. హద్దులు: తూర్పు: కదలి సుశీలాదేవి గారి స్థలము, దక్షిణం: మల్లి రమేష్ కుమార్ గారు కొనుగోలు చేసిన ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: విక్రేత పి. రంగారావు గారి మిగిలిన భూమి.	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి (MH) అకౌంట్ నెం. 230010200005265, IFSC CODE. UTIB0000230	30-12-2025 సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు	అధీకృత అధికారి: శ్రీ ఆర్. పెద్దబ్బాయ్, కాంటాక్ట్ నెం. +91 9652519891 శ్రీ కె.వై. విఘ్నేశ్వరరావు కాంటాక్ట్ నెం. +91 8047244674 కస్టమర్ కేర్: 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది: 24-12-2025 సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

రిజర్వుధర: రూ. 56,70,000/- (యాభై ఆరు లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే) ఇ.యం.డి. అమౌంట్: రూ. 5,67,000/- (ఐదు లక్షల అరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ పెంపుదల: రూ. 25,000/- మరియు అలాంటి గుణిజాలలో ఇ.యం.డి. సమర్పించుటకు చివరతేది: 27-12-2025, సమయం: ఉ. 10.00 నుండి సా. 05.00 వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది. 30-12-2025 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవాల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం. 7128695102, శ్రీ గౌరవ్ నంబూద్రి మొబైల్ నెం. 9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, ఆర్. పెద్దబ్బాయ్, మొబైల్ నెం. 9652519891 నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.

ప్రదేశం: ఏలూరు, తేది: 26-11-2025 సం/- (అధీకృత అధికారి)

పోలీసుశాఖలో 11,639 పోస్టుల భర్తీపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

ఈనాడు, అమరావతి: పోలీసుశాఖలో వివిధ క్యాడర్ల కింద ఖాళీగా ఉన్న 11,639 పోస్టుల భర్తీ విషయంలో ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. స్థాయి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ 'హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్' మేనేజింగ్ ట్రస్టీ కేదరిశెట్టి అఖిల్ శ్రీగురుతేజ గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. పోలీసుశాఖలో 19,999 ఖాళీలు ఉన్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

★ ఈ రెండు ప్రజాహిత వ్యాజ్యాలు బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. వివిధ క్యాడర్ల కింద 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రాధాన్యక్రమంలో భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ డీజీపీ ఈ ఏడాది సెప్టెంబర్ 29న హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

రూ.3 కోట్లతో సింహగిరిపై షెడ్డు

శ్రీ చైతన్య విద్యాసంస్థల తరఫున నిర్మాణం

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై నిర్మించిన టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు ప్రారంభోత్సవం బుధవారం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు పాల్గొని షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్రకుమార్, కె.వి.రమణ, దేవస్థానం అధికారులు పలువురు పాల్గొన్నారు.

నీళ్లన్నీ ఇచ్చేస్తే ఆంధ్రప్రదేశ్ ఏమైపోవాలి?

- రాజధాని లేదు, హైదరాబాద్ లేదు.. పరిశ్రమలూ లేవు
- ఏపీకి కేటాయించిన నీళ్లూ ఇచ్చేస్తే ప్రజలు ఏమవ్వాలి
- ట్రైబ్యునళ్ల కేటాయింపులకు అర్థం లేదంటే ఎలా?
- బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట సీనియర్ న్యాయవాది వాదనలు

ఈనాడు, అమరావతి: "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏపీకి రాజధాని హైదరాబాద్ లేకుండా పోయింది. కొత్తగా రాజధాని నిర్మించుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలు లేకుండా పోయాయి. ఇప్పుడు మా నీటి కేటాయింపులు తొలగించి తమకు ఇవ్వాల్సిందిగా తెలంగాణ అంటే ఎలా? ఏపీలో లక్షల మంది రైతులు, ప్రజలు ఏమైపోవాలి? 130, 150 ఏళ్ల నుంచి అభివృద్ధి చెందిన ఆయకట్టు ఏమైపోవాలి" అని సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఉద్వేగభరితంగా వాదించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట రెండో రోజు బుధవారం ఆయన వాదనలు కొనసాగించారు. అనేక కీలక ప్రశ్నలను లేవనెత్తారు. విభజన చట్టం ఏం చెబుతోంది? ట్రైబ్యునళ్లు ఇంతకుముందు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి? విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ఏం చేయాలి? అసలు ఈ ట్రైబ్యునల్‌కు నీటి కేటాయింపులు పునఃపరిశీలించే అధికారం ఎందుకు లేదనే అంశాలను జయదీప్ గుప్తా విశ్లేషించారు. ఆయన వాదనలు ఇలా ఉన్నాయి.

★ ఏపీ ఇప్పటికే బోలెడు నష్టపోయింది. ప్రపంచ స్థాయి సంస్థలన్నీ హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేశారు. రాష్ట్రవిభజనతో ఏపీ హైదరాబాద్‌ను కోల్పోయి ఎంతో నష్టపోయింది. పరిశ్రమలు లేవు. వ్యవసాయమే మిగిలింది. ఇప్పుడు తెలంగాణ వచ్చి నీటి కేటాయింపుల సమయంలో తాము పార్టీగా లేమని, ఆ నీళ్లన్నీ తమకు ఇచ్చెయ్యాలంటే ఎలా కుదురుతుంది? ఏపీ ప్రజలను తిండి కూడా తినొద్దంటారా?

★ ఏపీలో వ్యవసాయం ఎప్పుడో కృష్ణా తొలి ట్రైబ్యునల్ కేటాయింపులు నాటి నుంచే ఉంది. ఇప్పుడా కేటాయింపులను ఎత్తేసి అసలు నీటి కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారు? కృష్ణా తొలి, రెండో ట్రైబ్యునల్ నిర్ణయాలు ఇప్పటికే వెలువడ్డాయి. ఇప్పుడు తెలంగాణ ఆ తీర్పులను బుట్టదాఖలు చేయాలంటుందా? చట్టబద్ధమైన ట్రైబ్యునళ్ల తీర్పులు, కేటాయింపులకు గుర్తింపు లేకుండా ఎలా ఉంటుంది?

★ ప్రస్తుత ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు తిరగతోడటానికి లేదు. ఉమ్మడి ప్రాజెక్టులు గంపగుత్తగా కేటాయించిన నీళ్లనే ప్రాజెక్టులవారీగా ఎంతెంతో తేల్చి చెప్పాలి. ఉమ్మడి ప్రాజెక్టులు నాలుగే ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్ర, పులిచింతల. వీటివద్ద నీటి ఆవిరి కింద నష్టపోయేది ఎంతో ట్రైబ్యునల్స్ చెప్పాయి. అలా పోయే నీటిలో ఎవరి వాటా ఎంతో ట్రైబ్యునల్ తేల్చాలి.

★ శ్రీశైలంలో నీటి ఆవిరి కింద నష్టపోయేది 33 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 16 టీఎంసీలుగా గతంలో ట్రైబ్యునళ్లు పేర్కొన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ వాటాలను ట్రైబ్యునల్ చెప్పాలి. తుంగభద్రలో ప్రాజెక్టుల వారీగా ఉమ్మడి ఏపీకి కేటాయింపులు ఉన్నాయి. నాగార్జునసాగర్ జవహర్ కాలువకు 132 టీఎంసీలు, లాల్‌బహదూర్ కాలువకు 132 టీఎంసీలు ఇచ్చారు. లాల్‌బహదూర్ కాలువలో ఏపీకే 32.25 టీఎంసీలు కేటాయించారు. నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టుల వారీగా ఎవరి వాటా ఎంతో తేల్చాలి. పులిచింతల ప్రాజెక్టు ఏపీలో బ్యాలెన్సింగ్ జలాశయం. ఈ ప్రాజెక్టు నీటి ఆవిరి 9 టీఎంసీలు ఏపీకే కేటాయించాలి.

★ ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులంటే కృష్ణా తొలి ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసి, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవే. విభజన చట్టం 11వ షెడ్యూల్లో పేర్కొన్న ఆరు ప్రాజెక్టులు తెలుగుగంగ, హంద్రీనీవా, వెలిగొండ, గాలేరు నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి... ఇవే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు. ఆ తర్వాత కొత్త ప్రాజెక్టులు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఆరు ప్రాజెక్టులకే కొత్త నీళ్లు లేవు. ఇక కొత్త ప్రాజెక్టులకు ఎక్కడి నుంచి వస్తాయి?

★ ఇప్పటికే కృష్ణా ట్రైబ్యునల్ సగటున 2,578 టీఎంసీలను భాగస్వామ్య రాష్ట్రాలకు పంచేసింది. మిగిలిన జలాలపై అత్యంత దిగువ రాష్ట్రానికే హక్కులు ఉంటాయి. అది ఆంధ్రప్రదేశే. మిగులుజలాలు ఏపీకే దక్కుతాయి.

గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ దోహదం

సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు • మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు

వీరవల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: "ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ వ్యవస్థది ప్రత్యేక స్థానం. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు. పాడి రైతుల ప్రగతే లక్ష్యంగా శ్వేత విప్లవ స్ఫూర్తితో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి" అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా వీరవల్లిలోని విజయా డెయిరీ కామధేను ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 650 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేలా యూనియన్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1965లో 646 లీటర్లతో ప్రారంభమైన కృష్ణామిల్క్ యూనియన్.. ఏటా 11 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తూ రూ.1,220 కోట్ల వ్యాపారం చేయడం శుభపరిణామం అన్నారు. విజయా డెయిరీ అంటే తనకు మండవ జానకిరామయ్య గుర్తుకు వస్తారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ అడుగుజాడల్లో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. అనంతరం రూ.11.06 కోట్ల బోనస్ చెక్కులను వెంకయ్యనాయుడి చేతుల మీదుగా పాల సొసైటీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ

అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ పరిశోధకులు

వడపళని, న్యూస్‌టుడే: ఓడరేవుల కోసం దేశంలో మొదటి స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఐఐటీ మద్రాస్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీనిని అభివృద్ధి చేసినట్లు ఐఐటీ మద్రాస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవస్థను ఇప్పటికే కేరళలోని విఝింజమ్ ఇంటర్నేషనల్ సీపోర్ట్ లిమిటెడ్(వీఐఎస్ఎల్)లో అమలు చేశారు. పశ్చిమ తీరంలోని మరో రెండు ఓడరేవుల్లోనూ అమలుకు ఐఐటీ మద్రాస్‌తో చర్చలు జరుపుతున్నాయి. వివిధ సవాళ్లకు అత్యంత సముచితమైన పరిష్కారాలను అందించడానికి, ముప్పులను వేగంగా ట్రాక్ చేయడానికి తాము రూపొందించిన వ్యవస్థ వీలు కల్పిస్తుందని ఐఐటీ మద్రాస్ అచార్యుడు, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) విభాగం అధినేత కె.మురళి తెలిపారు. "ఈ వ్యవస్థతో ఓడల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం లీక్ అవకుండా చూడొచ్చు. దేశంలోని సముద్ర రంగంలో సాంకేతికత, నైపుణ్యాల స్వదేశీకరణకు ప్రోత్సాహం కలిగించడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది" అని ఆయన వెల్లడించారు.

తితిదేకు మంతెన రామలింగరాజు రూ.9 కోట్ల విరాళం

దాత మంతెన రామలింగరాజుతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మంతెన రామలింగరాజు తన కుమార్తె నేత్ర మంతెన, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదగా రూ.9 కోట్ల విరాళం అందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. విరాళాన్ని తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం 1, 2, 3ల్లో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు వినియోగించాలని దాత సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ తగిన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజును ఆయన అభినందించారు. అనంతరం దాత మాట్లాడుతూ.. 2012లోనూ తితిదేకు రూ.16.06 కోట్లు విరాళంగా అందించామని చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీవారి ఆలయం ఎదుట జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శన సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రూప్-1 అక్రమాలు నిగ్గుతేల్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ

హైకోర్టు కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల నిగ్గుతేల్చేందుకు హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ ఛైర్మన్‌గా, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం జరిగిందా లేదా, ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా లేదా అనే విషయాలను కమిటీ సమక్షంలో పరిశీలించేందుకు న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది. డిసెంబరు 4న హైకోర్టు ఆధీనంలో ఉన్న జవాబుపత్రాలు, ఓఎంఆర్ షీట్లను పరిశీలించే సమయంలో రిజిస్ట్రార్ జ్యుడిషియల్, అడ్వొకేట్ జనరల్, ఏపీపీఎస్సీ అధికారులు ఉండాలని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

క్రీడాకారులకు అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం : చింతమనేని

దెందులూరు, న్యూస్‌టుడే: గ్రామీణ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో.. గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల ప్రాంగణంలో మహిళా వాలీబాల్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. తొలుత జాతీయ జెండావిష్కరించి.. క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కొందరు విద్యార్థినుల కాళ్లకు బూట్లు లేకపోవడాన్ని గుర్తించి.. వాటిని తెప్పించి పంపిణీ చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలోని అయిదు జిల్లాల నుంచి 12 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల జట్లు పాల్గొన్నాయి. ఇక్కడ ప్రతిభ చూపిన క్రీడాకారులను విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపిక చేస్తామని ప్రధానాచార్యుడు నతానియేలు తెలిపారు.

హోరాహోరీగా తలపడుతున్న రంపచోడవరం, గొల్లలమామిడాడ జట్లు

ధాన్యం ఏ మిల్లుకెళ్తుందో తెలియదా!

సిబ్బంది తీరుపై మంత్రి ఆగ్రహం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. నారాయణపురం- చేబ్రోలు పుంత రహదారిలో ఆరబెట్టిన ధాన్యం రాశులను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. మాసూళ్లు ఎప్పుడయ్యాయి? దిగుబడి ఎంత? ధాన్యం నగదు ఎప్పుడు జమైంది? తదితర వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. మీ ధాన్యం ఏ మిల్లుకు వెళ్తోందని పలువురు అన్నదాతలను అడగ్గా.. వారు తెలియదని బదులిచ్చారు. దాంతో డేటా ఎంట్రీ సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ధాన్యం.. ఏ మిల్లుకు వెళ్తుందో తప్పనిసరిగా రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు లారీలు ఆలస్యమవుతున్నాయని.. రెండు ఆర్‌ఎస్‌కేల పరిధిలో పొలం ఉంటే.. ఒకేసారి వడ్లు మిల్లుకు పంపే ఏర్పాట్లు చేయాలని పలువురు రైతులు విజ్ఞప్తి చేశారు.

హెలిప్యాడ్ ప్రాంతంలో అధికారులకు సూచనలిస్తున్న ప్రతాప్ శివకిశోర్

పింఛనుదారుల ఇళ్లకెళ్లి భద్రత పరిశీలన

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా వచ్చే నెల 1న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉంగుటూరు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో.. యంత్రాంగం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. గొల్లగూడెంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుకూల ప్రాంతాన్ని ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ బుధవారం పరిశీలించారు. గ్రామంలో సౌర విద్యుత్తు కేంద్రాన్ని ప్రారంభానికి 2016లో సీఎం చంద్రబాబు గొల్లగూడెం వచ్చారు. అప్పట్లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ని ఎస్పీ పరిశీలించారు. తొలుత ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీకి చేబ్రోలు, గోపినాథపట్నం ఎంపిక చేయగా.. అనివార్య కారణాలతో చేబ్రోలు బదులు గొల్లగూడేన్ని ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో ఎస్పీ పింఛనుదారుల ఇళ్లకెళ్లి భద్రత ఏర్పాట్లపై ఆరా తీశారు. కార్యకర్తల సమావేశానికి మరో ప్రాంతాన్ని పరిశీలించారు. గొల్లగూడెం శివారు రామచంద్రాపురం రోడ్డు పక్కన 'రైతన్నా మీ కోసం'లో భాగంగా అన్నదాతలతో సీఎం సమావేశం కానున్నారు. అలాగే ఎల్-1, ఎల్-2 సమావేశాలు నిర్వహించనున్నారు. తదనుగుణంగా రోడ్డు మ్యాప్, పార్కింగ్ తదితరాలపై ఎస్పీ చర్చించారు. కలెక్టర్ వెట్రిసెల్వి గురువారం మరోసారి పరిశీలించి షెడ్యూలు ఖరారు చేయనున్నారు. అదనపు ఎస్పీ సూర్యచంద్రరావు, డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ రజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టలో పాలుపోసేము.. సుబ్రహ్మణ్యా...

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

పుట్ట వద్ద రద్దీ

సింగరాయపాలెం (ముదినేపల్లి), న్యూస్‌టుడే: కొలిచే వారికి కొంగు బంగారంగా నిలిచే సుబ్రహ్మణ్యా.. నీ పుట్టలో పాలు పోసేము స్వామీ.. అంటూ భక్తులు పుట్టలో పాలు పోశారు. చేవూరుపాలెం - సింగరాయపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో నిర్వహిస్తున్న షష్ఠి మహోత్సవాలను బుధవారం తెల్లవారుజామున పాలు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పుట్టలో పాలు పోయడానికి తరలివచ్చారు. గంటల తరబడి క్యూలైనులో వేచి ఉండి స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పలువురు తలనీలాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహిళలు గోమాతలకు పసుపు కుంకుమలతో పూజలు చేశారు.

కల్యాణం.. కమనీయం.. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం రాత్రి అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలు తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. వేద మంత్రాల నడుమ వల్లీ దేవసేన సిగ్గులొలుకుతూ పీటల మీద కూర్చుండగా స్వామివారు చిరు దరహాసంతో పెండ్లి కుమారుడిగా దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో దంపతులు పీటల మీద కూర్చుని కల్యాణం నిర్వహించారు.

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

గుడ్లు వండరు.. చికెన్ పెట్టరు..

ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆవేదన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మక నూజివీడు ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతోంది. తాజాగా విద్యార్థులకు కోడిగుడ్లు పెట్టడం లేదు. వారానికి నాలుగు సార్లు గుడ్లు అందించాల్సి ఉంది. ఆహార నాణ్యత విషయంలో పప్పు ఉంటే ఉప్పు ఉండదని, ఈ రెండూ ఉంటే అన్నం బియ్యం గింజలను తలపిస్తోందని, మెనూ పాటించడంలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆదివారం ఆహారంలో చికెన్ దొరక్క విద్యార్థులు నిరసన తెలిపిన సందర్భం కూడా ఉంది.

మెస్‌లో భోజనం చేస్తున్న విద్యార్థినులు

8500 మందికి..

నూజివీడు ట్రిపుల్ ఐటీలో 8500 మంది విద్యార్థులున్నారు. వీరందరికి హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో వెజిటేరియన్ భోజనం, ఉదయం అల్పాహారం సమకూర్చుతున్నారు. కోడిగుడ్డు, చికెన్‌ను మాత్రం ట్రిపుల్ ఐటీలోని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. సోమ, మంగళ, బుధవారాల్లో కోడిగుడ్డు విద్యార్థులకు వండి పెట్టలేదు. గురువారం పెడతారో లేదో తెలియదు. అదేమని విద్యార్థులు ప్రశ్నించలేని పరిస్థితిని కల్పిస్తున్నారు. ఎవరైనా మాట్లాడితే వారి ఫొటోలు, వీడియోలు తీసి మీ సంగతి చూస్తామంటూ బెదిరింపులకు దిగుతున్నారన్న ఆరోపణలున్నాయి.

కోడిగుడ్లు ఇవ్వని మాట వాస్తవమే..

హెల్పింగ్ హ్యాండ్స్ పర్యవేక్షణలో ఇవ్వాల్సిన కోడిగుడ్లు మూడు రోజుల నుంచి ఇవ్వడం లేదు. వారానికి నాలుగు సార్లు గుడ్లు, ఒక రోజు చికెన్ అందించాల్సి ఉంది. ఈ మూడు రోజుల గుడ్లను వేర్వేరు రోజుల్లో అందించేందుకు చర్యలు తీసుకుంటాం. ఆహార నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. **- ఎస్.అమరేంద్రకుమార్, డైరెక్టర్, ట్రిపుల్ ఐటీ**

బుట్టాయగూడెం ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

హాజరైన సభ్యులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ఎంపీపీ కారం శాంతిపై బుధవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ రమణ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మొత్తం 15 మంది ఎంపీటీసీ సభ్యులకు గానూ పదకొండు మంది హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. ఇందుకు సంబంధించిన నివేదిక ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆర్డీవో రమణ తెలిపారు. ఎంపీడీవో కె.జ్యోతి సమావేశంలో పాల్గొన్నారు.

అసలు కారణమిది.. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు గానూ, తెదేపా నుంచి ఒకరు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి ఇద్దరు, వైకాపా నుంచి 12 మంది ఎంపీటీసీ సభ్యులుగా ఉన్నారు. వైకాపాకు చెందిన కారం శాంతి ఎంపీపీగా ఉన్నారు. ఎంపీపీ, ఆమె భర్త మండలంలోని అభివృద్ధి పనులు, నిధుల వెచ్చింపు తదితర అంశాలను మిగిలిన సభ్యులకు చెప్పడం లేదని, ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారని ఆరోపిస్తూ సొంత పార్టీ సభ్యులు అవిశ్వాసాన్ని కోరుతూ సెప్టెంబరులో ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు ఆర్డీవో అవిశ్వాస తీర్మానానికి సభ్యులకు నోటీసులు ఇచ్చి సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీపై అవిశ్వాసం నెగ్గడంతో తదుపరి పరిణామాలపై ఉత్కంఠ చర్చ జరుగుతుంది.

అదనపు తరగతి గది ఏర్పాటుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: టి.నరసాపురం మండలం కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. అదనపు తరగతి గది ఏర్పాటు చేయాలని ఏపీటీఎఫ్-1938 జిల్లా గౌరవాధ్యక్షుడు జి.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి జి.మోహన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సమగ్ర శిక్షా కార్యాలయంలో ఏపీసీ పంకజ్ కుమార్‌ను బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో మొత్తం 46 మంది విద్యార్థులుండగా.. ఒకే తరగతి గది ఉండటంతో బోధన కార్యక్రమాలకు ఇబ్బంది కలుగుతోందని వారు పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న అకాడమీ డైరెక్టర్, నాయకులు

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఆగిరిపల్లి ఎల్ఆర్‌డీ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థి పి.స్వంతన్ కుమార్ సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఇంజినీరింగ్ విద్యార్థి ఎం.వేణుమాధవ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటి సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆగిరిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డా.రామదాస్, మండల తెదేపా నాయకుడు చవటపల్లి విక్టర్‌బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంబాల ప్రదీప్, బి.గోపి, బి.రాము, తదితరులు ఆ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

యోగాసన పోటీల్లో ప్రతిభ...



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ లతా చౌదరి, పీఈటీలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 23 నుంచి 25 వరకు బాపట్ల జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆగిరిపల్లి మండలం తోటపల్లి హీల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ యార్లగడ్డ లతా చౌదరి తెలిపారు. అండర్-14 ట్రెడిషనల్ యోగాసన విభాగంలో సీహెచ్ సురేంద్రబాబు తొలి స్థానం సాధించి డిసెంబర్ 19న పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో నిర్వహించనున్న జాతీయ స్థాయి యోగాసన పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. అండర్-17 విభాగంలో కార్తిక్ రెండో స్థానం, అండర్-14 విభాగంలో జి.శ్రావణి తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కోనేరు సత్యప్రసాద్, సీఈవో కె.అజయ్‌కుమార్, పీఈటీలు నాగరాజు, గోపీ, తదితరులు ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

ఏలూరులో నేరం..

మహారాష్ట్రలో అరెస్టు

రెండేళ్ల తర్వాత పట్టుకున్న పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడి పోక్సో కేసులో అరెస్టయిన నిందితుడు.. బెయిల్‌పై బయటకొచ్చి ఇతర రాష్ట్రానికి పరారై పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశానుసారం నిందితుడిని పట్టుకునేందుకు డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. చివరకు అతడి ఆట కట్టించారు. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు మూడో పట్టణంలో నివాసముంటున్న 33 ఏళ్ల యువకుడు సెంట్రింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. 2022లో తన పన్నెండేళ్ల కుమార్తెపై రెండు సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న భార్య ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు అప్పట్లో రెండు పోక్సో కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

బెయిల్‌పై బయటకొచ్చి.. ఆ తర్వాత నిందితుడు బెయిల్‌పై బయటకొచ్చి కుటుంబాన్ని విడిచిపెట్టి పరారయ్యాడు. కోర్టు వాయిదాలకు రాకపోవడంతో న్యాయమూర్తి నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. దాంతో అతడిని ఎలాగైనా పట్టుకోవాలని పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రంగంలోకి దిగారు. మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మహారాష్ట్రలోని సోలాపూర్, పుణె జిల్లాల్లో విస్తృతంగా గాలించారు. నిందితుడు సోలాపూర్ జిల్లా చికల్‌టీ గ్రామ సమీప ఉజ్జయిని జలాశయం పరిసరాల్లో ఉంటున్నాడని.. అక్కడ చేపలు పట్టుకుంటూ జీవిస్తున్నాడని తెలుసుకున్నారు. ఈ నెల 25న అక్కడికి చేరుకొని అరెస్టు చేశారు. బుధవారం నిందితుడిని ఏలూరు తీసుకొచ్చారు.

మహిళపై అత్యాచారం..

నిందితుడికి పదేళ్ల జైలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భర్తతో విభేదించి ఒంటరిగా ఉంటోన్న ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడో యువకుడు.. ఆపై పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో నమ్మించి మోసం చేశాడు. నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అధికారుల కథనం మేరకు.. జంగారెడ్డిగూడెం బైపాసు రోడ్డులోని శ్రీనివాసపురం గాంధీనగర్‌కు చెందిన సీరం సురేశ్.. అదే ప్రాంతానికి చెందిన భర్తతో మనస్పర్థలొచ్చి ఒంటరిగా ఉంటున్న మహిళకు మాయమాటలు చెప్పి దగ్గరయ్యాడు. 2022లో ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయంపై పంచాయితీ జరగ్గా.. పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. ఆపై ముఖం చాటేసి మోసం చేశాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. సీరం సురేశ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు తుది విచారణను జిల్లా కోర్టు అయిదో అదనపు సెషన్స్ జడ్జి మురళీకృష్ణ బుధవారం చేపట్టారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

ఏలూరు

●ఏలూరు ●దెందులూరు ●ఉంగుటూరు

ఫిర్యాదు నమోదు చేస్తున్న ప్రతాప్ శివకిశోర్

బాధితులకు సత్వర న్యాయం: ఎస్పీ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఓ వృద్ధురాలు స్టేషన్‌కు రాగా, ఆమె సమస్య విని న్యాయ సహాయక్ యాప్‌లో స్వయంగా ఫిర్యాదు నమోదు చేశారు. అంతకుముందు స్టేషన్ దస్త్రాలు పరిశీలించి, కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఆయన వెంట డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ రజనీకుమార్, ఎస్సై సూర్యభగవాన్ తదితరులున్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.42.06 కోట్లు ఇవ్వండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక రెవెన్యూ భవన్‌లో పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల అధ్వాన స్థితిని ఆయనకు వివరించారు. ర.భ.శా., జడ్పీ పరిధిలోని ప్రధాన రహదారులు మండల కేంద్రాలు, వ్యవసాయ, మార్కెట్లు, పారిశ్రామికవాడలకు అనుసంధానమై ఉన్నాయని, వాటిని వెంటనే బాగు చేయించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు రూ.42.06 కోట్లు అవసరమవుతాయని, ఆ మొత్తాన్ని మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

పెదపాడు, న్యూస్‌టుడే: ? వట్లూరు డీటీడీసీ వద్దనున్న డ్రెయిన్‌లో మురుగు ముందుకెళ్లడం లేదు. రోజుల తరబడి నిలిచిపోవడంతో పసర్లు తేలి దోమలు వృద్ధి చెందుతున్నాయి. అంటువ్యాధులు ఎక్కడ ప్రబలుతాయోనని భయంగా ఉంది. - సుబ్బారావు, స్థానికుడు

✔ డ్రెయిన్‌లో ఇటీవల పూడిక తీయించాం. మళ్లీ తీయిస్తాం. దోమలు వృద్ధి చెందకుండా మందు పిచికారీ చేయిస్తాం. - మేకా శ్రీనివాస్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

ఏలూరు ఆర్ఆర్ పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే

రుచిగా.. శుచిగా..!

● మరింత నాణ్యంగా మధ్యాహ్న భోజనం ● ధరలు పెంచిన ప్రభుత్వం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత మరింత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పెరిగిన నిత్యావసర సరకుల ధరలను దృష్టిలో పెట్టుకొని.. వంట ఛార్జీలు పెంచుతూ ఉత్తర్వులిచ్చింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తీసికట్టుగా మారింది. అన్నం ముద్ద కట్టడంతో విద్యార్థులు తినేందుకు అయిష్టత చూపేవారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక.. పథకాన్ని ప్రక్షాళన చేసింది. సన్న బియ్యంతో వంట చేసి.. విధిగా మెనూ అమలు చేస్తుండటంతో.. బడుల్లోనే భోజనం చేసే పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది.

పోషక విలువలతో.. ఉంగుటూరు, ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లో 498 ప్రభుత్వ పాఠశాలలు, నాలుగు జూనియర్ కళాశాలలున్నాయి. మొత్తం 41,320 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరందరికీ పోషక విలువలున్న ఆహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పథకం పేరును డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంగా పేరు మార్చింది. మెనూలోనూ మార్పులు చేసింది.

పెరిగిన ధరలిలా.. (రూ.ల్లో)

తరగతి	పాతవి	కొత్తవి
1–5	5.45	6.19
6 నుంచి ఇంటర్	8.17	9.29

3 నియోజకవర్గాల వివరాలిలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
ఉంగుటూరు	65	4,481
భీమడోలు	40	3,600
నిడమర్రు	39	2,386
గణపవరం	55	3,534
ఏలూరు	120	13,605
దెందులూరు	53	3,480
పెదపాడు	52	3,802
పెదవేగి	74	5,485

ఉత్తర్వుల జారీ.. వారంలో అయిదు రోజులు గుడ్లు, మూడ్రోజులు రాగిజావ, పల్లీ చిక్కీ అందిస్తున్నారు. సన్న బియ్యం, చిక్కీ, గుడ్లు, రాగి పిండి తదితరాలను ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. వంట సామగ్రి, గ్యాస్ బండను భోజన తయారీ కార్మికులు సమకూరుస్తున్నారు. ప్రస్తుతం భోజన నిర్వహణ వ్యయం పెరగడంతో.. కార్మికులకు చెల్లిస్తున్న నగదు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. 1 నుంచి 8వ తరగతుల పిల్లలకు ఫిబ్రవరి 19 నుంచి... 9 నుంచి ఇంటర్ విద్యార్థులకు ఆగస్టు 8 నుంచి పెంచిన ఛార్జీలు ఇస్తామని విద్యా శాఖాధికారులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీవారపుపేటలోని ఏఆర్‌డీజీకే నగరపాలకోన్నత పాఠశాల విద్యార్థులు వసంత్ కుమార్, హేమచంద్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల వేదికగా నిర్వహించనున్న రాష్ట్ర పోటీల్లో జిల్లా జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు వి.కాంతిజయ కుమార్, వ్యాయామోపాధ్యాయులు ఎ.జోజిబాబు, టి.శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

బకాయిల చెల్లింపునకు ఆందోళన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం విత్తన పంట బకాయిలు చెల్లించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట ఏపీ రైతు, విత్తన రైతుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రైతులు ఆందోళన చేపట్టారు.

విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు కృషి

సూచనలిస్తున్న పంకజ్ కుమార్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు కృషి చేయాలని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ సూచించారు. స్థానిక సుబ్బమ్మదేవి పాఠశాలలో 'ఎస్ఏఎల్‌టీ'పై సీఆర్‌పీలు, సీఆర్ఎంటీలకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీసీ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. వాటిని సమర్థంగా అమలు చేయాలని ఆయన సూచించారు. పిల్లల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ ఆదేశించారు. ఏఎంవో ఆర్.రామారావు, సీఎంవో యెహోషువా తదితరులు పాల్గొన్నారు.

'టెట్' నుంచి మినహాయించండి: ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న గోపీమూర్తి

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి డిమాండ్ చేశారు. నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శీతాల సత్యనారాయణ, అధ్యక్షుడిగా వునుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా డాకి జోగిరాజు, ఉపాధ్యక్షులుగా కత్తుల రూన్సీరాణి, బొమ్మిడి ప్రసాద్, కోశాధికారిగా ఊట ఆనంద్‌కుమార్‌తో ఎమ్మెల్సీ ప్రమాణం చేయించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, ఆర్.రవికుమార్, కార్యదర్శులు కమల్‌కుమార్, శ్రీధర్ పాల్గొన్నారు. ● తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కొయ్య శ్రీనివాసరావు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు గుండె మార్పిడి చేయించాల్సి ఉండగా.. రూ.40 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. మండలంలోని ఉపాధ్యాయులు తమ వంతుగా రూ.74,316 సేకరించి ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు.

స్వచ్ఛ గ్రామాల సాధనలో భాగమవుదాం

అధ్వాన డ్రెయినేజీని పరిశీలిస్తున్న చింతమనేని

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో అధికారులు, ప్రజలు భాగమవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. పెదవేగి మండలం కూచింపూడి, రామసింగవరంలో బుధవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో వ్యాపారులు, స్థానికులు బహిరంగంగా చెత్త వేయడాన్ని గమనించిన, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్వచ్ఛతకు పెద్దపీట వేయాల్సిందేనని స్పష్టం చేశారు. అనంతరం సీతాపురం, దిబ్బగూడెం గ్రామాల్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా సెమీ క్రిస్మస్.. **పెదపాడు:** పునుకొల్లు సీఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభాకర్ పాల్గొని కొవ్వొత్తులు వెలిగించారు. గురువులు సాల్మన్‌రాజు, స్టీవెనాక్, బాబూరావు ఆరాధన గీతాలు ఆలపించారు.

పత్సమట్ల సహకారం ఎనలేనిది: మంత్రి

వంతెనను ప్రారంభిస్తున్న మనోహర్, చిత్రంలో ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని తదితరులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అందిస్తున్న సహాయ సహకారాలు ఎనలేనివని పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కొనియాడారు. నారాయణపురంలో ఇటీవల మరమ్మతులు చేసిన వంతెనను ఎమ్మెల్యే, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించి మాటాడారు. కూటమి నాయకులు గోవిందరావు, మాలతీరాణి, నాగమణి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి.. నారాయణపురంలో డ్రెయినేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని మంత్రి మనోహర్‌కు సర్పంచి అలకనంద అర్జీ అందజేశారు. త్వరలో పల్లె పండగ-2 ప్రారంభమవుతుందని, అందులో నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

వ్యాధులపై అవగాహన అవసరం

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా మలేరియా సహాయాధికారి గోవిందరావు అన్నారు. వట్లూరు సౌభాగ్యలక్ష్మి ఆలయ కూడలిలో బుధవారం స్థానికులకు అవగాహన కల్పించారు.

కర్షకుల సంక్షేమమే ధ్యేయం

పెదపాడు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఫణికుమార్, నాగేంద్రకుమార్ అన్నారు. 'రైతన్నా.. మీ కోసం'లో భాగంగా బుధవారం వ్యవసాయాధికారులతో కలిసి కలపర్రులో పర్యటించారు.

కరపత్రాలు పంచుతున్న శేషగిరి

రైతుల అభ్యున్నతికి పెద్దపీట

భీమడోలు, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి అన్నారు. 'రైతన్నా మీ కోసం'లో భాగంగా కురెళ్లగూడెంలో బుధవారం పర్యటించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కరపత్రాలు పంచిపెట్టారు. ధాన్యం అమ్మకాల్లో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏఎంసీ కార్యదర్శి మమత, ఆర్ఎస్‌కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వరకట్నం దురాచారాన్ని తరిమికొడదాం

మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వరకట్నం దురాచారాన్ని తరిమికొడదామని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ పిలుపునిచ్చారు. వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగానూ ఎదుగుతున్నారని, తల్లిదండ్రులు కట్నమివ్వకుండా ఆస్తిలో భాగమివ్వడం ద్వారా వివాదాల్లేకుండా చూడొచ్చన్నారు. మహిళలు వేధింపులకు గురైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆయన సూచించారు. ● స్థానిక నగరపాలకోన్నత ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవంపై కె.రత్నప్రసాద్ అవగాహన కల్పించారు.

కొల్లేరు ప్రజల హక్కులు కాపాడండి

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: కొల్లేరు సమస్యలు పరిష్కరించాలని, అక్కడి ప్రజల హక్కులు కాపాడాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కెనాల్ రోడ్డులోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో కొల్లేరు ప్రజలు, రైతుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని, పర్యావరణ హితానికి తోడ్పాటునివ్వాలని వారు కోరారు. నాయకులు బి.బలరాం, రవి, వెంకట రామరాజు, మహాలక్ష్మీరాజు, ఎస్.గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకూ పోరాటం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు కె.కృష్ణమాచార్యులు, అధ్యక్షుడు తొరపాటి బాబు స్పష్టం చేశారు. నగరంలో వివిధ సంఘాల ఆధ్వర్యాన బుధవారం భారీ ప్రదర్శన చేపట్టారు. ఆర్ఆర్ పేట నుంచి అగ్నిమాపక కూడలి, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. లేబర్ కోడ్‌లు వద్దు.. పాత కార్మిక చట్టాలు ముద్దు అంటూ నినాదాలు చేశారు. వివిధ సంఘాల నాయకులు భాస్కరరావు, శ్రీనివాస్, కృష్ణ, రామకృష్ణ, కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

పెరిగిన పాదులు.. పడుతున్న నిప్పురవ్వలు!

గణపవరం మండలం సరిపల్లె శివాలయం వీధి సమీప విద్యుత్తు పరివర్తకం చుట్టూ పాదులు పెరిగిపోయాయి. పరివర్తకం చుట్టూ అల్లుకుపోవడంతో.. తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ఒక్కోసారి నిప్పురవ్వలు ఎగిసిపడుతున్నాయి. - న్యూస్‌టుడే, గణపవరం

మూడేళ్లు.. పూర్తికి ఎన్నేళ్లు!

గణపవరం మండలం సరిపల్లెలో మూడేళ్ల క్రితం ప్రారంభించిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. 'నాడు- నేడు'లో భాగంగా సుమారు రూ.12.5 లక్షలతో నిర్మాణం చేపట్టగా.. గుత్తేదారుకు గత ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదు. భవనాన్ని అసంపూర్తిగా నిలిపివేయడంతో.. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయి, ఆకతాయిలకు అడ్డాగా మారింది. - న్యూస్‌టుడే, గణపవరం

అడ్డదిడ్డంగా.. అస్తవ్యస్తంగా..

ఏలూరు పాత బస్టాండ్ సమీప కోమల విలాస్ వద్ద ఆటోలు అడ్డదిడ్డం ఆపేస్తున్నారు. సిగ్నళ్ల పడినప్పుడల్లా వాహనాలు భారీగా ఆగిపోతున్నాయి. పవరుపేట, పెద్ద వంతెన వైపు రాకపోకలు సాగించే చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

శిథిలమై.. ప్రమాద భరితమై..

పెదవేగి మండలం జానంపేటలో దశాబ్దాల కిందట నిర్మించిన తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. పలుచోట్ల బీటలు వారడంతో.. నీరంతా వృథాగా పోతోంది. పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. అధికారులు స్పందించి శిథిల ట్యాంకు తొలగించి, కొత్తది నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పెదవేగి

'నీరు'గారి.. అధ్వానంగా మారి

ఏలూరు శ్రీనివాస థియేటర్ నుంచి డీసీసీ బ్యాంకు వెళ్లే దారిలో.. పైపులైను పగిలిపోయి తాగునీరంతా రోడ్డుపైకి చేరుతోంది. ఈ నీరు రోజుల తరబడి నిలిచిపోతుండటంతో.. రహదారి దెబ్బతింటోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ

ఆలయాభివృద్ధికి తోడ్పాటు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కంసాలిగుంటలో విశ్వేశ్వరాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే ధర్మరాజు పాల్గొని మాట్లాడారు. ఆలయాభివృద్ధికి పాలకవర్గం తోడ్పాటునందించాలని సూచించారు. ఛైర్మన్‌గా వెంకట సత్యనారాయణ, సభ్యులుగా శ్రీను, శ్రీనివాసరావు, తులసి, కుమారి, గంగ, మరియమ్మ, సత్యవాణి, రాంబాబుతో ప్రమాణం చేయించారు.

వైద్య శిబిరానికి స్పందన

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యుత్తు భవన్‌లో బుధవారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. విద్యుత్తు ఎస్ఈ సాల్మన్‌రాజు అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, శిబిరాలను ప్రారంభించారు. పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు. మరికొందరు వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు.

మట్టి అక్రమ తరలింపుపై కేసు

భీమడోలు, న్యూస్‌టుడే: ఎం.నాగులపల్లిలోని పోలవరం కుడి కాలువ గట్టు తవ్వి మట్టి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను ఎస్సై మదీనా బాషా, పోలసానిపల్లి వీఆర్వో సాల్మన్‌రాజు బుధవారం అడ్డుకున్నారు. టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని.. ముప్పవరానికి చెందిన యజమాని పెద్దిరాజు, డ్రైవర్ చిట్టిబాబుపై కేసు నమోదు చేశారు.

ఏలూరు: తపాలా కాలనీలో

చేబ్రోలులో స్వామివారి అలంకరణ

పత్తేపురంలో..

గుండుగొలనులో..

సత్రంపాడులో..

కుమారాయ.. ఉమాసుతాయ!

నేత్రపర్వంగా సుబ్బారాయుడి షష్ఠి



కైకరంలో విద్యుద్దీప కాంతులు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలు బుధవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఏలూరు తపాలా కాలనీ, అశోక్‌నగర్, దొండపాడు, సత్రంపాడులోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గణపవరం, భీమడోలు, పెదవేగి, ఉంగుటూరు, నిడమర్రు, పెదపాడు మండలాల్లోని దేవాలయాల్లో ఉభయ దేవేరుల సమేత సుబ్బారాయుడికి అభిషేకాలు, అర్చనలు చేసి సర్వాంగ సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చి.. స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు నాగాలమ్మ పుట్టలకు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. - న్యూస్‌టుడే బృందం

ఏలూరు: నాగమ్మ విగ్రహాలకు భక్తుల పూజలు

రాజ్యాంగ స్ఫూర్తి.. చైతన్య దీప్తి!

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పలువురు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఏలూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో కో-ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఉప కమిషనర్ శివా రెడ్డి, జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి శేఖర్ బాబు తమ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పెదపాడు మండల పరిషత్తు, తహసీల్దారు కార్యాలయాలు, శాఖా గ్రంథాలయంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయం, నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. నిడమర్రు మండలం పెదనింద్రకొలను ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. భీమడోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన నమూనా శాసనసభ ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే బృందం

ఏలూరు: మాట్లాడుతున్న ఏఎస్పీ సూర్యచంద్రరావు

ఏలూరు: ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు

భీమడోలు: నమూనా శాసనసభలో విద్యార్థులు

ఘనంగా గంగానమ్మ జాతర

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక పవరుపేట గంగానమ్మ జాతరలో భాగంగా.. బుధవారం అమ్మవారు నేలపై పాదం మోపే క్రతువును కనులపండువగా నిర్వహించారు. తొలుత గానుగులపేటలోని గంగానమ్మ ఆలయంలో అమ్మవారికి జలాభిషేకం చేయించి.. ప్రధాన రైల్వేస్టేషన్ సమీప చెరువు మధ్యనున్న ఘట ఆవాహన చేశారు. ఆపై బావిలో అమ్మవారికి ప్రోక్షణ నిర్వహించి, నగరోత్సవం చేపట్టారు. జాతర కొలుపుల కమిటీ అధ్యక్షుడు మామిళ్లపల్లి పార్థసారథి పర్యవేక్షించారు.

అమ్మవారి ప్రతిమను ఊరేగిస్తున్న అర్చకులు

వైద్య విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఓ వైద్య విద్యార్థి ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్నారు. బుధవారం కళాశాలకు వెళ్లకుండా.. సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని వసతి గృహంలో అధిక మోతాదులో పారాసిట్మాల్ మందు బిళ్లలు మింగి అస్వస్థతకు గురయ్యారు. అతడిని సహచర విద్యార్థులు సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడి అత్యవసర విభాగంలో వైద్యులు చికిత్సనందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కళాశాల ప్రధానాచార్యురాలు సావిత్రి బాధితుడిని పరామర్శించి.. అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి నిలకడగా ఉంది. మందు బిళ్లలు ఎక్కువ మింగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

బాలికల బడిలో ఆకతాయి చేష్టలు

ఏలూరు నేరవార్తలు: స్థానిక ఒకటో పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలోకి భీమడోలు మండలం చిన్నలింగంపాడుకు చెందిన గ్రంధి ప్రకాశ్ బుధవారం మద్యం తాగి ప్రవేశించాడు. అక్కడ కేకలేస్తూ గొడవ చేయడంతో ఉపాధ్యాయులు శక్తి బృందానికి సమాచారమిచ్చారు. మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు తన సిబ్బందికి ఘటనా స్థలికి చేరుకొని.. ప్రకాశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

ఉంగుటూరు: భీమడోలు మండలం ఎంఎం పురానికి చెందిన యర్లపాటి ధర్మయ్య ద్విచక్ర వాహనంపై ఉంగుటూరుకు బయల్దేరారు. కైకరం వద్దకొచ్చే సరికి గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ఘటనలో ధర్మయ్య తీవ్రంగా గాయపడ్డారు. అతడిని హైవే అంబులెన్స్‌లో తాడేపల్లి

పాడికి అండదండ!

పెయ్య దూడల సంతతి పెంపునకు ప్రణాళిక

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: పల్లెల్లో పశుపోషణ తగ్గిపోతోంది. దాని ప్రభావం పాల దిగుబడిపై పడుతోంది. ఈ నేపథ్యంలో జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం కింద పశుగణాభివృద్ధి సంస్థ చేపట్టిన సెక్స్ సార్టెడ్ సమెన్ విధానం ద్వారా పెయ్య దూడల సంతతి పెంచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది. పెయ్య దూడల ఉత్పత్తితో అటు పాల దిగుబడి.. ఇటు పాడి రైతులకు రాబడి వస్తుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెంచడంతో పాటు రైతుల అభ్యున్నతి దిశగా సర్కారు కృషి చేస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.

సుమారు లక్ష పశువులు.. దెందులూరు నియోజకవర్గంలో సుమారు లక్ష పశువులున్నట్లు అధికారుల అంచనా. వీటిలో 60 వేల పాడి పశువులు ఉన్నాయి. జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఏటా 15 శాతం పాల దిగుబడిని పెంచాలన్నది లక్ష్యం. పెయ్య దూడల సంతతి పెరిగితేనే పాల దిగుబడి వృద్ధి చెందుతుంది. ఈ నేపథ్యంలో మేలుజాతి పశువుల వీర్యాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా విభజించి ఆడ దూడలు మాత్రమే పుట్టేలా ప్రత్యేకంగా ఇంజక్షన్లు తయారు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి ఇంజక్షన్లు చేయాలని పశు వైద్యశాఖ అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటికే 40 శాతం పశువులకు ఇంజక్షన్లు ఇచ్చారు. గతంలో మేలు జాతి వీర్యాన్ని రూ.500కు అందజేసేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయితీపై రూ.150కే ఇస్తున్నారు. పశు వైద్య శాఖాధికారులు సుబ్రహ్మణ్యం, జ్యోతి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

స.హ.చట్టంపై అవగాహన అవసరం

కామవరపుకోట, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ఎలీజా తెలిపారు. సమాచార హక్కు చట్టం-2005 అమల్లోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించారు.

కామవరపుకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

భూమికి రక్షణ కల్పించాలంటూ ధర్నా

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల భూముల్లో అక్రమంగా ప్రవేశించి చెట్లను నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యుడు పిల్లి పోతురాజు డిమాండ్ చేశారు. భూమిని కొలిచి రికార్డు నమోదు చేయాలని కోరుతూ బుధవారం మైసన్నగూడెం సచివాలయానికి వెళ్లి వీఆర్వోకు వినతి ఇచ్చేందుకు ప్రయత్నించగా ఆయన నిరాకరించారంటూ ఆందోళన చేశారు.

మైసన్నగూడెం సచివాలయం ఎదుట ధర్నా చేస్తున్న రాళ్లగుట్ట వాసులు

తొళక్కం వాహనం అందజేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఓ భక్తుడు తొళక్కం వాహనాన్ని అందించారు. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన పసుమర్తి సోమశేఖర్ టేకు చెక్కతో తయారు చేసిన రూ.50వేలు విలువ గల ఈ వాహనాన్ని ఆలయ అధికారులకు బుధవారం అందించారు.

పట్టిసీమ విద్యార్థిని ప్రతిభ

పోలవరం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో పోలవరం నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరచిన పట్టిసీమ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని సందక బిందు అక్షయ బుధవారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి నుంచి పతకంతోపాటు ప్రశంసాపత్రం అందుకుంది. బాలికను ప్రధానోపాధ్యాయుడు వి. సూర్యనారాయణమూర్తితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కలెక్టర్‌తో సందక బిందు అక్షయ

రామచంద్రపురంలో శ్రీకృష్ణ దేవాలయం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పట్టణంలోని రామచంద్రపురంలో నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ ఆలయ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

'పోలవరం లేకుండా జిల్లా హాస్యాస్పదం'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గం లేకుండా రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సుధాకర్ విమర్శించారు. ఈ మేరకు బుట్టాయగూడెంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

జోరుగా అనధికార కట్టడాలు

చోద్యం చూస్తున్న పట్టణ ప్రణాళిక అధికారులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: ఇళ్లు, దుకాణాల ముందు రెండు రేకులు అదనంగా వేసినా, 4 ఇటుకలతో చిన్న గోడ కట్టినా పట్టణ ప్రణాళిక అధికారులు ఇట్టే వాలిపోతారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని కూల్చేస్తామంటూ భారీ హడావుడి చేస్తారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో విచిత్రంగా పురపాలక కార్యాలయం ముందే పెద్ద ఎత్తున అనధికార నిర్మాణాలు జరుగుతున్నా.. పురపాలక అధికారులు నోరు మెదపడం లేదు. పైగా వాటికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదంటూ రాగాలు తీస్తున్నారు. రూ.కోట్లు విలువ చేసే పురపాలక సంఘం స్థలంలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారు.

నాలుగు రోజులుగా కూరగాయల మార్కెట్‌లో..

కూరగాయాల మార్కెట్ స్థలంలో నాలుగు రోజులుగా సుమారు 300 గజాల స్థలంలో ఆఘమేఘాలపై రేకుల షెడ్డు నిర్మిస్తున్నారు. ఇప్పటికే కాంక్రీట్‌తో ప్లాట్‌ఫాం కట్టారు. స్తంభాలు వేసి రేకులతో పైకప్పు నిర్మాణం చేస్తున్నారు. దీనికి టౌన్ ప్లానింగ్ ఎటువంటి అనుమతి ఇవ్వలేదని టీపీవో చంద్రశేఖర్ తెలిపారు. అయినా వ్యాపారులు దర్జాగా కట్టేస్తున్నారు. సుమారు ఏడాది కిందటకు వ్యాపారులు కొందరు పురపాలక స్థలంలో దుకాణాల కోసం రేకులతో షెడ్లు వేయడం మొదలుపెట్టి అయిదు వరకు కట్టారు. తాజాగా మరొకటి కడుతున్నారు. ఒక ప్రణాళిక లేకుండా వ్యాపారులు ఇష్టారీతిన షెడ్లు నిర్మిస్తుండటంతో మార్కెట్ ప్రాంతం ఇరుకుగా మారుతోంది. వాహనాలు తిరిగేందుకు కనీస దారి ఉండటం లేదు. ఇదే విధానం కొనసాగితే కాలు కదిపే జాగా ఉండదేమోనని ఇతర వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. దుకాణాలు జోరుగా కట్టేస్తుండటం వెనుక రూ. లక్షల్లో చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డు

మాసం దుకాణాలు..

పశు మాంసం అమ్మకాలు ఎస్సీ కాలనీలో జరిగేవి. ఇవి ఇళ్ల మధ్య ఉన్నాయన్న ఫిర్యాదులతో కలెక్టర్ మరో చోటుకు మార్చాలని సూచించారు. కరోనాకు ముందు ఈ దుకాణాలు ఇక్కడే ఉండేవి. ఈ కారణంగా తిరిగి మార్కెట్‌లోనే వీటిని పెట్టాలని ప్రయత్నించారు. అయితే వీటికి ప్రత్యేక స్థలం ఎక్కడైనా చూపిస్తే బాగుంటుందని కూరగాయల వ్యాపారులు, పలు సంఘాలు కోరాయి. ఆందోళన కూడా జరిగింది. గుట్టుగా కొద్ది వారాల కిందట అమ్మకాలు మొదలయ్యాయి. వీటి కోసం అనధికారికంగా ఓ రేకుల షెడ్డు నిర్మించారు. అక్కడ షెడ్డు నిర్మాణానికి, మాసం అమ్మకాలకు తాము అనుమతులు ఇవ్వలేదని ఇప్పటికీ పురపాలక అధికారులు పాత పాటే పాడుతున్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

పోలవరం, న్యూస్‌టుడే: ? పోలవరం పంచాయతీ పరిధి బెస్తవీధిలో సత్యసాయి మంచినీటి పథకం ట్యాంకులోకి పదిహేను రోజులుగా నీరు రాక ఇబ్బందులు పడుతున్నాం. - **పాయల శ్రీను, పోలవరం**

✔సిబ్బందిని పంపి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. - **కొండలరావు, కార్యదర్శి, పోలవరం**

డిసెంబర్‌లో కొత్తకార్డులకు రేషన్

12,387 మందికి లబ్ధి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి కూటమి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. డిసెంబర్ నుంచి నూతన కార్డుదారులకు చౌకదుకాణాల ద్వారా రేషన్ సరకులు ఇవ్వాలని నిర్ణయించారు. మే నెల నుంచి నవంబరు నెల 15వ తేదీ వరకు సచివాలయాల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించారు. జిల్లాలో తాజాగా 3,149 కార్డులను ఇవ్వాలని తేల్చారు. ఆ కార్డుల ద్వారా 9,026 మందికి నూతనంగా లబ్ధి చేకూరనుంది. 6,610 కార్డుల నుంచి వివాహాలు జరిగి విభజన కోరినవారు 17,512 మంది ఉన్నారు. మరణించిన 2,092 మంది పేర్లను తొలగించారు. మొత్తంగా 12,837 మందికి డిసెంబర్ నుంచి లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు జిల్లాలో 6,14,837 కార్డులు ఉండగా 1,123 చౌక దుకాణాల ద్వారా రేషన్ సరకులను అందజేస్తున్నారు. డిసెంబర్ ఒకటి నుంచి 3,149 కొత్త స్మార్ట్ రేషన్ కార్డుదారులకు రేషన్ ఇవ్వనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్ తెలిపారు.

నేత్రపర్వంగా.. సుబ్రహ్మణ్య షష్ఠి

ద్వారకాతిరుమల, బుట్టాయగూడెం, పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, న్యూస్‌టుడే: పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి షష్ఠి వేడుకలు ప్రారంభమయ్యాయి. అన్నిచోట్ల స్వామివారి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ద్వారకాతిరుమల శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం బుధవారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు ఈ వేడుకను నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లను ప్రత్యేక మండపంలో కొలువు తీర్చి విశేషంగా అలంకరించారు. స్వామివారికి హారతి ఇచ్చి కల్యాణ క్రతువు నిర్వహించారు. కల్యాణ వేడుకలో ఆలయ ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి దంపతులు పాల్గొన్నారు. బుట్టాయగూడెం మండలం నందాపురంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. పోలవరం, పట్టిసీమ, ప్రగడపల్లి, గూటాల పంచాయతీల పరిధిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బయ్యనగూడెం, కన్నాపురం, యర్రంపేట, రాజవరం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో వేకువ జాము నుంచి భక్తులు స్వామి వారి దర్శనానికి బారులుదీరారు. జంగారెడ్డిగూడెం రాజులకాలనీలోని వల్లీదేవ సేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, అశోక్‌నగర్‌లోని స్వామి ఆలయాలను వేలాది మంది భక్తులు దర్శించి పూజలు నిర్వహించారు. కామవరపుకోట మండలం కొత్తూరు, వడ్లపల్లి అడ్డరోడ్డు సమీపంలోని ఆలయాల్లో ప్రత్యేక పూలు చేశారు.

ద్వారకాతిరుమల: కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

జీలుగుమిల్లిలో..

కన్నాపురంలో 500 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థుల ప్రదర్శన

రాజ్యాంగంతో పౌరులందరికీ సమన్యాయం

న్యూస్‌టుడే బృందం: చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పలుచోట్ల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చింతలపూడిలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.మధుబాబు మాట్లాడుతూ పౌరులందరికీ సమన్యాయం అందేలా రాజ్యాంగం రూపొందించారని చెప్పారు. విద్యార్థులకు రాజ్యాంగం రూపకల్పనపై ఆయన అవగాహన కల్పించారు. డీవైఈవో సుధాకర్, న్యాయవాది భవాని తదితరులు పాల్గొన్నారు. బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ రమణ, తహసీల్దారు పీవీ చలపతిరావు తదితరులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేఆర్‌పురం ఐటీడీఏలో ఉప విద్యాశాఖాధికారి రవిప్రసన్నకుమార్, ఐటీడీఏ మేనేజర్ ప్రకాశరావు, అకడమిక్ మోనిటరింగ్ అధికారి శిరమయ్య తదితరులు పాల్గొన్నారు. కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 500 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. శాసనసభలో విద్యార్థి ఎమ్మెల్యేలతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని పలు పాఠశాలల్లో ఆసక్తిగా తిలకించారు.

ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు

కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

'కావ్య మృతిపై సమగ్ర దర్యాప్తు జరపండి'

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాల విద్యార్థిని కావ్య మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ కోరారు. మండలంలోని జొన్నవారిగూడెం గ్రామంలో బాధితురాలి కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

కంప తొలగింది

కామవరపుకోట, న్యూస్‌టుడే: ఏలూరు - జంగారెడ్డిగూడెం రహదారికి ఇరువైపులా తడికలపూడి సమీపంలో దట్టమైన అడవిలా పెరిగిన కంప చెట్ల తొలగింపు పనులు బుధవారం ప్రారంభించారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన ముళ్ల పొదలను బ్లేడు ట్రాక్టర్‌తో తొలగిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి నాగరాజు తెలిపారు. ఐదేళ్ల వైకాపా పాలనలో రోడ్ల పక్కన పెరిగిన తుప్పల తొలగింపు చేయకపోవడంతో అడవిలా మారి ప్రయాణికులకు అసౌకర్యంగా మారాయని చెప్పారు.

మినుము పంట కాదు.. మొక్కజొన్నే..!

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ చిత్రం చూసి మినుము, మొక్కజొన్న పంటలు కలిపి సాగు చేస్తున్నారనుకుంటే పొరబడినట్లే..! మేడేపల్లి సమీపంలోని పొలాల్లో రైతు తొలకరిలో వేసిన మినుము పంటను యంత్రంతో కోయించారు. ఆ సమయంలో రాలిన గింజలు ప్రస్తుతం యాసంగి పంటగా మొక్కజొన్న విత్తుకుని తడి అందించగా ఇలా రెండు పంటలూ పచ్చని పైరును తలపిస్తున్నాయి. చూసిన వారంతా రెండు పంటలు సాగు చేస్తున్నారేమో అని పొరబడుతున్నారు.

మేడేపల్లి సమీప పంట పొలాల్లో

జోరుగా రహదారి పనులు

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి - రాఘవాపురం రహదారి నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. మల్లాయిగూడెం, సమ్మెటవారిగూడెం, పోతునూరు, డీఎన్‌రావు పేట గ్రామాల్లో పెద్ద పెద్ద గోతులు పడటంతో వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం రహదారి పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆవులను తరలిస్తున్న లారీ పట్టివేత

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ఆవులను తరలిస్తున్న లారీని ఎస్సై క్రాంతి కుమార్ నేతృత్వంలో పోలీసులు బుధవారం జీలుగుమిల్లిలో పట్టుకున్నారు. జాతీయ రహదారిపై వాహన తనిఖీల సమయంలో ఈ లారీని గుర్తించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుకున్న లారీని పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఆ లారీలో 45 ఆవులు ఉన్నాయని, వాటిని ఒడిశాలోని ఒక సంత నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు.

లారీని స్వాధీనం చేసుకున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ, ఎస్సై

గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను జంగారెడ్డిగూడెం పోలీసులు పట్టుకున్నారు. సీఐ సుబాష్ కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వీపు వెంకటేశ్, వేగవరానికి చెందిన తూంపాటి జీవరత్నంలు కలిసి ఒడిశా నుంచి జంగారెడ్డిగూడేనికి ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్నారని సమాచారం అందింది. దీంతో ఎస్సై వీరప్రసాద్ తన సిబ్బందితో దేవరపల్లి-తల్లాడ జాతీయ రహదారిపై జంగారెడ్డిగూడెం వద్ద బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. కాగా నిందితులు ఇద్దరూ ద్విచక్ర వాహనంపై 1.630 కిలోల గంజాయిని తీసుకొస్తున్నట్లు గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకుని జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 'నిందితులపై పాత కేసులున్నాయని, వారిని అరెస్టు చేశాం..' అని సీఐ సుబాశ్ తెలిపారు.

యువకులను అదుపులోకి తీసుకుంటున్న ఎస్సై వీరప్రసాద్

జూద స్థావరంపై పోలీసుల దాడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలోని పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై జంగారెడ్డిగూడెం పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేసి 8 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. వీరివద్ద నుంచి రూ. 68,570 స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

ఇద్దరి బైండోవర్

చింతలపూడి, న్యూస్‌టుడే: తిమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్యం కేసు నిందితులు కొనకళ్ల రాజేశ్వరి, కొనకళ్ల చెన్నారావులను తహసీల్దార్ ముందు బుధవారం హాజరుపర్చగా బైండోవర్ విధించినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ తెలిపారు.

పొగాకు కొనుగోళ్లలో దళారులు

నిద్ర మత్తులో విజిలెన్స్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మేలు రకం వర్జీనియా పొగాకుకు రికార్డు స్థాయిలో రూ.453 అత్యధిక ధర ఇచ్చామంటూ జబ్బలు చరుచుకున్న యంత్రాంగం నాసిరకం పొగాకు కొనుగోలు విషయంలో కిమ్మనడం లేదు. పైగాయంత్రాంగం చేతులెత్తేసింది. గ్రేడు లేని, నాసిరకం, మాడు పొగాకు ధర రూ.50కు పడిపోయింది. ఈ ధరకు కూడా కంపెనీలు వేలంలో కొనకుండా తిరస్కరిస్తున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని దళారులు రంగంలోకి దిగారు కిలో రూ.20 నుంచి రూ.22 చొప్పున రైతుల వద్ద కొనుగోళ్లు చేపట్టారు. జంగారెడ్డిగూడెంలో సుమారు వారం రోజులుగా ఈ ప్రక్రియ మొదలైంది. బేలు చీటిలో ఉన్న తూకం ఆధారంగా కొందరు దళారులు వేలం కేంద్రంలోనే కొంటుంటే, మరి కొందరు సమీపంలోని వే్బ్రిడ్జీల వద్ద బేళ్లు తూకం వేసి కొంటున్నారు. పొగాకు వేలం కేంద్రాలతోపాటు బైపాస్‌లోని రాజీవ్‌నగర్ ఈ కొనుగోళ్లకు కేంద్రంగా ఉన్నాయి. గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు పొగాకును వెనక్కి తీసుకెళ్లలేక రవాణా ఖర్చులైనా వస్తాయన్న ఉద్దేశంతో కొందరు అమ్ముతున్నారు. మరి కొందరు చేలల్లో ఎరువుగా వేసుకునేందుకు ఇళ్లకు తీసుకుపోతున్నారు.

వేలం కేంద్రం వద్ద బేరసారాల్లో కొందరు దళారులు

కళ్లు మూసుకున్న విజిలెన్స్.. అనధికారికంగా పొగాకు క్రయ విక్రయాలు చేయడం తీవ్ర నేరం. అరికట్టేందుకు పొగాకు బోర్డు ప్రత్యేక విజిలెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసింది. వేలం కేంద్రం ప్రాంగణంలోనే దళారులు విచ్చలవిడిగా వ్యాపారం చేస్తుంటే విజిలెన్స్‌తోపాటు వేలం కేంద్రం అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. విచిత్రం ఏమంటే వేలంలో కొంటే కిలోకి రూ.50 చెల్లించాలి. అదే బయట కొంటే కిలోకి రూ.30 కలిసి రావడంతోపాటు రికార్డుల్లోకి రాదు. దీని వల్ల పన్నులు ఎగవేసే అవకాశం కంపెనీలకు కలుగుతుంది. అంతేకాక మొత్తం కొనుగోళ్లలో సగటు ధర తగ్గకుండా ఎక్కువ ధరలు రైతులకు ఇచ్చినట్లుగా రికార్డుల్లో గొప్పలు చూపేందుకు వీలు ఉంటుంది. రైతులు కూడా అతిగా పండించడంతో నష్టం వచ్చినా కిమ్మనకుండా అందినకాడికి అమ్ముకొంటున్నారు. ఈ విషయంలో కంపెనీలు, దళారులు, పొగాకు బోర్డు అధికారులు కుమ్మక్కవుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా కొన్న పొగాకును వ్యాన్‌లు, ట్రక్కులలో దర్జాగా గుంటూరుకు ఎటువంటి అనుమతులు లేకుండా తరలిపోతోంది. కనీస తనిఖీలు లేకపోవడం గమనార్హం.

ఆటోను ఢీకొన్న పాఠశాల బస్సు

చాట్రాయి, న్యూస్‌టుడే: పోలవరం గ్రామంలో అతివేగంతో వస్తోన్న పాఠశాల బస్సు ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటోడ్రైవర్ గాయపడ్డారు. చింతలపూడి మండలానికి చెందిన ప్రయివేటు పాఠశాల బస్సు బుధవారం ఉదయం మర్లపాలెంలో విద్యార్థులతో బయలుదేరింది. పోలవరం గ్రామంలోని మలుపు వద్ద ఆటోను ఢీకొంది. ఆటో చోదకుడు గాయపడగా వైద్య చికిత్స నిమిత్తం స్థానికులు సమీప ఆసుపత్రికి తరలించారు. బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాద ఘటనపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

మోసాలు ఆపండి

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : వర్జీనియా పొగాకు కొనుగోళ్లలో దళారులు, అధికారులు సిండికేట్‌గా మారారని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయాధికారిణి సమీరజ తెలిపారు. ఈ మేరకు బుధవారం మేడేపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు.

వంతెనకు తాత్కాలిక మరమ్మతులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: 'నిధులొచ్చాయి.. పనులెప్పుడో?' శీర్షికన ఈ నెల 2న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జలవనరుల శాఖ అధికారులు స్పందించారు. కన్నాపురం, యర్రాయగూడెం మార్గంలో సుబ్రహ్మణ్యేశ్వర గుడి సమీపంలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన పైపు కల్వర్టుకు తక్షణ మరమ్మతుల పేరుతో గండి పూడ్చి రాకపోకలకు వెసులుబాటు కలిగింది. ఇందుకు సుమారు రూ.5 లక్షల వరకు వ్యయం అయినట్లు ఆ శాఖ కొయ్యలగూడెం ఏఈ రాహుల్ భాస్కర్ తెలిపారు.

వంతెన కొట్టుకుపోయిన చోట వేసిన ఇసుక బస్తాలు

ఈనాడు కథనానికి స్పందన

తాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ బాణావతు రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, నిత్యం చెత్త సేకరణ చేయాలని సూచించారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. జడ్పీటీసీ సభ్యులు నీరజ, ఎంపీడీవో, తహసీల్దార్ ఇతన అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాంబాబు

'కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాలి'

చింతలపూడి, న్యూస్‌టుడే: భాజపా అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ధావర్ అన్నారు. 'సంఘతన్ శ్రీజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా చింతలపూడిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మత పరమైన విధానాలతో భాజపా రాజ్యాంగేతర శక్తిగా పాలన సాగిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ నియామకం కోసం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సత్యేంద్ర కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంతియా కుమారి, మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ప్రవీణ్ ధావర్

జెండర్ సమానత్వం కోసం జాతీయ ప్రచారం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో జెండర్ సమానత్వం కోసం జాతీయ ప్రచారం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రెవెన్యూ, వెలుగు, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి పని ప్రదేశాల్లో మహిళలపై వేధింపులు, లింగ ఆధారిత హింస, వరకట్నం వేధింపులు, మహిళా సాధికారతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దారు సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దారు దుర్గా మహాలక్ష్మి, మహిళా పోలీస్ కమల తదితరులు పాల్గొన్నారు.

చూర కొనుగోళ్లు ప్రారంభం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం వేలం కేంద్రంలో చూర పొగాకు కొనుగోళ్లు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు మొత్తం 1,299 బేళ్లు అమ్మకానికి రైతులు తీసుకురాగా అందులో 975 బేళ్లు కొనుగోలు చేయగా 324 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. అత్యధిక ధర కిలో రూ.167 కాగా అత్యల్ప ధర రూ.30 పలికింది.

లేబర్ కోడ్‌లు రద్దు కోరుతూ నిరసన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఏలూరు రోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహం కూడలిలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేశారు.

(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

విద్యార్థుల ఉన్నతికి బాటలు

భూమి పూజ చేస్తున్న సర్పంచి, ఎంఈవో శ్రీనివాస్

కలిదిండి, న్యూస్‌టుడే: దాతల సహకారంతో ఏర్పాటైన సదుపాయాలతో విద్యార్థుల ఉన్నతికి బాటలు పడుతున్నాయని సర్పంచి పేటేటి సర్వధామనే పేర్కొన్నారు. ఆరుతెగలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో వీరవల్లి కోదండ రామయ్య, అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం సాయిరాణి, సంతోష్ కుమార్ దంపతులు రూ.20 లక్షలతో నిర్మించనున్న సైన్సు ల్యాబ్, మాగంటి కిరణ్ రూ.5 లక్షలతో నిర్మించనున్న సైకిల్ షెడ్డుకు బుధవారం భూమి పూజ చేశారు. ఎంఈవో 2 అనిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి కమిటీ సభ్యులు మాగంటి శ్రీమన్నారాయణ(చిన్ని) చొరవతో దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు.

నేడు నూజివీడులో మంత్రి పర్యటన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మంత్రి కొలుసు పార్థసారథి గురువారం నూజివీడులో వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డివిజన్ అభివృద్ధి కార్యాలయ ప్రారంభోత్సవం, అనంతరం పీజీఆర్ఎస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ, మధ్యాహ్నం 3 గంటలకు బత్తులవారిగూడెంలో అన్నదాత సుఖీభవ, 'రైతన్నా మీకోసం' కార్యక్రమం, సీసీ రహదారుల ప్రారంభోత్సవం, యనమదల శివారు రేగుంటలో డ్రెయిన్లు, రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

గుణాత్మకంగా వినియోగించుకుంటే గురువుగా మొబైల్ ఫోన్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మొబైల్ ఫోన్‌ను గుణాత్మకంగా వినియోగించుకుంటే గురువు వంటిదని, లేనిపక్షంలో ఇబ్బందులు తప్పవని శ్రీ వైష్ణవి ఆంగ్లమాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.ప్రవీణ్ తెలిపారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థులపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించారు. బి.అక్షరకుమారి ప్రథమ స్థానం, సయ్యద్ జహీరున్నీసా ద్వితీయ, సీహెచ్.భాగ్యలక్ష్మి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్, డైరెక్టర్ కె.నాని చేతుల మీదుగా బహుమతులు అందించారు.

'ఆధార్'ం వృద్ధుడికి సాయం

నగదు అందిస్తున్న తెదేపా నాయకులు, తహసీల్దారు, ఎంపీడీవో

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అన్నవరంలో ఆధార్ కార్డులేక, సామాజిక పింఛను రాక ఒంటరిగా నివసిస్తూ, పక్షవాతంతో బాధపడుతున్న వృద్ధుడిపై ఈ నెల 23న 'ఈనాడు'లో 'ఏ 'ఆధార్'ం లేక' అనే శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన తెదేపా నాయకులు బుధవారం తహసీల్దారు లతీఫ్ పాషా, ఎంపీడీవో యద్ధనపూడి రామకృష్ణతో కలిసి బాధితుడు చెన్నపాటి కనకారావును పరామర్శించారు. ఆధార్ రాకపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆధార్, పింఛను వచ్చేలా చూడాలని అధికారులను కోరారు. రూ.5 వేలు నగదు సాయాన్ని అందించారు. అలాగే ఉంటున్న షెడ్డుకు గోడలు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో తెదేపా నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, బొర్రా చలమయ్య, కోడూరు శేషుబాబు, బొంగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

భాజపా నాయకుల పరామర్శ.. కనకారావును భాజపా నాయకులు కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. యువ మోర్చా నాయకులు మొవ్వా ఫణి ఆర్థిక సాయంతో బాధితుడికి నెలకు సరిపడా నిత్యావసర సరకులు, బియ్యం, దుస్తులు అందించారు. జిల్లా నాయకుల దృష్టికి కనకారావు సమస్యను తీసుకువెళ్లి ఆధార్, పింఛను అందేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

నీటి తొట్టెలు శుభ్రం

ఈనాడు కథనాలకు స్పందన

ముసునూరు, న్యూస్‌టుడే: వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలు అన్ని గ్రామంలోనూ అపరిశుభ్రంగా మారాయి. ముసునూరు మండలం వ్యాప్తంగా చాలాకాలం నుంచి నీటి తొట్టెలను శుభ్రం చేయించిన దాఖలాలు లేవు. శుభ్రం చేయకుండా నీరు నింపుతుండటంతో పాచి పట్టి దుర్వాసన వస్తున్నాయి. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 24న 'నీటి తొట్టె శుభ్రం చేయరూ..!' శీర్షికతో కథనం ప్రచురితమైంది. బుధవారం ఎంపీడీవో ఏసుబాబు స్పందించి.. సిబ్బంది పంపించి నీటి తొట్టెలను శుభ్రం చేయించారు. దీంతో పశు పోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదల గూడు.. ప్రభుత్వమే తోడు

- స్థలాల్లేని వారు సైతం నమోదు చేసుకునే అవకాశం
- ఈ నెల 30 వరకు దరఖాస్తుకు గడువు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పల్లె ప్రజలకు సొంత గూడు కల సాకారం చేసేందుకు కూటమి సర్కారు నడుంకట్టింది. దీనికోసం పీఎం ఆవాస్ యోజన 2.0 ద్వారా లబ్ధి అందించనున్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకునేందుకు దరఖాస్తు చేసుకున్నవారి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత నిర్ధారించేందుకు సర్వే చేస్తున్నారు. ఇంటి స్థలం లేకున్నా అర్హత ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అర్హులను బట్టి వచ్చే రెండేళ్లలో కూటమి సర్కారు గృహాలు మంజూరు చేయనుంది.

కృత్రిమ మేధలో.. పేద ఇళ్ల మంజూరు సంబంధించిన ప్రక్రియలో కృత్రిమ మేధ సాంకేతికతను వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాజకీయాలు, అధికారుల ప్రమేయం లేకుండా ప్రాధాన్యత వారీగా గృహాలు కేటాయించాలన్నది ఈ కార్యక్రమం ఉద్దేశం. అధికారుల ఇంటింటి సర్వే నివేదిక ఆధారంగా తొలుత పాకలు, తర్వాత పెంకుటిళ్లకు ప్రాధాన్యమివ్వనున్నారు. అందుకనుగుణంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు.

యూనిట్ విలువ.. ఆవాస్ ప్లస్ -2024లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్లు నిర్మించుకునే వారికి యూనిట్ విలువను రూ.1.59 లక్షలుగా నిర్ణయించింది. మొత్తంలో ఉపాధి హామీ పథకం కింద మరుగుదొడ్డి నిర్మాణంతో పాటు కూలీల వేతనం రూ.39వేలు ఉంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కొంత మొత్తం జోడించి మంజూరు చేస్తుంది. ఎంతనేది ఇంకా నిర్ణయించలేదు.

సర్వే చేస్తున్న అధికారులు

ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నాం

ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది. సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను కలిసి సంబంధిత పత్రాలు అందించాలి. స్థలం లేనివారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు సర్వే చేసి ఆన్‌లైన్ చేస్తున్నాం.
- అశోక్, గృహనిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఏఈఈ, ముదినేపల్లి

ఇలా చేయాలి.. పీఎంఏవై కింద గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. స్థలం డాక్యుమెంట్లు, ఆధార్, రేషన్‌కార్డు, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పనికి ఆహార పథకం జాబ్ కార్డులు, బ్యాంక్ ఖాతా పుస్తకం, లబ్ధిదారుల ఫొటోలు సమర్పించాలి. కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం నుంచి 899, కలిదిండి - 633, మండవల్లి - 381, ముదినేపల్లి మండలం నుంచి 464 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3 వేలు పైబడి అర్జీలు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

ప్రసంగిస్తున్న బార్ అసోసియేషన్ కార్యదర్శి హరిబాబు

రాజ్యాంగ హక్కులు కాపాడుకుందాం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలన్న బాధ్యత మనందరి పైన ఉందని 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగరాజు తెలిపారు. బుధవారం నూజివీడు న్యాయస్థానంలో రాజ్యాంగ, న్యాయ, పరిరక్షణ దినోత్సవాలను నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి పెదబాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఓ.అనూష, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రవణి, స్పెషల్ మెజిస్ట్రేట్ వెల్లూరు కృష్ణమూర్తి, బార్ అధ్యక్షుడు ఎం.రమేష్, కార్యదర్శి హరిబాబు, సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో దివ్యాంగులకు అందిస్తున్న ఉచిత ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్‌కుమార్ తెలిపారు. బుధవారం నూజివీడులోని ఎస్ఆర్ఆర్ పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయిలో 1 నుంచి 18 సంవత్సరాల ప్రత్యేక అవసరాల పిల్లలు ఉచిత ఉపకరణాలను పొందటానికి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఐఈఆర్‌పీలు, ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ సభ్యులు రోహిత్ శర్మ, నవీన్‌కుమార్, హర్షిత్‌కుమార్, ఎంఈవో వరప్రసాద్, జాన్‌బనియన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్

వైభవంగా సుబ్బారాయుడి షష్ఠి వేడుకలు

వరహాపట్నం:వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడు

చింతపాడులో పూజలందుకున్న స్వామివారు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్రస్వామి ఆలయాల్లో బుధవారం షష్ఠి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పెదగొన్నూరు, చినకామనపూడి, పెయ్యేరు(బంటుమిల్లి రహదారి), కోమర్రు, నరసన్నపాలెం, కొర్రగుంటపాలెం, గురజ, వడాలి, సింగరాయపాలెం తదితర గ్రామాల్లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్ర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మండవల్లి, న్యూస్‌టుడే: మండలంలోని నాగేంద్ర స్వామి ఆలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. చింతపాడు వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి దేవస్థానంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు.

ముసునూరు: పాల్గొన్న 108 జంటలు

ముసునూరు, న్యూస్‌టుడే: గోపవరం నాగేంద్ర స్వామి ఆలయంలోవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి, కల్యాణ మహోత్సవాన్ని మంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో 108 జంటలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు. వరహపట్నం- సీతనపల్లిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 66వ వార్షికోత్సవం పురస్కరించుకుని కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

పచ్చరాళ్ల ఆభరణం బహూకరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడికి గుడివాడకు చెందిన సిద్ధపురెడ్డి వెంకట వరప్రసాద రావు, సత్యవతి దంపతులు రూ.2.50 లక్షలు విలువ చేసే పచ్చ రాళ్ల బంగారపు ఆభరణాన్ని బహూకరించారు. బుధవారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆభరణాన్ని ఆలయ ఏసీ ఆర్.గంగా శ్రీదేవి, ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులకు అందించారు.

అవగాహన కల్పిస్తున్న ఏవో చాముండేశ్వరి

లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

ముసునూరు, న్యూస్‌టుడే: నూతన పద్ధతులు అనుసరించి లాభసాటి వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహిస్తోందని ఏవో చాముండేశ్వరి, సొసైటీ అధ్యక్షుడు దేవినేని శ్రీధర్ అన్నారు. బుధవారం ముసునూరులో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించి కరపత్రాలు అందించారు. పంటలు మార్పిడితో భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఉప సర్పంచి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కూటమి పాలనలో రైతులకు పెద్దపీట..

చాట్రాయి, న్యూస్‌టుడే: వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ.. రైతుల అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలనలో పథకాలు అమలు చేస్తున్నారని మండల తెదేపా అధ్యక్షులు ఇజ్జగాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆరుగొలనుపేటలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో ఇంటింటా పర్యటిస్తూ 90 శాతం రాయితీపై అమలు చేస్తున్న పథకాలనువారికి వివరించారు. పక్కా గృహాల అవసరాలను గుర్తించి సొంతింటిని కల్పించేందుకు ఇంటింటా లబ్ధిదారుల సర్వే రాజకీయాలకు అతీతంగా చేస్తున్న తీరును తెలిపారు. నాయకులు ఇజ్జగాని రామారావు, పలగాని రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	రాజు వెడ్స్ రాంబాయి
సత్యనారాయణ మినీ	జిగ్రీస్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	శివు రోడ్ టు రివెంజ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	12ఏ రైల్వే కాలనీ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	మఫ్టీ పోలీస్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	ప్రేమంటే
శ్రీవెంకటరమణ సినిమాస్	12ఏ రైల్వే కాలనీ
ముదినేపల్లి: పూర్ణిమ	రాజు వెడ్స్ రాంబాయి

సమస్యల 'వారధి'

ఒక వైపు రెయిలింగ్ కూలి ప్రమాదకరంగా వంతెన

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లిలో పుల్లవా కాలువపై నిర్మించిన వంతెన ఒక వైపు అడ్డుగోడ కూలి ప్రమాదాలకు నిలయంగా మారింది. నాలుగేళ్లుగా ఇదే దుస్థితి నెలకొంది. వంతెన చెంతనే ఎస్ మలుపు ఉండటం. వీధిలైట్లు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామంలో 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆక్వా చెరువులు ఉండటంతో పలువురు అర్ధరాత్రి సమయాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వారధి సక్రమంగా లేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వంతెన నిర్మాణాలకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపిచామని, నిధులు మంజూరు కాగానే పనులు మొదలెడతామని ర.భ.శాఖ డీఈఈ అనిల్‌కుమార్ తెలిపారు.

రహదారి కుంగుతోంది..

మలుపులో ఇలా..

చాట్రాయి, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెం - బూరుగుగూడెం రహదారిలో మలుపు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ దట్టంగా అలుముకున్న చెట్ల మాటున తూము ధ్వంసం కావడంతో వాహనాల రద్దీతో రోడ్డు కుంగుతోంది. ఈ రహదారి మీదుగా వివిధ గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కుంగిన రోడ్డు పక్కనే తూము సుమారు అయిదారు అడుగుల లోతులో ఉంది. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే యత్నంలో ప్రమాదాలు పరిపాటిగా మారాయి. రోడ్డు మీదకు చెట్లు రాగా ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇదే విషయంపై నూజివీడు ర.భ.శాఖ డీఈ సీహెచ్ బాబూరావును వివరణ కోరగా త్వరలోనే మరమ్మతులు చేస్తామని తెలిపారు.

విత్తనాల నాణ్యతే దిగుబడులకు కీలకం

విత్తే తీరు వివరిస్తున్న సుబ్బారావు

చాట్రాయి, న్యూస్‌టుడే: రబీలో పంటలను సాగు చేసే రైతులు విత్తనాల నాణ్యతను విధిగా నిర్ధారించుకున్నాకే విత్తాలని వ్యవసాయ శాఖ నూజివీడు ఏడీఏ వై.సుబ్బారావు తెలిపారు. చాట్రాయిలో మొక్కజొన్న విత్తనాల విత్తే తీరుపై బుధవారం ఆయన రైతులకు సూచనలు చేశారు. విత్తనాలు తీసుకునే సమయాల్లో రసీదు, ఇతర వివరాలపై దృష్టి పెట్టాలన్నారు. విత్తనాలపై నాణ్యతపై అనుమానాలు తలెత్తితే రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలన్నారు. ఏవో బండారు శివశంకర్, కూటమి నాయకులు కంచర్ల హనుమంతు, కమతరరెడ్డి ముత్తారెడ్డి, వీఏఏ సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన బాలికల జట్టు

బంతి వేసి.. పతకం పట్టి..

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాస్కెట్ బాల్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లా జట్టు బాలికలు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర ఛాంపియన్స్‌గా నిలిచారని కోచ్ వాకా నాగరాజు తెలిపారు. 69వ ఎస్‌జీఎఫ్ అండర్ 14 బాల, బాలికల పోటీలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మదనపల్లి సీటీఎం పాఠశాలలో జరిగాయి. కృష్ణా జిల్లా బాలుర జట్టుకు నాలుగో స్థానం దక్కింది. క్రీడాకారులను పలువురు అభినందించారు.

యూరియా కొరత లేకుండా చర్యలు

బస్తాలు పంపిణీ చేస్తున్న గణేశ్

ముసునూరు, న్యూస్‌టుడే: రైతులకు యూరియా కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సొసైటీ అధ్యక్షుడు, తెదేపా గ్రామ అధ్యక్షుడు ఉప్పలపాటి గణేశ్ అన్నారు. బుధవారం ముసునూరు మండలం గోపవరం సొసైటీలో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ చేశారు. రైతుల అవసరాల మేరకు 26 టన్నుల యూరియాను రప్పించామని, సొసైటీలో అందుబాటులో ఉందని, కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం తెచ్చి తీసుకెళ్లాలన్నారు. ఇంకా రైతులకు అవసరమైతే రప్పిస్తామని, యూరియాపై ఆందోళన పడొద్దన్నారు.

ఆటోను ఢీకొన్న పాఠశాల బస్సు

చాట్రాయి, న్యూస్‌టుడే: పోలవరం గ్రామంలో అతివేగంతో వస్తోన్న పాఠశాల బస్సు ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటోడ్రైవర్ గాయపడ్డారు. చింతలపూడి మండలానికి చెందిన ప్రయివేటు పాఠశాల బస్సు బుధవారం ఉదయం మర్లపాలెంలో విద్యార్థులతో బయలుదేరింది. పోలవరం గ్రామంలోని మలుపు వద్ద ఆటోను ఢీకొంది. ఆటో చోదకుడు గాయపడగా చికిత్స నిమిత్తం స్థానికులు సమీప ఆసుపత్రికి తరలించారు. బస్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రమాద ఘటనపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తికి రిమాండ్

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లికి చెందిన చిన్నం ఏసేబు ఇస్లాంపేటలో మంగళవారం రాత్రి లలిత అనే మహిళను కత్తితో నరికి హత్యాయత్నం చేశాడు. ఈ క్రమంలో నిందితుడ్ని పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. క్లూస్‌టీం వివరాలు సేకరించింది. అతడిని స్థానిక కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండు విధించినట్లు పట్టణ ఎస్సై ఆర్.శ్రీనివాస్ తెలిపారు. దాడిలో అరచేయి చీలిపోయి తీవ్రంగా గాయపడిన ఆమె ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

శోభనాపురంలో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పిల్లలే.. సభ నడిపించారు

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆగిరిపల్లి మండలం శోభనాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరును కళ్లకు కట్టారు. గంటన్నరపాటు కొనసాగించిన సభలో శాఖల వారీగా చర్చ, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రశ్నోత్తరాలు, బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదం, ప్రతిపక్షాల పాత్రను ప్రదర్శించారు. అసెంబ్లీలో బిల్లుల ఆమోదంపై విద్యార్థులకు అవగాహన కలిగించేలా ప్రదర్శన కొనసాగింది. ఎంఈవో కె.ఆనంద్‌కుమార్, ప్రధానోపాధ్యాయిని యామినీ కృష్ణప్రియ పాల్గొన్నారు.

● ఆగిరిపల్లి మండలంలో ఈదర, ఆగిరిపల్లి, అడవినెక్కలం, ఈదులగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తాడేపల్లి చొప్పరమెట్లలో హ్యాపీ వ్యాలీ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

సమష్టిగా ఉంటే సమస్యల పరిష్కారం

ముదినేపల్లిలో సభ్యత్వం అందిస్తున్న ఎన్జీవో నాయకులు

మండవల్లి, న్యూస్‌టుడే: ఏపీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మండవల్లి, ముదినేపల్లి మండలాల్లోని ప్రభుత్వ ఉద్యోగుల నుంచి బుధవారం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కొండలు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏపీఎన్జీవోల సంఘం ఎంతో కృషి చేస్తోందని వివరించారు. జీతాల పెంపు, ఉద్యోగుల హక్కులు, పీఆర్సీ, బకాయిల చెల్లింపుకోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తున్నట్లు వివరించారు. మండవల్లి, ముదినేపల్లి ఎంపీడీవోలు కల్లేపల్లి రమణబాబు, యద్ధనపూడి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సాదిక్, సూపరింటెండెంట్ నాగ లింగాచారి, రమణరావు, ప్రియాంక, పావని పాల్గొన్నారు.

పాల సేకరణలో మిల్క్ యూనియన్ ముందంజ

పెండ్లి కుమార్తెకు బంగారు నాణెం ఇస్తున్న వాణిశ్రీ

చాట్రాయి, న్యూస్‌టుడే: పాల సేకరణలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తూ పాడి రైతులకు చేయూతనిస్తూ బోనస్ అందిస్తున్నామని జిల్లా మిల్క్ యూనియన్ డైరెక్టర్ నెక్కళపు వాణిశ్రీ తెలిపారు. తుమ్మగూడెం పాల సేకరణ సంఘ సభ్యురాలు వీరరాఘవయ్య కుమార్తె హర్షిత వివాహాన్ని పురస్కరించుకుని రూ.20 వేలు విలువైన బంగారు నాణేన్ని బుధవారం ఆమె అందించారు. పాడి రైతులు పాల ఉత్పత్తిని మరింత పెంచేలా చేస్తూ అమలు చేస్తున్నా రాయితీ పథకాలు వివరించారు.

ఆక్రమణలకు అడ్డాగా ఎమ్మార్ అప్పారావు కాలనీ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఎమ్మార్ అప్పారావు కాలనీలో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. ప్రధాన రహదారులను కబ్జా చేసేవారు కొందరైతే ప్రభుత్వ భూములను వశం చేసుకొని ఇళ్లు, వ్యాపార భవన సముదాయాలు నిర్మించేవారు మరికొందరు. అంతర్గత రహదార్లను అడ్డాగా చేసుకుని పాత ఇనుము విక్రయాలు చేపడుతున్నారు. ఈ విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ పీరయ్య తెలిపారు.

నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాల్సిందే!

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడాన్ని న్యాయవాదులు తప్పుపట్టారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు ప్రకటిస్తూనే నూజివీడుపై నిర్ణయాన్ని వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బుధవారం కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండుసార్లు ఇక్కడకు వచ్చిన సందర్భంగా నూజివీడును ఎన్టీఆర్ లేదా కృష్ణాజిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి తక్షణమే నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానం భవనాల నుంచి పెద్ద గాంధీ బొమ్మ, చిన్నగాంధీ బొమ్మ, పండ్ల మార్కెట్ సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ మీదుగా న్యాయస్థానం వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. గురు, శుక్రవారాల్లో కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదులు ప్రకటించారు.

కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణాజిల్లాలో కలపాలి.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: కైకలూరు నియోజకవర్గాన్ని తిరిగి కృష్ణా జిల్లాలో కలిపేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరాలోచన చేయాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి కోరారు. ముదినేపల్లిలో బుధవారం ఆమె తండ్రి మనోజ్‌తో కలిసి మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వల్ల నాలుగేళ్లుగా నియోజకవర్గ ప్రజలు, అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. భౌగోళికంగా, సాంస్కృతిక సంబంధాలు కృష్ణా జిల్లాతోనే ఉన్నాయన్నారు. మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలు తీసుకువెళ్తానని, తప్పకుండా స్థానికుల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకుని జిల్లా మార్పు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చినపాలపర్రు పాఠశాలలో అందజేసిన బ్యాగులతో విద్యార్థులు

రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ ఆదర్శప్రాయుడు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయాన్ని రాజ్యాంగం పౌరులందరికీ అందించిందని పలువురు పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. పలు పాఠశాలల హెచ్‌ఎంలు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను అందరూ సక్రమంగా వినియోగించుకుని అసమానతలు, వివక్ష లేని ఆదర్శ సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చినపాలపర్రు పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఐఐఎఫ్ఎల్ సంస్థ ఆధ్వర్యంలో ముదినేపల్లి శాఖ మేనేజరు రాచప్రోలు వరప్రసాద్ చేతుల మీదగా విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు.

ముసునూరు, న్యూస్‌టుడే: దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందిస్తూ రూపొందించిన ఘనమైన రాజ్యాంగం మనదని ఎంపీడీవో ఏసుబాబు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ముసునూరు ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దిన వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కైకలూరు, న్యూస్‌టుడే: న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, అందరికీ చెందాలన్న సంకల్పంతోనే బీఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూటమి పార్టీల నాయకులు బుధవారం స్థానిక తాలూకా కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. ✧ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీలత ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండి మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్ర పటానికి తెదేపా మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాస చౌదరి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముసునూరులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాల్సిందే

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో గృహ, షాపుల యజమానులు తడి పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని నూజివీడు మున్సిపల్ కమిషనర్ పీరయ్య తెలిపారు. బుధవారం నూజివీడులో సచివాలయ, పారిశుద్ధ్య, టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో కలసి పర్యటించారు. పొట్టి శ్రీరాములు బొమ్మ, పెద్ద గాంధీ బొమ్మ సెంటరు మీదుగా సబ్‌కలెక్టరు కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగింది. పలు షాపులు వద్ద ఆగి చెత్తను రహదార్ల పైన డ్రెయిన్లలో పడేస్తే ఇక నుంచి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సచివాలయ సిబ్బంది విధిగా చెత్తను పడేసే వారిని గుర్తించి సమాచారం అందించాలన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న కమిషనర్ పీరయ్య, సిబ్బంది

(c) eenadu

ఈనాడు
కాకినాడ
గురువారం నవంబరు 27, 2025

సుబ్రహ్మణ్య దర్శనం.. భక్తజన పావనం


అన్నవరంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సన్నిధిగాంచిన బిక్కవోలులోని శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం పూజల అనంతరం నెమలి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బృందాలు తమ సంగీత విభావంతో అలరించాయి. సాయంత్రం 5 గంటల తర్వాత పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు భక్తులకు పాలు, బిస్కెట్లు అందించాయి.
✦ అన్నవరం గ్రామంలో వేంచేసి ఉన్న వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవం వేడుకగా జరిగింది. సుందరంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికపై స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేసి దివ్య కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు.
— న్యూస్‌టుడే, బిక్కవోలు, అన్నవరం

బిక్కవోలులో అలంకరణలో స్వామివారు

కొబ్బరిని రక్షించుకుందాం

● కోనసీమ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, రాజోలు, మామిడికుదురు, అల్లవరం: 'నేను పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచినా.. పార్టీకి తొలి విజయం అందించిన రాజోలు నా గుండెల్లో ఉంది' అని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం మలికిపురం మండలం కేశనపల్లిలో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను, శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలించారు. రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. రాజోలు మండలం శివకోటిలో పల్లెపండగ 2.0కు శ్రీకారం చుట్టి ప్రసంగించారు.

> కొబ్బరి రైతులను ఆదుకోవాలి. కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతే లేదు. దానిని రక్షించుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితిని చక్కదిద్దాలంటే కనీసం రెండేళ్లు పడుతుంది

● కోనసీమ జిల్లా అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన పవన్‌కల్యాణ్, అసంపూర్తిగా ఉన్న కూనవరంలోని శివాలయాన్ని ఏడాదిలో పూర్తి చేస్తానని భరోసానిచ్చారు.

● నావ సినిమాలు బతుకుతెరువు.. రాజకీయం బాధ్యత. నేను ఒక్కచోటే నిర్ణయం తీసుకుని ప్రణాళికలు నిలబడితే.. ఇంతమంది అండగా నిలిచారు. మీ అండతో బాధ మాపడితే 'ఓజీ' చిత్రం చేశా.' అని వ్యాఖ్యానించారు.

● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు 7 కి.మీ. మేర ఏటిగట్టు రహదారి నిర్మాణానికి గతంలో ఎమ్మెల్యే సత్యానందరావు విన్నవించాగా ఉన్నారు. రూ.6 కోట్లు మంజూరు చేశానని తెలిపారు.

శివకోటిలో నిర్వహించిన సభలో జనం ఉత్సాహం

శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న పవన్‌కల్యాణ్

అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులా?

రెండో విడత పీఎం కిసాన్ సాయానికి 10 వేల మందికి పైగా దూరం

రైతులకు అండగా ప్రభుత్వాలు పథకాలు అమలు చేస్తున్నా.. నిబంధనల పేరుతో కొందరికి అన్యాయం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 'అన్నదాత సుఖీభవ' సొమ్ములు అర్హులైన రైతులందరికీ అందుతున్నా.. కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సాయం మాత్రం కొందరి ఖాతాలకే జమ అవుతున్నాయి. మొదటి దశలో సాయం పొందినవారు రెండో దశకు వచ్చేసరికి కొందరు అనర్హులుగా మారిపోతుండడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాలో ఈ ఏడాది రెండో విడతలో పది వేల మందికి పైగా పీఎం కిసాన్ ఆర్థిక సాయానికి దూరమయ్యారు.
— ఈనాడు, కాకినాడ

జిల్లాలో అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు	1,50,475
ఆగస్టులో పీఎం కిసాన్ అర్హులు	1,33,650
నవంబరులో పీఎం కిసాన్ అందిన వారి సంఖ్య	1,23,201

'సాంకేతిక' సాకుతో..

పీఎం కిసాన్ పథకం కొందరు రైతులు, ఆర్వోఎఫ్ఆర్ రైతులకు మినహాయింపు మినహా వారికి మూడు దశల్లో రూ.6 వేలు ఇస్తున్నారు. సాంకేతిక సాకులు పేరుతో కొంత మందికి ఆపేస్తున్నారు.
● యజమానులు చనిపోతే భూములు కుటుంబ సభ్యుల పేరున మ్యుటేషన్ చేసినా ఆర్థిక సాయం అందించడం లేదు.

ఆదాయపన్నుశాఖతో అనుసంధానించి కొంతమందిని తప్పించేశారు. వాస్తవానికి ఆయా కుటుంబాల్లో పిల్లలు ఉద్యోగాలు చేస్తూ వేరుగా నివాసం ఉంటూ, రేషన్ కార్డులు సైతం విభజించినా పెద్దలను పథకానికి దూరం చేశారు.

ఈకేవైసీ చేసుకోలేదని, ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్ధిదారులున్నారని, భూముల వివరాలు సరిపోలడం లేదని.. సాంకేతిక కారణాలతో సాయం దూరం చేస్తున్నారు.

అర్ధంతరంగా నిలిపేశారు..

నాకు రెండు ఎకరాల పొలం ఉంది. అన్నదాత సుఖీభవ డబ్బులు రూ.5 వేలు పడ్డాయి. పీఎం కిసాన్ రూ.2 వేలు పడలేదు. మొదటి విడతలో వేశారు. ఇప్పుడే నిలిపేశారు. ఎందుకని అడిగితే సరైన కారణం చెప్పడం లేదు.
-దాడిశెట్టి చక్రరావు, ఏలూరు, ప్రత్తిపాడు మండలం

ఎందుకు ఆపేశారో తెలీదు

మాకు 70 సెంట్లు వ్యవసాయ భూమి ఉంది. పని పండించుకుంటాం. రాష్ట్ర ప్రభుత్వ డబ్బులు పడుతున్నాయి. పీఎం కిసాన్ డబ్బులు కొన్ని వాయిదాలుగా పడడం లేదు. ఎందుకు ఆపేశారో తెలీదు. అవి కూడా వస్తే పెట్టుబడి కొంత కలిసి వస్తుంది.
- దాకమూరి బుల్లమ్మ, తాట్నూరు గ్రామం

వివరాలు సరిగా ఉండాలి..

వివరాలు సరిగా లేక కొంతమందికి డబ్బులు పడడం లేదు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లి.. ఆ సమస్యలు పరిష్కరించుకుంటే తర్వాత వాయిదాల్లో పడతాయి.
-విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి

మన స్వాతి.. సభాపతి

మాక్ అసెంబ్లీలో ప్రశంసలు పొందిన శంఖవరం విద్యార్థిని

సభాపతి స్థానంలో స్వాతి

శంఖవరం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో సభాపతిగా శంఖవరం ఆం.ప్ర. ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని స్వాతి బాధ్యతలను నిర్వహించింది. స్పీకర్ విధులను తూచా తప్పకుండా అమలు చేసి సభ్యులందరి చేత మాట్లాడించిన తీరు ఆకట్టుకుంది. అతిరథ మహారథుల సమక్షంలో ఎంతో నైపుణ్యంతో నిండు సభలో స్వాతి నడిపించిన సభ పలువురి చేత శెభాష్ అంటూ ప్రశంసలు పొందింది. స్వాతిని ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంఈవో ఎస్వీ రమణ, ఉపాధ్యాయులు, మండలవాసులు అభినందించారు.

వెరికోస్ వెయిన్స్ (సిరల వాపు)
ఫైల్స్ & ఫిస్టుల సమస్యలకు
మొట్టమొదటిసారిగా
అత్యాధునికమైన లేజర్ చికిత్స

ఎటువంటి కోత లేకుండా లేజర్ చికిత్స
Dr. Nitin Rimmalapudi, M.S.
Laser & Laparoscopic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం
APEX HOSPITALS
LASER CENTRE
ప్రకాష్ నగర్, రాజమండ్రి | 0883-2449191

మహిళలు.. ఇక పారిశ్రామికవేత్తలు

చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తి యూనిట్లు

డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం చకచకా అడుగులేస్తోంది. రైతు సాధికార సంస్థ సహకారంతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా స్వయం సంఘాల సభ్యులకు చిరుధాన్యాలతో ఆహార ఉత్పత్తుల యూనిట్ల మంజూరుకు చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) సహకారంతో మండల సమాఖ్యలకు నిధులు మంజూరు చేయాలని నిర్ణయించారు. దీనిద్వారా డ్వాక్రా మహిళలు పిండి మిల్లులు, చెక్క గానుక, మిల్లెట్స్ , రైస్ మిల్లులు, ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లు మంజూరుకు డీఆర్‌డీఏ-సెర్ప్ ద్వారా ప్రతిపాదనలు చేశారు.
– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

మొత్తం 15 యూనిట్లు

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ధాన్యం, అపరాలు, జొన్నలు, సజ్జలు, రాగులతో ఉత్పత్తులను తయారు చేసి, విక్రయించే వ్యాపారాలకు రుణాలు మంజూరు చేయనున్నారు. మండల సమాఖ్యలకు ద్వారా ఎన్ఆర్ఎల్ఎం గ్రాంటుతో ఈ సదుపాయం కల్పించనున్నారు. దీనిలో లబ్ధిదారు 10 శాతం వాటా చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. త్వరలో జిల్లాలో 15 యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఆమోదం రాగానే నెలకొల్పుతామని డీఆర్‌డీఏ-సెర్ప్ పీడీ జి.శ్రీనివాసరావు చెప్పారు.

రెండు మండలాలు ఎంపిక

జిల్లాలో తొలివిడతలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలకు ఎన్ఆర్ఎల్ఎం గ్రాంటు కింద రూ.20 లక్షలు మంజూరు చేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 16 మంది డ్వాక్రా మహిళలను వివిధ యూనిట్లకు ఎంపిక చేశారు. ఏలేశ్వరం మండలంలో 10 మందికి రూ.లక్ష చొప్పున, ప్రత్తిపాడు మండలంలో అయిదుగురిని ఎంపిక చేయగా, వీరిలో ముగ్గురికి రూ.3 లక్షల చొప్పున, ఇద్దరికి రూ.50 వేల చొప్పున రుణాలు కల్పించనున్నారు. వాటి రికవరీ ద్వారా వచ్చే సొమ్ములు మహిళా సమాఖ్య ఖాతాలకు జమ చేస్తారు. రెండో విడతలో మరిన్ని యూనిట్ల కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ● ఎన్ఆర్ఎల్ఎం కింద తొలి విడతలో జిల్లాకు రూ.35లక్షల గ్రాంటు రాగా, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో 15 మందికి రూ.20లక్షల రుణాలు ఇవ్వగా, మిగిలిన రూ.15 లక్షలు కాకినాడ గ్రామీణ మండలానికి కేటాయించన్నారు. వీటి ద్వారా ఇక్కడి డ్వాక్రా మహిళలకు అరకు కాఫీ స్టాల్స్, ఎండుచేపల వ్యాపారానికి వెచ్చించేందుకు ప్రతిపాదించారు.

ప్రాణం.. ఇలా కాపాడదాం

అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడేందుకు సీపీఆర్ ఎంతగానో ఉపకరిస్తుందని, ఆసమయంలో ప్రాణాలు కాపాడవచ్చని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ స్కూల్ సీపీఆర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్, వైద్యుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులకు సీపీఆర్‌పై బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చికిత్స ఎలా చేయాలో బొమ్మల ద్వారా అవగాహన కల్పించారు. దీనిని అందరికీ తెలియజేయాలని సూచించారు.
– న్యూస్‌టుడే, గాంధీనగర్

ఆలయ కంప్యూటర్లనూ వదల్లేదు

అన్నవరంలో ఓ పొరుగు సేవల ఉద్యోగి హవా

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల హవా పెరిగిపోతోంది. కొద్ది నెలల క్రితం ఆలయ సీసీ కెమెరాల పర్యవేక్షణ ఓ ప్రైవేటు వ్యక్తి చేతికి వెళ్లింది. తాజాగా పలు విభాగాల అధికారులకు చెందిన కంప్యూటర్లలో ఏ సమాచారం ఉందో ఓ పొరుగు సేవల ఉద్యోగి పర్యవేక్షించినట్లు చర్చ జరుగుతోంది. ఓ అధికారి, మరో ఉద్యోగి వారి వాట్సాప్ చూడకపోయినా చూసినట్లు తేలడంతో అనుమానం వచ్చి దృష్టిసారించగా విషయం బయటకు తెలిసింది. కొందరు అధికారులు ప్రశ్నించగా వాస్తవమేనని అతను అంగీకరించడంతో వారు కంగుతిన్నారని సమాచారం. ఓ ఉన్నతాధికారి కంప్యూటర్ ఆ ఉద్యోగి నియంత్రణలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత లాగిన్లు అన్ని తీయించివేశారని సమాచారం. ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారు.

KVB Karur Vysya Bank
Smart way to bank
నమస్కారం
ఈరోజు మీ ప్రియమైన నగరంలో మా 898వ శాఖను ప్రారంభించడం మాకు ఆనందముగా ఉంది
సర్పవరం - కాకినాడ
D. No. 69-5-8, ఓల్డ్ ట్రస్ట్ హాస్పిటల్ ఎదురుగా, సర్పవరం జంక్షన్, కాకినాడ - 533 005
మేళపాళయం తిరునెల్వేలిలో కూడా శాఖ ప్రారంభించబడుతోంది


1860 258 1916 | www.kvb.bank.in | Follow us on:

"జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ।।
తస్మాదపరిహార్యేర్థేన త్వం శోచితుమర్హసి।।"
అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 01-01-1942
స్వర్గస్తులైన రోజు: 18-11-2025
కీ।।శే।। శ్రీ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (T.V.Lu) గారు
B.E. (Mech) MISTE
Retd. Principal & Joint Director, Dept. of Technical Education
"Principal of Principles"
గురువుగా, తండ్రిగా మీ అంకితభావం, క్రమశిక్షణ, దృఢ సంకల్పం, కార్యదక్షత మాకు ఆదర్శనీయం. మీ నిజాయితీ, నిర్భీతి, ఆలోచనా దృక్పథం, విలువలపట్ల మీ నిబద్ధత, నిరాడంబరత సర్వదా మాకు అనుసరణీయం, స్ఫూర్తిదాయకం. మీ అమృతమైన, నిష్కల్మషమైన ప్రేమ అనిర్వచనీయం. మీరు లేని లోటు తీర్చలేనిది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భార్య: తమ్మిశెట్టి విజయలక్ష్మి
కుమారులు: తమ్మిశెట్టి సత్యవల్లి శ్రీనివాస్ — కోడళ్లు: పద్మావతి
డా।। తమ్మిశెట్టి వరాహ సత్యసాయిరాం - డా।। లలిత నాగప్రియ
కుమార్తె: రాసాబత్తుల చిరంజీవి — అల్లుడు: సూర్యనారాయణ
మనుమలు : సత్యసాయి కుమార్, అభిరాం, సాకేత్‌రాం
మనుమరాండ్రు : శృతి, అన్విత, అన్షిక, శరణ్య
మునిమనుమలు : వేదాన్ష్, అశ్రిత్
కుటుంబసభ్యులు, బంధుమిత్రులు మరియు పూర్వ విద్యార్థులు
పెద్దకర్మ: ది.29-11-2025 శనివారం, కాకినాడ, శాంతినగర్, Lane - 2, D.No: 3-16B-129లో గల మా స్వగృహమునందు జరుగును.

సామర్లకోట వాసులకు సాంత్వన

పెద్దాపురం డివిజన్‌లో విలీనంతో మేలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సామర్లకోట మండలాన్ని పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఈ డివిజన్ జనాభా 10లక్షలకు చేరనుంది. పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న సామర్లకోట మండలం ఇప్పటి వరకు కాకినాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంది. దీనిని పెద్దాపురంలో విలీనం చేసి, పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించాలనే ప్రజల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరనుంది. సామర్లకోట మండల కేంద్రానికి కాకినాడ ఆర్డీవో కార్యాలయం 15 కి.మీ. దూరంలో ఉండగా, పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం కేవలం 4 కి.మీ. దూరంలోనే ఉంది. దీంతో వివిధ పనుల నిమిత్తం వెళ్లే ఇక్కడి ప్రజలకు సాంత్వన చేకూరనుంది. త్వరలో సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో కలుపుతూ గెజిట్ విడుదల చేస్తారని కలెక్టరేట్ వర్గాలు వెల్లడించాయి.

డివిజన్ స్వరూపం ఇదీ..
మండలాలు: 12
జనాభా: 10 లక్షలు
● ఇప్పటి వరకు 10 మండలాలతో 12.40లక్షల జనాభాతో ఉన్న కాకినాడ రెవెన్యూ డివిజన్ 9 మండలాలతో 11లక్షల జనాభాకు పరిమితమవుతోంది.

జాయింట్ ఎల్‌పీఎంలు ప్రతిపాదించొద్దు

సర్వేశాఖ ఆర్జేడీ కుమార్ ఆదేశం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భూముల రీ-సర్వేలో జాయింట్ ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) ప్రతిపాదించవద్దని సర్వే, ల్యాండ్ రికార్డ్స్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు సీహెచ్‌వీఎస్ఎన్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన సర్వే శాఖ ఉద్యోగులు, రీ-సర్వే ఉప తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది గ్రామాల్లో రీ-సర్వే జరుగుతోందని, ఇక్కడ ఇద్దరు, ముగ్గురు రైతులకు కలిపి జాయింట్ ఎల్‌పీఎంలు జారీ చేయొద్దని సూచించారు. రీ-సర్వే పూర్తయిన 291 గ్రామాల్లో రైతులకు సంయుక్తంగా జారీచేసిన ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లపై వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించాలన్నారు. సహాయ సంచాలకుడు కట్టా శ్రీనివాస్, సర్వే ఇన్‌స్పెక్టర్ టి.రవిశంకర్, సూపరింటెండెంట్లు డి.శ్రీనివాస్, జె.పద్మజ పాల్గొన్నారు.

ప్రియమిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు


మా శ్రేయస్సును, ఉన్నతిని కోరుకునే
నా ఆత్మీయ మిత్రుడు
పారిశ్రామికవేత్త, స్నేహశీలి,
శ్రీ సత్తి సూర్యనారాయణరెడ్డి
(పెదబాబు) గార్కి
ఇవే మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ సత్తి సూర్యనారాయణరెడ్డి
(పెదబాబు) గారు
అధ్యక్షులు: ఆల్ ఇండియా ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ (కాకినాడ చాప్టర్)
అధినేత: సప్తగిరి గ్రూప్ ఆఫ్ హేచరీస్
జొన్నాడ శ్రీధర్
ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్,
నరేంద్రపురం, రాజానగరం

(c) eenadu

కార్తికేయా.. బిడ్డనివ్వయ్యా

గొల్లప్రోలు తాటిపర్తిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుంచి సర్ప దర్శనానికి భక్తులను అనుమతించి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయం వెనుక ఉన్న షష్ఠి మండపంలో చిట్టాలు మహిళలు సంతానం కోసం నాగులచీరలతో మహిళలు నిద్రించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు, (పిఠాపురం)

నిలువెత్తు రూపం.. భక్తులకు అభయం

గండేపల్లి మండలం ఉప్పలపాడు శివారు పోలవరం కాలువగట్టు పక్కన 18 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాగేశ్వరరావు, పద్మ దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు పోతుల మోహనరావు, కర్రి సాయితేజ, తెదేపా నాయకులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

కార్తికేయా.. నమోస్తుతే

కాకినాడ గ్రామీణ మండలం ఇంద్రపాలెంలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. స్వామి వారిని నెమలి ఈకలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, సర్పవరం

రుద్రాక్షలతో సుబ్రహ్మణ్యస్వామి

తాళ్లరేవు మండలం పిల్లంక గోదావరి తీరంలో వెలసిన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు రుద్రాక్ష మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులు బారులు తీరారు. ప్రసాద వితరణ చేశారు. – న్యూస్‌టుడే, తాళ్లరేవు

నేత్రానందం.. సుబ్బారాయుడి కల్యాణం

పెద్దిపూడి, శంఖవరం గ్రామంలో వెలసిన ఉన్న శ్రీవల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం బుధవారం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలతో వీరబాబు, దేవి దంపతులచే కల్యాణం జరిపించారు. ఎమ్మెల్యే సత్యప్రభ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో అన్నదానం నిర్వహించారు. – న్యూస్‌టుడే, శంఖవరం

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె అందరితో కలిసి రాజ్యాంగ పీఠికను చదివారు. రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలను అందజేశారు. డీఈవో పి.రమేష్, సామాజిక సంక్షేమశాఖ జేడీ శోభారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి సావరాల రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో శిక్షకుల నియామకానికి దరఖాస్తులు

గాంధీనగర్: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాకినాడలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లోని స్కిల్ హబ్‌లో శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్ల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపికృష్ణ తెలిపారు. వెబ్ డెవలపర్, క్లౌడ్ కంప్యూటింగ్ విత్ అమెజాన్ వెబ్ సర్వీస్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

గేటు పడితే గంటలే..

- సామర్లకోట - రాజమహేంద్రవరం మధ్య పరిస్థితి
- రైళ్ల రాకపోకల సమయంలో వాహనాల బారులు

న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలంలోని కేశవరం, జడ్.మేడపాడు కేంద్రాల్లోని రైల్వే గేట్లు మూస్తే గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. సామర్లకోట జంక్షన్, రాజమహేంద్రవరం మధ్యలోని ఈ రెండు గేట్లు ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఒకేసారి రెండు, మూడు రైళ్లు వస్తే అర గంట నుంచి 45 నిమిషాల వరకు మూసివేయడంతో వందల సంఖ్యలో వాహనాలు కిలోమీటర్లలో నిలిచిపోతున్నాయి. గేటు తీసిన తర్వాత అటు, ఇటు వాహనాలు వెళ్లడానికి మరో 30 నిమిషాల వరకు పడుతుండటంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. ఒక్కోసారి వాహనాలు పట్టాలపై ఉన్నప్పుడే మరో రైలు వస్తుందని గేటు కాపలాదారు హెచ్చరికలు జారీచేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

ఇదీ సమస్య..

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ముందుగా కేశవరం గ్రామంలోకి రైల్వే గేటు మీదుగా ప్రవేశిస్తాయి. దీంతో ఇక్కడే సమస్య ఎదురవుతుంది. నిత్యం పనులపై రాజమహేంద్రవరం వెళ్లే మండపేట, రామచంద్రపురం, అనపర్తి నియోజకవర్గాల్లోని వ్యాపారులు, విద్యార్థులకు ఇదే దగ్గర మార్గం కావడంతో కేశవరం రైల్వేగేటు దాటుకుని రాకపోకలు సాగిస్తారు. ఇటు రాజానగరం వైపు, ఎయిర్‌పోర్టుకు వేళ్లేవారు జడ్.మేడపాడు రైల్వే గేటు దాటుకుని వెళ్తారు. రాజమహేంద్రవరం వెళ్లేవారికి 6 కిలోమీటర్లు, రాజానగరం వెళ్లేవారికి 20 కిలోమీటర్ల దూరం ఇలా కలిసి వస్తుంది. ఇది ప్రధాన రైల్వే మార్గం కావడంతో ప్రతి 15 నిమిషాలకు ఓసారి గేటు మూతపడుతుంది.

రైల్వే గేటు వద్ద నిలిచిపోయిన వాహనాలు

ప్రతిపాదనలు..

కేశవరం, జడ్.మేడపాడులో పైవంతెన నిర్మాణానికి 2017లోనే ప్రతిపాదించి 2019 నాటికి కేశవరం వద్ద నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు ప్రతిపాదించినా ఎలాంటి కదలిక లేదు. 2023 సెప్టెంబరు 22న వైకాపా ప్రభుత్వంలో రైల్వే అధికారులు పర్యటించి పరిస్థితి సమీక్షించి పైవంతెన నిర్మాణానికి సర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తయినా స్థల సేకరణ జరగక సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. రాజమహేంద్రవరం, అమలాపురం ఎంపీలు పురందేశ్వరి, హరీష్ మాధుర్, మండపేట, అనపర్తి ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి చొరవతో వంతెనలు వస్తాయని స్థానికులు భావిస్తున్నారు.

స్థల సేకరణకు లేఖ రాశాం..

కేశవరం వద్ద 6.53 ఎకరాలు, జడ్.మేడపాడు వద్ద 5.72 ఎకరాల స్థలం సేకరించాల్సి ఉంది. దీని కోసం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయాలని కోరుతూ రామచంద్రపురం ఆర్డీవో ద్వారా సికింద్రాబాద్ డివిజన్ రైల్వే చీఫ్ ఇంజినీర్‌కి ప్రతిపాదనలు పంపాం. నోటిఫికేషన్ జారీచేసిన వెంటనే స్థల సేకరణ పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటాం. - పి.తేజేశ్వరరావు, తహసీల్దార్, మండపేట

ఆర్డీడీ కుమార్‌కు వినతిపత్రం, జ్ఞాపిక అందిస్తున్న సంఘ ప్రతినిధులు

సర్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సర్వేశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. బుధవారం కాకినాడ వచ్చిన సర్వేశాఖ ఆర్డీడీ సీహెచ్‌వీఎస్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ సర్వేయర్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలని, గ్రేడ్-1 సర్వేయర్లకు టెక్నికల్ క్యాడర్ పే స్కేల్ వర్తింపచేయాలని కోరారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఎంపీ దేవుడు, కార్యదర్శి పైడిమళ్ల నాగేశ్వరరావు, కాకినాడ, పెద్దాపురం డివిజన్ ప్రతినిధులు ఆకుల నాగేశ్వరరావు, జేవీ ప్రసాద్, బషీర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా ప్యాకేజీ-2 పనులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): గోదావరి పుష్కరాల దృష్ట్యా ఎన్‌హెచ్-365బీబీ అప్‌గ్రేడేషన్ ప్యాకేజీ-2 పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు పనుల పురోగతిపై బుధవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్రం తరఫున అవసరమైన అనుమతులు, సాంకేతిక ఆమోదాలు, నిధుల విడుదలపై సమన్వయం చేసే బాధ్యతను తాను తీసుకున్నట్లు తెలిపారు. మార్పులకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్యాకేజీ-2 పరిధిలోని బుట్టాయిగూడెం-ఎల్ఎన్‌డీపేట-పట్టిసం-కొవ్వూరు వరకు 44.845 కి.మీ. రహదారి నిర్మాణం పుష్కరాలకు అత్యవసరమన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను సంబంధిత శాఖలకు పంపుతామన్నారు. జిల్లాలో అవసరమైన 74.055 ఎకరాల భూస్వాధీన ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు.

ప్రజాప్రతినిధులు ఏమన్నారంటే..

ఎమ్మెల్యే ముప్పిడి వెంటేశ్వరరావు మాట్లాడుతూ పనులను విభజించి వేగవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రెండు వైపులా ఒకేసారి పనులు మొదలు పెడితే వేగంగా జరుగుతాయన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, కల్వర్టులు, బైపాసుల నిర్మాణ పనుల్లో నాణ్యత అవసరమన్నారు. సమావేశంలో జేసీ మేఘస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, ఎన్‌హెచ్ఏఐ పీడీ బి.కృష్ణమూర్తి, ఆర్డీవోలు కృష్ణనాయక్, రాణిసుస్మిత, అదనపు ఎస్పీ సుబ్బరాజు, ఇరిగేషన్ ఎస్ఈ గోపినాథ్, ఇతర సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల మోమున ఆనందమే కూటమి లక్ష్యం

ట్రాక్టర్‌పై ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే సత్యప్రభ, తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్

రౌతులపూడి, న్యూస్‌టుడే: రైతన్న ముఖంలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ములగపూడిలో తెదేపా మండలాధ్యక్షుడు, సర్పంచి తమరాల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు యామల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ తదితర అంశాలతో కూడిన కరపత్రాలను ప్రచారంలో అందజేశారు. గ్రామంలో నిర్వహించిన భారీ ట్రాక్టర్ల ప్రదర్శనలో కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ ట్రాక్టర్‌ను ర్యాలీ పూర్తయ్యే వరకు నడుపగా ఎమ్మెల్యే, ఎంపీ ట్రాక్టర్ పైనుంచి కార్యకర్తలు, ప్రజలకు అభివాదం చేశారు. సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, నాయకులు తోట నవీన్, యాళ్ల జగదీష్, పర్వత సురేష్, పైల సాంబశివరావు, ఇటంశెట్టి భాస్కరబాబు తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల వివరాల సేకరణ

వి.ఎల్.పురం: ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి ఓటర్ల డేటా వివరాలు సేకరించాలని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.భాస్కరరెడ్డి బూత్‌స్థాయి అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రత్యేక ఓటర్ల ప్రోత్సాహక సవరణ(ఎస్ఎల్ఆర్-2026)కు సంబంధించిన శిక్షణను బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. బీఎల్వో యాప్‌లో ఎలక్టర్ మ్యాపింగ్, ఈఎఫ్ ఫారం పంపిణీ-సేకరణ విధానం, 2002 ఎస్ఎల్ఆర్ డేటాతో మ్యాచింగ్-లింకింగ్, ఫారం-6 సేకరణ, ఓటర్ల గుర్తింపు వంటి కీలక అంశాలను వివరించారు.

30న విజయవాడలో కాపునాడు స్వర్ణోత్సవ సభ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఈనెల 30న కాపునాడు స్వర్ణోత్సవ సభ జరుగుతుందని కాపునాడు ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షుడు గుదే రఘునరేష్ తెలిపారు. బుధవారం ఉదయం దేవీచౌక్‌లోని కాపునాడు కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. రఘునరేష్ మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షుడు గాళ్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగే సభకు కాపు సామాజిక వర్గీయులు పాల్గొనాలన్నారు. స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ముమ్మిడి వీరబాబు, దేశినీడి రాంబాబు, రుద్ర ప్రసాద్, పిల్లా దుర్గాప్రసాద్, ర్యాలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం ఖాయం

- ఏఐసీసీ పరిశీలకుడు అలీ మేదీ

మాట్లాడుతున్న అలీ మేదీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి జరుగుతోందని ఏఐసీసీ పరిశీలకుడు అలీ మేదీ అన్నారు. సంఘటన్ సృజన అభియాన్‌లో భాగంగా ప్రత్తిపాడులో పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. పీసీసీ సభ్యుడు ధరణాల కోట శ్రీను ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను నేరుగా కలిసి పార్టీ బలోపేతానికి సూచనలు స్వీకరిస్తున్నామన్నారు. బూత్, మండల, జిల్లా స్థాయిల నుంచి పార్టీని శక్తిమంతం చేస్తామన్నారు. 2029లో రాష్ట్రం, కేంద్రంలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు మాట్లాడారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొయ్యేటి సూర్యప్రకాశరావు, ఓబీసీ జిల్లా ఛైర్మన్ కొల్లు వీరగణేశ్, నాయకులు కొప్పన కోటేశ్వరరావు, నాగం బుల్లి వెంకన్న, భీమరాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసన

బాలాజీచెరువు సెంటర్ వద్ద నిరసనలో కేంద్ర కార్మిక, రైతు సంఘాల నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నగరంలో ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత మెయిన్‌రోడ్డులోని ప్రధాన తపాలా కార్యాలయం ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ధర్నా చేపట్టారు. అనంతరం ప్రదర్శనగా బాలాజీచెరువు చెరువు సెంటర్‌కు చేరుకున్నారు. ఆయా సంఘాల నాయకులు బోడకొండ, వెంకట్రావు, తోకల ప్రసాద్, అప్పారెడ్డి, వల్లూరి రాజబాబు, ఈశ్వర్రావు, జే.వెంకటేశ్వర్లు, ఆదినారాయణమూర్తి, తాళ్లూరి రాజులు మాట్లాడారు. లేబర్ కోడ్‌లను రద్దు చేసి కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. స్కీం వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు భూయజమానులతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, నష్టపరిహారం చెల్లించేలా ప్రత్యేక చట్టాన్ని తేవాలని పేర్కొన్నారు.

త్రైక్వాండోలో జిల్లా క్రీడాకారులకు పతకాలు

పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 23 నుంచి 25 వరకు ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన సీనియర్ జాతీయస్థాయి త్రైక్వాండో పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని అయిదు పతకాలు సాధించారని సంఘ కార్యదర్శి బి.అర్జునరావు బుధవారం తెలిపారు. పతకాలు సాధించిన వారిలో హరికిరణ్, గంగా భవాని, వంశి, వెంకన్నదొర, హర్షవర్ధన్ ఉన్నారన్నారు. క్రీడాకారులకు డీఎస్‌డీవో సతీష్‌కుమార్, జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, త్రైక్వాండో సంఘ అధ్యక్షుడు మధుసూదనరావు, కోచ్‌లు డీఎన్ సత్యనారాయణ, తులసి, కేవీ సత్యనారాయణ, త్రిమూర్తులు, రత్న తదితరులు అభినందనలు తెలిపారు.

చికిత్స పొందుతూ ఖైదీ మృతి

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న ఓ ఖైదీ అనారోగ్యంతో కాకినాడ జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. గుంటూరు జిల్లా నల్లపాడుకు చెందిన ఎం.భాస్కర్‌రెడ్డి(53)పై 2018లో మహారాష్ట్రలో హత్య కేసు నమోదైంది. అతనికి యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో 2023 నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్‌జైల్‌లో శిక్ష అనుభవిస్తున్నాడు. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అతడిని ఈ ఏడాది ఆగస్టు 31న జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. దీనిపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

పెళ్లి వేడుకల్లో అపశ్రుతి

- కల్యాణ మండపం ఏసీ గదిలో మంటలు

మంటలు ఆర్పుతున్న సిబ్బంది

తుని: పట్టణంలోని బెల్లపువీధి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం మధ్యాహ్నం అపశ్రుతి చోటుచేసుకుంది. పెళ్లితంతు జరుగుతుండగా ఒక్కసారిగా విశ్రాంతి గదిలో ఉన్న ఏసీ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో మండపం అంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. పెళ్లిబృందం సభ్యులు వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. ఈలోగా అక్కడికి చేరుకున్న తెదేపా నాయకులు నార్ల రత్నాజీ, కుక్కడపు బాలాజీ, కడిమిశెట్టి రాజు తదితరులు సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపుచేశారు. ఈ క్రమంలో ఓ వృద్ధురాలు పొగలో చిక్కుకుపోయి ఇబ్బంది పడ్డారు. గాలి వచ్చేందుకు కొన్ని అద్దాలు పగలగొట్టారు. ఏ విధమైన ప్రాణనష్టం జరగలేదు. లోపల ఉన్న సామగ్రి కొంతమేర కాలిపోయాయి. పొగతో మండపంలోని గదులు పాడయ్యాయి. ఈ వివాహ వేడుక అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రాంతానికి చెందినవారిదని తెలిసింది. సకాలంలో స్పందించడంతో రూ.లక్షలు విలువైన సామగ్రిని కాపాడగలిగామని అగ్నిమాపక అధికారి రాముడు తెలిపారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	103-00
రిటైల్ లైవ్	130-00
డ్రెస్డ్	189-00
స్కిన్‌లెస్	215-00

మానసిక దివ్యాంగురాలిపై అత్యాచారం

నిందితుడికి పదేళ్ల జైలు

కొత్తపేట, న్యూస్‌టుడే: నిస్సహాయ స్థితిలో ఉన్న మానసిక దివ్యాంగురాలిపై గత ఏడాది మే 26న అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి పదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ 8వ అదనపు జిల్లా కోర్టు జడ్జి వై.బెన్నయ్యనాయుడు తీర్పు చెప్పారు. బాధితురాలికి పరిహారం నిర్ణయించి చెల్లించాల్సిందిగా రాజమహేంద్రవరం జిల్లా న్యాయసేవల సంస్థకు సిఫార్సు చేశారని కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ అందించిన వివరాల ప్రకారం. . అంబాజీపేట మండలం ఓ గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగురాలు (25) ఆ రోజు రాత్రి 8 గంటలకు ఆహార పదార్థాలతో ఇంటికి వస్తుండగా జన సంచారం లేని సమయంలో మోడేకుర్రు గ్రామం కడలివారిపాలేనికి చెందిన కట్టా పాటియ్య (55) ఆమెను అడ్డుకుని సమీపంలోని కొబ్బరితోటలోకి ఎత్తుకుపోయి చంపుతానని బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి అంబాజీపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ డి.ప్రశాంత్ కుమార్, ఎస్సై కె.చిరంజీవి కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుత గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేయడంతో 8వ అదనపు జిల్లా కోర్టు పీపీడీ రాధాకృష్ణరాజు వాదనలు వినిపించారు. నేరం రుజువుకావడంతో పదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కేసు దర్యాప్తులో ప్రతిభకనబరిచిన కొత్తపేట డీఎస్పీ ఎస్.మురళీమోహన్, గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు, అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవిని ఎస్పీ అభినందించారు.

GOVERNMENT OF ANDHRA PRADESH: :MEDICAL & HEALTH DEPARTMENT
Rangaraya Medical College, Kakinada
Rc.No.HV/Vehicles/A3/RMC/2025 Date 26/11/2025

HIRE VEHICLE TENDER

The Principal, Rangaraya Medical College, Kakinada invites sealed tenders from the competent and eligible agencies (tenderers) for the award of the contract for Supply of Vehicles on hire basis for usage of Principal/Addl.Director, Rangaraya Medical College, Kakinada for one year. For further information, visit https://rmckakinada.com/

Sd/- Principal/Addl.Director,
Rangaraya Medical College, Kakinada

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Contact: 98486 18417.

Kubota Harvester-DC-68G 2020 Model ★ New Hoiland 4710 2023 Model, AP40H5778 ★ Kubota Mu4501 2022 Model. AP 39RN 4642 నంబర్లు గల వాహనాలు ఏ కండిషన్‌లో ఉన్నయో, అదే కండిషన్‌లో అమ్మకమునకు కలవు. సంప్రదించండి. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్, D.No 76-5-29. గానుగ వీధి, గాంధీపురం-2, రాజమండ్రి - 533 103. Cont: ✆ 94935 45723.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్‌క్యాష్, ✆ 9849138626.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, Cont: 93969 99669.

REAL ESTATE
HOUSE FOR SALE
KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.

PLOT FOR SALE
GENERAL

వైజాగ్ ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు దగ్గరలో 40'రోడ్ ఫేసింగ్ కమర్షియల్ 869గజాలు VMRDA ప్లాటు అమ్మకం. 9493244471, 9396972239.

TO LET
COMMERCIAL

Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry, Contact Cell: 91677 10265.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

రాజమండ్రి, కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర.కం., ప్రాజెక్టులు, షోరూమ్స్‌లో సె॥ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ కావలెను. రూం+ భో., జీ: 12-15 వేలు. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, RJY, 93922 69369.

టీ-షాపులో చేయుటకు 40 సం॥ లోపు స్త్రీ కావలెను. ఉ॥ 8.30 నుండి సా॥ 6.30 వరకు, జీతం 8 to 9 వేలు. రాజమండ్రి, శ్రీరాంపురం రోడ్, తారకరామనగర్, ✆ 63025 71428.

రాజమండ్రి- మహిళలకు మాత్రమే. ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, 9 am - 5 pm, శాలరీ + ఇన్సెంటివ్, అనుభవం అవసరం లేదు. Contact Cell: 73969 46490.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 32, వంకాయలు- 60, 66, 68, బెండకాయలు- 45, పచ్చిమిర్చి- 44, 48, 50, కాకరకాయ- 50, బీర- 45, 54, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 36, క్యారెట్- 56, దొండకాయలు- 36, బంగాళాదుంపలు- 23, 26, ఉల్లి- 22, 27, గోరుచిక్కుళ్లు- 34, దోసకాయలు- 30, చిక్కుళ్లు- 110, చేమదుంపలు- 30, 34, బీట్‌రూట్- 48, కీరదోస- 34, బీన్స్‌కాయలు- 70, అల్లం- 74, క్యాప్సికం- 96, బొబ్బర్లు- 50, చిలకడదుంపలు- 32, ఒకటి చొప్పున ఆనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 6, 7, మునగకాడ- 10, 12, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ఆంధ్రా కింగ్ తాలూకా, శివ, ప్రేమంటే, కాంత, హ్యాపీజర్నీ, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఆంధ్రా కింగ్ తాలూకా, కాంత, ఇట్లు మీ ఎదవ, లక్ష్మీ- దిగర్ల్‌ఫ్రెండ్, సత్యగౌరి - ఆంధ్రా కింగ్ తాలూకా, తిరుమల - ఆంధ్రా కింగ్ తాలూకా, సీఅండ్‌సీ 1- 12ఏ రైల్వేకాలనీ, సీఅండ్‌సీ 2- పాంచ్‌మినార్ (ఉ,సా), మఫ్టీపోలీస్(మ,రా), శ్రీప్రియ - ఆంధ్రా కింగ్ తాలూకా, పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి, సూర్య1(వాకలపూడి) - 12ఏ రైల్వేకాలనీ, సూర్య 2 - ఆంధ్రా కింగ్ తాలూకా.

పెద్ద శివాలయంలో చిత్ర బృందం

శివాలయంలో 'కల్ట్' చిత్రానికి శ్రీకారం

గాంధీనగర్, న్యూస్‌టుడే: అస్త్ర మూవీ మేకర్స్ బ్యానర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కల్ట్ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం పెద్ద శివాలయంలో జరిగింది. ప్రత్యేక పూజల అనంతరం హీరో హీరోయిన్లు శ్రీమంత్, అక్షరలపై తొలిసన్నివేశం చిత్రీకరించారు. దర్శకుడు హరీష్, సహ నిర్మాత ప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రికెట్ పట్ల ఉండే ఇష్టం ఆధారంగా ఆసక్తికర కథనంతో సినిమాను తెరకెక్కిస్తున్నామన్నారు. సినీ నటుడు దత్తు, స్టీవిన్, మధు, లోవేశ్వరరావు, తదితరులున్నారు.

కుంగిన చట్రాలు.. ధ్వంసమైన కల్వర్టులు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరాన్ని పలు సమస్యలు వెంటాడుతున్నాయి. రహదారులపై కల్వర్టులు, కాలువలపై ఏర్పాటుచేసిన ఇనుపచట్రాలు, స్లాబురాళ్లు ధ్వంసమై అధ్వానంగా కనిపిస్తున్నాయి. మరికొన్ని చోట్ల పాక్షికంగా దెబ్బతిని స్లాబురాయిలపై రంధ్రాలు పడి అధ్వానంగా కనిపిస్తున్నాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

● వెంకట్‌నగర్‌లోని ప్రధాన కూడలి వద్ద కాలువపై ఇనుపచట్రానికి ఇరువైపులా రంధ్రాలు పడి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్థానికులు కర్రలు, చెట్టుకొమ్మలు సూచికగా ఉంచారు.

● శ్రీనగర్‌లోని కూడలి వద్ద కాలువపై స్లాబురాయి ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్థానికులు అడ్డుగా కర్రను ఏర్పాటు చేశారు.

వెంకట్‌నగర్‌లో ఇనుపచట్రం ఇలా..

● నరసింహరోడ్డులోని ఓ కూడలి వద్ద రహదారిపై కాలువ వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. వీటితో పాటు పల్లంరాజునగర్, పేర్రాజుపేట, శ్రీనగర్‌లోని పలు ప్రాంతాల్లోని నడకదారులు, దేవాయలంవీధి, అశోక్‌నగర్, జగన్నాథపురం, పాతబస్టాండ్, వెంకటేశ్వరకాలనీ తదితర ప్రాంతాల్లోని కాలువపై ఏర్పాటు చేసిన స్లాబురాళ్లు పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది.

నరసింహరోడ్డులో కాలువపై అడ్డుపెట్టిన కర్రలు

ప్రమాదకరంగా ఉంది..

వెంకట్‌నగర్‌లోని ప్రధానరహదారిలో కల్వర్టుపై ఇనుపచట్రం వద్ద రంధ్రాలు పడి ప్రమాదకరంగా ఉంది. గతకొన్ని రోజులుగా ఇదే పరిస్థితి. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులకు గురవుతున్నాం. వెంటనే స్పందించి ఇనుపచట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– వీరేంద్ర, స్థానికుడు

క్రీడాకారులకు అభినందనలు

పతకాలు సాధించిన క్రీడాకారులతో డీఎస్‌డీవో సతీష్‌కుమార్

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ డీఎస్ఏలో జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ జిల్లా సీనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో డీఎస్ఏ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని డీఎస్‌డీవో సతీష్‌కుమార్ తెలిపారు. బుధవారం వారిని అభినందించారు. డీఎస్ఏలో కోచ్ వెంకటతేజ వద్ద శిక్షణ పొందుతున్న క్రీడాకారులు వివిధ వెయిట్ కేటగిరీల్లో 7 బంగారు, 4 రజత, 3 కాంస్య పతకాలతో పురుషుల విభాగంలో మొదటి స్థానం, మహిళల విభాగంలో రెండో స్థానంలో నిలిచారన్నారు. వీరిలో ఆరుగురు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో అడ్వైజర్ తాతబ్బాయి తదితరులు

ప్రతిభా పోటీల్లో సత్తా

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ తూరంగిలోని దక్ష స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో 7 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. ఎం.జోషిత్ రాజ్ ప్రథమ, ఎం.జోషిత్ కుమార్ ద్వితీయ, వి.వీర ప్రణీష్ తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. కరస్పాండెంట్ వై.సురేష్, ప్రిన్సిపల్ బి.ఇందు కీర్తి, అడ్వైజర్ కె.తాతబ్బాయి, ఎం.వందన సావిత్రి, ఎన్.రాజ్యలక్ష్మి, జి.గంగాభవానీ పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్

ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు..

కాకినాడ శాంతినగర్‌లోగల భాష్యం పాఠశాలలో బుధవారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో పి.రేణుక ప్రథమ, ఎస్‌కే సమీనా రియా(8వ తరగతి) ద్వితీయ బహుమతి, కె.నవీన్(8వ తరగతి) తృతీయ బహుమతి సాధించారు. జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్స్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్.రాజశేఖర్, కె.కళ్యాణి తదితరులున్నారు.

జనసేన కార్యకర్త కుటుంబానికి ఆసరా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక 25వ డివిజన్‌లో ఇటీవల మరణించిన జనసేన కార్యకర్త ఓలేటి ఈశ్వరి కుటుంబాన్ని బుధవారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు మచ్చా గంగాధర్(ఎంజీఆర్) కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరకులను అందజేశారు.

చీర కట్టు, ఫ్రీ ఫోల్డ్‌పై శిక్షణ

గాంధీనగర్, న్యూస్‌టుడే: వివాహాది శుభకార్యాల్లో వధువు, మహిళలకు చీరలు కట్టడం, ఫ్రీ ఫోల్డ్ విధానంపై శిక్షణకు ఆసక్తిగల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని రెడ్‌క్రాస్ జిల్లా, రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు కోరారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యూటీ, హెయిర్ సైన్సెస్, కాకినాడ వారి సహకారంతో మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 0884- 2371409 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యోగాలో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జగన్నాథపురం సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆర్.చైత్ర శివ వాసుకి, చర్చిస్క్వేర్ నగరపాలకోన్నత పాఠశాల విద్యార్థిని జి.లహరిదుర్గ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ యోగ పోటీల్లో మొదటిస్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని డీఈవో పిల్లి రమేష్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు శ్రీనివాస్, సుధారాణి, హెచ్ఎంలు అభినందించారు.

బాలాత్రిపుర సుందరి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం

రామారావుపేట శివాలయంలో దర్శనానికి బారులుదీరిన భక్తులు

శరవణ భవ సుబ్రహ్మణ్యం

నగరంలో వైభవంగా షష్ఠి వేడుకలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే తేజోనిధుడికి ప్రణమిల్లారు. భక్తవత్సలుడైన కుమారస్వామికి జేజేలు పలికారు.. అనంత శక్తిమంతుడైన సుబ్రహ్మణ్యస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నగరంలో సుబ్రహ్మణ్య షష్ఠి పండగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాలన్నీ భక్తజనంతో కిటకిటలాడాయి. స్వామిదర్శనాలకు తెల్లవారుజాము నుంచే భారీగా తరలివచ్చారు. రామారావుపేట, దేవాలయం వీధి పెద్ద శివాలయం, సూర్యారావు పేట, అన్నమ్మ ఘాటీ సెంటర్, జగన్నాథపురం, సాంబమూర్తినగర్, శ్రీనగర్, మెహర్‌నగర్, సూర్యనారాయణపురం, డైరీఫారం సెంటర్, గొడారిగుంట మాడుగుళ్ల సెంటర్ తదితర ప్రాంతాల్లోని ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేశారు.

పెద్ద శివాలయం ప్రాంగణంలోని బాలసుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం

వైభవ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: మార్గశిర మాసం శ్రవణా నక్షత్రం సందర్భంగా సాంబమూర్తి నగర్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత వైభవ వేంకటేశ్వరస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. కాకినాడ సీపోర్టు సీఓఓ మెర్ల మురళీధర్, కృష్ణవేణి దంపతులు పాల్గొని స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

స్వామికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

రహదారులపై అంధకారం..

కాకినాడ పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో అంధకారం నెలకొంటోంది. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. సాంకేతిక లోపంతో ఒక్కోసారి వెలుగుతున్నాయని, మరలా కొద్దిసేపటికి ఆరిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సక్రమంగా దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఇళ్ల మధ్య చిట్టడవిని తొలగించండి

నగరంలోని 50వ డివిజన్, హీరో హోండా షోరూం వీధిలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు, వృక్షాలు పెరిగి చిట్టడవిలా మారింది. ఈ స్థలంలో కొందరు వ్యర్థాలు వేస్తూ డంపింగ్‌యార్డులా తయారు చేశారు. దీంతో విషపురుగుల, పందుల బెడదతో ఇబ్బంది పడుతున్నామని స్థానికుడు శర్మ తదితరులు పేర్కొన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, బాలాజీచెరువు

నీటి వృథాను అరికట్టరూ..

నగరంలో తరచూ పలు రహదారులపై ఉన్న మంచినీటి పైపులైన్లు పగిలిపోతూ దర్శనమిస్తున్నాయి. కాకినాడ, చిన్న మార్కెట్ వైఎస్ఆర్ వంతెన కింద రహదారి పక్కన పైపులైను పగిలిపోవడంతో మంచినీరు వృధాగా పోతుంది. గత కొంత కాలంగా ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. మరమ్మతులు చేపట్టి వృధాను అరికట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఈ నెల 22 నుంచి 24 వరకు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన హాకీ టోర్నమెంట్‌లో పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. బాలికల విభాగంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న వి.సాయిధనరాజేశ్వరి, పి.యోగామృత, జి.అంబిక, బాలుర విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.కార్తికేయరాజు, ప్రథమ సంవత్సర విద్యార్థి పి.విజయ్‌ధనుష్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని బుధవారం ప్రిన్సిపల్ డా.జ్యోతుల రాంబాబు, పీడీ పి.రత్నశామ్యూల్ అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ రాంబాబు తదితరులు

అథ్లెటిక్స్ పోటీల్లో రెండు రజతాలు

సర్పవరం(కరప): రమణయ్యపేటలోని స్వామి జూనియర్ కళాశాల విద్యార్థిని హన్నా ఎలిజిబెత్ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు రజత పతకాలు సాధించింది. వినుకొండలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100మీ., 200మీ. పరుగుపందెంలో రజత పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎలిజిబెత్ తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సర్పవరం(కరప): చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు పేపకాయల గోపాలకృష్ణ, కాపు లక్ష్మీనారాయణ సూచించారు. పీఎస్ఆర్ లా కళాశాలలో బుధవారం నేషనల్ లా డేను నిర్వహించారు.

చెత్త తరలింపులో ప్రతిష్టంభన!

డంపింగ్ యార్డులో పనిచేయని డ్రోజర్ యంత్రం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సరైన పర్యవేక్షణ, నిర్వహణ కొరవడడంతో నగరంలో చెత్త సమస్యలు పేరుకుపోతున్నాయి. కలెక్టర్ ప్రత్యేకాధికారిగా ఉన్నప్పటికీ పారిశుద్ధ్యం విషయంలో ఇబ్బందులు తప్పడం లేదు. రోజుకు 130 నుంచి 140 మెట్రిక్ టన్నుల వరకు రోజు వారీ చెత్త వస్తుంది. వీటిని వాహనాల ద్వారా సంజయ్‌నగర్‌లోని డంపింగ్ యార్డుకు తరలిస్తారు. అక్కడ డ్రోజర్ యంత్రాలతో ఎప్పటికప్పుడు పోగు చేసి, పక్కన తీసి ప్రైవేటు సంస్థ ద్వారా ఇతర ప్రాంతాలకు పంపిస్తారు. ఈ ప్రక్రియకు ఇక్కడ నాలుగు వరకు డోజర్ యంత్రాల అవసరం కాగా ప్రస్తుతం ఒక్కటి మాత్రమే ఉంది. అదీ కూడా నాలుగు రోజుల నుంచి పనిచేయడం లేదు. దీంతో చెత్త పెద్ద ఎత్తున పేరుకుపోయింది. దీంతో వాహనాలు లోపలకు వెళ్లడానికి దారి లేకుండా పోయింది.

ఎక్కడి వ్యర్థాలు అక్కడే..

వాహనాలు రోజుకు నాలుగు నుంచి అయిదు వరకు ట్రిప్పులు వేసి చెత్తను యార్డుకు తరలిస్తాయి. బుధవారం తొలి ట్రిప్పుతోనే ఆగిపోయాయి. డ్రోజర్ పనిచేయకపోవడంతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్మికులు సైతం యార్డు వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో నగర వీధులలో ఎక్కడి చెత్త అక్కడే నిలచిపోయింది. డంపింగ్‌యార్డు రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాస్తవానికి గత కొద్ది రోజులుగా ఇటువంటి సమస్యలు తలెత్తున్నా.. ఎవరూ పట్టించుకోవటం లేదని అక్కడ పనిచేసే కార్మికులు వాపోతున్నారు.

సంజయ్‌నగర్ డంపింగ్‌యార్డు వద్ద నిలిచిపోయిన వాహనాలు

కమిషనర్ సందర్శన..

వాహనాలు డంపింగ్ యార్డు వద్ద నిలచిపోవడంతో విషయం తెలుసుకున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అక్కడు చేరుకున్నారు. డ్రోజర్ యంత్రాన్ని పరిశీలించి, తక్షణం మరమ్మతులు చేయించాలని ఎంహెచ్‌వో పృథ్వీచరణ్‌ను ఆదేశించారు. చెత్తను పోగుచేసేందుకు ప్రత్యామ్నాయంగా జేసీబీల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.

'మరుగు'.. మెరుగుపడదే?

బాలాజీచెరువు, న్యూస్‌టుడే: నగరంలో బహిరంగ మల, మూత్ర విసర్జనను నిర్మూలనకు స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ నిధులతో ఆకర్షణీయంగా అందుబాటులోకి తెచ్చిన ఆధునిక మరుగుదొడ్లు అక్కరకు రాకుండా పోతున్నాయి. 2017లో కాకినాడ నగరపాలక సంస్థను స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ జాబితాలో చేర్చారు. రూ.1000 కోట్లు నిధులు వెచ్చించారు. వీటిలో రూ.లక్షల సొమ్ముతో నగరంలో జనరద్దీ, కీలక ప్రదేశాల్లో పదుల సంఖ్యలో మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. అనతి కాలంలోనే వీటి నిర్వహణను గాలికి వదిలేశారు. ప్రస్తుతం ఇవి నిరుపయోగంగా మారాయి. స్థానిక సామర్లకోట రోడ్డులోని ఐడియల్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్డి పూర్తిగా పాడైపోయింది. ఇక్కడ ఏర్పాటు చేసిన ట్యాంకులకు నీటి సరఫరా లేదు. దీనిలో పరికరాలన్నీ పాడైపోడంతో వినియోగించలేని దుస్థితి నెలకొంది. దీనికి సమీపంలోని కళాశాలలో వందల సంఖ్యలో విద్యార్థులు చదువుతున్నారు. పేదల ఆవాసాలు ఇక్కడే ఉన్నాయి. ఇంతటి కీలకమైన ప్రదేశంలో ఉన్న మరుగుదొడ్డిని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

సామర్లకోట రోడ్డులో నిరుపయోగంగా మరుగుదొడ్డి

రేచర్లపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కొండబాబు

నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

రంగరాయ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కళాశాల బృందం

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి జి.ఆనంది, తదితరులు

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది పేర్కొన్నారు. బుధవారం కాకినాడ బార్ అసోసియేషన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి పి.గోవర్ధన్, పోక్సో కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి), న్యాయవాదులు పాల్గొన్నారు.

● రంగరాయ మెడికల్ కళాశాల, జేఎన్‌టీయూకే, కళాశాలలు, పాఠశాలలు, వివిధ కార్యాలయాలు, సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.

జేఎన్‌టీయూకేలో..

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్, సాంబమూర్తినగర్, కాకినాడ నగరం, గాంధీనగర్, బాలాజీచెరువు

మాట్లాడుతున్న ఎస్ఐ కనకదుర్గ

ధైర్యంగా ముందుకు సాగాలి

సాంబమూర్తినగర్: మనం నడిచే దారిలో ఎన్నో అడ్డంకులు ఎదురవుతుంటాయని, వాటిని సమర్థంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని మూడో పట్టణ మహిళా ఎస్ఐ ఎస్.కనకదుర్గ సూచించారు. కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆత్మరక్షణ చర్యలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీఆర్ ప్రభుత్వ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డా.ఎంవీ భరతలక్ష్మి, ఏఐడబ్ల్యూసీ ఎన్.భానుమతి పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపల్ అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల, ఎం.వసంతలక్ష్మి, కె.ఝాన్సీలక్ష్మి, డా.జి.ప్రమీలరాణి, ఎ.స్వాతి, డా.ఎం.సులక్షణ, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మీ అకాల మరణం మాకు తీరనిలోటు.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కుమారులు, కోడలు:
N.వెంకట సత్యశివరామమూర్తి - శ్రీలక్ష్మి జానకి
N.వెంకటరమణమూర్తి - మీనాక్షి
కుమార్తెలు, అల్లుళ్లు:
నాగమహాలక్ష్మి - వెంకటరమణమూర్తి (లేటు)
సుబ్బలక్ష్మి - K.సర్వేశ్వరరావు
రాజేశ్వరి - B.వెంకట కామేశ్వరరావు
మనుమలు, మనుమరాండ్రు:
రామకృష్ణ, కిశోర్, విశ్వనాథ్, ఐశ్వర్య, గౌతమ్, లాస్యప్రియ, కౌసిక్, శ్రీనిధి, వర్ధన్, నందన
నిరోగి జానకిదేవి
DOB: 17-08-1940 DOD: 17-11-2025
పెద్దకార్యం: ఈరోజు పళ్ళంరాజునగర్ మాస్టర్ బేకర్స్ ఎదురుగా మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

మట్టి తరలింపును అడ్డుకోవాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల్లో మట్టిని కొంతమంది వ్యక్తులు ట్రాక్టర్లతో తరలించుకుపోయి సొమ్ములు చేసుకుంటున్నారని సీపీఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు బుధవారం ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ పటవల గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఆలపాటి వెంకన్న, చింతా సముద్రం, దోణం అక్కమ్మలకు ప్రభుత్వం 35 నుంచి 40 సెంట్లు చొప్పున అసైన్డ్‌భూమిని ఇచ్చిందన్నారు. ఆదివారం నుంచి పటవల- పాత కోరింగ సరిహద్దుల్లో ఉన్న ఈ భూముల్లో కొంత మంది మట్టిని దౌర్జన్యంగా తరలించారన్నారు. లబ్ధిదారులు కోరింగ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. పటవల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జనసేన పార్టీలో చేరిక

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం ఏడో వార్డుకి చెందిన బ్రాహ్మణ సంఘం మహిళలు బుధవారం జనసేన పార్టీలో చేరారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో చేరిన వీరికి ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు పొలమరశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట 6వ వార్డులో సామాజిక భవనం ప్రహరీ నిర్మాణ పనులకు కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, జార్జిచక్రవర్తిని సత్కరించారు. పురపాలక వైస్ ఛైర్మన్ జాన్‌మోజేస్, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కుమారస్వామి, తాతపూడి కృష్ణబాబు, బలుసు శ్రీనివాసు, కిరణ్ పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ప్రజలంతా పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలని ఎంపీడీవో సెలట్‌రాజా కోరారు. బుధవారం పిఠాపురం మండలం చెందుర్తిలో ఇంటింటా పన్నుల వసూళ్ల కార్యక్రమం నిర్వహించారు. ప్రజలంతా పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

పతకాలు సాధిస్తూ.. క్రీడల్లో మెరుస్తూ

న్యూస్‌టుడే, సామర్లకోట గ్రామీణం

మండలంలోని మాధవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువుతో పాటుగా వివిధ క్రీడల్లో పాల్గొని పలు పతకాలు సాధిస్తున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ వ్యాయామోపాధ్యాయులు గోవింద్ అందిస్తున్న ప్రోత్సాహంతో వివిధ రాష్ట్రస్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు.

■ పేరు ✦ అంశం
❖ ఊరు ❣ ప్రతిభ
● చదువు ➡ లక్ష్యం

జావెలిన్ త్రోలో ప్రతిభ

■ పవన్ గణేష్ ❖ మాధవపట్నం ● 8వ తరగతి ✦ జావెలిన్ త్రో ❣ జావెలిన్ త్రో క్రీడలో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నాడు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో పాల్గొని 4వ స్థానాన్ని సాధించాడు. గత నెలలో గుంటూరు జిల్లా పల్నాడులో జరిగిన అసోసియేషన్ అథ్లెటిక్ స్టేట్ మీట్‌లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చాడు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో ప్రథమ స్థానం సాధించాడు.

➡ పోలీస్ శాఖలో ఉద్యోగం.

రగ్బీలో ద్వితీయస్థానం

■ పెంకే హేమ వర్షిణి ❖ మాధవపట్నం ● 8వ తరగతి ✦ రగ్బీ ❣ చదువుల్లో రాణిస్తూనే రగ్బీ క్రీడలోనూ పతకాలు సాధిస్తుంది. అక్టోబర్‌లో కాకినాడలో జరిగిన జిల్లా అథ్లెటిక్‌లో పాల్గొని ద్వితీయ స్థానం సాధించి ఇటీవల గుంటూరులో జరిగిన అసోసియేషన్ అథ్లెటిక్‌లో పాల్గొంది. అండర్ 14 విభాగంలో ఈ నెలలో విజయవాడలో జరిగే స్టేట్ మీట్‌కు ఎంపికయ్యింది.

➡ క్రీడాకోటాలో ప్రభుత్వ ఉద్యోగం.

రెండు క్రీడల్లో రాణిస్తూ..

■ బొడ్డు ప్రేమ్‌కుమార్ ❖ మాధవపట్నం ● 9వ తరగతి ✦ రగ్బీ, ఖోఖో ❣ రెండు క్రీడల్లోనూ రాష్ట్రస్థాయిలో ఆడేందుకు ఎంపికయ్యాడు. కాకినాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ అండర్ 14 ఖోఖో, రగ్బీ క్రీడల్లో పాల్గొని జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నాడు. త్వరలో అనకాపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత స్థాధించాడు.

➡ సివిల్ ఇంజినీర్

టిడ్కో గృహాల అప్పగింతకు చర్యలు

పిఠాపురం: పిఠాపురంలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టామని కమిషనర్ రాజు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ప్రియంవద తెలిపారు. బుధవారం పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ హాలులో లబ్ధిదారులు, బ్యాంకర్లు, మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పట్టణంలో 195 మందికి మాత్రమే టిడ్కో ఇళ్లు అప్పగించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకర్లు ఈజీ హోమ్ లోన్ ఇచ్చేందుకు ముందుకొచ్చారన్నారు. ఈనెల 28 లోపు లబ్ధిదారులు ధ్రువపత్రాలతో వచ్చి పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. టిడ్కో డీసీవో ప్రసాద్, ఈజీలోన్ మేనేజర్ ప్రసాద్, టిడ్కో సీఎల్‌టీసీ రత్న, మెప్మా సీఎంఎం వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం: పెద్దాపురం కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి స్థానిక మెప్మా కార్యాలయంలో ప్రైవేటు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.ప్రసాద్, ఎం.దివాకర్, మెప్మా సీఎంఎం భ్రమరాంబ, పి.గోపాలకృష్ణ, ప్రసాద్, రవిశంకర్, సీవో శ్రీదేవి, నర్గీస్, ఆర్పీలు పాల్గొన్నారు.

యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి

కరప, సర్పవరం, పెద్దాపురం, గొల్లప్రోలు, తాళ్లరేవు, కాజులూరు, సామర్లకోట, పిఠాపురం, పెదపూడి: రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకుని బుధవారం కాకినాడ గ్రామీణం, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు రాజ్యాంగంపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. యువత రాజ్యాంగాన్ని, కల్పించిన హక్కుల గురించి సంపూర్ణంగా తెలుసుకోవాలని అధికారులు తెలిపారు. కొన్నిచోట్ల ప్రతిజ్ఞలు చేశారు. సదస్సులు చేపట్టారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద విద్యార్థులు

కాజులూరు ఎంపీడీవో కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు

తాళ్లరేవులో ప్రతిజ్ఞ

పిఠాపురం: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

పెద్దాపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న పురపాలిక సిబ్బంది

గోశాల ప్రారంభం

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోశాలను బుధవారం స్థానిక ఎమ్మెల్యే చినరాజప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, మట్టే శ్రీనివాస్, పాలకుర్తి శ్రీను, కందుల విశ్వేశ్వరరావు, రమణమూర్తి, బడుగు శ్రీకాంత్, వీరబాబు, నూనె రామారావు, ఆలీ పాల్గొన్నారు.

గోశాలను ప్రారంభిస్తున్న స్థానిక ఎమ్మెల్యే చినరాజప్ప

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

తాళ్లరేవు: తాళ్లరేవు అంబేడ్కర్ భవనంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై, సంఘం నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఎస్-16 కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌర అధ్యక్షుడుగా దున్నా జనార్దనరావు, అధ్యక్షుడుగా వాకపల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా కాశి శ్రీనివాస్, కోశాధికారి నాగాబత్తుల శ్రీనుబాబు, ఉపాధ్యక్షుడు ముడుగు గోపి ఎన్నికయ్యారు.

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం

కరప, న్యూస్‌టుడే: ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పలువురు పేద కుటుంబాలకు సాయం దిందాలని సామాజిక సేవావేత్త పోలిశెట్టి నారాయ్య అభ్యర్థన మేరకు విశ్రాంత చీఫ్ లేబర్ ఆఫీసర్ వి.శ్రీనివాసరావు రూ.35వేలను ఆరుగురు బాధిత కుటుంబాలకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో దేవు వెంకటేశ్వరరావు, పేపకాయల తణుకులరాజు, కోన వెంకటలక్ష్మి, బి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: కడుపు క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే మంచి ఫలితాలు ఉంటాయని మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మురళీధర్ తెలిపారు. అచ్చంపేట ఏడీబీ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం కడుపు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సరైన సమయంలో చికిత్స చేయించుకోవటం ద్వారా ఉత్తమ ఫలితాలు ఉంటాయని తెలిపారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

సర్పవరం(కరప): చట్టాలపై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదుల మేళాయల గోపాలకృష్ణ, కాప్ర లక్ష్మీనారాయణ సూచించారు. కాకినాడ గ్రామీణం పీఎస్ఆర్ లా కళాశాలలో బుధవారం నేషనల్ లా డేను పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో వారు న్యాయసేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయవాది డా. వసంతశ్రీ, రాజశేఖర్, సత్యనారాయణ, పట్నాయక్ పాల్గొన్నారు.

వైకాపా సంతకాల సేకరణ

పిఠాపురం: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వైకాపా నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. బుధవారం పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగా గీత ఆధ్వర్యంలో జగ్గయ్యచెరువులోని 20, 21, 22 వార్డుల్లో సంతకాలు సేకరించారు. గండేపల్లి బాబీ, వర్దీనీడి సుజాత తదితరులు పాల్గొన్నారు.



తాగునీరు వృథా

కాకినాడ గ్రామీణ మండలం సర్పవరం రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న రహదారిలో పైపులైన్ లీకేజీతో ఎంతో విలువైన తాగునీరు వృథా అవుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. పైపులైన్ లీకేజీతో సమీప పంటపొలాల్లోకి నీరు చేరుతుండటంతో పంట ముంపుబారిన పడుతుందని రాంబాబు, శ్రీనివాస్, రాజుబాబు తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్ లీకేజీతో రహదారి నీరు నిలిచిపోతుండటంతో రాకపోకలు సాగించలేక పోతున్నామని వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరారు. - న్యూస్‌టుడే, కరప

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి: ఎంపీ

సర్పవరం(కరప): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. కాకినాడ గ్రామీణం రేపూరులో బుధవారం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో వారు పాల్గొని రైతులకు పథకాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, తెదేపా కాకినాడ గ్రామీణ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, శిరంగు శ్రీనివాస్, ఎంపీడీవో సతీష్ పాల్గొన్నారు.

సామర్లకోట: కోలావారి వీధిలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అందుగుల మణికుమారి, వైస్ ఛైర్మన్ భావన్నారాయణ పాల్గొన్నారు. కూటమి నాయకులు జార్జిచక్రవర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపూరులో రైతులతో మాట్లాడుతున్న ఎంపీ ఉదయ్, ఎమ్మెల్యే నానాజీ

అచ్చంపేటలో రైతులతో మాట్లాడుతున్న జేడీ విజయ్‌కుమార్

సామర్లకోట(గ్రామీణం): రానున్న 5ఏళ్ళలో రైతును రాజును చేసేందుకు పంచసూత్రాలను కార్యచరణ రూపంలో అమలు చేయాలని వ్యవసాయశాఖ జేడీ విజయకుమార్ తెలిపారు. మండలంలోని అచ్చంపేటలో జేడీ రైతులతో మాట్లాడి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడీ దుర్గాలక్ష్మి, ఏవో మురళీధర్ పాల్గొన్నారు.

పెద్దాపురం: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప అన్నారు. బుధవారం పట్టణంలో రైతన్నా మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజాసూరిబాబురాజు, కందుల విశ్వేశ్వరరావు, నూనె రామారావు, యాళ్ల వీరబాబు, ఆలీ, వెంకట్రావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో రెండు రజతాలు

సర్పవరం(కరప): రమణయ్యపేటలోని స్వామి జూనియర్ కళాశాల విద్యార్థిని హన్నా ఎలిజబెత్ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు రజత పతకాలు సాధించింది. గుంటూరులోని వినుకొండలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 100మీ., 200మీ. పరుగుపందెంలో రజత పతకాలు సాధించి డిసెంబరులో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ఎలిజబెత్ తెలిపారు.

హన్నా ఎలిజబెత్

కరాటేలో తృతీయస్థానం

సామర్లకోట: కరాటే ఛాంపియన్ షిప్ పోటీలో భాష్యం విద్యార్థిని తృతీయస్థానం సాధించిందని పాఠశాల ప్రిన్సిపల్ సూర్య తెలిపారు. రాజహేంద్రవరంలో ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 69వ అంతర్ జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ 2025-2026 పోటీలో సామర్లకోట భాష్యం విద్యాసంస్థలో ఏడో తరగతి చదువుతున్న డి.వర్షిత తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించిందన్నారు. విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ, జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్మిక చట్టాలను రద్దుచేయాలి

పెద్దాపురం, పిఠాపురం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలు రద్దు చేయాలని కోరుతూ బుధవారం పురపాలక కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల జీవోను దగ్ధం చేశారు. సీఐటీయూ నాయకులు డి.క్రాంతికుమార్, ఎస్.శ్రీనివాస్, కార్మికులు వర్రే గిరిబాబు, శివకోటి అప్పారావు, మహేష్, శ్రీను పాల్గొన్నారు. ✦ పిఠాపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు రద్దు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. నాయకులు కుంచే చిన్న, కరణం విశ్వనాథం, వనపర్తి సూర్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పురపాలిక కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

సుబ్రహ్మణ్యేశ్వరా.. పాహిమాం..

పెద్దాపురం, కరప, సామర్లకోట గ్రామీణం, సామర్లకోట, గొల్లప్రోలు, పిఠాపురం, కాజులూరు, తాళ్లరేవు న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకుని కాకినాడగ్రామీణం, పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ✦ కరపలోని 51అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద ధర్మకర్తలు చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్బారావుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు. ✦ సామర్లకోట భీమేశ్వరాయం ఉపాలయాల్లో వేంచేసిన సుబ్రహ్మణ్య స్వామికి పంచామృతాలతో అర్చకులు అభిషేకాలు నిర్వహించారు. ✦ గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తిలో వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటల నుంచి సర్వ దర్శనాలకు భక్తులను అనుమతించి గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. రాత్రి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. భారీగా బాణసంచా కాల్చారు.

పనసపాడులో స్వామి, అమ్మవారు

కాజులూరు: గొల్లపాలెంలో..

తాటిపర్తిలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

కరప సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంత్రి సుభాష్

మల్లవరంలో పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ మనీష్‌దేవరాజ్ పాటిల్

జి.రాగంపేటలో బారులుదీరిన భక్తులు

అక్రమాలు బయటపడితే చర్యలు

నేటి నుంచి పిఠాపురంలో సామాజిక తనిఖీ

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులు, నిధుల చెల్లింపులపై 18వ విడత సామాజిక తనిఖీ మొదలైంది. నెలరోజులపాటు 24 పంచాయతీల పరిధిలో జరిగిన పనులను తనిఖీ చేయనున్నారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించి, అభ్యంతరాలు తీసుకుంటారు. పనుల్లో నాణ్యత, కూలీల వేతనాల చెల్లింపులపై లోతుగా విచారించనున్నారు. గురువారం నుంచి డిసెంబరు 12 వరకు మూడు బృందాలు ఈ ఆడిట్ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇప్పటికే ఈ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు, మస్తర్లు, ఇతర ధ్రువపత్రాలను ఎంపీడీవో స్వప్న, ఏపీవో నాయుడు ఆడిట్ బృందానికి అందజేశారు. డిస్ట్రిక్ రిసోర్సు పర్సన్ (డీఆర్‌పీ)ల ఆధ్వర్యంలో జరిగే ఈ ఆడిట్‌ను ఎస్ఆర్‌పీ (స్టేట్ రిసోర్సు పర్సన్) పర్యవేక్షిస్తారు. అన్ని గ్రామాల్లో తనిఖీ పూర్తయిన తరువాత పిఠాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహించి లోపాలను ఉపాధి హామీ అధికారులు, మండల అధికారుల ఆధ్వర్యంలో బయటపెడతారు. ప్రజలంతా అక్రమాలు జరిగిన, వేతనాల చెల్లింపులో ఇబ్బంది తలెత్తిన ఆడిట్ బృందానికి తెలియజేయాలని ఎంపీడీవో స్వప్న తెలిపారు.

- పంచాయతీలు: 24
- ఎప్పటి పనులు: ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025
- పనిదినాలు: 4,71,039
- చెల్లించిన వేతనాలు: రూ.12.61 కోట్లు
- మెటీరియల్ పనులు: 1192
- చెల్లింపులు: రూ.9కోట్లు

కార్యాచరణ ఇదే..

రాపర్తి, చిత్రాడ, మాధవపురంలో ఈ నెల 29న గ్రామసభ, పి.తిమ్మాపురం, మల్లాం, నవఖండ్రవాడలో డిసెంబరు 4న, వెల్దుర్తి, జల్లూరు, కందరాడలో 9న, బికొత్తూరు, ఎఫ్‌కేపాలెం, కుమారపురంలో 12న మిగిలిన గ్రామాల్లో కూడా మూడు రోజులపాటు పనులను తనిఖీ చేసి నాలుగో రోజు గ్రామసభ నిర్వహిస్తారు. డిసెంబరు 30 వరకు ఈ సామాజిక తనిఖీ జరుగుతుంది. గ్రామాల వారీగా డీఆర్‌పీలు విలేజ్ సోషల్ ఆడిట్ సభ్యులను కూడా ఎంపిక చేసుకుని తనిఖీలు చేపట్టనున్నారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోళ్ల రాంబాబు, సిబ్బంది పర్వీన్, విజయదుర్గ, చిన్ని బాలబాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. సభ నిర్వహణ, మంత్రివర్గ ప్రమాణస్వీకారం, మంత్రుల ప్రసంగం, ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు అధికారపక్షం సభ్యుల సమాధానాలతో సభ ఆద్యంతం ఆసక్తిగా నిర్వహించారు.

మృత్యుంజయుని విగ్రహావిష్కరణ

కిర్లంపూడి: భూపాలపట్నం గ్రామంలో పర్వతవర్ధిని సమేత పంచాయతన రామలింగేశ్వరస్వామివారి ఆలయ సమీపంలో ఏలేరు ప్రధాన కాలువ చెంతన మృత్యుంజయుని విగ్రహాన్ని బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన మండల తెదేపా అధ్యక్షుడు వీరంరెడ్డి కాశిబాబు, విగ్రహదాతలు దాడి బాబ్జి కుటుంబ సభ్యులు మృత్యుంజయుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆలయ ప్రధానార్చకులు ఆరాధ్యుల అచ్యుతరామసుబ్రహ్మణ్యశర్మ, శివ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

భూపాలపట్నంలో...

చట్టసభలో పాల్గొనడం.. గొప్ప అనుభూతి

మాట్లాడుతున్న విద్యార్థి సత్యవెంకట్

తొండంగి, న్యూస్‌టుడే: బెండపూడి జడ్పీ ఉన్నత పాఠశాల 'పది' విద్యార్థి పెయ్యల ఓంకార్ సత్యవెంకట్‌కు చట్టసభలో మాట్లాడే అవకాశం లభించింది. మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి ఎంపికైన సత్యవెంకట్ బుధవారం అమరావతిలో జరిగిన సభలో ఓ బిల్లు విషయమై మాట్లాడారు. ఈ బిల్లు ఆమోదం పొందితే విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ 10 - మ 1

తాగునీటి వృథాను అరికట్టారు..

స్పందనకు వందనం

సమస్య: జగ్గంపేట ఎస్సీకాలనీలో మంచినీటి చెరువుగట్టు సమీపంలో పైపులైను పగిలిపోవడంతో మూడు రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. సమస్యను పంచాయతీ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు వివరించగా వారు వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపి పైపులైను మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు. - న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం.

వంద రోజులు.. 21.74 లక్షలు 'స్త్రీ శక్తి' ప్రయాణికులు వీరు..

తుని పట్టణం, న్యూస్‌టుడే: 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకం సత్ఫలితాలనిస్తూ లక్షలాది మంది మహిళలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుస్తోంది. ఆగస్టు 15 నుంచి పథకాన్ని అమలు చేయగా 100 రోజుల్లో (ఈ నెల 22 వరకు) తుని డిపో పరిధిలో 21.74 లక్షల మంది మహిళలు ప్రయాణించారు. దీంతో రూ.8.95 కోట్లు లబ్ధి మహిళలకు చేకూరింది. తుని డిపోలో 65 బస్సులు ఉన్నాయి. కాకినాడ, రాజమహేంద్రవరం, నర్సీపట్నం ప్రాంతాలకు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ, శ్రీశైలం దూరప్రాంత సర్వీసులు ఉన్నాయి. అద్దరిపేట, కోటనందూరు, రౌతులపూడి ప్రాంతాలకు బస్సులను నడుపుతున్నారు. తెల్లవారుజామున 4 నుంచి రాత్రి 9.30 గంటల వరకు బస్సులు తిరుగుతున్నాయి. డిపో పరిధిలో 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభానికి ముందు ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 70-75 శాతం ఉండేది. పథకం అమలు తర్వాత 105 శాతానికి పైగా సరాసరిన నమోదవుతుంది. ప్రతి వంద మంది ప్రయాణికుల్లో సరాసరి 71 శాతం మహిళలే ఉంటున్నారు.

డిపో, గొల్లప్రోలు కూడలి నుంచి బస్సులు

కాకినాడ	20
రాజమహేంద్రవరం	17,
నర్సీపట్నం	6
విజయవాడ	1
అద్దరిపేట	4
కోటనందూరు మీదుగా కాకినాడ	2
కాకినాడ (తీరప్రాంతం మీదుగా)	1
కపిలేశ్వరపురం 1, బడి బస్సులు	3

తుని నుంచి ఉచిత బస్సులిలా..

పల్లెవెలుగు	40
అల్ట్రా పల్లెవెలుగు	12
బడి బస్సులు	3
ఎక్స్‌ప్రెస్	1

బస్సుల్లో అన్నవరం చేరుకున్న మహిళలు

ఇంకా 10 బస్సులు అడిగాం..

రద్దీ నేపథ్యంలో తుని డిపోకు అదనంగా 10 బస్సులు కేటాయించాలని ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలోనే బస్సులు వచ్చే అవకాశముంది. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా కిక్కిరిసి ప్రయాణం చేయకుండా సహకరించాలి. ప్రతి 15 నిమిషాలకు కాకినాడ, రాజమహేంద్రవరానికి బస్సులు నడుపుతున్నాం.

- జి.జి.వి.రమణ, డిపో మేనేజర్

నిత్యాన్నదానానికి రూ. 1,01,116 విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ. 1,01,116 విరాళాన్ని బుధవారం అందించారు. విశాఖపట్నానికి చెందిన వై.వి.ప్రభావతి ఈ విరాళాన్ని పీఆర్వో ప్రసాద్, ఏఈవో భాస్కర్‌లకు ఇచ్చారు. ఆలయ అధికారులు దాతకు సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి స్వామి ప్రసాదం అందజేశారు.

శ్రీ బ్రహ్మ విద్యాశ్రమం ప్రారంభం

తొండంగి: మండలంలోని ఎ.కొత్తపల్లి శివారు భువనేశ్వరీ సహిత విజయేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీ బ్రహ్మ విద్యాశ్రమాన్ని నిర్వాహకులు భూమానంద భారతి ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే నెహ్రూ,నాయకులు

రైతు సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నాం

రాజ్యసభ సభ్యుడు సానా సతీష్

గండేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తోందని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ అన్నారు. మురారిలో తెదేపా నాయకుడు జాస్తీ వసంత్ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు రసాయన ఎరువులు తగ్గించి, ప్రకృతి, సేంద్రియ సేద్యం వైపు అడుగులు వేయాలన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడారు. నాయకులు జ్యోతుల నవీన్, పోతుల మోహనరావు, చిట్టిబాబు, అధికారులు పాల్గొన్నారు.

గోవిందపురంలో సచివాలయం ప్రారంభం

జగ్గంపేట గ్రామీణం, శంఖవరం: గోవిందపురంలో రూ.48 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే నెహ్రూ బుధవారం ప్రారంభించారు. నాయకులు అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, సర్పంచి కమ్మిల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు మేలని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. 'రైతన్నా.. మీకోసం'లో భాగంగా గౌరంపేట, మండపం, శంఖవరం గ్రామాల్లో బృంద సభ్యులు చేపడుతున్న కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

ఆసక్తిగా బోధిస్తే మెరుగైన ఫలితాలు: డీఈవో

తుని పట్టణం: తరగతిలో పిల్లలకు ఆసక్తిగా బోధిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని డీఈవో పి.రమేష్ అన్నారు. దుర్గాడ కోనప్ప మండలంలో బుధవారం మండలంలోని ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యావ్యవస్థ, బోధన తీరు, పరీక్షల నిర్వహణ, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. డివైఈవో ప్రభాకర్ శర్మ, డిసిఈబి కార్యదర్శి వెంకట్రావు, ఎంఈవోలు గీతాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు.

తొండంగి, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు లోకల్ హాలిడే ప్రకటించారు. దీంతో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు. తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఖాళీ స్థలాలు.. భయపెడుతున్నాయ్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇళ్లు విస్తరిస్తున్నాయి. వాటి మధ్య ఖాళీ స్థలాలు భయపెడుతున్నాయి. ప్రతి గ్రామంలోనూ పరిష్కారం లేని సమస్యగా, జన సంచారానికి ముప్పుగా మారుతున్నాయి. నియోజకవర్గంలోని 64 పంచాయతీల్లోని గ్రామాల్లో ఈ సమస్య ఉంది. దట్టమైన చెట్లతో విష జంతువులకు ఆవాసాలుగా మారుతున్నాయి. యజమానులు వాటి నిర్వహణను విస్మరిస్తున్నారు. సమీప ఇళ్ల వారు డంపింగ్ యార్డుగా మార్చేస్తున్నారు. ఇలా ప్రత్తిపాడులో ఎటు చూసినా ఖాళీ ప్రదేశాలు కనిపిస్తున్నాయి. వీటిని అనువుగా చేసుకుని పలుచోట్ల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఏ నిర్మాణం జరగని ప్రదేశాలు లోతట్టుగా మారి వర్షం వస్తే నీరు ఏడాది పొడవునా నిలుస్తోంది. దీంతో దోమలు సమీప ప్రజలను ఆసుపత్రి బాట పట్టిస్తున్నాయి. నీటిని పల్లపు ప్రాంతాలకు తరలించలేని పరిస్థితి ఉంటోంది. ప్రతి గ్రామంలోనూ 10 నుంచి 20 ప్రదేశాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. వీధులు, మురుగుపారుదల సరిగా లేకపోవడానికి ఖాళీ స్థలాల్లో పరిస్థితులు తోడవుతున్నాయి. ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ ఎంపీడీవో కాశీవిశ్వనాథం వివరణ ఇచ్చారు.

ప్రత్తిపాడు: ఇళ్ల మధ్య అధ్వానంగా..

షష్ఠి వైభవం

సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయాలు కిటకిట

ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి, శంఖవరం, జగ్గంపేట గ్రామీణం, తొండంగి, కిర్లంపూడి, న్యూస్‌టుడే: సుబ్బారాయుడి షష్ఠి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ● యర్రవరంలో స్వామికి క్షీరాభిషేకం చేశారు. ● కాట్రావులపల్లిలో బాలసుబ్రహ్మణ్య స్వామి వార్షికోత్సవం నిర్వహించారు. ● కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే సత్యప్రభ, నాయకులు వెన్నా ఈశ్వరుడు, పర్వత సురేష్ స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ● రౌతులపూడి శ్రీఉమారామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి, నందనవనంలో స్వయంభూ వద్ద నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ● రాజుపాలెం, చిల్లంగి, కృష్ణవరంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేకాలు జరిగాయి.

రాచపల్లి అరుణాచలంలో

కత్తిపూడిలో స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సత్యప్రభ

సీతానగరంలో..

100 సంఘాల ఏర్పాటే లక్ష్యం: పీడీ

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలో వంద రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటే లక్ష్యంగా పని చేస్తున్నామని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు అన్నారు. రౌతులపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం త్రినాదమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల సంఘ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 51 సంఘాలున్నాయని, సంఘాల ఏర్పాటు వల్ల కలిగే ఉపయోగాలు, పొందే రాయితీలను వివరించారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దుచేయాలి

తునిలో నిరసన తెలుపుతున్న నాయకులు

తుని పట్టణం: కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు చట్టాలు కేంద్ర ప్రభుత్వం తక్షణం రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు నిరసన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట జీఎన్‌టీ రోడ్డు, ఎల్ఐసీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్మికులకు కనీసం వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ నాయకుడు నక్కెళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వై.ధనలక్ష్మి, కెఎన్‌వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చారు

ఈనాడు కథనానికి స్పందన

తొండంగి, న్యూస్‌టుడే: అన్నవరం-తొండంగి ప్రధాన రహదారిలో భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో చాలాచోట్ల రోడ్డుమార్గంపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ సమస్యపై ఈనాడులో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ర.భ శాఖ అధికారులు స్పందించి బుధవారం కూలీలతో గుంతలు పూడ్పించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

కదలని మురుగు.. కాలనీవాసుల అవస్థలు

తుని పట్టణం రామకృష్ణాకాలనీ ప్రాంతంలో ప్రధాన వీధుల్లో పక్కా కాలువలు ఉన్నా మురుగు కదలకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువలను ఆక్రమించి అనేకమంది గట్లు, మెట్లు, స్లాబులు వేయడంతో సకాలంలో శుభ్రం చేయడం కష్టంగా మారింది. దీంతో మురుగు పొంగి రోడ్లపైకి వస్తోంది. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ సలీమ్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, తుని పట్టణం

ఎందుకీ దూకుడు..?

కుర్రకారు చేసే ఆకతాయి పనులు, ప్రయాణం వారితో పాటు ఎదుటివారికి ప్రమాదమే.. రాజపూడి నుంచి జె.కొత్తూరు మార్గంలో ఒక బైక్‌పై ఐదుగురు యువకులు నిర్లక్ష్యపు ప్రయాణం ఎదురుగా వచ్చే ప్రమాదాన్ని గ్రహించడం లేదు. వాహనం నడిపే యువకుడు బైకు ట్యాంకుపై కూర్చుని నడుపుతుండడంతో అటుఇటు ఊగుతూ వెళ్లడం ఆందోళన కలిగించింది.

- న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

మిఠాయి దుకాణంలో అగ్నిప్రమాదం

జగ్గంపేట గ్రామీణం(జగ్గంపేట), న్యూస్‌టుడే: మండల కేంద్రం జగ్గంపేటలో ప్రధాన రోడ్డులో ఉన్న రాజస్థాన్ జైపూర్ స్వీట్‌స్టాల్‌లో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది సంఘటనస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఎస్సై అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా షాపులో మంటలు వ్యాపించాయన్నారు.

వ్యాన్‌ను ఢీ కొట్టిన లారీ

గండేపల్లి, న్యూస్‌టుడే: హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. వివరాలివీ.. రాజమహేంద్రవరం వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న వ్యాన్ గండేపల్లి శివారు సోమా పరిశ్రమ ఎదురుగా వచ్చేసరికి వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

ముగ్గురికి జైలు శిక్ష

శంఖవరం, న్యూస్‌టుడే: అన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష విధించినట్టు సీఐ సూరి అప్పారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి మూడు రోజుల పాటు శిక్ష విధించారన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 30 మంది ఎంపిక

తుని, న్యూస్‌టుడే: శ్రీప్రకాష్ అనుబంధ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ హైదరాబాద్ వారి ప్రాంగణ నియామకాలు బుధవారం జరిగాయి. దీనిలో కాకినాడ, విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి వివిధ కళాశాలలకు చెందిన 100 మందికిపైగా అభ్యర్థులు, విద్యార్థులు హాజరయ్యారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో రాత పరీక్ష, హెచ్ఆర్ రౌండ్లు జరిగాయి. సంస్థలోని వివిధ విభాగాల్లో పనిచేయడానికి 30 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎంపికైన వారిని విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్‌ప్రకాష్, హెటిరో హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ రాజు తదితరులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులు

సర్వోన్నతమైనది రాజ్యాంగం

ప్రత్తిపాడు, తుని గ్రామీణం, తుని, రౌతులపూడి, ఏలేశ్వరం, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడు రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకోవాలని ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ స్పష్టం చేశారు. కోర్టులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీఠికను అందరిచేత చదివించి ప్రతిజ్ఞ చేయించారు. ● వి.కొత్తూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాజ్యాంగ విశిష్టతను వివరించారు. కస్తుర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ● ఏలేశ్వరం గురుకులంలో ప్రిన్సిపల్ కె.చంద్రశారద ఆధ్వర్యంలో బాలికలకు పలు పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపల్ సునీత, ఎన్ఎస్ఎస్ పీవో ప్రగడ ప్రయోగమూర్తి పాల్గొన్నారు. ● ప్రతి పౌరునికి రాజ్యాంగంపై అవగాహన ఉండాలని జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాలరాజు అన్నారు. వివేకానందలో అంబేడ్కర్ చిత్రపటానికి ఒమ్మి రఘురామ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ● తుని పట్టణంలోని గొల్లప్రోలు సెంటర్, జీఎన్‌టీరోడ్డు తదితర ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళి అర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

కస్తుర్బాగాంధీ పాఠశాలలో వేడుకలు

ప్రత్తిపాడు: సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్జి గోపీనాథ్

రాయితీ పెరిగింది.. సాగు విస్తీర్ణం పెంచండి

రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

సాగులో పెట్టుబడులు పెరగడం, పంట పండిన తరవాత సరైన ధర రాకపోవడం.. దీంతో కూరగాయ పంటలు పండించే రైతులు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారు. మరోవైపు మార్కెట్‌లో వినియోగదారులు కూరగాయల ధరలు చూసి బేజారెత్తుతున్నారు. ఈ పరిస్థితుల్లో పంటల విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం గతంలో కంటే రాయితీలు పెంచింది. వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల కూరగాయల సాగు చేసేలా అన్నదాతలను ప్రోత్సహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

కొలిమేరులో పందిరి సాగును పరిశీలిస్తున్న హెచ్‌వో సునీత

నియోజకవర్గంలో 300 పైగా ఎకరాల్లో..

తుని, తొండంగి, కోటనందూరు మండలాల పరిధిలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో వివిధ రకాల కూరగాయలను పండిస్తున్నారు. ప్రధానంగా బెండ, టమాట, వంగ, బీర, కాకర, ఆకుకూరలు, గుమ్మడి, కాలీఫ్లవర్, క్యాబేజీ తదితర రకాల పంటలను సాగు చేస్తున్నారు. వీటికి సంబంధించిన విత్తనాలను 50 శాతం రాయితీపై రైతులకు అందించడంతోపాటు పంట నుంచి ఉత్పత్తులు సాధించేవరకు సూచనలు సలహాలు అందిస్తు ఉద్యానశాఖ అధికారులు అండగా నిలుస్తున్నారు.

పెంచిన రాయితీలివీ..

కూరగాయ పంటల్లో పందిరి సాగుకు సంబంధించిన పాదురకం కూరగాయ పంటలు కాకర, బీర, దొండ, అనప, పొట్లకాయ, ఆగాకర, తదితర రకాల సాగు చేసే రైతులకు గతంలో హెక్టారుకు రూ.20 వేలు రాయితీ అందించగా నేడు కూటమి ప్రభుత్వం దాన్ని రూ.24 వేలకు పెంచారు. దీంతో కొలిమేరు, నందిఒంపు, అటికివానిపాలెం, డి.పోలవరం, సుబద్రయ్యమ్మపేట, బొద్దవరం, కోటనందూరు తదితర గ్రామాల పరిధిలో పందిరిసాగు విస్తీర్ణం గతంలో కంటే 40 శాతం పెరగడం విశేషం. ఏడాది పొడవునా దిగుబడి వచ్చే కూరగాయల సాగు విస్తీర్ణం పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారిణి సుజాత తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: విద్య, వైద్య రంగాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపునకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. జె.అన్నవరంలో రూ. రెండు కోట్లతో పీహెచ్‌సీ నిర్మాణ పనుల శిలాఫలకాన్ని బుధవారం సర్పంచి కల్యాణితో కలిసి ఆయన ఆవిష్కరించారు. మారుమూల గ్రామం జె.అన్నవరంలో వైద్య సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ అన్నారు. నాయకులు జ్యోతుల పెదబాబు, మందపాటి అలార్కరాజు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎంపీపీ బుజ్జి, నాయకులు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

తొండంగి, న్యూస్‌టుడే: హైవేపై జరిగిన ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలివీ.. నక్కపల్లి మండలానికి చెందిన దంపతులు బాబ్జి, మంగ ద్విచక్ర వాహనంపై బుధవారం శంఖవరం మండలం కొంతంగి వెళ్లి తిరుగు ప్రయాణంలో స్వగ్రామం వెళ్తుండగా బెండపూడి వద్ద జాతీయ రహదారిపైకి వచ్చే సమయంలో కత్తిపూడి నుంచి తుని వైపు వెళ్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది, ఈ ఘటనలో బాబ్జికి ఎలాంటి గాయాలు కాలేదు. ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న మంగ కాలికి గాయమైనట్లు తెలిపారు. వైద్యం కోసం హైవే అంబులెన్సులో కాకినాడ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈఘటనపై ఎలాంటి సమాచారం లేదని, ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

(c) eenadu

దారిదోపిడీ

ఈనాడు, కర్నూలు: కర్నూలు నగర శివారులో గత నెల 16వ తేదీన నిర్వహించిన ప్రధాని సభకు వెచ్చించిన నిధుల్లో భారీగా దోపిడీ జరిగినట్లు తెలుస్తోంది. 450 ఎకరాల్లో సభ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చేశారు. అవసరం లేకపోయినా రోడ్లు వేశారు. వాటిలో ఎక్కడా నాణ్యత పాటించలేదు. ఆర్‌అండ్‌బీ అధికారులే రూ.18.17కోట్లు వెచ్చించారు.

రోడ్డు	పొడవు (కి.మీ)
నాలుగు	2.358
రెండు	2.349
రెండు (వెట్‌మిక్స్)	3.701
ఒక వరుస (వెట్‌మిక్స్)	5.655

కుంగిన మార్గం

- జాతీయ రహదారి నుంచి సభా వేదిక సమీపం వరకు నిర్మించిన నాలుగు వరుసల రహదారి కుంగింది. రహదారుల నిర్మాణంతో 'మార్గం' సుగమం అవుతుందని భావించారు.. నెల్లాళ్లకే వేసిన 'యాయిని' స్థానికులు పేర్కొంటున్నారు.
- కొన్నిచోట్ల డివైడర్లు పోసి వదిలేశారు. కింద వెట్‌మిక్స్ పోయకుండా వదం, తారు పోసి రోడ్డు రోలర్‌తో తొక్కించకపోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.
- లేఅవుట్‌కు చెందిన కొందరితో కుమ్మక్కై కొన్నిచోట్ల మాత్రం మంచిగా రహదారులు నిర్మించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- పదుల సంఖ్యలో విద్యుత్తు స్తంభాలను వదిలేశారు.

తరలిపోతున్న వెట్‌మిక్స్

రహదారుల నిర్మాణానికి వినియోగించిన వెట్‌మిక్స్ తవ్వేస్తున్నారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ పరిమాణం ధర రూ.3వేల వరకు పలుకుతున్నట్లు సమాచారం. నన్నూరు టోల్‌గేటు సమీపంలో ఉన్న కొన్ని వెట్‌మిక్స్ రహదారులను తవ్వేసి కంకర మొత్తాన్ని వస్తువైనే కుప్పలుగా పోశారు.

మొక్కలు మాయం...

ఏపుగా పెరిగిన మొక్కలను తీసుకొచ్చి వందలాది మంది సిబ్బందితో నాటించారు. ఆయా మొక్కల్లో ప్రస్తుతం పదిశాతం మొక్కలు కూడా అక్కడ లేవు.

రాళ్లు దాటితేనే.. రాఘవుడి దర్శనం

మంత్రాలయం-నాగలదిన్నె మధ్య రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా మారాయి. రెండు చోట్ల వంతెనలు నిర్మించకుండా వదిలేశారు. ఈ రహదారి పైనుంచే మంత్రాలయానికొచ్చే భక్తులు కర్ణాటక, తెలంగాణలోని గద్వాలకు వెళ్తుంటారు. నిత్యం వెయ్యి వరకు వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. వంకలో బండరాళ్లు పేర్చి వదిలేశారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణ, ఎమ్మిగనూరు

చేసేదంత మొక్కుబడి వైద్యం

పంటి నొప్పితో బాధపడుతూ కోడుమూరుకు చెందిన వెంకటేష్ స్థానిక సీహెచ్‌సీకి వెళ్లారు. అక్కడ సేవలందించే వారు లేకపోవడంతో కర్నూలు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు. ఎక్స్‌రే తీసి పన్ను తొలగించినందుకు రూ.1,200 తీసుకున్నారు. మరోటి దెబ్బతిందని.. దానికి రూట్ కెనాల్ చేయించుకో రూ.3 వేలు ఖర్చవుతుందన్నారు.

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'చేసే'దంత మొక్కుబడి వైద్యం. చాలాచోట్ల డెంటల్ వైద్యం లేదు. పళ్లవంటి సమస్యలు, సిమెంట్ వేయడం, స్కేలింగ్ లాంటి సేవలు అందించాల్సి ఉన్నా రకరకాల కారణాలు చెప్పి బాధితులను వెనక్కి పంపిస్తున్నారు. దీనికితోడు డా.ఎన్టీఆర్ వైద్యసేవల కింద పంటి వైద్యం లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల, ఆదోని వైద్యం

ప్రాథమికస్థాయిలో వదిలేశారు

- సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సీహెచ్‌సీ) ఉంటున్న దంత వైద్యులు వారంలో మూడు రోజులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీ) వెళ్లి సేవలందించాలని ఉత్తర్వులున్నాయి. అక్కడ యంత్రాలు లేకపోవడం సాకుగా చూపి వెళ్లడం లేదు.
- సీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యులు మూడు రోజులు పీహెచ్‌సీల్లో ప్రాథమిక విధులు, కార్యక్రమాలకు, పాఠశాల స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవ్వాలి. ఇవి సరిగా కొనసాగడం లేదు.
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందించాలి.

ఒప్పంద ప్రాతిపదికన దంత వైద్యులను నియమించుకోవాలని ఉత్తర్వులు ఉన్నాయి. ఇందుకు కేంద్రమే నిధులు అందిస్తున్నా అదనపు సిబ్బందిని నియమించడం లేదు. ఉన్నవారినే అటూఇటూ తిప్పుతున్నారు.

ఆదోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో మరమ్మతులకు గురైన డెంటల్ ఛైర్

సర్వజన.. మెరుగైన సేవలు కలేనా

- కర్నూలు సర్వజన వైద్యశాలలోని దంతవైద్య విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్, ముగ్గురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.
- ఓపీకి నిత్యం 40 మంది వరకు వస్తారు. నెలకు సగటున 1,200 మందికిపైగా వస్తున్నారు. ఇక్కడ పుచ్చిన పళ్లను తొలగించడం.. ఇన్‌ఫెక్షన్ వస్తే మందులివ్వడం.. దెబ్బతిన్న పంటికి సిమెంట్ పెట్టడం వరకే పరిమితమవుతున్నారు.
- రూట్ కెనాల్, పళ్ల కట్టడం, పంటికి సంబంధించిన శస్త్రచికిత్సలు చేయడం లేదు. ఇక్కడ ఎక్స్‌రే మాత్రమే ఉంది. ప్రత్యేకంగా ల్యాబ్ లేకపోవడంతో వైద్యులున్నా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించలేని పరిస్థితి.

సీహెచ్‌సీలు నామమాత్రమే

- ఉమ్మడి జిల్లాలో 18 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. అక్కడ దంత వైద్యులున్నా.. పరికరాల కొరత వేధిస్తోంది. రోగిని పరీక్షించాలన్నా ఎక్స్‌రే ప్రధానం. చాలాచోట్ల డెంటల్ ఎక్స్‌రే యంత్రం, సహాయకులు లేక సేవలు అందడం లేదు. పంటి సమస్యలతో వచ్చిన వారికి మందులు రాసిచ్చి సర్వజన వైద్యశాలకు పంపిస్తున్నారు.
- రూట్ కెనాల్ వంటి సేవలు అందించాలంటే పది రకాల వైద్య పరికరాలు కావాలి. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపితే సగమే వస్తున్నాయి. మిగిలిన వాటికి టెండర్ పిలవాలంటే మూడు నెలలు పడుతోంది. పూర్తి సామగ్రి వచ్చే లోపు మొదట్లో వచ్చిన వైద్య సామగ్రి గడువు తీరిపోతుంది.
- కొత్తగా పళ్లు బిగించడానికి జిల్లా వ్యాప్తంగా ఒక ఏజెన్సీ మాట్లాడుకుని తెప్పించుకొనే వెసులుబాటు ఉంది. ఎవరూ పట్టించుకోవడం లేదు.

భక్తులకు బురిడీ

■ నకిలీ వెబ్‌సైట్లతో మోసాలు

సైబర్‌నేరగాళ్లు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు సృష్టిస్తున్నారు. శ్రీశైల మల్లన్న క్షేత్రానికి వేలాది మంది భక్తులొస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు వసతి, దర్శనం టికెట్ల కోసం ఆన్‌లైన్‌పైనే ఆధారపడుతుంటారు. దీంతో దేవస్థానాల పేర్లు పోలిన వెబ్‌సైట్లు రూపొందించి బురిడీ కొట్టిస్తున్నారు. పర్యాటక శాఖ హరిత రిసార్ట్‌ను హోటల్ పేరుతో పర్యాటకులను మోసగించిన వ్యవహారం రెండు రోజుల కిందట వెలుగులోకి వచ్చింది. శ్రీశైల దేవస్థానానికి చెందిన మల్లికార్జునసదన్, గంగాసదన్ పేరుతో వసతి గదులు కల్పిస్తామని నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి డబ్బులు దండుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే..

- శ్రీశైలానికి వచ్చే భక్తులు గర్భాలయ, సామూహిక అభిషేకాలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తారు.
- స్పర్శ దర్శనం కోసం ఎక్కువగా తాపత్రయ పడుతుంటారు. శ్రీభ్రమరాంబాదేవికి కుంకుమార్చన పూజలు చేసేందుకు ప్రాధాన్యమిస్తారు.
- సంఖ్య పెరగడంతో తితిదే తరహాలోనే ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లను శ్రీశైలం దేవస్థానం భక్తులకు జారీ చేస్తోంది.
- శ్రీశైల దేవస్థానం ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in ద్వారా అభిషేకాలు, కుంకుమార్చన, స్పర్శ దర్శనాలేకాక హోమాలు, కల్యాణాలు, ఇతర ఆర్జిత సేవలన్నీ కలిపి రోజుకు 4,700 టికెట్లు అందుబాటులో ఉంచుతోంది. గదులు బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది. అధికారిక వెబ్‌సైట్లను వినియోగించుకోవాలని ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

ప్రతిభ ప్రత్యేకం.. పట్టుదల అమోఘం

ప్రత్యేక అవసరాల (సీడబ్ల్యూఎస్ఎన్) బాలల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు బుధవారం జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. జాతీయస్థాయి పారా ఒలింపిక్స్‌లో పాల్గొనే వారి ఎంపిక కోసం ఏపీ సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా క్రీడా మైదానంలో జరిగిన ఈ పోటీలను డీఈవో శామ్యూల్‌పాల్ జెండా ఊపి ప్రారంభించారు. అండర్-17 నుంచి 20 ఏళ్లలోపు విభాగాల వారికి వివిధ పోటీలు నిర్వహించారు. ప్రత్యేక ప్రతిభావంతులైన పలువురు విద్యార్థులు పట్టుదలతో పోటీపడి విజేతలుగా నిలిచారు.
– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

కౌలుకోలేని దెబ్బ

అప్పే మిగిలింది

–శరణబసవ, కౌలు రైతు, హాల్వీ గ్రామం

గ్రామంలో 4 ఎకరాల పొలాన్ని రూ.45వేలకు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశా. రూ.లక్ష పెట్టుబడి పెట్టా. అధిక వర్షాల వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గింది. అధికారులు ఎలాంటి కార్డు ఇవ్వలేదు. పత్తి అమ్మినా అంత వచ్చే పరిస్థితి లేదు. అప్పు మిగిలింది.
– న్యూస్‌టుడే, కౌతాళం

సీసీఆర్ కార్డులు	కర్నూలు	నంద్యాల
ఇవ్వాల్సినవి	25 వేలు	30 వేలు
ఇచ్చినవి	24,769	16,389

ఉమ్మడి కర్నూలు జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 99 ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. నంద్యాల జిల్లా పరిధిలో కేవలం రెండు సంఘాలు మాత్రమే 12 మంది కౌలుదారులకు రూ.5.50 లక్షల పంట రుణాలివ్వగా కర్నూలు జిల్లాలో ఏ ఒక్క ప్రాథమిక సహకార సంఘం కూడా అందించలేదు. బ్యాంకులు కౌలుదారులకు వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వడం లేదు. బ్యాంకుల్లో రుణాలు అందకపోవడంతో బయట అప్పులు చేసి పెట్టుబడి పెడుతున్నారు. పెట్టుబడి సాయం అందక నిరీక్షించాల్సి వస్తోంది. గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు పడుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం, నంద్యాల పట్టణం

ఈ-పంట నమోదు అంతంతే..

సీసీఆర్‌సీ కార్డులున్న రైతులు గడువులోగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాలిచ్చారు. కానీ అధికారులు అందరి వివరాలు నమోదు చేయలేదు. జిల్లాలో 11,801 మందికి సంబంధించి 25,802 ఎకరాలు నమోదు చేశారు.

పెట్టుబడి సాయమేదీ?

అన్నదాత సుఖీభవ రెండో విడతలో భాగంగా కౌలు రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఉమ్మడి జిల్లాలో 41,158 మందికి సీసీఆర్‌సీ కార్డులిచ్చారు. వీరిలో ఎంతమందికి పెట్టుబడి సాయం అందిస్తారన్నదానిపై స్పష్టత కరవైంది.

కార్డులిచ్చి.. చేతులు దులిపేసుకుని

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతేడాది 50 వేల మందికిపైగా సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ) ఇచ్చారు. కౌలుదారులకు బ్యాంకులు వ్యక్తిగతంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.1.60 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్ణయించారు. కానీ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.
- 20245-25లో ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి రూ.150 కోట్ల మేర రుణాలివ్వాలని లక్ష్యం నిర్దేశించగా కనీసం రూ.4 కోట్లు కూడా బ్యాంకులు ఇవ్వలేదన్న విమర్శలున్నాయి.
- 2025-26లో ఉమ్మడి జిల్లాలో రూ.150 కోట్ల మేర రుణాలివ్వాలని నిర్దేశించగా 350 మందికి కూడా రూ.3 కోట్లు కూడా ఇవ్వలేదు.

సుంకేసులకు గండం

● నిత్యం 300-400 క్యూసెక్కుల నీరు వృథా

రాయలసీమ తాగు, సాగునీటి అవసరాలు తీర్చడంలో కీలకమైన సుంకేసుల జలాశయం గేట్ల లీకేజీలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం 300- 400 క్యూసెక్కుల మేర వృథా అవుతోంది. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం జలాశయాల నిర్వహణకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. దెబ్బతిన్న గేట్ల ఇనుప తాళ్లు, రబ్బరు సీళ్లను మార్చలేకపోయారు. గ్రీజు పూసేందుకు కూడా కాసుల కొరత వేధించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా లీకేజీలను అరికట్టేందుకు ఇంజినీర్లు చర్యలు చేపట్టారు.
– న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి

సుంకేసుల బ్యారేజీ 11వ గేటు నుంచి భారీగా నీటి వృథా

ఆగమేఘాలపై పనులు

- గేట్ల లీకేజీలను అరికట్టకపోతే 3 నెలల్లో సుంకేసుల జలాశయం ఖాళీ అయ్యే ప్రమాదముందని నీటి పారుదల శాఖ అధికారులు గుర్తించారు. ఆగమేఘాల మీద మరమ్మతులు ప్రారంభించారు. 9 గేట్ల నుంచి నిత్యం 400 క్యూసెక్కుల వరకు నీరు వృథాగా పోతున్నట్లు తేల్చారు. ప్రస్తుతం సుంకేసులకు 3,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండటంతో లీకేజీల ద్వారా నీరుపోతున్నా జలాశయంలో 1.230 టీఎంసీల నిల్వ కొనసాగుతోంది.
- కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంలో ఈ జలాశయం కీలకపాత్ర పోషిస్తోంది. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టారు.

రూ.65 లక్షలతో..

- సుంకేసుల ఆనకట్టకు 30 గేట్లు ఏర్పాటు చేశారు. దాదాపు అన్నింటినుంచి నీరు లీకవుతోంది. 1, 11, 13, 14, 16, 18, 19, 26, 28 గేట్ల నుంచి భారీగా వృథా అవుతోంది. అన్ని గేట్లకు పూర్తిస్థాయిలో రబ్బర్ సీళ్లు అమర్చి ఆధునికీకరించేందుకు రూ.65 లక్షల ఎస్‌డీఎంఎఫ్ నిధులు వెచ్చిస్తున్నారు.
- తుంగభద్ర నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో స్టాప్‌లాగ్‌లు ఏర్పాటు చేసుకుని, గేట్లకు మరమ్మతులు ప్రారంభించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేసి లీకేజీలను అరికడతామని కేసీ కాలువ ఈఈ ప్రతాప్ తెలిపారు.

గెలుపుతరం

భావితరం ఆటలకు దూరం అవుతోంది.. ఆసక్తి ఉన్నోళ్లు పదో తరగతి వరకు ఆడి తర్వాత విశ్రమిస్తున్నారు.. కొందరు మాత్రం కళాశాలకు వెళ్లినా ఆటను వదలడం లేదు. వారే కర్నూలుకు చెందిన క్రీడాకారులు. ఓవైపు కష్టపడి చదువుకుంటూనే క్రీడలపై దృష్టి సారించారు. వచ్చే ఏడాది జనవరిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవడమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు క్రీడలు

వెంకటేశ్వరి.. పరుగులో రాణించి

కర్నూలు చెన్నమ్మ సర్కిల్‌కు చెందిన డి.వెంకటేశ్వరి ఇంజినీరింగ్ చదువుతోంది. అథ్లెటిక్స్‌లో రాణించాలన్న లక్ష్యంతో రెండేళ్లుగా డీఎస్ఏ శిక్షకుడు కాశీరావు పర్యవేక్షణలో శిక్షణ పొందుతోంది. 2023 సెప్టెంబరులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 10 కి.మీ. పరుగులో కాంస్య పతకం సాధించింది. గతేడాది డిసెంబరులో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ సీనియర్ అథ్లెటిక్స్, మోడరన్ పెంటాథ్లాన్ పోటీల్లో బంగారు పతకాలు గెలుచుకుంది. ఈ ఏడాది జనవరిలో తణుకులో జరిగిన 59వ క్రాస్‌కంట్రీ పోటీల్లో 10 కి.మీ. పరుగులో మూడో స్థానంలో నిలిచింది. వచ్చే ఏడాది జనవరిలో దేహ్రాదూన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పతకం సాధించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు వెంకటేశ్వరి తెలిపింది.

విజయాల భరత్

కల్లూరు అయ్యప్పనగర్‌కు చెందిన వెంకటభరత్ ఇంజినీరింగ్ విద్యనభ్యసిస్తున్నారు. 2023 సెప్టెంబరులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ 10 కి.మీ. పరుగులో వెండి పతకం సాధించారు. అదే ఏడాది అక్టోబరులో వరంగల్‌లో జరిగిన సౌత్ ఇండియా రేస్ వాక్ పోటీల్లో 10 కి.మీ. విభాగంలో ఆరో స్థానంలో నిలిచారు. గతేడాది డిసెంబరులో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథ్లాన్ లేజర్ రన్ పోటీల్లో కాంస్య పతకం అందుకున్నారు. వచ్చే జనవరిలో దేహ్రాదూన్‌లో జరిగే జాతీయస్థాయి లేజర్ రన్ పోటీల్లో ఏపీ తరఫున హాజరుకానున్నారు. పోటీల్లో ప్రతిభ చూపడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వెంకటభరత్ పేర్కొన్నారు.

శ్రీశైలంలో షష్ఠి మహోత్సవం

శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం షష్ఠి మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)కి అభిషేకం, పుష్పార్చనలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూర్ణాహుతి జరిపించారు. ప్రతి మంగళవారం, కృత్తికా, షష్ఠి రోజుల్లో విశేష పూజలు జరుగుతాయని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు విశేషంగా దర్శించుకున్నారు.
– న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

పాస్‌పోర్టు కావాలా.. తపాలాలో పొందొచ్చు

ఉన్నత విద్య, ఉపాధి, పర్యాటక ప్రాంతాల సందర్శనకు విదేశాలకు వెళ్తుంటారు. ఇందుకు పాస్‌పోర్టు తప్పనిసరి. తపాలా కార్యాలయంలోనూ దీన్ని పొందే అవకాశం ఉంది. కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల్లోని ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఈ సౌకర్యం ఉంది.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

దరఖాస్తు ఇలా

- పాస్‌పోర్ట్‌ఇండియా.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబరుతో రిజిస్టర్ చేసుకొని పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. లాగిన్‌ై దరఖాస్తు నింపాలి.
- వ్యక్తిగత సమాచారం, చిరునామా వంటి వివరాలు నమోదు చేయాలి.
- నమోదు పూర్తయ్యాక ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఊరు, కేంద్రాన్ని సెలెక్ట్ చేసుకుంటే ఏ తేదీ, ఎన్ని గంటలకు రావాలో సూచిస్తారు.

రుసుము

కొత్త పాస్‌పోర్టుకు పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.1,000 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. స్లాట్‌లో బుక్ చేసుకున్న తపాలా కార్యాలయానికి కేటాయించిన తేదీలో వెళ్లాలి.

12 రకాల పత్రాల్లో ఏదో ఒకటి

చిరునామా, పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి, దరఖాస్తు ఫీజు చెల్లించిన పత్రం ప్రింట్, చిరునామా, పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం అసలు, నకలు తీసుకెళ్లాలి.

నేరుగా ఇంటికే పంపిస్తారు

అసలు పత్రాలు చూసి ఒక సీరియల్ నంబరు ఇస్తారు. ఫొటో, వేలిముద్రలు సేకరిస్తారు. దరఖాస్తు పరిశీలించి ఒక పత్రం ఇస్తారు. చరవాణికి నంబరు వస్తుంది. దానితో స్టేటస్ తెలుసుకోవచ్చు. చివరగా పోలీసు విచారణ ఉంటుంది. ఏమైనా కేసులు ఉన్నాయో విచారిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే పోలీసులు నివేదికను పైఅధికారులకు పంపిస్తారు. ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్టు తపాలాలో వస్తుంది.

విద్యార్థికి శుద్ధజలం

సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు శుద్ధజలం అందించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పోస్టు మెట్రిక్ 19, ప్రీ మెట్రిక్ వసతి గృహాలు 54 వరకు ఉన్నాయి. ఆయా వసతి గృహాల్లో 13,117 మంది చదువుకుంటున్నారు. చాలా చోట్ల మంచినీటి సౌకర్యం లేదు.. బోర్లు ఉన్నా ఉప్పు నీరు వస్తోంది.. కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం 'పీఎం అజయ్' కింద ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తొలి విడత ఉమ్మడి జిల్లాలో 21 ఏర్పాటు చేయనున్నారు. 120 లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ట్యాంకులూ బిగిస్తారు. ఇందుకు ఒక్కోదానికి రూ.1.5 లక్షలు వెచ్చించనున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కోచోట ఒకటి నుంచి మూడు వరకు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కొన్ని వసతి గృహాల్లో యంత్రాలు బిగించారు.
– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

డోన్ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆర్వో ప్లాంటును అమర్చుతున్న టెక్నీషియన్లు



ఖాతాకు చేరని ఖనిజ నిధి

ఉమ్మడి జిల్లాలో గనులు, క్వారీల సీనరేజీ రుసుము ప్రభుత్వ ఖాతాకు చేరడం లేదు. నంద్యాల జిల్లాలో 250, కర్నూలులో 150 వరకు లీజులున్నాయి. వీటి నుంచి పన్ను వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. ఆగస్టులో ఒప్పందం కుదరగా గత రెండు నెలలుగా వసూళ్లు ప్రారంభించింది. నిబంధనల మేరకు సీనరేజీ ఛార్జీల్లో 30 శాతం డీఎంఎఫ్‌గా చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని గనుల శాఖ కార్యాలయానికి నేరుగా పంపాల్సి ఉండగా.. గుత్తేదారు సంస్థ జమ చేయడం లేదు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

బనగానపల్లి వద్ద ఏర్పాటుచేసిన ప్రైవేటు చెక్‌పోస్టు కేంద్రం

- డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లి డివిజన్ పరిధిలోని బనగానపల్లి, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల, పాణ్యం, గడివేముల, ఆళ్లగడ్డ, మహానంది, కృష్ణగిరి, ఓర్వకల్లు, వెల్దుర్తి, దేవనకొండ, సి.బెళగల్, గూడూరు మండలాల్లో గనులు, క్వారీలు ఉన్నాయి.

గుత్తేదారు సంస్థ నిర్లక్ష్యం

- ఒప్పందం ప్రకారం గుత్తేదారు సంస్థ ప్రతి నెలా రూ.14 కోట్లను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇందులో రూ.10.50 కోట్ల రుసుము, రూ.3 కోట్లు డీఎంఎఫ్ (జిల్లా మైనింగ్ ఫండ్), రూ.50 లక్షల వరకు ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంది.
- డీఎంఎఫ్ కింద ఉమ్మడి జిల్లాకు ప్రతి నెలా వసూలయ్యే రూ.3 కోట్లలో అధిక భాగం నంద్యాల జిల్లా నుంచే వస్తోంది. ప్రభుత్వ ఖాతాకు ప్రతి నెలా తప్పనిసరిగా డీఎంఎఫ్ జమ కావాల్సి ఉంది. ఒప్పందం చేసుకుని రెండు నెలలు దాటినా ఈ నిధులు జమవడం లేదు.

పల్లె ప్రగతిపై ప్రభావం

- నంద్యాల జిల్లాలో 19 సిమెంట్ గ్రేడ్ మైనింగ్ లీజులు, 66 నాపరాయి లీజులు, ఆరు రోడ్ మెటల్ క్వారీ లీజులు ఉన్నాయి. ఒక్క బనగానపల్లి డివిజన్ కార్యాలయ పరిధిలోనే పెద్ద తరహా ఖనిజాలకు సంబంధించిన 82 మైనింగ్ లీజులు, చిన్న తరహా ఖనిజాలకు సంబంధించిన 199 క్వారీ లీజులున్నాయి.
- ఏటా డీఎంఎఫ్ రూపంలో లభించే రూ.36 కోట్లను గనుల ప్రభావిత గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మౌలిక వసతుల కల్పనకు వెచ్చించాల్సి ఉంది.
- బనగానపల్లి నియోజకవర్గంలోని పలుకూరు, రామకృష్ణాపురం, చెర్వుపల్లి, బీరవోలు, రామతీర్థం, అవుకు మండలం రామాపురం, చెర్లోపల్లి, కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె, బెలుం తదితర గ్రామాల నుంచి గతంలో పెద్ద ఎత్తున డీఎంఎఫ్ ఖాతాల్లో నిధులు జమయ్యేవి. ప్రస్తుతం ప్రైవేటు ఏజెన్సీకి వసూళ్ల బాధ్యత అప్పగించడంతో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.



(c) eenadu

రోడ్డు అధ్వానం.. ప్రయాణం నరకం

వెల్దుర్తి- కోడుమూరు మండలాల మధ్య 30 కి.మీ. రహదారి పూర్తిగా దెబ్బతింది. రహదారి పొడవునా గుంతలు పడ్డాయి. రాళ్లు లేచి అధ్వానంగా మారింది. పొలాల్లోకి వెళ్లే మట్టిదారిని తలపిస్తోంది. రహదారి నిర్మించే పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా కనీసం విస్తరణ పనులు పూర్తికాలేదు. వెల్దుర్తి రైల్వే స్టేషన్ నుంచి సరకు రవాణా వాహనాలు ఈ దారిలో ఎక్కువగా వెళ్తుంటాయి. గతంలో ఈ దారిలో బస్సులు, ఆటో సర్వీసులు ఎక్కువగానే ఉన్నా దెబ్బతిన్న దారితో ప్రస్తుతం రాకపోకలు తగ్గిపోయాయి. పనులు పూర్తిచేయాలని వాహనదారులు కోరుతున్నారు. –ఈనాడు, కర్నూలు.

పరిశ్రమ ఎదుట పత్తిగాపులు

ఆదోని పట్టణంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలకు వెళ్తున్న పత్తి రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండక తప్పడం లేదు. స్లాట్ బుకింగ్ చేసుకొని వేకువ జామున గడపదాటిన రైతు ఎప్పుడో చీకటి పడ్డాక తిరిగి ఇల్లు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. ఆదోని పట్టణంలో ఆరు సీసీఐ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. రోజుకు అన్ని కేంద్రాల్లో 7,800 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలి. శివారు ప్రాంతాల్లోని కేంద్రాల్లో కొనుగోలు ఆలస్యం కారణంగా, రైతులకు ఆకలి దప్పుల బాధలు తప్పడం లేదు. కొందరు రహదారిపైనే సేదతీరుతున్నారు. సీసీఐ అధికారులతో రైతుల ఇబ్బందులు ప్రస్తావించగా.. స్థలభావం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతున్నాయని, రైతులను త్వరగా పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. – న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

పాములశాల.. పాఠాలు వినేదెలా?

కర్నూలు నగరంలోని పాత కంట్రోల్ రూం సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉర్దూ ఉన్నత పాఠశాలలో పాముల సంచారం విద్యార్థినులు, ఉపాధ్యాయులను భయపెడుతోంది. ఆదివారం రెండు పాములను గుర్తించిన పిల్లలు తీవ్ర భయ భ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అక్కడికి చేరుకున్నారు. పాములు పట్టే వారిని పిలిపించారు. వారొచ్చి పాములను పట్టుకుని ఊరి బయటికి తీసుకెళ్లి వదిలేశారు. గత శుక్రవారం కూడా ఓ జెర్రిపోతును పట్టుకున్నారు. రెండు నెలల కిందట ఇదే పాఠశాలలో ఓ పాము విద్యార్థిని పుస్తకాల సంచిలోకి ప్రవేశించిన విషయం తెలిసింది. పాములకు భయపడి కింద ఉన్న తరగతి గదులను ఖాళీ చేసి పైఅంతస్తులో తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు విద్య

ఉపాయమే.. ఉపాధి..

కర్నూలు నగరం సి-క్యాంపునకు చెందిన మద్దిలేటి చక్కటి ఉపాయంతో ఉపాధి పొందుతున్నాడు. రూ.30 వేలతో నాలుగు చక్రాల చిన్న ట్రాలీని తయారు చేయించుకున్నాడు. దీన్ని ద్విచక్రవాహనానికి అమర్చాడు. ఊళ్లన్నీ తిరుగుతూ ఉల్లిపాయలు అమ్ముకుంటున్నాడు. ఇలా చిన్నపాటి ఆలోనతో ఉపాధి పొందుతున్నాడు. ఇలా ట్రాలీతో ఉల్లిపాయలను అమ్ముతూ నంద్యాల రోడ్డులో కనిపించాడు. – ఈనాడు, కర్నూలు

కర్నూలులో క్రీడల అభివృద్ధికి సహకరించాలి

కేంద్ర క్రీడాశాఖ మంత్రితో చర్చిస్తున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలులో క్రీడల అభివృద్ధికి రూ. 45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. దిల్లీలో బుధవారం ఆయన కేంద్ర మంత్రిని కలిసి చర్చించారు. కర్నూలులో క్రీడా నైపుణ్య హబ్‌గా మార్చేందుకు కల్పించాల్సిన మౌలిక వసతుల గురించి వివరించారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, స్క్వాష్ కోర్టు, అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్ కోర్టు అవసరమని విన్నవించినట్లు తెలిపారు.

నిధులు విడుదల చేయాలని వినతి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ బుధవారం దిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ టమాట వాల్యూ చైన్ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టాలని కోరారు.

నవీన విద్యకు నవోదయ దారి!

◆ డిసెంబరు 13న ప్రవేశపరీక్ష

◆ మెలకువలు పాటిస్తే సీటు సొంతం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విలువలతో కూడిన విద్య, నైపుణ్యాల పెంపు, దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలకు పెట్టింది పేరు జవహర్ నవోదయ విద్యాలయం. ఇటీవల ఆరోతరగతి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలకాగా 6,469 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారంలోని జేఎన్వీ ఆధ్వర్యంలో ఆరో తరగతిలో ప్రవేశానికి 24 కేంద్రాల్లో డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో సీటు సాధించేందుకు కావాల్సిన మెలకువలను ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు.

ప్రవేశాలు: జేఎన్వీలో ఆరో తరగతి.
పరీక్ష తేదీ: 13.12.2025.
సమయం: ఉదయం 11:30 గంటల నుంచి 1:30 నిమిషాల వరకు.
ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాలు: నంద్యాలలో 9, కర్నూలు 15.
రాసే విద్యార్థులు: 6469
సీట్ల సంఖ్య: 80
హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌కు: https://cbseitms.rcil.gov.in/nvs
సంప్రదించాల్సిన ఫోన్ నంబరు 08512-246544
పరీక్షలో విభాగాలు: మేధాశక్తి, అంకగణితం, భాషా సామర్థ్యం.
ప్రశ్నల సంఖ్య: 80, మార్కులు 100.
ప్రశ్నపత్రం స్వరూపం: ఆబ్జెక్టివ్ రూపంలో ప్రశ్నలు అడుగుతారు.
కాల వ్యవధి: 2 గంటలు

మాక్ టెస్టులతో ఉపయోగం

- వెంకటేశ్వర్లు, మేధాశక్తి నిపుణులు.

మెంటల్ ఎబిటీలీ విభాగంలో అధిక మార్కులు ఉంటాయి. ఎక్కువగా బొమ్మల రూపంలో ఉంటాయి. ఒకే పోలిక రకంలో ఉండే బొమ్మలను ఇస్తారు. వీటిని గుర్తించేందుకు సులభంగా ఉంటుంది. పది ప్రశ్నలు ఇదే తరహాలో ఇస్తారు. నాన్ వెర్బల్ సిరీస్, స్పేషన్ విజువలైజేషన్, పంచ్‌డ్ హోల్ పాటర్న్ తదితరాల్లో ప్రశ్నలు ఉంటాయి. మాదిరి ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.

పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలి

- శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయుడు

గణితానికి సంబంధించి ప్రశ్నలు వస్తాయి. సరాసరి, సంఖ్యా మూల ప్రక్రియ, కారణాంకాలు లక్షణాలు, దశాంశాలు, భిన్నాంకాలు, కొలతలు, పొడవులు, శక్తి, కాలం, ధనం తదితరాల్లో ప్రశ్నలు ఉంటాయి. కూడిక, తీసివేత, గుణకారం, శాతం, లాభం, నష్టం, చుట్టుకొలత, దీర్ఘచతురస్రం, త్రిభుజాలు తదితరాల్లో ప్రశ్నలు వస్తాయి. పాత ప్రశ్నపత్రాలను తప్పకుండా సాధన చేయాలి.

విద్యార్థి సామర్థ్యం అంచనా

- వెంకటేశ్వర్లు, తెలుగు ఉపాధ్యాయుడు.

విద్యార్థి పఠనాశక్తిని అంచనా వేయడానికి ప్రశ్నలు ఉంటాయి. సొంతంగా గద్యభాగం ఇస్తారు. ప్రతి అంశానికి ఐదు ప్రశ్నలు ఉంటాయి. అభ్యర్థి ప్రతి అంశాన్ని జాగ్రత్తగా చదివి ప్రశ్నలకు జవాబు గుర్తించాలి. ఒక గద్యాంశం, దానికి కొన్ని ప్రశ్నలు ఇస్తారు. అభ్యర్థి దీనిని ఒక నమూనాగా గ్రహించాలి. గద్యభాగం అర్థం, తెలుగుకు సంబంధించిన గద్యభాగాలను ఎక్కువ ఇస్తారు.

సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం

- పద్మావతి ప్రిన్సిపల్, జేఎన్వీ, బనవాసి ఫారం

పరీక్షలు రాసే విద్యార్థులకు అన్నీ ఏర్పాట్లు చేశాం. 24 కేంద్రాల్లో 50 మంది సిబ్బంది, ప్రత్యేక స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఉంటారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి. విద్యాలయంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం ఉంటుంది. విద్యార్థులకు ఒత్తిడికి గురికాకుండా విద్యను అందిస్తాం. పోషకాహారం అందిస్తున్నాం. 12వ తరగతి వరకు అన్ని సౌకర్యాలు పూర్తిగా ఉచితం.

ప్రతి పౌరుడు రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి

ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ డాక్టర్ సిరి

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : దేశంలోని ప్రతి పౌరుడు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వస్తాయని రైతులకు సూచించారు. ఉప్పలపాడులో టమాట పంట, మొక్కజొన్న దిగుబడులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, ఉద్యానశాఖాధికారి రాజాకృష్ణారెడ్డి, పశు సంవర్ధకశాఖ అధికారి హేమంత్‌కుమార్, తహసీల్దారు విద్యాసాగర్, ఏవో మధుమతి, ఎంపీడీవో నాగఅనసూయ, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంకేతిక బోధన అందించాలి

ప్రదర్శనను తిలకిస్తున్న డీఈవో శామ్యూల్‌పాల్, అధికారులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన అందించాల్సిన అవసరం ఉందని డీఈవో శామ్యూల్‌పాల్ పేర్కొన్నారు. నగరంలోని పాతబస్తీలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో బుధవారం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక అంశాలపై పట్టు సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్సు అధికారిణి రంగమ్మ, ఎంఈవోలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి బాటలు

◆ రూ.17.13 కోట్లతో 13 రహదారుల పునర్నిర్మాణం

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా మారిన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పలు రోడ్ల పునర్నిర్మాణానికి నాబార్డు నిధులు విడుదల చేసింది. 2025- 26కు గాను కర్నూలు జిల్లాలో రూ.17.13 కోట్ల వ్యయంతో 13 రహదారులను 43 కి.మీ మేర పునర్నిర్మించేందుకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

నన్నూరు ఎస్సీకాలనీలో నాబార్డు నిధులతో పూర్తయిన రహదారి

జనవరికి పూర్తి చేయాలని..

- ◆ నాబార్డు నిధులతో చేపట్టిన రహదారుల పనుల్లో ఇప్పటికే రెండు పూర్తయ్యాయి. ఓర్వకల్లు మండలం నన్నూరు ఎస్సీకాలనీలో రూ.40 లక్షల విలువతో కి.మీ మేర ఏర్పాటు చేశారు.
- ◆ కృష్ణగిరి మండల పరిధిలోని వెల్దుర్తి- కోడుమూరు రోడ్డును టి.గోకులపాడు వరకు 3 కి.మీ మేర రూ.150 లక్షల వ్యయంతో నిర్మించారు.
- ◆ మరో 11 రహదారుల పనులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించి నాణ్యత విభాగం తనిఖీలు నిర్వహిస్తోంది.
- ◆ ఎమ్మిగనూరు నుంచి సోగనూరు వరకు రూ.2 కోట్ల వ్యయంతో 4.80 కి.మీ రహదారిని సిద్ధం చేస్తున్నారు.
- ◆ కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ నుంచి పలుకుదొడ్డి వరకు రూ.180 లక్షల వ్యయంతో 2.80 కి.మీ రహదారి నిర్మిస్తున్నారు.
- ◆ ఆదోని పట్టణం నుంచి బసాపురం వరకు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులు కొనసాగుతున్నాయి.

లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : విద్యార్థులు లక్ష్యంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరవచ్చని కలెక్టర్ డా.ఎ.సిరి సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులు బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమెను కలిశారు. ఈసందర్భంగా కలెక్టర్ వారితో ముఖాముఖి నిర్వహించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ధైర్యంగా సమాధానాలు చెప్పారు. అనంతరం వారికి జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. డీఈవో శామ్యూల్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు ప్రదానం చేసిన కలెక్టర్ డా.ఎ.సిరి, పక్కన డీఈవో శామ్యూల్ పాల్

ఆదోని విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

☛ తిక్కారెడ్డి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలనే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు తిక్కారెడ్డి, తెదేపా ఆదోని బాధ్యుడు కె.మీనాక్షినాయుడు అన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం పట్టణంలోని కోట్ల కూడలిలో ఆదోని జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు చేపట్టారు. ఈ శిబిరానికి తిక్కారెడ్డి మద్దతు తెలిపారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ.. ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి మైకు పట్టుకున్నపుడు మాత్రమే జిల్లా కావాలని చెబుతారు.. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లి కూర్చుంటారని, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి నిద్రలేచి మీసాలు దువ్వుతారు తప్ప జిల్లా సాధన గురించి నోరు మెదపడం లేదని ఎద్దేవా చేశారు. ఆదోని జిల్లా సాధనకు ఆదోనిలో చేస్తున్న రిలే నిరాహార దీక్షల విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లలేదని పేర్కొన్నారు. జిల్లా సాధన కోసం డివిజన్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసికట్టుగా జేఏసీగా ఏర్పడి ముందుకొస్తే.. తానే ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి విన్నవిస్తామన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి, పక్కన మీనాక్షినాయుడు

జిల్లా సాధనకు విద్యార్థినుల ఆందోళన బాట

ఆదోని భీమాస్ కూడలిలో ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థినులు బుధవారం పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. భీమాస్ కూడలిలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో రాష్ట్ర నాయకులు తిరుమలేశు, నాయకులు రాజేశ్, శివ, రాజు, రంగస్వామి, నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: స్థానిక కంచి గారి వీధిలో రూ.కోట్లు విలువ చేసే భవనం అక్రమ రిజిస్ట్రేషన్‌ను ఆదోని సబ్ రిజిస్ట్రార్ సునంద బుధవారం రద్దు చేశారు. వివరాల మేరకు ఇలా.. ఆ భవనానికి సంబంధించిన హక్కుదారుడు జి.ఆర్.విఠల్‌రావు బతికి ఉన్నా.. చనిపోయినట్లు రికార్డులు సృష్టించి గత నెల ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని విఠల్‌రావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలుష్య నియంత్రణ మండలి అధికారులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం చట్టపరమైన పత్రం కాదని, మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు ఎస్.శంకర్‌నాయక్, సీనియర్ ఎన్విరాన్‌మెంట్ సైంటిస్టు వీరేంద్రకుమార్ పేర్కొన్నారు. కర్నూలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యాంగ రచయిత డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

పెద్దతుంబళాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

పెద్దతుంబళం(ఆదోని ఎస్కేడీ కాలనీ), న్యూస్‌టుడే: పెద్దతుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండు చేస్తూ. . బుధవారం రాత్రి గ్రామస్థులు పెద్దఎత్తున ఆందోళన బాట పట్టారు. మండలంలో పెద్ద గ్రామమైన పెద్దతుంబళం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించకపోవడం బాధకరమని గ్రామస్థులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులంతా కలిసికట్టుగా గ్రామంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగరాజు, నూర్, శివరాజు, కృష్ణమూర్తి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పెద్దతుంబళం గ్రామస్థులు

ఆర్‌యూ అభివృద్ధికి కృషి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వీసీ వెంకటబసవరావు పేర్కొన్నారు. ఆర్‌యూలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది నుంచి డిగ్రీలో బీకాం, బీఎస్సీ కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు. క్యాంపస్‌లో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

పత్తి విక్రయానికి పాట్లు

మంత్రాలయం, న్యూస్‌టుడే: సీసీఐ ద్వారా పత్తి విక్రయించడానికి కాళ్లు పనిచేయని రైతు ఒంటయ్యను కుర్చీలో తీసుకువచ్చి బయోమెట్రిక్ వేలు ముద్ర వేయించడానికి కుమారులు ముక్కరప్ప, సామేల్, బొజ్జప్పలు ఇబ్బందులు పడ్డారు.

పత్తి విక్రయానికి రైతు ఒంటయ్యను కుర్చీలో తీసుకువస్తున్న కుమారులు

రచ్చుమర్రి గ్రామానికి చెందిన రైతు ఒంటయ్య పండించిన పత్తిని సీసీఐ ద్వారా విక్రయించడానికి సీఎం యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్నాడు. మంత్రాలయం శివారులోని రాఘవేంద్ర పత్తిమిల్లులో విక్రయించడానికి బుధవారం కాళ్లు పనిచేయని వృద్ధుడు ఒంటయ్యను కుమారులు కుర్చీలో కూర్చోబెట్టుకుని ఆటోలో తీసుకువచ్చారు.

తూకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

గోనెగండ్లలో కమీషన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న తూనిక యంత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు పత్తి, ధాన్యం ఇతర దిగుబడుల కొనుగోలు సమయంలో తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని తూనికలు, కొలతలశాఖ అసిస్టెంట్ కంట్రోల్ ఎం.శ్రీరాముడు, ఇన్‌స్పెక్టర్ ఎస్ఎండీ గౌస్ హెచ్చరించారు. కర్నూలు, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాల్లో బుధవారం వారు ప్రైవేటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. గోనెగండ్ల మండలంలో ధాన్యం కొనుగోలు చేస్తున్న కమీషన్ ఏజెంట్ ఉపయోగిస్తున్న తూనిక యంత్రాన్ని పరిశీలించి స్టాంపింగ్ గడువు దాటినట్లు గుర్తించి కేసు నమోదు చేశారు.

కృష్ణా నదిలో దూకి యువకుడి ఆత్మహత్యాయత్నం

ఇటిక్యాల, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన సూర్య వ్యాపారం చేసి అప్పుల పాలయ్యాడు. బాధలు భరించలేక బీచుపల్లికి చేరుకుని బ్రిడ్జిపై నుంచి నదిలో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన జాలర్లు పుట్టిల సాయంతో నదిలోకి వెళ్లి సూర్యను ఒడ్డుకు తీసుకొచ్చి ప్రాణాలను కాపాడారు. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లి వారికి అప్పగించారు. కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

ట్రాక్టర్ కిందపడి వలస కూలీ దుర్మరణం

తాడూరు, న్యూస్‌టుడే: దేవనకొండ మండలం చెండెడిచెలియాలకు చెందిన ఉస్సేన్(33) పత్తి తీసే పనుల నిమిత్తం తెలకపల్లిలోని తాళ్లపల్లికి నెల రోజుల కిందట వలస వచ్చారు. ఉస్సేన్ సొంత పని నిమిత్తం బుధవారం తాళ్లపల్లి నుంచి స్వగ్రామానికి బయల్దేరారు. తాళ్లపల్లి నుంచి నాగర్‌కర్నూల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్‌పై ప్రయాణిస్తూ.. తాడూరు శివారులోని మల్కాపూర్ గేట్ సమీపంలోని కల్వర్టు వద్ద ప్రమాదవశాత్తు కిందపడ్డారు. ట్రాక్టర్ చక్రం ఆయన మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

ఐపీఎస్‌గా చిరునామా.. గన్‌మెన్లతో హంగామా

☛ నకిలీ అధికారి ఆటకట్టు

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: పోలీసు విభాగంలో ఏదైనా పనిఉంటే ఐపీఎస్, ఎన్ఐఏ అధికారి.. ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనికోసం ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యక్తిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ బుధవారం వివరాలు వెల్లడించారు. చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్(39) 3-డి ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటకు మకాంమార్చాడు. ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు.

జిమ్‌కు వెళ్తూ.. మోసం

గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిందటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు. శశికాంత్ బాధితులెవరైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు.

బత్తిని శశికాంత్

APS RTC
టెండరు ప్రకటన
కర్నూలు జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలము/ఫాస్ట్ ఫుడ్స్ మొ॥ వ్యాపారములు చేసుకొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.28-11-2025 నుండి తేది.11-12-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.12-12-2025న ఉ॥10.30 గం॥ల నుండి మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, కర్నూలు నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం.C2/437(91)/2025-DPTO/KRNL, తేది:25-11-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, కర్నూలు.

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.
REAL ESTATE
HOUSE FOR SALE
నంద్యాల శ్రీనివాసర్ లో 5/50 సెంట్స్ లో గల 3 అంతస్తుల బిల్డింగ్ సేల్ కు కలదు. Contact: 99890 03812.
TO LET
For Rent to Hospital, Poly Clinics, Diagnostic Centres 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: ✆ 89851 32552.
JOBS
ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్. HDFC/AXIS బ్యాంక్, క్లర్క్‌లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 9703971968.
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కార్మిక చట్టాలను రద్దు చేయాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ధర్నా కార్యక్రమం చేపట్టి కార్మిక చట్టాల ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి టి.వీరేశ్, నాయకులు రంజిత్‌గౌడ, కుమారస్వామి, విజయ్‌కుమార్, ఈరన్న, నరసింహులు, రామకృష్ణ, వెంకటేశ, రాజు, శ్రీరామ్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరులో స్వర్ణోత్సవ మహాసభలు

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులో డిసెంబరు 4, 5వ తేదీల్లో నిర్వహించే స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మైన కోరారు. మహాసభకు సంబంధించిన ప్రచార పత్రాలను బుధవారం ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు ఉమేష్, మురళి, హనుమంతు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

దేవనకొండ, న్యూస్‌టుడే: సమాజంలో లింగ వివక్ష లేకుండా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో జ్యోతి, ఏపీఎం లక్ష్మమ్మ అన్నారు. మహిళలు ఆర్థికరంగం, లింగ వివక్ష తదితర అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతకముందు ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ విజయ్, మాజీ సర్పంచి ఉచ్చీరప్ప పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని నాగులబావి శివాలయం వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. **- మల్లయ్య, ఆలయ పూజారి, మద్దికెర**

✔: పరిశీలించి వెంటనే తొలగిస్తాం

- శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

టి.గోకులపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: టి.గోకులపాడు గ్రామంలో ప్రధాన రహదారిలోని మురుగు కాల్వ పూడిపోయింది. మురుగంతా రహదారిపై పారుతోంది.

- మహీధర్, టి.గోకులపాడు

✔: అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయులు, సర్పంచి**

పెరవలి (మద్దికెర), న్యూస్‌టుడే: ?: పెరవలి చెరువు కట్టపై విద్యుత్తు తీగలు తెగి, దారిపై పడ్డాయి. వాటిని తొలగించాలి. **- పులికొండ, పెరవలి**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- రఫీక్, విద్యుత్తు ఏఈ, మద్దికెర

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరి బస్టాండ్ వద్ద ఉన్న నీటి కుంటలో వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వస్తోంది. **- రామచంద్రప్ప, చిప్పగిరి**

✔: ఉపాధి హామీ నిధులతో నీటి కుంట మరమ్మతు చేస్తాం. వ్యర్థాలు వేయకుండా అక్కడి వ్యాపారులకు తాఖీదులు ఇస్తాం.

- నాగరాజు, ఈవోఆర్డీ చిప్పగిరి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని అర్దగేరి బసవన్నగౌడ్ పాఠశాల వెనుక భాగంలో సాయిబాబానగర్‌లో డీ1-57ఏ-6 విద్యుత్తు స్తంభాన్నికి కట్టిన స్టే తీగ తెగిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- నసీరుద్దిన్‌పటేల్, ఆదోని**

✔: తీగను సరిచేయించి, సమస్య పరిష్కరిస్తాం.

- పురుషోత్తం, ఏడీఈ, విద్యుత్తు విభాగం, ఆదోని

చికిత్సలు అందక పళ్లకల్లోలం

➤ ప్రభుత్వ ఆసుపత్రుల్లో దంత వైద్యం తీరు ➤ అరకొర సౌకర్యాలతో సతమతం

పంటి నొప్పితో వైద్యశాలకు వెళ్తే.. అరకొర సౌకర్యాలతో సతమతమవుతున్నారు. కనీసం పరీక్షించేందుకు కూడా సరైన వసతులు లేవు. ఆలూరు, ఆదోని, పత్తికొండ, వెల్దుర్తి ప్రభుత్వ సామాజిక వైద్యశాలల్లో ఇదే పరిస్థితి. పలు ఆసుపత్రుల్లో దంత వైద్యసేవల తీరును 'న్యూస్‌టుడే' బుధవారం పరిశీలించింది.

యంత్రం లేక.. పరీక్షలు సాగక

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వచ్చిన వారి దంతాలు పరీక్షించేందుకు అవసరమైన డెంటల్ ఎక్స్‌రే యంత్రం లేక పూర్తి స్థాయిలో దంత సేవలు అందించలేని పరిస్థితి. రూట్ కెనాల్, పుచ్చు పళ్ల తొలగింపు, చిగుళ్లకు శస్త్రచికిత్సలు చేయలేకపోతున్నారు. మూడు సేవలు మాత్రమే అందిస్తున్నట్లు ఆ విభాగంలో ఓ పేపర్ అతికించారు. ఉపకరణాలు అందుబాటులోకి వస్తే.. రోజూ వంద మందికి పైగా చికిత్సలు అందించవచ్చని వైద్యులు చెబుతున్నారు.

ఇక్కడ వైద్యులు లేరు

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: ఆదోని డివిజన్ కేంద్రంలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దంత వైద్యులు లేరు. వైద్య కళాశాల లేక నిపుణులు నియమించలేక, ఇటు ప్రాంతీయ ఆసుపత్రి సైతం లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి డిప్యుటేషన్‌పై వేయలేని పరిస్థితి ఏర్పడింది. ఏదిఏమైనా దంత వైద్యులు లేరు.

వెల్దుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం	ఆసుపత్రి	ఆదోని ప్రాంతీయ, మాతా, శిశు ఆసుపత్రులు
ఒకరు (ఉన్నారు)	ఉండాల్సిన వైద్యులు	ఒక ప్రొఫెసర్, సహాయ ప్రొఫెసర్ ఉండాలి. వీరు లేకపోవడంతో ఇతర వైద్యులు సేవలందిస్తున్నారు.
ఎక్స్‌రే యంత్రం లేదు	చికిత్స ఉపకరణాలు	రెండు డెంటల్ కుర్చీలు (ఒకటి ఉంది) డెంటల్ ఎక్స్-రే యంత్రం లేదు.
15 నుంచి 20 మంది	దంత వైద్యం రోజూ ఓపీ	20 నుంచి 30

అందుబాటులో మూడు రోజులే

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యుడు మూడు రోజులే అందుబాటులో ఉంటున్నారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారం ఆసుపత్రిలో ఉండి దంత సమస్యలు ఉన్న వారికి పరీక్షలు చేస్తారు. మిగతా మూడు రోజులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. దంత వైద్యుడు బుధవారం సెలవుపై వెళ్లారు. ప్రాథమిక పరీక్షలు చేయడం, పుచ్చు పన్ను తొలగించడం తప్ప.. పెద్ద చికిత్సలేవీ చేయడం లేదు. బాధితులు ఆదోని, గుంతకల్లు వంటి ప్రాంతాలకు వెళ్లక తప్పడం లేదు. బయటి ప్రాంతాలకు వెళ్లి చికిత్స చేయించుకుంటే ఒక్కొక్కరూ రూ.5వేల నుంచి రూ.10 వేల వరకు వెచ్చించాల్సి ఉంటుంది.

ఆలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం	ఆసుపత్రి	పత్తికొండ సీహెచ్‌సీ
ఒకరు (ఉన్నారు)	ఉండాల్సిన వైద్యులు	ఒకరు (ఉన్నారు)
ఉన్నాయి	చికిత్స ఉపకరణాలు	ఎక్స్‌రే యంత్రం లేదు
10 నుంచి 20	దంత వైద్యం రోజూ ఓపీ	15-20 మంది

అత్యవసరమైతే.. జిల్లా కేంద్రానికి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితులు తలెత్తితే ఇతర ప్రైవేటుకు లేదంటే.. జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది.

పరిశీలన

ఆసుపత్రిలో ఉన్న ఉపకరణాలు

రోగిని పరీక్షిస్తున్న దంత వైద్యుడు కులశేఖర్

శిక్షణ ఐఏఎస్‌లు.. అనుభవ పాఠాలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయికి వెళ్తేగాని పరిపాలనా విధానం.. పథకాల అమలు.. ఆయా విభాగాల పని తీరు తెలియదు. భవిష్యత్తులో కార్యనిర్వహణలో భాగస్వాములు కానున్న శిక్షణ ఐఏఎస్‌లు ప్రత్యక్షంగా పలు అంశాలను తెలుసుకుంటున్నారు. ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను బుధవారం 11 మంది శిక్షణ ఐఏఎస్‌లు పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, ఉపాధ్యాయులు డాక్టరు సుధాకర్, ప్రహ్లాద, లోక్యనాయక్, కల్యాణి, సువేద తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీరుతో కార్మిక హక్కులకు విఘాతం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులకు భంగం వాటిల్లుతోందని, తక్షణం వాటిని రద్దు చేయాలని వామపక్షాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పత్తికొండలో బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కృష్ణయ్య, రంగన్న, రాజాసాహెబ్, వెంకటేశ్వరరెడ్డి, రవి చంద్ర, నెట్టేకంఠయ్య,పెద్దఈరన్న, గోపాల్, గుండుబాషా, నరసన్న, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు.

మెరుగైన ధర చెల్లించాలి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులను ఇబ్బంది పెట్టొదని, మెరుగైన ధర చెల్లించి, కొనుగోలు చేయాలని జేసీ నూరుల్ ఖమర్ అన్నారు. శివారులోని లక్ష్మి పత్తి జిన్నింగ్ పరిశ్రమలో సీసీఐ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ కొండయ్య, ఇన్‌ఛార్జి ఆదోని తహసీల్దారు బాబు, మార్కెట్ యార్డు కార్యదర్శి గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచాలి

ఆలూరు, న్యూస్‌టుడే: ప్రాథమిక దశలోనే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచాలని కర్నూలు టీటీసీ (డైట్) కళాశాల అధ్యాపకులు సురేష్, కరుణానిధి మూర్తి అన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలూరు కోయనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు కాళప్ప, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రాతన పాఠశాల తనిఖీ

రాతన(తుగ్గలి), న్యూస్‌టుడే: రాతన గ్రామ సచివాలయాన్ని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ బుధవారం తనిఖీ చేసి, హాజరును పరిశీలించారు. రైతన్నా.. మీకోసం కార్యక్రమానికి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు వెళ్తున్నారా? లేదా అనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకొన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, ఉన్నత పాఠశాలను సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దారు రవి, వీఆర్వో నాగేంద్ర, స్థానిక తెదేపా నాయకులు ఉన్నారు.

రాతన ఉన్నత పాఠశాల వద్ద ఆర్డీవో భరత్ నాయక్ తదితరులు

పల్లె కబుర్లు

దేవనబండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని దేవనబండ, నలకదొడ్డి, జూటూరు, చిన్నహుల్తి తదితర గ్రామాల్లో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించినట్లు మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: అధునాతన వ్యవసాయ పద్ధతులపై అన్నదాతకు అవగాహన కల్పించడమే రైతన్నా.. మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఏవో శ్రీరాం ప్రవీణ్ అన్నారు. చిప్పగిరిలో రైతులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈవో రమాదేవి, వ్యవసాయ సహాయకులు రంగస్వామి, బాషా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మారెల్ల, జి ఎర్రగుడి(తుగ్గలి), న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ అన్నారు. మారెల్ల, జి.ఎర్రగుడి గ్రామాల్లో బుధవారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటరాముడు గౌడ్, తిమ్మప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

హాలహర్వి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆలూరు సివిల్ కోర్టు న్యాయమూర్తి హేమ అన్నారు. హాలహర్వి కేజీబీవీ పాఠశాలలో బుధవారం జాతీయ న్యాయ దినోత్సవం, భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాలను విజిలెన్స్ అధికారుల బృందం బుధవారం తనిఖీ చేసినట్లు సమాచారం. ఆయా కేంద్రాల్లో వస్తున్న పత్తి, రోజు వారీ కొనుగోళ్లు, లెక్కల వివరాలు, తదితరాలపై ఆరా తీసినట్లు సమాచారం. అవకతవకలకు తావులేకుండా.. పారదర్శకంగా నిర్వహణ సాగాలనే ఆలోచనతో ఇలా ఆకస్మిక తనిఖీలు చేసినట్లు తెలుస్తోంది. అధికారుల పర్యటన గోప్యంగా ఉంచారు.

శ్మశానంలో ముళ్లపొదల తొలగింపు

దేవనకొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దేవనకొండ శ్మశాన వాటికలో పెరిగిన ముళ్లపొదలను జనసేన ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఉచ్చీరప్ప, రామాంజనేయులు, గోవింద్, నాగరాజు, రమేష్, బాలు, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశుగ్రాసం దగ్ధం

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరులోని చెరువు వద్ద విద్యుత్తు తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధమైంది. కురవళ్లికి చెందిన గాదిలింగ బుధవారం హొళగుంద నుంచి ట్రాక్టరులో పశుగ్రాసం తీసుకొస్తున్నారు. చెరువు లోపలికి వెళ్లే సమయంలో అకస్మాత్తుగా విద్యుత్తు తీగలు తగలడంతో పశుగ్రాసానికి నిప్పు అంటుకుంది. వెంటనే గమనించి పశుగ్రాసాన్ని ట్రాక్టరు నుంచి కిందకు తోశారు. మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు వ్యాప్తి చెందకుండా చేశారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి వారి షష్ఠి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కల్యాణ వేడుకలు ఆలయ అర్చకులు బుధవారం కమనీయంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీ విజేతలకు ఎస్వీ హరిప్రసాద్‌యాదవ్ బహుమతులు ప్రదానం చేశారు.

మద్దికెర: సామూహిక హోమ క్రతువులో భక్తులు

ఆస్పరి, న్యూస్‌టుడే: పట్టణంలో కొలువైన కుక్కిసుబ్రహ్మణ్యస్వామి ఆలయ వార్షికోత్సవం, షష్ఠి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణ మహోత్సవం చేపట్టారు. భక్తులకు అన్నదానం, రాత్రి పల్లకి సేవ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సోమిశెట్టి, వెంకటేష్, లక్ష్మీనారాయణ, రాజగోపాల్, కిరణ్‌కుమార్, చంద్రప్రకాష్, వంశీకృష్ణ రమేష్, గణష్, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని 167వ జాతీయ రహదారి, బళ్లారి ప్రాంత రహదారి వైపు కొలువైన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్ఠి పూజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చెన్నకేశవుని ప్రభోత్సవం

మొలగవల్లి(ఆలూరు), న్యూస్‌టుడే: చెన్నకేశవస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రభోత్సవం చేపట్టారు. శ్రీదేవి, భూదేవి సహిత చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి ఊరేగించారు. గ్రామస్థులు కుడుమల సమరంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామస్థులు రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు ప్రత్యేకంగా తయారు చేసిన కుడుములు విసురుకున్నారు.

ప్రభోత్సవంలో పాల్గొన్న భక్తులు

అభివృద్ధికి సహకరించండి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోనిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి, అభివృద్ధికి సహకరించాలని ఆదోని తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. అమరావతిలో బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. లోకేశ్ స్పందిస్తూ.. తప్పక సహకరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

లోకేశ్‌తో ఉమాపతినాయుడు

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

◆ ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల డైరెక్టర్ కేశవనారాయణరెడ్డి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని పాఠశాల డైరెక్టరు కేశవనారాయణరెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలోని రూట్స్ గ్లోబల్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కర్నూలు వర్ణిక, ఎస్.ఎం.డి. రియాన్, టి.జి.సహస్ర నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టరు కేశవనారాయణరెడ్డి బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ జస్టిన్ తదితరులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు వివిధ ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనటం వల్ల వారి మెదడు చురుగ్గా పనిచేస్తుందని సెయింట్ జోసఫ్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జస్టిన్ అన్నారు. ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన అక్షయ, అరిఫా, సల్మా లను అభినందిస్తూ వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోర్డినేటర్ నారాయణ, ఉపాధ్యాయ బృందం సౌమిని, అజీజ్, షబ్బీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పరి గ్రామ ముఖద్వారం ప్రారంభం

ఆస్పరి, న్యూస్‌టుడే: ఆస్పరిలో ఊరువాకిలి వద్ద రాతి ముఖద్వారాన్ని సర్పంచి మూలింటి రాధమ్మ, జడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, భాజపా నియోజకవర్గ బాధ్యుడు వెంకటరాముడు, సీఐ గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఉప సర్పంచి వేంకటేశ్వరమ్మ, వార్డు సభ్యులు వీరేష్, జ్యోతి, మహేష్, శ్రీదేవి, మహానందమ్మ, లక్ష్మీదేవి, ఆలీబాషా, నరసింహరాజు, హంపయ్య, రామేశ్వరమ్మ బొడ్రాయికి పూజలు చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తిమ్మన్న, అరవింద్, శేఖర్, సోమశేఖర్, గోపాల్‌రెడ్డి, సతీష్‌కుమార్, గ్రామస్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముఖద్వారం ప్రారంభిస్తున్న సర్పంచి మూలింటి రాధమ్మ, జడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, సీఐ గంగాధర్, తదితరులు

రెండు మండలాలుగా ఆదోని

✸ మరో మండల కేంద్రంగా పెద్దహరివాణం
✸ కలిసేందుకు 'దూరంగా' పలు గ్రామాలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో అతి పెద్ద మండలమైన ఆదోనిని రెండు మండలాలుగా విభజించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఆదోని మండలంలో మొత్తం 46 రెవెన్యూ గ్రామాలు ఉండగా... 40 పంచాయతీలు ఉన్నాయి. అతి పెద్ద మండలంగా ఉండటంతో రెండుగా విభజిస్తున్నారు. ఆదోనితో పాటు కొత్తగా పెద్దహరివాణం గ్రామాన్ని మండల కేంద్రంగా చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. మరికొన్ని గ్రామాలు ఇందులో కలపాలనే దిశగా యోచిస్తున్నారు. ఆయా పల్లెల ప్రజలు మాత్రం ఆసక్తి చూపడం లేదు. ఆదోని మండల పరిధిలో 29.. పెద్దహరివాణం మండలంలో 17 గ్రామాలు ఉండేలా రెవెన్యూ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు.

ఇదీ ముఖచిత్రం..

ఆదోని మండల పరిధిలో 29 గ్రామాలు కలిపేలా అధికారులు నివేదికలు తయారు చేశారు. అరేకలు, బల్లేకల్లు, బసరకోడు, బైచిగేరి, దిబ్బనకల్లు, దొడ్డనగేరి, గోనబావి, ఇస్వీ, జాలిమంచి, కపటి, కొత్తూరు, కుప్పగల్లు, మాంత్రికి, నాగలాపురం, నెట్టేకల్లు, పాండవగల్లు, పెద్దపెండేకల్లు, పెద్దతుంబళం, సలకలకొండ, సాంబగల్లు, సుల్తానపురం, విరుపాపురం, మండిగిరి, సాదాపురం, హనవాళు, ఎస్.కొండాపురం, దెయ్యాలగుడ్డం, వువ్వనూరు, పాండవగల్లు గ్రామాలు ఉన్నాయి.

◆ పెద్దహరివాణం మండల పరిధిలో పెద్దహరివాణం, బలదూరు, బసాపురం, చాగి, చిన్నహరివాణం, ఢణాపురం, జి.హోసళ్లి, గణేకల్లు, హనవాళు, కడితోట, మదిరె, నాగనాథనహళ్లి, నారాయణపురం, పెద్దహరివాణం, సంతేకూడ్లురు, చిన్నగోనేహాలు, యడవల్లి గ్రామాలు చేరనున్నాయి.

మండల కేంద్రంగా ఏర్పడనున్న పెద్దహరివాణం గ్రామం ముఖద్వారం

దూరాభారం.. మేము రాం

కొత్తగా ఏర్పాటయ్యే పెద్దహరివాణం మండలంలో 17 గ్రామాలు కలిపేలా అధికారులు నివేదికలు పంపారు. ఆదోని మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న నారాయణపురం, నాగనాథనహళ్లి, చాగి, మదిరె, గణేకల్లు తదితర గ్రామాలు పెద్దహరివాణం మండలంలో కలిపితే.. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు తప్పవంటున్నారు. తమ గ్రామాలు ఆదోని మండలంలోనే ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మరి వీటి సంగతి..?

ఆదోని మండల పరిధిలోని మండిగిరి, సాదాపురం పంచాయతీలను ఆదోని పురపాలక సంఘంలో కలుపుతామని ప్రభుత్వం గతంలో తీర్మానం చేసింది. ఆ తర్వాత ఆ రెండు పంచాయతీలకు ఎంపీటీసీ, సర్పంచి ఎన్నికలు సైతం జరపలేదు. పురపాలక సంఘంలో కలిపే విషయం కోర్టు పరిధిలోకి వెళ్లడంతో అప్పటి నుంచి రెండు పంచాయతీలను ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాలతో ఈ గ్రామాలు పట్టణంలో చేరనున్నాయా..? పంచాయతీలుగా మిగలనున్నాయా..? అనేది తేలాల్సి ఉంది.

ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజ్యాంగ అంశాలను చదువుతున్న జేసీ నూరుల్ ఖమర్

దేవనకొండ ఉన్నత పాఠశాలలో..

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

వెల్దుర్తి: ఎమ్మార్పీఎస్ నాయకుల నివాళి

ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహుమతులు అందిస్తున్న స్వామి వివేకానంద విశ్రాంత ఉద్యోగ సంఘం సభ్యులు

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని జేసీ నూరుల్ ఖమర్ అన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, రాజ్యాంగ పీఠికను చదివించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆదోని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ కొండయ్య, పరిపాలన అధికారిణి వసుంధర, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు.

– న్యూస్‌టుడే, బృందం

ఆస్పరి ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న ఎంపీపీ సుంకర ఉమాదేవి, జడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, ఎంపీడీవో గీతావాణి, తదితరులు

మద్దికెర: వ్యాసరచన పోటీల విజేతలతో ఎస్సై విజయ్‌కుమార్, ఎంపీడీవో కొండయ్య, ఎంఈవో రంగస్వామి తదితరులు

(c) eenadu

మున్సిపల్ పరిపాలనను పరిశీలించిన శిక్షణాధికారులు

అధికారులను సన్మానించిన కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిపాలన విధానం, తదితర వివరాలను తెలుసుకునేందుకు సివిల్స్ శిక్షణ అధికారులు ఎమ్మిగనూరులో పర్యటించారు. పట్టణంలో పురపాలక సంఘంలో కమిషనర్ గంగిరెడ్డి, ఇతర శాఖ అధికారులను కలిసి పరిపాలన వివరాలను అడిగారు. పట్టణ జనాభా, అభివృద్ధి పనులు, పాలక వర్గం ఇతర వివరాలు తెలుసుకున్నారు. శుభంగి సుదర్శన్‌కేకన్(ఐపీఎస్), నిధిగోయల్(ఐఆర్ఎస్), బుర్హాన్ జమాన్(ఐడీఏఎస్), అశుతోష్ గుప్తా(ఐఎఫ్ఎస్), రాంశంకర్ మీనా(ఐఆర్ఎస్) ఉన్నారు.

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.7,710

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.7,710 మధ్యస్థ ధర రూ.6,100 కనిష్ఠ ధర రూ.3,250లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ.5,689 మధ్యస్థ ధర రూ.5,370 కనిష్ఠ ధర రూ.5,369 పలికింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574913

?: నగర పంచాయతీలోని తూర్పు బీసీ కాలనీలో కాల్వలో మురుగు తొలగించక పోవడంతో, దోమల బెడద ఎక్కువైంది. - మహేష్, స్థానికుడు

✔: పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

నందవరం, న్యూస్‌టుడే: ?: మండలంలోని బీరప్ప దేవాలయం ఎదుట తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతుంది. మరమ్మతులు చేయాలి. - కురువ మల్లయ్య, నందవరం మండలం

✔: త్వరలో సమస్యను పరిష్కరిస్తాం. - మునితి లక్ష్మీదేవమ్మ, ఎంపీపీ

హాలహర్వి(నందవరం), న్యూస్‌టుడే: ?: హాలహర్వి ప్రాథమిక పాఠశాల ఎదుట చెత్త, చెదారం పేరుకుపోయింది. పంచాయతీ సిబ్బంది స్పందించి చెత్తను తొలగించాలి. - చాకలి బసన్న, గ్రామస్థుడు

✔: అధికారులకు తెలియజేసి, సమస్యను పరిష్కరిస్తాం. - ఎంపీడీవో పుల్లయ్య, నందవరం మండలం

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మారుతున్న సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎమ్మిగనూరు జడ్జి కుమారి హేమ పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం వరకట్న నిషేధ చట్టం దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, న్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వరకట్నం తీసుకోరాదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు.

ప్రసంగిస్తున్న జడ్జి కుమారి హేమ

తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి చట్టాలు ఉన్నాయన్నారు. విద్యార్థినులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే మండల న్యాయ సేవాధికార సంస్థకు తెలపాలన్నారు. వరకట్న నిషేధ చట్టం గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసులు, రమేష్‌బాబు, మురళీకృష్ణ, దామోదర్‌రెడ్డి, యూసుఫ్, నబీరసూల్, విమల పాల్గొన్నారు.

పంటి నొప్పికి తప్పని పాట్లు

● పూర్తిస్థాయి వైద్య సేవలందక ఇబ్బందులు

పరిశీలన

ఎమ్మిగనూరు నేరవార్తలు, గూడూరు, కోడుమూరు, న్యూస్‌టుడే: మారుతున్న జీవన విధానం కారణంగా దంత సమస్యలు పెరుగుతున్నాయి. దంత సమస్యలతో బాధపడే రోగులకు వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసినా.. చికిత్స మొక్కుబడిగా మారింది. కొన్ని ఆసుపత్రుల్లోనే సేవలు ఉండటంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. బుధవారం 'న్యూస్‌టుడే' ప్రతినిధుల పరిశీలనలో పలు అంశాలు వెలుగు చేశాయి.

దంత వైద్యం కోసం వచ్చిన రోగులు

సాధారణ సమస్యలకే చికిత్సలు

ఎమ్మిగనూరులోని ఆసుపత్రికి మొత్తం ఓపీలు 700ల వరకు ఉంటే దంత సమస్యలతో వైద్యం కోసం వచ్చే రోగులు 5 నుంచి 10మంది వరకు ఉంటున్నారు. దంత వైద్యురాలు ఒకరు విధులు నిర్వహిస్తున్నారు. అధునాతన యంత్రం ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో పుచ్చుపట్టిన పళ్లకు సిమెంట్ వేయడం, పాడైన పళ్లను తీసేయడం వంటి సమస్యలకే చికిత్స అందిస్తున్నట్లు రోగులు పేర్కొన్నారు. దంత సమస్యలతో అధికంగా బాధపడే కొందరు రోగులు 70కి.మీ. దూరం ఉన్న కర్నూలుకు వెళ్తారు. చాలా మంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నారు. దంత వైద్య సేవలు పాత భవనంలోనే అందిస్తున్నారు. ఓపీ తక్కువగా ఉండేందుకు ఇది కూడా ఒక కారణం. దంత సమస్యలన్నింటికీ వైద్య సేవలు అందించేలా సౌకర్యాలు కల్పించాలని రోగులు కోరుతున్నారు.

పట్టణానికి వెళ్లాల్సిందే..

గూడూరు, సి.బెళగల్ మండలాల్లోని ప్రజలకు పంటి నొప్పి వస్తే వైద్యం కోసం పట్టణానికి వెళ్లాలి. ఈ రెండు మండలాల్లో మూడు ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నా దంత వైద్యులు లేరు. పంటి నొప్పికి సరైన వైద్యం అందడం లేదు. ఇదే అదనుగా రెండు మండల కేంద్రాల్లో ప్రైవేటు దంత వైద్యశాలలు ఉన్నాయి. దంత బాధతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే కర్నూలు, కోడుమూరు పట్టణాల్లోని ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. అధికంగా బాధపడుతున్న వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

ఆసుపత్రి: గూడూరు
వైద్యులు: 3, సిబ్బంది: 11
దంత వైద్యులు లేరు, పరికరాలు లేవు
జనరల్ ఓపీ: 80

యంత్రాలు సున్నా

కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యురాలు ఉన్నప్పటికీ పంటి సమస్యలతో వచ్చే రోగులకు వైద్యం చేయడానికి తగిన యంత్ర పరికరాలు అందుబాటులో లేవు. దీంతో సీహెచ్‌సీ పరిధిలోని రోగులు ప్రైవేటు ఆసుపత్రులను, లేదంటే కర్నూలు పట్టణానికి వెళ్లి రూ.వేలు వెచ్చించి వైద్యం చేయించుకుంటున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం ఓపీ ద్వారా 250 మంది పలు రకాల అనారోగ్య సమస్యలతో వస్తే ఇందులో దాదాపుగా 20 మంది పంటి సమస్యలతో వస్తున్నారు. దంత వైద్యురాలు డా.హసీనా అందుబాటులో ఉన్నా యంత్ర సామగ్రి లేకపోవడంతో చిన్నపాటి సమస్యలకే వైద్యం అందిస్తున్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యురాలు హసీనా

★ అందుబాటులో లేని యంత్రాలు: ఎక్స్‌రే
★ వైద్య సేవలు: రూట్ కెనాల్, జ్ఞాన దంత సేవలు

గుండెపోటు రోగులకు రూ.50వేల ఇంజెక్షన్ ఉచితం

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రిలో టీపీపీ విధానంలో నవజాత శిశువులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు అత్యాధునిక వైద్యపరికరాలు, వైద్యులు, సిబ్బందిని నియమించినట్లు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. గుండెపోటు రోగులకు సంజీవనిగా పని చేసే టెనెక్టప్లేస్ రూ.50వేల విలువైన ఇంజెక్షన్‌ను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. ఆసుపత్రిని 200 పడకలకు పెంచేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు వెల్లడించారు. రూ.30లక్షలతో ఆయుష్ కింద కొత్త భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ ఛైర్మన్ మల్లయ్య, సూపరింటెండెంట్ ఆదినారాయణ, ప్రభుత్వ సుధా, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో అన్నదాతలను పూర్తిగా విస్మరించిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని మసీదుపురంలో బుధవారం మీకోసం రైతన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ రైతులకు అన్నదాత సుఖీభవ పత్రాలను పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, తెదేపా నాయకులు రాము, కేటీ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.


మసీదుపురంలో కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం

కౌతాళం, న్యూస్‌టుడే: రైతులకు సంక్షేమ పథకాలు ఇచ్చి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తెదేపా నేతలు అన్నారు. బుధవారం కౌతాళం మండలం బదినేహాల్ గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ తెదేపా బాధ్యుడు రాఘవేంద్రరెడ్డి, మండలాధ్యక్షుడు సురేష్‌నాయుడు, టీడీపీ ఛైర్మన్ బొప్పం ల్యాన్స్, సింగిల్‌విండో అధ్యక్షులు వెంకటపతి రాజు, మాజీ ఛైర్మన్ తదితరులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. కౌతాళంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, తిక్కారెడ్డి తనయుడు దివాకర్‌రెడ్డి, కోలింట్స్ గౌడ, కురుగోడు, రమేష్‌గౌడ, తదితరులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి శేషాద్రి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

బదినేహాల్‌లో పాల్గొన్న రాఘవేంద్రరెడ్డి, సురేష్‌నాయుడు, తదితరులు

కౌతాళంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, దివాకర్‌రెడ్డి

పోటీతో నైపుణ్యం వృద్ధి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పోటీల్లో విద్యార్థుల నైపుణ్యత పెంపొందించుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ మోహినొద్దీన్ కోరారు. పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలంటే సబ్జెక్టులపై పట్టు సాధించాలని అన్నారు. పోటీల్లో యశస్విని, సాయి రమ్య, అక్షరశ్రీ విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జలాని, జయప్రకాష్, రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థినులతో ప్రిన్సిపల్

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

రైతును రాజుగా చూడటమే ధ్యేయం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతును రాజుగా చూడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని పెనుగొండ గ్రామంలో మండల వ్యవసాయాధికారి దస్తగిరి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న.. మీ కోసం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. గ్రామంలో 2498 మంది రైతులు లబ్ధి పొందినట్లు వెల్లడించారు. అనంతరం గ్రామస్థులు పింఛన్లు, తాగునీరు, సీసీ రోడ్లు, భూముల తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన్

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

శర్మ, వెటర్నరీ ఏడీ ఎ.చంద్రశేఖర్, కె.సునీల్ కుమార్, తెదేపా మండల అధ్యక్షుడు జె.సురేష్, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ను ముట్టడించిన కార్మికులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కరోనా సమయంలో మృతి చెందిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని బాధిత కుటుంబ సభ్యులు, వామపక్షాల ఆధ్వర్యంలో కార్యాలయం ముట్టడి చేపట్టారు. పురపాలక సంఘం కార్యాలయంలో ధర్నా చేపట్టారు. సర్వసభ్య సమావేశం జరుగుతుండగా.. హాల్ ఎదుట ఆందోళన చేపట్టారు. సమావేశంలో ఉన్న అధికారులు బయటకు రావాలని భవనంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హాల్ ఎదుట నిరసనలు చేపట్టారు. పది రోజుల్లో 13 మంది బాధితులను విధుల్లోకి తీసుకుంటామని కమిషనర్ గంగిరెడ్డి భరోసా కల్పించారు.

గుంతలతో ప్రమాదాలు

నియోజకవర్గంలోని నందవరం మండలంలో నాగలదిన్నె నుంచి ముగతి వరకు పలు చోట్ల రహదారి గుంతలు పడి వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా మారింది. తుంగభద్ర నదిపై కర్నూలు-గద్వాల జిల్లాలను అనుసంధానం చేస్తూ నిర్మించిన వంతెన పూర్తయి రెండేళ్లు కావడంతో ఈ దారిలో వాహనాల రద్దీ పెరిగింది. నిత్యం వెయ్యికి పైగా వాహనాలు తిరుగుతున్నాయి. అక్రమంగా ఇసుకను అధిక లోడుతో టిప్పర్లలో తరలించడం వల్ల రహదారి పలు చోట్ల ఛిద్రమై వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా మారింది. గుంతల దాటించబోయి ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు వ్యవసాయం

మురుగునీటితో అవస్థలు

నాగలదిన్నె గ్రామంలో మైనార్టీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై పరిస్థితి దారుణంగా ఉంది. ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగు నీరు, ఆ మార్గంలో ప్రయాణించే వారికి ఇబ్బంది కలిగిస్తోంది. ఈ రోడ్డు నుంచి వెళ్లే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా నీటి ప్రవాహం నిలిచిపోయి, మురుగునీరు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. -న్యూస్‌టుడే, నాగలదిన్నె(నందవరం)

నీటి వృథా అరికట్టలేరా..

ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా.. ఇక్కడ నీరు వృథాగా పోతున్నా అడిగే నాథులే లేరు. నందవరం మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రధాన వీధుల్లో పైప్‌లైన్ నిర్మించారు. పైప్‌లైన్ లీకేజీ అయి నిరంతరం వృథాగా పోతోంది. పైప్‌లైన్‌కు దాదాపు పది చోట్ల లీకేజీతో నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. గ్రామంలో నిత్యం అధికారులు రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు. కనీసం పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. -న్యూస్‌టుడే, నందవరం(ఎమ్మిగనూరు)

అరకొర పనులతో ఆగిపోయి

మండలంలోని ఐనగండ్ల గ్రామంలో రూ.40 లక్షలు వెచ్చించి సచివాలయం భవనం నిర్మించారు. ప్రస్తుతం భవనానికి రంగు, విద్యుత్తు సౌకర్యం కల్పించి పాటు నిధులు వెచ్చిస్తే సచివాలయ భవనం వినియోగంలోకి వస్తుంది. ప్రస్తుతం గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలోని గుండ్రేవుల గ్రామంలో సచివాలయ భవనానికి వెళ్లాలంటే పలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే,ఐనగండ్ల (సి.బెళగల్)

సంక్షిప్త సమాచారం

కోసిగి, న్యూస్‌టుడే: రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏట వరప్రసాద్ అన్నారు. కోసిగి మండల వందగల్లు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రాలయ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్సారెడ్డి, అరివిలీ వీరేష్ హాజరయ్యారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు లాభసాటి వ్యవసాయం సాధించటమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ తెలిపారు. లద్దగిరి, గోరంట్ల, అనుగొండ గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి బాలకృష్ణ, రామకృష్ణారెడ్డిపాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్ అన్నారు. పాఠశాలలో బుధవారం ఎస్‌పీఎల్ స్పోర్ట్స్ మీట్‌ప్రారంభించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి ఈనెల 28న నియోజకవర్గానికి ఏఐసీసీ కమిటీ సభ్యులు వస్తున్నట్లు నియోజకవర్గ బాధ్యుడు కాశీంవలి, షబ్బీర్ దేశాయి, వీరేష్‌యాదవ్ తెలిపారు.

సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పలుకుదొడ్డి గ్రామంలో సుబ్రమణ్య స్వామి షష్ఠి సందర్భంగా పురోహితుడు రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు, తులసీ పూజ అత్యంత వైభవంగా జరిపారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బోడబండకు చెందిన కేశన్న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బుధవారం ఆసుపత్రిలో మృతదేహానికి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నివాళులర్పించారు. అండగా ఉంటామన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ మంజూరు చేయాలని ఆర్‌వైఎస్‌ఎఫ్, ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు రాజేష్, కిరణ్ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

మాధవరం(మంత్రాలయం), న్యూస్‌టుడే: వీరభద్ర స్వామి ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించి ప్రభపై ఉంచి గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: కేంద్రం కార్మికులపై లేబర్ కోడ్‌లను అమలు చేస్తోందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు విమర్శించారు. జిల్లా కమిటి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

సమస్యలు పరిష్కరించాలి

● మున్సిపల్ కౌన్సిల్‌లో సభ్యుల ధ్వజం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: టవర్ల తొలగింపు.. ఏళ్ల తరబడి రోడ్లు, కాల్వలు నిర్మించకుండా వదిలేస్తున్నారని కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. పురపాలక సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం పురపాలక ఛైర్మన్ రఘు అధ్యక్షతన జరిగింది. ముందుగా వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. శిల్పాలో టవర్స్ నిర్మాణాన్ని నిలిపివేయాలని అన్నారు. కర్నూలు రోడ్డులో హసన్‌బేగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. జనవరిలో జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రోడ్లు, తాగునీరు, ఇతర వసతులు కల్పించాలని కౌన్సిలర్ కాశీంబేగ్, కౌన్సిలర్ కేశవరెడ్డి కోరారు. సోమేశ్వర సర్కిల్‌లో ఏర్పాటు చేసే మూత్రశాలలు ఇతర చోటకు మార్పు చేయాలని శివప్రసాద్ కోరారు. ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించాలని భాజపా కౌన్సిలర్ దయాసాగర్ అన్నారు. మృతి చెందిన 13 మంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని వైస్‌ఛైర్మన్ పేర్కొన్నారు. కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ తాత్కాలిక కార్మికులను నియమించేందుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేయించారని తెలిపారు. ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించిన తరువాత విధుల్లోకి తీసుకుంటామన్నారు. పనులు చేయని కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 2వ వార్డులో సీసీ రోడ్డుకు రూ.4లక్షలు, 16వ వార్డులో రూ.14లక్షలకు, వీధి దీపాల మరమ్మతులకు రూ.5లక్షలు, 1వ వార్డులో సీసీ రోడ్డుకు రూ.20లక్షలు, గుడేకల్లు చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు రూ.5.40లక్షలు, 24వ వార్డులో సీసీ రోడ్డుకు రూ.29లక్షలు, శ్రీనివాస టాకీస్ సమీపంలో మున్సిపల్ సముదాయానికి రూ.50లక్షలు, ఇతర పనులు పూర్తి చేసేందుకు రూ.26.50 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఆమోదించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దివ్యకళ, డీఈ నీరజా, ఏవో సురేంద్ర, టీపీఎస్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నిస్తున్న వైస్ ఛైర్మన్, ఇతర సభ్యులు

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని ఏఐసీసీ పరిశీలకుడు యోగేశ్వర్ అన్నారు. బుధవారం నగర పంచాయతీలో కాంగ్రెస్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే వ్యక్తిని ఎంపిక చేయాలన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనంతరత్నం, బండిరాజు, షాకేశ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రతతో మంచి దిగుబడులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వల్ల దిగుబడులు పెరిగి లాభాలు పొందవచ్చునని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి అన్నారు. బుధవారం బోడబండలో జాతీయ పత్తి పరిశోధన సంస్థ నాగ్‌పూర్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రయోగాత్మకంగా అధిక సాంద్రత విధానంలో సాగు చేసిన పొలంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఎకరానికి 15క్వింటాలు దిగుబడి సాధించినట్లు వెల్లడించారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు సంక్షేమాన్ని విస్మరించి కొత్త చట్టాలను ప్రవేశపెట్టిందని ఐఎఫ్‌టీయూ బాలరాజు ఆరోపించారు. సోమప్ప కూడలిలో బుధవారం ధర్నా చేపట్టారు. బాలరాజు మాట్లాడుతూ.. భాజపా హయాంలో రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లేబర్‌కోడ్‌లు రద్దు చేసే వరకు ఉద్యమాలు ఆపేది లేదన్నారు. నాయకులు సత్యన్న, బాబు, మల్లికార్జున, నరసింహులు, రాముడు, ఎల్లప్ప, జయరాజు, నాగార్జున, మారెప్ప, వీరాంజనేయులు, ఉరుకుందుగౌడ్ , చిన్న తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు ప్రవేశపెట్టడం దారుణం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మికులు పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టడం దారుణమని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు ఆరోపించారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ చేపట్టి సోమప్ప కూడలిలో ధర్నా నిర్వహించారు. రాముడు మాట్లాడుతూ మహిళ కార్మికులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఉందన్నారు. సీపీఎం గోవిందు, సీఐటీయూ రమేష్, ఇస్మాయిల్, కేసన్న, భృమన్న, గోరుబాషా, మునీంద్ర, గోపాల్, ఉరుకుందు, బసవరాజు, గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

తేమ ఆధారంగా ధర నిర్ణయం

మంత్రాలయం, న్యూస్‌టుడే: సీఎం యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు కేటాయించిన సమయానికే పత్తి విక్రయానికి మిల్లుకు తీసుకు రావాలని సీసీఐ కమర్షియల్ అధికారి మంగేశ్ తెలిపారు. మంత్రాలయం శివారులో రాఘవేంద్ర పత్తి మిల్లులో సీసీఐ ద్వారా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. పత్తిలో తేమ శాతాన్ని పరిశీలించి ధర నిర్ణయిస్తామని, విక్రయించిన 3 నుంచి 7 రోజుల్లోపే రైతుల ఖాతాలో నగదు జమ అవుతాయని అన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు సీఎం యాప్‌లో స్లాట్ ప్రారంభం అవుతుందని అన్నారు.

వైభవంగా శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో సోమప్ప నగర్‌లో వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను పల్లకి ఉత్సవం జరిపారు. ఆలయ కమిటీ ధర్మకర్త కేశవర్ధన, ప్రకాష్ పాల్గొన్నారు.

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

అక్రమార్కులకు ఉపాధి

✦ ఈకేవైసీతో బయటపడిన అనర్హులు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకంలో ఈకేవైసీ ప్రక్రియతో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. వేతనదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈకేవైసీ తప్పనిసరి చేయడంతో బోగస్ కార్డులు బయటపడ్డాయి. ఎమ్మిగనూరు క్లస్టర్ పరిధిలోని గోనెగండ్ల, ఎమ్మిగనూరు, సి.బెళగల్, గూడూరు, నందవరం మండలాల్లో 11,690 వేలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సగటు ఉపాధి కూలీ రూ.300 చొప్పున లెక్కించినా రూ.35 లక్షల వరకు అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. మరికొందరు ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉండటంతో మరిన్ని బయటపడే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు.

పనులు చేస్తున్న కూలీలు

75 శాతం మేరకు పూర్తి

ఎమ్మిగనూరు క్లస్టరులో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈకేవైసీ చేయిస్తున్నారు. జాబ్ కార్డులున్న 75శాతం మందికి ఈకేవైసీ పూర్తయింది. వాటిని పరిశీలించిన అధికారులు 11,690 వేల బోగస్ కార్డులను గుర్తించి రద్దు చేశారు. రద్దయిన వారిలో ఎవరైనా అర్హులు ఉంటే మరోసారి అప్పీలు చేసుకోవచ్చని ఏపీవో మహ్మద్‌బాషా చెప్పారు.

గత పాలనలో జరిగిన అక్రమాలు

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో చాలా వరకు అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. కొందరు పనులకు రాకుండానే ఇళ్ల వద్ద ఉంటూ వేతనాలు తీసుకున్నట్లు సామాజిక తనిఖీల్లో అధికారులు గుర్తించారు. రోజు వచ్చే కూలీ డబ్బుల్లో కొంత నాయకులకు ఉపాధి సిబ్బంది కాజేసినట్లు ఆరోపణలున్నాయి. మస్టర్లలో తప్పులు, వేతనాల చెల్లింపులో అక్రమాలు జాబ్‌కార్డులో ఉన్న చిరునామాలో వేతనదారుడు ఉండకపోవడం, ఉద్యాన పంటల కోసం ఉపాధి కార్డులు తీసుకోవడం తదితర అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఈ లెక్కన రూ.లక్షల్లో సొమ్ము పక్కదారి పట్టినట్లు అధికారులు భావిస్తున్నారు.

ఉపాధిహామీ పథకంలో ఈకేవైసీలో వివరాలు

మండలం	పంచాయతీలు	జాబ్‌కార్డులు	చేపట్టిన ఈకేవైసీ	తొలగించిన కార్డులు
బెళగల్	18	20571	17321	2169
గోనెగండ్ల	20	20212	16568	4848
గూడూరు	09	10545	8820	383
నందవరం	15	17864	13705	2326
ఎమ్మిగనూరు	17	20231	16717	1964

రాజ్యాంగమే దేశాభివృద్ధికి దిక్సూచి

కౌతాళం, కోడుమూరు గ్రామీణం, గూడూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, సి.బెళగల్, గోనెగండ్ల, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. కోడుమూరు జీవీఆర్ జడ్పీ పాఠశాల, ఠాగూర్ విద్యానికేతన్, గ్రామ పంచాయతీలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గూడూరు మండలంలోని కె.నాగలాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి మండల తెదేపా అధ్యక్షులు జె.సురేష్ నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఎమ్మిగనూరులోని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ కవిత ఆధ్వర్యంలో రాజ్యాంగం దినోత్సవం నిర్వహించారు. సి.బెళగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరీ ఆధ్వర్యంలో రాజ్యాంగం దినోత్సవం నిర్వహించారు. గోనెగండ్లలోని ఎంపీడీవో మణిమంజరి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే దేశాన్ని అభివృద్ధి చేయడానికి దిక్సూచి వంటిదని జైభీం ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంత్రాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కౌతాళం: కేజీబీవీ పాఠశాలలో పూలమాల వేసిన ఉపాధ్యాయులు


నివాళులు అర్పిస్తున్న జానయ్య

(c) eenadu

కర్నూలు

•కర్నూలు • పాణ్యం

ఓటర్ల మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల ఉప తహసీల్దార్లకు ఎస్.ఐ.ఆర్-2026పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బీఎల్‌వోలు ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి నిర్ణీత ఫారంలో ఓటరు వివరాలను సేకరించాలని చెప్పారు. ఆ తర్వాత డ్రాఫ్ట్ జాబితాలో పేర్లు ఉంచాలని స్పష్టం చేశారు. మరణించిన, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను నిర్ణీత ఫారాల్లో సేకరించి, నోటీసులు అందజేసి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో భాగంగా నగరంలో గురువారం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. మహాలక్ష్మినగర్, సోమప్పకాలనీ, ఎన్‌సీ సీక్యాంటిన్ తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: నరసింహారెడ్డినగర్‌లో కుక్కలు పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై దాడిచేస్తున్నాయి. - **స్థానికులు**

?: బుధవారపేట వీధుల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ చేయించాలి.- **వివేక్**

✔ కుక్కల్ని పట్టిస్తాం. కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తాం. **- నగరపాలక అధికారులు**

కాలువలు అధ్వానం.. పారిశుద్ధ్యం దయనీయం

పరిశీలన

కర్నూలు నగరపాలక సంస్థ, వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని పలు కాలనీల్లో మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. నేటికీ చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేదు. కచ్చా కాలువలే దిక్కయ్యాయి. ఈ కారణంగా మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. జనావాసాల్లోనే నిల్వ ఉంటోంది. శివారు కాలనీల్లో సమస్య తీవ్రంగా ఉంది. పాలకులు, అధికారులు స్పందించి కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రహదారులు అపరిశుభ్రం

● నగరపాలక సంస్థ పరిధిలోని 52 వార్డుల్లో సుమారు 8 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో చిన్న, పెద్ద కాలువలు కలిపి మొత్తం 640 కి.మీ మేర ఉన్నాయి. చాలా కాలనీల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ లేదు. ఖాళీ స్థలాల్లో మురుగునీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. దుర్వాసన, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎటుచూసినా మురుగే..

● కృష్ణానగర్, వెంకటేశ్వరనగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, తిలక్‌నగర్, శరీన్‌నగర్, ధనలక్ష్మినగర్, మహాలక్ష్మినగర్, పెద్దపాడు రస్తాలోని కాలనీలు, సంతోష్‌నగర్ సమీపంలోని కాలనీలు, నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంది.

● పెద్దపాడు సమీపంలోని బృందావన్ కాలనీ, రాజీవ్‌గృహకల్ప, శ్రీనివాసనగర్, శాంతినగర్, బుడగ జంగాల కాలనీ, అయ్యప్పనగర్, శివప్పకాలనీ, ఫరూక్‌నగర్‌లో డ్రైనేజీ కాలువలు నిర్మించలేదు.

● 19వ వార్డులోని నాజర్‌కాలనీ, భ్రమరాంబ మల్లికార్జున నగర్, సాయివైభవ్ నగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిల్వ ఉంటోంది.

● మారుతీ మెగాసిటీ, శివప్పనగర్, అయ్యప్పస్వామి నగర్, ఈశ్వరప్పనగర్ కాలనీల్లో ఎటుచూసినా మురుగునీరు దర్శనమిస్తోంది.

ఇది మమతానగర్‌లోనిది. కాలనీలో సరైన మురుగునీటి వ్యవస్థ లేదు. మురుగునీటి కాలువలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు రహదారులపై పారుతోంది. దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాలువల్లో పూడిక సైతం తీయడం లేదని దీంతో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు.

ఇది సంతోష్‌నగర్ సమీపంలోని ఈద్గా వద్ద జాతీయ రహదారి సర్వీసు రోడ్డుకు ఆనుకునే ఉన్న ఖాళీ స్థలం. కొన్ని నెలలుగా ఇందులో మురుగునీరు నిల్వ ఉంది. గత నెల మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు ఇది చెరువులా మారింది. పక్కనే కాలువ ఉన్నా నీరు అందులోకి వెళ్లే మార్గం లేదు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థినులు

కల్లూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సృజనాత్మకత మెరుగుపడుతుందని ప్రధానోపాధ్యాయురాలు శారద పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కాలనీలోని సాయి సుబ్బయ్య రవీంద్ర హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చరవాణి దుర్వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ పోటీల్లో ఎస్.నుస్రత్ ఫాతిమా (ఎనిమిదో తరగతి), పి.హర్షిణి (తొమ్మిదో తరగతి), కె.లక్ష్మీప్రతిభ (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ప్రతిభా పోటీలు.. సృజనకు మెరుగులు

కల్లూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : కృష్ణానగర్‌లోని సర్వేపల్లి విద్యా నిలయంలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. తొమ్మిదో తరగతి విద్యార్థులు కె.గగనదీపిక, సి.హుతిక, బి.అభినవ్ కార్తిక్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేవీ అరుణశ్రీ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో సర్వేపల్లి విద్యా నిలయం ఉపాధ్యాయులు

ప్రతిభ చూపిన విద్యార్థులతో జూనియర్ కళాశాల అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని ప్రిన్సిపల్ సరళాదేవి పేర్కొన్నారు. నగరంలోని బి.క్యాంపులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం 'డ్రోన్ టెక్నాలజీ' అన్న అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు జరిగాయి. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రోహన్, భూమిక, రహమాన్ అహ్మద్‌కు బహుమతులు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరపాలక ఇంజినీరింగ్ విభాగ డీఈ గంగాధర్ ఈ నెల 29వ తేదీ వరకు సెలవులపై వెళ్లారు. ఈ నేపథ్యంలో వార్డుల్లో జరిగే అభివృద్ధి పనులు, ఇతరాత్ర పనులను డీఈ పవన్‌కుమార్‌రెడ్డికి కేటాయిస్తూ నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

కర్నూలు నగరపాలకసంస్థ : నగరంలో ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్‌పై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: దేశ సమైక్యత, సమగ్రత రాజ్యాంగంతోనే సాధ్యమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక కార్యాలయంలో బుధవారం డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కల్లూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: దూపాడు సమీపంలోని అశోక మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డా.క్రాంతికాజ్ తాటికొండ, కళాశాల సీఈవో డా.హరీష్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని భంగ పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాతబస్తీలోని అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం కేవీపీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: నిడ్డూరు గ్రామంలో 18 మంది రైతులకు నకిలీ వరి విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు.

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన న్యాయవాది ఎస్.రంగారవికుమార్ జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు పీపీగా నియమితులయ్యారు.

ఆరోగ్యకరమైన జీవన శైలితోనే జబ్బులు దూరం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : ఆరోగ్యకరమైన జీవనశైలితోనే జబ్బులు దూరమవుతాయని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నారు. కల్లూరులోని అమ్మవారిశాలలో బుధవారం ధన్వంతరి జయంత్యుత్సవాలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్, ఆరోగ్యభారతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మోక్షేశ్వరుడు, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ద్వారం ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి కుమారస్వామితో కలిసి ఆయన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్యభారతి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డా.పార్థసారథి, డా.మోక్షేశ్వరుడు, డా.వెంకటరమణ తదితరులు

కార్మికులు, రైతులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వాలు

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం ద్వారా కార్మికులు, రైతులకు అన్యాయం చేస్తున్నాయని రైతు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. స్థానిక ఆర్‌ఎస్‌రోడ్డు కూడలి నుంచి కలెక్టరేట్ వరకు బుధవారం భారీ ర్యాలీ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు భక్తకన్నప్ప, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయ సూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్ : ప్రసూన న్యాయ కళాశాలలో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి

కర్నూలు నేరవార్తలు : అంబేడ్కర్‌కు హోంగార్డు సదరన్ రీజియన్ దళాధిపతి మహేష్‌కుమార్, ఏఎస్పీ హుసేన్‌పీరా, ఏఆర్ ఏఎస్పీ కృష్ణమోహన్ నివాళి

కర్నూలు సచివాలయం : కలెక్టరేట్‌లోని డీఆర్వో ఛాంబర్‌లో అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

భారత రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కర్నూలు నగరం, ఓర్వకల్లు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ.. దానికి కట్టుబడి ఉంటామని అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు బృందం

కర్నూలు వెంకటరమణకాలనీ : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యుత్తు ఎస్ఈ ప్రదీప్‌కుమార్ తదితరులు

కర్నూలు విద్య : ఆర్‌యూలో డా.బీఆర్ అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న ప్రొఫెసర్లు, ఉద్యోగులు

ఓర్వకల్లు : నన్నూరు ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రొఫెసర్లకు బాధ్యతల అప్పగింత

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్లకు బాధ్యతలు అప్పగిస్తూ వీసీ వెంకటబసవరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు రిజిస్ట్రార్ విజయకుమార్‌నాయుడు బుధవారం తెలిపారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్‌కు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్, ఫిజిక్స్ ప్రొఫెసర్ సీవీ కృష్ణారెడ్డికి అకడమిక్ అఫైర్స్ డీన్, తెలుగు ప్రొఫెసర్ నరసింహులుకు ఎగ్జామినర్ డీన్, బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డికి చీఫ్ వార్డెన్, గణితం ప్రొఫెసర్ వెంకటసుందరానంద్‌కు ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌తో పాటు అడిషనల్ వార్డన్, బోటనీ ప్రొఫెసర్ భరత్‌కుమార్‌కు ఐక్యూ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని స్థానిక మణికంఠ అయ్యప్పస్వామి, సూర్యనారాయణస్వామి, పాతబస్తీలోని లలితాపీఠంలో వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం కల్యాణం జరిపించారు.

సూర్యనారాయణస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి పూజలో భక్తులు

హైవేలో తప్పిన ప్రమాదం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలు నగర శివారులోని మానస ఢాబా వద్ద 44-జాతీయ రహదారిపై బుధవారం పెద్ద ప్రమాదం తప్పింది. అధీనా స్కూల్ బస్సు మానస దాబా వద్ద కూడలిలో యూటర్న్ తీసుకుంటుండగా.. వెనుక నుంచి టిప్పర్ ఢీకొట్టింది. దీంతో బస్సు అదుపుతప్పి డోన్‌వైపు నుంచి వస్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. వాహనాలు మాత్రం పాక్షికంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో విద్యార్థులు లేరు. కారులో ఉన్న సదరన్ రీజియన్ హోంగార్డు దళాధిపతి మహేష్‌కుమార్ కుమారుడు, కోడలు సురక్షితంగా బయటపడ్డారు. కర్నూలు తాలూకా స్టేషన్ పోలీసులు కేసు విచారిస్తున్నారు.

విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: అంతర్జాతీయ అబాకస్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ అన్వర్‌బాషా తెలిపారు. నగరంలోని మాధవనగర్‌లో ఉన్న నారాయణ పాఠశాలలో బుధవారం విద్యార్థినికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఆగస్టులో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి అబాకస్ పోటీల్లో తమ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.నిత్యశ్రీ ద్వితీయ స్థానం సాధించిందన్నారు. డిసెంబరు 4న జార్జియాలో నిర్వహించే అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈఈగా పదోన్నతి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో ఏఈఈగా పనిచేస్తున్న భానుప్రతాప్‌కు డీఈఈగా పదోన్నతి లభించింది. పదోన్నతిపై ఆయన్న విజయవాడ టిడ్కోకు బదిలీ చేస్తూ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఉలిందకొండ (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా కృషి చేస్తోందని ఆ బ్యాంకు హైదరాబాద్ రీజినల్ మేనేజర్, జోనల్ హెడ్ రితేష్‌కుమార్, తిరుపతి రీజినల్ హెడ్ అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో బీవోబీ శాఖ నూతన కార్యాలయ భవనాన్ని బుధవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వైపీ రమణారెడ్డి, ఎంపీడీవో జీఎన్‌ఎస్‌రెడ్డి, ఎల్‌డీఎం రామచంద్రరావు, బ్యాంకు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న బ్యాంకు ప్రతినిధులు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బిర్లా ఓపెన్‌మైండ్ పాఠశాల ఛైర్మన్ ఏవీ రమణారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన బిర్లా సౌత్ జోనల్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన కర్నూలు బిర్లా ఓపెన్‌మైండ్ స్కూల్ జట్టును పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో సీఈవో చరిత, మేనేజింగ్ డైరెక్టర్ హవీష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: సర్వజన వైద్యశాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నగర కార్యదర్శి విజయరామాంజినేయులు డిమాండు చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఏజెన్సీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ.. అగ్రిమెంటు ప్రకారం కాకుండా తక్కువ వేతనాలు చెల్లించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. మంత్రి టీజీ భరత్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో హమాలి వర్కర్స్ యూనియన్ కృష్ణ, సీఐటీయూ నాయకులు కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII 1951 క్రింద ఏర్పాటు చేయబడినది)
APSFC
కర్నూలు శాఖ, డోర్ నెం.: 50/706సి, బిర్లాగెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002, ఫోన్: 08518-229056

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(అనుబంధం - IV క్రింద చట్టం ప్రకారం - రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రావణ్ పాలీమర్స్** మరియు ఆస్తి యజమాని/ షూరిటీ వారికి నోటీసులో తెలిపిన బకాయి **రూ. 32.06 లక్షలు (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఆరు వేల రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా వారిని కోరుతూ **తేది.24-09-2025 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత/హామీదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సదరు చట్టం లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ దిగువ సంతకందారు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.26-11-2025న** స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత/హామీదారు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను చెల్లించవలసిన బకాయిలు **రూ. 32.06 లక్షలు** మరియు జమకూడు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ కర్నూలు బ్రాంచ్** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు: కర్నూలు జిల్లా, కర్నూలు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలో కర్నూలు సిటీ, అరోరా నగర్, సర్వే నెం. 731/2, 732/2 & 734 ద్వారా ప్లాట్ నెం. 296, డి.నెం.50-348-L-18A లో 133.30చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి.

హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 295, డి.నెం.50-348-1/5 తో గల శ్రీ సుబ్బన గారి ఇల్లు, **దక్షిణం:** ప్లాట్ నెం. 297, డి.నెం.50-348-18 శ్రీ యం. ఓబయ్యగారి ఇల్లు, **తూర్పు:** ఇతరుల స్థలం, **పడమర:** రోడ్డు.

తేది: 26-11-2025, ప్రదేశం: కర్నూలు — సం/-అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

ఐదో ఠాణా.. పదేళ్లుగా కలేనా

☛ ఆమోదానికి నోచుకోని ప్రతిపాదనలు

☛ నగరంలో గాడితప్పిన శాంతిభద్రతల నిర్వహణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రమైన కర్నూలు నగరం రోజురోజుకు విస్తరిస్తోంది. జనాభా వేగంగా పెరుగుతోంది. ఈ క్రమంలో దొంగతనాలు, హత్యలు, దాడులు, కబ్జాలు, రోడ్డు ప్రమాదాలు తదితర నేరాలు అధికమయ్యాయి. నేరాలను నియంత్రించడం పోలీసు శాఖకు కష్టంగా మారింది. శాంతిభద్రతల పరిరక్షణకు కొత్త పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలకు ఏళ్లుగా ఆమోదం లభించని పరిస్థితి. ఫలితంగా శివారు కాలనీల ప్రజలు అభద్రత మధ్య జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొంది.

తప్పని ఎదురుచూపులు

కర్నూలు నగరంలో ఎనిమిది లక్షల జనాభా ఉంది. జోహరాపురం నుంచి పాతబస్టాండు వరకు వన్‌టౌన్, పాతబస్టాండు నుంచి ఆనంద్ థియేటర్ వరకు టూటౌన్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. బుధవారపేట వంతెన నుంచి నందికొట్కూరు రోడ్డులోని సెయింట్ జోసఫ్ కళాశాల వరకు కర్నూలు మూడో పట్టణ పోలీసుస్టేషన్ పరిధి విస్తరించి ఉంది. సంతోష్‌నగర్ నుంచి గుత్తి పెట్రోలు బంకు వరకు నాలుగో పట్టణ ఠాణా పరిధి ఉంది. ఈ స్టేషన్ల పరిధిలో ఇళ్లు, వాణిజ్య కేంద్రాలు, అపార్ట్‌మెంట్లు, కొత్త కాలనీలు పెరిగిపోతున్నాయి. సమస్యాత్మక కాలనీలు, మూడు హైవేలు ఉన్నాయి. ఎక్కువ వైశాల్యం ఉండటం.. సిబ్బంది సరిపడా లేకపోవడంతో అన్ని ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు, నేరగాళ్లపై నిఘా కొరవడుతోంది. నేరాల కట్టడి కష్టంగా మారింది. రెండు స్టేషన్ల పరిధిలో నిత్యం చోరీలు జరుగుతున్నాయి.

విభజనకు నోచుకోని నాలుగో పట్టణ ఠాణా

● 3, 4వ పట్టణ ఠాణాలు, తాలూకా స్టేషన్ పరిధిని పునర్విభజించి కర్నూలులో మరో పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని పదేళ్ల కిందట ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికీ వాటికి ఆమోదం లభించలేదు.

ఆరేళ్లుగా అతీగతి లేదు

నగర పరిధిలో ప్రతిరోజూ 3.5 లక్షల వాహనాలు తిరుగుతున్నాయి. రహదారులు విస్తరణకు నోచుకోకపోవడంతో రద్దీ సమస్య తీవ్రమవుతోంది. నంద్యాల చెక్‌పోస్టు నుంచి కలెక్టరేట్, రాజ్ విహార్, ఆర్టీసీ బస్టాండు మీదుగా బళ్లారి చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిలో ఒక్కచోట చిన్న ప్రమాదం జరిగినా.. ఏదైనా నిరసన, ఆందోళన కార్యక్రమం చేపట్టినా ట్రాఫిక్ స్తంభించిపోతోంది.

● నగరంలో 32 ట్రాఫిక్ పాయింట్లు ఉన్నాయి. కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో సీఐతో పాటు ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, హోంగార్డుల కలిపి 65 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత కారణంగా అన్ని పాయింట్లలో పోలీసులను నియమించడం సాధ్యం కావడం లేదు. ఒక్క బళ్లారి చౌరస్తా కూడలిలోనే ఉదయం నుంచి రాత్రి వరకు ఎనిమిది మంది పోలీసులు పనిచేయాల్సి వస్తోంది. సిబ్బంది కొరత కారణంగా ట్రాఫిక్ నియంత్రణ కష్టంగా మారింది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని గతంలో రెండో ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌కు ప్రతిపాదనలు పంపారు. ఇందుకోసం సి.క్యాంపు కూడలిలో ఓ ప్రభుత్వ భవనాన్ని కూడా ఎంపిక చేశారు. ఆరేళ్ల నుంచి ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పోలీసుశాఖ ఉన్నతాధికారులు కొత్త స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిపెట్టి.. నగరంలో శాంతిభద్రతలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని బాపూజీనగర్‌కు చెందిన ఆనందమ్మ (42) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. కాలనీకి చెందిన శేఖర్, ఆనందమ్మ దంపతుల కుమారుడు కొంతకాలం కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. ఆ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన ఆమె మంగళవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకున్నారు. కుటుంబ సభ్యులు గుర్తించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

అగ్ని ప్రమాదంలో తల్లీకూతుళ్లకు గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని గౌలిగేరివీధిలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో శశికళ, ఆమె కుమార్తెలు నాలుగేళ్ల మౌనిక, ఏడాది వయసున్న అన్విక స్వల్పంగా గాయపడ్డారు. వంట చేసే సమయంలో సిలిండర్ పైపు ఊడిపోయి గ్యాస్ లీకవడంతో మంటలు వ్యాపించాయి. వెంటనే శశికళ అప్రమత్తమై మంటలు ఆర్పివేశారు. అనంతరం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు.

(c) eenadu

ఖాతాకు చేరని ఖనిజ నిధి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో గనులు, క్వారీల సీనరేజీ రుసుము ప్రభుత్వ ఖాతాకు చేరడం లేదు. నంద్యాల జిల్లాలో 250, కర్నూలులో 150 వరకు లీజులున్నాయి. వీటి నుంచి పన్ను వసూలు చేసే బాధ్యతను ప్రభుత్వం ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. ఆగస్టులో ఒప్పందం కుదరగా గత రెండు నెలలుగా వసూళ్లు ప్రారంభించింది. నిబంధనల మేరకు సీనరేజీ ఛార్జీల్లో 30 శాతం డీఎంఎఫ్‌కు చెల్లించాల్సి ఉంది. ఈ మొత్తాన్ని గనుల శాఖ కార్యాలయానికి నేరుగా పంపాల్సి ఉండగా.. గుత్తేదారు సంస్థ జమ చేయడం లేదు.

గుత్తేదారు సంస్థ నిర్లక్ష్యం

❍ డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, బనగానపల్లి డివిజన్ పరిధిలోని బనగానపల్లి, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల, పాణ్యం, గడివేముల, ఆళ్లగడ్డ, మహానంది, కృష్ణగిరి, ఓర్వకల్లు, వెల్దుర్తి, దేవనకొండ, సి.బెళగల్, గూడూరు మండలాల్లో గనులు, క్వారీలు ఉన్నాయి.

❍ ఒప్పందం ప్రకారం గుత్తేదారు సంస్థ ప్రతి నెలా రూ.14 కోట్లను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇందులో రూ.10.50 కోట్లు రుసుము, రూ.3 కోట్లు డీఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మైనింగ్ ఫండ్), రూ.50 లక్షల వరకు ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంది.

❍ డీఎంఎఫ్ కింద ఉమ్మడి జిల్లాకు ప్రతి నెలా వసూలయ్యే రూ.3 కోట్లలో అధిక భాగం నంద్యాల జిల్లా నుంచే వస్తోంది. ప్రభుత్వ ఖాతాకు ప్రతి నెలా తప్పనిసరిగా డీఎంఎఫ్ జమ కావాల్సి ఉంది. ఒప్పందం చేసుకుని రెండు నెలలు దాటినా ఈ నిధులు జమవడం లేదు.

పల్లె ప్రగతిపై ప్రభావం

❍ నంద్యాల జిల్లాలో 19 సిమెంట్ గ్రేడ్ మైనింగ్ లీజులు, 66 నాపరాయి లీజులు, ఆరు రోడ్ మెటల్ క్వారీ లీజులు ఉన్నాయి. ఏటా డీఎంఎఫ్ రూపంలో లభించే రూ.36 కోట్లు గనుల ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు వెచ్చించాల్సి ఉంది.

❍ బనగానపల్లి నియోజకవర్గంలోని పలుకూరు, రామకృష్ణాపురం, చెర్పుపల్లి, బీరవోలు, రామతీర్థం, అవుకు మండలం రామాపురం, చెర్లోపల్లి, కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె, బెలుం తదితర గ్రామాల నుంచి గతంలో పెద్దఎత్తున డీఎంఎఫ్ ఖాతాల్లో నిధులు జమయ్యేవి. ప్రస్తుతం ప్రైవేటు ఏజెన్సీకి వసూళ్ల బాధ్యత అప్పగించడంతో వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.

బుల్లెట్ రైలు పరుగుకు అడుగులు



డోన్, న్యూస్‌టుడే: దేశంలో ముఖ్య నగరాలైన హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బుల్లెట్ రైలు ఏర్పాటు కోసం సర్వే పనులు జరుగుతున్నాయి. డోన్ పరిధిలోని జాతీయ రహదారి వెంట సుమారు 0.25 కి.మీ. దూరంలోనే ఈ రైల్వేలైను ఏర్పాటు కోసం పలుచోట్ల డ్రిల్లింగ్ చేపట్టే పనులు సిబ్బంది చేపడుతున్నారు. డోన్‌తో పాటు ఇప్పటికే పలు గ్రామాల్లోని జాతీయ రహదారి వెంట బోరు బండితో డ్రిల్లింగ్ చేపడుతూ మట్టి, నేల స్వభావాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. గంటకు 300 కి.మీ. వేగంతో వెళ్లేలా ఏర్పాటు చేసే లైను నిర్మాణానికి ఎక్కడెక్కడ అనువైన ప్రాంతం ఉందనే విషయాలపై సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు.

పంటిబిగువున భరించాల్సిందే

■ ప్రైవేటుకెళ్తేనే వైద్యం

● పంటి నొప్పి తీవ్రం కావడంతో నందికొట్కూరుకు చెందిన సుంకన్న మంగళవారం స్థానిక సీహెచ్‌సీకి వెళ్లారు. అక్కడ వైద్యుడు లేకపోవడంతో వెంటనే కర్నూలు సర్వజన వైద్యశాలకు వచ్చారు. ఇక్కడ ఎక్స్‌రే తీశారు. పన్ను తీసేయాలని.. బుధవారం రమ్మని చెప్పి పంపారు. ఆయన నొప్పితో బాధపడుతూనే వెనుదిరిగారు. బుధవారం మళ్లీ వచ్చి చికిత్స చేయించుకున్నారు.

● ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేసే‘దంత’ మొక్కుబడి వైద్యమే. చాలాచోట్ల డెంటల్ ఛైర్లు లేవు.. పుచ్చువంటి సమస్యలు, సిమెంట్ వేయడం, స్కేలింగ్ లాంటి సేవలు అందించాల్సి ఉన్నా రకరకాల కారణాలు చెప్పి బాధితులను వెనక్కి పంపిస్తున్నారు. దీనికితోడు ఎన్టీఆర్ వైద్యసేవల కింద పంటి వైద్యం లేకపోవడంతో పంటి జబ్బుల బారినపడిన వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల, ఆదోని వైద్యం

ప్రాథమికస్థాయిలో వదిలేశారు

▸ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సీహెచ్‌సీ) ఉంటున్న దంత వైద్యులు వారంలో మూడు రోజులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీహెచ్‌సీ) వెళ్లి సేవలందించాలని ఉత్తర్వులున్నాయి. అక్కడ యంత్రాలు లేకపోవడాన్ని సాకుగా చెప్పి వెళ్లడం లేదు.

▸ సీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యులు మూడు రోజులు పీహెచ్‌సీలలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమానికి, పాఠశాల స్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవ్వాలి. ఇవి సరిగా కొనసాగడం లేదు.

▸ జాతీయ ఆరోగ్య మిషన్ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందించాలి. ఒప్పంద ప్రాతిపదికన దంత వైద్యులను నియమించుకోవాలని ఉత్తర్వులు ఉన్నాయి. ఇందుకు కేంద్రమే నిధులు అందిస్తున్నా అదనపు సిబ్బందిని నియమించడం లేదు. ఉన్నవారినే అటూఇటూ తిప్పుతున్నారు.

సీహెచ్‌సీలు నామమాత్రమే

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 18 సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. అక్కడ దంత వైద్యులున్నా.. పరికరాల కొరత వేధిస్తోంది. శస్త్రచికిత్స చేయాలన్నా, రోగిని పరీక్షించాలన్నా ఎక్స్-రే ప్రధానం. చాలాచోట్ల డెంటల్ ఎక్స్-రే యంత్రం, సహాయకులు లేక సేవలు అందడం లేదు. పంటి సమస్యలతో వచ్చిన వారికి మందులు రాసిచ్చి సర్వజన వైద్యశాలకు పంపిస్తున్నారు.

▸ రూట్ కెనాల్ చేయాలంటే పది రకాల వైద్య పరికరాలు కావాలి. వీటికి సంబంధించి ప్రతిపాదన పంపితే సగమే ఇస్తున్నారు. మిగిలిన వాటికి టెండర్ పిలవాలంటే మూడు నెలలు పడుతోంది. పూర్తి సామగ్రి వచ్చే లోపు మొదట్లో వచ్చిన సామగ్రి గడువు తీరిపోతుంది.

▸ కొత్తగా పళ్లు బిగించడానికి జిల్లా వ్యాప్తంగా ఒక ఏజెన్సీ మాట్లాడుకుని తెప్పించుకొనే వెసులుబాటు ఉంది. ఎవరూ పట్టించుకోవడం లేదు.

ఆళ్లగడ్డ: సామాజిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యానికి సంబంధించిన ఎక్స్‌రే సేవలు, డెంటల్ ఛైర్ అందుబాటులో లేవు.

సర్వజన.. మెరుగైన సేవలు కలేనా

▸ జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో దంత వైద్య సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. నిత్యం 35 నుంచి 40 వరకు ఓపీ ఉంటుంది. కేవలం అసోసియేట్ ప్రొఫెసర్ మాత్రమే ఉన్నారు. ఆయన సెలవులో వెళ్తే రోగులకు ఇబ్బందులే. అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ నిపుణులైన వైద్యులు లేరు.

▸ ఒక ఎస్‌ఆర్‌వో, అసిస్టెంట్, ఒక ప్రొఫెసర్ ఉండాలి. ఈ పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. ప్రత్యేకంగా శస్త్రచికిత్స గది, వార్డు లేకపోవడంతో రోగులకు మెరుగైన వైద్యం అందడం లేదు.

సున్నిపెంటకు ఎన్నికలు

ఈనాడు, నంద్యాల, సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంట పంచాయతీకి ఎన్నికలు నిర్వహించేందుకు యంత్రాంగం కసరత్తు ఆరంభించింది. శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో వందలాది మంది సున్నిపెంటలో నివాసం ఉండేవారు. వారికి అవసరమైన సేవలు అందించడానికి, వ్యాపార అవకాశాలు దృష్టిలో ఉంచుకుని పలువురు సున్నిపెంట ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారు. ప్రస్తుతం జనాభా 25 వేలకు చేరింది. వారిలో 17 వేల మంది ఓటర్లు ఉన్నారు. పంచాయతీగా 2018లో ప్రకటించినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడంతో అన్వర్‌బాషా, ఇస్మాయిల్ అనే ఇద్దరు గ్రామస్థులు హైకోర్టును ఆశ్రయించారు. వారి తరఫున అదే గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది డి.కాశీరావు వాదించారు. ఎన్నికలు జరపకపోవడంతో కేంద్ర నిధులు రావడం లేదని, దీంతో గ్రామాభివృద్ధి కుంటుపడిందని వాదించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు కౌంటర్ వేయాలని హైకోర్టు ఆదేశించడంతో వారు కూడా కౌంటర్ వేశారు. ఎన్నికలు నిర్వహించడానికి తాము సుముఖంగా ఉన్నామని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు పొందుపరచిన కౌంటర్లో ప్రకటించింది. ఎన్నికల కమిషన్‌కు ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనే సున్నిపెంటకు కూడా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది.

బతుకు ప్రయాణం..ప్రమాదకరం

ప్రమాదకర ప్రయాణాలతో ప్రాణాలు పోతున్నా కనువిప్పు కలగడం లేదు. కోవెలకుంట్ల మండలం అమడాల గ్రామ సమీపంలో ట్రాక్టరు ఇంజిన్‌పై మహిళా కూలీలు ప్రమాదకరంగా ప్రయాణించారు. ట్రాక్టరు ఇంజిన్ వెనకవైపు అమర్చిన వ్యవసాయ పరికరంపై కూర్చొన్నారు. ఏమాత్రం పట్టు జారినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం, కోవెలకుంట్ల పట్టణం

ధ్రువపత్రాల పరిశీలన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలో ఏపీఎస్‌ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్ చేసేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని ప్రభుత్వ ఐటీఐ కళాశాలల జిల్లా కన్వీనర్ ఎస్.ప్రసాదరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలులోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో డిసెంబరు 4వ తేదీ ఉదయం 9 గంటలకు పరిశీలన ఉంటుందన్నారు.

సుంకేసుల బ్యారేజీ వద్ద 11వ గేటు నుంచి నీటి వృథా

సుంకేసుల.. లీకేజీలు ఆపేదెలా?

● నిత్యం 300-400 క్యూసెక్కుల నీరు వృథా

రాయలసీమ తాగు, సాగునీటి అవసరాలు తీర్చడంలో కీలకమైన సుంకేసుల జలాశయం గేట్ల లీకేజీలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం 300- 400 క్యూసెక్కుల మేర వృథా అవుతోంది. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం జలాశయాల నిర్వహణకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. దెబ్బతిన్న గేట్ల ఇనుప తాళ్లు, రబ్బరు సీళ్లను మార్చలేకపోయారు. గ్రీజు పూసేందుకు కూడా కాసుల కొరత వేధించింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా లీకేజీలను అరికట్టేందుకు ఇంజినీర్లు చర్యలు చేపట్టారు.

– న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి

ఆగమేఘాలపై పనులు

● గేట్ల లీకేజీలను అరికట్టకపోతే 3 నెలల్లో సుంకేసుల జలాశయం ఖాళీ అయ్యే ప్రమాదముందని నీటి పారుదల శాఖ అధికారులు గుర్తించారు. ఆగమేఘాల మీద మరమ్మతులు ప్రారంభించారు. 9 గేట్ల నుంచి నిత్యం 400 క్యూసెక్కుల వరకు నీరు వృథాగా పోతున్నట్లు తేల్చారు. ప్రస్తుతం సుంకేసులకు 3,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండటంతో లీకేజీల ద్వారా నీరుపోతున్నా జలాశయంలో 1.230 టీఎంసీల నిల్వ కొనసాగుతోంది.

● కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంలో ఈ జలాశయం కీలకపాత్ర పోషిస్తోంది. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేపట్టారు.

రూ.65 లక్షలతో..

● సుంకేసుల ఆనకట్టకు 30 గేట్లు ఏర్పాటు చేశారు. దాదాపు అన్నింటినుంచి నీరు లీకవుతోంది. 1, 11, 13, 14, 16, 18, 19, 26, 28 గేట్ల నుంచి భారీగా వృథా అవుతోంది. అన్ని గేట్లకు పూర్తిస్థాయిలో రబ్బర్ సీళ్లు అమర్చి ఆధునికీకరించేందుకు రూ.65 లక్షల ఎస్‌డీఎంఎఫ్ నిధులు వెచ్చిస్తున్నారు.

● తుంగభద్ర నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో స్టాప్‌లాగ్‌లు ఏర్పాటు చేసుకుని, గేట్లకు మరమ్మతులు ప్రారంభించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేసి లీకేజీలను అరికడతామని కేసీ కాలువ ఈఈ ప్రతాప్ తెలిపారు.

కౌలుకోలేని దెబ్బ

కర్నూలు వ్యవసాయం, నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఉమ్మడి కర్నూలు జిల్లాలో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఉమ్మడి జిల్లాలో 99 ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. నంద్యాల జిల్లా పరిధిలో కేవలం రెండు సంఘాలు మాత్రమే 12 మంది కౌలుదారులకు రూ.5.50 లక్షల పంట రుణాలివ్వగా కర్నూలు జిల్లాలో ఏ ఒక్క ప్రాథమిక సహకార సంఘం కూడా అందించలేదు. బ్యాంకులు కౌలుదారులకు వ్యక్తిగతంగా రుణాలు ఇవ్వడం లేదు. బ్యాంకుల్లో రుణాలు అందకపోవడంతో బయట అప్పులు చేసి పెట్టుబడి పెడుతున్నారు. మరోవైపు పెట్టుబడి సాయం అందక నిరీక్షించాల్సి వస్తోంది. గిట్టుబాటు ధరలు లభించక ఇబ్బందులు పడుతున్నారు.

కార్డులిచ్చి.. చేతులు దులిపేసుకుని

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతేడాది 50 వేల మందికిపైగా సాగుదారు హక్కు పత్రాలు (సీసీఆర్‌సీ) ఇచ్చారు. కౌలుదారులకు బ్యాంకులు వ్యక్తిగతంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.1.60 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో నిర్ణయించారు. కానీ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.

▸ 20245-25లో ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి రూ.150 కోట్ల మేర రుణాలివ్వాలని లక్ష్యం నిర్దేశించగా కనీసం రూ.4 కోట్లు కూడా బ్యాంకులు ఇవ్వలేదన్న విమర్శలున్నాయి.

▸ 2025-26లో ఉమ్మడి జిల్లాలో రూ.150 కోట్ల మేర రుణాలివ్వాలని నిర్దేశించగా 350 మందికి కూడా రూ.3 కోట్లు కూడా ఇవ్వలేదు.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరా రూ.26 వేలు చొప్పున 12 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశా. పెట్టుబడి ఎకరాకు రూ.30 వేలు పైనే అయ్యింది. ఎకరాకు 30 బస్తాలు కూడా రాలేదు. ఆరేళ్ల నుంచి సాగు చేస్తున్నా. ఇప్పటి వరకు కౌలు కార్డు లేదు. గతంలో కార్డు కోసం ప్రయత్నాలు చేసినా రాలేదు. ప్రభుత్వ పథకాలు ఏవీ రావడం లేదు. కనీసం బ్యాంకులో అయినా రుణాలు తీసుకోవడానికి కుదరడం లేదు. అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గిట్టుబాటు ధర కూడా సరిగా లేదు. ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలి.

– సుబ్బరాయుడు, బాచాపురం

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

సీసీఆర్ కార్డులు	కర్నూలు	నంద్యాల
ఇవ్వాల్సినవి	25 వేలు	30 వేలు
ఇచ్చినవి	24,769	16,389

పెట్టుబడి సాయమేదీ?

అన్నదాత సుఖీభవ రెండో విడతలో భాగంగా కౌలు రైతులకు ఏడాదికి రూ.20 వేల సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రెండో విడతలో రూ.10 వేలు, మూడో విడతలో రూ.10 వేలు ఇస్తున్నట్లు చెప్పింది. సాగుదారు హక్కు పత్రాల ఆధారంగా రెండో విడతలో ఇస్తామన్న సాయం నేటికీ అందలేదు. ఉమ్మడి జిల్లాలో 41,158 మందికి సీసీఆర్‌సీ కార్డులిచ్చారు. వీరిలో ఎంతమందికి పెట్టుబడి సాయం అందిస్తారన్నదానిపై స్పష్టత కరవైంది.

ఈ-పంట నమోదు అంతంతే..

సీసీఆర్‌సీ కార్డులున్న రైతులు గడువులోగా ఈ.పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాలిచ్చారు. కానీ అధికారులు అందరి వివరాలు నమోదు చేయలేదు. కర్నూలు జిల్లాలో 24,769 మందికి సీసీఆర్‌సీ కార్డులు పంపిణీ చేయగా అందులో కేవలం 11,801 మందికి సంబంధించి 25,802 ఎకరాలకు మాత్రమే ఈ.పంట నమోదు చేశారు. సీసీఆర్‌సీ కార్డుల పంపిణీలో నంద్యాల జిల్లా వెనుకబడింది. ఈ-పంట నమోదు అధ్వానంగా ఉంది.

భక్తులకు బురిడీ

■ నకిలీ వెబ్‌సైట్లతో మోసాలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్లు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారు. శ్రీశైల మల్లన్న క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులొస్తుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు వసతి, దర్శనం టికెట్ల కోసం ఎక్కువగా ఆన్‌లైన్‌పైనే ఆధారపడుతుంటారు. దీంతో దేవస్థానాల పేర్లు పోలిన వెబ్‌సైట్లు రూపొందించి బురిడీ కొట్టిస్తున్నారు. పర్యాటక శాఖ హరిత రిసార్ట్‌ను హోటల్ పేరుతో పర్యాటకులను మోసగించిన వ్యవహారం రెండు రోజుల కిందట వెలుగులోకి వచ్చింది. శ్రీశైల దేవస్థానానికి చెందిన మల్లికార్జునసదన్, గంగాసదన్ పేరుతో వసతి గదులు కల్పిస్తామని నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి డబ్బులు దండుకుంటున్నారు.

సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే..

❑ శ్రీశైలానికి వచ్చే భక్తులు గర్భాలయ, సామూహిక అభిషేకాలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తారు.

❑ స్పర్శ దర్శనం కోసం ఎక్కువగా తాపత్రయ పడుతుంటారు. శ్రీభ్రమరాంబాదేవికి కుంకుమార్చన పూజలు చేసేందుకు ప్రాధాన్యమిస్తారు.

❑ సంఖ్య పెరగడంతో తితిదే తరహాలోనే ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లను శ్రీశైలం దేవస్థానం భక్తులకు జారీ చేస్తోంది.

❑ శ్రీశైల దేవస్థానం ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in ద్వారా అభిషేకాలు, కుంకుమార్చన, స్పర్శ దర్శనాలేకాక హోమాలు, కల్యాణాలు, ఇతర ఆర్జిత సేవలన్నీ కలిపి రోజుకు 4,700 టికెట్లు అందుబాటులో ఉంచుతోంది. గదులు బుకింగ్ చేసుకునే సదుపాయం ఉంది. అధికారిక వెబ్‌సైట్లను వినియోగించుకోవాలని ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

శ్రీశైలంలో షష్ఠి మహోత్సవం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో బుధవారం షష్ఠి మహోత్సవం జరిగింది. ఉదయం శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)కి దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, స్థానాచార్యులు అభిషేకం, పుష్పార్చనలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూర్ణాహుతి జరిపించారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి మంగళవారం, కృత్తికా, షష్ఠి రోజుల్లో సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలు జరుగుతాయని ఈవో తెలిపారు.

పాస్‌పోర్టు కావాలా.. తపాలాలో పొందొచ్చు

ఉన్నత విద్య, ఉపాధి, పర్యాటక ప్రాంతాల సందర్శనకు విదేశాలకు వెళ్తుంటారు. ఇందుకు పాస్‌పోర్టు తప్పనిసరి. తపాలా కార్యాలయంలోనూ దీన్ని పొందే అవకాశం ఉంది. కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాల్లోని ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఈ సౌకర్యం ఉంది.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

దరఖాస్తు ఇలా

● పాస్‌పోర్ట్‌ఇండియా.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబరుతో రిజిస్టర్ చేసుకొని పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. లాగిన్తై దరఖాస్తు నింపాలి.

● వ్యక్తిగత సమాచారం, చిరునామా వంటి వివరాలు నమోదు చేయాలి.

● నమోదు పూర్తయ్యాక ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి. ఊరు, కేంద్రాన్ని సెలెక్ట్ చేసుకుంటే ఏ తేదీ, ఎన్ని గంటలకు రావాలో సూచిస్తారు.

రుసుము

కొత్త పాస్‌పోర్టుకు పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ.1,000 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. స్లాట్‌లో బుక్ చేసుకున్న తపాలా కార్యాలయానికి కేటాయించిన తేదీలో వెళ్లాలి.

12 రకాల పత్రాల్లో ఏదో ఒకటి

చిరునామా, పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి, దరఖాస్తు ఫీజు చెల్లించిన పత్రం ప్రింట్, చిరునామా, పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం అసలు, నకలు తీసుకెళ్లాలి.

నేరుగా ఇంటికే పంపిస్తారు

అసలు పత్రాలు చూసి ఒక సీరియల్ నంబరు ఇస్తారు. ఫొటో, వేలి ముద్రలు సేకరిస్తారు. దరఖాస్తు పరిశీలించి ఒక పత్రం ఇస్తారు. చరవాణికి నంబరు వస్తుంది. దానితో స్టేటస్ తెలుసుకోవచ్చు. చివరగా పోలీసు విచారణ ఉంటుంది. ఏమైనా కేసులు ఉన్నాయో విచారిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే పోలీసులు నివేదికను పైఅధికారులకు పంపిస్తారు. ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్ పోర్టు తపాలాలో వస్తుంది.

విద్యార్థికి శుద్ధజలం

డోన్ ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆర్వో ప్లాంటును అమర్చుతున్న టెక్నీషియన్లు

సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు శుద్ధజలం అందించాలని ‘కూటమి’ ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పోస్టు మెట్రిక్ 19, ప్రీ మెట్రిక్ వసతి గృహాలు 54 వరకు ఉన్నాయి. ఆయా వసతి గృహాల్లో 13,117 మంది చదువుకుంటున్నారు. చాలా చోట్ల మంచినీటి సౌకర్యం లేదు.. బోర్లు ఉన్నా ఉప్పు నీరు వస్తోంది.. కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. దీన్ని గమనించిన ప్రభుత్వం ‘పీఎం అజయ్’ కింద ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తొలి విడత ఉమ్మడి జిల్లాలో 21 ఏర్పాటు చేయనున్నారు. 120 లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ట్యాంకులూ బిగిస్తారు. ఇందుకు ఒక్కోదానికి రూ.1.5 లక్షలు వెచ్చించనున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కోచోట ఒకటి నుంచి మూడు వరకు ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కొన్ని వసతి గృహాల్లో యంత్రాలు బిగించారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

వసతి గృహం మంజూరు

ప్రాంతం	సంఖ్య
ఆదోని	4
పత్తికొండ	3
కృష్ణగిరి	1
కర్నూలు	4
డోన్	3
జూపాడుబంగ్లా	1
పాములపాడు	1
నంద్యాల	4

దారి.. దోపిడీ

ఈనాడు, కర్నూలు: కర్నూలు నగర శివారులో గత నెల 16వ తేదీన నిర్వహించిన ప్రధాని సభకు వెచ్చించిన నిధుల్లో భారీగా దోపిడీ జరిగినట్లు తెలుస్తోంది. 450 ఎకరాల్లో సభ నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. అత్యవసరం పేరుతో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం చేశారు. అవసరం లేకపోయినా రోడ్లు వేశారు. వాటిలో ఎక్కడా నాణ్యత పాటించలేదు. రహదారుల నిర్మాణానికి ఒక్క ఆర్‌అండ్‌బీ అధికారులే ఏకంగా రూ.18.17 కోట్ల వరకు వెచ్చించారు.

రోడ్డు	★పొడవు(కి.మీ)
నాలుగు	2.358
రెండు	2.349
రెండు (వెట్‌మిక్స్)	3.701
ఒక వరుస(వెట్‌మిక్స్)	5.655



నెలరోజులకే తారుమారు

కుంగిన మార్గం

● జాతీయ రహదారి నుంచి సభా వేదిక సమీపం వరకు నిర్మించిన నాలుగు వరుసల రహదారి కుంగింది. రహదారుల నిర్మాణంతో ‘మార్గం’ సుగమం అవుతుందని భావించాం.. నెలరోజులకే చెదిరిపోయాయని” స్థానికులు పేర్కొంటున్నారు.

● కొన్నిచోట్ల చిప్స్ పోసి వదిలేశారు.. కింద వెట్‌మిక్స్ పోయకపోవడం, తారు పోసి రోడ్డు రోలర్‌తో తొక్కించక పోవడంతో వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

● లేఅవుట్‌కు చెందిన కొందరితో కుమ్మక్కై కొన్ని చోట్ల మాత్రం మంచిగా రహదారులు నిర్మించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● పదుల సంఖ్యలో విద్యుత్తు స్తంభాలను లేఅవుట్లోనే వదిలేశారు. నియంత్రికలు ఏర్పాటు చేయడానికి ఉపయోగించే కాంక్రీటు పిల్లర్లు కూడా ఉన్నాయి.

తరలిపోతున్న వెట్‌మిక్స్

రహదారుల నిర్మాణానికి వినియోగించిన వెట్‌మిక్స్ తవ్వేస్తున్నారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ పరిమాణం ధర రూ.3 వేల వరకు పలుకుతున్నట్లు సమాచారం. నన్నూరు టోల్‌గేటు సమీపంలో ఉన్న కొన్ని వెట్‌మిక్స్ రహదారులను తవ్వేసి కంకర మొత్తాన్ని పక్కనే కుప్పలుగా పోశారు. కొన్ని రహదారులు అధ్వానంగా మారి రాళ్లు తేలాయి.

మొక్కలు మాయం...

లేఅవుట్ పరిధిలో వేలాది మొక్కలు నాటారు. బాగా ఏపుగా పెరిగిన మొక్కలను తీసుకొచ్చి వందలాది మంది సిబ్బందితో నాటించారు. ఆయా మొక్కల్లో ప్రస్తుతం పది శాతం మొక్కలు కూడా అక్కడ లేవు. వాటిని కూడా తీసుకెళ్లారని స్థానికులు పేర్కొంటున్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు
శుభాకాంక్షలు తెలపండి

జీయస్‌టీ. 5% అదనం
మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా?
అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావిజీవిత సుఖమయ ఆనందాలు.
తెలియజేయండి ఈనాడు ద్వారా ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.
పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

రోడ్డు అధ్వానం.. ప్రయాణం నరకం

వెల్దుర్తి- కోడుమూరు మండలాల మధ్య 30 కి.మీ. రహదారి పూర్తిగా దెబ్బతింది. రహదారి పొడవునా గుంతలు పడ్డాయి. రాళ్లు లేచి అధ్వానంగా మారింది. పొలాల్లోకి వెళ్లే మట్టిదారిని తలపిస్తోంది. రహదారి నిర్మించే పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా కనీసం విస్తరణ పనులు పూర్తికాలేదు. వెల్దుర్తి రైల్వే స్టేషన్ నుంచి సరకు రవాణా వాహనాలు ఈ దారిలో ఎక్కువగా వెళ్తుంటాయి. గతంలో ఈ దారిలో బస్సులు, ఆటో సర్వీసులు ఎక్కువగానే ఉన్నా దెబ్బతిన్న దారితో ప్రస్తుతం రాకపోకలు తగ్గిపోయాయి. పనులు పూర్తిచేయాలని వాహనదారులు కోరుతున్నారు. –ఈనాడు, కర్నూలు.

అడవి కాదది.. పిల్లల బడి

నంద్యాల మండలం ఊడుమాల్పురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ పాఠశాలలో 64 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. రెండు గదుల చుట్టూ పెద్దఎత్తున పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారింది. దీంతో విషపురుగులు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి. విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలకు వెళ్లే తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం, బొమ్మలసత్రం

పరిశ్రమ ఎదుట పత్తిగాపులు

ఆదోని పట్టణంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలకు వెళ్తున్న పత్తి రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండక తప్పడం లేదు. స్లాట్ బుకింగ్ చేసుకొని వేకువ జామున గడపదాటిన రైతు ఎప్పుడో చీకటి పడ్డాక తిరిగి ఇల్లు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. ఆదోని పట్టణంలో ఆరు సీసీఐ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. రోజుకు అన్ని కేంద్రాల్లో 7,800 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాలి. శివారు ప్రాంతాల్లోని కేంద్రాల్లో కొనుగోలు ఆలస్యం కారణంగా, రైతులకు ఆకలి దప్పుల బాధలు తప్పడం లేదు. కొందరు రహదారిపైనే సేదతీరుతున్నారు. సీసీఐ అధికారులతో రైతుల ఇబ్బందులు ప్రస్తావించగా.. స్థలభావం వల్ల కొన్ని ఇబ్బందులెదురవుతున్నాయని, రైతులను త్వరగా పంపేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. – న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

ఉపాయమే.. ఉపాధి..

కర్నూలు నగరం సి-క్యాంపునకు చెందిన మద్దిలేటి చక్కటి ఉపాయంతో ఉపాధి పొందుతున్నాడు. రూ.30 వేలతో నాలుగు చక్రాల చిన్న ట్రాలీని తయారు చేయించుకున్నాడు. దీన్ని ద్విచక్రవాహనానికి అమర్చాడు. ఊళ్లన్నీ తిరుగుతూ ఉల్లిపాయలు అమ్ముకుంటున్నాడు. ఇలా చిన్నపాటి ఆలోచనతో ఉపాధి పొందుతున్నాడు. ఇలా ట్రాలీతో ఉల్లిపాయలను అమ్ముతూ నంద్యాల రోడ్డులో కనిపించాడు. – ఈనాడు, కర్నూలు

ఆవాస్ యోజన లబ్ధిదారులను గుర్తించండి

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పీఎం ఆవాస్ యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులను ఈ నెల 30వ తేదీ లోపు గుర్తించాలని హౌసింగ్ పీడీ శ్రీహరిగోపాల్ పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని

లబ్ధిదారులతో మాట్లాడుతున్న శ్రీహరిగోపాల్

ఓబులంపల్లె గ్రామంలో ఆవాస్ యాప్ సర్వేను ఆయన తనిఖీ చేశారు. సర్వే చేసి గృహాలు లేని వారిని గుర్తించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలను రైతన్నలకు వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ విజయ్, ఎంపీడీవో నూర్జహాన్, తెదేపా నాయకుడు వెంకటరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవీన విద్యకు నవోదయ దారి!

◆ డిసెంబరు 13న ప్రవేశపరీక్ష ◆ మెలకువలు పాటిస్తే సీటు సొంతం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విలువలతో కూడిన విద్య, నైపుణ్యాల పెంపు, దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలకు పెట్టింది పేరు జవహర్ నవోదయ విద్యాలయం. ఇటీవల ఆరోతరగతి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలకాగా 6,469 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మిగనూరు మండలం బనవాసి ఫారంలోని జేఎన్‌వీ ఆధ్వర్యంలో ఆరో తరగతిలో ప్రవేశానికి 24 కేంద్రాల్లో డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఇందులో సీటు సాధించేందుకు కావాల్సిన మెలకువలను ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు.

ప్రవేశాలు: జేఎన్‌వీలో ఆరో తరగతి.
పరీక్ష తేదీ: 13.12.2025.
సమయం: ఉదయం 11:30 గంటల నుంచి 1:30 నిమిషాల వరకు.
ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాలు: నంద్యాలలో 9, కర్నూలు 15.
రాసే విద్యార్థులు: 6469
సీట్ల సంఖ్య: 80
హాల్‌టికెట్ డౌన్‌లోడ్‌కు: https://cbseitms.rcil.gov.in/nvs
సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 08512-246544
పరీక్షలో విభాగాలు: మేధాశక్తి, అంకగణితం, భాషా సామర్థ్యం.
ప్రశ్నల సంఖ్య: 80, మార్కులు 100.
ప్రశ్నపత్రం స్వరూపం: ఆబ్జెక్టివ్ రూపంలో ప్రశ్నలు అడుగుతారు.
కాల వ్యవధి: 2 గంటలు

మాక్ టెస్టులతో ఉపయోగం

- వెంకటేశ్వర్లు, మేధాశక్తి నిపుణులు.

మెంటల్ ఎబిటీలీ విభాగంలో అధిక మార్కులు ఉంటాయి. ఎక్కువగా బొమ్మల రూపంలో ఉంటాయి. ఒకే పోలిక రకంలో ఉండే బొమ్మలను ఇస్తారు. వీటిని గుర్తించేందుకు సులభంగా ఉంటుంది. పది ప్రశ్నలు ఇదే తరహాలో ఇస్తారు. నాన్ వెర్బల్ సిరీస్, స్పేషన్ విజువలైజేషన్, పంచ్‌డ్ హోల్ పాటెర్న్ తదితరాల్లో ప్రశ్నలు ఉంటాయి. మాదిరి ప్రశ్నపత్రాలను సాధన చేయాలి.

పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలి

- శ్రీనివాసరావు, గణిత ఉపాధ్యాయుడు

గణితానికి సంబంధించి ప్రశ్నలు వస్తాయి. సరాసరి, సంఖ్యల మూల ప్రక్రియ, కారణాంకాలు లక్షణాలు, దశాంశాలు, భిన్నాంకాలు, కొలతలు, పొడవులు, శక్తి, కాలం, ధనం తదితరాల్లో ప్రశ్నలు ఉంటాయి. కూడిక, తీసివేత, గుణకారం, శాతం, లాభం, నష్టం, చుట్టుకొలత, దీర్ఘచతురస్రం, త్రిభుజాలు తదితరాల్లో ప్రశ్నలు వస్తాయి. పాత ప్రశ్నపత్రాలను తప్పకుండా సాధన చేయాలి.

విద్యార్థి సామర్థ్యం అంచనా

- వెంకటేశ్వర్లు, తెలుగు ఉపాధ్యాయుడు.

విద్యార్థి పఠనాశక్తిని అంచనా వేయడానికి ప్రశ్నలు ఉంటాయి. సొంతంగా గద్యభాగం ఇస్తారు. ప్రతి అంశానికి ఐదు ప్రశ్నలు ఉంటాయి. అభ్యర్థి ప్రతి అంశాన్ని జాగ్రత్తగా చదివి ప్రశ్నలకు జవాబు గుర్తించాలి. ఒక గద్యాంశం, దానికి కొన్ని ప్రశ్నలు ఇస్తారు. అభ్యర్థి దీనిని ఒక నమూనాగా గ్రహించాలి. గద్యభాగం అర్థం, తెలుగుకు సంబంధించిన గద్యభాగాలను ఎక్కువ ఇస్తారు.

సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం

- పద్మావతి ప్రిన్సిపల్, జేఎన్‌వీ, బనవాసి ఫారం

పరీక్షలు రాసే విద్యార్థులకు అన్నీ ఏర్పాట్లు చేశాం. 24 కేంద్రాల్లో 50 మంది సిబ్బంది, ప్రత్యేక స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఉంటారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి. విద్యాలయంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రాధాన్యం ఉంటుంది. విద్యార్థులకు ఒత్తిడికి గురికాకుండా విద్యను అందిస్తాం. పోషకాహారం అందిస్తున్నాం. 12వ తరగతి వరకు అన్ని సౌకర్యాలు పూర్తిగా ఉచితం.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సంబంధించి ప్రభుత్వం కల్పించే పథకాలు, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్రశిక్షా విలీన విద్య జిల్లా సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత సహాయ ఉప

కార్యక్రమంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కరణాల నిర్ధారణ శిబిరాన్ని బుధవారం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయనతో పాటు సమగ్రశిక్షా ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయకర్త ఎండీ ప్రసన్నకుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో ఉచిత నిర్ధారణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర శిక్ష విలీన విద్య సహాయ సమన్వయకర్త మండ్ల శ్రీనివాసులు, ఎంఈవో ఎ.ప్రభాకర్, రఘునాయక్ పాల్గొన్నారు.

శ్రీశైలం జలాశయం నీటిమట్టం 882.80 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయం నీటిమట్టం బుధవారం సాయంత్రం 6 గంటల సమయానికి 882.80 అడుగులు, నీటినిల్వ 203.4290 టీఎంసీలుగా నమోదైంది. శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

ఉచితంగా మందులు పంపిణీ చేయాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిగ్రస్థులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని కుష్ఠు వ్యాధి సర్వే పరిశీలన కేంద్ర బృందం సభ్యులు శాంతారం, మాన్సీ, తివారి, రాష్ట్ర బృందం సభ్యులు దేవసాగర్, సత్యవతి, పోగ్రాం అధికారి కాంతారావునాయక్ పేర్కొన్నారు. బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాపురం ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. సర్వే జరిగిన

తనిఖీల్లో పాల్గొన్న కుష్ఠు కేంద్ర, రాష్ట్ర తనిఖీ బృందం

విధానం, అనుమానిత కుష్ఠు వ్యాధిగ్రస్థులు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యులతో నిర్ధారించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన అందించాల్సిన అవసరం ఉందని డీఈవో శామ్యూల్‌పాల్ పేర్కొన్నారు. నగరంలోని పాతబస్తీలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో బుధవారం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సాంకేతిక అంశాలపై పట్టు సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్సు అధికారిణి రంగమ్మ, ఎంఈవోలు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి బాటలు

◆ రూ.17.13 కోట్లతో 13 రహదారుల పునర్నిర్మాణం

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా మారిన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పలు రోడ్ల పునర్నిర్మాణానికి నాబార్డు నిధులు విడుదల చేసింది. 2025- 26కు గాను కర్నూలు జిల్లాలో రూ.17.13 కోట్ల వ్యయంతో 13 రహదారులను 43 కి.మీ మేర పునర్నిర్మించేందుకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. ఇప్పటికే పలుచోట్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

నన్నూరు ఎస్సీకాలనీలో నాబార్డు నిధులతో పూర్తయిన రహదారి

జనవరికి పూర్తి చేయాలని..

- ◆ నాబార్డు నిధులతో చేపట్టిన రహదారుల పనుల్లో ఇప్పటికే రెండు పూర్తయ్యాయి. ఓర్వకల్లు మండలం నన్నూరు ఎస్సీకాలనీలో రూ.40 లక్షల విలువతో కి.మీ మేర ఏర్పాటు చేశారు.
- ◆ కృష్ణగిరి మండల పరిధిలోని వెల్దుర్తి- కోడుమూరు రోడ్డును టి.గోకులపాడు వరకు 3 కి.మీ మేర రూ.150 లక్షల వ్యయంతో నిర్మించారు.
- ◆ మరో 11 రహదారుల పనులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ లక్ష్యం నిర్దేశించారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించి నాణ్యత విభాగం తనిఖీలు నిర్వహిస్తోంది.
- ◆ ఎమ్మిగనూరు నుంచి సోగనూరు వరకు రూ.2 కోట్ల వ్యయంతో 4.80 కి.మీ రహదారిని సిద్ధం చేస్తున్నారు.
- ◆ కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ నుంచి పలుకుదొడ్డి వరకు రూ.180 లక్షల వ్యయంతో 2.80 కి.మీ రహదారి నిర్మిస్తున్నారు.
- ◆ ఆదోని పట్టణం నుంచి బసాపురం వరకు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులు కొనసాగుతున్నాయి.

శ్రీశైలంలో ప్లాస్టిక్ నిషేధం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సహకరించాలని దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు అన్నారు. పరిపాలనా భవనంలో బుధవారం సత్రాలు, హోటళ్లు, స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈవో మాట్లాడుతూ.. దేవస్థానం పరిధిలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించామన్నారు. ఆహార పదార్థాలు, వ్యర్థాలను ప్లాస్టిక్ సంచుల్లో పడేయడంతో జంతువులు జబ్బులకు గురవుతాయన్నారు. ప్లాస్టిక్‌కు బదులు కాగితపు కవర్లు, గుడ్డ సంచులు వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో అరటాకులు, ఇస్తరాకులు ఉపయోగించాలన్నారు. సత్రాల నిర్వాహకులు తడి, పొడి చెత్త కుండీలను ఏర్పాటు చేయాలన్నారు. సత్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది, భక్తులకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి దేవస్థానం చర్యలు తీసుకుంటుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో ఎం.శ్రీనివాసరావు

మహానంది దేవస్థానానికి రూ.10 లక్షల యంత్రం బహూకరణ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ మినహా పలురకాల వ్యర్థాలను ఉపయోగంలోకి తీసుకురావడానికి అవసరమైన సాంకేతికతతో కూడుకున్న రూ.10 లక్షల విలువ చేసే వేస్ట్‌మేనేజ్‌మెంట్ యంత్రాన్ని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారు బహూకరించారు. దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో ఎర్రమల మధు ఆధ్వర్యంలో అమర్చిన యంత్రాన్ని బుధవారం ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డితో వేదపండితులు పూజలు నిర్వహించారు. బ్యాంకు ఆర్జీఎం పి.వెంకటరమణ, మహానంది శాఖ మేనేజర్ వై.హరీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి

విద్యార్థుల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యంపై అవగాహన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని కలెక్టర్ రాజకుమారి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలను ఎంపిక చేసి వారికి పురస్కారాలు అందజేసినట్లు వెల్లడించారు. కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం విద్యార్థులతో కలెక్టర్ రాజకుమారి ముఖాముఖి నిర్వహించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపికైన ఒక విద్యార్థి రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో అవార్డు, ప్రశంసాపత్రాన్ని పొందారన్నారు. ముఖాముఖిలో ఆళగడ్డ నియోజకవర్గం నుంచి ఆర్.నాగమోక్షిత, కోటకందుకూరు నుంచి కె.వెంకట హన్సిక, కొణిదెల నుంచి వైష్ణవి, ఆత్మకూరు నుంచి జి.లక్ష్మీ, వెలుగోడు నుంచి ఎ.చరిత, నంద్యాల నుంచి ఎం.శివసాయి, గోస్పాడు నుంచి ఎన్.అవని, ప్యాపిలి నుంచి హెచ్.లాస్య, డోన్ నుంచి అల్మాస్ హఫీయా, బనగానపల్లి నుంచి మధుకల్పన, సంజామల నుంచి విష్ణుప్రియ, పాణ్యం నుంచి ఎస్.ప్రవల్లిక ఉన్నారు.

విద్యార్థులతో కలెక్టర్ రాజకుమారి

ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం సంఘం ఎన్నిక

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ సంక్షేమ శాఖల రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్స్ క్లాస్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం నూతన ఉమ్మడి జిల్లా కార్యవర్గ సంఘాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి చింతామణిని బుధవారం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకరంగా కలిశారు. గౌరవాధ్యక్షులుగా దిబ్బలమ్మ, అధ్యక్షులుగా శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా మల్లేశ్వరి, సోనీ భాయి, రంగన్న, రాజారావు, ప్రధాన కార్యదర్శిగా రుద్రగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా భాగ్యలక్ష్మి, శ్రీదేవి, కృష్ణానాయక్, రామ్ మురళీధర్‌రెడ్డి, కోశాధికారిగా మాధవ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా హనుమాన్ నాయక్, లవన్న, మిన్నమ్మ, రామలక్ష్మమ్మలతోపాటు ఎక్సిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేయాలని ఎస్పీ సునీల్ షొరాణ్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్పీ బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎస్పీ జావళి, యుగంధర్‌బాబు, డీఎస్పీలు ప్రమోద్, శ్రీనివాసులు, రామాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ సునీల్ షొరాణ్

వాహనాల ఖర్చుపై స్పష్టత లేకపోవడంపై ఆగ్రహం

◆ కుళాయి పన్నులు అధికంగా వసూలు చేయడంపై అభ్యంతరం ◆ నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాల్టీ పరిధిలో వాహనాలు, పరికరాల వినియోగంపై స్పష్టమైన వివరాలు లేకపోవడంపై మున్సిపల్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు ఒకే గుత్తేదారు సంస్థ పట్ల ఎందుకు మొగ్గు చూపుతున్నారని కౌన్సిలర్లు ప్రశ్నించారు. నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఛైర్‌పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన ఎంఈ గుర్రప్ప యాదవ్ నిర్వహించారు. సీనియర్ కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ..మున్సిపాల్టీ పరిధిలో వాహనాల నిర్వహణపై ఒకే సంస్థ పట్ల ఎందుకు ప్రేమ కనబరుస్తున్నారని ప్రశ్నించారు. ఎంఈ బదులిస్తూ 'ఆన్‌లైన్' పద్ధతిలో టెండర్లు పిలుస్తున్నామని.. ఇందులో తమ ప్రమేయం లేదన్నారు. సభా దృష్టికి ఖర్చుల వివరాలు తీసుకురావాలని, కౌన్సిల్‌కు చెప్పకుండా అజెండాల్లో అంశం చేర్చడంపై అభ్యంతరం తెలుపుతూ రద్దు చేశారు. బాలాజీ కాంప్లెక్స్‌లో 2.5 సెంటులో నిర్మించిన ఇంటికి రూ.1.15 లక్షల నీటి పన్ను చెల్లించాలని మున్సిపల్ అధికారులు తాఖీదులు జారీ చేయడం అన్యాయమని కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్ తెలిపారు. మీటరు ఛార్జీల పేరుతో కుళాయి పన్నులు అధికంగా వసూలు చేసేందుకు తాఖీదులు జారీ చేస్తుండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకురాగా.. వివరాలు అందించాలని ఛైర్‌పర్సన్ ఆదేశించారు. ఫిట్టర్లు ఇష్టానుసారంగా వసూలు చేస్తే నోటీసులు ఇవ్వాలన్నారు. 40 అంశాల్లో రెండు మినహా 38 అంశాలను కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాంషావలి, ఫ్లోర్‌లీడర్ మహబూబ్‌వలి, డీఈలు నాగభూషణ్ రెడ్డి, పవన్‌కుమార్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి భూమి పూజ చేసినా పనులు మాత్రం చేయలేదని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కౌన్సిల్ హాల్‌లోకి చొచ్చుకువచ్చారు. కౌన్సిల్ సమావేశం బుధవారం జరుగుతుండగానే కోలా కల్యాణ్‌మాదిగ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కౌన్సిల్ హాల్‌లోకి చొచ్చుకొచ్చారు. పోలీసులు అడ్డుకుంటున్నా తోసి లోపలికి ప్రవేశించారు. ఛైర్‌పర్సన్ పోడియం వద్దకు వచ్చి అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో జోక్యం చేసుకున్న ఛైర్‌పర్సన్ షార్ట్ టెండరు పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. అనంతరం ఎంఈ గుర్రప్ప యాదవ్, ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రాలు అందజేసి వెనుదిరిగారు.

మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న కోలా కల్యాణ్ మాదిగ

ఐపీఎస్‌గా చిరునామా.. గన్‌మెన్లతో హంగామా

☛ నకిలీ అధికారి ఆటకట్టు

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: పోలీసు విభాగంలో ఏదైనా పనిఉంటే ఐపీఎస్, ఎన్ఐఏ అధికారి.. ఇతర ప్రభుత్వ విభాగాల్లో పనికోసం ఐఏఎస్‌గా అవతారమెత్తి ప్రజలను మోసగిస్తున్న వ్యక్తిని ఫిల్మ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పశ్చిమ మండలం డీసీపీ శ్రీనివాస్ బుధవారం వివరాలు వెల్లడించారు. చంపాపేటకు చెందిన బత్తిని శశికాంత్(39) 3-డి ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. ఇతని స్వస్థలం నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటకు మకాంమార్చాడు. ఏనిమేషన్ కోర్సును ఉపయోగించి తన పేరిట నకిలీ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు.

బత్తిని శశికాంత్

జిమ్‌కు వెళ్తూ.. మోసం

గన్‌మెన్లతో కలిసి షేక్‌పేటలోని గోల్డ్ జిమ్‌కు వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో టీఎస్ఐఐసీలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానని, ఖాళీ స్థలాలు కేటాయించే విభాగానికి ప్రత్యేక ఐఏఎస్ అధికారినంటూ జిమ్ ఎండీ అలీ హసన్‌కు చెప్పాడు. పరిశ్రమ స్థాపన కోసం స్థలం కేటాయింపు జరిగిదంటూ నకిలీ అలాట్‌మెంట్ ఆర్డర్ తయారు చేసి అలీ హసన్‌కు చూపించి, రూ.10.50 లక్షల నగదు బ్యాంకు నుంచి బదిలీ చేయించుకున్నాడు. జిమ్‌కు వచ్చే మరో వ్యక్తి నుంచి రూ.10లక్షలు వసూలు చేశాడు. కేటాయింపు జరిగిందని చూపించిన స్థలం తన పేరుపై బదిలీ కాకపోవడంతో అలీ హసన్‌కు ఇతని ప్రవర్తనపై అనుమానం వచ్చి ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు శశికాంత్‌ను అరెస్టు చేసి రెండు చరవాణులు, ఆరు సిమ్‌కార్డులు, రెండు వాకీటాకీలు, నకిలీ ఐఏఎస్, ఐపీఎస్, ఎన్ఐఏ అధికారుల గుర్తింపు కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతనికి గన్‌మెన్లుగా వ్యవహరించిన ప్రవీణ్, విమల్‌ను అరెస్టు చేయాల్సి ఉందని డీసీపీ శ్రీనివాస్ చెప్పారు. శశికాంత్ బాధితులెవరైనా ఉంటే తమను సంప్రదించాలని కోరారు.

కూలికి తీసుకెళ్లి నగల దోపిడీ.. ఇద్దరి అరెస్టు

కొత్తూరు, న్యూస్‌టుడే: కూలి పనుల కోసం ఓ మహిళను నమ్మించి వెంట తీసుకువెళ్లి.. నగలు దోచుకున్న ఇద్దరు వ్యక్తులను రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ నర్సయ్య వివరాల ప్రకారం.. బ్రాహ్మణకొట్కూరు మండలం బొల్లారం గ్రామానికి చెందిన నల్లబోతుల సలేశ్వరం అలియాస్ రాజు(47), అతడి సమీప బంధువు డోన్‌కు చెందిన ఎరుకలి లోకేష్(20)లు కలిసి బూర్గులలోని కూలీల అడ్డా నుంచి ఓ మహిళను గత నెల 22న పనికోసం బైక్‌పై ఎక్కించుకుని అక్కివేణిగూడ వద్దకు రాగా అత్యాచారం చేసి.. బంగారం, వెండి నగలు దోచుకున్నారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బుధవారం కొత్తూరులో నిందితులను అరెస్టు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్. HDFC/AXIS బ్యాంక్, క్లర్క్‌లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 9703971968.

REAL ESTATE

HOUSE FOR SALE

నంద్యాల శ్రీనివాసర్ లో 5/50 సెంట్స్ లో గల 3 అంతస్తుల బిల్డింగ్ సేల్‌కు కలదు. Contact: 99890 03812.

TO LET

For Rent to Hospital, Poly Clinics, Diagnostic Centres 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: ✆ 89851 32552.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం



కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గాజులపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: రైతులు సాంకేతికత వ్యవసాయాన్ని అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గాజులపల్లెలో మండల వ్యవసాయాధికారి బీ నాగేశ్వరరెడ్డి, తెదేపా మహిళా నాయకురాలు శశికళాకొండారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ పీ.రమాదేవి, నంద్యాల ఉద్యానశాఖాధికారి హరేంద్ర, నంద్యాల కేసీకెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, గోపవరం సింగిల్ విండో ఛైర్మన్ గంగవరపు ఉమామహేశ్వరరెడ్డి, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భోగ్యం లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కానాల (నంద్యాల గ్రామీణం): కానాల గ్రామంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. తెదేపా లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీవీహెచ్ బాబు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు మద్దిలేటి, మహ్మద్ స్వామి నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురం (బండిఆత్మకూరు): మండలంలోని నారాయణపురం, పెద్దదేవళాపురం, బోజనం గ్రామాల్లో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, టీజీపీ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి పర్యటించి పంచ సూత్రాల గురించి వివరించి కరపత్రాలను అందజేశారు. పరమటూరు సహకార సంఘం సీఈవో గోపాల్, వీఆర్వో ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గడివేముల: కరిమద్దెలలో మండల కన్వీనర్ పంటా దిలీప్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయమిషన్ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, నీటి సంఘం డీసీ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

నంద్యాల పట్టణం: విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన ఆర్జిత సెలవులు, గ్రాట్యుటీ బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. తాలుకా ఆఫీసుకు ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ కార్యాలయాన్ని బుధవారం విశ్రాంత ఎంపీడీవో వెంకటరెడ్డి ప్రారంభించి, మాట్లాడారు.

నూతన కమిటీ ఎన్నిక

నంద్యాల రైతునగరం: పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ఎంఆర్ నాయక్ తెలిపారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి సుధీర్, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, విజయ్, సాయికుమార్, సహాయ కార్యదర్శులు ధను, వేణు, అనిల్, యశ్వంత్‌తోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: తోటగేరి నుంచి జమ్ములమ్మగుడి దారిలో కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. చర్యలు తీసుకోండి **- నారాయణ, స్థానికుడు.**

✔: కాల్వలో పూడిక తొలగిస్తాం.

- జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: ఎబీఎంపాలెంలో పబ్లిక్ కుళాయిలకు బిరడాలు లేక నీళ్లు వృథా అవుతున్నాయి. **- సుమన్, స్థానికుడు.**

✔: బిరడాలు అమర్చుతాం.

- షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.

మిడుతూరు:?: మండలంలోని భైరాపురంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. **- రాము, స్థానికుడు.**

✔: నూతన వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం.

- కేశవతి, గ్రామ కార్యదర్శి.

?:మిడుతూరు శివార్లలో చికెన్ వ్యర్థాలు వేయడం వల్ల దుర్వాసన వస్తోంది. **- నజీర్, మిడుతూరు.**

✔: వ్యర్థాలు గ్రామానికి దూరంగా వేసేలా అవగాహన కల్పిస్తాం. **- కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి.**

నంద్యాల పురపాలకం : ?:వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వెనుక వీధిలోని కాల్వలో మురుగుతో ఇబ్బంది పడుతున్నాం. దోమల బెడద అధికమైంది.

- ఫాతిమ, స్థానికురాలు

?:హౌసింగ్ బోర్డు కాలనీ, నడిగడ్డలో కుక్కల బెడద అధికమైంది. **- మురళీ, నౌమాన్**

✔: కాల్వలను శుభ్రం చేయిస్తాం. దోమల మందు పిచికారీ చేసి సమస్యను పరిష్కరిస్తాం. త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం.

- లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

కొరుకుడు పడని దంత వైద్యం

❖ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల ఇబ్బంది

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పేద ప్రజలకు దంత వైద్యం సరిగా అందడం లేదు. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని దంత వైద్యశాలలో పరికరాలు కరవయ్యాయి. క్లినికల్ యంత్రం, ఓ వైద్యుడు ఉన్నారు. మొదట్లో వైద్యుడు ఆసుపత్రిలో రోజూ ఉండేవారు. ప్రస్తుతం రోజు మార్చి రోజు ఉంటున్నారు. వైద్యుడు ఉండేదే పరిస్థితులు ఉంటాయి. పుచ్చిపోయిన దంతాలు క్లీన్ చేయడమే తప్ప. వాటిని తొలగించడం, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి పరికరాలు లేవు. వైద్యుడు అందుబాటులో ఉన్న సమయంలో 20 నుంచి 30 వరకు ఓపీ ఉంటుంది. పరికరాలు అందుబాటులో లేకపోవడంతో స్థానిక, కర్నూలు ప్రైవేటు క్లినిక్‌లకు వెళ్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరికరాలు, కొత్త దంతాలు ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని, మందులు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

నందికొట్కూరు సీహెచ్‌సీలోని డెంటల్ క్లినిక్ యంత్రం

దంతాలు తొలగించే వరకే..

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో దంత సమస్యకు అరకొర వైద్యం అందుతోంది. రోగులకు దంతాలు తొలగించే వరకే వైద్యం అందిస్తున్నారు. కారణం సరైన పరికరాలు, మందులు లేకపోవడమే. వెలుగోడు సీహెచ్‌సీలో దంతవైద్యానికి సంబంధించి ఒక్క డాక్టరు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత ఉంది. ప్రధానంగా సరైన పరికరాలు, స్కానింగ్ యంత్రాలు ఇవ్వకపోవడంతో రూట్‌కెనాల్, సిమెంట్ పట్టు వంటి చికిత్సలు చేయలేకపోతున్నట్లు దంత వైద్యాధికారి భానుప్రకాష్ తెలిపారు. పరికరాలు, యంత్రాలు అందిస్తే పూర్తి స్థాయిలో వైద్యం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వెలుగోడు: దంత సమస్యను పరిశీలిస్తున్న వైద్యాధికారి భానుప్రకాష్

వసతుల కొరత.. రోగుల వెత

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు, తెలంగాణ ప్రాంతంలోని బ్రహ్మగిరి ప్రజలు సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు(సీహెచ్‌సీ) వస్తుంటారు. ఇక్కడ దంత పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోజుకు ఓపీ 90 నుంచి 120 వరకు జరుగుతుంది. రోజుకు పరీక్షల కోసం 10 కేసులు వస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఇక్కడ పరికరాలు, సిబ్బంది కొరత వేధిస్తోంది. డెంటల్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు కావాలి. ఏ క్లాస్ ఆటోక్లేవ్, ఫ్యాన్ సక్రమంగా పనిచేయడం లేదు. రోగులకు వేచి ఉండే గది కావాలి. తాగునీటి సౌకర్యం లేదు.

మెరుగైన వైద్యానికి జిల్లా కేంద్రానికే..

పరిశీలన

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరులో మెరుగైన దంత వైద్యం కావాలంటే నంద్యాల సర్వజన ఆసుపత్రికి వెళ్లాల్సిందే. ఆత్మకూరు సీహెచ్‌సీలో రోజూ 15 మంది దంత వైద్యం కోసం వస్తున్నారు. ఆత్మకూరు సీహెచ్‌సీలో గారతీయడం, చిగుళ్లవాపునకు చికిత్స, జింజెవైటిస్, పళ్ల నడుమ సిమెంటు కట్టడం, చీము కారితే వైద్యం అందజేస్తున్నారు. వీటితోపాటు అధిక శాతం రోగులకు అవసరమైన పళ్లు కట్టడం, రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్లు లేవు. ఈ రెండు రకాల చికిత్సల కోసం నంద్యాలకు వెళ్లడం ఆర్థికంగా భారమవుతోంది. రోగితో మరో వ్యక్తి వెళ్లాల్సి ఉంటుంది. నంద్యాలకు బస్సు టికెట్ కోసం ఇద్దరికి కలిపి రూ.500, భోజనం, అల్పాహారం కోసం మరో రూ.300, బస్టాండు నుంచి ఆటోలకు వెళ్లటానికి రూ.200 ఖర్చు చొప్పున లెక్కిస్తే రూ.వేయి అవుతుంది. ఈ రెండు ట్రీట్‌మెంట్లకు ఆత్మకూరులోనే ప్రైవేటులో చికిత్స చేయించుకుంటే రూ.3 నుంచి రూ.4 వేల వరకు ఖర్చు అవుతుంది. వాటిని కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

చేతి పంపునకు మరమ్మతులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని మూలసాగరంలో మహిళల మరుగుదొడ్ల వద్ద ఏర్పాటు చేసిన చేతిపంపు మరమ్మతులకు గురైంది. ఏడాది దాటినా అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయమై 'ఈనాడు'లో సోమవారం 'చేతి పంపు ఒట్టిపోయింది' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిబ్బందితో చేతి పంపునకు మరమ్మతులు చేసి బాగు చేయించారు.

దిగువన దెబ్బతిని.. కడ్డీలు బయటపడి

నంద్యాల పట్టణంలోని శ్యామనగర్‌లో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. స్తంభం కింది భాగంలో దెబ్బతింది. ఆ భాగంలో ఇనుప కడ్డీలు బయటపడ్డాయి. పెద్ద గాలి వాన వస్తే స్తంభం కూలిపోయే స్థితిలో ఉంది. అది కూలితే ప్రజలపై పడుతుందని స్థానికులు వాపోతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే అధికారులు దాన్ని తొలగించి నూతన స్తంభం ఏర్పాటు చేయాల్సి ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

పరిమితికి మించి.. ప్రమాదం పొంచి

పరిమితికి మించి బరువులతో ప్రయాణాలు సాగిస్తున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నా వాహనచోదకులకు కనువిప్పు కలగడం లేదు. జాగ్రత్తలు వహించారు. చిన్న ఆటోపై బస్తాలు ఎత్తుగా పేర్చారు. రహదారి పక్కనే ఉన్న చెట్లు తగులుతున్నాయి. రోడ్లపై గుంతలు, వేగ నియంత్రికల వద్ద ఏమాత్రం అదుపు తప్పినా.. అంతే సంగతి. ప్రమాదం జరిగే అవకాశం ఉంది. చాలా చోట్ల ప్రమాదాలు జరుగుతున్నా.. నిర్లక్ష్యం వీడకున్నారు. నంద్యాల పట్టణంలోని

బాలాజీ కాంప్లెక్స్ నుంచి టెక్కెకు వెళ్లే దారిలో ప్రమాదకరంగా వెళుతున్న వాహనం ఇది. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

పక్కకు చూడకు.. అదుపు తప్పకు

నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నుంచి టెక్కెకు వెళ్లే దారిలో మురికి కాల్వ ప్రమాదకరంగా మారింది. ఆ కాల్వకు పైకప్పు లేదు. దారి ఇరుకుగా ఉంది. దాంతో ఆ మార్గంలో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు ఎదురు పడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి మురుగు కాల్వపై పైకప్పు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

దుకాణంలో స్తంభం.. మాకేం భయం

నంద్యాల పట్టణం ఎస్బీఐ కాలనీ చివర్లో రహదారి పక్కన విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేశారు. ఆ స్తంభాన్ని ఆక్రమించారు. ఏంచక్కా రేకుల షెడ్డు వేసి దుకాణం నిర్మించుకున్నారు. అక్కడ వర్షాకాలం ప్రమాదం పొంది ఉంది. వర్షం వస్తే.. విద్యుత్తు తీగల నుంచి ఇనుప రేకులకు విద్యుత్తు ప్రవహించి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అలాంటి ప్రదేశాల్లో విద్యుత్తు స్తంభాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

అత్యవసరంలో రక్షణ కవచంలా శక్తియాప్

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: అత్యవసర సమయంలో శక్తియాప్ రక్షణ కవచం వంటిదని ప్రధానాచార్యుడు లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో బుధవారం నంద్యాల పోలీస్ శక్తియాప్ హెడ్‌కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ బృందం ప్రతినిధులు బాలికలకు అవగాహన కల్పించారు. శక్తియాప్‌తోపాటు రక్షణ చట్టాలు, 112, 1930, 181, 1098, 7993485111 వన్‌స్టాప్ సెంటర్, సైబర్ నేరాల నియంత్రణకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు.

విద్యార్థులకు శక్తి యాప్ ప్రయోజనాలు వివరిస్తున్న ప్రధానాచార్యులు లక్ష్మణ్‌రావు

యువతి అదృశ్యంపై కేసు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైనట్లు ఎస్సై జగమోహన్ తెలిపారు. మండలానికి చెందిన ఏసురత్నం కుమార్తె ఈనెల 21వ తేదీన నంద్యాల పట్టణంలో బంగారు రుణంపై వడ్డీ చెల్లించి వస్తానని చెప్పి వెళ్లిందన్నారు. ఇంటికి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదన్నారు. తండ్రి బుధవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నూతన ధర్మకర్త, పాలకవర్గ సభ్యుల ఎన్నిక

నారాయణాపురం (బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: మండలంలోని నారాయణాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ నూతన ధర్మకర్త, పాలకవర్గ సభ్యుల ఎన్నికను బుధవారం నిర్వహించారు. దేవాదాయ శాఖ డివిజన్ తనిఖీ అధికారి హరిచంద్రరెడ్డి అధ్యక్షతన తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, తెలుగుగంగ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో ఆలయ నూతన ధర్మకర్తగా కాకర్ల వెంకటరమణ, సభ్యులు నాగచెన్నయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, కల్యాణి, లక్ష్మీదేవి, సుబ్బమ్మ, జయలక్ష్మమ్మ, వెంకట శేషయ్యలను ఎన్నుకున్నట్లు ఈవో నాగప్రసాద్ తెలిపారు. వారితో ఈవో ప్రమాణ స్వీకారం చేయించారు. సాగు నీటి సంఘం ఛైర్మన్ పాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లోని ఆలయాల్లో బుధవారం భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి నిర్వహించారు. వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే బృందం

మహానంది: నాగులకట్టపై పూజలందుకున్న సుబ్రహ్మణ్య స్వామివారు

నంద్యాల గాంధీచౌక్ : నాగలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు

ఉపన్యాసంతో వ్యక్తిత్వ వికాసం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని కరస్పాండెంట్ చలపతి, విశ్రాంత డిప్యూటీ డీఈవో సుమతి పేర్కొన్నారు. పట్టణంలోని కప్పలకుంటలోని నలంద ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. అర్షియ, మంగరాజు, ఆస్మాలకు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి బహుమతులు అందజేశారు. సిబ్బంది చెంచమ్మ, సద్దాం, దరగయ్య, హుసేన్, రాజేష్ బాబు పాల్గొన్నారు.

పోటీల్లో ఉపన్యసిస్తున్న విద్యార్థి

విజేతలతో ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

మహానంది: మహానంది పుణ్యక్షేత్రానికి పలువురు బుధవారం రాత్రి వచ్చి స్వామిఅమ్మవారికి పూజలు చేశారు. కేంద్రీయ లెప్రసీ ట్రైనింగ్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీ.శాంతారామ్, ఎన్ఎల్‌పీ స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ సత్యావతి, జిల్లా న్యూక్లియస్ పారామెడికల్ ఆఫీసర్ డీవీ రమణ తదితరులు ఉన్నారు.

పగిడ్యాల: మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ, ఉపాధి హామీ, సిబ్బందికి పరిసరాల పరిశుభ్రతపై ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎంఈవో సూభాన్ అవగాహన కల్పించారు.

గడివేముల: బిలకలగూడూరులో రబీ పంటల సాగుపై వ్యవసాయాధికారి పవన్‌కుమార్, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వెంకటేశ్వరరెడ్డి రైతులకు శిక్షణ ఇచ్చారు.

నంద్యాల రైతునగరం: డిజెబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న దివ్యాంగుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మస్తాన్ వలి తెలిపారు. కర్నూలులోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ డైరెక్టర్ రయిస్ ఫాతిమా చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు.

నంద్యాల రైతునగరం: నంద్యాల పట్టణం సంజీవనగర్‌లో నివాసం ఉంటున్న వడ్డె వెంకటలక్ష్మమ్మకు పునరావాసం కల్పించాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ డిమాండు చేశారు. తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు.

నంద్యాల పట్టణం: జిల్లాలో మీ డబ్బు, మీ హక్కు కార్యక్రమం ఈనెల 28వ తేదీన ప్రారంభిస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్రకుమార్ తెలిపారు.

నంద్యాల పాతపట్టణం: దశాబ్దాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ తనపై అసత్యఆరోపణలు చేస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి వేణు అన్నారు. పట్టణంలోని బాలకొండహాల్‌లో ఆయన బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వ్యాపార, రాజకీయ ఎదుగుదల ఓర్వలేక అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారన్నారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని ఎన్‌జీవో హోమ్ ప్రాంగణంలో పాస్టర్స్ ఇవాంజిలిస్ట్ చర్చి ఎల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం నిర్వహించారు. పాస్టర్ బాబు (కువైట్) వ్యాకోపదేశం చేశారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

నంద్యాల పట్టణం: కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న డీఆర్వో రామునాయక్, అధికారులు

ఆత్మకూరు: ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ నాగజ్యోతి, తహసీల్దార్ రత్నరాధిక

నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లో బుధవారం రాజ్యాంగం దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో అధికారులు, నాయకులు, ఉద్యోగులు డా.బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యాసంస్థల్లో వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. మాక్ అసెంబ్లీలు, పోలింగ్ నిర్వహించారు. వీధుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీ కోసం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థినిని ప్రవళికను కలెక్టర్ రాజకుమారి అభినందించినట్లు ప్రిన్సిపల్ దినేష్‌బాబు తెలిపారు. నందికొట్కూరులోని శాతనకోట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆవిష్కరించారు. - న్యూస్‌టుడే బృందం

నందికొట్కూరు: శాతనకోట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

నందికొట్కూరు: కోర్టు ఆవరణలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శోభారాణి

నంద్యాల నేరవిభాగం: జిల్లా పోలీసు కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో వామపక్ష పార్టీల నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగరాజు, సుంకయ్య డిమాండు చేశారు. నంద్యాలలో బుధవారం నూనెపల్లె వంతెన నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు వామపక్షాల పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. డీఆర్వో రామునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజశేఖర్, రామచంద్రుడు, ఏసురత్నం, బాబాఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరులో ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు, కేవీసీయూ బ్రాంచ్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ నిరసన తెలిపారు.

నందికొట్కూరు: పటేల్ కూడలిలో కార్మికులతో ఏఐటీయూసీ నాయకులు నిరసన తెలిపారు. రఘురామ్‌మూర్తి, కార్మికులు పాల్గొన్నారు.

సున్నిపెంట సర్కిల్: సున్నిపెంటలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, సీపీఐ కార్యదర్శి పులిరాజులు తహసీల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు.

లీకులకు వేయండి లాకులు

☛ మరమ్మతులు చేయక వృథాగా పోతున్న నీరు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. రోజూ ఏదోచోట 20 వరకు పైపులైన్ లీకేజీలు ఉంటున్నాయి. వేల లీటర్ల నీరు వృథా అవుతోంది. సిబ్బంది సకాలంలో మరమ్మతులు చేయడం లేదు. చేసినా నాణ్యతా లోపంతో తరచూ లీకులు ఏర్పడుతున్నాయి. మరమ్మతులకు ఏటా రూ.30 లక్షల వరకు ఖర్చవుతోంది.

2 నుంచి 5 ఎంఎల్‌డీల వరకు..

జ్ఞానాపురం, ఎన్జీవోస్ కాలనీ, బర్మశాల, సాధిక్ నగర్, ఎంఎస్‌నగర్, వైఎస్‌నగర్, గోపాల్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిత్యం లీకుల సమస్య అధికంగా ఉంటోంది. పట్టణంలో రోజూ 34 ఎంఎల్‌డీల నీరు అవసరం. ఇందులో 2 నుంచి 5 ఎంఎల్‌డీల వరకు వృథా అవుతోంది. దీంతో కొన్ని ప్రాంతాలకు నీరు అందడం లేదు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

● పట్టణంలో 2.5 లక్షల జనాభా ఉంది. 32,400 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. 199 కి.మీ. మేర పైప్‌లైన్లు ఉన్నాయి. కాల్వల్లో వెళ్లే పైప్‌లైన్లు దాదాపు 5 కి.మీ. వరకు ఉన్నాయి. రోజూ 20 నుంచి 25 వరకు లీకేజీలు ఉంటున్నాయి. వీటిలో 10 వరకు రోజూ లీకేజీలకు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు.

బర్మశాలలో పైపులైను లీకేజీతో రహదారిపై నీరు

ఎక్కడెక్కడంటే..

● బర్మశాలలో కొన్ని నెలలుగా పైపులైన్ లీకేజీతో నీరు రహదారిపై పారుతోంది. సిబ్బంది మరమ్మతులు చేపట్టినా తరచూ సమస్య ఏర్పడుతోంది. అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ● కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల నుంచి ఎంఎస్‌నగర్ వెళ్లే దారిలో పిండిమిషన్ ఎదురుగా ఏడాది కాలంగా నీరు వృథాగా కాల్వలో పారుతోంది. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు. ● మూలసాగరం నుంచి జ్ఞానాపురం వెళ్లే దారిలో రహదారి పక్కన నెల రోజులుగా పైపులైన్ లీకేజీ కారణంగా నీరు వృథా అవుతోంది. మరమ్మతులు చేపట్టలేదు. ● ఎన్జీవోస్ కాలనీ నీటి ట్యాంకు పక్క సందులో ఏడాదికి పైగా పైపులైన్ నుంచి నీరు లీకై రహదారిపై నిలుస్తోంది. దోమలు, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ● జ్ఞానాపురం చిన్న చర్చి ఎదురుగా సందులో రెండు వారాలుగా రహదారి మధ్యలో పైపులైన్ లీకవుతోంది. ● సాధిక్‌నగర్ నుంచి ఏసుకృప చర్చికి వెళ్లే దారిలో నీరు లీకై రోడ్డుపై నిలుస్తోంది. ● నర్స్ క్వాటర్స్ సత్య సమీక్షా సంఘం పక్క సందులో లీకేజీ ఉంది. కొద్దికొద్దిగా నీరు లీకై రోడ్డుపై గుంతల్లో నిలుస్తోంది. ● వీటితోపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిత్యం లీకేజీలు ఉంటున్నాయి. అధికారులు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ప్రసంగించి.. ప్రశంసలు పొంది

విజేతలతో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో విజ్ఞానం వికసిస్తుందని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో హనుమాన్‌నగర్ కాలనీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో శిరీష (తొమ్మిదో తరగతి), సి.మాధవీలత (పదో తరగతి), ఎన్.చరిత (తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. వారికి ఇన్‌ఛార్జి హెచ్‌ఎంతోపాటు రాజశేఖర్‌రెడ్డి, ఆజాంబేగ్, కె.గోవిందమ్మ, ఎం.ప్రమీలమ్మ బహుమతులు అందజేశారు.

వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహేశ్వర రెడ్డి(తొమ్మిదో తరగతి), ధరణి(తొమ్మిదో తరగతి), దాక్షాయణి(తొమ్మిదో తరగతి) విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు నిలిచారు. వీరికి హెచ్‌ఎం బహుమతులు అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

డోన్,న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

అయ్యప్ప ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

అర్హులు దరఖాస్తు చేసుకోండి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ యోగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పీఎంఏవై 2.0 సర్వే జరుగుతోందని, ఇళ్ల స్థలాలు ఉండి గృహాలు నిర్మించుకునేందుకు సమీప సచివాలయంలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పంటి నొప్పికి.. ప్రైవేటుకు వెళ్లాల్సిందే

◆ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరకొరగా దంత వైద్య సేవలు

రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోంది. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో దంత వైద్యులు సెలవులో ఉన్న కారణంగా రోగులు అవస్థలు పడుతున్నారు. మరికొన్ని సర్కారు వైద్యశాలల్లో పరికరాల కొరతతో పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదు. దీంతో ప్రయివేటుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పేదలపై ఆర్థిక భారం పడుతోంది. దీనిపై పరిశీలన కథనం.

పరికరాల కొరత..

కోవెలకుంట్ల లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజూ దంత సమస్యలతో 20 నుంచి 25 వరకు రోగులు వస్తుంటారు. ఇక్కడ వైద్యులు ఉన్నా పరికరాల కొరత వేధిస్తోంది. టెక్నీషియన్ పోస్టు ఖాళీగా ఉంది. ఎక్స్‌రే యంత్రం లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. బయట రూ.100 నుంచి రూ.500వరకు ఖర్చు పెడుతున్నారు. రూట్ కెనాల్ పరికరాలు కరవయ్యాయి.–న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

సెలవులో వైద్యురాలు

డోన్ ప్రభుత్వ వైద్యశాలలో పంటి వైద్యసేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ఆసుపత్రిలో పంటి వైద్యానికి సంబంధించి వైద్యురాలు కొన్ని రోజులుగా సెలవులోనే ఉన్నారు. దీంతో ఇక్కడ కేవలం ఓపీ, మందుల పంపిణీ మాత్రమే జరుగుతోంది. ఇక్కడ కేవలం సిమెంటు కట్టడం, క్లీనింగ్ తదితర వైద్యసేవలు మాత్రమే చేస్తున్నారు. కొద్దిపాటి వైద్య పరికరాలతోనే సేవలు అందిస్తున్నారు. ఎండీఎస్ వైద్యులు లేకపోవటంతో ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, పంటి నొప్పులు, సిమెంటు పట్టి వేయించుకోవటం వంటి సేవలు మాత్రమే అందుతున్నాయి. ప్రతి రోజు 10 నుంచి 15 మంది పంటి వైద్య పరీక్షల నిమిత్తం రోగులు వస్తున్నారు. – న్యూస్‌టుడే, డోన్

పరిశీలన

గదికి తాళం.. రోగుల నరకం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి ప్రాంతీయ ఆసపత్రిలో పంటి వైద్యుడు లేకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. ఇరవై రోజులకు పైగానే వైద్యుడు సెలవు పెట్టి వెళ్లారు. దీంతో రోగులు తిరుగెళ్తున్నారు. పరికరాలు ఉన్నప్పటికీ వైద్యుడు సెలవుపై వెళ్లడంతో వైద్య చేసే గదికి తాళం వేసే పరిస్థితి దాపురించింది. నిత్యం సుమారు 20 నుంచి 30 మంది వరకు పంటి రోగులు వస్తుంటారు. వారు చేసేది లేక ప్రైవేటు వైద్యం కోసం వెళ్లక తప్పడం లేదు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకులోని సీహెచ్‌సీలో వారంలో మూడు రోజులు మాత్రమే దంత వైద్యుడు అందుబాటులో ఉంటున్నారు. పంటి చికిత్సకు అవసరమైన కనీస పరికరాలు లేవు. ఎక్స్‌రే యంత్రం, రూట్‌కెనాల్ చికిత్సలకు అవసరమైన పరికరాలు అందుబాటులోలేవు. ప్రాథమిక చికిత్సలే పొందుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: చాగలమర్రి పట్టణంలో కుక్కల బెడద అధికమైంది. గుంపులుగా సంచరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. -**రజాక్, కాలనీవాసి.**
✔: త్వరలోనే వాటిని పట్టుకుని తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. - **తారకేశ్వరి, ఈవో.**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ముథూట్ ఫిన్‌కార్ప్ కార్యాలయం వద్ద తాగునీటి గొట్టం పగిలి పోవడంతో నీరు వృథాగా పారుతోంది. - **పట్టణ ప్రజలు.**
✔: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. -**మధుతేజరెడ్డి, ఏఈ.**
?: పట్టణంలో 1వ సచివాలయం వెళ్లే దారిలోని ఆర్‌సీఎం చర్చి ముందు బ్రిడ్జి వద్ద చెత్తాచెదారం తొలగించాలి. - **చర్చి నిర్వాహకులు.**
✔: సిబ్బందితో తొలగించి శుభ్రం చేయిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: శిరివెళ్ల ఎస్సీ కాలనీ సమీపంలోని శ్మశానవాటికలో తొలగించిన ముళ్లపొదలను ఇతర ప్రాంతానికి తరలించాలి. - **ఏసునాథం.**
✔: ముళ్లపొదల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసశర్మ, ఈవోపీఆర్డీ, శిరివెళ్ల.**

ఓబులంపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో తగ్గు వీధిలో కాల్వలు పూడికకు గురయ్యాయి. -**షరీఫ్, ఓబులంపల్లె.**
✔: పూడిక తొలగింపు చర్యలు తీసుకుంటాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మీరాపురం గ్రామంలో విద్యుత్ నియంత్రికలు ఓ వైపునకు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. - **గోపాల్, మీరాపురం.**
✔: సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటాం. - **శ్రీనివాసులు, ఏఈ, బనగానపల్లి.**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బేతంచెర్ల: కరపత్రాలను అందిస్తున్న తెదేపా నాయకులు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో కర్షకుల సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతున్నాయని ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ఆరా తీశారు. శనగ, కంది, మొక్కజొన్న, వరి పంటలకు సోకే తెగుళ్లు, నివారణ పద్ధతులపై వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు అందకపోతే ఈ కార్యక్రమంలో ఫిర్యాదు చేయాలని వ్యవసాయ సిబ్బంది సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

మొక్కలు లేక.. విభాగిని వెలవెల

మండలంలోని దిగువ అహోబిలంలో ప్రధాన రహదారి విభాగిని పచ్చదనం లేక వెలవెలబోతోంది. విద్యుత్తు సబ్‌స్టేషన్ నుంచి ఔట్ పోస్టు వరకు రెండేళ్ల క్రితం ఆర్‌అండ్‌బీ నిధులు రూ.4.27 కోట్లతో నాలుగు వరుసల సీసీ రోడ్డు నిర్మించారు. రోడ్డు మధ్యలోని విభాగినిలో పచ్చటి మొక్కలు, చెట్లు పెంచి సుందరీకరణ చేయాలి. కానీ ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో విభాగినిలో గడ్డి పెరిగి అధ్వానంగా దర్శనమిస్తోంది. ఆలయ నిర్వాహకులు దృష్టి సారించి విభాగినిలో చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

తవ్వారు.. విస్మరించారు

పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని ఓ వీధిలో ప్రధాన రహదారి పక్కన పైపులైన్ మరమ్మతుల కోసం మున్సిపల్ సిబ్బంది సీసీ రహదారిని తవ్వారు. మరమ్మతులు చేపట్టిన తర్వాత ప్యాచ్ పనులు చేపట్టాల్సి ఉండగా అలాగే వదిలేశారు. ఆ దారిలో నిత్యం వాహనాలు తిరుగుతుంటాయి. ద్విచక్ర వాహనదారులు ఈ ప్రాంతంలో కిందపడి గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

పనిచేయని కెమెరాలు

రహదారులపై వాహనదారులు వేగంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడుతుంటారు. ఈ క్రమంలోనే జాతీయ రహదారులపై వాహనదారులు వేగాన్ని నియంత్రించేందుకు, జాగ్రత్తగా గమ్యం చేరేందుకు బోర్డులపై పలు రకాల సూచికలు వేస్తారు. శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల వద్ద వేగాన్ని పసిగట్టే స్పీడ్ గన్ కెమెరాను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులుగా ఇది పనిచేయడం లేదు. – న్యూస్‌టుడే, శిరివెళ్ల, దొర్నిపాడు

విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేయరూ

దొర్నిపాడు మండలం వెంకటేశ్వరనగర్ గ్రామంలోని విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వెంటేశ్వరరావు మరి కొందరు 2022లో వ్యవసాయానికి విద్యుత్తు నియంత్రిక కోసం దరఖాస్తు చేసుకున్నారు. పొలాల్లో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేశారు కానీ నియంత్రిక ఏర్పాటు చేయలేదని రైతులు వాపోతున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, దొర్నిపాడు

రాజ్యాంగం.. ప్రగతికి మూలస్తంభం

బనగానపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ

డోన్: సదస్సులో పాల్గొన్న జూనియర్ సివిల్‌జడ్జి వినోద్‌కుమార్

రాజ్యాంగం.. సమాప ప్రగతికి మూలస్తంభమని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో సమావేశాలు, మాక్ పార్లమెంటరీ నిర్వహించారు. భారత రాజ్యాంగం అందరికీ ఎన్నో హక్కులు కల్పించిందన్నారు. యువతకు ఓటుహక్కుతో పాటు, బాలికల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే భారత రాజ్యాంగంలోని అంశాలే ప్రధాన కారణమన్నారు. పాఠశాలల్లో క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్.

ఆళ్లగడ్డ: ప్రసంగిస్తున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్.శైలజ

డోన్ పట్టణం మున్సిపల్ కార్యాలయంలో..

బంగారు దుకాణాల్లో తనిఖీలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు బంగారు దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ జిలానిబాషా తదితరులు తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజారులోని 10 దుకాణాల్లో తనిఖీలు చేసి నిబంధనలు అతిక్రమించిన వారిపై రూ.30వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో దుకాణాలు నిర్వహించే వారు త్రాసులను సక్రమంగా నిర్వహించాలన్నారు.

దుకాణంలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

చికిత్స పొందుతూ యువతి మృతి

బేతంచెర్ల,న్యూస్‌టుడే: అంబాపురం గ్రామానికి చెందిన చింతమాను రాజేశ్వరి(19) అనే యువతి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఆయన వివరాల మేరకు.. రాజేశ్వరి ఇంట్లో సరిగా పనిచేయడం లేదని తల్లి మందలించింది. మనస్తాపానికి గురైన ఆమె ఈనెల 22న ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు తెలపారు.

'స్థానిక సమస్యలు ప్రస్తావించా'

విద్యార్థిని సుసన్న

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సందర్భంగా బుధవారం ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో డోన్ నియోజకవర్గ ప్రతినిధిగా ఎనిమిదో తరగతి విద్యార్థి సుసన్న పాల్గొన్నారు. శాసనసభలో జరిగే కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూడటం ద్వారా, పాల్గొనడం ద్వారా అవగాహన కలిగించిందని బాలిక తెలిపింది. సభలో స్థానిక సమస్యలు ప్రస్తావించానని తెలిపింది.

విద్యార్థులకు ఆర్థిక సాయం

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండలానికి చెందిన 27 మంది విద్యార్థులకు రోపా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు రూ.1.2 లక్షలు నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద విద్యార్థుల చదువులకు అవరోధం లేకుండా సాయం అందించడానికి తమ రోపా సంస్థ సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో దంతెల రమణ, కృష్ణకుమార్, రామక్రిష్ణ, మురళి పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

మూడురాళ్లపల్లె(చాగలమర్రి),న్యూస్‌టుడే: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం వైభవంగా జరిగింది. అనంతరం పల్లకి ఉత్సవాన్ని జరిపారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: బనగానపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయడంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషి ఎనలేనిదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ఎరువులు, పురుగుల దుకాణాలను ఏవో రంగనేతాజీ తనిఖీ చేశారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని వైఎస్సార్ నగర్‌లో ఎల్లాకృష్ణకు చెందిన గడ్డివామి బుధవారం దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆటో నిలిపే విషయంలో హుసేన్‌పై షేక్షావలితోపాటు మరో ఇద్దరు కలిసి దాడిచేశారు. కేసు నమోదు చేసినట్లు సీఐ ఇంతియాజ్‌బాషా తెలిపారు.

డోన్, న్యూస్‌టుడే: డోన్‌లోని చిగురుమానుపేటలో దాత జ్యోత్స్న ఆర్థిక సహకారంతో వృద్ధులకు దాతల సాయంతో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు.

ప్యాపిలి,న్యూస్‌టుడే: వెంగళాంపల్లె గ్రామానికి చెందిన తలారి లచ్చన్న(70) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. రెవెన్యూ సిబ్బంది మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

నగళ్లపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: నగళ్లపాడు గ్రామ సమీపంలో మంగళవారం రాత్రి కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. మద్దూరు గ్రామం నాగేంద్రకు చెందిన 15 గొర్రెలు మృతి చెందగా, మరో 15 గొర్రెలు గాయపడ్డాయి.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పట్టణ ఎస్సై నగీనా అన్నారు. బుధవారం వృక్ష యజ్ఞం సేవాసమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది.

రుద్రవరం, న్యూస్‌టుడే: ఎంపీడీవో కార్యాలయంలో పరిశుభ్రత, పచ్చదనంపై వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: చిన్నకంబలూరు గ్రామంలో పశువైద్యుడు డా.మనోరంజన్‌ప్రతాప్ పాడిరైతులకు పాల ఉత్పత్తి విధానంపై అవగాహన కల్పించారు.

కోటపాడు(శిరివెళ్ల), న్యూస్‌టుడే: పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయిస్తేనే వ్యాధులు దరిచేరవని పశువైద్యశాఖ అధికారి శ్రీనివాసులు బుధవారం పేర్కొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కుష్టువ్యాధిని గుర్తించేందుకు ఆశా కార్యకర్తలు చేస్తున్న ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాబర్ట్ కెన్నడీ కోరారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని ఆందోళన

డోన్, డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు మాణిక్యంశెట్టి అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం బేతంచెర్ల సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు కార్యదర్శి బి.దేవన్న అధ్యక్షతన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నిరసన తెలియజేశారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: మండలంలోని జలదుర్గం సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్త బ్రేకర్ నిర్మాణం కారణంగా గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ బుధవారం తెలిపారు. గార్లదిన్నె, రామకృష్ణాపురం, మాధవరం, బుజ్జిబాయి తదితర గ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలీసు సేవలపై అవగాహన అవసరం

విద్యార్థినికి నగదు అందజేస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

బనగానపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు పోలీసు సేవల గురించి తెలుసుకోవాలని జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ సూచించారు. బనగానపల్లి ఎస్వీ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని తస్లీం ఇటీవల పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. ఈ నేపథ్యంలో బుధవారం ఎస్పీ విద్యార్థినికి రూ.5వేల నగదు బహుమతి, మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో బనగానపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

శిథిలబడి.. అవస్థల ఒడి

బనగానపల్లి గ్రామీణం, రుద్రవరం, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం 'నాడు-నేడు' కింద రెండు విడతల్లో పాఠశాలలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నిధులు కేటాయించింది. అయితే పలు పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయాయి. మరికొన్ని పాఠశాలలు తరగతి గదులు నిర్మాణంలో ఉండటంతో సత్రాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో అయినా పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భయం నీడన చదువులు

★ బనగానపల్లి మండల పరిధిలోని అయిదు పాఠశాలలు అధ్వాన స్థితికి చేరాయి. మూడు పాఠశాల భవనాలు దెబ్బతినడంతో అద్దె, పంచాయతీ భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు.


అప్పలాపురం గ్రామంలో దెబ్బతిన్న ఎంపీపీ ప్రాథమిక పాఠశాల

★ అప్పలాపురం గ్రామంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతింది. అయినా అక్కడే తరగతులు కొనసాగిస్తున్నారు. ఇక్కడ 20 మందికి పైగా విద్యార్థులున్నారు.

★ తిమ్మాపురంలోనూ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలమవడంతో పక్కనే ఉన్న పంచాయతీ భవనంలో కొనసాగిస్తున్నారు. అయినా 'నాడు-నేడు'కు ఎంపిక కాకపోవడం గమనార్హం. ఇక్కడ 13 మంది విద్యార్థులు ఉన్నారు.

సత్రంలో బోధన

★ మిట్టపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు గదులు నిర్మిస్తుండటంతో గ్రామ సత్రంలో విద్యాబోధన కొనసాగుతోంది. భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది.

★ హుసేనాపురంలో గతంలో తరగతి గదుల గోడలు కూలడంతో నిధులు మంజూరు చేశారు. నిర్మాణం నేటికీ పూర్తికాకపోవడంతో అద్దె భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు.

★ సాదుకొట్టం గ్రామంలో ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థలో ఉన్నాయి. రెండు గదులదీ అదే పరిస్థితి. ఇక్కడ 20 మంది చదువుతున్నారు. దీంతో పాఠశాలలోని మరో గదిలో తరగతులు నిర్వహిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపై ఆశలు

★ కోవెలకుంట్ల మండలం సౌదరదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీ పాఠశాల భవనాలు శిథిలమయ్యాయి. దీంతో పంచాయతీ భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ 20 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలలకు నిధులు కేటాయించకపోవడంతో సమస్య నెలకొంది.

★ రుద్రవరం మండలం తిప్పారెడ్డిపల్లి గ్రామంలోని పాఠశాల కూలే స్థితికి చేరింది. అలాగే రుద్రవరం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో గదుల కొరత ఉండటంతో ఎమ్మార్సీ భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరమగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	ఆళ్లగడ్డ	నంద్యాల	1700 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేది 12.12.2025 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది : 27.11.2025
ప్రదేశం : తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తిరుపతి సర్కిల్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శిరివెళ్ల (బ్రాంచి-14377, నంద్యాల జిల్లా.

స్వాధీనతా ప్రకటన (సింబాలిక్)

రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

అకౌంట్ నెం. 44100507860 CC

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 పరిధిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శిరివెళ్ల బ్రాంచి-14377, నంద్యాల టౌన్ & జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్-2002 యొక్క రూలు 9తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఋణగ్రహీత: M/s. సులేమాన్ ఫ్రూట్ షాప్, యజమాని: బనగానపల్లె సులేమాన్, తండ్రి: అబ్దుల్ వాహబ్, 1) డి.నెం. 13-86, చాపలపేట, శిరివెళ్ల (గ్రా) & (మం), నంద్యాల జిల్లా. 2) సర్వే నెం.439/1D, ఫైన్ ఇ.యమ్.స్కూల్ దగ్గర, తెలుగు పేట, శిరివెళ్ల (గ్రా) & (మం), నంద్యాల జిల్లా వారిని నోటీసులో తెలిపిన మొత్తము 18.08.2025 నాటికి మొత్తం రూ.51,16,034/- (అక్షరాల యాభై ఒక్క లక్షల పదహారు వేల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే)+ వడ్డీ మరియు ఇతర ఛార్జీలు దీ.19.08.2025 తేదీ నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము భవిష్యత్ జరుగబోవు వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా దీ.18.08.2025 తేదీన డిమాండ్ నోటీసును జారీచేసినారు.

ఋణగ్రహీత / హామీదారు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనారు. అందువలన సదరు చట్టం యొక్క 13(4) విభాగంతో చదువుకొనే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8తో కూడిన పరిధిలో ఆయనకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని 21 నవంబర్ 2025 న క్రింది సంతకందారు స్వాధీన పరచుకొనినారని ఋణగ్రహీత / హామీదారుకు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియపరచడమైనది.

ఋణగ్రహీత / హామీదారును ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శిరివెళ్ల బ్రాంచి-14377, నంద్యాల టౌన్ & జిల్లా వారికి చెల్లించవలసిన మొత్తంబకాయి రూ.51,16,034/- + భవిష్య వడ్డీ మరియు ఖర్చులు మొ॥ లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.

సదరు చట్టం 13వ విభాగం యొక్క ఉప విభాగం (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతలకు విన్నవించడమైనది.

దయచేసి శాఖ ద్వారా జారీచేయబడిన 11.11.2025 తేదీన జారీచేయబడిన స్వాధీనతా ప్రకటన ఉపసంహరించబడినదని గమనించగలరు. ఆ నోటీసుకు బదులుగా మీకు ఈ నోటీసును జారీచేయడమైనది.

తనఖా పుంచిన స్థిరాస్తి యొక్క పూర్తి వివరములు

16-09-2023 తేదీగల రిజిస్టర్ రెక్టిఫికేషన్ దస్తావేజు నెం.285/2023 మరియు 22-07-1982 తేదీగల రిజిస్టర్డ్ బహుమతి దస్తావేజు నెం.2158/1982 ప్రకారము బనగానపల్లె సులేమాన్, తండ్రి: అబ్దుల్ వాహబ్‌కి చెందిన ఆస్తి. నంద్యాల ఆర్.డి. మరియు శిరివెళ్ల యస్.ఆర్.డి., శిరివెళ్ల గ్రామపంచాయితీ & మండల లిమిట్స్, తెలుగుపేట ఏరియా, ఫైన్ ఇ.యమ్.స్కూల్ దగ్గర, సర్వే నెం. 439/1D నందు ఖాళీ స్థలము ఆస్తికి సంబంధించిన యావదాస్తి. విస్తీర్ణము: య॥ 0.22½ సెంట్లు. కొలతలు: తూర్పు-పడమర ఉత్తర దిశలో: 64.10 అ॥; తూర్పు-పడమర దక్షిణ దిశలో: 67.07 అ॥; ఉత్తరం-దక్షిణం తూర్పు దిశలో: 149.05 అ॥; ఉత్తరం-దక్షిణం పడమర దిశలో: 149.05 అ॥. దీనికి హద్దులు: తూర్పు: అప్లికెంట్, ఇతని సోదరులు మరియు గంగవరం హుస్సేన్ సాహెబ్ చేత వదిలివేయబడిన 18 అ॥ వెడల్పుగల రస్తా; పడమర: ముల్లా బాషా యొక్క ఇల్లు; ఉత్తరం: మిట్టాయిగిరి అబ్దుల్ నబీమ్ యొక్క ఇల్లు; దక్షిణం: నౌమ్యాన్ యొక్క స్థలము.

తేది : 21.11.2025
ప్రదేశ : శిరివెళ్ల
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

పాతాళగంగ పైపైకి

గతేడాదితో పోలిస్తే పెరిగిన భూగర్భ జలం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

ఇటీవల బొల్లాపల్లిలో పైకి ఉబికి వచ్చిన జలం

జిల్లాలో భూగర్భ జలం రికార్డు స్థాయిలో పైకి వచ్చింది. ఈసారి కురిసిన వర్షాలకు గతేడాది నవంబరుతో పోలిస్తే ఈసారి రెండు మీటర్ల ఎగువకు నీరు చేరింది. 3.5 మీటర్లలోనే జలం లభ్యమవుతోంది. అక్టోబరు నెలలో మొంథా తుపాను ప్రభావానికి మూడు రోజుల పాటు భారీ వర్షపాతం నమోదైంది. అంతకుముందు కూడా సమృద్ధిగా వానలు కురవడంతో భూగర్భ నీటి మట్టం పెరిగింది. వచ్చే వేసవిలో తాగునీటి కష్టాలు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు. రబీలో బోర్ల కింద పంటలు సాగుచేసే వారికి ఖర్చు తగ్గుతుందని చెబుతున్నారు. రబీ సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం కూడా కనిపిస్తోంది.

ఆ రెండు మండలాల్లో..

జిల్లాలోని బొల్లాపల్లి, వెల్దుర్తి మండలాల్లో వర్షాకాలం తప్పించి.. అన్ని కాలాల్లో నీటి ఎద్దడి కనిపిస్తుంటుంది. అలాంటిది ఈసారి 20 మీటర్లలోపే పాతాళగంగ ఉండటం విశేషం. అక్టోబరు నెలలో బొల్లాపల్లిలో 25.77, నవంబరులో 12.54 మీటర్లు.. వెల్దుర్తిలో అక్టోబర్లో 28.32, ఇప్పుడు 19.39 మీటర్ల లోతులోనే భూగర్భ జలం ఉంది. ఏటా వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొనే ఈ మండలాలతో పాటు దుర్గి, రెంటచింతల, మాచర్ల, దాచేపల్లి, మాచవరం మండలాల్లో భూగర్భ నీటిమట్టం పెరగడంతో ఈసారి ఇబ్బందులు తొలగినట్టే.



పంట కుంటలు, వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయని, పొదుపుగా వాడుకుంటే వేసవిలో సమస్యలు తలెత్తవని జిల్లా భూగర్భ జల, గణన శాఖాధికారి **రామ్‌బాలాజిరెడ్డి** తెలిపారు.

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు నరసరావుపేటలో ఉత్సాహంగా సాగుతున్నాయి. తొలిరోజు మొత్తం 20 జట్లు పోటీలకు హాజరు కాగా బుధవారం రెండో రోజుకు 10 జట్లు మిగిలాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరుగుతున్న ఈ పోటీలు గురువారం ముగియనున్నాయి. విజేతగా నిలిచేందుకు ఆయా జట్ల క్రీడాకారులు హోరాహోరీగా తలపడుతున్నారు. పోటీలను చూసేందుకు తరలి వచ్చే వారితో ఆతిథ్య కృష్ణవేణి కళాశాల మైదానం సందడిగా మారింది. **- న్యూస్‌టుడే, నరసరావుపేట (క్రీడలు)**

హిందీ నేర్పరు.. లెక్కలు చెప్పరు!

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయి. డిసెంబరు మొదటి వారంలోపు సిలబస్ పూర్తి చేయాలి. తర్వాత వందరోజుల ప్రణాళిక అమలు చేయాలి. చాలాచోట్ల ఉపాధ్యాయుల కొరతతో సిలబస్ పూర్తి కాదేమో అని తెలుస్తోంది. కొన్నిచోట్ల సర్దుబాటు పద్ధతిలో ఉపాధ్యాయులను పంపిస్తున్నా, వారానికి రెండు మూడు రోజులు మాత్రమే పాఠాలు బోధించేస్తున్నారు. ఈ ప్రభావం పబ్లిక్ పరీక్షల ఫలితాలపై చూపనుంది. డీఎస్సీలో కొత్తగా టీచర్లను నియమించినా జిల్లాలో పోస్టులు ఖాళీ ఉన్నాయి. ముఖ్యంగా హిందీ టీచర్ల కొరత అధికంగా ఉంది. డిప్యూటేషన్లపై సర్దుబాటు చేసినా సరే పాఠాలు సరైన సమయానికి పూర్తిచేయలేకపోతున్నారు. జిల్లాలో 25 వేల మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. హిందీ పోస్టులు 38 ఖాళీగా ఉన్నాయి. ఇతర సబ్జెక్టులకు సంబంధించి 22 మంది కొరత ఉన్నారు. బదిలీల్లో ఎక్కువ మంది డెల్టా ప్రాంతానికి వెళ్లిపోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. వంద రోజుల ప్రణాళికతో ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యా శాఖ ప్రణాళిక వేస్తున్నా.. బోధకులు లేని పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెడితేనే మంచి ఫలితాలు వస్తాయి. ‘సుమారు 50 మంది వరకు టీచర్లు లేరు. సర్దుబాటు చేసి పాఠాలు చెప్పిస్తున్నాం. సిలబస్ అన్నిచోట్ల సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం’ అని డీఈవో చంద్రకళ తెలిపారు.

- దుర్గి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోషల్, హిందీ ఉపాధ్యాయులు లేరు. గతేడాది గణితం, సోషల్ బోధకులు లేక ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులు ఎక్కువ మంది ఫెయిల్ అయ్యారు. ఈ ఏడాది అదే పరిస్థితి కనిపిస్తోంది.
- బొల్లాపల్లి మండలం గుట్టపల్లి జడ్పీహెచ్ఎస్, ఈపూరు మండలం అగ్గిగుండాల జడ్పీహెచ్ఎస్, రొంపిచర్ల మండలం కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్, వెల్దుర్తి మండలం కండ్లకుంట జడ్పీహెచ్ఎస్‌లో హిందీ టీచర్లు లేరు. వినుకొండ ఉర్దూ హైస్కూలు, నరసరావుపేట శంకరభారతీపురం, కోటప్పకొండ జడ్పీహెచ్ఎస్‌లో ఆంగ్లం బోధించే వారు లేరు. నరసరావుపేట మండలం గోనెపూడిలో గణితం, ములకలూరు జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ టీచర్లు లేరు.
- రాజుపాలెం మండలం కోటనెమలిపురం, కొత్తూరులో హిందీ ఉపాధ్యాయులు లేరు. ఇతర పాఠశాలల నుంచి డిప్యూటేషన్లపై వస్తూ పోతున్నారు. అచ్చంపేట మండలం పెదపాలెం జడ్పీ, చింతపల్లి ఉన్నత పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి.

డీఎస్సీలో వచ్చినవారు: 995 మంది | **జిల్లాలో ఖాళీ కొలువులు: 60**

పత్తి రైతులకు న్యాయం చేస్తాం

అన్నదాతలకు భూసార పత్రాలు అందజేస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేకూర్చే అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో మార్పు రావాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ‘రైతన్నా.. మీకోసం’ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులకు భూసార పరీక్ష కార్డులను పంపిణీ చేశారు. సీసీఐ కొనుగోళ్లలో నిబంధనల సరళీకృతంపై సీఎం కార్యాలయంతో మాట్లాడామని, పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రూ.20 లక్షల సొంత నిధులతో ఎత్తిపోతల పథకం బాగు చేయించిన రైతు సంజీవరాయుడిని అభినందించారు. కోమటినేనివారిపాలెంలో పంచాయతీ భవన నిర్మాణానికి, కావూరులో సీసీ రోడ్లు, డ్రెయిన్ల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏడీఏ కె.వి.శ్రీనివాస రావు, జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి పట్టణంలోని ఓ ఔషధ దుకాణంలో గుమస్తాగా పనిచేసే యువకుడు అత్యాశకు పోయాడు. బ్యాంకు ఖాతా ఇస్తే లావాదేవీలకు 10 శాతం కమీషన్ పొందవచ్చని ఆశపడ్డాడు. తీరా అతడి బ్యాంకు ఖాతాను సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలు వినియోగించాయి.

బాపట్లకు చెందిన యువకుడు లావాదేవీల్లో కమీషన్‌కు ఆశపడి తన బ్యాంకు ఖాతా ఇచ్చాడు. తనకు కమీషన్ అందిన లావాదేవీ వరకే ఆ యువకుడికి తెలుసు. ఆ తరువాత బ్యాంకు ఖాతాకు సంబంధించి అన్ని వివరాలు తీసుకుని సైబర్ నేరగాళ్లు రూ.కోట్ల లావాదేవీలు నిర్వహించారు.

వివరాలు ఇవ్వొద్దు.. కష్టాలు తెచ్చుకోవద్దు!

సామాన్యుల బ్యాంకు ఖాతాలతో సైబర్ నేరాలు

నరసరావుపేట, న్యూస్‌టుడే

మీ బ్యాంకు ఖాతా నుంచి రూ.25 లక్షలు వేరే ఖాతాకు జమ చేసుకుంటాం.. అందుకు ప్రతిఫలంగా 10 శాతం కమీషన్ ఇస్తామంటే.. ఉత్తినే లక్షల సొమ్ము వస్తుందని.. ఖాతా ఇస్తే పోలా అని కొందరు తప్పులో కాలేస్తున్నారు. చైనాతో పాటు వివిధ దేశాల సైబర్ ముఠాల పన్నాగానికి సామాన్యులు చిక్కుతున్నారు. అత్యాశకు పోయి బ్యాంకు ఖాతాలు సైబర్ నేరస్థులకు అప్పగించి కటకటాలు లెక్కిస్తున్నారు.

చైనాతోపాటు వివిధ దేశాల సైబర్ ముఠాలు

దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతున్న చైనా ముఠాలకు సంబంధించిన కీలక ఆధారాలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి దొరికాయి. సత్తెనపల్లికి చెందిన యువకుడు, ఇద్దరు నేపాలీలు మరికొందరు ముఠాగా ఏర్పడి సామాన్యులతో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నట్లు నిఘా అధికారులు గుర్తించారు. సైబర్ నేరగాళ్లు ఆ ఖాతాల్ని మోసాలకు వినియోగిస్తున్నారు. సాఫ్ట్‌వేర్, కాల్‌సెంటర్లలో ఉద్యోగాల పేరుతో కాంబోడియాకు చెందిన ముఠాలు మోసగిస్తున్నాయి. గతంలో కరెంట్ ఖాతాల ద్వారా పెద్దమొత్తంలో నగదు లావాదేవీలు జరిపి ప్రస్తుతం స్తబ్దుగా ఉంచిన వారిపై కూడా సైబర్ నేరగాళ్లు దృష్టిపెట్టి వారిని మభ్యపెడుతున్నారు.

■ వివిధ వర్గాల ప్రజల్ని డిజిటల్, మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్టులంటూ సైబర్ నేరగాళ్లు భయపెట్టి, మభ్యపెట్టి, మాటల్లో దింపి రూ.లక్షలు, కోట్లు ఇలాంటి ఖాతాలకు (మ్యూల్) మళ్లిస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే సామాన్యుల్నే బలిపశువుల్ని చేసేలా సైబర్ నేరగాళ్ల వ్యూహం ఉంటుంది. అది తెలియక కమీషన్‌కు కక్కుర్తి పడి ఎంతోమంది తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కమీషన్ ఆశ చూపించి వివిధ దేశాల ముఠాలు సైబర్ నేరాలకు పాల్పడుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా బ్యాంకు లావాదేవీల విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని పోలీసు అధికారులు, సైబర్ భద్రత విభాగం నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సేవలు మెరుగవ్వాలి.. ఇబ్బందులు తొలగాలి

ఐవీఆర్ సర్వేలో వినియోగదారుల అభిప్రాయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్యుత్తు శాఖ సేవలెలా ఉన్నాయని గత నెలలో ఐవీఆర్ సర్వే ద్వారా ఆరా తీసింది. వినియోగదారుల అభిప్రాయాలను క్రోడీకరించి సేవల పరంగా ఏ జిల్లా ఏ స్థానంలో ఉందో వెల్లడించింది. పల్నాడు 15వ స్థానంలో ఉంది. సేవలు ఇంకా మెరుగవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

అడిగిన ప్రశ్నలు (సమాధానాలు శాతాల్లో)	అవును	లేదు
నిరంతరాయంగా సరఫరా జరుగుతుందా?	64.5	35.5
సరైన వోల్టేజీతో విద్యుత్తు అందుతుందా?	61.8	38.2
సిబ్బంది మీకు అందుబాటులో ఉన్నారా?	67.8	32.2

✦ ఉద్యోగులు సరఫరాలో అంతరాయం, లోవోల్టేజీ సమస్యలు, ఇతర అంశాలపై స్పందించట్లేదని ఎక్కువమంది వినియోగదారులు తెలిపారు. ✦ పల్నాడు జిల్లా వినుకొండ, ఈపూరు, నూజండ్ల, గురజాల, రాజుపాలెం, అచ్చంపేట, పిడుగురాళ్ల, యడ్లపాడు మండలాల వినియోగదారుల నుంచి ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాల్ని సేకరించారు. క్షేత్రస్థాయికి నివేదికలు వెళ్లడంతో విద్యుత్తు శాఖ పర్యవేక్షక అధికారులు దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు. వినియోగదారులు కోరుకునే విధంగా శాఖాపరమైన సేవలు ఉండేలా చర్యలు తీసుకుంటామని పర్యవేక్షక అధికారులు తెలిపారు.

డబ్బాల వరుస.. నీటి కష్టాలకెరుక!

జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని శివారు కాలనీ ఎస్ఆర్‌కేటీలో కనీస వసతుల్లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలనీలో 18 వీధులు ఉండగా.. అయిదేళ్ల వైకాపా పాలనలో ఒక్క వీధికి కూడా మంచినీటి పైపులైన్ ఏర్పాటు చేయలేకపోయారు. కాలనీ వాసులు ఇంటికి రెండు నుంచి నాలుగు డ్రమ్ములు ఏర్పాటు చేసుకుని ట్యాంకర్ వచ్చినప్పుడు వాటిని నింపుకొంటున్నారు. ఆ నీటినే తాగడానికి, వాడుకకు వినియోగిస్తున్నారు. రెండు, మూడు రోజులకొకసారి ట్యాంకరు వస్తుందని.. పాలకులు, అధికారులు మారుతున్నారు కానీ తమకు కనీస వసతులు సమకూరడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ డీఈ రఫీని అడగ్గా కాలనీవాసులకు ట్యాంకర్లతో చాలినంత నీరు అందిస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెడతామన్నారు. **- న్యూస్‌టుడే, శ్రీనివాసనగర్ (నరసరావుపేట)**

స్తంభాలు వణికిస్తున్నాయ్

పెదకూరపాడు-పాటిబండ్ల మార్గంలో విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో వీచిన పెనుగాలులకు పలు స్తంభాలు ఒరిగాయి. అధికారులు స్పందించి చక్కదిద్దాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పాటిబండ్ల (పెదకూరపాడు)**

జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలు పట్టవా?

స్థాయీ సంఘ సమావేశాల్లో అసంతృప్తి

జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహిస్తున్న ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా

గుంటూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ సమావేశాలో వాడీవేడిగా చర్చలు నడిచాయి. బుధవారం గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. సభ్యులు పలు అంశాలను ప్రస్తావిస్తూ తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.

❖ ఒకటో కమిటీ ప్రణాళిక, ఆర్థిక స్థాయీ సంఘ సభ్యులు పదముత్తం చిట్టిబాబు, కాట్రగడ్డ మస్తాన్‌రావు, కందుల సిద్ధయ్య, ఈడ్పుగంటి కరుణకుమారి హాజరయ్యారు. అజెండాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ ఛైర్‌పర్సన్‌తోపాటు పలువురు సభ్యులు ప్రతిపాదించిన పనులను, ఛైర్‌పర్సన్ ముందస్తుగా ఆమోదించిన పనులను ర్యాటిఫికేషన్ చేయగా.. వీటిని ఆమోదించడానికి చిట్టిబాబు, మస్తాన్‌రావు అభ్యంతరం చెప్పారు. జడ్పీటీసీల ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఎమ్మెల్యేల సూచనలకే ప్రాధాన్యం ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అందరి ప్రతిపాదనలనూ పరిగణనలోకి తీసుకున్నామని క్రిస్టినా బదులిచ్చారు. ఛైర్‌పర్సన్ ఆమోదించిన పనులనే అజెండాలో పెట్టామని సీఈవో జ్యోతిబసు చెప్పడంతో కొద్దిసేపు వాడీవేడిగా చర్చ జరిగింది. మస్తాన్‌రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలకు 80 శాతం, జడ్పీటీసీలకు 20 శాతం పనులు కేటాయిస్తేనే అజెండాను ఆమోదిస్తామని, లేకుంటే తిరస్కరిస్తామన్నారు. వాటిని తిరస్కరిస్తూ డిసెంట్ నోటీసు ఇవ్వడంతో సమావేశాన్ని ముగించారు. ఛైర్‌పర్సన్, సీఈవోలు విజ్ఞప్తి మేరకు హాజరు పట్టీలో సంతకాలు చేశారు.

❖ 2వ కమిటీకి ముగ్గురే హాజరైనా సమావేశం నిర్వహించారు. వాస్తవానికి ఛైర్‌పర్సన్ క్రిస్టినాతో కలిపి నలుగురు ఉంటేనే కోరం సరిపోతుంది. నాలుగో కమిటీకి ఐదుగురు హాజరయ్యారు.



ఆగిన వేతనాలు.. శ్రామికులకు వెతలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో జాబ్ కార్డులు : 3,15,553
మొత్తం శ్రామికుల సంఖ్య : 5,35,858
ఆగస్టు నుంచి బకాయి : రూ.17,47,31,863

ఉపాధి హామీ శ్రామికుల వేతనాలు ఆగస్టు రెండో వారం తర్వాత నుంచి ఆగాయి. చెల్లింపులు సక్రమంగా జరగక పోవడంతో ఆ ప్రభావం పనులపై చూపిస్తోంది. ఉపాధి పనుల్లో పాల్గొనే శ్రామికుల సంఖ్య తగ్గుతూ వస్తోంది.

- ఆగస్టు 15వ తేదీ వరకు ఉపాధి హామీ పనులు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా జరిగాయి. ఆ తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి పనుల్ని ఆపకుండా పండ్ల తోటలు, గోకులాల షెడ్లు, ఇంకుడు గుంతలు, మ్యాజిక్, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనుల్ని శ్రామికులతో చేయిస్తున్నారు.
- జిల్లాలో అత్యధికంగా సత్తెనపల్లి మండలంలో రూ.1.31 కోట్లు, నరసరావుపేటలో రూ.1.01 కోట్లు, గురజాలలో రూ.92.32 లక్షలు, వినుకొండలో రూ.82.91 లక్షలు, నూజండ్లలో రూ.82.43 లక్షలు, నకరికల్లులో రూ.79.89 లక్షల వేతన బకాయిలు పెండింగులో ఉన్నాయి.
- ప్రతి మండలంలోనూ రూ.13 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు బకాయిలు ఉండటంతో శ్రామికులు ఇబ్బందులుపడుతున్నారు. వేతనాలు ఎప్పుడు అందుతాయని డ్వామా ఉద్యోగుల్ని వారు ఆరా తీస్తున్నారు. త్వరలోనే బకాయిలు అందిస్తామని డ్వామా అధికారులు చెబుతున్నారు.

(c) eenadu

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

వృత్తిపన్ను చెల్లింపుదారులు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో వ్యాపారులు, వృత్తి పన్ను చెల్లింపుదారులు తమ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఈ-ఫారంలో నమోదు చేయాలని వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్ ఎం.రామారావు తెలిపారు. ప్రతి నెలా చెల్లిస్తున్న పన్ను వివరాలు, ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతాల వివరాలు ఈ-ఫారంలో నమోదు చేయాలని సూచించారు. వివరాలకు 9959436484 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

కూలీల బిడ్డలు.. కబడ్డీలో దిట్టలు

ఎన్జీవో కాలనీ (నరసరావుపేట క్రీడలు), న్యూస్‌టుడే

కఠోర సాధన, పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని నిరూపిస్తున్నారు వీరు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపిస్తున్నారు. కబడ్డీపై మక్కువతో మెలకువలు నేర్చుకుని క్రమంగా ఆట తీరు మెరుగుపరచుకుంటూ ప్రతి చోటా పతకాలు సాధిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న కళాశాలకు, స్వగ్రామాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు తెస్తున్నారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాలబాలికల కబడ్డీ పోటీల్లో నరసరావుపేట వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు దూపాటి శ్రావణి, గేరా జ్ఞానకుమార్ ఆటలో ఆల్‌రౌండర్ ప్రతిభ చూపి జిల్లా నుంచి జాతీయ స్థాయి కబడ్డీ జట్లకు ఎంపికై ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.

చురుగ్గా చుట్టేస్తుంది

అతి సాధారణ కుటుంబ నేపథ్యంతో కబడ్డీ ఆటలో జాతీయ స్థాయి జట్టుకు ఎంపికైంది **శ్రావణి.** నూజండ్ల మండలం పెద్దవరం గ్రామానికి చెందిన ఈమె తండ్రి విజయబాబు తాపీమేస్త్రి, తల్లి శేషమ్మ కూలీ. ఇప్పటి వరకు జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన శ్రావణి క్రమంగా ఆట తీరు మెరుగు పరుచుకొని ఇటీవల వినుకొండలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాలికల అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో సత్తా చాటింది. డిసెంబరులో హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఏపీ జట్టు తరఫున పాల్గొనబోతుంది. బరిలో చురుగ్గా కదులుతూ ప్రత్యర్థులకు దీటైన జవాబిచ్చే ఈమె అంతర్జాతీయ వేదికలో ఆడటమే లక్ష్యంగా ముందుకెళ్తుంది.

విజయాల్లో కీలకపాత్ర

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుపాడుకు చెందిన **జ్ఞానకుమార్** తండ్రి మహేష్‌బాబు లారీడ్రైవర్, తల్లి భూలక్ష్మి కూలీ. గతంలో జోనల్, జిల్లా స్థాయి పోటీల్లో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఇతను ఇటీవల అండర్-19 బాలుర కబడ్డీ విభాగంలో మెరిశాడు. డిసెంబరు 10 నుంచి హరియాణాలో జరగనున్న అండర్-19 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రాష్ట్ర జట్టు తరఫున పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నాడు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి

కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల నిరసన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన లేబర్‌కోడ్‌లు, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో కార్మిక, కర్షక ఐక్యత ర్యాలీని బుధవారం నిర్వహించారు. బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతు, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. పోరాటాలతో సాధించుకున్న హక్కులు కాపాడుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాధాకృష్ణ, గోపాలరావు, శివకుమారి, కామినేని రామారావు తదితరులు ఉన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కళామందిర్ సెంటర్ (బ్రాంచ్-20507, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616

చర / స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన
ఇఎమ్‌డి (ధరావత్తు) & ఆన్‌లైన్ డాక్యుమెంట్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 30.12.2025, సాయంత్రం గం. 04-00 లకు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 [illegible]
[illegible]
https://www.psballiance.com [illegible]
రుణగ్రహీత : [illegible]
బకాయి మొత్తం : తేది.03.05.2025 నాటికి HTL A/c No.39762973598 ... [illegible]
[illegible]
స్థిరాస్తి వివరములు
[illegible]
రిజర్వు ధర : రూ.48,92,400/- ధరావత్తు : రూ.4,89,240/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
ఇ-వేలం తేదీ సమయము: 30.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల వరకు
(5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
[illegible] https://ebkray.in/eauction-psb/baanknet.com/bidder-registration ఫోన్ నెం.8291220220 ని సంప్రదించండి మరియు ఏదైనా ఆస్తి సంబంధిత సమాచారం కొరకు చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.94933 18100 , ఇ-మెయిల్ ఐడి: sbi.20507@sbi.co.in ని సంప్రదించవచ్చు మరియు విడ్డర్లు పని దినాలలో కార్యాలయ వేళల్లో బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్ : M/s. మురాల ఏజెన్సీస్, ఫోన్ : 99663 93649 ని కూడా సంప్రదించవచ్చును.
తేది : 24.11.2025, ప్రదేశం : చిలకలూరిపేట సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బాలలను ప్రోత్సహించేందుకే బాలోత్సవం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పాఠశాల విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసి వారి ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తూ 3వ బాలోత్సవం పేరిట జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ నేతలు కట్టా కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. కోటప్పకొండ రోడ్డులోని ఫల్గుణ విజ్ఞానకేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మూడు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. 5వ తరగతిలోపు సబ్ జూనియర్, 6, 7 తరగతుల బాలలు జూనియర్ విభాగం, 8, 9, 10 తరగతుల విద్యార్థులను సీనియర్ విభాగంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 29, 30తేదీల్లో ఎస్ఎస్ఎన్ కళాశాల వేదికగా బాలోత్సవం ఉంటుందన్నారు. శాస్త్రీయ, జానపద నృత్యాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, కోలాటం, కథారచన, కథావిశ్లేషణ, ఏకపాత్రాభినయం తదితర 69 అంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. ప్రతి పోటీ సంబంధించి తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

కలెక్టరేట్‌లో ప్రజాస్వామ్య వీచిక

పతకాలు అందుకున్న విద్యార్థులతో కలెక్టర్, అధికారులు

విశాఖ సదస్సుపై ప్రకటన చేస్తున్న సీఎం పాత్రధారి మరియబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. మాక్ అసెంబ్లీకి ఎంపికైన 21 మంది విద్యార్థుల్లో అమరావతిలో నిర్వహించిన కార్యక్రమానికి 8 మంది హాజరు కాగా మిగిలిన 13 మందితో కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక, రాజ్యాంగ నిర్మాణం, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. గవర్నర్‌గా పి.కృతి (జడ్పీహెచ్ఎస్, గణపవరం), సభాపతిగా ఎస్.ప్రభావతి (మోడల్ స్కూల్, క్రోసూరు), సీఎంగా మరియబాబు (సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, గురజాల), ఉప ముఖ్యమంత్రిగా జయదీప్ (మోడల్ స్కూల్, దుర్గి), మంత్రులుగా ప్రసన్న (జడ్పీహెచ్ఎస్, గణపవరం, హోంశాఖ), రాకేష్ (జడ్పీహెచ్ఎస్, ఓబులేసునిపల్లె, ఐటీ హెచ్ఆర్‌డీ), జాహ్నవి (జడ్పీహెచ్ఎస్, నడిగడ్డ, పర్యాటక), శాంతి (యడ్లపాడు, వ్యవసాయం), ప్రతిపక్ష నేతగా షేక్ నస్రీన్, (జడ్పీహెచ్ఎస్, పెద కూరపాడు) అధికార పార్టీ ఎమ్మెల్యేగా భార్గవి (జడ్పీహెచ్ఎస్, గోనెపూడి) ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా బి.తేజశ్రీ (నడిగడ్డ), సాయికృష్ణ, (జగ్గాపురం) వ్యవహరించారు. ముందుగా గవర్నర్ ప్రసంగం, అనంతరం విశాఖ సదస్సుపై సీఎం ప్రకటన, దీనికి ప్రతిపక్ష నేత అభ్యంతరం, విద్యాశాఖలో తెచ్చిన మార్పులు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి తదితర అంశాలపై మంత్రుల ప్రసంగాలు అసెంబ్లీని తలపించేలా సాగాయి. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ సూరజ్ గనోరే, డీఈవో చంద్రకళ, డీఆర్వో మురళి అంబేడ్కర్‌కు నివాళులు అర్పించారు. మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రోగులపై నిర్లక్ష్యం తగదు

వార్డుల్లో తిరుగుతూ సూచనలు ఇస్తున్న డీసీహెచ్ఎస్ ప్రసూన

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రికార్డుల నమోదు సక్రమంగా నిర్వహిస్తూ, వైద్యశాల లోపల, బయట పరిశుభ్రత పాటిస్తూ రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యం అందించాలని డీసీహెచ్ఎస్ ప్రసూన అన్నారు. స్థానిక వైద్యశాలను డిసెంబరు 5, 6 తేదీల్లో జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలపై (ఎన్‌క్వాస్) కేంద్ర బృందం తనిఖీలకు వస్తున్న నేపథ్యంలో బుధవారం ఆమె ముందస్తు పరిశీలన చేశారు. వైద్యులు తమకు కేటాయించిన విధులు నిర్వహించాలని, తనిఖీల పేరుతో విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని, పరిశీలన బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. అదే సమయంలో వైద్యశాలకు వచ్చిన కూటమి నాయకులు దాసయ్య, నాగేశ్వరరావు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. తనిఖీలకు సంబంధించిన పనులు పరిశీలించి సూచనలు చేయడానికి ఏర్పాటు చేసిన బృంద సభ్యులు షీబా, డాక్టర్ రాంప్రసాద్ వైద్యశాలలో ఉండి నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ దయానిధితో అన్నారు.

నరసరావుపేట విద్యార్థుల ప్రతిభ

దేవప్రసన్నకుమార్ శశికుమార్

నరసరావుపేట (క్రీడలు), న్యూస్‌టుడే: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో అండర్-16, 18 విభాగాల్లో నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన వశిష్ఠ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అండర్-18 నుంచి జట్టుల దేవ ప్రసన్నకుమార్, అండర్-16 నుంచి మట్టుక శశికుమార్ డిసెంబరు 2 నుంచి ఒడిశాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరిని కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్‌కుమార్, కోటేశ్వరరావు, శేషగిరిరావు, రాజారావు, శ్రీకాంత్, పీడీ సురేష్ అభినందించారు.

లక్ష్య సాధనే ధ్యేయంగా అడుగేయండి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, దానిని సాధించేందుకు అడుగులు వేయాలని నాబార్డు జిల్లా మేనేజర్ శరత్‌బాబు సూచించారు. గుంటూరులోని కమ్మజన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహంలోని 300 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్ టేబుల్స్ అందజేశారు. శరత్‌బాబు మాట్లాడుతూ విద్యార్థినులు కెరీర్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రత్నమణిపాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటూ ముందుకు సాగాలన్నారు. నిత్యం దినపత్రికలు చదవడం అలవర్చుకోవాలని సూచించారు.

తుది దశకు వాలీబాల్ పోటీలు

రెండో రోజు విజేతలుగా నిలిచిన జట్లతో అతిథులు

నరసరావుపేట (క్రీడలు), న్యూస్‌టుడే: నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. రెండో రోజు పోటీలను కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ కోమటి నాగరాజు, శ్రీ చైతన్య కళాశాల డీన్ కృష్ణ ప్రారంభించారు. రెండో రోజు జరిగిన లీగ్ మ్యాచ్ పోటీల్లో విజేతల వివరాలను కళాశాల పీడీ ఈదర హరిబాబు వెల్లడించారు. చలపతి ఇంజినీరింగ్ కళాశాల(గుంటూరు)పై యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఆర్‌వీఆర్ (గుంటూరు)పై ధనలక్ష్మి కళాశాల, ఏపీ ఆర్‌డీసీ నాగార్జునసాగర్ జట్టుపై ఆతిథ్య కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్లు గెలుపొందాయి. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు విజయం సాధించింది.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

PERSONAL CLASSIFIEDS

N. లక్ష్మీ, హైకోర్ట్ అడ్వకేట్ & సైకాలజిస్ట్, హైదరాబాద్. క్రిమినల్ కేసుల నిపుణులు. ఉచిత న్యాయ సలహాల కొరకు సంప్ర: 80193 43834.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్, GNT.వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్మిడ్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 91540 85588, 91549 35588.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

3BHK, 3 బాత్‌రూమ్స్. 140 గజాలు, ఇండిపెండెంట్‌హౌస్ 2nd లైన్, నవభారత్‌కాలనీ, గుంటూరు బస్టాండ్‌కి 500మీటర్ దగ్గరలో. నోబ్రోకర్స్. ✆ 99489 19015.

JOBS

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED
విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జ్, డిగ్రీ) కావలెను.
98493 96765

WANTED
HDFC BANK కొరకు
చీరాల పరిసర ప్రాంతాల నందు పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
DRA సర్టిఫికెట్ కలిగినవారికి తొలి ప్రాధాన్యత. వెంటనే సంప్రదించండి.
లలితా ఫైనాన్స్ లింక్స్
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ.
✆7729989278

తాడికొండ X రోడ్‌లో హోటల్ రూమ్స్ & కన్వెన్షన్ హాల్ నందు లేడి రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవంకల్గిన Designer కావలెను. 9346335097.

గుంటూరు, ఆటోనగర్‌లో HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/గర్ల్స్ కావలెను. పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్. 77996 89889, 80745 46302.

AGM/RM/BM కావలెను. P.G., వివిధరంగాలలో 10సం|| అనుభవం, 45 సం||ల లోపు గుంటూరులో పనిచేయుటకు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

ఆర్ డ్యాక్టర్ హాస్పటల్, గోరంట్ల, గుంటూరు నందు మేనేజర్, నర్సింగ్ స్టాఫ్, PRO's కావలెను. రెజ్యూమ్ వాట్సప్. 79814 50441.

గుంటూరులోని కాంట్రాక్టర్ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ ఇంజనీర్ కావలెను. సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

ఆదనపు ఆదాయం కొరకు హెల్త్ & వెల్త్ ప్రొడక్ట్స్ మార్కెట్ చేయుటకు నిరుద్యోగ యువతీ/ యువకులు, ఉద్యోగస్థులు/ రిటైర్డ్ అయినవారు కావలెను. ✆: 91214 35995.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

FACULTY/ TEACHERS

WANTED: Principal To Run the School, Qul: PG+ B.Ed., need Sy. Experience, Salary: 40 to 50K, Cont: Buchi Reddy Palem Nellore (Dt.) ✆ 94401 22213.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

పిన్నెల్లి భూదందాలపై చర్యలు తప్పవు

మాన్యం ఆక్రమణపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న ఆర్యవైశ్యులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: అధికారాన్ని అడ్డుపెట్టుకుని పిన్నెల్లి సోదరులు చేసిన భూ దందాలపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మాచర్లలోని తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. పాతూరులోని ఆంజనేయస్వామి ఆలయానికి భక్తులు రాయవరం జంక్షన్ ప్రాంతంలో 3.08 ఎకరాల భూములు ఇవ్వగా, పిన్నెల్లి సోదరులు ఆక్రమించుకున్నారని పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సర్వే చేయాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 50 మంది పలు సమస్యలపై అర్జీలు అందించారు.

స్వేచ్ఛ, సమానత్వాలకు రాజ్యాంగం ప్రతీక

అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అదనపు ఎస్పీ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వాలకు ప్రతీక అని అదనపు ఎస్పీ జె.వి.సంతోష్ అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడమే భారత రాజ్యాంగ ప్రధాన లక్ష్యమన్నారు. న్యాయ ప్రతిజ్ఞ చేశారు. ఆయన వెంట ఏఆర్ అదనపు ఎస్పీ సత్తి రాజు, ఆర్ఐ ఉన్నారు. ☛ నరసరావుపేట ఇన్‌ఛార్జి అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

సంక్రాంతిపాడు (చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం సంక్రాంతిపాడు గ్రామంలో షామియానా వేస్తూ విద్యుధాఘాతానికి గురై యువకుడు బుధవారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన కె.వీరాంజనేయులు(38) టెంట్ దుకాణంలో పనిచేసేవాడు. గ్రామంలో టెంట్ వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగ తగిలి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సుందరమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లారావు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ.. గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఓ మహిళ బుధవారం మృతిచెందినట్లు నల్లపాడు పోలీసులు తెలిపారు. పల్నాడు జిల్లా ఈపూరు మండలం నల్లగొండ తండాకు చెందిన భూక్యా బాలిబాయి(46) జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. భూక్యా హనుమాన్ నాయక్‌తో కలిసి బాలిబాయి ద్విచక్రవాహనంపై మంగళవారం ఉదయం గుంటూరు వస్తున్న సమయంలో నల్లపాడులోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో వీరి వాహనాన్ని ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ప్రమాదంలో బాలిబాయి తలకు తీవ్రగాయాలు కాగా హనమాన్‌నాయక్‌కు స్వల్పంగా గాయపడ్డాడు. క్షతగాత్రులను జీజీహెచ్‌కు తరలించగా బాలిబాయి చికిత్స పొందుతూ మరణించింది. కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా ప్రమాదం జరిగిందని హనుమాన్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ప్రతి పౌరుడు కర్తవ్యాలను నెరవేర్చాల్సిందే

ప్రతిజ్ఞ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అధికారులు ఉద్యోగులు

గోరంట్ల న్యూస్‌టుడే: గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, బ్యాంకు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌ఛార్జి హరీష్ బేత మాట్లాడుతూ భారత రాజ్యాంగం.. సమగ్రత, స్థిరత్వం, సౌలభ్యత, నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండడం వంటి అనేక కీలక లక్షణాలను కలిగి ఉందన్నారు. ఈ విలువలను మన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో కూడా అనుసరించాలన్నారు. హక్కులను వినియోగించుకునే ముందు ప్రతి పౌరుడు తన కర్తవ్యాలను నెరవేర్చాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్డీ ఎం.అరుణ్‌కుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను కించపరిచిన వారిపై చర్యలకు డిమాండ్

మాట్లాడుతున్న పీవీ సురేష్

వినుకొండ: బ్రాహ్మణులను కించపరిచేలా పాటలు పాడుతున్న పల్లవోలు రమణ, జీడీ సారయ్య, నాస్తిక సమాజం సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వినుకొండ నియోజకవర్గ సేవా సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెదేపా సీనియర్ నేత పీవీ సురేష్ మాట్లాడుతూ భారతీయ సమాజంలో అన్ని కులాలు, మతాలు ఐక్యంగా జీవనం సాగిస్తున్న తరుణంలో వారు ఈ అరాచకాలకు పాల్పడటం దారుణమన్నారు. సంప్రదాయాన్ని కించపరుస్తూ వస్త్రధారణ, గాయత్రి మాత స్వరూపంగా ధరించే జంధ్యమును అవమానించి, కులాల మధ్య చిచ్చు పెట్టడం తగదని హితవు పలికారు.

ఉద్యోగ మేళాలో 22 మంది ఎంపిక

గోరంట్ల, న్యూస్‌టుడే: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉన్న జిల్లా స్థాయి శిక్షణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 22 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కొండా సంజీవరావు తెలిపారు. ప్రధానంగా ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థుల కోసం ఈ మేళా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌టీసీ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

భార్య, అత్తపై దాడి

అబ్బరాజుపాలెం(పెదకూరపాడు), న్యూస్‌టుడే: భార్య, అత్తపై దాడి చేసిన ఘటన మండలంలోని అబ్బరాజుపాలెంలో చోటు చేసుకుంది. ఎస్సై గిరిబాబు, స్థానికుల వివరాల మేరకు మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన దివ్య, అబ్బరాజుపాలెం గ్రామానికి చెందిన చిరుమామిళ్ల ఆంజనేయులు చదువుకునే సమయంలో ప్రేమించుకున్నారు. కులాలు వేరైనా కుటుంబ సభ్యుల అంగీకారంతో 2015లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. ఆంజనేయులు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. పొలం అమ్మి డబ్బులు తీసుకురావాలంటూ భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో ఆమె భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నెల 23న ఆంజనేయులు పెద్దలతో మాట్లాడి కాపురాన్ని చక్కదిద్దుకుందామని భార్య, అత్తను అబ్బరాజుపాలేనికి పిలిపించాడు. ఈక్రమంలో వాదన జరిగింది. అనంతరం భార్యతోపాటు అత్తపై దాడి చేసి గాయపరిచాడు. బాధితులు చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు.

రైతుల వివరాల సేకరణ ముమ్మరం

రైతులతో మాట్లాడుతున్న జగ్గారావు

రెంటచింతల, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలో 48 శాతం రైతుల నుంచి సమాచారం సేకరించినట్లు జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు తెలిపారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. రెంటచింతల, దాచేపల్లి, నకరికల్లు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల వివరాల సేకరణ సర్వే కొనసాగుతోందని, జిల్లాలో 2.39 లక్షల రైతు కుటుంబాలు ఉండగా.. ఇప్పటివరకు 1.08 లక్షల కుటుంబాల సర్వే పూర్తయినట్లు చెప్పారు. రెంటచింతల మండలంలో ఒక్క రోజే 981 రైతు కుటుంబాల కలవాలని లక్ష్యం పెట్టుకోగా.. 969 మందిని కలిసి నివేదిక తయారు చేసినందుకు అధికారులను అభినందించారు. ఆయన వెంట మాచర్ల ఏడీఏ జగదీశ్వర రెడ్డి ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి •పెదకూరపాడు •మాచర్ల •గురజాల

రైతుల సంక్షేమానికి పెద్దపీట

75త్యాళ్లూరు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జిల్లా తెదేపా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరులో ఆయన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడారు. పెట్టుబడి సాయంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు చెప్పారు. నాయకులు రమేష్, బ్రహ్మయ్య, అప్పారావు, నరసయ్య, దత్తు, అమరారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

75త్యాళ్లూరు గ్రామంలో పర్యటిస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

సుబ్రహ్మణ్యస్వామి శాంతి కల్యాణం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని నాగులుగుడి ఆవరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. **నకరికల్లు:** నకరికల్లులో సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి కావడిని ఊరేగించారు. **అమరావతి:** అమరేశ్వరాలయ ఆవరణలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. స్వామికి పంచామృతాభిషేకాలు చేశారు.

ఉత్సవ విగ్రహాలకు అలంకరణ

జాతీయ హాకీ పోటీలకు ఎంపిక

నందిగామ(సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మనోహర్ జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 22 నుంచి 24 వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో మనోహర్ ప్రతిభ చాటాడు. అతడిని పీడీ సాంబశివరావు, సర్పంచి రమాదేవి, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ సంధ్యారాణి అభినందించారు.

మనోహర్

స్వచ్ఛతతో ఆరోగ్య సమాజం

దాచేపల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ బాలుర పాఠశాలలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కోఆర్డినేటర్ శివపార్వతి, నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ రాములునాయక్ హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పచ్చదనం-స్వచ్ఛత ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి మొక్కలు పెంచితే భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందుతుందన్నారు.

మొక్క నాటుతున్న కమిషనర్ వెంకటేశ్వర్లు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ శివపార్వతి తదితరులు

అమ్మ.. ఆరోగ్యం జాగ్రత్త

65 శాతం మహిళల్లో జీవనశైలి సమస్యలు

సత్తెనపల్లి, మాచర్ల, గురజాల, న్యూస్‌టుడే

సత్తెనపల్లి పట్టణంలోని స్వయం సహాయక సంఘాల్లో 35 ఏళ్లు పైబడిన మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ నెల 22వ తేదీన ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. 425 మంది మహిళలకు 16 రకాల పరీక్షలు చేశారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో 55 నుంచి 65 శాతం మంది జీవనశైలి సంబంధ వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, ఊబకాయం సమస్యలతో ఎక్కువమంది ఇబ్బంది పడుతున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమం చేపట్టారు. 35 ఏళ్లు పైబడిన పొదుపు మహిళల ఆరోగ్యాన్ని సంరక్షించే చర్యలు మొదలుపెట్టారు. ఇప్పటికే సత్తెనపల్లిలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ నెల 29న పిడుగురాళ్లలో శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఇక్కడ 455 మంది మహిళలకు పలు రకాల పరీక్షలు ఉచితంగా చేయనున్నారు. అలాగే డిసెంబరు 1న మాచర్లలో 432 మందికి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. దాచేపల్లి, గురజాల నగర పంచాయతీల్లోనూ త్వరలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు.

★ ఎన్‌సీడీసీడీ 3.0 సర్వేలో 18 ఏళ్లు పైబడిన వారిలో జిల్లాలో 15.7 శాతం మంది రక్తపోటు, 13.3 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నట్లు వెల్లడైంది.

★ మహిళల్లో క్యాన్సర్ నిర్ధారణకు ఎన్‌సీడీసీడీ 4.0 సర్వే ప్రస్తుతం చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదైన మహిళల ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తున్న మెప్మా పీడీ మురళీకృష్ణ

వచ్చే ఏప్రిల్ నాటికి సర్వే పూర్తి చేయనున్నారు. ఇప్పటికే 2,300 మంది క్యాన్సర్ బారినపడినట్లు గుర్తించారు. ఎక్కువమంది బాధితులు మాచర్ల, గురజాల, పెదకూరపాడు ప్రాంతాల్లో ఉన్నారు.

ప్రత్యేక శ్రద్ధ అవసరం

కుటుంబమే కాకుండా తమ ఆరోగ్యం పట్ల కూడా మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధుల బారిన పడకుండా జీవనశైలి మార్చుకోవాలి. వ్యాయామం, యోగా, ధ్యానానికి కొంత సమయం కేటాయించాలి. రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయవద్దు.

- డాక్టర్ రాజరాజేశ్వరి, ఎన్‌సీడీసీడీ కార్యక్రమ జిల్లా సమన్వయకర్త

ప్రకృతి వ్యవసాయం మేలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నడికుడి సచివాలయంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఇంటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి పాటిస్తే భూమి ఆరోగ్యం మెరుగై దిగుబడులు పెరుగుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంతో మేలు అన్నారు. పత్తి నాణ్యత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ భారతి తదితరులు పాల్గొన్నారు.

పత్తి నాణ్యత పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన క్రోసూరు మండలం బయ్యవరంలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను మంత్రి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ద్వారా రూ.11.12 కోట్ల లబ్ధి గ్రామస్థులు పొందినట్లు చెప్పారు. సీసీ రోడ్లు, కాలువలు, పాఠశాల ప్రహరీ, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, తాగునీటి బోర్లు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు మొగల్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.

బయ్యవరంలో సమస్యలు వింటున్న భాష్యం ప్రవీణ్

భారత రాజ్యాంగం గొప్పది

పల్లెగుంత (గురజాల గ్రామీణ), న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం గొప్పదని, తద్వారా ప్రజలకు ఎన్నో హక్కులు లభించాయని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. గురజాల మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పల్లెగుంత ఏపీ ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం, వరకట్నం వ్యతిరేక దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రాజ్యాంగం గురించి విద్యార్థులకు వివరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, ప్యానల్ న్యాయవాది జానీబాషా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

అచ్చంపేట: సమాజంలో ఉన్నత విలువలతో విద్యార్థులు రాణించాలని ట్రైనీ ఎస్సై వెంకటేష్ కోరారు. బుధవారం స్థానిక బ్లూబెల్స్ పాఠశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాల డైరెక్టర్ నిర్మలజ్యోతి, ప్రిన్సిపల్ మేరి శ్రీలత పాల్గొన్నారు.

ఆదర్శనీయం.. ఆచరణీయం

పెదకూరపాడు అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో..

రెంటచింతలలో గిరిజన పాఠశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

మన రాజ్యాంగం.. ఆదర్శనీయం, ఆచరణీయం అని వక్తలు అన్నారు. సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల్లో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగానికి కట్టుబడి బాధ్యత కలిగిన పౌరులుగా మెలుగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతామని ప్రభుత్వశాఖల ఉద్యోగులు, విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు ప్రతిన బూనారు. - న్యూస్‌టుడే, బృందం

సత్తెనపల్లి: తెదేపా కార్యాలయంలో అంబేడ్కర్‌కు నివాళి

విద్యుత్తు తీగల చోరీ

పెదకూరపాడు, న్యూస్‌టుడే: కంభంపాడు-పరస మార్గంలో విద్యుత్తు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. స్తంభాలకు ఏర్పాటు చేసిన 300 కిలోల తీగలను కత్తిరించి ఎత్తుకెళ్లారు. దాని విలువ రూ.లక్ష ఉంటుందని, చోరులను పట్టుకోవాలని ఏఈ రామకృష్ణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

ప్రసంగించి.. బహుమతులు పొంది

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల పట్టణంలోని సెయింట్ ఆన్స్ బాలికల పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ ప్రసంగ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సీహెచ్. కావేరి ప్రథమ, షేక్ కౌసర్ ద్వితీయ, జి.వాణి తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ థామస్, ఉపాధ్యాయులు భవాని, వెంకటలక్ష్మి, స్వరూప బహుమతులు అందించారు.

విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

మహాలక్ష్మి అమ్మవారికి ఎమ్మెల్యే పూజలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతన్నా మీకోసం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధారునాయక్, నాయకులు పుల్లయ్య, చిరంజీవిరెడ్డి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డికి గజమాల వేసి స్వాగతం పలుకుతున్న తెదేపా శ్రేణులు

ఆత్మవిశ్వాసం పెరిగింది

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: శాసనసభలో ఎమ్మెల్యే స్థానంలో కూర్చోవడం మరచిపోలేని మధురానుభూతినిచ్చింది. మాక్ అసెంబ్లీకి ముందుగా అధికారులు ఇచ్చిన శిక్షణలో శాసనసభ సమావేశాలు, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎలా మాట్లాడతారు, అంశాలెలా చర్చిస్తారు అనే విషయాలను తెలుసుకున్నాను. వాటిని మననం చేసుకుంటే నాలో ఆత్మవిశ్వాసం పెరుగుతోందని రామకృష్ణాపురం అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాల 9వ తరగతి విద్యార్థి వరప్రసాద్ తెలిపాడు. నరసరావుపేట మండలం పమిడిమర్రు గ్రామంలో సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను మాక్ అసెంబ్లీలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉందన్నాడు. ఇటువంటి కార్యక్రమాలను రూపకల్పన చేసిన విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపాడు.

ధ్రువపత్రం అందుకుంటున్న వరప్రసాద్

చట్టాల రూపకల్పనపై అవగాహన

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: అసెంబ్లీలో చట్టాల రూపకల్పన, ఇతర అంశాలపై అవగాహన కలిగించిన మాచర్లలోని బాలికోన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని సపావట్ హేమ వినీతారెడ్డి ఆనందాన్ని వ్యక్తం చేసింది. తాను పాఠశాల, మండల, నియోజకవర్గ స్థాయిలో జరిగిన రాజ్యాంగంపై చర్చ వేదికలు, క్విజ్, వక్తృత్వ పోటీల ద్వారా మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు చెప్పింది. అక్కడ తనకు ఎమ్మెల్యే పాత్రను అసెంబ్లీలో ప్రదర్శించే అవకాశం కల్పించారని, ఇది జీవితంలో మరచిపోలేనని పేర్కొంది. చట్టసభల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు ఎలా వ్యవహరిస్తారో తెలిసొచ్చిందన్నారు.

హేమ వినీతారెడ్డి

క్రోసూరు విద్యార్థినికి అభినందన

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని రాజధాని అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో క్రోసూరు ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థిని ఎస్.ప్రభావతి స్పీకర్‌గా వ్యవహరించింది. విద్యార్థినిని ఇన్‌ఛార్జి కలెక్టర్ సూరజ్ గనోర్, డీఈవో చంద్రకళ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. ప్రిన్సిపల్ మేరీసూజన్ తదితరులు అభినందించారు.

విద్యార్థిని ప్రభావతికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ సూరజ్ గనోర్

విద్యుత్తు అధికారుల తనిఖీలు

నకరికల్లు, న్యూస్‌టుడే: నకరికల్లులో విద్యుత్తు శాఖ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోతే సర్వీసులు నిలిపివేస్తామని హెచ్చరించారు. 30 విద్యుత్తు సర్వీసులను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా 19 మంది బకాయిలు చెల్లించినట్లు వెల్లడించారు.

137 మందికి కొలువులు

మాచర్ల (కారంపూడి): మండలంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు 137 మంది వివిధ సంస్థల్లో కొలువులు సాధించారు. బుధవారం పలు కంపెనీలు ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇంజినీరింగ్‌లో చివరి 76 మంది, పాలిటెక్నిక్‌కు చెందిన 61 మంది కొలువులు సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వ్యర్థాలన్నీ నదిలోకే

పర్యాటక ప్రాంతం అమరావతి, ధరణికోటలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ధ్యానబుద్ధ ప్రాజెక్టు చెంత కృష్ణానది ఒడ్డున వ్యర్థాలు వేస్తున్నారు. కోళ్ల వ్యర్థాలు, జంతు కళేబరాలు ఉండటంతో దుర్వాసన వస్తోంది. అవి నీటిలో చేరి కలుషితం చేస్తున్నాయి. సమీపంలోనే జంట గ్రామాలకు నీటిని సరఫరా చేసే పథకాలు ఉన్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అమరావతి

అసలే ఇరుకు.. ఆపై స్తంభాలు

మాచవరంలో అసలే ఇరుకైన రోడ్లు ఉన్నాయి. దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. కొన్నిచోట్ల గుంతలు తీశారు. స్థానిక కొల్లి సింగరయ్య వీధిలో గుంతలు తవ్వడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై స్తంభాలు చేయడం సరికాదని చెబుతున్నారు. ఎద్దుల బండ్లు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మాచవరం

నల్లమట్టి పోసి.. నాణ్యత మరిచి

న్యూస్‌టుడే, అమరావతి

పెదకూరపాడు నియోజకవర్గానికి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన రహదారి నిర్మాణంలో నాణ్యతా లోపాలు బయటపడుతున్నాయి. ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు మన్నిక ప్రశ్నార్థకంగా మారింది. అమరావతి - బెల్లంకొండ మధ్య రహదారి విస్తరణకు గత ప్రభుత్వం రూ.149 కోట్లు మంజూరు చేసి, ఎన్నికల ముందు హడావుడిగా పనులు మొదలు పెట్టింది. అప్పట్లో 20 శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. ఆ పనులకు కూడా గుత్తేదారుకు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో నిర్మాణం నిలిపేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పలుమార్లు ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్లి రూ.25 కోట్ల బకాయి బిల్లులు మంజూరు చేయించగా పనులు తిరిగి మొదలయ్యాయి. అయితే రోడ్డు పక్కన మార్జిన్లలో నల్లమట్టి వేస్తున్నారు. దాంతో నాణ్యత కొరవడుతోంది.

రోడ్డు మార్జిన్‌కు వేసిన మట్టి

✦ తొలివిడతలో భాగంగా అమరావతి నుంచి దిడుగు వరకు పనులు చురుగ్గా సాగుతున్నాయి. దారికి ఇరువైపులా మార్జిన్లకు నల్లమట్టి పోసి, రోడ్డుకు వెట్ మిక్స్ వేసి తారు పోస్తున్నారు. మార్జిన్లలో పోసే మట్టి కోసం రహదారి వెంబడి ఉన్న కందకాలను తవ్వుతున్నారు. సాధారణంగా ఎర్రగలస మట్టి పోయాల్సి ఉంది. పైపొర మాత్రమే ఎర్రమట్టి పోసి మమ అనిపిస్తున్నారు. వర్షాల సమయంలో పైపొర కొట్టుకుపోయి నల్లమట్టి బయటపడుతోంది. రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. మన్నిక లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మహనీయుల జీవితాలు ఆదర్శనీయం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మహనీయుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 51 మంది బాలికలకు వసుదైక కుటుంబం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథి హాజరై మాట్లాడుతూ గూగుల్ సీఈవో సుందర పిచాయ్, భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ఎదగాలన్నారు. రేళ్ల శ్రీనివాసరావు వసుదైక కుటుంబం ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ డైరెక్టర్ జానకీరామారావు మాట్లాడుతూ ఈ ఏడాది 500 సైకిళ్లు అందజేసినట్లు చెప్పారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ వీరస్వామి, సర్వేశ్వరరావు, చెన్నారావు, అమీర్‌అలీ, విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌ను బాలికకు అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

నిబద్ధత కలిగిన నేతను కోల్పోయాం

రెంటచింతల, న్యూస్‌టుడే: నిబద్ధత కల్గిన నేతను కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మృతి చెందిన మాచర్ల సాగునీటి సంఘం మాజీ ఉపాధ్యక్షుడు చేర్రెడ్డి కృష్ణారెడ్డి మృతదేహానికి ఆయన పూలదండ వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైకాపా నాయకుల దౌర్జన్యాలను అడ్డుకున్నారని గుర్తుచేశారు.

తెదేపా నాయకుడి మృతి తీరనిలోటు

బెల్లంకొండ: తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి సోదరుడు, పార్టీ నాయకుడు వెన్నా శ్రీనివాసరెడ్డి బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గ్రామానికి చేరుకుని శ్రీనివాసరెడ్డికి నివాళులర్పించారు.

పాతకక్షల నేపథ్యంలో దాడి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పాత కక్షల నేపథ్యంలో ఒకరిపై దాడి చేసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. గంగలకుంట గ్రామానికి చెందిన చిన్న వెంకటరెడ్డి, రమణారెడ్డి మధ్య పాత గొడవలు ఉన్నాయి. మంగళవారం రాత్రి గ్రామ కుంట సమీపంలో ఇద్దరు ఎదురుపడి తిట్టుకున్నారు. అనంతరం చిన్నవెంకటరెడ్డి కర్రతో రమణారెడ్డి తలపై కొట్టడంతో రక్తస్రావమైంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఇన్‌ఛార్జి ఎస్సై ఆశోక్ తెలిపారు.

ఆటలు ఆడేదెలా?

న్యూస్‌టుడే, నారాయణపురం, రైల్వేస్టేషన్‌రోడ్డు (దాచేపల్లి)

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాలతో ముందుకు వెళుతోంది. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. పలు పాఠశాలలకు మైదానాలు లేవు. ఉన్నచోట్ల కూడా నిర్వహణ లేక అధ్వానంగా తయారయ్యాయి. దీంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. దాచేపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ మైదానాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. ఆట స్థలాలు అభివృద్ధి చెందితే గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో సత్తాచాటే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

మాదినపాడు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం ఇలా..

✦ మండలంలో 44 పాఠశాలలు ఉండగా, 20 చోట్ల క్రీడా మైదానాలు అభివృద్ధికి నోచుకోలేదు. గామాలపాడు, నడికుడి, కేసానుపల్లి, పొందుగల, తంగెడ గ్రామాల్లోని పాఠశాలల్లో మైదానాలు లేవు. మాదినపాడు జడ్పీ ఉన్నత, మండల పరిషత్ పాఠశాలల మైదానాలు పిచ్చిమొక్కలతో నిండాయి. ఇరికేపల్లి పాఠశాల వద్ద మట్టి దిబ్బలతో దర్శనమిస్తోంది. ✦ క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాగు చేయిస్తామని ఎంఈవో పినాకపాణి తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ముప్పాళ్ల: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హనుమంతరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాదలలో పట్టుబడిన మారణాధాయుల కేసులో నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించారు. మాదలలో 40 కుటుంబాలు రెండు గ్రూపులుగా ఏర్పడి తరచూ రాళ్లు రువ్వుకోవడం, ఖాళీ సీసాలు వేసుకోవడం లాంటివి చేస్తున్నారన్నారు. చిన్న గొడవ విషయంలో ఇరువర్గాలు మారణాయుధాల్ని సమకూర్చుకున్నారని, నెలరోజుల కిందట సోదాలు చేసి స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. ఓ కేసులో నిందితులు గుంటూరు చిన్నసైదా, పెదసైదా, బడేమియా, షేక్ అబూబకర్, గుంటూరు మస్తాన్‌వలి, షేక్ మాబుసుభాని, దుగ్గిన బుజ్జి, గుంటూరు మాబుజాన్‌లను ఇరుకుపాలెం వద్ద మంగళవారం అరెస్టు చేశామన్నారు. రెండోవర్గం వారు తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. అంతకుముందు పోలీసు స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ చేశారు. సత్తెనపల్లి గ్రామీణ సీఐ కిరణ్, ఎస్సై అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు రికవరీ .. విలువైన సెల్‌ఫోన్ పోయిందా.. టెన్షన్ వద్దు.. సీఈఐఆర్ పోర్టల్‌లో మీ చరవాణి ఐఎంఈఐ వివరాలు నమోదు చేయండి.. సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.. మీ ఫోన్ కొన్ని రోజుల్లోనే చేతికి అందుతుందని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీ అయిన రూ.3 లక్షలు విలువచేసే 21 చరవాణుల్ని రికవరీ చేసినట్లు డీఎస్పీ చెప్పారు. బాధితులకు వాటిని అప్పగించారు. చరవాణుల రికవరీలో ప్రతిభ కనబర్చిన పోలీసు, సచివాలయ సిబ్బందికి డీఎస్పీ అభినందన పత్రాలు అందజేశారు. సీఐ నాగమల్లేశ్వరరావు, ఎస్సై పవన్‌కుమార్, శిక్షణ ఎస్సై యష్ణ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
శిరిగిరిపాడు బ్రాంచి, మెయిన్ రోడ్డు, శిరిగిరిపాడు (గ్రామము), వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా. Ph: 6281003914 Mail ID : bm0014@apgb.bank.in

Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/63 Date: 26.11.2025

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ...

ఇ-వేలం తేది మరియు సమయం : 30-12-2025, ఉ॥ 11-00 గంటల నుండి

రిజర్వుధరలో 10% ను ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, శిరిగిరిపాడు బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 70141101100577, IFSC CODE: UBIN0CG7014 కు RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.29-12-2025, సా॥ 5.00 గంటలలోపు చెల్లించవలెను.

ఆస్తి యొక్క వివరములు

రిజర్వుధర: రూ.15,75,000/- ధరావత్తు: రూ.1,57,500/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.20,000/-

... మరిన్ని వివరాలకు https://baanknet.com ... https://apgb.bank/auctions ... మొబైల్ నెం. 9390478314, మెయిల్ ఐడి: bm0014@apgb.bank.in ...

ప్రదేశం: శిరిగిరిపాడు, తేదీ: 26-11-2025 సం/- చీఫ్ మేనేజర్ కమ్ అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(c) eenadu

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఈపూరు ఎస్సైగా వేణుగోపాల్

ఈపూరు: ఈపూరు ఎస్సైగా కె.వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు నరసరావుపేట దిశ పోలీసు స్టేషన్‌కు బదిలీ కాగా రాజుపాలెం ఎస్సైగా పనిచేస్తున్న వేణుగోపాల్ ఈపూరుకు బదిలీపై వచ్చారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని, ప్రజల భద్రత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు.

సీహెచ్‌సీకి వైద్యురాలి నియామకం

ఈపూరు: ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎండీ జనరల్ వైద్య నిపుణురాలిగా షేక్ నగీన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేసిన ఈమె ప్రభుత్వ ఇన్‌సర్వీసులో కాటూరి వైద్య కళాశాలలో పీజీ పూర్తి చేసి పదోన్నతిపై ఈపూరు సీహెచ్‌సీలో చేరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008146652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలోని గాంధీపేటలో బాష్యం పబ్లిక్ స్కూలు ఎదురు రోడ్డు నుంచి ఆర్‌వీఎస్‌సీవీఎస్ బజారుకు వెళ్లే మార్గంలో మూల మలుపు వద్ద సీసీ రోడ్డు పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. - **రమేష్** ✓ రహదారికి మరమ్మతులు చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **అన్సర్, పురపాలక సంఘ ఏఈ**

– న్యూస్‌టుడే, గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం)

? పట్టణంలోని బరంపేటలో కత్వా వాగు పక్క వీధిలో రెండు నెలలుగా డ్రైనేజీ పూడిక తీయడం లేదు. దోమల వ్యాప్తితో రోగాల వ్యాధుల బారిన పడుతున్నాం. - **జ్యోతి, స్థానికురాలు** ✓ సిబ్బందిని పంపి వెంటనే పూడిక తీయిస్తాం. - **రామకోటయ్య, పారిశుద్ధ్య అధికారి**

– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

120 మంది విద్యార్థులకు స్వెట్టర్లు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలోని కోటప్ప కొండలో కాకతీయ విద్యా ట్రస్టుకు చెందిన 120 మంది విద్యార్థులకు స్వెట్టర్లు సమకూర్చారు. రాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన లింగాయపాలెం గ్రామానికి చెందిన అనుమోలు గణేష్‌ప్రసాద్ దంపతులు వీటిని బుధవారం పంపిణీ చేశారు. ట్రస్టు సభ్యుడు అనుమోలు వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం.. సమస్యలతో సతమతం

గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే

చిలకలూరిపేట పట్టణంలో సాలిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం సమస్యలతో సతమతమవుతోంది. పట్టంలో సూదవారిపాలెం, సుబ్బయ్యతోట-1, సుబ్బయ్యతోట-2, రాగన్నపాలెం, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల సమీప ప్రాంతాల వాసులు ఎక్కువగా ఈ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. ఈ ప్రాంతాల నుంచి ప్రజలు అనారోగ్యానికి గురైతే చీరాల రోడ్డులోని 100 పడకల ఏరియా ఆసుపత్రికి వెళ్లాలంటే రూ.50 వరకు ఆటోలకు వెచ్చించాల్సి ఉంటుంది. దీంతో సమీప ప్రాంత పేద ప్రజలు ఎక్కువగా అర్బన్ హెల్త్ సెంటర్‌నే ఆశ్రయిస్తుంటారు. ప్రతిరోజు ఇక్కడ సుమారు 60-80 మధ్య ఓపీ ఉంటుంది. ఇలా పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఆసుపత్రిలో కనీస వసతులు కరవయ్యాయి.

ఇబ్బందులు ఇలా..

ఆసుపత్రి భవనంలో వైద్యుడు, ప్రయోగశాల, మందులు, కంప్యూటర్, వరండా గదులు ఉన్నాయి. మందులు నిల్వ చేసుకునే స్టాక్ రూమ్ లేకపోవడంతో మందులను ఎక్కడంటే అక్కడ అన్ని గదుల్లో సర్ది పెడుతున్నారు. ఆసుపత్రికి పారిశుద్ధ్య కార్మికుడు కూడా లేకపోవడంతో వ్యర్థాలు ఎక్కడబడితే అక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. ల్యాబ్‌కు కేటాయించిన గది కూడా ఇరుకుగా ఉండడంతో పరీక్షలు చేయడానికి సిబ్బందికి ఇబ్బందిగా మారింది. గదుల్లో కొన్ని ఫ్యాన్లు కూడా పాడయ్యాయి. రోగులు ఆసుపత్రి లోపల

ఆరోగ్య కేంద్రం: పట్టణ ఆరోగ్య కేంద్రం, సాలిపేట, చిలకలూరిపేట	
రోజు వారీ ఓపీ : 60 - 80	
ఆసుపత్రి పరిధి: 6 సచివాలయాలు	
ఖాళీలు: 1 (పారిశుద్ధ్య కార్మికుడు)	
గదులు: 5	**కావాల్సిన గదులు:** 2

ఆసుపత్రి లోపల ఖాళీ లేక బయటే వేచి ఉన్న రోగులు

కూర్చునేందుకు సౌకర్యం లేక బయట చెట్టు కింద ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఎక్కువ మంది రోగులు వస్తే చాలినన్ని కుర్చీలు కూడా లేవు. భవనం గోడలకు పెచ్చులూడుతున్నాయి. ఆసుపత్రి బయట ఉన్న బండలు కూడా కుంగి పోయాయి. దీంతో రోగులు వాటిపై నడిచేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. సమస్యలపై వైద్యాధికారి డాక్టర్ జతిన్ దేవ్‌ను సంప్రదించగా ఆసుపత్రికి అదనపు గదుల అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. త్వరలో రోగులకు అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపడతామన్నారు.

డిసెంబరు 1 నుంచి వాలీబాల్ పోటీలు

బొల్లాపల్లి (రెడ్డిపాలెం), న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో పునీత ఫ్రాన్సిస్ శౌరి ఆలయ ఉత్సవాలు పురస్కరించుకుని డిసెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

వినుకొండ, న్యూస్‌టుడే: గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని, తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. పురోహితులు యడవల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్మించనున్న శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. కుల, మతాలకు అతీతంగా ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

రొంపిచర్ల: స్వామి, అమ్మవార్లకు గంధంతో అభిషేకం

వినుకొండ: అలంకృతులైన శ్రీవల్లీ దేవసేన సమేత స్వామివారు

సుబ్రహ్మణ్యా.. శుభములీయవా

నరసరావుపేట అర్బన్, వినుకొండ, గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), రొంపిచర్ల, నూజండ్ల, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పలు ఆలయాల్లో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి ఘనంగా నిర్వహించారు. శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వార్ల ఉత్సవ విగ్రహాల సప్రోక్షణ, కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. తెల్లవారుజామునే స్వామికి అభిషేకం చేసి అలంకరించి పూజలు చేశారు. వినుకొండ నాగేంద్రస్వామి మందిరంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో శివనాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

నరసరావుపేట: అలంకృతులైన బాల సుబ్రహ్మణ్య

మంచు.. అగ్గి రాజేస్తుందేమో!

కిష్టాపురం (శావల్యాపురం), న్యూస్‌టుడే: ప్రస్తుత వాతావరణం మంచుతో కూడుకొందని వరి రైతులు జాగ్రత్తలు పాటించాలని గుంటూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (లాం) కోఆర్డినేటర్ కె.ఉమ తెలిపారు. మండలంలో పొట్లూరు శివారు కిష్టాపురం సమీపంలో రైతులు సాగు చేసిన వరి పంట పొలాలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాల్లో ఆకు చుట్టు పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని, దీని నివారణకు క్లోరన్ 250 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. అదే విధంగా ఈఏడాది ఖరీఫ్‌లో రైతులు ఎక్కువగా బీపీటీ 1638రకం సాగు చేశారని, దీనికి ఎక్కువగా ఎరువులు వాడవద్దని రైతులను కోరారు. మంచు పడుతున్నందున వరి పంటకు అగ్గి తెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు ఎకరానికి 120 గ్రాములు భీమ్ పిచికారీ చేయాలన్నారు. ఆమె వెంట ఏడీఏ సీ.హెచ్.రవికుమార్, ఏవో రామినేని రామారావు, స్థానిక రైతులు ఉన్నారు.

మాటలతో మెప్పించి.. బహుమతులు పట్టేసి..

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలైన బాలికలతో ప్రధానోపాధ్యాయిని మౌలాబి, ఉపాధ్యాయులు

చిలకలూరిపేట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో డైరెక్టర్ భైరా సంఘమిత్ర, ప్రిన్సిపల్ శ్యాంసుందర్

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవసరం మేరకే వినియోగించాలని లేకుంటే అనర్థాలు తప్పవని విద్యార్థులు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు మంచి స్పందన లభిస్తోంది. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌ను విజ్ఞాన సముపార్జనకు వినియోగించాలన్నారు. మితిమీరితే క్రమశిక్షణ, సమయపాలన పాటించడం కష్టమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నరసరావుపేట మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో విద్యార్థినులు ఎస్.జాయ్ మెర్సీ (10వ తరగతి), టి.శివ అమృత, షేక్ సుహాన (8వ తరగతి) వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని షేక్ మౌలాబి, ఉపాధ్యాయులు సరళ, నాగమల్లేశ్వరి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ✦ మండలంలోని ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 9 తరగతి విద్యార్థులు షేక్ మహమ్మద్ అబ్దుల్ సమద్, లక్ష్మీప్రణతి, వర్షిత తొలి మూడు స్థానాలు సాధించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు ఎం.సుందరరావు, ఉపాధ్యాయులు వెంకటాచార్యులు, మధుకుమార్, నాగేశ్వరరావు బహుమతులు అందజేసి అభినందించారు. ✦ చిలకలూరిపేట పురుషోత్తమపట్నం ఎస్వీపీటీఆర్‌కేఎం పాఠశాలలో విద్యార్థినులు ఎస్‌కే సాఫియా (10వ తరగతి), ఎస్‌కే గుల్షిత్, ఎస్‌కే ముస్రిఫా ఫాతిమా (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. పాఠశాల డైరెక్టర్ భైరా సంఘమిత్ర, ప్రిన్సిపల్ పి.శ్యాంసుందర్, వైస్ ప్రిన్సిపల్ కె.సాంబశివరావు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో ఉపాధ్యాయులు

వృద్ధుల నిర్వహణను బాధ్యతగా భావించాలి

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట (గ్రామీణ, న్యూస్‌టుడే): ప్రజలు వృద్ధుల నిర్వహణను బాధ్యతగా భావించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు. చిలకలూరిపేటలో ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 150 మంది సచివాలయ సిబ్బందికి మన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, చెత్తసేకరణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రజలు పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. వ్యవసాయ రంగంలో లాభాలు పొందుతున్న ఐటీసీ సంస్థ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూసీఎం చంద్రబాబు పిలుపునిచ్చిన పీ-4లో ప్రతి కార్పొరేట్ సంస్థ భాగస్వాములైతే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు.. మొంథా తుపానుతో నష్టపోయిన 400 కుటుంబాలకు ఆసిస్ట్ సంస్థ సహకారంతో రూ.4లక్షల విలువైన నిత్యావసర వస్తువులను ఎంపీ, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధినేత డాక్టర్ జాష్టి రంగారావు, ఆసోసియేట్ డైరెక్టర్లు జె.కృష్ణహరీష్, ఎం.విష్ణుప్రియ, ఎం.ఎస్.ఆర్.సి. మూర్తి, జి.సూర్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ రవిబాబు, ఐటీసీ ఎం.ఎస్.కె. ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.ఎస్.విశాల, అసిస్ట్ కో-ఆర్డినేటర్లు రత్నకుమార్, శ్రీనివాస్, వెంకయ్య, పురపాలక ఛైర్మన్ రఫాని, యార్డు ఛైర్మన్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల గుట్టలు.. రాకపోకలకు తిప్పలు

చిలకలూరిపేట పట్టణం ఏఎంజీ సంస్థ సమీపంలో జాతీయ రహదారి సర్వీసు రోడ్డులో శ్మశానం ఎదురుగా వ్యర్థాలు పారబోశారు. అక్కడే కంకరరాళ్లు కుప్పగా ఉండటంతో సర్వీసు రోడ్డులో వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రిళ్లు చోదకులు కింద పడి గాయాలపాలవుతున్నారు. సమస్యను పారిశుద్ధ్య అధికారి రమణారావు దృష్టికి తీసుకెళ్లగా రోడ్డుపై వ్యర్థాలు తొలగించి ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, పండరీపురం (చిలకలూరిపేట పట్టణం)

ముక్కుమూసుకుంటేనే నడవగలం..

చిలకలూరిపేట పట్టణం గాంధీపేటలో ఐవోబీ బ్యాంక్ ఎదురుగా రహదారి పక్కన బావిలోకి వర్షం నీరు చేరింది. వ్యర్థాలతో నిండి రోజుల తరబడి నీరు నిల్వ ఉండడంతో పాచి పట్టి దుర్వాసన వస్తోంది. బ్యాంక్‌కు వచ్చే ఖాతాదారులు, ఆ మార్గంలో ప్రయాణికులు, చుట్టు పక్కల నివాసం ఉండే ప్రజలు దుర్గంధం తట్టుకోలేక అల్లాడుతున్నారు. సమస్యను పురపాలకసంఘ ఏఈ అన్సర్ దృష్టికి తీసుకెళ్లగా బావిని శుభ్రం చేయించి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, గాంధీపేట (చిలకలూరిపేట పట్టణం)

పాచి పట్టి ఉన్న బావిలో నిల్వ నీరు

ప్రమాదం.. పెనవేసుకుంటోంది

విద్యుత్తు నియంత్రికలకు పిచ్చిమొక్కలు తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. స్తంభాలు, నియంత్రికలకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకుంటున్నా పట్టించుకోవడంలేదు. నరసరావుపేట ఎస్‌ఆర్‌కేటీ కాలనీలోని పదో వీధి సమీపంలో విద్యుత్తు నియంత్రిక తీగల పందిరిని తలపిస్తుంది. కనీసం విద్యుత్తు మరమ్మతులు చేసుకునే ఆస్కారం లేదు. దీనిపై ఏఈ సురేంద్రను వివరణ అడగ్గా సిబ్బందిని పంపి తీగలు తొలగిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

ఇంటి నుంచి నీళ్లు తెచ్చుకోవాల్సిందే..

మండలంలో పెదకంచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ మూలకు చేరింది. ఇది పనిచేయకపోవడంతో కొంత కాలంగా గదికి తాళం వేశారు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇక్కడ 120 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం నాయక్ మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా గ్రామంలో శుద్ధ జల కేంద్రం నుంచి నీరు తెప్పించి ఇస్తున్నామని తెలిపారు.

– న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

క్రీడా దుస్తులు అందజేత

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలో జొన్నలగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది క్రీడాకారులకు బ్రింద న్యూరో కేర్ ఆసుపత్రి వైద్యులు హనుమశ్రీనివాసరెడ్డి రూ.25 వేల విలువైన క్రీడా దుస్తులు అందజేశారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అందజేసి చక్కగా రాణించి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లికార్జునరావు, పీఈటీ సునీల్ తదితరులున్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ

నూజండ్ల (వినుకొండ రూరల్), న్యూస్‌టుడే: దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఉప్పలపాడు మండల పరిషత్తు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలం మతుకుమల్లి గ్రామానికి చెందిన సన్నెబోయిన శ్రీనివాసరావు పంపిన రాత పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లను ఆయన తండ్రి బాబూరావు విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు దాతను అభినందించారు.

మానవాళి మనుగడకు మొక్కలు అవసరం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి హనుమంతరావు అన్నారు. మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మూడ్రోజులుగా ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలేంద్రకుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు సహకారం

కారుమంచి(శావల్యాపురం), న్యూస్‌టుడే : సహజ వనరులు సమృద్ధిగా ఉంటే భూగర్భజలాలు పెరుగుతాయని శావల్యాపురం ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. ఐటీసీ స్వచ్ఛంద సంస్థ బంగారు భవిష్యత్తు కార్యాలయంలో భాగంగా ఉమ్మడి వనరుల అభివృద్ధి అనే అంశంపై యానిమేటర్లు, క్షేత్రసహాయకులు, పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైఫ్ సంస్థ ప్రతినిధి పి.రోశయ్య మాట్లాడుతూ ఈ పథకం కింద మండలంలో కారుమంచి గ్రామాన్ని ఎంపిక చేశామన్నారు. దీని ద్వారా రైతులకు సాగునీరు అందించడానికి అవసరమైన ప్రాంతాల్లో చెక్ డ్యాంలు, నీటి కుంటలు, కందకాల తవ్వకం, గ్రామానికి సమీపంలో కొండపై ఉన్న వృక్ష సంపదను గొర్రెలు, మేకలు, పశువులు పాడుచేయకుండా ఉపాధి హామీ ద్వారా కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో 9 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కె.వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

రాయితీలను రైతులు వినియోగించుకోవాలి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని వినుకొండ ఏఎంసీ ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పెదకంచర్లలో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై అందించే అన్ని సౌకర్యాలు రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఏడీఏ రవికుమార్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు పాల్గొని సాగు సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వారు నివారణ చర్యలు వివరిస్తారన్నారు. కార్యక్రమంలో లాం ఫాం శాస్త్రవేత్త ఉమాదేవి, ఏవోలు వరలక్ష్మి, ఆంజనేయులు నాయక్, మార్కెటింగ్ శాఖ సూపర్‌వైజర్ రాఘవయ్య, వీఏఏ యశ్వంత్, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌ఛార్జి శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం దేశానికి దిక్సూచి

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట సెంట్రల్, రొంపిచర్ల, చిలకలూరిపేట గ్రామీణ, వినుకొండ, యడ్లపాడు, ఈపూరు, బొల్లాపల్లి, శావల్యాపురం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి లాంటిదని వక్తలు కితాబిచ్చారు. దేశంలో పౌరులందరికీ సమాన హక్కులు కల్పించడమే కాక బాధ్యతలు నిర్దేశిస్తుందన్నారు. రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పలు పోరాట సమితుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ ప్రవేశికను అందరితో పలికిస్తూ ప్రమాణం చేయించారు. రాజ్యాంగం ఔన్నత్యం చాటి చెప్పే సన్నివేశాలను విద్యార్థులు ప్రదర్శించారు.

యడ్లపాడు: ప్లకార్డులు ప్రదర్శిస్తున్న సెయింట్ ఆన్స్ విద్యార్థులు

వినుకొండ: ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డిపో మేనేజర్

నరసరావుపేట: ములకలూరులో..

నూజండ్లలో..

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట పట్టణం, నూజండ్ల, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో మాక్ అసెంబ్లీ, మాక్ పార్లమెంట్ నిర్వహించారు. నరసరావుపేట మండలం ములకలూరు జడ్పీ పాఠశాలలో అధికార, ప్రతిపక్ష పార్టీల సంవాదనలు, నీటి పారుదల అభివృద్ధి పంపిణీ వ్యవస్థ-బిల్లు 2025ను సభ ముందు ప్రవేశపెట్టి ఆమోదించటం, మీడియా సమావేశం తదితర అంశాలతో అసెంబ్లీ నాటకీకరణ ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు రసూల్, ఉపాధ్యాయులు పద్మావతి, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నూజండ్ల జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంఈవో-2 రవిచంద్ర, హెచ్ఎంలు శ్రీదేవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. చిలకలూరిపేట మండలం పండరీపురంలోని బీఆర్‌ఐజీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాక్ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు.

చిలకలూరిపేట: బీఆర్‌ఐజీ ఉన్నత పాఠశాలలో..

యంత్రం.. రైతు నేస్తం

న్యూస్‌టుడే, కారుమంచి (శావల్యాపురం)

సాగులో పెట్టుబడి వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయిన ప్రస్తుత తరుణంలో యంత్రాలు రైతులకు నేస్తాలుగా మారుతున్నాయి. సాగు పనుల్లో యంత్రాల వినియోగంపై అన్నదాతలు దృష్టిసారిస్తున్నారు. ప్రభుత్వం ఆ దిశగా వారిని ప్రోత్సహిస్తోంది. ఖరీఫ్‌లో ముందస్తుగా సాగు చేసిన వరి పంట కోతకు వచ్చిన నేపథ్యంలో మండలంలో పలు గ్రామాల్లో యంత్రాలతో ఇప్పుడిప్పుడే కోతలు ప్రారంభమయ్యాయి.

సమయం.. వ్యయం..ఆదా.. మండలంలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 2వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఒక ఎకరం వరి పంటను కోసి కట్ట కట్టి గూడు వేయడానికి కనీసం 10 మందిపైనే కూలీలు అవసరం ఉంటుంది. దీనికి ఒక రోజు సమయం పడుతుంది. ఇందుకు గాను ఎకరానికి రూ.20వేల వరకు ఖర్చు అవుతుంది. ఇది కాక కల్లం చేయడానికి ట్రాక్టరుకు, కూలీలకు అల్పాహారం, టీ తదితరాల ఏర్పాటుకు రూ.2వేలు వరకు ఖర్చవుతుంది. అదే యంత్రంతో ఎకరం వరి పంట కోసి ధాన్యాన్ని గట్టుకు చేర్చడానికి కేవలం గంటన్నర సమయం పడుతోంది. కేవలం రూ.5వేలు మాత్రమే ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు.

యంత్రం సహాయంతో సాగుతున్న నూర్పిళ్లు

ఎదురెదురుగా బైకులు ఢీ

యడ్లపాడు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో బుధవారం ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. సేకరించిన మేరకు వివరాలు.. యడ్లపాడుకు చెందిన అప్పల వేణు, అదే గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్రవాహనాలపై వస్తుండగా స్థానిక జగ్గాపురం రోడ్డులో అదుపు తప్పి ఎదురెదురుగా ఢీకొన్నారు. ప్రమాదంలో వేణు గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108లో చిలకలూరిపేట ఆసుపత్రికి తరలించారు.

ఆరుగురు జూదరుల పట్టివేత

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని స్థూపం సెంటర్‌లో నెంబర్లాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. వారి నుండి రూ.17,775 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎక్కడైనా జూద క్రీడలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని పట్టణ సీఐ ప్రభాకర్ కోరారు.

(c) eenadu

చదువు

■ e-mail: edc@eenadu.in

ప్రభుత్వ కొలువు వస్తుందా?

ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాను. నా లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగం పొందడం. ఈ కోర్సుతో అవకాశాలు ఎలా ఉంటాయి? – కుమార్

ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్)తో ప్రభుత్వ రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయి. ప్రపంచం మొత్తం డిజిటల్ దిశగా వేగంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ సేవలు కూడా కంప్యూటరైజ్ అవుతూ, డేటాను శాస్త్రీయంగా నిర్వహిస్తూ, సైబర్ భద్రత చర్యలను బలోపేతం చేస్తూ, మార్పులకు లోనవుతున్నాయి. దీంతో కంప్యూటర్ సైన్స్ నిపుణుల అవసరం నిరంతరం పెరుగుతుండటమే కాకుండా, ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ప్రభుత్వ విభాగాల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా.. ప్రోగ్రామింగ్, డేటా మేనేజ్‌మెంట్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేషన్, సాంకేతిక సహాయం, సైబర్ భద్రత వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పోస్టుల భర్తీ అవుతున్నాయి.

● ఈ విద్యార్హతతో.. యూపీఎస్సీ, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా సైంటిఫిక్ ఆఫీసర్, టెక్నికల్ ఆఫీసర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, ఐటీ ఆఫీసర్ లాంటి సాంకేతిక ఉద్యోగాలు పొందవచ్చు. వీటికోసం కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్‌లో లోతైన అవగాహన, ప్రోగ్రామింగ్ నైపుణ్యం, లాజికల్ థింకింగ్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం అవసరం. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిల్లా, మండల, సచివాలయ స్థాయిలో డిజిటల్ సేవలకు సంబంధించిన పోస్టులను భర్తీ చేస్తున్నాయి. వాటిలో.. డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఐటీ హెల్ప్ డెస్క్ వంటి ఉద్యోగాలు ముఖ్యమైనవి.

● బ్యాంకింగ్ రంగంలోనూ కంప్యూటర్ సైన్స్ వారికి డిమాండ్ ఉంది. ఆధునిక బ్యాంకులు.. డిజిటల్ బ్యాంకింగ్, కోర్ బ్యాంకింగ్ సిస్టమ్స్, సైబర్ భద్రతా విధానాలు, డేటాబేస్ నిర్వహణ వంటి విధులను పూర్తిగా ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ ఆఫీసర్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, డేటాబేస్ మేనేజర్, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్ వంటి ఉద్యోగాలకు ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ అర్హత ఉన్నవారికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

● ఇస్రో, డీఆర్‌డీవో, బార్క్, ఎన్‌ఐసీ వంటి దేశంలోని ప్రతిష్ఠాత్మక శాస్త్ర పరిశోధనా సంస్థలు కూడా కంప్యూటర్ సైన్స్ నిపుణులను నియమిస్తున్నాయి. వీటిలో ప్రోగ్రామర్, సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, జూనియర్ రిసెర్చ్ ఫెలో వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. వీటికోసం సీ ప్రోగ్రామింగ్, జావా, నెట్‌వర్కింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్, డేటా స్ట్రక్చర్స్ వంటి ప్రాథమిక విషయాలపై పట్టు అవసరం.

● గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలు ఏర్పడిన తర్వాత ప్రభుత్వ సేవలు పూర్తిగా డిజిటల్ వైపు మళ్లాయి. డేటా ఎంట్రీ, డేటా మేనేజ్‌మెంట్, టెక్నికల్ సపోర్ట్ వంటి పనుల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ప్రాధాన్యం లభిస్తోంది.

● ఎమ్మెస్సీ తర్వాత గేట్ రాసి మంచి ర్యాంక్ సాధిస్తే, అనేక ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలకు నేరుగా ఇంటర్వ్యూకు అర్హత ఉంటుంది.

● ఉన్నత విద్యారంగంలో స్థిరపడాలనుకుంటే, నెట్/సెట్ ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్‌గా ఉద్యోగం పొందవచ్చు. పీహెచ్‌డీతో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సహాయ ఆచార్యులుగా సేవలందించవచ్చు.

– ప్రొ.బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

సమస్యా పరిష్కారం.. ఉద్యోగ పురస్కారం

మెరుగైన జీవితం కోసం కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ సమస్యా పరిష్కార నైపుణ్యాలూ ఎంతో అవసరం. ఈ విషయంలో యాజమాన్యాలకు ప్రతి ఉద్యోగిపైనా కొన్ని అంచనాలు ఉంటాయి. కాలేజీల్లో కేస్ స్టడీస్, గ్రూప్ డిస్కషన్ల రూపంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నప్పటికీ, ఇవి ఊహాజనిత ఆధారంగా ఉంటాయి. కార్పొరేట్ ప్రపంచంలో.. కంటికి కనిపించని సమస్యలెన్నో ఉంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కొంటేనే ఉద్యోగ లక్ష్యాలు సాధించడం వీలవుతుంది. ఉద్యోగార్థుల్లో సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని యాజమాన్యాలు గమనిస్తాయి.

కార్పొరేట్ స్కిల్స్

కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగి విజయాన్ని నిర్దేశించే కొన్ని అంశాల్లో.. ఎదురు చూడని సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించే నైపుణ్యం ప్రధానమైంది. కాలేజీల్లో ఈ నైపుణ్యాలను ప్రత్యేకించి బోధించరు. సంస్థల్లోనూ ప్రత్యేకంగా నేర్పరు. ఇవి పరిణతితో, పరిశీలనతో తెలుసుకోవాల్సిన అంశాలు. ఈ నైపుణ్యం ఉన్నవారు కార్పొరేట్ ఉద్యోగాల్లో వేగంగా అభివృద్ధి సాధించగలరు.

నైపుణ్యం సాధిద్దామిలా..

సమస్యా పరిష్కార నైపుణ్యం సాధించాలంటే.. దాన్ని గుర్తించి, మూల కారణాన్ని అర్థం చేసుకోవాలి. ఒక మార్గంలో పరిష్కారం కనిపించనప్పుడు ప్రత్యామ్నాయ విధానాలను అన్వేషించి, సమస్యను విశ్లేషించాలి. అవసరం మేరకు దాన్ని సీనియర్ల దృష్టిలో ఉంచి, వారి సలహా తీసుకుని, బాధ్యతతో అమలు చేయగల నైపుణ్యాన్ని ప్రతి ఉద్యోగార్థి నుంచీ కార్పొరేట్ యాజమాన్యాలు ఆశిస్తుంటాయని గుర్తించాలి.

ఆలోచిస్తేనే..

హారిక టెక్నాలజీ ఆధారిత 'న్యూ ఏజ్' కంపెనీ లాజిస్టిక్స్ (రవాణా నిర్వహణ) శాఖలో ట్రెయినీగా చేరింది. మెటీరియల్, ఆలస్యంగా డెలివరీ అవుతోందని కస్టమర్ల నుంచి ఫిర్యాదులు అందాయి. సరకు రవాణా అయ్యే సమయాల్లో రహదారి చాలా రద్దీగా ఉండటమే డెలివరీ ఆలస్యానికి మూల కారణమని ఆమె గుర్తించింది. దీనికి పరిష్కారంగా.. 'వేర్ హౌస్' (గిడ్డంగి) టీమ్‌తో మాట్లాడి ప్రత్యామ్నాయ రూట్ మ్యాప్ తయారు చేసి, డెలివరీ వాహనం ప్రయాణించేందుకు కొత్త టైమ్ స్లాట్లు సూచించింది. తనకు ఫిర్యాదులు అందినప్పటి నుంచీ సమస్య పరిష్కారానికి తాను చేసిన సూచనలను క్షుణ్నంగా మేనేజర్‌కు వివరించింది హారిక. వాటికి 'ఇంప్రెస్' అయిన మేనేజర్ ఆమెను అభినందించి, ప్రోత్సాహక బహుమతి ప్రకటించి, అదనపు బాధ్యతలు అప్పగించారు.

వదిలేస్తే..

రాజు ఒక సంస్థలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా చేరాడు. టీమ్ లీడర్ ఇచ్చిన డేటా ఎంట్రీ చేసే ప్రోగ్రాంలో ఎర్రర్ కనిపించింది. ఆ ఎర్రర్‌ను పరిష్కరించలేక నిరుత్సాహానికి గురై, 'తర్వాత చూద్దాంలే' అని వాయిదా వేశాడు. సమస్యను విశ్లేషించినప్పుడు డేటా ఎంట్రీలో జరిగిన పొరపాటును మేనేజర్ గుర్తించారు. ఇదే విషయం గురించి రాజుతో మాట్లాడితే.. తాను సమస్య తీవ్రతను అర్థం చేసుకోలేక పోయానని, తప్పును అంగీకరించాడు. ఆ పొరపాటుకూ, ఇతరుల దృష్టికి తీసుకెళ్లనందుకూ రాజుపై మేనేజర్‌కు నమ్మకం తగ్గి, అతడికి హెచ్చరిక నోటీసు ఇచ్చారు. ఇది రాజు కెరియర్‌లో ఒక తీరని మచ్చగా మిగిలింది.

రాజీపడితే సంజాయిషీ

దిలీప్ కార్పొరేట్ కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసి, బహుళ జాతి సంస్థలో డెవలపర్‌గా చేరాడు. ఒక కొత్త డిజైన్ అభివృద్ధి చేసే బాధ్యతను అతడికి టీమ్ లీడర్ అప్పగించారు. ఈ ప్రాజెక్టు డిజైన్ రూపకల్పనలో ఏదో లోపం ఉందని దిలీప్‌కు అనుమానం వచ్చింది. ఈ సమస్యను బృంద సభ్యుల, టీమ్ లీడర్ల దృష్టికి తీసుకెళ్లకుండా అలాగే కొనసాగించాడు. టీమ్‌కు ప్రాజెక్టును ప్రజంట్ చేస్తున్నప్పుడు విలువల్లో తేడాలు వచ్చి అది ఫెయిల్ అయింది. సమస్య ఉందన్న అనుమానం వచ్చినప్పటికీ, సమయానికి పరిష్కరించక పోవడంతో ప్రాజెక్టు స్వరూపం మారింది. ఫలితంగా టీమ్ అందరికీ సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. దిలీప్ పని తీరుపై అసంతృప్తితో యాజమాన్యం అతడిపై చర్య తీసుకుంది. ఒక విలువైన పని చేస్తున్నప్పుడు తన స్థాయిలో పరిష్కారానికి వీలుకాని సమస్య ఎదురైతే దాన్ని సీనియర్ల దృష్టికి తీసుకెళ్లడం బాధ్యత అవుతుంది.

పరిష్కరించలేని సమస్య ఎదురైనప్పుడు నిరుత్సాహానికి గురై, సమస్యతో రాజీ పడకుండా, కొత్త ఆలోచనలతో పరిష్కార మార్గాలను అన్వేషిస్తే సృజనాత్మకత మెరుగుపడుతుంది. ఉద్యోగి సమస్యను పరిష్కరించలేనప్పుడు.. జట్టులోని ఇతర సభ్యుల సహకారం కోరడం ద్వారా సహోద్యోగులతో కమ్యూనికేషన్ మెరుగుపడుతుంది. సమస్య మూలాలను తెలుసుకోకుండా రాజీ పడితే ఉద్యోగులు ఆత్మవిశ్వాసం కోల్పోతారు. ఇది కెరియర్‌పై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

దొరైరాజ్, సీనియర్ జనరల్ మేనేజర్, ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్‌లో 400 అసిస్టెంట్ మేనేజర్లు

రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనామిక్ సర్వీస్ లిమిటెడ్.. నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ జోన్‌లలో వివిధ విభాగాల్లో 400 అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జీ, కెమికల్, ఐటీ, ఫుడ్ టెక్నాలజీ, ఫార్మా. **అర్హత:** పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ (సివిల్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్, మెకానికల్, ఐటీ, మెటలర్జీ)తో పాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 40 ఏళ్లు మించరాదు **వేతనం:** నెలకు రూ.42,478. **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీలకు రూ.600, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీలకు రూ.300. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డిసెంబరు 25. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూలతో **రాత పరీక్ష తేదీ:** జనవరి 11. **పరీక్ష కేంద్రాలు:** దిల్లీ, ముంబయి, బెంగళూరు, కోల్‌కతా, భువనేశ్వర్, హైదరాబాద్, బిలాయ్, చెన్నై, పట్నా, లఖ్‌నవూ. **వెబ్‌సైట్:** https://www.rites.com/Career

బెల్‌లో ఇంజినీర్లు

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, పుణె.. ఫ్రెష్ ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్: 03
- మెకానికల్ ఇంజినీర్: 02

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్(ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)లో ఉత్తీర్ణత ఉండాలి. **వయసు:** 1-11-2025 నాటికి 30 ఏళ్లు ఉండాలి. ఓబీసీకి 3 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీకి 5 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు 10 ఏళ్లు సడలింపు ఉంటుంది. **వేతనం:** నెలకు రూ.23,000 - రూ.27,500. **దరఖాస్తుకు చివరి తేదీ:** 2025 డిసెంబరు 20. **ఎంపిక:** రాత పరీక్షతో. **వెబ్‌సైట్:** https://bel-india.in/job-notifications/

ఇంటర్న్‌షిప్స్

హైదరాబాద్‌లో..

బిజినెస్ అనలిస్ట్

సంస్థ: టెక్‌డోమ్ సొల్యూషన్స్ ప్రై.లి.
నైపుణ్యాలు: బిజినెస్ అనాలిసిస్, బిజినెస్ డెవలప్‌మెంట్, క్లయింట్ ఇంటరాక్షన్, క్లయింట్ రిలేషన్‌షిప్, క్లయింట్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్‌ఎం), రిసెర్చ్ అండ్ అనలిటిక్స్
స్టైపెండ్: రూ.8,000-15,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 18
☛ https://shorturl.at/7xOG3

మార్కెటింగ్

సంస్థ: క్లింక్ **నైపుణ్యాలు:** బ్రాండింగ్, కంటెంట్ రైటింగ్, మార్కెటింగ్, సోషల్‌మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: రూ.18,000-23,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 19
☛ https://shorturl.at/DJTVB

హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: శ్రీకుర్మా ఆటోమొబైల్స్ ప్రై.లి.
నైపుణ్యాలు: కోల్డ్ కాలింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్,
స్టైపెండ్: రూ.8,000-12,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 17
☛ https://shorturl.at/ZsevN

పోలీసుశాఖలో 11,639 పోస్టుల భర్తీపై నిర్ణయం తీసుకోండి: హైకోర్టు

ఈనాడు, అమరావతి: పోలీసుశాఖలో వివిధ క్యాడర్ల కింద ఖాళీగా ఉన్న 11,639 పోస్టుల భర్తీ విషయంలో ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. స్థాయి నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ గత ఏడాది హైకోర్టులో పిల్ వేశారు. పోలీసుశాఖలో 19,999 ఖాళీలు ఉన్నట్లు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం ఇచ్చిందన్నారు. ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. మరోవైపు ఇదే వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే.

★ ఈ రెండు ప్రజాహిత వ్యాజ్యాలూ బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ.. వివిధ క్యాడర్ల కింద 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రాధాన్యక్రమంలో భర్తీ చేసేందుకు అనుమతివ్వాలని కోరుతూ డీజీపీ ఈ ఏడాది సెప్టెంబర్ 29న హోంశాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారన్నారు. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు. చిత్రంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి, ఎమ్మెల్యే గణబాబు తదితరులు

రూ.3 కోట్లతో సింహగిరిపై షెడ్డు

శ్రీ చైతన్య విద్యాసంస్థల తరఫున నిర్మాణం

విశాఖపట్నం (సింహాచలం), న్యూస్‌టుడే: శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై నిర్మించిన టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు ప్రారంభోత్సవం బుధవారం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి.గణబాబు పాల్గొని షెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ వంద రోజుల వ్యవధిలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు వై.శ్రీధర్, బి.సుష్మ, టి.నాగేంద్రకుమార్, కె.వి.రమణ, దేవస్థానం అధికారులు పలువురు పాల్గొన్నారు.

నీళ్లన్నీ ఇచ్చేస్తే ఆంధ్రప్రదేశ్ ఏమైపోవాలి?

- రాజధాని లేదు, హైదరాబాద్ లేదు.. పరిశ్రమలూ లేవు
- ఏపీకి కేటాయించిన నీళ్లూ ఇచ్చేస్తే ప్రజలు ఏమవ్వాలి
- ట్రైబ్యునళ్ల కేటాయింపులకు అర్థం లేదంటే ఎలా?
- బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట సీనియర్ న్యాయవాది వాదనలు

ఈనాడు, అమరావతి: 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనతో ఏపీకి రాజధాని హైదరాబాద్ లేకుండా పోయింది. కొత్తగా రాజధాని నిర్మించుకోవాలి. రాష్ట్రానికి పరిశ్రమలూ లేకుండా పోయాయి. ఇప్పుడు మా నీటి కేటాయింపులు తొలగించి తమకు ఇచ్చెయ్యాలని తెలంగాణ అంటే ఎలా? ఏపీలో లక్షల మంది రైతులు, ప్రజలు ఏమైపోవాలి? 130, 150 ఏళ్ల నుంచి అభివృద్ధి చెందిన ఆయకట్టు ఏమైపోవాలి?' అని సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా ఉద్వేగభరితంగా వాదించారు. బ్రిజేష్ ట్రైబ్యునల్ ఎదుట రెండోరోజూ బుధవారం ఆయన వాదనలు కొనసాగించారు. అనేక కీలక ప్రశ్నలను లేవనెత్తారు. విభజన చట్టం ఏం చెబుతోంది? ట్రైబ్యునళ్లు ఇంతకుముందు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి? విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ఏం చేయాలి? అసలు ఈ ట్రైబ్యునల్‌కు నీటి కేటాయింపులను పునఃపరిశీలించే అధికారం ఎందుకు లేదనే అంశాలను జయదీప్ గుప్తా విశ్లేషించారు. ఆయన వాదనలు ఇలా ఉన్నాయి..

★ ఏపీ ఇప్పటికే బోలెడు నష్టపోయింది. ప్రపంచ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లోనే ఏర్పాటుచేశారు. రాష్ట్రవిభజనతో ఏపీ హైదరాబాద్‌ను కోల్పోయి ఎంతో నష్టపోయింది. పరిశ్రమలు లేవు.. వ్యవసాయమే మిగిలింది. ఇప్పుడు తెలంగాణ వచ్చి నీటి కేటాయింపుల సమయంలో తాము పార్టీగా లేమని, ఆ నీళ్లన్నీ తమకు ఇచ్చెయ్యాలంటే ఎలా కుదురుతుంది? ఏపీ ప్రజలను తిండి కూడా తినొద్దంటారా?

★ ఏపీలో వ్యవసాయం ఎప్పుడో కృష్ణా తొలి ట్రైబ్యునల్ కేటాయింపుల నాటి నుంచే ఉంది. ఇప్పుడా కేటాయింపులను ఎత్తేసి అసలు నీటి కేటాయింపులు లేకుండా ఎలా చేస్తారు? కృష్ణా తొలి, రెండో ట్రైబ్యునళ్ల నిర్ణయాలు ఇప్పటికే వెలువడ్డాయి. ఇప్పుడు తెలంగాణ ఆ తీర్పులను బుట్టదాఖలు చేయాలంటుందా? చట్టబద్ధమైన ట్రైబ్యునళ్ల తీర్పులకు, కేటాయింపులకు గుర్తింపు లేకుండా ఎలా ఉంటుంది?

★ ప్రస్తుత ట్రైబ్యునల్ నీటి కేటాయింపులను తిరగతోడటానికి లేదు. ఉమ్మడి ప్రాజెక్టులకు గంపగుత్తగా కేటాయించిన నీళ్లనే ప్రాజెక్టులవారీగా ఎంతెంతో తేల్చి చెప్పాలి. ఉమ్మడి ప్రాజెక్టులు నాలుగే ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, తుంగభద్ర, పులిచింతల. వీటివద్ద నీటి ఆవిరి కింద నష్టపోయేది ఎంతో ట్రైబ్యునల్స్ చెప్పాయి. అలా పోయే నీటిలో ఎవరి వాటా ఎంతో ట్రైబ్యునల్ తేల్చాలి.

★ శ్రీశైలంలో నీటి ఆవిరి కింద నష్టపోయేది 33 టీఎంసీలు, నాగార్జునసాగర్‌లో 16 టీఎంసీలుగా గతంలో ట్రైబ్యునళ్లు పేర్కొన్నాయి. ఇందులో ఏపీ, తెలంగాణ వాటాలను ట్రైబ్యునల్ చెప్పాలి. తుంగభద్రలో ప్రాజెక్టుల వారీగా ఇప్పటికే కేటాయింపులు ఉన్నాయి. నాగార్జునసాగర్ జవహర్ కాలువకు 132 టీఎంసీలు, లాల్‌బహదూర్ కాలువకు 132 టీఎంసీలు ఇచ్చారు. లాల్‌బహదూర్ కాలువలో ఏపీకి 32.25 టీఎంసీలు కేటాయించారు. నాగార్జునసాగర్ వద్ద ప్రాజెక్టుల వారీగా ఎవరి వాటా ఎంతో తేల్చాలి. పులిచింతల ప్రాజెక్టు ఏపీలో బ్యాలెన్సింగ్ జలాశయం. ఈ ప్రాజెక్టు నీటి ఆవిరి 9 టీఎంసీలు ఏపీకే కేటాయించాలి.

★ ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రాజెక్టులంటే కృష్ణా తొలి ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసి, ప్రస్తుతం నిర్వహణలో ఉన్నవే. విభజన చట్టం 11వ షెడ్యూలులో పేర్కొన్న ఆరు ప్రాజెక్టులు తెలుగుగంగ, హంద్రీనీవా, వెలిగొండ, గాలేరు నగరి, నెట్టెంపాడు, కల్వకుర్తి... ఇవే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు. ఆ తర్వాతే కొత్త ప్రాజెక్టులు. ఇప్పుడు నిర్మాణంలో ఉన్న ఆరు ప్రాజెక్టులకే నీళ్లు లేవు. ఇక కొత్త ప్రాజెక్టులకు ఎక్కడి నుంచి వస్తాయి?

★ ఇప్పటికే కృష్ణా ట్రైబ్యునల్ సగటున 2,578 టీఎంసీలను భాగస్వామ్య రాష్ట్రాలకు పంచేసింది. మిగిలిన జలాలపై అత్యంత దిగువ రాష్ట్రానికే హక్కులు ఉంటాయి. అది ఆంధ్రప్రదేశే. మిగులుజలాలు ఏపీకే దక్కుతాయి.

గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ దోహదం

సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు ● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు

వీరవల్లి (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: "ప్రజాస్వామ్యంలో కోఆపరేటివ్ వ్యవస్థది ప్రత్యేక స్థానం. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం తగదు. పాడి రైతుల ప్రగతే లక్ష్యంగా శ్వేత విప్లవ స్ఫూర్తితో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలి" అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణా జిల్లా వీరవల్లిలోని విజయా డెయిరీ కామధేను ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం నిర్వహించిన జాతీయ పాల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 650 కిలోవాట్ల సౌర విద్యుత్తు ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ చలసాని ఆంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు గ్రామాల స్వయం సమృద్ధికి పాడి పరిశ్రమ ఎంతో దోహదపడుతుందని చెప్పారు. మహిళా సంఘాలను ప్రోత్సహించేలా యూనియన్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1965లో 646 లీటర్లతో ప్రారంభమైన కృష్ణామిల్క్ యూనియన్.. ఏటా 11 కోట్ల లీటర్ల పాలు సేకరిస్తూ రూ.1,220 కోట్ల వ్యాపారం చేయడం శుభపరిణామం అన్నారు. విజయా డెయిరీ అంటే తనకు మండవ జానకిరామయ్య గుర్తుకు వస్తారని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ అడుగుజాడల్లో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కృష్ణా మిల్క్ యూనియన్ పనిచేస్తోందని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. అనంతరం రూ.11.06 కోట్ల బోనస్ చెక్కులను వెంకయ్యనాయుడి చేతుల మీదుగా పాల సొసైటీలకు అందజేశారు. కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ

అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ పరిశోధకులు

వడపళని, న్యూస్‌టుడే: ఓడరేవుల కోసం దేశంలో మొదటి స్వదేశీ నౌకా ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను ఐఐటీ మద్రాస్ పరిశోధకులు అభివృద్ధి చేశారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు దీనిని అభివృద్ధి చేసినట్లు ఐఐటీ మద్రాస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యవస్థను ఇప్పటికే కేరళలోని విఝింజమ్ ఇంటర్నేషనల్ సీపోర్ట్ లిమిటెడ్(వీఐఎస్ఎల్)లో అమలు చేశారు. పశ్చిమ తీరంలోని మరో రెండు ఓడరేవుల్లోనూ అమలుకు ఐఐటీ మద్రాస్‌తో చర్చలు జరుపుతున్నాయి. వివిధ సవాళ్లకు అత్యంత సముచితమైన పరిష్కారాలను అందించడానికి, ముప్పులను వేగంగా ట్రాక్ చేయడానికి తాము రూపొందించిన వ్యవస్థ వీలు కల్పిస్తుందని ఐఐటీ మద్రాస్ ఆచార్యుడు, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) విభాగం అధినేత కె.మురళి తెలిపారు. "ఈ వ్యవస్థతో ఓడల కదలికలకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం లీక్ అవకుండా చూడొచ్చు. దేశంలోని సముద్ర రంగంలో సాంకేతికత, నైపుణ్యాల స్వదేశీకరణకు ప్రోత్సాహం కలిగించడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది" అని ఆయన వెల్లడించారు.

తితిదేకు మంతెన రామలింగరాజు రూ.9 కోట్ల విరాళం

దాత మంతెన రామలింగరాజుతో కలిసి సమావేశంలో మాట్లాడుతున్న తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు. చిత్రంలో తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి

తిరుమల, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ వ్యాపారవేత్త మంతెన రామలింగరాజు తన కుమార్తె నేత్ర మంతెన, అల్లుడు వంశీ గాదిరాజుల పేరు మీదగా రూ.9 కోట్ల విరాళం అందించినట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. బుధవారం తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఆయన వెల్లడించారు. విరాళాన్ని తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం 1, 2, 3ల్లో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు వినియోగించాలని దాత సూచించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ తగిన సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన రామలింగరాజును ఆయన అభినందించారు. అనంతరం దాత మాట్లాడుతూ.. 2012లోనూ తితిదేకు రూ.16.06 కోట్లు విరాళంగా అందించామని చెప్పారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



శ్రీవారి ఆలయం ఎదుట జస్టిస్ వి.గోపాలకృష్ణారావు, కుటుంబ సభ్యులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో దర్శన సమయంలో శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి, శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

గ్రూప్-1 అక్రమాలు నిగ్గుతేల్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ

హైకోర్టు కీలక నిర్ణయం

ఈనాడు, అమరావతి: ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాల నిగ్గుతేల్చేందుకు హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ ఛైర్మన్‌గా, బార్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ గంటా రామారావు, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం జరిగిందా లేదా, ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారా లేదా అనే విషయాలను కమిటీ సమక్షంలో పరిశీలించేందుకు న్యాయవాదులకు అనుమతి ఇచ్చింది. డిసెంబరు 4న హైకోర్టు ఆధీనంలో ఉన్న జవాబుపత్రాలు, ఓఎంఆర్ షీట్లను పరిశీలించే సమయంలో రిజిస్ట్రార్ జ్యుడిషియల్, అడ్వొకేట్ జనరల్, ఏపీపీఎస్సీ అధికారులు ఉండాలని ఆదేశించింది. న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథశర్మలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

(c) eenadu

ప్రజారోగ్యం గాలికొదిలేశారు



సాలూరు పట్టణంలో 50 వేల మందికి తాగునీరు అందించే పథకాల నిర్వహణ, ప్రజారోగ్యాన్ని యంత్రాంగం గాలికి వదిలేసింది. ఒరియా పండావీధి రైల్వేస్టేషన్ రోడ్డు ట్యాంకు మెట్లు విరిగిపోవడంతో సకాలంలో శుభ్రంచేయడం లేదు. గాంధీ పార్కు, మజ్జులపేటలోని ట్యాంకులదీ ఇదే దుస్థితి. రూ.16లక్షలతో వీటి నిర్మాణం త్వరలో చేపడతామని పుర డీఈ ప్రసాద్ తెలిపారు. -న్యూస్‌టుడే, సాలూరు

మార్షల్‌గా వెళ్లాడు.. సీఎం అయ్యాడు!

మాక్ అసెంబ్లీకి మార్షల్‌గా ఎంపికయ్యాడు. ఆ తర్వాత ఆ అబ్బాయి ప్రతిభకు ముచ్చటపడి నీది సెక్రటరీ పాత్ర అన్నారు.. అక్కడ మరో పోటీపెట్టి ప్రిన్సిపల్ సెక్రటరీని చేశారు. మరోసారి విద్యార్థి సంభాషణ నైపుణ్యం చూసి ఏకంగా ఒక్కరోజు ముఖ్యమంత్రిని చేశారు. ఇదీ మన్యం జిల్లా బాలుడు లీలా గౌతం ప్రతిభ. రేపటి తరానికి కమ్యూనికేషన్ స్కిల్ ఎంత అవసరమన్నది ఈ ఘటన చెబుతోంది. - పార్వతీపురం పట్టణం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో అమరావతిలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించింది. నియోజక వర్గం నుంచి ఒకరిని ఎంపిక చేశారు. వీరితోపాటు జిల్లా నుంచి ఒక మార్షల్‌ను తీసుకెళ్లారు. అలా మార్షల్‌గా వెళ్లాడు కురుపాం నియోజక వర్గం బీజే పురానికి చెందిన గౌతం. అమరావతిలో నిర్వహించిన వివిధ పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా సభాపతి, ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత, మంత్రులుగా కొందరు బాలలను ఎంపిక చేశారు.

పాత్ర సంభాషణ సాధన చేస్తున్న లీలా గౌతం

'వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న తపనతో భయపడకుండా మాట్లాడా. ఉపాధ్యాయులు, అమ్మానాన్న ప్రోత్సాహమే ఇందుకు కారణం. ఇది ఎప్పటికీ మర్చిపోలేను' అని ఆనందంగా చెబుతున్నాడు విద్యార్థి.

అక్కడే ఉండి ఆ పోటీలను తిలకిస్తున్న మార్షల్ పాత్రధారి గౌతం తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని సమగ్ర శిక్ష ప్రతినిధి బి.జోగినాయుడికి విజ్ఞప్తి చేస్తే సరే అన్నారు. పోటీపడుతున్న వారి మాటలను రికార్డు చేసిన కమిటీ సభ్యులు గౌతం వాగ్ధాటికి మెచ్చి తొలుత సెక్రటరీగా అవకాశం కల్పిస్తామన్నారు. తర్వాత మరో పోటీలో మాట్లాడే అవకాశం కల్పించారు. మరింత మెరుగ్గా రాణించడంతో ప్రిన్సిపల్ సెక్రటరీని చేస్తున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. అందులో కొందరు విద్యార్థులను రీటేక్ చేసి చూద్దామని మూడో సారి మాట్లాడించారు. మరింత చురుగ్గా... లీలా గౌతం మాట్లాడటంతో ముఖ్యమంత్రి పాత్రకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

మిగతా విద్యార్థులు ఇలా..

కురుపాం అసెంబ్లీ నుంచి డి.దినేష్ కుమార్(జడ్పీ, గరుగుబిల్లి), సాలూరుకు ఎల్.సౌమ్య(మక్కువ), పాలకొండకు జి.నిహారిక(ఎం.సింగుపురం), పార్వతీపురానికి డి.జయంతి(కేజీబీవీ, బలిజిపేట) ఎంపికయ్యారు. ఇందులో విద్యార్థిని సౌమ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించింది.

అధ్యక్షా..!

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లాలోని పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీరంజని, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు. ప్రజాప్రతినిధులుగా విద్యార్థులు పలు సమస్యలపై చర్చించి.. ఆకట్టుకున్నారు.



కర్షకుల శ్రమ.. దళారులకు జమ

ఈనాడు- పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే-గరివిడి

మందకొడి కొనుగోళ్లతో ప్రైవేటుకు తరలిపోతున్న ధాన్యం

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్మకాల్లో అన్నదాతలు దోపిడీకి గురవుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన దళారులు, వ్యాపారులు పంటల వద్ద వాలిపోతున్నారు. ఇదే ధాన్యం తరలించుకుపోతున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో తెరిచిన 562 కేంద్రాల్లో కొనుగోళ్లు మందకొడిగా సాగుతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నారు. బ్యాంకు గ్యారెంటీల సమర్పణలో మిల్లర్లు జాప్యం చేస్తున్నారు. పొంచి ఉన్న తుపాను భయంతో రైతులు అమ్మకాలకు తొందరపడుతుండడంతో దీన్ని ఆసరాగా దళారులు దందా సాగిస్తున్నారు. ఇప్పటి వరకు 20 శాతం దిగుబడి తరలించినట్లు అంచనా.

తేమ శాతం.. తుపాను భయం..

ముందుగా నాట్లు వేసిన రైతులు ప్రస్తుతం పొలాల్లోనే వరి నూర్పులు చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కేంద్రాల్లో కొనేవరకూ నిరీక్షించడం లేదు. ఇదే అదనుగా దళారులు పొలాల వద్దకే వెళ్లి మాట్లాడుకుంటున్నారు. రవాణా, గోనె సంచుల ఖర్చు తగ్గుతుందని భావిస్తున్నారు. ఈ-పంట నమోదు కాని వారు, కౌలురైతులు దళారులకే ఇస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ నిబంధనల ప్రకారం తేమ 17 శాతం లోపు ఉంటేనే కేంద్రాల్లో కొంటారు. వెంటనే నూర్పిడి చేయడంతో తేమ 24 శాతం ఉంటోంది. దీంతో ఆరబెట్టి తీసుకురావాలని ఆర్‌ఎస్‌కేల సిబ్బంది చెబుతున్నారు.

గుల్లలో అమ్మకానికి బస్తాల్లో నింపిన ధాన్యం

అదనంగా 5 కిలోలు..

కొనుగోలు కేంద్రాల్లో సాధారణ రకం క్వింటాకు కనీస మద్దతు ధర రూ.2,369 చెల్లించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యాపారులు, దళారులు క్వింటాకు రూ.2,100 నుంచి రూ.2,200 చెల్లిస్తున్నారు. దీనికి తోడు అదనంగా 5 కిలోలు తీసుకుంటున్నారు. వెంటనే పొరుగు జిల్లాలకు తరలిస్తున్నారు. కొందరు దళారులు కొన్నిచోట్ల రైతుల పేరిట కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తున్నారని తెలిసింది.

ఇదీ జిల్లాలో ధాన్యం పరిస్థితి..

- సాగు విస్తీర్ణం: 1.89 లక్షల ఎకరాలు
- ఎకరాకు సగటు దిగుబడి: 24.02 క్వింటాళ్లు
- మొత్తం దిగుబడి అంచనా: 4.53 లక్షల మె.టన్నులు
- ధాన్యం సేకరణ లక్ష్యం: 2.50 లక్షల మె.టన్నులు
- 26 వరకు కొనుగోళ్లు: 4,520 మె.టన్నులు
- కొనుగోలు కేంద్రాలు: 180
- సాధారణ రకం క్వింటా మద్దతు ధర: రూ.2,369
- ఏ-గ్రేడ్ రకం క్వింటా మద్దతు ధర : రూ 2,389

బయట అమ్మి నష్టపోవద్దు: ధాన్యం దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దు. ఎలాంటి ఇబ్బందులేకుండా కొనుగోలు ప్రక్రియ జరుగుతోంది. కేంద్రాల ద్వారా లక్ష్యం మేరకు సేకరిస్తాం. క్షేత్రస్థాయిలో అన్నదాతను కలిసి వివరిస్తున్నాం. చాలా మంది వరి పనలు పొలాల్లో కుప్పలు పెడుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇంతవరకు కొనుగోళ్లు ఆశాజనకంగానే ఉన్నాయి.
- శాంతి, శ్రీనివాసరావు, పౌరసరఫరాల సంస్థ ఉభయ జిల్లాల మేనేజర్లు

మహిళా సంక్షేమానికి పెద్దపీట

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేటలో వెలుగు మహిళా మార్ట్‌, ఏపీ మార్ట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, అందులో భాగంగా స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఏపీఎం ప్రైయన్ కళావతి, డీపీఎంలు, ఏపీఎంలు ఉన్నారు.

మార్ట్ ప్రారంభిస్తున్న విప్ జగదీశ్వరి

కంకర కింకరులు!

● యథేచ్ఛగా తవ్వకాలు

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: విశాలమైన కొండ.. దోచుకుంటే ధనమే నిండా అని కొందరు అక్రమార్కుల కన్ను పడింది. అడిగే వారు కరవై.. విలువైన కంకర రాశులను యథేచ్ఛగా దోచుకుంటున్నారు. ఇప్పటికే వందల వాహనాలతో కంకర తరలించడంతో కొండ కాస్తా రూపుమారి బండగా మారుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే కొండ ఆనవాళ్లే లేకుండా పోతుంది.

కొండను పిండిచేసిన అక్రమార్కులు

రూ.లక్షల్లో దోపిడీ..: ప్రతి రోజూ రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతోంది. ఒక్కో ట్రాక్టర్ లోడు రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకు ధర పలుకుతోంది. టిప్పర్లయితే రూ.5 నుంచి రూ.7 వేల వరకు విక్రయిస్తున్నారు.

కరుగుతున్న కొండ

పాలకొండ- పార్వతీపురం ప్రధాన రహదారిలో అట్టలి సమీపంలో ఉన్న విశాలమైన కొండ నాణ్యమైన కంకరకు ప్రసిద్ధి. ఇది తెలుసుకున్న కొందరు అక్రమార్కులు కొండను కొల్లగొడుతున్నారు. రాత్రివేళల్లో గుట్టుగా యంత్రాలతో తవ్వకాలు జరిపి విలువైన సంపద దోచుకుంటున్నారు. వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇష్టానుసారంగా కంకరను తరలిస్తున్నారు. పట్టణంలో ఎక్కడ అవసరమైనా ఈ కొండ నుంచే కంకర వెళ్తుంది. అధికారులు పట్టించుకున్నా రెండు రోజుల ముచ్చటే తర్వాత మళ్లీ యథాతథంగా అక్రమార్కులు విజృంభిస్తున్నారని పలువురు అంటున్నారు. దీని వెనుక ఉన్న మరో కొండను సైతం పూర్తిగా కనుమరుగు చేశారు.

ఆగని దందా..: గతంలో గనుల శాఖ అధికారులు పలుమార్లు దాడులు చేశారు. వాహనాలు సైతం సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్, గనుల శాఖ ఆధ్వర్యంలో అక్రమ తవ్వకాలు సాగకుండా హద్దులు సైతం నిర్ణయించారు. అయినప్పటికీ ఈ దోపిడీ మాత్రం ఆగడంలేదు.

వన్యప్రాణులకు ముప్పు..: ఈ కొండ పచ్చదనంతో కళకళలాడేది. ప్రభుత్వం ఇచ్చిన డీ పట్టాల్లో వందలాది ఎకరాల్లో రైతులు పలు తోటలు వేసి సాగు చేస్తున్నారు. ఈ తవ్వకాలతో పచ్చదనం కోల్పోయి వన్యప్రాణులకు ముప్పు ఎదురవుతోందని స్థానికులు చెబుతున్నారు.

అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు: అట్టలి కొండ నుంచి కంకర తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేవు. అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవు. **-సీహెచ్ రాధాకృష్ణమూర్తి, తహసీల్దార్, పాలకొండ**

మన్యంపై ఫ్లోరైడ్ పడగ

న్యూస్‌టుడే, భామిని, బలిజిపేట

కిడ్నీ వ్యాధితో రెండేళ్లలో ఆరుగురి మృతి

కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్న జీవితాలు వారివి.. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ఆర్థికంగా చితికిపోయే బతుకులు వారివి. అలాంటిది ఫ్లోరైడ్ మహమ్మారి బారిన పడి కిడ్నీ సమస్యతో పలువురు మృత్యువాతపడుతున్నారు. మరికొందరు మంచానికి పరిమితమవుతున్నారు. స్పందించే వారే కరవయ్యారని వాపోతున్నారు. భామిని మండలంలోని ఘనసర గ్రామస్థులు.

గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎక్కడ బోరు తీసినా నీటిలో ఫ్లోరైడ్, నైట్రేట్ అధిక శాతం ఉంటోంది. దీంతో నడుంనొప్పి, కడుపు నొప్పి, కిడ్నీ వ్యాధి, ఇతర అనారోగ్యాలకు గురవుతున్నారు. తాగునీటిని పరీక్షించి ఫ్లోరైడ్ ఉందని చెబుతున్నా, ప్రత్యామ్నాయ చర్యలకు అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. పంచాయతీలో నిధుల్లేవని పేర్కొంటున్నారు. చేసేది లేక కొందరు డబ్బులిచ్చి నీటిని కొంటున్నారు.

ఫ్లోరైడ్ బారిన పడిన శ్రీరంగరాజపురానికి చెందిన వీరంతా చేతికర్రల సాయంతోనే నడుస్తున్నారు

రూ.లక్షల్లో ఖర్చు..

అనారోగ్యానికి గురైన పలువురిలో కిడ్నీ వ్యాధులు బయటపడ్డాయి. చికిత్సకు కొందరు రూ.లక్షల్లో అప్పులు చేస్తున్నారు. మరికొందరు చికిత్స చేయించుకోలేక ప్రాణాలు విడుస్తున్నారు. రెండేళ్లలో కాలనీకి చెందిన ఆరుగురు కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. ప్రస్తుతం మరో ఆరుగురు డయాలసిస్ చేసుకుంటున్నారు.

దశాబ్దంగా వీడని ముప్పు

★ బలిజిపేట మండలం శ్రీరంగరాజపురం గ్రామస్థులను దశాబ్దంగా ఫ్లోరైడ్ భూతం వెంటాడుతోంది. పలువురు కీళ్లనొప్పులు, దంతాలు రంగుమారడం, కాళ్లు వంకరలు తిరగడం, కిడ్నీ వ్యాధులతో మంచాన పడుతున్నారు. 2017లో గొట్టపుబావుల నీరు తాగడానికి పనికిరావని అధికారులు తేల్చారు. 12 మంది కిడ్నీ వ్యాధి బారినపడి డయాలసిస్ పొందుతున్నట్లు గుర్తించారు. దీంతో రూ.35లక్షలతో ప్రత్యేక పైపులైన్లు వేయించినా, నీటిసరఫరా జరగలేదు. ఆర్వో ప్లాంటు, ట్యాంకు రెండింటి ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని, జేఈ, సర్పంచి తెలిపారు.

త్వరలో పనులు చేయిస్తాం..: కాలనీలో నీటి పరీక్షలు చేశాం. ఫ్లోరైడ్, నైట్రేట్ శాతం ఎక్కువగా ఉంది. ఈ నీటిని వినియోగించొద్దని చెప్పాం. పంచాయతీ లేదా ఎంపీపీ నిధుల ద్వారా త్వరలో పనులు చేసి, మంచి నీరు అందించేలా చర్యలు చేపడతాం.
- జగన్నాథం, కార్యదర్శి, సందీప్ (ఏఈ, గ్రామీణ నీటిసరఫరా శాఖ)

నోటికి నోట్లతో కట్టడి!

ఆక్రమిత స్థలంలో మళ్లీ కంచె

ప్రభుత్వ స్థలంగా హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రాంతంలో కంచె నిర్మాణం

పార్వతీపురం, బెలగాం, న్యూస్‌టుడే : పార్వతీపురం పట్టణ నడిబొడ్డున ఉన్న వరహాలగెడ్డ స్థలాన్ని ఇటీవల వేరే సర్వే నంబరుతో రిజిస్ట్రేషన్ చేయించిన విషయం విదితమే. దీనిపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన తర్వాత అధికారులు రంగంలోకి దిగి, గెడ్డ స్థలాన్ని గుర్తించి, హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. ఇదంతా జరుగుతుండగా.. ఆక్రమిత వ్యవహారంపై మౌనం వహించేలా కొందరిని నోట్లతో కట్టడిచేసే ప్రయత్నం చేశారు. మంగళవారం రాత్రి ఆక్రమిత ప్రాంతాన్ని అనుసరించి ఇనుపకంచె కనిపించింది. దీంతో బుధవారం ఉదయం సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), రైతు కూలీ సంఘం, కాంగ్రెస్ నాయకులు ఆ ప్రాంతానికి వెళ్లి, కంచెను తొలగించారు.

పరీక్ష ఫీజుకు 10 వరకు అవకాశం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో పది, ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లింపునకు డిసెంబరు 10 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అవకాశం కల్పించినట్లు డీఈవో రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 11 నుంచి 12వ తేదీ వరకు రూ.25, 13 నుంచి 15వ తేదీ వరకు రూ.50 అపరాధ రుసుంతో ఫీజు చెల్లించవచ్చన్నారు.

POLYCAB LT/HT Power & Control Cables
Stockist:

SPARK ENTERPRISES
DABAGARDENS, VISAKHAPATNAM.
CELL: 9963223454, 9849022345
e-mail: spa_ark2004@yahoo.com

శిక్షణతో సరి.. యంత్రాల్లేవు మరి!

న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో చేపట్టిన కుట్టు శిక్షణ ప్రక్రియ జిల్లాలో నీరుగారుతోంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ వర్గాల మహిళలకు పట్టణం, గ్రామాల్లో మూడు నెలల పాటు ఉచితంగా కుట్టులో శిక్షణ ఇచ్చారు. 75 శాతం హాజరు ఉన్న వారికి ప్రభుత్వం కుట్టు యంత్రం ఇస్తుందని, ధ్రువపత్రాలు ఇచ్చి రుణాలకు అవకాశం కల్పిస్తుందని ప్రకటించారు. ఇందులో భాగంగా ఒక్కో బ్యాచ్‌లో 130 మందికి చొప్పున రెండు పూటలా శిక్షణ ఇచ్చారు. ఒక్క కురుపాం నియోజకవర్గంలోనే 5 శిక్షణ కేంద్రాల్లో 500 మందికి పైగా శిక్షణ ఇచ్చారు. రెండు నెలలైనా ఇప్పటికీ శిక్షణ ధ్రువపత్రాలు గానీ, యంత్రాలు గానీ సమకూర్చలేదు. రోజుకు కనీసం రూ.500 వరకు సంపాదించుకునే అవకాశం కోల్పోతున్నామని మహిళలు వాపోతున్నారు. దీనిపై కురుపాం ఎంపీడీవో ఉమామహేశ్వరి మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

జిల్లాలో వివరాలివీ..

- మొత్తం శిక్షణ కేంద్రాలు: 16
- పాల్గొన్న మహిళలు: 1,514 మంది

ఆర్థిక స్థోమత లేదు..: కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలని కుట్టులో శిక్షణ తీసుకున్నా. యంత్రం కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేదు. కొనే అవకాశం కల్పిస్తే కుటుంబానికి చేదోడుగా ఉంటాం. **- జి.కిరణ కుమారి, శివ్వన్నపేట గ్రామం**

రైల్వే పరిధిలోని నేరాలపై సమీక్ష

బొబ్బిలి, న్యూస్‌టుడే: వాల్తేరు రైల్వే డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ అజయ్ ప్రకాష్ దుబే బుధవారం బొబ్బిలి రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. రైల్వే పరిధిలో జరిగే నేరాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో కంటే నేరాలు పెరిగాయా.. తగ్గాయా.. అన్నది దస్త్రాలు పరిశీలించారు. రైళ్లలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ప్లాట్‌ఫారాలను పరిశీలించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పండా, ఎస్సై ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరుగు వేగాన పారాది పనులు

ఏప్రిల్ నాటికి పూర్తి

న్యూస్‌టుడే- బొబ్బిలి

వేగావతి నదిపై బొబ్బిలి మండలం పారాది వద్ద వంతెన పనులు జోరందుకున్నాయి. ఇటీవల వర్షాలకు నదిలో నీరు రావడంతో కొంత ఇబ్బందులు ఎదురైనా.. మళ్లీ వేగవంతం చేశారు. ప్రస్తుతం స్లాబు వేసేందుకు సెంట్రింగ్ పనులు జరుగుతున్నాయి. 2026 ఏప్రిల్ నాటికి నిర్మాణం పూర్తిచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్లాబ్ వేసేందుకు సిద్ధం చేస్తున్న సెంట్రింగ్

65 శాతం మేర నిర్మాణం..

గతేడాది అక్టోబరులో పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు 65 శాతం మేర రూ.6.50 కోట్ల విలువైన నిర్మాణాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. కీలకమైన బేస్మెంట్, పిల్లర్ల కాంక్రీటు పనులు పూర్తి చేశారు. ప్రభుత్వం రూ.3 కోట్ల బిల్లులను చెల్లించింది. మిగిలినవి ప్రభుత్వానికి నివేదించాల్సి ఉంది. ఇటీవల వర్షాలకు కాజ్‌వే కొట్టుకుపోయింది. దీనివల్ల కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కృషితో కలెక్టర్ కాజ్‌వే నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేశారు. మరోవైపు ఆ పనులు జరుగుతున్నాయి.

గడువులోగా పూర్తిచేస్తాం..: పారాది వంతెన పనులు వ్యవధిలోగా పూర్తి చేస్తాం. స్లాబు వేసేందుకు సెంట్రింగ్ పనులు జరుగుతున్నాయి. ఇంతలో వర్షాలు రావడంతో కొంతమేర ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు ఊపందుకున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాణ్యతలో రాజీ లేకుండా చేపడుతున్నాం. **- అప్పలరాజు, ఏఈ ర.భ.శాఖ, బొబ్బిలి సెక్షన్**

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

ఉద్యోగావకాశాలు
త్వరలో పార్వతీపురంలో ప్రారంభించబోతున్న మా నూతన షోరూమ్‌లో పనిచేయుటకు
శారీస్, లేడీస్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్ సెక్షన్లలో నూతన మరియు అనుభవం కలిగిన
■ సూపర్‌వైజర్స్ ■ సేల్స్‌మెన్ ■ హెల్పర్స్ ■ క్యాషియర్స్
■ కంప్యూటర్ బిల్ రైటర్స్ ■ ఆల్టరేషన్ టైలర్స్ కావలెను
ఇంటర్వ్యూలు జరుగు తేదీలు :
నవంబర్ 28
ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు
ఇంటర్వ్యూలు జరుగు చిరునామా :
సాయిష్ ప్యాలెస్ A.C, మెయిన్ రోడ్, కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదురుగా, పార్వతీపురం
సంప్రదించవలసినది:
90631 49615
ఆకర్షణీయమైన జీతాలు, ప్రత్యేకమైన ఇన్‌సెంటివ్ ప్యాకేజీలు
ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాల (బయోడేటా, 2 లేటెస్ట్ పాస్‌పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరములు తప్పనిసరి) తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావలెను.
వివరాలు లేనిచో ఇంటర్వ్యూకు అనర్హులు.
SOUTH INDIA shopping mall
Textiles | Jewellery
ఆర్.టి.సి. కాంప్లెక్స్ ప్రక్కన, పార్వతీపురం

(c) eenadu

చట్టసభలో చిచ్చర పిడుగులు

మాక్ అసెంబ్లీలో మనోళ్ల సత్తా

స్పీకర్‌ను సీట్లో కూర్చోబెడుతున్న ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత తదితరులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, విజయనగరం అర్బన్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో విలువలు, రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. బుధవారం అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించింది. ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ ఒక్క రోజు ముఖ్యమంత్రిగా మన్యం ప్రాంతానికి చెందిన లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య వ్యవహరించి దుమ్మురేపారు. ప్రతిపక్ష నేత అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి హోదాలో మనోడు ఇచ్చిన సమాధానాలతో మాక్ అసెంబ్లీ మార్మోగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ప్రముఖులున్నా.. మనోళ్లు ఎంతో నిబ్బరంగా ఎలాంటి బెరుకు లేకుండా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు.

మన్యం జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు

రికార్డులో రాసుకోండంటూ..

ప్రతిపక్ష నేత సౌమ్య మాట్లాడుతూ.. 'ప్రభుత్వం తుపాను అంటూ హడావుడి చేస్తోంది. ఈక్రమంలో ఏడు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశించింది. మంచిదే అధ్యక్షా. కానీ వారి ఆకలిని కూడా నిషేధించారా? ఏడు రోజుల పాటు పస్తులు ఉండాలా? ప్రకటనలు చేస్తే సరిపోదు అధ్యక్షా.. ఈరోజు సాయంత్రం లోపు ప్రతి మత్స్యకారుని ఖాతాలో నిధులు జమచేయాలని డిమాండు చేస్తున్నా. దీనిని రికార్డుల్లో రాసుకోండి' అని సభను హోరెత్తించింది.

శాశ్వత పరిష్కారం..

ముఖ్యమంత్రి గౌతమ్ స్పందిస్తూ.. 'మీరు అడిగింది ప్యాకేజీ. ఇది తాత్కాలికం. నేను చూపబోయేది శాశ్వత పరిష్కారం. ఇది నామాట. రాసుకోండి రికార్డులో. తుపాను హెచ్చరికల వల్ల ఎప్పుడైతే వేటను నిషేధిస్తున్నామో.. ఆయా రోజులను ఉపాధి హామీ పని దినాలుగా పరిగణిస్తాం. మత్స్యకారుడు ఇంట్లో ఉన్నా కూలీ ఇస్తాం. నేరుగా ఖాతాలోనే జమవుతాయి. ప్రతి తుపాను సమయంలోనూ ఇదే విధానం అమలయ్యేలా చూస్తాం' అని బదులిచ్చారు. దీంతో సభ్యులంతా చప్పట్లు కొట్టారు.

విజయనగరం జిల్లా నుంచి మలిచర్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థి కర్రోతు ధనుష్‌కు మాట్లాడే అవకాశం దక్కింది. ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా వ్యవహరించాడు. సామాజిక మాధ్యమాల్లోకి 14 ఏళ్ల లోపు పిల్లల నిషేధం బిల్లుపై ఇలా మాట్లాడాడు..

'అధికార పక్షానికి చెందిన మంత్రి గారు ఉద్దేశం మంచిదే కావచ్చు. కానీ వారి సాంకేతిక పరిజ్ఞానం చూస్తేనే ముచ్చటేస్తోంది. 14 ఏళ్లలోపు పిల్లల్ని సామాజిక మాధ్యమాల్లోకి రాకుండా ఆపేస్తారట. అధ్యక్షా.. మన ఇంట్లో వైఫై పాస్‌వర్డ్ మర్చిపోతే దానిని కనిపెట్టి చెప్పేది ఆ పదేళ్ల పిల్లాడే. ప్రస్తుత తరం అన్నింటినీ తెలుసుకుంటోంది. ఇలా నిషేధించడం సరికాదు. ఆచరణ సాధ్యం కాని చట్టాలు తెచ్చి సమయాన్ని వృథా చేయొద్దు' అని ప్రభుత్వాన్ని నిలదీశాడు.

5న శివమణికి స్వర్ణ కంకణం ప్రదానం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో డిసెంబరు 4, 5వ తేదీల్లో విజయనగరంలో జరిగే ఘంటసాల జయంత్యుత్సవాల్లో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డ్రమ్స్ శివమణికి స్వర్ణ కంకణాన్ని ప్రదానం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.భీష్మారావు బుధవారం తెలిపారు. 4న ఉదయం గుమ్చీ కూడలిలోని ఘంటసాల విగ్రహానికి అభిషేకాలు, నివాళులు, ర్యాలీ, 5న ఉదయం ఆనందగజపతి ఆడిటోరియంలో 12 గంటల నిర్విరామ స్వరాభిషేకం, సాయంత్రం శివమణి ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఆయనను సన్మానిస్తామని చెప్పారు.

సైనిక పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం జనార్దనపురం గ్రామంలో సైనిక పాఠశాల ఏర్పాటుకు రక్షణ మంత్రిత్వశాఖ అవకాశం కల్పించింది. ఈమేరకు దరఖాస్తు చేసుకున్న రంగుముద్రి విద్యాసంస్థను డీఆర్వో హేమలత బుధవారం సందర్శించారు. పాఠశాల ఏర్పాటు కానున్న స్థలాన్ని, భవనాన్ని పరిశీలించారు.

గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు కృషి

కేంద్ర ప్రభుత్వ అధికారిణి సుజాత శర్మ

మెట్టుగూడ జలపాతం వద్ద కొబ్బరి బొండాల విక్రయదారులతో మాట్లాడుతున్న సుజాత శర్మ

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు అధికారులు కృషి చేయాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వ అధికారిణి సుజాత శర్మ అన్నారు. సీతంపేట పర్యటనకు వచ్చిన ఆమె బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం, పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అటవీ పంటల అభివృద్ధికి ఉపాధి, ఉద్యాన, జలవనరుల శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కోర్సులపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పాఠశాలల్లో తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం మెట్టుగూడ జలపాతాన్ని సందర్శించారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జేసీ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీవో చిన్నబాబు, డీడీ అన్నాదొర పాల్గొన్నారు.

చీపురుపల్లి గ్రామీణం: భారత రాజ్యాంగం అక్షరాల రూపంలో పెదనడిపల్లి విద్యార్థులు

కార్గో సంచిలో నేరాల డెలివరీ!!

- అక్రమంగా నిషేధిత వస్తువుల తరలింపు
- కానరాని గుర్తింపు పరికరాలు

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, పాలకొండ

ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయడంతో పాటు పార్శిల్ సేవలను ఆర్టీసీ విస్తరించింది. 2017లో కార్గోను ప్రారంభించింది. రోజురోజుకూ రెట్టింపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది. వస్తువులను తీసుకెళ్లేందుకు నామమాత్రపు రుసుము తీసుకుంటుండడంతో ఆదరణ లభిస్తోంది. దీనిని కొందరు ఆసరాగా చేసుకుంటున్నారు. నిషేధిత వస్తువులను తరలిస్తున్నారు. ఇటీవల పార్వతీపురంలో జరిగిన ఘటన ఈ పరిస్థితికి అద్దం పడుతోంది.

విజయనగరం కాంప్లెక్స్ ఆవరణలో కొరియర్ కేంద్రం

250 బుకింగ్‌లు..

విజయనగరం జోన్ పరిధిలో కార్గో ద్వారా రోజుకు సుమారు 250 వరకు బుకింగ్‌లు జరుగుతున్నాయి. ఈమేరకు రూ.40 వేల వరకు ఆదాయం వస్తోంది. నెలకు 7500 బుకింగ్‌ల ద్వారా రూ.12 లక్షలు సమకూరుతోంది. నిత్యం ఆశ్రయించేవారు 40 మంది వరకు ఉన్నారు.

తనిఖీలేవీ?

బుకింగ్ వ్యవస్థను ప్రైవేటు ఏజెన్సీలకే అప్పగించడంతో తనిఖీలు సరిగ్గా జరగడం లేదు. పార్శిల పైన ఒక పేరు రాసి ఉంటే.. లోపల మరో వస్తువు దర్శనమిస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు స్కానర్ పరికరాలను వినియోగించాలి. అవి లేకపోవడంతో నచ్చిన సరకును తరలిస్తున్నారు. ఈక్రమంలోనే నిషేధిత వస్తువులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాయి.

తక్కువ ధరలని..

మిగతా ట్రాన్స్‌పోర్టు, కొరియర్ సేవలతో పోల్చుకుంటే ఆర్టీసీలో తక్కువ ధరలతో రవాణా చేసుకోవచ్చు. ఏజెన్సీ సిబ్బంది తమవారైతే వారికి మరీ ఉపయోగకరం. ప్రైవేటు వారే ఒక మూట రూపంలో కట్టి కేవలం బరువు పై ప్రామాణికంగా చేసుకుని బుకింగ్ చేసుకుంటున్నారు. అంతే కాకుండా ఇక్కడ తనిఖీ కూడా అంతంత మాత్రం గానే ఉండటంతో అక్రమార్కుల ఆటలు చెల్లిపోతున్నాయి.

కార్గో విభాగానికి ఒక్కరే అధికారి ఉన్నారు. మూడు జిల్లాల పరిధిలో ఒక్కరే సూపర్‌వైజర్ పనిచేస్తున్నారు. డిపోల పరిధిలో డీఎంలు పర్యవేక్షించాలి. అయితే రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా నిఘా కొరవడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యేక పరికరాలు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని **విజయనగరం డిపో కమర్షియల్ విభాగం అసిస్టెంట్ ప్రబంధకురాలు హెచ్.దివ్య** తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామన్నారు. రూ.5 వేలు దాటితే తప్పనిసరిగా బిల్ ఉండాల్సిందేనన్నారు.

'బొత్స'కు భద్రతా లోపంపై విచారణకు జీఏడీ ఆదేశాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పైడితల్లి సిరిమానోత్సవంలో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణకు ప్రోటోకాల్, భద్రత లోపంపై విచారణ చేపట్టాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని జీఏడీ(జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) ప్రిన్సిపల్ సెక్రెటరీ ముకేష్‌కుమార్ మీనా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డిని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అక్టోబరు 7న జిల్లా కేంద్రంలో సిరిమానోత్సవం జరిగింది. ఏటా బొత్స కుటుంబ సభ్యులు డీసీసీబీ కార్యాలయ ఆవరణలో కూర్చునేవారు. ఈసారి వారి కోసం ఆర్డీవో కార్యాలయం వద్ద వేదిక ఏర్పాటు చేశారు. సిరిమాను తిరిగే సమయంలో వేదిక ఒక్కసారిగా కూలిపోవడంతో ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో పాటు పోలీస్ అధికారి, మరో బాలికకు గాయాలయ్యాయి. దీనిపై బొత్స సత్యనారాయణ ఫిర్యాదుతో విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

మేలుజాతి పశువుల కోసం పిండ మార్పిడి

బొబ్బిలి, న్యూస్‌టుడే: మేలుజాతి పశువుల కోసం పశువుల్లో పిండ మార్పిడి విధానం తీసుకొచ్చినట్లు పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం బొబ్బిలి డీడీ కార్యాలయంలో మాట్లాడారు. నెల్లూరు జిల్లా నుంచి పిండం తీసుకొచ్చి, పశువుల బ్రీడింగ్ పరీక్షలు నిర్వహించాక మార్పిడి చేస్తున్నామన్నారు. ఎంతో ఖరీదైన ఈ సేవలను రైతులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఇందుకు జిల్లాలో ఇద్దరు వైద్యులకు శిక్షణ ఇచ్చామన్నారు. లింగ నిర్ధారిత వీర్యం ఇంజెక్షన్లు కూడా సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రూ.150కు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడతలో మన్యంలో 1260 మినీ గోకులాలు నిర్మించడానికి అనుమతులు వచ్చాయన్నారు.

లీకు మూయరు.. నీరు ఆగదు

గంట్యాడ మండలంలోని తాటిపూడి జలాశయం నుంచి సాగునీటి కాలువ ద్వారా నీరు వృథాగా పోతోంది. ఏటా ఖరీఫ్ సమయంలో గంట్యాడ, జామి, ఎస్.కోట మండలాలకు చెందిన 15 వేల ఎకరాలకు పైగా నీరు అందించాల్సి ఉంది. 1968లో నిర్మించిన సాగునీటి కాలువల రెగ్యులేటర్ తలుపులు పూర్తిగా తుప్పు పట్టడంతో నీరు వృథా అవుతోంది. మరమ్మతులు చేపట్టి వృథాను అరికట్టే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ప్రాజెక్టు ఏఈ శంకర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, రెగ్యులేటర్ గేట్లు పాతవి కావడంతో లీకవుతున్నాయని, రూ.8.5 లక్షల ఓఅండ్‌ఎం నిధులతో కొత్త గేట్లకు అంచనాలను సిద్ధం చేశామన్నారు. మంజూరు కాగానే ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ(తాటిపూడి)

అంబటివలసలో భక్తిశ్రద్ధలతో సాయి స్తూపం ప్రారంభం

విజయనగరం మండలం అంబటివలస ఉమామహేశ్వరినగర్‌లోని కాశీవిశ్వనాథ షిర్డీసాయి బాబా ఆలయంలో ఏర్పాటు చేసిన సాయినాథుని స్తూపాన్ని బుధవారం ప్రారంభించారు. భక్తులు తరలిరావడంతో ఆధ్యాత్మికత ఉట్టిపడింది. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

రామనారాయణంలో జోగేశ్వరరావు పూజలు

శిల్పాలను చూస్తున్న ఛైర్మన్ జోగేశ్వరరావు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ శాసన సభా అంచనాల కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు, సభ్యుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు బుధవారం రాత్రి విజయనగరం సమీపంలోని రామనారాయణం ఆలయంలో సీతారాములకు పూజలు నిర్వహించారు. అనంతరం శిల్పాల రూపంలో ఉన్న శ్రీరాముడి జీవితచరిత్రను తెలుసుకున్నారు. 60 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహంపై ప్రదర్శించిన హనుమాన్ చాలీసాను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ధర్మకర్త నారాయణం శ్రీనివాస్, ఆర్డీవో దాట్ల కీర్తి, దేవాదాయ శాఖ అధికారిణి శిరీషా, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం సాలూరు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హేమంత్ ఆధ్వర్యంలో మండవిల్లి రాజగోపాల్, అనిత దంపతులు పూజలు చేశారు. వాసవీ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సేవలందించారు. – న్యూస్‌టుడే, సాలూరు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

200 చ॥గ॥ S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

భోగాపురం పోలిపల్లి హైవే ఫేసింగ్ రెవిడి తగరపువలస VMRDA పంచాయతీ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 97015 98389.

JOBS

కావలెను

ఆఫీసు అకౌంటెంట్ (మహిళ): B.Com పాస్ అయ్యి అనుభవం గల రాజాం పరిసర ప్రాంత స్థానిక మహిళ కావలెను. జీతం: 15000 నుండి 20,000 వరకు సంప్రదించండి: K.R.K. BUILDERS & DEVELOPERS శ్రీవారి టౌన్‌షిప్ సారథి రోడ్, రాజాం సెల్: 9666151133, 9440706846

ఉచిత శిక్షణ, భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు. గాజువాకలో. అర్హత: 10 ఆపైన. వయసు: 18-30. ✆ 9573366622, 9959617457.

విజయనగరం & పార్వతీపురం జిల్లాలలో ప్రముఖ హెల్త్ ప్రొడక్ట్ సేల్ చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. దీనివలన కుటుంబ సభ్యులకు ఆదాయం వస్తుంది. ✆ 6301773853

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఏపీ ఎన్జీఓ సంఘం యూనిట్ ఎన్నిక

ఎన్నికైన సభ్యులతో ఎన్జీఓ నాయకులు

పార్వతీపురం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పార్వతీపురం తాలూకా యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. డిసెంబరు 3న ఎన్నిక జరగాల్సి ఉండగా.. బుధవారం నామినేషన్లు స్వీకరించే ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. సాయంత్రానికి అన్ని పోస్టులకు ఒక్కొక్క నామపత్రాలే దాఖలు కావడంతో కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు ఆర్.ఈశ్వరరావు, ఎస్ఎస్ ప్రకాశరావు ప్రకటించారు.

కార్యవర్గం ఇదే.. ఎస్.దుర్గాప్రసాద్(అధ్యక్షుడు), జె.విక్టర్(కార్యదర్శి), జి.వినయ్‌కుమార్(కోశాధికారి), వై.సత్యనారాయణ(సహ అధ్యక్షుడు)తో పాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా మరో పన్నెండు మంది ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా నాయకుడు జీవీఆర్ఎస్ కిశోర్, సంగమేశ్వరరావు, సూర్యనారాయణ, వెంకటనాయుడు, ఎస్వీ రమణ, రామకృష్ణ తదితరులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పతకాలతో క్రీడాకారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలో 24, 25 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో మన్యం జిల్లాకు చెందిన బి.వినీత(బందలుప్పి) జాతీయ స్థాయికి ఎంపికైంది. జి.లాస్యప్రియ కాంస్య పతకం దక్కించుకుంది. విజయనగరానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు జాతీయ స్థాయి అవకాశం దక్కిందని శిక్షకుడు గోపాల్ తెలిపారు.

రీసర్వేతో రైతులకు అదనపు ప్రయోజనాలు

రైతుతో మాట్లాడుతున్న త్రివిక్రమరావు

పాలకొండ, గ్రామీణం, వీరఘట్టం, కొమరాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న రీసర్వేతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పారదర్శకంగా భూముల వివరాలు నమోదు చేసేందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు సర్వే విభాగం(అమరావతి) డిప్యూటీ డైరెక్టర్ టి.త్రివిక్రమరావు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా బుధవారం పాలకొండ మండలంలోని గొట్టమంగళాపురంలో రైతులతో మాట్లాడారు. భూమికి సంబంధించి ప్రత్యేకంగా ఎల్‌పీఎం అందిస్తున్నామన్నారు. దీని ద్వారా తమ భూముల పరిస్థితిని ఎక్కడి నుంచైనా తెలుసుకునే వీలుందన్నారు. 2027 డిసెంబరు నాటికి పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 965 గ్రామాలకు 317 ప్రాంతాల్లో పూర్తయిందన్నారు. జిల్లా సర్వే అధికారి టి.లక్ష్మణరావు, డీపీవో త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరఘట్టం, కొమరాడ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

పరీక్ష కేంద్రంలో చూచిరాత

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డిగ్రీ, పీజీ పరీక్షలలో 8 మంది విద్యార్థులు పట్టుబడ్డారు. కొత్తవలసలోని ఓ డిగ్రీ కళాశాలలో ఏడుగురు చూచి రాస్తుండగా తనిఖీ బృందం పట్టుకుంది. అక్కడే ఒక విద్యార్థికి బదులు మరొకరు రాస్తున్నట్లు గుర్తించారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ఏయూ అధికారులకు స్క్వాడ్ సిఫార్సు చేసింది. వీరిలో ఒకరికి బదులుగా పరీక్ష రాసిన వేరొక వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దూర విద్యా కేంద్రం సంచాలకుడు ఆచార్య డి.ఎ.నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి అండ

చెక్కు ఇస్తున్న ఎస్పీ తదితరులు

విజయనగరం పట్టణం: కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో బొబ్బిలి రామకోటి మరణించాడు. ఈమేరకు బాధిత కుటుంబానికి పోలీసు శ్యాలరీ ప్యాకేజ్ ప్రయోజనంగా స్టేట్‌బ్యాంక్ మంజూరు చేసిన రూ.కోటి చెక్కును ఆయన సతీమణి రమకు ఎస్పీ దామోదర్ అందజేశారు. ఏఎస్పీ పి.సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు. ● రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్పీ నివాళులర్పించారు.

చెట్టు పైనుంచి జారిపడిన వ్యక్తి మృతి

కొమరాడ, న్యూస్‌టుడే: చెట్టు పైనుంచి జారి పడిన వ్యక్తి మృతిచెందిన ఘటన కొమరాడ మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం అల్లువాడకు చెందిన బి.సతీష్(28) మంగళవారం సాయంత్రం జీలుగ చెట్టు పైనుంచి జారిపడిన విషయం తెలిసిందే. వెంటనే కుటుంబ సభ్యులు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆయన తల్లి బంగారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. సతీష్‌కు భార్య ప్రియాంక, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పురుగు మందు తాగిన మహిళ మృత్యువాత

జగ్గినేని గౌరి (పాతచిత్రం)

గజపతినగరం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు తాళలేక ఓ మహిళ పురుగు మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిన ఘటన గజపతినగరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూదేవిపేటకు చెందిన జగ్గినేని గౌరి(43) కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపానికి గురై మంగళవారం పురుగుమందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె కుమార్తె పూజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ఐఐటీ, నీట్ శిక్షణకు రెండు కళాశాలలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా సింహాచలం, సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని మహాత్మా జ్యోతిబా పులే వెనుకబడిన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ శిక్షణ తరగతులకు కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఆ పాఠశాలల కార్యదర్శి మాధవీలత తెలిపారు. జమ్మాదేవిపేట సమీపంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను బుధవారం వీరు సందర్శించారు. సింహాచలంలో బాలుర, పుట్టపర్తిలో బాలికల కళాశాలలు ఏర్పాటు కానున్నాయని, వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థులు వీటిల్లో ఐఐటీ, నీట్ శిక్షణ పొందవచ్చని, ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎక్స్ అఫీషియో కార్యదర్శి సత్యనారాయణ, మాధవీలత

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

(c) eenadu

ట్యాపులు విరిగాయని నీళ్లు ఆపేశారు!

కురుపాం మండలంలోని కిచ్చాడ మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాడు-నేడులో భాగంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాపుల పరిస్థితి ఇది. కొందరు ఆకతాయిలు ట్యాపులు విరగొట్టారని, తాగునీరు వృథా అవుతుండటంతో పూర్తిగా సరఫరా ఆపేసినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టామన్నారు. ట్యాపుల మరమ్మతులకు స్వల్ప మొత్తంలోనే ఖర్చవుతుందని, ఆ దిశగా పాఠశాల వర్గాలు దృష్టిపెడితే పిల్లలకు నీటి కష్టాలు తప్పుతాయని తల్లిదండ్రులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ఏళ్లుగా నిరుపయోగంగా

సాలూరు పురపాలికలో సామాజిక మరుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసేందుకు రెండేళ్ల కిందట ప్రభుత్వం అందించిన వాహనం దుస్థితి ఇది. చోదకుడు లేరని ఇప్పటి వరకు వినియోగించలేదు. 29 వార్డులలో 20 వరకు మరుగుదొడ్ల ట్యాంకులు నిండి దుర్వాసన వస్తున్నాయి. అయినప్పటికీ రూ.15 లక్షలు విలువ చేసే ఈ వాహనాన్ని ప్రారంభించడం లేదు. ఇప్పటికే ఇంజిన్ దెబ్బతింది. పరిశీలించి, వినియోగానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ టీవీ.రత్నకుమార్ తెలిపారు.

– న్యూస్‌టుడే, సాలూరు

రోడ్డుపై నీరు..వెళ్లేది ఎలా సారు!

నగర పంచాయతీ పరిధిలో సాగునీరు రహదారులపై వృథాగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం సాగునీరు శివారు కాలువల్లో విస్తారంగా ప్రవహిస్తోంది. సాగునీటి కాలువలు సక్రమంగా లేకపోవడంతో నీలమ్మకాలని, ఆసుపత్రి రహదారి, నీలమాంబ దేవాలయ వీధుల్లో రోడ్లపై నీరు ప్రవహించడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. –న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

ఆక్రమిత స్థలంలో కంచె తొలగింపు

కలెక్టరేట్ ప్రాంగణం: పార్వతీపురం పట్టణం వరహాల గెడ్డపై ఆక్రమణకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు ఆధ్వర్యంలో ఆక్రమిత స్థలంలో కంచె తొలగించారు. సబ్‌కలెక్టర్ స్థాయి అధికారులు వచ్చి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారిస్తే ఆక్రమణదారులు కంచె ఎలా వేస్తారని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండ ఉండడంతోనే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గెడ్డ పోరంబోకు అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ధాన్యం సిద్ధం... తెరుచుకోని కేంద్రం

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికీ మండలంలో ప్రారంభించకపోవడంతో రైతులంతా ఎదురుచూపులు చూస్తున్నారు. మండలంలో 15వేలకు పైగా పంట భూముల్లో వరి సాగు చేశారు. రోజులు గడుస్తున్నా కేంద్రాలు ప్రారంభించక పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుపాను ప్రకటనల నేపథ్యంలో పంటను నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల్లో కేంద్రాలు ప్రారంభిస్తామని వ్యవసాయశాఖ ఏఈ రత్నకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

గోపాలపురం గ్రామం వద్ద సిద్ధంగా ఉంచిన ధాన్యం బస్తాలు

తెరపై ఈనాడు

★ శ్రీ సినిమా(ఎస్‌వీబీ): **రాజు వెడ్స్ రాంబాయి, మఫ్టీ పోలీసు** ★ టీబీఆర్: **ప్రేమంటే, 12ఎ రైల్వే కాలనీ**

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో బుధవారం... సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో..రూపాయల్లో) టమాటా: 52, వంకాయలు: 60, బెండ: 50, బీర: 47, దొండ: 75, చిక్కుడు: 47, పచ్చిమిర్చి: 50, కాకర: 35, క్యారట్: 65, బీట్‌రూట్: 50, ఉల్లి: 23, బంగాళదుంపలు: 22, అల్లం: 85 వెల్లుల్లి: 70, క్యాప్సికం: 75, అరటికాయ: 5, ఆనపకాయ: 12

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: పెదగుడబ బీసీ కాలనీలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు లేక అవస్థలు పడుతున్నాం. **-ధర్మారావు, పెదగుడబ** ★: పక్కా కాలువలు, రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. **-గోపాలరావు, ఈవోపీఆర్డీ** –న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

?: మరిపివలస రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంకుకు రక్షణ గోడ లేకపోవడంతో పరిసరాలు కలుషితమవుతున్నాయి. **- రామినాయుడు** ★: రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- పవన్‌కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

?: మొండెంఖల్లు పంచాయతీ పరిధిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **- శివ, స్థానికుడు** ★: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. **-ఎ.గౌరీశంకరరావు, సర్పంచి** -న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

వ్యర్థాల వెతలు... మొదటికే కథలు

న్యూస్‌టుడే, పాలకొండ

పాలకొండ నగరపంచాయతీలో చెత్త సమస్య మళ్లీ మొదటికే వచ్చింది. గతంలో ప్రజలు వద్దు అన్న చోటే వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. దీంతో చెత్త తలనొప్పి మళ్లీ ప్రజల చెంతకే చేరింది. మంగళవారం నుంచి పట్టణంలో సేకరించిన వ్యర్థాలు నివాస ప్రాంగణాలు, కార్యాలయాల పరిసరాల్లో వేస్తుండడంతో ప్రాంతీయులు పరేషాన్ అవుతున్నారు.

శాఖా గ్రంథాలయం ఎదురుగా చెత్త కుప్ప

ముక్కుమూసుకుని చదవాల్సిందే..

పాలకొండ శాఖా గ్రంథాలయాన్ని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం వ్యర్థాల మయమైంది. నగర పంచాయతీ కార్యాలయం, ప్రధాన మార్కెట్టు, చేపల బజారు, నివాస సముదాయాలతో చుట్టూ ప్రజలు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. ఇంత జనసందోహం ఉన్న ప్రాంతంలో చెత్తను వేస్తుండడం వల్ల అన్ని వర్గాల ప్రజలు, గ్రంథాలయాలకు వచ్చే పాఠకులు ముక్కు మూసుకొని చదువుకోవాల్సిన పరిస్థితి. గతంలో ఈ ప్రాంతాన్ని డంపింగ్ యార్డుగా వినియోగించడంతో స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అప్పుడు తెదేపా నేతల చొరవతో సమస్య పరిష్కారమైంది.

★ పట్టణం	: పాలకొండ
★ వార్డులు	: 20
★ వీధులు	: 250
★ జనాభా	: 35వేలు
★ ట్రేడ్ లైసెన్స్ దుకాణాలు	: 473
★ మొత్తం దుకాణాలు	: వెయ్యికి పైగా
★ రోజూ సేకరిస్తున్న చెత్త	: 14 టన్నులు
★ పారిశుద్ధ్య సిబ్బంది	: 59

తాత్కాలిక ఏర్పాట్లే

శాశ్వత డంపింగ్‌యార్డ్‌కు స్థలాలను పరిశీలిస్తున్నాం. చెరువులో చెత్తను శుభ్రం చేసేనంత వరకు మాత్రమే ప్రత్యామ్నాయంగా గ్రంథాలయం వద్ద చెత్తను వేస్తున్నాం.

-రత్నరాజ్, కమిషనర్, నగర పంచాయతీ

చెరువులో చెత్త ప్రవాహం

పట్టణానికి శాశ్వత డంపింగ్‌యార్డు లేకపోవడంతో ఓని రహదారిలోని బత్తులవాని చెరువే ఏడాది నుంచి దిక్కయింది. చెరువులో వ్యర్థాలు రోజురోజుకీ ఎక్కువై కాంపాక్టు వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే ఈ చెరువు ఖాళీ చేయాలంటూ జలవనరుల శాఖ అధికారులు నోటీసులు ఇచ్చారు. వ్యర్థాలు వేయడం వల్ల పంట కలుషిత నీటితో పాడవుతుందని రైతులు ఆందోళన చేస్తున్నారు.

తీరని స్థల సమస్య

పాలకొండ నగర పంచాయతీలో ప్రతి రోజూ 14 టన్నుల వరకు చెత్తను సేకరిస్తున్నారు. సిరికొండ, అట్టలి కొండ, టీడీపారాపురం, సింగన్నవలస ప్రాంతాల్లో స్థలాలను గుర్తించినప్పటికీ స్థానికుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం కావడంతో సమస్య మరింత జటిలమైంది. ఇటీవల విజయరాంపురం వద్ద స్థలాలు గుర్తించారు. పరిశీలించిన ఉన్నతాధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ ప్రతిపాదనను తిరస్కరించారు. ప్రత్యామ్నాయం చూపకపోవడంతో సమస్య తీరడంలేదు.

గళం విప్పారు.. ప్రశంసలు పొందారు

పోటీలో ప్రసంగిస్తున్న విద్యార్థిని

'ఈనాడు' సామాజిక స్ఫూర్తితో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీజన్ పాఠశాల వ్యవస్థాపకుడు కె. శ్రీనివాస్ అన్నారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభాపాటవ పోటీలను పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోను ప్రభావం' అంశంపై ప్రసంగ పోటీలు జరిగాయి. తొమ్మిదో తరగతి చదువుతున్న పి.విష్ణుప్రియ, వి.జగదీశ్వరశర్మ, ఐశ్వర్యరాజ్‌సింగ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' పక్షాన పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాస్, ప్రిన్సిపల్ నాగరాజు బహుమతులను అందజేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

విజేతలతో శ్రీజన్ పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీనివాస్, ప్రిన్సిపల్ నాగరాజు తదితరులు

పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత సహాయ కార్యదర్శి ఐషీ ఘోష్, రాష్ట్ర అధ్యక్షుడు కె.రామ్మోహన్ కోరారు. బుధవారం కురుపాం మండలం శివన్నపేటలో ఉన్న గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి వసతి గృహ పరిసరాలు పరిశీలించారు. ఐటీడీఏ పాఠశాలల్లో చోటుచేసుకున్న మరణాలకు సంబంధించిన కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రజాస్వామ్యంలో యువత బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాస రావు, తిరుపతి రావు, సీతారాం, ఎస్ఎఫ్ఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐషీ ఘోష్

24 గంటలు... 250 సమస్యలు

సమస్య పరిష్కరిస్తున్న గోపాలపురం సర్పంచి జగదీష్

పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రజల సమస్యలు తెలుకునేందుకు చేసిన నూతన ప్రయత్నానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. గడచిన 24 గంటల్లో 250 వరకు సమస్యలు వచ్చాయి. ప్రధానంగా రహదారుల విస్తరణ, తల్లికి వందనం, పాఠశాలలో మహిళలకు మరుగుదొడ్ల సమస్య, ధాన్యం విక్రయాలు ఇలా నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున సమస్యలు వస్తున్నాయి. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని చిలకలపల్లి, అంపావల్లి, గంగాడ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పార్వతీపురం సబ్ కలెక్టర్ వైశాలి బుధవారం తనిఖీ చేశారు. ధాన్యం నమూనాల సేకరణ, ట్రక్‌షీట్లు జనరేట్ చేసే ప్రక్రియ, తేమశాతం తెలుసుకునే విధానం, రైసు మిల్లులకు ధాన్యం తరలింపు తదితర అంశాలపై నిర్వాహకులతో మాట్లాడారు. పౌరసరఫరాల శాఖ ఉప తహసీల్దారు భానుప్రసాద్, మండల వ్యవసాయాధికారి శివగణేష్ పాల్గొన్నారు.

అంపావల్లిలో ట్రక్ షీట్ల జనరేట్ ప్రక్రియపై మాట్లాడుతున్న వైశాలి

బీఎల్‌వోల పాత్ర కీలకం

మాట్లాడుతున్న ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పి.ధర్మాచంద్రరెడ్డి

కురుపాం గ్రామీణం, జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో బీఎల్‌వోలది కీలకమైన పాత్రని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.ధర్మాచంద్రరెడ్డి అన్నారు. బుధవారం జియ్యమ్మవలస మండలం చినమేరంగి పాలిటెక్నికల్ కళాశాలలో బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని, బీఎల్‌వోలు వివాదాలకు తావులేకుండా అర్హుల పేర్లను జాబితాలో చేర్చి, అనర్హుల పేర్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, కొమరాడ మండలాల తహసీల్దార్లు కె.జయ, ఎన్.అప్పారావు, ఎన్.శేఖర్, పి.బాల, సీహెచ్.సత్యనారాయణ, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పందించి కొత్తవి ఏర్పాటు చేశారు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: గరుగుబిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 7బి, 9బి, 10బి తరగతి గదుల్లో విద్యుత్తు బోర్డుల దుస్థితిపై ఈనెల 14న ఈనాడులో 'ప్రాణాలతో చెలగాటమా?' శీర్షికన వార్త ప్రచురించారు. దీంతో స్పందించిన హెచ్‌ఎం తేజస్వని మరమ్మతులు చేయించారు.

తీగలను తొలగించారు..

స్పందనకు వందనం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని వేంకటేశ్వర కాలనీలో విద్యుత్తు స్తంభాలను అల్లుకుని ప్రమాదకరంగా ఉన్న లతలను బుధవారం విద్యుత్తు శాఖ సిబ్బంది తొలగించారు. దీనిపై ఈనెల 18న 'ఈనాడు'లో మొక్కలు కాదు.. విద్యుత్తు స్తంభాలు శీర్షికన వార్త ప్రచురితమయ్యింది. స్పందించిన ఏఈ నాగేశ్వరరావు చర్యలు తీసుకున్నారు.

'విచారణాధికారిని తక్షణమే మార్చాలి'

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏలో అవినీతి, అక్రమ బదిలీలు, ఇతరత్రా అంశాలపై రాష్ట్ర ఉన్నతాధికారులకు తామిచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం నిర్వహించాల్సిన విచారణ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వాయిదా వేయడం దళితులను అవమానించడమే అవుతుందని దళిత ఆదివాసీ ప్రజా సంఘాల ఐకాస శ్రీకాకుళం జిల్లా కన్వీనర్ డి. గణేష్, ఇతర నాయకులు పేర్కొన్నారు. విచారణ అధికారి ట్రైకార్ ఎండీ మణికుమార్ హాజరవుతారనే సమాచారంతో తామంతా సీతంపేట ఐటీడీఏకు వచ్చామన్నారు. ఈ అధికారిపై తమకు నమ్మకం లేదని అతన్ని తప్పించి, వేరే వారితో విచారణ జరిపించాలన్నారు.

శిక్షణ ఇచ్చారు..

పాలకొండ గ్రామీణం : పాలకొండ నియోజకవర్గ పరిధిలోని బీఎల్‌వోలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఉప తహసీల్దారు ఎంఎన్ ప్రసాద్, ఎన్నికల డీటీ శేఖర్, సిబ్బంది తర్ఫీదు నిర్వహించారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

వీరఘట్టం : ధాన్యం విక్రయాల విషయంలో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించాలని పౌరసరఫరాల శాఖ డీఎం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని హుస్సేనుపురం గ్రామంలో బుధవారం ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు.

విద్యార్థికి అభినందన

పాలకొండ: పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బిల్లకుర్తి నవీన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపాడు. రాష్ట్రస్థాయిలో ద్వితీయస్థానం సాధించిన సందర్భంగా బుధవారం విద్యార్థిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వామపక్ష నాయకుల నిరసన

కలెక్టరేట్ ప్రాంగణం : వ్యవసాయ, కార్మిక చట్టాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వెనక్కి తీసుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. నాయకులు బంటు దాసు, ఎం.కృష్ణమూర్తి, వై. మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు నిధులకు డిమాండ్

పాచిపెంట: పాచిపెంట పెద్దగెడ్డ జలాశయం ముంపు గ్రామం కొటికిపెంట నిర్వాసిత కుటుంబాలకు కేటాయించిన కాలనీలో ఇళ్ల నిర్మాణాలకు అదనపు నిధులు అందించాలని కోరుతూ గ్రామ సర్పంచి అప్పలనాయుడు, నిర్వాసితులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవో పాత్రోను కలిసి వినతి పత్రం అందజేశారు.

రహదారికి మోక్షం

సాలూరు గ్రామీణం: సంపెంగిపాడు పంచాయతీ లోని సీకుపాడు గ్రామానికి కురుకుట్టి పంచాయతీ నందేడువలస నుంచి రహదారి నిర్మాణానికి సర్పంచులు చంద్రయ్య, ఎండమ్మ తదితరులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఏళ్లనాటి తమ విన్నపం కార్యరూపం దాల్చుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం

పాచిపెంట: మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన నిర్వహించిన అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీడీవో పాత్రో బడ్జెట్ చదివి వినిపించారు. 2025-26 సవరణ బడ్జెట్ రూ. 7,29,600, 2026-27 అంచనా బడ్జెట్ రూ. 7,37,200గా ఉందన్నారు. వైస్ ఎంపీపీ నారాయణ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉప ఉత్పత్తులతో ఆదాయం

కురుపాం గ్రామీణం: చిరుధాన్యాలతో ఉప ఉత్పత్తులు తయారు చేసి ఆదాయం పొందవచ్చని కేవీకే గృహ విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త ఉమాజ్యోతి సూచించారు. బుధవారం మండలంలోని గుజ్జువాయి పంచాయతీ కొత్తగూడ గ్రామంలో గిరిజన మహిళలకు చిరుధాన్యాలతో తయారు చేసే వంటకాలపై శిక్షణ ఇచ్చారు.

ఎరువుల దుకాణం సీజ్

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణంలోని కార్గిల్ కూడలి వద్ద ఉన్న శ్రీసాయి రైతు డిపోను సీజ్ చేస్తున్నట్లు సాలూరు వ్యవసాయశాఖ ఏడీ జి.సత్యవతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో పలు ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. శ్రీసాయి రైతు డిపోలో లైసెన్స్ తప్ప ఎటువంటి రికార్డులు చూపని కారణంగా విక్రయాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు.

విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

కురుపాం గ్రామీణం : విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం మండలం శివన్నపేటలో పాఠశాలకు మంజూరైన నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నదాత సుఖీభవ- రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఏఎంసీ ఛైర్మన్ కడ్రక కళావతి, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రంజిత్‌కుమార్ నాయక్, నాయకులు భారతి, రంజిత్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోదుగలో వైద్యశిబిరం

పాచిపెంట: మోదుగ గిరిజన గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి నందినికి మలేరియా నిర్ధారణ కావడంతో పాచిపెంట పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం రాత్రి చిన్నారికి జ్వరం రావడంతో తండ్రి లచ్చయ్య పీహెచ్‌సీకి తీసుకు వచ్చారు. వైద్యపరీక్షలు నిర్వహించగా మలేరియా నిర్ధారణ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 44 మందికి పరీక్షలు చేయగా ఎవరికీ మలేరియా లేదని వైద్యశిబిరాన్ని సందర్శించిన సర్పంచి సావిత్రి, ఉప ఎంపీడీవో మల్లేశ్వరరావు తెలిపారు. ఆరోగ్య సహాయకులు ఎం.వెంకటరమణ, సిబ్బంది ఉన్నారు.

తొలగిన అడ్డంకులు

సాలూరు: రైతులు పత్తి పంటను విక్రయించేందుకు అడ్డంకులు తొలగాయి. సీఎం యాప్‌లో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గతంలో ఆన్‌లైన్ అవస్థలు ఉండేవి. వాటిని పరిష్కరించేందుకు అధికారులు హెల్ప్‌లైన్ నంబరు 96766 08792 ఏర్పాటు చేశారు. దీంతో తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల పరిధిలో 4700 ఎకరాల్లో 1200 మంది రైతులు పత్తి పంట వేశారు.

సర్పంచి చెక్ పవర్ రద్దు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగ వ్యవహారంలో ఇప్పటికే నలుగు పంచాయతీ కార్యదర్శులపై వేటు పడింది. తాజాగా బుధవారం సర్పంచి చెక్ పవర్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తూ ఎంపీడీవో కార్యాలయానికి జిల్లా కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంటి పన్ను వసూలు అక్రమాలతో పాటు, 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేశారని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీంతో డీపీవో కొండలరావు క్షేత్రస్థాయిలో రికార్డులు పరిశీలించి, సంబంధిత సిబ్బందితో పాటు సర్పంచి చెక్ పవర్‌ను తాత్కాలికంగా రద్దు చేసి ఎంపీడీవో రమేష్‌కు బాధ్యతలు అప్పగించారు.

6న ఏపీ ఎన్జీవో కురుపాం యూనిట్ ఎన్నికలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కురుపాం తాలూకా యూనిట్ ఎన్నికలు డిసెంబరు 6వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి జె.విక్టర్, అసిస్టెంట్ ఎన్నికల అధికారి ఎస్.దుర్గాప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యూనిట్‌లో 510 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉండగా ప్రెసిడెంట్, సెక్రటరీ, కోశాధికారి సహ 15 పోస్టులకు గానూ కురుపాం పింఛనుదారుల భవనం వద్ద ఈ నెల 29న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. కురుపాం తాలూకా యూనిట్‌లో ఉన్న కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి మండలాల్లో గల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సభ్యులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

9న ఎన్జీవో పాలకొండలో..

సీతంపేట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారుల సంఘం పాలకొండ తాలూకా యూనిట్ ఎన్నికలు వచ్చే నెల తొమ్మిదో తేదీన పాలకొండ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వై.వి.సత్యనారాయణ, సహాయ ఎన్నికల అధికారి కె.విజయ కుమార్ తెలిపారు. 15 పోస్టులకు వచ్చే నెల రెండో తేదీ ఉదయం పది నుంచి 12 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. పాలకొండ గ్రామీణ, పట్టణం, సీతంపేట, వీరఘట్టం, భామిని మండలాల్లో గల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సభ్యులంతా పాల్గొని ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా సహకరించాలని కోరారు.

అభివృద్ధికి అన్నివిధాలా సహకారం

బొడ్డగూడ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న సుజాతశర్మ, కలెక్టర్ ప్రభాకరరెడ్డి

భామిని, న్యూస్‌టుడే: గిరిజనుల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు అన్ని శాఖలు తగు చర్యలు తీసుకుని ప్రతిపాదనలు పంపిస్తే అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని కేంద్ర ప్రభుత్వ అధికారి డాక్టర్ సుజాత శర్మ అన్నారు. బుధవారం మండలంలోని పలు ప్రాంతాలను ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ ప్రభాకరరెడ్డి సందర్శించారు. బొడ్డగూడ అంగన్‌వాడీ కంటైనర్‌ని పరిశీలించి అక్కడ చిన్నారుల ఎత్తు, బరువులను చూసి, వారితో కాసేపు ముచ్చటించారు. మనుమకొండ గ్రామంలో పలు అంశాలపై సర్పంచి నిమ్మల కేశవరావు, మహిళలతో మాట్లాడారు. బత్తిలి పీహెచ్‌సీని సందర్శించి పలు రికార్డులను పరిశీలించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

రాజ్యాంగమే మేటి

పార్వతీపురం, జీఎల్‌పురం, పాచిపెంట, న్యూస్‌టుడే: ఎవరైనా రాజ్యాంగాన్ని అనుసరించి పనిచేయాల్సిందేనని కలెక్టరు కార్యాలయంలో విభాగాధికారులు పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పరిపాలనాధికారి చిన్నారావు, విభాగాధికారులు శ్రీరామమూర్తి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీఎల్‌పురంలో: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అధికారులు

పాచిపెంట మండలం కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ

శరవణం.. శరణు

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో బుధవారం సుబ్రహ్మణ్యం షష్ఠి సందర్భంగా భక్తులు పోటెత్తారు. వల్లి, దేవసేన సమేత అనంత సుబ్రహ్మణ్య స్వామికి క్షీర, పంచామృతం, విభూతితో అభిషేకాలు చేశారు. బైపాస్ రోడ్డులోని అయ్యప్ప దేవాలయం సన్నిధానం ఆధ్వర్యంలో స్వాములు బుధవారం పాల కావుళ్లతో నగర సంకీర్తన చేశారు. స్వామి స్మరణతో ముందుకు సాగారు. పాలతో స్వామికి అభిషేకం చేశారు. పట్టణ ప్రధాన రహదారిలోని పార్వతీదేవి ఆలయంలో సుబ్రమణ్య స్వామికి సామూహిక పూజలు జరిపించారు.

బలిజిపేట: తుమరాడ గ్రామంలో సుబ్రహ్మణ్య షష్ఠి, ఆలయం ఎనిమిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

పాలకొండ: పాలకొండ నక్కలపేట, ఆంజనేయనగర్‌లోని సుబ్రహ్మణ్య మండపాల్లో బుధవారం సుబ్రహ్మణ్యషష్ఠి పూజలు వైభవంగా నిర్వహించారు.

ఉమారామలింగేశ్వర ఆలయంలో అలంకరణలో స్వామి

నగర సంకీర్తన చేస్తున్న అయ్యప్ప స్వాములు

క్షేత్రసహాయకుడి మృతి

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోగల పెద్దవలస జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్రసహాయకుడు **ఎం.లక్ష్మణరావు**(50) ఆకస్మికంగా మృతిచెందారు. బుధవారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా గుండెలో నొప్పి రావడంతో పాచిపెంట పీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

బాకీ నగదు అడిగిన మహిళపై దాడి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: బాకీ డబ్బులు అడిగినందుకు మహిళపై దాడి చేసిన ఘటన పార్వతీపురం శివారు కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. బాధితురాలి వివరాల మేరకు... నవిరి కాలనీకి చెందిన మహిళ టీ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తోంది. గ్రామానికి చెందిన వ్యక్తి అరువుపై టీ, టిఫిన్ తిన్నాడు. బకాయి అడిగితే దాడి చేయడంతో బాధితురాలి తలపై గాయమైంది. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

గుర్తుతెలియని వ్యక్తికి.. పట్టణ రైల్వేస్టేషన్ రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇతని శరీరంపై గాయాలున్నాయి. పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం

మొక్కు తీరితే గంట కడతారు!

మద్దిపాడు మండలం దొడ్డవరంలోని అంకమ్మ తల్లి ఆలయంలో వందల సంఖ్యలో గంటలు వేలాడదీసి ఉంటాయి. భక్తులు తమ కోరికలు తీరాలని అమ్మవారిని మొక్కుకుంటారు. అవి తీరిన తరువాత గంట తెచ్చి ఆలయంలో ఇలా వేలాడదీస్తారు. ఇలా పెద్దసంఖ్యలో భక్తులు మొక్కులు తీర్చుకున్న గంటలు ఎక్కువ కావడంతో ఆలయ సిబ్బంది ఓ గదిలో భద్రపరిచారు.
–ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మద్దిపాడు

వైభవోపేతం...బొడ్రాయి ఉత్సవం!

పేర్నమిట్టలో బుధవారం సీత లాంబ (నాభిశిల) బొడ్రాయి, పోలేరమ్మ, నాంచారమ్మ, నాగదేవతల విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో రుత్వికుల వేదమంత్రాలు, ప్రత్యేక పూజలు కనులపండువగా సాగాయి. ఉత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బంధువులు, స్నేహితుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.
–న్యూస్‌టుడే, పేర్నమిట్ట (ఎస్‌ఎన్‌పాడు)

జామ.. ఈ ఊరి చిరునామా

జామకాయల పేరు చెబితే జిల్లాలో ముందుగా గుర్తొచ్చేది మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు. ఇక్కడ వ్యవసాయ భూముల్లో మూడోవంతు అంటే సుమారు 1,500 ఎకరాల్లో జామ తోటలు సాగవుతుండడం విశేషం. గ్రామంలోని సగం మంది తోటలు సాగుచేస్తూ, మరికొంతమంది కాయలు విక్రయిస్తూ ఆదాయం ఆర్జిస్తున్నారు. మొక్క నాటిన 12వ నెల నుంచి 30 ఏళ్ల వరకు ఆదాయం వస్తుందని, ఆరు నెలలకొక పంట చొప్పున ఏడాదికి రెండు సార్లు ఫలాలొస్తాయని రైతులు చెబుతున్నారు. రూ.15 వేలు పెట్టుబడితో ఆరు నెలల్లో రూ.లక్షకుపైగా ఆదాయం వస్తుందన్నారు. ఇతర రాష్ట్రాల్లోని జ్యూస్ తయారీ పరిశ్రమలకు ఇక్కడ జామకాయలు ఎగుమతి అవుతాయని చెబుతున్నారు. –న్యూస్‌టుడే, మద్దిపాడు

బిస్ ప్రమాణాలు తుస్!

జిల్లావ్యాప్తంగా ఆర్వో ప్లాంట్లలో నీటి పరీక్షలు

జిల్లావ్యాప్తంగా శుద్ధజల కేంద్రాలు (ఆర్వో ప్లాంట్లు) పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా యథేచ్ఛగా నీటి వ్యాపారం సాగిస్తున్నాయి. వీటికి ఎలాంటి అనుమతులుండవు. నిబంధనలతో అసలు పనేలేదు. ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు బిస్ (బీఐఎస్- బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్) ప్రమాణాల మేరకు నిర్వహించాల్సి ఉన్నా ఆ దాఖలాలే కనిపించవు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంతోపాటు మార్కాపురం, గిద్దలూరు, చీమకుర్తి, కనిగిరి, పొదిలి, దర్శి పట్టణాల్లో వీధికో శుద్ధ జలకేంద్రం నడుస్తోంది. వీటిల్లో పట్టుమని పది కేంద్రాలకు అనుమతుల్లేవు. ఇదంతా తెలిసినా జిల్లా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. –న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులోని ప్రయోగశాలలో ఆర్వో ప్లాంట్ల నుంచి సేకరించిన నీటి నమూనాలను పరీక్షిస్తున్న సిబ్బంది

డివిజన్ పేరు	ఆవాస ప్రాంతాలు	శుద్ధజల కేంద్రాలు	ఇప్పటివరకు పరీక్ష చేసినవి
ఒంగోలు	631	639	178
పొదిలి	1,138	505	320

నాణ్యత లేదని నిర్ధారణ

జిల్లాలోని 1,769 ఆవాస ప్రాంతాల్లో మొత్తం 1,144 ఆర్వో ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో కనీసం 10 ప్లాంట్లకు కూడా అనుమతుల్లేవు. వీటి నిర్వాహకులు అధికార, రాజకీయ బలంతో ఇష్టారాజ్యంగా నీటి వ్యాపారం సాగిస్తున్నారు. నాణ్యత లేని జలంపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందినా ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా... లేదా? అన్నదానిపై తనిఖీలు గానీ, చర్యలు గానీ లేకపోవడం గమనార్హం.

నిబంధనలకు నీళ్లొదిలేసి...

జిల్లావ్యాప్తంగా నగరపాలక, పురపాలక, గ్రామపంచాయతీల్లోని రక్షిత తాగునీటి పథకాల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నా వాటిని ప్రజలు వాడుక అవసరాల కోసమే ఉపయోగిస్తున్నారు. ప్రజలు తాగునీటి అవసరాలకు శుద్ధ జలకేంద్రాల నీటికే ఆసక్తి చూపుతున్నారు. ఇదే ఆసరాగా ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. 20 లీటర్ల డబ్బాల్లో నీటిని నిల్వ చేసి గ్రామాల్లో రూ.10 నుంచి రూ.20 వరకు, పట్టణాల్లో రూ.20 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నారు.

డబ్బాల్లో నీటిని నింపిన సమయంలో వాటిపై తేదీలు ముద్రించాల్సి ఉండగా, అవేమీ పాటించకుండానే సరఫరా చేస్తున్నారు. తాగునీటి డబ్బాలను శుభ్రం చేయడం, స్టెరిలైజ్ చేయడం, రివర్స్ ఆస్మాసిస్ వ్యవస్థ ద్వారా నీటిలోని బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడ లేదు. ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఓసారి ఫిల్టర్ మార్చాల్సి ఉన్నా ఒకే ఫిల్టర్‌పై లక్షల లీటర్ల నీటిని నిబంధనలకు విరుద్ధంగా తోడేస్తున్నారు.

నాణ్యత లేదని నిర్ధారణ

తాజాగా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రభుత్వానికి చెందిన వాటితోపాటు ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నుంచి నీటి నమూనాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే 498 కేంద్రాలకు చెందిన నీటి నమూనాలు పరీక్షించారు. మిగతా వాటి పరీక్షలకు కూడా అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే కొన్ని శుద్ధ జలకేంద్రాల్లో నాణ్యతాప్రమాణాల్లేవని నిర్ధారించారు. పరీక్షలు పూర్తయ్యాక తదుపరి చర్యల నిమిత్తం నివేదిక తయారు చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు తెలిపారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం!

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, ఎమ్మెల్యే దామచర్ల తదితరులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రాజ్యాంగం తప్పనిసరిగా చదవాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక హెచ్‌సీఎం కూడలిలోని బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీ రోణంకి గోపాలకృష్ణ, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయకుమార్, డీఆర్వో ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్ పాల్గొన్నారు.

ఒంగోలు నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చిన్నారుల అసెంబ్లీ

సభాపతిగా విద్యార్థిని ప్రణీత, మాక్ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష నేతలుగా విద్యార్థులు

ప్రభుత్వ పథకాలపై వాదోపవాదాలు, ప్రశ్నోత్తరాలు, విమర్శలు, ప్రతి విమర్శలు, వ్యంగ్యాస్త్రాలు.. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో చోటుచేసుకున్న సంఘటనలు. విద్యార్థులు స్పీకర్, ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, మంత్రులు, ఎమ్మెల్యేలుగా అవతారమెత్తి తమదైన శైలిలో గళం వినిపించారు. నిజంగా శాసనసభ జరుగుతుందా అన్నట్లుగా ఆకట్టుకున్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి

4 శివలింగాలు... 5 ధ్వజస్తంభాలు

పొదిలి శివాలయం ఆవరణలో ఐదు దేవాలయాలున్నాయి. పార్వతీ సమేత నిర్మమహేశ్వరుడు, కామాక్షిదేవి సమేత కైలాసనాథుడు, భీమేశ్వర సమేత త్రిపురసుందరీదేవి, శ్యామలాదేవి సమేత నగరేశ్వరస్వామి, నిర్మమహేశ్వరుని పరమ భక్తురాలు నిమ్మవ్వ దేవాలయాలు ఉన్నాయి. ఒకటోట నాలుగు శివలింగాలు, ఐదు ధ్వజస్తంభాలు ఉన్న ఏకైక ఆలయంగా ప్రసిద్ధికెక్కింది. ఏటా మహాశివరాత్రి సమయంలో పదిరోజుల పాటు స్వామివారికి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఆలయం శ్రీకృష్ణదేవ రాయల కాలంలో నిర్మించినట్లు పెద్దలు చెబుతుంటారు. –న్యూస్‌టుడే, పొదిలి

చలాన్లపై నిర్లక్ష్యం చెల్లదిక!

ట్రాఫిక్ నిబంధనలపై నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. చలాన్లు పడితే పోలీసులు ఆపినప్పుడు చూద్దాంలే అనుకుంటే కుదరదు. ఇక నుంచి 45 రోజుల్లోగా పెండింగ్ చలాన్లు కట్టేయాలి. ఐదుకు మించి ఉంటే ఏకంగా లైసెన్సు రద్దు చేస్తారు. మీ తప్పిదం లేకుంటే వెంటనే అప్పీల్ చేసుకునే వెసులుబాటు కూడా కల్పించారు. అంతకుమించి ఆలస్యం చేస్తే మీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకుంటారు. ఆ వాహనంపై రవాణా శాఖ ఎలాంటి లావాదేవీలు అనుమతించదు. దీంతో ఆ వాహనాన్ని ఎవరికి విక్రయించలేరు. వాహన యజమాని లైసెన్సు నవీకరణకు సైతం అనుమతించరు. ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి. యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే నడిపిన వ్యక్తిని బాధ్యుడని చేస్తారు. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలు తాజాగా ప్రతిపాదించింది. గతంలో చలాన్లపై చర్యల అంశం సవివరంగా లేకపోవడంతో కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రావాణాశాఖ తీసుకొచ్చింది. నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు వాహనదారులకు 15 రోజుల్లోగా నోటీసులు పంపాలని స్పష్టం చేసింది.
–న్యూస్‌టుడే, బేస్తవారిపేట, అర్థవీడు

గస్తీ.. డొక్కు బళ్లతో కుస్తీ!

- పోలీసులకు నూతన వాహనాలొచ్చేనా?
- హోంమంత్రి ప్రకటనపై గంపెడాశలు

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో గస్తీ నిమిత్తం నాలుగు రక్షక్ వాహనాలు 365 రోజులూ 24/7 వీధుల్లో తిరుగుతుంటాయి. వీటిని 15 ఏళ్ల కిందట జిల్లా పోలీసులకు కేటాయించారు. తరచూ మరమ్మతులకు గురవుతూ మొరాయిస్తున్నాయి. ద్విచక్రవాహనాలు ఎప్పుడో మూలన పడ్డాయి. ప్రభుత్వం నూతన వాహనాలు కేటాయించకపోవడంతో ప్రస్తుతం సిబ్బంది తమ సొంత వాహనాలతోనే గస్తీ విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలోనే ఇంత దారుణంగా ఉంటే, గ్రామీణ పోలీసుస్టేషన్ల పరిధిలో వాహనాల పనితీరు మరింత అధ్వానంగా మారింది.
–న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

మరమ్మతులకు నిధులేక...

గత వైకాపా పాలనలో పోలీసింగ్‌కు కొత్తగా వాహనాలను కేటాయించిన దాఖలాల్లేవు. ఈ పోలీసుస్టేషన్ల ప్రారంభ సమయంలో కొన్ని స్టేషన్లకు మాత్రం కేటాయించారు. కొత్త వాహనాల కొనుగోళ్లు, పాత వాహనాల మరమ్మతులకు నిధులు కేటాయించకపోవడంతో పలు స్టేషన్లలో వాహనాలు మూలనపడ్డాయి. ... పరిస్థితి.

100 వరకు అవసరం..

జిల్లాలోని నాలుగు పోలీసు సబ్‌డివిజన్ల పరిధిలో 43 పోలీసుస్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి సీసీఎస్, మహిళా పీఎస్ ఉన్నాయి. ... మొత్తంగా జిల్లాకు 100 దాకా నూతన వాహనాలు అవసరం ఉంది. ... పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.

బండ్లమూడికి అండ.. దొండ!

చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామస్థులు గత 75 ఏళ్లుగా వివిధ రకాల కూరగాయలను సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రధానంగా దొండ, వంకాయలకు పెట్టింది పేరు. దొండసాగు ఎకరాలు పైగా తమ్మటి విరివిగా సాగుచేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారు. ఇక్కడ పండించే కూరగాయలకు మంచి డిమాండు ఉంది. ఒంగోలు నగరంతో పాటు చుట్టుపక్కల మండలాలకు ఇక్కడ నుంచి కూరగాయలు తరలిస్తూ ఆదాయం పొందుతున్నారు. –న్యూస్‌టుడే, చీమకుర్తి

రెక్కలాడిస్తూ ఆహార వేట!

చిత్రంలో కనిపిస్తోంది కామన్ కెస్ట్రెల్ (తెలుగులో మాచి డేగ). ఇది కంభం మండలం తురిమెళ్ల పొలాల్లో బుధవారం కనిపించింది. హిమాలయాలు, పాకిస్థాన్, పశ్చిమ ప్రాంతంలో ఉండే ఈ పక్షి ప్రస్తుతం చలి వాతావరణం తట్టుకోలేక దక్షిణ భారతదేశం వైపు వస్తుంది. ఇది గాల్లో ఒకే చోట రెక్కలాడిస్తూ స్థిరంగా ఉండి ఆహార అన్వేషణ చేస్తుందని బర్డ్ వాచర్ బెల్లంకొండ భాను తెలిపారు. గడ్డి భూముల్లో ఆహార అన్వేషణకు వస్తుందని, ఎక్కువగా ఎలుకలు, తొండలు, మిడతలు తింటుందని వివరించారు. మగ పక్షి తల బూడిద రంగులో, ఆడ పక్షి తల ఇటుక ఎరుపు రంగులో ఉంటుందని, కంటి నుంచి మెడ వరకు నల్లటి చారలతో ఉంటుందని తెలిపారు. –న్యూస్‌టుడే, కంభం

పునాది వారికి ఉపాధి

చుట్టుపక్కల ఊళ్లలో ఎక్కడ ఇళ్ల నిర్మాణం జరిగినా పునాదుల తవ్వకాలకు వారొచ్చేస్తారు. వారే చీమకుర్తి మండలం నాయుడుపాలెం గ్రామస్థులు. వీరు గత 25 ఏళ్లుగా ఈ వృత్తిలో కొనసాగుతున్నారు. వేకువజామున 5 గంటలకు గ్రామం నుంచి బయలుదేరుతారు. ఆరు గంటలకల్లా తమ కార్యస్థానాలకు చేరుకుని మధ్యాహ్నం ఒంటి గంట వరకు మట్టి పనులు చేస్తారు. అనంతరం ఇళ్లకు చేరుకుని తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. ఇలా పనిచేస్తున్నవారు 150 మంది వరకు ఉండగా, వీరిలో 25 మందికిపైగా మహిళలు ఉన్నారు. –న్యూస్‌టుడే, చీమకుర్తి

మెక్కిందంతా కక్కిస్తారా..?

- మెప్మాలో అక్రమాలపై జేసీ అధ్యక్షతన విచారణ కమిటీ
- నేడు అమరావతి నుంచి ఐదుగురు సభ్యుల బృందం రాక

అమాయకులను సభ్యులుగా చేర్చి బోగస్ సంఘాలను ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా రుణాలు కాజేశారు. పట్టించుకోవాల్సిన మెప్మా అధికారులు చోద్యం చూశారు. ఒంగోలు నగరంలోని కేశవస్వామిపేటలో కూలిపనులు చేసుకునే ఎస్టీలతో 40 పొదుపు సంఘాలు ఏర్పాటు చేశారు. వీరిలో చాలామంది నిరక్షరాస్యులు కావడంతో స్థానిక ఆర్పీ, సిబ్బంది ఒక్కో సంఘంలో నలుగురైదుగురు బోగస్ సభ్యులను చేర్చి రుణాలు పంచుకున్నారు. ఇప్పుడు దాదాపు రూ.90 లక్షల మేర గోల్‌మాల్ జరిగినట్లు ఫిర్యాదులందాయి.
–ఈనాడు, ఒంగోలు

విచారణల పర్వం

అన్ని బ్యాంకుల్లో మెప్మా రుణాలకు సంబంధించి ఖాతాల తనిఖీ మొదలైంది. వాటాలు తీసుకుని అక్రమాల్లో భాగస్వాములైన కొందరు బ్యాంకర్లు భయంతో వణికిపోతున్నారు. కొన్నిచోట్ల ఆర్పీలను పిలిపించి రుణాలకు సంబంధించి రికవరీ చేయడం మొదలుపెట్టారు. ఫిర్యాదులు వెల్లువెత్తడంపై కలెక్టర్ రాజాబాబు ప్రత్యేక దృష్టిసారించారు. జేసీ గోపాలకృష్ణ ఛైర్మన్‌గా, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, జడ్పీ సీఈవో చిరంజీవితో కూడిన కమిటీని నియమించి రెండు వారాల్లోగా విచారణ పూర్తిచేయాలని ఆదేశించారు. తమకు న్యాయం చేయాలని నోటీసులందుకున్న మహిళలు కోరుతున్నారు.

ఫిర్యాదులు చేసినా...

గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న బోగస్ రుణాలు ప్రస్తుతం అమాయక మహిళలను వెంటాడుతున్నాయి. తాము రుణం తీసుకోలేదని, డబ్బులు ఎలా చెల్లించాలని ఎస్టీ మహిళలు పలుమార్లు మెప్మా కార్యాలయంలో ఫిర్యాదు చేసినా చర్యల్లేవు. చివరకు ఈ నెల 17న ఫిర్యాదు చేయగలిగారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో మెప్మా కేంద్ర కార్యాలయం నుంచి ఐదుగురు సభ్యులతో కూడడిన కమిటీని నియమించారు. ఈ కమిటీ జిల్లాలో గురువారం విచారణ జరపనుంది.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మార్కాపురం పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నానికి చెందిన రెవరెండ్ డానియేల్ కుమార్ వాక్యసందేశం అందించారు. వేడుకల్లో భాగంగా పలువురు చిన్నారులు వేసిన వేషధారణలు, నృత్యాలు అలరించాయి. ఆ చిత్రమే ఇది. –న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

48 గంటల్లో ఉపాధి జాబ్‌కార్డు

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. 48 గంటల్లో నూతన జాబ్‌కార్డు పొందేందుకు వెసులుబాటు కల్పించింది. గతంలో జాబ్ కార్డు పొందాలంటే నానా అవస్థలు పడేవారు. రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. జాబ్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదుకు సైతం ఇబ్బందులుండేవి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈకేవైసీ నిర్ణయాలతో అర్హులైన శ్రామికులకు 48 గంటల్లో ఉచితంగా కొత్త జాబ్‌కార్డు అందజేసేందుకు ప్రక్రియ మొదలైంది. గ్రామాల్లో క్షేత్రస్థాయి సిబ్బందికి దరఖాస్తులు సమర్పిస్తే మండల కార్యాలయం నుంచి మరుసటి రోజుకే జాబ్‌కార్డు నకలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. సభ్యుల పేర్ల నమోదు, చిరునామా చేర్పులు, మార్పులకు సైతం ఆదేశాలందాయి. గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కూలీలకు ఈ విధానం వరంగా మారనుంది. –న్యూస్‌టుడే, అర్థవీడు

జాబ్‌కార్డు

నిధులు కుమ్మరింపు.. పనులు వెక్కిరింపు!

- జేజేఎం పనులు పూర్తయితేనే పశ్చిమ ప్రకాశం దాహార్తి తీరేది
- తాగునీటికి 1.56 లక్షల మందికి తప్పని ఎదురుచూపులు

వెలిగొండ ప్రాజెక్టును వచ్చే ఏడాది జులై నాటికి పూర్తి చేసి ఆగస్టు నాటికి నీళ్లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నీళ్లపారినా పశ్చిమ ప్రకాశం వాసుల దాహార్తి తీరే అవకాశం కనిపించడంలేదు. ప్రజలకు రక్షిత తాగునీరందించేందుకు రూ.వందల కోట్లు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభిస్తేనే ప్రజల గొంతు తడుస్తుంది. –ఈనాడు, ఒంగోలు

పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి జల్‌జీవన్ పథకం కింద లక్షన్నర ఇళ్లకు తాగునీరందించేందుకు రూ.1,289 కోట్లు కేటాయించారు. గొట్టిపడియ నుంచి తొలి దశలో 584 ఆవాసాలకు తాగునీరందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి గ్రామానికి గొట్టాల ద్వారా నీటిని తరలించి ట్యాంకుల నుంచి ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునీరు పంపిణీ చేయడం పథకం ఉద్దేశం. నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడంతో ఇటీవల ప్రభుత్వ కార్యదర్శి శశికుమార్‌భూషణ్ సమీక్ష నిర్వహించారు.

గొట్టిపడియ వద్ద పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

పూర్తికాని డ్రాయింగ్: 334 గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు, 24 చోట్ల ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు, కిలోమీటర్ల మేర పైపులైన్లు నిర్మించాల్సి ఉండగా, ఇంతవరకు డ్రాయింగ్ పనులు చేపట్టలేదు. దీనిపై అధికారులు దృష్టిసారించకపోవడంతో ఇప్పటివరకు పూర్తికాలేదు.

అనుమతులెప్పుడు: తాగునీటి సరఫరాకు జాతీయ రహదారులు, రైల్వే, అటవీశాఖల స్థలాల్లో గొట్టాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటిని వేయాలంటే ఆయా శాఖల అనుమతులు తప్పనిసరి కాగా, ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదు.

పూర్తయిన భూసేకరణ: గొట్టిపడియ వద్ద 12 ఎకరాలతోపాటు గ్రామాల్లో తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి భూములు కేటాయించినట్లు జేసీ గోపాలకృష్ణ పేర్కొన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు జేసీ ఆదేశించారు.

15 రోజుల్లో ప్రారంభిస్తాం: డ్రాయింగ్ పనులు గుజరాత్‌కు చెందిన సంస్థ త్వరలో పూర్తి చేయనుంది. త్వరలోనే అనుమతులొస్తాయి. మరో పక్షం రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.
– బాలశంకరరావు, ఎస్‌ఈ, ఆర్‌డబ్ల్యూఎస్

పెద్దకర్మ

మంచిమనసుకు ప్రతిరూపం.. మమతాను రాగాలకు మణిదీపం.. మరువలేని మీ రూపం మాటకందని మంచితనంతో మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకొని మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం
శ్రీ దామచర్ల సుధాకర్‌బాబు గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..

కీ॥శే॥ దామచర్ల సుధాకర్‌బాబు గారు
జననం: 15-06-1959 మరణం: 11-11-2025

భార్య: దామచర్ల ఇందిర
కుమారులు - కోడళ్ళు
దామచర్ల మధుకర్ - సునీతకుమారి
దామచర్ల వంశీకృష్ణ - శ్వేత
మనుమరాళ్ళు: ఖ్యాతి, ఐరా, మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది: 27- 11- 2025న గురువారం 37-1-408(48) భాగ్యనగర్ 3వలైన్, ఒంగోలులోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలకు మార్కాపురం విద్యార్థులు

విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిమ్నాస్టిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఒంగోలులో జరిగిన ఎస్‌జీఎఫ్ పోటీల్లో సత్తాచాటిన పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్‌కె.రహిమాన్, ఎస్‌కె.నజీర్, ఎస్‌కె.ఆరిఫ్, జి.గణేష్, అండర్-14కు ఎం.బాలకాశయ్య, వి.ప్రియాంత్, జి.కృష్ణవంశీ, ఎస్‌కె.ముస్తక్‌వలీలు అండర్-17 పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. దీంతో ఈనెల 28వ తేదీన కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీడీలు డి.దామోదర్‌రెడ్డి, డి.శ్యామలాదేవి, కె.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

దర్శిని మార్కాపురం జిల్లాలో ఉంచాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో ఉంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ డిమాండ్ చేశారు. విలీనం చేయడం వలన మార్కాపురానికి సమీపంలోనే దర్శి ఉండటం; పైగా పారిశ్రామిక కారిడార్, దొనకొండ విమానాశ్రయం కలిసొచ్చే అంశమన్నారు. దొనకొండ నుంచి మార్కాపురానికి 25 కి.మీ అయితే...అదే ఒంగోలుకు 100 కి.మీ ఉంటుందన్నారు. ఈ మేరకు దొనకొండ ప్రాంత వాసులు ఒంగోలు రావాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోందని అన్నారు. కురిచేడు నుంచి మార్కాపురానికి 35 కి.మీ, దర్శి నుంచి 45 కి.మీ మేర ఉంటుంది. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా మార్కాపురం జిల్లాలో ఉంచాలని కోరారు.

చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో చిరుధాన్యాల వినియోగం పెరగాలని డీఆర్డీఏ పీడీ టి.నారాయణ సూచించారు. స్థానిక భాగ్యనగర్‌లోని టీటీడీసీ కార్యాలయంలో 'చిరుధాన్యాల తయారీ-వ్యాపారం నిమిత్తం-మహిళా ఎంటర్ ప్రెన్యూయర్స్‌'పై మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాగి, జొన్న, సజ్జ, కొర్ర, సామలు తదితర వాటితో తయారు చేసిన ఆహార పదార్థాల వాడకం వలన మానవాళి ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ మేరకు మహిళలు ఉపాధి రుణాలు సద్వినియోగం చేసుకుని, ఆ దిశగా యూనిట్లు స్థాపించాలని సూచించారు. కార్యక్రమంలో సెర్ఫ్ విభాగం దిల్లీ నుంచి హిమాన్షు కపూర్, అధికారులు అబ్దుల్ కౌసర్, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న డీఆర్డీఏ పీడీ నారాయణ

మధ్యాహ్న భోజన పరిశీలన

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో ఐఎఫ్‌పీ ప్యానెల్‌లో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వంటగదిని, స్టోర్ రూమ్‌ను, అలాగే ఆ రోజు మెనూ ప్రకారం వంటలు ఉన్నాయా లేదా అని పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి అకడమిక్ విషయాలను చర్చించారు, గత సంవత్సరం ఎస్ఎస్‌సీ ఫలితాలను సమీక్షించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంటను పరిశీలిస్తున్న డీఈఓ కిరణ్ కుమార్

ఎరువులు పుష్కలం.. పంపిణీకి సహకారం

- 60 సొసైటీల ద్వారా రైతులకు అందజేసేందుకు చర్యలు

జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో కొత్తగా మరికొన్ని సొసైటీల ద్వారా విక్రయాలు జరిపేందుకు అనుమతిచ్చారు. గోదాముల నుంచి ఎరువులు రైతులకు చేరేందుకు సహకార సంఘాల సాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

మార్క్‌ఫెడ్ గోదాములో ఎరువుల నిల్వలు

ఆదాయ వనరులు పెరిగినట్లవుతోంది

ఇప్పుడు మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలో 60 సొసైటీలతోపాటు రైతు సేవాకేంద్రాలకు కోరిన ఎరువులు సరఫరా చేస్తున్నారు. సేల్ లైసెన్స్ కలిగిన సొసైటీలు 93 ఉండగా 70శాతం సొసైటీలు ఎరువుల విక్రయాలు చేపట్టాయి. దీనివల్ల ఆయా సొసైటీలకు ఆదాయ వనరులు పెరిగినట్లయింది.

ప్రైవేటు డీలర్ల దోపిడీ నుంచి రక్షించాలని..

జిల్లాలో గతంలో 27 నుంచి 30 సహకార సొసైటీలకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువులు అందజేశారు. అక్కడ నుంచి ఆయా ప్రాంతాల రైతులు ఎంఆర్‌పీకి ఎరువులు పొందేవారు. మూడు మాసాల క్రితం యూరియా, మరికొన్ని రకాల ఎరువులకు కొరత ఏర్పడింది. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకోవడం ప్రారంభించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి కట్టడికి చర్యలు ప్రారంభించింది. అంతేకాదు కేంద్రంతో మాట్లాడాక ఎరువుల దిగుమతులు పెరిగాయి. ఈ క్రమంలో జిల్లాకు కూడా అన్ని రకాల ఎరువులు అందుబాటులోకి వచ్చాయి.

రబీ సాగు సగం పూర్తి..

ఖరీఫ్ పంటలు చివరి దశలో ఉండగా, రబీ సాగు సగం పూర్తయింది. ఈదశలో వరి, మిర్చి, శనగ పంటలకు ఎరువుల అవసరం ఏర్పడింది. తుపాను అనంతరం పొలాలు ఆరటంతో ఎరువుల వినియోగం పెరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి ఇప్పటివరకు సొసైటీల, రైతు సేవా కేంద్రాల ద్వారా 28,969 టన్నులు సరఫరా చేశారు. వీటిలో సొసైటీలకు 12,729 టన్నులు అందజేశారు. ప్రస్తుతం మార్క్‌ఫెడ్ వద్ద 5,124 టన్నులు నిల్వలు అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని రకాలు ఎరువులు జిల్లాకు వస్తున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా అధికారి హరికృష్ణ తెలిపారు.

లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించండి

ఒంగోలు గ్రామీణం: ఉద్యోగ, కార్మిక, కర్షక శ్రమను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు వ్యవసాయ నల్లచట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కర్నూలురోడ్డులోని ఫ్లైఓవర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ అద్దంకి బస్టాండ్, పాత మార్కెట్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్, చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. అనంతరం జరిగిన ధర్నానుద్దేశించి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ, కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మలిచే నాలుగు లేబర్ కోడ్‌లు అత్యంత ప్రమాదకరమన్నారు. కేంద్రం కొత్త చట్టాల ద్వారా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. పలు సంఘాల నాయకులు ఎం.రమేష్, కె.వెంకటేశ్వర్లు, పమిడి వెంకటరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సుబ్బారావు, షేక్ మాబు, జి.శ్రీనివాసులు, కొండారెడ్డి పాల్గొన్నారు.

పవన్ ఫొటో మార్ఫింగ్‌పై జనసేన నాయకుల ఫిర్యాదు

మార్కాపురం అర్బన్: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఫొటోను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన యువకుడిపై జనసేన నాయకులు మార్కాపురం డీఎస్పీ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. పెద్దారవీడు మండలానికి చెందిన శివ అనే యువకుడు పవన్ కల్యాణ్‌పై అనుచిత పోస్ట్ పెట్టి వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేస్తున్నాడు. దీంతో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. యువకుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

డీఎస్పీ నాగరాజుకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

మానసిక ఒత్తిడి అధిగమిస్తేనే రాణింపు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడిని అధిగమించినప్పుడే వైద్యులు రాణించగలరని జీజీహెచ్ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ తేజోవతి అన్నారు. బుధవారం జీజీహెచ్ వైద్యకళాశాల 'విద్యార్థులకు వృత్తి నైపుణ్యం పెంపు, మానసిక ఒత్తిడిని అధిగమించడం ఎలా' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్‌కుమార్ అధ్యక్షత వహించారు. సైకాలజిస్ట్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వైద్య విద్యార్థులపై పెరుగుతున్న విద్యా ఒత్తిడి, ఆత్మహత్య ధోరణులు పెరుగుతున్న దృష్ట్యా మానసిక ఆరోగ్య జ్ఞానం ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో హెచ్‌వోడీ డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్యులు సాగర్, శ్రీదేవి, శ్రీవిద్య పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న డా.తేజోవతి తదితరులు

వ్యవసాయ రంగ పురోభివృద్ధికి పంచ సూత్రాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగ పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పంచ సూత్రాలు ప్రకటించి అమలు చేస్తోందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీమకుర్తి మండలం తొర్రగుడిపాడులో బుధవారం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం, డిమాండ్ ఆధారిత పంటల సాగు, ప్రజల ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు, పంట మార్పిడి, అగ్రిటెక్ తదితర అంశాల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు బి.రమేష్ బాబు, ఏవో విజయ్ భాస్కర్, విస్తరణాధికారులు, సహాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు పరిశీలన

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న పంటలను పశ్చిమ బెంగాల్, బర్గఢ్, ఒడిశాకు చెందిన వ్యవసాయ సంస్థల బృందం బుధవారం పర్యటించి పరిశీలించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రంగాయపాలెం, పాదర్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడ సాగు చేస్తున్న విధానాన్ని తమ ప్రాంతాల్లో వినియోగిస్తే ఎలా ఉంటుందని పొలాలను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యాలయం నుంచి కృష్ణారావు, హుమాయున్, దాదాపీర్, నరసింహులు, వికాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పొలంలో పశ్చిమ బెంగాల్, బర్గఢ్, ఒడిశా అధికారుల బృందం

కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నేడు

ఒంగోలు నగరం: జిల్లా కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంపై గురువారం కార్యవర్గ సమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పేర్కొన్నారు. పరిశీలకునిగా ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్ పాల్గొంటారు. సమన్వయకర్తలుగా జాన్‌బాబు, బీవై కిరణ్, రాణి మేకల సతీష్ హాజరవుతారు. జిల్లా నాయకులంతా పాల్గొనాలని కోరారు. ఈనెల 28న ఏఐసీసీ పరిశీలకులు ఒంగోలు, కొండపి, 29న మార్కాపురం, 30న గిద్దలూరు, యర్రగొండపాలెం, డిసెంబర్ ఒకటిన కనిగిరి, దర్శి నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు షురూ..

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని ప్రధాన చర్చిల వద్ద స్టార్స్ ఏర్పాటు చేశారు. పురాతన సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చి, మంచి కాపరి క్యాథలిక్‌చర్చి, చిన్నబస్టాండ్‌లో నేతపాలెం అంబేడ్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణగా ఉండే స్టార్స్ ఏర్పాటు చేశారు. నెలరోజుల పాటు ఆయా చర్చిల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. - న్యూస్‌టుడే, పొదిలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్

కేంద్ర మంత్రి ఖట్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను దిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక, పనుల పురోగతిపై చర్చించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

రాజ్యాంగంపై అవగాహన అవసరం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు సమీపంలోని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో బుధవారం జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ఫలాలు ఆర్థిక, సామాజిక అసమానతలు లేకుండా ప్రతి ఒక్కరికి అందాలన్నారు. కార్యక్రమంలో యామిని శర్మ, న్యాయవాది పంగులూరి గోవిందయ్య, పీపీ మొలకలపల్లి అజయ్‌బాబు, కళాశాల అధ్యక్షుడు కె.నరసింహారావు, ప్రధానాచార్యులు నటరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

రూ.4 కోట్లతో పృథులగిరి ఘాట్ రోడ్డు నిర్మాణం

మర్రిపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పృథులగిరి లక్ష్మీనృసింహ స్వామి ఆలయ ఘాట్‌రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయానికి తారు రోడ్డు పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ (పీఐయూ) డీఈ రమణయ్య తెలిపారు. ప్రభుత్వం రూ.4 కోట్లు నిధులు మంజూరు చేసిందని, ఘాట్‌రోడ్డు నిర్మాణంలో 14 కల్వర్టులు ఏర్పాటు చేయనున్నట్లు డీఈ తెలిపారు. అనంతరం కొండపైన శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హనుమంతరావు, దేవస్థాన ఈవో నారాయణరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నాయకులు నరసారెడ్డి, శ్రీనువాసులు, నరసింహారావు, హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌కు బీఎల్‌ఏలను నియమించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు వెంటనే ప్రతి పోలింగ్ బూత్‌కు బీఎల్‌ఏలను నియమించాలని డీఆర్వో ఓబులేసు సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై స్థానిక ప్రకాశం భవన్‌లో బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండేసి ఓట్లు కలిగినవారు వెంటనే ఒక ఓటును రద్దు చేసుకోవాలన్నారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవడంతోపాటు; 18 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జాబితాలో మృతుల ఓట్ల తొలగింపునకు సహకరించాలని కోరారు. సమావేశంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, కుమార్, మాధురి పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో వైద్యశాల నిర్మాణానికి స్థల పరిశీలన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరు గ్రామంలో 50 పడకల కమ్యూనిటీ ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం కోసం డీహెచ్‌ఎంవో వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విభాగ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కమిటీ బృందం సభ్యులు బుధవారం వాటర్ ట్యాంక్ ఎదురుగా ఉన్న 1.70 సెంట్ల స్థలాన్ని పరిశీలించారు. దీంతో పాటు గ్రామంలో మరో రెండు చోట్ల ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో బృంద సభ్యులు పోతయ్య, సూరిబాబు, తెదేపా నాయకులు మసిముక్కు భాస్కరరావు, తెలగతోటి జాన్సన్, రిటైర్డ్ హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న డీహెచ్‌ఎంవో వెంకటేశ్వర్లు

29న విభిన్న ప్రతిభావంతులకు ఆటలపోటీలు

ఒంగోలు గ్రామీణం: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని డీఆర్‌ఆర్‌ఎం పాఠశాలలో ఈ నెల 29న ఉదయం 9 గంటలకు దివ్యాంగులకు ప్రత్యేకంగా క్రీడలు, ఆటలపోటీలు నిర్వహిస్తారు. ఈ విషయాన్ని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని దివ్యాంగులు ఆటల పోటీల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె ఓ ప్రకటనలో కోరారు.

నగదు లెక్కిస్తున్న నిందితులు

నకిలీ బంగారంతో మోసం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: నకిలీ బంగారంతో వ్యాపారిని మోసం చేసిన సంఘటన త్రిపురాంతకంలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు త్రిపురాంతకంలోని ఓ షాపునకు వచ్చారు. తాము వెల్లంపల్లి నుంచి వచ్చామని, అత్యవసరంగా నగదు అవసరమని, తాకట్టు పెట్టేందుకు బంగారం తెచ్చామని నమ్మబలికారు. దీంతో వారు తెచ్చిన బంగారు బ్రాస్‌లెట్ తీసుకుని రూ.1.50 లక్షలు చెల్లించారు. దీంతో ఆ అపరిచిత వ్యక్తులు అక్కడి నుంచి జారుకున్నారు. అనంతరం వ్యాపారి, తాను తీసుకున్న బంగారాన్ని పరీక్షించగా, నకిలీదని తేలింది. దీంతో లబోదిబోమని ఆయన పోలీసులను ఆశ్రయించారు.

చర్చలు చేపట్టని పార్లమెంటు భవనాలు ఎందుకు?

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: చర్చలు లేకుండా చట్టాలు చేసే పార్లమెంటు భవనాలు అవసరమా..అని రాజకీయ, ఆర్థిక విశ్లేషకుడు, శాస్త్రవేత్త పరకాల ప్రభాకర్ అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఒంగోలు పరిధి సంతపేటలోని రంగా భవన్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 65 లక్షల ఓట్లు తొలగిస్తే ప్రశ్నించకూడదా అన్నారు. ఎన్నికల సంఘాన్ని పూర్తిస్థాయిలో గుప్పెట్లో పెట్టుకుని ఓటర్లుగా ఎవరు ఉండాలో ప్రభుత్వాలు నిర్ణయించే పాలనలో ఉన్నట్లు విమర్శించారు. సమావేశంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు, సీనియర్ న్యాయవాది పంగులూరి గోవిందయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పరకాల ప్రభాకర్

మనస్తాపంతో రైతు బలవన్మరణం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: విష రసాయనం తాగి ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గొల్లపల్లికి చెందిన ఓబులరెడ్డి రమణయ్య (50) తనకున్న నాలుగు ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వివిధ పంటలు సాగు చేశారు. వాటి కోసం రూ.20 లక్షల మేర అప్పు చేశారు. అయితే సరైన దిగుబడులు రాకపోవడంతో మనస్తాపానికి గురైన రమణయ్య మంగళవారం రాత్రి పొలం వద్దకు వెళ్లారు. అక్కడ పురుగు మందు తాగి పొలంలో పడిపోయారు. అటుగా వెళుతున్న రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. వారు వచ్చే సరికి ఆయన ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై శివ బసవరాజు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఓబులరెడ్డి రమణయ్య



చాకిచర్ల గోశాలకు సురక్షితంగా ఆవుల తరలింపు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: చిలకలూరిపేట పశువుల సంత నుంచి నెల్లూరు జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న ఆవులను పోలీసులు పట్టుకొని వాటిని సంరక్షించి చాకిచర్ల గోశాలకు బుధవారం తరలించారు. ఎస్సై రజియా సుల్తానా తెలిపిన వివరాల ప్రకారం సుమారు 20 రోజుల కిందట డీసీఎం వాహనంలో నూజివీడుకు చెందిన ఓ వ్యక్తి గుంటూరు జిల్లా చిలకలూరిపేట పశువుల సంత నుంచి 19 ఆవులను అక్రమంగా తరలించేందుకు యత్నించాడు. విషయం తెలియడంతో ఎస్సై రజియా సుల్తానా సిబ్బందితో 216వ జాతీయ రహదారిపై నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటర్‌లో పట్టుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి ఆవులను చదలవాడలోని చీర్వానుప్పలపాడు రహదారిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలోని గోశాలలో ఉంచి సంరక్షించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం వాటిని సురక్షితంగా చాకిచర్ల గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

- గతంలోనూ ఇలాగే ప్రవర్తన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఓ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన ఓ కీచక ఉపాధ్యాయుడికి గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం నిడమానూరులోని ఓ కళాశాలలో చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బక్కమంతుల వినయ్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. ఓ బాధిత బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో బాలిక బంధువులు, గ్రామస్థులు పాఠశాల వద్దకు చేరుకున్నారు. విషయం ముందుగా తెలుసుకొన్న ఉపాధ్యాయుడు బుధవారం సెలవు పెట్టాడు. అతడిని పిలిపించాలని కోరగా హెచ్‌ఎం శ్రీనివాసరావు పిలిపించారు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న స్థానికులు అతడికి దేహశుద్ధి చేశారు. గతంలో కూడా చదలవాడ పాఠశాలలో పనిచేసే సమయంలో ఇతను ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించి జైలుకు కూడా వెళ్లాడు. సింగరాయకొండ పాకల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. బూదవాడ పాఠశాలలో పనిచేసే సమయంలో అతనిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇంత జరిగినా అతడి తీరు మారలేదని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యువతి ఆత్మహత్య

వెలిగండ్ల, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని ఓ యువతి మృతి చెందిన సంఘటన వెలిగండ్లలో బుధవారం జరిగింది. ఎస్సై కృష్ణపావని తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లెబోయిన చెంచులు కుమార్తె కోమలి(22), కొద్ది రోజులుగా మానసికంగా ఇబ్బందులు పడుతోంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు వచ్చి ఇంటి తలుపులు బద్దలు కొట్టి చూడగా అప్పటికే మృతి చెంది కనిపించింది. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వివరాలు సేకరిస్తున్నామన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS

Wanted Ex. Service Man at Medapi TOLL PLAZA. Cont: Narise Siva Ganesh. ✆ 9154214147.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆: 76599 88728.

కావలెను. త్రిపురాంతకం మండలం, మేడపి టోల్‌ప్లాజా వద్ద పనిచేయుటకు Ex. సర్వీస్‌మ్యాన్ కావలెను. వి.సం.ప్ర: N. శివగణేష్ ✆ 9154214147.

రాఘవ ఆటోఫైనాన్స్, ఒంగోలు నందు ఫైనాన్స్‌లో 3సం||ల అనుభవం గల కలెక్షన్ మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్ +TA. ✆ 9100904979

స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్‌వారి ఆధ్వర్యంలో సింగరాయకొండలో నడపబడుచున్న మారుతి మహిళా సొసైటి సంస్థ నందు పని చేయుటకు క్రింది అభ్యర్థులు కావలెను. 1) ప్రాజెక్టు మేనేజరు-1, Q: సోషల్ వర్క్/ సోషియాలజీ+ కంప్యూటర్ నాలెడ్జి కలవారు. 2) అవుట్ రిచ్ వర్కర్ Q: డిగ్రీ, HIVఎయిడ్స్ ప్రాజెక్టులో పనిచేసిన వారికి కమ్యూనిటీ మెంబర్స్‌కి ఇవ్వబడును. చివరి తేది: 3-12-2025. Email: mms_phs@yahoo.com Cell: 9573939766

సూపర్‌వైజర్స్ కావలెను. A1కళ్యాణ మండపం, ఒంగోలు నందు పనిచేయుటకు ఇద్దరు (మహిళలైన, పురుషులైన) కావలెను. సెల్: 98494 49012.

అదనపు ఆదాయం కొరకు హెల్త్ & వెల్త్ ప్రొడక్ట్స్ మార్కెట్ చేయుటకు నిరుద్యోగ యువతీ/ యువకులు, ఉద్యోగస్తులు/ రిటైర్డ్ అయినవారు కావలెను. ✆: 91214 35995.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ఒంగోలుటౌను ఫ్రూట్స్ షాపుకు TATA ACE, INDRA V-30 వ్యాన్‌కు బ్యాడ్జ్ లైసెన్స్‌కల సేషనల్ డ్రైవర్స్ కావలెను. ✆ 6304388821.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 [illegible] ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

మార్కాపురం పట్టణం: బహుమతులు అందజేస్తున్న సాయిచైతన్య పాఠశాల సిబ్బంది

మార్కాపురం పట్టణం: విజేతలతో ఓంసాయి వికాస్ విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు

ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు!

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసాయి చైతన్య పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై పోటీ నిర్వహించగా, విద్యార్థులు చక్కని ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. ఎస్.ప్రిన్స్, డి.హరికైలాస్, బి.గుర్నాథ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకొని రాణించారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసులు, ఇతర సిబ్బంది బహుమతులు అందజేసి అభినందించారు.

ఓంసాయి వికాస్ విద్యానికేతన్‌లో

పట్టణంలోని ఓంసాయి వికాస్ విద్యానికేతన్‌లోనూ ఈ పోటీలు నిర్వహించారు. ఇందులో పి.హారిణి, ఆర్.నందన్, వి.వర్షితారెడ్డి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది బహుమతులు అందజేశారు.

▶ పొదిలి : పొదిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశంపై పోటీలు జరిగాయి. ప్రథమ బహుమతి టి.వి.నాగలక్ష్మి, ద్వితీయ బహుమతి ఎం.వి.దీపిక, తృతీయ బహుమతి జి.ప్రసన్న లక్ష్మి గెలుచుకున్నారు. వీరికి కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వర్లు, సీనియర్ అధ్యాపకులు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు రమణారెడ్డి, నరసారెడ్డి, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : బహుమతులు అందుకున్న విజేతలు

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

పెద్దారవీడు: మొక్కల సంరక్షణ అందరి బాధ్యతని ఎంపీడీవో జాన్ సుందరం అన్నారు. బుధవారం శనికవరం ఉన్నత పాఠశాల ఆవరణలో 300 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ..పర్యావరణ సంరక్షణ కోసం మొక్కలను నాటడం అభినందనీయమన్నారు. వృద్ధ సాయి అధికారి లక్ష్మీనారాయణ, సర్పంచి రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

గిద్దలూరు పట్టణం: పట్టణంలోని స్కానింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన మెరుగుపరచాలని జిల్లా ఆరోగ్య విస్తరణాధికారి బెల్లం నరసింహారావు తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణులు, సహాయకులకు లింగ నిర్ధారణ చేయడం శిక్షార్హమన్నారు. ఆయన వెంట వైద్యులు జ్ఞాన ప్రసూనాంబ, ఇస్మాయిల్, స్కానింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

మరిన్ని వసతులు.. కొత్త మార్గాల్లో సర్వేలు

☛ 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో మార్కాపురం డీఎం నరసింహులు


ప్రయాణికుల ఇబ్బందులు తీర్చడానికే మొదటి ప్రాధాన్యమిస్తున్నామని మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఏఎస్.నరసింహులు తెలిపారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు డీఎంకు సమస్యలు నివేదించారు. ఆ వివరాలు..- **న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం**

స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తా

? మార్కాపురం బస్ కాంప్లెక్స్‌లో కనీస మౌలిక వసతులు లేవు. కుళాయిలు ఏర్పాటు చేయలేదు. మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేదు. ప్లాట్‌ఫాం సరిగా లేదు. **- ఆర్.కె.జె నరసింహ, మార్కాపురం**

? డిపోలో సరకులు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలి. **- సురేష్, మార్కాపురం**

డీఎం నరసింహులు: మార్కాపురం డిపోలో స్వయంగా తనిఖీలు నిర్వహిస్తా. ప్రయాణికులతో మాట్లాడి నిర్ధరించుకున్నాక చర్యలు తీసుకుంటాం.

పాలకుల దృష్టికి.. అదనపు సీట్ల కేటాయింపు

? ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులు, వికలాంగులకు రెండు సీట్లు మాత్రమే కేటాయిస్తున్నారు. ఫ్రీ బస్సు పథకంతో ఆ సీట్లు కూడా అందుబాటులోకి రాకుండా పోతున్నాయి.
-ఎ.వెంకటరామయ్య, త్రిపురాంతకం, ఎస్‌కె.మీరావలి, తుమ్మల చెరువు

డీఎం: ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులు, వికలాంగులకు సీట్ల పెంపు విషయం అన్నది ఉచిత బస్సు ఏర్పాటు తర్వాత ఉత్పన్నమైన సమస్య. దీన్ని పాలకుల దృష్టికి తీసుకెళతాం.

దర్శి, తర్లుపాడు రూట్లలో సర్వే

? దర్శి నుంచి మార్కాపురం రావడానికి సరైన బస్సు సౌకర్యం లేదు. దానికి అనుగుణంగా దొనకొండ, కొచ్చెర్లకోట మీదుగా మార్కాపురానికి బస్సు నడపాలి. **–వెంకటరెడ్డి, గంగవరం, దొనకొండ మండలం**

? తర్లుపాడు మండలంలోని బుడ్డపల్లి, తుమ్మలచెరువు, జగన్నాథపురం వంటి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. **–మణికంఠ, కాశీవిశ్వనాథ్, బుడ్డపల్లి, ఎస్‌కె.షరీఫ్, తుమ్మలచెరువు గ్రామం**

డీఎం : దర్శి నుంచి దొనకొండ, కొచ్చెర్లకోట మీదుగా మార్కాపురం బస్సు సర్వీస్‌కు రూట్ సర్వే చేసి తగు చర్యలు తీసుకుంటాం. తర్లుపాడు మండలం బుడ్డపల్లి, తుమ్మలచెరువు గ్రామాలకు గతంలో బస్సును నడిపాం. అయితే అప్పుడు ప్రయాణికులు దాన్ని సద్వినియోగం చేసుకోకపోవడంతో తీసి వేయాల్సి వచ్చింది. ప్రయాణికుల అవసరాన్ని బట్టి సరికొత్త మార్గాల్లోనూ సర్వే చేస్తాం.

ఇరుకు గ్రామాల్లోకి నడపలేం

? పుల్లల చెరువు మండలంలోని వెంకటరెడ్డిపల్లెకు బస్సు వస్తున్నా.. గ్రామంలోకి రాకుండానే వెళుతోంది. గ్రామంలోకి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. **–జి.రామాంజనేయరెడ్డి, వెంకటరెడ్డిపల్లి**

? తాడివారిపల్లెకు మధ్యాహ్నం బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. **–ఎన్.గురవయ్య, వెంకటరామయ్య, ప్రసాద్, తాడివారిపల్లె**

డీఎం: వెంకటరెడ్డిపల్లెతో పాటు మరికొన్ని గ్రామాల్లో మార్గాలు ఇరుకుగా ఉండటం వల్ల బస్సు తిరిగేందుకు అవకాశం లేదు. అందువల్ల బస్సులను ఆయా గ్రామాల్లోకి పంపడంలేదు. ఇక తాడివారిపల్లెకు మధ్యాహ్నం పూట బస్సు సర్వీసు ఏర్పాటుపై చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

బస్సుల్లో ఆక్యుపెన్సీ ముఖ్యం

? యర్రగొండపాలెం నుంచి గంజివారిపల్లె వరకు గతంలో రెండు బస్సులు తిరిగేవి. ప్రస్తుతం ఒక్క బస్సు కూడా లేదు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. **-పి.సుబ్బయ్య, వెంకటాద్రిపాలెం**

? సమయానికి బస్సులు లేక కొనకనమిట్ల, నాగిరెడ్డిపల్లె, మర్రిపాలెం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాలి. **–వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల**

డీఎం : గంజివారి పల్లె మార్గంలో ప్రయాణికుల సంఖ్య, ఆక్యుపెన్సీ వంటివి కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. కొనకనమిట్ల, నాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు నడిపేలా సిబ్బందికి సూచిస్తాం.

చంద్రబాబు పట్టుదలతోనే మార్కాపురం జిల్లా

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదలతోనే మార్కాపురం జిల్లా ఏర్పాటు సాకారమైందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన తెదేపా, జనసేన, భాజపా నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో తాము నిరసనలు, ధర్నాలు, రాస్తారోకులు చేసినా..నాటి ప్రభుత్వం వారి ఆకాంక్షలను నీరుగార్చిందన్నారు. మార్కాపురం జిల్లాను 'చంద్రన్న మార్కాపురం జిల్లా'గా పెట్టాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు మూడు పార్టీల నాయకులు ముక్తకంఠంతో ప్రకటించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, భాజపా ఇన్‌ఛార్జి పీవీ. కృష్ణారావు, తెదేపా నాయకులు టి.సత్యనారాయణ, ఎం.వెంకటరెడ్డి, ఖాన్, జనసేన జిల్లా నాయకులు ఎస్‌కె.సైదా తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రెస్‌క్లబ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి భాజపా నాయకులు క్షీరాభిషేకం చేశారు. భాజపా నాయకులు ఎస్.శ్రీనివాసులు, సరోజిని, వెంకటరమణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, చిత్రంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు

యర్రగొండపాలెం: ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటుచేసిన ప్రజల కోరికను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చారని నియోజకవర్గ తెదేపా బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. సీఎం చిత్రపటానికి నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి, మహేష్‌నాయుడు, మంత్రూనాయక్, నాలుగు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెదేపా నేత ఎరిక్షన్‌బాబు

దొనకొండను మార్కాపురంలో కలపాలి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పాటు ఇక్కడి చిరకాల కోరికని పలువురు నేతలు అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీలు నాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అయితే దర్శి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న దొనకొండ మండలం మార్కాపురం జిల్లాలో కలపకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. మార్కాపురం కేంద్రానికి దొనకొండ కేవలం 25 కి.మీ దూరంలో ఉందన్నారు. ఒంగోలు కేంద్రానికి ఆ ప్రాంతాలు సుమారు 100 కి.మీ ఉన్నాయని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసులు అన్నారు. అంతకు ముందు జిల్లా సాధన సమితి నేతలు విజయోత్సవ ర్యాలీలు ఏర్పాటు చేశారు.

విజయోత్సవ ర్యాలీలో జిల్లా సాధన సమితి నాయకులు

కంభంలో హర్షం

కంభం: మార్కాపురం జిల్లా ఏర్పాటు హర్షణీయమని జిల్లా సాధన సమితి సభ్యులు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ సమీపంలోని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం. ప్రసాద్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆ సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి నాగేంద్రుడు, ఆదినారాయణ రెడ్డి, బాలు, లంకా నరసింహారావు, మునగాల మురళి, నరసింహులు, పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పెద్దనాగులవరం గ్రామంలో రైతన్నా..మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వెంకటరెడ్డి, ఏడీఏ బాలాజీనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

తాళం వేసి నాలుగేళ్లు

పొదిలి మండలం తలమళ్లలో 2019లో నిర్మించిన అంగన్‌వాడీ భవనం ఇది. అప్పటినుంచి ప్రారంభించలేదు. ప్రస్తుతం స్థానికంగా ఉన్న అద్దె భవనంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. గుత్తేదారుడికి అప్పటి ప్రభుత్వం రూ.4 లక్షలు చెల్లించింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఆయన తాళం వేసుకుని వెళ్లిపోయారు. దీన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, పొదిలి**

శుభ్రం చేసి మూడేళ్లు

కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో కలుషితమైన సాగర్ నీరు సరఫరా అవుతోంది. కొనకనమిట్ల, ఎదురాళ్లపాడు, వద్దిమడుగు, మర్రిపాలెం, గార్లదిన్నె, నాగిరెడ్డిపల్లె, తువ్వపాడు గ్రామాల్లో కలుషిత, రంగుమారిన నీటి సరఫరా అవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురాళ్లపాడులో ట్యాంకును శుభ్రం చేసి మూడేళ్లవుతోంది. ఆయా గ్రామాలవారు నగదు చెల్లించి నీళ్లు కొనుగోలు చేసుకుంటున్నారు. **– న్యూస్‌టుడే, కొనకనమిట్ల**

చదువులు నేర్పి.. ముళ్ల బాట తప్పించి..

తర్లుపాడు నుంచి మార్కాపురం పట్టణానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో తర్లుపాడు ఉపాధ్యాయుడు కశెట్టి జగన్ సొంత నగదు వెచ్చించి బుధవారం జేసీబీ రప్పించి మొత్తం జంగిల్ క్లియరెన్స్ చేయించారు. గతంలో ఎన్నోమార్లు రోడ్డు భవనాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని చుట్టుపక్కల గ్రామాల వారు వాపోయారు. ఇటు చదువులతో పాటు..అటు సేవా కార్యక్రమాల్లో ఆ మాస్టారు చురుగ్గా ఉంటారని గ్రామస్థులు అన్నారు. **– న్యూస్‌టుడే, తర్లుపాడు**

డంపింగ్‌యార్డు కాదు.. అలుగు కాలువ

ఈ చిత్రాన్ని చూసి డంపింగ్ యార్డు అనుకుంటే పొరపాటే. పొదిలి పట్టణంలో సేకరించిన వ్యర్థాలన్నింటినీ పెద్దచెరువు అలుగు కాలువలో ఇలా పడేశారు. అక్కచెరువు నుంచి చెరువు కట్టపైకి వచ్చే మార్గంలో ఇరువైపులా చెత్తవేయడంతో డంపింగ్‌యార్డులా మారింది. చెత్తకు నిప్పుపెడుతుండటంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.
– న్యూస్‌టుడే, పొదిలి

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: యడవల్లి సమీపంలోని కాశినాయన స్వామి ఆశ్రమంలో శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. పంచామృతాభిషేకం, నిహరణం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.

భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న వేద పండితులు, ఉభయదాతలు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

-న్యూస్‌టుడే, పెద్దారవీడు, కొనకనమిట్ల

?: గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా వచ్చి దాడులు చేస్తున్నాయి. సమస్యను పరిష్కరించగలరు.
– డి.అనిల్‌కుమార్, తోకపల్లి

✓: గతంలో ఈ సమస్యను పరిష్కరించాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని అటవీ ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేస్తాం.
– జాన్ సుందరం, ఎంపీడీవో, పెద్దారవీడు

?: మండలంలోని తువ్వపాడు - కొత్తపల్లి వెళ్లే మార్గంలో ముళ్ల మొక్కలు ఏపుగా పెరిగి రహదారిని ఆక్రమించాయి. ఈ మార్గంలో వెళ్లాలంటే కష్టంగా మారింది. – శేఖర్, స్థానికుడు

✓:: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రెండు రోజుల్లో రహదారికి ఇరువైపులా పెరిగిన మొక్కలను తొలగింపజేస్తాం. –శ్రీదేవి, ఈవోఆర్డీ

వసతి గృహంలో వైద్యశిబిరం ఏర్పాటు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గజ్జలకొండ సాంఘిక సంక్షేమ వసతిగృహంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగాలేక విద్యార్థులు చర్మ సంబంధ వ్యాధులకు గురవుతున్నారు. దీనిపై బుధవారం 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఇన్‌ఛార్జి ఏఎస్‌డబ్ల్యూవో శివనాయక్ సమన్వయంతో ఆరోగ్యశాఖ అధికారులు హాస్టల్‌లో విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు సాయిచరణ్ మాట్లాడుతూ మొత్తం 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 25 మంది చిన్నపాటి చర్మ రుగ్మతలతో, ఒకరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. బాధితులందరికీ సంబంధిత మందులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరు పెద్దన్న, హాస్టల్ వార్డెన్ శ్రీరాములు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు సాయిచరణ్ (అంతరచిత్రం)

స్పందనకు వందనం మినీ మంచినీటి ట్యాంకు శుభ్రం

కంభం, న్యూస్‌టుడే : జంగంగుంట్ల ప్రాథమిక పాఠశాల సమీపంలోని మినీ మంచినీటి ట్యాంకును బుధవారం పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయించారు. ట్యాంకు, దాని పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై బుధవారం 'అధ్వానంగా మంచినీటి ట్యాంకు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించి ట్యాంకును శుభ్రం చేయించారు. దాంతో ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కంభం, న్యూస్‌టుడే : ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీఎంకేవీవై లో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్, పెరిఫెరల్ కోర్సులో మూడు నెలల ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తిరుమలయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ధ్రువీకరణ పత్రం, ఉద్యోగం కల్పించనున్నట్లు చెప్పారు. 15 నుంచి 45 ఏళ్ల లోపు వారు అర్హులని చెప్పారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన మార్కాపురం మండలం, రాయవరం గ్రామం ప్రస్తుతం జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం పట్టణం నందు నివసించు గాయం వెంకట కృష్ణయ్య గారి కుమారుడు లక్ష్మిరెడ్డి, రిటైర్డ్ టీచర్‌గారి వలన సరైన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయు పబ్లిక్ నోటీసు.

నా క్లయింట్ కనబరిచిన షెడ్యూలు ఆస్తి రాయవరం రెవెన్యూ గ్రామముకు చెందిన సర్వే నెంబర్లు 108/3లో య.1-50 సెంట్లు, 113/3లో 0-69 సెంట్లు భూములపై absolute owner అయివుండి స్వాధీనానుభవము కలిగివున్నారు. ఇట్లుండగా నా క్లయింట్ సోదరుడు అయిన మార్కాపురం పట్టణం దొడ్డవారి బజారు నందు నివసించు గాయం కొండారెడ్డి నా క్లయింటుకు చెందిన భూములను అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించగా నా క్లయింట్ గౌరవశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు నందు O.S.25/2022 నెంబరున దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా పెండింగులో వున్నది. ఇటీవల నా క్లయింట్ అనారోగ్యముగా ఉన్నందున అది అదనుగా చేసుకొని నా క్లయింటుకు చెందిన పైసర్వే నెంబరు భూములను ఇతరులకు పరాధీనము చేయుటకు అక్రమముగా అమ్మికొనుటకు ప్రయత్నించుచున్నట్లుగా నా క్లయింటుకు తెలిసినది. కావున పై సర్వే నెంబరు భూములను గాయం కొండారెడ్డిగారి నుండి ఎవరైనను అక్రమముగా కొనుగోలు చేసిన యెడల అట్టి క్రయ విక్రయాలు చెల్లనేరవని తెలియజేయడమైనది. మరియు అట్లు కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా తగిన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు జరుపబడునని ఖండితముగా తెలుపడమైనది.

మార్కాపురం, 26.11.2025
ఇట్లు సం/- వి.శ్రీనివాసరావు, B.A.L., B.L., అడ్వకేట్, పట్టాభివీధి, మార్కాపురం

పూలసుబ్బయ్య విగ్రహం వద్ద సీపీఐ నాయకుల ఆందోళన

రాజ్యాంగం ద్వారానే పౌరులకు హక్కులు

గిద్దలూరు పట్టణం : పౌరులందరికి రాజ్యాంగం ద్వారానే హక్కులు కల్పించారని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం గిద్దలూరు కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శేషశయనారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రకాష్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

▶ మార్కాపురం గ్రామీణం: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పలు పాఠశాలల్లో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డాక్టర్ అంబేడ్కర్, డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలు వేశారు. గజ్జలకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మాక్ పార్లమెంటు ఆకట్టుకుంది.

గజ్జలకొండ పాఠశాలలో మాక్ పార్లమెంటులో పాల్గొన్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దారవీడు, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న మేకల రూపేష్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని ఎం.కనకదుర్గ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రూపేష్‌ను అభినందించారు.

రూపేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

లేబర్ కోడ్‌ల అమలు తగదు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: అనేక పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న చట్టాలను కేంద్రప్రభుత్వం కుదించి నాలుగు చట్టాలుగా చేసి అమలు చేయాలన్న ఆలోచనను మానుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేవీ.కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం వై.పాలెంలోని పూలసుబ్బయ్య విగ్రహం వద్ద చట్టాల కుదింపుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం తీరు వల్ల కార్మికుల జీవనోపాధి అగమ్యగోచరంగా మారబోతోందన్నారు. కోడ్‌లను ఉపసంహరించకపోతే అన్ని కార్మిక సంఘాలు ఉద్యమాలు చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీపీఐ నాయకుడు టీసీహెచ్.చెన్నయ్య, ఏఐటీయూసీ నాయకుడు ఆవుల యోగయ్య, అన్వర్‌బాషా, చెన్నకేశవులు, కోటిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

కంభం, న్యూస్‌టుడే : కాప వీధిలో కొలువైన వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఉత్సవమూర్తులను పుష్పాలతో అలంకరించారు. కల్యాణోత్సవంలో పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో..: రాచర్ల : జేపీ చెరువు గ్రామంలో నంది అవార్డు గ్రహీత పత్తి ఓబులయ్య ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.


రాచర్ల : జేపీ చెరువులో అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కృష్ణకిశోర్‌రెడ్డి

कॅनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, తిరుపతి, 3వ అంతస్తు, కెవిసి ఆర్కేడ్, 13-సి, ఆర్ సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి, ఆంధ్రప్రదేశ్-517507.
ఫోన్ : 91541 66736; ఇ-మెయిల్ ఐడి: gacotpt@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతంలో అవసరముగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి టూ బిడ్ పద్ధతిలో ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా (సుమారుగా)
1	పోతలపాడు	ప్రకాశం	1500 చ॥అ॥

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పణకు చివరి తేది 12.12.2025 మధ్యాహ్నం 3.00 గంటల వరకు. ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

తేది : 27.11.2025
ప్రదేశం : తిరుపతి
సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తిరుపతి సర్కిల్

(c) eenadu

కనిగిరి

● కనిగిరి ● దర్శి ● కొండపి

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

మూలగుంటపాడు భాష్యం పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మూలగుంటపాడు భాష్యం పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'చరవాణి విని యోగం.. విద్యార్థులపై ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వై.ప్రిన్సీ, జి.హన్సిత్, వేదాక్షరిలు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రంజాన్, ఉపాధ్యాయులు యలమందయ్య, వీరనారాయణ, సుష్మా, రాము, సోహైల్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ❒ కనిగిరి: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన ఉపన్యాస పోటీల్లో టి.సింధు, షేక్ అస్నా, పి.దీన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చెన్నకేశవులు, కాసింపీరా, సురేష్, హనుమంతరావు, పద్మజ, వెంకటరాజు, కోటి సాహెబ్, గురవమ్మ, నాగమణి పాల్గొన్నారు. ❒ దర్శి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు తమ అభిప్రాయాలను చక్కగా వివరించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన ఎం.మల్లిక, ఎస్కే.బాజీంబి, కె.చంద్రలేఖలకు ప్రిన్సిపల్ జోనాథన్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలకు బహుమతులు అందజేస్తున్న కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, అధ్యాపకులు

విజేతలతో దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

1,729 పొగాకు బేళ్ల కొనుగోలు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో బుధవారం 684 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గొర్లమిట్ట, మట్టిపాడు, శివపురం, మల్లవరప్పాడు, ఆలకూరపాడు, జమ్ములపాలెం, పొందూరు, కె.ఉప్పలపాడు గ్రామాలకు చెందిన రైతులు 1,339 బేళ్లను తీసుకురాగా.. 655 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ఠ ధర రూ.310, కనిష్ఠ ధర రూ.50, సరాసరి ధర రూ.110 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ● కొండపి గ్రామీణం: కొండపి పొగాకు వేలం కేంద్రంలో బుధవారం 1,074 బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని రామాయపాలెం, పోలిరెడ్డిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,584 బేళ్లు అమ్మకానికి తీసుకురాగా, అందులో 1,074 కొనుగోలు చేశారు. మిగిలినవాటిని తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.310, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

సమస్యలు విని.. సలహాలు చెప్పి

ఈనాడు మీతోడు

కనిగిరి ఏడీఏతో 'ఈనాడు ఫోన్‌ఇన్'కు విశేష స్పందన

వివిధ పంటల సస్యరక్షణ చర్యలు, పథకాల లబ్ధి పొందడంలో సమస్యలు, విత్తనాలు, ఎరువుల అందుబాటు తదితర వాటి గురించి అన్నదాతలు తెలుసుకున్నారు. బుధవారం **కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులబిదీన్‌తో** 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమానికి అన్నదాతల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 25 మంది రైతులు ఫోన్ ద్వారా అడిగిన సమస్యలన్నింటికీ ఏడీఏ ఓపికగా సమాధానాలు చెబుతూ వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వాటిలో కొన్నింటి వివరాలివి. - న్యూస్‌టుడే, కనిగిరి

? ప్రశ్న: వరి పంటలో అగ్గి తెగు లు నివారణకు పరిష్కారం చెప్పగలరు? -ఎన్.వెంకటేశ్వర్లు, విజయగోపాలపురం

✓ఏడీఏ: చలి వాతావరణంలో వరిపంటపై అగ్గితెగులు ఎక్కువగా వస్తుంది. నివారణకు నాటిరో 2 లేదా 3 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేకుంటే కసుగమైసిన్ 2.5 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

? హెచ్.ఎం.పాడులో రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయగలరు. - నర్సయ్య

✓ హనుమంతపాడులో ఈ పంట నమోదు 500 ఎకరాల కంటే తక్కువ ఉన్నందున తిమ్మారెడ్డిపల్లిలో విలీనమైంది. పై అధికారులతో మాట్లాడి హెచ్‌తిరిగి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తాం.

? వాన పాముల ఎరువు ప్రభుత్వం ద్వారా ఇప్పించగలరు. -ఎన్.రమణయ్య, చిరుకూరివారిపల్లి.

✓ ప్రస్తుతం రాయితీపై ఈ ఎరువు సరఫరా కావడం లేదు. విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

? శనగ విత్తనాలు కావాలంటే? -పాలూరు రమణారెడ్డి, తాళ్లూరు

✓ రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకున్నట్లయితే రాయితీపై ఏపీసీడ్స్ ద్వారా తెప్పించి ఇస్తాం.

? రాయితీపై పరికరాలు ఎప్పుడు పంపిణీ చేస్తారు? -ఎస్.దస్తగిరి, సీఎస్‌పురం

✓ ప్రస్తుతం రైతన్నా మీకోసం సర్వేలో వ్యవసాయ పరికరాలపై సర్వే జరుగుతుంది. డిమాండ్‌ను బట్టి అందిస్తాం.

? సజ్జ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. - కొండలరావు, మాలకొండయ్య, తలకొండపాడు, ఎన్.మాల్యాద్రి, పెద్దనపల్లి, రమణయ్య, వెలిగండ్ల, శ్రీనివాసులు, ఇమ్మిడిచెరువు

✓తొందరలోనే మార్క్‌ఫెడ్ ద్వారా కనిగిరి వ్యవసాయ మార్కెట్‌లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి పంటకు మద్దతు ధర కల్పిస్తాం.

? పీఎం కిసాన్ డబ్బులు జమ కాలేదు. -కె.శ్రీనివాసరావు, తక్కెళ్లపాడు, కె.సురేష్, కోడిగుంపల, పి.రంగయ్య, దూబగుంట, డి.నాగేంద్ర, గుడిపాడు, బి.మల్లికార్జునరావు, వీసీపల్లి, బి.శ్రీనివాసులు, కనిగిరి

✓ పీఎం కిసాన్ నగదును ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమచేసింది. లబ్ధిదారుని పేరున పొలం ఫిబ్రవరి 2019కి ముందే ఉండాలి. బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ నంబరు, ఎన్‌పీసీఐ లింకు అయి ఉండాలి. ఆధార్ నంబరు తీసుకుని మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలి. ఏమైనా సమస్య ఉంటే సరిచేసుకున్నాక డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

? ట్యాక్స్ పేయర్ అని అన్నదాత సుఖీభవ డబ్బులు జమ కాలేదు. - వై.రాఘవేంద్ర, తిరగలదిన్నె, వై.వీరశేఖర్‌రెడ్డి, పామూరు

✓ గతంలో ఇన్‌కం ట్యాక్స్ పే చేయడం వల్ల వారి పేర్లు జాబితాలో చూపించడం జరిగింది. మీరు రెండు సంవత్సరాలుగా ఎటువంటి ట్యాక్స్ కట్టడం లేదని ఆడిటర్ నుంచి సర్టిఫికేట్ తీసుకొన్నట్లయితే వారి పేర్లు టాక్స్ పేయర్ జాబితా నుంచి తొలగించి అన్నదాత సుఖీభవ నగదు వచ్చేలా చేస్తాం.

? కందిలో కొనలు మంచు కారణంగా ఎండిపోతున్నాయి. పరిష్కారం చూపగలరు. -ఎన్.శ్రీనివాసులు, తలకొండపాడు, రామచంద్రరావు, పామూరు

✓ సాఫ్ పొడరు లీటరు నీటికి 5 గ్రా. చొప్పున కలిపి చేనుపై పిచికారీ చేసుకోవాలి. 13-0-45 ఎకరానికి 1 కిలో చొప్పున పంటపై పిచికారీ చేయాలి.

? దానిమ్మ సాగుకు జాగ్రత్తలు తెలియజేయగలరు. -సీహెచ్ నాగయ్య, చిరుకూరివారిపల్లి

✓ భూసార పరీక్షలతో దానిమ్మ సాగుకు ఆ పొలం అనుకూలమా లేదా అని తెలుసుకోవచ్చు. డ్రిప్ విధానం ఏర్పాటు చేసుకోవడం మంచిది. మొక్క రకాలు ఎంపిక చేసుకోవడంలో ఉద్యాన శాఖాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

మన రాజ్యాంగం.. అందరికీ గర్వకారణం

కనిగిరిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● దర్శి: ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగమే అజేయమని డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ సుధారాణి, జీవీ.రత్నం, విశ్రాంత ఎంఈవో రఘురామయ్య పాల్గొన్నారు. ● కొండపి గ్రామీణం: తహసీల్దార్ శ్రీనివాసరావు, తెదేపా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రామయ్య చౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు వసంతరాయుడు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ముప్పవరం ఉన్నత పాఠశాలను డీఈవో కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ● ముండ్లమూరు: తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ రాజ్యాంగం గురించి వివరించారు.

విద్యుత్తు అదాలత్‌కు మూడు అర్జీలు

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు అదాలత్‌లో వినియోగదారుల సమస్యలు పరిష్కారం అవుతాయని విశ్రాంత న్యాయమూర్తి, విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. బుధవారం స్థానిక విద్యుత్తు శాఖ డివిజనల్ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. అధికార్లు, సిబ్బంది ప్రవర్తనపై ఫిర్యాదులు వస్తున్నాయని, వినియోగదారులతో మర్యాదగా మెలగాలని సూచించారు. సాంకేతిక సభ్యులు కృష్ణా నాయక్, ఆర్థిక సభ్యులు శ్రీనివాసులు, ఈఈ ఆర్.ఉమాకాంత్, ఏఈలు పవన్‌కుమార్, నవీన్‌కుమార్, మణికంఠ, రసూల్, జిలాని, రమేష్ పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో అధికార్లు, సిబ్బంది మొత్తం 30 మంది హాజరుకాగా.. కేవలం ముగ్గురు అర్జీదారులు మాత్రమే వచ్చారు. విద్యుత్తు అదాలత్ ఉందని తెలియకపోవడంతో ఎవరూ రాలేదు.

మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి విక్టర్ ఇమ్మానియేల్, పాల్గొన్న అధికారులు

హెచ్ఎంపాడు: సీతారాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాక్‌అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

సీఎస్‌పురం: అరివేముల పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణల్లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పాఠశాలలే చట్ట సభలు.. పిల్లలే నేతలు!

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కనిగిరి, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలు చట్టసభలు కాగా, విద్యార్థులు రాజకీయ నేతలుగా ఆకట్టుకున్నారు. ఆయా పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ, మాక్ పార్లమెంట్ కార్యక్రమాలను నిర్వహించారు. చట్ట సభల్లో మాదిరిగా బెంచీలను ఏర్పాటు చేశారు. విద్యార్థులను అధికార, ప్రతిపక్ష సభ్యులుగా విభజించి కూర్చోబెట్టారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, ప్రతిపక్ష నేత, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా బాలబాలికలు ప్రత్యేక వస్త్రధారణలతో హాజరయ్యారు. చట్టసభల్లో ఎలాగైతే సభ్యులు మాట్లాడిన మాటలను రికార్డు చేస్తారో అచ్చం అలాగే కెమెరాలు పెట్టి మరీ వీడియోలు రికార్డు చేశారు. విద్యార్థులు అధికార, ప్రతిపక్ష నేతలుగా ప్రశ్నలు, సమాధానాలు, చర్చలు, విమర్శ ప్రతివిమర్శలతో హోరెత్తించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వీటిని పర్యవేక్షించారు. కొన్ని చోట్ల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పామూరులో శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించగా, పోలీసులు రాజ్యాంగం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. -న్యూస్‌టుడే, బృందం

ఏపీటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

దర్శి, న్యూస్‌టుడే: మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పుచ్చకాయల వెంకటరావు, అధ్యక్షుడిగా బాయిరెడ్డి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా బద్రి రామాంజనేయులు, అసోసియేట్ అధ్యక్షుడిగా వీరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా సుబ్బారావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కార్యదర్శులుగా బి.వెంకటేశ్వర్లు, ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి కీర్తి మాట్లాడుతూ.. సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

కుంగిన దారి.. జాగ్రత్త మరి!

తాళ్లూరు-అద్దంకి రహదారిలో తాళ్లూరు శివారున పంట కాలువ ప్రాంతంలో రహదారి కుంగిపోయింది. నిత్యం అద్దంకి, కొరిశపాడు, బల్లికురవ, సంతమాగులూరుతోపాటు తాళ్లూరు, మద్దిపాడు, చీమకుర్తి మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు సత్వరం స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై తాళ్లూరు పీఐయూ సబ్‌డివిజన్ ఏఈ శంకరరావు మాట్లాడుతూ.. నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామని, విడుదల కాగానే పనులు చేపడతామని తెలిపారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

అక్రమంగా తరలిస్తే స్టేషన్‌కే

ముండ్లమూరు మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై కమలాకర్ హెచ్చరించారు. మండలంలోని చింతలపూడి వద్ద చిలకలేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును పెదఉల్లగల్లు వద్ద ఎస్సై, సిబ్బంది పట్టుకున్నారు. అనంతరం పోలీసుస్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం ఇసుక ఉచితం చేసిందని దాన్ని కొందరు ఇస్టానుసారం తవ్వి అమ్ముకుంటున్నారన్నారు. నిత్యం నిఘా ఉంచుతామని తెలిపారు. ఇసుక ట్రాక్టరును తహసీల్దారుకు అప్పగిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ముండ్లమూరు

రోడ్డు గుల్ల.. స్థానికుల కన్నెర్ర

విజయవాడ-బెంగళూరు గ్రీన్‌ఫీల్డు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా ఓ సంస్థకు చెందిన వాహనాలు అధిక లోడుతో గ్రావెల్ తరలిస్తున్నాయి. ఈ కారణంగా తాళ్లూరు-శివరాంపురం రహదారి గుంతలమయమైంది. దీంతో శివరాంపురం గ్రామస్థులు ఆగ్రహించి బుధవారం సాగర్ కాలువ వద్ద టిప్పర్లను అడ్డగించారు. కంపెనీ సిబ్బంది పోలీసులను ఆశ్రయించగా ఎస్సై ఎస్.మల్లికార్జునరావు వచ్చి చర్చించారు. త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇవ్వడంతో వాహనాల రాకపోకలకు వీలు కల్పించారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

అన్నదాతలకు సాగుపై అవగాహన

మార్కెట్‌లో డిమాండ్ ఆధారిత పంటలనే రైతులు సాగు చేయాలని ఆత్మ పీడీ రత్నమంజుల సూచించారు. ఎం.నిడమానూరులో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డ్రోన్ల సాయంతో తక్కువ సమయంలో మందులను పిచికారీ చేసేలా అగ్రిటెక్ వైపు రైతన్నలు అడుగులు వేయాలన్నారు. ఏడీ యుగంధర్‌రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు ప్రదర్శిస్తున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, టంగుటూరు

సానుకూలతపై క్షీరాభిషేకం

ప్రజల అవసరాల తెలుసుకొని, వారికి సౌలభ్యమైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. స్థానిక గడియార స్తంభం కూడలి వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు కూటమి నాయకులతో కలిసి బుధవారం క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా దర్శిని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించడం ఆనందదాయకమన్నారు. -న్యూస్‌టుడే, దర్శి

ఆందోళన చేస్తున్న కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

లేబర్ కోడ్‌లపై నిరసన

దర్శి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు అమలు వల్ల ఉద్యోగులు, కార్మికులు బానిసలుగా మారుతారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రంగారావు ఆందోళన వ్యక్తం చేశారు. దర్శి గడియారస్తంభం కూడలిలో కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కార్మిక కోడ్‌లపై నిరసన చేపట్టారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, వెంకటేశ్వరరావు, పిచ్చయ్య, బాలగరవయ్య, కోటయ్య పాల్గొన్నారు.

వైద్య సేవలపై ఆరా

దర్శి: మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుజన బుధవారం తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యశాల ఆవరణలో బంతిపూల తోటను పరిశీలించారు. వైద్యుడు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

టంగుటూరు: మండలంలోని మర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 25న నిర్వహించిన ఎంపికల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-14, 17 విభాగంలో ఉత్తమ ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా వారిని బుధవారం ప్రధానోపాధ్యాయుడు చుండూరి చలపతిరావు, పీడీ కౌసల్య అభినందించారు. ● ముండ్లమూరు: రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు మండలంలోని ఉమామహేశ్వరపురం బాలికలు ఎంపికయ్యారు. మైనంపాడులో జరిగిన ఎంపిక పోటీల్లో విద్యార్థినులు షేక్.ఖాశింబి, బి.కీర్తన, బి.భవన ప్రతిభ చాటారు. వ్యాయమోపాధ్యాయులు పి.తిరుపతి స్వామి, ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు వారిని అభినందించారు.

పీడీ కౌసల్యతో మర్లపాడు పాఠశాల విద్యార్థులు

విత్తన శుద్ధి.. పంటకు లబ్ధి

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.నిడమానూరులో ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన శనగ పంటసాగును ఆస్ట్రేలియాకు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు బుధవారం సందర్శించారు. రైతు పొలంలో శనగ విత్తన శుద్ధిపై అడిగి తెలుసుకున్నారు. అంతర పంటల సాగు ఉపయోగాలు, లాభాలపై రైతులతో చర్చించారు. విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని రైతు సాధికారిక సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం టీఎల్ విజయ్ సూచించారు. వారి వెంట మహేష్ రెడ్డి, భరత్, నరసింహులు, వెంకటరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరతో ఆదుకుంటాం

ముండ్లమూరు: మార్కెట్ ధరలు తగ్గిన పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడానికి మద్దతు ధర ప్రకటించి పంటలు కొనుగోలు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారిణి వరలక్ష్మి తెలిపారు. మండలంలోని శంకరాపురంలో బుధవారం సర్పంచి మల్లేశ్వరి అధ్యక్షతన రైతులతో నిర్వహించిన సమావేశంలో సాగులో పంచసూత్ర ప్రణాళికపై వివరించారు.

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తం

హనుమంతునిపాడు: నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మాధవరావు సూచించారు. బుధవారం రాత్రి మండలంలోని వేములపాడు బస్‌స్టాండ్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరించే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అభ్యసన సామర్థ్యాలపై సర్వే

తాళ్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల ప్రతిభాపాటవాలు ఏ మేరకు ఉన్నాయనే విషయమై పరిశీలిస్తున్నారు. తెలుగు, గణితం, ఆంగ్లం సబ్జెక్టుల్లో వారి స్థాయి తెలుసుకునేందుకు సీఆర్పీలు, డైట్ కళాశాల విద్యార్థులు ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ బేస్‌లైన్ టెస్టు నిర్వహిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టు నుంచి 16 ప్రశ్నలు వంతున 48 ప్రశ్నలకు సమాధానాలు సేకరించి వివరాలను సెల్‌ఫోన్ ద్వారా యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. వారిలో విద్యాపరంగా వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చేందుకు అధికారులు తగుచర్యలు చేపట్టనున్నారు. దీంతో మండల పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను గుర్తిస్తున్నారు.

చందలూరు.. ఆటగాళ్లకు పేరు

పాఠశాల మైదానంలో త్రోబాల్ సాధన చేస్తున్న బాలికలు

న్యూస్‌టుడే, దర్శి

దర్శి మండలం చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాకారుల కేంద్రంగా మారింది. ఇక్కడి విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. త్రోబాల్, హ్యాండ్‌బాల్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. హెచ్‌ఎం గురుప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆంజనేయులు ప్రోత్సాహంతో పతకాలు సాధిస్తున్నారు.

రాష్ట్ర, జాతీయ స్థాయిలో 37 మంది సత్తా..

గత ఏడాది ఈ పాఠశాలకు చెందిన నందిని, శైలజ రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో బంగారు, వెండి పతకాలు కైవసం చేసుకున్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని సలోమన్, ఆనంద్‌విజయకుమార్, ప్రేమ్‌కుమార్, బ్రెట్లీ, పవన్‌కుమార్‌లు పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఇదే పాఠశాల నుంచి గతంలో అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడా విభాగాల్లో జాతీయ స్థాయికి ఏడుగురు, రాష్ట్రస్థాయికి 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సైతం సాధించారు. వీరి స్ఫూర్తితో మరి కొంతమంది విద్యార్థులు ఆటల్లో రాణించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

తల్లి ప్రోత్సాహంతో..



పాఠశాలలో పదోతరగతి చదువుతున్న **ఆనంద్ విజయకుమార్** త్రోబాల్ పోటీల్లో 2024లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు. చిన్న తనంలో తండ్రి మరణించినా.. తల్లి పెంపకంలో చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్నాడు. ఈ ఏడాది పోటీలకు మళ్లీ సన్నద్ధమవుతున్నాడు.

అండర్-17 విభాగంలో..



9వ తరగతి చదువుతున్న **మాగులూరి ప్రేమ్‌కుమార్** త్రోబాల్‌లో జూనియర్ విభాగంలో ఈ ఏడాది పుదుచ్చేరిలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటాడు. అండర్-17 విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీల్లోనూ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూనే తమ కుమారుడిని ఆటల్లో ప్రోత్సహిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: కురిచేడు పంచాయతీ గొల్లపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. - రమణయ్య, స్థానికుడు

✓: గ్రామంలో పరిశీలించి రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - క్రిష్ణయ్య, సర్పంచి

?: మర్రిపూడి మండలం అంకేపల్లి పంచాయతీ సన్నమూరు బీసీ కాలనీలో బోరు పనిచేయక నీటికి ఇబ్బందిగా ఉంది. -శ్రీనివాసులు, స్థానికుడు

✓: మెకానిక్‌ను పంపించి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. -నాగూర్‌వలీ, డిప్యూటీ ఎంపీడీవో

-న్యూస్‌టుడే, కురిచేడు, మర్రిపూడి

అమృతమూర్తికి అశ్రునివాళి



మీ రూపం మా కళ్లెదుటే ఉంది..
మీ మాటలు మాకు వినిపిస్తూనే ఉంటాయి..
మీ చెరగని చిరునవ్వుతో మా మనసులో
స్థిరస్థాయిగా నిలిచిన మీ రూపం ఎల్లప్పుడూ
పదిలంగా నిలిచి ఉంటాయి...
మీరు చూపిన మార్గం మాకు ఆదర్శం...
మీ పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని కోరుకుంటూ...

కీ॥శే॥ దామచర్ల పిచ్చన్న గారు
తూర్పునాయుడుపాలెం
జననం: 14-06-1953 మరణం: 11-11-2025

భార్య: తులశమ్మ

కుమారుడు - కోడలు: దామచర్ల గోపి- ఫణిశ్రీ
మనుమడు: మోహిత్
కుమార్తె - అల్లుడు: మొలకలపల్లి వెంకటజ్యోతి - హరిబాబు
మనుమరాలు: మేడూరి మంజూష - పూర్ణచంద్రరావు
వియ్యంకులు: చింతల శ్రీమన్నారాయణ - హైమావతి
మరియు ఇతర కుటుంబసభ్యులు

పెద్దకర్మ:- తేది 27-11-2025న గురువారం టంగుటూరు (మం), తూర్పునాయుడుపాలెం గ్రామంలో మా స్వగృహం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

తాగునీరు కలుషితం కాకుండా చర్యలు

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: తాగునీరు కలుషితం కాకుండా సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో బుధవారం జిల్లా తాగునీరు, పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును నిరంతరం గమనిస్తూ ఉండాలన్నారు. జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, డీపీవో వెంకటేశ్వరరావు, జలవనరులశాఖ ఎస్‌ఈ వరలక్ష్మి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ● మాక్ అసెంబ్లీ నిమిత్తం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేశారు. అందులో అమరావతిలో జరిగిన అసెంబ్లీకి నియోజకవర్గం నుంచి ఒక విద్యార్థి చొప్పున ఎనిమిది మంది వెళ్లారు. మిగతా 16 మంది విద్యార్థులకు స్థానిక ప్రకాశం భవన్‌లో కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా బుధవారం పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మాజీ ఎంపీ మాగుంటకు ఘన నివాళి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి వేడుకలు ఒంగోలులో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రామనగర్‌లోని కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, నగర మేయర్ గంగాడ సుజాత, మాగుంట సుబ్బ రాంబాబు, బెజవాడ సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమ్మనబ్రోలు రొయ్యల చెరువులపై విచారణ

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అమ్మనబ్రోలులోని ఒలివ్ చెక్‌పోస్ట్ సమీపంలోని వీరగంధం నాగేశ్వరరావుకు చెందిన రొయ్యల చెరువుల వల్ల సాగు, తాగు నీరు కలుషితం అవుతుందని గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిషరీస్, రెవెన్యూ, పొల్యూషన్, వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. ఈ సందర్భంగా ఫిషరీస్ జెడీ సీహెచ్ శ్రీనివాసరావు, ఏడీ ఎన్.శ్రీనివాసరావులు మాట్లాడుతూ రొయ్యల చెరువుల నుంచి వ్యర్థాలు తరలించేందుకు డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ భూములకు 100 మీటర్ల దూరం ఉండాలని కానీ పది మీటర్లు మించి లేదని గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారులు ఆషా, బాషా, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, ఏవో వెంకట్రావు, మండల తెదేపా అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్, నాయకులు ఇంటూరి శ్రీనివాసరావు, ఈదర వెంకటకృష్ణారావు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తవ్వక లోపం.. దాహార్తికి తంటాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ చేపట్టిన కాలువ నిర్మాణ పనుల్లో తాగునీటి పైపులైన్ దెబ్బతిని దాదాపు 30 ఇళ్లవారికి కుళాయిల్లో కలుషిత నీరు వస్తోంది. స్థానిక అంజయ్యరోడ్డుకు ఉత్తరం వైపునగల పండరీపురం రెండో లైన్లో పాత మురుగుకాలువ తొలగించి కొత్తగా పెద్ద సైజులో కాలువ నిర్మించారు. నిర్మాణ సమయంలో జేసీబీతో తవ్వకం జరిపారు. దీనివల్ల ఆ వీధిలో ఎక్కడో పైపులైన్ దెబ్బతిని పది రోజులుగా కుళాయిల్లో మురుగునీరు కలిసి దుర్వాసన వెదజల్లుతోంది. అవితాగితే జబ్బులు వస్తాయని భయపడి బయట నీరు కొనుగోలు చేసుకుంటున్నారు. పైపులైన్‌ను పరిశీలించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పీఎంశ్రీ స్కూలు హెచ్‌ఎంలకు శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 15 పీఎంశ్రీ స్కూలు హెచ్‌ఎంలకు స్థానిక రామనగర్ మున్సిపల్ స్కూలులో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. తెలుగు, గణితం, ఇంగిష్ సబ్జెక్టులకు సంబంధించి పాల్‌ల్యాబ్ వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వర్, ఒంగోలు ఎంఈవో కిషోర్‌కుమార్ పాల్గొన్నారు. ఏఎంవో పి.నాగేంద్రనాయక్, పరిశీలకురాలు మాధవీలత పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఏదీ దారి?

● పట్టించుకోని అధికారులు

మట్టి రోడ్డుకూ నోచని కొత్తపట్నం బీసీ కాలనీ

న్యూస్‌టుడే, కొత్తపట్నం

డివిజన్లోని పల్లెల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైనా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలొస్తున్నాయి.

గత వైకాపా పాలనలో స్పందన కరవు

గత వైకాపా ప్రభుత్వం హయాంలో ఒంగోలు డివిజన్లోని కాలనీలు, పల్లెల్లో సీసీ రోడ్ల గురించి ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా కనీస స్పందన కరవైంది. కొత్తపట్నం మండల వ్యాప్తంగా నేటికీ సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్లు లేకపోగా మట్టి రోడ్లు సైతం సరిగ్గా లేకపోవడంతో పాట్లు తప్పడంలేదని వాపోతున్నారు.

చినుకు పడితే..ఆందోళనే..

డివిజన్ పరిధి కొత్తపట్నం, తదితర మండలాల్లో గ్రామాలు పురోగతిలో ఉంటున్నా కనీస సౌకర్యాలు మాత్రం కొరవడుతున్నాయి. ఉదాహరణకు కొత్తపట్నం, రాజుపాలెం, మడనూరు, ఆలూరు, మోటుమాల, గుండమాల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నా రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా తయారవుతోంది. పల్లెలో ఉండే ప్రజలు చిన్నపాటి వర్షం పడితే రోడ్లన్నీ బురదగా మారి ఇంటి నుంచి బయటకు కాలు పెట్టే పరిస్థితి లేకుండా పోతోంది.

శివారు కాలనీలూ అంతే..

శివారు కాలనీలు బీసీ, సీఆర్, డీడీ కాలనీ, తుమ్మకురిపాలెం, గంగమ్మ కాలనీ, రెడ్డిపాలెం, ముస్లిమ్ కాలనీ, అంబేడ్కర్ నగర్, మున్నంవారిపాలెంలో నేటికీ సీసీ రోడ్ల నిర్మాణం కాలేదు. బీసీ కాలనీ అయితే రోడ్లు లేక పోవడంతో చిల్లచెట్లు పెరిగిపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కాలనీ ఏర్పడి 30 ఏళ్లు కావొస్తున్నా పట్టించుకున్న వారే లేకుండా పోయారని స్థానికులు తెలిపారు. కనీసం కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని కాలనీలు, మండలాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సౌర విద్యుత్తు ప్రయోజనాలపై అవగాహన కల్పించండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సోలార్ విద్యుత్తు వినియోగం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. పీఎం సూర్యఘర్ పథకం అమలుపై స్థానిక ప్రకాశం భవన్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. సౌర విద్యుత్తు ఏర్పాటు ద్వారా ప్రభుత్వం ఇస్తున్న రాయితీ, మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను వివరించాలన్నారు. సమావేశంలో విద్యుత్తుశాఖ ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

ఒంగోలు టౌన్ కొప్పోలు నుండి ఆర్.టి.సి. బస్టాండ్‌కు వస్తున్న మార్గమధ్యంలో AMBATI VINAYA SAGAR, S/o MADANA MOHAN RAO, D.No.2-453/10, Puli Venkata Reddy Colony, Near FCI Godowns, Ongole - 523 001. PASSPORT No: H0796854 ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

అంబటి వినయసాగర్
కొప్పోలు - ఒంగోలు సెల్: 99665 76669

కొత్తపట్నం: ప్రమాణం చేస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు, విద్యార్థులు

మద్దిపాడు: ప్రభుత్వ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ బాట అనుసరణీయమని డీపీవో వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని కొత్తపట్నం మండలం రాజుపాలెం పంచాయతీలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి మాట్లాడారు. ● ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు, ప్రిన్సిపల్ అశోక్‌కుమార్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అదే విధంగా ఏకేయూలో ఉపకులపతి డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు సిబ్బంది వేడుకలో పాల్గొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి అకడమిక్ కోఆర్డినేటర్ పి.ఇందిర అధ్యక్షత వహించారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకురాలు ఆర్.శ్రావణి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఎండ్లూరు యూపీ స్కూలులో మాక్ అసెంబ్లీని వీక్షిస్తున్న విద్యార్థులు

మాక్ అసెంబ్లీ కార్యక్రమ వీక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ 175 మంది విద్యార్థులతో వినూత్నంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. ఎండ్లూరులో విద్యార్థులు ఉదయంనుంచే ఉత్సాహం చూపారు.

జడ్పీ స్కూల్‌లో భోజనశాల భవనానికి శంకుస్థాపన

కొత్తపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో భోజనం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని, అందుకోసం డైనింగ్ హాల్‌ని ఏర్పాటు చేస్తున్నమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. బుధవారం కొత్తపట్నంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భోజనశాల భవనానికి ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు.

అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల బలోపేతానికి శిక్షణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అటల్ ఇన్నోవేషన్ మిషన్ కింద జిల్లాలోని అటల్ టింకరింగ్ ల్యాబ్స్ బలోపేతానికి విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొప్పోలు రోడ్డులోని నెక్స్ట్‌జెన్ స్కూలులో చేపట్టిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. డీఈవో ఎ.కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమగ్రశిక్ష ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులు తమ సృజనకు పదును పెట్టడానికి ఈ ల్యాబ్‌లు తోడ్పడతాయన్నారు. రాష్ట్ర అటల్ ఇన్‌ఛార్జి మాధ్యూలత, జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్, సుబ్రహ్మణ్యం, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకునికి సత్కారం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందిన అధ్యాపకులు కందిమళ్ల పూర్ణచంద్రరావును బుధవారం ప్రైవేటు అధ్యాపకుల సంఘం ప్రతినిధులు సత్కరించారు. అంజయ్యరోడ్డులోని ఎస్ఎస్ కంప్యూటర్స్ సంస్థలో జరిగిన కార్యక్రమానికి సంఘ కార్యదర్శి జాన్ శామ్యూల్ అధ్యక్షత వహించారు. ఏపీఎల్‌టీ గౌరవ సలహాదారు నూకతోటి రవికుమార్, అధ్యక్షుడు దారా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి శంకుస్థాపన

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులో నాగేంద్ర, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆవరణలో మానసా దేవి సహిత శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నూతన దేవాలయానికి శంకుస్థాపన చేపట్టారు. దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వాస్తు సిద్ధాంతి అయినాల నాగేశ్వరరావు, నెప్పలి నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. అనంతరం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం చేపట్టారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

ఒంగోలు గ్రామీణం: సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని స్థానిక సీతారామపురంలోని ఆలయంలో బుధవారం రాత్రి శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు కల్యాణ విశిష్టత గురించి వివరించారు.

రైతన్నా మీకోసం సద్వినియోగం చేసుకోండి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ జేడీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చంద్రపాలెం, బొడ్డువారిపాలెంలో కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన మాట్లాడారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, ఒంగోలు డివిజన్ సహాయ సంచాలకులు బి.రమేష్‌బాబు, ఏవో పి.పావని పాల్గొన్నారు.

● చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం పి.నాయుడుపాలెంలో జరిగిన కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గొట్టిపాటి రాఘవరావు, ఇస్తర్ల ఏడుకొండలు, చెరువు నీటి సంఘం అధ్యక్షులు అలుగుండ్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

ఒంగోలు సాంస్కృతికం: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం నగరంలో శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గాయని ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మధురంగా ఆలపించారు.

తుపాను సైనికులకు సన్మానం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మొంథా తుపానులో సమర్థంగా విధులు నిర్వహించిన సిబ్బందికి సన్మానం చేశారు. మండల ప్రత్యేకాధికారి పి.శ్రీహరి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ, ఎంపీడీవో సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

క్విస్‌లో సాంకేతిక విజ్ఞానంపై సదస్సు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్, సైన్స్ టెక్నాలజీపై ఇంటర్నేషనల్ మల్టీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ కల్యాణచక్రవర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫిలిప్పైన్స్ యూనివర్సిటీ, టాగుయిగ్ సిటీ యూనివర్సిటీ ప్రతినిధులు సదస్సులో మాట్లాడారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

ఒంగోలు నగరం: నారాయణ స్కూల్స్ ప్రకాశం జోన్ ఆధ్వర్యంలో బుధవారం కాపు కల్యాణ మండపంలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన ఆకట్టుకునేలా నిర్వహించారు. పది బ్రాంచిల నుంచి ఎంపికైన 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజయాలను ఏజీఎం పెద్దిరెడ్డి వివరించారు.

ఒంగోలు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
EP.No. 48/2023 in OSNo 83/2016

చిల్లర వెంకట సుబ్బారావు .. DHR
మరియు
నల్లూరి అన్నపూర్ణ .. JDR

వేలం ప్రకటన

పై నంబరు EPని డిక్రీ హోల్డరు దావా బాకీ రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేయగా పైకోర్టు వారు క్రింది JDR తాలూకు షెడ్యూలు ఆస్తిని తేది: 9-12-2025న ఉదయం గం. 10-30ని.ల నుండి వేలం జరుపబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచటమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ ఒంగోలు మండలము, కరవది గ్రామ పంచాయతీ, కరవది గ్రామ సర్వేనెంబరు 651, మొత్తం విస్తీర్ణము 2418చ॥ అడుగులు లేక 33 గదుల 42 చ॥ అడుగులు లేక 268 6/9చ॥ గజములు లేక 244.549 చ॥ మీటర్లు స్థలంలో RCC ఇల్లు కట్టుబడి విస్తీర్ణము 686చ॥ అడుగులు డోరు నంబరు. 4-107 అసెస్మెంటు నంబరు 483, Sc.No. 428 గల RCC బిల్డింగు మరియు ఖాళీ స్థలమునకు హద్దులు. **తూర్పు:** కొండ్రగుంట వెంకటసుబ్బయ్య ఇల్లు కొంత వరకు, బజారు కొంత వరకు, ఈ దిశ 37 అడుగులు 2 అం॥. **దక్షిణం:** మాదాల క్రిష్ణయ్య గారి ఆస్తి ఈదిశ 63 అడుగులు 5 అం॥. **పడమర:** ఓగూరి చిన శేషయ్య ఆస్తి కొంతవరకు బజారు కొంత వరకు ఈ దిశ 37 అడుగులు. **ఉత్తరం:** కొండ్రగుంట శేషయ్య ఆస్తి ఈదిశ 67 అడుగులు.

పై హద్దులలోని విస్తీర్ణము 2418చ॥ అడుగులు లేక 33 గదుల 42 చ॥ అడుగులలో RCC బిల్డింగు 687 చ॥అడుగులు. డోర్స్, డోరు ఫ్రేమ్స్, సిమెంటు ఫిటింగ్స్ మరియు ఇతర ఈజ్‌మెంట్‌తో సహా.

వేలం తేది : 9-12-2025
ఫరదర్ హియరింగు : 16-12-2025
DHR విలువ : రూ. 6,00,000/-
అమీనావిలువ : రూ. 11,55,000/-

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
యం.గంగాధరరావు, బి.ఎ., బి.యల్
కె. శివప్రసాదరావు, బి.యస్సీ., బి.యల్
డిక్రీహోల్డర్ తరపు అడ్వకేట్స్

ఇంటూరి మరణం ఉద్యమానికి తీరని లోటు

ఇంటూరి రోశయ్య మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న పిల్లి మాణిక్యరావు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పురిటిగడ్డ ఈదుమూడి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఇంటూరి రోశయ్య (51) అకాల మరణానికి చింతిస్తున్నామని ఆయన మరణం ఉద్యమానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. బుధవారం ఈదుమూడి గ్రామంలో రోశయ్య మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈదుమూడిలో పుట్టిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించిందన్నారు. 30 సంవత్సరాలు ఎమ్మార్పీఎస్ పోరాట సమితిలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. అనంతరం రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రగడ కోటయ్య సేవలు నిరుపమానం

కోటయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చేనేత కోసం నేతబంధు రాజ్యసభ మాజీ సభ్యులు ప్రగడ కోటయ్య సేవ చేసిన సేవలు నిరుపమానమని పద్మశాలీయ సంఘం నాయకులు పేర్కొన్నారు. చీమకుర్తిలో కోటయ్య వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ ఛైర్మన్ జి.రాజ్యలక్ష్మీ పూర్ణ చంద్రరావు, కౌన్సిలర్ ఎస్.శేషాద్రి, పద్మశాలీయ సేవా సంఘం ప్రతినిధులు ఎం.లక్ష్మీ నారాయణ, ఎన్.హరిప్రసాద్, జి.మంగమ్మ, డి.పుల్లయ్య, డి.వెంకట్రావు, డి.సోమయ్య, ఏ.ఆదినారాయణ, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రగతి వైపు ఒంగోలు వేగంగా అడుగులు

శ్రీభ్రమర బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, మేయర్ సుజాత, ఒడా ఛైర్మన్ రియాజ్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అనుభవం కలిగిన శ్రీభ్రమర గ్రూప్ నగరంలో ది సిటీ- లైవ్ ఐకానిక్ పేరుతో విలాసవంతమైన ప్రాజెక్టు చేపట్టింది. పాత బైపాస్ రోడ్డులో దీనికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, భ్రమర గ్రూప్ ఛైర్మన్ గళ్లా రామచంద్రరావు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు వేగంగా అభివృద్ధి దిశలో పయనిస్తోందన్నారు. దక్షిణ బైపాస్‌రోడ్డు సాయి ఐటీఏ కన్వెన్షన్ సమీపంలో 70 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్టులో 48 లగ్జరీ డ్యూప్లెక్స్ ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్ సంస్థ డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజ అభివృద్ధిలో మహిళలు కీలకపాత్ర పోషించాలని కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు. నయి చేతన ప్రచారోద్యమం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రకాశం భవన్‌లో బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల పాత్ర, సమానత్వం, సమాన అవకాశాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కుటుంబంలో ఆర్థికంగా, స్వాతంత్ర్యంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ టి.నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం నవంబరు 27, 2025

అటు వెలిసి.. ఇటు అలసి

పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు కడుపు నిండా పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోంది. కానీ కొన్నిచోట్ల సరైన వసతులు లేకపోవడమే ఇబ్బందిగా మారింది. అందుకు నిదర్శనం వింజమూరు ప్రభుత్వ పాఠశాలలోని పరిస్థితులు. ఇక్కడ వంట గది పైకప్పు రేకులు చిల్లులు పడి దర్శనమిస్తుండగా- తినేందుకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తరగతి గదుల్లో, వరండాల్లో, మైదానంలో కింద కూర్చొని భోజనం చేస్తూ కనిపించారు. ప్రభుత్వం సెంట్రల్ కిచెన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో.. త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, వింజమూరు

అధ్యక్షా.. ఇది మా మాట!

మాక్ అసెంబ్లీలో అదరగొట్టిన జిల్లా విద్యార్థులు

సంగం, కావలి, దుత్తలూరు, గుడ్లూరు, న్యూస్‌టుడే:

- అధ్యక్షా.. యువత మత్తు పదార్థాల వలలో చిక్కి భవితను కోల్పోతోంది. – ఓ ప్రజా ప్రతినిధి ఆందోళన..
- లేదు అధ్యక్షా.. దీనికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం.. – ప్రతిపక్ష సభ్యుడి ఆరోపణ
- మాట్లాడేందుకు అవకాశమివ్వండి అధ్యక్షా.. మైక్ నిలిపివేయడం తగదు... – ఇంకొకరి అసంతృప్తి

- అచ్చం అసెంబ్లీని తలపించే రీతిలో.. వాస్తవ ప్రజాప్రతినిధులకు ఏ మాత్రం తీసిపోని రీతిలో.. విద్యార్థులు మాక్ అసెంబ్లీలో అదరగొట్టారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రజాప్రతినిధుల పాత్రను సమర్థంగా పోషించి.. భళా అనిపించుకున్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యార్థుల మనోభావాల సమాహారం...

మంత్రి బాధ్యతలు తెలుసుకున్నా

బీసీ సంక్షేమశాఖ మంత్రిగా వ్యవహరించా. వారి బాధ్యతలు తెలుసుకున్నా. సభ్యుల ప్రశ్నలు విని.. వాటికి సమాధానాలు సరళంగా ఎలా ఇవ్వాలో తెలిసింది. ప్రతిపక్ష సభ్యుల దాడిని తిప్పికొట్టడంపై అవగాహన కలిగింది. – కె.పూజిత, కృష్ణపట్నం, ముత్తుకూరు మండలం

ఆ అవకాశం రాకపోయినా..

మాక్ అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాకపోయినా.. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, ఇతర కీలక ప్రజాప్రతినిధుల ముందు అసెంబ్లీలో పాల్గొనడం ఎప్పటికీ మరిచిపోలేను. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులతో స్నేహం కుదిరింది. ఏటా ఇలా నిర్వహిస్తే.. బాగుంటుంది. – సీహెచ్ ధరణి, తొమ్మిదో తరగతి, బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాల, జలదంకి

శాసనసభ నిర్వహణపై అవగాహన

శాసనసభ నిర్వహణ, వివిధ విభాగాలు, బిల్లులు ప్రవేశపెట్టడం, ఆమోదం తదితరాల గురించి తెలుసుకున్నా. చాప కింద నీరులా విస్తరిస్తున్న మత్తు పదార్థాల కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రశ్న లేవనెత్తుతున్నా. – కె.జె.సుధాకర్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, కందుకూరు.

ప్రతిపక్ష పాత్రతో.. ప్రజలకు మేలు

ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్న విషయం స్వయంగా తెలుసుకున్నా. సమస్యలను ప్రస్తావించడం.. వాటి పరిష్కారానికి సూచనలు ఇవ్వడం.. అమలుకు చర్యలు తీసుకోవడం తదితర ప్రక్రియ తెలిసింది. – వి.సంజన, జడ్పీ బాలికల పాఠశాల, బుచ్చిరెడ్డిపాళెం

మహా మహులతో..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి లోకేశ్ వంటి వారితో అసెంబ్లీలో పాల్గొనడం మా ఊహకు అందని అంశం. చాలా సంతోషమనిపించింది. సాగునీటి సరఫరాలో జాప్యంపై ప్రశ్నించాలనుకున్నా.. అవకాశం లభించలేదు. – ఎం.వసంత్‌రెడ్డి, శ్రీకొలను, ఏఎస్‌పేట మండలం

విపక్ష పాత్ర సమర్థంగా పోషించా

విపక్ష శాసన సభ్యురాలిగా బాధ్యతతో వ్యవహరించా. శాసనసభ్యుల విధులపై అవగాహన కలిగింది. సీఎం చంద్రబాబుతో మాట్లాడాలన్నది ఎప్పటికీ మరిచిపోలేను. – యాసారపు కారుణ్య, ఇందిరానగర్ మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల, కావలి

నాలుగు వేల బియ్యం బస్తాలు పక్కదారి!

ఉదయగిరి : రేషన్ బియ్యం మాయమైన ఉదయగిరి సివిల్ సప్లయ్స్ గోదాములో పౌరసరఫరాలశాఖ ప్రధాన అధికారుల బృందం బుధవారం తనిఖీలు చేపట్టింది. జిల్లా మేనేజరు అర్జున్‌రావుతో కలిసి నిత్యావసరాల నిల్వలతో పాటు వాటికి సంబంధించిన దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సెప్టెంబరు, అక్టోబరు నెలలకు సంబంధించిన నిల్వ దస్త్రాలను పరిశీలించారు. సుమారు నాలుగు వేల బియ్యం బస్తాలు పక్కదారి పట్టినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. దస్త్రాలన్నిటినీ స్వాధీనం చేసుకున్న అధికారుల బృందం.. వాటిని విజయవాడకు తీసుకువెళుతున్నామని.. అక్కడే నవంబరు నెల పత్రాలు పరిశీలించి.. రెండు, మూడు రోజుల్లో నివేదిక ఇస్తామని చెప్పారు.

1064 అవినీతిపై అస్త్రం

న్యూస్‌టుడే, దుత్తలూరు: ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సేవలు ఉచితం. వాటిని అందించినందుకు ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోంది. కానీ, కొందరు అధికారులు, సిబ్బంది ఇందుకు భిన్నంగా లంచం డిమాండ్ చేయడం మామూలైంది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు.. ప్రజలను అవినీతిపై పోరాటానికి సమాయత్తం చేసేందుకు అవినీతి నిరోధకశాఖ టోల్‌ఫ్రీ నంబరు 1064ను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేసేందుకు ఎవరైనా లంచం అడిగితే ఈ నంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఇదే విషయాన్ని తెలుపుతూ.. అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద 'అవినీతిని అంతమొందిద్దాం.. ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం' అన్న నినాదంతో గోడపత్రాలను కూడా అంటించారు. దీంతో పాటు complaints-acb@ap.gov.in అనే మెయిల్‌కు సైతం ఫిర్యాదులను పంపించవచ్చు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులపై అనిశా అధికారులు ప్రత్యేక విచారణ జరపడంతో పాటు.. వారిపై దాడులు చేసే అవకాశం ఉంది.

ఖో అంటే పాయింటే

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం): ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు నెల్లూరు బీవీ నగర్‌కు చెందిన జె.రోహిత్. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో డిసెంబరు నెలలో ఈ పోటీలు జరగనున్నాయి. జొన్నవాడ రవి, మాధవి దంపతుల కుమారుడైన రోహిత్‌కు చిన్నప్పటి నుంచి ఖోఖో అంటే ఇష్టం. శిక్షకుడు సుకుమార్ వద్ద మెలకువలు నేర్చుకుని.. ఆటపై పట్టు సాధించాడు. కాకినాడలో జరిగిన అండర్-17 ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి టోర్నీలో ప్రతిభ కనబరిచి.. జాతీయ పోటీలకు తొలిసారి అర్హత సాధించాడు. 2021లో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగిన అండర్-14 సబ్ జూనియర్, 2022, 2023లో అనకాపల్లి, చిత్తూరుల్లో జరిగిన అండర్-18 జూనియర్, 2024లో అనకాపల్లిలో నిర్వహించిన అండర్-17 ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో, 2025లో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన శాప్ అమరావతి కప్ పోటీల్లోనూ సత్తా చాటాడు.

నాడు విడిది కేంద్రం.. నేడు ఆధ్యాత్మిక క్షేత్రం

ఆ కోనేరు.. ఒకనాడు విడిది కేంద్రం.. ఆరు దశాబ్దాల కిందట బాటసారుల దాహార్తి తీర్చే ఉపశమనం.. కాలక్రమంలో నీటిని వినియోగించక మురుగు కూపంగా మారింది. ఎట్టకేలకు దీని ప్రాధాన్యాన్ని గుర్తించిన అల్లూరులోని జ్యోతిరావుపులే యువజన సంఘం సభ్యులు పునరుద్ధరణకు నడుం కట్టారు. శ్రమదానంతో శుభ్రం చేశారు. చుట్టూ రాతికట్టడం నిర్మించి.. మొక్కలు నాటారు. దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్ఠించి.. చక్కని రూపం తెచ్చారు. దాంతో ఆధ్యాత్మిక కేంద్రంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ సేద తీరుతుండగా- రోజూ భజనలు, పూజలతో అద్వితీయ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. – అల్లూరు, న్యూస్‌టుడే

మొగళ్లపాలెం.. ఖేలో ఇండియాతో పునరుజ్జీవం

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం)

ప్రతిష్ఠాత్మక మొగళ్లపాలెం ఇండోర్ స్టేడియంను ఖేలో ఇండియా పథకం కింద తీసుకోనున్నారు. తద్వారా కొన్నేళ్లుగా ప్రారంభానికి నోచుకోని ఈ మైదానం.. త్వరలో క్రీడాకారులకు అందుబాటులోకి రానుంది. అందుకు అనుగుణంగానే ఇటీవల ఖేలో ఇండియా నుంచి వచ్చిన ఓ శిక్షకుడు.. స్టేడియంను.. అందులోని వసతులు, కోర్టుల తీరుతెన్నులను పరిశీలించారు.

ఇండోర్ స్టేడియం

విషయం: మొగళ్లపాలెం మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం
విస్తీర్ణం: 150 ఎకరాలు
పనుల ప్రారంభం: 2018
పూర్తయింది: 2023
నిధులు: రూ. 8 కోట్లు
క్రీడాంశాలు: బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, వాలీబాల్

నాటి పాలకులు పట్టించుకోక...

గత ప్రభుత్వంలోనే స్టేడియం నిర్మాణం పూర్తయింది. కానీ, నాటి పాలకులు పట్టించుకోలేదు. తాజాగా కూటమి ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాకుండా.. కేంద్ర ప్రభుత్వ పథకం ఖేలో ఇండియా కింద ప్రారంభానికి చర్యలు చేపట్టారు. మైదానాన్ని వారు తమ అధీనంలోకి తీసుకుని.. మరిన్ని మెరుగులు దిద్దనున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అనువుగా తయారు చేయనున్నారు. అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు కూడా త్వరలో నివేదిక అందజేయనున్నట్లు తెలిసింది.

"జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ మల్టీపర్పస్ ఇండోర్ మైదానం నిర్మించాలన్న ప్రతిపాదనలు ఎప్పటి నుంచో ఉండగా- ఎవరూ పట్టించుకోలేదు. నాడు కేంద్ర మంత్రిగా ఉన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని దస్త్రాన్ని ఆగమేఘాలపై ముందుకు తీసుకువెళ్లారు. మొగళ్లపాలెంలో మంజూరు చేయించారు."

త్రివర్ణ స్ఫూర్తి.. రాజ్యాంగ దీప్తి

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తామని ప్రతినబూనారు. సంగం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు బుజ్జయ్య ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకంతో ఊరేగింపు నిర్వహించడం ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, సంగం

అతివలకు.. ఆదరణ

జిల్లాలో 37 ఎఫ్‌పీవోల ఏర్పాటు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అవకాశం కల్పిస్తోంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను లక్షాధికారులను చేసే దిశగా చర్యలు చేపట్టింది. గతంలో తెదేపా ప్రభుత్వంలో వ్యవసాయంపై అవగాహన ఉన్న వారితో రైతు ఉత్పాదక సంస్థ(ఎఫ్‌పీవో)లను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణ బాధ్యతలను అప్పగించగా- 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వారిని తొలగించింది. తాజాగా కూటమి ప్రభుత్వం తిరిగి పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు ఇలా...

మండలాలు	37
సంఘాలు	37,935
సభ్యులు	375697
ఎఫ్‌పీవోలు	37

మండలానికి ఒకటి చొప్పున

మండలానికి ఒకటి చొప్పున 37 ఎఫ్‌పీవోలు ఏర్పాటు చేసి.. వాటికి వ్యవసాయ, ఉద్యాన పంటలను అనుసంధానిస్తారు. జిల్లాలో మార్చి నెలలో వరి పంట రానుండగా... ఒక్కో ఎఫ్‌పీవో పరిధిలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయిస్తారు. ఒక్కో కేంద్రాన్ని ఏడుగురు మహిళలు నిర్వహిస్తారు. తీర్మానం ద్వారా ఆయా ప్రాంతాల్లో పండే పంటలను తెచ్చుకుని అమ్ముకోనున్నారు. వ్యవసాయ, ఉద్యాన, డీఆర్‌డీఏ శాఖలు సహకారం అందిస్తాయి. ఉత్పత్తులను ఆన్‌లైన్ చేసిన దగ్గర నుంచి విక్రయించే వరకు వీరిదే బాధ్యత. ఇందుకు ప్రభుత్వం కొంత కమిషన్ ఇస్తుంది. డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి మాట్లాడుతూ.. మండల సిబ్బందితో సమావేశాలు నిర్వహించడంతో పాటు శిక్షణ సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు.

చేసింది 33 శాతం.. మిగిలింది 3 రోజులు

కుష్ఠు గుర్తింపు సర్వేలో సిబ్బంది నిర్లక్ష్యం

సర్వేను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత, కుష్ఠు నివారణ అధికారి ఖాదర్‌వలి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే

కుష్ఠు.. ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చు. అందుకే ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోంది. ఆ క్రమంలోనే అనుమానితుల ముందస్తు గుర్తింపునకు ఈ నెల 17 నుంచి 30వ తేదీ వరకు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ చేపట్టింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అలవిమాలిన నిర్లక్ష్యం ఈ కార్యక్రమాన్ని నీరుగారుస్తోంది.

చేయాల్సింది...

సర్వేలో భాగంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు ఇంటింటికి తిరిగి స్పర్శలేని రాగి వర్ణపు మచ్చ ఉన్న వారిని అనుమానితులుగా గుర్తించి.. వైద్యాధికారి వద్దకు తీసుకురావాలి. ఆయన పరీక్షించి నిర్ధారించిన అనంతరం. . ఆ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.

చేసింది.. చేస్తున్నది..

జిల్లాలో ప్రాథమిక, పట్టణప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 91 వరకు ఉండగా- వీటి పరిధిలో ఇప్పటి వరకు 33 శాతమే సర్వే చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అంటే.. ఆదివారం పోగా.. మిగిలిన మూడు రోజుల్లో 67 శాతం చేయాల్సి ఉంది. ఇది సాధ్యం కాని పని. ఇక ఇప్పటి వరకు ఒక్క కేసు నమోదు కాలేదు. ఈ పరిస్థితుల్లో సర్వే తీరుతెన్నులపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ విభాగం ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

పర్యవేక్షిస్తున్నాం..

ఎప్పటికప్పుడు పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను పర్యవేక్షిస్తున్నాం. సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. – ఎస్.కె.ఖాదర్ వలి, జిల్లా కుష్ఠు నివారణ అధికారి

మొత్తం జనాభా	ఏఎన్ఎం	స్క్రీనింగ్ అనుమానిత కేసులు	వైద్యులు పరిశీలించినది	అపరిష్కృతంగా ఉన్నవి	నిర్ధారించినవి
25,37,772	8,13,997	4,673	1,320	3,353	0

వెబ్‌ల్యాండ్‌లో చిక్కులు.. సాయానికి దిక్కులు

అన్నదాత సుఖీభవకు 14,482 మంది దూరం

- పడమటిపాళేనికి చెందిన నూతి యానాదమ్మకు వారసత్వంగా వచ్చిన భూమికి పట్టా కూడా ఉంది. సాగు సైతం చేస్తున్నారు. ఈ పొలానికి సైదాపురం మండలానికి చెందిన ఒకరి ఆధార్ అనుసంధానమైంది. దాన్ని తొలగించాలని యానాదమ్మ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నా ఫలితం లేకుండా ఉంది. అదే సమయంలో అన్నదాత సుఖీభవ పథకానికీ దూరమయ్యారు.

- వీర్లగుడిపాడుకు చెందిన ఎం.సాయమ్మకు 3.50 ఎకరాల పొలం.. సంబంధిత దస్త్రాలు ఉన్నా.. ఆ వివరాలు మీ భూమిలో కనిపించకపోవడం... కొరిమెర్లలో షేక్ ఖాజారంతుల్లాకు వ్యవసాయ భూమి ఉన్నా.. వేరొకరి ఆధార్ సంఖ్యతో జత కావడం తదితరాలతో ఇద్దరికీ ప్రభుత్వ సాయం లభించలేదు.

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

- ఇలా వీరే కాదు.. వివిధ సమస్యలతో జిల్లాలో 14,482 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి దూరమయ్యారు. అర్హతలు ఉన్నా. . వెబ్‌ల్యాండ్ తప్పిదాలతో సుమారు రూ. 14.482 కోట్ల సాయం వీరి ఖాతాల్లో జమ కాలేదు. ఈ చిక్కుల తొలగింపునకు.. సమస్యల పరిష్కారానికి.. కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా.. క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోని దుస్థితి నెలకొంది. వెబ్‌ల్యాండ్‌లో పట్టాదారు, సర్వే నంబర్ల వివరాలు, రైతులు, వారి తల్లిదండ్రుల పేర్లు, ఆధార్ సంఖ్య తప్పుగా నమోదుకావడం.. రీసర్వే జరిగిన గ్రామాల్లో ఎల్‌పీఎంకు ఆధార్, చరవాణి సంఖ్య అనుసంధానం కాకపోవడం వంటి సమస్యలు వేధిస్తున్నాయి. వీటిని సరిచేసేందుకు తహసీల్దార్ల పరిధిలో అవకాశం లేకపోవడం ఇక్కట్లను జటిలం చేస్తోంది.

దరఖాస్తుకు అవకాశం...

ఈ సవరణలను వేగంగా పూర్తి చేసి.. అర్హులకు సాయం అందించాలని గత నెలలోనే ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం రైతు రూ. 50 రుసుం చెల్లించాల్సి ఉండగా.. మినహాయింపు ఇచ్చారు. దాంతో ఇక్కట్లు తొలగుతాయని ఆశించారు. కానీ, ఆ దిశగా ఆశించిన అడుగులు పడలేదు. దాంతో తొలి విడత లబ్ధిదారులకే రెండో విడత సాయం అందింది. అధికారులు మాత్రం సవరణలకు అవకాశం ఉందని, ఆధార్ సీడింగ్ కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.

సోమశిల @ 72.995 టీఎంసీలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయానికి బుధవారం ఎగువ ప్రాంతాల నుంచి 11,384 క్యూసెక్కుల వరద వస్తోంది. నీటి నిల్వ 72.995 టీఎంసీలు ఉండగా.. నీటిమట్టం 327.772 అడుగుల మేర నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్‌ల నుంచి 50, పవర్ టన్నల్ 2,600, ఆరో క్రస్ట్ గేటు ద్వారా 7,500 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్ డెల్టాలైన కండలేరు కాలువకు 2000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 400 క్యూసెక్కులు విడుస్తున్నారు.

ఎంఐజీ లేఅవుట్ల గుత్తేదారు మార్పు

కావలి, న్యూస్‌టుడే: కావలి, కందుకూరు పురపాలక సంఘాల పరిధిలోని ఎంఐజీ లేఅవుట్లలో పనులు చేస్తున్న గుత్తేదారుల మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కావలి జమ్మలపాలెం వద్ద 97.16, కందుకూరు వరాల సాయినగర్‌లో 26.13 ఎకరాల్లో ఈ లేఅవుట్లను రూపొందించారు. కావలిలో కొంత వరకు పనులు జరిగినా. . నాసిరకం ఆరోపణలతో అసంపూర్తిగానే మిగిలాయి. కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరుకాగా.. విద్యుద్దీకరణ పనులు సైతం చేపట్టారు. అయినప్పటికీ గృహ నిర్మాణాలకు అనువైన పరిస్థితులు ఏర్పడలేదని నుడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. దాంతో సదరు గుత్తేదారును రద్దు చేస్తూ తాజాగా ఉత్వర్వులు వెలువడ్డాయి.

నుడా ఆధ్వర్యంలో చేపడతాం

రద్దు ఉత్తర్వులు నిజమే. నుడా ఆధ్వర్యంలోనే తదుపరి పనులు చేపడతాం. వేగవంతం చేసి ప్లాట్ల కొనుగోలుదారుల్లో భరోసా నింపుతాం. గృహ ప్రవేశాలు జరిగేలోపే అక్కడ డ్రైనేజీ, రోడ్లు, నీటి వసతి కల్పిస్తాం. కందుకూరు ప్రకాశం జిల్లాలోకి మారనున్న నేపథ్యంలో.. అక్కడి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోనే ఆ పనులు జరగవచ్చు. – కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఛైర్మన్

తెదేపా నాయకుడి దారుణ హత్య

జలదంకి మండలం చింతలపాలెంలో ఘోరం

గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు

జలదంకి, కావలి గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో ఓ తెదేపా నాయకుడు పట్టపగలే దారుణహత్యకు గురయ్యారు. గట్టుపల్లి పంచాయతీ పరిధిలోని చింతలపాలెంలో బుధవారం ఈ ఘోరం జరిగింది. డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల మేరకు... గ్రామానికి చెందిన గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు (57) రాజకీయ కుటుంబానికి చెందిన వారు. ఆయన గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైకాపా నుంచి తెదేపాలో చేరారు. కుటుంబం చెన్నైలో ఉంటుండగా, ఈయన గ్రామంలో కోళ్లఫారం నడుపుతున్నారు. ఒంటరిగా కోళ్లఫారంలో ఉన్న ప్రసాద్‌నాయుడి వద్దకు దుండగులు కోళ్లు కావాలంటూ వచ్చి.. కత్తితో గొంతు, శరీరంపై కిరాతకంగా దాడి చేసి హత్యచేశారు. అనంతరం గోనెసంచులు కప్పి పరారయ్యారు. పొట్టు తెచ్చేందుకు ఫారం వద్దకు వెళ్లిన బంధువు మృతదేహాన్ని చూసి గ్రామస్థులకు తెలపడంతో పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ శ్రీధర్, సీఐ వెంకటనారాయణ, ఎస్సై లతీఫున్నీసా సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం వివరాలు సేకరించగా.. పోలీసులు బంధువులనూ విచారించారు. అన్ని కోణాల్లో విచారించి నిందితులను పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలించి.. కుటుంబసభ్యులను ఓదార్చారు.

భూ వివాదమే కారణమా?

చింతలపాలెంలోని 80 ఎకరాల మామిడితోట విషయమై పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గరికపాటి సదాశివరావు, కృష్ణాజిల్లాకు చెందిన తలశిల నరసింహారావు మధ్య వివాదం నడుస్తోంది. ఏళ్లుగా గ్రామంలోనే కాపురముంటున్న సదాశివరావుకు ప్రసాద్‌నాయుడు మద్దతుగా నిలిచారని, ఆ కోణంలోనే హత్య జరిగిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. తన తమ్ముడికి ఇటీవల చంపుతామంటూ ఫోన్లో బెదిరింపులు వచ్చాయని మృతుడి అన్న వెంకటేశ్వర్లునాయుడు చెప్పారు.

(c) eenadu

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముల:	రూ. 12,077
(3 శాతం జీఎస్టీ కలిపిన ధర)	
నగర ధర:	రూ. 96,616
వెండి గ్రాము:	రూ. 168.60

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	120
లేయర్	130
బ్రాయిలర్స్	218
బ్రాయిలర్ స్కిన్‌లెస్	242
లేయర్ మాంసం	221

అవునా.. జాతీయ రహదారేనా..!

ఈ రహదారిని చూస్తే గ్రామీణ రోడ్డు అనుకుంటున్నారా! కాదు. సంగం ఇసుక రీచ్ కేంద్రం సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి దుస్థితి. ఈ మార్గంలో ఇసుకను వాహనాల్లో తరలిస్తుండడంతో బురదమయంగా మారి ప్రమాదకరంగా ఉంది. నిర్వాహకులు స్పందించి బురదను తొలగించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సంగం

కూలితేనే స్పందిస్తారా..!

ముత్తుకూరు మండలం నెలటూరులోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ వద్ద ఉన్న రక్షణ గోడ ధ్వంసమై ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది మంది కార్మికులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. సమీపంలో హైటెన్షన్ టవర్ ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. ఉన్నతాధికారులు స్పందించి గోడకు మరమ్మతులు చేయాలని విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, ముత్తుకూరు

పుడమికి పట్ట.. కలుపునకు అడ్డుకట్ట

ఈ జాతి పండ్లు, కూరగాయల పంటల్లో కలుపు మొక్కలు రాకుండా బోదెలపై ఏర్పాటు చేసిన మల్చింగ్ షీట్లు చూపరులను కనువిందు చేస్తోంది. చేజర్ల మండలం ఓబులాయపల్లిలో రైతులు పుచ్చ, దోస, గుమ్మడి సాగు చేస్తున్నారు. పొలాన్ని ప్లాస్టిక్ షీట్‌తో కప్పి కలుపు మొక్కలను నియంత్రిస్తున్నారు. ఎత్తుపల్లాలతో భానుడి కిరణాలకు మెరుస్తూ రహదారిని వెళ్లేవారిని ఆకట్టుకుంటుంది. - న్యూస్‌టుడే, చేజర్ల

పోలీసు జూడో గేమ్స్‌లో బంగారు పతకం

నెల్లూరు (నేర విభాగం): అక్టోబరులో జమ్ము కశ్మీరులోని శ్రీనగర్‌లో జరిగిన 10వ ఆలిండియా పోలీసు జూడో క్లస్టర్ గేమ్స్ - 2025లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో నెల్లూరు ఏఆర్ కానిస్టేబుల్ కె.చరణ్‌తేజ బంగారు పతకం సాధించారు. అతన్ని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అజిత వేజెండ్ల అభినందించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
సవరణ
[illegible]
... అని చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు. సం/- అధీకృత అధికారి

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని రామాయపట్నం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి షేక్ ఆసిఫ్ హ్యామర్‌త్రో క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం లక్ష్మీజ బుధవారం తెలిపారు. ఈ నెల 24న వినుకొండలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించారు. డిసెంబరులో బిహార్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు ఆసిఫ్‌ను అభినందించారు.

బస్సుల్లో పొగలు.. ప్రయాణికుల్లో గుబులు

వరుస ఘటనలు జరుగుతున్నా అధికారుల చర్యలేవీ!

● అక్టోబర్ 26న పొదలకూరు నుంచి బెంగళూరుకు ప్రైవేట్ ట్రావెల్ బస్సు బయలుదేరింది. రెండు కి.మీ దూరం వెళ్లాక పొగలు వచ్చాయి. వెంటనే ప్రయాణికులు కేకలు వేస్తూ దిగిపోయారు. అందరూ ప్రయాణాలు రద్దు చేసుకుని తిరిగి ఇళ్లకు వెళ్లిపోయారు.

● ఈ నెల 18న నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై వెళుతున్న ఆత్మకూరు ఆర్టీసీ అద్దె బస్సు సంగం కొండ కాదలి దాటుతుండగా, దిగువ వెలగౌని మంటలను స్థానికులు గమనించి కేకలు వేయడంతో 45 మంది ప్రయాణికులు దిగిపోయారు.

● 22న నెల్లూరు నుంచి ఉటుకూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు కొడవలూరు మండలం నార్యరాజూపాళెం సమీపంలో ఒక్కసారిగా ఇంజిన్‌లో మంటలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురై ఆటోల్లో గమ్యస్థానాలకు చేరారు.

సంగం వద్ద మంటలు వచ్చిన ఆర్టీసీ అద్దె బస్సు

జిల్లాలోని ఆర్టీసీ బస్సుల వివరాలు	
సూపర్ లగ్జరీ	120
డీలక్స్	28
ఎక్స్‌ప్రెస్	84

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, విడవలూరు

కర్నూలు సమీపంలో ఇటీవల చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవ దహనమయ్యారు. ఆ ఘటనతో జిల్లా వ్యాప్తంగా ఆర్టీఏ అధికారులు, పోలీసులు కొన్ని రోజులు తనిఖీలు చేసి 70 కేసులు నమోదు చేసి 20కిపైగా బస్సులు సీజ్ చేశారు. తరువాత మళ్లీ అంతా మామూలే. జిల్లాలో ఇటీవల కాలంలో జిల్లా పరిధిలోని పలు ప్రాంతాల్లో బస్సుల్లో వరుసగా పొగలు, మంటలు వ్యాపిస్తుండటంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. సాంకేతిక లోపం కారణంగా జరుగుతున్న వరుస ఘటనలతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల బస్సుల సామర్థ్యానికి మించి కిక్కిరిసి ప్రయాణిస్తున్నారు.

తనిఖీలు చేస్తున్నారా...?

నిత్యం జిల్లా వ్యాప్తంగా వివిధ డిపోల నుంచి వందలాది బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. కొన్ని బస్సుల్లో ఆర్టీసీ బస్సుల్లో ఇంజిన్‌లో సమస్యలు, వైరింగ్ లోపం కారణంగానే మరమ్మతులకు గురికావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. డిపోల్లోనే బస్సు కండిషన్‌ను ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసి బయటకు పంపాలని ప్రయాణికులు సూచిస్తున్నారు. ప్రైవేట్ బస్సుల నిబంధనలు పాటించకుండా నడుపుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా డిపో అధికారులు స్పందించి రాకపోకలకు అనుకూలంగా ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించాలని విన్నవిస్తున్నారు.

● నెల్లూరు-1 డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో సాంకేతిక లోపంతో తలెత్తిన సమస్యల కారణంగా బస్సుల్లో మంటలు వ్యాపించిన ఘటనల దృష్ట్యా అప్రమత్తమయ్యామన్నారు. డిపో పరిధిలో ప్రతి బస్సును పూర్తిస్థాయిలో తనిఖీ అనంతరం బయటకు పంపుతున్నామన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు

ఉత్సాహంగా దివ్యాంగుల క్రీడా పోటీలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి మైదానంలో క్రీడా పోటీలు జరిగాయి. వీటిలో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, టేబుల్‌టెన్నిస్, స్విమ్మింగ్ తదితర క్రీడాంశాల్లో క్రీడాకారుల ఎంపికకు పోటీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 110 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సంక్షేమ శాఖ ఏడీ మహమ్మద్ అయూబ్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.పాండురంగారావు వీటిని ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయి పారా క్రీడల్లో పతకాలు సాధించిన వి.భవాని, శ్రీహరిని సన్మానించారు. ఎంపికైన వారు డిసెంబరు 1, 2 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని డీఎస్‌డీఓ తెలిపారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు మాల్యాద్రినాయుడు, ఎ.యాదగిరి, క్రీడాభివృద్ధి సంస్థ క్రీడ శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు

రైతుల నిరసన.. నిలిచిన పొగాకు వేలం

కందుకూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: పొగాకుకు సరైన ధర కల్పించకపోవడంతోపాటు కొనుగోలు చేయకుండా తిరస్కరిస్తున్నారంటూ బుధవారం రైతులు నిరసన చేపట్టారు. పట్టణంలోని కనిగిరి రహదారిలో ఉన్న వేలం కేంద్రానికి పొన్నలూరు మండలం ముండ్లమూరివారిపాలెం రైతులు సుమారు 1255 పొగాకు బేళ్లను తీసుకువచ్చారు. కొనుగోలు ప్రక్రియ ప్రారంభించగా.. కంపెనీల ప్రతినిధులు తిరస్కరించి రావటంతో రైతులు తీవ్ర అసహనానికి గురయ్యారు. వేలం నిలిపేసి రోడ్డుపై బైఠాయించారు. అనంతరం వేలం నిర్వహణాధికారి కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరపడంతో 712 బేళ్లు మాత్రమే కొనుగోలు చేశారు.

మధ్యవర్తుల ద్వారా బేరసారాలు..? బేళ్లను తిరస్కరించిన వారే.. మధ్యవర్తుల ద్వారా ఒక్కో బేలను 700 నుంచి 1200 రూపాయలకు రైతుల వద్ద కొనుగోలు చేసి వాటిని తిరిగి మరోసారి వేలంలో రూ.5,000ల విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అమ్ముకునేందుకు వీలు లేక అవకాశంగా కొన్ని కంపెనీలు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నాయని చెబుతున్నారు. ప్రైవేటు వ్యాపారస్థులే గ్రామాల్లోకి వచ్చి బేళ్ల రూ.3000ల వరకు కొనుగోలు చేస్తున్నారని వేలం కేంద్రానికి తీసుకువస్తే ఆ ధర కూడా రానీయకుండా దగా చేస్తున్నారని వాపోతున్నారు. దీనిపై వేలం నిర్వహణాధికారి శివకుమార్ స్పందిస్తూ.. కిలో రూ.50కు మించి తగ్గించి అమ్మేందుకు వీలులేదని గ్రేడ్‌లు ఉండి తిరస్కరణకు గురయిన బేళ్లకు మాత్రం మరోసారి అవకాశం కల్పిస్తామన్నారు.

ప్రమాణం చేస్తున్న న్యాయమూర్తులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు హాల్‌లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ ఎందరో మేధావుల సూచనలతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పర్యవేక్షించగా, వివిధ కోర్టుల న్యాయమూర్తులు పాల్గొన్నారు.

నెల్లూరు(కలెక్టరేట్) : ప్రజల హక్కులు, బాధ్యతలు, విలువలకు భారత రాజ్యాంగం మూల స్తంభమని జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం ఏర్పాటుచేశారు.

నెల్లూరు (నేర విభాగం) : ప్రతిఒక్కరూ రాజ్యాంగానికి లోబడి పనిచేస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎస్పీ అజిత వేజెండ్ల పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

అనంతసాగరం : చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఐటీడీఏ అకడమిక్ మానిటరింగ్ అధికారిణి శాంతికుమారి అన్నారు. బుధవారం ఆమె తన సిబ్బందితో కలిసి సోమశిలలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో మల్టిపుల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు సీఎం హామీ

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంటలో మల్టిపుల్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుముఖత చూపారని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి వెల్లడించారు. బోగోలు మండలంలో బుధవారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కావలి గ్రామీణ మండలంలోని రుద్రకోటలో మరో లాజిస్టిక్ పార్క్‌కు భూసేకరణ జరగబోతుందన్నారు. బోగోలులో అమర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.3.50 కోట్లతో ఆసుపత్రి భవనానికి మార్చిలో శంకుస్థాపన జరుగుతుందన్నారు. జాతీయరహదారిపై ముంగమూరుతోటలు కూడలిలో వంతెన ఏర్పాటుచేస్తామన్నారు. జక్కేపల్లిగూడూరులో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదర్శ రైతుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి

రూ.20 లక్షల సిగరెట్లు, పాన్ మసాలాలు స్వాధీనం

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: బిల్లులు లేకుండా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రూ.20 లక్షల విలువైన సిగరెట్లు, పాన్ మసాలాలను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు.. నగరంలోని వెంకటరామపురంలోని బీఎంపీఎస్ పార్సిల్ సర్వీసుల ద్వారా సిగరెట్లు, పాన్ మసాలాలు రవాణా అవుతున్నాయని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఇన్‌స్పెక్టర్ కె.నరసింహారావు, డీసీటీవో కె.విష్ణురావు, డీసీటీవో (జీఎస్టీ) ఎన్‌వీ సుబ్బారావు సిబ్బందితో కలిసి బుధవారం పార్సిల్ సర్వీస్ కార్యాలయంపై దాడి చేశారు. 27 కార్టన్ బాక్స్‌లను తనిఖీ చేయగా, సిగరెట్లు 24 బాక్సులు, పాన్‌మసాలాల బాక్సులు మూడు ఉండగా స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.20 లక్షల ఉంటుందని తేల్చారు. వాటిని ఎవరి పేరుపై, ఎక్కడికి బుక్ చేశారన్న వివరాలను ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో అడగ్గా.. ఫోను నంబరు మాత్రమే ఉందని, ఇతర వివరాలు లేవని చెప్పారు. దీంతో స్వాధీనం చేసుకున్న సిగరెట్లు, పాన్ మసాలాలను జీఎస్టీ కార్యాలయానికి తరలించారు. ఫోను నంబరు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. చెన్నై నుంచి నరసరావుపేటకు గుర్తు తెలియని వ్యక్తి బుక్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పార్సిల్ సిబ్బంది ప్రమేయం ఏమైనా ఉందా? అన్న అనుమానాలు ఉండడంతో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

సంగం: జంగాలదొరువులో రూ.50 లక్షల దేవాదాయ శాఖ నిధులతో నిర్మించనున్న కోదండరామ స్వామి ఆలయానికి బుధవారం భూమి పూజ జరిగింది. మంత్రి ఆనం ఆదేశాలతో నిధులు మంజూరయ్యాయని తెదేపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఇంజినీరు మురళి, పట్టాభిరామిరెడ్డి, శీనయ్య, అంజయ్య తదితరులు హాజరయ్యారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ పావులూరి ఇంజినీరింగ్, ఫ్లాట్ నెం.308, 3వ ఫ్లోర్, వసంత్ రెసిడెన్సీ, లక్ష్మీ నరసింహ కాలనీ, మంగళగిరి - 522 503, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీ పావులూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య, ఎమ్‌పిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. శ్రీమతి పావులూరి ప్రశాంతి, భర్త: సుబ్రహ్మణ్య స్వామి, ఎమ్‌పిఎల్‌ఇ బ్లాక్, ఫ్లాట్ నెం.122, రెయిన్ ట్రీ పార్క్ అపార్ట్‌మెంట్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా, నంబూరు పోస్ట్ - 522510, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు డిమాండ్ నోటీసు తేది 01-12-2023 ప్రకారం తేది.01-12-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,89,95,925/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.02.12.2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.15.12.2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.214/1 లోని ఎ.7.30 సెంట్లు, ఆర్.ఎస్.నెం.217 లోని ఎ.2.68 సెంట్లు, ఆర్.ఎస్.నెం.216/2 లోని ఎ.9.34 సెంట్లు, ఆర్.ఎస్.నెం.213/ఎ1 లోని ఎ.0.77 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.213/బి1 లోని ఎ.1.02 సెంట్లు కలిపి మొత్తం ఎ.21.11 సెంట్లు లేదా 102172.4 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస స్థలం ఒకే భాగంగా కలదు. హద్దులు (డోర్ నెం. నంబూరు, 25-216/1/2) : ఉత్తరం : మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, దక్షిణం : మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర, నేషనల్ హైవే కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, తూర్పు : ఇతరుల భూమి కొంతమేర మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్రం ట్రస్ట్‌కు చెందిన స్థలం కొంతమేర, పడమర: కంటేరు రోడ్డు కొంతమేర మరియు ఇతరుల భూమి కొంతమేర మరియు మెస్సర్స్ IJMLTPL కు చెందిన ఆస్తి కొంతమేర.

షెడ్యూలు-బి: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్-రిజిస్ట్రార్ పరిధి, పెదకాకాని మండలం పరిధిలో, నంబూరు గ్రామ పంచాయితీ, నంబూరు గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం. 213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లోని ఎ.21.11 సెంట్లు మొత్తంలో 25.5 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమితో MAPLE బ్లాక్ మొదటి అంతస్తు నందు 1744 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, పార్కింగ్ స్పేస్ నెం. MPTW సెల్లార్ ఫ్యామిలీ నెం.1160 నందు 134 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో గల అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0122 యావత్తు ఆస్తి. హద్దులు (అసెస్మెంట్ నెం.4828, ఎస్‌సి నెం.1134309000112) : ఉత్తరం : యూనిట్ నెం.0123 ఆ తరువాత ఓపెన్ టు స్కై, దక్షిణం: యూనిట్ నెం.0121 ఆ తరువాత ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : వరండా.

రిజర్వు ధర : రూ.62,00,000/- ధరావత్తు : రూ.6,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 350.11 చ॥గ॥లు లేదా 292.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.126 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.127, పడమర : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, దక్షిణం : బుచ్చిరాజుపాలెం రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.128.

ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 309.33 చ॥గ॥లు లేదా 258.68 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.127 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.164, పడమర : ప్లాట్ నెం.126, దక్షిణం : బుచ్చిరాజుపాలెం రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.128.

ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 247.11 చ॥గ॥లు లేదా 206.64 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.164 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.165, పడమర: ప్లాట్ నెం.127, దక్షిణం : బుచ్చిరాజుపాలెం రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.163.

ఐటమ్-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 159.11 చ॥గ॥లు లేదా 133.05 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.165 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2207/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.164, దక్షిణం : బుచ్చిరాజుపాలెం రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.163.

పైన తెలిపిన నాలుగు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1065.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.62,00,000/- ధరావత్తు : రూ.6,20,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-3: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 200.22 చ॥గ॥లు లేదా 167.43 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.133 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2200/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.155, పడమర : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.132, ఉత్తరం : ప్లాట్ నెం.134.

రిజర్వు ధర : రూ.9,00,000/- ధరావత్తు : రూ.90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-4: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 707.11 చ॥గ॥లు లేదా 591.32 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 155 & 156 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు 157 & 158, పడమర : ప్లాట్ నెం.లు133 & 134, దక్షిణం : ప్లాట్ నెం.లు132 & 159, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.

ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 284.55 చ॥గ॥లు లేదా 237.95 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.157 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.156, దక్షిణం : ప్లాట్ నెం.158, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు.

ఐటమ్-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 209.00 చ॥గ॥లు లేదా 174.78 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.158 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2205/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.156, దక్షిణం : ప్లాట్ నెం.159, ఉత్తరం : ప్లాట్ నెం.157.

పైన తెలిపిన మూడు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1200.66 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.59,00,000/- ధరావత్తు : రూ.5,90,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-5: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 453.89 చ॥గ॥లు లేదా 379.57 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.159 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.132, దక్షిణం : ప్లాట్ నెం.160, ఉత్తరం : ప్లాట్ నెం.లు 155, 156 & 158.

ఐటమ్-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 423.11 చ॥గ॥లు లేదా 353.82 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.160 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.131, దక్షిణం : ప్లాట్ నెం.161, ఉత్తరం : ప్లాట్ నెం.159.

ఐటమ్-2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 392.33 చ॥గ॥లు లేదా 328.09 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.161 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.130, దక్షిణం : ప్లాట్ నెం.162, ఉత్తరం : ప్లాట్ నెం.160.

ఐటమ్-3: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 345.11 చ॥గ॥లు లేదా 288.60 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.162 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.129, దక్షిణం : ప్లాట్ నెం.163, ఉత్తరం : ప్లాట్ నెం.161.

ఐటమ్-4: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 282.33 చ॥గ॥లు లేదా 236.10 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.163 యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2206/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.128, దక్షిణం : ప్లాట్ నెం.లు 164 & 165, ఉత్తరం : ప్లాట్ నెం.162.

పైన తెలిపిన ఐదు ప్లాటుల మొత్తం విస్తీర్ణం 1896.77 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.1,02,00,000/- ధరావత్తు : రూ.10,20,000/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఆస్తి-6: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయితీ, ఇసుకపాలెం గ్రామం, శ్రీనివాస గార్డెన్స్, ఆర్.ఎస్.నెం.92/B, 99/2, 99/1, 93/1, 93/3, 98/1, 88/1C, 90, 89/1, 88/1B, 100/A, 101/B1, 91/1A లోని 1246.66 చ॥గ॥లు లేదా1042.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.లు 128,129,130,131 & 132 ల యావత్తు ఆస్తి తేది.23.09.2020న రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2204/2020 ప్రకారం శ్రీ పావలూరి సుబ్రహ్మణ్య స్వామి, తండ్రి : వెంకట సుబ్బయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు 163,162,161,160 & 159, పడమర: 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.లు 126 & 127, ఉత్తరం : ప్లాట్ నెం.లు 133 & 135.

రిజర్వు ధర : రూ.67,00,000/- ధరావత్తు : రూ.6,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 15-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:27-11-2025 నుండి 14-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India (यूनियन बैंक ऑफ इंडिया, भारत सरकार का उपक्रम, A Government of India Undertaking)
అసెట్ రికవరీ బ్రాంచి - తిరుపతి
1వ అంతస్తు, ఎస్‌వి క్యాంపస్ శాఖ, ఎస్‌వి విశ్వవిద్యాలయ పాలనా భవనం వెనుక, ఎస్‌వి విశ్వవిద్యాలయ శాఖ, ఇ-మెయిల్: arb.tirupathi@unionbankofindia.bank, ఫోన్: 8328565422.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద హామీగల స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల నోటీసు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి, దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు) & గ్యారంటార్(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన దిగువ తెలుపబడిన విధంగా బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" స్థితిలో విక్రయించబడును. రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదలలు దిగువ తెలుపబడినవి:

ఇ వేలం తేది & సమయం: 30-12-2025 మ.12.00 గం. నుండి సా.5.00 గం. వరకు. (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)

ఋణగ్రహీతలు/ తనఖాఋణగ్రస్తులు/ గ్యారంటర్లు: 1) శ్రీ కాకాణి శంకర్ రావు తండ్రి కె.లింగయ్య, డి.నెం.25-13-439, వివస్ బార్ స్ట్రీట్, ఎన్‌జివో కాలనీ సమీపాన, బివి నగర్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004. 2) శ్రీమతి కాకాణి శారద భర్త కాకాణి శంకర్ రావు, డి.నెం.25-13-439, వివస్ బార్ స్ట్రీట్, ఎన్‌జివో కాలనీ సమీపాన, బివి నగర్, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524004.
హామీగల స్థిరాస్తులను విక్రయించి రాబట్టుకోవల్సిన హామీగల ఋణం: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఉన్న బకాయి 30-09-2025 నాటికి రూ.48,89,988.45/- (నలభై ఎనిమిది లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఎనిమిది రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే)తోపాటు తదుపరి వ్యయాలు, ఖర్చులు మరియు దానిపై వడ్డీ.

విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ అసెట్స్ వివరం: శ్రీ కాకాణి శంకర్‌రావు తండ్రి కాకాణి లింగయ్య పేరున ఉన్న, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, పడారుపల్లి ఏరియా, డి.నెం. 26-1-600 సమీపాన, సర్వే నెం.72/1సి, 72/2, 56/4 వద్ద వాస్తవ విస్తీర్ణం ప్రకారం 1315.36 చ.అడుగులు మరియు 1800 చ.అడుగుల విస్తీర్ణపు గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన డూప్లెక్స్ విల్లాతో వాస్తవ విస్తీర్ణం ప్రకారం 17.25 అంకణాలు లేదా 138.00 చ.గజాలు మరియు 18.59 అంకణాలు లేదా 148.72 చ.గజాల విస్తీర్ణపు స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి నివాస డూప్లెక్స్ విల్లా యావత్తు (డాక్యుమెంట్ నెం.5733/20, తేది: 25.08.2020, ఎస్ఆర్ఓ నెల్లూరు). సరిహద్దులు: తూర్పు: లేఅౌట్ రోడ్, దక్షిణం: కొంత విస్తీర్ణానికి వేముల రామమూర్తికి విక్రయించిన స్థలం మరియు కొంత విస్తీర్ణానికి సర్వే నెం.74/1లో స్థలం, పడమర: విల్లా నెం.2, ఉత్తరం: లేఅౌట్ రోడ్.

రిజర్వు ధర: రూ.50,60,000/-, ఇఎండి: రూ.5,06,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

సెక్యూర్డు క్రెడిటార్‌కు తెల్సిన ఏవేని ఎన్కంబ్రెన్సుల వివరాలు: సెక్యూర్డు క్రెడిటార్ యొక్క ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తుల మీద ఎలాంటి ఎన్కంబ్రెన్సులు లేవు. కోర్టులు/ ట్రిబ్యునల్స్ వగైరాలలో సెక్యూర్డు క్రెడిటార్‌కు తెల్సిన, సదరు ఆస్తిమీద పెండింగ్‌లో ఉన్న ఏవేని స్టే, స్టేటస్‌కో/ లిటిగేషన్ వివరాలు.: లేవు.
ఇఎండి దాఖలుకు చివరి తేది: ఇ-వేలం ముగింపులోపు. ఏదేని సాంకేతిక లోపాన్ని అధిగమించుటకు తగినంత ముందుగా ఆస్తి ఐడితో ఇఎండి సొమ్మును డిపాజిట్ మరియు లింక్/ మ్యాప్ చేయవలెను.

రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు ఈ క్రింది సైట్లను చూడగలరు:
ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ /వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పైనతెలిపిన తేదీన, సమయానికి నిర్వహించబడును. https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజీలో ఇవ్వబడిన బయర్ రిజిస్ట్రేషన్ లింక్) ద్వారా ఔత్సాహిక బిడ్డర్లు /కొనుగోలుదార్లు తమ మొబైల్ నెంబరు మరియు చెల్లుబాటగు ఇమెయిల్‌ఐడిని ఉపయోగించడం ద్వారా రిజిస్టర్ కావల్సి ఉంటుంది. ఔత్సాహిక బిడ్డర్లు /కొనుగోలుదార్లు కెవైసి డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవల్సి ఉంటుంది. వెబ్‌సైట్ యొక్క హోమ్‌పేజీలో ఇవ్వబడిన బయర్ మ్యాన్యువల్‌చే ఔత్సాహిక బిడ్డర్లు /కొనుగోలుదార్లు మార్గదర్శనం చేయబడవచ్చును. ● సందేహనివృత్తి కొరకు సంప్రదించవల్సిన నెంబరు: 8291220220 మరియు ఇమెయిల్ ఐడి support.baanknet@psballiance.com. ● వేలం సంబంధిత సందేహాల కొరకు arb.tirupathi@unionbankofindia.bankకు ఇమెయిల్ చేయండి లేదా పైన తెలిపిన చిరునామాలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్-తిరుపతిను మరియు ఆస్తి తనిఖీ మరియు వేలం వివరాలు పొందుటకు అధీకృత అధికారి (8328565422)ని కూడా సంప్రదించండి. ● బిడ్డర్లు వారి బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx చూడవల్సిందిగా సూచించడమైనది. ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ ముగిసిన తర్వాత కృతార్థులైన బిడ్డరుకు పిఎస్‌బి అలయెన్స్ ప్రై.లి., చే ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును.

తేది: 15-11-2025, ప్రదేశం: తిరుపతి సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, అసెట్ రికవరీ బ్రాంచి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

FINANCIAL SERVICES
Live Trading in your Demat account. Join us & Grow Together. Minimum account Balance 5 lakhs for details DSR money growth ✆ 9059521999

REAL ESTATE
FLAT FOR SALE
ఆల్లీపురం పెద్దచెరుకూరు, సిరిగార్డెన్స్ A బ్లాక్‌లోని 2 BHK అపార్ట్‌మెంట్ అమ్మబడును. Contact ✆ 80740 98354, 63046 06678

PLOT FOR SALE
నెల్లూరు మైపాడు రోడ్డుకి కిసాన్ నగర్‌కు అతి దగ్గరలో 30 అంకణముల కమర్షియల్ ప్లాట్ అమ్మకమునకు కలదు. అంకణం : 3,50,000/-. Contact Number ✆ 89191 88010

JOBS
Vacancies at Naj Jewellery Pvt.Ltd., A unit of New Andhra Jewellery, require M/F for showroom Sales Executive, Office Executive, Accounts Executive, Senior Accounts Executive & Cashier, Salary (All Category 20-40k+ performace incentive), PF & ESI Apply, Walk-In-Interview at 11 AM to 1 PM on 28th November (Friday), Workplace -Nellore. Contact Number : 88850 81323

నెల్లూరులో లైసెన్స్ కలిగిన అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. లేడీ టెలికాలర్స్ -5, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. P/F జీతం: 7 to 17K, Contact 7997712579

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజనెల్లూరు. ✆ 9581299916, 9492934103

FACULTY/ TEACHERS
Requirement of Teachers Ratnam High School. Sub: Mathematics, English, Chemistry (6th to 10th) Both Part/Full time are preferable. Contact ✆ 7702000050, 7702000060

SECURITY GUARDS
నెల్లూరు సిటీలో ప్రముఖ హాస్పిటల్‌లో సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం: 15,000/-, 4 వీక్లీఆఫ్స్, PF, ESI. 9441699083, 8919148706, 8247036280

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పంట సాగులో ఇబ్బందులా..? స్వయం ఉపాధిపై ఆసక్తినా!

కేవీకే ప్రధాన శాస్త్రవేత్తతో ఫోన్ ఇన్ రేపు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పంటల సాగులో ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? మెలకువలు కావాలా నారుమడుల కుళ్లిపోవడం, తెగుళ్ల సోకడం చోటుచేసుకున్నాయా..? గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు, యువ రైతులు, స్వయం ఉపాధి పొందేందుకు.. వృత్తి నైపుణ్యం, ప్రయోగాత్మక శిక్షణ కావాలనుకుంటున్నారా..? ఇలాంటి విషయాలు, సమస్యలు, సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'ఈనాడు' మీతో ముగా నిలుస్తోంది. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.ప్రసాద్‌బాబుతో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. మీ సమస్యలు ఫోన్ చేసి.. ఆయన దృష్టికి తీసుకువెళ్తే పరిష్కారం పొందొచ్చు.

ఫోన్ చేయాల్సిన తేదీ: 28-11-25, శుక్రవారం
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల వరకు
ఫోన్ నంబర్లు : 74163 84968, 085122 46559

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

బడిబాట.. మురుగు నీట..

పట్టణంలోని వడ్డిపాలెం ప్రాంతంలో రహదారి పైనే మురుగు ప్రవహిస్తుండటంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పురపాలక శాఖ ఏఈ వినోద్ దీనిపై స్పందిస్తూ.. అక్కడి కల్వర్టు ధ్వంసం కావడం వల్ల ఈ సమస్య నెలకొంది. దీనిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కావలి

సమ న్యాయం కోసమే రాజ్యాంగం

కావలి: నివాళులు చేస్తున్న భాజపా నాయకులు.. కలిగిరిలో మాక్ అసెంబ్లీలో విద్యార్థులు

వింజమూరు జడ్పీ హైస్కూల్లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో బుధవారం పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు.. డా.బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలో మాక్ పార్లమెంట్, అసెంబ్లీ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. పలుచోట్ల ర్యాలీలు చేశారు. భారత పౌరులందరికీ సమాన న్యాయం అందాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగం రూపొందించబడిందని సీనియర్ సివిల్ జడ్జి ఎమ్. శోభ వివరించారు. స్థానిక న్యాయస్థానంలో మండల న్యాయసేవాధికార సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఎన్.నిఖిల్‌రెడ్డి, బార్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.శ్రీధర్‌నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు. – కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గ న్యూస్‌టుడే బృందం

పర్యవేక్షణ కొరవడి..

నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలు

బోసిపోతున్న బాలబడి

న్యూస్‌టుడే, దుత్తలూరు

నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు రోజురోజుకు తీసికట్టుగా మారుతోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు అంతంతమాత్రంగానే ఉండడంతో కేంద్రాల్లో పిల్లలు కనిపించక బోసిపోతున్నాయి. కార్యకర్తలు, ఆయాలు సమయపాలన పాటించటంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉదయగిరి నియోజకవర్గంలో ఉదయగిరి, వింజమూరు ప్రాజెక్టు పరిధిలో మొత్తం 462 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 6,176 మంది ఉండగా గర్భిణులు 927 మంది, బాలింతలు 792 మంది నమోదై ఉన్నారు. వాస్తవంగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాలు పని చేయాలి. వచ్చిన చిన్నారులకు ఆటలతో కూడిన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలి. కాగా పలు గ్రామాల్లోని కేంద్రాలకు కొంతమంది కార్యకర్తలు చుట్టపుచూపుగా వచ్చి బాధ్యతలను ఆయాలకు అప్పగించి వెళ్లిపోతున్నారు.

మధ్యాహ్నానికే మూత

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సీడీపీవోలు, సూపర్‌వైజర్లు నెలలో 20 రోజులు విధిగా క్షేత్ర పర్యటనకు వెళ్లి కేంద్రాల పనితీరును తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేలా చూడాలి. పౌష్టికాహార పంపిణీ, విద్యాబోధన, పిల్లల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను ఆరా తీయాలి. క్రమం తప్పకుండా అన్నప్రాసన తదితర కార్యక్రమాలకు హాజరు కావాలి. కానీ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా ఉంది. ఎక్కడా పర్యవేక్షణ జరగడం లేదు. దీంతో సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాలు తప్పనిసరిగా పనిచేయాల్సి ఉన్నా.. చిన్నారులకు మధ్యాహ్నం భోజనం పెట్టి కేంద్రాలకు తాళాలు వేసి వెళ్లిపోతున్నారు. పిల్లలు రాకపోయినా హాజరవుతున్నట్లు దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తరచూ పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బుధవారం మధ్యాహ్నానికే మూతపడ్డ దుత్తలూరు బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం

కఠిన చర్యలు తీసుకుంటాం

–హేనాసుజన్, ఐసీడీఎస్ పీడీ

అంగన్‌వాడీ కేంద్రాలను తప్పనిసరిగా ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు వరకు నిర్వహించాల్సిందే. కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండేలా చూస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి :80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి :80085 73944

సమస్య: కావలి-తుమ్మలపెంట మధ్య నూతనంగా రహదారి నిర్మించారు. కానీ ఇరువైపుల బరమ్స్ పనులు పటిష్టంగా చేపట్టలేదు. అనతికాలంలోనే రహదారి మనుగడ ప్రశ్నార్థకం కానుంది. –బండి ముక్కూర్తు, తుమ్మలపెంట

సమాధానం: త్వరలోనే రహదారిపై మరోసారి తారుపూత పనులు చేపడతాం. బరమ్స్ పనులు పటిష్టం చేస్తాం. మనుగడపరంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. – గుండాల భరత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, ర.భ శాఖ, కావలి, – న్యూస్‌టుడే, కావలి

? స్థానిక జెండా చెట్టు కూడలి వద్ద శునకాలు ఎక్కువగా సంచరిస్తున్నాయి. రాత్రి సమయాల్లో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.– మౌనిక

✓ పంచాయతీ సమావేశంలో చర్చించి నివారణకు చర్యలు తీసుకుంటాము. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, గుడ్లూరు

ప్రతిభ చూపి.. బహుమతి గెలిచి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్‌సింగ్

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని భాష్యం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరగగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. ఏ.కిరణ్మయి, పి.సహస్రచంద్రిక, షేక్ యాస్మిన్ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్‌సింగ్ బహుమతులు అందజేశారు.

గుంత పూడ్చివేత

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంపీ ట్రంకురోడ్డులో బృందావనంకాలనీ వద్ద రహదారి అంచున గుంతతో వాహనచోదకులకు ప్రమాదం తలెత్తకుండా ర.భశాఖ తరఫున అప్రమత్తం చేశారు. ఈనెల 24న ఈనాడులో 'గుంత..చింత' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. దాంతో ఏఈ గుండాల భరత్‌కుమార్‌రెడ్డి స్పందించారు. గుంతలోకి వాహనదారులు పడిపోకుండా బండరాళ్లు, ఇసుక బస్తాలు ఏర్పాటు చేశారు. త్వరలో వరద సహాయక నిధులతో పూర్తిగా బాగు చేస్తామని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం: ఎమ్మెల్యే

బాలికల వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

వలేటివారిపాలెం, లింగసముద్రం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని చుండి మోడల్ పాఠశాలలో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించారు. మానవతా విలువల పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. లింగసముద్రం మండలంలో తిమ్మారెడ్డిపాలెం ఆదర్శ పాఠశాలలో సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద రూ.1.29కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ప్రకాశంలోకి కందుకూరును కలపడం హర్షణీయం

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లా నుంచి తిరిగి ప్రకాశం జిల్లాలోకి తీసుకువచ్చేలా మంత్రివర్గ ఉపసంఘం ప్రతిపాదించడం హర్షదాయకమని కందుకూరు అభివృద్ధి మండలి అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ దివి శివరాం, మండలి సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రోడ్డుపై నీరు.. పట్టించుకునేవారే లేరు..

తాతాహోటల్ బస్టాండ్ సెంటర్‌లో రోడ్డుపై నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక కూడలిలో ఉన్న తాగునీటి కుళాయి మరమ్మతులకు గురైంది. దీంతో దాని నుంచి లీకవుతున్న నీరు రోడ్డుపై వచ్చి చేరుతుంది. బస్సులు నిలిపే స్థలం కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి కుళాయికి మరమ్మతులు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, లింగసముద్రం

ఎండుతున్న వరినారు

విద్యుత్తు నియంత్రిక మరమ్మతులకు గురికావడంతో విద్యుత్తు సరఫరా లేక వరి పొలాలకు నీరు సక్రమంగా అందడం లేదంటూ పోట్లూరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల నుంచి ఈ సమస్య ఉందని సుమారు 50 ఎకరాల్లో పైరు ఎండుతుందని చెబుతున్నారు. గురువారానికి సరిచేయించి సరఫరా ఇస్తామని ఏఈ మధుబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, గుడ్లూరు

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

కరపత్రాలు చూపుతున్న ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజ్‌కుమార్, రైతులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: పంటలు సాగు చేసే రైతులు నాణ్యమైన ఉత్పత్తులు పండించాలంటే ప్రకృతి వ్యవసాయం సరైన మార్గమని జిల్లా ప్రకృతి వ్యవసాయ పథక మేనేజరు రాజ్‌కుమార్, ఉదయగిరి డివిజన్ సలహాదారు రామ్మోహన్ అన్నారు. రాష్ట్ర ఆర్‌వైఎస్ఎస్ నుంచి వచ్చిన చక్రవర్తితో కలిసి ఉదయగిరి మండలం గుడినరవ, సీతారామపురం మండలం రంగనాయుడుపల్లి, నెమళ్లదిన్నె గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. గుడినరవలో డ్రమ్ సీడర్లతో పొలం వరి విత్తనాల వేయటం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. సీతారామపురం: రంగనాయుడుపల్లిలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 30రకాల విత్తనాలతో సాగుచేసిన పొలాన్ని ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం రాజ్‌కుమార్ సూచించారు. అనంతరం రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలంటూ నిరసన

కావలిలో వామపక్షపార్టీ ప్రతినిధుల ర్యాలీ

కావలి, వలేటివారిపాలెం, గుడ్లూరు, ఉలవపాడు, ఉదయగిరి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలు నిరసిస్తూ వామపక్ష పార్టీల నేతృత్వంలో బుధవారం కావలిలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పది గంటల పనిదినాలు తగదన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సీపీఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు కరవాది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారిపాలెంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఉదయగిరిలోని బస్టాండ్ కూడలిలో రైతు సంఘం జిల్లా నాయకుడు కె.వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. సమ్మె హక్కులను కాలరాస్తున్నారన్నారు. చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ రైతు మృతి

బంధువుల ఆందోళన

ఎస్సైతో మాట్లాడుతున్న మృతుడి బంధువులు

కలిగిరి, న్యూస్‌టుడే: ఆటోను ట్రాక్టరు ఢీకొన్న ఘటనలో ఓ రైతు తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ప్రమాదానికి కారకులైన వ్యక్తులను ఇంకా అరెస్టు చేయలేదంటూ మృతుడి బంధువులు బుధవారం కలిగిరి పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. వివరాల మేరకు.. చిన్నఅన్నలూరు పంచాయతీ తొగరవారిపాలేనికి చెందిన నల్లపనేని చంద్రమౌళి(63) ఈ నెల 17వ తేదీ రాత్రి కలిగిరి నుంచి ఆటోలో స్వగ్రామానికి వస్తున్నారు. కలిగిరి చిన్నచెరువు సమీపంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ వెనుక గొర్రు తగలడంతో ఆటో బోల్తా కొట్టింది. చంద్రమౌళికి బలమైన గాయాలుకాగా నెల్లూరులో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందారు. బంధువులు ఆయన మృతదేహాన్ని తీసుకువస్తున్న వాహనాన్ని పోలీస్‌స్టేషన్ ఎదుట నిలిపారు. ప్రమాదం జరిగి పది రోజులైనా ట్రాక్టరును స్వాధీనం చేసుకోలేదని, యజమాని, డ్రైవర్‌పై చర్యలు తీసుకోలేదంటూ బంధువులు,గ్రామస్థులు ఆందోళన చేశారు. ఎస్సై ఉమాశంకర్ వారితో మాట్లాడారు. రోడ్డు ప్రమాదంపై 18న కేసు నమోదు చేశామని మృతిచెందడంతో కేసు సెక్షన్లు మారుతాయన్నారు. వెంటనే ట్రాక్టరును స్వాధీనం చేసుకుంటామని, యజమానిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. ఈ క్రమంలోనే ట్రాక్టరు యజమాని వారికి పరిహారం ఇచ్చేందుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

కావలి, న్యూస్‌టుడే: యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల మేరకు.. పట్టణానికి చెందిన గద్దాల ఆకాశ్ (20) పట్టణంలోని ఓ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోనే బుధవారం కోఆపరేటివ్ కాలనీ సమీపంలో రైలు పట్టాలపై మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: ఎదురెదురుగా వస్తున్న ఆటోలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్ర గాయాలపాలైన సంఘటన బుధవారం మండల పరిధిలో జరిగింది. స్థానికుల వివరాల మేరకు కాంచెరువుకు చెందిన రావూరి కొండయ్య, ఆయన మనవడు సన్నీ పని నిమిత్తం సొంత ఆటోలో వరికుంటపాడు వచ్చి అనంతరం గ్రామానికి తిరిగి వెళుతున్నారు. తూర్పుబోయమడుగుల సమీపంలో ఎదురుగా వచ్చిన మరో ఆటో ఢీకొట్టింది. ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి 108 వాహనంలో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఘాట్‌రోడ్డులో అదుపు తప్పిన లారీ

సీతారామపురం, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడపజిల్లా పోరుమామిళ్ల వైపు నుంచి సీతారామపురం వైపుగా వస్తున్న లారీ 167బీ జాతీయరహదారిపై సీతారామపురం-పోరుమామిళ్ల ఘాట్ రోడ్డు మలుపులో అదుపుతప్పి రక్షణగోడను ఢీకొట్టింది. లారీ క్యాబిన్ దెబ్బతినగా.. డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

వృద్ధుడిపై కత్తితో దాడి

దగదర్తి,న్యూస్‌టుడే: పొలం ఆక్రమణపై ప్రశ్నించినందుకు వృద్ధుడిపై కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన ఐతంపాడులో చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం మేరకు వివరాలు.. కోటయ్య అనే వృద్ధుడికి గ్రామంలో కొంత భూమి ఉంది. సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి మరికొందరు మంగళవారం అక్రమంగా వరి నాట్లు వేశారు. దీన్ని గమనించి ప్రశ్నించిన కోటయ్యను వారు కత్తితో దాడిచేశారు. తీవ్రంగా గాయపడడంతో బంధువులు బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆ మేరకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంత్యక్రియలు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు, మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మా ఇంటి వెలుగు శ్రీమతి బచ్చు అంజని గారు తేది 25-11-2025 మంగళవారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

స్వర్గీయ శ్రీమతి బచ్చు అంజని గారు
కావలి.
మరణం: 25-11-2025

భర్త: బచ్చు వెంకటేశ్వర్లు
మరియు
కుటుంబసభ్యులు

అంత్యక్రియలు: తేది 27-11-2025 గురువారం ఉదయం 10.00 గంటలకు కావలి రామ్మూర్తిపేటలోని కేతిరెడ్డివారి వీధి, వారి స్వగృహము నుండి బయలుదేరను. కావున తెలియజేయడమైనది.

పంచాయతీ విభజనపై ప్రజాభిప్రాయ సేకరణ

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలం నాగులవరం పంచాయతీని రెండు పంచాయతీలుగా విభజించేందుకు సచివాలయం వద్ద బుధవారం గ్రామసభ నిర్వహించారు. విభజనకు అనుకూలంగానే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని పంచాయతీ కార్యదర్శి డీవీ ప్రసాద్ పేర్కొన్నారు. నాగులవరం పంచాయతీని కొనసాగిస్తూనే, కొత్తగా చెన్నారెడ్డిపాళెం కొత్తూరును పంచాయతీగా చేసేందుకు అనుకూలంగా అభిప్రాయాలు వెల్లడయ్యారన్నారు.

దారులు అధ్వానం.. ప్రజలకు కష్టం

మట్టి రోడ్డుగా మారిన పోలేరమ్మ ఆలయ మార్గం

న్యూస్‌టుడే, అల్లూరు

నగర పంచాయతీగా మారిన అల్లూరులో అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పంచాయతీగా ఉన్న సమయంలో వేసినవి కావడంతో.. అడుగుకో గొయ్యి.. గజానికో గతుకు అన్నచందంగా మారాయి. అల్లూరు, నార్తుమోపూరు, సింగపేటలో సుమారు 50 కి.మీలకు పైగా అంతర్గత రోడ్లు ఉన్నాయి. వీటిలో 80 శాతానికి పైగా మరమ్మతులకు గురయ్యాయి. అల్లూరులో పోలేరమ్మ వీధి, రాజుల వీధి తదితర ప్రాంతాల్లో నామరూపాల్లేకుండా పోయాయి. బీసీ కాలనీలో కంకర తేలి.. నడక కూడా సాగడం లేదని స్థానికులు వాపోతున్నారు. అర్డీఆర్ కాలనీలో కాలువలు లేకపోవడంతో పాటు రోడ్డు ఎత్తుపల్లాలుగా తయారవడంతో వర్షపు నీరు నిలిచిపోతుంది. అల్లూరు పాతబస్టాండు, నార్తుమోపూరు ఎస్టీ కాలనీలో ఇదే పరిస్థితి ఉంది. వీటిని బాగు చేసేందుకు ఇటీవల టెండర్లు ఆహ్వానించినా గుత్తేదారులు ముందుకు రాలేదు. దీంతో సమస్య తీవ్రంగా మారింది. జిల్లాలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి దిశగా పయనిస్తుంటే అల్లూరు మాత్రం తిరోగమనంలో నడుస్తోంది. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనర్ ఉమామహేశ్వరరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పనులకు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడం లేదని వివరించారు.

బాలుడిపై కోచింగ్ సెంటర్ నిర్వాహకుడి దాష్టీకం

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరిలోని ఓ ప్రైవేటు కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు విద్యార్థిని వాతలు పడేలా కొట్టిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాల మేరకు.. కలిగిరికి చెందిన బాలుడు.. నవోదయ విద్యాలయాల్లో.. సీటు పొందేందుకు ఉదయగిరిలోని ఓ ప్రైవేటు సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్నారు. అక్కడే వసతిగృహంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో సదరు నిర్వాహకుడు కాలిపై కొట్టడంతో వాతలు పడి కందిపోయింది. విషయం తెలుసుకున్న బాలుడి తల్లి, బంధువులు ఆయన్ను నిలదీశారు. అనంతరం బాలుడ్ని ఇంటికి తీసుకెళ్లారు. చివరి అంతస్తులో ఉన్న వసతిగృహంపై విద్యార్థి పరిగెత్తుతుండటంతో పడిపోతాడని భావించి మందలించానని సదరు నిర్వాహకుడు చెప్పుకొచ్చారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం 01-07-1973
మరణం 07-11-2025

శ్రీమతి చిడిపోతు వరలక్ష్మి గారు
చలంచర్ల గ్రామం, కావలి మండలం.

నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ బాధాతప్త హృదయాలతో అంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు: భర్త
Ln. చిడిపోతు బాలభాస్కర రావు
మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ: తేది: 27-11-2025 గురువారం కావలి మండలం చలంచర్ల గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

కావడి ఉత్సవంలో భక్తులు

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తిలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కావడి ఉత్సవం కనుల పండువగా జరిగింది. అనంతరం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్లకు కల్యాణం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **గుడ్లూరు:** గుండ్లపాలెంలో శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు సహకారంతో గ్రామస్థులు ఆలయ నిర్మాణానికి పూనుకొన్నారు. **ఉలవపాడు:** సుబ్రహ్మణ్య షష్ఠి ఉలవపాడులో స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కలశాలతో పవిత్రజలాన్ని తీసుకుని అభిషేకం చేసి విశేష పూజలు చేశారు. **కందుకూరు గ్రామీణం:** కందుకూరు గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ అలివేటి మండపం నిర్మాణానికి పట్టణానికి చెందిన చల్లామధుసూదన్ రావు రూ.25116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు.

వనిత.. సేవా ఘనత

కావలి, న్యూస్‌టుడే: ఆపదల్లో ఉన్న వారికి సాయం చేయడం సామాజిక బాధ్యత అంటున్నారు కావలి పట్టణానికి చెందిన వనితలు.. పలు స్వచ్ఛంద సంస్థల కార్యాచరణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సేవా కార్యక్రమాలకు సొంత నిధులు వెచ్చిస్తున్నారు. అవసరమైనప్పుడల్లా రక్తదానం చేస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు చేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

ఆహారం అందిస్తూ..

పట్టణంలోని వైకుంఠపురానికి చెందిన **షేక్ రమీజా** గత ఆరు సంవత్సరాలుగా పేదలకు అన్నదానం చేస్తున్నారు. కరోనా మహమ్మారి ప్రబలిన సందర్భాల్లో ఈమె కుటుంబం సేవలు చేయడం అలవర్చుకున్నారు. వివాహ వార్షికోత్సవాలకు కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలు, పండగల సమయాల్లో.. కనీసం 50 మందికైనా అన్నదానం చేయడమనేది అలవాటుగా మలచుకున్నారు.

అవగాహన కల్పిస్తూ..

కావలిలో వైద్యురాలిగా పనిచేస్తున్న **ఆమంచి నళినీ పద్మ..** ఇప్పటి వరకు 14సార్లు రక్తదానం చేశారు. గత ఎనిమిదేళ్లుగా రెడ్‌క్రాస్ తరఫున నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సామాజిక శ్రేయస్సు, మహిళల ఆరోగ్యం కాంక్షిస్తూ నిర్వహించే చైతన్యసదస్సుల్లో పాల్గొంటున్నారు. గర్భిణులు ప్రసవం సమయంలో క్షేమంగా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆపదలో ఉండే వారికి వైద్యపరమైన సలహాలు ఇవ్వడంతో చికిత్స అవసరాల నిమిత్తం క్రౌడ్‌ఫండింగ్ కార్యక్రమంలోనూ తనవంతు తోడ్పాటు అందిస్తున్నారు.

(c) eenadu

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇవ్వడం లేదా..!

ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు సరిగా తెరవడం లేదా..? సిబ్బంది ఉండడం లేదా.? గర్భిణులు, చిన్నారులకు పోషకాహారం ఇవ్వడం లేదా..? ప్రభుత్వం ఇస్తున్న సరకులు చేరడం లేదా..? ఇలా సమస్యలను నేరుగా సీడీపీవో లక్ష్మీదేవి దృష్టికి తీసుకురావచ్చు. ఇందు కోసం 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ సీడీపీవో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. లబ్ధిదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను దిగువ నంబరుకు ఫోన్ చేసి తెలియజేయొచ్చు. - న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

తేది: 27-11-2025 (గురువారం)	సమయం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య	ఫోన్ నంబరు 94947 28867

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తిపై అవగాహన

ముత్తుకూరు, న్యూస్‌టుడే : ముత్తుకూరులోని మత్స్య కళాశాలలో 'నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి' అనే అంశంపై రైతులకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి బాబు, ఎఫ్‌డీవో పూజిత, విస్తరణ విభాగం అధికారి మాధవన్, కళాశాల అసోసియేట్ డీన్ ధనపాల్ పాల్గొని అవగాహన కల్పించారు. శిక్షణ తరగతులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: తోటపల్లిగూడూరు కూడలిలో ఆర్టీసీ బస్సుల రాకపోకల సమయం తెలిసేలా బోర్డులు లేవు. దీనివల్ల ఏ బస్సు ఎప్పుడు వస్తోందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. – మునికృష్ణ

సమాధానం : బస్సుల రాకపోకల సమయం తెలిసేలా అక్కడ బోర్డులు ఏర్పాటు చేస్తాం. – షమీమ్, ఆర్‌ఎం

? తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచాయతీ రావూరివారికండ్రిగ వద్ద రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు.– శ్రీనివాసులు

✓ పరిశీలించి తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలు రోడ్ల పక్కనే పడేయకుండా అవగాహన కల్పిస్తాం. – ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని శాంతినగర్‌లో విద్యుత్తు దీపాలు మరమ్మతులకు గురై ఇరవై రోజులుగా వెలగడం లేదు. – ప్రసాద్

✓ సమస్య సిబ్బందికి చెప్పి సరిచేయిస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? పొదలకూరు పట్టణంలోని యాదవవీధిలో చెత్త, మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. అటువైపు వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి. వెంటనే చెత్త శుభ్రం చేయాలి. – ప్రభాకర్, స్థానికుడు

✓ పారిశుద్ధ్య కార్మికులతో వెంటనే శుభ్రం చేయిస్తాం.– యశ్వంత్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండలం కొరిమెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం వద్ద రహదారి సమీపంలో అపరిశుభ్రంగా ఉంది. – రమేశ్, కొరిమెర్ల

✓ పారిశుద్ధ్య సిబ్బందితో అక్కడ బాగు చేయిస్తాం. –సుధాకర్,పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం పూసలకాలనీలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నారు. – రమణయ్య

✓ పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. –ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? మనుబోలు కోదండరామపురంలోని ప్రధాన రహదారి గుంతలమయంగా మారి ప్రమాదకరంగా ఉంది. అధికారులు స్పందించి గుంతను పూడ్చాలి. – ప్రసాద్, స్థానికుడు

✓ పూడ్చేలా చర్యలు తీసుకుంటాం. –గరుడయ్య, పంచాయతీ కార్యదర్శి

ఉపన్యసించి.. విజేతలుగా నిలిచి

మనుబోలు, పొదలకూరు, బుచ్చి, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే: మనుబోలు, పొదలకూరు, బుచ్చి, ఏఎస్‌పేట మండలాల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కళాశాలల్లో 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిషత్తులో వచ్చే మార్పులు', పాఠశాలల్లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశాలపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్ లావణ్య లత

● మనుబోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో జాసింత(ప్రథమ), ఆనంద మనోజ్(ద్వితీయ), పల్లవి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ లావణ్య లత చేతులమీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో ప్రిన్సిపల్ సురేష్

● పొదలకూరు అమరావతి హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో కుశల్‌సాయి సందీప్(ప్రథమ), నందిని(ద్వితీయ), వైష్ణవ్(తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్, కరస్పాండెంట్

● బుచ్చిలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో గురు అక్షయ్(ప్రథమ), మోక్షావలి (ద్వితీయ), ధనుష్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ అలియాజర్, వైస్ ప్రిన్సిపల్ మమత, కరస్పాండెంట్ చిట్టిబాబులు బహుమతులు అందజేశారు.

ప్రతిభ చూపిన వారితో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

● ఏఎస్‌పేట ఠాగూర్ పాఠశాలలో జరిగిన పోటీల్లో నిహారిక (ప్రథమ), హర్షిత (ద్వితీయ), ప్రవల్లికలు (తృతీయ) స్థానాలు సాధించి విజేతలుగా నిలిచారు. హెచ్‌ఎం దొరస్వామిరెడ్డి బహుమతులు అందచేశారు. కరస్పాండెంట్ రమణారెడ్డి, మధుసూదన్, రమేశ్ పాల్గొన్నారు.

శిథిల భవనాల్లో వైద్యం.. రోగుల దైన్యం

న్యూస్‌టుడే, పొదలకూరు, విడవలూరు, తోటపల్లిగూడూరు, రాపూరు

గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు... వాతావరణ మార్పుల నేపథ్యంలో వైరల్ జ్వరాలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు.. కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు పీహెచ్‌సీల్లో రక్త పరీక్షలు బయట చేయించుకోవాలని చెబుతున్నారు.. ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్‌ఎంపీ, పీఎంపీల వద్ద రోగులతో కిటకిటలాడుతుంటే ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల్లో తక్కువగా ఓపీ నమోదవుతోంది ● సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని మహ్మదాపురం పీహెచ్‌సీ భవనం 12 ఏళ్ల క్రితం శిథిలావస్థకు చేరింది. ఇంజినీర్లు పరిశీలించి భవనం తొలగించాలని ఆదేశించినా నేటికీ అదే భవనంలో వైద్యసేవలు అందిస్తున్నారు. నూతన భవనం మంజూరైనా పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నారు. ● కోవూరు, ఇనమడుగు, బుచ్చి, జొన్నవాడ, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట, జొన్నవాడ, గండవరం, రామతీర్థం, జగదేవిపేట, మైపాడు పీహెచ్‌సీలకు నిరుపేదలే ఎక్కువ మంది వస్తుంటారు. పీహెచ్‌సీలో 14 రకాల పరీక్షలు చేయాల్సి ఉండగా ఎక్కడా చేయడం లేదు. రోగులు ప్రవేటు ల్యాబ్‌లకు వెళ్లి జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. ఎక్స్‌రే సౌకర్యం కల్పించలేదు. సిబ్బంది కొరత, వసతుల లేమి ఇబ్బందులకు కారణమవుతున్నాయి.

● తోటపల్లిగూడూరు మండల పరిధిలో 22 పంచాయతీలకు కోడూరు, వరిగొండ గ్రామాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో 12 ఉప కేంద్రాలున్నా వైద్యసేవలు నామమాత్రంగా మారాయి. ఆసుపత్రుల్లో పరీక్షలు సక్రమంగా జరగడం లేదు. కనీసం సాధారణ ప్రసవాలు చేయడం లేదు. ఎక్కువ మంది ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తప్పడం లేదు. వెంకటాచలం మండల పరిధిలో ఇస్కపాళెం పీహెచ్‌సీ తలుపు తెరిచి ఉన్నా సిబ్బంది ఎవరూ లేరని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామంటూ మమ అనిపిస్తున్నారు. కసుమూరు, ముత్తుకూరు, మనుబోలు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

శిథిలావస్థకు చేరిన ఆసుపత్రిలో రోగిని పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

వారానికి రెండు రోజులే

● జిల్లాకు మారుమూల ప్రాంతమైన వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ అసిస్టెంట్ సైదాపురంనకు బదిలీ చేయడంతో ఇక్కడ రక్త పరీక్షలతో పాటు ఇతర పరీక్షలకు ఆటంకం ఏర్పడింది. రోగులు ఎక్కువ మంది వస్తుండడంతో వారానికి రెండు రోజులు మాత్రమే చేస్తున్నారు. కలువాయి, కుల్లూరు, సైదాపురం పీహెచ్‌సీల్లో ఇదే పరిస్థితి. ఈ ప్రాంతాల్లో జిల్లా అధికారులు రెండు నెలలకు ఒకసారి కూడా పరిశీలించడం లేదు. దీంతో సిబ్బంది తీరు ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విడవలూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. విడవలూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల వద్ద వినతి పత్రాలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని, రోడ్లపై గుంతలకు తట్టెడు మట్టి కూడా వేయలేదని విమర్శించారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్లపల్లిలో జరిగిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మొంథా తుపాను గిరిజన బాధితులకు ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ చేశారు. చెముకుల కృష్ణచైతన్య, శ్రీధర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి అధికారులు పాల్గొన్నారు. ● కొడవలూరు మండలం వెంకన్నపురంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో తి.తి.దే ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో రాజగోపురం నిర్మించడం శుభపరిణామమని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడుతూ.. రాజగోపురం పూర్తయిన తరువాత దేవాలయానికి సంప్రోక్షణ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ కృష్ణయ్య పర్యవేక్షణలో దైవ కార్యక్రమం చేస్తామన్నారు

విడవలూరులో వినతి స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల బస్సులు నడపడం, వాటి నిర్వహణలో డ్రైవర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు ఎంవీఐ రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పలపాడు జాతీయ రహదారి, సోమశిల, అనంతసాగరం గ్రామాల్లో ఆయన వాహనాలను తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం బస్సుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు సీనియర్ డ్రైవర్‌తో పాటు అటెండర్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎస్సై సూర్యప్రకాశ్ రెడ్డి, కానిస్టేబుల్స్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కండలేరు జలాశయానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలి

పొదలకూరు, న్యూస్‌టుడే : మెట్టప్రాంతాన్ని సస్య శ్యామలం చేసిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరును కండలేరు జలాశయానికి పెట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మునక ప్రాంతానికి చెందిన నువ్వుల వెంకటప్పయ్యనాయుడు, పొడపాటి చంద్రశేఖర్‌లు కలిసి సుమారు రూ.15 లక్షలతో కండలేరు అడ్డరోడ్డు వద్ద నిర్మిస్తున్న ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీసీసీబీ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఇక్కడ ఎన్టీఆర్ విగ్రహం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ● వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పొదలకూరులోని వినాయక మాన్యంలో జల్‌జీవన్ మిషన్ పథకంలో నూతనంగా రూ.2.42 కోట్లతో నిర్మించిన 90 వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి పథకాన్ని, మర్రిపల్లిలో రూ.1.51కోట్లతో నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు. రాంనగర్ ప్రాంతంలోని పొదలకూరు పీఏసీఎస్ భవనానికి డీసీసీబీ అధ్యక్షులు మెట్టుకూరి ధనుంజయరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నువ్వుల రామకృష్ణ, మస్తాన్‌బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ● పేదల సొంతింటి కల సాకారం కావాలని, నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం చేయాలని సోమిరెడ్డి అన్నారు. వేదాయపాలెంలో తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

కొడవలూరు : రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు యల్లాయపాళెం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని జెస్సిక ఎంపిక కావడం శుభపరిణామమని హెచ్‌ఎం రామలింగయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బేస్‌బాల్ అండర్-17 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. 28, 29 తేదీల్లో నంద్యాల జిల్లాలోని అహోబిలంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

పరిసరాలు అధ్వానం

కోవూరు పట్టణ పరిధిలో చెరువు కట్ట వద్ద ఉన్న గీతా మందిరం వీధి నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వెళ్లే మార్గంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. చెత్త తొలగించాలని పలువురు అధికారులను కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

వేగ నిరోధకాలు ఏర్పాటు చేయరూ..?

పొదలకూరు రాంనగర్‌లో ఉన్న బాలుర ఉన్నత పాఠశాల వద్ద వేగ నిరోధకాలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. ప్రస్తుతం నాలుగు వందల మందికిపైగా విద్యనభ్యసిస్తున్నారు. రాపూరు-నెల్లూరుకు ప్రధాన రోడ్డు కావడంతో వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి వేగ నిరోధకాలను, సూచికను ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

చేతికందే ఎత్తులో ప్రమాదం

కోవూరు మండలం చెర్లోపాలెం పొలాల్లో విద్యుత్తు తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. భారీ వర్షాలు, బలమైన గాలులతో పాటు కోతల సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరుగుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల విద్యుత్తు తీగలు సరిగా లేకపోవడంతో సాగుదారులే కొనుగోలు చేసి ఏర్పాటు చేసుకుంటున్నారు. డిస్కం అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

పట్టించుకునేదెవరు

పొదలకూరు మండలం డేగపూడి హరిజనవాడ మండల పరిషత్ పాఠశాల రక్షణ గోడ లేకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. నాలుగేళ్ల క్రితం వర్షాకాల సమయంలో గోడ అకస్మాత్తుగా కూలింది. గత వైకాపా పాలనలో అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో నేటికీ సమస్య అలాగే ఉంది. నిత్యం పశువులు, కుక్కలు పాఠశాలలోకి వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. రక్షణ గోడకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే. పొదలకూరు రూరల్

పాఠశాల చెంత చెత్త.. విద్యార్థుల చింత

కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ పాఠశాల సమీపంలో చెత్త కుప్పలు నిత్యం పేరుకుపోతున్నాయి. చెత్త పడేయడంతో విద్యార్థులు దుర్వాసనతో సతమతమవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో దోమలు ప్రబలి అవి పగలే కుడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది పరిశీలించి చెత్త తొలగించాలని పలువురు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కోవూరు

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం

వెంకటాచలం, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యమివ్వాలని వీఎస్‌యూ ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు సూచించారు. వీఎస్‌యూ ప్రాంగణంలో బుధవారం జరిగిన అంతర ఇంటర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీలను వీసీ ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో 16 కళాశాలల నుంచి 170 మంది క్రీడాకారులు పాల్గొనగా విజేతలకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ విజయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● వీఎస్‌యూలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉపకులపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో రాజ్యాంగ అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తే యువతలో ప్రజాచైతన్యం పెరుగుతుందన్నారు. ● వీఎస్‌యూలో బుధవారం నూతన జాతీయ విద్యావిధానంలో కీలక సంస్కరణలైన అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ వ్యవస్థ ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

బహుమతులు అందజేస్తున్న వీఎస్‌యూ వీసీ

కనుల పండువగా అంబలి పూజ

పొదలకూరు రూరల్ న్యూస్‌టుడే : పొదలకూరు రామమందిరం వీధిలో అయ్యప్ప స్వామి అంబలి పూజా కార్యక్రమం బుధవారం రాత్రి కనుల పండువగా జరిగింది. కేరళలోని శబరిమల అయ్యప్ప దేవాలయాన్ని పోలిన నమూనా మండపాలను ఏర్పాటు చేశారు. రంగురంగుల విద్యుత్తు దీపాలతో అలంకరించి అభిషేకాలు, విశేష పూజలు చేశారు. శివసాయి యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో స్వామి మాల ధరించిన వారితో పాటు వందలాది మంది భక్తులు సైతం పాల్గొని తరించారు. అయ్యప్ప నామ స్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది.

పొదలకూరు రామమందిరం వీధిలో

రాజ్యాంగమే రక్షణ కవచం

మనుబోలులో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విడవలూరు మండలం వావిళ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: ప్రజలందరికి రాజ్యాంగమే రక్షణ కవచమని ఎంపీడీవో అమర్ తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చేజర్లలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో పలు కార్యక్రమాలు జరిగాయి. పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్తు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఏఎస్‌పేటలోని ఠాగూర్ పాఠశాలలో, సంగం జడ్పీ ఉన్నత పాఠశాలలో, మర్రిపాడు రెవెన్యూ కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతసాగరం మండలం కామిరెడ్డిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, విడవలూరులోని పీఆర్‌ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, వావిళ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని వక్తలు కొనియాడారు. కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళెంలోఉన్న శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో, బుచ్చిలోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో, గోపాల కృష్ణయ్య స్కూల్‌లో విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. రాపూరు డిగ్రీ కళాశాల, సీవీ కృష్ణయ్య జూనియర్ కళాశాల, ఎంపీడీవో కార్యాలయం, స్థానిక గ్రంథాలయంలో, మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని విద్యార్థులతో ఏర్పాటు చేశారు. వీరంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, కలువాయిలోని ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో, బస్టాండ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు ఈనెల 24న సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు సుధాకర్ అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ వచ్చారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2 గంటలకు మృతి చెందారు. అవివరాలు పూర్తిగా తెలియకపోవడం, అతని వెంట సహాయకులు ఎవరూ లేకపోవడంతో వైద్యశాల అధికారులు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్సైలు జిలానీ, సాయిప్రసాద్ ఆధ్వర్యంలో మృతుడి బంధువుల వివరాల కోసం ఆరా తీస్తున్నారు.

భూ ఆక్రమణలపై ఫిర్యాదు

సైదాపురం, న్యూస్‌టుడే : సైదాపురంలో ముస్లిం స్థలాల ఆక్రమణలు తొలగించాలని కోరుతూ సైదాపురం జామియా కమిటీ సభ్యులు బుధవారం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. గ్రామంలోని పీర్లచావిడి, ఇతర స్థలాలు ఆక్రమణలకు గురయ్యాయని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కమిటీ సభ్యులు చాంద్ ఖాసీం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శం

సైదాపురం, న్యూస్‌టుడే : పౌరులకు రాజ్యాంగం ద్వారా విధులు, హక్కులు, బాధ్యతలు అందిస్తే భావితరాల కోసం ఒక్కో విద్యార్థి ఒక్కో మొక్కను నాటి సంరక్షించడం హర్షణీయమని గిద్దలూరు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు భక్తవత్సలబాబు అన్నారు. మండలంలోని గిద్దలూరు, ఊటుకూరు ఉన్నత పాఠశాలల్లో బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. గిద్దలూరు ఉన్నత పాఠశాలలో ఒక్కో విద్యార్థితో వారిపేరుతో ఒక్కో మొక్కను నాటించి వాటిని సంరక్షించేలా బాధ్యతలు అప్పగించారు.

పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 310 మంది విద్యార్థుల పరీక్ష ఫీజును బ్రాహ్మణపల్లి గ్రామస్థుడు బిజివేముల సురేంద్రనాథ్‌రెడ్డి చెల్లించారు. బుధవారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో తిరుపతయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు ఫీజుకు సంబంధించిన చెక్కులను బూదవాడ సొసైటి ఛైర్మన్ వి.సుబ్బారెడ్డి అందజేశారు.

ఖాళీ ప్లాట్లు.. రోగాలకు ఆవాసాలు

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, విడవలూరు

పొదలకూరు పట్టణ పరిధిలో వినాయక మాన్యం, విఘ్నేశ్వరకాలనీ, శ్రీహరి కాలనీ, సింగయ్యచేను, అగచాట్లపురం శ్రీనివాసలే అవుట్ వంటి ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో ముళ్ల చెట్లు పెరిగిపోయి అడవిని తలపిస్తున్నాయి. యజమానులు వాటిని తొలగించే ప్రక్రియను నిర్వహించడం లేదు. విషసర్పాల సంచారంతో సమీప నివాసాల వారు హడలిపోతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. స్థల యజమానులు అందుబాటులో లేకపోవడంతో చర్యలు తీసుకోలేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ● ఖాళీ స్థలాలు కొన్ని పల్లంగా ఉండడంతో వర్షాలు కురిసినపుడు చెరువులను తలపిస్తున్నాయి. ఆ నీరు పోయే మార్గం లేక రోజుల తరబడి నిల్వ ఉండటంతో దోమలు పెరగడంతో విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నీరు నిల్వ ఉండకుండా మట్టితో చదును చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.

పట్టణం	పొదలకూరు
వార్డులు	18
కుటుంబాలు	15 వేలు
జనాభా	50 వేలకు పైగా
ఖాళీ స్థలాలు	వెయ్యికి పైగా

వినాయకమాన్యంలో ఖాళీ స్థలంలో పెరిగిన ముళ్ల చెట్లు

● ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ కొన్ని చోట్ల ఖాళీ స్థలాల్లో చిల్ల చెట్లు పెరిగిపోయి అధ్వానంగా ఉన్నాయి. యజమానులు వాటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణము నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఆత్మకూరు బ్రాంచ్‌నకు అనుబంధ సంఘం అయిన భీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మర్రిపాడు నందు ఈ క్రింది తెలుపబడిన బకాయిదారులు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకుని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై భీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మర్రిపాడు వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తములు రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీలలో బహిరంగముగా ఆయా ప్రదేశములలో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను ముఖ్య కార్యనిర్వహణాధికారి, భీమవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మర్రిపాడు వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్ వారి కార్యాలయము జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ - బైపాస్ రోడ్డు, ఆత్మకూరు బ్రాంచ్ వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటీషన్ నెంబరు	రావలసిన బాకీ మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు		వేలము వేయబడు తేది మరియు సమయం	వేలము వేయబడు స్థలము
				సర్వే నెం.	విస్తీర్ణం ఎకరాలలో		
1.	శ్రీమతి దేవినేని వెంగమ్మ W/o నాగేశ్వరరావు భీమవరం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా	167/ 2022-23	రూ. 4,30,846/- + వడ్డీ + ఇతర ఖర్చులు	317-3 321 322 269-1C	0.70 0.30 0.16 0.24 1.40	తేది 01.12.2025 ఉ॥ 11-00 గం॥కు	గ్రామ సచివాలయము, భీమవరం గ్రామం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా
				భీమవరం రెవెన్యూ గ్రామం, మర్రిపాడు మండలం			
2.	శ్రీమతి గొర్ల సుబ్బరత్నమ్మ W/o రాగయ్య భీమవరం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా	192/ 2023-24	రూ. 6,46,619 + వడ్డీ + ఇతర ఖర్చులు	229	2.36	తేది 01.12.2025 మ॥ 3-00 గం॥కు	గ్రామ సచివాలయము, భీమవరం గ్రామం మర్రిపాడు మండలం నెల్లూరు జిల్లా
				భీమవరం రెవెన్యూ గ్రామం, మర్రిపాడు మండలం			

సం/- ఎస్. వెంకటక్రిష్ణయ్య, అసిస్టెంట్ మేనేజర్/ సేల్ ఆఫీసర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, బైపాస్ రోడ్డు, ఆత్మకూరు బ్రాంచ్. సెల్ : 99495 35199

(c) eenadu

ఏపీఎంలతో సమన్వయ సమావేశం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లాలోని 37 మండలాల ఏపీఎంలు, బ్యాంకు అధికారులతో బుధవారం సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ రుణాల మంజూరు తదితర అంశాలపై చర్చ జరిగింది. మహిళా రైతు సంఘాలకు రూ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని ఏపీఎంలు కోరారు. స్వయంసహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి సహకరించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ వి.నాగరాజకుమారి, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, అగ్రి లోన్ చీఫ్ మేనేజర్ బి.ఉదయ్, సీనియర్ మేనేజర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

పేదల సొంతింటి కల తీరుస్తాం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): పేదల సొంతింటి కల నెరవేరుస్తామని మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ తాళ్లపాక అనురాధ తెలిపారు. నగరంలోని 54వ డివిజన్‌లో టిడ్కో ఇళ్ల ప్రాంతంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం టిడ్కో ఇళ్లను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వీటిని మంత్రి పొంగూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి టిడ్కో ఇళ్లకు పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: కొత్తూరు (శ్రామికనగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. ఇబ్బందిపడుతున్నాం. – నళిని, స్థానికురాలు

సమాధానం: సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

? బారాషహీద్ దర్గా ఆవరణలో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. వీటితో పర్యాటకులు, భక్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. – రియాజ్, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? వైఎస్సార్‌నగర్‌లో పందులు ఇళ్ల మధ్య తిరుగుతుండడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. – శ్రీనివాసులు, స్థానికుడు

✓ పందులను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ఘనంగా పీడీఎస్‌యూ క్రీడా సంబరాలు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకెళ్లాలని విశ్రాంత ఉపాధ్యాయుడు జాషువా సూచించారు. బుధవారం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో పీడీఎస్‌యూ క్రీడా సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ జాజిరెడ్డి, శ్రీపాద శ్రీహరి విద్యార్థుల సమస్యలపై అలుపెరగక పోరాటాలు చేసి అమరులయ్యారని, వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలన్నారు. వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యాలతో జీవించాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో అతిథి రవీంద్రారెడ్డి, సంఘం జిల్లా కార్యదర్శి షారూక్, నగర అధ్యక్షులు ఆషీర్, కార్యదర్శి ఖాదర్‌మాస్తన్, సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత ఉపాధ్యాయులు జాషువా

మాటల్లోనే నిషేధం సర్వం ప్లాస్టిక్‌మయం

న్యూస్‌టుడే, నెల్లూరు (నగరపాలకసంస్థ)

ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అతిక్రమిస్తే దుకాణాల లైసెన్సు రద్దు చేస్తాం.. ఇవి అధికారులు చెప్పే మాటలు. కానీ నగరంలోని వీధులు, సందులు, కాలువలు, చెత్తలో కుప్పలుతెప్పలుగా కనిపిస్తున్నాయి. దుకాణాల్లో యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. పలు వ్యాపారాల్లో వినియోగిస్తున్నారు.

నగరంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగం రోజురోజుకీ పెరుగుతోంది. అధికారులు దుకాణాలపై దాడుల మాటే విస్మరించారు. దీంతో వ్యాపారులు కవర్లు, ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు విక్రయిస్తున్నారు. చిల్లర దుకాణాలు, కూరగాయలు, పండ్లు, హోటళ్లు, కర్రీ పాయింట్లు ఇలా ప్రతి చోటా వీటిని వినియోగిస్తున్నారు. వాడిన తర్వాత ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. అవి కాలువల్లో పేరుకుపోయి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. ఫలితంగా మురుగునీరు నిలిచిపోతుంది. పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవడంతో దోమలు ఉత్పత్తవుతున్నాయి. ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు.

నిత్యం టన్ను వినియోగం

నగరంలో నిత్యం సగటున వెయ్యి కిలోల వరకు ప్లాస్టిక్ ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు అంచనా. వీటిలో కవర్లు, కప్పులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ఇతర వస్తువులను ఎక్కువగా ఉంటున్నాయి. వేల సంఖ్యలో కిరాణా దుకాణాలు, హోటళ్లు, కూరగాయలు, పండ్లు, మాంసం దుకాణాలు ఉన్నాయి. వీరంతా వినియోగదారులకు నిషేధిత కవర్లలోనే సరకులు ఇస్తున్నారు.

నగరంలోని చెత్తలో ప్లాస్టిక్ కవర్లు

నామమాత్రపు తనిఖీలు: జులై 2022 నుంచి 18 రకాల ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం అమలులో ఉంది. నిబంధనలు ఉల్లంఘిస్తే మొదటిసారి జరిమానా, అనంతరం లైసెన్సు రద్దు చేయాల్సి ఉంటుంది. చిరు వ్యాపారులు, దుకాణదారులైతే రూ.2,500 నుంచి రూ.5 వేల వరకు జరిమానా ఉంటుంది. వినియోగదారుడి చేతిలో ప్లాస్టిక్ సంచి కనిపిస్తే రూ.200 నుంచి రూ.500 వరకు జరిమానా విధించాలి. నగరపాలకసంస్థ అధికారులు నామమాత్రపు తనిఖీలకే పరిమితమవుతున్నారు. జరిమానా విధించడం లేదు. కేసులు నమోదు చేయడం లేదు.

కఠిన చర్యలు– నందన్, కమిషనర్

నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై దృష్టి సారించాం. తనిఖీలు చేసి జరిమానాలు విధిస్తున్నాం. ఇకపై నిరంతరం చేస్తాం. ప్లాస్టిక్ విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

రాజకీయ మనుగడకే విమర్శలు: తెదేపా

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: రాజకీయ మనుగడ కోసమే నగర మేయర్ ప్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ రూరల్ ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నాయకులు ఆరోపించారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మదన్‌కుమార్‌రెడ్డి, సాబీర్‌ఖాన్, శ్రీనివాసులు, నాగమణి మాట్లాడుతూ మేయర్ దంపతులకు రాజకీయ భిక్ష పెట్టిన ఎమ్మెల్యేను ఏకవచనంతో సంబోధిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ఒక్క రూపాయి కూడా పెట్టకుండా ఎన్నికల్లో ప్రవంతిని ఏకగ్రీవంగా గెలిపించారని చెప్పారు.

13 ఏళ్లుగా కోటంరెడ్డికి ఊడిగం చేశాం

- ఏ పరిస్థితులనైనా ఎదుర్కొంటాం
- మేయర్ స్రవంతి దంపతులు

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుల రాజకీయాలు తారస్థాయికి చేరాయని నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ ఆరోపించారు. బుధవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని ఛాంబరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ వారి దాష్టీకాలకు ఎంతమంది బలయ్యారో.. ఎందరు హతమయ్యారో అందరికీ తెలుసన్నారు. పొదుపు మహిళలను హిజ్రాలతో గిరిధర్‌రెడ్డి కొట్టించారన్నారు. తెదేపా నాయకులు తిరుమల నాయుడు, మాతంగి కృష్ణ, ఎంపీడీవో సరళ ఇలా అనేక మంది జీవితాలతో చెలగాటమాడారన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి 13 ఏళ్లు ఊడిగం చేశానన్నారు. పదేళ్లుగా చేస్తున్న అరాచకం ప్రతిఒక్కరికీ తెలుసన్నారు. ఏడాదిన్నరగా మాపై ఎమ్మెల్యే చేస్తున్న రాజకీయాలు పతాక స్థాయికి చేరాయన్నారు. లేఅవుట్లు, బిల్డింగుల డబ్బులు దండుకుందెవరని, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి చేసిన అవినీతి నాపై పెట్టి జైలుకు పంపించారన్నారు. మేయర్ పదవి ఇచ్చారనే కానీ ప్రతిరోజూ హింసే అన్నారు. ప్రాణాలకు తెగించి పోరాడతామన్నారు. ఈ రోజు మాతోనే కోటంరెడ్డి పాలనకు అంతం ప్రారంభమైందన్నారు. మేయర్ కుర్చీ లాక్కోవాలని మూడేళ్లుగా డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ అనేకసార్లు మమ్మల్ని పిలిచి ఒక్క నెల తనకు అవకాశం ఇవ్వాలని, డబ్బులు ఇస్తానని, తన జీవిత కల అని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ ఇంటెలిజెన్స్ రిపోర్టు తెప్పించుకుని కోటంరెడ్డి కీచక పర్వానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంఎస్‌ఎం విద్యార్థులు

విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

నెల్లూరు (క్రీడా విభాగం): కర్నూలులో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్-17 బేస్‌బాల్ బాలబాలికల పోటీలకు నగరంలోని ఏసీ నగర్ ఎంఎస్‌ఎం మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ఒ.ప్రేమ్‌కుమార్, టి.శ్రీనివాసులు, వై.చరణ్‌కుమార్, ఎ.వైష్ణవి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ పి.అజయ్‌కుమార్, పీఈటీ ఎస్కే రేష్మ పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత.. జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో వసుమతి, ఉద్యోగులు

రాజ్యాంగం స్ఫూర్తిగా సేవలు

న్యూస్‌టుడే బృందం, నెల్లూరు: రాజ్యాంగం స్ఫూర్తిగా ప్రజలకు సేవలు చేయాలని డీఎంహెచ్‌వో వి.సుజాత సూచించారు. బుధవారం నగరంలోని తమ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డీపీఎంవో డాక్టర్ సునీల్‌కుమార్, డీఎంవో హుస్సేనమ్మ, డెమో కనకరత్నం తదితరులు పాల్గొన్నారు. మెప్మా కార్యాలయంలో ఐబీ అంకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. అలాగే నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు.

పూలమాల వేస్తున్న ఎస్ఎస్ఏ ఏపీసీ వెంకటసుబ్బయ్య

ప్రతిభ చూపి.. బహుమతి సాధించి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని రోషిణి రత్నం స్కూల్లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వీటిలో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు జరిగాయి. వీటిలో టి.లివ్యజోషిత, డి.వెంకటరుత్విక్, కె.ఈశ్వర్ విజేతలుగా నిలిచారు. వీరికి ఆ పాఠశాల ప్రిన్సిపల్ మణిమాల, ఉపాధ్యాయులు హరిణి, శ్రీదేవి, జరీనాతాజ్ బహుమతులు అందజేశారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో రోషిణి రత్నం స్కూల్ ఉపాధ్యాయినులు

విద్యార్థులకు అభినందనలు

నెల్లూరు(కలెక్టరేట్): రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారని జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రాలు, పతకాలు అందించారు.

In The Court of the 1st Addl. Junior Civil Judge, Nellore.

I.A.No: 404 / 2025
I.A.No: 295 / 2024
O.S.No: 979 / 2019

Tellapati Sailaja .. Petitioner/ 3rd Party

Vs

1. **Upputuru Ramesh** .. 1st Respondent / Plaintiff
2. **Peddinti Nagaraju** (Died) .. 2nd Respondent / Defendant
3. **Peddinti Polamma**
4. **Peddinti Suresh** ..Respondents / Proposed Parties

NOTICE

R3, **Peddinti Polamma,** W/o Late Nagaraju, D.No: 27-1-447, P. Rangareddy Building Near Swamydas School, Gurrala Madugu, Sangam, Nellore City.

R4, **Peddinti Suresh,** S/o Late Nagaraju, D.No.27-1-447, P.Rangareddy Building Near Swamydas School, Gurrala Madugu, Sangam, Nellore City.

పై నెంబరు కేసులో పిటిషనరు మీ మీద పై వారి కోర్టులో Peddinti Nagaraju చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్చమని పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 3-12-2025 న వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.Srikanth, B.Sc., LLB., Advocate, Nellore.

నిలిచిన పనులతో అవస్థలు

నగరంలోని పెన్నా నది పాత చెక్ పోస్టు దగ్గర రెండేళ్ల క్రితం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించారు. ఇందుకు గుంతలు తవ్వి వదిలేశారు. రైల్వే గేటు లేకపోవడంతో ఆత్మకూరు బస్టాండు వద్ద ట్రాఫిక్ ఏర్పడుతుంది. ఈ మార్గంలో రాకపోకలు జరగకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

నగరంలోని గిడ్డంగి వీధి నుంచి రాజేంద్రనగర్ వరకు వాహనాలు ఇష్టానుసారంగా నిలిపేస్తున్నారు. బంగారు నగల తయారీ దుకాణాలు ఎక్కువగా ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రజలు వస్తుంటారు. ఇరుకు వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ద్విచక్రవాహనాలు నిలుపుతున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

నిర్లక్ష్యం తీగలై..

నగరంలో విద్యుత్తు స్తంభాలపై చెట్లు అల్లుకుంటున్నా ఆశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. శ్రీహరినగర్ మెయిన్ రోడ్డులో స్తంభానికి ఇలాగే అల్లుకున్నాయి. పొరబాటున తగిలితే ప్రాణాలు గాలిలో కలిసినట్టే అని స్థానిక ప్రజలు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతి సెంటర్)



ప్రమాదకరంగా బావి

నగరంలోని బీవీనగర్ ఆర్టీవో కార్యాలయం సమీపంలో బావి ప్రమాదకరంగా ఉంది. దీనికి ఏర్పాటుచేసిన రక్షణ గోడ కొంతభాగం కూలిపోయింది. రోడ్డు పక్కనే ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

నెల్లూరు (జడ్పీ): నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో కాశీ విశ్వనాథ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో బుధవారం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా సేగు షణ్ముఖరావు, మహేంద్రకుమార్, కుమార్‌స్వామి, ఈశ్వర్‌ప్రసాద్, మహేష్‌కుమార్, చెంగయ్య, భరత్‌కుమార్, శరత్‌కుమార్, సురేష్, శేఖర్‌బాబు వ్యవహరించారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

సాలవ రమణమ్మ, W/o. S.కృష్ణయ్య, D.No.26-11-603, గంగమ్మ వీధి, శివాలయం, పడారుపల్లి, నెల్లూరు - 524004, SPSR నెల్లూరు జిల్లా, APలో నివసిస్తున్నాను. నా 3 లింక్ డాక్యుమెంట్లు నెం.లు: 2718/1960, 1203/1961, 960/1960 (రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం.5631/2007, SRO, నెల్లూరు) కోసం నేను 28/10/25న నా ఇంటి నుండి నెల్లూరులోని అయ్యప్ప గుడి సెంటర్‌కి జెరాక్స్ కోసం పోతుండగా మార్గమధ్యంలో పోయినవి. ఎవర్కైనా దొరికినచో దయచేసి ఈ క్రింద నెంబర్‌కి తెలియజేయగలరు.

Ph: 75693 84894

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)

O.S.No. 472 of 2023

చెవుల సత్యనారాయణ … వాది

Vs.

1. చెవుల యుగంధర్ మరియు ఇతరులు … ప్రతివాదులు

నోటీసు

To: D10 :- గాధం శోభారాణి, W/o. మునిప్రేమ్‌చంద్, 6-1-341, రేణుక హైయర్స్ ఎదురుగా, పప్పులవీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, A.P. - 524002.

పై తెలిపిన వాది మీ మరియు ఇతరుల మీద పై నెంబరు కేసును పై వారి కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు కేసు మీ నోటీసు నిమిత్తం తే 01-12-2025దికి వాయిదా అయిఉన్నది. కావున ఆరోజు ఉ. 10.30 ని॥లకు మీరు పై వారి కోర్టు ఎదుట స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

యస్. శ్రీనివాసమూర్తి, B.A., B.L., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

కూటమి ప్రభుత్వ హయాంలో శరవేగంగా అభివృద్ధి

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నగర శివారు కొండ్లపూడి ప్రధాన మార్గంలో రూ.45 లక్షలతో సీసీ రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు ఘన నివాళి

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రగడ కోటయ్య ఎంతో కృషి చేశారని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవారపు బాలాజీ అన్నారు. కోటయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం నెల్లూరులో ఆయన చిత్రపటానికి చేనేత నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు రామసుబ్బయ్య, సోమగోపాల్, కోటేశ్వరరావు, పురంధర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చేనేత నాయకులు

క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

నెల్లూరు (మార్కెట్ సెంటర్): క్రిస్మస్ నెల ప్రారంభం సందర్భంగా నగరంలోని ప్రగతినగర్ ఏసుక్రీస్తు విగ్రహం వద్ద బుధవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మధుసూదనరావు, మోహన్‌కుమార్, ప్రశాంత్‌కుమార్, బాలసుధాకర్ పాల్గొన్నారు.



ఎం.I సినిమాస్.: స్క్రీన్. 2 ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు), స్క్రీన్ .3 రాజు వెడ్స్ రాంబాబు (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్ 1. రాజు వెడ్స్ రాంబాయి (తెలుగు) స్క్రీన్ 2.. ప్రేమంటే (తెలుగు), దిగర్ల్ ఫ్రెండ్ (తెలుగు) స్క్రీన్ 3. 12ఏ రైల్వే కాలనీ, మస్తీ 4 (హిందీ) శిశు 2 (తెలుగు) స్క్రీన్.5.. ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1. ప్రేమంటే (తెలుగు), ది గర్ల్ ఫ్రెండ్ (తెలుగు) దిఫేస్ ఆఫ్ ది ఫేసులెస్ (తెలుగు) స్క్రీన్..2.. ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు) స్క్రీన్..3.. రాజు వెడ్స్ రాంబాబు (తెలుగు)

గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతుల నిరసన

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రైతులు పండించిన అన్ని రకాల పంటలకు సరైన మద్దతు ధర నిర్ణయించి చట్టబద్ధత కల్పించాలని, కార్మికుల హక్కులు కాలరాసేలా తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని రైతు సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులు చిరసాని కోటిరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాంధీబొమ్మ కూడలి నుంచి వీఆర్సీ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ బహుళ జాతి కంపెనీలకు అనుకూలంగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి పది గంటలను అమలులోకి తెచ్చి కార్మిక ద్రోహిగా మారారన్నారు. పంటలకు గిట్టుబాటు ధర దక్కడం లేదన్నారు. టమాటా, ఉల్లి, పసుపు, మిర్చి, అరటి రైతులు గిట్టుబాటు ధర లేక రోడ్లపై పారబోసి నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రమణయ్య, అజయ్‌కుమార్, మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, పి.యానాదయ్య, సీఎస్ సాగర్, షాన్‌వాజ్ తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చేనేత నాయకులు

పనిని ప్రేమిస్తే ఆనందకర జీవితం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మనం చేస్తున్న ఉద్యోగం చిన్నదా.. పెద్దదా కాదని చేసే పనిని ప్రేమిస్తే ఆనందంగా జీవించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ చిరంజీవి తెలిపారు. బుధవారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ పర్యవేక్షణలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. విధుల్లో తీసుకోవాల్సిన మెలకువలు, ఒత్తిడిని జయించే మార్గాలను వివరించారు. కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేయాలన్నారు. చదివిన చదువుకు తగిన ఉద్యోగం రాలేదని ఎవరూ నిరుత్సాహం చెందవద్దన్నారు. తమలోని సామర్థ్యాలు గుర్తెరిగి వాటికి అనుగుణంగా అడుగులు వేయాలని సూచించారు. డాక్టర్ చిరంజీవి రచించిన 'బాస్ ఇంగ్లిష్' పేరుతో రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, వాసు, పీ4 బృందం సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

బాస్ ఇంగ్లిష్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ చిరంజీవి, కమిషనర్ నందన్

నిర్వహణ పనులతో పలు రైళ్ల రద్దు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమహేంద్రవరం, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● 17249/17250 రేణిగుంట- కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో) ● 17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో) ● 22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో)

In the Court of the I Addl. Senior Civil Judge, Nellore.

E.P.No. 30 / 2019
O.S.No. 206 / 2015

M.Thirupal Reddy ..D.H.R

Vs

Pillella Sridhar @ Pillella Sridhar Kumar ..J.D.R

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే: 12-12-2025దిన ఉదయం 10-30** గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

Nellore District Registration, Nellore Sub-Registry- Nellore Bit-II, Narayanarao pet, Ward No.12, House No. 12-423, admeasuring an extent of 96.88 Sq.Yards of Site, in it 2016 sq.ft of roofed building therein (Ground, 1st and 2nd floor) each 672 sq. ft. - in the above said total, an extent of 48.44 sq. yards of site, in it an extent of 1008 sq. ft. of roofed building there in, bounded by: **East:** Road, **South:** Kandakam Kaluva, **West:** Remaining extent of this house, and **North:** House of Padavala Krishna Murthy.

Within the above said boundaries an extent of 48.44 undivided share of the J.Dr as per orders of Hon'ble High Court of A.P., at Amaravathi in CRP. No. 2275/2024, dated 22.10.2024 with all easement rights.

D.Hr Value Rs. 10,00,000/-
Amin Value Rs. 16,50,000/-
Market Value Rs. 19,48,380/-

షేక్ మహబూబ్ బాషా, B.Com., B.L., డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

కూరగాయల విక్రయం.. వ్యాపారుల ఇష్టారాజ్యం

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. ఈ మార్కెట్‌కు జిల్లా వ్యాప్తంగా చిల్లర దుకాణదారులతో పాటు వినియోగదారులు ప్రతిరోజూ వేలాదిగా వస్తుంటారు. నిత్యం రద్దీగా ఉంటుంది. కానీ వ్యాపారులు తమకు కేటాయించిన దుకాణాలను వదిలి వినియోగదారుల నడిచే ప్రాంతంలో విక్రయాలు సాగిస్తున్నారు. నడిచేందుకు కూడా వీల్లేకుండా ట్రేలు, బుట్టలు అడ్డంగా పెడుతున్నారు. దారిలో అడ్డంగా పెట్టి వ్యాపారాలు చేస్తున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక తూకంలో దగా చేస్తున్నారు. తక్కువగా ఉందని అడిగితే వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు.

అవస్థలు పడుతున్న వినియోగదారులు

ప్రశ్నిస్తే గొడవలే..: మార్కెట్‌లో మహిళలు, పురుషులు ఒకరికొకరు తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులను ఎవరైనా ప్రశ్నిస్తే గొడవలకు దిగుతున్నారు. గతంలో పని చేసిన సంయుక్త కలెక్టర్లు, మార్కెటింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండేది. దీంతో తమకు కేటాయించిన దుకాణాల్లోనే వ్యాపారాలు చేసేవారు. కుళ్లిన కూరగాయలు, వ్యర్థాలను కూడా వినియోగదారులు నడిచే ప్రాంతంలోనే పడేస్తున్నారు. గతంలో ద్విచక్రవాహనాలను మార్కెట్ బయట పార్కింగ్ చేసేవారు. ప్రస్తుతం పట్టించుకునే వారు లేకపోవడంతో లోపలే పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్‌పై దృష్టి సారించాలని వినియోగదారులు కోరుతున్నారు.

మావోయిస్టులను కోర్టులో ప్రవేశపెట్టాలి

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : పోలీసు కస్టడీలో ఉన్న మావోయిస్టులను వెంటనే కోర్టులో హాజరుపరచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసే ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని కోరారు. దీనిపేరుతో మోదీ, అమిత్‌షా 2024 నుంచి నరమేధం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు 700 మంది ఆదివాసీలు, మావోయిస్టులను హత్య చేయించారని తెలిపారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేయించాలని కోరారు. సమావేశంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సాగర్, ప్రజాసంఘాల నాయకులు అబ్బాయిరెడ్డి, ఎల్లంకి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, గోగుల శ్రీనివాసులు, కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్, జి.నాగేశ్వరరావు, రామరాజు, లీలామోహన్, రాంబాబు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్

(c) eenadu

పడితే చేపలు.. పట్టు తప్పితే ప్రమాదాలు!

పుట్టపర్తిలోని చిత్రావతి నది నీటితో కళకళలాడుతోంది. పట్టణం సమీపాన నీటిని నిల్వ ఉంచడానికి మధ్యలో భారీ చెక్‌డ్యాం నిర్మించారు. ప్రవాహం ఎక్కువగా ఉండటంతో చెక్‌డ్యాం గోడ పక్క నుంచి నీరు వస్తోంది. ఈక్రమంలో కొంత మంది యువకులు అందులో దిగి చేపలు పట్టడానికి ప్రయత్నించారు. గోడ మధ్యలో కొన్ని చోట్ల ఇనుప చువ్వలు బయటకి వచ్చాయి. చువ్వలను ఆధారంగా చేసుకుని ప్రమాదకర స్థితిలో దిగి వల విసిరారు. ఏమాత్రం పట్టు తప్పిందో గల్లంతు అవ్వాల్సిందే. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చాలా మంది యువత ఇలాగే చేస్తున్నారు. అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - ఈనాడు, అనంతపురం

అచలేశ్వరుడికి ప్రత్యేక పూజలు

హిందూపురంలోని అచలేశ్వర స్వామి కుంభాభిషేక మహోత్సవంలో

భాగంగా బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అచలేశ్వరుడిని దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

మొక్కజొన్న.. కొనుగోళ్లు ఎప్పుడన్నా?

- ఏర్పాటు కాని సర్కారు కేంద్రాలు
- సిండికేట్‌గా వ్యాపారులు... నష్టపోతున్న రైతులు

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, బొమ్మనహాళ్, కదిరి: ఉమ్మడి అనంత జిల్లాలో మొక్కజొన్న సాగుచేసిన రైతులకు మద్దతు ధర అందని ద్రాక్షగా మారుతోంది. ఖరీఫ్‌లో సాగు చేసిన పంట చేతికొస్తుండగా ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ప్రకటించింది. కోతలు మొదలైనప్పుడు మద్దతు ధరతో కొనుగోలు చేసిన వ్యాపారులు.. సర్కారు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. సిండికేట్‌గా మారి ధరను అమాంతం తగ్గించేశారు. రూ.1800, రూ.1600కే కొంటామని తెగేసి చెబుతున్నారు. బళ్లారిలోని మార్కెట్‌కు తీసుకెళ్లాలంటే రవాణా ఖర్చు భరించలేక పొలాల్లోనే వచ్చినకాడికి విక్రయిస్తున్న రైతులు నష్టపోతున్నారు.

ఇరు జిల్లాల్లో సాగు (ఎకరాల్లో) ఇలా..

అనంతపురం జిల్లా	1.22 లక్షలు
శ్రీసత్యసాయి:	75 లక్షలు
మొత్తం దిగుబడి అంచనా	5 లక్షల టన్నులు

పెట్టుబడీ దక్కక..

ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి అవుతుండగా.. ప్రస్తుత ధరలతో గిట్టుబాటు కావడం లేదని పంటను కల్లాల్లోనే ఉంచేస్తున్నారు. రోజూ ఎండబెట్టడం మళ్లీ సంచులకు నింపుతూ వ్యయప్రయాసలకు లోనవుతున్నారు. ఈనెలలో కురిసిన అకాల వర్షాలకు పంట తడిసిపోయి మొలకలు వచ్చి కొందరు రైతులు నష్టపోయారు.

అధికారులు ఏమంటున్నారంటే..

అనంతపురం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు పిన్నేశ్వరి, శ్రీసత్యసాయి జిల్లా మేనేజరు గీతను వివరణ కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని... అనుమతులు రాగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రభుత్వం స్పందిస్తే..

నాలుగేళ్లుగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు చెప్పిందే ధర అన్న పరిస్థితి నెలకొంది. తగ్గించడం వల్ల క్వింటాలు రూ.600 నుంచి రూ.800 వరకు నష్టపోతున్నట్లు వాపోతున్నారు. ఇప్పటివరకు రైతులు 1.5 లక్షల టన్నుల మేరకు విక్రయించినట్లు తెలుస్తోంది.

✦ అన్నదాలను ఆదుకునేలా ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి లేఖ రాసినట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.

నెల రోజుల్లో రూ.700 తగ్గించారు

- సూరి, కుసుమవారిపల్లి, ఓబుళదేవరచెరువు

మా గ్రామంలో రూ.1.60 లక్షల పెట్టుబడితో 4.5 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. నెల రోజుల కిందట రూ.2300 ధరతో కొనుగోలు చేసిన వ్యాపారులు ఇప్పుడు రూ.1600 చెబుతున్నారు. రెండు వారాల కిందట క్వింటాలు రూ.1800తో విక్రయించాను. అంతలోనే వ్యాపారులు రూ.200 తగ్గించారు. పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి నెలకొంది.

భైరవా.. షికారుకు పద!

ప్రేమానురాగాలు కొరవడుతున్న ప్రస్తుత సమాజంలో ఓ శునకం జాతి వైరం మరిచింది. వానరంతో స్నేహం చేసింది. తన నేస్తాన్ని వీపుపై కూర్చొబెట్టుకొని ఎంచక్కా ఊరంతా తిరుగుతోంది. ఓబుళదేవరచెరువు మండలం గౌరాపురంలో శునకం, వానరం నిత్యం కలిసిమెలిసి సంచరిస్తుండటంతో స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఓబుళదేవరచెరువు

జిల్లా గిరిజన సంక్షేమాధికారిపై వేటు

గోరంట్ల, న్యూస్‌టుడే : గోరంట్లలోని గిరిజన గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి మోహన్‌రామ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. తొలుత విషయాన్ని సదరు అధికారి ఉన్నతాధికారులకు చేరవేయడంలో విఫలం కావడంతో చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సునీల్, వైద్యాధికారులు శ్రుతి, వాసు, పెనుకొండ డివిజన్ ఉప విద్యాధికారి జాన్‌రెడ్డెప్పలు వేర్వేరు సమయాల్లో గురుకుల పాఠశాలకు వచ్చారు. విద్యార్థులకు జ్వరం, వాంతులు, విరేచనాలు కావడానికి కారణాలపై ఆరా తీశారు. బాధితులతో పాటు, సిబ్బందిని వేర్వేరుగా విచారించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. దీనికి తోడు గురుకులంలో రెగ్యులర్ ప్రిన్సిపల్, వార్డెన్ లేకపోవడంతో పాటు సిబ్బంది మధ్య విబేధాలున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో ఆ విషయాలు ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడంతోనే జిల్లా గిరిజన సంక్షేమాధికారిపై వేటు పడింది.

చెత్తకొండ తరగదేంటప్పా!

ఈనాడు, పుట్టపర్తి: పురపాలికల్లో అత్యధికంగా వేధించే సమస్య చెత్త. డంపింగ్ యార్డుల్లో పేరుకుపోవడం, చుట్టూ జనావాసాలు ఏర్పడటంతో దుర్వాసన, అపరిశుభ్రతతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. సమస్యకు పరిష్కారం చూపేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో చెత్త నిల్వలను శుభ్రం చేయించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం టెండర్లు పిలిచింది. శ్రీసత్యసాయి జిల్లాలోని హిందూపురంతోపాటు కదిరి, పుట్టపర్తి, మడకశిర, ధర్మవరం, పెనుకొండ మున్సిపాలిటీల్లోని చెత్త నిల్వలను శుభ్రం చేసే టెండరును గుంటూరుకు చెందిన గుత్తేదారు సంస్థ దక్కించుకుంది. శుద్ధి చేసి మట్టి, ఎరువు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేయడానికి టన్నుకు రూ.856 ఇచ్చేలా ఒప్పందం కుదిరింది. ఏప్రిల్‌లో పనులు ప్రారంభం కాగా.. ఈ ఏడాది అక్టోబరు 2 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది.

హిందూపురం డంపింగ్‌యార్డులో ఇలా..

కాసులు ఖర్చవుతున్నా..

వాస్తవానికి 2023లో అప్పటి వైకాపా హయాంలో పనులు చేపట్టగా.. ఇదే అదనుగా కొందరు పనులు చేయకనే బిల్లులు చేసుకున్నారు. ఫిర్యాదులు వెళ్లడంతో విజిలెన్స్ విచారణ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం రావడంతో పనులు చేపట్టారు. అన్నిచోట్ల పనులు పూర్తికాగా.. హిందూపురంలో కొనసాగుతూనే ఉన్నాయి. ఇక్కడ మొదట డ్రోన్ కెమెరా ద్వారా సర్వే చేసి 49 వేల టన్నులు ఉన్నట్లు నిర్ణయించారు. జులైలో పనులు చేపట్టి అక్టోబరు2 నాటికి 49 వేల టన్నుల మేరకు శుద్ధి చేశారు. నిల్వలు ఇంకా మిగిలే ఉండటంతో మరో 12 వేల టన్నులను కంపోస్టు చేశారు. ఇందుకోసం రూ.5.22 కోట్లు ఖర్చవుతుంది. అయినా నిల్వలుంటున్నాయి. దీంతో మరో 20 వేల టన్నులకు ప్రతిపాదనలు పెంచి కొనసాగిస్తున్నారు. పూర్తయితే సదరు గుత్తేదారు సంస్థకు ప్రభుత్వం రూ.6.93 కోట్లు చెల్లించుకోవాల్సి ఉంటుంది. 20 వేల టన్నులు కరిగించినా.. 60 టన్నులకు పైగా పాతచెత్త మిగిలే ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిల్వను అంచనా వేయడంలో అధికారులు విఫలమవుతున్నట్లు స్పష్టమవుతోంది. దీంతో కరుగుతోంది చెత్తా? లేక నిధులా.. అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

★ ఈ విషయంపై ప్రజారోగ్య విభాగం అధికారులను వివరణ కోరగా.. స్వచ్ఛాంధ్ర కార్పొరేషనే టెండర్లు పిలిచిందని, పనులను మున్సిపాలిటీకి అప్పగించింది. ఆ తర్వాత తమకు అప్పగించారు. ఇప్పటి వరకు పురం పనులకు ఒక్క రూపాయి బిల్లు చేయలేదు. జీపీఎస్ విధానంలో లెక్కించి తగిన ఆధారాలు ఇస్తేనే బిల్లులు ఇస్తామని చెబుతున్నారు.

కూలిన హెచ్చెల్సీ వంతెన గోడ

తప్పిన పెనుప్రమాదం

కణేకల్లు చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువు, హెచ్చెల్సీ అవుట్ ఫాల్ రెగ్యులేటర్ వంతెన గోడ బుధవారం కూలిపోయింది. అప్రమత్తమైన హెచ్చెల్సీ అధికారులు వాహనాల రాకపోకలు నిలుపుదల చేయించడంతో పెనుప్రమాదం తప్పింది. దీంతో కణేకల్లు నుంచి గంగలాపురం, రచ్చుమర్రి గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. రెండేళ్ల కిందటే చెరువు అవుట్ ఫాల్ రెగ్యులేటర్ వంతెన సగభాగం కూలడంతో తెదేపా నాయకులు సొంత డబ్బుతో పిల్లర్ గోడ నిర్మించి... పైకప్పు వేయించి తాత్కాలికంగా రాకపోకలకు మార్గం సుగమం చేయించారు. జనవరిలో నీటి విడుదల నిలిపివేశాక వంతెన పనులు పూర్తి చేస్తామని బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన హెచ్చెల్సీ ఈఈ పార్థసారథి, డీఈ దివాకరరెడ్డి, తహసీల్దారు బ్రహ్మయ్య, జేఈ నరేంద్ర మారుతి పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, కణేకల్లు

పాపంపేట భూవివాద బాధ్యులపై చర్యలకు సిఫార్సు

ఈనాడు, అనంతపురం: పాపంపేట భూవివాదంలో నిబంధనలు విరుద్ధంగా తప్పుడు సర్వే నివేదికలు సమర్పించిన సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డుల డిప్యూటీ డైరెక్టర్ హరికృష్ణ ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. గతంలో మండల సర్వేయర్‌గా పనిచేసిన వి.ప్రతాప్‌రెడ్డి, ప్రస్తుత సర్వేయర్ బి.రఘునాథ్‌పై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబరు 10న 'ఈనాడు'లో ప్రచురితమైన 'పాపంపేట మాదే, వందల ఎకరాలు మావే' కథనానికి అధికారులు స్పందించి సర్వేయర్ల తీరుపై విచారణ జరిపారు. వారు ఇచ్చిన నివేదికలు నిబంధనలకు విరుద్ధమని తేలడంతో చర్యలకు ఉపక్రమించారు.

సాఫ్ట్‌గా అదరగొడుతున్నాడు

అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన అరోన్

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: సాఫ్ట్ టెన్నిస్ క్రీడలో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు కొల్లగొడుతూ అంతర్జాతీయ స్థాయికి వేగంగా ఎదుగుతున్న గుంతకల్లు పట్టణ కుర్రాడు అరోన్ రొనాల్డిన్యో గురించి తెలుసుకుందాం రండి...

తల్లిదండ్రులు: మేరీజ్యోతి (ప్రైవేట్ స్కూల్ టీచర్), శేఖర్ (విద్యుత్తు లైన్‌మెన్)

విద్య: శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో బీసీఏ మొదటి సంవత్సరం

క్రీడా నేపథ్యం: నాన్న లాన్ టెన్నిస్ క్రీడాకారుడు. ఆయనే తొలి గురువు

టెన్నిస్ నుంచి సాఫ్ట్ టెన్నిస్: ఆరో తరగతి నుంచి మొదలైన లాన్ టెన్నిస్ ప్రయాణం 2021లో సాఫ్ట్ టెన్నిస్‌కు మారింది.

ఘనత

2024 జనవరిలో రాయపూర్‌లో 67వ ఎస్‌జీఎఫ్ పోటీల్లో 17 ఏళ్లకే అండర్-19 విభాగంలో స్వర్ణ పతకం.

సాధించిన పతకాలు: జాతీయ స్థాయిలో 2, రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.

● 2025 జూన్‌లో హరియాణలో జరిగిన 20వ జూనియర్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం, నవంబరులో జమ్ము కశ్మీర్‌లో జరిగిన సీనియర్స్ విభాగంలో రాణింపు. సెప్టెంబరులో విజయవాడలో జరిగిన ఏపీ సీనియర్స్ (సింగిల్స్) అంతర జిల్లాల ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.

అంతర్జాతీయ మ్యాచ్‌లు: 2024లో చైనాలో జరిగిన 4వ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్, కొరియా టోర్నీ, 2025 మార్చిలో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్, జూన్‌లో పోలాండ్‌లో జరిగిన మ్యాచ్‌ల్లో ప్రతిభ. ప్రతి అంతర్జాతీయ పోటీల్లో మూడు మ్యాచ్‌లు గెలిచి క్వార్టర్ ఫైనల్ వరకు వెళ్లాడు. ఆంధ్రా సాఫ్ట్ టెన్నిస్ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్, అనంతపురం జిల్లా సెక్రటరీ మేరీజ్యోతి తదితరులు విద్యార్థిని ప్రోత్సహించారు .

ప్రస్తుత లక్ష్యం

2026లో జరిగే సీనియర్స్ ఆసియా గేమ్స్‌లో బంగారు పతకం.

ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు

బొమ్మనహాళ్: మూడు రోజులుగా రాత్రింబవళ్లు ఉప్పరహాళ్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జేసీబీ, హిటాచీలతో అక్రమంగా తవ్వుతూ.. మట్టి తరలిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఓ ప్రైవేటు లేఅవుట్ యజమాని నిత్యం వందలాది టిప్పర్లతో తరలిస్తున్నాడు. ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని కొల్లగొడుతున్నా అడిగేనాథుడే లేడు. ఈ విషయంపై తహసీల్దార్ మునివేలు, ఎస్సై నబిరసూల్ మాట్లాడుతూ తవ్వకాలను అడ్డుకున్నామన్నారు.



యుగాల వివరం.. రాతిలో పదిలం

మామూలు రాయి కాదిది.. త్రేతాయుగం, ద్వాపర యుగాలను కలిపిన రాయి మరి. అర్థం కాలేదు కదూ.. త్రేతాయుగం నాటి ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు, ద్వాపర యుగంలో శ్రీకృష్ణ పరమాత్మ చిత్రాలను ఇముడ్చుకున్న రాయి ఇది. విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు రెండో రాజధానిగా, వేసవి విడిదిగా పరిపాలన సాగించిన టెంపుల్‌సిటీ పెనుకొండలో అనేక చారిత్రక ఆనవాళ్లు చెక్కుచెదరకుండా ఉన్నాయి. పెనుకొండ నుంచి కొండాపురం వెళ్లేదారి పక్కనే ఉన్న గుట్టమీద పెద్ద బండరాయిపై వందల సంవత్సరాల క్రితం చెక్కిన చిత్రాలు ఉన్నాయి. ప్రస్తుతం గుట్టమీద హనుమంతరాయుడిగా ప్రజలు కొలుస్తున్నారు. గత 12 సంవత్సరాల క్రితం నుంచి ఇక్కడ ప్రజలు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారు. రెండేళ్ల క్రితం దాతల సహకారంతో గుట్టమీదికి వెళ్లేందుకు మెట్ల మార్గం నిర్మించారు. - న్యూస్‌టుడే, పెనుకొండ

కళాశాల ప్రాంగణం.. అన్యాక్రాంతం

ఉరవకొండలో ఇదీ పరిస్థితి

న్యూస్‌టుడే, ఉరవకొండ: జాతీయ రహదారి ఆనుకుని 12 ఎకరాల విస్తీర్ణంలోని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం ఉంది. అందులోని ఖాళీ స్థలం క్రమంగా అన్యాక్రాంతం అవుతోంది. ఇప్పటికే నాలుగు ఎకరాల్లో నిర్మాణాలు వెలిశాయి. మిగతా ప్రాంగణం ఖాళీగా ఉంది. కళాశాల ముందు భాగంలో కొంతవరకు ప్రహరీ ఉండగా.. మూడు వైపులా లేకపోవడం గమనార్హం. గతంలోనే సుమారు ఎకరా స్థలం కబ్జాకు గురైంది. కళాశాల వెనుక భాగంలో పలు కాలనీలు క్రమంగా అభివృద్ధి చెందుతుండటంతో ఈ ప్రాంతంలోని స్థలాలకు గిరాకీ పెరిగింది. ఎకరా కనీసం రూ.2 కోట్లు పలుకుతోంది. ప్రస్తుతం విద్యాలయం స్థలంలో ఆక్రమణలు పోను 8 ఎకరాలు మిగిలాయి. ప్రహరీ లేకపోవడంతో ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలాల అంచున మరికొందరు కబ్జాపర్వానికి తెర లేపారు. మరో వైపు కళాశాల ఎదుటి భాగంలో ఇప్పటికే పలువురు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. వాటివల్ల కూడా విద్యాలయం నిర్వహణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

రక్షణ ఏదీ?

సదరు కళాశాలకు గతంలోని తెదేపా ప్రభుత్వం భూమిని సమకూర్చింది. ప్రస్తుతం దీనిని పరిరక్షించుకోకపోతే భవిష్యత్తు అవసరాలకు కష్టంగా మారుతుంది. ఉన్నత విద్యామండలి అధికార యంత్రాంగం స్పందించి... స్థలానికి కొలతలు వేయించి ప్రహరీని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో రెండు దశాబ్దాలకుపైగా నిర్లక్ష్యం కొనసాగుతోంది. పరిస్థితి ఇలాగే ఉంటే రూ.కోట్లు విలువైన స్థలానికి రక్షణ ఉండదు. తక్షణం ప్రాంగణంలోని కంప చెట్లను తొలగించి హద్దులు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తే మేలు. ఈ విషయంపై ప్రిన్సిపల్ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రహరీ నిర్మాణానికి నిధుల మంజూరు కోరుతూ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదల చేస్తే ప్రహరీ నిర్మించి.. రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలంలో నిర్మాణాలు

రాజ్యాంగం పరిరక్షణ అందరి బాధ్యత

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం మన ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలను నిర్దేశించడమే కాకుండా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ తదితరాలను కాపాడే మహత్తర పత్రమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధ్యక్షతన రాజ్యాంగ స్వీకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు, దాని రూపకల్పనకు దారితీసిన పరిస్థితులు, అందులోని అంశాలపై హాజరైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు నిబద్ధతతో పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ ధ్రువపత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ దేవరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

నిర్వహణ భారం.. నిధులు జాప్యం!

■ శ్రీసత్యసాయి తాగునీటి పథకంలో రూ.21 కోట్ల బకాయిలు

ఈనాడు, అనంతపురం: గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన శ్రీసత్యసాయి తాగునీటి పథకాన్ని కూటమి సర్కారు గాడిలో పెడుతోంది. గతంతో పోలిస్తే నిర్వహణ మెరుగుపడినప్పటికీ నిధుల విడుదల మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. గతేడాది సెప్టెంబరులో విడుదల చేసిన రూ.30 కోట్లతో జీతాలు చెల్లింపు, కొత్త మోటార్ల ఏర్పాటు, అత్యవసర మరమ్మతులు చేపట్టడంతో ఉమ్మడి అనంత జిల్లాలోని దాదాపు అన్ని గ్రామాలకు నీరు సరఫరా అవుతోంది. పీఏబీఆర్ పంపుహౌసులో రెండు కొత్త మోటార్లు పెట్టడంతో చివరి గ్రామాలకు నీరు అందుతోంది. బకాయిలు కొండలా పేరుకుపోతుండటంతో నిర్వహణ భారంగా మారుతోంది.

పథకం తీరు..

నీరు సరఫరా అయ్యే గ్రామాలు: 590
మున్సిపాలిటీలు: 3
వేతన బకాయిలు: రూ.12 కోట్లు

★ పథకానికి ఈ ఏడాది రూ.13 కోట్లు కేటాయించారు. నాలుగు విడతలుగా ఇచ్చేందుకు నిర్ణయించారు. ఇప్పటివరకు రూ.7 కోట్లు మాత్రమే ప్రభుత్వం చెల్లించింది. ప్రతి నెలా కార్మికుల జీతాలకే రూ.2.5 కోట్లు ఇవ్వాల్సి ఉంది. గుత్తేదారు సంస్థ నుంచి కార్మికులకు నెల నెలా జీతాలు అందిస్తుండటంతో సమస్య తలెత్తలేదు. ప్రభుత్వం మాత్రం గుత్తేదారుకు జూన్ వరకు మాత్రమే బిల్లులు చెల్లించింది. ఇంకా రూ.12 కోట్ల మేర వేతనాలకే ఇవ్వాల్సి ఉంది.

మరమ్మతులకు కష్టమే..

పైపులైన్ లీకేజీ, మోటార్లు కాలిపోవడం, ఇతర మరమ్మతులకు నెలల తరబడి బిల్లులు చెల్లించడం లేదు. ఇప్పటి వరకు మరమ్మతుల పెండింగ్ బిల్లులే రూ.9 కోట్లు ఉన్నాయి. దీంతో ఎక్కడైనా పథకానికి సంబంధించి మరమ్మతులకు గురైతే ఎవరూ ముందుకు రావడం లేదని అధికారులు వాపోతున్నారు. ప్రతిసారీ బతిమాలుకుని చేయించుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. నిధులు ఇంకా ఆలస్యమైతే పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నిర్వహణ బాధ్యతలు చూసుకున్న ఎల్అండ్‌టీకి రూ.32 కోట్లు చెల్లించాల్సి ఉంది.

ప్రతిపాదనలు పంపించాం

- రామారావు, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల నేపథ్యంలో అన్ని గ్రామాలకు తాగునీరు అందించాం. బకాయిలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. మరమ్మతులు, గుత్తేదారుకు కలిపి రూ.21 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈమేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.



(c) eenadu

అరటి రైతులను ఆదుకుంటాం

కలెక్టర్ భరోసా

రైతులు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నార్పల, న్యూస్‌టుడే: మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్న అరటి రైతులను ఆదుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆనంద్.. రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఆయన గడ్డంనాగేపల్లి గ్రామంలో సాగు చేసిన అరటి తోటలను ఉద్యానశాఖ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించారు. మహారాష్ట్రలో అరటి సాగు పెరగడం, విదేశాలకు సైతం అక్కడి నుంచే ఎగుమతులు జరుగుతుండటంతో జిల్లాలోని పంటకు డిమాండ్ తగ్గింది. దీంతో వ్యాపారులు ఎవ్వరూ ముందుకు రావడం లేదని ఉద్యాన అధికారులు, రైతులు ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు.. కుటుంబ పరిస్థితులు, కష్టనష్టాలు తెలుసుకున్నారు. అరటి రైతుల కష్టాలపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపి.. తప్పక ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ పీడీ ధనుంజయ, హెచ్ఓ నెట్టికంటయ్య పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం శాస్త్రోక్తంగా సాగింది. విశేష పూజా కార్యక్రమాల సందర్భంగా పెద్దఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అనంతపురం నగర వీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కేరళ వాయిద్యాలు, కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి.

స్వర్ణ కవచ అలంకరణలో...

రథంపై ఊరేగుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

ఈ-స్టాంప్ అక్రమాల కేసుల్లో నివేదిక ఇవ్వండి

కల్యాణదుర్గం పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో ఈ-స్టాంప్ విక్రయాల్లో జరిగిన అక్రమాలపై నమోదైన కేసుల దర్యాప్తులో పురోగతిని తెలియజేస్తూ నివేదిక ఇవ్వాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రతివాదులుగా ఉన్న కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈమేరకు ఉత్తర్వులిచ్చింది. కల్యాణదుర్గంలో ఈ-స్టాంప్ విక్రయంలో భారీ కుంభకోణం జరిగిందని, సీబీఐతో దర్యాప్తు చేసేలా ఆదేశాలు జారీచేయాలని అనంతపురం వైకాపా మాజీ ఎంపీ తలారి రంగయ్య హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. బుధవారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కల్యాణదుర్గంలో ఈస్టాంప్ కేంద్రంలో ప్రస్తుత ఎమ్మెల్యే సురేంద్రబాబు తక్కువ విలువ చేసే స్టాంపులను కొని, ఎక్కువ విలువ ఉన్నవిగా మార్పు చేసి బెంగళూరులో ఉన్న ఎస్ఆర్‌సీ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున కోట్ల రూపాయల లావాదేవీలు చేశారన్నారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే సూత్రధారి అన్నారు. ఆయన పాత్ర బయటపడకుండా ఉండేదుకు ఆయనే పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు.

జాగ్రత్తలు పాటిస్తే చలికాలంలో ఆరోగ్యం మీ చేతుల్లోనే!

'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: చలికాలంలో జాగ్రత్తలను పాటిస్తే అనారోగ్య సమస్యలు దరిచేరకుండా నివారించవచ్చునని ప్రభుత్వ సర్వజన వైద్యశాల పల్మనాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఈనాడు-మీతోడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి ఎంతోమంది ఫోన్ చేశారు. సమస్యలకు ఆయన పరిష్కారాలను వివరించారు.

డాక్టర్ సతీష్‌కుమార్

? క్షయ వ్యాధిని ఎలా నివారించవచ్చు. - **సురేష్, రాప్తాడు, అనిల్‌కుమార్‌రెడ్డి, మార్పల్లి**

✓ రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్నవారికి, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు ఎదుర్కొంటున్న వారికి క్షయ త్వరగా వస్తుంది. వైద్యులు సూచించిన మందులు వాడితే నివారించొచ్చు.

? లక్షణాలు ఎలా తెలుసుకోవచ్చు? - **ప్రతాప్, కనగానపల్లి, రామకృష్ణ, కళ్యాణదుర్గం**

✓ రెండు వారాల కంటే దగ్గు తగ్గకపోతే, గళ్లపడినా.. సాయంత్రం పూట జ్వరం రావడం, దగ్గినపుడు రక్తం వచ్చినా అనుమానించాల్సిందే. గళ్ల పరీక్ష ఆధారంగా నిర్ధారణ జరుగుతుంది.

? చలికాలం వస్తే చాలు దగ్గు, ముక్కుల్లో నీరు కారుతోంది. రాత్రిపూట నిద్రపోవడం లేదు. - **మహానందయ్య, విశ్రాంత ఉద్యోగి, హౌసింగ్ బోర్డు, అన్వర్ బాషా, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి, తాడిపత్రి.., అభిమన్య, తపాలా ఉద్యోగి, గుత్తి**

✓ చలికాలంలో కొంతమందికి శ్వాస తీసుకునే గాలిగొట్టాలు మూసుకుపోతాయి. ముక్కు, నోటికి అడ్డుగా మాస్కులేదా గుడ్డను వేసుకోవాలి.

? ఊపిరితిత్తుల్లో ఇబ్బందిగా ఉంటోంది. పడుకున్నా, నడిచినా ఆయాసం అధికంగా వస్తోంది. - **భాస్కర్, చేనేత, ధర్మవరం, అంజి, కనగానపల్లి, పెద్దన్న, కొత్తచెరువు**

✓ మద్యపానం, ధూమపానం అలవాటు ఉన్నవారికి ఊపిరితిత్తుల్లో సమస్య, నీరు చేరే అవకాశాలు ఎక్కువ. నడిచినా, పడుకున్నా ఆయాసం వస్తే పల్మనాలజిస్టును కలిసి పరీక్షలు చేయించుకోండి.

? నాకు క్షయ ఉంది. వైద్యుడు ఇచ్చిన మందులు కొన్ని రోజులు వాడాక నయమైంది. తర్వాత మందులు వాడటం మానేశా. ప్రస్తుతం దగ్గు, జలుబు అధికమవుతోంది. - **విజయశ్రీ, శారదానగర్, సువర్ణమ్మ, కళ్యాణదుర్గం రోడ్డు, అనంతపురం**

✓ వైద్యుడు కోర్సు ప్రకారం మందులు వాడాలని సూచించి ఉంటారు. మీరు కొంత కాలం మందులు వాడి తగ్గగానే వాడకపోతే వ్యాధి తిరగబెడుతుంది.

? పడుకుంటే పిల్లికూతలు శబ్దం వస్తోంది. - **నారాయణస్వామి, గీతకార్మికుడు, లక్ష్మీనారాయణ, టైలర్, ప్రసాద్, డ్రైవర్**

✓ ముక్కు గొట్టాలు మూసుకుపోవటం ద్వారా శ్వాస తీసుకోవటం ఇబ్బంది రావటంతోపాటు తుమ్ములు వస్తాయి. ఊపిరితిత్తుల గాలిగొట్టాలు మూసుకుపోతే పిల్లికూతల శబ్దాలు వస్తాయి. కొంతమందికి దుమ్ము, ధూళి పడదు. అలర్జీ అధికంగా ఉంటుంది. ఇలాంటి వారందరూ పనిచేసే సమయంలో కచ్చితంగా మాస్కులు ధరించాలి.

? నాకు ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉంది. నెల రోజులుగా దగ్గు వస్తోంది. ఏమందులు వాడాలి. - **కృష్ణవేణి, కదిరి**

✓ వెంటనే వైద్యులను సంప్రదించండి వారు చేయించే పరీక్షల ఫలితాలు ఆధారంగా మీకు మందులు రాసిస్తారు. కీమో ఇతర వైద్య చికిత్సలు అందిస్తారు.

? క్షయ ఉన్నప్పుడు ఏ పౌష్టికాహారం తీసుకోవాలి. ఎలాంటి ఆహారం తినకూడదు? - **నాగేంద్ర, కుళ్లాయప్ప, మడకశిర, రమేష్, కదిరి**

✓ నానబెట్టిన బాదం, పిస్తా, ఆక్రోట్ వంటి డ్రైఫ్రూట్స్, ఉడకబెట్టిన గుడ్లతో పాటు పౌష్టికాహారం తీసుకోవచ్చు. చల్లటి పదార్థాలు తినకూడదు. ఆయిల్, జంక్ ఫుడ్‌లను తినకూడదు.

? దగ్గు, జలుబు, ఆయాసం వంటి సమస్యలతోపాటు క్షయ పరీక్షలు ఎక్కడ చేస్తారు. మందులు ఉచితంగా ఇస్తారా? - **రాఘవేంద్ర, బ్రహ్మసముద్రం, రాకేశ్, రాణినగర్**

✓ అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలతోపాటు జిల్లాలోని ఏరియా ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితం

సమానత్వం సోషలిజంతోనే సాధ్యం

- ఒప్పంద, పొరుగు సేవల కార్మికుల తొలగింపు అన్యాయం
- సీపీఎం జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

సదస్సులో ప్రసంగిస్తున్న బీవీ రాఘవులు, నాయకులు

కవాతులో నాయకులు, కార్యకర్తలు

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: తారతమ్యాలు లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమవుతుందని సీపీఎం జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 'సోషలిజం ఔన్నత్యం.. సామ్రాజ్యవాద ప్రమాదం' అనే అంశంపై నగరంలోని లలిత కళా పరిషత్ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి గడియార స్తంభం మీదుగా సప్తగిరి కూడలి వరకు రెడ్‌షర్ట్స్ వాలంటీర్ల ప్రదర్శన జరిగింది. సీపీఎం నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు ఎరుపు రంగు దుస్తులు ధరించి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఇందులో బీవీ రాఘవులు పాల్గొన్నారు. అనంతరం లలిత కళాపరిషత్తులో నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తూ.. రష్యాలో మాదిరిగా భారతదేశంలోనూ అసమానతలు, దోపిడీ లేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు రాంభూపాల్ మాట్లాడుతూ.. కార్పొరేటు కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతున్నాయని మండిపడ్డారు. మోదీకి సన్నిహితుడైన అదానీ 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. భాజపా అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో అదానీ ప్రపంచంలోని సంపన్నుల జాబితాలోకి చేరిపోయారన్నారు. రాష్ట్రంలోనూ పెద్ద ఎత్తున భూదోపిడీ సాగుతోందని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు.

వైకాపా అధ్యక్షుడు జగన్ నిలదీయరా?

అంతకుముందు కదిరిలో సీఐటీయూ నిర్వహించిన ర్యాలీలో రాఘవులు మాట్లాడారు. ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను క్రమబద్ధీకరిస్తామన్న కూటమి ప్రభుత్వం ఉన్నవారినే తొలగిస్తోందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి అంశంలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, కార్మికుల హక్కులకు భంగం వాటిల్లే లేబర్ కోడ్‌లపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

గోల్‌షాట్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఎంపికైన బాలబాలికలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లాలో డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి గోల్‌షాట్ బాల్ పోటీల్లో తలపడనున్న ఉమ్మడి అనంతపురం జిల్లా సబ్-జూనియర్ బాలబాలికల జట్లను బుధవారం ఎంపిక చేశారు. కదిరి మండలం ఎరుకులవాండ్లపల్లి సమీప హరీష్ పాఠశాలలో ఎంపిక పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుంచి 80 మంది బాలబాలికలు హాజరయ్యారు. ప్రతిభ చూపిన 15 మంది బాలికలు, 15 మంది బాలురతో జట్లను ఎంపిక చేసినట్లు గోల్‌షాట్ బాల్ రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, ప్రసన్నకుమార్ తెలిపారు. కార్యక్రమంలో హరీష్ పాఠశాల ప్రిన్సిపల్ ఎమ్మెస్ కిరణ్, పీడీలు సుగుణమ్మ, రామాంజినేయులు రెడ్డి, జగదీష్ నాయక్, ఫక్రీన్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

JOBS

PET with M.Ped, Tutors any Degree, Montessori Elite EM School, Gollapalli, Rapthadu, ATP. Contact: 9866676304, 9666332816.

ఆటెండెంట్ కావలెను (పురుష) 63 సం. వయస్సు గల ఒంటరి పురుషుడికి సహకారం అందించేందుకు కావలెను. నెలవారీ జీతం. రామ్‌నగర్. 9393724047.

FACULTY/ TEACHERS

Wanted Experienced Female Staff for Science and English Subject (3 to 5 Classes) to Work in BLOSSOMS SCHOOL, Aravind Nagar, ATP. Mob: 90307 77676.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో మెరిసిన జిల్లా క్రీడాకారులు

విజేతలను అభినందిస్తున్న మాంఛోఫెర్రర్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలతో మురిపించారు. రాష్ట్రస్థాయిలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్‌లో మూడోస్థానం సాధించారు. 60 కిలోల విభాగంలో నరసింహానాయక్, 70 కిలోల విభాగంలో సాయిహర్షిత స్వర్ణ పతకాలు సాధించారు. 81 కిలోల విభాగంలో గోవర్ధన్, 57 కిలోల విభాగంలో ఎస్.వెన్నెల రజత పతకాలు సొంతం చేసుకున్నారు. వైష్ణవి, లీజీకుమారి కాంస్య పతకాలు సాధించారు. పతకాలతో తిరిగొచ్చిన క్రీడాకారులను ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణలు వేర్వేరుగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులు కఠోర సాధన చేసి పతకాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర జూడో సంఘం సభ్యులు శ్రీధర్, మురళీ, జిల్లా కార్యదర్శి గోవిందు, కోశాధికారి విక్టర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి భాస్కర్‌లు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

స్వచ్ఛంద సంస్థ యాజమాన్యంపై ఫిర్యాదు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురానికి చెందిన చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రచారానికే పరిమితమయ్యాయని, ఆ సంస్థపై విచారణ చేయాలని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అనుపమ జేమ్స్‌కు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవీ పై ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనేందుకు ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ హిందూపురం వచ్చారు. ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు ఉమర్ ఫరూక్, ఉదయ్‌కుమార్, శ్రీరాములు, కె.నాగరాజు, ఎ.శంకరయ్య తదితరులు చైతన్య స్వచ్ఛంద సంస్థ యాజమాన్యంపై ఫిర్యాదు చేశారు. ఈ సంస్థ హెచ్ఐవీ నిజమైన బాధితులకు సేవలు సక్రమంగా అందించటం లేదన్నారు. హెచ్ఐవీ బాధితుడికి సంస్థ సేవలు అందిస్తుందని సదరు సంస్థ వారికి అప్పగించామన్నారు. రెండు రోజులకే అతడిని బయటకు పంపడంతో మృతి చెందాడన్నారు. సంస్థపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ హెచ్ఐవీ బాధితులకు పునరావాసం కల్పించేందుకు కృషిచేస్తోందని, మానవతా దృక్పథతో బాధితుడిని చేరదీసి చికిత్సలు అందించామన్నారు. అతనే స్వచ్ఛందంగా బయటికి వెళ్లిపోయాడని సమాధానమిచ్చారు.

ఇద్దరి పెత్తనం.. విభేదాలకు ఆజ్యం!

- నిబంధనలకు విరుద్ధంగా బ్యాడ్మింటన్ సంఘం కార్యకలాపాలు
- కార్యదర్శికి తెలియకుండా విరాళాల సేకరణ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ సంఘంలో విరాళాల సేకరణపై అయోమయం చోటు చేసుకుంది. ఈ సంఘంలో ఎంతో మంది సభ్యులున్నా.. కేవలం ఇద్దరు మాత్రమే పెత్తనం చెలాయిస్తున్నారన్న ఆరోపణ ఉంది. మిగతా సభ్యులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయాలు ఏకపక్షంగా తీసుకోవడమే విభేదాలకు ఆజ్యం పోస్తున్నాయి.

- గత నెలలో షటిల్ బ్యాడ్మింటన్ అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలు స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించారు. పేరుకు మాత్రం జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో అని ప్రకటించారు. టోర్నీ నిర్వహణలో మొత్తం ఇద్దరి కనుసన్నల్లోనే జరిగింది. విరాళాలు సేకరణ, క్రీడాకారుల నుంచి ప్రవేశ రుసుం వసూలు చేయడం, భోజనాలు, రెఫరీల నియామకం లాంటి విధులన్నీ గుట్టుచప్పుడు కాకుండా చేయడంతో మిగతా సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు.

విరాళాల సేకరణలో..

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలంటే దాతల సాయం చాలా అవసరం. క్రీడాకారుల వసతి, భోజనం, ఇండోర్ స్టేడియం, రెఫరీల ఏర్పాటు, ఇతర ఖర్చులు సంఘం సభ్యులే భరించాలంటే సాధ్యం కాదు. అందుకే విరాళాలు సేకరించి టోర్నీలు విజయవంతంగా నిర్వహిస్తారు. సంఘం నిబంధనల ప్రకారం ఈ విరాళాలకు సంబంధించి ప్రధాన కార్యదర్శి, కోశాధికారికి, సభ్యులందరికీ లెక్క చెప్పాల్సిందే. విరాళాల సేకరణ, ప్రవేశ రుసుం వసూళ్ల వ్యవహారాలు బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు బుగ్గయ్య, ఉపాధ్యక్షుడు ప్రతాప్‌లు మాత్రమే నడిపారు.

- విరాళాలు ఎవరితో ఎంత వసూలు చేశారన్నది ఇప్పటికీ తెలియకపోవడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి.
- సంఘానికి సంబంధం లేకుండా టోర్నీలు నిర్వహిస్తే అందరికీ తెలియజేయాల్సిన అవసరం లేదు. అధికారిక పోటీలు నిర్వహిస్తే అందరినీ భాగస్వామ్యం చేయాలి. అలా చేయకుండా ఇద్దరే అన్ని చేయడంపై విమర్శలకు తావిచ్చింది. టోర్నీకి సంబంధించి విరాళాల సేకరణ, ఖర్చుల వివరాలు అందరికీ తెలియజేయకపోవడం వల్ల మనస్పర్థలకు దారితీస్తోంది.

మాకేం తెలియదు

- జయకుమార్, బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి

అండర్-17 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎంత మొత్తంలో విరాళాలు సేకరించారో ఇసుమంత కూడా తెలియదు. నాకే కాదు. మిగత సభ్యులెవరికీ తెలియకుండా సేకరించారు. టోర్నీ ముందు రోజు మాత్రమే పోటీల సమాచారం తెలిపారు. సభ్యులందరినీ భాగస్వామ్యం చేయకుండా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడాన్ని సభ్యులంతా తప్పుబడుతున్నారు. ఇప్పటివరకు వసూళ్లు, ఖర్చుల వివరాలు ఎవ్వరికీ తెలపలేదు. క్రీడాకారుల ప్రవేశ రుసుం రూ.2.50 లక్షల వరకు వసూలైన విషయం తెలిసింది. మిగతా విషయాలన్నీ ఇద్దరి మధ్యలోనే ఉన్నాయి.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ

విద్యార్థిని భవానీతో హెచ్‌ఎం, పీడీ

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని భవాని స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి హాకీ ఫైనల్స్‌లో ప్రతిభ చూపి రన్నర్ జట్టు సభ్యురాలుగా నిలిచిందని హెచ్‌ఎం నూర్జహాన్, పీడీ సూర్యనారాయణమ్మ తెలిపారు. 22 నుంచి 24వరకు చిత్తూరు జిల్లా చంద్రగిరిలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు జరిగాయని చెప్పారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి అండర్-14 విభాగంలో భవాని జట్టులో చక్కటి ఆటతీరు కనబరిచిందన్నారు. జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనా క్రీడాకారుల జాబితాలో చోటుదక్కిందని హర్షం వ్యక్తం చేశారు.

ప్రతిభచూపిన చిగిచెర్ల విద్యార్థులు

ధర్మవరం పట్టణం: రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో చిగిచెర్ల పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రధానోపాధ్యాయుడు తిమ్మారెడ్డి, పీడీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అండర్-14 బాలబాలికల విభాగంలో జరిగిన పోటీల్లో తమ విద్యార్థులు కావ్యశ్రీ, భానుశ్రీ, మనోజ్, అభిలాష్, అజయ్ ఉమ్మడి జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహించారన్నారు. బాలికల జట్టు రాష్ట్రస్థాయిలో రెండు, బాలుర జట్టు తృతీయ స్థానంలో నిలిచాయని చెప్పారు. టోర్నీలో మనోజ్ బాలుర విభాగంలో బెస్ట్ ప్లేయర్ అవార్డు సొంతం చేసుకున్నారని వెల్లడించారు.

విద్యార్థి మృతితో ఐదుగురిపై కేసు

కనగానపల్లి, న్యూస్‌టుడే: కనగానపల్లి మండలంలోని రాంపురం వద్ద ఈనెల 25న విద్యార్థి వరుణ్ విద్యుదాఘాతానికి మృత్యువాత పడిన ఘటనలో మృతుని బంధువు బిల్లే భాస్కర్ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మొహమ్మద్ రిజ్వాన్ పేర్కొన్నారు. విద్యుతు శాఖ ఏఈ కొండారెడ్డి, లైన్‌మెన్ బ్రహ్మయ్య, వెల్ఫేర్ నాగరాజు, రైతులు వంశీ, దస్తగిరి బాబుపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రాజ్యాంగంతోనే అందరికీ సామాజిక న్యాయం

ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయమూర్తి రాజశేఖర్

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: రాజ్యాంగంతోనే అన్నివర్గాలకు సామాజిక న్యాయం లభిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజశేఖర్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. న్యాయమూర్తి న్యాయవాదులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం న్యాయమూర్తి రాజశేఖర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంతో అందరికీ సమాన హక్కులు, విధులు దక్కాయన్నారు. సీనియర్ న్యాయవాదులు గురుప్రసాద్, నారాయణప్ప, బి.నారాయణరెడ్డిలు మాట్లాడుతూ భారత దేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడం జరిగిందన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ అన్ని వర్గాలకు సామాజిక భద్రత, న్యాయం లభించేలా రాజ్యాంగ నిర్మాణం సాగిందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి పద్మ, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ కే.శ్రీనివాసరావు, న్యాయవాదులు వేణుగోపాల్, నరసింహులు, రఘురామరెడ్డి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భార్యపై కత్తితో దాడి

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరవాండ్లపల్లి సచివాలయ సమీపంలో భార్యపై భర్త కత్తితో దాడికి పాల్పడిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. గాండ్లపెంట మండలం రెక్కమానుకు చెందిన శైలజ, మణికంఠరెడ్డి దంపతులు. వ్యక్తిగత కారణాలతో మూడేళ్లుగా భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రెక్కమానులో భర్త దగ్గర ఉన్న కుమారుడిని చూడటానికి శైలజ వచ్చింది. అక్కడి నుంచి కుమ్మరవాండ్ల పల్లిలో తెలిసిన వారి ఇంటికి వెళ్లింది. ఆమె వెనుకనే వచ్చిన మణికంఠరెడ్డి కత్తితో దాడి చేయగా గొంతు వద్ద గాయమైంది. బాధితురాలిని స్థానికులు చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని కదిరి గ్రామీణ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు బలవన్మరణం

నారాయణస్వామి

ఉరవకొండ, న్యూస్‌టుడే: అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాలిలా... మండలంలోని పెద్ద ముష్ఠూరుకు చెందిన తలారి నారాయణస్వామి(42) ఆరు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని శెనగ, కందితోపాటు ఇతర పంటలు సాగు చేశాడు. వరుసగా మూడేళ్లుగా పంట దిగుబడులు ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాడు. దీనివల్ల రూ.10 లక్షల వరకు అప్పులు అయ్యాయి. వీటిని తీర్చే మార్గం లేకపోవడం... ఒత్తిడి పెరగడంతో బుధవారం వేకువజామున ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ ఉపాధ్యాయిని ఆత్మహత్య

పూజ

అమరాపురం: అమరాపురం మండలం వలస రెండో కేంద్రం అంగన్‌వాడీ ఉపాధ్యాయిని పూజ(26) మంగళవారం రాత్రి అదే గ్రామంలోని తన పుట్టింటిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతిచెందింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతురాలికి అదే గ్రామానికి చెందిన రాఘవేంద్రతో ఆరేళ్ల కిందట వివాహమైనా పిల్లలు కలగకపోవడంతో మానసికంగా బాధపడుతూ ఉండేది. ఈవిషయాన్ని తరచూ ఇతరులతో చరవాణిలో చెప్పి బాధ పడేదని, ఇలా ఎందుకు చెబుతున్నావని కుటుంబ సభ్యులు మందలించడంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రాజశేఖర్‌రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇషాక్‌బాషా తెలిపారు.

భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి మృతి



సునీల్ వైట్ల

పుట్టపర్తి: రాష్ట్ర భాజపా కౌన్సిల్ సభ్యుడు సునీల్‌వైట్ల (56) గుండెపోటుతో మృతి చెందారు. ఆయన బుధవారం ఉదయం 4గంటలకే నిద్రలేచి కుమారుడిని కారులో బెంగళూరు పంపారు. 6 గంటలకు ఇంటికి చేరుకున్నారు. లోపలికి రాగానే ఛాతీలో నొప్పిగా ఉందంటూ కుప్పకూలారు. వెంటనే కుటుంబ సభ్యులు సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, నాయకులు కత్తిరాజారెడ్డి, జ్యోతిప్రసాద్, హరికృష్ణగౌడ్, వంశీ, సూరి తదితరులు దర్శించుకొని నివాళులర్పించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చరవాణి ద్వారా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

కలుషిత ఆహారంతిని పలువురికి అస్వస్థత

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని బత్తినపల్లిలో కలుషిత ఆహారం తిని పలువురు అస్వస్థతకు గురైన సంఘటన ఆలస్యంగా బయటపడింది. గ్రామంలోని ఓ ఇంట్లో సోమవారం నిశ్చితార్థ వేడుకలకు వెళ్లిన వారికి భోజనంలో పాయసం వడ్డించారు. మరుసటి రోజు మంగళవారం ఉదయం ముగ్గురికి, సాయంత్రానికి 22 మందికి కడుపునొప్పి, వాంతులతో పాటు విరేచనాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది గ్రామానికి వెళ్లి చికిత్స అందజేశారు. బుధవారం ఏడుగురిని మెరుగైన వైద్యం కోసం ఓడీసీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారికి బత్తినపల్లిలోని ఆర్డీటీ కమ్యూనిటీ భవనంలో వైద్యాధికారి భానుప్రకాష్ చికిత్స అందించారు. ఓడీసీ, బత్తినపల్లిలో చికిత్స పొందుతున్న బాధితులను డిప్యూటీ డీఎంహెచ్ఓ సునీల్, డీపీఎంఓ నాగేంద్రనాయక్ పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి చరవాణి ద్వారా వైద్యాధికారులు భానుప్రకాష్, కమల్ రోహిత్‌తో మాట్లాడారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరారు. ఓడీసీ ఆసుపత్రికి జడ్పీటీసీ మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ శివారెడ్డి వెళ్లి బాధితులను పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

దొంగతనం కేసులో రెండేళ్ల జైలుశిక్ష

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని మద్దనకుంట వీరహనుమక్క ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన కేసులో దార రమేష్‌బాబుకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై రాజకుల్లాయప్ప, కోర్టు కానిస్టేబుల్ చంద్రానాయక్ తెలిపారు. 2018లో అప్పటి కడప జిల్లా పులివెందల మండలం ఎర్రబెల్లి గ్రామంలో సుబ్బరాయుడు కుమారుడు దార రమేష్‌బాబు బంగారు నగలను దొంగతనం చేశాడు. మడకశిర కోర్టులో ఈకేసులో నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష వేసినట్లు వారుతెలిపారు.

హిందూపురం
•హిందూపురం •పెనుకొండ •మడకశిర

గ్రామదేవతకు విశేష పూజలు..

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని బూచెర్ల గ్రామంలో వెలసిన గ్రామదేవత పెద్దమ్మ అమ్మవారికి ప్రతి ఏటా శాంతి పూజల్లో భాగంగా గత రెండు రోజులుగా భక్తులు, ప్రజలు కలిసి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం కూడా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంలో పాడిపశువులు, పంటలకు తెగుళ్ల నివారణతో పాటు గ్రామానికి కీడు జరగకుండా ఈపూజలు ప్రతిఏడాది నిర్వహించనున్నట్లు గ్రామస్థులు చెప్పారు. ఆయా కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీసభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

పరిగి, న్యూస్‌టుడే : భాజపా మండల సీనియర్ నాయకుడు బంగారు చంద్ర ఆధ్వర్యంలో బుధవారం పరిగిలో అయ్యప్పస్వామి సన్నిధిలో మొదటి రోజు అయ్యప్పమాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ఈకార్యక్రమంలో గురుస్వామి నరసింహప్ప, భక్తులు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న భాజపా నాయకుడు బంగారుచంద్ర తదితరులు

జనసేన బలోపేతానికి కృషి

పరిగి, న్యూస్‌టుడే : పరిగిలో భాజపాకు చెందిన 108 మూర్తి తన అనుచరులతో కలిసి బుధవారం అనంతపురంలో ఆ పార్టీ నాయకులు అనంతపురం అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన వారిలో జగదీష్, ఎస్ఎల్.శ్రీధర్, ప్రసన్నకుమార్, జయరాం, గోవిందు, మరి కొంత మంది ఉన్నారు. ఈ సందర్భంగా 108 మూర్తి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేద ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసి, జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మోదా శివ, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరిన పరిగి నాయకులు

ఆటపై పట్టు..

☛ క్రికెట్, బేస్‌బాల్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

విజయతీరం చేరేట్టు

మెలకువలు నేర్చుకుంటున్నా

-మహవేష్, 10వ తరగతి

బ్యాటింగ్ చేసే వ్యక్తిని ఆయోమయానికి గురిచేసేలా బౌలింగ్ ఎలా చేయాలనే మెలకువలు నేర్చుకుంటున్నా. అమ్మానాన్నలు రోషన్, షబానా ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నా. ముఖ్యంగా భారత మహిళా క్రికెట్ జట్టు ఇటీవల ప్రపంచకప్‌ను గెలుచుకోవడాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటలో ముందుకెళ్తున్నా. రాష్ట్ర పోటీల్లో రాణించాలన్నదే నా ఆకాంక్ష.

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడ పోటీల్లో కె. బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు సత్తాచాటారు. ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. త్వరలో జరిగే అండర్-17 విభాగంలో రాష్ట్ర క్రికెట్ పోటీల్లో బౌలర్‌గా మహవేష్, అండర్-14 విభాగంలో రాష్ట్ర బేస్‌బాల్ పోటీల్లో పవిత్ర పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి, పీడీలు సురేష్‌కుమార్, అరుణ తెలుపుతున్నారు.

నిత్యం కఠోర సాధన

రాష్ట్రస్థాయిలో రాణించాలనే తపనతో రోజూ మైదానంలో క్రమం తప్పకుండా 2 నుంచి 3 గంటల పాటు సమయం కేటాయించి పీడీల పర్యవేక్షణలో ఆటలో ఉన్న మెలకువలు నేర్చుకుంటున్నారు. ఎలా ఆడితే గెలుస్తామన్న కోణంలో ఆటలో తర్ఫీదు పొందుతున్నారు.

ఆటంటే ఇష్టం

-పవిత్ర, 8వతరగతి

ప్రాథమిక విద్య చదువుకునే సమయంలో డిస్కస్ త్రో, ఖోఖో, సాఫ్ట్‌బాల్, కబడ్డీ ఇష్టంగా నేర్చుకున్నా. తల్లిదండ్రులు వేణుగోపాల్, నిర్మల ప్రోత్సాహంతో ఏడాది కిందటే బేస్‌బాల్‌ను ఇష్టంగా నేర్చుకున్నా. సంవత్సరంలోనే రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉంది. నిలబడే విధానం, బంతిని పట్టుకోవడం, బ్యాటుతో కొట్టడం, ఎదురుగా బాల్‌ను ఎలా కొట్టాలనే వాటిపై రోజూ 2 గంటల పాటు తర్ఫీదు పొందుతున్నా. త్వరలో జరిగే రాష్ట్ర పోటీల్లో విజయం సాధిస్తాననే నమ్మకం గట్టిగా ఉంది.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరాస్వామి ఉత్సవం

పెనుకొండ, న్యూస్‌టుడే : పట్టణంలోని పసురొక్కరిబావి వద్ద ఉన్న శ్రీఘనగిరి సోమేశ్వరాలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 25వ రథోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఉదయం గణపతిప్రార్థన, మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకాలు, నవగ్రహశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర మూలమంత్రసహిత రుద్రస్వాహాకార హోమం, రథాంగ హోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రధానరోడ్డు మీద రథంపై స్వామివారి ఉత్సవ మూర్తిని ఊరేగించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

పెనుకొండలో హోమాలు నిర్వహిస్తున్న భక్తులు, అర్చకులు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య : హిందూపురంలోని పెనుకొండ రోడ్డు హీరోహోండా షోరూం నుంచి ఆర్టీసీ కాలనీకి వెళ్లే రహదారి మొదట్లో చెత్తా, చెదారం పేరుకుపోయింది. దీంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లుతోంది. **- సంతోష్**

సమాధానం : పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. **- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

–న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

సమస్య: మండలంలోని బయన్నపల్లిలో మురుగునీరు రహదారిపై పారుతోంది. **- అంజినమ్మ**

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి నీరు రహదారిపైకి రాకుండా చర్యలు చేపడతాం.

- గంగలక్ష్మి, సర్పంచి, కంచిసముద్రం

సమస్య: గోపిందేవరపల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- రామాంజి**

సమాధానం: మూడు రోజుల్లో కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేయిస్తాం. **- నేత్రావతి, సర్పంచి**

– న్యూస్‌టుడే, లేపాక్షి

సమస్య: పరిగిలోని హిందూపురం-మడకశిర ప్రధాన రహదారిలో పైప్‌లైన్ దెబ్బతిని నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డు ఛిద్రమవుతోంది. **-నరసింహప్ప, పరిగి**

సమాధానం : పంచాయతీ సిబ్బందితో దెబ్బతిన్న పైప్‌లైన్‌కు అవసరమైన మరమ్మతులు చేయిస్తాం. **- నారాయణ, పంచాయతీ కార్యదర్శి**

సమస్య : కొడిగెనహళ్లిలోని మారుతీనగర్‌లో డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకు పోయింది.

-శంకరప్ప, స్థానికుడు

సమాధానం: పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీలను పరిశుభ్రం చేయించేందుకు తగు చర్యలు తీసుకుంటాం. **- అరుణ, పంచాయతీ కార్యదర్శి, కొడిగెనహళ్లి**

– న్యూస్‌టుడే, పరిగి

సమస్య: మండలంలోని తూబినకుంట వద్ద హంద్రీనీవా కాలువ మట్టిని రోడ్డుపై వేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శివరాజు, స్థానికుడు.**

సమాధానం: రోడ్డుపై వేసిన మట్టిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

-షేక్షా వలి, తహసీల్దార్, రొళ్ల

సమస్య: అగ్రహారం గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. **- బోజేగౌడ్, స్థానికుడు**

సమాధానం: వారంలోపు పాడైపోయిన దీపాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయిస్తాం. **-రాజన్న, సర్పంచి, బీ.జీ.హళ్లి**

– న్యూస్‌టుడే, రొళ్ల

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

పరిగి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని మోదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న విద్యార్థిని శిరీష 'రాజ్యాంగ రచనలో అంబేడ్కర్ పాత్ర'పై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ, క్విజ్ పోటీలో ద్వితీయ స్థానం సాధించింది. బుధవారం కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం ఉమాదేవి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మదన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖర్, ఉపాధ్యాయులు గురురాజారావు, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

కలెక్టర్ శ్యాంప్రసాద్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థిని శిరీష

కేసుల పరిష్కారానికి సహకరించాలి

హిందూపురం, న్యూస్‌టుడే : వచ్చే నెల 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని జిల్లా అదనపు న్యాయమూర్తి అన్నారు. బుధవారం స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్‌పై న్యాయమూర్తులతో కలిసి ఏడీజే వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీ అయ్యే కేసులు ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.

భయం వీడితేనే భవిష్యత్తు

మడకశిర, న్యూస్‌టుడే : సమాజంలో భయం వీడి పది మందిలో ధైర్యంగా ప్రశ్నించడం, మాట్లాడితేనే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ దివిత్ తెలిపారు. పట్టణంలోని సర్వోదయ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఏఐ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో ఇంటర్ మొదటి ఏడాది ఎంపీసీ విభాగంలో సి. జానకి ప్రథమ, హెచ్. రక్షిత ద్వితీయ, ఎస్. పవిత్ర తృతీయ స్థానాల్లో నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ కుమార్ బహుమతులు అందజేశారు.

విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ దివిత్

లేపాక్షిలో అంబేడ్కర్, రాజ్యాంగ పీఠికకు పూలమాలలు వేసి ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

పెనుకొండ : మాట్లాడుతున్న మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవన్

ముద్దిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు బహుమతులందిస్తున్న డీఈవో జాన్‌రెడ్డప్ప

రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు, విధులు, సవరణలు ఇతరత్రా అంశాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే బృందం

హిందూపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు న్యాయమూర్తి కంపల్లెశైలజ, న్యాయమూర్తులు లలిత లక్ష్మీహారిక కోట

సొంతింటి కలను సాకారం చేసుకుందాం

పెనుకొండ, న్యూస్‌టుడే : సొంత స్థలం, అనుభవంలో ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పీఎంఏవై, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకానికి ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పెనుకొండ పట్టణ తెదేపా శ్రేణులు పేర్కొన్నారు. బుధవారం తెదేపా పట్టణ కన్వీనర్ శ్రీరాములు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 4వ వార్డు సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. పొజిషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ కాలనీలో కియా సౌజన్యంతో ఏర్పాటు చేసిన సోలార్ వీధిదీపాలను కియా ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు షఫీక్, త్రివేంద్ర నాయుడు, షమూన్, నజీర్, బాబుల్‌రెడ్డి, రఘువీరా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం

స్పందనకు వందనం

లేపాక్షి న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం మీకు తోడుగా' అనే శీర్షిక కింద ఇవ్వడంతో సంబంధిత అధికారులు స్పందించి వాటిని పరిష్కరించారు. మండలంలోని మల్లిరెడ్డిపల్లిలో మురుగునీరు రహదారిపైకి రాకుండా సర్పంచి వసుంధర నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. కంచిసముద్రం పంచాయతీ మద్దిపిలో సర్పంచి గంగలక్ష్మి నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని వీధి దీపాలు ఏర్పాటు చేయించి అంధకారాన్ని తొలగించారు.

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే : పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో ఈనెల 26న 'కుండీ నిండింది.. నిర్లక్ష్యం రోడెక్కింది' అనే శీర్షికతో ఇచ్చిన చిత్రవార్తకు అధికారులు స్పందించారు. పట్టణంలోని గాంధీ సర్కిల్ నుంచి పరిగి రోడ్డుకు వెళ్లే రహదారి నుంచి మున్సిపల్ కాంప్లెక్స్‌కు వెళ్లే మొదటి భాగాన చెత్తా,చెదారం, వ్యర్థపదార్థాలు వేయడానికి ఏర్పాటు చేసిన చెత్తకుండీలు నిండి చెత్తంతా రోడ్డుపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ బుధవారం పారిశుద్ధ్య కార్మికులను పంపి చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడి చల్లించారు.

మాట్లాడుతున్న ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్

హెచ్ఐవీ బాధితులకు అండగా నిలుద్దాం

హిందూపురం, న్యూస్‌టుడే: హెచ్ఐవీ బాధితులకు అండగా నిలుద్దామని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ అనుపమ జేమ్స్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమావేశ భవనంలో హెచ్ఐవీ నియంత్రణపై సమావేశం నిర్వహించారు. సీడీపీవో వరలక్ష్మి, జిల్లా హెచ్ఐవీ నియంత్ర క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, పర్యవేక్షకులు జీవీ రమణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

'శాసనసభకు వెళ్లడం గొప్ప అనుభూతి'

మడకశిర, న్యూస్‌టుడే : అమరావతిలో బుధవారం నిర్వహించిన శాసనసభ నమూనా సమావేశంలో మడకశిర నియోజకవర్గం నుంచి గుడిబండ మండలం ఎస్. రాయాపురం జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పి. సంధ్య పాల్గొన్నారు. శాసనసభలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు స్థానంలో కూర్చున్నారు. సభలో ఎమ్మెల్యేలు, మంత్రులు ఉండే చోట కూర్చోవడం సంతోషంగా ఉందని విద్యార్థిని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ చాలా గొప్పగా ఆలోచించి విద్యార్థులకు ఇలాంటి అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు.

మడకశిర : మాక్ అసెంబ్లీలో భాగంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు స్థానంలో మాట్లాడుతున్న సంధ్య

పెనుకొండ, రొద్దం, న్యూస్‌టుడే : రాష్ట్ర శాసనసభ ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర విద్య, ఐటీ, బీసీ సంక్షేమశాఖ మంత్రులు లోకేశ్, సవితలు కలిసి అక్కడ జరిగిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం భాగంగా రాజ్యాంగా దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీలో రొద్దం మండలంలోని కోగిర ఉన్నత పాఠశాలకు చెందిన జయవర్ధన్ పాల్గొని ప్రసంగించడం విశేషం.

రొద్దంలోని కోగిర విద్యార్థి జయవర్ధన్‌ను అభినందిస్తున్న రాష్ట్ర ఐటీ, బీసీ సంక్షేమ శాఖల మంత్రులు లోకేశ్, సవిత

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

సోమందేపల్లి, న్యూస్‌టుడే : ఆరోగ్య కేంద్రంలో రోగులు, గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్నిరకాల రికార్డుల నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారిణి మంజువాణి హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పలు విభాగాలను, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. సుఖ ప్రసవాల సంఖ్యను పెంచాలని, తల్లీబిడ్డల ఆరోగ్య రక్షణకు జాగ్రత్తలు పాటించాలని, టీకా శీతలీకరణ విధానాన్ని తరచూ పర్యవేక్షించాలని, రోగులు, గర్భిణులకు రక్త పరీక్షలను సక్రమంగా నిర్వహించాలని ఆమె వైద్యాధికారిణి ఆయేషా, ఫార్మాసిస్ట్ ప్రభాకర్‌రాజు, ఎల్‌టీ మాధవీదేవి, స్టాఫ్ నర్సు సుధ తదితరులకు జిల్లా ఉప వైద్యాధికారిణి ఆదేశించారు. పర్యవేక్షకులు రవీంద్ర, విశ్వసుధ, సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ఉప వైద్యాధికారిణి మంజువాణి, పక్కన వైద్యాధికారిణి ఆయేషా, సిబ్బంది

సముదాయ దేవాలయాల హుండీ ఆదాయం రూ.6.27 లక్షలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలో ప్రసిద్ధి గాంచిన భక్తరపల్లి లక్ష్మీనరసింహ స్వామి, జిల్లడగుంట ఆంజనేయస్వామి ఆలయాల శాశ్వత హుండీల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. 5 నెలల్లో భక్తుల కానుల ద్వారా రెండు దేవాలయాల నుంచి రూ. 6,27,394లు వచ్చినట్లు ఈవో నరసింహరాజు, ఆలయ కమిటీ ఛైర్మన్ నర్సేగౌడులు తెలిపారు.

పచ్చదనం-పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: అన్ని గ్రామాల్లో పచ్చదనంతో పాటు పరిసరాలు పరిశుభ్రతతోనే ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఉప ఎంపీడీవో ప్రేమ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండో రోజు బుధవారం గ్రామ కార్యదర్శులు, డ్వాక్రా సంఘాల లీడర్లు, సభ్యులు, యానిమేటర్లు, సచివాలయాల సిబ్బందికి పచ్చదనం-పరిశుభ్రతపై ఆర్పీ యోగీశ్వర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

పెనుకొండ, న్యూస్‌టుడే : పెనుకొండలోని ఎర్రమంచికి చెందిన అర్జున్, రాజు ఇంటి హద్దుల విషయంలో బుధవారం ఘర్షణ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మద్యంలో రాజు, ఆతడి తల్లి రాములమ్మలు అర్జున్, అతని భార్య శారదపై దాడి చేశారు. అర్జున్, శారదకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. శారద ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇరువురి అదృశ్యంపై కేసు నమోదు

సోమందేపల్లి : వెలగమేకలపల్లి తండాకు చెందిన ఓ మహిళ, మరో గ్రామానికి చెందిన యువతి కనిపించడం లేదని బంధువులు రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు

హిందూపురం అర్బన్ (పెనుకొండరోడ్డు), న్యూస్‌టుడే : హిందూపురంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న సీఎస్ఐ చర్చిలో మూడు రోజుల నుంచి సెమీ క్రిస్మస్ మహాసభలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు బుధవారం రాత్రి చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రపంచ ప్రఖ్యాత జానపద క్రైస్తవ గాయకుడు డా.గొంగళ్ల సునీల్ మాట్లాడారు. అనంతరం క్రీస్తు జానపదగీతాలు ఆలపించారు. చర్చి ఫాదర్ గ్రూపు కేకు కోసి సంబరాలు చేశారు. సీఎస్ఐ చర్చి కార్యదర్శి డా.నాగేంద్రకుమార్, పాస్టర్ రెవరెండ్ స్టీఫెన్‌రాజ్, సహకార్యదర్శి అరుణ్‌కుమార్, ట్రెజరర్ స్వామి రాజ్, బోర్డు సభ్యులు ఆంజనేయులు, రమేష్, జార్జిబాబు, జాన్ ప్రసాద్, డేవిడ్ జామువా, యువజన సమాజ సభ్యులు పాల్గొన్నారు.

సంబరాలు జరుపుకొంటున్న సీఎస్ఐ చర్చి ప్రతినిధులు

ఘనంగా ఆలయ తొలి షష్ఠి పూజలు

చేనేపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: చేనేపల్లి గ్రామంలో వెలసిన నాగసుబ్రహ్మణేశ్వర స్వామి తొలి షష్ఠి వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం స్వామికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చన, కుంకుమార్చన, మహామంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామి గ్రామోత్సవ కార్యక్రమం జరిగింది.

గర్భగుడిలోని నాగసుబ్రహ్మణేశ్వర స్వామి

ఆకట్టుకున్న సంప్రదాయ కోలాటం

గోరంట్ల, న్యూస్‌టుడే : మల్లాపల్లి సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో కొనసాగుతున్న ఏకల్ అభియాన్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి నిర్వహించిన శోభాయాత్ర, హిందూ సంప్రదాయ కోలాటం కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బుక్కపట్నం, ముదిగుబ్బ, సీకేపల్లి, గోరంట్ల మండలాలకు చెందిన వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. నిర్వాహకులు రాజారెడ్డి, దేవీస్వామి, ఆదినారాయణ, రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ రామయ్య, మాజీ ఎంపీపీ విద్యాధరణి సంప్రదాయాలను ఇలాగే కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

కోలాటం వేస్తున్న ఏకల్ అభియాన్ ఉపాధ్యాయులు

మట్టిలో కూరుకుపోతున్నా పట్టదా?

వ్యాన్నార్లహళ్లి గ్రామం ప్రధాన రోడ్డు పక్కన ఉన్న చేతిపంపు ఏళ్ల తరబడి నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం సగం వరకు మట్టిలో కూరుకుపోయింది. నాడు ఎన్నో కుటుంబాలకు మంచినీరు అందించడంతో పాటు ఈదారిలో వెళ్లేవారి దాహం తీర్చింది. బోరుబావి పనిచేయకపోవడంతో పట్టించుకునేవారు లేరని గ్రామస్థులు వాపోతున్నారు. ఈవిషయమై ఎంపీడీవో నాగేశ్వర్లను వివరణ కోరగా పరిశీలించి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, రొళ్ల

కుళాయిలు ఏర్పాటు చేయరూ!

మండలంలోని కేతాటి గ్రామంలో నీటి ట్యాంకుకు కుళాయిలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు ఉన్న సమయంలో నీరు వృథాగా వెళ్తోంది. దీంతో స్థానికంగా నీటి కొరత కారణమవుతోంది. ఇప్పటికైనా కుళాయిలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరిని వివరణ కోరగా పరిశీలించి త్వరగా క్షేత్రస్థాయికి వెళ్లి కుళాయిలను ఏర్పాటు చేయిస్తామన్నారు. -న్యూస్‌టుడే, గుడిబండ

మూతబడి 12 ఏళ్లు

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కడతదహళ్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను 12 ఏళ్ల క్రితం విద్యార్థుల తక్కువగా ఉన్నారనే కారణంతో అధికారులు మూసివేశారు. అక్కడున్న విద్యార్థులను సమీప పాఠశాలలో చేర్పించారు. ప్రస్తుతం గ్రామంలో 25 మందికి పైగా విద్యార్థులు ఉన్నప్పటికీ ఉన్న గ్రామ పాఠశాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి పాఠశాలను పునః ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈవిషయమై ఎంఈవో సత్యనారాయణను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

జాతీయస్థాయిలో ప్రతిభ చాటాలి

అమరాపురం, న్యూస్‌టుడే : అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగులకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సింగిల్ బ్యాట్స్‌మెన్ విభాగంలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికైన అమరాపురం ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు నాగేంద్రప్పను బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇదే మండలానికి చెందిన దీపిక ప్రపంచ అంధ మహిళల టీ20 ప్రపంచ కప్ సాధించి దేశానికి పేరు తెచ్చారన్నారు. కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి

కదిరి: విజేతలతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ తదితరులు

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

ఆధార్ తప్పులు.. బాధితులకు తిప్పలు

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల పంచాయతీ కార్యాలయంలో రెండు రోజులుగా ఆధార్‌లో తప్పుల సవీకరణకు ఏర్పాటు చేసిన కేంద్రంలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందంటూ బాధితులు బుధవారం సిబ్బందితో వాదనకు దిగారు. ఒక్క సిబ్బంది ల్యాప్‌టాప్‌లో యాప్‌నకు సరైన సంకేతాలు అందలేదంటూ తిప్పించుకుంటున్నారని మండిపడ్డారు. దీనిపై సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను చిన్న ఉద్యోగినని, మీ పలుకుబడి ఉపయోగించి మరో రెండు కేంద్రాలను ఏర్పాటు చేయించాలని లేదా సంకేతాలు బాగా అందేలా చూడాలంటూ వాదించారు. దీనిపై ఎంపీడీవో నసీమా దృష్టికి తేగా సంకేతాలు సక్రమంగా లేవని, శనివారం వరకు ఆధార్ కేంద్రాన్ని ఉంచుతామన్నారు. ఎవరికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

ఉపన్యసించారు.. బహుమతులు పట్టారు

కదిరి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉదయ్‌కిరణ్, అతీఫ్, ఆరిఫ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ చంద్రమౌళి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు వెంకటరమణ, అబ్దుల్‌రషీద్, ఇక్బాల్, మహమ్మద్, శ్రీనివాసులు, సనావుల్లా, హబీబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదిత్య ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో 'విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె. ఆదిత్రి, పి. జాహ్నవి, హెచ్. వి. లాస్యలిఖా చక్కగా ఉపన్యసించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు జబీవుల్లా, శంకర్‌నారాయణ, అరుణ, నాగజ్యోతి, నందిని విద్యార్థులను అభినందించారు.

చెత్త సేకరణకు కొత్త ట్రాక్టర్లు

తలుపుల, న్యూస్‌టుడే: స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీల్లో చెత్త సేకరణకు ప్రభుత్వం దాదాపు రూ. 14లక్షల విలువైన రెండు కొత్త ట్రాక్టర్లను పెద్దన్నవారిపల్లి, వేపమానిపేట పంచాయతీలకు సరఫరా చేసింది. తలుపుల మేజర్ పంచాయతీలో వాటిని అధికారులు, తెదేపా నాయకులు బుధవారం పూజలు చేశారు. ఎంపీడీఓ నసీమా, తెదేపా నాయకులు వెంకటేశ్, శంకర, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుడోలో జాతీయస్థాయిలో సత్తా

రాణిస్తున్న గొర్రెలకాపరి కుమార్తె

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట మండలం నాయనవారిపల్లికి చెందిన గొర్రెలకాపరి అంజనప్ప కుమార్తె లోకేశ్వరి కుడో గేమ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తోంది. స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లోకేశ్వరికి చిన్ననాటి నుంచి ఆట లంటే ఇష్టం. వివిధ క్రీడల్లో విద్యార్థి కనిపిస్తున్న ప్రతిభను పీడీ మాస్టరు హరిప్రసాద్ గుర్తించారు. కుడో శిక్షకుడైన ఆయన లోకేశ్వరికి ఆ ఆటలో మెలకువలు నేర్పించారు. కొద్దిరోజుల్లో కుడో రాటుదేలిన విద్యార్థిని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు కొల్లగొట్టింది. 2024-25 ఏడాదిలో రాష్ట్రస్థాయిలో ఏకంగా స్వర్ణ పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఆర్థిక పరిస్థితి సహకరించక ఆ పోటీలకు వెళ్లలేకపోయింది. ఈ ఏడాది తిరిగి రాష్ట్రస్థాయిలో బంగారు పతకం తెచ్చుకొని మళ్లీ జాతీయ స్థాయికి ఎంపికైంది. ప్రముఖ సినీ నటుడు అక్షయకుమార్ పేరిట జరిగిన అంతర్జాతీయ పోటీల్లో సత్తాచాటింది.

కుడో గేమ్‌లో తలపడుతూ..

పోలీస్ అధికారి కావడమే లక్ష్యం

కుడో గేమ్‌లో అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించాలి. క్రీడా విభాగంలో పోలీస్ అధికారి కావాలన్నదే భవిష్యత్తు ఆశయం. అమ్మానాన్నలు పేదవారు. శిక్షకుడు, మాస్టర్ హరిప్రసాద్ ప్రోత్సహిస్తున్నారు. ఆయన శిక్షణలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నా. **-లోకేశ్వరి, కుడో క్రీడాకారిణి**

పతకాలతో..

స్థానిక సమస్యలతో సతమతమవుతున్నారా?

కదిరి, న్యూస్‌టుడే: పట్టణ పురపాలికలోని వార్డుల పరిధిలో సమస్యలతో సతమతమవుతున్నారా. మౌలిక వసతులు కొరవడ్డాయా! తాగునీరు సక్రమంగా రావడం లేదా? వీధిదీపాలు వెలగడం లేదా? శుభ్రత సక్రమంగా చేయడం లేదా? మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడండి. నేరుగా సమస్యను వివరించి, పరిష్కారం పొందండి. మరెందుకు ఆలస్యం వెంటనే కింది నంబర్లకు ఫోన్‌చేసి మాట్లాడండి..

ఈనాడు మీ తోడు

ఫోన్ చేయాల్సిన తేదీ: 28.11.25 (శుక్రవారం)
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య
ఫోన్ నంబరు: 98499 08160

పటిష్ఠంగా రైతన్న మీకోసం అమలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో పటిష్ఠంగా అమలు చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ఆయన బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ఆర్డీఓలు, కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. రైతన్న మీకోసం, 2047 విజన్ యాక్షన్ ప్లాన్, స్వామిత్వ, జల్‌జీవన్, స్వచ్ఛభారత్ మిషన్, ఆవాస్ యోజన ప్లస్ సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమార్థం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి కర్షకుడి ఇంటికి వెళ్లి ఐదు ప్రధాన సూత్రాలు, వాటి ఉద్దేశాలు, ప్రయోజనాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ప్రతి రైతు డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు బిందు, సూక్ష్మపరికరాలు అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ మౌర్య భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

కార్మిక హక్కులను కాలరాచే లేబర్‌కోడ్స్

నిరసన ర్యాలీలో బీవీ రాఘవులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 చట్టాలే ముద్దని, వారి హక్కులను హరించే లేబర్ కోడ్స్ ఎట్టి పరిస్థితిలో వద్దని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. కేంద్రం నోటిఫై చేసిన లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ బుధవారం కదిరిలో సీఐటీయూ నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శన అంబేడ్కర్ కూడలి వరకు సాగింది. అక్కడ రాఘవులు మాట్లాడుతూ కార్మికులకు అన్యాయం చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూర్చేలా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని 29 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలన్నారు. వెంటనే లేబర్ కోడ్స్ ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. ర్యాలీలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు రాంభూపాల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సీఐటీయూ నాయకులు నరసింహులు, జగన్మోహన్, సాంబశివ, బాబ్జాన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీవీరాఘవులు

ఉద్యోగ మేళాలో 81 మంది ఎంపిక

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాలో 81 మందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు ప్రిన్సిపల్ సురేష్‌బాబు తెలిపారు. బుధవారం జరిగిన జాబ్‌మేళాకు 193 మంది మౌఖిక పరీక్షలకు ఎంపికయ్యారు. పది కంపెనీల ప్రతినిధులు హాజరయ్యాయి. ఎంపికైన అభ్యర్థులకు మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు నియామక పత్రాలు అందజేశారు.

తాగునీటి ట్యాంక్‌కు మరమ్మతులు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మాల్యవంతం పంచాయతీ ఎం. చెర్లోపల్లిలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంక్ వద్ద కుళాయి పైపు పగిలిపోవడంతో కర్ర అడ్డుగా పెట్టారు. దీనివల్ల తాగునీరు వృథా అవుతోందని 26న ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి అమర్‌కుమార్, సర్పంచి రమాదేవి, సత్యసాయి వాటర్ వర్క్స్ కార్మికుడు బాషా ట్యాంక్‌ను పరిశీలించారు. అనంతరం మరమ్మతులు చేయడంతో తాగునీటి వృథాకు అడ్డుకట్ట పడింది. దీనిపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ఈనాడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

సంప్రదాయాలను గౌరవిద్దాం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మన సంప్రదాయాలను గౌరవిద్దామని ఆర్డీఓ వీవీఎస్‌శర్మ అన్నారు. కటారుపల్లి క్రాస్ వద్ద సర్వే నంబర్ 477లో ఉన్న 1.72 సెంట్ల భూమిపై ప్రజావేదికలో ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో బుధవారం ఆయన అక్కడికి వెళ్లి పరిశీలించారు. తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, మండల సర్వేయర్ చందన, వీఆర్వో కృష్ణతో వివరాలు తెలుసుకున్నారు. గతంలోనే సబ్‌డివిజన్ చేసి కస్తూరిబా పాఠశాలకు 1.20 సెంట్లు పంపిణీ చేసినట్లు మండల అధికారులు తెలిపారు. మిగిలిన 0.52 సెంట్లలో ఖాద్రీ నరసింహస్వామి ధ్వజస్తంభం, కటారుపల్లి క్రాస్‌కు చెందిన పలువురి సమాధులు ఉన్నట్లు ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన గ్రామ పెద్దలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఆధ్యాత్మికతకు ఆటంకం కలగకుండా నిర్మాణాలు చేసుకొనేలా అనుమతులు, గ్రామస్థుల సమాధులకు అవసరమైన స్థలం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కస్తూరిబా పాఠశాల అదనపు గదుల నిర్మాణాలకు కావాల్సిన స్థలం కోసం నివేదిక రూపొందించాలని మండల సర్వేయర్‌కు సూచించారు.

గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తీసుకుంటాం

రామగిరి, న్యూస్‌టుడే : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం మాదాపురం పంచాయతీ గాదిక్కుంటలో రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామంలోని అక్కమ్మగార్ల ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో రైతులకు గడ్డిపెంపకం చేపట్టేందుకు జొన్నలను అందజేశారు. నాటిన ప్రతి మొక్కను బతికించాలని గ్రామస్థులకు సూచనలు చేశారు. రైతులు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ చేపట్టారని, భవిష్యత్తులో రైతులకు ఎంతో మేలు జరుగనుందని ఆమె తెలిపారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం చేయూతనందిస్తోందన్నారు. పేరూరు జలాశయానికి హంద్రీనీవా నీటిని అందించే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఆమె రైతులకు తెలిపారు. తెదేపా నాయకులు రామ్మూర్తినాయుడు, కన్వీనర్ సుధాకర్, సర్పంచి గంగమ్మ, ఎంపీడీఓ గంగావతి, ఏపీఓ శంకర్, పశువైద్యుడు మౌలాలి, ఏఓ కవిత, ఏఈఓ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్మికులు, రైతులకు న్యాయం చేయండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: కార్మిక, రైతుల సమస్యలను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ గిరీష్ ఆరోపించారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ వద్ద కార్మికులు, రైతులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని మండిపడ్డారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల చట్టాలను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

అనుమతులున్న బడుల్లోనే చదవుకోవాలి

కదిరి: ప్రవేశాలు పొందిన పాఠశాలలోనే విద్యార్థులు తరగతులకు హాజరుకావాలని ఎంఈఓ చెన్నకృష్ణ అన్నారు. స్థానిక కేఎల్ఎన్ పాఠశాలలో అనుమతి లేని తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల ఫిర్యాదుతో ఆయన తనిఖీ చేశారు. ఏడో తరగతి వరకే అనుమతి ఉందని, 8, 9వ తరగతి విద్యార్థులకు నవోదయ, సైనిక్ పాఠశాలల్లో ప్రవేశానికి కోచింగ్ ఇస్తున్నట్లు గుర్తించారు. హాజరు శాతం తక్కువొస్తే తల్లికి వందనం సాయం రాదంటూ ఎంఈఓ విద్యార్థులకు వివరించి వారిని బస్సులో ఇళ్లకు పంపించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

నల్లమాడ, న్యూస్‌టుడే: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తెదేపా స్థానిక సంస్థల ఎన్నికల మండల పరిశీలకుడు సోమ్లానాయక్ అన్నారు. ఆయన బుధవారం ఇక్కడికి చేరుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు.

రోడ్డుపై గుంత.. కనబడదంటా!

నూతనకాలువ గ్రామ సమీపంలోని హంద్రీనీవా వంతెన రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చిన్న వర్షానికే అందులో నీరు చేరి నిల్వ ఉంటుండడంతో మరింత కష్టమవుతోంది. ఈ మార్గం గుండా నూతనకాలువ, పొలతలవాండ్లపల్లి పంచాయతీలతో పాటు గాండ్లపెంట, కదిరి మండలాలకు రాకపోకలు సాగుతుంటాయి. దీనిపై పీఆర్ జేఈ షేక్ అఖిలాభాను దృష్టికి తేగా, రెండు రోజుల్లో గ్రావెల్ తోలించి గుంతను పూడ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. **-న్యూస్‌టుడే, తలుపుల**

సారూ.. కాస్త పట్టించుకోరూ..

బండ్లపల్లి పంచాయతీ పల్లావాండ్లపల్లిలో 50 అడుగులు ఎత్తయిన నీటి ట్యాంకు ఇనుప నిచ్చెన కనిపించకుండా గడ్డి తీగలు అల్లుకున్నాయి. వాటిని తొలగించకపోవడంతో నిచ్చెన తుప్పుపట్టే అవకాశం ఉంది. సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి తహసీన్ దృష్టికి తేగా, అది సత్యసాయి నీటి ట్యాంకని, ఐదేళ్లగా నీటి సరఫరా లేకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, తలుపుల**

కంపచెట్లు ఇలా.. రాకపోకలు ఎలా

ముదిగుబ్బలోని సాయినగర్‌లో నివాసాల మధ్యలో రోడ్డుకిరువైపులా కంపచెట్లు దట్టంగా పెరగడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మలుపులో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రివేళల్లో విషపురుగులు రోడ్డు మీదకు వస్తున్నాయి. స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కంపచెట్లను కొట్టించాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

కృష్ణా జలాలతో బంగారు పంటలు

బుక్కపట్నం, న్యూస్‌టుడే: హంద్రీనీవా ద్వారా వచ్చే కృష్ణా జలాలతో బంగారు పంటలు పండించుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సూచించారు. బుక్కపట్నం చెరువు కృష్ణా జలాలతో మరువ పారుతున్న సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే సింధూరారెడ్డి గంగపూజ చేసి జలహారతి ఇచ్చారు. అనంతరం చెరువు తూములను ఎత్తి పంటలకు సాగునీటిని వదిలి మాట్లాడారు. రాయలసీమకు కృష్ణా జలాలందించిన సీఎంకు రైతులు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవరాయుడు, ఇరిగేషన్ అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లకు ప్రభుత్వం మంజూరు చేసిన గౌరవ వేతన చెక్కులను ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పంపిణీ చేశారు. మదీనా, జామియా మసీదుల్లో ఇమాంలుగా పనిచేస్తున్న ముజక్కీర్, ఖయ్యూకు వార్షిక వేతనం రూ. 1.20లక్షలు, మౌజన్‌లుగా పనిచేస్తున్న వలి, రఫీలకు రూ. 3.60 లక్షల మొత్తాన్ని చెక్కుల రూపంలో అందజేశారు.

తెదేపాలోకి వైకాపా నాయకుల చేరిక..

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని యల్లంపల్లికి చెందిన పలువురు వైకాపా నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. వీరిలో పంచాయతీ వార్డు సభ్యులూ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, నాయకులు

పెళ్లికి వెళ్లొస్తూ తిరిగిరాని లోకాలకు

కంటైనర్ - కారు ఢీ : ఇద్దరి దుర్మరణం

ములకలచెరువు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలంలోని వేపూరికోట సమీపంలో కంటైనర్, కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మణం చెందారు. పోలీసుల కథనం మేరకు.. శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం సాపిరెడ్డిగారిపల్లికి చెందిన చాపిరెడ్డి వెంకటరమణ (68), సి. రాజశేఖర్ (40)లు గత 15 ఏళ్ల క్రితం మదనపల్లెలో స్థిరపడ్డారు. వీరిలో రాజశేఖర్ నీరుగట్టువారిపల్లిలోని వినాయక నగర్‌లో మగ్గాలు వేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు. విశ్రాంత ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణ మదనపల్లెలోని ప్రశాంత్ నగర్‌లో చిల్లర దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. వీరిద్దరూ మంగళవారం రాత్రి శ్రీసత్యసాయి జిల్లా తనకల్లు మండలం తవళంలో బంధువుల పెళ్లికి వెళ్లారు. రాత్రంతా బంధువులు, గ్రామస్థులతో కలిసి పెళ్లిలో సందడిగా గడిపారు. పెళ్లి చూసుకొని ఉదయాన్నే వీరిద్దరూ మదనపల్లెకు కారులో తిరుగు ప్రయాణమయ్యారు. ములకలచెరువు మండలం వేపూరికోట సమీపాన మదనపల్లె వైపు నుంచి కదిరి వైపు వస్తున్న కంటైనర్, వారి కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆ ఇద్దరూ తీవ్రంగా గాయపడి కారులోనే ఇరుక్కుని మృతి చెందారు. దీంతో ఇరువురి మృతదేహాలను కారు అద్దాలు పగులగొట్టి బయటకు తీశారు. విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను చూసి బోరున విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రెండు కుటుంబాల పెద్దలు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటన చూపరులను కలచివేసింది.

నుజ్జునుజ్జు అయిన కారు

యువకుడి అనుమానాస్పద మృతి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు 35 ఏళ్ల యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ చెట్టు కింద యువకుడు అచేతనంగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ సీఐ నారాయణరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతదేహంపై ఎలాంటి గాయలు లేకపోవడంతో అనుమానాస్పద మృతిగా భావిస్తున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియరాలేదని, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం మండలం పోతుకుంట బీసీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై బుధవారం ఓ కారు అదుపుతప్పి పక్కన నిలిపి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ధర్మవరానికి చెందిన డ్రైవర్ చంద్ర వ్యక్తిగత పనిపై పోతుకుంట బీసీకాలనీ వద్దకు వెళ్లాడు. అక్కడ బండి నిలిపి ఇతర వ్యక్తులతో మాట్లాడుతుండగా కారు దూసుకురావడం గమనించి పక్కకు గెంతాడు. కారు ఢీకొని ద్విచక్రవాహనం నుజ్జునుజ్జయింది. ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

క్రైం కార్నర్

బంగారు నగలు చోరీ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బస్సు ఎక్కుతున్న మహిళ సంచిలో బంగారు నగలు చోరీకు గురైన ఘటనపై పోలీసులకు బుధవారం ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన మేరకు.. గుంటూరులోని ఉండవల్లిలో ఉంటున్న ప్రేమింద్రావతి అనే మహిళ తాడిమర్రి మండలం దాడితోటలోని బంధువుల పెళ్లికని 23న బస్సులో బయలుదేరి, సాయంత్రానికి కర్నూలు చేరుకుంది. అక్కడ బంధువుల ఇంట్లో దిగింది. 24న కర్నూలులో బయలుదేరుతూ తన నగలను సంచిలో ఉంచుకుంది. మార్గమధ్యలో బత్తలపల్లిలో దిగి దాడితోటకు వెళ్లే బస్సు ఎక్కింది. కొంత దూరం వెళ్లిన తర్వాత సంచిని చూడగా తెరిచి ఉండటం కనిపించింది. లోపల చూడగా రెండు బంగారు గాజులు, జత కమ్మలు (5.7గ్రాములు) కనిపించలేదు. బుధవారం సాయంత్రం బాధితురాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

నాలుగేళ్ల బాలుడి అదృశ్యం

తలుపుల, న్యూస్‌టుడే: మండలంలోని ఓబులరెడ్డిపల్లి పంచాయతీ గరికపల్లికి చెందిన కొమ్మెర హర్షవర్ధన్(4) అనే చిన్నారి అదృశ్యంపై ఫిర్యాదు అందినట్లు కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర తెలిపారు. గ్రామానికి చెందిన చంద్రకళ, గంగాధర్ కుమారుడు బుధవారం ఉదయం 11 గంటల నుంచి కనిపించలేదు. గ్రామస్థులు చుట్టుపక్కల వెదికినా ఆచూకీ లభించలేదు. ప్లాస్టిక్ సామగ్రి విక్రయించే ఓ యువకుడు పసుపుకలర్ చొక్కా వేసుకొని గ్రామానికి వచ్చినట్లు చెబుతున్నారు. ఆ సమయంలో తల్లి చంద్రకళ తన రెండేళ్ల పాపతో గ్రామంలోని దుకాణానికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చి చూడగా బాబు కనిపించలేదు. గ్రామస్థులు సామగ్రి అమ్మే యువకుడిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు సీఐ నాగేంద్ర తెలిపారు.

వాడవాడలా ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గాండ్లపెంట: బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు పలు పోటీలు జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. పలువురు వక్తలు రాజ్యాంగం గొప్పదనం, విలువలు, చట్టాల గురించి వివరించారు. – న్యూస్‌టుడే బృందం

చెన్నేకొత్తపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి అధికారుల నివాళి

పుట్టపర్తి పట్టణం: రాజ్యాంగ పీఠికను చదువుతున్న జిల్లా వైద్యశాఖ ఉద్యోగులు

ధర్మవరం పట్టణం: డిగ్రీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బత్తలపల్లి శాఖ, శ్రీ సత్యసాయి జిల్లా.

స్థిరాస్థి విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో ... సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ... ఇ-వేలం అమ్మకం ప్రకటన.

... Rs.9,58,165.20 ... 30.12.2025 ...

1) మెసర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ... బత్తలపల్లి, శ్రీ సత్యసాయి జిల్లా
2) శ్రీ చిట్టె వెంకటస్వామి, ... బత్తలపల్లి, శ్రీ సత్యసాయి జిల్లా

ఆస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, ... సర్వే నెం.253-1 ... 97.35 చ.గజములు ... 2.00 సెంట్లు ...

వేలం తేదీ మరియు సమయము

30.12.2025, మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు.

రిజర్వు ధర: రూ.13,60,000/-

చెల్లించవలసిన ధరావత్తు : రూ. 1,36,000/-

ధరావతు చెల్లించవలసిన ఆఖరు తేదీ:29.12.2025

... https://baanknet.com ...

ubin0902993@unionbankofindia.bank ... 7382354849 ...

https://baanknet.com and https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx

తేదీ: 24-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశము: బత్తలపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

సాయికుమార్ (పాత చిత్రం)

నవీన్‌కుమార్

వారిద్దరూ స్నేహితులు..
భక్తిశ్రద్ధలతో మాల ధరించి..
మనసారా అయ్యప్పను కొలిచారు..
స్వామి సేవలో తరించి..
దీక్ష విరమించేందుకు..
ఇరుముడి కట్టి కొండెక్కారు..
మొక్కులు చెల్లించుకుని..
ఇంటికి తిరుగుప్రయాణమయ్యారు..
ఇంతలో దారికాచిన మృత్యువు
లారీ రూపంలో వారిని కబళించింది..
ఆ ఇంటి దీపాలను ఆర్పేసింది..

లోకం విడిచి.. శోకం మిగిల్చి..!

● రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం
● శబరిమల దర్శనానికి వెళ్లొస్తుండగా ఘటన

న్యూస్‌టుడే, కాశీబుగ్గ, పలాస గ్రామీణం

తమిళనాడులోని రామేశ్వరం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఘటనలో జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు మృతి చెందగా.. మరో నలుగురు గాయాలపాలయ్యారు. పలాస మండలం పెదంచల గ్రామానికి చెందిన ఐ.నవీన్‌కుమార్(23), వీరరామచంద్రపురానికి చెందిన పి.సాయికుమార్(24)తో పాటు అదే గ్రామానికి చెందిన పి.తారకేశ్వరరావు, టి.గణేష్, పి.గణపతి, జి.రాజు అయ్యప్ప మాల ధరించారు. దీక్ష పూర్తి కావడంతో ఐదు రోజుల కిందట కారులో శబరిమల వెళ్లారు. దర్శనానంతరం అక్కడి నుంచి రామేశ్వరం వెళ్లి తిరిగి వస్తుండగా బుధవారం తెల్లవారుజామున రామచంద్రాపురం సమీపంలో ఎదురుగా ఉన్న లారీని కారుతో ఢీకొన్నారు. ప్రమాదంలో ముందు సీటులో ఉన్న సాయికుమార్, నవీన్‌కుమార్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మిగిలిన నలుగురు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు.

బిడ్డే ఇంటికి ఆధారం

నవీన్‌కుమార్‌ది పేద కుటుంబం. కారు డ్రైవర్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తండ్రి తార చంద్రుడు పదేళ్ల కిందట చనిపోయారు. ఈయనపై ఆధారపడి తల్లి భవాని, తమ్ముడు, సోదరి ఉన్నారు. ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజు మెళియాపుట్టి మండలం గోకర్ణపురం సచివాలయంలో ఇంజినీరింగ్ సహాయకుడిగా పని చేస్తున్నారు.

ఒక్కగానొక్కడూ దూరమయ్యాడు..

ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్ డ్రైవర్‌గా పని చేస్తుంటారు. సొంతంగా కారు కూడా ఉంది. దాన్ని అద్దెకు తిప్పుతుంటారు. ప్రమాదానికి గురైన వాహనం ఈయనదేనని సమాచారం. తండ్రి జయరాం వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు.

పూజించేది హిందువులు.. చేయించేది ముస్లింలు..!

పీర్లకొండ యాత్ర.. ఈ పేరెప్పుడైనా విన్నారా..? ఇచ్ఛాపురంలో ఏటా మార్గశిర మాసంలో ప్రతి గురువారం ఈ ఉత్సవం జరుగుతుంది. అటు ఒడిశా, ఇటు ఉత్తరాంధ్ర భక్తులతో కొండ కిటకిటలాడుతుంది. యాత్రలో భాగంగా పెద్ద ఎత్తున భక్తులు కొండపైకి వెళ్లి పురాతన కట్టడాల వద్ద పూజలు చేస్తారు. వారితో ముస్లింలు పూజలు చేయించడం ఇక్కడి విశేషం. నేటికీ అదే ఆనవాయితీ కొనసాగిస్తున్నారు. కొండపై ఉన్న కట్టడాలను భక్తులు దర్శించుకుంటారు. 16వ శతాబ్దం నాటి కొండపైకి అప్పట్లో రాజులు గుర్రాలపై వెళ్లినట్లుగా మెట్లపై గుర్రపుడెక్కల గుర్తులు నేటికీ కనిపిస్తాయి. ఇక్కడ జరిగే పూజావిధానం కూడా వైవిధ్యంగా ఉంటుంది. అటుకులు, అగరుబత్తి, కర్పూరం, కొబ్బరికాయలు, అరటి పండ్లు, ధూపదీప నైవేద్యాలతో భక్తులు తరలివస్తే.. వాటిని ముస్లింలు అందుకుని కొండకు సమర్పిస్తారు. కందకంలోని నీటిని తీర్థంలా స్వీకరిస్తారు. భస్మాన్ని బొట్టుగా పెట్టుకుంటారు. కొందరు బంధుమిత్రులతో కలిసి మేళతాళాలతో కొండకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. దూరంగా కనిపించే బెల్లుపడ కొండలు.. వాటి వెనక చిలకా సరస్సు సోయగాలు.. బాహుదానది అందాలు కొండపైకి వచ్చే యాత్రికులకు ఆహ్లాదం పంచుతాయి. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కార్తికేయ నమోస్తుతే..!

జిల్లావ్యాప్తంగా బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆలయాల్లో స్వామికి అలంకరణ, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కల్యాణం జరిపించారు. శ్రీకాకుళం నగరం గుడి వీధిలోని సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం నిర్వహించారు. అదే ఈ చిత్రం. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

చదవండి.. ఎదగండి..

క్రమశిక్షణతో విద్య అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే కలెక్టరేట్(శ్రీకాకుళం)

కొత్తమ్మకు రూ.5 కోట్లు.. మల్లన్నకు రూ.3 కోట్లు

● మంత్రి అచ్చెన్న చొరవతో ఆలయాలకు మహర్దశ

టెక్కలి, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో దేవాలయాల అభివృద్ధికి అడుగులు పడనున్నాయి. జిల్లాకు చెందిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడి చొరవతో రావివలసలోని ఎండల మల్లికార్జున స్వామి క్షేత్రానికి రూ.3 కోట్లు, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి రూ.5 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈమేరకు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రావివలసకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంటుగా ఆలయ నిధుల నుంచి రూ.60 లక్షలు నెలరోజుల్లోగా జమచేయాలని పేర్కొంది. మిగిలిన రూ.2.40 కోట్లు సీజీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేయనున్నట్లు తెలిపింది. కొత్తమ్మతల్లి దేవస్థానానికి రూ.4 కోట్లు సీజీఎఫ్, రూ.కోటి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు జమచేయనున్నారు. దీంతో గతంలో నిలిచిన ఆలయాల సుందరీకరణ పనులు ఊపందుకుంటాయని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కలతల్లేని బంధం.. కలిసుంటేనే ఆనందం..!

● కౌన్సెలింగ్‌తో కాపురాలను నిలబెడుతున్న వన్‌స్టాప్ కేంద్రం

న్యూస్‌టుడే, పాతబస్టాండ్

● బూర్జ మండలానికి చెందిన ఓ యువతికి గతేడాది టెక్కలికి చెందిన యువకుడితో వివాహమైంది. పెళ్లయిన మూడు నెలలకే మనస్పర్థలతో అమ్మాయి పుట్టింటికి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు, బంధువులు ఎంత చెప్పినా వినిపించుకోకుండా విడిపోవడానికి సిద్ధమయ్యారు. సఖీ బృంద సభ్యులు వారికి అవగాహన కల్పించడంతో ప్రస్తుతం కలిసుంటున్నారు.

● శ్రీకాకుళం నగరంలోని తోటపాలేనికి చెందిన ఓ వివాహిత తనను అత్తవారింట్లో వేధిస్తున్నారని 181కు కాల్ చేసి తెలిపారు. వెంటనే వన్‌స్టాప్ కేంద్రం సిబ్బంది ఇంటికి వెళ్లి దంపతులు, కుటుంబ సభ్యులకు రెండు సార్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. కష్టసుఖాలు వివరించారు. ప్రస్తుతం కలతలేకుండా జీవిస్తున్నారు.

కలకాలం కలిసుండాలని పెళ్లి పీటలపై చేసిన బాసలు మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. చిన్న విషయాలకే కొందరు కాపురాలను చేతులారా కూల్చేసుకుంటున్నారు. మనస్పర్థలతో వైవాహిక జీవితాలకు ముగింపు పలికేందుకు సిద్ధమవుతున్నారు. అలాంటి దంపతులకు అవగాహన కల్పించేందుకు మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వన్‌స్టాప్ కేంద్రం, సఖీ బృందాలు పనిచేస్తున్నాయి. కాస్త సహనంతో.. కొద్దిపాటి సర్దుబాటుతో బంధాన్ని నిలబెట్టుకోవచ్చని వివరిస్తున్నాయి. తడబడుతున్న ఏడడుగుల బంధాలను సరి చేస్తున్నాయి.

ఈ ఏడాది ఫిర్యాదుల వివరాలిలా..

మొత్తం ఫిర్యాదులు	247
ఇతర	28
కౌన్సెలింగ్ ఇచ్చినవి	124
వైద్య సాయం	49
పోలీసు సహాయం	39
ఆశ్రయం కల్పించినవి	6
న్యాయ సహాయం	1

అందించే సేవలివే..

గృహహింస, బాల్యవివాహాలు, లైంగిక, వరకట్న వేధింపులు, అత్యాచారం, మహిళల అక్రమ రవాణా, దాడులు, సైబర్ నేరాల్లో బాధితులకు అండగా నిలవడం, నిస్సహాయ స్థితిలో ఉండే వారికి ఆశ్రయం, రక్షణ కల్పించడంతో పాటు న్యాయసహాయం కూడా అందిస్తారు.

● శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రి వద్ద ఈ వన్‌స్టాప్ కేంద్రం 24 గంటలు అందుబాటులో ఉంటుంది.

● బాధితులు నేరుగా కేంద్రానికి వచ్చి ఫిర్యాదు చేయొచ్చు.

● వీలు కుదరని పరిస్థితిలో టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 112, 181తో పాటు 08942-278966, 94921 46378, 91107 93708 నంబర్లను సంప్రదించి అత్యవసర పరిస్థితిని తెలియజేయొచ్చు.

● సేవలందించేందుకు కేంద్రం నిర్వహణాధికారిణితో పాటు సైకో సోషల్ కౌన్సెలర్, ఇద్దరు కేస్ వర్కర్లు, పోలీస్ ఫెసిలిటేషన్ ఆఫీసర్(ఏఎస్సై), పారా మెడికల్ సిబ్బంది, సహాయకులు ఉంటారు.

ఏడడుగులు తడబడకుండా..

ఇటీవల వన్‌స్టాప్ కేంద్రంలో కాబోయే జంటలకు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల్ని ఎలా పరిష్కరించుకోవాలో దానిపై అవగాహన కల్పిస్తున్నారు. పెళ్లి సంబంధం కుదిరిన తర్వాత స్వచ్ఛందంగా ముందుకొచ్చినవారికి ఉచితంగానే ఈ సేవలందిస్తున్నారు. ఆర్థిక, కుటుంబ వ్యవహారాలపై అవగాహన కల్పిస్తున్నారు. 'అక్టోబర్‌లో 14 జంటల మధ్య సమస్యలు సమసిపోయేలా కౌన్సెలింగ్ ఇచ్చాం. ఎవరైనా సేవలు పొందొచ్చు' అని కేంద్రం నిర్వహణాధికారి హిమబిందు తెలిపారు.

ఆత్మీయ ఆసరా..!

● ఆటిజం పిల్లల కోసం 4 ప్రత్యేక కేంద్రాలు



న్యూస్‌టుడే, గార

ఆటిజం (బుద్ధిమాంద్యం) బాధిత చిన్నారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. వారికి మెరుగైన చికిత్సతో పాటు తర్ఫీదు అందించేందుకు ప్రత్యేక కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతోంది. బాధితులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, సైకాలజీ నిపుణులతో ప్రత్యేక బోధన అందించేందుకు కృషి చేస్తోంది.

జిల్లాలో వివరాలిలా...

భవిత కేంద్రాలు:	30
విద్యార్థులు:	1,958 మంది
మానసిక వైకల్యం ఉన్నవారు:	823
అభ్యసన వైకల్యం:	1,067
ఆటిజం బాధితులు:	68 మంది

● శ్రీకాకుళం ఎ.వి.ఎన్.ఎం. హైస్కూల్, కాశీబుగ్గ, ఇచ్ఛాపురం, పొందూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

● గుర్తించిన పాఠశాలల్లో కేంద్రం ఏర్పాటుకు రెండేసి చొప్పున గదులు కేటాయిస్తారు.

● మూడు ట్రై సైకిళ్లు వెళ్లేలా దారి నిర్మాణం, అధునాతన సౌకర్యాలు, బోధనా సామగ్రి సమకూర్చేందుకు ఒక్కో కేంద్రానికి రూ.32.75 లక్షల చొప్పున వెచ్చిస్తున్నారు.

● రూ.25.75 లక్షలతో రెండు డిజేబుల్ ఫ్రెండ్లీ టాయిలెట్లు నిర్మించనున్నారు.

● ఇద్దరు ప్రత్యేక ఉపాధ్యాయులతో పాటు సైకాలజిస్టు, ఫిజియో, స్పీచ్ థెరపిస్టులు, ఆయాల నియామకం చేపడతారు.

● వచ్చే విద్యా సంవత్సరంలో మరో రెండు గదులు అదనంగా నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు.

● జిల్లాలో నాలుగు పీఎం పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా చోట్ల అధునాతన సౌకర్యాలు కల్పించనున్నారు. భవిత కేంద్రాలకు సమాంతరంగా ఇవి కొనసాగుతాయి.

● మేధోపరమైన, అభ్యాసన వైకల్యం ఉన్న వారికి సైతం ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

త్వరలో అందుబాటులోకి సేవలు..

జిల్లాలో నాలుగు పీఎంశ్రీ పాఠశాలల్లో ఆటిజం బాధితుల కోసం ప్రత్యేక కేంద్రాలు మంజూరయ్యాయి. సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపట్టాం. నాణ్యమైన చికిత్సతో పాటు భావ వ్యక్తీకరణ, సామాజిక నైపుణ్యాలు పెంపొందించేందుకు ఇవి దోహదపడతాయి. సిబ్బంది నియామకం పూర్తయ్యాక సేవలు అందుబాటులోకి వస్తాయి.
– బి.గోవిందరావు, సహిత విద్య జిల్లా సమన్వయకర్త, శ్రీకాకుళం

నిర్లక్ష్యంగా ఇక్కడ..

ఈ చిత్రంలో అసంపూర్తిగా కనిపిస్తున్నది బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం. 2020లో రూ.1.78 కోట్లతో పనులు చేపట్టారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో మధ్యలో ఆపేశారు. ఎన్నికల ముందు పూర్తికాకుండానే శాసనసభ మాజీ స్పీకర్ సీతారాం అప్పట్లో ప్రారంభించిన కేంద్రం ప్రస్తుతం ఇలా పనికిరాని మొక్కల మధ్య దర్శనమిస్తోంది. – న్యూస్‌టుడే, బూర్జ

నీరందక అక్కడ..

ఎల్ఎన్‌పేట మండలం ముంగెన్నపాడు పెద్ద చెరువు దుస్థితి ఇది.. పూర్తిగా గుర్రపుడెక్కతో ఇలా నిండిపోయింది. ఆక్రమణతో కుచించుకుపోవడంతో పూర్తిస్థాయిలో సాగునీరందడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏపీవో శ్రీదేవి మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో గుర్రపుడెక్క తొలగిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

కనిపించట్లేదా విధ్వంసం..!

● బూర్జ మండలంలో యథేచ్ఛగా కంకర, మట్టి తవ్వకాలు

చుట్టూ.. పచ్చని కొండలు. ఏం చేసినా ఎవరూ అడగరనే ధైర్యంతో ప్రకృతి వనరులకు తూట్లు పొడుస్తున్నారు. బూర్జ మండలంలో కంకర, మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. అభివృద్ధి, లేఅవుట్ల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారు. అనుమతులు లేకపోయినా కొండలు, చెరువులను తవ్వేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు.

న్యూస్‌టుడే, బూర్జ

బూర్జ మండలంలో లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో మట్టి, గ్రావెల్‌కు డిమాండ్ పెరిగింది. ఇదే అదనుగా స్థానిక నాయకులతో కొందరు చేతులు కలిపి దందాకు తెరలేపుతున్నారు. ముఠాగా ఏర్పడి పగలు బేరాలు కుదుర్చుకుని రాత్రుళ్లు పొక్లెయిన్లు, ట్రాక్టర్లు, టిప్పర్లతో కొండలను కొల్లగొడుతున్నారు. పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం కార్యాలయాలకే పరిమితం కావడంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పూలు, ఆరు కాయలుగా సాగుతోంది.

వాహనాలను సీజ్ చేస్తాం..

గట్లు, కొండలు, ప్రభుత్వ స్థలాల్లో తవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అన్ని వేళల్లో నిఘా పెడుతున్నాం. అక్రమంగా కంకర తరలిస్తే సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. – వై.వి పద్మావతి, తహసీల్దారు, బూర్జ

అక్రమాలు ఇదిగో..

● బూర్జమానుగూడ కొండపై పది నెలలుగా కంకర తవ్వేస్తున్నారు. ఆదివాసీలు తవ్వకాలొద్దని అడ్డుపడినా 'నాయకులు, అధికారులకు చెప్పాం. అనుమతులు ఉన్నాయ్. మధ్యలో ఆపడానికి మీరెవరు' అంటూ స్థానికులను బెదిరిస్తున్నారు.

● కొల్లివలస గురుకుల పాఠశాల వద్ద, తోటవాడ పరిధిలో జేగురు (ఎర్రమట్టి)కొండ, ఉప్పినివలస వద్ద కంది కొండ, వైకుంఠపురం, కొరగా, కటకమయ్యపేట రెవెన్యూ పరిధిలో విష్ణు కొండలో నిత్యం గ్రావెల్, ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి.

● హరిపురం పరిధిలో మట్టి తవ్వకాలకు అడ్డూఅదుపు లేదు. పాలవలస, లాభాం, బూర్జ, అల్లెన గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. చీడివలస-గంగంపేట మధ్యలో వంశధార, నాగావళి నదుల అనుసంధాన కాలువ గట్లను వదల్లేదు.

చేతిలో నిధులు.. గాలిలో పనులు..!

● వంశధార-నాగావళి అనుసంధానం పనులపై స్పష్టత కరవు

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

వంశధార- నాగావళి నదుల అనుసంధానం పనుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు పడకేశాయి. వాటిని గాడిలో పెట్టేందుకు కూటమి సర్కారు కొలువుదీరగానే నిధులు కేటాయించింది. అది జరిగి నెలలు గడిచిపోతున్నా అడుగులు ముందుకు పడట్లేదు.

బూర్జ మండలం సింగన్నపాలెం వద్ద పనికిరాని మొక్కలతో నిండిన అనుసంధానం కాలువ

పనుల తీరు ఇలా..

అంచనా వ్యయం:	రూ.145.34 కోట్లు
ఖర్చు చేసింది:	రూ.107.63 కోట్లు
భూసేకరణకు కేటాయింపు:	రూ.51.18 కోట్లు
మట్టి పనులకు:	రూ.56.45 కోట్లు
పనులు పూర్తయ్యింది:	74 శాతం

చొరవ తీసుకుంటే కదలిక..

అనుసంధానం పనులకు మంత్రి మండలి పచ్చ జెండా ఊపి.. వంశధార ప్రాజెక్టులో నిధులు సైతం కేటాయించింది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తాజా పరిస్థితులకు అనుగుణంగా అంచనాలు రూపొందించాల్సిన అవసరం కనిపిస్తోంది. ఆ దిశగా నేతలు, అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో పనుల్లో కదలిక లేకుండాపోయింది.

● మట్టి పనులు 90.24 శాతం, గట్టు పనులు 27.06 కి.మీ. మేర పూర్తి చేశారు. అనంతరం వైకాపా వదిలేయడంతో కాలువల్లో ఎక్కడికక్కడ పూడిక, పనికిరాని మొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నాయి.

ఇది పరిస్థితి..

● ఇంకా 6.52 కి.మీ. మేర కాలువ గట్టు పనులు, సీఎం, సీడీ స్ట్రక్చర్ల నిర్మాణం 37.56 శాతం పూర్తి చేయాలి. 8 శాతం భూసేకరణ చేపట్టాలి. 48 ఎకరాలకు రూ.8.10 కోట్లు నష్ట పరిహారం చెల్లించాలి.

● అనుసంధానం జరిగితే ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లోని 5 వేల ఎకరాల్లో కొత్త ఆయకట్టుకు, నారాయణపురం ఆనకట్ట కింద ఉన్న 18,527 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు స్థిరీకరించొచ్చు.

చర్యలు తీసుకుంటాం..

అనుసంధానం పనులు పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. సానుకూలంగా స్పందించారు. వీలైనంత త్వరగా పనులు పునః ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.
– కూన రవికుమార్, ఎమ్మెల్యే, ఆమదాలవలస

మిల్లర్ల అదనపు దందా..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట

రైసు మిల్లు వద్ద ధాన్యం వాహనాలతో నిరసన

మిల్లర్ల దందాకు రైతన్నలు అన్యాయమవుతున్నారు. కొనుగోలు ప్రక్రియపై ప్రభుత్వం చెబుతున్న మాటలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోతోంది. ఇందుకు ఉదాహరణ ఈ ఘటనలే. మిల్లర్లు 6 నుంచి 4 కిలోల వరకు అదనంగా తీసుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే దిక్కున్న చోట చెప్పుకోండంటున్నారు. కంబకాయ గ్రామానికి చెందిన సిరిసెల్ల సింహాచలం అనే రైతు 50 బస్తాల ధాన్యానికి బుధవారం ట్రక్ షీట్ జారీ అయింది. ఈమేరకు నరసన్నపేటలోని బాలాజీ మిల్లుకు ధాన్యం కేటాయించగా, సంబంధిత మిల్లు యజమాని ఆరుకిలోల అదనపు తూకానికి పట్టుబట్టారు. ఇందుకు రైతు ఒప్పుకోలేదు. బస్తాలతో కూడిన వాహనాన్ని నేరుగా తహసీల్దారు కార్యాలయానికే తరలించి జరిగిన అన్యాయాన్ని అధికారులకు చెప్పారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ ఘటనతో మిల్లర్లు చెప్పినంత ఇవ్వాల్సిందే.. లేకుంటే నష్టపోయేది అన్నదాతేనని రుజువవుతోంది. కొనుగోలు కేంద్రం నుంచి తేమశాతంతో పాటు అన్నీ సక్రమంగా ఉన్నా, మిల్లర్ల మెలికలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



(c) eenadu

విభాగిని పైకి దూసుకెళ్లిన లారీ

జాతీయ రహదారిపై ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట పంచాయతీ కింతలమిల్లు వద్ద మంగళవారం రాత్రి ఓ లారీ బ్రేకు ఫెయిలై విభాగినిపై దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రధాన రహదారి పైకి లారీ వెళ్లకుండా డివైడర్‌పై నిలిపేశాడు. ఈ లారీ ఒడిశా నుంచి విశాఖపట్నం వైపు వెళ్తోంది. దీనికి సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని ఎచ్చెర్ల పోలీసులు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

లేబర్ కోడ్‌లు రద్దు చేయకుంటే పోరాటమే

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసగా మార్చే లేబర్ కోడ్‌లు రద్దు చేయకుంటే పోరాటం చేస్తామని అఖిలపక్ష కార్మిక, రైతు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలిపారు. లేబర్ కోడ్ నోటిఫికేషన్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అన్ని పంటల కొనుగోలుతో మద్దతు ధర గ్యారంటీ చట్టం అమలు చేయాలని డిమాండు చేశారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా రూపొందించి కార్మికుల శ్రమ దోపిడీకి కార్యాచరణ సిద్ధం చేస్తోందని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.మోహనరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, పి.ప్రసాదరావు, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ తాండ్ర ప్రకాష్, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు చిక్కాల గోవిందరావు, ఐఎఫ్‌టీయూ నాయకులు కృష్ణవేణి, ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రిప్రజంటేటివ్‌ల సంఘ నాయకుడు వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు

రాజ్యాంగ ప్రవేశికను అనుసరించాలి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాజ్యాంగ ప్రవేశికను అందరూ అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాసదన్ ఆవరణలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విశిష్టతను వివరించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశికను అదనపు న్యాయమూర్తులతో కలిసి కోర్టు సిబ్బందితో చదివించారు. జిల్లా అదనపు న్యాయమూర్తులు పి.భాస్కరరావు, వివేక్ ఆనంద్ శ్రీనివాస్, ఎస్ఎం ఫణికుమార్, పోక్సో జడ్జి ఎన్.సునీత, సివిల్ జడ్జిలు ఎం.శ్రీధర్, ఆర్.శాంతిశ్రీ, కె.అనురాగ్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రవేశికను చదువుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, అదనపు జడ్జిలు, సిబ్బంది

పెద్దపాడు రోడ్డులో భారీ వాహనాల రాకపోకల నిలిపివేత

స్పందనకు వందనం

శ్రీకాకుళంనేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పెద్దపాడు రోడ్డులో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని 'ఈనాడు'లో ఈ నెల 25న 'నిత్య నరకం' శీర్షికతో ప్రచురితమైన కథనంపై శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్ వివేకానంద స్పందించారు. గ్రామీణ సీఐ పైడపునాయుడితో సమీక్షించి భారీ వాహనాలు పెద్దపాడు రోడ్డులోకి అనుమతించకుండా ఆంక్షలు విధించాలని స్పష్టం చేశారు. వాటిని కొత్త రోడ్డు మీదుగా నగరంలోకి వచ్చేలా వీలు కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు పాత్రునివలస రోడ్డు మీదుగా జాతీయ రహదారికి మళ్లించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన పోలీసు సిబ్బందిని నియమించాలని గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సై రామును ఆదేశించారు. రద్దీ సమయాల్లో పశువులను విడిచి పెట్టకుండా గ్రామస్థులతో మాట్లాడాలన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇద్దరు హోంగార్డులు పెద్దగెడ్డ, పెద్దపాడు పై వంతెన వద్ద నియమించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

బీఆర్ఏయూలో ప్రొటోకాల్ రగడ

పాలనా భవనం ప్రారంభ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు గైర్హాజరు

పరిపాలనా భవనాన్ని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య రజని

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో రూ.36 కోట్లతో నిర్మించిన పరిపాలనా భవనాన్ని ఉపకులపతి ఆచార్య కె.ఆర్.రజని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ గత ఉపకులపతులు కె.రామ్‌జీ, నిమ్మ వెంకటరావు కృషి, వర్సిటీ ఉన్నతాధికారుల ప్రయత్నంతో ఈ అధునాతన భవనం అందుబాటులోకి వచ్చిందన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ బిడ్డికి అడ్డయ్య, ఎస్.వో కె.సామ్రాజ్యలక్ష్మి, ప్రధానాచార్యులు కె.స్వప్నవాహిని, ఎం.అనురాధ, సీహెచ్.రాజశేఖరరావు, ఆర్అండ్‌బీ డీన్ ఎన్.లోకేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల డుమ్మా..

ఈ కార్యక్రమానికి ఆహ్వానించినా జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకాకపోవడంపై వర్సిటీలో చర్చనీయాంశమైంది. భవనం ప్రారంభానికి తయారుచేసిన శిలాఫలకం రూపకల్పనలో ప్రొటోకాల్ పాటించలేదని విమర్శలు రావడంతో అధికారులు వాటిని సరిచేయడంతో సమస్య సద్దుమణిగి సజావుగా కార్యక్రమం ముగిసింది. కొన్ని నెలల కిందట ఈ పరిపాలన భవనాన్ని వర్సిటీ అధికారులు ప్రారంభించి భవనంలో అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత మూడు నెలలు భవనాన్ని వినియోగించలేదు. తాజాగా మరోసారి అధికారికంగా ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులు సమాచారం ఇచ్చి ప్రారంభించినా ఎవరూ హాజరు కాకపోవడం గమనార్హం.

హడావుడిగా ఎందుకు ప్రారంభం?

వర్సిటీ అధికారులు ఇంత హడావుడిగా సరైన సమాచారం ఇవ్వకుండా ఎందుకు ప్రారంభించారో తెలియదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పేర్కొన్నారు. తెదేపా ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుచేసి పరిపాలన భవనం నిర్మించిందన్నారు. విద్యా శాఖ మంత్రి భవనం ప్రారంభోత్సవానికి వస్తానని చెప్పారన్నారు. ఈ వ్యవహారంలో వర్సిటీ అధికారుల తీరు బాగాలేదని, అందుకే తాను కార్యక్రమానికి హాజరుకాలేదని స్పష్టం చేశారు.

యువ మేధ.. సాంకేతిక యోధ!

న్యూస్‌టుడే, పాతబస్టాండ్, పాత శ్రీకాకుళం

ప్రపంచ గమనంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర కీలకంగా మారింది. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములయ్యేలా కేంద్ర ప్రభుత్వం యువ ఏఐ-గ్లోబల్ ఛాలెంజ్ పేరిట పోటీలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందించింది. స్వీయ సాంకేతిక విజ్ఞానాన్ని ఏఐతో అనుసంధానించి దేశానికి ప్రయోజనం కల్పించే దిశగా 4 అంశాల్లో ప్రాజెక్టులు రూపొందించాలని ప్రకటించింది. విజేతలకు రూ.85 లక్షల మేర బహుమతులు అందజేయనుంది.

ఏఐ గ్లోబల్ యూత్ ఛాలెంజ్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

అర్హతలివే..

- 2026 ఫిబ్రవరి 20 నాటికి 13 నుంచి 21 సంవత్సరాల మధ్య ఉన్నవారు అర్హులు.
- మైనర్లకు గార్డియన్‌గా ఎవరైనా ఉండాలి.
- యూత్ ఇండివిడ్యువల్ (ఒకరు), యూత్ టీమ్స్ (ఇద్దరుగా) ఆ పోటీల్లో పాల్గొనొచ్చు.
- దరఖాస్తు చేసుకునే వారు వర్క్ ప్రొటోటైప్, ప్రూఫ్ కాన్సెప్ట్‌లు జత చేయాలి.
- ఆధార్, ఈ-మెయిల్, సెల్‌ఫోన్ వివరాలు, ధ్రువపత్రాలు, స్వీయ నిర్ధారిత పత్రం అప్‌లోడ్ చేయాలి.

నూతన ఆలోచనలకు వేదిక

★ స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, మై భారత్, డిజిటల్ ఇండియా భాషిణి డివిజన్ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టాయి. యువతలో నూతన ఆలోచనలు పెంపొందించడానికి ఇది వేదిక కానుంది. జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీల ద్వారా సాంకేతిక నైపుణ్యాలు ప్రదర్శించడానికి వీలు కలుగుతుంది.

ఫిబ్రవరిలో బహుమతుల ప్రదానం

- దేశవ్యాప్తంగా 20 ప్రాజెక్టులు ఎంపిక చేస్తారు. తొలి స్థానాలు దక్కించుకున్న మూడు సొల్యూషన్లలో ఒక్కొక్కరికీ రూ.15 లక్షలు, తర్వాత వచ్చిన మూడింటిలో ఒక్కొక్కరికీ రూ.10 లక్షలు, రెండు ప్రత్యేక గుర్తింపు పురస్కారాలకు రూ.2 లక్షలు చొప్పున అందజేయనున్నారు. విజేతలకు 2026 ఫిబ్రవరిలో దిల్లీలో నిర్వహించనున్న ఏఐ సదస్సులో బహుమతులు ప్రదానం చేస్తారు.
- విజేతలకు ప్రయాణ ఖర్చులను ప్రమాణాలకు అనుగుణంగా నిర్వాహకులే ఏర్పాటు చేస్తారు. 17 సంవత్సరాలు లోపు ఉండే విజేతల బహుమతులు వారి గార్డియన్ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

30 వరకు గడువు

★ ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30 వరకు https://impact.indiaai.gov.inలో దరఖాస్తు చేసుకోవాలి. ఆంగ్లంలోనే ప్రాజెక్టులు అప్‌లోడ్ చేయాలి. ★ ముందుగా దరఖాస్తు, స్క్రీనింగ్, ఎవల్యూషన్ ప్రక్రియలుంటాయి. రెండో రౌండ్‌లో 10 రోజుల దృశ్యమాధ్యమంలో బూట్ క్యాంప్, ప్రాజెక్టు విస్తృతి, సవరణ, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ ఉంటుంది. మూడో రౌండ్‌లో తుది ఎంపిక, ప్రాజెక్టు ప్రజెంటేషన్ ఉంటాయి.

ప్రాజెక్టుల రూపకల్పన ఇలా..

దేశ ప్రగతికి అవసరమైన అంశాల్లో కృత్రిమ మేధ ఆధారంగా 4 ప్రాజెక్టులు రూపొందించాలి. ★ వ్యవసాయం, రవాణా, పారిశ్రామిక, పర్యావరణ రంగాల్లో ఏఐ సాంకేతికత వినియోగాన్ని వివరించాలి.

★ యువత మానసిక శ్రేయస్సు, వృద్ధుల అవసరాలు, విద్య, పోషకాహారం, దివ్యాంగ విద్యార్థులకు ఏఐ ద్వారా ఏం చేయగలరో చూపాలి.

★ విభిన్నంగా నూతన విధానంలో అభివృద్ధికి ఏఐ సహకారంపై వైల్డ్ కార్డ్, ఓపెన్ ఇన్నోవేషన్‌పై ప్రాజెక్టు రూపొందించాలి.

★ భవిష్యత్తులో మౌలిక వసతుల కల్పన, సుందర నగరాల నిర్మాణం, గ్రీన్ ఎనర్జీ, వ్యర్థాల నుంచి సంపద, ప్రజలకు సేవలందించటం, వాతావరణం వంటి విషయాల్లో ఏఐ సహకారం అందిపుచ్చుకోవడం.

భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో భజన మందిరాల నిర్మాణానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ తెలిపారు. నిర్మాణ స్థలం ఆధారంగా మందిరాలను ఏ, బీ, సీ విభాగాలుగా కేటాయించి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. స్థల వివరాలు, యజమాని ఎన్‌వోసీ జత చేసి శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డులోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

ఉద్యోగోన్నతులు ఇచ్చే వరకు ధర్నా కొనసాగిస్తాం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సచివాలయాల్లో పని చేస్తున్న ఆరోగ్య కార్యదర్శులకు ఉద్యోగోన్నతులు ఇచ్చే వరకు ధర్నా కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు అన్నారు. ఏపీ విలేజ్, వార్డు హెల్త్ అసోసియేషన్, సీఐటీయూ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మురళి, పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య కార్యదర్శులకు ఏఎన్ఎంలుగా ఉద్యోగోన్నతులు కల్పించాలని గతేడాది అక్టోబరులో జీవో ఇచ్చినప్పటికీ జిల్లాలో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉద్యోగుల మధ్య సమన్వయ లోపం కారణంగా సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారని.. ఈ విషయమై కలెక్టర్, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని న్యాయం చేసే వరకు ధర్నా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి డి.సాయిప్రసాద్, దేవాది వాసు, సచివాలయ హెల్త్ సెక్రటరీ సంఘ అధ్యక్షురాలు డి.ఝాన్సీ, పద్మప్రియ, మాధవి, అరుణ, రమ, చిన్ని, హేమలత, జీవిత తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు

యువకుడి హత్య కేసులో ఐదుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ విజయ్‌కుమార్

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: గోపీనాథపురం ప్రాంతంలో మతిస్థిమితం లేని వ్యక్తి కొమనాపల్లి పద్మనాభంను కొట్టి చంపిన కేసులో చితారు చంద్రశేఖర్, దవళ నర్సింగరావు, దవళ రాంబాబు, దుప్పట్ల మల్లేశ్వరరావు, దవళ రామరాజులను బుధవారం అరెస్టు చేసినట్లు టెక్కలి సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. ఆయనతో ప్రమాదం ఉంటుందని ముందస్తు పథకం ప్రకారం హతమార్చారని చెప్పారు. ఈ నెల 23న రాత్రి ఏడు గంటల సమయంలో నిందితులతో పాటు మరికొంతమంది ఇనుపరాడ్లు, కర్రలతో దాడి చేయగా క్షతగాత్రుడు శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దాడి చేసిన వారిని బుధవారం మధ్యాహ్నం రావివలస రోడ్డు కూడలిలో అదుపులోకి తీసుకుని దాడికి ఉపయోగించిన ఇనుపరాడ్లు, కర్రలు, రక్తంతో ఉన్న దుస్తులు, చరవాణులను స్వాధీనం చేసుకున్నామని సీఐ పేర్కొన్నారు. పలాస కోర్టులో హాజరుపర్చిన అనంతరం రిమాండుకు తరలించినట్లు చెప్పారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థి ఆత్మహత్య కేసులో ముగ్గురు..

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థి ప్రత్తిపాటి సృజన్ (20) ఆత్మహత్యకు సంబంధించిన కేసులో ముగ్గురు సీనియర్ విద్యార్థులను అరెస్టు చేసినట్లు ఎచ్చెర్ల ఎస్సై జి.లక్ష్మణరావు బుధవారం తెలిపారు. ఈ 12న చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో సృజన్ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులను ప్రాథమికంగా అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురు ప్రమేయం ఉన్నట్లు గుర్తించామన్నారు. మిగితా విద్యార్థులను విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

వివాహిత బలవన్మరణం కేసులో నిందితుడు..

రాజాం, న్యూస్‌టుడే: వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుడిని బుధవారం అరెస్టు చేసినట్లు రాజాం ఎస్సై వై.రవికిరణ్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం బాలేరు గ్రామానికి చెందిన ఉర్లాపు సావిత్రి (44)కి కొత్తూరు మండలం కొత్తూరు పారాపురం గ్రామానికి చెందిన గణపతితో 16 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. పాలకొండలోని ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్న బూర్జ మండలం కేకే రాజపురం గ్రామానికి చెందిన కంఠ మన్మథకుమార్ రుణం ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి సావిత్రిని వలలో వేసుకున్నాడు. దీంతో భర్తతో మనస్పర్థలు వచ్చి దూరమైంది. రాజాం సారథి రోడ్డులోని ఓ అద్దె ఇంట్లో ఉంటూ.. పట్టణంలోని ఓ వస్త్రదుకాణంలో పనికి చేరింది. ఈ క్రమంలో మన్మథకుమార్ శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. దీంతో ఈనెల 23న రాత్రి పంకాకు ఉరివేసుకుని మృతిచెందింది. నిందితుడి వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్టు చేశామని ఎస్సై చెప్పారు. కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారన్నారు.

సెప్టిక్ ట్యాంకు గోతిలో పడి బాలుడి మృత్యువాత

కొంకి భవ్యాన్ (పాత చిత్రం)

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక మండాపొలంకాలనీ- 7 వ వీధిలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి సెప్టిక్ ట్యాంకు గోతిలో పడి కొంకి భవ్యాన్(6) అనే బాలుడు బుధవారం మృతిచెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. స్థానికుల కథనం మేరకు బాలుడు ఇంటి మెట్లపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ పక్కన నిర్మాణంలో ఉన్న ఓ ఇంటి సెప్టిక్ ట్యాంకు రేకులపై పడి లోపలికి జారిపోయాడు. లోపల సగం వరకు నీరు ఉండటంతో మునిగిపోయి మృతి చెందాడు. ఆచూకీ కోసం వెతికిన కుటుంబ సభ్యులు గంట తర్వాత సెప్టిక్ ట్యాంకును పరిశీలించేసరికి విగతజీవిగా కనిపించాడు. రేకులపై పడిన సమయంలో శబ్దం వచ్చిందని, అయితే బాలుడి పడిన విషయాన్ని గుర్తించలేకపోయామని సమీపంలో నివాసముంటున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆర్మీ ఉద్యోగి అయిన హరిబాబు, మంగ దంపతులకు ఇద్దరు కుమారులుండగా, చిన్నవాడైన భవ్యాన్ స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. పెద్దకుమారుడి ఆరోగ్యం బాగోలేక పోవడంతో చిన్నకుమారుడి పైనే ఆశలన్నీ పెట్టుకున్నారు. అనుకోని ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

పంట కాలువలో జారి పడి మృతి

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: పంట కాలువలో ప్రమాదవశాత్తు జారి పడి ఓ వ్యక్తి మృతి చెందారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం పెద్దపాడు పంచాయతీ పరిధి ముద్దాడపేటకు చెందిన ముద్దాడ తారకేశ్వరరావు (40) సమీపంలోని పంట కాలువలో పడి ఉండటాన్ని స్థానికులు బుధవారం గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని శ్రీకాకుళం నగరంలోని సర్వజనాసుపత్రికి తరలించారు. అతని భార్య రమణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కె.రాము తెలిపారు.

చిలకలూరిపేటలో జిల్లా వాసి దుర్మరణం

కన్నంనాయుడు (పాతచిత్రం)

లావేరు, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం స్వగ్రామాన్ని విడిచిపెట్టి కుటుంబంతో వలస వెళ్లిన వ్యక్తి విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. లావేరు మండలం వాళ్లేపేట గ్రామానికి చెందిన వాళ్లె కన్నంనాయుడు(38) చిలకలూరిపేటలో కూలి పనులకు వలసపోయాడు. మంగళవారం రాత్రి ఊక లోడుతో వెళ్తున్న లారీపై ఉన్న సమయంలో విద్యుత్తు తీగలు తాకడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కన్నం నాయుడికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈయన తండ్రి ఏడాది కిందట అనారోగ్యంతో మృతి చెందగా.. ప్రస్తుతం తల్లి అనారోగ్యంతో మంచం పట్టింది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

గ్రిగ్స్ పోటీలకు ఏర్పాట్లు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అంతర జిల్లా పాఠశాలల క్రీడా పోటీలకు (గ్రిగ్స్) ఏర్పాట్లు జరుగుతున్నాయి. నియోజకవర్గాలకు పంపిణీ చేయనున్న జ్ఞాపికలు, ఉపకరణాలను బుధవారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి పరిశీలించారు. మండల స్థాయిలో ప్రారంభమైన పోటీలు వచ్చే నెల 1 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా డిసెంబరు 2 నుంచి 12 వరకు..జిల్లా స్థాయి తుది పోటీలు డిసెంబరు 18 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రిగ్స్ కార్యదర్శి టి.శ్రీనివాసరావు, పీడీ, పీఈటీ సంఘ కార్యదర్శి ఎంవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘట్కా జిల్లా జట్లకు అభినందన

కర్నూలులో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న ఎస్‌జీఎఫ్ అండర్-14, 19 ఘట్కా రాష్ట్ర స్థాయి పోటీలకు బాలబాలికల జట్లు ఎంపికయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని పాఠశాల క్రీడల ఫెడరేషన్ కార్యాలయంలో బుధవారం క్రీడాకారులు జిల్లా ఉప విద్యాశాఖాధికారి విజయకుమారిని కలిశారు. ఆమె వారిని అభినందించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. వ్యాయామోపాధ్యాయురాలు స్వాతి, శిక్షకుడు హర్షవర్దన్ పాల్గొన్నారు.

EENADU Classifieds

JOBS

ఉచిత శిక్షణ, భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు. గాజువాకలో. అర్హత: 10 ఆపైన. వయసు: 18-30. ✆ 9573366622, 9959617457.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

జాతీయ బాలికల కబడ్డీ పోటీలకు ఎంపిక

చంద్రలేఖ, గీతిక, మేఘన

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: హరియాణాలో గురువారం నుంచి నిర్వహించనున్న జాతీయ బాలికల కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ముగ్గురు క్రీడాకారిణులు ఎంపికయ్యారు. జీరు చంద్రలేఖ (కొత్తపేట), పాత్రుని గీతిక (కోటబొమ్మాళి), అఖరకండి మేఘన (నౌగాం) ఎంపిక కాగా..చంద్రలేఖ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా వ్యవహరించనుంది. క్రీడాకారిణిలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ గొండు శంకర్, అధ్యక్ష, కార్యదర్శులు నక్క రామకృష్ణ, సాధు ముసలినాయుడు, నిర్వాహక కార్యదర్శి శ్రీనివాసరావు అభినందించారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	215	235

ఈనాడు
దినపత్రికలలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

వ్యాపారిపై ఫిర్యాదు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాసకు చెందిన వ్యాపారి కొరాడ శ్రీనివాసరావుపై కంబిరిగాం వీఆర్వో బి.వెంకటరావు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంబిరిగాం ప్రాంతంలో శ్రీనివాసరావుకు సంబంధించిన స్థలంలో కంకర వినియోగంపై భూగర్భ శాఖాధికారులు నోటీసు జారీ చేశారు. అది పలాస తహసీల్దార్ ద్వారా శ్రీనివాసరావుకు అందజేయాల్సి ఉంది. అందులో భాగంగా కంబిరిగాం వీఆర్వో వెంకటరావు నోటీస్ పట్టుకొని బుధవారం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లారు. ఆయన లేకపోవడంతో ఫోన్ చేయగా కులం పేరుతో దూషిస్తూ, బెదిరించారని తర్వాత సాయంత్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా దుర్భాషలాడారని వీఆర్వో వెంకటరావు ఫిర్యాదు చేశారు. వెంకటరావుతోపాటు మండలానికి చెందిన వీఆర్వోలు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. దీనిపై ఎస్సై నరసింహమూర్తి మాట్లాడుతూ ఫిర్యాదు అందిందన్నారు.

వరకట్న వేధింపులను ఉపేక్షించొద్దు

పాతబస్టాండ్: వరకట్నం కావాలని వేధించిన వారికి కఠిన శిక్షలుంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో బుధవారం మహిళా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరకట్నం కావాలని బాధించిన వారిని ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఈ తరహా కేసుల్లో ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సీఐ నారీమణి, సీనియర్ న్యాయవాది ఇందిరాప్రసాద్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్‌లకు కంప్యూటర్లు..!

న్యూస్‌టుడే, జి.సిగడాం

విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కార్యకలాపాల నిర్వహణ, జిల్లా, రాష్ట్ర స్థాయి నివేదికలు సకాలంలో పంపేలా స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలలకు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కొత్త కంప్యూటర్లు సమకూర్చింది. గతంలో నివేదికలు రూపొందించడానికి ఉపాధ్యాయులు ఇంటర్నెట్ కేంద్రాలపై ఆధారపడేవారు. బిల్లుల చెల్లింపునకు సొంత నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఇటీవల అవసరమైన సామగ్రి, రూటర్లు అందజేయడంతో ఉపశమనం లభించింది.

ఉపాధ్యాయులకు తొలగిన ఇబ్బందులు


ఎందువ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో వివరాలు నమోదు చేస్తున్న ఉపాధ్యాయురాలు

విద్యార్థుల ప్రగతి తెలుసుకోవచ్చు..

స్కూల్ కాంప్లెక్సు పరిధిలో ఉపాధ్యాయులకు కంప్యూటర్లు అందించడంతో సమస్య పరిష్కారమైంది. సమాచారం సక్రమంగా అందించడానికి.. విద్యార్థుల ప్రగతి ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలు కలిగింది.

– ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

- జిల్లాలో స్కూల్ కాంప్లెక్స్‌లు: 170
- మంజూరు చేసిన కంప్యూటర్లు: 170

కొత్త విధానంతో మేలు

★ గతంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు సమావేశాలు నిర్వహించేటప్పుడు ప్రధాన అంశాలు, పాఠశాలల్లో విద్యార్థులకు అమలు చేస్తున్న పథకాలు, బోధన పద్ధతులు, విద్యార్థుల సమగ్ర ప్రగతి, ఇతర అంశాలను జిల్లా, రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు సమాచారం అందించాల్సి ఉండటంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడే వారు.

★ ప్రస్తుతం కొత్త కంప్యూటర్లు రావడంతో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో పాఠశాలల నిర్వహణ, ఇతర సమాచారం ఉన్నతాధికారులకు నివేదించడం, ఆన్‌లైన్‌లో పనుల నిర్వహణకు వీలు కలిగింది.

★ ఒక్కో కాంప్లెక్స్‌కు సుమారు రూ.67 వేల విలువ చేసే కంప్యూటర్, స్టేషనరీ అందజేశారు. దీర్ఘకాలంగా నెలకొన్న సమస్య పరిష్కారం కావడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రశ్నిస్తే కేసులు పెడతారా..?

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాకుళం నగర శివారు పాత్రునివలసలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని.. అన్యాయంపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆక్షేపించారు. ప్రభుత్వ బెదిరింపులకు వైకాపా నాయకులు భయపడరని.. ప్రజల హక్కులకు రక్షణగా నిలుస్తూ ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. నాయకులు ఆరంగి మురళీధర్, అందవరపు సూరిబాబు, దుంపల లక్ష్మణరావు, పొన్నాడ రుషి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నశ్రీరాంపురంలో నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో 13 విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఆప్తఋత్వికులతో పాటు మినిలిన విగ్రహాలను పురోహితులు శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

ఆహ్లాదం.. స్వర్గధామం

స్వర్గధామం వద్ద కొలువైన శివుడి విగ్రహం

ఉద్దానం జీడి, కొబ్బరి తోటల మధ్య ఆహ్లాదకరంగా ఉన్న అమలపాడులో శైవ కుటు, ప్రసాదాలు, గ్రామస్థులు అందరూ ఏకమై స్వర్గధామాన్ని పార్కులా తీర్చిదిద్దారు. ముందుగా గ్రామ సింహద్వార నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మినిలిన సొమ్ముతో రూ.30 లక్షలకు పైగా ఖర్చుచేసి 40 సెంట్లలో విస్తరించిన శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టి, మొక్కలు నాటారు. దీంతోపాటు 15 అడుగుల శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మరో వైపు ప్రధాన రహదారి చెంతనే విశ్రాంతి మండపం, దహనవాటిక నిర్మించారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

ప్రతిభ చాటారు.. బహుమతులు పొందారు..

విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు పొందారని కాశీబుగ్గ శ్రీ గురుకుల విద్యాలయం కరస్పాండెంట్ కె.అశోక్‌వర్ధన్ అన్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా డి.సాయిదీత (9వ తరగతి), ఎల్.మేఘనరిత (9వ తరగతి), ఎం.శృతి (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

శిక్షణతో సరి.. యంత్రాలలో మరి

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. అందులో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆసక్తిగల స్వయం ఉపాధి పొందదలిచే వారికి 3 నెలల పాటు కుట్టు శిక్షణ ఇస్తుంది. ఇందులో 75 శాతం హాజరు ఉండి.. నైపుణ్యం పొందిన వారికి కుట్టు యంత్రాలు, ధ్రువపత్రాలు, స్వయం ఉపాధికి 50 శాతం రాయితీతో రూ.2 లక్షల వరకు పెట్టుబడి రుణం ఇస్తామని పేర్కొంది. దీంతో ఆసక్తి ఉన్నవారు శిక్షణ తీసుకున్నారు. తొలి విడతలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు 4 నెలలుగా ఎదురు చూస్తున్నా ఇప్పటికీ కుట్టు యంత్రాలు రాలేదు.

బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పలాస డివిజన్‌లోని అన్ని మండలాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మే నుంచి మూడు నెలల పాటు కుట్టు శిక్షణ ఇచ్చారు. రోజుకు రెండు బ్యాచ్‌ల చొప్పున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మొదటి బ్యాచ్, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు మరో బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చారు.

కుట్టు పనులే కాకుండా ఆర్థికపరమైన అవగాహన కల్పించారు. ఆధునిక యంత్రాలపై సాధన చేయించారు. ఈ మేరకు రోజూ హాజరు నమోదు చేశారు. శిక్షణ తరగతుల్లో 75 శాతం హాజరు ఉన్నవాళ్లకు పరీక్ష నిర్వహించి, కుట్టు యంత్రాలతోపాటు ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తయి నెలలు కావస్తున్నా నేటికీ ఏవీ ఇవ్వలేదు. శిక్షణ పొందిన వాళ్లంతా ఇవి ఎప్పుడు వస్తాయా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

నియోజకవర్గాల వివరాలు

మండలం	నమోదు చేసుకున్న మహిళలు	హాజరైన వారు
పలాస	88	39
పలాస-కాశీబుగ్గ పురపాలిక	341	72
వజ్రపుకొత్తూరు	870	75
మందస	74	50
సోంపేట	90	45
కవిటి	130	120
కంచిలి	110	90
ఇచ్ఛాపురం	160	70
ఇచ్ఛాపురం పురపాలిక	104	95

పంపిణీ చేస్తాం

కుట్టుపై శిక్షణ పొందిన వాళ్లందరికీ యంత్రాలు అందజేస్తాం. లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే పంపిణీ చేస్తాం. – దవళమ్మ, ఈడీ, బీసీ కార్పొరేషన్, శ్రీకాకుళం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఎల్లమ్మ గుడివీధి కాలువలో కల్వర్టు సక్రమంగా లేక.. ఇబ్బంది పడుతున్నాం. - కె.రమణారెడ్డి, ఇచ్ఛాపురం

సమాధానం: ప్రతిపాదనలు పంపించాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తాం. - డి.విక్రమ్, ఏఈ, ర.భ.శాఖ, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

స్పందనకు వందనం

చెత్త తొలగింపు

ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రి ముఖద్వారానికి సమీపంలో రోడ్డుపై చెత్త వేస్తున్నారు. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పురపాలిక దృష్టికి తీసుకొచ్చారు. పుర కమిషనర్ ఎన్ రమేష్ స్పందించారు. పారిశుద్ధ్య అధికారి పి.ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పుర కార్మికులు చెత్త తొలగించి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పలాస పట్టణం: పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.వెంకటలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55శాతం పైగా మార్కులు ఉండాలన్నారు. నెట్, ఏపీసెట్, పీహెచ్‌డీ వంటి అదనపు అర్హతలున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 28లోగా దరఖాస్తు చేయాలని, 29న డెమో, ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందన్నారు.

పాఠశాల ఉందని మరిచారా

బెనుగానిపేట ప్రధాన రహదారిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్కన వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో విద్యార్థులు దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమీప నివాస ఇళ్ల వారికి అవగాహన కల్పించి సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణను వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

తుప్పల్లో స్వచ్ఛ సంకల్పం

పలాస మండలం గొల్లమాకన్నపల్లిలో స్వచ్ఛ సంకల్పం రిక్షా మూలకు చేరింది. రోడ్డు పక్కనే తుప్పల్లో పడి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఇదే విషయం ఎంపీడీవో వసంతకుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

వాడుకనీరు బోరులోకే..

ఇచ్ఛానదీలోని మంచినీటి బోరు మరమ్మతులకు గురైంది. స్థానికులు ఇక్కడ నీటినే సేకరించి తీసుకెళ్తుంటారు. కొందరు అక్కడే స్నానాలు చేస్తుంటారు. బోరు అనంతరం అడుగుభాగాన్ని కాంక్రీట్‌తో మూసివేయకపోవడంతో స్నానపునీరు తిరిగి బోరులోకి చేరుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా ఇంజినీరింగ్ సిబ్బందికి సూచనలు చేస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అల్లుకున్న నిర్లక్ష్యం



జల్లుపుట్టుగ నుంచి రాజపురం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారిలో పలు చోట్ల స్తంభాలకు తీగజాతి మొక్కలు అల్లుకున్నాయి. బైరిపురం వద్ద నియంత్రిక ఉన్న స్తంభానికి మొక్కలు అల్లుకోవడంతో వర్షం పడినప్పుడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

శిథిల కాలువ.. మురుగు నిల్వ

బెల్లుపడ అచ్చమ్మపేట ప్రాంతంలో శివాలయానికి వెళ్లే మార్గంలో కాలువ ధ్వంసమైంది. ఎగువ నివాసాల నుంచి వచ్చే వాడుక నీరు దిగువకు వెళ్లే మార్గంలేక ఇక్కడే నిల్వ చేస్తోంది. వర్షం పడితే మురుగు, వాన నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రాజ్యాంగ విలువలు కాపాడుకుందాం

కల్యాణి స్కూల్లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చిన్నారులు

వివిధ రాష్ట్రాల ప్రజల వస్త్ర సంస్కృతిని చాటి చెబుతున్న ఇచ్ఛాపురం పంజావీధి పుర పాఠశాల విద్యార్థులు

పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

రాజ్యాంగ విలువలు కాపాడుకుందామని వక్తలు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని అన్ని విద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. – న్యూస్‌టుడే బృందం

అధ్యక్షా..

నిత్యం టీవీల్లో వీక్షించే పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాలను విద్యార్థులు కళ్ల ముందు సాక్షాత్కరింపజేశారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలే వేదికగా మాక్ సమావేశాలను జరిపి అధికార, ప్రతిపక్షనేతలగా అవతారమెత్తారు. ఇచ్ఛాపురం మండలం శాసనం, సన్యాసిపుట్టుగ, కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో మాక్ పార్లమెంట్‌ను నిర్వహించారు. ఇచ్ఛాపురం, సోంపేట మండలం గొనకపాడు ఉన్నత పాఠశాలల్లో మాక్ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర పాలనలో అసెంబ్లీ పాత్ర గురించి మనోవికాస నిపుణుడు గణపతి అవగాహన కల్పించారు. వివిధ సమస్యలపై ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు మంత్రులు, అధికార పార్టీ సభ్యుల సమాధానం, స్పీకర్ వ్యవహరించే విధానం, ఇతర అంశాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం/గ్రామీణం, కంచిలి గ్రామీణం, సోంపేట

శాసనం: సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మాక్ పార్లమెంట్

వేడుకగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

శివానందగిరిపై షణ్ముఖుడి కల్యాణం చేస్తున్న అర్చకులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో షష్ఠి వేడుకలు నిర్వహించారు. స్వేచ్ఛావతి అమ్మవారి, శివానందగిరిపై త్రినాథ స్వామి ఆలయాల్లో కొలువుదీరిన దేవేరులకు బుధవారం ఉదయం అభిషేకం, పూజలు, కల్యాణమహోత్సవం జరిపించారు. ఆలయ యువజన సేవాసంఘం, బెల్లుపడ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేసి సేవలందించారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం బెల్లుపడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు.

సామూహిక పూజల్లో పాల్గొన్న భక్తులు

రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలంలో నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పలాస ఈఈ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఇచ్ఛాపురం పట్టణం, మండల వ్యాప్తంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేద్దాం

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌తో దాసరి రాజు తదితరులు

ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పార్టీ బలోపేతం చేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికే పదవులివ్వాలని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తల్లూరి సూచించినట్లు ఇచ్ఛాపురం జనసేన బాధ్యులు దాసరి రాజు తెలిపారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బుధవారం ఇచ్ఛాపురం నియోజకవర్గంపై సమీక్ష నిర్వహించారు. మండల, పురపాలకసంఘ కమిటీల నియామకాన్ని వెంటనే పూర్తి చేయాలని, పార్టీ కోసం నిజాయతీగా పనిచేసిన వారికే స్థానం కల్పించాలని రామ్ సూచించారన్నారు. కంచిలి మండలాధ్యక్షుడు ఈశ్వరరావు, జిల్లా కార్యక్రమ సమన్వయకర్త దివాకర్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కరరావు, వల్లభరావు పాల్గొన్నారు.

పౌరులందరికీ సమన్యాయం

ప్రతిజ్ఞ చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మాధురి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ప్రకారం పౌరులందరికీ సమన్యాయం కల్పిస్తున్నట్లు పలాస జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం కోర్టు ఆవరణలో రాజ్యాంగ పీఠిక చదివి, న్యాయవాదులు, సిబ్బంది తదితరులతో ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. కాశీబుగ్గలోని అంబేడ్కర్ విగ్రహానికి దళిత హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. పుర ఉపాధ్యక్షుడు సురేష్‌బాబు, పాపారావు, కృష్ణారావు, అప్పారావు, తారకేశ్వరరావు పాల్గొన్నారు.

భవిత కేంద్రం.. చిన్నారులకు వరం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, సోంపేట

బాలుడికి వ్యాయామ చికిత్స చేస్తున్న వైద్యురాలు

అడుగు తీసి అడుగు వేయలేరు.. సరిగా మాట్లాడలేరు.. తమ పనులు తాము చేసుకోలేరు.. శారీరక, మానసిక వైకల్యంతో జన్మించిన వారి పరిస్థితి దయనీయం. ఇలాంటి చిన్నారులకు విద్యతోపాటు వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. పిల్లల ఎదుగుదలకు అవసరమైన సేవలందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా సాధారణ స్థాయికి వచ్చేలా మార్పును తీసుకొస్తున్నాయి. భవిత కేంద్రాలు అందజేస్తున్న సేవలను కొందరు అందిపుచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.

నియోజకవర్గ వివరాలు

మండలం	చిన్నారుల సంఖ్య	ప్రత్యేక అవసరాల పిల్లలు
కవిటి	25	225
ఇచ్ఛాపురం	31	300
కంచిలి	25	232
సోంపేట	26	284

మండలానికి ఒకటి చొప్పున..

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి, సోంపేట మండలాల్లో భవిత కేంద్రాలున్నాయి. వీరికి విద్యార్థులను బట్టి ఇద్దరు ఉపాధ్యాయులతోపాటు ఒక ఫిజియోథెరపిస్టు, ఒక స్పీచ్‌థెరపిస్టు సేవలందిస్తారు. ఈ కేంద్రాలకు వచ్చే బాలికలకు రూ. 800, బాలురకు రూ. 600 రవాణా ఖర్చుల కింద బాలల తల్లి బ్యాంకు ఖాతాలో నెలవారీ ప్రభుత్వం జమ చేస్తోంది.

సద్వినియోగం చేసుకోవాలి

భవిత కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి. కొంత మంది తల్లిదండ్రులకు అవగాహన కొరవడుతోంది. దీంతో సేవలపై వారికి అవగాహన కల్పిస్తున్నాం. భవిత కేంద్రానికి తీసుకొచ్చే చిన్నారులకు రవాణా భత్యం కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది.

– భావన, అమూల్య, ఫిజియోథెరపిస్టు, కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి

రైతే దేశానికి వెన్నెముక

సీఎం సందేశ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శిరీష

కవిటి గ్రామీణం, సోంపేట, కాశీబుగ్గ, న్యూస్‌టుడే: రైతే దేశానికి వెన్నెముకని, వారి శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్ అశోక్, పలాస ఎమ్మెల్యే శిరీష అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం కవిటి మండలం రాజపురంలో విప్ అశోక్, కాశీబుగ్గ దరి తాళభద్రలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాయితీలు వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయం మెలకువలు నేర్చుకుని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. అనంతరం సీఎం సందేశ పత్రాలను రైతులకు అందించారు. ఏఎంసీ ఛైర్మన్ మల్లా శ్రీనివాసరావు, తహసీల్దార్లు కల్యాణచక్రవర్తి, మురళీమోహనరావు, ఏవో పి.శిరీష పాల్గొన్నారు. ● ఏవో నర్సింహమూర్తి ఆధ్వర్యంలో సోంపేట మండలం గొల్లగండి, బారువ, తాళ్లభద్ర, మామిడిపల్లి గ్రామాల్లో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు.

గంజాయి రవాణా చేస్తూ ఇద్దరి అరెస్టు

ఇచ్ఛాపురం : ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి అక్కడ నుంచి రోడ్డు మార్గంలో ఇచ్ఛాపురం చేరుకుని రైల్లో సూరత్ వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని బుధవారం పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఎం.చిన్నంనాయుడు తన కార్యాలయంలో తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా గంజాం జిల్లా పటపుర్ గ్రామానికి చెందిన సంజుక్త దాస్, తన భర్తతో కలిసి సూరత్‌లో ఉన్నప్పుడు అక్కడ గంజాయి వ్యాపారి రంజాన్ ప్రధాన్‌తో పరిచయమైంది. ఒడిశాలోని గంజాయి వ్యాపారి కుని పండాతోనూ పరిచయాలున్నాయి. సంజుక్త దాస్ భర్త మృతిచెందడంతో ఆమె కూడా గంజాయి వ్యాపారం ప్రారంభించింది. ఒడిశాలో కుని పండా వద్ద సరకు కొనుగోలు చేసి, సూరత్ తీసుకెళ్లి రంజాన్ ప్రధాన్‌కు విక్రయించేది. ఇదే విధంగా 29 కిలోల గంజాయిని చేరవేసేందుకు తన ప్రాంతానికి చెందిన లోక్‌నాథ్ ప్రధాన్‌తో కలిసి బుధవారం ఇచ్ఛాపురం చేరుకుంది. వీరిని పట్టణ ఇన్‌ఛార్జి ఎస్సై రవివర్మ, పట్టణ పోలీసులు గుర్తించి, తనిఖీ చేసి గంజాయి, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు డొంకూరు విద్యార్థులు

డొంకూరు పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని హేమకుమారి తెలిపారు. అండర్-14 విభాగంలో బి.కార్తీక్, డి.శరత్, డి.గణేష్, సీహెచ్.కార్తీక్, డి.హేమంత్, టి.కోకిల రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 28 నుంచి 30 వరకు అనకాపల్లిలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వీరిని పాఠశాలలో సత్కరించారు. స్కూల్ కమిటీ ఛైర్మన్ కె.జానకిరావు, వ్యాయామోపాధ్యాయుడు వజీర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రేస్‌వాక్‌లో నీరజ్‌కు కాంస్యం

నీరజ్ (మూడో స్థానంలో నిల్చున్న బాలుడు)

సోంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి రేస్‌వాక్ పోటీల్లో బారువ విద్యార్థి జి.నీరజ్ మూడో స్థానంలో నిలిచాడు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన నీరజ్ ఈనెల 24, 25 తేదీల్లో బాపట్లలో జరిగిన పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. సోంపేట మోడల్ స్కూలులో పదోతరగతి చదువుతున్న ఆయనను ప్రిన్సిపల్ డి.చిన్నాజీవర్మ, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామపెద్దలు అభినందించారు.

రెడ్డిక సామాజికవర్గ అభ్యున్నతికి కృషి

ప్రభుత్వ విప్ అశోక్, రెడ్డిక సొసైటీ అధ్యక్షుడు శంకర్‌రెడ్డిని సత్కరిస్తున్న పొత్తంగి రెడ్డిక సంఘ సభ్యులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ద్వారా రెడ్డిక సామాజికవర్గ అభ్యున్నతికి కృషిచేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఏపీ రాష్ట్ర రెడ్డిక సంక్షేమ సొసైటీ అధ్యక్షుడు కొండా శంకర్‌రెడ్డి అన్నారు. వీరిని పొత్తంగి రెడ్డిక సామాజికవర్గ ప్రతినిధులు విప్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సన్మానించారు. రాష్ట్ర పదవిని ఇచ్ఛాపురం నియోజకవర్గ రెడ్డిక సామాజికవర్గ ప్రతినిధి శంకర్‌రెడ్డికి ఇవ్వడం హర్షణీయమని పొత్తంగి రెడ్డిక పెద్దలు పేర్కొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

కాశీబుగ్గ: కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద బుధవారం కార్మిక, రైతు సంఘాల సభ్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేయాలని ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. గణపతి, అజయ్‌కుమార్, వెంకటరావు, నాగేశ్వరరావు, రాజు, డిల్లేశ్వరి పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడి మృతి

వజ్రపుకొత్తూరు గ్రామీణం: పూండి రైల్వేస్టేషన్ సమీపంలో రైలు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు పలాస రైల్వే ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 12 నుంచి ఒంటి గంట సమయంలో ఘటన జరిగిందని, యువకుడి వయసు 30 ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు. ఆత్మహత్య చేసుకున్నాడా! రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడా అనేది తెలియరాలేదన్నారు. మృతుడు తెల్ల చొక్కా, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

కొఠారిలో రీసర్వే

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల పరిధిలో రీ సర్వే చేపడుతున్నట్లు తహసీల్దార్ వెంకటరావు పేర్కొన్నారు. కొఠారిలో బుధవారం రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. గ్రామ పరిధిలో 540 ఎకరాలుండగా 400 ఎకరాలకు సంబంధించి సర్వే పూర్తి చేశామన్నారు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: సారవకోట సచివాలయానికి ఉదయం 10:30 గంటలకు వెళ్తే సిబ్బంది లేరు. తిరిగి 11:30 గంటలకు వెళ్లినప్పటికీ అదే పరిస్థితి. దీంతో సేవలందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - స్థానికులు

★ డిజిటల్ సహాయకుడు ఆధార్ డ్రైవ్ పనిమీద అంగూరు వెళ్లారు. సంక్షేమ సహాయకుడితో కలిసి నేను ఇంటి పన్ను వసూలుకు గ్రామంలోకి వెళ్లాను. మిగతా సిబ్బంది సెలవుపై ఉన్నారు. - లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, సారవకోట – న్యూస్‌టుడే, సారవకోట

టెక్కలి

• టెక్కలి • నరసన్నపేట • పాతపట్నం

అన్నదాతల్లో ఆందోళన

జలుమూరు, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై ఉండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ముందస్తు చర్యగా ధాన్యాన్ని భద్రపరుచుకుంటున్నారు.

జలుమూరు మండలం రావిపాడులో కుప్పలుగా పెట్టిన వరి పంట

నిరంతర కృషితోనే ఫలితాలు

టెక్కలి ఆర్‌సీఎం పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. నిరంతర కృషితోనే విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదుగుతారని పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ అనియమ్మ తెలిపారు. పోటీల్లో డి.ధార్మిక (9వ తరగతి), టి.కార్తిక (9వ తరగతి), ఎస్.ఉమేష్ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

విద్యా ప్రగతికి పోటీతత్వం అవసరం

విద్యా ప్రగతికి పోటీతత్వం ఎంతో అవసరమని పాతపట్నం రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపల్ బి.ప్రభాకర్ అన్నారు. బుధవారం పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి వారికి 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో పి.అనీల్(9వ తరగతి), జి.యక్షిత(8వ తరగతి), వి.కులదీప్(7వ తరగతి) నిలిచారు. ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

అధికారుల అండ.. అక్రమార్కుల దందా

న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

టెక్కలిలో రెవెన్యూ దస్త్రాల మాయ రోజుకో కొత్త సమస్య తెచ్చిపెడుతోంది. మూడు దశాబ్దాల కిందట పంట పొలాలుగా ఉన్న ప్రాంతాలు ప్రస్తుతం కాలనీలుగా అభివృద్ధి చెందాయి. భూములకు విలువ పెరగడంతో పంట పొలాల మధ్య నున్న గెడ్డలు, గోర్జిలు, కాలువలను అక్రమార్కులు కప్పేశారు. దీంతో తెర పైకి కొత్త సమస్యలు వచ్చాయి.

దస్త్రాల మాయతో తెర పైకి కొత్త సమస్యలు

టెక్కలి- చెట్లతాండ్ర రహదారిలో విస్తరణ పనులు

ఏం జరిగింది..?

పురుషోత్తమసాగరం నుంచి ఆదిఆంధ్రవీధి, అయ్యప్పనగర్, భవానీనగర్ మీదుగా పట్టుమహాదేవి కోనేరుకు గోర్జి పోరంబోకు ఉండేది. అక్కడి నుంచి పిల్లల బందకు మరో గోర్జి ఉంది. పిల్లల బంద నుంచి శ్రీనివాసనగర్ మీదుగా తొలుసూరుపల్లి చెరువుకు పంటకాలువ ద్వారా నీరు వెళ్లేది. రెండు దశాబ్దాల క్రితం వరకు ఈ విషయం అందరికీ తెలిసిందే. కాలక్రమేణా శ్రీనివాసనగర్‌లో కాలువ కప్పేసి ఇళ్లు కట్టేయగా, టెక్కలి- చెట్లతాండ్ర రహదారి కింది ప్రాంతంలో కొన్ని వాణిజ్య నిర్మాణాలు జరిగాయి. అక్రమార్కులు అంతటితో ఆగకుండా విలేజ్ రెవెన్యూ మ్యాప్‌ను సైతం తారుమారు చేశారు. పైనుంచి వచ్చిన కాలువ రహదారి కింది ప్రాంతంలో కనుమరుగైపోయింది. ఇక్కడ సెంటు భూమి విలువ సుమారు రూ.10 లక్షలు పలుకుతుండటం గమనార్హం. ప్రస్తుతం పైనుంచి వచ్చే నీటిని కిందికి పంపించేందుకు దారిలేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

నీరు వెళ్లే దారిలేక నిలిచిన మురుగు

తప్పు గుర్తించినా తాత్సారం

టెక్కలి- చెట్లతాండ్ర రహదారి నుంచి తొలుసూరుపల్లి మార్గానికి వెళ్లేందుకు కాలువ నిర్మించాలని ఆ ప్రాంతంలో ఆస్తులు కొనుగోలు చేసిన వారి రిజిస్టర్ డాక్యుమెంట్ తీసుకురావాలని రెవెన్యూ అధికారులు ఇటీవల ఆదేశించారు. అందరూ దస్త్రాలిచ్చినా ఓ వ్యక్తి మాత్రం తీవ్ర కాలయాపన చేశారు. ఎంతో ఒత్తిడి అనంతరం ఒక దస్త్రాన్ని అందజేశారు. అది చూసిన రెవెన్యూ అధికారుల కళ్లు బైర్లు కమ్మాయి. తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించారు. నేడో రేపో ఆక్రమణలు తొలగించి, కాలువకు మార్గం సుగమం చేస్తారని అంతా ఆశించారు. అనంతరం రాత్రికి రాత్రి ఏదో జరిగింది. మార్గం మారిపోయింది. పక్కనే ఉన్న వేరే వారిని కాలువ కోసం స్థలం ఇవ్వాలని రెవెన్యూ, పంచాయతీ, సర్వే అధికారులు ఒత్తిడి పెంచారు. అక్రమార్కులను కాపాడేందుకు రెవెన్యూ యంత్రాంగం పడుతున్న తపన చూసి అంతా ముక్కున వేలేసుకుంటున్నారు.

శాశ్వత పరిష్కారం చూపుతాం

టెక్కలి- చెట్లతాండ్ర మార్గం నుంచి కింది ప్రాంతానికి వెళ్లేందుకు కాలువ గుర్తించలేదు. సమస్యను పరిష్కరించేందుకు సంప్రదింపులు జరుపుతున్నాం. స్థల యజమాని కాలువ నిర్మాణానికి అంగీకరించారు. ఆక్రమాలకు తావు లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతాం. – సత్యం, తహసీల్దార్, టెక్కలి

ఘనంగా నీలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

పూజలందుకుంటున్న నీలమ్మతల్లి

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎంబరాం గ్రామంలో శ్రీనీలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. సర్పంచి గోవిందరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే గోవిందరావు ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేడు మండల స్థాయి క్రీడా పోటీలు

హిరమండలం, న్యూస్‌టుడే: మండల స్థాయి గ్రిగ్స్ క్రీడా పోటీలు గురువారం నుంచి నిర్వహిస్తామని ఎంఈవో కె.రాంబాబు తెలిపారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి సన్ స్కూల్ క్రీడా మైదానంలో పోటీలకు ఏర్పాట్లు చేశారు.

రాళ్లు వేస్తే రోడ్డు పూర్తవుతుందా..?

టెక్కలి ప్రధాన రహదారి నుంచి సింగుపురం వెళ్లే మార్గం నిర్మించేందుకు ఇటీవల రూ.1.60 కోట్లు నిధులు మంజూరయ్యాయి. గుత్తేదారు పనులు ప్రారంభించి, రాళ్లు వేసి వదిలేశారు. కొన్ని నెలలు అవుతున్నా కదలిక లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్‌ను వివరణ కోరగా.. సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

పనిచేయని పథకం.. పట్టని యంత్రాంగం

టెక్కలి పట్టణంలోని కోదండరామవీధి మినీ తాగునీటి పథకం మూడు నెలలుగా పనిచేయడం లేదు. తొలుత బురదనీరు వచ్చేదని, ఆ తర్వాత పూర్తిగా పనిచేయక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సంబంధిత మోటారు నుంచి అదనంగా కుళాయి పాయింట్లు వేయడం వల్ల ఇబ్బంది తలెత్తిందని, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తామన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అద్దె భవనంలో అగచాట్లు..!

కొత్తూరు మండలం పారాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం భవన నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. సుమారు నాలుగేళ్లుగా పనులు ఆగిపోయాయి. దీంతో వేరే దారిలేక సిబ్బంది అద్దె భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇరుకు గది వల్ల ప్రజలు సైతం అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. త్వరలో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పీఆర్ ఏఈ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

శుద్ధజలం.. అందని వైనం

సారవకోట మండలం కుమ్మరిగుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 11 మంది పిల్లలున్నారు. ఈ కేంద్రానికి అందించిన శుద్ధజల పరికరం పనిచేయడం లేదు. రెండేళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని చిన్నారుల తల్లిదండ్రులు చెబుతున్నారు. సహాయకురాలు సమీప బావి నుంచి నీరు తెస్తున్నారని పేర్కొంటున్నారు. పరికరాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామని ఐసీడీఎస్ పీవో వంశీప్రియ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

ఎట్టకేలకు చెత్త తరలింపు

స్పందనకు వందనం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక పాతజాతీయ రహదారిపై చేరివీధి శివారున వేసిన చెత్త కుప్పలకు నిప్పు పెడుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై 'ఇవేం చెత్త పనులు' శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 2న వార్త వెలువడటంతో పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు స్పందించారు. ఆయన సూచనల మేరకు పారిశుద్ధ్య సిబ్బంది వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలించారు.

ఏబీ రహదారికి మరమ్మతులు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో శిథిలమైన ఏబీ రహదారికి మరమ్మతులు చేపట్టలేదు. వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడేవారు. ఈ మార్గం దుస్థితిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు వచ్చాయి. ర.భ.శాఖ అధికారులు స్పందించి, నిధులు మంజూరు చేశారు. బొర్రంపేట నుంచి స్కాట్‌పేట వరకు పనులు చేపడుతున్నట్లు ఆ శాఖ జేఈ గోపాల్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి

జలుమూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. జలుమూరు మండలం సైరిగాం రైతు సేవాకేంద్రంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించాలని, 48 గంటల్లో ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. దళారుల వద్ద విక్రయించి నష్టపోవద్దని సూచించారు. మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు చెల్లించకుంటే జాప్యంతో కొనుగోళ్లు మందకొడిగా సాగుతున్నాయని అన్నదాతలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో తహసీల్దారు జె.రామారావు, సీఎస్ డీటీ జాఫర్ షరీఫ్, ఏవో కె.రవికుమార్ పాల్గొన్నారు.

సైరిగాం సచివాలయంలో వివరాలు తెలుసుకుంటున్న జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

రైతుల అవసరాలు తెలుసుకుందాం

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, వారి అవసరాలను తెలుసుకుని అండగా ఉండాలని కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం పలు చోట్ల 'రైతన్నా.. మీ కోసం' కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు వ్యవసాయంలో సాంకేతికతను అలవరుచుకోవాలని సూచించారు. ఇంటింటా తిరిగి కరపత్రాలు అందించారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. – న్యూస్‌టుడే బృందం

కురిగాంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో..

మాకివలసలో కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

టెక్కలి పట్టణం, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: టెక్కలి సమీపంలోని ఆల్ఫాజెన్ పాఠశాలలో మండలస్థాయి గ్రిగ్స్ పోటీలు బుధవారం ఉత్సాహంగా జరిగాయి. ఖోఖో పోటీల్లో 21 పాఠశాలల నుంచి 590 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖాధికారులు తులసీరావు, చిన్నారావు, పాఠశాల కరస్పాండెంట్ కోట మురళీధర్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి మిశ్రా పోటీలను ప్రారంభించారు. క్రీడా పోటీల డివిజనల్ ఇన్‌ఛార్జి బాడాన నారాయణరావు, ఎంఎస్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

● మెళియాపుట్టి మండలం నడసంద్ర జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీలను మండల విద్యాశాఖాధికారులు దేవేంద్రరావు, పద్మనాభం ప్రారంభించారు. సీనియర్ విభాగంలో బాలురకు సంబంధించి పెద్దమడి, బాలికల్లో పడ్డ పాఠశాల విద్యార్థినులు విజేతలుగా నిలిచారు. జూనియర్ విభాగంలో బాలురకు సంబంధించి గొప్పిలి, బాలికల్లో నడసంద్ర విద్యార్థినులు గెలుపొందారు. వ్యాయామోపాధ్యాయులు అంకడాల గోవిందరావు, జె.కృష్ణ, మేనకా బస్వాల్, రాజారావు పాల్గొన్నారు.

నడసంద్రలో కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిగింది. అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. – న్యూస్‌టుడే బృందం

పాతపట్నంలో భారతదేశ ఆకారంలో కూర్చున్న పిల్లలు

ప్రజలకు అవగాహన కల్పించాలి

పోలాకి, న్యూస్‌టుడే: గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పరిసరాల శుభ్రత కార్యక్రమం చేపడుతోందని అందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులు సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా సమన్వయకర్త అప్పలనాయుడు అన్నారు. బుధవారం పోలాకి మండల పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

29లోగా నామినేషన్లు దాఖలు చేయాలి

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం యూనిట్ ఏపీ ఎన్జీవో ఉద్యోగుల కార్యవర్గ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఈనెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల నిర్వాహకులు రఘుపాత్రుని గోవింద పట్నాయక్, బడగల పూర్ణచంద్రరావు తెలిపారు. 350 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు.

సంక్షిప్త సమాచారం

మార్గదర్శకులుగా నిలవండి

పోలాకి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ చంద్రభూషణరావు అన్నారు. బుధవారం కోడూరు ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన బాడాన రాజు, బీవీ రమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వెనకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.6.91 లక్షలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తమ్మతల్లి దేవస్థానంలో హుండీలను బుధవారం లెక్కించారు. 60 రోజులకు రూ.6.91 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ తెలిపారు. రావివలస ఆలయ కార్యనిర్వహణాధికారి గురునాథరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోరాడ గోవిందరావు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సేవలు

పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం పాతపట్నం మండలం కాగువాడలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచి నల్లి జగదీశ్వరరావు, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎర్ర చెరువును సంరక్షించాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజర్ పంచాయతీ నడిబొడ్డున ఉన్న ఎర్రచెరువును ఆక్రమణల నుంచి సంరక్షించాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బి.నారాయణమూర్తి కోరారు. బుధవారం ఎర్రచెరువును ఆయన పరిశీలించారు. ఇటీవల కాలంలో కాసారం కొంత భాగం ఆక్రమణకు గురైందన్నారు. అధికారులు సర్వేలు నిర్వహించినప్పటికీ చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

అగ్నివీర్ ఉద్యోగాలకు నలుగురి ఎంపిక

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండలం తాయిమాంబపురం(గార్లపాడు) పునరావాస కాలనీకి చెందిన నలుగురు యువకులు అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జి.గణేష్, మడపాన దివాకర్, పల్లి దిలీప్, అగతముడి నవీన్ కొలువులు సాధించినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామపెద్దలు, స్నేహితులు అభినందించారు.

గుడ్డ సంచులు వినియోగించండి

సారవకోట, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్ల స్థానంలో గుడ్డ సంచులు వినియోగించాలని మాస్టర్ శిక్షకుడు సునీల్‌కుమార్ సూచించారు. మండల పరిషత్తు సమావేశ భవనంలో బుధవారం మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు, సీఆర్పీలతో జరిగిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీవో మోహన్‌కుమార్, ఈవోపీఆర్డీ అప్పన్న, ఏపీఎం శ్రీనివాసబాబా పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు అఖిల్

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: సారవకోట మండలం కె.జగన్నాథపురం గ్రామానికి చెందిన గొర్రెబంద అఖిల్‌కుమార్ కురుడు ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపడంతో హరియాణాలో జనవరి 9 నుంచి జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయుడు ఆట్ల ఢిల్లేశ్వరరావు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, సిబ్బంది అభినందించారు.

ధాన్యలక్ష్మి దేవిగా అలంకరణ

సారవకోట, న్యూస్‌టుడే: అవలింగి గ్రామదేవత నీలమణి దేవి అమ్మవారు బుధవారం ధాన్యలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మార్గశిర మాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించినట్లు అర్చకులు తెలిపారు. పరిసర గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

తాగునీటి కష్టాలు.. ఖాళీ బిందెలే సాక్ష్యాలు

జలుమూరు, సారవకోట మండలాల ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించాలనే లక్ష్యంతో 2017లో అప్పటి తెదేపా ప్రభుత్వం శ్రీముఖలింగం తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రెండు మండలాల్లోని 92 గ్రామస్థుల గొంతు తడిపేందుకు అచ్యుతాపురం వద్ద వంశధార నదిలో మొదటి విడతలో రూ.28 కోట్లతో పనులు చేపట్టారు. రెండో విడతకు సంబంధించి రూ.20 కోట్ల నిధులకు ప్రతిపాదనలు చేశారు. 2019 ఎన్నికల అనంతరం వైకాపా అధికారం చేపట్టింది. నిధుల మంజూరులో జాప్యంతో సమస్య మళ్లీ మొదటికొచ్చింది.

– న్యూస్‌టుడే, జలుమూరు

తాగునీరందక నిరసన తెలుపుతున్న జగనన్న కాలనీ వాసులు

తరచూ మరమ్మతులు

జగన్ సర్కారు హయాంలో పనులు నత్తనడకన సాగుతున్న సమయంలో జల్‌జీవన్ మిషన్ పథకం నిధులు మంజూరు కావడంతో అదనంగా కొన్ని గ్రామాలకు నేరుగా పైపులైన్లు కలిపారు. నిర్వహణకు సంబంధించి సిబ్బంది లేకపోవడంతో శివారు గ్రామాలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. రహదారులు, విద్యుత్తు లైన్ల పనులు చేపట్టిన సమయంలో పైపులైన్లు దెబ్బతిని రోజుల తరబడి ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీంతో సమీప పొలాల్లోని నేలబావి నీటినే తాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

చల్లవానిపేట వద్ద మరమ్మతులకు గురైన పైపులైను

సమస్య ఉన్న గ్రామాలు

● జలుమూరు మండలంలో లింగాలవలస, దరివాడ, హరికృష్ణమ్మపేట, పెద్దదూగాం, హుస్సేనుపురం, చల్లవానిపేట జగనన్నకాలనీ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఇటీవల జగనన్న కాలనీ వాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది.

● సారవకోట మండలంలోని 42 గ్రామాలకు ఈ పథకం ద్వారా నీరు అందాల్సి ఉండగా సారవకోట, అలుదు, తొగిరి, కిన్నెరవాడ ప్రాంతాలకు గుక్కెడు నీరు గగనంగా మారింది.

15 రోజులుగా కష్టాలు

శ్రీముఖలింగం తాగునీటి ప్రాజెక్టు ద్వారా మా గ్రామానికి తాగునీరందుతుందని సంతోషం వ్యక్తం చేశాం. చివరికి నిరాశే మిగిలింది. ఎక్కడ పైపులైను పాడైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 15 రోజులుగా చుక్క నీరు వచ్చిన దాఖలాలు లేవు. వేరే దారిలేక బయట కొనుగోలు చేయాల్సి వస్తోంది.

- పంచిరెడ్డి కావ్య, లింగాలవలస

చర్యలు తీసుకుంటాం

తాగునీటి సమస్య ఎదురైన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నాం. సిబ్బంది సరిపడా లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులతో ఇప్పటికే చర్చించాం. గుత్తేదారుకు సమస్య వివరించాం. అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాం. - జె.సుదర్శనరావు, డీఈ, గ్రామీణ తాగునీటి విభాగం

సృజనాత్మకత వైపు అడుగులేయాలి

టెక్కలి, న్యూస్‌టుడే: అధ్యాపకులు సృజనాత్మకత వైపు అడుగులేయాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో క్వాంటమ్ కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్ అంశంపై ఏడు రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయి శిక్షణ సదస్సును బుధవారం ఆయన ప్రారంభించారు. అధ్యాపకులు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. వర్చువల్‌గా జరిగిన సదస్సులో ట్రిపుల్ ఐటీ నూజివీడు ప్రొఫెసర్ సాధు చిరంజీవి, అమిటీ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కౌశిక్ శేఖరన్, సింబయాసిస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు సలకపురి రాకేష్, సింగమనేని క్రాంతికుమార్, థాపర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ జీవీ ఈశ్వరరావు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

కురుడు బాలికకు కలెక్టర్ అభినందన

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా టెక్కలి డివిజన్ స్థాయిలో జరిగిన పోటీల్లో కురుడు ఉన్నత పాఠశాల విద్యార్థిని నక్క జాహ్నవి ద్వితీయస్థానం సాధించింది. ఈ నేపథ్యంలో శ్రీకాకుళంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో బాలికను ప్రశంసిస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందచేశారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు అభినందించారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

అసగంలో చేతులెత్తేశారు..

పొందూరు మండలం ధర్మపురంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మధ్యలోనే ఆపేశారు. దీంతో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిచేసి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తెరపై ఈనాడు

● మారుతి: మప్టీ పోలీస్ ● కిన్నెర : పాంచ్ మినార్ ● కీర్తన: కాంత ● కీర్తిక: ది గర్ల్ ఫ్రెండ్ ● ఎస్‌వీసీ(రామలక్ష్మణ): ప్రేమంటే ● సూర్యమహల్: రాజు వెడ్స్ రాంబాయి ● సన్‌మ్యాక్స్ : 12ఏ రైల్వే కాలనీ ● సరస్వతి : సిసు
– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: సమస్య: బూర్జ మండలం ఉప్పపేట జగనన్న కాలనీలో విద్యుత్తు దీపాలు వెలగక చీకట్లు అలుముకుంటున్నాయి.
☛: సమాధానం: విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తాం.
– విజయలక్ష్మి, ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, బూర్జ

?: శ్రీహరిపురం, కృష్ణాపురం గ్రామాల సమీపంలో శిథిలావస్థకు చేరిన గోదాములు ఉండటంతో విష సర్పాల భయం నెలకొంది. రామకృష్ణ, స్థానికుడు ☛: పరిశీలించి చర్యలు చేపడతాం. - టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

?: గేదెలవానిపేట ప్రధాన రహదారిపై మురుగు చేరడంతో దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం. స్థానికులు ☛: మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

గళం విప్పి.. బహుమతులు పట్టి..

ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అన్న అంశంపై ఉపన్యాసం పోటీలు జరిగాయి. ఇందులో జి.మౌనిక (ద్వితీయ ఎంపీసీ), కె.నవ్య (ద్వితీయ బైపీసీ), పి.ఢిల్లేశ్వరి (ప్రథమ ఎంపీసీ) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ బి.శ్యాంసుందర్, అధ్యాపకులు జె.రవిబాబు, డి.నారాయణరావు, జి.శ్రీనివాసరావు తదితరులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

పాతశ్రీకాకుళంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కె.తేజశ్రీ (10వ తరగతి), బి.రక్షిత్ (8వ తరగతి), గాయత్రి మణిరాజ్ (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయురాలు నిరోషా తదితరులు బహుమతులు అందజేశారు.
– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

లోపలికి వెళ్లలేం.. కూరగాయలు కొనలేం..

ఇరుకుగా మార్కెట్ ప్రధాన ద్వారం

ఆక్రమణలతో ఇరుకుగా పొట్టిశ్రీరాములు మార్కెట్

ఇబ్బందులు పడుతున్న కొనుగోలుదారులు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న పొట్టి శ్రీరాములు కూరగాయలు మార్కెట్ ఆక్రమణలతో రోజురోజుకు అస్తవ్యస్తంగా మారుతోంది. జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నగరంతో పాటు గ్రామీణ మండలం, గార, ఎచ్చెర్ల, ఆమదాలవలస మండలాల ప్రజలకు కూరగాయలు కొనుగోలు చేసేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఇరుకు రోడ్లు, అపరిశుభ్రత, పశువుల సంచారం తదితర సమస్యలతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

■ నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని రహదారి పరిస్థితి మరీ దారుణం. ఇక్కడ ఇరువైపులా ఉన్న దుకాణదారుల ఆక్రమణలతో పాటు మధ్యలో మరో వరుసగా తోపుడుబళ్ల వ్యాపారులు రహదారులను ఆక్రమించేశారు. పొట్టిశ్రీరాములు కూడలి నుంచి వన్‌టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా వచ్చే రోడ్డులోనూ ఇదే పరిస్థితి.

■ రోజూ వేలాది మందితో కిటకిటలాడే ఈ మార్కెట్‌లోని అంతర్గత, బాహ్య రహదారులు పూర్తిగా కొందరి వ్యాపారుల ఆక్రమణల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. కనీసం ప్రజలు నడిచేందుకు సైతం వీలు లేని విధంగా మార్చేశారు. కళింగ రహదారి నుంచి మార్కెట్‌లోకి వెళ్లే ప్రధాన మార్గంలో పందుంపుల్ల కూడలి నుంచి లోపలకు ఇరువైపులా ఉన్న తోపుడుబళ్లు విక్రయాలు చేపడుతున్నారు.

■ మార్కెట్ పునర్నిర్మాణ సమయంలో మాజీ శాసన సభ్యుడు తవిటయ్య విగ్రహం ప్రాంతంలో, మార్కెట్ మధ్యలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలాలను అప్పట్లో అధికారులు ఏర్పాటు చేశారు. కొందరు షెడ్లు వేసుకుని దర్జాగా వ్యాపారాలు సాగిస్తుండటంతో పార్కింగ్‌కు ఆస్కారం లేకుండా చేశారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు.

■ కాకివీధి నుంచి వచ్చే రహదారితోపాటు మార్కెట్ చుట్టూ ఉన్న ప్రతి దారి ఆక్రమణలకు గురైంది. దీనికి తోడు ఆటోలు, తోపుడు రిక్షాలతో పాటు ఉదయం 11 గంటల వరకు లారీలు రహదారుల పైనే నిలిపేయడంతో రద్దీ నెలకొంటోంది.

■ మార్కెట్‌ను నాలుగు బ్లాకులుగా కింద, పైన వందల సంఖ్యలో దుకాణాలతో నగరపాలక సంస్థ నిర్మించింది. గంప వ్యాపారుల కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేశారు. కింద షాపులు అద్దెకు తీసుకున్నవారు రోడ్లను ఆక్రమించేయడంతో పై దుకాణాలకు కొనుగోలుదారులు వెళ్లే అవకాశం లేకుండా పోయింది.

చర్యలు తీసుకుంటాం..: మార్కెట్‌లో ఆక్రమణల తొలగింపు, ఇతర సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తాం.
- పి.వి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న నాగబాబు

జనసేన తరఫున రూ.5 లక్షల చెక్కు అందజేత

బూర్జ, న్యూస్‌టుడే: మదనాపురానికి చెందిన ఈపు పార్వతమ్మ ప్రమాదవశాత్తు ఏడాది కిందట మృతి చెందారు. గతంలో ఆమె జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం పొందడంతో ఆమె కుమారులు గణేష్, దుర్గారావులకు రెండు రోజుల కిందట తాడేపల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు, నాయకులు తమ్మిరెడ్డి శివశంకర్, తాళ్లూరి రామ్ రూ. 5 లక్షల చెక్కు అందించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

గురుకులం అభివృద్ధికి రూ.50 లక్షలు

బూర్జ, న్యూస్‌టుడే: కొల్లివలస గురుకులాన్ని జిల్లా సమన్వయకర్త వై.యశోదలక్ష్మి, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టరు పీఎంజే బాబు సందర్శించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గురుకులం అభివృద్ధికి సుమారు రూ.50 లక్షలు ప్రభుత్వం కేటాయించిందని పీఎంజే బాబు తెలిపారని ప్రధానాచార్యులు నూక రామకృష్ణ పేర్కొన్నారు.

రాజ్యాంగం భావితరాలకు దిక్సూచి

రణస్థలం: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

భారత రాజ్యాంగం భావితరాలకు దిక్సూచి వంటిదని వక్తలు అన్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజకవర్గాల వ్యాప్తంగా బుధవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. -న్యూస్‌టుడే, బృందం

అంబేడ్కర్ కూడలి వద్ద ప్రమాణం చేస్తున్న దళిత ఐకాస నాయకులు

వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి

మొండేటి వీధిలో పూజలందుకుంటున్న సుబ్రహ్మణ్యస్వామి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. కృత్తిక దీపారాధన ఆకట్టుకుంది. గుడి వీధిలోని ఉమారుద్ర కోటీశ్వరాలయం వద్ద సుబ్రహ్మణ్యస్వామి, మొండేటి వీధిలోని లక్ష్మీగణపతి, బలగలో అయ్యప్ప ఆలయాలు, పాతశ్రీకాకుళంలో సంతోషిమాత దేవస్థానం, ఉమాజలేశ్వరాలయాల్లో భక్తులు పోటెత్తారు.

కోటేశ్వరస్వామి ఆదాయం రూ.2.64 లక్షలు

శ్రీకాకుళం సాంస్కృతికం: శ్రీకాకుళం నగరం గుడి వీధిలోని ఉమారుద్ర కోటేశ్వరాలయంలో బుధవారం హుండీలో కానుకలు లెక్కించారు. 42 రోజులకు రూ.2,64,532 ఆదాయం సమకూరిందని కార్యనిర్వహణాధికారి ఎం.సుకన్య తెలిపారు.

CHANGE OF NAME

I, YATHIRAJULA NIRMALA, W/o Ex. Service No. 3398539Y Rank HAV & HONY NB SUB Name Late Yathirajula Krishna Rao, R/o Door No. 4-52, Kinthali Millu, SM Puram Post, Etcherla Mandalam, Srikakulam District, Pin 532402, AP State. Changing My Daughter's Name from YESASWINI (Old Name) to YATHIRAJULA YASASWINI (New Name) henceforth she will be called as YATHIRAJULA YASASWINI for all purposes.

కంపు కొడుతోంది..!

జి.సిగడాం మండలం వాండ్రంగి రైల్వే వంతెన రహదారి పక్కన చెత్త నిల్వ ఉండటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వాహనదారులు కూడా ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

కూల్చేస్తే మేలు..

ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. వర్షాలు కురిసిన సమయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల భవనం కూల్చేసి కొత్తది నిర్మించాలని కోరుతున్నారు. ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంఈవో అప్పారావు తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

నెల రోజులుగా నీటి సరఫరా బంద్..

ఎచ్చెర్ల మండలంలో 55 గ్రామాలకు తాగునీటి సరఫరా చేస్తున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం ప్రధాన పైపులైన్ శిథిలం కావడంతో నెల రోజులుగా తాగునీటి సరఫరా నిలిచింది. ఇండస్ట్రియల్ పరిధిలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో చేతి పంపుల నుంచి నీరు రాక స్థానికులు కి.మీ మేర నడిచి నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. సమస్యను గ్రామీణ తాగునీటి విభాగం జేఈ రవికాంత్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులు చేయించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

విద్యార్థులకు అభినందన

అఖిల భారత ట్రెక్కింగ్ శిబిరానికి ప్రభుత్వ పురుష డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరయ్యారని ప్రిన్సిపల్ జె.పోలినాయుడు తెలిపారు. క్యాడెట్లు స్వర్ణరాజు, మిన్నారావు, కిశోర్, భాస్కర్, హర్షవర్ధన్, శ్రీహరి కర్ణాటకలోని బెళగావి అటవీ ప్రాంతంలో శిబిరానికి వెళ్లారన్నారు. విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ హరిత, ఐక్యూఏసీ సమన్వయకర్త రాజశేఖర్, పలువురు అధ్యాపకులు అభినందించారు.
– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి

ఎచ్చెర్ల: కార్పొరేట్ రంగానికి ప్రయోజనం చేకూర్చేలా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కార్మికులు ఆందోళన చేపట్టారు. ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలస పంచాయతీలోని నాగార్జున అగ్రికెం పరిశ్రమ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలియజేశారు.

చెత్త సేకరణ పరిశీలన

జి.సిగడాం: గ్రామాల్లో చెత్త కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండేలా మండలాధికారులు పర్యవేక్షించాలని జిల్లా పంచాయతీ అధికారిణి భారతిసౌజన్య అన్నారు. జి.సిగడాం మండలం వాండ్రంగి గ్రామంలో చెత్తసేకరణను ఆమె పరిశీలించారు. సర్పంచి సాకేటి నాగరాజు, బూరాడ వెంకటరమణ, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధికే విజన్ డాక్యుమెంటు

రణస్థలం: మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలోని సచివాలయం భవనంలో విజన్ డాక్యుమెంటు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు ప్రారంభించారు. ఇందులో నియోజకవర్గంలోని వనరులను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తారని పేర్కొన్నారు.

తాగునీటి పథకం ప్రారంభం

పొందూరు గ్రామీణం: బొట్లపేటలో తాగునీటి పథకాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రారంభించారు. శుద్ధమైన తాగునీటి సదుపాయాలను ప్రతి గ్రామానికి అందించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

ఆమదాలవలస పట్టణం: ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయాలని, అందుకు తగిన ప్రణాళికను అమలు చేసి, ఉత్తమ ఫలితాలు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలని డీవీఈవో ఆర్.సురేష్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధ్యాపకుల హాజరు పట్టిక, ఇతర దస్త్రాలను పరిశీలించారు. ప్రిన్సిపల్ బి.శ్యాంసుందర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సరుబుజ్జిలి: గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో ఎం.పావని అన్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో వెలుగు వీవోలు, మహిళా సంఘాలకు క్లీన్ అండ్ గ్రీన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా

సరుబుజ్జిలి: కర్నూల్‌లో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. ఇందులో మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థి రాహుల్ చౌదరి సత్తాచాటడంతో బాలుడిని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీడీ నవీన్, ఉపాధ్యాయులు అభినందించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే రైతన్నా మీకోసం

పొందూరు: అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే కూన రవికుమార్

పొందూరు, ఆమదాలవలస గ్రామీణం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం లోలుగులో బుధవారం రైతులతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ★ చిట్టివలసలో జరిగిన కార్యక్రమంలో ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త చిట్టిబాబు పాల్గొని మాట్లాడారు. ★ శ్రీకాకుళం గ్రామీణ మండలం తండ్యంవలసలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి రైతుల ఇళ్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ఇప్పిలి జోగారావు జయంతి వేడుకలు ప్రారంభం

కళాకారులు దుర్గరాజు, కృష్ణారావును సత్కరిస్తున్న ప్రతినిధులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం పాలకొండ రోడ్డులోని బాపూజీ కళా మందిరంలో బుధవారం ఆరామ ద్రావిడ సంఘం, సుమిత్రా కళాసమితి సంయుక్త నిర్వహణలో దివంగత ఇప్పిలి జోగారావు జయంతి వేడుకలు, సంగీత మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. పురపాలక సంఘం పూర్వ అధ్యక్షురాలు పైడిశెట్టి జయంతి, వ్యాపారవేత్త అంధవరపు ప్రసాద్ జోగారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూర్యనారాయణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త ఇప్పిలి జోగి సన్యాసిరావు అధ్యక్షతన సభ జరిగింది.

ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రజలు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర పూర్వపు కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని సమాఖ్య కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక ఏపీ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధర్వంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మలుపులు.. ప్రమాదాలకు ద్వారాలు

– న్యూస్‌టుడే, బూర్జ

నియోజకవర్గంలో పలు రహదారుల్లో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికలు లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

★ రెండేళ్ల కిందట బూర్జ మండలంలోని మద్రిపాడు, కొల్లివలస సమీపంలో మలుపు వద్ద బొగ్గు లారీలు బోల్తాపడి డ్రైవర్, సహాయకుడు గాయాలపాలయ్యారు.

★ 2023 జనవరి 8వ తేదీన బూర్జ మండలం గుత్తావల్లికి చెందిన బొడ్డేపల్లి ఎర్రన్నాయుడు(58) పురుషోత్తపురం వెళ్లి వస్తూ ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు.

★ 2022 డిసెంబరు 30న వైకుంఠపురం వద్ద ఎల్ఎన్‌పేట కేజీబీవీ ఎస్‌వో పాలకొండకు చెందిన ఎం.శ్రీదేవి ద్విచక్రవాహనంపై విధులకు హాజరయ్యే సమయంలో ప్రమాదానికి గురై మరణించారు.

వైకుంఠపురం-ఉప్పినివలస వద్ద ప్రమాదకర మలుపు

★ 2023 జనవరి 12న లచ్చయ్యపేట మలుపు వద్ద లారీ ఢీకొనడంతో తుడ్డలికి చెందిన కె.నందీశ్వరరావు మృతి చెందారు.

★ బూర్జ మండలంలో శ్రీకాకుళం-పాలకొండ ప్రధాన రహదారిలో తుడ్డలి-మద్రిపాడు, కొండపేట-పెద్దపేట, అప్పలపేట, నీలాదేవిపురం కూడలి, టీఆర్‌రాజుపేట-కొల్లివలస, సరుబుజ్జిలి మండలంలో అలికాం బత్తిలి రహదారిలో కొండవలస, సూర్యనారాయణపురం, షళంత్రి కూడలి, కొమ్మనాపల్లి తదితర గ్రామాల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేవు.

★ పొందూరు మండలంలో రాపాక, కింతలి, కనిమెట్ట, బురిడికంచరాం, తోలాపి, వీఆర్ గూడెం, బాణాం, లక్ష్మీపురం, సింగూరు, తాడివలస, పిల్లలవలస, ఆమదాలవలస మండలంలో బొబ్బిలిపేట, తిమ్మాపురం, లక్ష్మడుపేట, అక్కులపేట, మండాది, కృష్ణాపురం, పార్వతీశంపేట, జొన్నవలస, గ్రామాలను చేరుకునే రహదారుల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం..: ప్రధాన, గ్రామీణ రహదారుల్లో ఉన్న మలుపులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసేలా చర్యలు చేపడతాం. ఇప్పటికే రహదారికి ఇరువైపులా పెరిగిన పనికిరాని మొక్కలను తొలగించాం. మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- అంజనేయనాయక్, ఆర్అండ్‌బీ జేఈ

ఖండన ప్రకటన

తేది : 16-11-2025 న ఈనాడు పేపరులో M/s K.V.GMS LEX TERRE, KVGM Krishnarao Advocate గారు ప్రచురించబడిన ప్రకటనకు ఖండన ప్రకటన.

నా క్లయింట్లు అయిన జామి నాగమణి, భర్త లేటు సూర్యచంద్రరావు, డోర్ నెం.2-25-43, వన్-వే ట్రాఫిక్ రోడ్డు, (శ్రీకాకుళం, 2) అంధవరపు బాలాజీ తండ్రి జగన్నాధరావు, డోర్ నెం.3-8-6/1, ఇప్పిలి వీధి, శ్రీకాకుళం వారి ఇచ్చిన బోగట్టా ప్రకారం.

నాక్లయింట్లుపై శ్రీకాకుళం ఫస్ట్ ఎడిషినల్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఓ.ఎస్. 27/24 దావా ఫైల్ చేసియున్నారు. సదరు దావా మాక్లయింట్ల పైన, మరికొంత మంది పైన తప్పుడు వాదనలతో వేసియున్నారు. పై కేసులో ప్రతివాదులైన మాక్లయింట్లు వారి కౌంటర్స్ మరియు రిటన్ స్టేట్ మెంట్ కూడా ఫైల్ చేసి యున్నారు. మా క్లయింట్లుపై అల్లరి చేయాలనే ఉద్దేశ్యంతోనే పై దావా వేసియున్నారు. కాని వాదులు అయిన వి.వి.వి.సత్యన్నారాయణ రాజు వారి కుమారునికి దావా ఆస్థులతో ఎటువంటి సంబంధం లేదు. పైగా తేది. 16.11.2025 న ప్రకటనలో తెల్పబడిన ఆస్తులు ఐటమ్ నెం.119 నుండి 150 వరకు తెలుపబడిన ఆస్తులకు మాక్లయింట్లుకు ఎటువంటి సంబంధంలేదు. సదరు ఆస్తులన్నియు 3వ పార్టీవారు ఆస్తులు. M/s. సూర్యా రైజ్ ఫర్మ్‌లో నాక్లయింట్లు ఇద్దరు కూడా భాగస్వామ్యులు కాదు. సదరు ఆస్తులన్నియు M/s. సూర్యా రైజ్ ఫర్మ్‌కి సంబంధించినవి. కాబట్టి ఈ ఖండస ప్రకటస ఇవ్వడమైనది.

షెడ్యూలు ఆస్థి వివరములు

1) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/2లో విస్తీర్ణం 0.27 సెంట్లు మెట్టు భూమి
2) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/3లో విస్తీర్ణం 0.29 సెంట్లు మెట్టు భూమి
3) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/4లో విస్తీర్ణం 0.12 సెంట్లు మెట్టు భూమి
4) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/5లో విస్తీర్ణం 0.1 సెంట్లు మెట్టు భూమి
5) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/6లో విస్తీర్ణం 0.12 సెంట్లు మెట్టు భూమి
6) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/7లో విస్తీర్ణం 0.15 సెంట్లు మెట్టు భూమి
7) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/8లో విస్తీర్ణం 0.87 సెంట్లు మెట్టు భూమి
8) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/9లో విస్తీర్ణం 0.3 సెంట్లు మెట్టు భూమి
రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.24/10లో విస్తీర్ణం 0.27 సెంట్లు మెట్టు భూమి
9) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.25/3లో విస్తీర్ణం 0.34 సెంట్లు మెట్టు భూమి
10) రణస్థలం మండలం, పిసిని. సర్వే నెం.25/4లో విస్తీర్ణం 1,37 సెంట్లు మెట్టు భూమి
11) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.25/7లో విస్తీర్ణం 0.42 సెంట్లు మెట్టు భూమి
12) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.25/2లో విస్తీర్ణం 0.39 సెంట్లు మెట్టు భూమి
13) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.25/6లో విస్తీర్ణం 0.32 సెంట్లు మెట్టు భూమి
14) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.130 /4లో విస్తీర్ణం 0.25 సెంట్లు మెట్టు భూమి
15) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/13లో విస్తీర్ణం 0.17 సెంట్లు మెట్టు భూమి
16) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/14లో విస్తీర్ణం 1.01 సెంట్లు మెట్టు భూమి
17) రణస్థలం మండలం పిస్ని, సర్వే నెం.18/2లో విస్తీర్ణం 1.39 సెంట్లు మెట్టు భూమి
18) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/3లో విస్తీర్ణం 0.1 సెంట్లు మెట్టు భూమి
19) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/4లో విస్తీర్ణం 0.1 సెంట్లు మెట్టు భూమి
20) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.17/4లో విస్తీర్ణం 0.31 సెంట్లు మెట్టు భూమి
21) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/13 18/14 లో విస్తీర్ణం 1.18 సెంట్లు మెట్టు భూమి
22) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/2 18/3 18/4 18/15, 18/11 18/12 లలో విస్తీర్ణం 2.24 సెంట్లు మెట్టు భూమి
23) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం 17/4 లో విస్తీర్ణం 0.31 సెంట్లు మెట్టు భూమి
24) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.15-23, 15-24, 15-25, 15-26, 15-27, 15-28, 15-29, 15-30, 15-31, 15-32, 15-33, 15-34లలో విస్తీర్ణం 1.39 సెంట్లు భూమి
25) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం. 17-2బి/బి, 17-2బి/ఎ, 17-2బి/సి లలో విస్తీర్ణం 0.67 సెంట్లు మెట్టు భూమి
26) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం 18/10 లో విస్తీర్ణం 0.8 సెంట్లు మెట్టు భూమి
27) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/5 లో విస్తీర్ణం 0.2 సెంట్లు మెట్టు భూమి
28) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/5, 18/6, 18/8, 18/7 లలో విస్తీర్ణం 0.63 సెంట్లు మెట్టు భూమి
29) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం. 15-22బి, 15-22ఎ లలో విస్తీర్ణం 0.14 సెంట్లు మెట్టు భూమి
30) రణస్థలం మండలం, పిసిని, సర్వే నెం.18/9 లో విస్తీర్ణం 0.49 సెంట్లు మెట్టు భూమి
31) రణస్థలం మండలం, నెలివాడ గ్రామం, సర్వే నెం.130/3లో విస్తీర్ణం 0.58 సెంట్లు మెట్టు భూమి
32) రణస్థలం మండలం, నెలివాడ గ్రామం, సర్వే నెం.130/4లో విస్తీర్ణం 0.25 సెంట్లు మెట్టు భూమి

గేదెల వాసుదేవరావు
పీస జయరామ్, న్యాయవాదులు,
శ్రీకాకుళం. ఫోన్ నెం. 9440416616, 9440430658

విద్యార్థులున్నా.. ఉపాధ్యాయుడొక్కరే

వెంకటగిరి మండలం పాళెంకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయుడితోనే బోధన సాగుతోంది. 3, 4, 5 తరగతులను సమీపంలోని మొక్కలపాడు పాఠశాలకు తరలించగా గ్రామం దూరంగా ఉండటంతో తల్లిదండ్రులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీసుకెళ్లి యథావిధిగా ఐదు తరగతులు కొనసాగేలా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం 25 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరంతా ఒకే గదిలో ఇబ్బందులకు గురవుతున్నారు. అదనంగా ఉపాధ్యాయులను నియమించాలని తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు. - ఈనాడు, తిరుపతి - న్యూస్‌టుడే, వెంకటగిరి

సిరులతల్లికి విరుల శోభ.. శ్రీపద్మావతి అమ్మవారికి బుధవారం రాత్రి పుష్పయాగాన్ని కనులపండువగా నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. - న్యూస్‌టుడే, తిరుచానూరు

సైన్స్ సెంటర్ చూసొద్దామా..!

■ పరిశోధించే గుణం మీదైతే ఎన్నో అవకాశాలు

జూపార్కు రోడ్డులోని సైన్స్ సెంటర్

పిల్లల్లో.. జిజ్ఞాస, అభిరుచి, లోతుగా శోధించే గుణం సహజంగానే అబ్బుతాయి. తల్లిదండ్రులుగా మనం వాటిని గుర్తించి ప్రోత్సహించగలిగితే వారిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుంది. ఇందుకు అనువైన ప్రపంచాన్ని తిరుపతిలోని సైన్స్ సెంటర్ పరిచయం చేస్తోంది. చిన్నారులతోపాటు విద్యార్థుల మలి అడుగు బలంగా పడేలా అక్కడి అధికారులు సహకరిస్తున్నారు. పరిశోధనల దిశగా ప్రోత్సహిస్తున్నారు.

న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)



363 రోజులూ తెరిచేలా..

సైన్స్ సెంటర్ వారంలో అన్ని రోజులూ సందర్శకుల కోసం తెరిచే ఉంటుంది. వినాయకచవితి, దీపావళి పండగలకు మాత్రమే సెలవు ఉంటుంది.

చేరుకునేది ఇలా..

▸▸ ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ల నుంచి అలిపిరి మీదుగా సుమారు 7 కి.మీ. దూరంలో తిరుపతి సైన్స్ సెంటర్ ఉంటుంది. అలిపిరి నుంచి జూపార్కు మార్గంలో కిలోమీటరు వెళ్తే సైన్స్ సెంటర్‌ను చేరుకోవచ్చు. ▸▸ చెర్లోపల్లి క్రాస్ నుంచి సుమారు 8 కి.మీ. ఉంటుంది.

లక్ష్యాలు ఇలా..

- మూఢనమ్మకాలకు స్వస్తిపలికి వైజ్ఞానిక అంశాలతో నిజాలు తెలుసుకునేలా మార్గనిర్దేశనం.
- విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా మారేందుకు ప్రేరణ కల్పించడం.
- పాఠశాల దశ నుంచే పరిశోధనల వైపు ప్రోత్సహించడం.

ప్రత్యేక గ్యాలరీలు

▸▸ ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, ఖగోళశాస్త్రం కలబోతగా సైన్స్ సెంటర్‌లో 6 గ్యాలరీలు ఉన్నాయి. ▸▸ విశ్వాంతరాలు, అంతరిక్ష రహస్యాలు, నక్షత్ర మండళ్లు, పాలపుంతలు, గ్రహాల గమనాన్ని కళ్లముందుకు తీసుకువచ్చే 3డీ డిజిటల్ ప్లానిటోరియం.

▸▸ ఆయా సబ్జెక్టుల్లో పరిశోధనలు చేసేందుకు, ఆవిష్కరణల రూపకల్పనకు ఇన్నోవేషన్ సెంటర్. ▸▸ వేసవితోపాటు సంక్రాంతి, దసరా సెలవుల్లో సైన్స్, ఖగోళశాస్త్రం, రోబోల తయారీ, డ్రోన్ల రూపకల్పన, రాకెట్ల తయారీ వంటి వాటిపై శిక్షణ. ▸▸ మానవశరీర నిర్మాణ రహస్యాలు, శాటిలైట్ వ్యవస్థపై అవగాహన పెంచుకునేలా గ్యాలరీలు. ▸▸ డైనోసార్స్ కాలంలోని జీవజాతుల గురించి వివరించే ప్రీ హిస్టారిక్ పార్కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

కేంద్రం వేళలు :

ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు. మిగిలిన రోజుల్లో అరగంట ముందే మూసివేస్తారు.

సందర్శకుల రాక :
వారాంతాల్లో : 3000
సాధారణ రోజుల్లో : 1000

ప్రవేశ రుసుం..

- సాధారణ సందర్శకులకు రూ.35. ప్రభుత్వ సంస్థల్లో పనిచేసేవారు, బీపీఎల్ కుటుంబాలకు రూ.5., పాఠశాల, కళాశాలల నుంచి బృందాలుగా వచ్చే విద్యార్థులకు రూ.20 నిర్ణయించారు.
- 3డీ ఫిలిం షో, ప్లానిటోరియం, సైన్స్ షోకు ప్రత్యేక రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

ప్రమాదం.. పిలుస్తోంది..!

తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం దాచెరువు గ్రామం వద్ద కల్వర్టు కుంగిపోయింది. నిత్యం ఈ మార్గంలో విద్యార్థులు, రైతులు రాకపోకలు సాగిస్తారు. గతేడాది వర్షాల సమయంలో సమస్య ఏర్పడగా తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తర్వాత మరోసారి కొట్టుకుపోవడంతో ముళ్ల కంపలు ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. - ఈనాడు, తిరుపతి, న్యూస్‌టుడే, వెంకటగిరి

డిసెంబరులో తిరుమలలో విశేష పర్వదినాలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో డిసెంబరులో విశేష పర్వదినాలు నిర్వహించనున్నారు. ▶ 2న చక్రతీర్థ ముక్కోటి ▶ 4న కార్తికపర్వ దీపోత్సవం, తిరుమంగైయాళ్వార్ శాత్తుమొర ▶ 5న తిరుప్పాణాళ్వార్ వర్ష తిరునక్షత్రం ▶ 16న ధనుర్మాసం ప్రారంభం ▶ 19న తొండరప్పోడియాళ్వార్ వర్ష తిరునక్షత్రం, అధ్యయనోత్సవాల ప్రారంభం ▶ 29న చిన్న శాత్తుమొర ▶ 30న వైకుంఠ ఏకాదశి, స్వర్ణ రథోత్సవం ▶ 31న వైకుంఠ ద్వాదశి.

సభను మరిపించి.. సమాధానంతో మెప్పించి

మాక్ అసెంబ్లీలో అదరగొట్టిన జిల్లా విద్యార్థులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పర్యాయం విద్యార్థులకు అరుదైన అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది విద్యార్థులను ఎంపికచేసి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ఇందులో జిల్లా నుంచి 8 మంది పాల్గొన్నారు. తమ వాక్పటిమ, చతురతతో మంత్రులను, నేతలను మైమరపించే రీతిలో మాట్లాడిన విధానం అందరినీ ఆకట్టుకుంది. వారి ప్రతిభను చూసి జిల్లావాసులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంత్రముగ్ధులయ్యారు. వ్యవసాయ శాఖమంత్రిగా సాగర్ కుమార్ (గూడూరు), రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రిగా చిన్నయిశ్రీ (తిరుచానూరు), ప్రతిపక్ష సభ్యునిగా భవ్యశ్రీ (తిరుపతి), మార్షల్ పాత్రలో వెంకట దినకర్ (సైదాపురం) పాల్గొన్నారు.

రైతుల సంక్షేమ చర్యలు వివరించి

రైతేరాజు అయ్యేలా ప్రభుత్వం తీసుకున్న చర్యలను వ్యవసాయ శాఖ మంత్రిగా వివరించా. మెరుగైన దిగుబడినిచ్చే విత్తనాల ఆవశ్యకత, ప్రభుత్వ పంపిణీ విధానాలను ప్రస్తావించా. తుపాను సంభవించిన ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు, నష్టపరిహారం చెల్లింపుల గురించి వివరించడం ఆనందంగా ఉంది. - సాగర్ కుమార్, గూడూరు

బడిపిల్లలకు దన్నుగా నిర్ణయాలు

పుస్తకాల సంచి బరువు తగ్గించడం, సెమిస్టర్ విధానం అమలుతో విద్యార్థులకు మేలు జరుగుతుంది. అలాగే పాఠశాలలను డ్రగ్ రహితంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉంది. సామాజిక మాధ్యమాలతో విద్యార్థులపై చెడు ప్రభావం పడకుండా ఓ బిల్లును విద్యాశాఖ మంత్రిగా ప్రవేశపెట్టడం మరిచిపోలేనిది. - చిన్నయిశ్రీ, తిరుచానూరు

విలీనం.. ఎటో?

గూడూరు పట్టణం, వెంకటగిరి (గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాల పునర్విభజన అంశాన్ని కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. వెంకటగిరి నియోజకవర్గం మొత్తాన్ని ఒకే డివిజన్ కిందికి తెచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే రెండు జిల్లాల్లో ఉన్న నియోజకవర్గం ఒకే జిల్లా పరిధిలోకి వస్తుంది.

వైకాపా నిర్వాకంతో..

వైకాపా ప్రభుత్వం జిల్లాల విస్తరణలో భాగంగా రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరులోనే ఉంచి వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలను తిరుపతిలో చేర్చింది. అప్పటి నుంచి డివిజన్ పరంగా ఆత్మకూరులో కలువాయి.. నెల్లూరులో రాపూరు, సైదాపురం.. తిరుపతి జిల్లా గూడూరులో వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాలు ఉన్నాయి. మరోవైపు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపాలనే ఆశలు మొదలయ్యాయి. ఎమ్మెల్యేగా గెలిచిన పాశం సునీల్‌కుమార్ రెండుసార్లు అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల తరఫున గళం వినిపిస్తూ వచ్చారు. తాజాగా వెంకటగిరిలోని అన్ని మండలాలను తిరుపతి జిల్లాలోకి చేర్చుతూ వాటన్నింటినీ గూడూరు రెవెన్యూ డివిజన్ కిందికి తెచ్చే ప్రతిపాదన ఉంది. మంత్రివర్గం ఆమోదంతో పూర్తి స్పష్టత రానుంది.

నెల్లూరులో కలపాలని మెయిల్ : గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో కలపాలని ప్రజలు త్వరగానే ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ బుధవారం మెయిల్ ద్వారా విన్నవించారు. హామీలను గుర్తుచేస్తూ ప్రభుత్వానికి ప్రజల కోరికను తెలియజేశారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. మంగళవారం శ్రీవారిని 73,677 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.26 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

10 వేల టోకెన్లు జారీ: శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సర్వదర్శన టోకెన్లు బుధవారం 10 వేలు జారీచేశారు. వీరికి గురువారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం లభించనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

అమృతం పంచి.. ఆయువుపోసి

ఆదర్శం ఈ మాతృమూర్తులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానం. అలాంటి తల్లిపాలు చిన్నారుల నోటికి అందక ఎందరో వ్యాధుల బారిన పడిపోతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు వెయ్యిమంది శిశువులు తల్లిపాలకు నోచుకోవడం లేదనే అంచనా. వాటిని అవసరమైన బిడ్డలకు అందించేందుకు నెలకొల్పిన 'తల్లిపాల నిధి'కి ఎందరో మాతృమూర్తులు తమ మిగులు పాలను చేరవేస్తూ అమృతమూర్తులుగా నిలుస్తున్నారు. ● రోటరీ క్లబ్ రూ.35 లక్షల నిధులతో తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో తల్లిపాల నిధిని అందుబాటులోకి తెచ్చింది. సుమారు 500 యూనిట్ల తల్లిపాలు భద్రపరిచే సామర్థ్యం ఉంది.

బ్రెస్ట్‌పంపు ద్వారా తల్లిపాలు పడుతున్న మహిళ

రెండుసార్లు నేలపాలు చేశా

తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియక ఇదివరకు జరిగిన రెండు కాన్పుల సందర్భంగా బిగుసుకున్న తల్లిపాలను నేలపాలు చేశానని చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం గల్లావారిపల్లెకు చెందిన **గృహిణి రజని** తెలిపారు. నెలలు తక్కువగా ఉన్న బిడ్డని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రికి తీసుకువచ్చానని, మూడో రోజు నుంచి పాలు పడ్డాయని, ఎక్కువ కావడంతో వారం రోజుల్లో **మూడు** లీటర్లు పైగా ఇచ్చినట్లు వెల్లడించారు.

ఏఎన్ఎం సమాచారంతో..

తిరుపతి అన్నారావు కూడలికి చెందిన గృహిణి **దాసరి సుప్రజ** గతేడాది జూన్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆరోగ్య సలహాలు అందజేసేందుకు వెళ్లిన ఏఎన్ఎం సలహాతో మొదటిసారి బ్రెస్ట్‌పైపు ద్వారా పాలు ఇప్పించింది. రోజూ ఇంటి వద్ద పాలు సేకరించి బాటిల్‌లో పెడితే.. రోటరీ క్లబ్ అధ్యక్షుడు దామోదరంనాయుడు వచ్చి తీసుకెళ్లేవారు. ఇలా ఆరునెలల పాటు **20** లీటర్లపైగా తల్లిపాలు అందజేశారు.

లేని బిడ్డలకు పంచాలనే

తల్లిపాలకు నోచుకోని బిడ్డలకు అమ్మతంలాంటి పాలను పంచాలనే సంకల్పంతో మిగులు తల్లిపాలు అందజేశానని తిరుపతి విద్యానగర్‌కు చెందిన స్విమ్స్ గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ **డాక్టర్ సోనా తేజస్వి** పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చారు. రెండునెలల్లో **34.215** లీటర్లను నిధికి ఇచ్చారు.

ఇంట్లో భద్రపరిచి.. ఒకేసారి అందజేసి..

తిరుపతి రాఘవేంద్రనగర్‌కు చెందిన **డాక్టర్ లహరి(30)** రుయా చిన్నపిల్లల విభాగంలో వైద్యురాలిగా పనిచేసేవారు. గతేడాది ఫిబ్రవరిలో మగబిడ్డకు జన్మనిచ్చారు. ఐదునెలల పాటు సేకరించి.. నిల్వ చేశారు. వ్యాపారవేత్త అయిన భర్తతో కలిసి కాపురం హైదరాబాద్‌కు మార్చాల్సి వచ్చింది. ఆ సమయంలో **20** లీటర్లను తల్లిపాల నిధికి అప్పగించారు. పాలిండ్లు ఖాళీ చేయడంతో తల్లులు రోగాల బారినపడే అవకాశం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు.

తల్లిపాల నిధి వివరాలు
(2024 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు)

- సేకరించిన తల్లిపాలు - **370** లీటర్లు
- పాలు ఇచ్చిన తల్లులు - **3,056**
- తీసుకున్న శిశువులు - **5,975**

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు :
మెటర్నటీ ఆసుపత్రి :
0877-2230367, 95663 57503
రోటరీ క్లబ్ :
94914 21999, 99496 53222

నాడు మేత.. నేడు మోత

■ రూ.16.80 కోట్ల కమీషన్ల పాపం బదిలీకి పన్నాగం

గత పాలనలో విద్యుత్తు శాఖలో జరిగిన అక్రమాలు నేడు ప్రజలకు శాపంగా మారుతున్నాయి. జిల్లాకు చెందిన అప్పటి 'పెద్ద'మంత్రి అండదండలతో ఉన్నతాధికారులు అవసరం లేకున్నా పరికరాలు కొనుగోలు చేశారు. తిలాపాపంలా.. స్వాహాచేసి నేడు ప్రజలపై భారం మోపడానికి సిద్ధం కావడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

- న్యూస్‌టుడే, చిత్తూరు (మిట్టూరు)

అక్రమాలు ఇలా..

జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తు సర్వీసుకు సంబంధించి 30 మీటర్ల వైరు, ఎంసీబీ పరికరం, మీటరు బోర్డు ఇచ్చారు. అవసరం లేనప్పటికీ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇలా 80 వేల గృహాలకు నామమాత్రపు టెండర్ల ద్వారా రూ.2,100 చొప్పున వెచ్చించి వాటిని కొనుగోలు చేశారు. కనీసం ఐదు శాతమైనా నాడు వినియోగించలేదు. ఈ వ్యవహారంలో రూ.16.80 కోట్లు దండుకున్నట్లు అంచనా.

గోదాములో వృథాగా బోర్డులు

నాసిరకం సర్వీసు వైరు, బోర్డు..

రూ.కోట్ల పరికరాలు గోదాములో వృథాగా ఉండటంతో ఖర్చును నూతన సర్వీసులకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి వసూలు చేయాలని పూర్వ సీఎండీ గుట్టుచప్పుడు కాకుండా అప్పట్లోనే ఆదేశాలు ఇచ్చారు. దీంతో కొత్తగా వాణిజ్య, గృహసర్వీసులకు దరఖాస్తు చేసుకున్న వారు తప్పక రూ.2,100 చెల్లించాలనే నిబంధన విధించారు. నాసిరకంగా ఉండటంతో వైరు, బోర్డు అవసరం లేదని దరఖాస్తుదారులు స్పష్టం చేస్తుండగా మొత్తం చెల్లిస్తేనే సర్వీసు జారీ చేస్తామని అధికారులు చెబుతుండటం వివాదాలకు దారితీస్తోంది.

శ్రీసిటీలో.. వన్-స్టాప్ అడ్మినిస్ట్రేషన్

ఇద్దరు ప్రత్యేకాధికారుల నియామకం

శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పారిశ్రామిక విధానాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీసిటీకి ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో పెట్టుబడిదారులకు అవసరమైన అనుమతులు, సేవలు అన్నీ ఒకేచోట అందించే 'వన్-స్టాప్ అడ్మినిస్ట్రేషన్' అమల్లోకి వచ్చింది. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి వి.జయంత్‌కుమార్‌ను శ్రీసిటీ ఫెసిలిటేషన్ అధికారిగా నియమించారు. పరిశ్రమల అనుమతులు, ప్రోత్సాహకాల ప్రక్రియలు, వ్యాపార సంస్కరణల అమలు వంటి కీలక సేవలకు ఆయన పని చేయనున్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో శ్రీసిటీలో ఆయన అందుబాటులో ఉంటారు. సకాలంలో ఫిర్యాదుల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సహకారం అందించేలా పరిశ్రమల శాఖ, శ్రీసిటీ యాజమాన్యం, కంపెనీల మధ్య ప్రధాన అనుసంధాన అధికారిగా వ్యవహరిస్తారు. ఏపీఐఐసీ ప్రాజెక్టు ఇంజినీర్ (సివిల్) సుగుణను శ్రీసిటీ ఐలా అధికారిగా నియమించారు. భవన అనుమతుల ఆన్‌లైన్ ప్రాసెసింగ్, ప్రాపర్టీ ట్యాక్స్ నిర్వహణ వివిధ శాఖలతో సమన్వయం ద్వారా ఆన్‌లైన్ సేవల పరిష్కారం, ఇతర విధులను ఆమె నిర్వర్తిస్తారు. ఎండీ రవీంద్రప్రసన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వన్-స్టాప్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థనాయకత్వం, పరిపాలన దక్షతకు నిదర్శనంగా అభివర్ణించారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా-నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరాలకు:
80085 13290

రండి.. వేడివేడిగా భోంచేయండి

■ కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుకు..
■ కూటమి ప్రభుత్వ కీలక నిర్ణయం

పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రాచపాళెంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాల

పుత్తూరు, చిత్తూరు విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత నాణ్యంగా అందనుంది.. వేడివేడిగా ఆహారాన్ని అందించి కడుపు నిండాభోంచేసేలా రంగం సిద్ధం చేస్తోంది.. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన ఆహారం అందించాలనే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశాలకు అనుగుణంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్లు(కేంద్రీకృత వంటశాలలు) ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో, మరికొన్ని చోట్ల మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకుల ఇళ్ల వద్ద భోజనాన్ని సిద్ధం చేస్తున్నారు. అక్కడి నుంచి తెచ్చి పిల్లలకు అందించేసరికి ఆహారం అంతగా రుచించడం లేదు. ఈ నేపథ్యంలో మంత్రి లోకేశ్ ఆదేశించడంతో జిల్లా అధికారులు హుటాహుటిన నివేదించారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో 14 ఏర్పాటవుతాయి. మండలానికి ఒకటి చొప్పున అయితే 65 ఏర్పాటు కానున్నాయి. మూడునాలుగు మండలాలకు ఒకటి చొప్పున అనుకుంటే.. 20 వరకు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

ప్రయోజనాలు ఇవీ..

● రుచి, శుచిగా ఉండే ఆహారం ● సత్వరమే పిల్లలకు అందజేత ● తయారీలో పారదర్శకత.

తిరుపతి జిల్లాలో పాఠశాలలు: 3,069 మొత్తం విద్యార్థులు: 1,72,432 మంది

ఎట్టకేలకు ఎస్వీయూ దూరవిద్య ఫలితాలు

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ దూరవిద్య విభాగానికి సంబంధించిన డిగ్రీ మూడో ఏడాది బీఏ, బీకాం, బీఎస్సీ ఫలితాలను బుధవారం ఎట్టకేలకు విడుదల చేశారు. ఈనెల 21వ తేదీన 'ఈనాడు'లో 'ఎస్వీయూలో దిద్దుకోని తప్పులు' శీర్షికన కథనం వెలువడగా ఉన్నతాధికారులు స్పందించి ఆ విభాగం యంత్రాంగంతో అదేరోజున సెనేట్ హాలులో సమావేశం నిర్వహించారు. ఏప్రిల్‌లో నిర్వహించి పరీక్షల ఫలితాలు ఎందుకు విడుదల చేయలేదంటూ ఘాటుగా ప్రశ్నించారు. కనీసం మూడో ఏడాది ఫలితాలు వెల్లడిస్తే వారి విద్యాసంవత్సరం వృథా కాకుండా ఉంటుందని సూచించడంతో శ్రమించి ఫలితాలు ప్రకటించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలతోపాటు పీజీ ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.

మా వైద్య నిపుణులను సంప్రదించండి - అపోలో చెన్నై ఆర్థోపెడిక్ క్లినిక్ @ తిరుపతి
Apollo SPECIALITY HOSPITALS VANAGARAM
లక్షణాలు/ పరిస్థితులు:
- మోకాలు మరియు భుజం నొప్పి
- కాంప్లెక్స్ ట్రామా
- ఆస్టియోఆర్థరైటిస్,
- ఆర్థోప్లాస్టీ
- మోకాలు మరియు భుజానికి సంబంధించిన ఆర్థోస్కోపీ సర్జరీలు
- పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్
- బిగుసుకుపోయిన కీళ్లు
- మోకాలు, తుంటి కీలు, భుజము, మోచేయిని పూర్తిగా మార్చుట
- స్కొలియోసిస్
- స్పాండిలోలిస్థెసిస్ & నడుము మరియు మెడ నొప్పి,
- వెన్నెముకకు సంబంధించిన అన్ని సమస్యలు వగైరా



డా. రంజిత్ రెడ్డి
ఎంఎస్ ఆర్థో, ఫెలో ఇన్ ఆర్థోస్కోపీ, ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ & ఆర్థోస్కోపిక్ సర్జన్.
ఆదివారం, 30 నవంబర్ 2025
ఉ.10.30 గం. నుండి మ.12.30 గం.వరకు.
ఓపిడి క్లినిక్
10-13-514, తిలక్ రోడ్, రెడ్డి అండ్ రెడ్డీస్ కాలనీ, తిరుపతి, ఆం.ప్ర. - 517501
అపాయింట్‌మెంట్స్ కొరకు కాల్ చేయండి: 99083 16127/ 99854 22583

(c) eenadu

దర్శన టికెట్ల జారీలో మార్పులు: అదనపు ఈవో

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి భక్తులకు అందించే టోకెన్లు, టికెట్ల జారీ విధానంలో ఈ ఏడాది మార్పులు తీసుకువచ్చామని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. బుధవారం స్థానిక శ్రీ పద్మావతి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీ విధానానికి స్వస్తిపలికి తొలి మూడు రోజులు లక్కీడిప్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. తితిదే వెబ్‌సైట్, యాప్, ఏపీ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న వాట్సప్ నెంబర్ ద్వారా భక్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

పెచ్చు పడిందా.. ప్రాణాలు గోవిందా!

జీడి నెల్లూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దుస్థితి ఇది. ఇక్కడ 250 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. కానీ తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయినుల విశ్రాంతి గది మరింత ప్రమాదకరంగా మారింది. పెచ్చులు పడతాయేమోనని వారు ఆందోళన చెందుతున్నారు. వర్షం సమయంలో భవనం కారుతోందని చెబుతున్నారు. భవనం పరిసరాలు సైతం పనికిరాని మొక్కలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి.

- ఈనాడు, చిత్తూరు

అడ్డదిడ్డంగా వెళ్లారు.. నడిరోడ్డుపై ఆగారు..

తిరుపతి నగరంలో ప్రయాణికులు గంటపాటు అవస్థలు ఎదుర్కొన్నారు. లీలామహల్ నుంచి కరకంబాడికి వెళ్లే మార్గంలో తిరుమలనంబి మాస్టర్‌ప్లాన్ రహదారి కూడలిలో బుధవారం ఉదయం 8:30 నుంచి 9:45 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించింది. ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణికులు రోడ్డుపై వేచి చూశారు. పాఠశాలలకు వెళ్లే సమయంలో కూడలిలో పోలీసులు లేకపోవడంతో వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

- ఈనాడు, తిరుపతి

తితిదే అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రితో సమావేశం నేడు

తిరుమల, న్యూస్‌టుడే: అమరావతిలోని వెంకటపాలెం శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో పలు అభివృద్ధి పనులను ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు గురువారం ప్రారంభించనున్నారు. ఆలయ ప్రాకారం, కల్యాణోత్సవ మండపం, రాజగోపురం తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. కార్యక్రమానికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి హాజరవుతున్నారు. అనంతరం ముఖ్యమంత్రి తితిదే ఛైర్మన్, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ప్రధానంగా తితిదే ఆధ్వర్యంలో గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంతోపాటు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు.

నేడు మహిళా వర్సిటీలో ధర్మనిధి సదస్సు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో గురువారం 'శ్రీ పోపూరి వేంకట సుబ్బారావు స్మారక ధర్మనిధి సదస్సు' నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుభాషిణి తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ రచయిత్రి ఓల్గా రానున్నట్లు చెప్పారు. తెలుగు విభాగాధిపతి మధుజ్యోతి అధ్యక్షత వహిస్తున్నారని, డీన్ వాణి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. హైదరాబాద్ ఉస్మానియా వర్సిటీకి చెందిన ఆచార్య కాశీం ప్రసంగించనున్నట్లు చెప్పారు.

భక్తుల సేవే పరమావధిగా పాలన

ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేంద్రబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మురళీమోహన్, ఈవో కిశోర్ తదితరులు

కాణిపాకం, న్యూస్‌టుడే: వరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సేవే పరమావధిగా పాలన సాగిస్తామని ఆలయ పాలకమండలి కొత్త ఛైర్మన్ వి.సురేంద్రబాబు (మణినాయుడు) పేర్కొన్నారు. ఎమ్మెల్యే కె.మురళీమోహన్ ఆధ్వర్యంలో నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి సమష్టిగా కృషిచేస్తామన్నారు. దేశవిదేశాల్లో స్వామివారి కీర్తి ఇనుమడించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాలక మండలిలో చోటు సంపాదించడం గొప్ప విషయమన్నారు. ఈవో కిశోర్, ఈఈ వెంకటనారాయణ, తెదేపా నేతలు హరిబాబునాయుడు, వెంకటేశ్వర చౌదరి, మురార్జీయాదవ్, దొరబాబు, ఏఈవోలు రవీంద్రబాబు, ప్రసాద్, ధనుంజయ ఉన్నారు.

సిరులొలికించే.. చిరుధాన్యాలు

సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
- కొర్ర: 1.9
- సామ: 0.3
- సజ్జ: 2251.2
- మొక్కజొన్న: 68.4
- జొన్న: 1.2
- రాగులు: 1.6

ఈనాడు డిజిటల్, తిరుపతి: కరోనా తర్వాత కాలంలో ఎక్కువ మంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. దీంతో జిల్లాలో చిరుధాన్యాల వినియోగం పెరిగింది. రాగి, జొన్న, సజ్జ, మొక్కజొన్న, సామలు మొదలైన వాటితో తయారయ్యే ఉత్పత్తులను తింటున్నారు. పోషక విలువలు ఎక్కువ, ఖర్చు తక్కువ కావడంతో రైతులు సైతం ఆసక్తి చూపుతున్నారు. కానీ అధిక ఆదాయం ఇచ్చే కొర్ర సాగుపై అవగాహన లేక పూర్తిస్థాయిలో పండించలేకపోతున్నారు.

100 గ్రాముల్లో పోషకాల శాతం..

పంట	మాంసకృత్తులు	పిండిపదార్థం
కొర్ర	1.2	63.2
సామ	9.7	60.9
జొన్న	10.4	70.7
సజ్జ	11.8	67
రాగి	7.7	72.6

ప్రభుత్వం నుంచి సహకారం..

మిల్లెట్లను సాగు చేస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చు. ఇవి ఆరోగ్యానికి మంచివి. వీటిని తక్కువ నీటితో పండించొచ్చు. సాగుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుంది. నూతనంగా సాగు చేయాలనుకునే రైతులు ఆయా మండలాల్లోని వ్యవసాయాధికారులను సంప్రదించాలి. **- ఎస్.ప్రసాదరావు, జేడీ, తిరుపతి**

తక్కువ ఖర్చుతో సాగు..

- వరి, గోధుమలతో పోలిస్తే కొర్రలకు నీటి అవసరం చాలా తక్కువ.
- తెగుళ్లు, చీడపీడలను సహజంగా తట్టుకునే శక్తి కలిగి ఉండటంతో రసాయన మందుల వినియోగాన్ని విస్మరించొచ్చు.
- 3, 4 వర్షాలకు మూడు నెలల్లోనే పంట కాలం పూర్తవుతుంది.
- జీవామృతం వినియోగిస్తే అధిక దిగుబడి పొందవచ్చు.
- వరితో పోలిస్తే కొర్రలు, ఇతర చిరుధాన్యాల్లో మాంసకృత్తులు, పీచు పదార్థాలు, కాల్షియం, ఇనుము, విటమిన్లు ఎక్కువగా ఉంటాయి.

రూ.12కే ప్రాసెసింగ్

తిరుపతిలోని ఎస్వీ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో రైతులు తీసుకొచ్చిన ముడి సరకును ప్రాసెస్ చేస్తారు. కిలోకు కేవలం రూ.12 మాత్రమే తీసుకుంటున్నారు. నాలుగు రకాల యంత్రాలతో వడపట్టి అందజేస్తారు. ఏటా ఇక్కడ మూడు నుంచి 5 వేల కిలోల పంట ప్రాసెస్ జరుగుతుంది.

జిల్లాలో వివరాలు..	పంటలు	సాగు చేస్తున్నది	విస్తీర్ణం	విక్రయశాలలు
	చిరుధాన్యాలు	2,500 మంది	3,200 హెక్టార్లకు పైగా	25 పైగా

ఆటో అన్న.. నిజాయతీలో మిన్న

బాధితురాలికి బంగారం అందిస్తున్న ఆటో డ్రైవర్ శ్రీనివాసులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: బంగారం విలువ పెరిగిన నేపథ్యంలోనూ ఓ ఆటో డ్రైవర్ నిజాయతీ చాటుకున్నాడు. చిల్లకూరు మండలం కొత్తపాలెంకి చెందిన సుబ్బమ్మ గూడూరు వచ్చేందుకు చింతవరంలో ఆటో ఎక్కారు. అది కదలడానికి ఆలస్యం అవుతోందని మరో ఆటోలోకి మారే క్రమంలో రూ.4 లక్షల విలువైన బంగారు కడియం పోగొట్టుకున్నారు. గుర్తించిన ఆటో డ్రైవర్ శ్రీనివాసులు గూడూరు వచ్చి కడియాన్ని బాధితురాలికి అప్పగించారు.

28న పరకామణి కేసు విచారణకు వైవీ సుబ్బారెడ్డి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: పరకామణి చోరీ కేసు విచారణకు హాజరుకావాలని తితిదే మాజీ ఛైర్మన్, వైకాపా రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ ప్రత్యేక బృందం నోటీసులు అందజేసింది. ఇప్పటికే తితిదే మాజీ ఈవో ఏవీ ధర్మారెడ్డి, అప్పటి వీజీవో నరసింహకిశోర్ బుధవారం విజయవాడలో జరిగిన సీఐడీ విచారణకు హాజరయ్యారు. అదే తరహాలో వైవీ సుబ్బారెడ్డి సైతం గురువారం హాజరవుతారని ప్రచారం జరిగింది. కానీ ఈనెల 28న ఆయన సీఐడీ విచారణకు వెళ్లనున్నట్లు సమాచారం.

13 రోజులుగా దీక్ష.. తిరుపతి (నగరపాలిక): పర్యాటకశాఖ పర్యవేక్షణలోని ఎస్ఐహెచ్ఎం సిబ్బందికి 23 నెలలుగా జీతాలు నిలిపివేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన సమ్మె బుధవారం 13వ రోజుకు చేరింది. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణప్రసాద్ కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

సవరణ

తేది.26.11.2025న ఈనాడు దినపత్రిక నెల్లూరు & తిరుపతి జిల్లా ఎడిషన్స్ యందు ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన(ఋణగ్రహీత : మెస్సర్స్ జికె బిల్డర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కంగలూరు గంగాధర్) యొక్క ఆస్తి వివరములలోని ఆస్తి నెం.1 యొక్క హద్దులు : తూర్పు: పసుమర్తి బుజ్జయ్య గారి స్థలం, దక్షిణం : దేవెళ్ళ ఆదెమ్మ గారి ఇల్లు, ఉత్తరం : దేవెళ్ళ ఆదెమ్మ గారి ఇల్లు, దక్షిణం : లే అవుట్ రోడ్డు. అని తప్పుగా ప్రచురించబడినవి. దయచేసి ఆస్తి నెం.1 యొక్క హద్దులు : తూర్పు : పసుమర్తి బుజ్జయ్య గారి స్థలం, పడమర : దేవెళ్ళ ఆదెమ్మ గారి ఇల్లు, ఉత్తరం : దేవెళ్ళ ఆదెమ్మ గారి ఇల్లు, దక్షిణం : లే అవుట్ రోడ్డు. అని చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు. సం/- అధీకృత అధికారి

14వ వర్ధంతి

మా ఇంట వెలుగులను నింపి, ఆత్మీయతలను పంచి మానవతామూర్తిగా అరుదెంచి, అందరికీ స్ఫూర్తిప్రదాతగా నిలిచిన మా ఇంటి దైవం
శ్రీమతి అంబూరు ఉషారాణి గారు
(Dy.తహసీల్దారు (రెవెన్యూ)
మా నుండి దూరమై అనంతలోకాలకువెళ్ళి నేటికి 14 సం॥లు గడిచినా మీ మధురస్మృతులతో..

కీ॥శే॥ ఎ.ఉషారాణి గారు
(Dy. తహసీల్దారు (రెవెన్యూ)
జననం: 19-03-1963
మరణం: 27-11-2011

Husband: S.Hemanth Kumar
Daughter: S.Yashmitha
Son-in-law: D.Naveen
Grand Son: D.Paarthiv Sai Ushas

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : తిరుపతి-2

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

[illegible]

ఎన్‌పిఏ తేదీ: 09.04.2022 డిమాండ్ నోటీసు తేదీ: 23.09.2025
రుణ మొత్తం రూ. 12,00,000 [illegible]
అగ్రిమెంట్ నెం: TRPT2TF2011290004
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 25,83,046 /- [illegible]

సెక్యూర్డ్ ఆస్తి వివరాలు

[illegible]

స్థలం: తిరుపతి
తేదీ: 26.11.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అక్రమ నిర్మాణాల కూల్చివేత

రేణిగుంట, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూకబ్జా పాపాలు పేదల పాలిట శాపంగా మారాయి. రేణిగుంట మండలంలో వైకాపా నాయకులు ఇష్టానుసారంగా భూములను కబ్జా చేసి ప్లాట్లు వేసి విక్రయించారు. తక్కువ ధరకే రావడంతో ఆశపడి అప్పుచేసి పేదలు చాలా మంది వాటిని కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టారు. బుధవారం మండలంలోని కొత్తపాళెం గ్రామ సమీపంలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పొక్లెయిన్ సాయంతో నేలమట్టం చేయించారు. గతంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో కూల్చివేయాల్సి వచ్చిందని తెలిపారు. చీకటి పడటంతో గురువారం మిగిలిన గృహాలవారు తమ ఇళ్లల్లోని సామగ్రి బయటకు తీయాలని, వాటినీ కూల్చివేస్తామని తెలిపారు. ఇక్కడ వైకాపా ప్రభుత్వంలో కబ్జా జరుగుతున్న సమయంలో 'ఈనాడు'లో కథనాలు ప్రచురించినా అప్పటి రెవెన్యూ అధికారులు అడ్డుకోలేదు. ఆర్ఐ జయకృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పర్యవేక్షించారు.

పొక్లెయిన్‌తో ఇల్లు తొలగింపు

అర్జున తపస్సు అదరహో!



జీవకోనలోని జీవలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న 21వ మహాభారత యజ్ఞోత్సవాల్లో బుధవారం అర్జున తపస్సు మాను అధిరోహణ ఘట్టం ప్రదర్శించారు. అర్జున పాత్రధారి మానును అధిరోహించి భక్తులను ఆశీర్వదించారు. మహిళా భక్తులు మానుకు పూజలు చేశారు. భాగవతారిణి డాక్టర్ వి.విజయకుమారి శశిరేఖా పరిణయంతో ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (జీవకోన)**

ముగిసిన విజ్ఞాన ప్రదర్శన

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఎస్వీయూ క్యాంపస్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నీతి ఆయోగ్, అటల్ ఇన్నోవేషన్ మిషన్ ఆధ్వర్యంలో జరిగిన అటల్ టింకరింగ్ ల్యాబ్ ఇన్‌ఛార్జులు, హెచ్ఎంల విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం బుధవారం ముగిసింది. జిల్లాలోని 17 ప్రభుత్వ ఏటీఎల్ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యూనిసెఫ్ అటల్ కోఆర్డినేటర్ సుదర్శన్, సమగ్ర శిక్షా అధికారి గౌరీశంకరరావు, తిరుపతి డీవైఈవో ఇందిరాదేవి, అకడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్‌నాయుడు, జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్, రాష్ట్ర నోడల్ అధికారిణి నాగమణి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌కు చెందిన రాజేంద్రప్రసాద్, స్వరూపరాణి.. రూ.1,00,500 విరాళంగా ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు బుధవారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

విరాళం అందజేస్తున్న రాజేంద్రప్రసాద్, స్వరూపరాణి కుటుంబ సభ్యులు

రేపటి నుంచి దివ్యాంగుల క్రీడాపోటీలు

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో క్రీడలు, ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన దివ్యాంగులు పాల్గొనాలని సూచించారు. వచ్చేనెల 6న కలెక్టరేట్‌లో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

నీటిలో దిగితే.. చేపలతోనే పోటీ!

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: తిరుపతి చెందిన పలువురు బాలురు ఈత పోటీల్లో సత్తా చాటుతున్నారు. చేపలతో పోటీ పడేలా ఈదుతూ పతకాలు సాధిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లా, రాష్ట్ర వేదికలపై సత్తా చాటారు. ఇటీవల విశాఖపట్నం, నర్సరావుపేటలో జరిగిన పోటీలో ప్రతిభ చూపి దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జాబితాలో చోటు సంపాదించారు. బాగా రాణించి రాష్ట్రానికి పేరు తీసుకువస్తామని ఈ బాలురు చెబుతున్నారు.

బరువు తగ్గేందుకు వెళ్లి..

తిరుపతి గ్రామీణం అవిలాల టెలిఫోన్ కాలనీకి చెందిన రంజిత్ కుమార్, తనూజ దంపతుల కుమారుడు ఐ.చేతన్‌రెడ్డి. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న బాలుడు బరువు తగ్గేందుకు ఈతకు వెళ్లేవాడు. అలా పోటీల్లో పాల్గొని అండర్-14 విభాగంలో కర్నూలు, నర్సరావుపేటలో రాష్ట్రస్థాయిలో మెరిశాడు. విశాఖపట్నంలో ఫ్రీస్టైల్ 100మీటర్ల విభాగంలో రజతంతో మెరిసి జాతీయస్థాయికి వెళ్లనున్నాడు.

మట్టిలో మాణిక్యం..



కర్నూలు జిల్లాకు చెందిన పెద్దహనుమంతు, తిప్పమ్మ దంపతుల కుమారుడు వై.రామకృష్ణ. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఎనిమిదేళ్లలో పలుమార్లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు గెలిచాడు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి 400 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో స్వర్ణం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

దేశం తరఫున రాణించడమే ధ్యేయం..

అండర్-14 విభాగం స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలో స్వర్ణం సాధించాడు 8వ తరగతి విద్యార్థి ఎన్.హేమసాగర్. తల్లిదండ్రులు శ్యామల, మధు. అయిదేళ్ల నుంచి ఈత సాధన చేస్తున్నాడు. పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. విశాఖలో జరిగిన పోటీల్లో మెరిసి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. దేశం తరఫున పతకాలు సాధించడమే తన ధ్యేయమని హేమసాగర్ చెబుతున్నాడు.

ఏడుసార్లు రాష్ట్రస్థాయిలో..

శివశంకర్, రూప దంపతుల కుమారుడు వై.ధనీష్ వర్ధన్ 9వ తరగతి చదువుతున్నాడు. అయిదేళ్లలో ఏడుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. రెండుసార్లు దిల్లీ, ఒకసారి గుజరాత్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఫ్రీస్టైల్ 100 మీటర్ల విభాగంలో స్వర్ణం సాధించాడు.

స్వర్ణం, రజతాలు సొంతం..

కొర్లగుంటకు చెందిన కె.ప్రకాశ్‌రావు, ఝాన్సీరాణి కుమారుడు క్రిస్మకోరా. ఆరేళ్లలో ఆరుసార్లు దిల్లీ, రాజ్‌కోట, కేరళ, బెంగళూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకున్నాడు. ఇటీవల నర్సరావుపేటలో జరిగిన పోటీల్లో 100 మీటర్ల విభాగంలో స్వర్ణం, 50, 200 మీటర్లలో రెండు రజతాలు సాధించాడు.

పొట్టకూటి కోసం వచ్చి.. ప్రాణాలు కోల్పోయి

సోమని పరిశ్రమలో గ్యాస్ ట్యాంకర్ పేలి ఇద్దరి మృతి

పాండే

పోతురాజు

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: ఉపాధి కోసం ఊరువదిలి వచ్చిన కార్మికులిద్దరు విధి నిర్వహణలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడు సమీపంలోని సోమని టైల్స్ పరిశ్రమలో చోటుచేసుకుంది. టైల్స్ తయారీలో ఉపయోగించే ప్రయోజనిక్ ప్రొఫెన్ యాంటీ ట్యాంకులో నైట్రోజన్ సరఫరా ప్రెజర్‌ను బుధవారం తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో ట్యాంకు పేలడంతో అక్కడే ఉన్న ఒడిశాకు చెందిన అరబిందా పాండే(25), చీరాలకు చెందిన పోతురాజు(31) మృతిచెందాడు. బాలాజీ, రంజన్‌నాయక్, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం తిరుపతికి తరలించారు. డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ నాగార్జునరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమాచారం బయటకు రాకుండా.. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం బయటకు రానివ్వకుండా పరిశ్రమ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. స్థానికులను లోపలికి అనుమతించలేదు. చరవాణిలో చిత్రాలు, వీడియోలు తీయొద్దని విధి నిర్వహణలోని కార్మికులకు ఆంక్షలు విధించారు. పరిశ్రమ ప్రతినిధుల తీరుతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని రైతు దుర్మరణం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో రైతు మృతి చెందాడు. ఎస్సై బలరామయ్య కథనం మేరకు.. శ్రీకాళహస్తి మండలం కమ్మకొత్తూరుకు చెందిన నరేంద్ర(44) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి మరో వ్యక్తిని శెలనగలమిట్టలో విడిచిపెట్టి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్నాడు. గుండేళ్లగుంట సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరూ గాయపడ్డారు. నరేంద్రను కుటుంబ సభ్యులు రేణిగుంటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో.. కార్పొరేషన్ డైరెక్టర్ మృతి



వి.భూపతి (దాచినచిత్రం)

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: గృహప్రవేశ వేడుకల కోసం దీపాలంకరణ చేసేందుకు వెళ్లిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు వి.భూపతి (35) విద్యుదాఘాతంతో మృతి చెందారు. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. రామకుప్పం మండలంలోని వీర్నమలకు చెందిన భూపతి శుభకార్యాలకు శామియానాలు, విద్యుదీపాలంకరణ చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కుప్పం మండలంలోని దేవరాజపురంలో పనులు చేసేందుకు బుధవారం వెళ్లారు. సాయంత్రం అలంకరణ చేస్తుండగా ఇంటి సమీపం నుంచి వెళ్తున్న 11కేవీ తీగలు తగలడంతో షాక్‌కు గురై మిద్దెపై కుప్పకూలిపోయారు. కుప్పం పీఈఎస్‌కు తరలించేసరికి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ మేనేజర్ మృత్యువాత

గోపినాథ్

గంగవరం, న్యూస్‌టుడ్: రోడ్డు ప్రమాదంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మృతిచెందారు. బంగారుపాళ్యం మండలం ఊటవంకకు చెందిన గోపినాథ్(35) పలమనేరు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేస్తున్నారు. పెద్దపంజాణి మండలంలోని శంకర్రాయలపేటలో ఉన్న అత్తగారింటికి వెళ్లి కారులో వస్తుండగా బాలేపల్లె వద్ద టిప్పర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయనను పలమనేరు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం మేరకు.. రాచగున్నేరి సమీపంలో రైలు పట్టాలపై మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడిని స్థానిక పరిశ్రమలో పని చేసే ఉత్తరాది రాష్ట్రానికి చెందిన రాబి రాజ్వల్(30)గా గుర్తించారు.

కుశస్థలి నదిలో మునిగి యువకుడు.. కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్నానం చేసేందుకు నదిలో దిగిన యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. జీడీ నెల్లూరు మండలం మహదేవ మంగళం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ (24) శ్రీరంగరాజపురం మండలం చొక్కమడుగులోని బంధువుల ఇంటికి బుధవారం వెళ్లాడు. మధ్యాహ్నం కార్వేటినగరం మండలంలోని కుశస్థలి నదికి వెళ్లి కాలు జారి నీటిలో మునిగిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి అగ్నిమాపక సిబ్బంది సాయంతో మృతదేహాన్ని వెలికితీశారు.

EENADU e Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA,M CA. Regular/ Lateral Entry. ✆9381287629.

TO LET
COMMERCIAL 3 Sheds for Ware House/ Godown/ Offices Each Shed -1800 sft. Near Taj Hotel, Tiruchanur Bypass Road, Tirupati. Niranjan. 94414 94697. Email: ravi.kambham@gmai.com.

JOBS
తిరుచానూరులోని మా ఇంటివద్ద వున్న అమ్మను రాత్రిపూట చూసుకొనుటకు అనుభవం కల్గిన మహిళ కావలెను. జీతం: 12000 -15000. ✆ 94418 86594.

ఎలక్ట్రీషియన్లు కావలెను. AP SPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

వాంటెడ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఫర్ కస్టమర్ అడ్రస్ వెరిఫికేషన్. 8125110304 చిత్తూరు, తిరుపతి.

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెలుగుగంగ నీటి సరఫరాలో అంతరాయం

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: తెలుగుగంగ హెడ్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులతో గురువారం నగరంలో నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ ఎన్. మౌర్య బుధవారం ప్రకటనలో తెలిపారు. యం. డి.పుత్తూరు, మంగళం పంప్‌హౌస్‌ల వద్ద దెబ్బతిన్న ప్రధాన వాల్వులకు మరమ్మతులు పూర్తిచేసి సరఫరా పునరుద్ధరించనున్నట్లు ఆమె వివరించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

రామచంద్రాపురం: మండలంలోని కేకేపురంలో జరగనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెదేపా మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

13న జాతీయ లోక్‌అదాలత్

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: వచ్చేనెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించాల్సిందిగా మూడో అదనపు జిల్లా సెషన్సు జడ్జి, న్యాయసేవాధికార ఛైర్మన్ ఎం.గురునాథ్ సూచించారు. బుధవారం అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, డీఎస్పీలతో సమావేశమై పరిష్కారంపై సూచనలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి: 80085 74561
పాకాల : 80085 74563

ఛార్జిషీట్ వేసిన మరుసటి రోజే కేసు రాజీ చేయొచ్చా..!

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: 'పరకామణి చోరీ కేసు రాజీ చేసేందుకు నిబంధనలు అంగీకరిస్తాయా.. ఛార్జ్‌షీట్ వేసిన మరుసటి రోజే లోక్ అదాలత్‌లో కేసు రాజీ చేసుకోవచ్చా.. రాజీ కోసం ఎవరెవరు ముందుకు వచ్చారు.. ఫిర్యాదుదారుడు ప్రలోభాలకు లొంగినట్లు అనుమానించారా?' అని సీఐడీ ప్రత్యేక బృందం, కోర్టు సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. పరకామణి చోరీ కేసు లోక్ అదాలత్‌లో రాజీ జరిగిన రోజు విధులు నిర్వహించిన బెంచ్ క్లర్కు, సూపరింటెండెంట్‌తో పాటు పలువురిని బుధవారం స్థానిక పద్మావతి వసతి గృహంలో సీఐడీ బృందం విచారించింది. రాజీ చేసేందుకు ఎవరెవరు వచ్చారు.. పత్రంలో సంతకాలు ఎవరు చేశారని ఆరాతీసినట్లు తెలిసింది. ఫిర్యాదు చేసిన అప్పటి ఏవీఎస్వో సతీష్ కుమార్ కేసు రాజీ చేసుకునే వెసులుబాటు న్యాయస్థానంలో ఉందా.. ఫిర్యాదుదారుడు ప్రలోభాలకు గురైనట్లు మీరేమైనా గుర్తించారా అని ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి కోర్టు సిబ్బంది పొడిపొడిగా సమాధానం చెప్పినట్లు తెలిసింది.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

పాకాల మండలంలోని ఉత్సవారిపల్లి సమీపంలో ఆనందగిరిపై వెలసిన సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు నిర్వహించారు. కల్యాణంలో ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, ఈవో యువరాణి, తెదేపా కన్వీనర్ నాగరాజనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షురాలు సావిత్రి, మాజీ ఎంపీపీ చాముండేశ్వరి, భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పాకాల

ఆక్రమణల్లో కపిలతీర్థం కాలువ భూమి

ఎకరాకు పైగా భూమి కబ్జాకు యత్నం

తిరుపతి(జీవకోన),న్యూస్‌టుడే: తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం కాలువ భూమిని కొందరు తమ భూమిలోకి కలిపేసుకునే యత్నం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్త సర్వేలు చేసి, కాలువ పోరంబోకు భూమిగా గుర్తించినా సదరు భూమిలో మట్టితోలి చదును చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. జలవనరులశాఖ అధికారులు అభ్యంతరాలు చెప్పినా వినిపించుకోకుండా, కాలువ కూడా తమ భూమిలోనే ప్రవహిస్తోందని, రెండు అడుగుల స్థలాన్ని తామే వదిలిపెట్టామని అధికారులకే లెక్కలు చెప్పడం గమనార్హం.

కపిలతీర్థం కాలువ భూమిలో మట్టితోలిన దృశ్యం

కాలువే మా భూమిలో ఉందంటూ..

కాలువకు దక్షిణం వైపున ఉన్న ప్రైవేటు భూమి యజమానులు ప్రస్తుతం అదే వరుసలో సుమారు ఎకరాకు పైగా ఉన్న కాలువ భూమిని(గతంలో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసిన భూమిని)కూడా కలుపుకొని వెంచర్ అభివృద్ధి పనులను చేపట్టారు. కాలువలోకి మట్టితోలి కొంతభాగం పూడ్చి వేసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న రైతులు కాలువ ఆక్రమణకు గురవుతోందని అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన నీటిపారుదలశాఖ అధికారులు ఇటీవల కాలువను పరిశీలించి అభ్యంతరం తెలిపారు. అయినా అధికారుల మాటలు వినిపించుకోని భూ యజమానులు కాలువే మా భూమిలో ఉందని, కాలువ భూమిలో ఇంకా రెండు అడుగుల భూమి తమకే చెందుతుందని సమాధానం చెబుతున్నారు. సర్వే చేసి తుది నిర్ణయం తీసుకుంటామని అధికారులనే నోర్లు మూయిస్తున్నారు. అధికారులు స్పందించకుంటే కాలువ అన్యాక్రాంతమైపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణ పనులు అడ్డుకుని..

నగర పరిధిలోని కొంకాచెన్నాయగుంట సర్వే నంబరు 162 పరిధిలో కపిలతీర్థం కాలువ ప్రవహిస్తోంది. సదరు కాలువను ఆనుకుని ఉత్తరం వైపున గతంలోనే కొందరు ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కాలువ ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇళ్లను మార్చిలో నగరపాలక, రెవెన్యూ అధికారులు తొలగించారు. ఇళ్లను తొలగించిన ప్రదేశంలో సమీపంలోని వెంచర్‌కు చెందినవారు మట్టిరోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంపై స్థానికులు, రైతుల నుంచి అభ్యంతరాలు రావడంతో అప్పటి తహసీల్దార్ భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు అధికారులు సర్వే చేపట్టారు. కాలువ వెడల్పు 80 నుంచి 125 అడుగులు ఉన్నట్లు గుర్తించి హద్దులు నిర్ణయించారు. ఆపై రోడ్డు నిర్మాణం పనులను అడ్డుకున్నారు.

అడుగు భూమినీ వదిలిపెట్టం

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపడతాం. నేనే స్వయంగా సర్వే అధికారులతో స్థలాన్ని పరిశీలించి అడుగు భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చూస్తాం. ఆక్రమణలు నిజమని తేలితే చర్యలు తీసుకుంటాం.

- సురేష్‌బాబు, తహసీల్దార్, తిరుపతి అర్బన్

జాతీయ పాల దినోత్సవం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: శ్వేత విప్లవ పితామహుడు డా.వర్గీస్ కురియన్ జయంతిని పురస్కరించుకుని, ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (ఐడీఏ-ఏపీ) తిరుపతి చాప్టర్, కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ, శ్రీవెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ పాల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డెయిరీ టెక్నాలజీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశువైద్య వర్సిటీ వీసీ డా.జె.వి.రమణ హాజరై కురియన్ చిత్రపటానికి నివాళులర్పించారు. వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జాతీయ పురస్కారం ప్రదానం

తిప్పారెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న అతిథులు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని దిల్లీలోని ఆంధ్రా భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో డా.అంబేడ్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల అధినేత డా.తిప్పారెడ్డిని అంబేడ్కర్, పులే జాతీయ అవార్డుతో సత్కరించారు. కేంద్రమంత్రి జితిన్‌రామ్ మాంఝీ, మాజీమంత్రి పరసా రత్నం పాల్గొన్నారు. ప్రతిఒక్కరూ అంబేడ్కర్ ఆశయాలను సాధించే దిశగా ప్రయత్నించాలని ఆయన కోరారు.

లేబర్ కోడ్‌లు రద్దుచేసే వరకు పోరాటం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు... మూడు వ్యవసాయ నల్లచట్టాలను రద్దుచేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట కార్మిక, రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జయచంద్ర, విజయ్‌కుమార్, కందారపు మురళి, మురళి, వెంకటరత్నం, చిన్నం పెంచలయ్య, కేవైరాజా, ఎన్‌డీ రవి, వేణుగోపాల్, మాధవ్‌కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక చేయూత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: విధుల్లో ఉంటూ అకాల మరణం చెందిన హోంగార్డు రమేష్‌బాబు కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. బుధవారం మృతుడి భార్య వసంతమ్మకు రూ.ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఇన్‌ఛార్జి అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఏవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

మాట్లాడుతున్న అధికారి రమేష్‌బాబు

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని బుచ్చినాయుడుపల్లిలో చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీప్రకాశ్ పాల్గొని వారం పాటు చేపట్టనున్న కార్యక్రమాల గురించి సూచనలు చేశారు. ప్రోగ్రాం అధికారి రమేష్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు పరిసరాల శుభ్రతపై చైతన్య ప్రదర్శన నిర్వహించారు. సర్పంచి రవినాయుడు, అధ్యాపకులు రవి, రాజనాల, సుబ్బరాయుడు, రమాదేవి, సాయిమాధురి పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ప్రగతి గురించి వివరిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌రాజు

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ వెంకటబ్రహ్మానంద రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి గురించి వివరించారు. ఎంపీడీవో పులిరాంసింగ్, తహసీల్దారు మధుసూదనరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యానికి వస్తూ.. తనువు చాలించి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: బంధువుల కార్యానికి వస్తూ తనువు చాలించిన ఘటన తిరుపతిలో జరిగింది. తిరుపతి తూర్పు సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు ఏర్పేడు మండలం అంజిమేడుకు చెందిన మల్లికార్జున రెడ్డి తిరుపతి రైల్వే స్టేషన్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు మరణించిన విషయం తెలుసుకొని హైదరాబాద్ నుంచి ప్రైవేట్ ట్రావెల్ బస్సులో తిరుపతికి మంగళవారం రాత్రి బయలుదేరారు. బుధవారం ఉదయం బస్సు నుంచి అందరూ దిగుతున్నప్పటికీ ఆయన దిగకపోవడంతో సిబ్బంది పలకరించగా కూర్చున్న చోటే మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి మృతికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తాళాలు వేసిన ఇంట్లో చోరీ.. కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తాళాలు పగలగొట్టి తలుపులు తెరచి ఇంట్లోని బంగారు, వెండి వస్తువులను కాజేసినట్లు తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు తెలిపారు. రూరల్ మండలం అరుణమ్మ కాలనీలో ఉంటున్న బోనాల మురళి తల్లిదండ్రులు చెన్నైలో ఉంటున్న రెండో కుమారుడి వద్దకు ఈనెల 23న వెళ్లారు. 25న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలను రాడ్డుతో విరగ్గొట్టి ఇంటిలోని 24 గ్రాముల బంగారు ఆభరణాలు, 300 గ్రాముల వెండి వస్తువులను కాజేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రూ.3.17 లక్షల జరిమానా

తిరుమల: ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బుధవారం మొదటి, రెండో ఘాట్‌రోడ్డులో తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్, రవాణాశాఖ ఎంవీఐలు శ్రీనివాసులు, అటికానాజ్, స్వర్ణలత వెంకటరమణ, ఆంజనేయప్రసాద్ ఆధ్వర్యంలో 105 చలానాలు వేసి రూ. 3.17 లక్షల జరిమానా విధించారు.

కోర్టులో లొంగిపోయిన నిందితుడు

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని దామలచెరువులో జరిగిన హత్య కేసులో మూడో నిందితుడు బుధవారం కోర్టులో లొంగిపోయారు. ఈ ఏడాది మేలో మామిడి వ్యాపారి సత్రసాల అశోక్‌ను హత్య చేశారు. దీనిలో మూడో నిందితుడిగా ఉన్న తిరుమలరాజు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.పూర్ణిమాదేవి ఎదుట హాజరయ్యారు. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. చిత్తూరు సబ్ జైలుకు పోలీసులు తరలించారు. ఇదే కేసులో మిగిలిన నిందితులు బెయిల్‌పై ఉన్నారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాని

కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు

పాకాల, న్యూస్‌టుడే: రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. మండలంలోని పుల్లావాండ్లపల్లిలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, వ్యవసాయ, బిందు సేద్యం పరికరాల రాయితీల గురించి వివరించారు. తహసీల్దారు సాయిసంతోష్, ఏవో హరితకుమారి, తెదేపా కన్వీనర్ నాగరాజనాయుడు ఉన్నారు. **రామచంద్రాపురం:** రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తెదేపా మండలాధ్యక్షుడు తిరుమలరెడ్డి పేర్కొన్నారు. కుప్పంబాదూరులో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.

ఎన్‌సీసీ స్వచ్ఛ సేవ

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా ఎన్‌సీసీ స్వచ్ఛ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ల డి.డి.జి. ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలానీ తెలిపారు. తిరుపతిలోని ఎన్‌సీసీనగర్‌ను గ్రూప్ కమాండర్ కర్నల్ సతీందర్ దహియాతో కలిసి సందర్శించి కేడెట్ల శిక్షణను పరిశీలించారు. అనంతరం స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి నగరపాలిక వైద్యాధికారి డా.యువ అన్వేష్‌తో చర్చించారు. 17వ డివిజన్ పరిధిలోని గిరిపురం ప్రాంతాన్ని ఎన్‌సీసీ గ్రూప్ హెడ్క్వార్టర్స్ దత్తత తీసుకుంటుందని ఆయన ప్రకటించారు.

దత్తత డివిజన్‌లో పారిశుద్ధ్య ప్రణాళికలు తెలుసుకుంటున్న ఎన్‌సీసీ, నగరపాలిక అధికారులు

చిక్కీలు వెనక్కి పంపివేత

యర్రావారిపాలెం,న్యూస్‌టుడే: మురుగు వాసన కొడుతున్న చిక్కీలను వెనక్కి పంపిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక మోడల్ స్కూల్‌లో చిక్కీలు వాసన వస్తున్నట్లు విద్యార్థులు ప్రిన్సిపల్ సరళ దృష్టికి తీసుకెళ్లడంతో విషయం బయటకు వచ్చింది. చిక్కీలను పరిశీలించిన ఆమె వాసన వస్తుండడంతో సుమారు 4000 చిక్కీలను ఏజెన్సీ నిర్వాహకులకు వెనక్కి పంపించినట్లు తెలుస్తోంది. ఎంఈఓ 2 సతీష్ బాబు స్పందిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అనేక అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకి కాలం చెల్లిన చిక్కీలనే అందజేసినట్లు సమాచారం.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పులిరాం సింగ్

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ఆర్‌సీపురం ఎంపీడీవోగా పులిరాం సింగ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కడప జిల్లా వీరప్పనాయనపల్లి మండలం నుంచి ఉద్యోగోన్నతిపై వచ్చారు. ఇన్నాళ్లూ అక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా సేవలందించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసుల నుంచి బాధ్యతలు తీసుకున్నారు.

మాక్ అసెంబ్లీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎన్. మౌర్య

విజేతలకు బహుమతుల ప్రదానం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించుకోవడం అవసరమని నగరపాలిక కమిషనర్ ఎన్. మౌర్య సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీల విజేతలకు బుధవారం తుడా కార్యాలయంలో పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రహస్యంగా చేపల చెరువుల వేలం

యర్రావారిపాలెం,న్యూస్‌టుడే: ఇటీవలి వర్షాలకు మండలంలోని చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. స్థానిక రైతులు చెరువుల్లో చేపలు పెంచుకునేందుకు వీలుగా ఏటా నిర్వహించే వేలం ఈసారి మాత్రం ప్రజలకు సమాచారం లేకుండా రహస్యంగా నిర్వహించినట్లు మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల డిప్యూటీ ఎంపీడీవో పద్మారాణిని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని గ్రామస్థులకు తెలిసేలా దండోరా వేయించినట్లు తెలిపారు.

తలకోనలో మద్యం, మాంసంపై నిషేధం

యర్రావారిపాలెం: తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సమావేశం బుధవారం నిర్వహించినట్లు ఈవో రవీంద్ర రాజు తెలిపారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో మాంసాహారాన్ని నిషేధిస్తున్నట్లు ఛైర్మన్ సోమనాథ్ రెడ్డి తెలిపారు. హోటల్ యజమానులు ఇకపై మాంసాన్ని వండితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రఘునాథ, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

▸ఎస్వీయూ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహానికి పుష్పమాలను సమర్పిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్ తదితరులు
▸న్యాయమూర్తిని సన్మానిస్తున్న మహిళా వర్సిటీ అధ్యాపకులు ▸ జిల్లా పోలీసు కార్యాలయంలో చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

దేశ ప్రగతికి రాజ్యాంగమే బలమైన పునాది

తిరుపతి(మహిళా వర్సిటీ) : దేశ ప్రగతికి రాజ్యాంగమే బలమైన పునాదని మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి గురునాథ్ అన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ లీగల్ సపోర్ట్ సెల్, న్యాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. వీసీ వి.ఉమ, రిజిస్ట్రార్ రజిని, డీన్ వాణి ప్రసంగించారు. **తిరుపతి (నగరం) :** సమాజంలోని ప్రతిఒక్కరూ భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏపీ ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి అన్నారు. తిరుపతిలోని కార్యాలయంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ప్రసంగించారు. కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో డా. బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, రోజ్‌మాండ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. **తిరుపతి(జీవకోన) :** ఏపీ టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. **తిరుపతి(నేరవిభాగం) :** భారత రాజ్యాంగాన్ని పటిష్ఠంగా అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అదనపు ఎస్పీలు శ్రీనివాసులు, శ్రీనివాసరావు, ఏవో రమేష్, డీఎస్పీ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు. **తిరుపతి (నగరపాలిక) :** తుడా కార్యాలయంలో ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి అధ్యక్షతన ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. **తిరుపతి (విద్య) :** ఎస్వీయూలో ఉపకులపతి ఆచార్య నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ ఎం.భూపతి నాయుడు తదితరులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. **యర్రావారిపాలెం :** స్థానిక మోడల్ స్కూల్, బస్టాండ్ ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపల్ సరళ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **తిరుపతి (గ్రామీణం) :** రాయలచెరువురోడ్డు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. శివయ్య, కుమార్‌స్వామి, మురగయ్య పాల్గొన్నారు. **చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం** పరిధిలో వేడుకలు జరిగాయి.

ఎస్వీయూ విద్యార్థి యాప్ ఆవిష్కరణ

యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నవీసీ ఆచార్య నరసింగరావు తదితరులు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఆచార్య నరసింగరావు బుధవారం అధికారికంగా జంతు మార్కెట్ యాప్‌ను ప్రారంభించారు. రైతులు, పశువుల యజమానులు, వ్యాపారులు, గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి మచ్చా పూర్ణప్రసాద్ రూపొందించిన ఈ వినూత్న డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఆయన ఆవిష్కరించారు. 9,700 మంది యాప్‌లో నమోదు చేసుకున్నారని, వందమంది పశువైద్యులు ఆన్‌లైన్లో రూ.70 లక్షల విలువైన లావాదేవీలను పూర్తి చేశారని తెలిపారు. మార్గదర్శకత్వం వహించిన ఆచార్య వివేకానందరెడ్డి, ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులు, వైస్-ప్రిన్సిపల్ సుబ్బారావులను ఉపకులపతి అభినందించారు.

ఉత్సాహంగా దివ్యాంగుల పోటీలు

పతకాలు, ప్రశంసా పత్రాలతో దివ్యాంగ క్రీడాకారులు, డీఎస్‌డీవో శశిధర్, శిక్షకులు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. అంతర్జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని శాప్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీయూ స్టేడియం వేదికగా అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు, శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా చదరంగం, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఇందులో పలువురు క్రీడాకారులు ప్రతిభకనబరిచి విజేతలుగా నిలిచారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. దివ్యాంగుల సంఘం సభ్యులు మోహన్‌బాబు, శాప్ శిక్షకులు గోపి, నాగరాజు, ఆది, వినోద్, ప్రేమ్‌నాథ్, దయాజ్, విజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త.. ప్రవాహం

తిరుపతి నుంచి రేణిగుంటకు వెళ్లే మార్గంలోని గొల్లవానిగుంట వద్దనున్న పెద్ద కాలువ చెత్తతో నిండిపోతోంది. ఇక్కడి కల్వర్టు కింద భారీగా చెత్తాచెదారం.. ప్లాస్టిక్ వ్యర్థాలు.. టైర్లు పేరుకుపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు.. జేసీబీ సాయంతో శుభ్రం చేస్తూ బుధవారం సాయంత్రం కనిపించారు.. జేసీబీకి రోప్ కట్టి లాగినా రాకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి.

-ఈనాడు, తిరుపతి

అవీ.. ఇవీ.. అన్నీ..

తలకోన ఆలయ హుండీ లెక్కింపు.. యర్రావారిపాలెం: తలకోన సిద్ధేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం చేపట్టినట్లు ఈవో రవీంద్రరాజు తెలిపారు. 68 రోజులకుగాను రూ. 4,15,363, అన్నదానం హుండీ ద్వారా రూ. 45,872 వచ్చినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారి ఫణిరాజు, తెదేపా మండల అధ్యక్షుడు రఘునాథ, ఆలయ ఛైర్మన్ సోమనాథరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో దర్శకుడు శైలేష్ కొలను.. తిరుమల: శ్రీవారిని ప్రముఖ దర్శకుడు శైలేష్ కొలను బుధవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఆయన దర్శించుకున్నారు. త్వరలో తన నూతన సినిమా ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

పరకామణి చోరీ కేసులో భూమన డ్రామాలు ఆపాలి.. తిరుపతి (తితిదే): పరకామణి చోరీ కేసులో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడిన విధానం, తీరు తెన్నులు, దొంగ తిరుగుడు మాటలు, అర్థంలేని వ్యర్థ ప్రేలాపనలు మానాలని పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఐడీ ఎదుట హాజరైన కరుణాకర్ రెడ్డి తనను పిలవడంలో మంత్రి నారా లోకేశ్ ప్రోద్బలం ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. రవికుమార్ నుంచి దోచుకున్న సొమ్ములను తిరిగి శ్రీవారికి రప్పించడంలో పాలకమండలి కృత నిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు.

పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులపై అభ్యంతరం.. తిరుపతి(రెవెన్యూ): చంద్రగిరి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల మార్పు, చేర్పులను వెంటనే నిలుపుదల చేయాలని వైకాపా తరఫున చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. తిరుపతి ఆర్డీవో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన అన్ని రాజకీయ పార్టీల నేతలతో ఈఆర్వో రామమోహన్ సమీక్షించారు. కేంద్రాల మార్పులు, చేర్పులపై అభ్యంతరం తెలుపుతూ వైకాపా తరఫున చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఏవో ఝాన్సీలక్ష్మి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

సఫాయి కర్మచారి యువతకు రుణావకాశం.. తిరుపతి(గాంధీరోడ్డు): జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెంది సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు రుణావకాశం కల్పిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం జిల్లా కార్యనిర్వాహక సంచాలకులు జె.విక్రమ్ కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌ఎస్‌కేఎఫ్‌డీసీ పథకంలో మూడువేల లీటర్ల సామర్థ్యంగల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనం మంజూరు చేయనున్నట్లు వివరించారు. వివరాలకు కార్యాలయంలో లేదా 91007 56863లో సంప్రదించాలన్నారు.

మొక్కలు.. ముక్కలు చేసేలా!

తిరుమల నుంచి అలిపిరి చేరుకొనే మొదటి ఘాట్‌రోడ్డులోని మాల్వాడి గుండం ఎదురుగా ఉన్న బ్రిడ్జిపై మొక్కలు పెరిగాయి. రెండువైపులా మొక్కలు పెరగడంతో బ్రిడ్జి పటిష్ఠత దెబ్బతినే అవకాశం ఉంది. దీన్ని 1940లో బ్రిటీష్ హయాంలో నిర్మించారు. సంబంధిత అధికారులు స్పందించి మొక్కలు తొలగించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

(c) eenadu

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

చిన్నారులకు వెట్టి నుంచి విముక్తి

రేణిగుంట, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీ చేస్తున్న ముగ్గురు చిన్నారులకు తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి విముక్తి కల్పించి వారిని పాఠశాల్లో చేర్పించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. గురవరాజుపల్లె ఎస్టీ కాలనీకి చెందిన ముగ్గురు మైనర్లను అంబేడ్కర్ కాలనీకి చెందిన లోకేష్ వెట్టి పనులు చేయిస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం వచ్చింది. దీంతో తహసీల్దార్ బుధవారం చిన్నారులను ఎస్టీ గురుకుల పాఠశాలలో చేర్పించి, ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన లోకేష్‌ను విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు పంపినట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

శ్రీకాళహస్తి: చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియలు సంయుక్తంగా కోరారు. న్యాయస్థాన ఆవరణలో బుధవారం న్యాయ దినోత్సవం, వరకట్న నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ చట్టాలకు సంబంధించిన విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. సమావేశంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియలు

ఉక్కిరి.. బిక్కిరి..!

ముక్కంటి ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులను ప్రవేశ గోపురం వద్ద పుస్తక విక్రయాలతో కొందరు బాలికలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. చదువుకోవాల్సిన వయసులో వీరు పుస్తకాలు చేతపట్టుకుని భక్తులను చుట్టుముట్టేస్తున్నారు. ప్రశాంతంగా దర్శనం కోసం వచ్చే భక్తులు వీరి నిర్వాకంతో ఒకింత అసహనానికి గురవుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

వైపు గోతులు.. ప్రమాద ఘంటికలు

మండలంలోని ప్రధాన మార్గాలకు ఆనుకుని ప్రైవేటు వ్యక్తులు పైపులైన్లు, కేబుల్ వైర్ల నిర్మాణాలకు తీస్తున్న గోతులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. మండలంలోని బంగారమ్మగుడి నుంచి కోటమంగాపురం మార్గం ఏడ వరకు రహదారి కావడంతో రోడ్డుకు ఆనుకుని కేబుల్‌వైర్ల నిర్మాణానికి గోతులు తీస్తున్నారు. దీంతో రాత్రిళ్లో వచ్చే వాహన చోదకులు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి రోడ్డుకు పక్కన దించడంతో కాలువల్లో ఇరుక్కుపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. కేబుల్, పైపుల కోసం తీసే గోతులను ఎప్పటి కప్పుడు పూడ్చి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, కేవీబీపురం

ఇంకా చిత్తూరు జిల్లాయేనా..?

రాష్ట్రంలో కొన్ని సంవత్సరాల కిందట జిల్లాల పునర్విభజన జరిగి మరోమారు జరగబోతోంది. ఏర్పాటు పూర్తవుతున్నా నాగలాపురం తహసీల్దారు కార్యాలయంలో మాత్రం జిల్లా పేరుకు మార్పు కానరావడం లేదు. కార్యాలయ నామఫలకంలో నేటికీ తిరుపతి జిల్లా స్థానంలో చిత్తూరు జిల్లాగానే ఉంది. ఇకనైనా అధికారులు ఏళ్ల కిందట వచ్చిన మార్పును ఇప్పటికైనా గుర్తించి జిల్లా పేరును సవరించాల్సి ఉంది. - న్యూస్‌టుడే, నాగలాపురం

వేడుకల్లో పాల్గొన్న ఆలయ ఈవో, ట్రస్టుబోర్డు సభ్యులు

ఘనంగా కుంభాభిషేక వేడుకలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఆగ్నేయ గణపతి ఆలయంలో కుంభాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం బేరివారి మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన యాగ కలశాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రోచ్ఛారణల మధ్య వినాయకస్వామి విగ్రహ ప్రతిష్ఠను పూర్తి చేశారు. ఆలయ ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యురాలు విశాలి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ, సూపరింటెండెంట్ నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: ఏర్పేడు-వెంకటగిరి ప్రధాన రహదారిపై సీఎంఆర్ పరిశ్రమ ఎదుట పెద్దఎత్తున వాహనాలు నిలుపుతుండటంతో ప్రమాదం పొంచి ఉంది. **- వెంకటేష్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీకాంత్‌రెడ్డి, సీఐ, ఏర్పేడు**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: కొండల చెరువు గ్రామంలో కాలువలను సక్రమంగా శుభ్రం చేయక పోవడంతో మురుగు ఇళ్ల వద్ద నిలుస్తోంది. **- వేలు**

సమాధానం: కాలువలను శుభ్రం చేయించి పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. **- దివాకర్‌రెడ్డి, ఎంపీపీ**

పరివర్తకానికి ఊతకర్ర తొలగింపు

స్పందనకు వందనం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలంలోని కాట్రకాయలగుంట సమీపంలో పక్కకు ఒరిగిన పరివర్తకాన్ని విద్యుత్తు శాఖ అధికారులు సరి చేశారు. శ్రీకాళహస్తి-పంగూరు ప్రధాన రహదారి పక్కన పరివర్తకానికి కర్రను ఊతంగా ఉంచడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తుందని ఈనాడులో బుధవారం 'పరివర్తకం.. ఎన్నాళ్లీ ఊతం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్తుశాఖ సిబ్బంది సమస్యను పరిష్కరించి ఊతకర్రను తొలగించారు.



డిపో ఆవరణలో నిరసన తెలుపుతున్న ఆర్టీసీ యూనియన్ నేతలు

అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలి

తొట్టంబేడు: ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లపై పెట్టిన అక్రమ సస్పెన్షన్లు వెంటనే రద్దు చేయాలని ఎన్ఎంయూ నేతలు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి డిపో ఆవరణలో బుధవారం పలు సమస్యలపై నాయకులు నిరసన తెలిపారు. గ్యారేజీలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు పలు డిమాండ్లను ప్రస్తావించారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, వైడీ కుమార్, వీపీరావు, ఎల్‌వీకె రావు, సాధిక్, శివకుమార్ పాల్గొన్నారు. **సత్యవేడు:** ఆర్టీసీ అధికారులు ఉద్యోగులపై అక్రమ కేసులను వెంటనే తొలగించాలని ఎన్ఎంయూ డిపో అధ్యక్షుడు పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య, సెక్రెటరీ బాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ధర్నా నిర్వహించారు. డిపో గ్యారేజీ సెక్రెటరీ శేఖర్, నరేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమం

ఏర్పేడు, న్యూస్‌టుడే: రైతులను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించిందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సీతారాంపేటలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి రైతులకు వివరించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, నాగరాజునాయుడు, నరసింహులు, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, రమణ, పాల్గొన్నారు. **తొట్టంబేడు:** రైతన్నలకు ఊతమిచ్చి నడిపించేది కూటమి ప్రభుత్వ పరిపాలనలోనేనని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పూడి గ్రామంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో వ్యవసాయాధికారులతో కలిసి పాల్గొన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు మునిరాజానాయుడు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, శంకర్‌నాయుడు, వ్యవసాయశాఖ ఏడీఏ రమేష్‌రెడ్డి, ఏవో సురేంద్రరెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం.. అభివృద్ధికి శాపం

కువ్వాకుల్లిలో శిథిల పంచాయతీ కార్యాలయం

ప్రారంభంకాని నిర్మాణ పనులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నూతన పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. దీనిపై ఇటీవల ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినా, అధికారుల్లో చలనం కరవైంది.

శిథిల భవనం.. పరిపాలనకు అవస్థలు

నియోజకవర్గంలోని పలు పంచాయతీలకు కార్యాలయ భవనాలు లేకపోవడంతో పరిపాలనకు ఇబ్బందిగా మారింది. కొన్ని పంచాయతీ కార్యాలయాలను ఎన్నో ఏళ్ల కిందట నిర్మించడంతో ప్రస్తుతం అవి శిథిలమై కూలడానికిసిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని పంచాయతీలకు కార్యాలయ భవనాలే లేక పోవడం గమనార్హం. దీంతో పంచాయతీ పాలకవర్గ సమావేశాలు, వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామ సభలను చెట్లకింద, తరగతి గదుల్లో నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలంటే కార్యాలయంలేని కారణంగా పంచాయతీ కార్యదర్శులు సైతం అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నిధులు మంజూరైన పంచాయతీలు

- వరదయ్యపాళెం మండలంలో అంబూరు, చిలమత్తూరు, కువ్వాకుల్లి, ముస్లింపాళెం, నెలటూరు, రాచర్ల, తొండంబట్టు పంచాయతీలు.
- బీఎన్‌కండ్రిగ మండలంలో కాంపాళెం, కనమనంబేడు, పెద్దపాలవేడు పంచాయతీలు.
- కేవీబీపురం మండలంలో ఆదవరం, అంజూరుపాళెం, బైరాజులకండ్రిగ, దిగువపుత్తూరు, కొత్తూరు, మిద్దెకండ్రిగ, పాతపాళెం, రాగిగుంట, రాయపేడు, సూరమాల పంచాయతీలు.
- నాగలాపురం మండలంలో బీరకుప్పం, చిన్నాపట్టు పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి.

నూతన భవనాలకు నిధులు మంజూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి రూ.30లక్షలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభం కాలేదు. పనుల్లో జాప్యం జరిగితే నిధులు వెనక్కి మళ్లే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణాలకు పలుచోట్ల స్థల సేకరణ చేపట్టాల్సి ఉందని, రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించక పోవడంతో జాప్యం జరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు ప్రారంభించేలా చొరవ తీసుకోవాల్సి ఉంది.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిమూలం

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమేనని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నారాయణవనంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నారాయణవనంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. జడ్పీటీసీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు మనోహరి, ప్రజా ప్రతినిధులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సత్యవేడు: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మహోన్నత గ్రంథం రాజ్యాంగమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు పాల్గొన్నారు. **శ్రీకాళహస్తి:** రాజ్యాంగ విధి, విధానాలపై ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలని ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య అన్నారు. పాఠశాల ఆవరణలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్‌కు వైకాపా నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. **వరదయ్యపాళెం:** డా. అంబేడ్కర్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన యుగపురుషుడు అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కంచరపాళెంలో బందిల బాలయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి, వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. **రేణిగుంట:** జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో, ఎస్వీయూ మానవహక్కులు, సామాజిక అభివృద్ధి, ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టారు.

ప్రతిజ్ఞ చేస్తున్న వెలుగు సిబ్బంది, స్వయం సహాయక సంఘ మహిళలు

లింగవివక్షను రూపుమాపాలి

నాగలాపురం, న్యూస్‌టుడే: సమాజంలో నేటికీ స్త్రీ, పురుష లింగవివక్షను ప్రదర్శించడం దారుణమని ఏపీఎం మమత పేర్కొన్నారు. నాగలాపురంలో వెలుగు కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లింగ వివక్షను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. బాలికల చదువు, బాల్య వివాహాల నిర్మూలన పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం వెలుగు స్వయం సహాయక సంఘ మహిళలతో కలసి గ్రామంలో ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. సీసీకుమార్, ఉప సర్పంచి సునీత తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

శ్రీకాళహస్తిగ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి మండలంలోని సోమనిటైల్స్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన పోతురాజు, పాండే కుటుంబాలను ఆదుకోవాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి గురవయ్య బుధవారం డిమాండ్ చేశారు. పరిశ్రమ యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించక పోవడంతోనే కార్మికులు మృతి చెందారని వాపోయారు. రూ.25 లక్షల వంతున పరిహారం అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం చేయించాలన్నారు.

విజేతలతో పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగురుమూర్తి

విద్యార్థులతో ఆక్స్‌ఫోర్డ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి

సత్తాను చాటి.. బహుమతులు గెలిచి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' సంయుక్తంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాను చాటారు. పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన పోటీల్లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై విద్యార్థులు మాట్లాడారు. పాఠశాలకు చెందిన ప్రసన్న, చైత్ర, వర్షలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయులు బాలగురుమూర్తి బహుమతులు అందజేశారు. ఆక్స్‌ఫోర్డ్ ఇంగ్లిషు మీడియం పాఠశాల విద్యార్థులు రూపచందన, చరిత్‌హర్ష, హేమశ్రీలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు హసీనా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'బాధితులకు పక్కాగృహాలు నిర్మిస్తాం'



ఫ్యాన్లు పంపిణీ చేస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ గురుమూర్తి

కేవీబీపురం: రాయలచెరువు ముంపు బాధితులకు వైకాపా అధికారంలోకి రాగానే పక్కా గృహాలు నిర్మించి జగన్‌తోనే వాటిని ప్రారంభిస్తామని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కళత్తూరు ఎస్సీకాలనీలో వరదముంపు ప్రాంతాన్ని పరిశీలనకు వచ్చిన ఆయన మాట్లాడుతూ ప్రకృతి రూపంలో ఇలా జరగడం స్థానికులకు తీరని గుండెకోతేనని వాపోయారు. బాధితులకు తమవంతు సాయంగా ప్రతి కుటుంబానికి ఒక పంకా, దుప్పటి, ఎల్ఈడీ బల్బును అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీ గురుమూర్తి, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌లు వచ్చినప్పటికీ ముంపు ప్రాంతంలో ఎక్కడా పర్యటించకుండానే కాలనీకి ప్రధాన ద్వారం వద్ద కాసేపు ఆగి స్థానికుల సమస్యలపై చర్చించి 15 నిమిషాల్లో తమ పని అయిపోయిందంటూ కార్యక్రమాన్ని ముగించేయడం పట్ల స్థానికులు పెదవి విరుస్తున్నారు. మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, లాల్‌బాబుయాదవ్, ధనంజయరెడ్డి, దశరథరామిరెడ్డి, జగదీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లులు సకాలంలో వసూలు చేయాలి

బీఎన్‌కండ్రిగ: గడువులోగా విద్యుత్తు బిల్లులను వసూలు చేయాలని ట్రాన్స్‌కో డీఈ చిన్నరెడ్డెప్ప కోరారు. బుధవారం స్థానిక విద్యుత్తు ఉపకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని సూచించారు. ఏడీఈ సుధాకర్, ఏఈ చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పాల దినోత్సవం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: శ్వేత విప్లవ పితామహుడు డా.వర్గీస్ కురియన్ జయంతిని పురస్కరించుకుని, ఇండియన్ డైరీ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (ఐడీఏ-ఏపీ) తిరుపతి చాప్టర్, కాలేజ్ ఆఫ్ డెయిరీ టెక్నాలజీ, శ్రీవెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ పాల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డెయిరీ టెక్నాలజీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశువైద్య వర్సిటీ వీసీ డా.జె.వి. రమణ హాజరై కురియన్ చిత్రపటానికి నివాళులర్పించారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం గరిగచ్చినీపల్లికి చెందిన చంద్రశేఖర్ నాగజ్యోతిని ఉత్తమ మహిళా పాడి రైతుగా గుర్తించి రూ.10 వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం అందజేశారు. వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చాప్టర్ ఛైర్మన్ డా.రవికుమార్, కార్యదర్శి డా.కె.నాగేశ్వరరావు, అసోసియేట్ డీన్ డా.గంగరాజు, డా.మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న సీఐటీయూ నేతలు

'లేబర్‌కోడ్లు రద్దు చేయాల్సిందే'



సత్యవేడు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట ..

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాలరాసే లేబర్‌కోడ్లను తక్షణం రద్దు చేయాలని సీఐటీయూ, అఖిల భారత సంయుక్త కిసాన్ మోర్చా నేతలతో కలసి నిరసనకు దిగారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలి వద్ద బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల అభ్యున్నతికి అడ్డంకులుగా ఉన్న లేబర్ కోడ్లను రద్దు పరచాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, గురవయ్య, మణి, వెంకటేష్, వేణు, వెంకటయ్య, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు. **సత్యవేడు, న్యూస్‌టుడే:** కార్మికుల చట్టాలను హరించేవిధంగా భాజపా ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపట్టునే.. ఉపాధి మార్గం

సత్యవేడు, న్యూస్‌టుడే: మహిళలు ఒకప్పుడు ఇంటికే పరిమితమయ్యేవారు. కాలానికి అనుగుణంగా మహిళల ఆలోచనలో మార్పు రావడంతో ఇంటి యజమానులకు సంపాదనలో సాయంగా నిలుస్తున్నారు. తమ పిల్లలను మంచి చదువులు చదివించి ఉన్నత స్థాయిలో నిలపాలని ఇంటి పట్టునే వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వం అందించే వెలుగు, శ్రీనిధి, బ్యాంకు రుణాలు తీసుకుని పలు వ్యాపారాల్లో స్థిరపడ్డారు. సత్యవేడు మండల కేంద్రంలోని పలువురి మహిళల మాటల్లోనే తెలుసుకుందాం.

అప్పుతీర్చి ఆదాయం పొంది



వివిధ వ్యాపారాల్లో నష్టాలు వచ్చాయి. అయినా భయ పడలేదు. తన భర్తకు ప్రైవేటుగా చేస్తున్న ఉద్యోగంలో రూ.8వేలు వచ్చేవి. వచ్చిన జీతంతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. వెలుగులో చేరి రూ.రెండు లక్షలు రుణం తీసుకున్నాను. స్థానిక నేతాజీ రోడ్డులో నెట్ సెంటర్‌ను ప్రారంభించాం. రోజుకు సుమారు రూ.1000 ఆదాయం వచ్చేది. వచ్చిన డబ్బులతో అప్పులు తీర్చుకున్నాం. ఇంటి ఖర్చులు పోను మిగిలిన ఆదాయంతో జిరాక్స్ మిషన్‌ను కొనుగోలు చేశాం. ఆదాయం మరింత పెరిగింది. ఖర్చులు పోను నెలకు రూ.40వేలు సంపాదిస్తున్నాం. **- భాగ్య**

భర్తలేదని కుంగిపోలేదు



సత్యవేడు కేంద్రంలోని శ్రీకాళహస్తి మార్గంలో 20 సంవత్సరాల క్రితం జ్యూవెలరీ షాపును నిర్వహించాం. భర్త మరణించడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. వ్యాపారం, ఇంటి పనులు చేసుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. పొదుపు, డ్వాక్రాలో చేరి రూ.రెండు లక్షలు రుణం తీసుకున్నాను. గోల్డ్ కవరింగ్‌కు సంబంధించిన కమ్మలు, చైనులు వంటి మెటీరియల్ షాపును ప్రారంభించాను. రోజు రూ.వెయ్యి నుంచి రూ.15 వందల వరకు ఆదాయం వస్తోంది. వచ్చిన ఆదాయంతో ఇంటి ఖర్చులు పోను కుమారుడిని బీటెక్ వరకు ప్రైవేటు కళాశాలలో చదివించాను. చెన్నైలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వచ్చింది. **- సురేఖ**

స్నేహితులతో వ్యాపారం



మండల కేంద్రంలోని కోటమిట్ట వీధిలో నివాసముంటున్నాం. భర్త ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. వచ్చే జీతంతో ఇల్లు గడవడం కష్టంగా మారింది. స్నేహితుల సహకారంతో డ్వాక్రాలో చేరి రూ.రెండు లక్షల రుణం, బ్యాంకులో కొంత రుణం తీసుకుని చిన్న బట్టల షాపు ఏర్పాటు చేసుకున్నాను. వచ్చిన ఆదాయంతో ఇటీవల స్నేహితురాలితో కలిసి సుమారు రూ.25లక్షలతో స్థానిక జయరాం బత్తుడు వీధిలో బట్టల దుకాణం ఏర్పాటు చేశాం. నెలకు రూ.50వేలు నుంచి రూ.80వేలు వరకు ఆదాయాన్ని పొందుతున్నాం. మరో ఆరుగురికి ఉపాధి కల్పిస్తున్నాం. **- సాహిత్య**

స్టీల్ బిందెలను పంపిణీ చేస్తున్న సుందరరామిరెడ్డి

స్టీల్ బిందెల వితరణ

కేవీబీపురం: వరదముంపు బాధితులకు సహాయం చేసేందుకు తన తండ్రి పేరున ముగ్గురు కుమార్తెలు దాతృత్వం చాటుకున్నారు. బుధవారం కళత్తూరు ఎస్సీ కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన సుందరరామిరెడ్డి కుమార్తెలు స్వప్న, సంధ్య, సుధలు స్టీల్‌బిందెలను తన తండ్రి చేతుల మీదుగా అందించారు. తెదేపా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపీనాథరెడ్డి, మధురెడ్డి, విజయకుమార్, గజేంద్ర పాల్గొన్నారు.

కౌషితకు ప్రశంసలు



డీఈవో కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న కౌషిత, ప్రధానోపాధ్యాయులు చినబాబు

సత్యవేడు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం తిరుపతి తుడా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కౌషిత డీఈవో కుమార్ చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకుంది. మండలంలోని ఇరుగుళం జడ్పీ హైస్కూల్‌కు చెందిన కౌషిత నవంబర్ 1న రాజ్యాంగ దినోత్సవంపై నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, క్విజ్ పోటీల్లో నియోజకవర్గంలో రెండో స్థానంలో నిలిచింది. జాయింట్ కలెక్టర్ మౌర్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇరుగుళం ప్రధానోపాధ్యాయులు చినబాబు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

ఆక్రమణలు తొలగించాలని నిరసన

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కొమ్మనేటూరు గ్రామంలోని సర్వే నంబర్ 338, 339లో ఉన్న 180 ఎకరాల మేతపోరంబోకు భూములు ఆక్రమణలకు గురి కాకుండా అధికారులు కాపాడాలని గ్రామస్థులు బుధవారం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. కొందరు అక్రమార్కులు ఆక్రమించి మూగజీవాలకు మేత లేకుండా చేస్తున్నారని వాపోయారు. గిరిరెడ్డి, శంకరయ్య, ఈశ్వరయ్య, రోశయ్య, పుల్లయ్య, గోపాలయ్య పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కొమ్మనేటూరు గ్రామస్థులు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	120
లేయర్	130
బ్రాయిలర్స్	218
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	242
లేయర్ మాంసం	221

మేమున్నాం.. మీకు తోడుగా.. గూడూరు: 85002 02046 నాయుడుపేట: 80085 73970 సూళ్లూరుపేట: 88979 08890 వెంకటగిరి: 80085 73966 సమయం 10 AM TO 1 PM

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పోలయ్యగుంట ప్రాంతంలో కాలువలో మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దుర్వాసన వస్తోంది. – వెంకటరమణ, గూడూరు.

సమాధానం: కాలువల్లో సిబ్బందితో పూడికలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్

చెత్త తరలింపు

ఈనాడు కథనానికి స్పందన

తడ, న్యూస్‌టుడే: తడ శివాలయం సమీపంలో తడ, తడకండ్రిగ జంట పంచాయతీల చెత్తను జాతీయ రహదారిపైనే పోస్తుండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందిపై 20న 'ఓవైపు చెత్త... మరో వైపు దుర్వాసన' శీర్షికన కథనం ప్రచురితమైంది. దాంతో పంచాయతీ కార్యదర్శి గాబ్రియేల్ స్పందించారు. పొక్లెయిన్ ఏర్పాటు చేసి బుధవారం రోడ్డుపైకి చేరిన చెత్తను తొలగించే పనులు ప్రారంభించారు.

మాక్ అసెంబ్లీలో మన వారు

కావలి పల్లవి

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో బుధవారం జరిగిన మాక్ అసెంబ్లీలో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కావలి పల్లవి పాల్గొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులకు పలు రకాల పరీక్షలు జరిపారు. పాఠశాల నుంచి నియోజకవర్గ స్థాయి వరకు వ్యాసరచన, క్విజ్, పోటీలు పెట్టి ప్రతిభావంతుల్ని ఎంపిక చేశారు. నాయుడుపేట పొగొట్టం కాలనీకి చెందిన కావలి పల్లవి స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. ఆమె నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి మాక్ అసెంబ్లీకి ఎంపికైంది. తల్లిదండ్రులు భవాని శంకర్, హారికలు కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు.

గూడూరును నెల్లూరులో విలీనం చేయాలి

చిల్లకూరు, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో విలీనం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వైకాపా అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారనిపేర్కొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీతోనే అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని సుధారామకృష్ణన్‌తో కలిసి బుధవారం నిర్వహించారు.

జాతీయ రహదారి నిర్వహణలో నిర్లక్ష్యం

• జాతీయ రహదారి రింగురోడ్డుపై ఇటీవల లారీ అదుపుతప్పి కింది భాగంలో పడి ఇద్దరు గాయపడ్డారు. రింగు రోడ్డుపై సరిగా సూచిక బోర్డుల్లేవు. రహదారి ఎక్కే చోట గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. రింగు రోడ్డు నుంచి కి.మీ దూరం వరకు రహదారిపై ఎక్కడా పచ్చదనం కనిపించడం లేదు.

• నాయుడుపేట జువ్వలపాళెం వద్ద జాతీయ రహదారి అంచు భాగంలో పెద్ద గండి పడింది. రహదారిపై నుంచి కిందకు నీరు జారేలా ఏర్పాటుచేసిన కాలువలు కోతకు గురయ్యాయి. రహదారి పొడవునా ఇదే పరిస్థితి.

• నాయుడుపేట, పెళ్లకూరు మండలాల పరిధిలోని పెద్ద బ్రిడ్జిలపై సెంట్రల్ లైటింగ్ దీపాలు వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే వెలుగుతున్నాయి. నాయుడుపేట రింగు రోడ్డు నుంచి పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వరకూ ఇదే పరిస్థితి. వీటిపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది.

• సకాలంలో చేయని మరమ్మతులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నిర్మాణం పూర్తయి ఏడాది నుంచి వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అయితే రహదారుల నిర్వహణ గురించి సంస్థ పట్టించుకోవడం లేదు. ఎక్కడ రోడ్డు దెబ్బతిన్నా మరమ్మతులు చేయడం లేదు. గుత్తేదారు సంస్థ ఇక్కడ నిర్వహణ పనులు నామమాత్రంగా చేస్తున్నారు. రహదారి పూర్తయినా ఇంకా సర్వీసు రోడ్ల పనులు చేస్తున్నారు. రహదారి పొడవునా అండర్ పాస్‌ల వద్ద శుభ్రం చేయడం లేదు. వాహనాల్లో కంకర, రాయి, మట్టి, ఇసుక రోడ్డుపై పడితే ఎక్కడా తొలగించడం లేదు. రహదారి పొడవునా పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. రహదారి అంచులు ఆక్రమణకు గురై గ్రావెల్ తోలుతున్నా అడిగే నాథుడే లేదు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు వద్ద బ్రిడ్జి బండలు అమర్చే సమయంలోనే సరిగా అమర్చకపోవడంతో రాకపోకల సమయంలో భారీ శబ్దం వస్తోంది. దీన్ని సరి చేయడం లేదు. ఇటీవల వర్షాలకు కాలువల్లో నీరు పోయేందుకు వసతి లేకుండా పోయింది. రహదారి నిర్మాణ పర్యవేక్షణ బృంద సభ్యుడు వెంకటేశ్వర్లును వివరణ కోరగా మరమ్మతులు చేస్తారని, పనులు పూర్తి అవుతాయన్నారు.

విన్నమాల వద్ద పడిన గండి

వివరాలిలా..

71వ నంబరు జాతీయ రహదారి: నాయుడుపేట – రేణిగుంట వరకు | ఆరు వరుసలు కిలోమీటర్లు : 56

వ్యయం : రూ.2,350 కోట్లు | రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు : 3 | ప్రధాన వంతెనలు : 7 | అండర్ పాస్‌లు : 25

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి... గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. జోగి శివకుమార్, ప్రభాకర్, రమణయ్య, మణి, శశి, నారాయణ, ప్రసాద్, చంద్రయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

రుణమేళా సద్వినియోగం చేసుకోండి.. సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని మన్నారు పోలూరులో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా టిడ్కో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు రుణమేళా నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆర్యవైశ్య కల్యాణ నిలయంలో రుణమేళా కార్యక్రమం ఉంటుందని, కమిషనర్ చిన్నయ్య తెలిపారు.

మహిళకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

రైతన్నా మీకోసం

డక్కిలి, న్యూస్‌టుడే : మండలంలోని తీర్థంపాడులో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. సీఎం సందేశ పత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. నెల్లూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు, నాయకులు పాల్గొన్నారు. వెలికల్లులో తహసీల్దారు శ్రీనివాసులు పర్యవేక్షించారు. **బాలాయపల్లి, న్యూస్‌టుడే:** జయంపులో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఏవో విజయలక్ష్మి, కయ్యూరులో తెదేపా మండల శాఖ అధ్యక్షుడు రాయి సత్యనారాయణ పాల్గొన్నారు. **వాకాడు, న్యూస్‌టుడే:** బాలిరెడ్డిపాలెం, నెల్లిపూడి గ్రామాల్లో తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, వ్యవసాయాధికారిణి దీప, గ్రామ సహాయకులు, పాల్గొన్నారు. **నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే:** మండలంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద నిధులు 4278 మంది రైతులకు అందించామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. కూచవాడ గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు కరపత్రాలు ఇచ్చి పథకాలను వివరించారు. పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, చంద్రారెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **వెంకటగిరి, న్యూస్‌టుడే:** యాతలూరు గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి డాక్టర్ ప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఏడీ అనసూయ, ఏవో సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ,

మురుగు తొలగదు.. దుర్వాసన వదలదు

తడకండ్రిగ పంచాయతీ మదీనా కాలనీలో మురుగు ఇళ్లల్లోకి చేరుతోంది. కాలువలు లేకపోవడంతో చుట్టుపక్కల మురుగంతా పల్లపు ప్రాంతంలో చేరుతోంది. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. స్థానికులు దుర్వాసనతో అల్లాడుతున్నారు. వర్షం కురిస్తే రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. ఇటీవల ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించినా పరిస్థితిలో మార్పులేదు. **- న్యూస్‌టుడే, తడ**

ప్రమాదపు 'టంచులు'

అన్నమేడు గ్రామం వద్ద మలుపు ప్రమాదకరంగా మారింది. ఇక్కడి రోడ్డు అంచులు లోతుగా ఉన్నాయి. రహదారిపై అంచులు కోతకు గురికావడంతో ఎదురుగా మరో వాహనం వస్తే కిందకి దిగలేని పరిస్థితి. భారీ వాహనాలను తప్పించే క్రమంలో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ర.భ.శాఖ అధికారులు రోడ్డు అంచులు బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

గూడలి.. గుంతలకు కూడలి

గూడలి స్వర్ణముఖి నది సమీపంలోని ప్రధాన ర.భ శాఖ రోడ్డు అడుగుకో గుంత చందాన మారింది. దీంతో చోదకులు అవస్థలకు గురవుతున్నారు. గత అయిదేళ్లుగా మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని అధికారులు ప్రకటిస్తున్నా పూర్తి స్థాయిలో దృష్టి సారించడం లేదు. ఇన్‌ఛార్జి ర.భ శాఖ ఏఈ మల్లికార్జునరావును వివరణ కోరగా త్వరలోనే పనులు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, కోట**

బస్సులు రాని బస్టాండుకు 15 ఏళ్లు

చిట్టమూరులోని మినీ ఆర్టీసీ బస్టాండ్ గత 15 ఏళ్లుగా నిరుపయోగంగానే ఉంది. ఇక్కడ వ్యాపార సముదాయం కూడా ఉంది. కొద్దిమేర నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తే ప్రయాణికులకు సౌలభ్యంగా ఉంటుంది. ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా రిక్తహస్తాలే మిగులుతున్నాయి. బస్టాండు నిరుపయోగం కావడంతో ప్రభుత్వ ధనం బూడిదలో పోసిన పన్నీరు చందంగా మారింది. **- న్యూస్‌టుడే, చిట్టమూరు**

గోడప్రతుల విడుదల

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీ అయ్యప్పస్వామి 44వ అఖండ జ్యోతి పూజోత్సవ గోడప్రతులను బుధవారం నిర్వాహకులు విడుదల చేశారు. డిసెంబరు 4, 5 తేదీల్లో జ్యోతి పూజోత్సవం జరుగుతుందని కె.రాజారెడ్డి, సురేష్‌శెట్టి, మునిరాజ వెల్లడించారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మన్నెముత్తూరు గ్రామం వద్ద ఉన్న 33/11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన 8 ఎంవీఏ నియంత్రిక మలివిడత పనుల చేయనున్నారు. గురువారం ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు కేఆర్‌పీ కాలనీ, బాపూజీ కాలనీ, గురుకుల పాఠశాల, డేగలపాలెం, కాసరెడ్డిపాలెం, చరువు కండ్రిగ, కేసీఎన గుంట, దావడిగుంట ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని డిస్కం ఏడీ ఆర్.శేఖర్ తెలిపారు.

మేనేజర్‌కు కిట్లు అందిస్తున్న దంత వైద్యులు సుమన్

బస్సుల్లో ప్రథమచికిత్స కిట్ల ఏర్పాటు

వెంకటగిరి, న్యూస్‌టుడే: డిపో పరిధిలోని అన్ని బస్సుల్లో ప్రథమచికిత్స కిట్లు ఏర్పాటు చేయనున్నట్లు మేనేజర్ రామకృష్ణ తెలిపారు. బుధవారం దంత వైద్యుడు సుమన్ చల్లా ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌ను అందించారు. డిపో ఏఈ ప్రభాకర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మిరప సాగుపై అవగాహన

వెంకటగిరి, న్యూస్‌టుడే: రైతులు మిరప సాగులో ముందస్తుగా అవగాహన కలిగి ఉండాలని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ గోవిందరాజులు అన్నారు. బుధవారం కేవీకే పరిధిలోని జార్లపాడు గ్రామంలో రైతులతో క్షేత్ర సందర్శన చేసి అవగాహన కల్పించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలు డాక్టర్ విజయశ్రీ, తిరుపాల్, నాగార్జునరెడ్డి, రాజీవన పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కోట, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ ద్వారా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని రీజనల్ మేనేజర్ స్వామి పేర్కొన్నారు. అడ్డరోడ్డులోని స్టేట్ బ్యాంకు బ్రాంచును ఆయన బుధవారం తనిఖీ చేశారు. బ్యాంకు మేనేజర్ షాహిదా, సిబ్బంది పాల్గొన్నారు.

ఇరుక్కున్న ట్రాక్టర్... ఆగిన ట్రాఫిక్.. తడ, న్యూస్‌టుడే: విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసే ట్రాక్టర్ తడలో బుధవారం జాతీయ రహదారి కింద వంతెన వద్ద ఇరుక్కుపోయింది. దాంతో ట్రాఫిక్ దాదాపు గంటకు పైగా ఆగిపోయింది. పోలీసులు స్పందించి పొక్లెయిన్ సాయంతో బయటకు లాగే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. చివరకు టైర్లలో గాలిని తీసివేయడంతో పని సులువైంది.

28న ప్రజా దర్బార్.. కోట, న్యూస్‌టుడే: మండల కార్యాలయంలో 28న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. సమస్యలపై ప్రజల వద్ద నుంచి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

అంబేడ్కర్ చిత్రపటం వద్ద 7వ అదనపు జిల్లా జడ్జి వెంకటనాగపవన్

సూళ్లూరుపేట: వేడుకల్లో ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, బాలాయపల్లి, పెళ్లకూరు, కోట తదితర మండల కేంద్రాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలోని అంబేడ్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగం గొప్పదనాన్ని ప్రముఖులు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. **- న్యూస్‌టుడే బృందం**

కక్ష సాధింపు మానుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఎన్ఎంయూ డిపో కార్యదర్శి కె.వి రత్నం అన్నారు. బుధవారం డిపో వద్ద ఎపీపీటీడీ పిలుపు మేరకు ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న డిపోల్లో డ్రైవర్లు, కండెక్టర్లుకు డ్యూటీ చార్ట్స్ వేయాలన్నారు. డిపో అధ్యక్షుడు పూర్ణేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి సతీష్‌బాబు, నేతలు పాల్గొన్నారు.

డిపో వద్ద ధర్నా చేస్తున్న ఎన్ఎంయూ కార్మికులు

హెచ్చరిక నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు అయిన **మద్దాలి సంధ్యారాణి భర్త దయాకర్‌రెడ్డి**, పొదలకూరు, నెల్లూరు జిల్లా అనువారు సంజాయిషీ మేరకు నా క్లయింటు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి 1. **మద్దాలి రత్నమ్మ భర్త దశరథరామిరెడ్డి** 2. **మద్దాలి రిషిత తండ్రి చంద్రశేఖర్‌రెడ్డి**, అగ్రహారం, నాయుడుపేట గ్రామం, తిరుపతి జిల్లా ప్రతివాదులుపై దావా దాఖలు చేసి అందులో ఇంజక్షన్ ఆర్డరు కోరుచూ **మహారాజశ్రీ నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు** నందు **O.S.No. 202/2025** దావాలో ఇంజక్షన్ పిటిషన్ **I.A.No. 291/2025** దాఖలు చేసి నా క్లయింటు ఇంజక్షన్ పిటిషన్ మరియు **దావా పెండింగ్‌లో ఉన్నది. మద్దాలి రత్నమ్మ, మద్దాలి రిషిత ప్రతివాదులు కలిసి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని** నా క్లయింటుకు తెలియకుండా ఇతరులకు అమ్మజూపుటకు ప్రయత్నించుచున్నారని తెలిసినది. ఈ ఆస్తిపై నా క్లయింటుకు తెలియకుండా ఎవ్వరైనా కొన్న యెడల మరియు ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల చట్టరీత్యా చెల్లనేరవు. అట్లు జరిపినచో నా క్లయింటు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు అని ఈ హెచ్చరిక నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

SCHEDULE

Tirupati District - Guduru Registration District - Naidupeta Sub Registration - Naidupeta Municipality - L.A. Sagaram - Agraharam Peta - Wet land.

SL. No.	Sy. No.	LP No.	Total Extent	Enjoyment Extent
1	112-5C	42	0.41	0.205
2	113/7	58	0.31	0.155
3	113/2,	62	0.31	0.175
	113/4		0.04	
4	119/5	117	0.21	0.105
			Total	**0.640**

ఎన్. సుధీర్‌రెడ్డి, B.Com., B.L., అడ్వకేటు, నెల్లూరు. సెల్: 94402 79122.

రోడ్డు ప్రమాదంలో పశ్చిమ బెంగాల్ వాసి మృతి

వాకాడు, న్యూస్‌టుడే: గూడూరు- దుగరాజపట్నం మార్గంలో సిద్దిగుంటపాలెం వద్ద మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యవసాయ కూలీ దులాల్ సర్దార్(60) దుర్మరణం పాలయ్యారు. పోలీసుల మేరకు మృతుడు కూలీ పనుల నిమిత్తం కుటుంబంతో సహా ఇక్కడకు వచ్చారు. మంగళవారం రాత్రి దుకాణంలో సరకులు కొనుగోలు చేసి, రోడ్డుపై నడిచి వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇంతియాజ్ వెనుక నుంచి ఢీకొట్టారు. శవపంచనామా జరిపి అనంతరం పశ్చిమ బెంగాల్‌కు ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని పంపారు. ప్రమాదంలో ఇంతియాజ్ కూడా గాయాలైనట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న టిప్పర్

కోట, న్యూస్‌టుడే: చెందోడు సమీపంలోని కొత్తపాళెం ర.భ రోడ్డుపై బుధవారం మోటార్‌సైకిల్‌ను టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. స్థానికులు కథనం మేరకు పల్లమాలకు చెందిన సంధ్య మోటార్‌సైకిల్‌లో విద్యానగర్‌కు వస్తున్నారు. కొత్తపాళెం రోడ్డు వద్ద టిప్పర్ రాంగ్ రూట్‌లో వచ్చి మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. ప్రమాదంపై కేసు నమోదు కాలేదు.

క్రీడలే నిత్యం.. పతకాలే సాక్ష్యం

జాతీయస్థాయికి ఎంపికైన ఇంజినీరింగ్ విద్యార్థులు

కోట, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాలేదు. పరిశోధనలు చేస్తూనే నిత్యం క్రీడల వైపు అడుగులు వేస్తున్నారు. వ్యాయామ అధ్యాపకుల శిక్షణలో వివిధ క్రీడాంశాల్లో తర్ఫీదు పొందుతున్నారు. జిల్లా నుంచి జాతీయస్థాయిలో ప్రతిభ చూపి, పతకాలు పొంది ప్రశంసలు అందుకుంటున్నారు విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ కళాశాలలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు.

బాస్కెట్‌బాల్ జట్టులో స్థానం

నెల్లూరుకు చెందిన సీతారామరాజు, రాజేశ్వరి దంపతుల కుమారుడు **హావీష్** విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. ఖాళీ సమయంలో బాస్కెట్‌బాల్‌లో శిక్షణ పొందాడు. జిల్లా, యూనివర్సిటీ, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు పొందాడు. త్వరలో బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీలకు జేఎన్‌టీయూ యూనివర్సిటీ జట్టులో స్థానం సాధించాడు.

టేబుల్ టెన్నిస్‌లో సాధన



వెంకటగిరికి చెందిన రామ్మోహన్, రత్నమ్మ దంపతుల కుమారుడు **చందు** ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. చిన్నతనం నుంచే క్రీడలపై మక్కువ. టేబుల్ టెన్నిస్, ఖోఖో, సాఫ్ట్‌బాల్ క్రీడల్లో సాధన చేశాడు. జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాడు. ఈ ఏడాది ఏలూరులో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో టేబుల్ టెన్నిస్‌లో పతకం సాధించాడు.

చదరంగంలో పావులు కదుపుతూ



నెల్లూరుకు చెందిన తిరుపాలు, సుప్రజ దంపతుల కుమారుడు **శుభదీప్** ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ప్రాథమిక స్థాయి నుంచే చదరంగంలో ప్రతిభ చూపేవాడు. 2024లో చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి చదరంగం పోటీల్లో రజతం సాధించాడు. ప్రస్తుతం జేఎన్‌టీయూ తరఫున జాతీయస్థాయిలో పోటీ పడేందుకు పావులు కదుపుతున్నాడు.

(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
గురువారం 27 నవంబరు 2025 సిటీ 7

శోభాయమానంగా అమ్మవారి సన్నిధి

సిరుల తల్లికి మార్గశిర శోభ

కనకమహాలక్ష్మి అమ్మవారికి వైభవంగా తొలిపూజ

ప్రత్యేక అలంకరణలో..

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న మార్గశిర మాసోత్సవాల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.01 గంటలకు తొలి గురువారం పూజలు చేశారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. 12.01 గంటలకు మొదలైన పంచామృతాభిషేకం అర్ధరాత్రి 2.30 గంటల వరకు సాగింది. రూ.10 వేల టికెట్లు తీసుకున్న పలువురు భక్తులు పూజకు హాజరయ్యారు. అభిషేకం తర్వాత సహస్రనామార్చన సేవ, స్వర్ణకవచ అలంకరణ చేశారు. రాత్రి 2.30 గంటల నుంచి సర్వదర్శనాలు మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్యూలో దర్శనాలకు వెళ్తున్నారు. అర్ధరాత్రి పూజల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఆలయ ఈఓ శోభారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు!

- ఆటోనగర్ ఆర్‌వోబీ నిర్మాణానికి ఆటంకాలెన్నెన్నో
- అనుకూలంగా ప్రస్తుత పరిస్థితులు

న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్)

రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామిక వాడగా విశాఖ ఆటోనగర్ గుర్తింపు పొందింది. ఎన్నో రకాల పరిశ్రమలు, కంపెనీలు ఇక్కడున్నాయి. పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. కంపెనీల వాహనాలు, సమీప 40 గ్రామాలు, కాలనీల ప్రజల రాకపోకలకు ‘డి.బ్లాక్’ కీలకం. అయితే ... ఇక్కడున్న ‘రైల్వే లైన్ క్రాసింగ్’తో గంట గంటకూ ట్రాఫిక్ చిక్కులు తప్పడం లేదు.

★ ఒక్కసారి గేటు పడితే సుమారు 20 నిమిషాలపాటు నిరీక్షణ తప్పదు. ఈ సమస్య పరిష్కారానికి ఇక్కడ పైవంతెన’ నిర్మించటానికి పూనుకోగా... ఎన్నో అవరోధాలు ఎదురయ్యాయి. కూటమి పాలకులు దృష్టిసారించడంతో కొన్నాళ్లుగా పనులు వేగమందుకున్నా ఆటంకాలొచ్చాయి. వాటినీ పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. పనులు పూర్తిస్థాయిలో చేయటానికి ఇదే చాలా అనువైన సమయం. ఇప్పుడు కనుక పాలకులు పట్టించుకోకపోతే మరి కొన్నాళ్లు జనానికి ఇక్కడ నరకం తప్పదనే ఆవేదన వ్యక్తం అవుతోంది.

అవరోధాలు ఇలా..

1 **2024 ఫిబ్రవరి 23:** వైకాపా హయాంలో భూమి పూజ జరిగింది. గుత్తేదారు వచ్చినా వ్యక్తిగత కారణాలతో కొంత కాలం పనులు ప్రారంభం కాలేదు.

2 **కూటమి హయాంలో:** గత ఏడాది సెప్టెంబరులో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో ప్రారంభమైనా కొన్ని అడ్డంకులు రాగా... ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవ తీసుకున్నారు. అవి తొలగి నవంబర్‌లో భారీ గోతులు తవ్వి స్తంభాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరికి ఇరువైపులా స్తంభాల నిర్మాణం దాదాపు పూర్తయింది.

3 తరచూ వర్షాలతో పనులు నత్తనడకన సాగాయి.

4 ఆర్‌వోబీ నిర్మాణానికి అడ్డంగా ఉన్న స్తంభాల తొలగింపునకు విద్యుత్తు అధికారులను పారిశ్రామికవేత్తలు సంప్రదించారు. దాదాపు రూ. 60లక్షలు చెల్లించాలన్నారు. కొన్నిరోజులు జాప్యం అయినా డబ్బులు కట్టేందుకు ముందుకొచ్చారు. అయితే.. భూగర్భ విద్యుత్తు మార్గాల నిర్మాణం ఆటోనగర్ లోనే ప్రారంభించడంతో రుసుం లేకుండానే విద్యుత్తు తీగలు, స్తంభాలు తొలగించేందుకు అవకాశం ఏర్పడింది. వాటిని తొలగించే వరకూ పనులు ఆగాయి.

5 స్తంభాలు తొలగింపు తరువాత పనులు ప్రారంభమైనా వేగ మందుకోలేదు.

6 గతంలో గేటు పడితే సమీపంలోని చిన్న అండర్ బ్రిడ్జి లోనుంచి ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించేవారు. ఇటీవల రైల్వే ట్రాక్ విస్తరణ నేపథ్యంలో ఆ బ్రిడ్జిని మూసేశారు.

7 తమకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని స్థానికులు కొందరు డిమాండ్ చేయడంతో పనులు కొంత కాలం ముందుకు సాగలేదు. ఇటీవల ఆ సమస్యా పరిష్కారమైంది.

నిర్మిస్తున్న ఆర్‌వోబీ

రైల్వేగేటు వద్ద ఆగిపోయిన వాహనాలు

ప్రస్తుత పరిస్థితుల్లో పనులు చిత్తశుద్ధితో చేస్తే, అధికారులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షణ చేస్తే ఐదు నెలల్లో ఆర్‌వోబీ పూర్తి కావొచ్చని సమాచారం.

పదేళ్ల క్రితం: రైల్వే పరంగా వంతెన నిర్మాణం పూర్తయింది.

అటూ, ఇటూ: రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో అనుసంధాన మార్గాలు పూర్తి కాలేదు.

8 **‘ఐలా’ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పూనుకోగా:** కేంద్ర ప్రభుత్వం ‘సేతుబంధు’ పథకంలో రూ.17.23కోట్లు కేటాయించింది.

‘అరకొర నిర్వహణ’పై ఆరా..!

‘స్వీపింగ్ యంత్రాల’ గుత్తేదారుకు నోటీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో స్వీపింగ్ యంత్రాల వినియోగం, నిర్వహణ బాధ్యతలు చూస్తున్న రాజరాజేశ్వరి సంస్థకు బుధవారం జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో స్వీపింగ్ యంత్రాల వాహనాల సాయంతో పనులు చేస్తున్న సమయంలో పర్యవేక్షకుడు ఉండడం లేదని, రోడ్లను శుభ్రం చేసే బ్రష్‌లు పూర్తిగా అరిగిపోయాయని, వాహనంలో యంత్రాలు పాడైపోయాయని, నీటిని సరిగా వెదజల్లడం లేదని, సక్షన్ పంపులు పని చేయడం లేదని, వాహనంలో హైడ్రాలిక్ ఆయిల్ మోతాదు తక్కువగా ఉందని, ఎక్కడికక్కడ లీకేజీలు ఉన్నాయని నోటీసులో పేర్కొన్నారు. మూడు రోజుల్లోగా ఆయా మరమ్మతులు పూర్తి చేసి, వాహనాన్ని అప్పగించాలని గుత్తేదారు సంస్థకు నోటీసు జారీ చేశారు.

బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినా..

★ జీవీఎంసీ నోటీసు జారీ చేసిన రాజరాజేశ్వరి సంస్థను విజయవాడలో బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారు. రాష్ట్రంలో మరే ఇతర జిల్లాలోనూ ఆ సంస్థకు కాంట్రాక్ట్ బాధ్యతలు అప్పగించకూడదు.

★ అయినా సరే, జీవీఎంసీ మెకానికల్ ఇంజినీర్ రత్నాకర్‌రెడ్డి రాజరాజేశ్వరి సంస్థకు మూడు నెలల కాలానికి సెప్టెంబరు నుంచి టెండరు ఇచ్చారు. అంతకుముందు ఇదే సంస్థ జీవీఎంసీలో టెండర్ కోసం దరఖాస్తు చేయగా, బ్లాక్‌లిస్టులో ఉందని దరఖాస్తు తిరస్కరించారు. ఇటీవల అదే సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించడంపై విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

దురుసు ప్రవర్తన: రాజరాజేశ్వరి సంస్థకు జీవీఎంసీ ఇన్‌ఛార్జి సహాయ ఇంజినీర్ నోటీసుజారీ చేయడంతో, ఆ సంస్థ ప్రతినిధి ఫోన్ చేసి... సహాయ ఇంజినీర్‌తో దురుసుగా మాట్లాడినట్లు తెలిసింది.

‘రాజ్యాంగం’... మార్గనిర్దేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు, కమిటీ సభ్యులు పి.సూర్యనారాయణరాజు, వరుదు కల్యాణి, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకట్రాజు, ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ హరేంధిరప్రసాద్, జేసీ మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు.

‘హద్దు’ల్లేని అతిక్రమణ!!

జాతీయ రహదారి చెంత నిబంధనలకు పాతర

ఇష్టారాజ్యంగా నిర్మాణాలకు అనుమతి

ఈనాడు-విశాఖపట్నం, మధురవాడ-న్యూస్‌టుడే: మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో ఎన్‌హెచ్(జాతీయ రహదారి)ని ఆనుకుని ఇష్టారాజ్యంగా నిర్మాణాలు సాగుతున్నాయి. జాతీయ రహదారిలో భవిష్యత్ అవసరాలకు గుర్తించిన స్థలాల్లో ఏకంగా ప్లాన్ అనుమతులు ఇచ్చేస్తున్నారు. కాసులకు కక్కుర్తితో అధికారులు కుమ్మక్కయ్యారు. భవిష్యత్‌లో స్థలంతోపాటు, భవనాలకు పరిహారం అదనంగా చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భవిష్యత్తులో విస్తరణకు

నగరంలో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-16)కి ఇరువైపులా సర్వీసు రోడ్లు ఉన్నాయి. వీటిని ఆనుకుని ప్రధాన కాల్వలున్నాయి. ఈ కాల్వ పక్కనే ఎన్‌హెచ్‌కు చెందిన స్థలాల వద్ద హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. వీటి తర్వాత సుమారు 50 అడుగుల మేర భవిష్యత్‌లో రహదారి విస్తరణ కోసం గుర్తించారు. ఆ స్థలాలు జిరాయితీ, పట్టా అయినా భవన నిర్మాణాలకు జీవీఎంసీ ప్లాన్ అనుమతులు ఇవ్వకూడదు. తాత్కాలిక షెడ్లు సైతం ఏర్పాటు చేయకూడదు. ఇలాంటి పరిస్థితి పీఎంపాలెం, మధురవాడ, కొమ్మాది ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది.

అంతా ఇష్టారాజ్యమే: నిబంధనలను కొందరు అపార్ట్‌మెంట్ల బిల్డర్లు, భవన యజమానులు పాటించడం లేదు. ఎన్‌హెచ్ భవిష్యత్ విస్తరణకు గుర్తించిన స్థలం వదిలి నిర్మాణాలు సాగించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. 7వ వార్డు పరిధిలోని చంద్రంపాలెంలో జాతీయ రహదారి విస్తరణకు గుర్తించిన స్థలంలో ఓ వ్యక్తి ఏకంగా మూడంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. కారుషెడ్డు నుంచి శిల్పారామం మధ్యలో భారీ షెడ్లు వేసి వాణిజ్య సముదాయాలు అనుమతుల్లేకుండా నిర్మించి అద్దెలకిస్తున్నారు.

వారే కీలకంగా వ్యవహరిస్తూ: పట్టణప్రణాళిక కార్యాలయానికి వెళ్లకుండా నేరుగా భవన నిర్మాణాలకు ఆన్‌లైన్లో ప్లాన్ దరఖాస్తు చేసుకునేలా ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఇక్కడే జీవీఎంసీ నుంచి లైసెన్సు పొందిన లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్ (ఎల్‌టీపీలు) కీలకంగా వ్యవహరిస్తున్నారు. కొందరు ఎల్‌టీపీలు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు కుమ్మక్కై చక్రం తిప్పుతున్నారు. ఆన్‌లైన్లో ఎల్‌టీపీ ఇచ్చిన అఫిడవిట్ ఆధారంగా అనుమతులు ఇచ్చేస్తున్నారు. ‘ఎన్‌హెచ్‌ని ఆనుకుని జరుగుతున్న నిర్మాణాలపై కొన్ని ఫిర్యాదులొచ్చాయి. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం’ అని జోన్-2 పట్టణ ప్రణాళికావిభాగం డీసీపీ హరిదాస్ పేర్కొన్నారు.

జాతీయ రహదారి స్థలానికి హద్దుగా ఉన్న రాయి

‘ఉద్యానవన విభాగం’పై విజిలెన్స్ విచారణ

కథనానికి స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ ఉద్యానవన విభాగం, ఏపీ గ్రీన్ కార్పొరేషన్ చేపట్టిన పనులపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని, ఆయా పనులకు సంబంధించిన దస్త్రాలు అందజేయాలని అధికారులు జీవీఎంసీని కోరారు. ఈనెల 24న ‘ఈనాడు’లో ‘మొక్కేస్తూ... మెక్కేస్తూ..’ శీర్షికతో ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం స్పందించి, విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. 2019-2024 మధ్య ఏపీ గ్రీన్ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులతో పాటు, తాజాగా భాగస్వామ్య సదస్సు సందర్భంగా చేపట్టిన పనులపైనా విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ★ వీటితో పాటు, అమృత్ 2.0 పథకంలో భాగంగా భీమిలిలో రెండు చెరువులు, లంకెలపాలెం, గాజువాక, చినగంట్యాడ, జగ్గరాజుపేట, అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, పెందుర్తి, క్రాంతినగర్, నరవ కోనేరు వద్ద జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులపైనా విచారణ జరగనుంది.

చూస్తే భలే... గుచ్చుకుంటే విలవిలే!

రుషికొండ తీరంలో బుధవారం మత్స్యకారుల వలకు ముళ్ల రాయిచేప చిక్కింది. రాళ్లలోపల మనుగడ సాగించే ఇవి ఆహార అన్వేషణలో భాగంగా నాచును తినేందుకు బయటకు వచ్చే సందర్భాల్లో వలలకు లభ్యమవుతాయని జాలర్లు పేర్కొన్నారు. ముళ్లు ఎక్కువగా ఉండటం, రుచి ఉండని కారణంగా తినడానికి ఎవరూ ఆసక్తి చూపరన్నారు. దీని ముళ్లు గుచ్చుకుంటే తీవ్ర నొప్పితో బాధపడాల్సి వస్తుందన్నారు. -న్యూస్‌టుడే, సాగర్‌నగర్

ఆకట్టుకున్న కోలాటం

నడుపూరు హైస్కూలులో బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థినుల కోలాట నృత్త ప్రదర్శన ఆకట్టుకుంది. - న్యూస్‌టుడే, గాజువాక

మాట వినకపోతే దాడి! | 8లో

FEW MANAGEMENT SEATS AVAILABLE
Interested candidates can join
Yalamarty
B. PHARMACY COLLEGE
TARLUWADA, Visakha-52
Contact Principal
9949176444
9959879134

WANTED
A REPUTED COMPANY REQUIRED
ACCOUNTANT
(FEMALE)
Qualf: Commerce background with Computer knowledge (Tally) & Age below 45 years.
Exp: Min 10 years Exp. in any reputed company.
SALARY NEGOTIABLE CONTACT IMMEDIATELY
RAMAN - SEETHAMMADHARA, VSP
9355777799

4వ వర్ధంతి

జననం : 18-11-1973
స్వర్గప్రాప్తి : 27-11-2021

కీ॥శే॥ శ్రీమతి యాసరపు శిరీష
M.sc, B.Ed.

నా సహధర్మచారిణి, నా అభ్యున్నతికి ఎల్లవేళలా శ్రమించి...
“భార్య” అనే పదానికి అర్థమైన మా ఇంటి దేవత...
నా కుమార్తెలకు తల్లిగా వాళ్ళను ఉన్నత శిఖరాలపై నిలిచేలా చేసి, కుటుంబ శ్రేయస్సుకై అహర్నిశలూ శ్రమించి, నిర్మలమైన మనస్సుతో కుటుంబములో అందరికీ నేనున్నానని పలుకరించే అమృతమూర్తి, మా ఇంటి దేవత “ శ్రీమతి యాసరపు శిరీష” దేవునిలో ఐక్యమై నేటికి 4 సం॥లు గడిచినప్పటికీ నీ మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త : Dr. యాసరపు పైడిపతిరావు,
M.B.B.S, D.D. M.A.I.M.S (DNB), DERMATOLOGIST
కుమార్తెలు : Dr. యాసరపు విద్యాధరి, MBBS
యాసరపు రేణుసుమాలి, B.Tech
మరియు బంధుమిత్రులు
RAVI SKIN CARE Visakhapatnam & Anakapalli

అమ్మా.. నాన్నా.. ఆలోచించండి..!

విద్యార్థుల నడవడికపై కొరవడిన శ్రద్ధ

‘పీటీఎం’లకు అందరూ హాజరైతేనే మేలు

ఈనాడు, విశాఖపట్నం: పిల్లలను ఉన్నతంగా చదివించాలి. మంచి ఉద్యోగం చేసేలా తీర్చిదిద్దాలి .. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశ ఇది. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి పురోగతి గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్న వారిలో కొద్ది మంది మాత్రమే తరచూ పాఠశాలకు వెళ్లి పిల్లల నడవడిక, సామర్థ్యాల గురించి ఆరా తీస్తున్నారు. రోజువారీ పనులతో తీరిక లేకపోవడం, పనికి వెళ్తేగానీ రోజు గడవని పరిస్థితుల్లో పేరెంట్, టీచర్ సమావేశాల (పీటీఎం)కు హాజరుకాలేకపోతున్నారు. కనీసం మూడు నెలలకు ఒకసారైనా పాఠశాలకు వెళ్లి విద్యార్థుల పనితీరు, వ్యక్తిత్వం, తదితరాలను తెలుసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

పేద కుటుంబాల వారే ఎక్కువ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో గ్రామీణ ప్రాంతానికి చెందిన, పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు చెందినవారే ఎక్కువ. వారందరివీ రెక్కాడితేగానీ డొక్కాడని కుటుంబాలు.

డిసెంబరు 5న నిర్వహించనున్న పీటీఎంకు ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి వచ్చేలా ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభించారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి పేరెంట్-టీచర్ మీటింగ్ కీలక వేదికగా పనిచేస్తుంది. గతంలో ఈ సమావేశాలు మొక్కుబడిగా జరిగేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.

★ ఇంట్లో తల్లిదండ్రులిద్దరూ పనికి వెళ్లి రాత్రి ఆలస్యంగా ఇంటికొస్తున్నారు. పిల్లలపై పూర్తి శ్రద్ధ పెట్టలేకపోవడంతో కొందరు పక్కదారి పడుతున్నారు. మద్యం, మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. మరికొందరు పిల్లలు ఇంటికి వచ్చిన దగ్గర నుంచి చరవాణులకు అతుక్కుపోతున్నారు. ★ సమావేశాలకు వెళ్తే పిల్లల్లో లోపాలున్నా, సరిగా చదవకపోయినా ఉపాధ్యాయులు.. వాటిని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుంటుంది.

జిల్లాలో గతంలో పీటీఎం నిర్వహణలో ఎదురైన సవాళ్లు: ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలల్లో అందరి ప్రగతిని ఒకే రోజు సమీక్షించడం కష్టతరంగా మారింది. చాలా చోట్ల సరైన వేదికలు లేకపోవడంతో అందరినీ ఒకేచోట సమావేశపరిచేందుకు సమస్య ఎదురైంది. తల్లిదండ్రులు సైతం సమయపాలన పాటించకపోవడంతో కచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించలేకపోయారు.

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు: 595	విద్యార్థులు: 70,031	ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు: 793 విద్యార్థులు: 3,24,683	జూనియర్ కళాశాలలు: 177	మొత్తం విద్యార్థులు: 78,512

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు

ఈనాడు
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు:
8008709638

పోలీసులకు కానిస్టేబుళ్ల కుచ్చుటోపీ!?

నగరంలో ‘క్రిప్టో’ కలకలం

ఈనాడు-విశాఖపట్నం: ‘ఈజీ మనీకి ఆశపడొద్దు.. అత్యాశకు పోయి మోసపోవద్దు’ అంటూ ప్రజలకు చెప్పాల్సిన పోలీసులే ఆ ఉచ్చులో పడ్డారు. ఓ ఇద్దరు కానిస్టేబుళ్లు ‘క్రిప్టో’ పేరుతో వంద మందికిపైగా ఖాకీలతో డబ్బులు కట్టించినట్లు ఆ శాఖలో చర్చ సాగుతోంది. రూ.3లక్షలు ఇస్తే 30-90 రోజుల వ్యవధిలో రూ.50 వేలు లాభం వస్తుందంటూ చెప్పడంతో చాలా మంది డబ్బులు కట్టినట్లు సమాచారం. తీరా డబ్బులు రాకపోవడంతో మోసపోయామని గుర్తించారు. విషయం వెలుగులోకి వస్తే పరువు పోతుందని బాధిత పోలీసులు కిక్కురుమనడం లేదు.

ఆ ఇద్దరే...: గాజువాక పరిధిలో ట్రాఫిక్ విభాగంలో చేసి ప్రస్తుతం నగరంలో లాఅండ్ ఆర్డర్‌లో చేస్తున్న ఓ కానిస్టేబుల్, మరో కానిస్టేబుల్ ఈ వసూళ్లకు పాల్పడినట్లు చెబుతున్నారు. బాధితుల్లో ఇద్దరు అధికారులు కూడా ఉన్నట్లు, తెలుస్తోంది. గతంలో గాజువాకలో పనిచేసి ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉన్న ఓ పోలీసు ఈ అంశంపై ఇటీవల సీపీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గోపాలపట్నం పరిధిలోని ఓ ఉన్నతాధికారి గోప్యంగా విచారణ చేసి నివేదికలు ఇచ్చారు. ★ పెట్టుబడి పెడితే నెల రోజుల్లోనే లాభాలు వస్తాయని తోటి సిబ్బందికి కానిస్టేబుళ్లు ఆశ చూపారు. వారి డబ్బుతో స్టేకింగ్ అనే ఆప్షన్ ద్వారా వ్యాపారం చేసి 30-90 రోజులు గడువు పెట్టి చివరకు నష్టాలు వచ్చాయంటూ చేతులెత్తేయడంతో మోసపోయిన ఖాకీలు కంగుతిన్నారు.

సింహాచలం దేవస్థానంలో ప్రక్షాళన చేస్తాం

మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం: ఎమ్మెల్యే గంటా

ఎమ్మెల్యే గంటాకు అప్పన్న స్వామి చిత్రపటం అందిస్తున్న డిప్యూటీ ఈవో రాధ, అధికారులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో గత వైకాపా పాలనలోని అవశేషాలు ఇంకా కొనసాగుతున్నాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం సింహగిరిపై పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. సింహాచలం క్షేత్రాన్ని కొందరు వివాదాలకు చిరునామాగా మార్చారన్నారు. దేవస్థానాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. గత కొన్నాళ్లుగా స్వామివారి ఆభరణాల్లో లెక్కల తేడాలు, ఉద్యోగుల వ్యవహారాలు, తదితర ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠను మసకబారుస్తున్నాయన్నారు. ప్రసాద్ పథకం పనులు త్వరలోనే పునః ప్రారంభిస్తామన్నారు.

శంకుస్థాపన: సింహగిరిపై లోవతోటలో రూ.98 లక్షలతో, ఆలయ ప్రాకారం చుట్టూ రూ.60 లక్షలతో నాల్కో సంస్థ సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన షెడ్లు, కోల్‌కతాకు చెందిన దాత సహకారంతో కొండ దిగువన తొలిపావంచా వద్ద రూ.45 లక్షలతో నిర్మించే షెడ్లకు ఎమ్మెల్యే గంటా, మేయర్ పీలా శ్రీనివాసరావు, 98వ వార్డు కార్పొరేటర్ నరసింహం శంకుస్థాపన చేశారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Central Bank of India
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 28 నవంబర్ 2025 న
రిటైల్ క్రెడిట్ ఔట్రీచ్ ప్రోగ్రామ్ కోసం మిమ్మల్ని ఆహ్వానిస్తోంది.
సెంట్ గృహ లక్ష్మీ గృహ రుణం
సెంటు గృహ రుణం
సెంటు వాహన రుణం
సెంట్ గోల్డ్ లోన్ స్కీమ్
922 390 1111
1800 30 30
7900 123 123
www.centralbank.bank.in

STAR PINNACLE LIVER CENTRE
STAR LIVER INSTITUTE
STAR HOSPITALS Hyderabad
స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్
లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్‌ని
పినాకిల్ హాస్పిటల్స్,
విశాఖపట్నంలో
సంప్రదించగలరు



28 నవంబర్, 2025
(ప్రతి నెల 4వ శుక్రవారం అందుబాటులో కలరు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
పినాకిల్ హాస్పిటల్స్,
చిన్న గదిలి, విశాఖపట్నం
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
డా. మెట్టు శ్రీనివాస్ రెడ్డి
MBBS (JIPMER), MS (PGIMER), DNB, FRCS (UK), PhD (UK)
డైరెక్టర్ & సీనియర్ కన్సల్టెంట్ - హెచ్‌పిబి & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ
స్టార్ హాస్పిటల్స్, నానక్‌రామ్‌గూడ, బంజారాహిల్స్
9849 017 590

(c) eenadu

పరిశీలకులనూ నియమించలేని ఏయూ

అగమ్యగోచరంగా దూరవిద్య పరీక్షల నిర్వహణ

ఈనాడు, విశాఖపట్నం, ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : దూరవిద్యలో యూజీ, పీజీ పరీక్షలకు పరిశీలకుల(అబ్జర్వర్ల)ను నియమించడంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం చేతులెత్తేసింది. దీంతో వాటి నిర్వహణపై ఆందోళన నెలకొంది. చాలా కేంద్రాలకు కావాలనే నియమించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చూచిరాతకు అవకాశం ఇచ్చేందుకే ఇలాచేశారనే విమర్శలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఏయూ దూర విద్య పరీక్షలు 78 చోట్ల నిర్వహిస్తుండగా కేవలం 45 కేంద్రాలకే పరిశీలకులను నియమించారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఏయూ బోధన సిబ్బందిని పంపించే వీలున్నా ఆ దిశగా ఆలోచించలేదు. పరీక్షలు సజావుగా జరగాలన్నా, చూచిరాత నిరోధించాలన్నా వీరి పర్యవేక్షణ అవసరం. డిగ్రీ కోర్సులకు 41,500 మంది, పీజీకి సంబంధించి 10,465 మంది ఈ పరీక్షలు ప్రస్తుతం రాస్తున్నారు.

అభ్యర్థులు నష్టపోయేలా: 33 కోర్సులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఏయూ నిర్వహిస్తోంది. పెద్ద సంఖ్యలో చదువుతున్న వారి ద్వారా ఏయూకు రూ.50 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అన్ని వేల మంది జీవితాలతో చెలగాటమాడేలా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని అంతా తప్పుపడుతున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న 2022 బ్యాచ్‌కి చెందిన అఖరు పరీక్షలను ఈ ఏడాది మే, జూన్‌లో నిర్వహించాలి. కానీ నవంబరు 25 నుంచి ప్రారంభించారు. ఫలితాలు డిసెంబరు 27న విడుదలయ్యే అవకాశం ఉంది. ముందే వచ్చుంటే ఆక్సెప్టెన్‌తో వారు పైచదువులు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉండేది. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్ల అభ్యర్థులు ఆ మేరకు నష్టపోయినట్లే.

★ వాస్తవానికి ఏయూ దూర విద్య పరిధిలో 110 స్టడీ సెంటర్లున్నాయి. వీటిల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా ఏవైనా తప్పిదాలు జరిగితే తగ్గిస్తారు. పలు కారణాలతో ఈసారి వాటి సంఖ్య బాగా తగ్గించారు. ఈ ప్రక్రియ ముందస్తుగా జరగాలి. పరీక్షలకు ముందు ప్రకటించడంతో ఆయా కేంద్రాల్లో చదివిన విద్యార్థులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. కొన్ని సబ్జెక్టుల ప్రశ్న పత్రాలు పరీక్షలకు సకాలంలో పంపకపోవడంతో వాట్సాప్‌లో పంపించారు.

సకాలంలో అందిస్తాం: ప్రశ్నపత్రాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడా ఆలస్యం చేయడం లేదు. కొందరు అందుబాటులో లేకపోవడంతో ఉన్న వారిని పరిశీలకులుగా నియమించాం. విద్యార్థులకు నష్టం జరగకుండా చూస్తాం' అని ఏయూ దూరవిద్య సంచాలకులు డీఏ నాయుడు పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రంలో చూచిరాత

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ (ఆంధ్ర విశ్వవిద్యాలయం) దూర విద్యా కేంద్రం డిగ్రీ, పీజీ పరీక్షలలో 8మంది విద్యార్థులను పట్టుకున్నారు. విజయనగరం జిల్లా కొత్తవలస ప్రగతి డిగ్రీ కళాశాలలో ఏడుగురు చూచి రాస్తుండగా తనిఖీ బృందం పట్టుకుంది. అక్కడే ఒక విద్యార్థికి బదులు మరో వ్యక్తి పరీక్ష రాస్తున్నట్లు గుర్తించారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ఏయూ అధికారులు స్క్వాడ్ సిఫార్సు చేశారు. వీరిలో ఒకరికి బదులుగా పరీక్ష రాసిన వేరొక వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దూర విద్య కేంద్రం సంచాలకులు ఆచార్య డి.ఎ.నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'ఆస్తి పన్నులు చెల్లించండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు సకాలంలో చెల్లించాలని కమిషనర్ కేతన్‌గార్గ్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఆస్తి పన్నుతో పాటు, నీటి ఛార్జీలు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలన్నారు. జీవీఎంసీ రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి బకాయి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలన్నారు.

కుమార్తె వివాహం ఆగిందని.. తండ్రి ఆత్మహత్య

స్టేడియం వద్ద రోడ్డుపై పురుగుల మందు తాగి మృతి చెందిన శ్రీనివాసరావు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: వివిధ కారణాలతో కుమార్తె వివాహం ఆగిపోవడంతో మనస్తాపానికి గురైన తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. పీఎంపాలెం ఆఖరి బస్టాప్ ప్రాంతానికి చెందిన ర్యాలి శ్రీనివాసరావు (54) పిల్లల చదువుల నిమిత్తం ఎనిమిదేళ్ల నుంచి హైదరాబాద్‌లో వెళ్లి మియాపూర్ దరి చందానగర్‌లో కుటుంబంతో నివసిస్తున్నారు. అక్కడ పురుగుమందుల విక్రయ దుకాణంతో పాటు నీటిశుద్ధి ప్లాంట్ నడుపుతున్నారు. ఆయనకు భార్య నాగమల్లేశ్వరి (గృహిణి), ఎస్ పూర్తి చేసి ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్‌గా చేస్తున్న కుమార్తె, విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న కుమారుడు ఉన్నారు. ఇటీవల కుమార్తెకు విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న యువకుడితో వివాహం నిశ్చయమైంది. ఈ నెల 25న పెళ్లికి ముహూర్తం కుదరడం, ఆ పై ఇరు కుటుంబాల మధ్య ఆర్థిక లావాదేవీల విషయంలో ఇబ్బందులు తలెత్తడంతో యువకుడి తల్లిదండ్రులు పెళ్లిని రద్దు చేసుకున్నారు. అర్ధాంతరంగా కుమార్తె వివాహం ఆగిపోవడంతో శ్రీనివాసరావు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. మూడు రోజుల క్రితం పీఎంపాలెంలో ఉంటున్న తల్లి సత్యవతిని చూసేందుకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి హైదరాబాద్ నుంచి సొంత కారులో ఇక్కడికి వచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి కారులో బయటకు వెళ్లారు. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో పీఎంపాలెం క్రికెట్ స్టేడియం ముందు సర్వీసు రోడ్డులో కారు నిలిపి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఉదయం 5.30 గంటల సమయంలో కారు పక్కన రోడ్డుపై విగత జీవిగా పడి ఉన్న అతడిని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై డి.రామ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

★ ఆత్మహత్యకు ముందు వాట్సాప్‌లో సందేశం: ఆత్మహత్య చేసుకోవడానికి ముందు కుటుంబ సభ్యులకు నాలుగు పేజీల లేఖల ద్వారా సందేశాన్ని వాట్సాప్‌లో పంపించారు. తాను ఎవరెవరికి ఎంత నగదు ఇవ్వాలి, తనకు ఇవ్వాల్సిన వారి నుంచి ఎంత రావాలనే విషయాలతో పాటు కుమార్తె వివాహం ఆగిపోవడానికి గల కారణాలు, వ్యాపార లావాదేవీలు, ఆస్తుల వివరాలు, ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను లేఖలో రాసినట్లు తెలిసింది. ఉదయం లేచి వాట్సాప్ మెసేజ్‌లు చూసేసరికి శ్రీనివాసరావు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు విలపించారు.

జిల్లా కోర్టులో రాజ్యాంగ దినోత్సవం

ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజా, అదనపు న్యాయమూర్తులు వెంకటరమణ, రాధారత్నం

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : జిల్లా కోర్టు ప్రాంగణంలో బుధవారం ఉదయం రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజా, మెట్రో పాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ, ప్రధాన కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి కె. రాధారత్నం, అదనపు కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి పి.రాజారామ్, ప్రభుత్వ న్యాయవాది బి.సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది సన్నీ యాదవ్, ఇతర న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

28న దివ్యాంగులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 28న గోపాలపట్నం శాప్ ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తామని జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి జూన్ గాల్లియోట్ తెలిపారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బ్యాడ్మింటన్, చెస్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయి విజేతలకు డిసెంబరు 1, 2 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.

అభివృద్ధి పనులు... పక్కాగా అంచనాలు..!

జిల్లా అధికారులతో సమావేశమైన రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు, ఇతర సభ్యులు

★ నిధుల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి

★ అధికారులకు అంచనాల కమిటీ ఛైర్మన్ సూచనలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులకు పక్కాగా అంచనాలు రూపొందించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులను అవసరం మేరకు వినియోగించాలని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు ఆదేశించారు. జిల్లా పర్యటనకు వచ్చిన కమిటీ ఛైర్మన్, సభ్యులు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, రూపొందించిన అంచనాలు, వ్యయం తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో పరిస్థితులు, చేపట్టిన పనుల వివరాలను కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులు కమిటీకి వివరించారు.

★ అనంతరం ఛైర్మన్ జోగేశ్వరరావు మాట్లాడుతూ.. పనులు జరిగిన వెంటనే ఆయా బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి. ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ భవనాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి. మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని' ఆదేశించారు.

★ కమిటీ సభ్యులు ఏలూరి సాంబశివరావు, మద్దిపాటి వెంకటరాజు సూర్యనారాయణ, కల్యాణి తదితరులు పలు అంశాలపై మాట్లాడారు. ★ మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ నిర్వహణను జీవీఎంసీకి అప్పగించాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు. మేహాద్రిగెడ్డ కింద పెద్దగా ఆయకట్టు లేదని, అయిన నీటిని తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తే ప్రయోజనం ఉంటుందని కమిటీకి నివేదించారు. ★ సమావేశంలో ఏపీ శాసనసభ డిప్యూటీ కార్యదర్శి రాజ్‌కుమార్, జేసీ మయూర్ అశోక్, ఆర్డీఓ సుధాసాగర్, వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ రమేష్‌బాబు, సీఈ వినయ్‌కుమార్, జీవీఎంసీ ఏడీసీ వర్మ, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : అంతర్జాతీయస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో నగరానికి చెందిన బి.వి.ఎస్.లింగేశ్వరరావు పతకాలు సాధించారు. మంగళవారం థాయ్‌లాండ్‌లో ముగిసిన పోటీల్లో లింగేశ్వరరావు భారత్ తరఫున పాల్గొన్నారు. ప్లస్ 55 మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం, ప్లస్ 55 పురుషుల డబుల్స్‌లో రజత పతకాలు సాధించారు.

టేబుల్‌టెన్నిస్ పోటీలకు రిఫరీగా ఎంపిక

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖకు చెందిన ఎల్ఐసీ ఉద్యోగి డాక్టర్ డి.వి.ఎస్.వై.శర్మ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ టేబుల్‌టెన్నిస్ పోటీలకు రిఫరీగా ఎంపికయ్యారు. పోటీలు ఈనెల 30 నుంచి డిసెంబరు 3 వరకు జోధ్‌పూర్‌లో జరుగనున్నాయి. శర్మ ప్రస్తుతం ఏపీ టేబుల్ టెన్నిస్ సంఘం ఉపాధ్యక్షునిగా, జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. బుధవారం ఆయన్ను ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ శారదాప్రసాద్, మేనేజర్(పర్సనల్) డి.రామారావు, యూనియన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ అభినందించారు.

మాతృభాషలోనే ప్రాథమిక విద్య కొనసాగించాలి

తెలుగు తల్లి విగ్రహం వద్ద నిరసనలో తెలుగు దండు అధ్యక్షుడు పరవస్తు ఫణిశయనసూరి, సాహితీవేత్తలు, భాషాభిమానులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రాథమిక విద్య మాతృభాషలోనే కొనసాగించాలని తెలుగుదండు వ్యవస్థాపకుడు పరవస్తు ఫణిశయన సూరి అన్నారు. 'తెలుగు దండు' ఆధ్వర్యంలో మద్దిల పాలెం కూడలి వద్ద 'తెలుగు తల్లికి నీరాజనం' పేరిట బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభాష మనుగడ కోసం ఇటీవల 15 రోజులపాటు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద 'టిట్టిభ సత్యాగ్రహం' పేరిట దీక్షలు చేపట్టినా సర్కారు స్పందించక పోవడంతో అమరావతి వెళ్లి నిరసన చేపడతామన్నారు. కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, రచయితలు డాక్టర్ డి.వి.సూర్యారావు, డాక్టర్ కె.వి.ఎస్.మూర్తి, దేవిశ్రీ, జి.శరత్‌చంద్ర, ఎ.రామకృష్ణ, సూర్యనారాయణ, శివజ్యోతి, రవిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

రత్నమ్మ

ఈనాడు, కడప, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ (83) బుధవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి తీవ్ర విషమంగా ఉండటంతో మంగళవారం ప్రత్యేక విమానంలో కడప తీసుకొచ్చారు. అక్కడి నుంచి స్వగ్రామమైన వైఎస్ఆర్ కడప జిల్లా పోట్లదుర్తి గ్రామానికి మంగళవారం తీసుకువెళ్లారు. బుధవారం వేకువజామున 3.40 గంటలకు ఆమె నివాసంలో తుదిశ్వాస విడిశారు. రత్నమ్మకు భర్త సి.మునిస్వామినాయుడు, ఆరుగురు సంతానం. పోట్లదుర్తిలో గురువారం ఉదయం 11 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు రాష్ట్ర మంత్రులు హాజరుకానున్నారు.

తెలంగాణ సీఎం సంతాపం: ఎంపీ సీఎం రమేశ్ మాతృమూర్తి రత్నమ్మ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI కూర్మన్నపాలెం బ్రాంచ్
డి.నెం. 30-77-10, గాంధీ విగ్రహం దగ్గర, రామాలయం ఎదురుగా, వడ్లపూడి, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-530046
ఇమెయిల్: Kurmannapalem.Vishakapatnam@bankofindia.co.in, ఫోన్.: 0891-2764519

స్వాధీనత ప్రకటన అపెండెక్స్-IV రూల్ నెం.8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3 వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: M/s. కంటిన్యూమ్ ప్యాకేజింగ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ పల్లెకొండ క్రాంతి ప్రకాష్** గారు చెల్లించవలిసిన బకాయి మొత్తం **రూ.1,36,43,551.05/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఆరు లక్షల నలభై మూడు వేల ఐదు పందల యాభై ఒక్క రూపాయల ఐదు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ కలిపి మొత్తమును సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.15.09.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), 2002 చట్టములోని సెక్షన్ 13, సబ్-సెక్షన్(4)కు అనుబంధమైన రూల్స్ (8) ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **తేది.25.11.2025 న స్వాధీనపరుచుకున్నారని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.**

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము **రూ.1,36,43,551.05/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఆరు లక్షల నలభై మూడు వేల ఐదు పందల యాభై ఒక్క రూపాయల ఐదు పైసలు మాత్రమే)** ప్లస్ వడ్డీ, ఛార్జీలు మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క U/S 13(2) తర్వాత చెల్లింపులు ఏవైనా ఉన్నచో తీసివేసి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం యొక్క సర్వే నెం.213 భాగం ప్రకారం విశాఖపట్నం, అగనంపూడి, ఇండస్ట్రియల్ పార్క్, ప్లాట్ నెం.78 నందు విస్తీర్ణం 1291.87 చ॥గ॥లు లేదా 1080.00 చ॥మీ॥లు స్థలంలోని ఇండస్ట్రియల్ భవనం & షెడ్ M/s. కంటిన్యూమ్ ప్యాకేజింగ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ శ్రీ పల్లెకొండ క్రాంతి ప్రకాష్ పేరున కలదు. **ఆస్తికి హద్దులు : ఉత్తరం :** 18.25 మీటర్ల రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం.79, **తూర్పు :** 12.20 మీటర్ల రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.72.

తేది : 25.11.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం — బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమస్యల పరిష్కారానికి... మీ చెంతకే భవిష్యనిధి

కరాస, న్యూస్‌టుడే : భవిష్యనిధి ఖాతాదారులకు పెన్షనర్లకు, పి.ఎఫ్ సంస్థల యజమానులకు సంబంధించిన సమస్యలపై ఈనెల 27వ తేదీన మీ వద్దకే భవిష్యనిధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సహాయ పీఎఫ్ కమిషనర్-2 నితీష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించి పెన్షన్, నగదు బదిలీ, పీఎఫ్ సమస్యలపై పలు సూచనలు, సలహాలతో పాటు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ పరిశ్రమల్లో పనిచేసిన ఉద్యోగులు, యజమానులు వారి సమస్యలను 'నిధి ఆప్కే నికత్' అని రాసి విశాఖపట్నం ప్రాంతీయ భవిష్యనిధి కార్యాలయానికి ఫ్యాక్స్ (0891-2558734), లేదా ro.vizag@epfindia.gov.inz పంపవచ్చని తెలిపారు. 27-11-2025 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జిల్లాల వారీగా నిర్వహించనున్నారు. విశాఖపట్నంలో 'పాత్రా ఇండియా, బీవీఓ సర్వీసెస్'లో నిర్వహించనున్నారు.

యువ వైద్యులకు మొబైల్ శిక్షణ

ఆపరేషన్ థియేటర్‌తో తయారు చేసిన బస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వం, జాన్సన్ అండ్ జాన్సన్ సహకారంతో గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్)లో యువ వైద్యులు, విద్యార్థులకు బుధవారం శస్త్ర చికిత్సలపై 'వీల్స్ ఆన్ స్కిల్స్' పేరిట మొబైల్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్‌తో తీర్చిదిద్దిన బస్సులో పొందుపర్చిన అధునాతన ల్యాప్రోస్కోపిక్ సర్జరీ విధానాల గురించి ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమం బుధవారం జిమ్సర్‌లో జరిగిందన్నారు. ఒకప్పుడు శస్త్రచికిత్సల్లో నైపుణ్యం సాధించాలంటే పెద్దాస్పత్రులు లేదా నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితిని తగ్గించడానికి 'వీల్స్ ఆన్ స్కిల్స్' బస్సును ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. తద్వారా మారుమూల ప్రాంతాల్లోని వైద్యులు సైతం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, విభాగాధిపతులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణను ప్రారంభిస్తున్న ప్రొ-వీసీ డాక్టర్ గీతాంజలి

28 నుంచి 'భారత ఆర్థోడాంటిక్' సమావేశాలు

అల్లిపురం, న్యూస్‌టుడే : ఈనెల 28 నుంచి 30 వరకు భారత ఆర్థోడాంటిక్ సమావేశాలను విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్లో నిర్వహిస్తామని ఇండియన్ ఆర్థోడాంటిక్ కాన్ఫరెన్స్ నిర్వాహక కమిటీ ఛైర్మన్ చలసాని శ్రీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం డాబాగార్డెన్స్ దరి వీజేఎఫ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతారని, నూతన అంశాలు, ఆధునిక వైద్య పరిజ్ఞానంపై నిపుణులు చర్చిస్తారన్నారు. సమావేశంలో డాక్టర్ డి.ఎస్.రాజు, డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రాజు, డాక్టర్ ఎన్.ఎస్.రాజు, డాక్టర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్లూ ఎకానమీతో వికసిత్ భారత్ లక్ష్యసాధన

సదస్సులో పాల్గొన్న మెరైన్ విభాగాల అధికారులు

సింధియా, న్యూస్‌టుడే : బ్లూ ఎకానమీ పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో వికసిత్ భారత్ లక్ష్యసాధన సాధ్యపడుతుందని ఈస్టర్న్ సీ బోర్డు కోస్టుగార్డు ఏడీజీ కమాండర్ డానియేల్ మైఖేల్ అన్నారు. విశాఖపట్నం కోస్టుగార్డు కార్యాలయంలో బుధవారం 'బ్లూ ఎకానమీ సదస్సు' జరిగింది. డానియేల్ మైఖేల్ మాట్లాడుతూ.. సముద్ర సంబంధిత అంశాలతో కూడిన విభాగాల్లో అంతర్గత సామర్థ్యం పెంచడం వల్ల ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందన్నారు. ఇండియన్ మారిటైం మెరైనర్స్, భారత ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పర్యవేక్షక ఇంజినీర్‌గా ప్రవీణ్‌కుమార్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పర్యవేక్షక ఇంజినీర్‌గా జి.ప్రవీణ్ కుమార్‌ను నియమిస్తూ మున్సిపల్ పరిపాలన పట్టణ అభివృద్ధిశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్ బదిలీలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ స్టేషన్లలో పని చేస్తున్న 37 మంది ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుల్స్‌ను బదిలీ చేస్తూ బుధవారం రాత్రి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఉత్తర్వులు జారీ చేశారు.

నూతన నియామకం

కె.పార్థసారథి

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది కర్రి పార్థసారథి అయిదో అదనపు జిల్లా న్యాయస్థానం కమ్ ప్రధాన కుటుంబ న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. పైన్యాయస్థానంలో దాఖలయ్యే అన్ని క్రిమినల్ కేసుల్లో ఆయన ప్రభుత్వం తరపున వాదిస్తారు. ఆయన నియామకంపై న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్.పార్వతీనాయుడు తదితరులు హర్షం ప్రకటించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక ఋణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి. ✆ 73862 01191.

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ✆ ✆ 9396 999 669.

REAL ESTATE

FLAT FOR SALE

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Contact Ph: 7893126804.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sq.Yds. Cellar + G+1 Building for sale. East Facing Excellent Vastu. Prime Location. 22K Rents Guaranteed. ✆ 9885824528.

PLOT FOR SALE

ANANDAPURAM

Google డేటాసెంటర్‌కు తర్లువాడ, భోగాపురం Airport @ తగరపువలస & వైజాగ్ GVMC పరిధిలో VMRDA Open Plots ✆ 9502230091

BHOGAPURAM

భోగాపురంకి అతిచేరువలో 100 చ॥గ॥ స్థలం కేవలం 5,50,000/- మాత్రమే. 30అ॥రోడ్డు, NH-16కు దగ్గర్లో. స్పాట్ రిజి. Contact: 7780686073, 9676241297.

JOBS

@**@ ISO Co. Needs for Vizag Branch 1. Admin Managers (Rtd./ VRS) 2. Telecaller (F) 2 yrs. exp. Good Package. ✆ 9848551846.

Wanted Marketing Executive for Promoting our Building Material Products in Vizag. Attractive Salary + Incentive. Contact Phone: 8500358002.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి ప్రస్తుతం ఉన్న రోడ్డు ద్వారా 19KM (ఫ్యూచర్‌లో స్ట్రైయిట్ రోడ్డు వల్ల 11KM లోపు) విజయనగరం రైల్వేస్టేషన్‌కి 5KM బస్టాండ్‌కి, ఐనాక్స్‌కి, షాపింగ్ సెంటర్స్‌కి 4 లేదా 4.5 Kms దూరంలో విజయనగరం-రాయపూర్ హైవేకి, వైజాగ్-విజయనగరం హైవేకి 800 మీ. దూరంలో కార్నర్‌లో VMRDA & RERA అప్రూవల్ ప్లాట్స్ కమీషన్ బేసిస్‌లో సేల్స్ కొరకు మార్కెటింగ్ ఉద్యోగం చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నాం. ✆ 6302273234.

కావలెను. సువర్ణావకాశం మీరు VRS, Retd., ఇన్సూరెన్స్, టీచర్లు, చిట్స్, హౌస్‌వైఫ్స్, బిజినెస్ వారికి మా కార్పొరేట్ సంస్థలో మేనేజర్ హోదాతో ఆదాయం రూ. లక్ష ఆపైన సంపాదన. స్త్రీ/ పురుషులు. Contact Ph: 7893938040, 9553529529.

అవుట్ సోర్సింగ్ పద్ధతిలో స్కూల్స్, బ్యాంక్స్, హాస్పిటల్స్‌కి సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్, టెలీకాలర్స్, సెక్యూరిటీ, హెల్పర్స్ కావలెను. 10th- డిగ్రీ, MBA, B టెక్, జీతం॥ 18K- 32K. Contact Ph: 9573635594, 9121044796.

FACULTY/ TEACHERS

REQUIRED FACULTY
B.Tech./ M.Tech. in Mechanical- EEE, CS, ECE & Civil
Yalamarty COLLEGE OF POLYTECHNIC
TARLUWADA, Visakha-52
Contact 9849116444 8498053326

SECURITY GUARDS

సబ్బవరం ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ఆఫీసర్స్ (Ex. Service man) కావలెను. 12గం॥ డ్యూటీ జీ: SO:25k, S/G:16k ✆9573335319.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మాట వినకపోతే దాడి! | ఏయూలో కొందరి అరాచకం

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, ఏయూప్రాంగణం: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కొందరి తీరు కలకలం రేపుతోంది. ఓ కళాశాలలో జూనియర్ విద్యార్థిపై సీనియర్లు దాడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. బుధవారం తరగతులు జరుగుతుండగా సీనియర్లు సదరు విద్యార్థిని తరగతి గది నుంచి బయటకు పిలిచారు. ఆ సమయంలో బయటకు రాలేదు. క్లాస్ పూర్తయ్యాక బయటకు వెళ్తుండగా సీనియర్లు అడ్డగించారు. అదే సమయంలో కొందరు వెనుక నుంచి వచ్చి దాడికి పాల్పడ్డారు. పిలిస్తే ఎందుకురావని అతనితో వాగ్వాదానికి దిగారు. దీనిపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

కొన్నాళ్లుగా: ఏయూలో కొన్ని వసతిగృహాల్లో మత్తు పదార్థాల వినియోగంపై తరచూ ఫిర్యాదులొస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఏకంగా ఏయూ సెక్యూరిటీ సిబ్బందే గంజాయి విక్రయానికి పాల్పడిన దాఖలాలున్నాయి. దీనిపై నాడు మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. విద్యార్థులను మత్తు ఊబిలోకి దించే ప్రయత్నం జరిగింది. ఇప్పటికీ మత్తు పదార్థాలు వినియోగించాలని జూనియర్లను సీనియర్లు వేధిస్తున్నారని కొద్ది రోజుల కిందట బీబీఏ చదువుతున్న ఓ విదేశీ విద్యార్థి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్, సీపీ, వీసీల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొందరు విద్యార్థులు తనను మద్యం తాగాలని ఒత్తిడి చేస్తున్నారని, తిరస్కరిస్తే దాడికి పాల్పడ్డారని ఆవేదన చెందాడు. ఇప్పటికీ దాడులు ఆపలేదని, డబ్బులు డిమాండు చేస్తున్నారని వాపోయాడు. దీనిపై అప్పట్లోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందినా చూసీచూడనట్లు వదిలేశారు. ఈ తరహా వేధింపులు ఏయూలోని కొన్ని కళాశాలల్లో ఇప్పటికీ జరుగుతున్నట్లు చర్చ సాగుతోంది. అయినా ఇవేవీ బయటపడడం లేదు. నిత్యం నిఘా ఉంచాల్సిన అధికారులు కమిటీల పేరుతో తీసికట్టుగా వ్యవహరిస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని జూనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ దాడులపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ఎవరైనా చేస్తే అందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని వర్సిటీ ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'కు వివరించారు.

యారాడ డాల్ఫిన్ హిల్స్‌పై కారు దగ్ధం

మల్కాపురం, న్యూస్‌టుడే : యారాడ డాల్ఫిన్ హిల్స్‌పై బుధవారం సాయంత్రం ఓ కారు ఆకస్మికంగా దగ్ధమైంది. నేవల్ పోలీస్ కార్యాలయం సమీప వై.జంక్షన్ కూడలిలో ఈ సంఘటన జరిగింది. కారు నుంచి మంటలు ఎగిసిపడుతుండటంతో నేవీ ఉద్యోగులు అటుగా వాహనాలు రాకుండా అడ్డుకున్నారు. అయితే ఎందువల్ల కారు దగ్ధమైందనే వివరాలు తెలియరాలేదు.

డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎంవీపీ పోలీసుస్టేషన్ సీఐ ప్రసాద్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం రాప గ్రామానికి చెందిన శోభ నందిని (19) మద్దిలపాలెంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటూ వి.ఎస్.కృష్ణా కళాశాలలో బీఎస్సీ ఆఖరి సంవత్సరం చదువుతోంది. బుధవారం తన గదిలో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడి చరవాణిని స్వాధీనం చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని సీఐ పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	100	98
లైవ్	127	118
డ్రెస్డ్	184	206
స్కిన్‌లెస్	210	216

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **ప్రేమంటే** (మార్నింగ్, ఫస్ట్ షో), **12ఎ రైల్వేకాలనీ** (మ్యాట్నీ, సెకండ్ షో) స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

నేటి నుంచి భాగవత సప్తాహం

నాయుడుతోట (వేపగుంట), న్యూస్‌టుడే : రవినగర్‌లోగల శ్రీబాలా త్రిపురేశ్వరీ పీఠం వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 27 నుంచి డిసెంబరు 3వరకు భాగవత సప్తాహం జరుగుతుందని పీఠం నిర్వాహకులు తెలిపారు. డిసెంబరు 4న మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సప్తాహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థినికి కలెక్టర్ అభినందనలు

వేపగుంట, న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతగా నిలిచిన వేపగుంట జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని దాట్ల సాయిమానసను బుధవారం కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అభినందించారు. సాయిమానసకు ప్రశంసాపత్రాన్ని, మెడల్‌ను కలెక్టర్ అందజేశారు.

దాట్ల సాయిమానసను అభినందిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే : **?** : జీవీఎంసీ 94వ వార్డు వెంకటసాయినగర్ ప్రధాన రహదారిలో భూగర్భడ్రైనేజీ సంపుల గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. – షణ్ముఖరావు, వెంకటసాయినగర్ ✓: సంప్‌లను సరిచేయమని సంబంధిత విభాగం అధికారులకు ఆదేశించి మరమ్మతులు చేయిస్తాం. – శంకర్రావు, జోనల్ కమిషనరు, జోన్–8

తొలగించారు సరే.. ప్రత్యామ్నాయం ఏది?

దస్త్రాలకే పరిమితమైన హాకర్‌జోన్‌ల ప్రతిపాదనలు

వేపగుంట, న్యూస్‌టుడే : జీవీఎంసీ అధికారులు 'ఆపరేషన్ లంగ్స్' పేరిట కాలిబాటలపై చిరు దుకాణాలను తొలగించారు. వారికి ప్రత్యామ్నాయంగా మళ్లీ హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తామని అధికారులు ప్రకటించారు. అయితే ఆ ప్రకటనలు దస్త్రాలకే పరిమితమయ్యాయి. చిరు దుకాణదారులు మళ్లీ యథావిధిగా కాలిబాటల పైకి నెమ్మదిగా వచ్చేస్తున్నారు. హాకర్ జోన్‌లు ఏర్పాటు చేయకుండా మా చిరు దుకాణాలను తొలగిస్తే తాము ఎలా జీవించాలని వారు ప్రశ్నిస్తున్నారు. అందుకే గత్యంతరం లేక తొలగించిన చోటనే మళ్లీ తోపుడు బళ్లను పెట్టుకుని వ్యాపారం చేస్తున్నామని చెప్తున్నారు. తక్షణమే తమకు హాకర్‌జోన్‌లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

■ **344 దుకాణాల తొలగింపు:** జోన్ 8 పరిధిలో 344 దుకాణాలను తొలగించారు. 89వ వార్డు నుంచి 98వ వార్డు వరకు 10 వార్డుల్లో వీటి తొలగింపులు కొనసాగాయి. ఇది జరిగి సుమారు మూడునెలలు కావస్తున్నా రోడ్డున పడిన చిరువ్యాపారుల విషయంలో అధికారులు ఏవిధమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో మళ్లీ యథాస్థానాల్లో దుకాణాలు వెలుస్తున్నాయి. జోన్-8 పరిధిలో చిరువ్యాపారులు సుమారు వెయ్యిమందికి పైగా గుర్తింపుకార్డులు పొంది ఉన్నారు. ఇలాంటి వారందరికీ అధికారులు హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

కాలిబాటలపై దర్శనమిస్తున్న తోపుడు బళ్లు

■ **ఒక్క అడుగూ ముందుకు పడలేదు..:** దుకాణాలు తొలగిస్తున్న సమయంలో నిరసనలు వెల్లువెత్తాయి. దీంతో అధికారులు చిరు వ్యాపారులందరికీ హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడెక్కడ వీటిని పెట్టవచ్చో వెంటనే తెలియజేయాలని కమిషనరు జోనల్‌స్థాయి అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కొన్ని స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి కమిషనరుకు పంపారు. ఆ ప్రతిపాదనలు తరువాత ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

■ **నిర్ణయం తీసుకుంటారు..:** కాలిబాటలపై ఎట్టి పరిస్థితుల్లో దుకాణాలు పెట్టకూడదు. అలా చేస్తే చర్యలు తీసుకుంటాం. హాకర్‌జోన్‌లు ఏర్పాటు చేసే విషయంలో ఉన్నతాధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ఏ దశలోనైనా ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. – శంకర్రావు, ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్, జోన్–8

ఉపన్యాస పటిమ చాటి.. బహుమానం చేపట్టి..

పురుషోత్తపురం(పెందుర్తి), న్యూస్‌టుడే: వేదికలపై ఉపన్యాసాలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని మహతి పాఠశాల ప్రిన్సిపల్ కె.కె.వంశీమోహన్ అన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా బుధవారం పాఠశాలలో ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల బాలలకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఈ పోటీ జరిగింది. ఎన్.వి.ధరణి (ప్రథమ), పి.ఐశ్వర్య (ద్వితీయ), ఎస్.సంజన (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులందించిన ప్రిన్సిపల్ వంశీమోహన్, ఉపాధ్యాయులు

క్రీడా విజేతలకు అభినందనలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు జె.సంపత్ వినయ్‌కుమార్, రవికిషోర్ శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగిన ఏపీ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్‌జూనియర్ టెన్నికాయిట్‌లో ప్రతిభ కనబరిచారని పీడీ సీఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని ప్రిన్సిపల్ సీహెచ్ కేశవరావు టెన్నికాయిట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా శ్రవణ నక్షత్ర వేడుకలు

నాయుడుతోట (వేపగుంట), న్యూస్‌టుడే : నాయుడుతోట సమీపంలో ఉన్న రవినగర్ శేషాద్రిశిఖరంపై కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్ర వేడుకలు బుధవారం ఘనంగా జరిపారు. మధ్యాహ్నం నందమూరినగర్‌కు చెందిన శ్రీనివాస్, దేవి దంపతుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రసాదాన్ని స్వీకరించారు.

కల్యాణ వేంకటేశ్వరునికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ప్లాస్టిక్‌ను అరికడదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ ఎక్కువ వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటుందంటూ పెందుర్తి ఆదర్శ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా బుధవారం చినముషిడివాడ దరి సత్యానగర్ పరిసరాల్లో విద్యార్థులు ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సత్తాచాటిన పెందుర్తి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో అండర్-17 కరాటేలో పదో తరగతి విద్యార్థి ఎ.రోహిత్ బంగారు పతకం సాధించగా, అండర్-14 కబడ్డీలో తొమ్మిదో తరగతి విద్యార్థిని జి.తులసి, అండర్-14 హాకీలో ఎనిమిదో తరగతి విద్యార్థి కె.ఊర్మిళ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. వీరితో పాటు రాష్ట్రస్థాయిలో జరిగిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు

పెందుర్తి బీఆర్టీఎస్‌లో ట్రాఫిక్ కష్టాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో బుధవారం సాయంత్రం పెద్దఎత్తున ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. పెళ్లి ముహూర్తాల నేపథ్యంలో పలు కల్యాణ మండపాల్లో అధిక సంఖ్యలో పెళ్లిళ్లు జరిగినందున పెందుర్తి కూడలికి నలువైపులా వాహనాల రద్దీ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి వరకు కొనసాగింది. సుజాతనగర్ నుంచి సరిపల్లి వరకు, సబ్బవరం-ఆనందపురం రోడ్డులో ఎక్కువ సంఖ్యలో కల్యాణ మండపాలు ఉన్నాయి. దీంతో పెందుర్తి కూడలి, బీఆర్టీఎస్ రహదారిలో పలుమార్లు ట్రాఫిక్ నిలిచిపోయి వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.నరసింగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పలు కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.

పెందుర్తి కూడలిలో వాహన రద్దీ

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన 17 మంది విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి.మధుబాబు తెలిపారు. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పోటీలు జరిగాయి. ఆర్చరీలో కె.సాయి మనస్వి, సిహెచ్ సాయి ప్రణీత్, మోహిత, ఆధ్య, జానేష్.. బాక్సింగ్‌లో క్రీతి పర్మార్, క్రిష్టి పర్మార్, మధురిమ.. స్విమ్మింగ్‌లో జయదీప్, కార్మిక్, రోషిణి.. రైఫిల్ షూటింగ్‌లో సురేంద్ర, సాయిరవి, త్రిష వర్మ, జహీర్‌అలీ.. వుషు పోటీల్లో అభినవ్.. సాఫ్ట్‌బాల్‌లో ప్రతీక్‌కుమార్ ప్రతిభ చాటారన్నారు. పాఠశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విజేతలతో పాటు కోచ్‌లను ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు. కోచ్‌లు గోవిందు, శివకుమార్, హరినాథరెడ్డి, రాజేశ్‌కుమార్, రామ్మోహన్, లోహిత్, రమ్య, అమర్నాథ్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

సాయి ట్రస్టుకు వైద్య పరికరాలు అందజేత

పెందుర్తి, న్యూస్‌టుడే: శీలానగర్‌కు చెందిన గుల్ల వెంకటరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు వైద్య పరికరాలు వితరణ చేశారు. సుమారు 30వేల విలువైన మెడికల్ బెడ్, నెబులైజర్, వాక్యూమ్ మెషిన్ అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు దాడి శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి దండేటి కృష్ణ పాల్గొన్నారు.

వరకట్నంపై సమాజంలో మార్పు తీసుకురావాలి

పెందుర్తి, న్యూస్‌టుడే : వరకట్న విధానంపై సమాజంలో మార్పునకు కృషిచేయాలని జిల్లా న్యాయసేవల సంస్థ న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. వరకట్న నిషేధ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు భవనంలో అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న సన్యాసినాయుడు వరకట్న వ్యతిరేక చట్టాలు, వేధింపులకు శిక్షలు, తదితర అంశాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెందుర్తి ఎస్ఐ దేముడునాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మానస, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆర్.సన్యాసినాయుడు

బాలికలకు సైకిళ్ల అందజేత

సబ్బవరం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు కోట్ల రూపాయలు సంపాదించినా అమ్మాయిలు స్వశక్తితో ఎదిగినప్పుడే ఆర్థిక స్వావలంబన సాధ్యమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. సబ్బవరం మండలంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న అమ్మాయిలకు ఎన్‌కేసీ ప్రాజెక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఎస్ఆర్ నిధుల కింద సమకూర్చిన 426 సైకిళ్లను బాలికలకు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎస్పీ తుహిన్ సిన్హా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలంటే ముందు బాగా చదువుకోవాలని సూచించారు. ఎస్పీ తుహిన్‌సిన్హా మాట్లాడుతూ.. బాలికలకు అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే 112కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసు సిబ్బంది మీ దగ్గరకు చేరుకుంటారన్నారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ.. సబ్బవరం జూనియర్ కళాశాల బాలికలకు 306, మల్లునాయుడుపాలెం, తవ్వవానిపాలెం, రావులమ్మపాలెం, ఆరిపాక స్కూళ్లకు 120 సైకిళ్లు అందజేసినట్లు తెలిపారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్‌హెచ్ డైరెక్టర్ రోహిత్‌కుమార్ సైకిళ్లు తొక్కుతూ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎంపీడీవో పి.పద్మజ, ప్రిన్సిపల్ పి.శిరీషారాణి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కుతున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎన్‌హెచ్ డైరెక్టర్ రోహిత్‌కుమార్

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

పరవాడ, న్యూస్‌టుడే: మండలంలోని సింహాద్రి ఎన్టీపీసీ దీపాంజలినగర్ బాల భారతి పబ్లిక్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని బొండా తేజస్విని ఇటీవల కేంద్ర విద్యుత్తు మంత్రిత్వ శాఖ, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ (బీఈఈ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. ప్రశంసాపత్రంతో పాటు రూ.50 వేలు నగదు బహుమతిని అందుకుని డిసెంబరు 11న దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినితో పాటు చిత్రలేఖనం ఉపాధ్యాయుడు కె.ఎస్. కామేశ్‌ను ప్రిన్సిపల్ వాసంతి దేవి అభినందించారు.

తేజస్వినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ వాసంతిదేవి

సంప్రదాయబద్ధంగా సుబ్రహ్మణ్యషష్ఠి

పెందుర్తి ప్రశాంతినగర్‌లో ప్రత్యేక అలంకరణలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెందుర్తి, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యషష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో విశేష పూజలు, కల్యాణోత్సవాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ● జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి ప్రశాంతినగర్‌లోని స్వయంభూలింగాల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ● సూర్యానగర్‌లోని సంపత్ వినాయక ఆలయ ప్రాంగణంలో కుమారస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిపారు. ● వేంకటాద్రి ఘాట్‌రోడ్డులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అర్చకులు విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. ● సుజాతనగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిపారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: మండలంలోని అంతకాపల్లిలో లగుడు వారి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పూజలు వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్న సమారాధన జరిపారు. కమిటీ సభ్యులు మిడతాడ మహాలక్ష్మినాయుడు, రొంగలి దేముడు, మహేష్, సబ్బవరపు నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యషష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ శారదాపీఠంలో బుధవారం విశేష పూజలు జరిగాయి. అర్చకులు షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామికి విశేష అభిషేకాలు, అర్చనలతో పాటు భక్తులు పాలకావిడి ధరించి ఊరేగింపు చేశారు. సాయంత్రం శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది.

సుబ్రహ్మణ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న భాజపా నేత వెంకట్రావు

శారదాపీఠంలో సుబ్రహ్మణ్యస్వామి పూజలు చేస్తున్న అర్చకులు

కరిమలవాసుడి సన్నిధిలో ఇరుముడి పూజలు

సుజాతనగర్ అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడులతో బాల స్వాములు

పెందుర్తి ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో పూజలందుకున్న అయ్యప్పస్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్షలు స్వీకరించి పలువురు భక్తులు పెందుర్తి ప్రాంతంలోని శబరిగిరీశుడి ఆలయాల్లో ఇరుముడి సమర్పణ, దీక్షల విరమణ చేశారు. పెందుర్తిలోని ఉత్తరాంధ్ర శబరిమల క్షేత్రంలో బుధవారం మణికంఠుడికి విశేష పూజలు జరిగాయి. విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ★ సుజాతనగర్‌లోని పూర్ణ పుష్కల సమేత ధర్మశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయంలో ఇరుముడి పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ గురుస్వామి చేతుల మీదుగా పలువురు చిన్నారులు ఇరుముడి ధారణ చేశారు.

శతశాతం అక్షరాస్యతే ప్రభుత్వ లక్ష్యం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావడమే ప్రభుత్వ లక్ష్యమని పరవాడ ఎంపీడీవో రమేశ్‌నాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం అక్షర ఆంధ్రా (ఉల్లాస్) కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ టీచర్స్‌కు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉల్లాస్‌లో భాగంగా వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ డిపార్టుమెంట్ ద్వారా 2300 మంది వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. 10 మంది అభ్యాసకులకు ఒక వాలంటీర్ టీచర్ ఉంటారన్నారు. అనంతరం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సాయిశైలజ, ఏపీఎం రంగారావు, ఏపీవో అంజిత్ పాల్గొన్నారు.

గుల్లేపల్లిలో సుమన్ సందడి

సబ్బవరం, న్యూస్‌టుడే: సినీనటుడు సుమన్ సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామంలో అక్షర పబ్లిక్ స్కూల్‌లో మూడో అంతస్తు ప్రారంభించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్య, తల్లిదండ్రుల గొప్పతనం గురించి వివరించారు. ఆత్మస్థైర్యం నింపడానికి విద్యతో పాటు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సుమన్‌ను సత్కరించారు. ప్రిన్సిపల్ అప్పారావు, ఎంపీపీ బోకం సూర్యకుమారి, కరాటే మాస్టర్ అప్పారావు, బోకం రామునాయుడు, నారాయణమూర్తి, బోని గంగునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నటుడు సుమన్‌ను సన్మానించిన ప్రిన్సిపల్ అప్పారావు, ఎంపీపీ సూర్యకుమారి

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల ఏర్పాట్ల పరిశీలన

లంకెలపాలెం(పరవాడ) న్యూస్‌టుడే: జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడురోజుల పాటు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బాలబాలికలకు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) అప్పారావునాయుడు తదితరులు బుధవారం క్రీడామైదానాన్ని పరిశీలించారు. క్రీడల నిర్వహణకు ఏర్పాటు చేసిన వివిధ కమిటీల ప్రతినిధులు బాధ్యతతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఎం.అప్పారావు, జిల్లా పరీక్షల విభాగం సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎం.నాయుడు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

లంకెలపాలెం మైదానంలో ఖోఖో పోటీల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

రాజ్యాంగ స్ఫూర్తి.. చైతన్య దీప్తి..

పెందుర్తి పాలిటెక్నిక్ కళాశాలలో రాజ్యాంగ ప్రవేశిక చదువుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

పెందుర్తి, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలంతా చైతన్యవంతులు కావాలని పెందుర్తి ఎంపీడీవో గుండు అప్పలరాజు అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి ప్రవేశిక పఠనం చేశారు. డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

★ పెందుర్తిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరిపారు.

★ 95వ వార్డు పురుషోత్తపురం ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ ప్రవేశిక శిలాఫలకం ఆవిష్కరణ జరిగింది. పెందుర్తి ఎంఈవో-1, 2 సువర్ణ, మధుమూర్తి, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సీఆర్పీ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

★ మండలంలోని వి.జుత్తాడలో మండల వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మువ్వల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచి బొడ్డు చంద్రవాణి సూర్యప్రకాశ్, నాయకులు పాల్గొన్నారు.

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే : నరవ విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ఉప ప్రిన్సిపల్ బి.జీవన్‌రావు, అకడమిక్ డీన్ డి.శాంతారావు, కళాశాల ఉమెన్స్ గ్రీవెన్స్‌సెల్, ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ కె.డయానా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిటిమిరెడ్డి వీరునాయుడు, పలు విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేసిన డీఈవో అప్పారావునాయుడు

పరవాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 79వ వార్డు లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా డీఈవో అప్పారావునాయుడు బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో అప్పారావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ సంచాలకులు శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు హాజరై రాజ్యాంగ ప్రవేశిక, హక్కులను వివరించారు. క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఆదినారాయణ మెమోరియల్ ట్రస్టుకు చెందిన శరగడం అప్పయ్యమ్మ, ఆదినారాయణ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు 75 అడుగుల పొడవైన జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు

ఆరిపాక జెడ్పీ హైస్కూల్‌లో..

సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్‌లో..

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- మఫ్టీ పోలీస్
రాములమ్మ- 12 ఏ రైల్వే కాలనీ
తాతా- ప్రేమంటే
సప్తగిరి- రాజు వెడ్స్ రాంబాయి

స్వచ్ఛంద సేవలకు సత్కారం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: సాయి సంహిత ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తగరపువలస అంబేడ్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, రెడ్డిపల్లి అప్పలరాజును హ్యూమన్ రైట్స్ సెల్ ఆర్గనైజేషన్ నగరంలోని పౌర గ్రంథాలయంలో మంగళవారం సత్కరించింది. విశాఖ మహిళా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మంజుల, ఏయూ సైన్సు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎంవీఆర్ రాజు, ఎంఈవో బాలామణి, తదితరులు జ్ఞాపికను అందించారు. సంస్థ ఛైర్మన్ రామకృష్ణ, ఆంధ్ర వైద్య కళాశాల డాక్టర్ రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెం పరిధి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. – **నరసింహం, కాలనీ వాసి** ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – **గాయత్రీ, విద్యుత్ ఏఈ**

?: బింద్రానగర్(పీఎంపాలెం)లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. – **లక్ష్మి, స్థానికులు** ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – **కనకమహాలక్ష్మి, జెడ్సీ**

?: రేవళ్లపాలెం(మధురవాడ)లో గాయత్రీ కళాశాలకు వెళ్లే రోడ్డు గతుకులమయంగా ఉంది. – **రేవళ్లపాలెం వాసులు** ✓: నిధులు మంజూరయ్యాయి. త్వరలో మరమ్మతులు చేపడతాం. – **కోమలి, ఇంజినీరింగ్ అధికారి**

?: సాయిప్రియా గార్డెన్స్(మధురవాడ)లో రోడ్డు అంతా గతుకులు పడటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – **కుమార్, స్థానికుడు** ✓: త్వరలో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – **కనకమహాలక్ష్మి, జోన్–2 కమిషనర్.**

?: జాతీయ రహదారి కొమ్మాది కూడలిలో వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణించడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – **రవికుమార్, ప్రయాణికుడు** ✓: ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు చేపడతాం. – **పీఎంపాలెం, ట్రాఫిక్ పోలీసులు.**

అరుదైన ఎర్రమట్టి దిబ్బలు.. వెళ్లేందుకు దారేది..!

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ప్రసిద్ధి చెందిన జియో హెరిటేజ్ సైట్ భీమిలి ఎర్రమట్టి దిబ్బలకు వెళ్లే దారెక్కడుందో తెలియని పరిస్థితితో సందర్శకులు గందరగోళానికి గురవుతున్నారు. గత అయిదేళ్లు అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం పర్యాటకాన్ని గాలికొదిలేయడంతో ఆ సమయంలో ఇక్కడ ఎలాంటి సదుపాయాలు కల్పించలేదు. 2016-17లో అప్పటి తెదేపా ప్రభుత్వం తాటి దుంగలతో పాతిక అడుగులు ఎత్తయిన వాచ్ టవర్‌ను, అదేవిధంగా పర్యాటకులు ఎండకి, వానకి ఇబ్బంది పడకుండా గడ్డితో కుటీరాలను ఏర్పాటు చేసింది. ఇవి ప్రస్తుతం పూర్తిగా పాడైపోయాయి.

● ఎర్రమట్టి దిబ్బలు అంటే సహజసిద్ధ అందానికి చిరునామా. ప్రపంచంలోనే అరుదుగా కనిపించే వీటిని చూసేందుకు ఏటా వేలాది మంది దేశ, విదేశీ సందర్శకులు ఈ ప్రాంతానికి వస్తుంటారు. మరోవైపు ఈ

పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఎర్రమట్టి దిబ్బల ప్రవేశ మార్గం

ప్రాంత సందర్శనకు గంపెడాశలతో ఈ పిక్నిక్ సీజన్‌లో వస్తున్న పర్యాటకులు ఇక్కడ పరిస్థితిని చూసి విస్తుపోతున్నారు. ఎర్రమట్టి దిబ్బల్లోకి పోయే సత్తెమ్మతల్లి గుడి సమీపంలోని ప్రవేశమార్గాలు దట్టమైన తుప్పలు, పిచ్చి మొక్కలు, చెత్త, చెదారంతో అధ్వానంగా ఉన్నాయి. ఎన్నో అంచనాలతో ఈ ప్రాంతాన్ని చూడటానికి దూరాభారం నుంచి వస్తున్న సందర్శకులు ఉసూరుమంటున్నారు.

● కనీస సదుపాయాలు కల్పిస్తే మేలు..: సుప్రసిద్ధ జాతీయ వారసత్వ సంపదగా ఉన్న ఎర్రమట్టి దిబ్బల వద్ద నామ ఫలకాలు, ప్రవేశ మార్గ సూచికలు, సహజసిద్ధ తాటి, గడ్డితో వాచ్‌టవర్, కుటీరాలు వంటివి ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అదే విధంగా ప్రవేశ మార్గం వద్ద భద్రతకు వాచ్‌మెన్‌ను, ఈ ప్రాంత విశిష్టతను తెలియజేసేందుకు గైడ్‌లను నియమించాలి. తాత్కాలికంగా తాగునీరు, బయోటాయిలెట్ల వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

ప్రసంగంతో మెప్పించి.. విజేతలుగా నిలిచి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్ అవసరానికి మించి వాడితే అనారోగ్యంతో పాటు మానసిక ఆందోళనలు పెరుగుతాయని విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా చక్కగా వివరించారు. పీఎంపాలెం ఆఖరి బస్టాప్ దరి సృజన పాఠశాలలో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులకు బుధవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై చేపట్టిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థినులు వి. శ్యామల (ప్రథమ), జి. కీర్తన (ద్వితీయ), పి. లిఖిత (తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ఎండీ షరీఫ్, ప్రధానోపాధ్యాయులు సీహెచ్. నాగమణి, సీహెచ్. ప్రసాద్ తదితరులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విజేతలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థిని

ఆకట్టుకున్న నమూనా పార్లమెంటు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని సింహాచలంలోని మహాత్మా జ్యోతిబా పులే ఏపీ బీసీ గురుకులంలో బుధవారం నమూనా లోక్‌సభ ఉత్సాహంగా జరిగింది. ప్రిన్సిపల్ గుణుపూరు పురుషోది ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నమూనా పార్లమెంటును జరిపించారు. విద్యార్థులు లోక్‌సభ స్పీకర్, ప్రధాని, కేబినెట్ మంత్రులు, ప్రతిపక్ష సభ్యులుగా వ్యవహరించారు. అంబేడ్కర్, బాబూ రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ వేషధారణలో రాజ్యాంగ ముసాయిదాను ఆవిష్కరించిన ఘట్టాన్ని ప్రదర్శించారు.

నమూనా పార్లమెంటు నిర్వహించిన సింహాచలం గురుకులం విద్యార్థులు

క్రమశిక్షణతో ఉన్నత భవితకు బాటలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు చక్కటి ప్రణాళికలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని గాయత్రీ వుమెన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమోడోర్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ గోస్వామి సూచించారు. రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల ఈసీఈ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. ఎస్. బోస్, డైరెక్టర్ ప్రొఫెసర్ పి. వి. వినయ్, డీన్ ప్రొఫెసర్ పి. వి. మోహిని, విభాగాధిపతి ప్రొఫెసర్ పి. ఎ. నాగేశ్వరరావు మాట్లాడారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

మిల్లుని సందర్శించిన పీఎఫ్ కమిషనరు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ విశాఖ ప్రాంతీయ కమిషనరు కణితి అవినాశ్ కుమార్ చిట్టివలస జ్యూటుమిల్లుని బుధవారం సందర్శించారు. మిల్లు పీఎఫ్ ట్రస్ట్ కార్యదర్శి మోసే, సభ్యులు పూసర్ల నర్సింగరావు, సాడి సూరిబాబు, యాజమాన్య ప్రతినిధి రామ్‌కుమార్‌లతో సమావేశమై పీఎఫ్ రికార్డులను తనిఖీ చేశారు. కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్ బకాయిలు, కొత్త పీఎఫ్ పింఛన మంజూరుపై చర్చించారు. జ్యూటు మిల్లు మూతపడిన నేపథ్యంలో దీనికి సంబంధించిన పీఎఫ్ ట్రస్టును సాధ్యం చేసుకోనున్నట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనను తాము కూడా ఆమోదిస్తున్నట్లు యాజమాన్య ప్రతినిధులు చెప్పారు. పీఎఫ్ బకాయిలు ఇంకా పొందాల్సిన కార్మికులు తమ బ్యాంకుఖాతాలను సీడింగ్ చేసుకోవాలన్నారు. మిల్లుకి వచ్చిన పీఎఫ్ ప్రాంతీయ కమిషనరు అవినాశ్ కుమార్, విశాఖపట్నంలోని రామకృష్ణను చిట్టివలస ప్రాంత పీఎఫ్ పింఛనుదారుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, నేతలు దామోదర బాబ్జీ, మారా అప్పలరాజు, తదితరులు కలిసి తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు.

వార్షిక ప్రణాళికపై అవగాహన

పద్మనాభం, న్యూస్‌టుడే: మహిళా సంఘాలు వార్షిక ప్రణాళిక రూపకల్పనపై అవగాహన పెంపొందించుకోవాలని వెలుగు డీపీఎం వైదేహి అన్నారు. స్థానిక వెలుగు సమావేశ మందిరంలో బుధవారం వార్షిక ప్రణాళికపై ఒక్క రోజు అవగాహన శిబిరం నిర్వహించారు. మండలంలోని 45 గ్రామ సమైక్య సంఘాల ప్రతినిధులు వార్షిక బడ్జెట్ తయారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒరిగిన వృక్షం.. వాహనాలకు ఆటంకం

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు పరిధిలోని కృష్ణానగర్ ప్రధాన రహదారిలో ఓ చెట్టు ఒరిగి ప్రమాదకరంగా మారింది. దీంతో ఆ మార్గంలో భారీ వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. కృష్ణానగర్‌తో పాటు కళానగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాలకు వెళ్లే లారీలు, ప్రైవేటు బస్సులు చెట్టును తప్పించుకుని వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాల రాకపోకల ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని చెట్టును తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నిర్వహణ కొరవడి.. లక్ష్యం తడబడి

కొమ్మాది, న్యూస్‌టుడే: ప్రజారోగ్యాన్ని మెరుగు చేయాలని, పిల్లలు ఆడుకోవాలని ఉద్యానవనాల్లో వ్యాయామశాలలు, ఆటపరికరాలను రూ. లక్షలు వెచ్చించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిర్వహణ పట్టించుకోకపోవడంతో పలుచోట్ల వ్యాయామ పరికరాలు, ఆటవస్తువులు ధ్వంసమవుతున్నాయి. జీవీఎంసీ 5వ వార్డు కొమ్మాది పరిధిలో మార్కండేయరాజు లే-అవుట్‌లో ఉన్న ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన వ్యాయామ, ఆటపరికరాలు కొన్ని ధ్వంసమయ్యాయి. పరికరాలు విరిగి నేల కూలుతున్నాయి. తుప్పలు మొలిచి కూర్చొనేందుకు కనీసం వీలు లేకుండా బెంచీలు దర్శనమిస్తున్నాయి. ప్రజాధనంతో ఏర్పాటు చేసిన పరికరాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజారోగ్యాన్ని మెరుగుపరచాలన్న లక్ష్యం నెరవేరదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ యంత్రాంగం స్పందించి మరమ్మతులకు గురైన పరికరాలను బాగు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మరమ్మతులకు గురై మూలకు చేరిన ఆట పరికరం

కరపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

'రైతన్నా మీ కోసం'తో సమగ్ర కార్యాచరణ

ఆనందపురం, న్యూస్‌టుడే: 'రైతన్నా.. మీ కోసం' సర్వేతో వ్యవసాయ రంగంలో అభివృద్ధి, ప్రోత్సహకాలపై సమగ్ర కార్యాచరణకు అవకాశం లభిస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గొటిపల్లి పంచాయతీ పరిధిలోని చీమలమెట్టపాలెం గ్రామంలో రైతన్నా సర్వే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. పలువురి ఇళ్లకు వెళ్లి వ్యవసాయ తీరుతెన్నులు, ఇబ్బందులు, అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతు పెట్టుబడిసాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వనసమారాధనలో విద్యార్థినుల సందడి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: గురుకులంలో ఇళ్లకు దూరంగా ఉంటూ నిత్యం విద్యాభ్యాసంలో మునిగితేలే భీమిలి కేజీబీవీ విద్యార్థినులు ఆటవిడుపుగా బుధవారం భీమిలి గొల్లలపాలెం వద్దఉన్న మామిడితోటలో వనసమారాధనతో సందడి చేశారు. పాఠశాల ప్రధానాచార్యులు గంగా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంద్రజాలకులు రాజాబాబు, రవి ఆధ్వర్యంలో పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థినులు ఆటపాటలతో కాలక్షేపంతో వనభోజనాలను చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఎస్. ఎం. పి. ఛైర్మన్ చందవరపు కుమార్, కళాసాహితి అధ్యక్షుడు పి. రాజేంద్ర ప్రసాద్ వర్మ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పాల్గొన్నారు.

వనసమారాధనలో ఇంద్రజాల ప్రదర్శన

బహుమతుల ప్రదానం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు. డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు కె. విద్యాసాగర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఇండియా జిల్లా మేనేజరు ఐ. బాలరాజు ఆధ్వర్యంలో విజేతలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. డిప్యూటీ మేనేజర్ పి. సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బహుమతులు, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

అయ్యప్పపీఠంలో మహా అన్నదానం

తగరపువలస, న్యూస్‌టుడే: భీమిలి మండలం కృష్ణంరాజుపేట-డొంకరుపేట రామాలయం అయ్యప్ప స్వామి సేవాపీఠం ఆధ్వర్యంలో బుధవారం మహా అన్నదానం జరిగింది. భీమిలి జెడ్పీటీసీ సభ్యుడు, డీఎల్‌డీఏ ఛైర్మన్ గాడు వెంకటప్పడు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీఠం నిర్వాహక ఛైర్మన్ గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ దాతల నుంచి ఎలాంటి విరాళాలు తీసుకోకుండా పీఠం తరఫున 41 రోజుల పాటు స్వాములు, భవానీలకు నిత్యాన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ గుడ్డాల ఎల్లయ్య, సర్పంచి జీవీ నారాయణ, పీఠం గురుస్వాములు గాడు అప్పలనాయుడు, సన్యాసినాయుడు (బోస్) పాల్గొన్నారు.

రుషికొండ టీసీఆర్ అండ్ టీఎమ్ కార్యాలయంలో పాల్గొన్న ఈడీ డాక్టర్ ఎం. రాణి తదితరులు

ఎండాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ

బాబా ఇంజినీరింగ్ కళాశాలలో..

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందామని తెదేపా 6వ వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్, రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ డి. శ్రీనివాస్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక లక్ష్మీవానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం నివాళులర్పించారు. వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, కొల్లి బాబ్జి, పోతిన నాయుడు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: బాబా ఇంజినీరింగ్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కళాశాల డీన్ పూర్ణ సత్యనారాయణ, కరస్పాండెంట్ కె. శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ లా ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద డీన్ ఆచార్య

తగరపువలస అంబేడ్కర్ కూడలిలో..

పీఎంపాలెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

ఎ. రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ సీహెచ్. లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ జె. ప్రతిమ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. గౌరవ అతిథిగా ఏయూ న్యాయకళాశాల విశ్రాంత ప్రొఫెసర్ మధుసూదనరావు పాల్గొన్నారు. క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

✦ గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ సోషల్ సైన్సెస్, గీతం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాక్ లోక్‌సభ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీజీ రెడ్డి, డాక్టర్ శివసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

✦ రుషికొండ గిరిజన సాంస్కృతిక పరిశోధన అండ్ శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్) కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాణి తదితర అధికారులు పూలమాలలు వేశారు.

✦ సాగర్‌నగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు ఏపీ ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షుడు చిర్రా రాజ్‌కుమార్, గుడ్ల పోలిరెడ్డి నివాళి అర్పించారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు డా. కె. విద్యాసాగర్ భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు బి. ప్రసాదరావు, వై. శ్రీనివాసరావు, కె. పార్వతీదేవి, ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ యాక్ట్స్ కళాశాలలో కార్యదర్శి జె. వి. ప్రభాకర్, ప్రిన్సిపల్ ఎం. పద్మారావు, అప్పలరాజు, వెంకటరమణ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఉషారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.

తగరపువలస, గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కూడలిలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. శ్రీవాణి, అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. బీచ్‌రోడ్డులోని చిన ఉప్పాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు.

ఆనందపురం, కొమ్మాది, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలో పెద్దిపాలెం, కణమాం, ఆనందపురం, శొంఠ్యాం, వెల్లంకి, లొడగలవానిపాలెం గ్రామాల్లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

గీతంలో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద డీన్ రాజేంద్రప్రసాద్ తదితరులు

భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

భక్తుల రద్దీకి తగ్గ వసతులు కల్పించాలి

శాసనసభ అంచనాల కమిటీ సూచన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వసతులు కల్పించాలని శాసనసభ అంచనాల కమిటీ దేవస్థానం అధికారులను ఆదేశించింది. కమిటీ ఛైర్మన్ వి. జోగేశ్వరరావు నేతృత్వంలో అప్పన్న స్వామిని దర్శించుకున్న కమిటీ బృందం దేవస్థానంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించింది. సమీక్ష అనంతరం ఛైర్మన్ జోగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. ఏటా 25 శాతం భక్తుల పెరుగుదలను అంచనా వేస్తూ వసతులు కల్పించాల్సి ఉందన్నారు. చందనోత్సవం రోజున జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పంచగ్రామాల భూసమస్యపై మాట్లాడుతూ ఇప్పటికే పరిష్కారంపై ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం పూర్తయిందన్నారు. న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో అది న్యాయ పరిధిలోని అంశమన్నారు. కొండ దిగువన శ్రీనివాసనగర్‌లో నిర్మాణం పూర్తయిన కల్యాణ మండపాలను ప్రారంభించకపోవడంతో అధికారులను వివరణ కోరుతామన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కమిటీకి ఈవో ఎన్. సుజాత, అర్చకులు ఘన స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో సుజాత స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. కమిటీ సభ్యులు నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరావు, ఏలూరు సాంబశివరావు, డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు ఆలయానికి విచ్చేశారు. భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్, చినగదిలి మండల తహసీల్దార్ పాల్‌కిరణ్, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.

సమీక్షలో అంచనాల కమిటీకి వివరాలు తెలియజేస్తున్న దేవస్థానం అధికారులు

ప్రత్యేక అవసరాల పిల్లలకు వైద్యశిబిరం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: జిల్లా సమగ్రశిక్షా పథకం ఆధ్వర్యంలో భీమిలి భవిత కేంద్రంలో బుధవారం భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల స్థాయిలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాల గుర్తింపు వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సహిత విద్యా సమన్వయకర్త నీరజ మాట్లాడుతూ ఈ శిబిరంలో పిల్లల అవసరాల మేరకు వీల్‌ఛైర్స్, హియరింగ్ ఎయిడ్, ఎం. ఆర్. కిట్లను అందిస్తామన్నారు. 200 మంది పిల్లలు వారి తల్లిదండ్రులతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయినులు కేజియాకుమారి, శ్రీనివాసరావు, నాగమణి, స్పెషల్ ఎడ్యుకేటర్లు ముత్యాలనాయుడు, రామస్వామి, భీమిలి ఎం. ఇ. ఓ ఎ. జయప్రద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సహిత విద్యా సమన్వయకర్త నీరజ

బంగారమ్మ విగ్రహ ప్రతిష్ఠ

ఆనందపురం, న్యూస్‌టుడే: గొట్టిపల్లి పంచాయతీ పరిధి వెంకటాపురంలో కొలువుదీరిన గ్రామదేవత బంగారమ్మ అమ్మవారి నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించారు. కుంకుమ పూజ, హోమం వంటి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పూజలు

వాంబే కాలనీ నాగుదుర్గామల్లేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భాజపా నాయకులు

మధురవాడ, న్యూస్‌టుడే: ఏడోవార్డు వాంబే కాలనీలోని శ్రీ నాగదుర్గామల్లేశ్వరి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భాజపా మధురవాడ మండల అధ్యక్షుడు ఎండ అప్పారావు, నాయకులు పోతిన పైడిరాజు, ఎన్. సుబ్బరాజు, ఎన్. తులసిరెడ్డి, జి. అప్పారావు తదితరులు దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

పీఎంపాలెం శిర్డీ పద్మసాయి ఆలయంలో అన్నసమారాధన చేస్తున్న కమిటీ నిర్వాహకులు

గ్రామీణభీమిలి, తగరపువలస, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు పెద మంగమారిపేట రామాద్రి టెంపుల్ కాంప్లెక్స్ ఆవరణలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠిని బుధవారం వైభవంగా నిర్వహించారు. అభిషేకం, అలంకరణ, ప్రదోషకాలం, హారతి, పూజలు చేశారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినోత్సవం పురస్కరించుకుని పీఎంపాలెం ఆఖరి బస్టాప్ దరి శిర్డీపద్మసాయి ఆలయంలో బుధవారం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీనివాస్, పిన్నింటి రాంబాబు, పిల్లి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలోని దాసాంజనేయ స్వామి దేవాలయంలో..

భీమునిపట్నం, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం భీమిలిలో పలు దేవాలయాల్లో సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాసాంజనేయ స్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు ఎ. కృష్ణమాచార్యులు, శివ. విష్ణు దేవాలయ కాంప్లెక్స్‌లో అర్చకుడు వై. శ్రీహర్ష ఆధ్వర్యంలో పూజాధికాలు నిర్వహించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా!

నా క్లయింట్లు **1) లండ వరహా నరసింహం 2) లండ శ్రీనివాసరావు 3) లండ నర్సు నాయుడు 4) మీసాల కళ్యాణి**, పాత అడవివరం, విశాఖపట్నం గార్లు ఇచ్చిన బొగట్టా మేరకు ఈ క్రింది షెడ్యూలు స్థిరాస్థిని యర్రా వరహా నరసింహం S/O అప్పారావు (లేటు) కాపు వీధి, అడివివరం, విశాఖపట్నం వారికి Development Agreement coupled with GPA Doct no. 3828/2024, SRO, గోపాలపట్నం ద్వారా ఇచ్చియున్నారు. కాగా సదరు యర్ర వరహానరసింహం గారికి ఇచ్చిన Regstd. GPA రద్దు చేయమని కోరుతూ లాయరు నోటీసు Dtd : 19.11.2025 న జారీ చేసియున్నారు. కావున, లోకులు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, ఈ క్రింది షెడ్యూలు స్థిరాస్థికి సదరు యర్ర వరహానరసింహం గారి నుండి ఎటువంటి లావాదేవీలు, క్రయ-విక్రయాలు, అగ్రిమెంట్లు, లీజులు, తనఖాలు వగైరాలు పొందరాదని, అట్లు పొందిన యెడల అవి మా క్లయింట్లను బంధింపజాలవని మరియు లోకులు నష్టపోవుదురని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ వివరము

విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం SRO అడవివరం గ్రామం, విజినిగిరిపాలెం ఏరియా సర్వే నెం. 109 నందు, విస్తీర్ణం : 1210 చ.గ. లేదా 1011.711 చ.మీ.లు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన భూమికి హద్దులు: **తూర్పు:** సర్వే నెం. 110 భూమి, **దక్షిణం:** సప్ప ప్రవీణ్ గారు కొనుగోలు చేసిన భూమి, **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** లండ అప్పలరాజు గారి భూమి.

G.T.V.MALLESWARA RAO, S.S. KRISHNA RAO
ADVOCATES
D.No.26-1-91/B, Near Durgalamma Temple, Poorna Market Road, Visakhapatnam-01

(c) eenadu

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విమ్స్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఇందిరానగర్ ఫీడర్ సమీప ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని జోన్-3 కార్యనిర్వాహక ఇంజినీర్ సింహాచలం నాయుడు తెలిపారు. దీనిపై ఇందిరానగర్, రాజీవ్‌నగర్, వెంకటేశ్వరకాలనీ, నేతాజీనగర్, ఆదర్శనగర్, సుందరనగర్, వివేకానందనగర్, ఎన్‌జీఓనగర్, రవీంద్రనగర్, పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఆయన పేర్కొన్నారు.

విశాఖ తూర్పు

కొనసాగుతున్న వార్షికోత్సవాలు

కచేరీ చేస్తున్న రమణబాలచంద్రన్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అకాడమీ వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం చెన్నైకి చెందిన రమణబాలచంద్రన్ కచేరీ సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీరామమూర్తి, పేరాల బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 15వ వార్డు పరిధి ఉమానగర్, పాండొంకేజీపాలెం కాలువల్లో పూడిక తొలగించక దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎన్. అప్పలరాజు, పాండొంకేజీపాలెం, ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. – కిషోర్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు పరిధి ముస్తఫాకాలనీ, వివేకానంద కాలనీల్లో రెండు వారాలుగా ఐదు వీధి దీపాలు వెలగడం లేదు. – అహ్మద్, ముస్తఫాకాలనీ, ✓: సిబ్బందిని పంపించి వెంటనే వీధి దీపాల స్థానంలో కొత్తవి అమరుస్తాం. – ఎం.రామకృష్ణ, ఏఈ దీపాల పర్యవేక్షకుడు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ సెక్టార్-6లో యూజీడీ లీకుల కారణంగా మురుగు నీరు రహదారిపైకి వచ్చి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – చింతపల్లి అనంతలక్ష్మి, గృహిణి, ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం. – అప్పలనాయుడు, ఏఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదో వార్డు పరిధి ఇందిరానగర్, రాజీవ్‌నగర్‌లలో దోమల బెడద వెంటాడుతోంది. – జగన్నాథం, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ✓: సంబంధిత కాలనీల్లో వెంటనే దోమల నివారణ చర్యలు చేపడతాం. – మంగరాజు, మలేరియా విభాగాధికారి

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పెదవాల్తేరులోని రామలక్ష్మీ అపార్టుమెంట్ సమీప రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై బుధవారం 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. సిబ్బందితో వాటిని తీయించి శుభ్రత పనులు చేపట్టడంతో ఆ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరు నేతాజీవీధిలో ఇటీవల భూగర్భ డ్రైనేజీ లీకుల కారణంగా రహదారిపై మురుగు నీరు చేరింది. ఈ సమస్యను స్థానికులు 'ఈనాడు-మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. బుధవారం సిబ్బందితో అవసరమైన మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తొమ్మిదో వార్డు పరిధి విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెంలలో భూగర్భ డ్రైనేజీ లీకుల వల్ల దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పలువురు 'ఈనాడు-మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో యూజీడీ విభాగం ఏఈ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

■ కెమెరా పరికరాల చోరీపై ఫిర్యాదు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కెమెరా పరికరాలు చోరీకి గురైనట్లు ఎంవీపీ పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. ఆ వివరాలిలా.. అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఇసాక్ బుధవారం వివాహ కార్యక్రమం కవరేజీ కోసం తన అనుచరుడితో కలిసి మద్దిలపాలెం కాకతీయ ఫంక్షన్ హాలుకు వచ్చారు. ఇందు కోసం సుమారు రూ.1.50 లక్షల విలువైన కెమెరా పరికరాలను తెచ్చి భవనంలోని ఓ గదిలో ఉంచారు. తర్వాత చూడగా అవి చోరీకి గురైనట్లు గుర్తించి ఇసాక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రసాద్ పేర్కొన్నారు.

■ నైపుణ్య శిక్షణ తరగతులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అలుమ్నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకురాలు అను మాట్లాడుతూ... ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. తద్వారా భవిష్యత్తు లక్ష్యసాధనపై గురి పెట్టాలన్నారు. వివిధ సంస్థ ప్రతినిధులు ఈశ్వరపు రవి, గోపిక, ప్రిన్సిపల్స్ కె.అరుణలక్ష్మి, సిస్టర్ షైజీ, మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

■ 'కార్మికులను బానిసలుగా మార్చొద్దు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్ మాట్లాడారు. కేంద్రం తీరును వ్యతిరేకిస్తూ త్వరలోనే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలికే విధానానికి కేంద్రం స్వస్తి పలకాలని కోరారు. ఆందోళనలో కార్మిక సంఘాల నాయకులు జగన్, మణి, వెంకట్రావు, కుమారమంగళం, చంద్రమౌళి, రాజు, మన్మథరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

బస్సుల సంఖ్య పెంచండి మహాప్రభో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

ఆర్టీసీకి ప్రయాణికులే దేవుళ్లు. అందుకే చెయ్యెత్తిన చోట బస్సులు నిలుపుతామని జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో ఆర్టీసీ ఉన్నతాధికారులు చెప్పినా. .అవన్నీ మాటలకే పరిమితమయ్యాయి. విశాఖ నగర పరిధిలో చాలీచాలని బస్సులు, స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణాలు, వైకాపా హయాంలో ఆదాయం రావడం లేదని కొన్ని మార్గాల్లో తిరిగే బస్సులను రద్దు చేయడం తదితర కారణాల వల్ల ప్రస్తుతం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్సులో బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపులు

సర్వీసులు రద్దు చేయడంతో..

ఎంవీపీకాలనీ-సింహాచలం మధ్య 540 నంబరు గల సర్వీసులు గతంలో ఆరు ఉండగా ప్రస్తుతం రెండే కొనసాగుతున్నాయి. ■ హెచ్‌బీకాలనీ నుంచి సీతమ్మధార, పాత పోస్టాఫీసుకు కొనసాగించిన 20ఎ సర్వీసును నిలుపుదల చేశారు. ■ ఆరిలోవ నుంచి రైల్వేస్టేషన్‌కు గతంలో 69డి బస్సులు ఆరు ఉండేవి. ప్రస్తుతం మూడింటిని నడిపిస్తున్నారు. ■ మద్దిలపాలెం నుంచి పాత గాజువాకకు నడిచే 400 నంబరు గల బస్సులు మద్దిలపాలెం డిపో నుంచి నాలుగు నడిచేవి. వాటిని గాజువాక డిపోనకు అప్పగించడంతో అవి గాజువాక ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. ■ మద్దిలపాలెం నుంచి ఎంవీపీకాలనీ, ఏయూ మీదుగా రైల్వేస్టేషన్‌కు నడిచే సర్వీసులు 9 ఉండేవి. వాటిని వాల్తేరు డిపోనకు తరలించగా.. తర్వాత నిలుపుదల చేశారు.

■ పినగాడి, చీమలాపల్లి, లక్ష్మీపురం ప్రాంతాలకు నడిచే 555 నంబరు గల సర్వీసులు సింహాచలం డిపోనకు తరలించేసి నిలుపుదల చేశారు. అలాగే 14, 60బి, 52ఆర్ సర్వీసులను కూడా రద్దు చేశారు. 55/వి/జి సర్వీసులను గొల్లల ఎండాడ వరకు పెంచినా గతంలో 30 నిమిషాలకు ఒక బస్సు ఉండేది. ప్రస్తుతం గంటన్నర దాటినా రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి కైలాసగిరి కొండపైకి తిరిగే 10కె సర్వీసుల సంఖ్య పెంచాలని పలువురు కోరుతున్నారు.

త్వరలో 100 ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయి..



ఆదాయం లేదని కొన్ని మార్గాల్లో బస్సులు నిలుపుదల చేశాం. ఉన్న వాటితోనే ప్రస్తుతం నెట్టుకొస్తున్నాం. నగర పరిధిలోని ఆరు డిపోల్లో సుమారు 560 బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇంకా 175 బస్సులు అవసరమని ప్రభుత్వానికి నివేదిక అందజేశాం. రానున్న నాలుగు నెలల్లో సుమారు 100 ఎలక్ట్రికల్ బస్సులు వచ్చే అవకాశం ఉంది.

– బి.అప్పలనాయుడు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్

■ ప్రతి రోజు మధురవాడ సమీప గణేష్‌నగర్ నుంచి మద్దిలపాలెం వెళ్లేందుకు మెట్రో బస్సుపాస్ కొనుగోలు చేశాను. తగినన్ని బస్సులు లేకపోవడం, ఉచిత బస్సు ప్రయాణాల వల్ల వారంలో కనీసం మూడు రోజులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది.

– ఎం.వి.వి.రమణ, మధురవాడ, గణేష్‌నగర్

■ నరవ నుంచి నిత్యం మధురవాడ సమీప ఇంజినీరింగ్ కళాశాలకు రాకపోకలు చేస్తుంటాను. తగినన్ని బస్సులు లేకపోవడం, సమయపాలన పాటించక ఇబ్బందులు పడుతున్నాం. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వీసులు పెంచాలి. – జి.హర్ష, నరవ

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్యస్వామికి బుధవారం పంచామృతాభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన హోమం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాల్లో సత్యసాయి సిటీ సేవా సమితి కన్వీనర్ బి.సాయికుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆరిలోవ మల్లేశ్వరస్వామి ఆలయంలో..

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ ముస్తాఫా కాలనీ మల్లేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్య స్వామికి బుధవారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు శేషగిరి బాబు తెలిపారు. ఆలయ ప్రధాన ధర్మకర్త కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. చినగదిలి నార్త్ శిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య స్వామికి కూడా అర్చకులు నగేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

సీతాకోక చిలుకల పార్కు కోసం సన్నాహాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు జీవ వైవిధ్య ఉద్యానవనంలో సీతాకోక చిలుకల పార్కు కోసం బుధవారం భూమిపూజ చేశారు. ఇందు కోసం ప్రత్యేకంగా కేటాయించిన స్థలంలో సీతాకోక చిలుకల సంరక్షణకు సుమారు 100 మొక్కలు నాటారు. త్వరలో మరిన్ని మొక్కలు నాటి పూర్తి స్థాయిలో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ రామమూర్తి తదితరులు పేర్కొన్నారు.

ఆరిలోవ అభివృద్ధికి కృషి

అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణబాబు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు పరిధి గాంధీనగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ నిర్మాతను తలచుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గడచిన 15 నెలల కాలంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత కొన్నేళ్లుగా స్థానికులు కోరుతున్న రైతు బజారును ప్రారంభించామని వివరించారు. ఈ సందర్భంగా కాకి గంగరాజు తదితర నాయకులు తెదేపాలో చేరగా.. వారిని పార్టీ కండువాలతో ఆహ్వానించారు. ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

29న రౌండ్ టేబుల్ సమావేశం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: కొవిడ్ తర్వాత ఓ సర్వే ప్రకారం మన రాష్ట్రంలో బాలల అక్రమ రవాణా, బడి మానేసిన బాలలు అధికమయ్యారని బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరవ ప్రకాశరావు తెలిపారు. ఈనెల 29వ తేదీన సంబంధిత అంశాలపై చర్చించేందుకు పౌరగ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి స్వచ్ఛంద సంస్థలు, బాలల సంక్షేమానికి కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ప్రతిభ చాటారు.. బహుమతులు పొందారు..

ఉపన్యసిస్తున్న ఆరిలోవ శ్రీవిజేత పాఠశాల విద్యార్థి

విజేతలకు బహుమతులు అందించి అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ (చరవాణి) ప్రభావం' అనే అంశంపై 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆరిలోవలోని శ్రీవిజేత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉపన్యాస పోటీలకు మంచి స్పందన లభించింది. ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కగా ప్రసంగించారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన వారిలో ఎం.డి.జరనాజ్ ప్రథమ, కె.యశస్విని ద్వితీయ, పి.నివేదిత తృతీయ స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్ వై.రేఖ, ఉపాధ్యాయులు విజేతలను అభినందించి బహుమతులు అందించారు.

రాజ్యాంగంతో దేశానికి విశిష్ట గుర్తింపు

అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ రాజశేఖర్ తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: పటిష్ఠమైన రాజ్యాంగంతో భారతదేశానికి ప్రపంచ వ్యాప్తంగా విశిష్ట గుర్తింపు లభించిందని ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.

ఏయూలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాజాం ఎమ్మెల్యే మురళీమోహన్

ఏయూ పరిపాలన భవనం వద్ద డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి రాజాం ఎమ్మెల్యే మురళీమోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు, ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య జి.గిరిజాశంకర్, ఆచార్య టి.షారోన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

★ ఏయూలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ న్యాయ కళాశాలలో నమూనా రాజ్యాంగ సభ జరిగింది. హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ ఆచార్య కె.సీతామాణిక్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

★ విద్యా విభాగంలో ఆచార్య టి.షారోన్‌రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య వై.సత్యనారాయణ అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

★ ఏయూలోని ఐఏఎస్ఈ కళాశాలలో ప్రిన్సిపల్ డా.నగరాజ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజ్యాంగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

★ ఆంధ్ర విశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వ పాలనా శాస్త్రాల విభాగంలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య పేటేటి ప్రేమానందం, ఆచార్య నాగార్జున వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువత రాజ్యాంగ సూత్రాలు పాటిస్తూ ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు.

చినవాల్తేరులో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: చినవాల్తేరు రెల్లివీధిలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆవిష్కరించారు. వార్డు తెదేపా నాయకుడు పీతల అమరేంద్ర, రెల్లి సంఘం ప్రతినిధి వెంకటేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విమ్స్ ఆసుపత్రిలో డైరెక్టర్ డాక్టర్ రాంబాబు సిబ్బందితో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. బీఎన్‌ఆర్‌నగర్‌లో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు కుందూరు కొండమ్మ సంఘ ప్రతినిధులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పెదగదిలి కూడలి అంబేడ్కర్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో; ఇందిరానగర్, విశాలాక్షినగర్, సంజీవ్‌నగర్‌లలో కాలనీ సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

కార్యక్రమంలో మాట్లాడుతున్న విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు

మద్దిలపాలెం, పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మద్దిలపాలెం డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ బి.సుజాత విద్యార్థులతో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ★ స్థానిక వైకాపా కార్యాలయంలోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ గొల్ల బాబురావు, ఆ పార్టీ నాయకులు కె.కె.రాజు, వరుదు కల్యాణి, వాసుపల్లి గణేష్‌కుమార్, తైనాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెట్విస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎం.రమ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ★ ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో ప్రిన్సిపల్ ఎన్.ఎస్.వి.కేశవరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ ఎంవీపీకాలనీ ఇగ్నో కార్యాలయంలో ఇగ్నో ప్రాంతీయ సంచాలకుడు డాక్టర్ జి.ధర్మారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించుకోవాలని సూచించారు. ఇగ్నో ఉప సంచాలకుడు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ★ లాసన్స్‌బేకాలనీ భాజపా కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాజపా సీనియర్ నాయకులు ప్రకాశ్‌రెడ్డి, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

పుస్తకావిష్కరణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేడ్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ రచించిన 'వన్ ఇండియా త్రూ డిజిటల్ ఇండియా' పుస్తకాన్ని బుధవారం దిల్లీలో భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆశించిన స్వేచ్ఛ, సమానత్వం వంటి విలువలను బలోపేతం చేసే పరివర్తన సాధనంగా డిజిటల్ ఇండియాను రచయిత చూపడాన్ని అభినందించారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ యాదవ్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులను చిత్రంలో చూడవచ్చు.

క్రమశిక్షణతో ఉన్నత భవితకు బాటలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు చక్కటి ప్రణాళికలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నతస్థానాలకు చేరుకోవాలని గాయత్రీ వుమెన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కమోడోర్ ప్రొఫెసర్ రాజ్‌కుమార్ గోస్వామి సూచించారు. రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాల ఈసీఈ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి.వినయ్, డీన్ ప్రొఫెసర్ పి.వి.మోహిని, విభాగాధిపతి ప్రొఫెసర్ పి.ఎ.నాగేశ్వరరావు మాట్లాడారు. సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్.ఎఫ్.ఐ) చేపట్టిన స్టూడెంట్స్ ఫెస్ట్ అందరినీ ఆకట్టుకుంది. ఇందులో భాగంగా ఏయూ ఓపెన్ థియేటర్‌లో బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను అలరించాయి. ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, ప్రిన్సిపల్స్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య సీతామాణిక్యం, ఎస్.ఎఫ్.ఐ.రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్‌మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.జె.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ ఫెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

సీఆర్‌పీలు సామాజిక తనిఖీలు చేపట్టాలి

విశాలాక్షినగర్ , న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా సంబంధిత అంశాలు ఎలా నిర్వహిస్తున్నారో సీఆర్‌పీలు సామాజిక తనిఖీలు చేపట్టి నివేదికలు పంపించాలని సమగ్ర శిక్షా ఏపీసీ జె.చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లకు నిర్వహించిన డివిజన్ లెవెల్ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు పాఠశాలల్లో ఏవిధంగా అమలు జరుగుతున్నాయో పరిశీలించాక ఆ వివరాలు దస్త్రాల్లో ఎలా నమోదు చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో చినగదిలి మండల విద్యాశాఖాధికారి సీహెచ్ రవీంద్రబాబు, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, శ్రీదేవి, రిసోర్సు పర్సన్లు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి భక్తుల పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి బుధవారం భక్తులు భారీగా తరలి వచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. టౌన్‌కొత్తరోడ్డు సమీప జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు. గురువారం భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని, ఇతర జిల్లాల్లోని వివిధ ఆలయాల నుంచి 120 మంది ఉద్యోగులు, అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి బాధ్యతలు అప్పగించామని ఈఓ తెలిపారు. గురువారం అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తులు తమ వాహనాలను మున్సిపల్ స్టేడియం, కురుపాం మార్కెట్, ఘోషాసుపత్రి వెనుక రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలని ఆమె సూచించారు.

ఆలయంలో అన్న సమారాధన

భక్తులకు వడ్డిస్తున్న ప్రతాప్‌రుద్ర, తదితరులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదో వార్డు పరిధి పాతడెయిరీఫారం కూడలిలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్‌రుద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు అయిదు వేల మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించినట్లు కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆరిలోవ పోలీసులు పర్యవేక్షించారు.

భక్తుల రద్దీకి తగ్గ వసతులు కల్పించాలి

శాసనసభ అంచనాల కమిటీ సూచన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వసతులు కల్పించాలని శాసనసభ అంచనాల కమిటీ దేవస్థానం అధికారులను ఆదేశించింది. కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు నేతృత్వంలో అప్పన్న స్వామిని దర్శించుకున్న కమిటీ బృందం దేవస్థానంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించింది. సమీక్ష అనంతరం ఛైర్మన్ జోగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. ఏటా 25 శాతం భక్తుల పెరుగుదలను అంచనా వేస్తూ వసతులు కల్పించాల్సి ఉందన్నారు. చందనోత్సవం రోజున జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. పంచగ్రామాల భూసమస్యపై మాట్లాడుతూ ఇప్పటికే పరిష్కారంపై ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం పూర్తయిందన్నారు. న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్న నేపథ్యంలో అది న్యాయ పరిధిలోని అంశమన్నారు. కొండ దిగువన శ్రీనివాసనగర్‌లో నిర్మాణం పూర్తయిన కల్యాణ మండపాలను ప్రారంభించకపోవడంతో అధికారులను వివరణ కోరుతామన్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కమిటీకి ఈవో ఎన్.సుజాత, అర్చకులు ఘన స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో సుజాత స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు. కమిటీ సభ్యులు నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరావు, ఏలూరు సాంబశివరావు, డాక్టర్ పీవీవీ సూర్యనారాయణరాజు ఆలయానికి విచ్చేశారు. భీమిలి ఆర్డీవో సంగీత్‌మాధుర్, చినగదిలి మండల తహసీల్దార్ పాల్ కిరణ్, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.

సమీక్షలో అంచనాల కమిటీకి వివరాలు తెలియజేస్తున్న దేవస్థానం అధికారులు

(c) eenadu

స్థానికులతో మాట్లాడుతున్న సీఐ దివాకర్

ద్విచక్ర వాహనాలు స్వాధీనం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మహారాణిపేట పోలీస్‌స్టేషన్ పరిధి దండుబజార్‌లో బుధవారం కార్డెన్ అండ్ సెర్చ్ పేరిట బుధవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు ఆరా తీశారు. అనుమానితులను ప్రశ్నించారు. సరైన ధ్రువపత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాలనీల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఆకట్టుకున్న 'కథా కచేరి'

సీతంపేట, న్యూస్‌టుడే : సహృదయ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ప్రిజమ్ కళాశాల ఆవరణలో బుధవారం సాయంత్రం స్వీయ కథా పఠనం పేరిట నిర్వహించిన 'కథా కచేరి' ఆకట్టుకుంది. సభాధ్యక్షులు డాక్టర్ కేజీ.వేణు కథల పుట్టుకను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీవీ.సూర్యారావు మంచి కథకుని లక్షణాలు, మంచి కథ గమనంపై వివరించారు. కార్యక్రమంలో చిన సూర్యనారాయణ, కేవీఎస్.మూర్తి, సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కథ చెబుతున్న రాంబాబు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, గురుద్వారా ?: టీపీటీకాలనీ ఎన్‌ఎంసీహెచ్ పాఠశాల సమీపంలో ఆకతాయిల బెడద ఎక్కువైంది. -నారాయణరావు, స్థానికుడు ✓: సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయిస్తాం. -డీవీ.రమణ, ద్వారకా పోలీస్‌స్టేషన్ సీఐ.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: డాబాగార్డెన్స్ పన్నుల శాఖ కార్యాలయం ఎదుట ఉన్న చెత్తకుండీలో వ్యర్థాలను తరలించడం లేదు. తీవ్ర దుర్వాసన వస్తుంది. -రమాప్రభ, స్థానిక మహిళ ✓: సిబ్బందిని పంపి, వ్యర్థాలు తరలించేలా చూస్తాం. -ఎం.కామేశ్వరరెడ్డి, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, మాధవధార: ?: జీవీఎంసీ 51వ వార్డు కళింగనగర్ ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. -రాజు, స్థానికుడు. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. -సంతోష్, వీధి దీపాల కార్యదర్శి.

న్యూస్‌టుడే, మురళీనగర్: ?: సెక్టార్-9 బ్యాంకుల వీధిలో స్టేట్‌బ్యాంక్ ఎదురుగా ఉన్న స్తంభంపై వీధి దీపం వెలగడం లేదు. -రామకిషోర్. ✓: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. -అర్చన, వీధి దీపాల ఏఈ.

స్పందనకు వందనం

గోతుల్ని పూడ్చారు...

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డు జగదాంబకూడలి సమీప యల్లమ్మతోటలో భూగర్భ మంచినీటి పైపులైన్ కోసం తవ్విన గోతుల్ని సరిగా పూడ్చకపోవడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు' ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి గోతుల్ని పూడ్చారు.

రాత్రి వెలగవు.. పగలు ఆరవు..

ఏ రోజుకారోజు పరిష్కరించేలా

మాధవధార, న్యూస్‌టుడే: నగరంలో వీధి దీపాల నిర్వహణ గత కొన్ని రోజులగా అస్తవ్యస్తంగా తయారైంది. మరమ్మతులకు గురైన వీధి దీపాలను పునరుద్ధరించేందుకు అధికారులు, సంబంధిత గుత్తేదార్లు సకాలంలో స్పందించకపోవడంతో నెలలు తరబడి మరమ్మతులకు నోచుకోవడం లేదు. దీపాలు రాత్రులు వెలుగుతూ పగటి పూట ఆగిపోవాల్సి ఉండగా చాలా ప్రాంతాల్లో నిరంతరం వెలగడంతో విద్యుత్తు వృథా అవుతోంది. వీటిపై పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

★ ఉత్తరం నియోజకవర్గంలో: ప్రతి వార్డులో ప్రధాన రహదారులు, పలు కాలనీల్లో దాదాపుగా 20 నుంచి 50 వరకు వీధి దీపాలు వెలగడం లేదని ఆన్‌లైన్, సచివాలయం ద్వారా ఫిర్యాదులు ఉన్నాయి. కొన్ని చోట్ల నిరంతరం వెలుగుతూనే ఉంటున్నాయి. మరమ్మతులు చేయాల్సిన చోట సంబంధిత గుత్తేదార్లు నిర్వహణ సక్రమంగా ఉండటం లేదు. కొండవాలుతో పాటు, నిర్మానుష ప్రాంతాల్లో ఎక్కువగా తరచూ ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. రాత్రి సమయాల్లో రాకపోకలు సాగిస్తున్న ప్రజలపై వీధి కుక్కలు దాడి చేయడం, పలువురు ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేయడం వంటివి చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించాలంటే భయాందోళన చెందుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంజాబు హోటల్ కూడలి నుంచి రాజీవ్‌నగర్ వెళ్లే రహదారిలో అంధకారం

గాంధీనగర్-2లో రెండు నెలలుగా నిరంతరం వెలుగుతున్న దీపం

నియోజకవర్గంలోని కొండవాలుతో పాటు పలు కాలనీల్లో వీధిదీపాలు హెచ్‌టీ తీగలను దగ్గరగా ఉన్నాయి. ఇటువంటి చోట్ల ఈపీడీసీఎల్, జీవీఎంసీ విభాగాల అధికారులు సమన్వయంతో పూర్తి స్థాయిలో విద్యుత్తును నిలిపివేసి, దీపాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది. అయితే ఇక్కడే సమస్య ఏర్పడుతోంది. ప్రతి రోజు వీధి దీపాలకు సంబంధించి అన్ని వార్డులు కలిపి 10కి పైగా ఫిర్యాదులు వస్తున్నాయి. వారానికి ఒక్కరోజు మాత్రమే రెండు విభాగాల అధికారులు కలిసి విద్యుత్తు సరఫరాను నిలిపివేసి, పనులు చేస్తున్నారు. దీనివల్ల కేవలం కొన్ని ఫిర్యాదులను మాత్రమే పరిష్కరించగలుగుతున్నారు. ఏరోజుకారోజు పరిష్కరించేలా రెండు విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏకాగ్రత చదువుతో ఉత్తమ ఫలితాలు

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : నేటి విద్యార్థులు చరవాణికి దూరంగా ఉంటూ, ఏకాగ్రతతో చదివితే విద్యలో రాణిస్తారని రైల్వేన్యూకాలనీ విశ్వతేజ పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు అన్నారు. బుధవారం పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, చరవాణి సద్వినియోగంపై ఉపన్యసించారు.

ప్రతిభ చూపిన జి.కావ్య(8వ తరగతి), ఎన్.ఎన్.వి.నిహారిక (7వ తరగతి), ఎం.వాసంతి (9వ తరగతి)కి పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, ప్రిన్సిపల్ ఐ.సునీత చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో డైరెక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపల్ సునీత

ఆర్థికసాయం అందజేత

మాధవధార, న్యూస్‌టుడే : జీవీఎంసీ 51వ వార్డులో జనసేన అధ్యక్షుడు గుడివాడ అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న పేద కుటుంబానికి చెందిన పదో తరగతి విద్యార్థిని బాలవర్ధినికి రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. నాయకులు వెంకటేశ్వర్లు, దివాకర్, భార్గవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి భక్తుల పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి బుధవారం భక్తులు భారీగా తరలివచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. టౌన్‌కొత్త రోడ్డు సమీప జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు. గురువారం భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని, ఇతర జిల్లాల్లోని వివిధ ఆలయాల నుంచి 120 మంది ఉద్యోగులు, అధికారులను డిప్యుటేషన్‌పై తీసుకొచ్చి బాధ్యతలు అప్పగించామని ఈఓ తెలిపారు. గురువారం అమ్మవారి దర్శనాలకు వచ్చే భక్తులు తమ వాహనాలను మున్సిపల్ స్టేడియం, కురపాం మార్కెట్, ఘోషాసుపత్రి వెనుక రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలని ఆమె సూచించారు.

బుధవారం అర్ధరాత్రి అమ్మవారికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు, చిత్రంలో ఈవో

జిల్లా పరిషత్ కార్యాలయంలో...

కేజీహెచ్ ఆవరణలో...

ఆంధ్ర వైద్య కళాశాలలో...

రవాణా కార్యాలయంలో...

'రాజ్యాంగ' స్ఫూర్తి... దేశ భవితకు దీప్తి

ప్రజాస్వామ్యం పరిరక్షణకు ప్రతిజ్ఞ

వన్‌టౌన్, సీతంపేట, జ్ఞానాపురం, జగదాంబకూడలి, కంచరపాలెం, అల్లిపురం, గురుద్వారా, మాధవధార, రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ ఉత్తరం, దక్షిణ నియోజకవర్గాల పరిధిలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది పాల్గొని.. రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. ఉత్తమ సేవలు అందించిన ప్రముఖుల్ని సత్కరించారు.

డాబాగార్డెన్స్ అంబేడ్కర్ విగ్రహం వద్ద...

కాన్వెంట్ కూడలి అంబేడ్కర్ విగ్రహం వద్ద...

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో...

పోలీస్ బ్యారెక్స్ మైదానంలో..

విశాఖ పౌరగ్రంథాలయంలో...

టీపీటీకాలనీ ఎన్‌ఎంసీహెచ్ పాఠశాలలో...

సంక్షిప్త సమాచారం

● **విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు**

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపి, బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. రాజ్యాంగంపై విద్యార్థులంతా అవగాహన పెంపొందించుకోవాలని, అందులో అంశాలను సమాజంలో పౌరులకు వివరించాలని సూచించారు. డీఈఓ ప్రేమకుమార్, ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

● **కరాటే పోటీల్లో సత్తా**

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ కరాటే పోటీల్లో నగర క్రీడాకారుడు గంటా కార్తీక్ స్వర్ణం సాధించాడు. పోటీలు మంగళవారం రాజమహేంద్రవరంలో ముగిశాయి. బుధవారం నగరంలోని డ్రాగన్ ఫోర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో కోచ్‌లు సతీష్‌కుమార్, అగస్త్య కార్తీక్‌ను సన్మానించారు. రూ.5వేలను సినీనటుడు సుమన్ చేతుల మీదుగా కార్తీక్‌కు అందించారు.

● **జనవరి 4న వన భోజనాలు**

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జనవరి నాలుగో తేదీన గీత సూపర్‌బజార్ వన భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్తరాంధ్ర యాత సంక్షేమ అభివృద్ధి సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నరసింహనగర్‌లో సంఘం సమావేశం నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. సంఘం సభ్యులు రాజు, కన్నారావు, శ్రీను, భానుప్రకాష్, సూరిబాబు పాల్గొన్నారు.

కేంద్రాల పురోగతికి సహకారం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో బాల్యం విద్యా కేంద్రాల పురోగతికి దాతలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బాల్యం కేంద్రం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బూట్లు, సాక్సులు, బెల్టులు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, చైతన్య స్రవంతి సంస్థ వ్యవస్థాపకులు షిరీన్ రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పిల్లలకు అవసరమైన బ్యాగులను సొంత నిధులతో సమకూర్చనున్నామని పేర్కొన్నారు. బాల్యం పీడీ శంకరరావు, సమన్వయకర్త మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యం విద్యార్థులతో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

నైపుణ్య శిక్షణ తరగతులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకులు అను మాట్లాడుతూ... ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. తద్వారా భవిష్యత్తు లక్ష్యసాధనపై గురి పెట్టాలన్నారు. వివిధ సంస్థ ప్రతినిధులు ఈశ్వరయ్య రవి, గోపిక, ప్రిన్సిపల్ కె.అరుణలక్ష్మి, సిస్టర్ ప్రైజి, మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు

ఉత్సవాల నిర్వహణపై దిశానిర్దేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మార్గశిర మాసం సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. బుధవారం ఆలయంలో ఉత్సవ కమిటీ ప్రతినిధుల పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ అమ్మవారికి పూజలు నిర్వహించి, ఉత్సవాల నిర్వహణపై అధికారులు, కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈఓ శోభారాణి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను సత్కరించారు. అనంతరం జీవీఎంసీ 32, 29వ వార్డుల్లో పర్యటించారు.

అమ్మవారికి హారతి ఇస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఘనంగా షష్ఠి వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

టూటౌన్ స్టేషన్ సమీప ఆలయంలో..

విశాఖ ఉత్తరం, దక్షిణ నియోజకవర్గాల పరిధిలోని పలు ఆలయాల్లో బుధవారం సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు. శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

-న్యూస్‌టుడే, జగదాంబకూడలి, అల్లిపురం, మురళీనగర్, కంచరపాలెం, మాధవధార, అక్కయ్యపాలెం, గురుద్వారా

అక్కయ్యపాలెంలో..

మురళీనగర్‌లో

సీతంపేటలో..

27వ వార్డు దొండపర్తిలో..

★ జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో బుధవారం రాత్రి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప భక్తి బృందం ఆధ్వర్యంలో, గురుస్వామి టి.నర్సింగరావు పర్యవేక్షణలో సుబ్రహ్మణ్య స్వామి పల్లకీసేవ నిర్వహించారు.

48వ వార్డు ఇందిరానగర్-1లో..

32వ వార్డులో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మాధవధారలో..

వాకర్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం

మురళీనగర్, న్యూస్‌టుడే : మహిళా వాకర్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం బుధవారం సాయంత్రం ఈస్ట్‌పాయింట్ పుడ్‌కోర్టు ఆడిటోరియంలో నిర్వహించారు. అధ్యక్షురాలు కె.మాధవి ఆధ్వర్యంలో కార్యదర్శి పి.కమల ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు చేపట్టిన వివిధ కార్యక్రమాల వివరాలను తెలిపారు. అనంతరం 2026 సంవత్సరానికి అధ్యక్షురాలిగా డి.శిరీషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఎం.శేషమణి, సభ్యులు వరలక్ష్మి, సుగుణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు

'కార్మికులను బానిసలుగా మార్చొద్దు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన నిరసన ప్రదర్శనలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్ మాట్లాడారు. కేంద్రం తీరును వ్యతిరేకిస్తూ త్వరలోనే దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలికే విధానానికి కేంద్రం స్వస్తి పలకాలని కోరారు. ఆందోళనలో కార్మిక సంఘాల నాయకులు జగన్, మణి, వెంకట్రావు, కుమారమంగళం, చంద్రమౌళి, రాజు, మన్మథరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : కార్మికుల హక్కులకు ఇబ్బంది కలిగించే కార్మిక కోడ్‌లను వెంటనే నిలిపేయాలని పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖపట్నం పోర్టు అథారిటీ ఏటీబీ వద్ద చేపట్టిన నిరసనలో వారు మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనాలు చేకూర్చేలా కేంద్రం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్రం తీరుకు నిరసనగా ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. కార్మిక నాయకులు మసేన్, మంగయ్యానాయుడు, చందు, గురుప్రసాద్, పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న పోర్టు కార్మిక సంఘాల నాయకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కార్మిక కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ బుధవారం నగరంలోని బీమా కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఉద్యోగుల సంఘం విశాఖ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ తెరల ఏర్పాటు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేర్ డివిజన్‌లో ప్రయాణికులకు రైళ్ల సమాచారం అందించడంతో పాటు, వాణిజ్య ప్రకటనల ప్రసారాలకు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరలను వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా ప్రారంభించారు. బుధవారం స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్ఎం మాట్లాడారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.పవన్‌కుమార్, డీసీఎం పూజా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

అర్హులైన వారికి ఇళ్లు మంజూరు

గురుద్వారా, న్యూస్‌టుడే : అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, క్షేత్రస్థాయిలో అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. బుధవారం జోన్-3 కార్యాలయంలో 14, 24, 25, 26 వార్డులకు చెందిన ఇళ్ల లబ్ధిదారులు, బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని.. పలు అంశాలపై సూచనలు చేశారు. కార్పొరేటర్ సారిపల్లి గోవింద్, ఏపీడీ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

పలు రైళ్లు రద్దు, రీషెడ్యూల్

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే : విజయవాడ డివిజన్ పరిధి గోదావరి, రాజమహేంద్రవరం, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

★ రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం (జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు), 67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం (29వ తేదీ), 17239/12240 గుంటూరు- విశాఖపట్నం (28వ తేదీ నుంచి 31 వరకు), 12805/12806 లింగంపల్లి- విశాఖపట్నం (28వ తేదీ నుంచి 30 వరకు), 17480/17479 తిరుపతి- పూరీ (27, 28 తేదీల్లో), 22708/22707 విశాఖపట్నం-తిరుపతి (28, 29 తేదీల్లో), 17219/17220 మచిలీపట్నం- విశాఖపట్నం (28వ తేదీ నుంచి 30వరకు), 22875/22876 గుంటూరు-విశాఖపట్నం (31వ తేదీ).

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విజయవాడ- విశాఖ సెక్షన్‌లో పలు చోట్ల చేపడుతున్న పనుల దృష్ట్యా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. జనవరి 30న సాయంత్రం 5.45 గంటలకు బయలుదేరాల్సిన టాటానగర్-ఎస్ఎంవీటీ బెంగళూరు (12889) ఎక్స్‌ప్రెస్ రాత్రి 9.15 గంటలకు బయలుదేరేలా మార్పు చేసినట్టు తెలిపారు.

● **కార్యకర్త కుటుంబానికి లోకేశ్ భరోసా**

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందిన 55వ వార్డు తెదేపా కార్యకర్త ఉప్పాడ శ్రీనివాసరావు కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో మృతుడి భార్య, కుమార్తె, ఇతర కుటుంబీకులు మంగళవారం అమరావతిలో మంత్రిని కలిశారు.

● **మద్యం సీసాలు స్వాధీనం**

మాధవధార, న్యూస్‌టుడే : ఎన్ఏడీకూడలి సమీప సాకేతపురంలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న షేక్ కరీం(59)ను బుధవారం ఎయిర్‌పోర్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

14న మిరియాల వెంకట్రావు జయంతి

అల్లిపురం, న్యూస్‌టుడే : కాపుల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మిరియాల వెంకట్రావు 86వ జయంతిని డిసెంబరు 14న నిర్వహిస్తామని జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ తెలిపారు. బుధవారం డాబాగార్డెన్స్ దరి వీజేఎఫ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. ఉషాకిరణ్ మాట్లాడుతూ... ఆరోజు ఉదయం 10 గంటలకు సిరిపురం వీఎంఆర్‌డీఏ బాలల ప్రాంగణంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. సభ్యులు శ్రీనుబాబు, మోహన్‌కుమార్, శ్రీనివాస్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

రక్తదాన శిబిరం ఏర్పాటు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులో అయ్యప్ప స్వాములు రక్తదానం చేశారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్.శివప్రసాద్ గురుస్వామి సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో 125 మంది అయ్యప్ప స్వాములు రక్తదానం చేశారు. సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా రక్తదానం చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. రోటరీ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు సహాయ సహకారాలు అందించారు.

రక్తదానం చేస్తున్న స్వాములు

(c) eenadu

గాజువాక
● గాజువాక ● విశాఖ పశ్చిమం

మోడల్ లైటింగ్ ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం చెరువు వద్ద బుధవారం సాయంత్రం మోడల్ లైటింగ్‌ను వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ప్రారంభించారు. చెరువు చుట్టూ ఇటీవల వాకర్స్ జోన్, పార్క్ ఏర్పాటు చేశారు. మోడల్ లైటింగ్ ఏర్పాటుతో పరిసర ప్రాంతమంతా ఆహ్లాదకరంగా ఉంది. కార్యక్రమంలో నాయకులు గుడివాడ లతీశ్, సంగ్రాన నూకరాజు, చిట్టిబాబు, శాలిని, శ్రీనివాసరావు, వెంకటరమణ, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

చెరువు వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు

తహసీల్దార్‌తో మాట్లాడాలనుకుంటున్నారా...?

నేడు డయల్ యువర్ తహసీల్దార్

తేదీ: 27-11-2025 (గురువారం)

సమయం: ఉదయం 10 నుంచి 11 వరకు

ఫోన్ చేయాల్సిన నంబర్: 98494 65088

ఈనాడు మీతోడు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ మండల పరిధిలో రెవెన్యూ శాఖ పరంగా మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు, ఇళ్ల పట్టాదారులకు కన్వేయన్స్ డీడ్ ఇబ్బందులు, కుల, ఆదాయ, నివాస, ఇతర ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం... పరిష్కారం కాని సమస్యలను తహసీల్దార్ పి.ఆమల దృష్టికి తెచ్చేందుకు 'ఈనాడు' కృషిచేస్తోంది. ఈ కింది ఫోన్ నెంబరుకు తెలియజేస్తే ఆమె సమాధానమిస్తారు. ఎలాంటి వ్యక్తిగత సమస్యలకు తావులేదు.

పాలకా.. 'అగనంపూడి'ని మర్చిపోయారా?

ప్రత్యేక మండలం ఏర్పాటుపై శ్రద్ధచూపని వైనం

అగనంపూడి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు, మండలాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల విభజనకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా విశాఖ నుంచి ఎలాంటి ప్రతిపాదన వెళ్లడం లేదు. అగనంపూడి ప్రాంతాన్ని ప్రత్యేక రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉన్నా పట్టించుకోలేదు. మంగళవారం జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష సమావేశంలో చేసిన ప్రతిపాదనల్లో అగనంపూడికి చోటు దక్కలేదు. దీంతో స్థానిక ప్రజల చిరకాల కోరిక కలగా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడింది.

విస్తరించిన అగనంపూడి

★ రెండు దశాబ్దాల క్రితం మేజర్ పంచాయతీగా ఉన్న అగనంపూడి ప్రాంతం ప్రస్తుతం జీవీఎంసీలో కీలక భాగమైంది. పెరుగుతున్న జనావాసాలతో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తోంది. రెండు వార్డుల్లో విస్తరించిన కాలనీల్లో సుమారు 30వేలకు పైగా జనాభా నివసిస్తోంది. పక్కనున్న దువ్వాడతో సహా ప్రస్తుతం గాజువాక మండల పరిధిలో కొనసాగుతోంది. సమీపంలోని సబ్బవరం మండల పరిధి వెదుళ్లనరవ, నంగినారపాడు, పరవాడ మండలంలోని లంకెలపాలెం, పెదముషిడివాడ, ఏడుమెట్ల మర్రిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, మంత్రిపాలెం, కన్నూరులను కలుపుకొని ప్రత్యేక రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలని పదేళ్లుగా ప్రతిపాదన ఉంది. దీనిపై స్థానిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించారు.

దూరంగా రెవెన్యూ సేవలు: అగనంపూడి, దువ్వాడ పరిసర ప్రాంత ప్రజలు రెవెన్యూ సేవల కోసం సుమారు 12 కిలోమీటర్ల దూరంలోని గాజువాక కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో వ్యయప్రయాసలు తప్పడం లేదు. కార్యాలయం దూరంగా ఉన్నందున ఇక్కడి ప్రభుత్వ భూములపై అధికారుల పర్యవేక్షణ కొరవడుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

★ సబ్బవరం మండలంలోని వెదుళ్లనరవ, నంగినారపాడు, పరవాడ మండలంలోని లంకెలపాలెం, పెదముషిడివాడ, ఏడుమెట్ల మర్రిపాలెం, మంత్రిపాలెం గ్రామాల ప్రజలు ఇదే తరహా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఇదే మంచి తరుణం..: ప్రభుత్వం రాష్ట్రంలో జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఉప సంఘాన్ని నియమించింది. ఇదే సమయంలో అగనంపూడి మండల సమస్యను ఉప సంఘం దృష్టికి తీసుకెళితే సులువుగా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. జిల్లా ప్రజాప్రతినిధులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చొరవ చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

సుపరిపాలనకు అవకాశం: ఇప్పటికే అగనంపూడిలో జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ప్రత్యేక మండలంగా ప్రకటిస్తే పూర్తి స్థాయి సుపరిపాలనకు అవకాశం కలుగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

పెదగంట్యాడలో..

కణితి అంబేడ్కర్‌కాలనీలో విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న కణితి హైస్కూలు ఉపాధ్యాయులు

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన ఉక్కు టీం ఎస్.టి.భాను, అసోసియేషన్ ప్రతినిధులు

రాజ్యాంగ స్ఫూర్తితో అడుగులు

సెయింట్ ఆన్స్ కాలేజీ విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా నోడల్ అధికారిణి భాగ్యలక్ష్మి

షిప్‌యార్డులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న డైరెక్టర్ కమోడోర్ రాకేష్‌ప్రసాద్

గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, గోపాలపట్నం, సింధియా: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెదగంట్యాడ కూడలిలో ఎస్సీసెల్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మార్ధ పూడి పరదేశి పూలమాల వేశారు.

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరం అరబిందో ఐడియల్ హైస్కూల్‌లో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బుధవారం విద్యార్థులతో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎమ్మెల్యే పవన్ ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, వైస్ ప్రిన్సిపల్ జంగం ప్రసాద్, పాఠశాల సమన్వయకర్త టి. మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3): శ్రిష్టి వరల్డ్ స్కూలులో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బోధన, బోధనేతర సిబ్బంది రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతామంటూ ప్రతిజ్ఞ చేశారు.

అగనంపూడి: అగనంపూడి దర్శనపు కూడలిలో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు పెత్సా రామారావు ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాంతీయ అభివృద్ధి కమిటీ సభ్యులు కె.తాతారావు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక నాయకులు ముత్యాల అప్పారావు, ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంబేడ్కర్ వేషధారణలో విద్యార్థిని

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: కణితిరోడ్డు వంటిల్లు కూడలి నుంచి పాతగాజువాక 100 అడుగుల రోడ్డులో అనధికార దుకాణాల వల్ల సాయంత్రమైతే ట్రాఫిక్ రద్దీ ఉంటోంది. –కామేశ్వరరావు, సత్య ప్రకాశ్, కణితిరోడ్డు, **సమాధానం:** సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. – శేషాద్రి, జెడ్సీ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 52వ వార్డు న్యూ కరాసలో కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. – లక్ష్మీనారాయణ, న్యూకరాస ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 92వ వార్డు మేహాద్రిగెడ్డకాలనీలో భూగర్భ విద్యుత్తు పైపులైను కోసం తీసిన గోతులను పూడ్చలేదు. – గోవిందస్వామి, మేహాద్రిగెడ్డకాలనీ, ✔: సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేస్తాం. – ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

పైపులైనుకు మరమ్మతులు

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ ప్రధాన మార్గంలో ధ్వంసమైన తాగునీటి పైపులైను పనులకు కదలిక వచ్చింది. 'ఈనాడు'లో ఈనెల 23న 'పైపులైను ధ్వంసం.. దారంతా అధ్వానం' శీర్షికన వార్త వచ్చిన సంగతి తెలిసిందే. స్పందించిన జీవీఎంసీ సిబ్బంది కాలం చెల్లిన పైపులైను సరిచేశారు. ప్రస్తుతం లీకేజీ టెస్టింగ్ చేపట్టడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ : 12ఏ రైల్వేకాలనీ, నరసింహం: జిగిరీస్, మౌర్య : ప్రేమంటే

ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: సిసు: రోడ్డు టు రివేంజ్, స్క్రీన్-2: 12ఏ రైల్వే కాలనీ, స్క్రీన్-3: రాజు వెడ్స్ రాంబాయి, స్క్రీన్-4: ప్రేమంటే

ప్రగడ కోటయ్య జీవితం ఆదర్శం

చేనేత పితామహుడు కోటయ్యకు నివాళులర్పిస్తున్న వీవర్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు తదితరులు

గాజువాక: చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య జీవితాన్ని అంకితం చేశారని రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు కొనియాడారు. మంగళవారం చేనేత రంగ పితామహుడు కోటయ్య సంస్మరణ కార్యక్రమం శ్రీరామ్‌నగర్‌లో నిర్వహించారు. విశ్రాంత ఎస్ఐ వానపల్లి జగ్గారావు, సభ్యులు డాక్టర్ దూబరాజు, మాడెం అప్పలరాజు, మధుసూదన్, సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉపన్యాసాలతో మెప్పించారు..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సాయి విద్యానికేతన్ పాఠశాల ప్రతినిధులు

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డ్రైవర్స్‌కాలనీ (గాజువాక), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాతగాజువాక డ్రైవర్స్‌కాలనీలోని సాయి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వర్షిణి, శ్రీనివాసరావు, ప్రసన్నలక్ష్మిలకు పాఠశాల డైరెక్టర్ రవికుమార్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

బాలవికాస్ భారతదేశం ఉన్నత పాఠశాలలో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాంధీనగర్‌లోని బాలవికాస్ భారతదేశం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన కమల, వైష్ణవి, సుజాతలకు పాఠశాల ప్రిన్సిపల్ అప్పలనాయుడు, ఇన్‌ఛార్జి పద్మావతి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బాలవికాస్ భారతదేశం పాఠశాల ప్రతినిధులు

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పొంచి ఉన్న ప్రమాదం

దర్పణం

బీసీరోడ్డు (పెదగంట్యాడ), న్యూస్‌టుడే : బీసీ రోడ్డు కాకతీయకూడలి పెట్రోల్‌బంకు వద్ద విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎక్కడెక్కడి నుంచో వ్యర్థాలు తెచ్చి ట్రాన్స్‌ఫార్మర్ ముందు గుమ్మరిస్తున్నారు. ఎండిన ఆకులు, చెట్ల కొమ్మలను అక్కడే నిర్లక్ష్యంగా పడేశారు. ఏ మాత్రం నిప్పురవ్వలు ఎగిసిపడ్డా ప్రమాదం చోటు చేసుకుంటుంది. రక్షణ కంచె కూడా ధ్వంసమైంది. తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దారి చెంత.. ఒకటే చింత..!

ఫోకస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: రాజీవ్ మార్గ్ మార్కెట్టు సత్తెమ్మగుడి సమీపంలో దారిపక్కన గుంతలు ప్రమాదకరంగా తయారయ్యాయి. వాటర్ పంపింగ్ వాల్వులు, పైపు గొట్టాలు పాదచారులు, వాహనచోదలకు పరీక్ష పెడుతున్నాయి. రాత్రివేళ రహదారి బాగుందని అటువెళ్లే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. వాల్వు గుంతలు, పైపు గొట్టాలను తన్నుకుని అనేకమంది పడిపోతున్నారు. ఇకనైనా ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

సిమెంట్ పలకలు సరిచేయరూ..

క్లిక్ క్లిక్

ఎన్ఏడీకూడలి గౌరీనగర్ రోడ్డులో..

గోపాలపట్నం, ఎన్ఏడీ కూడలి, న్యూస్‌టుడే : గోపాలపట్నం శ్మశానవాటిక కూడలి నుంచి సదరం అప్పలనాయుడు మార్గంలో, ఎన్ఏడీకూడలి దరి గౌరీనగర్‌కి వెళ్లే మార్గంలో బీఆర్టీఎస్ మురుగు కాలువపై సిమెంటు పలకలు ధ్వంసమయ్యాయి. మరికొన్ని చోట్ల పలకలు శిథిలమై ఇనుప ఊచలు బయటకి కనిపిస్తున్నాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం తప్పదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సదరం అప్పలనాయుడు మార్గంలో పగిలిన సిమెంట్ పలకలు

గృహ లబ్ధిదారులకు లోన్‌మేళా

సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు సంస్థల ప్రతినిధి

గాజువాక, న్యూస్‌టుడే : టిడ్కో గృహ లబ్ధిదారులకు ఇళ్ల రుణాలు ఇవ్వడానికి జాతీయ బ్యాంకులు నిరాకరించినందున ప్రైవేటు బ్యాంకులు రుణాలకు ముందుకు వచ్చాయని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జోనల్ కార్యాలయంలో బుధవారం టిడ్కో లబ్ధిదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జోన్-6 యూసీడీ ఏపీడీలు గంగాధర్, దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ.. గతంలో జాతీయ బ్యాంకులు సిబిల్ స్కోర్, వయసు మారిందని, ఇతర కారణాలు చూపి అనేకమందికి లోన్లు ఇవ్వలేదని, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు లబ్ధిదారులకు అండగా నిలవడానికి లోన్‌మేళాతో ముందుకు వచ్చాయన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాస్తు హోంలోన్ బ్యాంకు, ఐఐఎఫ్ఎల్, ఈజీ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు ప్రతాప్, రాధాకృష్ణ, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి భక్తుల పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి బుధవారం భక్తులు భారీగా తరలివచ్చి, ప్రత్యేక పూజలు చేశారు. టౌన్‌కొత్తరోడ్డు సమీప జగన్నాథస్వామి ఆలయం వద్ద అన్నదానం చేశారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విజేతలతో ఏసీపీ శ్రీనివాసరావు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదం చేస్తాయని సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు అన్నారు. ఉక్కునగరం డిపాల్ పాఠశాలలో బుధవారం జరిగిన క్రీడా దినోత్సవం(ఎనర్జియా)లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అద్భుత ప్రదర్శన ఇచ్చిన క్రీడాకారులకు ఆయన వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ ట్రోఫీలను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనీస్ మ్యాథ్యూ ఓవరాల్ ఛాంపియన్ విజేతలకు, రన్నర్స్‌కు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో ఫాదర్ సాజి, ఫాదర్ ప్రవీస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సుల తనిఖీ

ఎన్ఏడీకూడలి(బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 90వ వార్డు సుసర్లకాలనీలో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రోఖిమున్నీసా ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన బస్సుల సామర్థ్యాలను పరిశీలించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల బస్సు పరిశీలిస్తున్న వెహికల్ ఇన్‌స్పెక్టర్ మున్నీసా

ఎక్కడా చోటు లేనట్లు...

న్యూస్‌టుడే, సింధియా: పారిశ్రామిక ప్రాంతంలో చెత్త తరలింపు వాహనాలకు పార్కింగ్‌కు చోటు కరవైంది. అయితే వాటికి మరెక్కడా చోటు లేనట్టు ఏకంగా స్థానిక గుల్లలపాలెం శ్మశానవాటికలో పెడుతున్నారు. ఉదయాన్నే చెత్త తరలించే వాహనాల సిబ్బంది ఉదయాన్నే ఇంటి నుంచి వచ్చి నేరుగా విధుల్లో చేరేందుకు శ్మశాన ప్రాంగణంలోకి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రత్యామ్నాయంగా చోటు చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చెత్త తరలించాక తిరిగి శ్మశానంలోనే ఉంచాల్సి వస్తోందంటున్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం

మల్కాపురం పారిశ్రామిక ప్రాంతంలో..

అలంకరణలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

షిప్‌యార్డుకాలనీలో షష్ఠి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు

నెల్లిముక్కులో కల్యాణ వేడుక

పల్లకిలో ఊరేగింపు..

గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, ఉక్కునగరం, మల్కాపురం, అక్కిరెడ్డిపాలెం, గోపాలపట్నం, న్యూస్‌టుడే: పవిత్ర సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా గాజువాకలో పలుచోట్ల వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. మల్కాపురం ప్రాంతంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి వేడుకలు బుధవారం పారిశ్రామిక ప్రాంతంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక ములగాడ హౌసింగ్ కాలనీ ఆలయ సముదాయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం జరిపారు. ఉదయం కావిళ్ల యాత్ర నిర్వహించారు. అనంతరం స్వామి విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు.

నాతయ్యపాలెంలో..

ఉక్కునగరంలో..

కణితి కాళింగవీధి శివాలయంలో..

పేద కుటుంబాలకు సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 85వ వార్డు పెదమడక కాలనీలోని సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం రెండు పేద కుటుంబాలకు సాయం చేశారు. దాత వలివేటి సంజీవరావు చేసిన ఆర్థిక సాయంతో ఆయా కుటుంబాలకు నిత్యావసర సరకులు అందించారు. ఇటీవల మృతిచెందిన ట్రస్టు పింఛనుదారు కుటుంబానికి దహనఖర్చుల నిమిత్తం రూ. 2వేలు నగదు ఇచ్చారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీలగజేంద్రరావు, ప్రతినిధులు శీరంశెట్టి గోవిందరావు, గంధోళి నర్సింగరావు, కొలిపాక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సరకులు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

నైపుణ్య శిక్షణ తరగతులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : జ్ఞానాపురం సమీప సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అలుమ్నీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ వ్యవస్థాపకురాలు అను మాట్లాడుతూ... ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. తద్వారా భవిష్యత్తు లక్ష్యసాధనపై గురి పెట్టాలన్నారు. వివిధ సంస్థ ప్రతినిధులు ఈశ్వరపు రవి, గోపిక, ప్రిన్సిపల్స్ కె.అరుణలక్ష్మి, సిస్టర్ షైజీ,మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన

నిరసనలో పాల్గొన్న ఉక్కు అఖిలపక్ష నాయకులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే : లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఉక్కు ఎల్అండ్‌డీసీ వద్ద బుధవారం లేబర్ కోడ్స్‌కు నిరసనగా జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను భాజపా ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు, పి.వి.రమణ మూర్తి, యు.రామస్వామి, డి.అప్పారావు, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే : కొత్త లేబర్ కోడ్స్‌ను వ్యతిరేకిస్తూ.. భెల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి జీటీపీ ప్రకాశ్, కార్మిక నాయకులు సీతంనాయుడు, సాహు, ఆనందరావు, పీవీఎన్ రాజు, మురళీశ్వరరావు, నారపురెడ్డి, ఎస్.జగన్నాథరావు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల చట్టం చేసిన కార్మిక కోడ్‌లను రద్దు చేయాల్సిందే అని బుధవారం హెచ్‌పీసీఎల్-విశాఖ్ రిఫైనరీ గేటు వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, వైఎస్సార్‌టీయూసీ, సీఐటీయూల నుంచి పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భెల్ గేటు వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న జీటీపీ ప్రకాశ్

రిఫైనరీ లేబర్ గేటు వద్ద..

(c) eenadu

మాక్ అసెంబ్లీకి మార్షల్‌గా ఎంపికయ్యాడు. ఆ తర్వాత ఆ అబ్బాయి ప్రతిభకు ముచ్చటపడి నీది సెక్రటరీ పాత్ర అన్నారు.. అక్కడ మరో పోటీపెట్టి ప్రిన్సిపల్ సెక్రటరీని చేశారు. మరోసారి విద్యార్థి సంభాషణ నైపుణ్యం చూసి ఏకంగా ఒక్కరోజు ముఖ్యమంత్రిని చేశారు. ఇదీ మన్యం జిల్లా బాలుడు లీలా గౌతం ప్రతిభ. రేపటి తరానికి కమ్యూనికేషన్ స్కిల్ ఎంత అవసరమన్నది ఈ ఘటన చెబుతోంది. - పార్వతీపురం పట్టణం

మార్షల్‌గా వెళ్లాడు.. సీఎం అయ్యాడు!

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో అమరావతిలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించింది. నియోజక వర్గం నుంచి ఒకరిని ఎంపిక చేశారు. వీరితోపాటు జిల్లా నుంచి ఒక మార్షల్‌ను తీసుకెళ్లారు. అలా మార్షల్‌గా వెళ్లాడు కురుపాం నియోజక వర్గం బీజే పురానికి చెందిన గౌతం. అమరావతిలో నిర్వహించిన వివిధ పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా సభాపతి, ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత, మంత్రులుగా కొందరు బాలలను ఎంపిక చేశారు.

పాత్ర సంభాషణ సాధన చేస్తున్న లీలా గౌతం

'వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న తపనతో భయపడకుండా మాట్లాడా. ఉపాధ్యాయులు, అమ్మానాన్న ప్రోత్సాహమే ఇందుకు కారణం. ఇది ఎప్పటికీ మర్చిపోలేను' అని ఆనందంగా చెబుతున్నాడు విద్యార్థి.

అక్కడే ఉండి ఆ పోటీలను తిలకిస్తున్న మార్షల్ పాత్రధారి గౌతం తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని సమగ్ర శిక్ష ప్రతినిధి బి.జోగినాయుడికి విజ్ఞప్తి చేస్తే సరే అన్నారు. పోటీపడుతున్న వారి మాటలను రికార్డు చేసిన కమిటీ సభ్యులు గౌతం వాగ్ధాటికి మెచ్చి తొలుత సెక్రటరీగా అవకాశం కల్పిస్తామన్నారు. తర్వాత మరో పోటీలో మాట్లాడే అవకాశం కల్పించారు. మరింత మెరుగ్గా రాణించడంతో ప్రిన్సిపల్ సెక్రటరీని చేస్తున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. అందులో కొందరు విద్యార్థులను రీటేక్ చేసి చూద్దామని మూడోసారి మాట్లాడించారు. మరింత చురుగ్గా... లీలా గౌతం మాట్లాడటంతో ముఖ్యమంత్రి పాత్రకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

మిగతా విద్యార్థులు ఇలా..

కురుపాం అసెంబ్లీ నుంచి డి.దినేష్ కుమార్(జడ్పీ, గరుగుబిల్లి), సాలూరుకు ఎల్.సౌమ్య(మక్కువ), పాలకొండకు జి.నిహారిక(ఎం.సింగుపురం), పార్వతీపురానికి డి.జయంతి(కేజీబీవీ, బలిజిపేట) ఎంపికయ్యారు. ఇందులో విద్యార్థిని సౌమ్య ప్రతిపక్ష నేతగా వ్యవహరించింది.

రైల్వే పరిధి నేరాలపై సమీక్ష

బొబ్బిలి, న్యూస్‌టుడే: వాల్తేరు రైల్వే డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ అజయ్ ప్రకాష్ దుబే బుధవారం బొబ్బిలి రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. రైల్వే పరిధిలో జరిగే నేరాలపై సమీక్ష నిర్వహించారు. గతంలో కంటే నేరాలు పెరిగాయా.. తగ్గాయా.. అన్నది దస్త్రాలు పరిశీలించారు. రైళ్లలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

వ్యవసాయ ప్రణాళికతో మేలు

విజయనగరం గ్రామీణం: గ్రామాల్లో రైతులందరూ సమావేశమై వ్యవసాయ ప్రణాళికను తయారు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి వి.టి.రామారావు చెప్పారు. వరిపంటకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలు, అపరాలు, కూరగాయలను పండిస్తే నికర ఆదాయం పెరుగుతుందన్నారు. బుధవారం విజయనగరం మండలం రాకోడులో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సర్వేను పరిశీలించారు.

బొబ్బిలి పట్టణం.. మరింత సుందరం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. రాణిమల్లమ్మదేవి పార్కు వద్ద 'ఐ లవ్ బొబ్బిలి' పైన వీణతో ఏర్పాటు చేసిన థీమ్ పార్కు లైటింగ్‌ను ప్రారంభించారు. పట్టణ వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందజేయడమే పురపాలిక లక్ష్యమన్నారు. అనంతరం పైవంతెన వద్ద ఎల్ఈడీ రోప్ లైన్లు ప్రారంభించారు. బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు పాల్గొన్నారు.

కర్షకుల శ్రమ.. దళారులకు జమ

ఈనాడు- పార్వతీపురం మన్యం, న్యూస్‌టుడే- గరివిడి, గుర్ల, వ్యవసాయ విభాగం

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్మకాల్లో అన్నదాతలు దోపిడీకి గురవుతున్నారు. గోదావరి జిల్లాల నుంచి వచ్చిన దళారులు, వ్యాపారులు గద్దల్లా వాలిపోతున్నారు. ఆరని ధాన్యం తరలించుకుపోతున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో తెరిచిన 562 కేంద్రాల్లో కొనుగోళ్లు మందకొడిగా సాగడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. బ్యాంకు గ్యారెంటీల సమర్పణలో మిల్లర్లు జాప్యం చేస్తున్నారు. పొంచి ఉన్న తుపాను భయంతో రైతులు అమ్మకాలకు తొందరపడుతుండడంతో దీని ఆసరాగా దళారులు దందా సాగిస్తున్నారు. ఇప్పటి వరకు 20 శాతం దిగుబడి తరలించినట్లు అంచనా.

తేమ శాతం.. తుపాను భయం..

ముందుగా నాట్లు వేసిన రైతులు ప్రస్తుతం పొలాల్లోనే వరి నూర్పులు చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వానలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కేంద్రాల్లో కొనేవరకూ నిరీక్షించడం లేదు. ఇదే అదనుగా దళారులు పొలాల వద్దకే వెళ్లి మాట్లాడుకుంటున్నారు. రవాణా, గోనె సంచుల ఖర్చు తగ్గుతుందని రైతులు భావిస్తున్నారు. ఈ-పంట నమోదు కాని వారు, కౌలురైతులు దళారులకే ఇస్తున్నారు. పౌరసరఫరాల సంస్థ నిబంధనల ప్రకారం తేమ 17 శాతం లోపు ఉంటేనే కేంద్రాల్లో కొంటారు. వెంటనే నూర్పిడి చేయడంతో తేమ 24 శాతం ఉంటోంది. దీంతో ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని ఆర్ఎస్‌కేల సిబ్బంది చెబుతున్నారు.

మందకొడి కొనుగోళ్లతో ప్రైవేటుకు తరలిపోతున్న ధాన్యం

గుర్లలో అమ్మకానికి బస్తాల్లో నింపిన ధాన్యం

అదనంగా 5 కిలోలు..

కొనుగోలు కేంద్రాల్లో సాధారణ రకం ధాన్యం క్వింటాకు కనీస మద్దతు ధర రూ. 2,369 చెల్లించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వ్యాపారులు, దళారులు క్వింటాకు రూ.2,100 నుంచి రూ. 2,200 చెల్లిస్తున్నారు. దీనికి తోడు అదనంగా 5 కిలోలు తీసుకుంటున్నారు. వెంటనే పొరుగు జిల్లాలకు తరలిస్తున్నారు. కొందరు దళారులు కొన్న ధాన్యాన్ని రైతుల పేరిట కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తున్నారని తెలిసింది.

బయట అమ్మి నష్టపోవద్దు

ధాన్యం దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దు. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా కొనుగోలు ప్రక్రియ జరుగుతోంది. కేంద్రాల ద్వారా లక్ష్యం మేరకు సేకరిస్తాం. క్షేత్ర స్థాయిలో రైతులను కలిసి వివరిస్తున్నాం. చాలా మంది వరి పనలు పొలాల్లో కుప్పలు పెడుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇంత వరకు కొనుగోళ్లు ఆశాజనకంగానే ఉన్నాయి.

– శాంతి, శ్రీనివాసరావు, పౌరసరఫరాల సంస్థ ఉభయ జిల్లాల మేనేజర్లు

ఇదీ పరిస్థితి.. (విజయనగరం జిల్లా)	సాగు విస్తీర్ణం:	ఎకరాకు సగటు దిగుబడి:	మొత్తం దిగుబడి అంచనా:	ధాన్యం సేకరణ లక్ష్యం:	26 వరకు కొనుగోళ్లు:	కొనుగోలు కేంద్రాలు:	సాధారణ రకం క్వింటా మద్దతు ధర:	ఏ-గ్రేడ్ రకం క్వింటా మద్దతు ధర:
	3.07 లక్షల ఎకరాలు	24 క్వింటాళ్లు	7.36 లక్షల మె.టన్నులు	4 లక్షల మె.టన్నులు	7,830 మె.టన్నులు	382	రూ.2,369	రూ 2,389

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని ఆర్టీసీ విజయనగరం జోనల్ ఛైర్మన్ ఎస్.దొన్నుదొర అన్నారు. బుధవారం విజయనగరంలోని జోనల్ వర్క్‌షాప్‌ను సందర్శించి, వివిధ విభాగాలను తనిఖీ చేశారు. జోన్‌ను అన్నివిధాలా రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలపాలని ఉద్యోగులకు సూచించారు. ఎటువంటి ఇబ్బందులున్నా.. తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈడీ కేఎస్.బ్రహ్మానందరెడ్డి, విశాఖ రీజనల్ ప్రబంధకుడు బి.అప్పలనాయుడు, డిప్యూటీ పర్సనల్ ప్రబంధకురాలు సుధాబిందు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారులతో జోనల్ ఛైర్మన్ దొన్నుదొర

కళ్లముందున్నా కాదు పొమ్మంటున్నారు..

ఈనాడు, విజయనగరం

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా ఉంది ఓ మాజీ సైనికుడి పరిస్థితి. పాతికేళ్ల కిందట ప్రభుత్వం ఆయనకు ఇచ్చిన భూమిని రాజకీయ నాయకుల అండతో కొందరు ఆక్రమించుకున్నారు. ఆ భూమి ఆయనది కాదంటూ రెవెన్యూ అధికారులు అక్రమార్కులకే వంతపాడారు. ముప్పుతిప్పలు పెడుతున్నా ఆ భూమి కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు ఆ విశ్రాంత ఉద్యోగి.

భూ ఆక్రమణదారులపై మాజీ సైనికుడి అలుపెరగని పోరాటం

పూసపాటిరేగ మండలం కుమిలికి చెందిన సింగంశెట్టి శ్రీనివాసరావు ఆర్మీలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. ఆయనకు చీపురుపల్లి మండలం దేవరపాదిలాం సర్వే నం.208-2ఎలో 4.75 ఎకరాల భూమిని 1996 జులై 31న ప్రభుత్వం మంజూరు చేయగా.. అధికారులు 1997 ఆగస్టు 5న అప్పగించారు. సరుగుడు తోట పెంచగా, సమీప లింగాలవలసకు చెందిన కొందరు భూమి వదిలిపోవాలని ఆయనను బెదిరించారు. దీంతో అప్పటి స్థానిక నాయకులకు మొర పెట్టుకోగా.. రెండెకరాలు తీసుకుని మిగిలింది వదిలేయాలని చెప్పారు. అధికారులతో కుమ్మక్కై పాత తేదీలతో ఆ భూమికి వారి పేరిట పాస్ పుస్తకాలు చేయించుకున్నారు.

కోర్టును ఆశ్రయించి..: ప్రభుత్వమిచ్చిన భూమి తనకు ఇప్పించాలని 2022 స్పందనలో శ్రీనివాసరావు విన్నవించారు. హైకోర్టును ఆశ్రయించగా నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఫలితం లేదు. మంజూరు పత్రాల్లేవంటూ తహసీల్దారు కలెక్టరుకు నివేదించారు. కేంద్రం నుంచి కలెక్టర్లకు లేఖలు వచ్చినా చర్యల్లేవు.

ఆదేశాలు అమలుకాక.. చివరకు గతేడాది ఆగస్టు 31న మంత్రి లోకేశ్‌ను కలిసి సమస్య వివరించారు. ఆయన ఆదేశాలతో పూర్వపు కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ స్పందించి, ఆ భూమి ఆయనకు అప్పగించలేకపోతే ప్రత్యామ్నాయంగా మండలంలో ఎక్కడైనా అయిదెకరాలు ఇవ్వాలని జూన్ 4న చీపురుపల్లి తహసీల్దారుకు ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీనిపై తహసీల్దారు ధర్మరాజును 'ఈనాడు' ప్రశ్నించగా నిమ్మలవలసలో మరో సైనికుడితో కలిసి రెండున్నర ఎకరాల చొప్పున ఇస్తామని చెప్పడం గమనార్హం.


చీపురుపల్లి తహసీల్దారుకు జూన్ 4న కలెక్టర్ పంపిన ఉత్తర్వులు

అద్భుత్వా..!

విద్యార్థులు రూపొందించిన పార్లమెంటు నమూనా

భారత రాజ్యాంగ దినోత్సవంతో పాటు సాంఘికశాస్త్ర దినోత్సవాన్ని కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం గొప్పతనాన్ని, భారత రాజ్యాంగ నిర్మాతలు, రాజ్యాంగ పేటిక, దేశనేతల చిత్రాలు ప్రదర్శించారు. ఆవరణలో తీర్చిదిద్దిన నమూనా సందర్శకుల్ని ఆకట్టుకుంది. – న్యూస్‌టుడే, కొత్తవలస

స్వాగత నృత్యం

కొల్లగొట్టేయ్.. కొండా.. గుట్టా!

న్యూస్‌టుడే, నెల్లిమర్ల, భోగాపురం, ఎస్.కోట, విజయనగరం గ్రామీణం

జిల్లాలో గ్రావెల్, కంకర తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కొండలు, గుట్టలు కనిపిస్తే చాలు అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. రాత్రిపగలూ తేడాలేకుండా తవ్వి ట్రాక్టర్లతో తరలించేస్తున్నారు.. కళ్లముందే జరుగుతున్నా అడ్డుకోవాల్సిన అధికారులు పట్టనట్లు మొద్దునిద్ర వీడడం లేదు. నెల్లిమర్ల, పూసపాటిరేగ, జామి, ఎస్.కోట, భోగాపురం, డెంకాడ, విజయనగరం శివారు ప్రాంతాల్లో తవ్వకాలే ఇందుకు నిదర్శనం.

రాత్రి పగలూ యథేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు

తరుగుతున్న ప్రకృతి వనరులు

అక్రమ తవ్వకాలతో పచ్చని ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. రాత్రయితే చాలు పొక్లెయిన్లు, ట్రాక్టర్లతో పెద్దఎత్తున్న తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు వచ్చిన సమయంలో సొంత పనులకు వినియోగిస్తునట్లు చెప్పి అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. వీటిని పట్టణ ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు అమ్మకాలు చేపడుతున్నారు.

గ్రావెల్ తవ్విన నెల్లిమర్లలో గరికిపేట చినకొండ

నియంత్రణకు కఠిన చర్యలు

జిల్లాలో అక్రమ తవ్వకాలపై ప్రత్యేక నిఘా పెట్టాం. విజిలెన్స్ అధికారులతో తనిఖీలు చేపడుతున్నాం. రుజువైతే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపడతాం. అనుమతులేకుండా తవ్వితే కేసులు, చర్యలు తప్పవు.

– కె.సూర్యచంద్రరావు, గనులు, భూగర్భశాఖ అధికారి, విజయనగరం

ఇదీ పరిస్థితి..

★ నెల్లిమర్ల మండలంలోని గరికిపేట సర్వే నంబరు-91లో చినకొండ వద్ద, గొర్లెపేట, బొప్పడాం, పారసాం, పూతికపేట చినకొండ వద్ద జోరుగా అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి.

★ భోగాపురం మండలంలో లింగాలవలస, చెరుకుపల్లి ప్రాంతాల్లో కొండలు, చెరువు గర్భాల్లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్నారు.

★ జామిలో విసినిగిరి, భీమసింగి, చిల్లపాలెం శివారులోని కొండల వద్ద రాత్రి వేళల్లో యంత్రాలతో రాతి పిక్క తరలించేస్తున్నారు.

★ పూసపాటిరేగ మండలంలోని రెల్లివలస, బత్తివలస, చోడమ్మ అగ్రహారం, పతివాడ, ఎరుకొండ ప్రాంతాల్లోని గుట్ట వద్ద గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా చేపడుతున్నారు.

★ డెంకాడ మండలంలో ఆర్.తమ్మాపురం, మోదవలస, కొండ్రాజుపేట, పెదతాడివాడ, పినతాడివాడ, జొన్నాడ గుట్టల వద్ద తవ్వకాలు నిర్వహిస్తున్నారు.

★ విజయనగరం ప్రాంతంలో కొండకరకాం, గాజులరేగ శివారుల్లో ఉన్న కొండల వద్ద గ్రావెల్, వైఎస్సార్‌నగర్, జేఎన్‌టీయూ కూడళ్ల మీదుగా ట్రాక్టర్లతో నగరానికి తరలిస్తున్నారు.

★ ఎస్.కోటలో పట్టణ సమీపంలో కొండలు, గ్రామీణ ప్రాంతంలో వెంకటరమణపేట, బొడ్డవర, పుణ్యగిరి గుట్టల వద్ద జోరుగా తవ్వేస్తున్నారు.

ఎల్.కోటలో ఫుట్‌బాల్ దిగ్గజం బెక్‌హామ్

ఎల్.కోట, న్యూస్‌టుడే: జమ్మాదేవిపేట సమీపంలోని మహాత్మా జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు డేవిడ్ బెక్‌హామ్ బుధవారం సందర్శించారు. బాలికల నైపుణ్యాలు, సృజనాత్మకత, విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు, బడి పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. ప్రిన్సిపల్ యూవీకే పాత్రో, ఎక్స్ అఫీషియో కార్యదర్శి సత్యనారాయణ, పాఠశాలల కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో అంతర్జాతీయ క్రీడాకారుడు డేవిడ్ బెక్‌హామ్

నేడు డయల్ యువర్ డీపీటీవో

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 27న డయల్ యువర్ డీపీటీవో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి తెలిపారు. ప్రయాణ సమయంలో, బస్టాండుల్లో ఎలాంటి ఇబ్బందులున్నా ఆరోజు ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య 9959225604ను సంప్రదించాలన్నారు.

సాంకేతికత.. అక్రమాలకు అడ్డుకట్ట!

న్యూస్‌టుడే- రాజాం

స్త్రీనిధి రుణాల మంజూరులో సరికొత్త సాంకేతికతను తీసుకొచ్చారు. ఇంత వరకు స్త్రీనిధి బ్యాంకు వరకే ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ వినియోగించేవారు. దీన్ని మండల సమాఖ్యలు, సంఘాలకు అనుసంధానించారు. సభ్యులు తీసుకున్న రుణాలకు ఎంత అసలు, వడ్డీ కట్టాలనేది ఇది లెక్కించి చూపిస్తుంది. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట పడి, పారదర్శకతకు అవకాశం ఉంటుంది. గతంలో ఉన్న 12 శాతం వడ్డీని ప్రస్తుతం 9 శాతం చేయడంతో రుణ గ్రహీతలకు ఆర్థిక ఉపశమనం కలించనుంది.

ఇదీ లక్ష్యం: 20 ఏళ్లుగా మహిళా సమాఖ్య ఆర్థిక నిర్వహణ ఆఫ్‌లైన్ వ్యవస్థలో సాగడంతో అక్రమాలకు అవకాశం ఉండేది. స్త్రీనిధి బ్యాంకు సాఫ్ట్‌వేర్‌ను వీటికి అనుసంధానించడంతో సమాఖ్యల ప్రగతికి దోహదపడుతుంది. ఇందుకోసం సమాఖ్యలోని సామాజిక పెట్టుబడి నిధి (సీఐఎఫ్)ని సెర్ప్ స్త్రీనిధి బ్యాంకు నోడల్ ఖాతాకు బదిలీ చేశారు. రూ. 9.64 కోట్లు జమ చేయాల్సి ఉండగా, తొలి విడతలో రూ.6 కోట్లు బదిలీ చేశారు. రెండో విడతలో మిగిలిన రూ. 3 కోట్లు జమ చేయనున్నారు.

తిరిగి చెల్లింపు ఇలా..

● రుణాలను 100 శాతం రికవరీ చేసిన గ్రామ సంఘాలకు వడ్డీలో 3 శాతం ఇస్తారు. మిగిలిన 6 శాతం మండల సమాఖ్యలకు సమకూరుతుంది. తీసుకున్న రుణానికి బీమా భరోసా కల్పిస్తున్నారు. వెయ్యికి రూ. 4 చొప్పున బీమా ప్రీమియం చెల్లించాలి. రుణగ్రహీత మరణిస్తే కుటుంబానికి పరిహారం అందుతుంది.

సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్న పీడీ శ్రీనివాస్

● రూ.50వేల రుణం తీసుకుంటే 24 వాయిదాల్లో, రూ.50వేల నుంచి రూ.లక్ష తీసుకుంటే 36 వాయిదాల్లో తిరిగి చెల్లించాలి. దీనికి వడ్డీ 9శాతం.

స్త్రీనిధి రుణాలకు ఇవీ నిబంధనలు

రుణ పరిమితులు

మండల సమాఖ్యల నిధుల ప్రామాణికంగా రుణాలిస్తారు. ఉదాహరణకు ఒక సమాఖ్య రూ.10 లక్షలు స్త్రీనిధి నోడల్ ఖాతాకు జమ చేస్తే తిరిగి అంతే మొత్తం రుణంగా తీసుకునే వీలుంది.

● ఇక నుంచి రుణాలకు వీవోఏలు సెర్ప్ ఎస్‌హెచ్‌జీ యాప్‌లో సీఐఎఫ్ లోన్ రిక్వెస్ట్ ద్వారా సీసీ లాగిన్‌కు ప్రతిపాదిస్తారు. సభ్యురాలి బయోమెట్రిక్ తీసుకుని మంజూరు చేస్తారు.

సభ్యులకు ప్రయోజనం

స్త్రీనిధి బ్యాంకు సాఫ్ట్‌వేర్‌ను సమాఖ్యలు, సంఘాలకు వర్తించడం ప్రయోజనమే. ఎక్కడా అవకతవలకు ఆస్కారం ఉండదు. పారదర్శకంగా ఉంటుంది. ప్రతినెలా చెల్లించాల్సిన వివరాలు తెలుస్తాయి. –శ్రీనివాస్, పీడీ, డీఆర్‌డీఏ

ఇదీ పరిస్థితి..	రుణ లక్ష్యం:	ఇచ్చింది	తీసుకున్నవారు:
	రూ.9.64 కోట్లు	రూ.6.60 కోట్లు	791 మంది

జనం మనిషికి.. భారత జ్యోతి పురస్కారం

డా.పి.డి.కె రావుకు నేడు తెనాలిలో ప్రదానం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: సామ్రాజ్యవాద దేశం అమెరికా ఒంటెత్తు పోకడలపై ఆ దేశంలోనే నిరసన గళం విప్పారు. దేశం పట్ల ప్రేమతో తన కర్తవ్యాన్ని నిర్వర్తించేందుకు స్వదేశానికి వచ్చారు. జాతీయ నాయకుల దిశానిర్దేశంతో క్షేత్రస్థాయి సమస్యలను అధ్యయనం చేసి.. బోధకుడిగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేశారు. ప్రజలు మెరుగైన జీవనం గడిపేందుకు ప్రణాళికలు రూపొందించి విజయవంతమయ్యారు. ఈయన ఎవరో కాదు దేశం కోసం అమెరికాలో ఆచార్యుని కొలువు వదులుకొని వచ్చిన భారతీయుడు, 'పెమ్మరాజు దుర్గా కామేశ్వరరావు'. ఆయన సేవలను భావితరాలకు తెలియజేసి.. గౌరవించుకునేందుకు భారత జ్యోతి పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెనాలి ప్రచురణలు, రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం నిర్వాహకులు తెలిపారు. వారు మాట్లాడుతూ.. 'తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో గురువారం ఉదయం పురస్కారం ప్రదానం చేయనున్నాం. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని ఆయనకు అందిస్తాం. పురస్కార గ్రహీత అందించిన సేవలపై రూపొందించిన డాక్యుమెంటరీ వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించనున్నాం. అలాగే పరిచయ సంచికను ఈ సభలో పాల్గొన్న ప్రముఖులు ఆవిష్కరించనున్నారు' అని పేర్కొన్నారు.

(c) eenadu

చట్టసభలో చిచ్చర పిడుగులు

స్పీకర్‌ను సీట్లో కూర్చోబెడుతున్న ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత తదితరులు

మాక్ అసెంబ్లీలో మనోళ్ల సత్తా

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, విజయనగరం అర్బన్

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల్లో విలువలు, రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. బుధవారం అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించింది. ఉమ్మడి జిల్లా నుంచి 12 మంది విద్యార్థులు హాజరయ్యారు. అక్కడ ఒక్క రోజు ముఖ్యమంత్రిగా మన్యం ప్రాంతానికి చెందిన లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా సౌమ్య వ్యవహరించి దుమ్మురేపారు. ప్రతిపక్ష నేత అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి హోదాలో మనోడు ఇచ్చిన సమాధానాలతో మాక్ అసెంబ్లీ మార్మోగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు, ప్రముఖులున్నా.. మనోళ్లు ఎంతో నిబ్బరంగా ఎలాంటి బెరుకు లేకుండా వ్యవహరించి ప్రశంసలు అందుకున్నారు.

మన్యం జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు

రికార్డులో రాసుకోండంటూ..

ప్రతిపక్ష నేత సౌమ్య మాట్లాడుతూ.. 'ప్రభుత్వం తుపాను అంటూ హడావుడి చేస్తోంది. ఈక్రమంలో ఏడు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశించింది. మంచిదే అధ్యక్షా. కానీ వారి ఆకలిని కూడా నిషేధించారా? ఏడు రోజుల పాటు పస్తులు ఉండాలా? ప్రకటనలు చేస్తే సరిపోదు అధ్యక్షా.. ఈరోజు సాయంత్రం లోపు ప్రతి మత్స్యకారుని ఖాతాలో నిధులు జమచేయాలని డిమాండు చేస్తున్నా. దీనిని రికార్డుల్లో రాసుకోండి' అని సభను హోరెత్తించింది.

శాశ్వత పరిష్కారం..

ముఖ్యమంత్రి గౌతమ్ స్పందిస్తూ.. 'మీరు అడిగింది ప్యాకేజీ. ఇది తాత్కాలికం. నేను చూపబోయేది శాశ్వత పరిష్కారం. ఇది నామాట. రాసుకోండి రికార్డులో. తుపాను హెచ్చరికల వల్ల ఎప్పుడైతే వేటను నిషేధిస్తున్నామో.. ఆయా రోజులను ఉపాధి హామీ పని దినాలుగా పరిగణిస్తాం. మత్స్యకారుడు ఇంట్లో ఉన్నా కూలీ ఇస్తాం. నేరుగా ఖాతాలోనే జమవుతాయి. ప్రతి తుపాను సమయంలోనూ ఇదే విధానం అమలయ్యేలా చూస్తాం' అని బదులిచ్చారు. దీంతో సభ్యులంతా చప్పట్లు కొట్టారు.

విజయనగరం జిల్లా నుంచి మలిచర్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థి కర్రోతు ధనుష్‌కు మాట్లాడే అవకాశం దక్కింది. ప్రతిపక్ష పార్టీ సభ్యుడిగా వ్యవహరించాడు. సామాజిక మాధ్యమాల్లోకి 14 ఏళ్ల లోపు పిల్లల నిషేధం బిల్లుపై ఇలా మాట్లాడాడు..

'అధికార పక్షానికి చెందిన మంత్రి గారు ఉద్దేశం మంచిదే కావచ్చు. కానీ వారి సాంకేతిక పరిజ్ఞానం చూస్తేనే ముచ్చటేస్తోంది. 14 ఏళ్లలోపు పిల్లల్ని సామాజిక మాధ్యమాల్లోకి రాకుండా ఆపేస్తారట. అధ్యక్షా.. మన ఇంట్లో వైఫై పాస్‌వర్డ్ మర్చిపోతే దానిని కనిపెట్టి చెప్పేది ఆ పదేళ్ల పిల్లాడే. ప్రస్తుత తరం అన్నింటినీ తెలుసుకుంటోంది. ఇలా నిషేధించడం సరికాదు. ఆచరణ సాధ్యం కాని చట్టాలు తెచ్చి సమయాన్ని వృథా చేయొద్దు' అని ప్రభుత్వాన్ని నిలదీశాడు.

5న శివమణికి స్వర్ణ కంకణం ప్రదానం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో డిసెంబరు 4, 5వ తేదీల్లో విజయనగరంలో జరిగే ఘంటసాల జయంత్యుత్సవాల్లో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డ్రమ్స్ శివమణికి స్వర్ణ కంకణాన్ని ప్రదానం చేయనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.భీష్మారావు బుధవారం తెలిపారు. 4న ఉదయం గుమ్చీ కూడలిలోని ఘంటసాల విగ్రహానికి అభిషేకాలు, నివాళులు, ర్యాలీ, 5న ఉదయం ఆనందగజపతి ఆడిటోరియంలో 12 గంటల నిర్విరామ స్వరాభిషేకం, సాయంత్రం శివమణి ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఆయనను సన్మానిస్తామని చెప్పారు.

సైనిక పాఠశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం జనార్దనపురం గ్రామంలో సైనిక పాఠశాల ఏర్పాటుకు రక్షణ మంత్రిత్వశాఖ అవకాశం కల్పించింది. ఈమేరకు దరఖాస్తు చేసుకున్న రంగుముద్రి విద్యాసంస్థను డీఆర్వో హేమలత బుధవారం సందర్శించారు. పాఠశాల ఏర్పాటు కానున్న స్థలాన్ని, భవనాన్ని పరిశీలించారు.

గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు కృషి

కేంద్ర ప్రభుత్వ అధికారిణి సుజాత శర్మ

మెట్టుగూడ జలపాతం వద్ద కొబ్బరి బొండాల విక్రయదారులతో మాట్లాడుతున్న సుజాత శర్మ

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు అధికారులు కృషి చేయాలని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వ అధికారిణి సుజాత శర్మ అన్నారు. సీతంపేట పర్యటనకు వచ్చిన ఆమె బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం, పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అటవీ పంటల అభివృద్ధికి ఉపాధి, ఉద్యాన, జలవనరుల శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పాఠశాలల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అనంతరం మెట్టుగూడ జలపాతాన్ని సందర్శించారు. కలెక్టర్ ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్ కుమార్ రెడ్డి, ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీవో చిన్నబాబు, డీడీ అన్నాదొర పాల్గొన్నారు.

చీపురుపల్లి గ్రామీణం: భారత రాజ్యాంగం అక్షరాల రూపంలో పెదనడిపల్లి విద్యార్థులు

కార్గో సంచిలో నేరాల డెలివరీ!!

- అక్రమంగా నిషేధిత వస్తువుల తరలింపు
- కానరాని గుర్తింపు పరికరాలు

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, పాలకొండ

ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయడంతో పాటు పార్శిల్ సేవలను ఆర్టీసీ విస్తరించింది. 2017లో కార్గోను ప్రారంభించింది. రోజురోజుకూ రెట్టింపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది. వస్తువులను తీసుకెళ్లేందుకు నామమాత్రపు రుసుము తీసుకుంటుండడంతో ఆదరణ లభిస్తోంది. దీనిని కొందరు ఆసరాగా చేసుకుంటున్నారు. నిషేధిత వస్తువులను తరలిస్తున్నారు. ఇటీవల పార్వతీపురంలో జరిగిన ఘటన ఈ పరిస్థితికి అద్దం పడుతోంది.

విజయనగరం కాంప్లెక్స్ ఆవరణలో కొరియర్ కేంద్రం

250 బుకింగ్‌లు..

విజయనగరం జోన్ పరిధిలో కార్గో ద్వారా రోజుకు సుమారు 250 వరకు బుకింగ్‌లు జరుగుతున్నాయి. ఈమేరకు రూ.40 వేల వరకు ఆదాయం వస్తోంది. నెలకు 7500 బుకింగ్‌ల ద్వారా రూ.12 లక్షల సమకూరుతోంది. నిత్యం ఆశ్రయించేవారు 40 మంది వరకు ఉన్నారు.

తనిఖీలేవీ?

బుకింగ్ వ్యవస్థను ప్రైవేటు ఏజెన్సీలకే అప్పగించడంతో తనిఖీలు సరిగ్గా జరగడం లేదు. పార్శిల పైన ఒక పేరు రాసి ఉంటే.. లోపల మరో వస్తువు దర్శనమిస్తోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు స్కానర్ పరికరాలను వినియోగించాలి. అవి లేకపోవడంతో నచ్చిన సరకును తరలిస్తున్నారు. ఈక్రమంలోనే నిషేధిత వస్తువులు ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాయి.

తక్కువ ధరలని..

మిగతా ట్రాన్స్‌పోర్టు, కొరియర్ సేవలతో పోల్చుకుంటే ఆర్టీసీలో తక్కువ ధరలతో రవాణా చేసుకోవచ్చు. ఏజెన్సీ సిబ్బంది తమవారైతే వారికి మరీ ఉపయోగకరం. ప్రైవేటు వారే ఒక మూట పొరుగు బుకింగ్‌లో కట్టి కేవలం బరువే ప్రామాణికంగా చేసుకుని బుకింగ్ చేసుకుంటున్నారు. అంతే కాకుండా ఇక్కడ తనిఖీ కూడా అంతంత మాత్రంగానే ఉండటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.

కార్గో విభాగానికి ఒక్కరే అధికారి ఉన్నారు. మూడు జిల్లాల పరిధిలో ఒక్కరే సూపర్‌వైజర్ పనిచేస్తున్నారు. డిపోల పరిధిలో డీఎంలు పర్యవేక్షించాలి. అయితే రూ.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా నిఘా కొరవడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యేక పరికరాలు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని **విజయనగరం డిపో కమర్షియల్ విభాగం అసిస్టెంట్ ప్రబంధకురాలు హెచ్.దివ్య** తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామన్నారు. రూ.5 వేలు దాటితే తప్పనిసరిగా బిల్ ఉండాల్సిందేనన్నారు.

లీకు మూయరు.. నీరు ఆగదు

గంట్యాడ మండలంలోని తాటిపూడి జలాశయం నుంచి సాగునీటి కాలువ ద్వారా నీరు వృథాగా పోతోంది. ఏటా ఖరీఫ్ సమయంలో గంట్యాడ, జామి, ఎస్.కోట మండలాలకు చెందిన 15 వేల ఎకరాలకు పైగా నీరు అందించాల్సి ఉంది. 1968లో నిర్మించిన సాగునీటి కాలువల రెగ్యులేటర్ తలుపులు పూర్తిగా తుప్పు పట్టడంతో నీరు వృథా అవుతోంది. మరమ్మతులు చేపట్టి వృథాను అరికట్టే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ప్రాజెక్టు ఏఈ శంకర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా, రెగ్యులేటర్ గేట్లు పాతవి కావడంతో లీకవుతున్నాయని, రూ.8.5 లక్షల ఓఅండ్ఎం నిధులతో కొత్త గేట్లకు అంచనాలను సిద్ధం చేశామన్నారు. మంజూరు కాగానే ఏర్పాటు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ(తాటిపూడి)

'బొత్స'కు భద్రతా లోపంపై విచారణకు జీఏడీ ఆదేశాలు

విజయనగరం విద్యాభాగం, న్యూస్‌టుడే: విజయనగరం పైడితల్లి సిరిమానోత్సవంలో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణకు ప్రోటోకాల్, భద్రత లోపంపై విచారణ చేపట్టాలని ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని జీఏడీ(జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్‌కుమార్ మీనా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డిని ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చారు. అక్టోబరు 7న జిల్లా కేంద్రంలో సిరిమానోత్సవం జరిగింది. ఏటా బొత్స కుటుంబ సభ్యులు డీసీసీబీ కార్యాలయ ఆవరణలో కూర్చునేవారు. ఈసారి వారి కోసం అర్బన్ హాస్పిటల్ వద్ద వేదిక ఏర్పాటు చేశారు. సిరిమాను తిరిగే సమయంలో వేదిక ఒక్కసారిగా కూలిపోవడంతో ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో పాటు పోలీస్ అధికారి, మరో బాలిక గాయాలయ్యాయి. దీనిపై బొత్స సత్యనారాయణ ఫిర్యాదుతో విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

మేలుజాతి పశువుల కోసం పిండ మార్పిడి

బొబ్బిలి, న్యూస్‌టుడే: మేలుజాతి పశువుల కోసం పశువుల్లో పిండ మార్పిడి విధానం తీసుకొస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం బొబ్బిలి డీడీ కార్యాలయంలో మాట్లాడారు. నెల్లూరు జిల్లా నుంచి పిండం తీసుకొచ్చి, పశువుల బ్రీడింగ్ పరీక్షలు నిర్వహించాక మార్పిడి చేస్తున్నామన్నారు. ఎంతో ఖరీదైన ఈ సేవలను రైతులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఇందుకు జిల్లాలో ఇద్దరు వైద్యులకు శిక్షణ ఇచ్చామన్నారు. లింగ నిర్ధారిత వీర్యం ఇంజెక్షన్లు కూడా సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. రూ.150కు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రెండో విడతలో మన్యంలో 1260 మినీ గోకులాలు నిర్మించడానికి అనుమతులు వచ్చాయన్నారు.

అంబటివలసలో భక్తిశ్రద్ధలతో సాయి స్తూపం ప్రారంభం

విజయనగరం మండలం అంబటివలస ఉమామహేశ్వరినగర్‌లోని కాశీవిశ్వనాథ షిర్డీసాయి బాబా ఆలయంలో ఏర్పాటు చేసిన సాయినాథుని స్తూపాన్ని బుధవారం ప్రారంభించారు. భక్తులు తరలిరావడంతో ఆధ్యాత్మికత ఉట్టిపడింది. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

రామనారాయణంలో జోగేశ్వరరావు పూజలు

శిల్పాలను చూస్తున్న ఛైర్మన్ జోగేశ్వరరావు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ శాసన సభా అంచనాల కమిటీ ఛైర్మన్ వి.జోగేశ్వరరావు, సభ్యుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సూర్యనారాయణరాజు బుధవారం రాత్రి విజయనగరం సమీపంలోని రామనారాయణం ఆలయంలో సీతారాములకు పూజలు నిర్వహించారు. అనంతరం శిల్పాల రూపంలో ఉన్న శ్రీరాముడి జీవితచరిత్రను తెలుసుకున్నారు. 60 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహంపై ప్రదర్శించిన హనుమాన్ చాలీసాను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ధర్మకర్త నారాయణం శ్రీనివాస్, ఆర్డీవో దాట్ల కీర్తి, దేవాదాయ శాఖ అధికారిణి శిరీషా, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం సాలూరు పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హేమంత్ ఆధ్వర్యంలో మండవిల్లి రాజగోపాల్, అనిత దంపతులు పూజలు చేశారు. వాసవీ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు సేవలందించారు.

– న్యూస్‌టుడే, సాలూరు

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

200 చ॥గ॥ S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

జోగాపురం పోలిపల్లి హైవే ఫేసింగ్ రెవిడి తగరపువలస VMRDA పంచాయతీ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 97015 98389.

JOBS

కావలెను

ఆఫీసు అకౌంటెంట్ (మహిళ): B.Com పాస్ అయ్యి అనుభవం గల రాజాం పరిసర ప్రాంత స్థానిక మహిళ కావలెను. జీతం: 15000 నుండి 20,000 వరకు సంప్రదించండి: K.R.K. BUILDERS & DEVELOPERS శ్రీవారి టౌన్‌షిప్ సారధి రోడ్, రాజాం సెల్: 9666151133, 9440706846

ఉచిత శిక్షణ, భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు. గాజువాకలో. అర్హత: 10 ఆపైన. వయసు: 18-30. ✆ 9573366622, 9959617457.

విజయనగరం & పార్వతీపురం జిల్లాలలో ప్రముఖ హెల్త్ ప్రొడక్ట్ సేల్ చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. దీనివలన కుటుంబ సభ్యులకు ఆదాయం వస్తుంది. ✆ 6301773853

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఏపీ ఎన్జీఓ సంఘం యూనిట్ ఎన్నిక

ఎన్నికైన సభ్యులతో ఎన్జీఓ నాయకులు

పార్వతీపురం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పార్వతీపురం తాలూకా యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. డిసెంబరు 3న ఎన్నిక జరగాల్సి ఉండగా.. బుధవారం నామినేషన్లు స్వీకరించే ప్రక్రియను ఎన్నికల అధికారులు ప్రారంభించారు. సాయంత్రానికి అన్ని పోస్టులకు ఒక్కొక్క నామపత్రాలే దాఖలు కావడంతో కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు ఆర్.ఈశ్వరరావు, ఎస్ఎస్ ప్రకాశరావు ప్రకటించారు.

కార్యవర్గం ఇదే.. ఎస్.దుర్గాప్రసాద్(అధ్యక్షుడు), జె.విక్టర్(కార్యదర్శి), జి.వినయ్‌కుమార్(కోశాధికారి), వై.సత్యనారాయణ(సహ అధ్యక్షుడు)తో పాటు ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా మరో పన్నెండు మంది ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని జిల్లా నాయకుడు జీవీఆర్ఎస్ కిశోర్, సంగమేశ్వరావు, సూర్యనారాయణ, వెంకటనాయుడు, ఎస్వీ రమణ, రామకృష్ణ తదితరులు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాజమహేంద్రవరంలో 24, 25 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో మన్యం జిల్లాకు చెందిన బి.వినీత(బందలుప్పి) జాతీయ స్థాయికి ఎంపికైంది. జి.లాస్యప్రియ కాంస్య పతకం దక్కించుకుంది. విజయనగరానికి చెందిన ముగ్గురు విద్యార్థులకు జాతీయ స్థాయి అవకాశం దక్కిందని శిక్షకుడు గోపాల్ తెలిపారు.

పతకాలతో క్రీడాకారులు

రీసర్వేతో రైతులకు అదనపు ప్రయోజనాలు

పాలకొండ, గ్రామీణం, వీరఘట్టం, కొమరాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న రీసర్వేతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పారదర్శకంగా భూముల వివరాలు నమోదు చేసేందుకు ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు సర్వే విభాగం(అమరావతి) డిప్యూటీ డైరెక్టర్ టి.త్రివిక్రమరావు అన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా బుధవారం పాలకొండ మండలంలోని గొట్టమంగళాపురంలో రైతులతో మాట్లాడారు. భూమికి సంబంధించి ప్రత్యేకంగా ఎల్‌పీఎం అందిస్తున్నామన్నారు. దీని ద్వారా తమ భూముల పరిస్థితిని ఎక్కడి నుంచైనా తెలుసుకునే వీలుందన్నారు. 2027 డిసెంబరు నాటికి పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 965 గ్రామాలకు 317 ప్రాంతాల్లో పూర్తయిందన్నారు. జిల్లా సర్వే అధికారి టి.లక్ష్మణరావు, డీఏవో త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరఘట్టం, కొమరాడ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

రైతుతో మాట్లాడుతున్న త్రివిక్రమరావు

పరీక్ష కేంద్రంలో చూచిరాత

ఏయూ ప్రాంగణం: ఆంధ్ర విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డిగ్రీ, పీజీ పరీక్షలలో 8 మంది విద్యార్థులు పట్టుబడ్డారు. కొత్తవలసలోని ఓ డిగ్రీ కళాశాలలో ఏడుగురు చూచి రాస్తుండగా తనిఖీ బృందం పట్టుకుంది. అక్కడే ఒక విద్యార్థికి బదులు మరొకరు రాస్తున్నట్లు గుర్తించారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ఏయూ అధికారులకు స్క్వాడ్ సిఫార్సు చేసింది. వీరిలో ఒకరికి బదులుగా పరీక్ష రాసిన వేరొక వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దూర విద్యా కేంద్రం సంచాలకుడు ఆచార్య డి.ఎ.నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి అండ

చెక్కు ఇస్తున్న ఎస్పీ తదితరులు

విజయనగరం పట్టణం: కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో బొబ్బిలి రామకోటి మరణించాడు. ఈమేరకు బాధిత కుటుంబానికి పోలీసు శ్యాలరీ ప్యాకేజ్ ప్రయోజనంగా స్టేట్‌బ్యాంక్ మంజూరు చేసిన రూ.కోటి చెక్కును ఆయన సతీమణి రమకు ఎస్పీ దామోదర్ అందజేశారు. ఏఎస్పీ పి.సౌమ్యలత తదితరులు పాల్గొన్నారు. ● రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎస్పీ నివాళులర్పించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

ఐఐటీ, నీట్ శిక్షణకు రెండు కళాశాలలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా సింహాచలం, సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని మహాత్మా జ్యోతిబా పులే వెనుకబడిన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ శిక్షణ తరగతులకు కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్లు ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఆ పాఠశాలల కార్యదర్శి మాధవీలత తెలిపారు. జమ్మాదేవిపేట సమీపంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను బుధవారం వీరు సందర్శించారు. సింహాచలంలో బాలుర, పుట్టపర్తిలో బాలికల కళాశాలలు ఏర్పాటు కానున్నాయని, వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థులు వీటిల్లో ఐఐటీ, నీట్ శిక్షణ పొందవచ్చని, ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఎక్స్ అఫీషియో కార్యదర్శి సత్యనారాయణ, మాధవీలత

చెట్టు పైనుంచి జారిపడిన వ్యక్తి మృతి

కొమరాడ, న్యూస్‌టుడే: చెట్టు పైనుంచి జారి పడిన వ్యక్తి మృతిచెందిన ఘటన కొమరాడ మండలంలో చోటుచేసుకుంది. ఏఎస్పీ రాజు తెలిపిన వివరాల ప్రకారం అల్లువాడకు చెందిన బి.సతీష్(28) మంగళవారం సాయంత్రం జీలుగ చెట్టు పైనుంచి జారిపడిన విషయం తెలిసిందే. వెంటనే కుటుంబ సభ్యులు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఆయన తల్లి బంగారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. సతీష్‌కు భార్య ప్రియాంక, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పురుగు మందు తాగిన మహిళ మృత్యువాత

జగ్గినేని గౌరి (పాతచిత్రం)

గజపతినగరం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలు తాళలేక ఓ మహిళ పురుగు మందు తాగి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిన ఘటన గజపతినగరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భూదేవిపేటకు చెందిన జగ్గినేని గౌరి(43) కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపానికి గురై మంగళవారం పురుగుమందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె కుమార్తె పూజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? జగ్గాపురం పంచాయతీ కార్యాలయం చుట్టూ వ్యర్థాలు ఉన్నాయి. - **స్థానికులు** ★ వ్యర్థాలు తొలగింపజేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

? రాజాం పురపాలిక పరిధి కొత్తవలసలో విద్యుత్తు నియంత్రికలకు పనికిరాని మొక్కలు అల్లుకున్నాయి. ప్రమాదకరంగా ఉంది. - **స్థానికులు** ★ తక్షణమే చర్యలు చేపడతాం. - **కుమార్, ఏఈ** – రాజాం పట్టణం

? రామభద్రపురంలో ప్రధాన రహదారి ఇరువైపులా కాలువలు పూర్తిగా పాడైపోయాయి. - **స్థానికులు** ★ ప్రతిపాదనలు పంపించాం. - **ప్రణయ, ఏఈ, ఆర్‌అండ్‌బీ** – రామభద్రపురం

గుంతలు పూడ్చారు

గంట్యాడ గ్రామీణం: సిరిపురం మీదుగా పెదవేమలి, రామభద్రపురం- వసాది, గొడియాడ- కొర్లాం వెళ్లే రహదారుల్లో గోతులు ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. తాత్కాలికంగా గుంతల్లో మట్టి వేసి పూడ్చారు.

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

గజపతినగరం: పురిటిపెంట మారుతీనగర్ కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడేవారు. దీనిపై వార్త ప్రచురితమవడంతో కార్యదర్శి జనార్దనరావు స్పందించారు. సిబ్బందితో తొలగింపజేశారు.

పరిసరాలు పరిశుభ్రం

రామభద్రపురం: రామభద్రపురంలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి ప్రజలు అవస్థలు పడేవారు. దీనిపై ఈనెల 22న వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. సర్పంచి రవ్వా ఈశ్వరరావు, ఈవో సూరిబాబు ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు.

దారి కనిపించింది

రాజాం పట్టణం న్యూస్‌టుడే: రాజాం పురపాలిక పరిధిలోని సారథికి వెళ్లే దారిలో రెల్లిగెడ్డ వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. పనికిరాని మొక్కలు పెరిగి దారి కనిపించడం లేదు. దీనిపై ఈనెల 24న వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. మలుపు వద్ద తుప్పలు తొలగించారు.

మామిడి రైతులకు అవగాహన

బాడంగి, న్యూస్‌టుడే: మామిడి రైతులు పూత, కాయల దశలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి చిట్టిబాబు అన్నారు. బుధవారం బాడంగి మండలం కోడూరులో యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. రామభద్రపురం ఉద్యాన అధికారి మోహన్‌కృష్ణ పాల్గొన్నారు. ★ **తెర్లాం:** రస్తాకుంటుబాయి కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసరాజు పణుకువలస సచివాలయంలో అవగాహన కల్పించారు.

బొబ్బిలి

● బొబ్బిలి ● రాజాం ● గజపతినగరం ● చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో బుధవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ★ టమాటా: 75 ★ వంకాయలు: 66 ★ దొండ: 38 ★ బీర: 55 ★ బెండ: 54 ★ కాకర: 55 ★ చిక్కుడు: 56 ★ ఆనపకాయ (ఒకటి): 30 ★ అరటి (జత): 20 ★ మునగ: 71 ★ ఉల్లి: 32 ★ బంగాళదుంపలు: 32 ★ అల్లం: 80 ★ వెల్లుల్లి: 80 ★ పచ్చిమిర్చి: 54 ★ క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

● ఎస్‌వీసీ సీతారామా: **ఆంధ్రా కింగ్ తాలూకా** ● ఎస్‌వీసీ సీతారామా మినీ: **కొదమ సింహం, పాంచ్‌మినార్** ● ఎస్‌వీసీ అప్సర: **ప్రేమంటే** – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో.. ● లక్ష్మీ: **ఆంధ్రా కింగ్ తాలూకా** ● వాసవి: **రాజు వెడ్స్ రాంబాయి** ● టీబీఆర్ స్క్రీన్-1: **12 ఏ రైల్వే కాలనీ** ● టీబీఆర్ స్క్రీన్-2: **ప్రేమంటే** – న్యూస్‌టుడే, బొబ్బిలి

పట్టణం.. సమస్యల సుడిగుండం

న్యూస్‌టుడే – చీపురుపల్లి

● చీపురుపల్లి ప్రజలకు తప్పని అవస్థలు
● ఏళ్లు గడుస్తున్నా అదే తీరు

చీపురుపల్లి పేరుకే పట్టణం. నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ దీర్ఘకాలిక సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. చాలా ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. సరైన రహదారులు, మురుగునీటి కాలువలు లేవు. తాగునీటి సమస్య తీరడంలేదు. ఎక్కడికక్కడే అపరిశుభ్రత నెలకొంటోంది. మేజర్ పంచాయతీలో ఆదాయం ఉన్నా.. ఇక్కట్లు తీరడంలేదు.

దోమలకు పునరావాసం..

చీపురుపల్లిలో 20 వార్డులు.. 36 వేలకు పైగా జనాభా ఉన్నారు. వంగపల్లి పేట, జి.అగ్రహారం, కొత్తగవిడివీధి తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు చేపట్టడంలేదు. విజయనగరం-పాలకొండ, శ్రీకాకుళం ప్రధాన రహదారుల్లో కాలువలు మురుగుతో నిండి, విపరీతమైన దుర్వాసన వస్తోంది. దోమల నివారణకు చర్యలు లేవు. మార్కెట్, లావేరు రోడ్డు, కొత్తాగ్రహారంలో చెరువులు దోమల పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయి.

మెట్టకాలనీలో అధ్వానంగా మట్టి రోడ్డు

వంగపల్లిపేటలో వీధి కాలువ దుస్థితి..

రెండు రోజులకోసారి తాగునీరు.. పట్టణంలో 5 వేల వరకు ఇంటింటి కుళాయిలు ఉన్నాయి. రెండు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. సుజలధార పథకం, గెడ్డపువలస పథకం నుంచి కొంత మేర నీరు వస్తోంది. పట్టణం కోసం ప్రత్యేకంగా పథకాన్ని నిర్మించాలని కోరుతున్నారు. జగన్నాథరాజు కాలనీలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉంది.

రహదారులు, కాలువలు లేవు..

మెట్టకాలనీలో రహదారులు, కాలువల నిర్మాణం నేటికీ జరగలేదు. ప్రభుత్వాలు మారినా నాయకులెవరూ కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు గోతులమయమయ్యాయి. మురుగు పరిసరాల్లో నిలిచిపోతోంది. తుప్పలు పెరిగిపోయి విషసర్పాలు సంచరిస్తున్నాయని వాపోతున్నారు. ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేయాల్సి ఉంది. జగనన్న లేఅవుట్‌లో సమస్యలు వేధిస్తున్నాయి. కొత్తగవిడివీధి, జి.అగ్రహారం, గవిడివీధి, వంగపల్లి పేట, పిల్లపేట, ఆంజనేయపురం తదితర ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు పాడవడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం.. మేజర్ పంచాయతీ పరిధిలోని వీధుల్లో పారిశుద్ధ్య పనులు సకాలంలో చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. కాలువలు, వీధి రహదారుల నిర్మాణానికి, తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం. – వై.ఝాన్సీరాణి, ఈవో, ఐ.రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

న్యాయవాదుల పాత్ర కీలకం

మాట్లాడుతున్న న్యాయమూర్తి శారదాంబ

రాజాం, న్యూస్‌టుడే: న్యాయవ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమని సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ అన్నారు. బుధవారం రాజాంలోని కోర్టు ఆవరణలో 'న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయసేవా సంస్థల ద్వారా ఉచితంగా న్యాయ సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి పౌరుడికి జీవించడానికి సమాన హక్కులు రాజ్యాంగం కల్పించిందని గుర్తుచేశారు. డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా అందరూ సహకరించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కె.నైమిష, బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.తిరుపతినాయుడు, ఏజీపీ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు శిక్షణ.. చీపురుపల్లి: పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా సామర్థ్యాలు, బోధన, విద్యార్థుల భద్రత, తరగతిగది ఆధారిత మూల్యాంకనం తదితర వివరాలు అంతర్జాలంలో నమోదు చేయడానికి చీపురుపల్లి డివిజన్‌స్థాయిలో 8 మండలాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు శిక్షణ ఇచ్చారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో చీపురుపల్లి పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో బుధవారం కార్యక్రమం జరిగింది. రిసోర్స్ పర్సన్లుగా కె.రామకృష్ణ, ఎం.గణపతి వ్యవహరించారు. పాఠశాలలకు సంబంధించిన సమగ్ర వివరాలు క్రోడీకరించి ఎలా పొందుపర్చాలో వివరించారు. ఎంఈవోలు ఎం.బూసినాయుడు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రసంగం.. ప్రశంసనీయం..!

రాజాం పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ప్రసంగం పోటీల్లో మాట్లాడారు. బి.ధనవి (8వ తరగతి), జి.చరిష్మ (9వ తరగతి), వి.గీతిక (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానాచార్యుడు ఎస్.ప్రభాకరరావు, ఏవో టి.ఎల్లంనాయుడు, డీన్ సుదర్శన్, సహాయ డీన్ చంద్రశేఖర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

ఉపన్యాసం.. బహుమతి సొంతం

బొబ్బిలి పట్టణంలోని రఘు జూనియర్ కళాశాలలో బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చారు. మొదటి ఏడాది విద్యార్థులు శనపతి పవన్, లెంక యూన్సీ, గంట కిశోర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల ప్రిన్సిపల్ రఘు, అధ్యాపకుడు శంకరరావు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

గోదాములో సరకులు మాయం?

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని బొబ్బిలి రహదారిలో ఉన్న పౌరసరఫరాల గోదాములో నిల్వఉంచిన సరకులు భారీగా మాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. పంచదార బస్తాలు స్టాక్ రికార్డుల ప్రకారం లేవని, అంగన్‌వాడీ కేంద్రాలకు అందించాల్సిన నూనె, బియ్యం, కంది పప్పు పొట్లాల్లోనూ మాయం చేసినట్లు సమాచారం. పర్యవేక్షణ సరిగా ఉండకపోవడంతో ఆరోపణలు ఉన్నాయి. రేగిడి తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న గంగాభవానిని గోదాము ఇన్‌ఛార్జిగా డిప్యుటేషన్‌పై నియమించారు. బాధ్యతలు తీసుకోవడానికి కూడా సంబంధిత ఉద్యోగి అందుబాటులో ఉండడంలేదని చెబుతున్నారు. ఛార్జి తీసుకుని, స్టాకు వివరాలు తెలుసుకుంటానని ఆమె తెలిపారు.

బెర్ములతో బేజారు..!

గంట్యాడ మండలం కొటారుబిల్లి కూడలి నుంచి లక్కిడాం, రావివలస, వసంత, పెదవేమలి వెళ్లే ప్రధాన రహదారి బెర్ములు కొట్టుకుపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదమరిచి రహదారి పక్కకు దిగితే ప్రమాదాలు జరిగే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు. దీనిపై గంట్యాడ ఎంపీడీవో రమణమూర్తిని వివరణకోరగా.. సమస్య పరిష్కరిస్తామన్నారు. –న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

శిథిల బస్టాండ్‌తో చింత

దత్తిరాజేరు మండలం పాచలవలస రహదారి కూడలి వద్దనున్న ప్రయాణికుల విశ్రాంతి భవనం శిథిలమైంది. పెచ్చులు ఊడుతున్నాయి. ఎవరూ పట్టించుకోవడంలేదు. ఎప్పుడు కూలుతుందోనని ప్రయాణికులు బయపడుతున్నారు. ఆరుబయట నిరీక్షించాల్సి వస్తోంది. ఎండైనా.. వర్షమొచ్చినా అవస్థలు తప్పడంలేదు. విషయం ఎంపీడీవో కిశోర్‌కుమార్ వద్ద ప్రస్తావించగా.. స్థానిక ప్రజాప్రతిధులు, ఉన్నతాధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దత్తిరాజేరు

ప్రయాణం.. ప్రమాదం

రాజాం- చీపురుపల్లి ప్రధాన రహదారిలో తిమ్మయ్యపేట వద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వాహన చోదకులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గతంలో తాగునీటి పైపులైను మరమ్మతుల కోసం తవ్వారు. అప్పటి నుంచి వదిలేశారు. రాత్రివేళ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చోదకులు వాపోతున్నారు. విషయం ఆర్‌అండ్‌బీ జేఈ నాగభూషణం వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

పట్టించుకోకపోతే ప్రమాదమే

విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో రేగిడి ఆమదాలవలసకు సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభాలకు పనికిరాని మొక్కలు చుట్టేశాయి. విద్యుత్తు తీగలు కూడా కనిపించనంత ప్రమాదకరంగా మారాయి. ఈ దారిలో పలు స్తంభాలకు ఇలానే ఉన్నాయి. వర్షం వస్తే విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగే అవకాశముందని చోదకులు వాపోతున్నారు. భయాందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే వీటిని తొలగించాలని కోరుతున్నారు. విషయం ఏఈ సురేష్ వద్ద ప్రస్తావించగా.. వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రేగిడి

సంపద కేంద్రం.. నిరుపయోగం

రాజాం మండలం గడ్డిముడిదాంలో చెత్త నుంచి సంపద కేంద్రం అలంకారప్రాయంగా మారింది. గ్రామంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఎక్కడికక్కడే కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. రహదారుల పక్కన చెత్తకు నిప్పు పెడుతున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించాలేనే లక్ష్యం నీరుగారిపోయింది. గ్రామంలో దోమలతో సావాసం చేస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయం ఎంపీడీవో ఆనందరావు వద్ద ప్రస్తావించగా.. పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి, చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

యువతకు అవగాహన కల్పించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రోహిణీరావు

బొబ్బిలి న్యూస్‌టుడే: రాజ్యాంగ విలువలపై యువతకు అవగాహన కల్పించాలని అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు అన్నారు. బుధవారం న్యాయ దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవా కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఆమె పాల్గొని మాట్లాడారు. వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్‌వీఎస్ఎస్ ప్రసాద్, బీఎస్ఆర్ మూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులు బాధ్యతగా మెలగాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు బాధ్యతగా మెలిగి, నైతిక విలువలు పెంపొందించుకోవాలని గజపతినగరం న్యాయమూర్తి ఎ.విజయ్ రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం బొండపల్లి ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం నిర్వహించారు. చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రైతులకు సీఎం లేఖను అందిస్తున్న ఎమ్మెల్యే

బాడంగి, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. బుధవారం బాడంగి మండలం పూడివలసలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటోందన్నారు. సీఎం రాసిన లేఖను రైతులకు అందజేశారు. నాయకులు తెంటు లక్ష్మునాయుడు, రవిబాబు, ఏవో సూర్యప్రకాష్ పాల్గొన్నారు. ★ **చీపురుపల్లి గ్రామీణం:** చీపురుపల్లి మండలం పెదనడిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు ప్రారంభించారు. ★ **గరివిడి:** గరివిడి మండలం ఎం.దుగ్గివలసలో రామ్‌మల్లిక్ నాయుడు రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో మాట్లాడారు.

బొబ్బిలి: పిరిడి ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్‌కు హాజరైన విద్యార్థులు

పెరుమాళి ఆదర్శ పాఠశాలలో వేషధారణలు..

వంగర: అరసాడలో మాక్ పోలింగ్

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

న్యూస్‌టుడే, బృందం: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల మాక్ అసెంబ్లీ, మాక్ పోలింగ్ ఆకట్టుకున్నాయి. పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు నివాళులర్పించారు. విద్యార్థులకు రాజ్యాంగం గురించి వివరించారు.

చీపురుపల్లి: కర్లాం ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీలో విద్యార్థులు

ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్టు

రాజాం, న్యూస్‌టుడే: వివాహిత ఆత్మహత్య కేసులో శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం కేకే రాజపురం గ్రామానికి చెందిన కంఠ మన్మథకుమార్‌ను బుధవారం అరెస్టు చేసినట్లు రాజాం ఎస్సై వై.రవికిరణ్ తెలిపారు. ఈనెల 24న రాజాం పట్టణంలోని సారథి రహదారిలో అద్దెకు ఉంటున్న ఇంట్లో సావిత్రి (44) ఉరివేసుకుని మృతి చెందింది. నిందితుడి వేధింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేశామని ఎస్సై చెప్పారు. కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండు విధించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖోలో ప్రతిభ

గరివిడి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 విభాగంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలికల ఖోఖో పోటీల్లో తోండ్రంగి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.హారిక ప్రతిభ చూపింది. ఈనెల 23 నుంచి 25 వరకు విజయనగరం విజ్జీ స్టేడియంలో జరిగిన పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి, విజయంలో కీలక పాత్ర వహించిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు అభినందించారు.

33 మంది బైండోవర్

రాజాం: అనధికార మద్యం దుకాణాలు నడుపుతూ గతంలో దొరికిన 33 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు అబ్కారీ సీఐ ఆర్.జైభీమ్ తెలిపారు. రాజాం మండలంలో 17 మంది, రేగిడిలో 16 మంది ఉన్నట్లు చెప్పారు. నిందితులను తహసీల్దార్ల వద్ద హాజరు పరిచినట్లు వెల్లడించారు.

లారీ నుంచి మంటలు

బొబ్బిలి: పట్టణంలోని ఆసుపత్రి రోడ్డులో తెర్లాం నుంచి బొబ్బిలి వైపు వస్తున్న లారీ నుంచి బుధవారం రాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. వెనుక ఉన్న లారీ చోదకుడు గమనించి వాహనం ఆపి, మంటలు అదుపు చేశాడు.

సైనికుడికి నివాళి

మెరకముడిదాం, గరివిడి, న్యూస్‌టుడే: మెరకముడిదాం మండలం గొల్లలవలసకు చెందిన అగ్నివీర్ సైనికుడు దుర్గాప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో స్నేహితులు రక్తదానం చేసి నివాళులర్పించారు. బుధవారం గ్రామంలో సంస్మరణ సభ నిర్వహించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, 32 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రెడ్‌క్రాస్ చీపురుపల్లి యూనిట్ ప్రతినిధి బీవీ గోవిందరాజులు, సామాజిక సేవకుడు రాము తదితరులు పాల్గొన్నారు.

రుణాలు వసూలు చేయాలి.. వంగర: స్త్రీనిధి రుణాల రికవరీ వేగవంతం చేయాలని ఏజీఎం వై.చిట్టిబాబు అన్నారు. బుధవారం వంగర వెలుగు కార్యాలయంలో వీవోఏలు, సీసీలతో సమీక్ష నిర్వహించారు. వంగర మండలంలో రూ.40 లక్షల వరకు రికవరీ చేయాల్సి ఉందన్నారు. ఇదివరకు గ్రూపు సభ్యులకు రూ.5 లక్షలు స్త్రీనిధి రుణం ఇచ్చేవారని, ప్రస్తుతం రూ.8 లక్షల వరకు అవకాశం కల్పించారన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మెరకముడిదాం, గరివిడి, న్యూస్‌టుడే: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలని జేసీ సేధుమాధవన్ సూచించారు. మెరకముడిదాం మండలం గర్భాం, బుధరాయవలస గ్రామాల్లో బుధవారం జరిగిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు సేవా కేంద్రాలను పరిశీలించి, ధాన్యం సేకరణపై సిబ్బందికి సూచనలిచ్చారు. ఆర్డీవో సత్యవాణి, తహసీల్దారు సులోచనరాణి, వ్యవసాయాధికారి శ్రావణి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

నాయకులతో నారాయణమూర్తి

వంగర, న్యూస్‌టుడే: తెదేపా బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర పరిశీలకుడు చౌదరి నారాయణమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం వంగర మండలం పట్టువర్ధనం గ్రామంలో పర్యటించారు. కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండలాధ్యక్షుడు పిన్నింటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో విజయనగరానికి చెందిన శ్రీచెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ స్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా ఏడీఎన్ఎస్ ప్రసాద్ వ్యవహరించారు.

బహిరంగ ఖండన ప్రకటన

ఇందుమూలకముగా యావన్మందికి ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ముదునూరు భవానీ లక్ష్మి W/O వెంకట నారాయణ మూర్తి రాజు, మెరకముడిదాం వారు నాకు ఇచ్చిన భోగట్టా అనుసరించి ఈ ఖండన ప్రకటన చేయడమైనది. నా క్లయింట్ తెలియజేయడమైనది ఏమనగా, కుసంపుడి రామచంద్రరాజు, S/O లేట్ లక్ష్మీపతిరాజు గారు తరపు న్యాయవాది కారి గోవిందరాజు గారు తేది 17-11-2025 సోమవారం ఈనాడు, సాక్షి మరియు ఆంధ్రజ్యోతి దిన పత్రికలలో ప్రకటన అనుసరించి ఈ ఖండన చేయడమైనది.

సదరు పేపరు ప్రకటన నిజం కావు, సదరు అంశాలు ఏవియు నా క్లయింటుకు బంధనకావు, సదరు అంశాలు అన్నియు కల్పితములు, ప్రకటన కోసం సృష్టించినవి. మీరు కోర్టులో వేసియున్న దావాలో నా క్లయింట్ పార్టీ కారు. క్రింద సుదహరించిన షెడ్యూలు ఆస్తి నా క్లయింటుకు హక్కు అనుభవందారి యున్నారు. సదరు ఆస్తికి నా క్లయింటుకు తప్ప అన్యులు ఎవ్వరికీ ఎట్టి హక్కులు లేవు. కుసంపుడి రామచంద్రరాజు, S/O లేట్ లక్ష్మీపతి రాజు గారు వేసిన దావా వివరములు అన్నియు కల్పితములు. సదరు మెట్టు భూమి విస్తీర్ణం గాని, హద్దులు గాని నిజంకావు అతడు ఎప్పుడు కూడా షెడ్యూలు ఆస్తితో ఎట్టి సంబంధంలు లేవు. షెడ్యూలు ఆస్తి నా క్లయింటుకు తప్ప ఎవ్వరికీ ఎట్టి హక్కు గాని అనుభవం గాని లేవు. షెడ్యూలు ఆస్తిలో, మామిడి తోట యుండగా అది తొలగించి అందులో బోర్‌వెల్, కరెంటువేయించి, గంధం చెట్లు, సరుగుడు చెట్లు, మలబారి, వేప, ఉసిరిక వగైరా చెట్లు వేసి పైప్స్ ద్వారా బోర్‌వెల్, నీటిని వేసి కూలీలువారి సహాయంతో అనుభవం చేయుచున్నారు. షెడ్యూలు భూమి చుట్టూ పోల్సువేసి గేటు పెట్టి ఎవ్వరు ప్రవేశం లేకుండా తాళం కూడా వేయించి యున్నారు. ఇప్పటికి సుమారు రూ.పది లక్షలు ఖర్చు పెట్టి పై ఉదాహరించిన చెట్లు నాటి సాగులో యున్నారు. దానిపై నా క్లయింటుకు తప్ప అన్యులుకు ఎవ్వరికీ ఎట్టి హక్కులు లేవు. నా క్లయింట్ స్వాధీన అనుభవంలో చాలా కాలం నుండి యున్నది. సదరు భూమిని నా క్లయింట్ ఎవ్వరికీ తనకాలు గాని, అగ్రిమెంటుగాని, అమ్మకములు గాని చేసి యుండలేదు. షెడ్యూల్ ఆస్తిలో నాకు తెలియకుండా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చట్ట ప్రకారం చెల్లనేరవు మరియు నా క్లయింటుకు బంధింపజాలవు. మీరు వేసియున్న పత్రికలు ప్రకటనకు నాక్లయింట్ మీపై జరిపించే సివిల్, క్రిమినల్ చర్యలుకు మీరే బాధ్యులు కాగలరని ఈ ప్రకటన మూలకముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, మెరకముడిదాం గ్రామం, సర్వే నెంబరు 349లో ఎ.4-39 సెంట్స్ మెట్టు భూమి అందులో బోర్‌వెల్, కరెంటు, గంధం చెట్లు, సరుగుడు చెట్లు, మలబార్, వేప, ఉసిరిక వగైరా చెట్లు భూమి చుట్టూ కంచెతో సహా నా క్లయింట్ హక్కు అనుభవం కల్గియున్న భూమికి హద్దులు. తూర్పు : ప్రస్తుతం కుసంపుడి రామచంద్రరాజు క్లెయిమ్ చేస్తుయున్న మెట్టు తోట, దక్షిణం: నిద్రబిల్లి గణపతి మామిడి తోట, పడమర : బల్ల త్రోవ, ఉత్తరం: ఆర్ & బి తారు రోడ్డు.

ఆర్.నాగభూషణరావు, న్యాయవాది,
చీపురుపల్లి, విజయనగరం జిల్లా
సెల్: 9440545618

తాగి వాహనం నడిపితే చర్యలు

మాట్లాడుతున్న డీఎస్పీ రాఘవులు

గుర్ల, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు హెచ్చరించారు. బుధవారం గుర్లలో ఆటో చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. చీపురుపల్లి సీఐ శంకరరావు, ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

బాడంగి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో విద్యార్థులకు ఇటీవల పలు పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం జిల్లా కేంద్రంలో అభినందించారు. బాడంగి ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.కోమలి అధికారుల అభినందనలు అందుకుంది. జేసీ సేధుమాధవన్ ప్రశంసాపత్రం అందజేశారు.

పాడి రైతుల సంక్షేమానికి చేయూత

మాట్లాడుతున్న జేడీ

రామభద్రపురం, న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూతనిస్తోందని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కె.మురళీకృష్ణ అన్నారు. రైతున్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆరికతోటలో రైతులకు అవగాహన కల్పించారు. ● బొబ్బిలి: జేడీ మురళీకృష్ణ జగన్నాథపురంలో మాట్లాడారు. ఏడీ విష్ణు, వైద్యులు అనిత పాల్గొన్నారు.

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

ఉపన్యసించారు.. విజేతలుగా మారారు

నారాయణ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానాచారిణి, ఏవో, ఆర్ఐ, ఉపాధ్యాయులు

భాష్యం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఈవో, ప్రధానాచార్యుడు

నారాయణ పాఠశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో విజయనగరంలోని రింగురోడ్డు నారాయణ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై బుధవారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకున్నారు. జె.మిధున్(తొమ్మిదో తరగతి), సి.హెచ్.శ్రావ్య అమూల్య(ఏడో తరగతి), ఎం.జశ్వంత్(ఎనిమిదో తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానాచారిణి ఎం.ప్రభావతిదేవి, పరిపాలనాధికారి ఎం.డి.యూషఫ్, ప్రాంతీయ ఇన్‌ఛార్జి కె.రవికిషోర్, ఉపాధ్యాయులు ప్రవీణ్, స్వాతి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ★ భాష్యం పాఠశాలలో జరిగిన పోటీల్లో ఐ.చంద్రహాసిని(ఏడో తరగతి), కె.అభిజ్ఞ(తొమ్మిదో తరగతి), పి.షణ్ముఖి(తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల జోనల్ ఈవో ఎన్.వేణు, ప్రధానాచార్యుడు ఎ.రామునాయుడు, ఉప ప్రధానాచార్యుడు ఎ.నీలకంఠరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు.

- న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

తాగునీరు సరఫరా

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలోని మయూరికూడలి సంతోషిమాత కోవెల ప్రాంతంలో కుళాయిలు మరమ్మతులకు గురై నీరు రావడం లేదని అక్కడివారు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను డీఈఈ నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

నాణ్యమైన విద్యుత్తు.. సరఫరా అయ్యేట్టు

విజయనగరం పట్టణం, కొత్తవలస, న్యూస్‌టుడే:

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఏపీఈపీడీసీఎల్ అధికారులు గతేడాది అక్టోబరు నుంచి ఇప్పటివరకు రూ.24.53 కోట్లతో పనులు చేపట్టారు. ఇటీవల ట్రాన్స్‌కో ద్వారా రూ.10 కోట్లతో 50 మెగావాట్ల సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు ప్రారంభించారు. దీని నుంచి ఐదేళ్లకు సరిపడా విద్యుత్తు సరఫరా అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

సోనియానగర్‌లో ఇటీవల ప్రారంభించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్

విజయనగరం నియోజకవర్గంలో ఇలా..

విద్యుత్తు కనెక్షన్లు	- 1.32 లక్షలు
రోజుకు వినియోగం	- 80 మెగావాట్లు
33/11 కేవీ సబ్‌స్టేషన్లు	- 18
నియంత్రికలు	- 3,542

నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు రూ.24.53 కోట్లతో నెట్‌వర్క్ బలోపేతానికి చర్యలు తీసుకున్నాం. పెద్దచెరువు పశ్చిమ గట్టు వద్ద రూ.5 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాం. - పి.త్రినాథరావు, ఈఈ, విజయనగరం, బి.వెంకటరావు (డీఈ), ఎస్.కోట

ఇవీ చేసిన పనులు..

విజయనగరం నియోజకవర్గ పరిధిలో రూ.10 కోట్లతో 33/11కేవీ సామర్థ్యం గల రెండు సబ్‌స్టేషన్లు మంజూరు కాగా రూ.5కోట్లతో సోనియానగర్‌లో ఒకటి పూర్తి చేశారు. మరొకటి రింగ్‌రోడ్డులో నిర్మిస్తున్నారు. రూ.3.27 కోట్లతో 33/11 కేవీ వుడా సబ్‌స్టేషన్, 5 ఎంవీఏ నుంచి 8 ఎంవీఏకు, బుచ్చెన్న కోనేరు వద్ద 8 ఎంవీఏ నుంచి 13 ఎంవీఏకు సామర్థ్యం పెంచారు. ★ రూ.2.4 కోట్లతో 11 కేవీ ఫీడర్లను సోనియానగర్‌లో మూడు, తోటపాలెం, అయ్యన్నపేట, ఇండోర్ సబ్‌స్టేషన్, పూల్‌బాగ్ కాలనీ, దాసన్నపేటలో ఏర్పాటు చేశారు. ★ అదనపు విద్యుత్తు పంపిణీకి కుమిలి నుంచి విజయనగరం వరకు 8కి.మీ. పరిధిలో 33 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్ పనులు రూ.1.2 కోట్లతో చేశారు. ★ రూ.3.66 కోట్లతో 61 నియంత్రికలు ఏర్పాటు చేశారు. మరో 52కు ప్రతిపాదించారు. 1,231 పీఎం సూర్యఘర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటితో నాలుగు మెగావాట్స్ సౌరవిద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. ★ కొత్తవలస మండలం అర్థానపాలెంలో రూ.2.8కోట్లతో 33/11 కేవీ ఉప కేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే నెలాఖరుకల్లా అందుబాటులోకి రానుంది. రెల్లి, ముమ్మనవానిపాలెం, అప్పన్నదొరపాలెం, జోడుమెరక, తమ్మన్నమెరక, కుమ్మరబంజరు, ఎన్జీవో కాలనీ, చింతలదిమ్మ, అర్థానపాలెం, కొత్తవలస, వసంత విహార్ గృహ సముదాయం తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా అవుతుంది.

తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: **ఆంధ్ర కింగ్ తాలూకా** ★ శ్రీకృష్ణ: **రాజు వెడ్స్ రాంబాయి** ★ ఆదిత్య: **కె.ర్యాంప్** ★ లీలామహల్: **ప్రేమంటే** ★ రంజనీ స్క్రీన్-1: **ఆంధ్ర కింగ్ తాలూకా** ★ శివరంజనీ స్క్రీన్-2: **12ఎ రైల్వేకాలనీ** ★ హిమగిరి: **12ఎ రైల్వే కాలనీ** ★ సప్తగిరి: **శిశు, మఫ్టీ పోలీస్**

- న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: శుద్ధవీధి ప్రాంతంలో కాలువలను శుభ్రం చేయడం లేదు. **- రవి** ★ సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం. **- కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి** - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

పక్కాగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు

మాట్లాడుతున్న పీడీ చిట్టిరాజు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులంతా బాధ్యతగా పని చేసి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని మెప్మా పీడీ జీవీ.చిట్టిరాజు కోరారు. క్షేత్రస్థాయిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో బుధవారం నగరపాలిక గుత్తేదారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పరిసరాల శుభ్రత, అనారోగ్య సమస్యలు దరిచేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. విజయనగరం, నెల్లిమర్ల పురపాలక సంఘాల పరిధిలోని మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత నగరమే ధ్యేయం

నీళ్ల సీసాలను అందిస్తున్న మేయరు విజయలక్ష్మి, కమిషనర్

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలెవరూ ప్లాస్టిక్ వాడొద్దని మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కమిషనర్ నల్లనయ్య పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నగరపాలిక కార్యాలయంలో 200 మంది ఉద్యోగులు, సిబ్బందికి స్టీల్‌తో తయారైన నీళ్ల సీసాలను అందించారు. కార్యాలయాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చనున్నట్లు చెప్పారు. ఈ క్రతువులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. సహాయ కమిషనర్ కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రేపు సరఫరా నిలిపివేత

ఎస్.కోట: మండలంలోని సంతగవిరమ్మపేట, ఇండస్ట్రియల్ 11 కేవీ ఫీడర్, పోతనపల్లి 33 కేవీ ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని విజయనగరం రూరల్ ఈఈ జి.సురేష్‌బాబు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు ఉసిరి, సంతగవిరమ్మపేట, తలారి, వినాయకపల్లి, చుక్కవానిపాలెం, దొగ్గపేట, కృష్ణాపురం, భీమవరం ప్రాంతాల్లో ఉండదన్నారు.

'ఎంఎస్‌ఎంఈలతో ముప్పు'

నిరసన తెలుపుతున్న నిర్వాసితులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎంఎస్‌ఎంఈ పార్కుల వల్ల కాలుష్యం పెరుగుతుందని ముందస్తుగా చీడిపాలెంలో బాబా క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నారా అంటూ జిందాల్ నిర్వాసితులు ఎద్దేవా చేశారు. బుధవారం బొడ్డవరలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతూ ఇవి ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్, శ్వాస సంబంధిత వ్యాధులు, చర్మ రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జిల్లా ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయాలని పట్టణ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి సురేష్ అన్నారు. బుధవారం నెల్లిమర్ల తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కె.ధనుంజయ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆర్.సురేష్, ఉపాధ్యక్షులుగా పి.సూర్యనారాయణ రాజు, కె.రామకృష్ణ, జి.ఉమామహేశ్వరరావు, ఎం.నారాయణరావు, వి.చందన, కార్యదర్శిగా ఎస్.మోహన్‌రావు, జాయింట్ కార్యదర్శులుగా ఎం.హరిప్రసాద్, ఎం.శ్రీను, ఎం.శ్రీనివాసరావు, ఎ.మాధవి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.అశోక్, కోశాధికారిగా సీహెచ్.వాసుదేవరావు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఆనంద్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి వ్యవహరించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

కురియన్ సేవలు చిరస్మరణీయం

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి వర్గీస్ కురియన్ ఎంతో కృషి చేశారని ఆదర్శ సమన్వయకర్త పి.రూపవాణి అన్నారు. ఆయన జయంతి సందర్భంగా బుధవారం నెల్లిమర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ పాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు ఎస్.శివాజీ, సమన్వయకర్త జీవీఎస్.జయపాల్‌రావు, సీనియర్ అధ్యాపకులు డా. బి.శుభ, రాఘవ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చట్టాల రద్దుకు డిమాండు

విజయనగరం ఉడాకాలనీ, ఎస్.కోట, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు, రైతు చట్టాలను వెంటనే రద్దు చేయాలని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డి.వర్మ, బి.రాంబాబు, గోపాలం, అప్పలనాయుడు, అప్పారావు, టి.వి.రమణ, రంగరాజు, సురేష్, బి.అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఎస్.కోటలో ఏపీఈయూ స్థానిక యూనిట్ కార్యదర్శి జి.రాకేష్‌వర్మ, నెల్లిమర్లలో మొయిద పాపారావు, కె.రామారావు, శ్రీరాములు నిరసన తెలిపారు.

కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

రాజ్యాంగంపై అవగాహన అవసరం

కొత్తవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో దేశ నేతల ఫొటోలతో ఏర్పాటు చేసిన స్తూపం

ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని, అవగాహనతో విలువలు అలవడతాయని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డా.ఎ.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పూల్‌బాగ్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాజ్యాంగం, వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ★ విద్యాశాఖ నిర్వహించిన పోటీల్లో విజేతలకు కలెక్టరేట్‌లో జేసీ సేధు మాధవన్, డీఈవో మాణిక్యంనాయుడు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. అంతకుముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లోనూ రాజ్యాంగ దినోత్సవం జరిపారు. -న్యూస్‌టుడే బృందం

వేపాడ: బక్కునాయుడుపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థినుల ప్రదర్శన

మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణప్రసాద్

డెంకాడ: పోలీస్ బెటాలియన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అదనపు కమాండెంట్ రాజారెడ్డి, అధికారులు

ప్రశంసాపత్రాలు, పతకాలతో విద్యార్థులు, చిత్రంలో జేసీ, డీఈవో, ఇతర అధికారులు

ఏ వీధికెళ్లినా సమస్యల తాండవమే!

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని 44వ డివిజన్ అయ్యన్నపేటలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఇక్కడ ప్రధానంగా పాఠశాలల్లో అవస్థలు కనిపిస్తున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ★ అయ్యన్నపేట ప్రవేశమార్గంలో మండల పరిషత్ విద్యాలయం ఉంది. ఇక్కడ ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. నాలుగే గదులు ఉన్నాయి. వసతి సదుపాయం లేకపోవడంతో పాత మండల పరిషత్ పాఠశాలలో ఒకటి, రెండు, ఐదు తరగతులు నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్లు కూడా కానరావడం లేదు. ★ చిన్నవీధి కృష్ణుడి మందిరం దారిలోని రెండు లైన్లలో తాగునీరు అందడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. ఇతర వీధుల్లోకి వెళ్తున్నట్లు చెబుతున్నారు. ★ శివారు ప్రాంతాల్లో అపార్టుమెంట్లు, ఇళ్లు వెలిశాయి. కానీ రోడ్లు, కాలువలు లేవు. వర్షం పడితే ఇక్కట్లు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. సమస్యల పరిష్కారంపై దృష్టిసారిస్తామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

మండల పరిషత్ పాఠశాలలో కర్రలతో నిర్మించిన ప్రహరీ

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటింది. ఇటీవల విజయవాడలో జరిగిన అండర్ -14 కబడ్డీ పోటీల్లో ఇజ్జరోతు హర్షిత ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ అధ్యాపకుడు ఎం.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు శంకరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన హర్షితతో ప్రధానోపాధ్యాయుడు శంకరరావు

రాష్ట్రస్థాయికి ఇద్దరు.. లక్కవరపుకోట: చందులూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శివరామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు పి.శ్రీరాములు బుధవారం తెలిపారు. అండర్-14 నెట్‌బాల్‌కు డి.హర్షవర్ధన్, అండర్-17 బేస్‌బాల్‌కు ఎస్.గణేష్ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ పాణి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జిల్లాలో మండల సమాఖ్యలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ పాణి అన్నారు. బుధవారం నెల్లిమర్లలో వార్షిక కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. గ్రామాల్లో సుస్థిర జీవనోపాధులు మెరుగు పరుచుకోవాలని తెలిపారు. వెలుగు అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

వైకుంఠనారాయణుడికి పూజలు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం రామనారాయణంలో బుధవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనారాయణ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు రామనామస్మరణతో భజనలు చేపట్టారు. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా నాగదేవతకు పూజలు జరిగాయి.

అధ్యక్షుడిగా ఎన్నిక

మయూరి కూడలి: ఆల్ ఇండియా కొప్పల వెలమ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా కొరుపోలు సత్యారావును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘ జాతీయ కన్వీనర్లు శంబంగిరావు, కూనిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

10 మందిపై బైండోవర్‌లు

భోగాపురం: గతంలో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తూ పట్టుబడిన పూసపాటిరేగ మండలానికి చెందిన 10 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు అబ్కారీ శాఖ సీఐ వి.రవికుమార్ తెలిపారు. మళ్లీ నిర్వహిస్తే రూ.లక్ష జరిమానా విధిస్తామన్నారు.

కరాటేలో పతకం

కొత్తవలస, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రాజమండ్రిలోని తుమ్మలోవలో నిర్వహించిన అండర్-17 అంతర జిల్లాల 69వ కరాటే ఛాంపియన్‌షిప్ 2025-26 పోటీల్లో వీరభద్రపురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.దేవిహర్షిని వెండి పతకం సాధించినట్లు హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం విద్యార్థినితోపాటు శిక్షకుడు రాజబాబును సన్మానించారు.

విద్యార్థినిని, శిక్షకుడు రాజబాబును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బాధితులను ఆదుకోవాలి

నెల్లిమర్ల: నెల్లిమర్ల-రణస్థలం రహదారి విస్తీర్ణ పనుల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని తెదేపా మండలాధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ కోరారు. బుధవారం రామతీర్థంలో బాధితులను పరామర్శించారు. రహదారి పక్కన కాలువల నిర్మాణం సక్రమంగా నిర్మించలేదని, రానున్న రోజుల్లో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. విద్యుత్తు స్తంభాలను మార్చాలని డిమాండ్ చేశారు. నాయకులు తాడ్డి సత్యనారాయణ, బాధితులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు

ఎస్.కోట: మద్యం తాగి వాహనం నడిపిన అరకు గ్రామానికి చెందిన టి.అరుణ్‌కుమార్‌కు ఎస్.కోట స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గండి అప్పలనాయుడు 3 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై దామోదర్ బుధవారం తెలిపారు. ఈ నెల 24న దేవీగూడ కూడలిలో ఎస్సై నారాయణరావుకు పట్టుబడ్డాడన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరంలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కమిషనరు పి.నల్లనయ్య అన్నారు. 27వ డివిజన్ జొన్నగుడ్డి ప్రాంతంలో రూ.29 లక్షలతో బీటీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. సీఐ సీహెచ్ షణ్ముఖరావు వివరాల మేరకు.. వేపాడ మండలం కాకులపాలేనికి చెందిన తూరుబిల్లి రాము(55) గాజువాకలోని నడుపూర్‌లో ఉంటూ విశాఖ స్టీల్‌ప్లాంట్లో క్రేన్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం స్కూటీపై విధులకు వెళ్తుండగా కొత్తవలస పరిధిలోని అప్పన్నపాలేం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టింది. తీవ్ర గాయాలవడంతో విశాఖ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, వివాహమైన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య కాంతం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు బాధ్యత ఏఎస్సై సూర్యప్రకాశరావుకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

గ్రామాల్లో ప్రచారం

విజయనగరం గ్రామీణం: కూటమి ప్రభుత్వం రైతన్నలకు చేయూతనిచ్చే కార్యక్రమాలు అమలు చేస్తోందని ఏఎంసీ అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు చెప్పారు. బుధవారం విజయనగరం మండలం ద్వారపూడిలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. గంటా పోలినాయుడు, బొద్దుల నర్సింగరావు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో నర్సింగరావు తదితరులు

నూతన కమిటీ సభ్యులకు అభినందన

రాష్ట్ర కమిటీ ఛైర్మన్‌కు అభినందనలు తెలుపుతున్న వరలక్ష్మి

ఎస్.కోట, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర నూతన కమిటీకి ఎస్.కోట బ్రాంచి ఛైర్మన్ పి.వరలక్ష్మి అభినందనలు తెలిపారు. మంగళవారం విజయవాడలోని కార్యాలయంలో రాష్ట్ర ఛైర్మన్ వైడి రామారావు, వైస్ ఛైర్మన్ రామచంద్రరావు, ప్రధాన కార్యదర్శి ఏకే ఫరీదాలను కలిసి అభినందించారు. జిల్లా ఈసీ కమిటీ సభ్యుడు డి.సూర్యారావు ఉన్నారు.

రహదారి ఛిద్రం.. అవస్థలే నిత్యం

ఛిద్రమైన కొత్తవలస-విజయనగరం రోడ్డు

కొత్తవలస-సబ్బవరం మార్గంలో ఇలా..

కొత్తవలస పట్టణ పరిధిలోని రాష్ట్ర రహదారులు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. రాకపోకలు సాగించలేని పరిస్థితి. కొత్తవలస-విజయనగరం మార్గంలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వరకు, తహసీల్దారు కార్యాలయం సమీపంలోనూ, గిడిజాల, చింతలదిమ్మ కూడలికి సమీపంలో, కొత్తవలస-సబ్బవరం దారిలో వాసవి కల్యాణ మండపం, నవతా ట్రాన్సుపోర్టు, శివాజీనగర్ ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ దారుల్లో ప్రయాణిస్తున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. చేసేది లేక స్థానికులే శిథిల భవనాల వ్యర్థాలను తీసుకొచ్చి కొన్ని గుంతలను పూడ్చారు. వీటి నిర్వహణకు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ర.భ.శాఖ లక్కవరపుకోట సెక్షన్ జేఈ ఎల్లమ్మ తెలిపారు.

- న్యూస్‌టుడే, కొత్తవలస

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి

ఎల్.కోట: సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కొత్తవలస: వీరభద్రపురంలో స్వామి దర్శనం..

ఎస్.కోట: సామూహిక కల్యాణోత్సవంలో భక్తులు

జామిలో ప్రత్యేక అలంకరణలో..

పూల్‌బాగ్‌లోని వల్లీదేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, పట్టువస్త్రాల అలంకరణలో సిటీబస్టాండ్ సుబ్రహ్మణ్యస్వామి

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో కిక్కిరిశాయి. ఉదయం నుంచే పూజలు, అభిషేకాలు, పల్లకీలో స్వామి వారి ఊరేగింపు, అన్నసమారాధనలు చేపట్టారు. వల్లీదేవీ, సుబ్రహ్మణ్య స్వామి వివాహం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజయనగరంలోని 60 అడుగుల విగ్రహాన్ని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

- న్యూస్‌టుడే, బృందం

(c) eenadu

ఊరూరా.. షష్ఠి శోభ

నడిపూడి: రథం లాగుతున్న భక్తులు

అత్తిలిలో స్వామివారు

అత్తిలి, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా అత్తిలిలో పండగ సందడి నెలకొంది. బుధవారం తెల్లవారుజాము నుంచి పూజలు ప్రారంభమయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. నడిపూడిలో శ్రీవల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

నేటి నుంచి అంతరాలయ దర్శనం పునఃప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి అంతరాలయ, ముఖ మండప దర్శనాలను గురువారం నుంచి పునఃప్రారంభించనున్నట్లు ఈవో ఎన్‌వీఎస్ఎన్ మూర్తి తెలిపారు. అంతరాలయ దర్శనానికి ఒక్కరికి రూ.500 టిక్కెట్ నిర్ణయించామన్నారు. ఒక్కో టిక్కెట్‌పై రెండు చిన్న లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఇస్తామని చెప్పారు. ప్రతి శని, ఆదివారాలు, విశేష పర్వదినాలలో రద్దీ దృష్ట్యా అంతరాలయం, ముఖ మండపం దర్శనం అనుమతించమని ఈవో వెల్లడించారు.

ఎక్కడ: ఆకివీడు.

ఏమిటి: పట్టణం నడిబొడ్డున సుమారు 5 ఎకరాల విస్తీర్ణం గల దొరగారి చెరువు.

చరిత్ర: సుమారు 25 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. పూర్వం ఈ చెరువులో నీటితోనే ప్రజలు దాహార్తిని తీర్చుకునేవారు.

ఇప్పుడు ఎందుకు: పట్టణం పెరిగింది. తాగునీటి అవసరం ఏర్పడింది. దీనిని వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు.

ఏమైంది మరి: ఒకరు చెరువును తవ్వి అప్పగిస్తానని, దాని నిమిత్తం అదనంగా వచ్చే కొంతమేర మట్టిని మాత్రమే బయటకు తరలిస్తానని చెప్పడంతో సరే నగర పంచాయతీకి ఖర్చు లేకుండా పని పూర్తవుతుందని ఊ అన్నారు.

దోచుకోమన్నట్లు ఉంది

దొరగారి చెరువును బాగు చేస్తామని..

ఇష్టారాజ్యంగా మట్టి తవ్వి తరలింపు

ఆకివీడు, న్యూస్‌టుడే

నగర పంచాయతీకి ఏటా సుమారు రూ.4 కోట్ల ఆదాయం వస్తోంది. ఈ నేపథ్యంలో చెరువులో పూడికతీతకు అయ్యే ఖర్చు పెద్ద భారం కాదు. చెరువులో అదనపు మట్టిని విక్రయించినా తవ్విన ఖర్చు కంటే ఎక్కువ ఆదాయం సమకూరుతుందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతుంది.

చెరువును లోతుగా తవ్వి మట్టిని తీస్తున్న పొక్లెయిన్

భారీగా తరలింపు?

సుమారు నాలుగు నెలలుగా పొక్లెయిన్‌తో చెరువులో మట్టిని తవ్వి ట్రాక్టర్లతో బయటకు తీసుకెళ్తున్నారు. ఒక ట్రక్కు మట్టిని రూ.600 నుంచి రూ.750 వరకు విక్రయిస్తున్నారని, ఇప్పటికే సుమారు 2 వేల ట్రక్కుల వరకు బయటకు తరలిపోయిందని స్థానికులు, నాయకులు ఆరోపిస్తున్నారు.

ట్రాక్టర్ల రాకపోకలతో ధ్వంసమైన నడకమార్గం అంచు

అటు కన్నెత్తి చూడలేదు

కొన్ని నెలలుగా పనులు జరుగుతుంటే ఒక్క అధికారి కూడా పర్యవేక్షించింది లేదు. ప్రశ్నించింది అసలే లేదు. మంచినీటి చెరువులో మట్టిని ఎంత లోతు తీయాలి అనేది ఒక లెక్క ఉంటుంది. అదేమి లేదు. ఇటీవల నాయకులు ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం పరిశీలించి మట్టి తవ్వకం పనులు చేస్తున్న వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఎలా జరుగుతున్నాయో పర్యవేక్షించాల్సిన బాధ్యత లేదా అని అధికారులను ప్రశ్నించారు. ఇక ఒక్క ట్రక్కు మట్టి బయటకు వెళ్లినా, నిబంధనల మేరకు పనులు పూర్తి చేయకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంతా ధ్వంసం

గతేడాది సుమారు రూ.35 లక్షలతో పచ్చదనం.. సుందరీకరణ సంస్థ ఆధ్వర్యంలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, సిమెంటు కట్టడాలు, చెరువు చుట్టూ ఇనుప మెస్ ఏర్పాటు చేశారు. మట్టిని తరలించే క్రమంలో ట్రాక్టర్ల రాకపోకలు కారణంగా అవన్నీ చాలా వరకు ధ్వంసం అయ్యాయి. చెరువు అభివృద్ధి పనులతో పాటు ధ్వంసం చేసిన వాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. 'భీమవరం నుంచి ప్రజారోగ్య డీఈ వచ్చి చెరువును ఎంత లోతు తవ్వాలో కొలతలు ఇస్తారు. ఆ మేరకు మట్టి తవ్విన వ్యక్తితోనే వారం పది రోజుల్లో పనులు పూర్తి చేయిస్తామని' నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు.

అంబా.. అన్నా.. ఆలకించరేమి! 6లో



పట్నంలో శివారున.. ప్రగతి చివరన..

భీమవరం ప్రకాష్‌నగర్ ఏర్పడి 20 ఏళ్లు గడిచినా ఇప్పటి వరకు తాగునీటి సదుపాయం కల్పించలేదు. 350కు పైగా కుటుంబాలు ఉన్నాయి. కాలంతో పని లేకుండా తాగునీటి ఇబ్బందులు వెంటాడుతున్నాయి.

భీమవరం పట్టణం, ఆకివీడు, నరసాపురం, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పేరుకు పట్టణాలు అయినా జీవనమంతా గ్రామీణ శివారు ప్రాంతాలను తలపిస్తోంది. జిల్లాలోని పట్నం చివర కాలనీల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. అక్కడ ఇబ్బందులను 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. వానొస్తే బురద, ఎండొస్తే గొంతెండుతోంది.. ఇలా ఒక్కటేమిటి అభివృద్ధిలో ఎప్పుడూ ఆఖరున ఉంటుందని స్థానికులు వాపోయారు.

20 ఏళ్ల కాలంలో పట్టణాలు విస్తరించాయి. పరిసర ప్రాంతాల్లోని పొలాలు ఇంటి స్థలాలుగా మారాయి. ప్రతి చోటా 10 నుంచి 13 లేఅవుట్లు ఏర్పడ్డాయి. అక్కడ వందలాది కుటుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నా మౌలిక సదుపాయాలు కల్పించలేదు. వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచిస్తానని పుర రాజమహేంద్రవరం ఆర్డీ నాగనరసింహారావు తెలిపారు.

ఇబ్బందులు అన్నీఇన్నీ కావు

✦ తాగునీటికి పలు కాలనీలకు సమీపంలోనే సర్వీసు రిజర్వాయర్లు ఉన్నాయి. అయినా పైపులైన్లు లేవు. ✦ వీధి దీపాలు వెలగవు, ప్రధాన రహదారులు ఇప్పటికీ కంకరతో రాళ్లు లేచి ప్రమాదకరంగా ఉన్నాయి. ✦ తాగునీటికి మంచినీటి ట్యాంకర్లే దిక్కు.. ఇవి కొన్నిచోట్ల నాలుగు నుంచి అయిదు రోజులకోసారి వస్తాయి. ✦ డ్రెయిన్లు లేకపోవడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతోంది. మురుగు, చెత్తతో కాలనీలు దోమల ఉద్ధృతికి నిలయాలయ్యాయి.

తాడేపల్లిగూడెం కడకట్లలోని ద్వారకా నగర్‌కు వెళ్లే దారి దుస్థితి

జనాభా 2.50 లక్షలు

జిల్లా- పశ్చిమగోదావరి పట్టణాలు- 6

సమస్యల సుడిలోని కాలనీలు– దాదాపు 17



(c) eenadu

గట్టు జారితే.. దారి గల్లంతే!

నరసాపురం మండల పరిధి మల్లవరం పెద లంక నుంచి పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం వెళ్లే కాలువ గట్టు రహదారి ఇది. ఈ ప్రాంతంలో కాలువ గట్టు దిగబడిపోవడంతో రహదారి నిలువునా చీలిపోయి ప్రమాదకరంగా మారింది. ప్రత్యామ్నాయం లేకపోవడంతో వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. - ఈనాడు, నరసాపురం

భవనమిలా.. పరీక్షలెలా..!

మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో విత్తన, భూసార పరీక్షల కేంద్రం నిర్మాణానికి 2019 జనవరిలో అప్పటి వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో దీని నిర్మాణం పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం దృష్టిసారించి ఈ భవనాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు. - ఈనాడు, మార్టేరు

ముంచుతున్నా.. మార్పు లేదు!

నరసాపురం మండలంలో పలు గ్రామాల మీదుగా ప్రవహించే దర్బరేవు మురుగు కాలువ ముత్యాలపల్లి వద్ద ఉప్పుటేరులో కలుస్తుంది. ఏళ్ల తరబడి దీనిలో పూడికను తొలగించకపోవడంతో ఏటా పల్లపు ప్రాంతాల్లో చేలు ముంపు బారిన పడుతున్నాయి. దీంతో దాదాపు మూడు వేల ఎకరాల్లో పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ డ్రెయిన్ వెంట మూడేళ్ల క్రితం కొబ్బరిమొక్కలు నాటారు. అప్పటి నుంచి కాలువలో పూడిక తొలగించకపోవడంతో మురుగు పోటెత్తింది.

కొబ్బరి మొక్కలు చెట్లుగా మారినా మెరుగుపడని డ్రెయిన్

మూడేళ్లలో ఈ మొక్కలు చెట్లుగా రూపాంతరం చెందినా కాలువ పరిస్థితి మాత్రం మెరుగుపడలేదని రైతులు వాపోతున్నారు. - ఈనాడు, నరసాపురం

ధ్రువపత్రాలు అందించి అభినందించిన నాగరాణి

విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం ఉండటం మంచిదేనని కలెక్టర్ నాగరాణి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతోపాటు ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా అమరావతిలో మాక్ అసెంబ్లీకి జిల్లా నుంచి 21 మందిని ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. వారిలో 8 మంది అర్హత సాధించారు. మిగిలిన వారికి ఆమె మెడల్స్, ధ్రువపత్రాలను అందించారు. రాజ్యాంగం గొప్పదనం గురించి వివరించారు. డీఈవో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత ఉండకూడదు: జేసీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రబీ పంటకు అవసరమైన ఎరువులను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు, వ్యాపారులతో ఆయన ఛాంబర్‌లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకు 36వేల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అవసరమన్నారు. డిసెంబరు నాటికి 8,600 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా.. ఇప్పటికే 8,300 సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కూపన్లను జిల్లాకు నిర్దేశించిన ఎరువుల మోతాదులో జిల్లా ఏడీ నంబరులో నమోదు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ కలెక్టరేట్‌కు రాక.. భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని కొన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో మార్కెటింగ్ విలువలు ఎక్కువగా ఉన్నాయంటూ గతంలోనే ఫిర్యాదులొచ్చాయి. ఈ నేపథ్యంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మాధవి(ఏలూరు) బుధవారం భీమవరంలోని కలెక్టరేట్‌కు వచ్చారు. ఆ అంశంపై జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో సమీక్ష జరిపినట్లు సమాచారం.

రేపటి నుంచి జాతీయ స్థాయి నాటిక పోటీలు

వీరవాసరం, న్యూస్‌టుడే: తోలేరు శ్రీసుబ్రహ్మణ్యేశ్వర కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 21వ జాతీయ స్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళా పరిషత్ అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ బుధవారం తెలిపారు. 27వ తేదీ నాటిక పోటీల ప్రారంభ సభలో [illegible] పాల్గొంటారన్నారు.

'నాటిక పోటీలు ఇలా.. 28వ తేదీ ఉషోదయ కళానికేతన్ కట్టపాడు వారి 'మంచి మనసులు' మద్దుకూరి ఆర్ట్స్ థియేటర్స్ చిలకలూరిపేట వారి 'మా ఇంట్లో మహాభారతం', 29వ తేదీ చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి '(అ)సత్యం', మైత్రి కళా నిలయం విజయవాడ వారి 'బ్రహ్మ స్వరూపం' 30వ తేదీ అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి 'చిగురు మేఘం', గోవాడ ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాదు వారి 'అమ్మ చెక్కిన బొమ్మ' నాటికలు ప్రదర్శితమవుతాయని నిర్వాహకులు తెలిపారు. డిసెంబర్ 1న బహుమతి ప్రదానోత్సవంలో ప్రముఖ నటుడు కోట శంకరరావు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక నాటిక పరిషత్ సమాఖ్య అధ్యక్షుడు బుద్ధాల వెంకట రామారావు పాల్గొంటారన్నారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే

అంబా.. అన్నా.. ఆలకించరేమి!

● శ్రీవారి క్షేత్రంలో గోవుల సంరక్షణపై నిర్లక్ష్యం ● సెప్టిక్ ట్యాంక్‌లో పడి మరో ఆవు మృత్యువాత

☛ ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలోని ఓ ఆవు కొండపై శిథిలావస్థలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌లో పడి బుధవారం మృతి చెందింది.

☛ గత నెల 30వ తేదీన శ్రీవారి సప్తగోకులం వద్ద రెండు గోవులు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వాటితో పాటు మూడు పాములు కూడా మృత్యువాత పడ్డాయి. పాముల కాటుతోనే ఆవులు మృతి చెంది ఉంటాయని ఆలయ అధికారులు చెప్పుకొచ్చారు. పోస్టుమార్టం నివేదికలో విద్యుదాఘాతంతోనే ఆవులు చనిపోయినట్లు తేలింది. ఈ ఘటనపై ఆలయ ఈవో ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

☛ రెండు నెలల కిందట శ్రీవారి గోశాలలో ఆవు ఈనిన తర్వాత గుడ్ల మెయ్యి వచ్చి మృతి చెందింది. గోవులకు సరైన పోషకాలు అందక, బక్కచిక్కిపోవడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని పశువైద్యులు చెబుతున్నారు.

ద్వారకాతిరుమల శ్రీవారి గోశాలలోని ఆవుల సంరక్షణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. దీంతో గోవులు మృత్యువాత పడిన ప్రతిసారి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. శ్రీవారి గోశాలలో 300పైగా గోవులు ఉన్నాయి. వీటి సంరక్షణ నిమిత్తం దాదాపు 40 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. దేవస్థానం శ్రీవారి గోసంరక్షణ ట్రస్టు ఏర్పాటు చేసి భక్తుల నుంచి విరాళాలు సేకరిస్తోంది. శ్రీవారి గోశాల నుంచి గోవులను రైతులకు దత్తత ఇవ్వడం, రైతుల వద్ద నుంచి గోవులను దానం తీసుకోవడం వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేవస్థానం గోవును దానం తీసుకునే సమయంలో దాని పోషణ నిమిత్తం రైతు నుంచి రూ.10,116 తీసుకుంటున్నారు. గోవులకు అందించే మేత, సంరక్షణ విషయంలో మాత్రం సరైన

శ్రద్ధ తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కప్పిపుచ్చే ప్రయత్నాలు.. ప్రమాదాలకు గురై గోవులు మృతి చెందినప్పుడు అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం లేదు. ఆవులు కుమ్ముకోవడం వల్ల అవి వెళ్లి సెప్టిక్ ట్యాంక్ మీద పడటంతో పైమూత విరిగి ఆవు అందులో పడి మృతి చెందిందని ఆలయ ఈవో ఎన్వీ ఎస్ఎన్ మూర్తి చెప్పడం గమనార్హం.

చర్యలు తీసుకుంటాం

గత నెలలో రెండు ఆవులు చనిపోయిన విషయంపై పోస్టుమార్టం నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని ఆ విభాగం ఏఈవో దుర్గారావు తెలిపారు. ఇప్పటి వరకు ఆ నివేదిక చూడలేదని చెప్పారు.

28న తణుకులో అప్రెంటిస్‌షిప్ మేళా

ఉండి, న్యూస్‌టుడే: తణుకు ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ ఆవరణలో ఈనెల 28న అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఐటీఐ జిల్లా ప్రధానాధికారి ఆనంద్ వేణుగోపాల్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ/ ప్రైవేటు ఐటీఐల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన యువత తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో తణుకు ఆంధ్రా షుగర్స్ నందు 28వ తేదీ ఉదయం 10 గంటలకు నేరుగా హాజరుకావాలని ఆయన కోరారు.

ఎంఈవోపై డీఈవోకు ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉండి ఎంఈవో-1 నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ డిసెంబరు 2న ఎంఈవో కార్యాలయం ఎదుట జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహిస్తామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్ విజయరామరాజు తెలిపారు. ఎంఈవో-1కు యూటీఎఫ్ మండల శాఖ ఇచ్చిన మెమోరాండంకు సమాధానం ఇవ్వడంలేదని డీఈవో ఇ. నారాయణకు బుధవారం ఫిర్యాదుతో పాటు ధర్నా వివరాలు తెలియజేశామన్నారు. బాబ్జి, రామకృష్ణంరాజు, కె.వామనమూర్తి, శివ రామరాజు, భవానిప్రసాద్, స్వామి, నాగబాబు, త్రిమూర్తులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన షష్ఠి సంబరం

నాగమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

ఆలయ ప్రాంగణంలో కిక్కిరిసి ఇలా...

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి బుధవారం తెల్లవారు జామునుంచే భక్తులు పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. చిన్నారుల కోలాట భజన ఆహూతులను అలరించింది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నాగమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మానవత అత్తిలి శాఖ ఆధ్వర్యంలో చిన్నారులు, వృద్ధులకు పాలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంగుల రాట్నాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయిసేవా సంస్థ భక్తులు సేవలు అందించారు. స్వామివారి ప్రసాదాన్ని 50 వేల మందికి పైగా భక్తులు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే వాసుబాబు తదితరులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని సత్కరించి స్వామివారి జ్ఞాపికలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

సందడిగా.. హుందాగా!

వల్లూరు పాఠశాలలో మాక్ అసెంబ్లీ

స్పీకర్ స్థానంలో విద్యార్థిని

ఆచంట, న్యూస్‌టుడే: 'మంత్రి గారు మీ ప్రశ్నకు సమాధానం చెబుతున్నారు కదా.. మీరు దయచేసి కూర్చోండి' అంటూ స్పీకర్ సూచన. ఇంతలోనే మంత్రి స్థానంలో విద్యార్థి జోక్యం చేసుకుంటూ అధ్యక్షా.. గౌరవ విపక్ష సభ్యుడు విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్యను హౌస్ దృష్టికి తీసుకొచ్చారు.. విద్యాభివృద్ధికి ఎంత చేసినా తక్కువే అధ్యక్షా.. మేం విద్యార్థులకు చేసిన మంచి గురించి చెబుతున్నాం. అనవసర వాదనలకు తావు లేకుండా సభ్యులంతా హుందాగా ప్రవర్తించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నా..' అంటూ ముక్తాయింపు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచంట మండలం వల్లూరు ఎంపీపాలెం పాఠశాలలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించగా విద్యార్థులు ప్రజాప్రతినిధులు, మంత్రులు, స్పీకర్ పాత్రల్లో ఒదిగిపోయారు. అనవసర వాదనలతో విలువైన సభా సమయాన్ని వృథా చేయకుండా ప్రజా సమస్యలు, విధానపరమైన అంశాలను మాత్రమే సభ్యులు ప్రస్తావించాలంటూ స్పీకర్ స్థానంలో ఉన్న విద్యార్థిని సభ్యులకు సూచిస్తూ సభను నడిపిన తీరు ఆకట్టుకుంది.

సామాజిక మాధ్యమాల్లో పోస్టుల వివాదం

ఆకివీడు, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ వ్యక్తిని బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆకివీడులోని ఓ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి ఒకరు సామాజిక మాధ్యమాల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడైన ఓ నాయకుడిపై 'గత కొంతకాలంగా ఎమ్మెల్యే అనుచరుడు షాడో ఎమ్మెల్యేగా కొనసాగుతూ.. కార్యకర్తలపై దురుసుగా.. విలువ లేకుండా ప్రవర్తిస్తున్నాడు' అని పోస్టులు పెట్టడంతో వివాదం నెలకొంది. దీనిపై ఆగ్రహించిన సదరు వ్యక్తి విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే వార్డు ఇన్‌ఛార్జిని అదుపులోకి తీసుకున్నారు. విషయం పెద్దది కాకుండా అదే పార్టీకి చెందిన స్థానిక నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆయన్ను విడిపించినట్లు సమాచారం.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 242.

ఉపాధ్యాయులతో జిల్లా నుంచి అసెంబ్లీకి వెళ్లిన విద్యార్థులు

అసెంబ్లీలో అడుగుపెట్టిన విద్యార్థి ఎమ్మెల్యేలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీకి జిల్లా నుంచి 8 మంది విద్యార్థులు హాజరయ్యారు. నియోజకవర్గం నుంచి ఒకరు చొప్పున వై.జోయిసి, కోడెల్లి సరిత, ఎ.శ్రీవర్షిణి, పి.గుణశివరామ్‌కుమార్, ఎ.సత్య, ఎం.శ్రీమహాలక్ష్మి, పి.గాయత్రిదుర్గ ఉన్నారు. అదనంగా సింగలూరి కోమలి సత్యశ్రీ వెళ్లారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. వారిలో పాలకొల్లుకు చెందిన ఎ.శ్రీవర్షిణి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరించారన్నారు.

సెక్టోరల్ అధికారుల నియామకం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో నూతన సెక్టోరల్ అధికారులు నియమితులయ్యారు. ఇప్పటి వరకు సీఎంవోగా పని చేసిన రవీంద్ర స్థానంలో యెహోషువా, ఏఎల్ఎస్ సమన్వయకర్తగా విధులు నిర్వర్తించిన రాధాకృష్ణ స్థానంలో ఎస్.నాగేశ్వరరావు, ఏఎస్వోగా పని చేసిన రమేశ్ స్థానంలో ఆర్.రామకృష్ణారావు నియామకం అయ్యారు.

ఫారం నెం.I

ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా)

తణుకు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన

అభ్యంతరాలు మరియు సూచనలు కోరడమైనది.

ఆర్.సి.నెం. 721/PLNG/EUDA/2025 తేది: 26-11-2025

ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్-2016లోని సెక్షన్ 12, సబ్-సెక్షన్ (1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్-2018లోని రూలు 16, సబ్-రూలు (3) క్రింద జారీచేయబడిన నోటీసు.

1. ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా) పరిధిలోని తణుకు మున్సిపాలిటీనకు, ఈ దిగువ కనబరచిన షెడ్యూలులోని విస్తీర్ణముకు తయారు చేయబడిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లానును, ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూల్స్ - 2018లోని రూలు 16, సబ్-రూల్ (3) క్రింద ప్రచురించడమైనది.
2. శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, పశ్చిమ గోదావరి జిల్లా, శ్రీయుత ఉపాధ్యక్షులు, ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా), ఏలూరు, శ్రీయుత కమిషనర్, తణుకు మున్సిపాలిటీ, శ్రీయుత తహసీల్దార్, తణుకు, ఇరగవరం మండలాలు మరియు శ్రీయుత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తణుకు మరియు ఇరగవరం వారి కార్యాలయములలో ప్రచురించిన డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రతిపాదనలకు చెందిన మ్యాపును ఎటువంటి రుసుము చెల్లించకుండా సందర్శించవచ్చును.
3. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను ప్రతిపాదనలయందు ఆసక్తిగలవారు ఎవరైననూ, తమ అభ్యంతరాలను మరియు సూచనలను శ్రీయుత ఉపాధ్యక్షులు ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (యుడా) ఏలూరు వారికి లేదా శ్రీయుత కమిషనర్, తణుకు మున్సిపాలిటీ వారికి వ్రాతపూర్వకముగా గానీ లేదా ఇ-మెయిల్ vceluda.tanuku.mp.objcts.suggns@gmail.com లేదా tanukumasterplan2025@gmail.com ద్వారాగాని ఈ నోటీస్ ప్రచురించిన తేది నుండి 30 రోజులలోగా అనగా తేది 26-11-2025 నుండి 25-12-2025 లోపు పంపవచ్చును.

తణుకు ప్రతిపాదిత జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాను ఏరియా సరిహద్దులు:

ఉత్తరం: సత్యవాడ, చిలకపాడు, మోర్త గ్రామములు
తూర్పు: వెలగదుర్రు, తాడిపర్రు, పెరవలి, తూర్పువిప్పర్రు గ్రామములు
దక్షిణం: సూరంపుడి, ఇరగవరం, సోమరాజు ఇల్లిందలపర్రు, పాలి, యర్రాయి చెరువు గ్రామములు
పడమర: అత్తిలి, బల్లిపాడు, గుమ్మంపాడు, వరిఘేడు, దువ్వ, సూర్యారావుపాలెం గ్రామములు

సం/- **ఉపాధ్యక్షులు**
ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ, ఏలూరు.

ఏలూరులో నేరం..

మహారాష్ట్రలో అరెస్టు

రెండేళ్ల తర్వాత పట్టుకున్న పోలీసులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కన్న కూతురిపై అత్యాచారానికి పాల్పడి పోక్సో కేసులో అరెస్టయిన నిందితుడు.. బెయిల్‌పై బయటకొచ్చి ఇతర రాష్ట్రానికి పరారై పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్నాడు. ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఆదేశానుసారం నిందితుడిని పట్టుకునేందుకు డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. చివరకు అతడి ఆట కట్టించారు. పోలీసుల కథనం మేరకు.. ఏలూరు మూడో పట్టణంలో నివాసముంటున్న 33 ఏళ్ల యువకుడు సెంట్రింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. 2022లో తన పన్నెండేళ్ల కుమార్తెపై రెండు సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న భార్య ఫిర్యాదు మేరకు మూడో పట్టణ పోలీసులు అప్పట్లో రెండు పోక్సో కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్ విధించారు.

బెయిల్‌పై బయటకొచ్చి.. ఆ తర్వాత నిందితుడు బెయిల్‌పై బయటకొచ్చి కుటుంబాన్ని విడిచిపెట్టి పరారయ్యాడు. కోర్టు వాయిదాలకు రాకపోవడంతో న్యాయమూర్తి నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేశారు. దాంతో అతడిని ఎలాగైనా పట్టుకోవాలని పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి రంగంలోకి దిగారు. మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది మహారాష్ట్రలోని సోలాపూర్, పుణె జిల్లాల్లో విస్తృతంగా గాలించారు. నిందితుడు సోలాపూర్ జిల్లా చికల్‌టీ గ్రామ సమీప ఉజ్జయిని జలాశయం పరిసరాల్లో ఉంటున్నాడని.. అక్కడ చేపలు పట్టుకుంటూ జీవిస్తున్నాడని తెలుసుకున్నారు. ఈ నెల 25న అక్కడికి చేరుకొని అరెస్టు చేశారు. బుధవారం నిందితుడిని ఏలూరు తీసుకొచ్చారు.

మహిళపై అత్యాచారం..

నిందితుడికి పదేళ్ల జైలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భర్తతో విభేదించి ఒంటరిగా ఉంటోన్న ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడో యువకుడు.. ఆపై పెళ్లి చేసుకుంటానని మాయమాటలతో నమ్మించి మోసం చేశాడు. నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అధికారుల కథనం మేరకు.. జంగారెడ్డిగూడెం బైపాసు రోడ్డులోని శ్రీనివాసపురం గాంధీనగర్‌కు చెందిన సీరం సురేశ్.. అదే ప్రాంతానికి చెందిన భర్తతో మనస్పర్థలొచ్చి ఒంటరిగా ఉంటున్న మహిళకు మాయమాటల చెప్పి దగ్గరయ్యాడు. 2022లో ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయంపై పంచాయితీ జరగ్గా.. పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. ఆపై ముఖం చాటేసి మోసం చేశాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. సీరం సురేశ్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసు తుది విచారణను జిల్లా కోర్టు అయిదో అదనపు సెషన్స్ జడ్జి మురళీకృష్ణ బుధవారం చేపట్టారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

బుట్టాయగూడెం ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ఎంపీపీ కారం శాంతిపై బుధవారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మేరకు బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ రమణ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మొత్తం 15 మంది ఎంపీటీసీ సభ్యులకు గానూ పదకొండు మంది హాజరై అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు. ఇందుకు సంబంధించిన నివేదిక ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఆర్డీవో రమణ తెలిపారు. ఎంపీడీవో కె.జ్యోతి సమావేశంలో పాల్గొన్నారు.

హాజరైన సభ్యులు

అసలు కారణమిది.. మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు గానూ, తెదేపా నుంచి ఒకరు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి ఇద్దరు, వైకాపా నుంచి 12 మంది ఎంపీటీసీ సభ్యులుగా ఉన్నారు. వైకాపాకు చెందిన కారం శాంతి ఎంపీపీగా ఉన్నారు. ఎంపీపీ, ఆమె భర్త మండలంలోని అభివృద్ధి పనులు, నిధుల వెచ్చింపు తదితర అంశాలను మిగిలిన సభ్యులకు చెప్పడం లేదని, ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారని ఆరోపిస్తూ సొంత పార్టీ సభ్యులు అవిశ్వాసాన్ని కోరుతూ సెప్టెంబరులో ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు ఆర్డీవో అవిశ్వాస తీర్మానానికి సభ్యులకు నోటీసులు ఇచ్చి సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీపై అవిశ్వాసం నెగ్గడంతో తదుపరి పరిణామాలపై ఉత్కంఠ చర్చ జరుగుతుంది.

మానవత్వం చాటుకున్న మంత్రి

కలపర్రు(పెదపాడు), న్యూస్‌టుడే: జిల్లాలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని.. తిరిగి విజయవాడ వెళ్తున్న క్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ మానవత్వం చాటుకున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి.. తన కాన్వాయ్‌ను ఆపి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. పెదపాడు మండలం కలపర్రు వద్దనున్న ఓ హోటల్‌లో పెదవేగి మండలం అమ్మపాలేనికి చెందిన నక్షత్రమ్మ కార్మికురాలిగా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా.. మార్గం మధ్యలో మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. ఇదే సమయంలో విజయవాడ వెళ్తున్న మంత్రి.. క్షతగాత్రులను చూసి కాన్వాయ్ ఆపి వారి వద్దకెళ్లి మాట్లాడారు. 108 వాహనానికి సమాచారమిచ్చి... అంబులెన్స్‌లో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆయన విజయవాడ బయలుదేరి వెళ్లారు.

గాయపడిన మహిళతో మాట్లాడుతున్న మనోహర్

టెట్ మినహాయింపు ఇవ్వాలని వినతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు బుధవారం ఎస్టీయూ నాయకులు భీమవరంలో వినతిపత్రం అందించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎస్టీయూ రివ్యూ పిటిషన్ దాఖలు చేసిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దాఖలు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ కోరారు. ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేయకుండా ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సాయి వర్మ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాలతో జీవితానికి బాటలు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చిన్న ఉద్యోగమైనా బాధ్యతలు చేపట్టి నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో జీవితానికి శాశ్వత బాటలు వేసుకోవడానికి తొలి మెట్టుగా ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. మెప్మా సంస్థ ఆధ్వర్యంలో నిపుణ సంస్థ సహకారంతో స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఇంటర్వ్యూల అనంతరం ఎంపిక పత్రాలను అభ్యర్థులకు అందజేశారు. కలెక్టర్ నాగరాణి, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ పనుల దృష్ట్యా పలు రైళ్ల రద్దు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్ పరిధిలోని గోదావరి, రాజమహేంద్రవరం, కడియం సెక్షన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా వచ్చే ఏడాది జనవరిలో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైలు నంబరు 12717/12718 విజయవాడ-విశాఖపట్నం (జనవరి 29వ తేదీ నుంచి 31 వరకు),

67262/67261 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ)
17249/17250 రేణిగుంట-కాకినాడ పోర్ట్(28, 29 తేదీల్లో)
17239/12240 గుంటూరు-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 31 వరకు),
12805/12806 లింగంపల్లి-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30 వరకు),
17480/17479 తిరుపతి-పూరి(27, 28 తేదీల్లో),
12775/12776 కాకినాడటౌన్-లింగంపల్లి(27, 28 తేదీల్లో),
22708/22707 విశాఖపట్నం-తిరుపతి(28, 29 తేదీల్లో),
17257/17258 విజయవాడ-కాకినాడపోర్ట్(29వ తేదీ నుంచి 31 వరకు),
67201/67202 విజయవాడ-రాజమహేంద్రవరం(29వ తేదీ),
17219/17220 మచిలీపట్నం-విశాఖపట్నం(28వ తేదీ నుంచి 30వరకు)
22875/22876 గుంటూరు-విశాఖపట్నం(31వ తేదీ)

యువకుడికి దేహశుద్ధి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం చినరంగనిపాలెం కూడలి దగ్గర కత్తులతో యువకులు హల్‌చల్ చేశారు. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణంలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థకు చెందిన విద్యార్థినులు నడిచి వెళ్తుండగా.. ఓ యువకుడు అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో విద్యార్థినుల్లో ఒకరు ఆ యువకుడిని పట్టుకుని కొట్టడంతో అవమానానికి గురైనట్టు భావించి తన స్నేహితులకు ఫోన్ చేశాడు. వాళ్లు కత్తులతో వచ్చిన తర్వాత విషయం తెలుసుకుని వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ విషయమై సీఐ ఎం.నాగరాజు మాట్లాడుతూ.. సమాచారం రావడంతో సంఘటన స్థలానికి వెళ్లామన్నారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు. సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలిస్తున్నామన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE
2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్ స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ 9396999669.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

(c) eenadu

భీమవరం

● భీమవరం ● ఉండి

వరకట్న దురాచారాన్ని రూపుమాపాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోతి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వరకట్నం ఇవ్వడం.. తీసుకోవడం రెండూ చట్టరీత్యా నేరమని భీమవరం రెండో అదనపు జుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ ఎన్.జ్యోతి అన్నారు. వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా భీమవరం మండలం గొల్లవానితిప్పలో బుధవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా ఆ దురాచారాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయవాదులు బోకూరి విజయరాజ్, అంబేడ్కర్, విజయలక్ష్మి, నాగరాజు, సుధీర్, సర్పంచి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

ఆకివీడు, న్యూస్‌టుడే: గుమ్ములూరు శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్‌గా కరిరి శ్రీనివాసరావు, సభ్యులుగా సీహెచ్ రామలక్ష్మి, కె.లక్ష్మి, ఎం.ఎరుకమ్మ, బి.విజయలక్ష్మి, ఎస్.నరసింహం, ఎం.పెదగోవర్ధన్, కె.వీరవెంకట సత్యనారాయణ, ఎన్.శ్రీనివాసశర్మ, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా పి.వెంకటబ్రహ్మాచార్యులు ప్రమాణం చేసి, బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయశాఖ ధృవ్యశ్రీ కోపల్లె సాయిబాబా, ఆకివీడు సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుడు మద్దినేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? రెండో పట్టణంలో డీఎన్ఆర్ కళాశాల వెళ్లే రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలి. దుమ్ముతో ఇబ్బంది పడుతున్నాం. - ప్రసాద్, కుమార్‌బాబు

? పై వంతెన పక్కన ఉన్న దారి పొడవునా.. గుంతలున్నాయి. ప్రస్తుతం వాహన రద్దీ ఎక్కువగా ఉంది. వెంటనే మరమ్మతులు చేయించాలి. - సీహెచ్ రంగారావు, సీపీఎం నాయకుడు

✔ గుంతలు పూడ్చినాం. రెండో పట్టణంలో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వెంటనే పూర్తి చేస్తాం. - పి.త్రినాథరావు, ఎంఈ

ఉండి, న్యూస్‌టుడే: ? మా ప్రాంతంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. రాత్రి పూట చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. - సునీల్, ఏపీజీ

✔ పరిశీలించి ఆయా చోట్ల వీధి దీపాల పునరుద్ధరణ పనులు చేయిస్తాం. - అనిల్‌కుమార్, గ్రామ కార్యదర్శి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ? పట్టణంలో యనమదుర్రు గట్టు వెంబడి ఇష్టారాజ్యంగా చెత్త వేస్తున్నారు. - బాలాజీ

✔ పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఏఈ

వీధి దీపాలకు మరమ్మతులు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ఈనెల 20న 14వ వార్డు భీమవరం వారి వీధి, మినీ శర్మీ వీధిలో పలు చోట్ల వీధి దీపాలు వారం రోజులుగా రాత్రి వేళ వెలగకపోవడంతో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యను, 25న గునుపూడి 13వ వార్డులో నల్లంవారివీధిలో ప్రధాన రహదారిలో పలుచోట్ల వీధి దీపాలు వారం నుంచి వెలగకపోవడంపై 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక 'ఈనాడు'లో ప్రచురితమైన సమస్యపై పురపాలక ఏఈ సాంబశివరావు స్పందించారు. బుధవారం పరిశీలించి మరమ్మతులు చేయించారు.

డ్రెయిన్ల తవ్వకం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పాతబస్టాండ్ ప్రాంతంలో మురుగు వెళ్లేలా డ్రెయిన్లు తవ్వించారు. కొన్ని నెలలుగా మురుగు, వర్షపు నీటితో నిండి ఉండేది. ముంపు ఇబ్బందులపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన పురపాలక అధికారులు మురుగును ప్రధాన డ్రెయిన్లలో కలిపేలా పనులు పూర్తి చేయించారు.

శాశ్వతమా.. తాత్కాలికమా..

కలెక్టర్ ఆదేశంతో ఆక్రమణలు తొలగిస్తున్న పురపాలిక

సంపూర్ణంగా సాగితేనే సమస్య పరిష్కారం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం భీమవరం పట్టణంలో రహదారుల ఆక్రమణల తొలగింపు ప్రక్రియ మొదలైంది. కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, అధికారులు మంగళవారం పట్టణంలోని పలు రహదారుల్లోని ఆక్రమణలను పరిశీలించారు. వాటిని తక్షణం తొలగించాలనే ఆదేశాలతో పురపాలక అధికారులు చర్యలు చేపట్టారు. వాటికి అడ్డంకులు ఏమీ కలగకుండా సంపూర్ణంగా సాగితే పట్టణంలో ప్రయాణం రయ్‌మంటూ సాగుతుంది.

స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగిస్తున్న వ్యాపారులు

30 ఏళ్ల కిందట..

భీమవరం పట్టణం నరసాపురం డివిజన్‌లో ఉన్నప్పుడు.. సబ్‌కలెక్టర్‌గా ఎం.టి కృష్ణబాబు 1996లో పనిచేసినప్పుడు పట్టణంలోని రహదారుల విస్తరణ పనులు జరిగాయి. అప్పట్నుంచి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. జిల్లాల పునర్విభజన అనంతరం నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పి.ప్రశాంతి హయాంలో పట్టణంలోని రహదారుల పక్కన నడక దారులు, పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం వాటిపైనా దుకాణాలు ఏర్పాటు చేసి ఆక్రమించారు.

రహదారులపైకి..

జాతీయ, రాష్ట్ర రహదారులు 19 కిలోమీటర్ల పొడవునా, డ్రెయిన్లు 381.19 మీటర్లు ఉన్నాయి. డ్రెయిన్లను 80 శాతం కప్పి ఆక్రమణలున్నాయి. వాటిపై 343 ఆక్రమణలను గతంలో గుర్తించి నోటీసులు ఇచ్చారు. ఇప్పటికీ వాటిని తొలగించలేదు. రహదారి అంచుల వరకు శాశ్వత నిర్మాణాలు చేపట్టారు. రహదారి ఆక్రమించి చిరు వ్యాపారులకు అద్దెలకు ఇచ్చారు. ఆయా దుకాణాల్లో సరకులు కొనుగోలు చేసేందుకు వచ్చేవారితో సగం మేర రోడ్డు మూసుకుపోతుంది. ఫలితంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

అమ్మో అనిపించేలా..

మంగళవారం కలెక్టర్ పరిశీలన సమయంలో శాశ్వత అక్రమ నిర్మాణాలను చూసి పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసు, పురపాలక అధికారులు ఆగమేఘాలపై రహదారుల ఆక్రమణలను తొలగించే పనులు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగిస్తున్నామని పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

మీ కోసం ఫిర్యాదుపై విచారణ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పేరిట నిధులు దుర్వినియోగం చేశారంటూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం)లో వచ్చిన ఫిర్యాదుపై ఎంపీడీవో వైద్యనాథ్ బుధవారం పరిశీలించారు. గ్రామంలోని 2వ వార్డులో సిమెంటు రహదారిపై మళ్లీ సిమెంటు రహదారి నిర్మించారని, సంత మార్కెట్‌లో రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయంటూ వచ్చిన ఫిర్యాదులతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో విచారణ చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి అందిస్తామన్నారు.

29న భీమవరంలో జాబ్ మేళా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు చేరువ చేయడమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 28 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. మూడు వేల ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. 18-35 ఏళ్లలోపు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

హిందూ సమ్మేళనాల విజయవంతానికి పిలుపు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 1 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ మంతెన రామచంద్రరాజు తెలిపారు. దినమనవరంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్‌కే నగర్, చినఅమిరం బస్తీలు కలిపి వచ్చే నెల 2న పెద్ద ఎత్తున సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. వాటిని విజయవంతం చేయాలని కోరారు.

అన్నదాతల సేవకు రైతన్నా మీ కోసం

పాలకోడేరు, న్యూస్‌టుడే: రైతులను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం పాలకోడేరు మండలం కుముదవల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు భూపతిరాజు సత్యనారాయణ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, మెలకువలపై రైతులతో చర్చించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏడీఏ కేఎస్ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ నాగరాణి, అధికారులు

వ్యవసాయ రంగ ప్రగతికి కృషి

ప్రచారం చేస్తున్న సీతారామలక్ష్మి తదితరులు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని పాలిటెక్నిక్ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏపీ మహిళా ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత అన్నారు. భీమవరం మండలం ఆనకోడేరులో బుధవారం జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. వారికి అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్ము చేరుతోందన్నారు. కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, షబీనాబేగం, మాదాసు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ను స్మరించుకోవాలి

భీమవరం పట్టణం, ఆకివీడు, భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను స్మరించుకోకుండా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకోలేమని మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి డాక్టర్ బి.లక్ష్మీనారాయణ అన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం విష్ణు ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం- సామాజిక బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ, సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)ఎం.సుధారాణి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) పి.హనీష, రెండో అదనపు జుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ ఎన్.జ్యోతి, జిల్లా సామాజిక సంక్షేమ అధికారి ఎన్.వి.అరుణకుమారి, సబ్‌డివిజనల్ పోలీసు అధికారి బి.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ★ మండపాడు వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగం ప్రాముఖ్యతను ప్రిన్సిపల్ కె.సుజాత విద్యార్థులకు వివరించారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ★ భీమవరం స్థానిక వైఎస్ఆర్ ప్రధాన శాఖ గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, పలువురు చదువరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, తదితరులు

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

పాలకోడేరు, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వేండ్ర జడ్పీ ఉన్నత పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. కార్యక్రమంలో జీవీవీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పాలా వెంకట చలపతి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కడలి వెంకట ఫణి కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డంతా గోతులు.. ప్రయాణికుల వెతలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం పెదకాపవరం నుంచి నిడమర్రు మండలం క్రొవ్విడి వరకూ ఉన్న నాలుగు కిలోమీటర్ల ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రూ.23 కోట్లు నిధులు మంజూరైనా రెండేళ్లుగా నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. భారీ గోతుల్లో వాహనాలు వచ్చే పరిస్థితి లేక చోదకులే గోతులను పూడ్చేందుకు యత్నించారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలని చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్అండ్‌బీ జేఈ శ్రీహరిరాజు దృష్టికి తీసుకెళ్లగా వీలైనంత త్వరలో రోడ్డు బాగు చేస్తామని తెలిపారు.

ధాన్యం దిగుమతుల్లో జాప్యం వద్దు

మార్టేరు, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రైసు మిల్లుల వద్ద ఏమాత్రం జాప్యం లేకుండా వేగంగా ధాన్యాన్ని దిగుమతి చేసి వాహనాలను వెనక్కి పంపాలని కస్టోడియన్ యంత్రాంగాన్ని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆలమూరు, పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామాల్లో రైస్ మిల్లులను బుధవారం ఆయన పరిశీలించారు. ట్రక్కు షీట్లను పరిశీలించి రోజుకు ఎన్ని వాహనాలు వస్తున్నాయి, ధాన్యం దిగుమతికి ఎంత సమయం పడుతుందని ఆరా తీశారు.

సౌకర్యాలు కల్పిస్తే.. మనోళ్లే ఛాంపియన్స్

● ప్రాంగణాలున్నా.. నిరుపయోగం ● క్రీడల్లో విద్యార్థుల వెనుకంజ

☛ ఎన్నార్పీఅగ్రహారంలో ప్రధాన రహదారికి చేర్చి ఓ స్థలం ఖాళీగా ఉంది. ఇది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన స్థలం. పచ్చగడ్డి, అల్లుకుపోయిన ఈ ప్రాంతాన్ని నిరుపయోగంగా వదిలేశారు. అభివృద్ధి చేస్తే.. కూతవేటు దూరంలోని ఉన్నత పాఠశాలకు మైదాన సమస్య పరిష్కారమవుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

ఈ చిత్రాన్ని చూశారా..! పచ్చగడ్డి అల్లుకుపోయి నిరుపయోగంగా మారిన ఉణుదుర్రు ఉన్నత పాఠశాల మైదానం. గత కొన్నేళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఇలా తయారైంది. దీంతో ఆడుకునే అవకాశం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కనీసం పీఈటీ పోస్టు కూడా లేకపోవడంతో ఆటపాటలు మృగ్యమనే చెప్పొచ్చు.

ఉండి, న్యూస్‌టుడే: వివిధ ఉన్నత పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో ఖాళీ స్థలాలున్నా.. ఆయా చోట్ల కనీస సదుపాయాల కల్పనలో ఇప్పటికీ వెనుకబాటుతనమే ఆ విద్యార్థులను ముందుకెళ్లకుండా చేస్తోంది. మండలం, డివిజన్, జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులు సైతం పోటీదారుల నైపుణ్యం ముందు వెనుకంజ వేయాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. దీంతో ఆశించిన స్థాయిలో ఆటల్లో రాణించలేకపోయామనే వేదనకు గురవుతున్నారు.

ప్రతిభ ఉన్నా.. ఎన్నార్పీ అగ్రహారం ఉన్నత పాఠశాలలో 145 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలకు మూడుచోట్ల స్థలాలున్నాయి. వాటిలో రెండుచోట్ల తరగతి గదులతో కొంత ఖాళీ స్థలం కనిపిస్తోంది. ఆయా చోట్ల క్రీడల నిర్వహణకు అనువైన పరిస్థితులు లేకపోవడంతో పూర్తిస్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించలేకపోతున్నామని విద్యార్థులు వాపోతున్నారు. విచిత్రమేమిటంటే ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతున్నారు. కానీ ఆ పై స్థాయికి మాత్రం ఎంపిక కాలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం పాఠశాలకు సరైన క్రీడా ప్రాంగణం లేకపోవడమే అని తెలిసింది. తమ గ్రామంలో అనువైన క్రీడా మైదానాన్ని ఏర్పాటుచేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. పాఠశాలల్లో మైదానాల అభివృద్ధిపై అధికారులు స్పందిస్తూ.. ఆయా ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఇక పాతది పడేసి.. కొత్తది కట్టడమే

● కోపల్లె వంతెన నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు
● నాలుగు లైన్లుగా అభివృద్ధి

ఉండి, కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల మండలం కోపల్లెలో రాష్ట్రీయ రహదారిపై శిథిలావస్థకు చేరిన పాత వంతెన స్థానే కొత్తది కట్టేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు కొన్ని నెలలుగా చేస్తున్న కృషి ఫలించింది. భీమవరం- గుడివాడ 019 రాష్ట్రీయ రహదారిలో కోపల్లెలో నాలుగు లైన్ల వంతెన నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరుతో పాటు పరిపాలన అనుమతినిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

దశాబ్దాల సమస్యకు విముక్తి

భీమవరం నుంచి కలిదిండి మీదుగా గుడివాడ వెళ్లే రాష్ట్రీయ రహదారిపై వాహనాల రద్దీ బాగా పెరిగింది. విజయవాడ నుంచి భీమవరం చేరుకునేందుకు కలిదిండి మార్గాన్నే వాహన చోదకులు, ప్రయాణికులు ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఉప్పుటేరు, కొల్లేరు తీర ప్రాంతాల మధ్య ఇరువైపుల ఆక్వా చెరువులు బాగా విస్తరించిన ఈ మార్గంలో భారీ వాహనాల రాకపోకలు అధికమనే చెప్పొచ్చు. ఇరువైపులా నుంచి వాయు వేగంగా దూసుకొచ్చిన వాహనచోదకులు కోపల్లె వంతెన వద్దకొచ్చేసరికి ముందుకెళ్లలేని పరిస్థితిని చవిచూస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా వేధిస్తున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు గతంలో ఆశించిన స్థాయిలో ప్రయత్నాలు జరగలేదు. సమస్యను ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేయించారు.

కోపల్లెలో రాష్ట్రీయ రహదారిపై శిథిలావస్థకు చేరిన ఇరుకు వంతెన

త్వరలో టెండర్ల పిలుపు.. నిధులు మంజూరైన ఈ పనికి త్వరలో టెండర్లు పిలిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. ఆ పనులు వెనువెంటనే ప్రారంభించేలా కృషి చేస్తున్నామన్నారు.

షెడ్డు నిర్మాణానికి సహకారం

ప్రధానోపాధ్యాయుడికి చెక్కు ఇస్తున్న బ్యాంక్ అధికారులు

ఉండి, న్యూస్‌టుడే: మహదేవపట్నంలోని ఉత్తరపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి చెందిన షెడ్డు నిర్మాణానికి రూ.70 వేల సహకారాన్ని కెనరా బ్యాంక్ ఎండీ కలిదిండి సత్యనారాయణరాజు మంజూరు చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పీవీ సత్యనారాయణరాజు తెలిపారు. విద్యార్థుల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. సదరు సాయాన్ని అందించారన్నారు. బుధవారం చెక్కును భీమవరం కెనరా బ్యాంక్ అధికారులు హెచ్ఎంకు ఇచ్చారు.

జిల్లా పంచాయతీ అధికారి తనిఖీలు

మార్టేరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్‌రెడ్డి హెచ్చరించారు. మార్టేరు, నెగ్గిపూడి గ్రామాల్లో బుధవారం ఆయన క్షేత్ర పరిశీలన చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తీరుపై సిబ్బందిని ఆరా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

వృద్ధురాలి అదృశ్యంపై ఫిర్యాదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి రాయలం ప్రాంతానికి చెందిన 85 ఏళ్ల సీహెచ్ శశిరేఖ మంగళవారం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు అందినట్లు ఏఎస్సై ఎన్.వెంకట్రావు తెలిపారు. మతిస్థిమితం లేక ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదులో పేర్కొనగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా బుధవారం శాంతి కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు సహస్ర నామ పూజలు, హోమం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నట్లు ఈవో ఎం.సత్యనారాయణరాజు తెలిపారు.

ఎమ్మెల్యే పూజలు..

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: గొల్లవానితిప్పలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు బుధవారం సందర్శించారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

గ్రంథాలయం సందర్శన

పాలకోడేరు, న్యూస్‌టుడే: కుముదవల్లిలోని ప్రసిద్ధ వీరేశలింగం కవి సమాజ గ్రంథాలయాన్ని బుధవారం కలెక్టర్ సిహెచ్ నాగరాణి సందర్శించారు. గ్రంథాలయ విశిష్టత, అందుబాటులో ఉన్న పుస్తకాలు, నిర్వహణ గురించి ఆరా తీశారు. గ్రంథాలయంలో ఉన్న స్వాతంత్ర్య ఉద్యమకారుల చరిత్ర, ఇతర పుస్తకాలను పరిశీలించారు. అనంతరం స్థానిక రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచి వంశీకృష్ణంరాజు అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో షష్ఠి సందడి

ఆకివీడులో భక్తుల రద్దీ

ఉండిలో కోలాటం

ఉండి, ఆకివీడు, వీరవాసరం, భీమవరం ఆధ్యాత్మికం, పాలకోడేరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవాలు భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో బుధవారం కనులపండువగా జరిగాయి. ★ ఉండి రాజులపేటలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ★ ఆకివీడులోని ఆనాల చెరువు వద్ద ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకాలు చేసి, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి తెప్పోత్సవం నిర్వహించారు. ★ తోలేరు వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ★ భీమవరం రెండో పట్టణం శ్రీరామపురం కూడలిలోని రామలింగేశ్వరస్వామి ఆలయం (సుబ్బరాయుడు గుడి)లో స్వామివార్లకు అభిషేకాలు చేశారు. దేవాదాయశాఖ సంయుక్త కమిషనర్ వి.త్రినాథరావు దంపతులు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ★ గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఉపాలయంలో, భీమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యస్వామి ఉపాలయంలో అభిషేకాలు చేశారు. ★ వేండ్రలోని విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో సంతాన సుబ్రహ్మణ్యస్వామికి కల్యాణం నిర్వహించారు.

ఆకివీడులో..

భీమవరంలో..

తోలేరు: కల్యాణ క్రతువు జరిపిస్తున్న అర్చకులు

జూద స్థావరాలపై దాడి

కాళ్ల (భీమవరం, గునుపూడి), న్యూస్‌టుడే: కాళ్ల మండలం ఏలూరుపాడు శివారులో నిర్వహిస్తున్న జూద శిబిరంపై బుధవారం దాడి చేసినట్లు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. ఇద్దర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.1,100 స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ★ కాళ్లకూరు శివారు వెంకటాపురంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి దాడి చేసి ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. వారి నుంచి రూ.500, కోడి పుంజు, కోడి కత్తి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలి

నిరసన దినాన్ని నిర్వహిస్తున్న నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజ్యాంగ స్ఫూర్తితో కార్మిక, రైతు హక్కుల రక్షణకు ఉద్యమించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా 2020 నుంచి నవంబర్ 26న కార్మిక, రైతు సంఘాలు ఏటా నిరసన దినోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం భీమవరం అంబేడ్కర్ చౌక్ కూడలిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్ల చట్టాల రద్దు, గిట్టుబాటు ధర కోసం చట్టం చేస్తానని ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నినదించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ.. కేంద్ర పాలకులు అంబేడ్కర్ విగ్రహాలకు దండలు వేస్తూనే ఆయన రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. నాయకులు దండు శ్రీనివాసరాజు, ఎం.రామాంజనేయులు, జేఎన్‌వీ.గోపాలన్, మల్లుల సీతారాంప్రసాద్, బి.వాసుదేవరావు, ఎం.ఆంజనేయులు, కల్యాణి పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఇంజేటి శ్రీనివాస్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో భీమవరం మండలం వెంపలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లక్ష్యాలను నిర్దేశించుకుంటే సత్ఫలితాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కృషి చేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని సంయుక్త కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు. పెనుగొండలో బీసీ సంక్షేమశాఖ బాలికల వసతిగృహాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వహణ, సౌకర్యాలను పరిశీలించారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

పారిశుద్ధ్య లోపాలతో ఇబ్బందులా? రేపు పురపాలక కమిషనర్‌తో ఫోన్ ఇన్

తేదీ: 28.11.25 (శుక్రవారం)
సమయం: ఉదయం 09-10 గంటల మధ్య
ఫోన్ నంబరు: 08814-222820

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధిలో పారిశుద్ధ్య లోపాలు, మురుగు, తాగునీటి సమస్యలు, వీధిదీపాల మరమ్మతుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? వార్డు సచివాలయాలు, పురపాలక కార్యాలయంలో సేవల్లో జాప్యం జరుగుతుందా? ఇలాంటివి సమస్యలను పురపాలక కమిషనర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఇక్కడ పేర్కొన్న నంబరుకు నిర్ణీత సమయంలో ఫోన్ చేసి పేరు, ప్రాంతం తదితర వివరాలతో పాటు సమస్యను క్లుప్తంగా తెలియజేయండి.

జిల్లా పంచాయతీ అధికారి తనిఖీలు

మార్టేరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి రామనాథ్‌రెడ్డి హెచ్చరించారు. మార్టేరు, నెగ్గిపూడి గ్రామాల్లో బుధవారం ఆయన తనిఖీలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తీరుపై సిబ్బందిని ఆరా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని డీపీవో ఎన్. రామనాథ్‌రెడ్డి సూచించారు. ఓ ఫిర్యాదుపై విచారణ నిమిత్తం ఆయన బుధవారం పాలకొల్లు మండలం వెలివెల గ్రామానికి వచ్చారు. సమస్యల పరిష్కారానికి గ్రామంలో సర్వే చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో మూర్తిబాబును ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? సబ్ జైలు ప్రాంతంలో చెత్తను సక్రమంగా తొలగించడం లేదు. నిత్యం దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - జె. కోటేశ్వరరావు, నరసాపురం

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పోడూరు, న్యూస్‌టుడే: ? పోడూరు గ్రామంలోని వీధిలో పందుల బెడద ఎక్కువగా ఉంది. అవి డ్రెయిన్లలో పొర్లుతూ పరిసరాలను అధ్వానంగా మారుస్తున్నాయి. - సత్యనారాయణ, స్థానికుడు

✔ పందుల పెంపకందారులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం. - సీహెచ్‌కే వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? ముత్యాలపల్లి వంతెన సమీపాన కొందరు చెత్త వేస్తుండటంతో చుట్టుపక్కల నివాసితులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - గోపాలకృష్ణ, స్థానికుడు

✔ పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - ఎం. నవీన్‌కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

నరసాపురం, న్యూస్‌టుడే: ? పట్టణంలో విద్యుత్తు ఉపకేంద్రం సమీపాన స్తంభాలకు పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. తరచూ సరఫరా నిలిచిపోతుంది. - రమేశ్, నరసాపురం

✔ స్తంభాలపై పాదుల తొలగింపు పనులు చేయిస్తాం. - ప్రభాకరరావు, విద్యుత్తు ఏఈ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? పాలకొల్లులోని పల్లపు వీధిలో కొద్ది రోజులుగా డ్రెయిన్లను శుభ్రం చేయడం లేదు. మురుగు నిలిచిపోయి దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. - రాము, స్థానికుడు

✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. - లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి

సుబ్రహ్మణ్యా.. శుభాలనివ్వు!

నరసాపురం పట్టణం, గ్రామీణ, మొగల్తూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు అన్ని ప్రాంతాల్లో బుధవారం వైభవంగా జరిగాయి. నరసాపురం పట్టణ పరిధిలోని వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. కమ్మరి వీధిలోని బసవేశ్వర స్వామి ఆలయంలో నవ నాగ హోమాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు.

పాలకొల్లు ఆధ్యాత్మికం, గ్రామీణ, యలమంచిలి: న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ వీధుల్లో స్వామివారి రథోత్సవం వైభవంగా జరిగింది. లంకలకోడేరు, నాగరాజుపేట, యలమంచిలి, గుంపర్రు, లక్ష్మీపాలెం గ్రామాల్లోని ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.

ఆచంట, పోడూరు, న్యూస్‌టుడే: ఆచంటలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. కొడమంచిలిలో షష్ఠి, రథోత్సవాలను నిర్వహించారు. రావిపాడు ఆలయంలో తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

రాజగోపాల స్వామికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని రుక్మిణీ సత్యభామ సమేత రాజగోపాల స్వామి ఆలయంలో బుధవారం పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అష్ట బుధవార ప్రదక్షిణ దీక్షలో భాగంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి స్వామికి అటుకులు, తులసి మాలలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి గ్రామానికి చెందిన నూలి నాగసత్య మాణిక్యాలరావు, పద్మావతి దంపతులు బుధవారం రూ.1,01,116 విరాళం అందజేశారు. ఈవో గుబ్బల రామపెద్దింట్లరావు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు

సమావేశంలో పాల్గొన్న డివిజన్ అధికారులు

నరసాపురం, న్యూస్‌టుడే: న్యాయస్థాన ఆదేశాలు అమలు సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలకుండా చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. నరసాపురం డివిజన్ ఓ గ్రామంలో కాలువ సమీపాన చేసిన నిర్మాణంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను అధికారులు అమలు చేయలేదంటూ కొందరు జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీనిపై తీసుకున్న చర్యలపై నివేదించాలని కలెక్టర్ డివిజనల్ అధికారులను సూచించారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం పట్టణంలోని ఆర్డీవో దాసి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. డీఎస్పీ జి.శ్రీవేద అరవింద, డీఎల్పీవో ఐ.జ్యోతిర్మయి, పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

చెరువుల ప్రక్షాళనకు వినతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు గ్రామంలో తాగునీరు, ఇతర చెరువులను ప్రక్షాళన చేయాలని రైతు సంఘం నాయకులు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కోరారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు ఈ మేరకు వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం నాయకుడు చినమిల్లి వీరబాబు తెలిపారు. ఆక్రమణలు, పూడిక కారణంగా చెరువులు రూపు కోల్పోయాయని.. వాటిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం చూపుతాం

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో ఆర్డీవో రాజు వెల్లడి

నరసాపురం, న్యూస్‌టుడే: భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని నరసాపురం ఆర్డీవో దాసి రాజు స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలో పట్టణాలు, గ్రామాల్లో స్థలాలు, సాగు, ఇతర భూముల సంబంధించిన సమస్యలు, పలు శాఖల్లో ఇబ్బందులపై బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. పలు ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి చరవాణి ద్వారా సమస్యలు తెలుసుకున్న ఆయన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

చరవాణి ద్వారా సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో, నమోదు చేస్తున్న అధికారులు

? మొగల్తూరు- పెంప ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. - ఆదూరి సాంబమూర్తి, యడ్ల చిట్టిబాబు, కొత్తపల్లి నాగరాజు, మొగల్తూరు

⊙ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? నక్కలవ మురుగు కాలువ ప్రక్షాళనకు నోచుకోక పోవడంతో దాదాపు నాలుగు వేల ఎకరాల భూములు సాగుకు దూరమయ్యాయి. - అడబాల దుర్గారావు, రుస్తుంబాద

⊙ కాలువ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.

? **సమస్య:** శేరిపాలెంలో 60 సెంట్ల భూమి ఉంది. రీ సర్వే తర్వాత దానిలో నాలుగు సెంట్లు తగ్గింది. దీనిపై స్థానిక సిబ్బందికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. - ఇనుకొండ శ్రీనివాసరావు, పాలకొల్లు

⊙ **సమాధానం:** మరోసారి సర్వే చేయించి సమస్య పరిష్కరించేలా చర్యలు చేపడతాం.

? మాకు సంబంధించిన జిరాయితీ భూములు ఆన్‌లైన్‌లో ఇతరుల పేరిట నమోదై ఉన్నాయి. వీటిని సరిచేయించగలరు. - బి. సత్యనారాయణ(మోడి), పోతుల రమణమూర్తినాయుడు (పేరుపాలెం)

⊙ ఆయా భూముల పత్రాలతో దరఖాస్తులు అందిస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? చింతరేవులో శ్మశాన వాటిక భూమి ఆక్రమణకు గురైంది. సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలి. - కొల్లాటి గోపాలకృష్ణ, ముత్యాలపల్లి

⊙ సర్వే చేయించేలా స్థానిక అధికారులకు సూచిస్తాం.

? మా గ్రామంలో పైపు లైన్ల ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితమవుతోంది.

⊙ సమస్య పరిష్కరించేలా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులకు సూచిస్తాం.

భారత రాజ్యాంగం అత్యున్నతం

మార్టేరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం అత్యున్నతమని. . దేశ పాలనకు, న్యాయ వ్యవస్థకు ఇది మార్గదర్శిలా నిలుస్తోందని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ టి.శ్రీనివాస్ అన్నారు. పరిశోధన స్థానం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నరసాపురం: రాజ్యాంగ పీఠిక చదువుతున్న న్యాయమూర్తులు

మార్టేరు: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న శాస్త్రవేత్తలు

నరసాపురం, పట్టణం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం న్యాయస్థానంలో పదో అదనపు జిల్లా జడ్జి పి.వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు, జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి పాల్గొని రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. టేలరు ఉన్నత పాఠశాలలో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు.

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరు శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి బి జోగారత్నం, కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స సూర్యనారాయణరాజు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత బ్యాంకు ఉద్యోగి నాళం శ్రీనివాస గుప్త గ్రంథాలయాభివృద్ధికి రూ.4 వేల విరాళం అందజేశారు.

కొడమంచిలి: కరపత్రాలు పంచుతున్న నాయకులు

రైతులకు అండగా ప్రభుత్వం

ఆచంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఆచంట జడ్పీటీసీ సభ్యుడు యు.సురేశ్‌బాబు అన్నారు. ఆచంట మండలంలో కందరవల్లి, వల్లూరు గ్రామాల్లో బుధవారం జరిగిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏడీఏ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏవో నాగరాజు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

యలమంచిలి, న్యూస్‌టుడే: సాగులో ఆధునిక పద్ధతుల అమలుతో అధిక దిగుబడులు సాధించవచ్చని నరసాపురం ఏడీఏ పీవీవీఎస్ఎస్పీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మండలంలోని మట్లపాలెంలో బుధవారం పర్యటించి రైతులను కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వరితో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేస్తూ ఎరువుల వినియోగం తగ్గించుకోవాలన్నారు.

రహదారి అభివృద్ధికి నిధులు

ఈనాడు కథనాలకు స్పందన

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట పరిధిలో రహదారుల దుస్థితిపై 'ఈనాడు'లో గతంలో ప్రచురితమైన కథనాలకు పాలకులు, అధికారులు స్పందించారు. ఆచంట- పాలకొల్లు మార్గంలో మార్కెట్ నుంచి కచేరీ కూడలి వరకు రోడ్డు పనులకు గతంలో నిధులు మంజూరైనా పనులు చేయలేదు. వర్షాకాలంలో భారీ వాహనాల తాకిడికి ఈ మార్గం మరింత దారుణంగా తయారై నామరూపాల్లేకుండా పోయింది. ఈ రోడ్డు నిర్మాణానికి తాజాగా నిధులు మంజూరు కావడంతో ఇటీవల పనులను ప్రారంభించారు.

పైపులైను గుంత పూడ్చివేత

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరులో నల్ల వెంకయ్య చెరువు రహదారి వెంబడి పైపులైను కోసం తవ్విన గుంత ప్రమాదకరంగా మారిన తీరుపై 'గుంతతో తంటా' శీర్షికతో ఈ నెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు స్పందించారు. ఆ ప్రాంతంలో గుంతను ఇటీవల పూడ్పించారు.

అర్హులందరికీ గృహయోగం

గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

పెదమైనవానిలంకలో వివరాలు సేకరిస్తున్న హౌసింగ్ అధికారులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. అర్హులను గుర్తించేందుకు గృహ నిర్మాణ సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామాల్లో కుటుంబాల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. వాస్తవానికి సర్వే నవంబరు 5వ తేదీతో ముగియాల్సి ఉండగా మరింత మందికి లబ్ధిచేకూర్చాలనే యోచనతో గడువును నెలాఖరు వరకు పొడిగించారు.

నాలుగు నెలల క్రితమే.. నాలుగు నెలల క్రితమే ప్రధానమంత్రి అవాస్ యోజన కింద ఇళ్లు నిర్మించుకునే వారి వివరాలను అధికారులు సేకరించారు. గ్రామీణుల కోసం ఆవాస్ ప్లస్ విభాగంలో వివరాలు నమోదు చేయాలని తాజాగా ఉత్తర్వులు రావడంతో ఈ దిశగా చర్యలు ప్రారంభించారు. ఈ విభాగంలో యూనిట్ విలువను రూ.1.59 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కొంత మొత్తం కలిపి మంజూరు చేస్తుంది.

అధికారులకు నివేదిస్తాం.. ఈ నెలాఖరు వరకు సర్వే కొనసాగుతుందని.. సొంత స్థలం ఉన్న వారి వివరాలతో పాటు జాగా లేని వారి వివరాలను సేకరించామని హౌసింగ్ డీఈ శ్రీనివాస్ తెలిపారు. సర్వే పూర్తయ్యాక వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

దారులు దిగబడి.. ప్రయాణం తడబడి!

నరసాపురం గ్రామీణ, పెనుగొండ, గ్రామీణ, ఆచంట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన రహదారులు కొన్ని చోట్ల కుంగిపోయి, దిగబడి ప్రమాదకరంగా తయారయ్యాయి. పంట, మురుగు కాలువల వెంబడి ఉన్న ఈ మార్గాల్లో వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. నరసాపురం, ఆచంట, పెనుగొండ ప్రాంతాల్లో రహదారులు దారుణంగా మారినా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి... ✦ మల్లవరం పెదలంక-ఆగర్తిపాలెం రహదారి పక్కనే ఉన్న మురుగు కాలువవైపు దిగబడి నిలువునా బీటలు తీసింది. ✦ నరసాపురం నుంచి వయా మత్స్యపురి మీదుగా భీమవరం వెళ్లే ప్రధాన రహదారి కొప్పర్రు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపాన మలుపు వద్ద కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది వాహనాలు, బస్సులు, లారీలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ✦ పెనుగొండ మండలంలో ములపర్రు-చినమల్లం ప్రధాన రహదారి పొడవునా పలు చోట్ల కుంగిపోయింది. తరచూ ఈ మార్గంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. పెనుగొండలో వంతెన వీధిలోనూ రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. ✦ పోడూరు-కరుగోరుమిల్లి లింకు రోడ్డు, పెనుమంచిలి పరిధిలో తాడేరు కాలువ వద్ద రహదారి దిగబడి ప్రమాదకరంగా ఉంది. ఆచంట పరిధిలో పాలకొల్లు రోడ్డు డ్రెయిన్లోకి సుమారు 100 మీటర్ల కుంగిపోయింది.

కుంగిపోయిన పెనుమంచిలి-తాడేరు రోడ్డు

తల లేకున్నా.. గెల వేసి!

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట పరిధి కోనపోతు గుంట వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు, పంట కాలువ మధ్య దారి పొడవునా స్థానికులు అరటిమొక్కలు నాటారు. వీటిలో ఓ చెట్టు తలభాగాన్ని స్థానికులు ఇటీవల నరికేశారు. ఈ చెట్టుకు కాండం నుంచి ఇలా గెల వేసి అబ్బుర పరుస్తోంది.

హామీ ఇచ్చి.. అమలు చేసి

పాలకొల్లు, న్యూస్‌టుడే: వంట గ్యాస్, కుళాయి సౌకర్యాలు కల్పించాలని కోరిన వృద్ధురాలికి మంత్రి నిమ్మల రామానాయుడు వాటిని సమకూర్చారు. పూరింట్లో ఉంటున్న ఆమెకు త్వరలోనే పక్కా ఇల్లు కూడా కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా అక్టోబర్ 1న యలమంచిలి పరిధి తాడిగరువుతోటలో ఉంటున్న సాధనాల సత్యవతి ఇంటికి మంత్రి నిమ్మల వెళ్లారు. ఆమె బాగోగులు తెలుసుకోగా తనకు పక్కా ఇల్లు కావాలని కుళాయి, గ్యాస్ కనెక్షన్ ఇప్పించాలని విన్నవించారు. దీనికి స్పందించిన మంత్రి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయడంతో పాటు బుధవారం కొత్త గ్యాస్ పొయ్యిని ధర్మారావు ఫౌండేషన్ సభ్యులతో పంపించారు. ఆమె మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

గ్యాస్ పొయ్యిపై పాలు పొంగిస్తున్న వృద్ధురాలు

జిల్లా సరిహద్దుల పరిశీలన

పాలకొల్లు, న్యూస్‌టుడే: జిల్లా సర్వే అధికారి కె. జాషువా యలమంచిలి మండలంలో బుధవారం పర్యటించారు. యలమంచిలిలో రీ సర్వే జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లా మధ్యలో సరిహద్దులను ఆయన తహసీల్దార్ గ్రంధి పవన్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్లతో సమావేశమయ్యారు. క్షేత్ర స్థాయిలో సమస్యలను తెలుసుకుని త్వరితగతిన సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు.

సర్వేయర్ల సమావేశంలో జాషువా

అదనపు పరివర్తకాల ఏర్పాటు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం వరిధనంలో అదనంగా ఏర్పాటు చేసిన మూడు విద్యుత్తు పరివర్తకాలను ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్ బుధవారం ప్రారంభించారు. గ్రామాల్లో అల్ప విద్యుత్తు సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఏడీఈ సీహెచ్ రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతు ఉద్యమ నిర్మాత రామం

పెనుగొండ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ నిర్మాత ఉద్దరాజు రామం వర్ధంతిని పెనుగొండలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు రామం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం జిల్లా నాయకుడు ఎస్.వెంకటేశ్వరరావు, నీలాపు ఆదినారాయణ, పులిదిండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ పరిశీలకుడు, మాజీ ఎంపీ జస్వంత్‌సింగ్ ధింపా అన్నారు. ఆయన బుధవారం నరసాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. తొలుత భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిహార్ అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓట్ల చోరీతోనే ఎన్డీఏకు అధికారం వచ్చిందన్నారు. దేశంలో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి శ్రేణులు కలిసి కట్టుగా పనిచేస్తున్నాయన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి బాబ్జీ, బొల్లు కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు గాదిరెడ్డి వనమయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జస్వంత్‌సింగ్ ధింపా

నేడు పాలకొల్లు నియోజకవర్గ సమావేశం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నూతన కార్యవర్గాల నియామకాల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ పాలకొల్లు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనే యోచనతో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

దళారులను ఆశ్రయించొద్దు

పోడూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం విక్రయాలకు రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వెళ్లి మద్దతు ధర పొందాలని తహసీల్దారు ఎస్ఎం ఫాజిల్ సూచించారు. కొమ్ముచిక్కాలలో బుధవారం జరిగిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నట్లు చెప్పారు. తెదేపా మండల అధ్యక్షుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుకోలు కేంద్రం ప్రారంభం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: రామన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెనుగొండ ఏఎంసీ ఛైర్మన్ బడేటి బ్రహ్మాజీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు ఎం.శ్రీకాంత్, జనసేన నాయకులు ఎస్.సుబ్బరాజు, వై.సుబ్బరాజు, అధికారులు పాల్గొన్నారు.

1 నుంచి హిందూ సమ్మేళనాలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 1 నుంచి 30 వరకు జిల్లా వ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంచాలక్ మంతెన రామచంద్రరాజు తెలిపారు. చినఅమిరంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎస్ఆర్ నగర్, చినఅమిరం బస్తీలు కలిపి వచ్చే నెల 2న పెద్ద ఎత్తున సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

29న భీమవరంలో జాబ్ మేళా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు చేరువ చేయడమే కూటమి లక్ష్యమని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 28 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. మూడు వేల ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. 18-35 ఏళ్లలోపు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరుకు చెందిన కత్తిమండ సన్నీసోల్మన్ ఈ నెల 13న ద్విచక్రవాహనంపై జాతీయ రహదారిపై వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన్ను కుటుంబ సభ్యులు కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోల్మన్ మృతిచెందినట్లు అతడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రహదారి ప్రమాదంలో అయిదుగురికి గాయాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు- అత్తిలి రోడ్డులో నత్తారామేశ్వరం శివారు ప్రాంతంలో బుధవారం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో పాటు అయిదుగురు గాయపడ్డారు. పెనుమంట్ర వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నరసాపురం మండలం వేములదీవి వాసులు శ్రీను, కోటేశ్వరరావులతో పాటు పొలమూరు గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు, మరో మహిళకు గాయాలయ్యాయి. వారిని స్థానిక పీహెచ్‌సీ తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం 108లో తణుకు ఆసుపత్రికి తరలించారు.

లక్ష్యాలను నిర్దేశించుకుంటే సత్ఫలితాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కృషి చేస్తే ఆశించిన ఫలితాలు వస్తాయని సంయుక్త కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు. పెనుగొండలో బీసీ సంక్షేమశాఖ బాలికల వసతిగృహాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వహణ, సౌకర్యాలను పరిశీలించారు. సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారా, కూరలు రుచిగా ఉంటున్నాయా, మోను ప్రకారం ఆహారం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల గదులు, వంట శాల, బియ్యం నిల్వలను పరిశీలించారు. భోజనశాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని వసతిగృహ నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తహసీల్దారు జి.అనితాకుమారి, వసతిగృహ అధికారిణి వై.పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం దిగుమతుల్లో జాప్యం వద్దు.. మార్టేరు, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: రైసు మిల్లుల వద్ద ఏమాత్రం జాప్యం లేకుండా వేగంగా ధాన్యాన్ని దిగుమతి చేసి వాహనాలను వెనక్కి పంపాలని కస్టోడియన్ యంత్రాగాన్ని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆలమూరు, పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామాల్లో రైస్‌మిల్లులను బుధవారం ఆయన పరిశీలించారు. ట్రక్కు షీట్లను పరిశీలించిన ఆయన రోజుకు ఎన్ని వాహనాలు వస్తున్నాయి, ధాన్యం దిగుమతికి ఎంత సమయం పడుతుంది, ఎందరు హమాలీలు పనిచేస్తున్నారనే వివరాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిల్లుకు వచ్చిన ధాన్యం దిగుమతి చేయకుండా జాప్యం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అలా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే అదనంగా హమాలీలను నియమించుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు, లేదంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

మేధావుల సదస్సు

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఏఈ డి.మోహనరావు ఆధ్వర్యంలో మేధావుల సదస్సు నిర్వహించారు. హాజరైన జిల్లా ఆడిట్ అధికారి ఎస్. మధుబాబు, ఆర్డీవో దాసి రాజు తదితరులు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.

కేకు కోస్తున్న రామరాజు, పాల్గొన్న నాయకులు

(c) eenadu

తాడేపల్లిగూడెం

● తాడేపల్లిగూడెం ● తణుకు

ఏడాదిన్నర గడిచినా మారని పేరు

కొమరవరంలో రైతు సేవాకేంద్రం

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 19 నెలలు పూర్తవుతున్నా పలువురు పంచాయతీ అధికారుల తీరులో మార్పు రావడం లేదు. వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్పు చేసినప్పటికీ తణుకు మండలం కొమరవరం పంచాయతీ అధికారుల్లో నిర్లక్ష్యపు జాడలు వదలడంలేదు. వెంటనే పేరు మార్పు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్ర జట్టుకు కోచ్‌గా సూర్యనారాయణ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ మీట్‌లో పాల్గొనే అండర్ 19 ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోచ్‌గా తణుకు మండలం మండపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంకు పూర్యనారాయణను నియమిస్తూ పాఠశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.ఫణి శ్రీ బుధవారం తెలిపారు. హరియాణాలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ మేరకు సూర్యనారాయణను గ్రామ సర్పంచి జానా వెంకటలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు ఆత్మకూరు రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ నగేష్, గ్రామ నాయకులు, సిబ్బంది అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డుకాలనీ శివారు ఖాళీ స్థలాల్లో మురుగు నీరు చేరి దోమలకు నిలయంగా మారింది. - **రామారావు, స్థానికుడు**

✔ మురుగు నీరు లేకుండా చేసి దోమల నివారణ చర్యలు చేపడతాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? తాడేపల్లిగూడెం సుబ్బారావుపేటలోని చిన ఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డులో మురుగుబోదె నిండి భరించలేని దుర్వాసన వస్తోంది. - **మూర్తి, స్థానికుడు**

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. -**సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? రామారావుపేటలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు మొలిచి విషపురుగులకు నిలయంగా మారాయి. - **బాలాజీ, స్థానికుడు**

✔ స్థల యజమానులపై చర్యలు చేపడతాం. -**ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

?కడకట్ల నూతన పైవంతెన నుంచి హౌసింగ్ బోర్డుకు వెళ్లే రోడ్డులో డంపర్ బిన్ నిండి చెత్త రహదారిలోకి వస్తోంది. -**శ్రీకర్**

✔డంపర్‌బిన్‌లో వ్యర్థాలతో పాటు రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం. -**సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

ఆధార్‌కు బాలారిష్టాలు

చిన్నారి వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది(పాతచిత్రం)

తణుకు, న్యూస్‌టుడే: బాల ఆధార్ నమోదుకు బాలారిష్టాలు వీడటం లేదు. ప్రభుత్వం ప్రతి నెలా రెండు పర్యాయాలు ఆరు రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నా ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. గ్రామీణ ప్రజలకు అవగాహన కొరవడటం, సాంకేతిక సమస్యలు వెరసి ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. తణుకు నియోజకవర్గంలో పట్టణం, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో మొత్తం 233 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 13,303 మంది అయిదేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. వీరిలో 3674 మందికి ఆధార్ నమోదు కాలేదు.

మండలాల వారీగా ఇలా..

మండలం	చిన్నారుల సంఖ్య	నమోదు కానివారు
తణుకు పట్టణం	3374	1409
తణుకు	2954	661
ఇరగవరం	3472	803
అత్తిలి	3503	801

ఏడాది దాటినా.. గత ఏడాది నవంబరు ఒకటో తేదీ నుంచి బాల ఆధార్ నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించలేదు. అయిదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు చేయించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులకు అప్పగించింది. సంబంధిత జాబితాలను ఐసీడీఎస్ సిబ్బందికి అందజేశారు. బాల ఆధార్ కేంద్రాలు ప్రారంభించి ఏడాది దాటినా నేటికీ ఈ ప్రక్రియ ఇంకా ఊపందుకోలేదు.

ప్రచారం కరవు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆధార్ వివరాలు నమోదు చేస్తారన్న విషయమే చాలా మందికి తెలియదు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలపైనా తల్లిదండ్రులకు అవగాహన ఉండటం లేదు. మరోవైపు కొన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినా.. ఇతర విధులు ఉన్నాయన్న కారణంతో సిబ్బంది ఈ ప్రక్రియ చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. కొన్ని కేంద్రాల్లో పరికరాలు పని చేయకపోవడం, ఇంటర్నెట్ సిగ్నల్ సరిగా లేకపోవడం వంటి సమస్యలూ ఆధార్ ప్రక్రియకు అవరోధంగా మారుతున్నాయని అధికారులు చెబుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం ‘బాల ఆధార్ నమోదుపై అంగన్‌వాడీ సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కొంత మందికి పేర్లు సరిగా లేకపోవడం, చరవాణి లేకపోవడం తదితర కారణాలతో ఈ ప్రక్రియలో సమస్యలు తలెత్తుతున్నాయి. త్వరలో నూరుశాతం బాలలకు ఆధార్ నమోదు చేయడం పూర్తి చేస్తాం’ అని సీడీపీవో ఎం.శ్రీలక్ష్మి తెలిపారు.

రెయిలింగ్ విరిగి.. ప్రమాదకరంగా మారి

ఇరగవరం, న్యూస్‌టుడే: కాకిలేరు నుంచి కంతేరు వెళ్లే మార్గంలో రాపాక కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెనకు ఒక వైపు రెయిలింగ్ పూర్తిగా, మరో వైపు కొంత భాగం విరిగిపోయింది. రాత్రివేళలో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వంతెన వెడల్పు కూడా తక్కువగా ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని ఏఈ యశ్వంత్ దృష్టికి తీసుకెళ్లగా, నూతన వంతెన నిర్మాణానికి రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. నిధులు విడుదలైన వెంటనే వెడల్పుగా వంతెన నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

షష్ఠి సంబరం.. షణ్ముఖుని వైభవం

గరుత్మంతుడిపై స్వామివారు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తీర్థానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. బుధవారం రాత్రి స్వామివారి ఊరేగింపు కనులపండువగా సాగింది. వేలాది మంది భక్తులతో, వివిధ వేషధారణలు, కోయ డ్యాన్సులు, బుట్టబొమ్మలతో సంబరం కోలాహలంగా సాగింది. కేరళ, వెరైటీ డప్పు వాయిద్యాలు, బేతాళ డ్యాన్సులు, దేవుళ్ల వేషధారణలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. స్వామివారి ఉత్సవమూర్తులను శేషవాహనంపై ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నెమలి, హనుమంత, గరుడ, సింహ, పొన్నవాహన, అశ్వ, జింక, శేష, నంది, గజ, హంస వాహనాలను శోభాయమానంగా రకరకాల పుష్పాలతో అలంకరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు సంబరాన్ని తిలకించి పులకించారు. సంబరం గ్రామంలో తిరుగుతూ గురువారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకుంటుంది. ఉత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చిన వంతెన వద్ద అలంకరణలో..

బాదంపూడి దత్తక్షేత్రంలో..

రేలంగిలో..

ఘనంగా ప్రారంభమైన ఉత్సవాలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, అర్బన్, ఉంగుటూరు, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకుని తాడేపల్లిగూడెం పాతూరులోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. సమీపంలోని నాలుగు మండలాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శించుకుని తీర్థంలో సందడి చేశారు. జయింట్‌వీల్, టోరాటోరా వంటి రంగులరాట్నాలను విద్యుత్తు దీపాలతో అలంకరించడంతో చూపరులను ఆకర్షించాయి. కొంత సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు వెంటనే స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

అత్తిలి: అలరించిన కోలాట భజన

★ ఏలూరు రోడ్డులోని చిన్నవంతెన వద్ద శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

★ కడియద్దలోని గణపతి సుబ్రహ్మణ్యస్వామిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

★ బాదంపూడిలోని శ్రీబాల సుబ్రహ్మణ్య దత్త క్షేత్రంలో స్వామికి ఏకాదశ రుద్రాభిషేకం శాస్త్రోక్తంగా చేశారు. కావిడి సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుబ్రహ్మణ్య, క్షేత్ర స్థిత దేవతామూర్తుల హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన చేశారు.

సుబ్బారాయుడి సేవలో ప్రముఖులు

అత్తిలి: ఎమ్మెల్యే ఆరిమిల్లి దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న కమిటీ సభ్యులు

తణుకు, ఇరగవరం, తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సుబ్రహ్మణేశ్వర స్వామి షష్ఠి పురస్కరించుకుని నియోజకవర్గంలోని తణుకు పట్టణం, అత్తిలితో పాటు, ఇరగవరం మండలం అయితంపూడి, పేకేరు, రాపాక గ్రామాల్లోని దేవాలయాలను ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. రేలంగిలో తాటకేశ్వరస్వామి ఆలయంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, చిన్న సుబ్బారాయుడు ఆలయాల్లో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి శ్రీవల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు జేసీని సత్కరించి, జ్ఞాపికను అందించారు. తహసీల్దార్ దశిక వంశీ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శ్రీనివాస్‌ని సత్కరిస్తున్న గ్రామ నాయకులు జానకి, వీరాజు

మోదుగగుంటలోని శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు.

పెంటపాడు మండలం పడమర విప్పర్రులోని స్వయం భూ శ్రీవల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకుడు పసల చంటి ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నసమారాధన చేశారు.

రుణాల పంపిణీ

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ప్రనీష్ కుమార్, రాజ్‌కుమార్

తణుకు, న్యూస్‌టుడే: తణుకు పట్టణ ప్రజలకు 1938లో బ్యాంకింగ్ వ్యవస్థను పరిచయం చేసింది ఇండియన్ బ్యాంక్ అని హైదరాబాదుకు చెందిన ఫీల్డ్ జనరల్ మేనేజర్స్ ఆఫీస్ (ఎస్‌జీఎంవో) ప్రనీష్ కుమార్ అన్నారు. ఇండియన్ బ్యాంకు రుణాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక చిట్టూరి హెరిటేజ్‌లో తణుకు బ్రాంచ్ మేనేజర్ లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రనీష్ మాట్లాడుతూ పౌల్ట్రీ యూనిట్లు, రైస్‌మిల్లులు, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలకు ఇండియన్ బ్యాంక్ తక్కువ వడ్డీ రేట్లు, సులభ ఈఎంఐలతో రుణాలు అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా పలు పథకాల లబ్ధిదారులకు రాజమహేంద్రవరం జోన్ మేనేజర్ రాజ్‌కుమార్‌తో కలిసి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల మేనేజర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయం

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏపీనిట్‌లోని పరిపాలనా భవనం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులు అంబేడ్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బోధన, బోధనేతర సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు ఎన్.జయరామ్, వీరేష్‌కుమార్, అసోసియేట్ డీన్‌లు రాజేశ్వరరావు, శ్రీనివాసన్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ★ తాడేపల్లిగూడెం ప్రథమశ్రేణి గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని గ్రంథాలయ అధికారి వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తాలూకాఫీసు కూడలిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద చీకటిమిల్లి మంగరాజు ఆధ్వర్యంలో మాల జేఏసీ నాయకులు నివాళులర్పించారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీన్‌లు, అధ్యాపకులు తదితరులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏ చట్టం అయినా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.మాధవి, ప్రిన్సిపల్ జూనియర్ న్యాయమూర్తి ఎస్ఎస్ కిరణ్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.లలితాదేవి, 2వ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.అన్నామణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.విజయకృష్ణ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

తణుకు, ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని బి.ఆర్.అంబేడ్కర్ దేశానికి అందించి దిశ, దశ నిర్దేశించారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల హక్కులను కాపాడే విధంగా రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ★ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తణుకు మండల న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో తణుకు బాలికల వసతి గృహంలో న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు అవగాహన కల్పించారు. అవే అంశాలపై సీఐటీయూ పట్టణ కార్యదర్శి అడ్డగర్ల అజయకుమారి మాట్లాడారు. ఎస్‌కేఎస్ఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ యు.సుందరీబాయి, ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టు మాస్టర్ సీహెచ్.వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఇరగవరం కాలనీ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి యూత్ అధ్యక్షుడు పెనుమాల రాజేశ్ నివాళులర్పించారు. ఇరగవరం మండల పరిషత్తు కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీడీవో ఎ.శ్రీనివాసు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి సికిందర్ బాషా

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండల పరిషత్తు కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీవో ఆర్.లోహిత్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

బాధితులకు సత్వర న్యాయం: ఎస్పీ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ ఆదేశించారు. చేబ్రోలు పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఓ వృద్ధురాలు స్టేషన్‌కు రాగా, ఆమె సమస్య విని న్యాయ సహాయక్ యాప్‌లో స్వయంగా ఫిర్యాదు నమోదు చేశారు. అంతకుముందు స్టేషన్ దస్త్రాలు పరిశీలించి, కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఆయన వెంట డీఎస్పీ శ్రావణ్‌కుమార్, సీఐ రజనీకుమార్, ఎస్సై సూర్యభగవాన్ తదితరులున్నారు.

ఫ్యూజు పెట్టె ఏర్పాటు

ఈనాడు కథనాలకు స్పందన

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణంలోని యూనియన్ బ్యాంక్ సజ్జాపురం శాఖ సమీపంలో ఫ్యూజు పెట్టె తుప్పు పట్టి పాడై ప్రమాదకరంగా మారిందని ‘ఈనాడు’లో ఈ నెల 24న ‘పొంచి ఉన్న ముప్పు’ శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై ఏఈ వెంకటేశ్వరరావు స్పందించి నూతన ఫ్యూజ్ పెట్టె ఏర్పాటు చేయించారు.

స్తంభం.. **అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే:** అత్తిలి మండలం లక్ష్మీనారాయణపురంలో విద్యుత్తు స్తంభం విరిగి ప్రమాదకరంగా మారిందని, స్తంభం విరిగినా, తీగలు తెగినా ప్రమాదం సంభవిస్తుందని ఈనెల 24న ‘ఈనాడు’లో ‘విరిగితే అంతే’ శీర్షికన ప్రచురితమైన కథనానికి విద్యుత్తు అధికారులు స్పందించారు. విరిగిన విద్యుత్తు స్తంభాన్ని తొలగించి మంగళవారం నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

‘టెట్’ నుంచి మినహాయించండి: ఎమ్మెల్సీ

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి డిమాండ్ చేశారు. నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా శీతాల సత్యనారాయణ, అధ్యక్షుడిగా వునుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా డాకి జోగిరాజు, ఉపాధ్యక్షులుగా కత్తుల ఝాన్సీరాణి, బొమ్మిడి ప్రసాద్, కోశాధికారిగా ఊట ఆనంద్‌కుమార్‌తో ఎమ్మెల్సీ ప్రమాణం చేయించారు. ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, ఆర్.రవికుమార్, కార్యదర్శులు కమల్‌కుమార్, శ్రీధర్ పాల్గొన్నారు. ● తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు కొయ్య శ్రీనివాసరావు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు గుండె మార్పిడి చేయించాల్సి ఉండగా.. రూ.40 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు స్పష్టం చేశారు. మండలంలోని ఉపాధ్యాయులు తమ వంతుగా రూ.74,316 సేకరించి ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు.

మురుగు పారదు.. దీపాలు వెలగవు

5వ వార్డు నివేదన

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణం అయిదో వార్డులో మురుగు నీటి సమస్య వేధిస్తోంది. డ్రెయిన్లు సక్రమంగా లేకపోవడం, పూడికతీత చేపట్టకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే నిలిచి పోతోంది. కొద్దిపాటి వర్షానికే మురుగు నీరు రోడ్ల పైకి చేరుతోంది.. పలు వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదు. కొందరు వ్యర్థాలను రోడ్ల పక్కన డ్రెయిన్లలో వేస్తుండటంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన, దోమల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు.

స్థానిక పోలిశెట్టివారి వీధిలో ఇటీవల పైపులైన్ల కోసం గొయ్యి తవ్వి వదిలేయడంతో అటుగా వెళ్లే వాహన చోదకులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.‘ పట్టణంలో డ్రెయిన్ల పూడిక తీత పనులు చేపట్టాం. అయిదో వార్డులో సమస్యలు పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు చేపడతాం’ అని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

జనాభా: 2,913

ప్రాంతాలు: మిషన్ స్కూల్, పోలిశెట్టి, గుబ్బల, పోలవరపు, టేకి, లంకా, వట్టికూటి వారి వీధులు, డిపో, రాష్ట్రపతి, డీఎల్‌కే రోడ్లు

పోలిశెట్టివారి వీధిలో వ్యర్థాలతో డ్రెయినేజీ

సమరశీల పోరాటాలకు సిద్ధంకండి

తణుకు, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేసేవరకు ఆందోళనలు ఆగవని సీఐటీయూ జిల్లా నాయకులు హెచ్చరించారు. లేబర్ కోడ్‌ల అమలుకు నిరసనగా బుధవారం స్థానిక నరేంద్ర కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. సంఘ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దు కోసం సమరశీల పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అజయకుమారి, రంగారావు, గోపి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు. ★ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇరగవరంలో కన్వీనర్ రామాంజనేయులు అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎం మండల కన్వీనర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు. ★ కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దు చేసే వరకు అవిశ్రాంత పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు తణుకు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జిల్లా నాయకుడు బొద్దాని నాగరాజు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ముత్తయ్య, రవికుమార్, అన్నపూర్ణ, వాణి, శివపార్వతి, రమణ, రాములమ్మ, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

తణుకు: అర్ధనగ్న ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు

తణుకు: నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక సంఘాలతో చర్చించకుండా లేబర్ కోడ్‌లను ఏకపక్షంగా అమల్లోకి తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఆర్టీసీ డిపో వద్ద రోడ్డుపై అంబేడ్కర్ చిత్రపటంతో బైఠాయించి నినాదాలు చేశారు. ★ పెంటపాడులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు, తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురంలో ఐఎఫ్‌టీయూ నాయకుడు దానం వరప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆర్టీసీ డిపో నుంచి తణుకు బస్టాప్ వరకు మూడు రిక్వెస్ట్ బస్ స్టాప్‌లు ఉన్నాయి. తాలూకా ఆఫీసు, ఎన్టీఆర్ చౌక్, ఏలూరు రోడ్డు సెంటర్ల నుంచి నిత్యం అనేకమంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు. వారంతా ఆయా బస్టాప్‌ల వద్ద నిలబడి బస్సుల కోసం వేచిచూడాల్సి వస్తోంది. వర్షం వస్తే తడిచిపోతున్నామని, ఎండ వస్తే వేడికి తట్టుకోలేక పోతున్నామని పలువురు వాపోతున్నారు. వేసవిలో ఆర్టీసీవారు ఆయా ప్రాంతాల్లో ఆకుపచ్చ వస్త్రాలతో పందిళ్లు వేసి గడిపేస్తున్నారని, వర్షాకాలంలో ఎటువంటి రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమీపంలో ఉన్న దుకాణాల నీడలో నిలబడాల్సి వస్తోందని, వారు కొన్ని సమయాల్లో విసుగును ప్రదర్శిస్తున్నారని చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు త్వరితగతిన సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

తాలూకా ఆఫీసు సెంటర్ వద్ద ఇలా..

ఎన్టీఆర్ చౌక్ వద్ద బస్సుల కోసం వేచిచూస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.No. 8/25 in E.P.No. 5/2025 O.S.No: 232/2018

పిటీషనర్: పెనుమత్స నాగ సత్యనారాయణరాజు, S/o వెంకట కృష్ణమూర్తి రాజు, సా॥ D.No. G-127-8-25, శ్రీరామపురం, భీమవరం - 534202

రెస్పాండెంట్లు: R1) ర్యాలి రామకృష్ణ (లేటు)
R2) ర్యాలి లీలా వెంకట సత్యవతి, W/o Late రామకృష్ణ, సా॥ D.No: 9-77, కడియం వీధి, దువ్వ, తణుకు మండలం.
R3) ర్యాలి శ్రీగాయత్రి, D/o Late రామకృష్ణ, సా॥ D.No: 9-77, కడియం వీధి, దువ్వ, తణుకు మండలం.
R4) ర్యాలి హర్మిని, D/o Late రామకృష్ణ, సా॥ D.No: 9-77, కడియం వీధి, దువ్వ, తణుకు మండలం.
R5) ర్యాలి వెంకట నరసమ్మ, W/o గాంధీ, సా॥ D.No: 9-77, కడియం వీధి, దువ్వ, తణుకు మండలం.

పిటీషనర్ / DHR వేయించిన ప్రకటన

ఈ నెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను JDR అయిన ర్యాలి రామకృష్ణ గారిపై సదరు పిటీషన్ కోర్టునందు దాఖలు చేసియున్నాము. సదరు వారెంటు గ్రంథములో JDR అయిన ర్యాలి రామకృష్ణ గారు 18-4-2024న కాలం చేసినందున వారు వారసులు అయిన మిమ్ములను 2 to 5 రెస్పాండెంట్లుగా సదరు వారెంటు గ్రంథములో చేర్పించవలసినదిగా కోరుచూ E.A. 8/25 రు పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు R2 to R5 రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసులు జారీ చేసియున్నారు. శ్రీ కోర్టు వారు నోటీసులను ఎన్ని పర్యాయములు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు శ్రీ కోర్టు వారు నోటీసులను (OR22R4) అమలు జరుపుటకు గాను ది. 1-12-2025వ తేదీన ఉదయం 10 గం॥ 30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు గాని మీ తరఫు అడ్వకేట్ గారు గాని స్వయముగా హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరుచుకోగలరు. లేనిచో పరోక్షముగా తీర్మానించబడును.

తణుకు 25-11-2025 Sd/- **G.N.V.S.Ch.Y.Prasad,** Advocate
Tanuku, Cell: 77992 35999, 92480 11366

(c) eenadu

కమనీయం.. సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

మారుతీనగర్, న్యూస్‌టుడే: శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణాన్ని దేవుని కడపలోని సోమేశ్వరస్వామి ఆలయం, మారుతీనగర్ రామాలయం, హౌసింగ్ బోర్డు రామాలయంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. తొలుత పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ క్రతువు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు.

రాజ్యాంగం.. గర్వకారణం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలుచోట్ల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలో ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతీయ జెండాలతో ప్రదర్శనలో పాల్గొన్న జమ్మలమడుగు మండలం గూడెంచెరువు విద్యార్థులు వీరు. **- న్యూస్‌టుడే యంత్రాంగం**

తంబళ్లపల్లెకి త్రిమూర్తులు

- దృష్టిసారించిన తెదేపా అధిష్ఠానం
- త్వరలో మండల కమిటీల నియామకం

ఈనాడు, కడప: తంబళ్లపల్లె నియోజకవర్గంపై తెదేపా అధిష్ఠానం ప్రత్యేక దృష్టిసారించింది. గత సాధారణ ఎన్నికల సమయంతో పాటు ఇటీవల నియోజకవర్గంలో చోటు చేసుకున్న పలు పరిణామాలను చక్కదిద్దేందుకు చర్యలు చేపట్టింది. ఇప్పటికే నియోజకవర్గ పరిశీలకుడిగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పని చేస్తుండగా.. ప్రత్యేకంగా ఆర్టీసీ ఛైర్మన్ నాగరాజు, చిత్తూరు జిల్లాకు చెందిన భీమినేని చిట్టిబాబును తాజాగా నియమించింది.

భేటీ.. జాబితా తయారీ

నియమితులైన ముగ్గురూ నియోజకవర్గానికి ఇప్పటికే చేరుకుని నేతలు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. మండలాల వారీగా పార్టీ కమిటీల నియామకానికి కసరత్తు ప్రారంభించారు. మండల కమిటీ పదవులు ఆశిస్తున్న జాబితాను తయారు చేసి అధిష్ఠానానికి నివేదించనున్నారు. ఈ నేపథ్యంలో అంకితభావంతో పని చేస్తున్న నేతలను గుర్తించడంతో పాటు, ఇది వరకు పార్టీలో ఉంటూ నేతలు సాగించిన అరాచకాలపై ఆరా తీస్తున్నారు. ఈ విషయాలపై త్వరలోనే ముగ్గురు పరిశీలకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో భేటీ కానున్నారు.

మేడమ్.. సలాం!

న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు నేరవార్తలు

- అనధికార ఏఎస్పీకి మర్యాదల పర్వం
- బంగారంలో దుమారం రేపిన అత్యుత్సాహం

ప్రొద్దుటూరులో బంగారం వ్యాపారులు తనకంటి శ్రీనివాసులు, అతని సోదరుడు వెంకటస్వామిలపై నమోదైన కేసు విషయంలో పోలీసులు బరితెగించి వ్యవహరించారు. విజయవాడ ఏఎస్పీనంటూ చెప్పుకొన్న వసంత్ అనే వ్యక్తికి పోలీసులు చేసిన మర్యాదలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. వ్యాపారిని మఫ్టీలో బలవంతంగా తీసుకెళ్లడం నుంచి.. విచారించే సమయంలోనూ అతను సీఐల వెంటే ఉండటం ఆ శాఖకు తలవొంపులు తెచ్చి పెడుతోంది. అసలు సీఐలు ఇంతలా వ్యవహరించడానికి... కారణాలను ఆరా తీస్తే వేళ్లు మేడమ్ వైపు చూపుతున్నాయి. డీఎస్పీ నమస్కరించి. . మర్యాదలు చేయడంతో తామూ అనుసరించాల్సి వచ్చిందని సీఐలు చెబుతుండటం ఇందుకు బలం చేకూరుస్తోంది. విజయవాడ ఏఎస్పీనంటూ చెప్పిన వసంత్ అనే వ్యక్తి అసలు పోలీస్ అధికారి కాదనే ప్రచారం సాగుతోంది. బంగారం వ్యాపారుల కేసు విచారణ విషయంలో అతను ఇబ్బందులకు గురిచేసినట్లు ఇప్పటికే వెల్లడైంది. ప్రొద్దుటూరు పోలీసు అధికారులు, సిబ్బంది సదరు అనుమానిత వ్యక్తికి రాచమర్యాదలు చేశారు. ఇందులో సీఐ తిమ్మారెడ్డి కీలకంగా వ్యవహరించడం ఇప్పటికే వెలుగు చూసింది. తిమ్మారెడ్డి వైకాపా హయాంలో ఆ పార్టీతో అంటకాగారనే ముద్ర ఉంది. ఆ తర్వాత ఓ అమాత్యుని అండతో.. ఆపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

తిమ్మా.. ఇలా చేయడం తగుదునా?

సిఫార్సు లేఖ ఆధారంగా ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ సీఐగా వచ్చారు. చివరకు సిఫార్సు లేఖ ఇచ్చిన ఎమ్మెల్యేనే అతనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరాల్సిన విధంగా వ్యవహరించారు. వాస్తవానికి బంగారు వ్యాపారుల కేసు మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదైంది. ఒకటో పట్టణ సీఐగా పని చేస్తున్న తిమ్మారెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించి కేసు దర్యాప్తులో పాల్గొన్నారు. ఫలితంగా ఆయన్ను వీఆర్‌కు బదిలీ చేస్తూ కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ చర్యలు తీసుకున్నారు.

తిమ్మారెడ్డి

కథ అంతటితో ముగిసినట్టేనా!

బంగారం వ్యాపారుల కేసులో నిబంధనలు అతిక్రమించి వ్యవహరించిన ఘటనలో ఒకటో పట్టణ రాణా సీఐ తిమ్మారెడ్డిని ఇప్పటికే ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపారు. ప్రొద్దుటూరులోని మరో సీఐ కూడా కీలకంగా వ్యవహరించి వ్యాపారులను కొట్టినట్లు విమర్శలున్నాయి. బంగారం వ్యాపారి ఇంటికెళ్లి ఆస్తి పత్రాలు తీసుకెళ్లిన దృశ్యాల్లోనూ అతను స్పష్టంగా కనిపిస్తున్నారు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంతకీ సబ్ డివిజన్ పరిధిలోని ఉన్నతాధికారి ఈ వ్యవహారంపై నోరు మెదపకపోవడం గమనార్హం. దీంతో ఈ బరితెగింపు వ్యవహారంలో బాధ్యులపై చర్యల కథ అంతటితో ముగిసినట్టేనా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

అరాచక శక్తుల చేతుల్లో తుపాకులొద్దు

ఈనాడు, కడప: జిల్లాలో తుపాకుల లైసెన్స్‌లను జల్లెడ పట్టాలని, నేర చరిత్ర ఉన్న వారి చేతిలో ఉన్న వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశించారు. ఈ విషయమై స్టేషన్ల వారీగా పునఃపరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపా హయాంలో పులివెందులలో తుపాకీ లైసెన్సులు మంజూరు చేశారు. ఈ విషయమై 'ఈనాడు' ప్రధాన సంచికలో 'అరాచక శక్తుల చేతుల్లో తుపాకులు!' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన డీఐజీ.. ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. స్టేషన్ల వారీగా జాబితాను పరిశీలించి లైసెన్స్‌దారు పేరు, అతనికి పొందే అర్హత ఉందా? నేర చరిత్ర తదితర అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సూచించారు. అనర్హులకు లైసెన్స్‌లు రద్దు చేయాలన్నారు.

డబ్బాల్లో రోగాలమ్ముతున్నారు

☛ పుట్టగొడుగుల్లా ఆర్వో ప్లాంట్లు ☛ తాగేదంతా మంచినీరు కాదు

పుర, నగర పాలక సంస్థలు సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యతపై అపోహలతో పట్టణ, నగర ప్రజలు ప్రైవేట్ ఆర్వో వాటర్ ప్లాంట్లపై ఆధారపడుతున్నారు. ఇదే ఆసరాగా చేసుకుని కొందరు నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఆర్వో నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రమాణాలు పాటించకుండా రూ. కోట్లలో నీటి వ్యాపారం సాగిస్తున్నారు. మంచినీటిని సరఫరా చేసే క్యాన్లను శుభ్రం చేయడం లేదు. మురుగు కాలువల పక్కనే ప్లాంట్లు, బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తానికి డబ్బాల్లో రోగాలను అమ్ముతున్నారు. అయినా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. **- న్యూస్‌టుడే, జిల్లా యంత్రాంగం**

ఇవీ దుష్పరిణామాలు

● నీటిలో టీడీఎస్(టోటల్ డిజాల్వ్ సాలిడ్స్) సరైన మోతాదులో నిర్వహించాలి. లేకుంటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ● కొందరు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నీటిని నింపి ఖనిజాలు తొలగించి సరఫరా చేస్తున్నారు. ● డబ్బాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే కంటికి కనిపించని ప్లాస్టిక్ కరిగి తాగునీటి ద్వారా శరీరంలోకి చేరుతుంది. క్రమేపీ అవి పేగు క్యాన్సర్‌కు దారితీస్తుంది. ప్రస్తుతం ఈ తరహా కేసులు అధికంగా నమోదవుతున్నట్లు రిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ యాదవేంద్ర రెడ్డి తెలిపారు.

● **పట్టణం: జమ్మలమడుగు**
● జనాభా: 55,743 ● మొత్తం ఆర్వో ప్లాంట్లు: 15(మూడు మున్సిపాలిటీకి సంబంధించినవి) ● ప్రైవేట్ వాటర్ ప్లాంట్లలో అంతగా ప్రమాణాలు పాటించడం లేదు. ● కొందరు అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నారు. ● ఏడాది కాలంలో సీజ్ చేసినవి: ఏమీ లేవు

● **పట్టణం: మైదుకూరు**
● జనాభా: 55,403 ● ఆర్వో ప్లాంట్లు: 11 ● అనుమతులు: 0 ● సీజ్: ఒక్కటీ చేయలేదు ● డయేరియా కేసులు: 445(ఏడాదిలో ఇప్పటి వరకు)

● **పట్టణం: ప్రొద్దుటూరు**
● జనాభా: 2.50 లక్షలు ● ప్లాంట్లు: 32 (పురపాలక: 03, ప్రైవేట్: 29) ● పరిశీలనాంశం: నల్లపు రంగు సింటెక్స్ ట్యాంకులను వినియోగిస్తున్నారు. వీటిలో నీరు నిల్వ ఉంచడంతో పాటు ఆటోల్లో ఏర్పాటు చేసి ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ట్యాంకులను శుభ్రం చేయడం లేదు. ట్యాప్‌ల వద్ద నాచు పేరుకుపోయి ఉంది.

● **నగరం: కడప**
● జనాభా: 4.50 లక్షలు ● మొత్తం వాటర్ ప్లాంట్లు: 115 ● నమోదైన డయేరియా కేసులు: అధికారికం(0).. అనధికారికం(నెలకు 20)

● **పట్టణం: బద్వేలు**
● జనాభా: లక్ష పైగా ● ఆర్వో ప్లాంట్లు: 32 ● అనుమతులు: ఒక్కటీ లేవు ● పరిశీలనాంశం: క్యాన్లు, వాహనాల శుభ్రత పాటించడం లేదు. ● డయేరియా కేసులు: నమోదు కాలేదు.

కలెక్టర్ పేరే ఊరైంది

సేవలను మెచ్చి ఓ కలెక్టర్ పేరునే ఆ గ్రామస్థులు తమ ఊరికి నామకరణం చేసుకున్నారు. 1954లో పింఛ జలాశయం నిర్మాణం చేపట్టారు. ఆ సమయంలో చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకా పరిధిలోని గొంది పల్లె మునిగిపోయింది. పునరావాసంలో భాగంగా ఉమ్మడి కడప జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం వద్ద 46 కుటుంబాలకు ఇళ్లు, వ్యవసాయ భూములు కేటాయించారు. అందుకు అప్పటి చిత్తూరు జిల్లా కలెక్టర్ గోపాలకృష్ణన్ ఎంతగానో కృషిచేశారు. ఆయన సేవలకు కృతజ్ఞతగా ఊరి వాసులు తమ గ్రామానికి గోపాలకృష్ణాపురంగా పేరు పెట్టుకున్నారు. పునరావాసం కల్పించిన అధికారి పేరును అలా సదా స్మరించుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, సుండుపల్లి**

ఆకట్టుకుంటున్న హస్త కళలు

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: కడప హస్తకళా ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు ఆకట్టుకుంటున్నాయి. కడప కోటిరెడ్డి కూడలిలోని లేపాక్షి ఎంపోరియంలో ఇవన్నీ కొలువుదీరాయి. రానున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలను పురస్కరించుకుని వినియోగదారులకు రాయితీపై అందుబాటులోకి తెచ్చారు. అన్ని వస్తువులపై పది శాతం, ఎంపిక చేసిన హస్తకళా ఉత్పత్తులపై 20 నుంచి 30 శాతం వరకు రాయితీ తగ్గింపు ఉంటుందని లేపాక్షి ఎంపోరియం మేనేజర్ ఎఫ్.ఎం. హుసేన్ తెలిపారు.

గృహ నిర్మాణ ఉద్యోగులపై చర్యలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాల్లో చోటు చేసుకున్న అవకతవకలపై రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులను పరిశీలించకుండానే బిల్లులు మంజూరు చేశారంటూ ఆ శాఖకు చెందిన తొమ్మిది మంది ఏఈలు, మరో తొమ్మిది మంది పొరుగు సేవల ఉద్యోగుల వేతనాలను వచ్చే నెల నుంచి నిలుపుదల చేయాలని ఆదేశించారు.

దివి వర్షించి.. భువి పులకించి

నింగిలోని మేఘాలు నేలకు దిగొచ్చాయి. కరవు తీరా వర్షించాయి. ఫలితంగా వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గత నాలుగు రోజుల పాటు ఎగువన అటవీ ప్రాంతాల్లో విస్తారంగా కురిసిన వర్షాలతో ఒంటిమిట్ట మండలంలోని పోలుబుచ్చయ్యగారిపల్లె, రాచపల్లె, సీతాపురం, రాచగుడిపల్లె, మంటపంపల్లె, కోనరాజుపల్లె, చింతరాజుపల్లెలో చెక్‌డ్యాంలు నీటితో నిండాయి. సమీప గ్రామాల్లో వ్యవసాయ గొట్టపు బావులు, తాగునీటి బోర్లలో భూగర్భ జలాలు వృద్ధి చెందాయి. నీటిమట్టాలు పెరగడంతో అన్నదాత మోములో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

ఉపాధిలో బోగస్ ఏరివేత

ఆచూకీ లేని 54,224 కుటుంబాలు

పని ప్రదేశంలో శ్రామికులతో మాట్లాడుతున్న ఏపీవో శివశంకర్‌రెడ్డి

కడప, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా జిల్లాలో 3,07,907 కుటుంబాలకు దశలవారీగా జాబ్ కార్డులు జారీ చేశారు. ఇందులో 4,05,912 మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో కొందరు జీవనోపాధి కోసం వలస వెళ్లారు. మరికొందరు స్థానికంగా నివాసం ఉండటం లేదు. ఇంకొందరు రహదారి ప్రమాదాలు, అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది కాసుల కక్కుర్తి, స్వార్థంతో పనులకు హాజరు కాకపోయినా వచ్చినట్లు సృష్టించి దొంగ మస్టర్లు వేస్తున్నారు. నిధులను అప్పనంగా కాజేస్తున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది కుమ్మక్కై అడ్డగోలుగా నరేగా పద్దు చెల్లిస్తున్నారు. ఈ దోపిడీ పర్వాన్ని అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్(ఈకేవైసీ) నమోదుకు ఆదేశించింది.

● జిల్లాలో గత రెండు నెలలుగా గ్రామాలకు ఉపాధి సిబ్బంది వెళ్లి ఈకేవైసీ చేస్తున్నారు. ఇప్పటికీ 2,54,683(82.39 శాతం) మందిని గుర్తించి ప్రత్యేకంగా రూపొందించిన జాతీయ మస్టర్ పర్యవేక్షణ వ్యవస్థ(ఎన్ఎంఎంఎస్) యాప్‌లో నమోదు చేశారు. ఇంకా 54,224(17.61 శాతం) కుటుంబాల జాడ లేదు.

● పల్లె ముంగిటకెళ్లిన క్షేత్ర, సాంకేతిక సహాయకులు, ఏపీవోలు అన్వేషణ చేశారు. అయినా ఆచూకీ లభించలేదు. వీటిల్లో సింహభాగం బోగస్ కింద అధికారులు పరిగణిస్తున్నారు.

● గ్రామసభలను నిర్వహించి ప్రజల సమక్షంలో అందుబాటులో లేని వారి జాబితాను చదివి వినిపించాలని నిర్ణయించారు. ఎలాంటి స్పందన లేకపోతే తొలగించాలని కసరత్తు చేస్తున్నారు.

తెలుసుకోకుంటే తప్పవు తిప్పలు

ఆస్తుల క్రయ విక్రయాల్లో పారాహుషార్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ఇంటి స్థలాలు, వ్యవసాయ భూములు క్రయవిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ ముఖ్యం. రిజిస్టర్ అయిందా? హక్కుదారు ఎవరు? నిబంధనల ప్రకారం ఉన్నాయా? వంటి విషయాలను అమ్మకం, కొనుగోలు సమయంలో పరిశీలించుకోవాలి. ఈ విషయాలపై అవగాహన లేకపోవడంతో పలువురు ఇబ్బందులు పడుతున్నారు. వివాదాలు తలెత్తి పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అందుకే కొనే ముందే ఈ విషయాలను పరిశీలించుకుంటే చాలా వరకు తిప్పలు తప్పుతాయి.

ఏం చేయాలంటే!

● ఆస్తి కొనుగోలు సమయంలో హక్కుదారు, ఏవైనా బకాయిలున్నాయా? అనే విషయం నిర్ధారించుకోవాలి. ● మీ భూమి వెబ్‌సైట్ ద్వారా యాజమాన్య హక్కు పత్రం, అడంగల్ తనిఖీ చేయాలి. తద్వారా ఆస్తి అమ్మకందారు పేరిట ఉందా? లేదా అనేది తెలుసుకోవచ్చు. ● దస్తావేజుల ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు ఎవరిది? ఎలా సంక్రమించిందన్న విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ● ఆస్తిని పవర్ ఆఫ్ అటార్నీ(జీపీఏ) ద్వారా పొందిన వ్యక్తి అమ్మకం చేస్తున్నప్పుడు హక్కులున్నదీ లేనిదీ నిర్ధారించుకోవాలి. ● పురపాలక సంఘం, గ్రామ పంచాయతీల్లో ఇళ్ల స్థలాలు, అసెస్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు ముఖ్యం. ఈ వివరాల మదింపు రిజిస్టర్‌లో ఆస్తికి సంబంధించిన హక్కులను పరిశీలించుకోవాలి. ● కొనుగోలు చేసే ఆస్తిపై వివాదాలు, ఇతరులకు హక్కులు లేవనే విషయాన్ని క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి. ● క్రయ దస్తావేజు రాసుకునే సమయానికి సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

పుర ఆదాయం.. ప్రైవేట్‌పరం

వైకాపా పాలకుల అనుయాయులకే పగ్గాలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం కూరగాయల ఆదాయం ప్రైవేట్‌పరమవుతోంది. వైకాపా ప్రభుత్వం నుంచి ఈ దుస్థితి కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి కూరగాయల మార్కెట్ ఆశీలు వసూలుకు గత కమిషనర్ మల్లికార్జున వేలం నిర్వహించారు. దీంతో రూ. 1,60,80,000లతో పాటు 18 శాతం జీఎస్టీతో కలిసిన ఆదాయం పుర ఖజానాకు చేరింది. గతంలో ఎన్నడూలేని విధంగా అధిక ఆదాయం ఖజానా చేరిందనే సంతోషం కొద్దిరోజులు కూడా నిలవలేదు. వైకాపా పాలకవర్గం వేలానికి ఆమోదం తెలపకుండా మోకాలడ్డింది. దీంతో కొందరు ఉద్యోగుల ద్వారా వసూలుకు కమిషనర్ నిర్ణయించారు.

వసూళ్లు కొండంత.. చెల్లింపు గోరంత

పురపాలకలో ఉద్యోగుల ద్వారా మార్కెట్ పన్నును రోజూ వసూలు చేయాల్సి ఉంది. ఈ విధులు నిర్వహించలేమని సీనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగులు తేల్చి చెప్పారు. దీంతో ప్రైవేట్ వ్యక్తికి వసూలు బాధ్యతలు అప్పగించారు. అతనికి సహాయం చేసేందుకు మరొకరిని నియమించారు. వసూలైన ఆదాయంలో రూ. 1,300 అతనికి చెల్లిస్తున్నారు. సైకిల్ స్టాండ్ నుంచి వసూలైన ఆదాయంలో ప్రైవేట్ వ్యక్తులు రూ. 6,000 పుర ఖజానాకు చెల్లిస్తున్నారు. మార్కెట్, సైకిల్ స్టాండ్ నుంచి ఎంత వసూలనేది అధికారులకు తెలియకపోవడం గమనార్హం. ఏప్రిల్ నుంచి నవంబరు వరకు మాంసం దుకాణాల ద్వారా ఎంత ఆదాయం వచ్చేది అధికారులకు తెలియదు. ఈ వసూలు బాధ్యతనూ ఓ ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టేశారు. సదరు వ్యక్తి రసీదులివ్వకుండానే నగదు వసూలు చేస్తున్నారు. ఈ విషయాలపై కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత కౌన్సిల్ సమావేశంలో మార్కెట్ అంశాన్ని అజెండాలో చేర్చి ఆమోదం పొందిన వెంటనే వేలం పాట నిర్వహిస్తామని తెలిపారు.



మార్కెట్‌లో రసీదు పుస్తకాలతో ప్రైవేట్ వ్యక్తి

ఒక్కరోజు ప్రజాప్రతినిధులు

గైడ్ ఉపాధ్యాయులు సావిత్రి, భాస్కర్‌రావుతో అసెంబ్లీ ప్రాంగణంలో విద్యార్థులు

అధ్యక్షా అంటూ అసెంబ్లీలో ప్రసంగాలు

కడప విద్య, న్యూస్‌టుడే: ఒకే ఒక్క రోజు ఆ విద్యార్థులు తాము ఉంటున్న నియోజకవర్గ ప్రజలకు ప్రతినిధుల అవతారమెత్తారు. వారి గళమై అసెంబ్లీలో మాట్లాడారు. సమస్యలను ఎత్తి చూపారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వంటి వాటిపై మాట్లాడారు. 'ప్రభుత్వం ఏం చేస్తోంది.. ఆరుబయట కూర్చుని చుక్కలు లెక్కబెడుతోందా అధ్యక్షా' అంటూ ప్రతిపక్ష హోదాలో ఒకరు చమత్కరించగా.. అదే తీరులో అధికార హోదాలో మరొకరు తిప్పికొట్టారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో తమ ప్రతిభతో జిల్లా విద్యార్థులు అదరగొట్టారు. జిల్లా నుంచి మొత్తం ఏడుగురు విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, మరో ఇద్దరు మార్షల్స్‌గా ఈ సమావేశాల్లో తమవంతు పాత్ర పోషించారు. వీరికి యర్రగుంట్ల మండలం చిలమకూరు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయిని సావిత్రి, చాపాడు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు భాస్కర్‌రావు గైడ్‌గా వ్యవహరించారు.

● **వీరే ఆ విద్యార్థులు:** కె. యోగవర్షిత రెడ్డి(బద్వేలు), సయ్యద్ మహమ్మద్‌అనస్(కడప), డి. నాగవైష్ణవి(పులివెందుల), వడ్లతేజ నరసింహాచారి(కమలాపురం), మేడిగ సంగీత(జమ్మలమడుగు), షేక్ యల్లల ఆసిఫా(ప్రొద్దుటూరు), పి. వీర ఉదయశ్రీ(మైదుకూరు) ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో వ్యవహరించారు.

చారి.. భలే చమత్కారి

ప్రతిపక్ష నాయకుడి హోదాలో కమలాపురం ఎమ్మెల్యేగా మాక్ అసెంబ్లీలో వడ్లతేజ నరసింహాచారి చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. '2036 ఒలింపిక్స్ కోసం కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది.. సంతోషం. దేశ జనాభా 140 కోట్లు అయితే వచ్చే పతకాలు వేళ్లతో లెక్కపెట్టవచ్చు. అధ్యక్షా.. మనవాళ్లు జావెలిన్‌త్రో విసరడం కన్నా ఒకరి మీద ఒకరు బురద జల్లుకోవడంలో నిపుణులు. అందుకే అధ్యక్షా.. నా సలహా ఏమిటంటే ఒలింపిక్స్ కమిటీకి ఒక లేఖ రాయండి. మన స్థానిక ఆటలైన కోతికొమ్మచ్చి, గోలీలాటలను ఒలింపిక్స్‌లో ప్రవేశపెట్టమనండి. వాటిలో అయినా పతకాలొస్తాయేమో అధ్యక్షా' అంటూ చారి చేసిన ప్రసంగం ఆకట్టుకుంది.

స్వచ్ఛ కడప.. అందరి బాధ్యత

వీధిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: కడప నగరం స్వచ్ఛంగా ఉండేలా అందరూ తమవంతు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే మాధవి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. నగరంలోని 32వ డివిజన్ బాలాజీ ఆలయం సమీపంలో మన కడప.. స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పలు వీధుల్లో పర్యటించి పరిశుభ్రతపై నగరపాలక సిబ్బందికి సూచనలిచ్చారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్, తెదేపా నేతలు మన్సూర్‌అలీఖాన్, జిలానీబాషా, కార్పొరేటర్ జఫరుల్లా, పవన్, చక్రి తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

కలెక్టర్ ఉత్తర్వులూ బేఖాతరు..!

చాపాడు, న్యూస్‌టుడే: మైదుకూరు నియోజకవర్గంలోని పలు సచివాలయాల్లో వీఆర్వోలు బదిలీ అయినా రిలీవ్ కావడంలేదు. జిల్లా కలెక్టరు బదిలీ ఉత్తర్వులు ఇచ్చినా విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగులకు బదిలీలు జరిగి నాలుగు నెలలు గడిచినా కొందరు ఎక్కడి వారు అక్కడే ఉంటున్నారు. ఈ విషయమై చాపాడు మండల తహసీల్దారు రమాకుమారిని వివరణ కోరగా ఇక్కడకు రావాల్సిన వారిని రిలీవ్ చేయకపోవడంతో ప్రత్యామ్నాయంగా తాము రిలీవ్ చేయలేదన్నారు.

తెలుగుగంగ ఎస్ఈగా వెంకటరామయ్య

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగు గంగ ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజినీరుగా డి.వెంకటరామయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులిచ్చింది. నీటి పారుదల శాఖ రెగ్యులర్ డివిజన్ ఈఈగా పని చేస్తున్న ఈయనకు ఎస్ఈగా ఉద్యోగోన్నతి కల్పించింది. ప్రస్తుతం ఈయన ఈఈగా పనిచేస్తూ టీజీపీ ఎస్ఈగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు రెగ్యులర్ ఎస్ఈగా కొనసాగనున్నారు. ఈయన పనిచేసిన ఈఈ స్థానంలో రాయచోటి డీఈ చెంగల్రాయుడుకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

రైల్వే పార్కింగ్ స్థలం మార్పు

కడప రైల్వేస్టేషన్‌లో మార్చిన టూవీలర్ పార్కింగ్ స్థలం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రస్తుతం ఉన్న టూవీలర్ పార్కింగ్ స్థలాన్ని రైలు శుభం ఫంక్షన్ హాలు వద్దకు తాత్కాలికంగా మార్చినట్లు కడప రైల్వే సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్స్ పథకంలో భాగంగా కడప రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం పార్కింగ్ స్థలాన్ని తొలగించి.. దాని స్థానంలో రహదారి ఏర్పాటు చేయనున్నారన్నారు. అంత వరకు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రైలు ప్రయాణికులు అసౌకర్యం కలగకుండా ఈ ఏర్పాట్లు చేశామన్నారు.

ఆధునిక పద్ధతులు అందిపుచ్చుకోవాలి

నానాపల్లెలో రైతులకు సూచనలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త అంకయ్యకుమార్, చిత్రంలో రైతులు, అధికారులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: అన్నదాతలు వ్యవసాయంలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అంకయ్య కుమార్ అన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైతన్నా మీ కోసం కార్యక్రమం బుధవారంతో మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు 1,20,932 రైతు కుటుంబాలను వీరంతా కలిశారు. శాస్త్రవేత్త అంకయ్యకుమార్ మాట్లాడుతు మూస పద్ధతిలో కాకుండా మారుతున్న పరిస్థితులకు తగ్గట్టు పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కమలాపురం, వల్లూరు, తదితర మండలాల్లో వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ పర్యటించారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో బాలికల సత్తా

ప్రతిభ చాటిన విద్యార్థినులు చంద్రిక, తనూజ

పెద్దముడియం, న్యూస్‌టుడే: పెద్దపసుపుల కస్తూర్బా విద్యార్థినులు తనూజ, చంద్రికలు ఇటీవల పులివెందులలో జరిగిన అండర్-11 సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. తనూజ ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికై జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మౌనిక బుధవారం తెలిపారు. వచ్చే ఏడాది జనవరిలో దిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తనూజ ఆడనుంది.

మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు వినతి

అరవిందనగర్ (కడప): కడప నగరంలోని తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మహాదాత బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇంటాక్, పలు ప్రజా సంఘాల నేతలు ఎమ్మెల్యే మాధవికి వినతి పత్రం అందించారు. కడపలోని ఆమె నివాసంలో బుధవారం ఇంటాక్ సభ్యుడు చిన్నపరెడ్డి, మానవతా సంస్థ డైరెక్టర్ రామాంజుల రెడ్డి తదితరులు కలిసి విన్నవించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

TO LET

COMMERCIAL

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL

30K. Con: 73307 05344, 089131 41574.

7382114647.

9848277001, 9110593250.

ఈనాడు క్లాసిఫైడ్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

రూ.కోట్ల ఖర్చు.. వినియోగిస్తే ఒట్టు

జమ్మలమడుగు, పెద్దముడియం, ముద్దనూరు, మైలవరం, న్యూస్‌టుడే: నా బార్డు రుణంతో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల (పీఏసీఎస్) గోదాములు నిరుపయోగంగా మారాయి. స్థలాలను ఎంపిక చేయడంలో అనాలోచిత నిర్ణయం తీసుకోవడంతో ప్రస్తుతం అవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. కొందరు వైకాపా పెద్దలకు లబ్ధి చేకూర్చేందుకు నిర్మించిన ఈ గోదాములతో కొన్ని సహకార సంఘాలు పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయాయి. ఊరికి దూరంగా రక్షణ లేని ప్రాంతాల్లో వాటిని నిర్మించడంతో అక్కడ పంటలు దాచుకునేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు.

● జిల్లాలో 21 గోదాములు మంజూరుకాగా 19 పూర్తయ్యాయి. పోరుమామిళ్ల, వద్దిరాలలో అసంపూర్తిగా ఉన్నాయి. పూర్తయిన వాటిలో ఒకచోట (లింగాపురం) మాత్రమే వినియోగంలో ఉంది. మిగతా ప్రాంతాల్లో గోదాములు సుమారు మూడేళ్ల నుంచి నిరుపయోగంగా ఉన్నాయి. 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాము నిర్మాణానికి రూ.46 లక్షలు, వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రూ.82 లక్షలు కేటాయించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నాబార్డు రుణాలతో రైతులు దిగుబడులు దాచుకునేందుకు నిర్మించగా ఒక్క చోట మినహా మిగతా అన్ని చోట్ల దిష్టిబొమ్మల్లా మారాయి. ముద్దనూరులో జమ్మలమడుగు వెళ్లే దారిలో కొండ కింద 500 ఎంటీఎస్ సామర్థ్యం ఉన్న గోదాము నిర్మాణం పూర్తయి మూడేళ్లు దాటినా వినియోగంలోకి రాలేదు. మైలవరం మండలం వద్దిరాలలో ఇంకా పనులు పూర్తికాలేదు. గోదాములతో ఎలాంటి ఉపయోగం లేకపోవడంతో రూ.లక్షల్లో అసలు, వడ్డీ చెల్లించాల్సి రావడం.. ప్రాథమిక సహకార సంఘాలకు భారంగా మారింది. పూర్తయిన వాటిని అద్దెకు ఇస్తామంటున్నా తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. గ్రామాలకు దూరంగా, రవాణా సౌకర్యం లేని కొండలు గుట్టల్లో వీటిని నిర్మించారు. పంట ఉత్పత్తులు తరలించేందుకు ఇబ్బంది పడతామని గోదాములు తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. ఈ విషయమై జిల్లా కోఆపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పూర్తయిన గోదాములు సంబంధిత సొసైటీలు వినియోగించాల్సి ఉందన్నారు. అలా జరగకపోవడంతో ప్రత్యామ్నాయం ఆలోచించి వాటిని వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.

జిల్లాలో నిరుపయోగంగా గోదాములు

మైలవరం మండలం వద్దిరాలలో నిర్మాణ దశలోనే గోదాము

ముద్దనూరులో నిరుపయోగంగా ఉన్న సహకార గోదాము

జిల్లాలో సహకార గోదాముల వివరాలు:
మంజూరైన గోదాములు: 21
నిర్మాణం పూర్తయినవి: 19
పూర్తి కానివి: 02 (పోరుమామిళ్ల, వద్దిరాల)
వినియోగంలో ఉన్న గోదము: 1 (లింగాపురం)

రాజ్యాంగం కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

న్యాయమూర్తులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టరు సి.యామిని

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం అందరికీ జీవించే హక్కును కల్పించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామిని అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడప కోర్టు ఆవరణలో తొలుత న్యాయమూర్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అల్ప సంఖ్యాక వర్గాల ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు అవసరమైతే దేశ అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే ప్రత్యేక హక్కు కూడా భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 16 పోక్సో యాక్ట్, జువైనల్ జస్టిస్ యాక్ట్, మహిళా చట్టాలు తదితర వాటి గురించి తెలియజేస్తుందన్నారు. చట్టం ముందు అందరికీ సమాన హక్కులున్నాయన్నారు. న్యాయ సహాయం కావాల్సిన వారు 15100కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఈశ్వర్‌వెంకటప్రసాద్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతులపై జగన్‌ది కపట ప్రేమ

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పక్కన తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి కనిపించడం లేదని ఆ పార్టీ కార్యకర్తలు వేదన పడుతుంటే బెంగళూరు నుంచి పులివెందులకు వచ్చారే తప్ప.. రైతులపై ప్రేమతో కాదని తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కడపలోని తన నివాసంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబుపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయడం తప్ప. . వారి హయాంలో చేసిన మంచి ఒక్కటీ చెప్పలేకపోతున్నారన్నారు. బీటెక్ రవి మాట్లాడుతూ... మాజీ సీఎం జగన్‌కు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. పులివెందుల నియోజకవర్గంలో వైకాపాకు చెందిన రైతులను ఎంపిక చేసుకుని అక్కడికి వెళ్లి తెగుళ్లతో దెబ్బతిన్న పంటలు చూపించి అంతా నష్టపోయినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరల్లేవంటూ అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. నల్లపురెడ్డిపల్లెలో వైకాపాకు చెందిన ఓ రైతు టన్నుకు రూ.9 వేలతో విక్రయించారన్నారు. ప్రస్తుతం టన్ను రూ.12 వేలు పలుకుతోందన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

పులివెందులలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

జిల్లా సచివాలయం: ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని డీఆర్వో విశ్వేశ్వరనాయుడు సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కడప కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పీజీఆర్ఎస్ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, ఎస్డీసీ వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కడప నేరవార్తలు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ కోరారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు దూలం సురేష్ ఉన్నారు.

పులివెందుల: మాజీ సీఎం జగన్ పులివెందులలోని తన నివాసంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు.

అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

అంబేడ్కర్ విగ్రహానికి అంజలి ఘటిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి

సమర్థవంతమైన నాయకత్వానికి దరఖాస్తులు

మాట్లాడుతున్న ఏఐసీసీ సమన్వయకర్త, ఎంపీ విజయ్‌వసంత్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : పార్టీ బలోపేతానికి సమర్థవంతమైన నాయకత్వ ఎంపిక కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ఏఐసీసీ సమన్వయకర్త, ఎంపీ విజయ్‌వసంత్ అన్నారు. జిల్లా పర్యటనల్లో భాగంగా బుధవారం డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పటిష్టమైన నాయకత్వాన్ని నియమించేందుకు పార్టీ అధిష్ఠానం దృష్టి సారించిందన్నారు. అందుకు ఏర్పాటు చేసిన కమిటీ జిల్లాల్లో పర్యటిస్తోందని చెప్పారు. జిల్లా అధ్యక్ష, నగర అధ్యక్ష, నియోజకవర్గాల కమిటీలకు బలమైన నాయకత్వాన్ని నియంచేందుకు ఈ పర్యటన చేస్తున్నామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి నరసింహులు, లీగల్ సెల్ ఛైర్మన్ సోమశేఖర్, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పాల్గొన్నారు.

ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం

ప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, నాయకులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీఐఐసీ డైరెక్టర్‌గా బద్వేలుకు వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి బుధవారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి, గోపవరం జడ్పీటీసీ సభ్యుడు జయరామిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని సన్మానించారు. బద్వేలు ప్రాంతానికి పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. బద్వేలు నుంచి పెద్దఎత్తున నాయకులు హాజరయ్యారు.

కాలువలో వృద్ధురాలి మృతదేహం లభ్యం

చాపాడు: చాపాడు మండలం కేసీ కాలువలో దానసబోయిన నారాయణమ్మ(70) మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. దువ్వూరు మండలం నీలాపురానికి చెందిన నారాయణమ్మ మూడు రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లారు. బుధవారం స్థానిక ఏటూరు కాలువ సమీపంలో మృతదేహమై కనిపించారు. వృద్ధురాలి మానసిక స్థితి సరిగాలేక కాలువలో పడి ఉంటుందనే కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గంగాచైతన్య (పాతచిత్రం)

పులివెందుల: పులివెందులలోని వాసవీ కాలనీకి చెందిన గంగా చైతన్య(20) అనే యువకుడు బుధవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. తన నివాసంలో గ్రైండర్‌లో దోసె పిండి వేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు గుర్తించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొంగతనం కేసులో రెండేళ్ల జైలు

గుడిబండ: మండలంలోని మద్దనకుంట వీరహనుమక్క ఇంట్లో బంగారు ఆభరణాలు దొంగతనం చేసిన కేసులో దార రమేష్‌బాబుకు రెండేళ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై రాజకుళ్లాయప్ప, కోర్టు కానిస్టేబుల్ చంద్రానాయక్ తెలిపారు. 2018లో పులివెందల మండలం ఎర్రబెల్లి గ్రామంలో సుబ్బరాయుడు కుమారుడు దార రమేష్‌బాబు బంగారు నగలను దొంగతనం చేశాడు. మడకశిర కోర్టులో ఈకేసులో నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష వేసినట్లు వారు తెలిపారు.

ఆక్రమణలు అరికట్టాలని వినతి

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లె గ్రామస్థులకు 2014లో ఏడో విడత కింద మంజూరు చేసిన డీకేటీ భూములను ఇతరులు కబ్జా చేశారని దీనిపై చర్యలు తీసుకోవాలని భాజపా మండల అధ్యక్షుడు భానుప్రకాశ్‌రాజు గ్రామస్థులతో కలిసి బుధవారం డీఆర్వో విశ్వేశ్వరనాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఒక్కొక్కరికి అరవై సెంట్ల చొప్పున నలభై కుటుంబాలకు గతంలో అధికారులు భూమి మంజూరు చేశారన్నారు. ఆక్రమితదారులకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకున్నా తమ పూర్వీకులదంటూ ఆ భూమిని ఆక్రమించి చదును చేస్తున్నారని పనులు అడ్డుకోవాలని ఆయన్ను కోరారు.

ఎక్కువ కేసుల రాజీకి కృషి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలని రాజంపేట మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌ఛార్జి పోక్సో కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్, జిల్లా నాలుగో అదనపు జిల్లా న్యాయమూర్తి దీనబాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాలతో బుధవారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి జిల్లాలోని పోలీసులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసు స్టేషన్ల వారీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందుతుందన్నారు. ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా పోలీసులు తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. లోక్‌అదాలత్‌కు సంబంధించిన మరింత సమాచారం కోసం 08562-258622 నంబరును సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, భావన, రాజేంద్రప్రసాద్‌తో పాటు సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

అనకాపల్లి ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

రత్నమ్మ (పాత చిత్రం)

ఈనాడు, కడప, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాతృమూర్తి చింతగుంట రత్నమ్మ (83) బుధవారం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి తీవ్ర విషమంగా ఉండటంతో ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయం మీదుగా స్వగ్రామమైన పోట్లదుర్తి గ్రామానికి మంగళవారం తీసుకొచ్చారు. బుధవారం వేకువజామున 3.40 గంటలకు ఆమె నివాసంలో తుదిశ్వాస విడిశారు. రత్నమ్మకు భర్త సి.మునిస్వామినాయుడు, ఆరుగురు సంతానం. పోట్లదుర్తిలో గురువారం ఉదయం 11 గంటలకు అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రత్నమ్మ పార్థివదేహానికి తెదేపా, భాజపా, జనసేన నేతలు పలువురు నివాళులర్పించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు పలువురితో పాటు తెదేపా, భాజపా, జనసేన కీలక నేతలు ఎంపీకి ఫోన్ చేసి పరామర్శించారు.

ముఖ్యమంత్రుల సంతాపం

ఈనాడు, అమరావతి : అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ మాతృమూర్తి రత్నమ్మ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. రమేశ్ కుటుంబానికి బుధవారం ఓ ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈనాడు, హైదరాబాద్: ఎంపీ సీఎం రమేశ్ మాతృమూర్తి రత్నమ్మ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు.

ఆసక్తికరంగా ఎడ్ల బల ప్రదర్శన

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దకొత్తపల్లెలో బుధవారం అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు ఆసక్తికరంగా సాగాయి. నంద్యాల, అనంతపురం, హైదరాబాద్, కడప జిల్లాలకు చెందిన ఎడ్లు పాల్గొన్నాయి. తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పోటీలను ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన ఎడ్ల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, ఎస్వీ రమణ, శివారెడ్డి, బొబ్బిలిరాయుడు పాల్గొన్నారు.

చిన్నపాటి తప్పిదాలకే సస్పెన్షన్లు తగవు

మాట్లాడుతున్న ఆర్టీసీ ఎన్ఎంయూ ప్రాంతీయ అధ్యక్షులు నాగముని, చిత్రంలో ఆర్టీసీ ఉద్యోగులు

కడప చిన్నచౌకు: కడప ఆర్టీసీ అధికారులు చిన్నచిన్న తప్పిదాలకే ఉద్యోగులను సస్పెన్షన్లు చేయడం ఎంత వరకు సబబు అని ఆర్టీసీ ఎన్ఎంయూ ప్రాంతీయ అధ్యక్షులు నాగముని ప్రశ్నించారు. జిల్లాలోని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఉన్నారు.

డ్రాగా ముగిసిన క్రికెట్ పోటీలు

వర్మ

నందకృష్ణసాయి

యాసిన్ సిద్ధిఖీ

కిన్నుకిశాల్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-14 ఇంటర్ జోనల్ మల్టీడే తొలి రౌండ్ క్రికెట్ పోటీలు బుధవారం డ్రాగా ముగిశాయి. వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో రెండో రోజు (బుధవారం) సౌత్ జోన్ విన్నర్స్ జట్టు తన తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించి 78.4 ఓవర్లలో 211 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో మహమ్మద్ ఐజర్ 50, రక్షణ్‌సాయి 50 పరుగులు చేశారు. నార్త్‌జోన్ విన్నర్స్ జట్టు బౌలర్లు షణ్ముగ గణేష్, లోహిత్ చెరో మూడేసి వికెట్లు తీసుకున్నారు. ఆపై నార్త్‌జోన్ విన్నర్స్ జట్టు రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించి మ్యాచ్ ముగిసే సమయానికి వికెట్లేమి కోల్పోకుండా 29 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.

● కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో 66 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు బ్యాటింగ్‌ను ఆరంభించిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 90 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 337 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్‌ను డిక్లేర్ చేసింది. జట్టులో వర్మ 110 పరుగులు చేయగా.. లిఖిత్ 71 పరుగులు చేసి రాణించారు. రెస్ట్ ఆఫ్ నార్త్‌జోన్ బౌలర్ నందన్ కృష్ణ అయిదు వికెట్లు తీసుకున్నారు. ఆపై రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి మ్యాచ్ ముగిసే సమయానికి అయిదు వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసింది. జట్టులో ధన్విన్ 67 పరుగులు చేశారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

● కెవోఆర్ఎం క్రికెట్ మైదానంలో 5 వికెట్ల నష్టానికి 96 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు బ్యాటింగ్ ఆరంభించిన సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు 51.5 ఓవర్లలో 147 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో తమన్ సాయి 52 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులో ముని 3 వికెట్లు తీసుకున్నారు. ఆపై రెస్ట్ ఆఫ్ సౌత్‌జోన్ జట్టు రెండో ఇన్నింగ్స్ ఆరంభించి 62 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 177 పరుగుల వద్ద తన ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. జట్టులో కిన్ను కిశాల్ 77, సాయికృష్ణ చైతన్య అజేయంగా 53 పరుగులు చేశారు. సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టులో యాసిన్ సిద్ధిఖీ 5 వికెట్లు తీసుకున్నారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

అండర్-14 బాస్కెట్‌బాల్ రాష్ట్ర జట్ల ఎంపిక

అండర్-14 బాస్కెట్‌బాల్ రాష్ట్ర బాలికల జట్టుతో ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లె మండలం సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్ర స్థాయి బాలబాలికల జట్లను ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు డాక్టర్ బాబు, నాగరాజు, బాస్కెట్ బాల్ క్రీడా పోటీల రాష్ట్ర పరిశీలకుడు త్రినాథ్‌వర్మ తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబరులో హరియాణాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. బాలుర జట్టు.. యోగేశ్వర్, నిఖిల్, సత్య (అనంతపురం), జశ్వంత్‌కుమార్, ఎం.చరణ్ (తూర్పుగోదావరి), దీపేష్, పుష్కర్ (చిత్తూరు), డేనియల్‌నాష్, రోహిత్ (కృష్ణా), వేదాంతరెడ్డి (పశ్చిమగోదావరి), నీల్‌జుబేను (విశాఖపట్నం), ధర్మేందర్ (నెల్లూరు), మోక్షిత్ (కర్నూలు), స్టాండ్ బైలుగా పావన వెంకట దుర్గేష్ (పశ్చిమగోదావరి), షణ్ముఖ (అనంతపురం), సింహాద్రి (తూర్పుగోదావరి), మున్నా (కృష్ణా), భరత్ (చిత్తూరు)లు ఎంపికయ్యారు. బాలికల జట్టు... కావ్య, జెస్సి (కృష్ణా), లాస్య, దివ్యశ్రీ (తూర్పుగోదావరి), నిలిషా, హరిత (చిత్తూరు), సాత్విక, సంజన (పశ్చిమగోదావరి), కావ్య (గుంటూరు), హర్షిత (కర్నూలు), నవ్య (విశాఖపట్నం), లిఖిత (నెల్లూరు), స్టాండ్‌బైలుగా సిద్ర (అనంతపురం), రత్నదీపిక (తూర్పుగోదావరి), నీలిమ (కృష్ణ), కీర్తనశ్రీ (కర్నూలు), అక్షయ (గుంటూరు), లోహిత (విశాఖపట్నం)లు ఎంపికయ్యారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

తిమోతిని అభినందిస్తున్న డీఎస్‌డీవో గౌస్‌బాషా, కోచ్ వివేకానందరెడ్డి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కడప నగరానికి చెందిన తిమోతి ఎంపికయ్యారు. పల్నాడు జిల్లా వినుకొండలోని లయోలా ఉన్నత పాఠశాలలో ఈ నెల 24, 25 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తిమోతి 4×400 రిలేలో బంగారు పతకం, ట్రిపుల్ జంప్‌లో రజత పతకం సాధించాడు. ఈనాడు లక్ష్య కోచ్ పుత్తా వివేకానందరెడ్డి వద్ద డీఎస్ఏ స్టేడియంలో తిమోతి శిక్షణ పొందుతున్నాడు. ఈ మేరకు డీఎస్‌డీవో షేక్ గౌస్‌బాషాను బుధవారం కలిసి పతకాలు సాధించిన విషయాన్ని తెలియజేశారు. డిసెంబరు 13 నుంచి 17వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్‌లోని లఖనపూలో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లోనూ సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డీఎస్‌డీవో సూచించారు.

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిశ్రీ

భూవివాదాల పరిష్కారానికి చర్యలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: భూసమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆర్డీవో సాయిశ్రీ పేర్కొన్నారు. జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి బుధవారం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూవివాదాలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విధి నిర్వహణలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ఖాదరాబాదులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 70 కిపైగా సృజనాత్మక వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్ పర్యవేక్షణలో విద్యార్థులు సృజనాత్మక ఆకృతులతో రూపొందించారు. వీటిని ఎంఈవో-2 శోభారాణి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరెడ్డి పరిశీలించారు.

విద్యార్థుల వైజ్ఞానిక నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో శోభారాణి, ఉపాధ్యాయులు

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

భూమి పూజ చేస్తున్న తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

మైలవరం, న్యూస్‌టుడే: తెదేపాతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేపరాలలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: స్థానిక భాజపా కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు-2 పాళెం కిరణ్‌కుమార్, నాయకులు సమావేశం అయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం భాజపా జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పట్టణం-2 ఉపాధ్యక్షుడిగా మోకా మారుతికి నియామకపత్రం అందజేశారు.

కొరవడిన పర్యవేక్షణ.. పడకేసిన పరిశుభ్రత

అధికారుల నిర్లక్ష్యంతో దుస్థితి

చెన్నమరాజుపల్లెలో నిరుపయోగంగా సంపద సృష్టి కేంద్రం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: 'వచ్చే ఏడాది జనవరి నుంచి వ్యర్థాల రహిత రాష్ట్రంగా కనిపించాలి. వీధుల్లో చెత్త నిల్వలు, కుప్పలు కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భారమవుతుందని చెత్తపై పన్ను రద్దు చేశాం. స్వచ్ఛత అంటే శుభ్రత ఒక్కటే కాదు ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చి రాష్ట్రం ఆదర్శంగా నిలవాలి' అని సీఎం చంద్రబాబునాయుడు సెప్టెంబర్ నెలలో కలెక్టర్ల సమావేశంలో అన్నారు. సీఎం చెప్పిన గడువుకు కేవలం నెల రోజులు మాత్రమే ఉంది. అయితే గ్రామ స్థాయి అధికారుల్లో ఏ మాత్రం చలనం లేదు. గ్రామాల్లో చెత్త, ఇతర వ్యర్థాలు సేకరించే మాట ఎలా ఉన్నా కనీసం ప్రజలకు అవగాహన కల్పించలేకపోతున్నారు. దీంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. కాలువలు, రహదారులు వెంబడి చెత్త గుట్టలుగా పేరుకుపోయింది.

❒ స్వచ్ఛ పల్లెలుగా తీర్చిదిద్ది ఆయా పంచాయతీలకు ఆదాయ వనరులను సమకూర్చేందుకు గత తెదేపా ప్రభుత్వ పాలనలో ప్రతి పంచాయతీలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆ మేరకు రూ.లక్షలు ఖర్చు చేసి షెడ్లు నిర్మించారు. గత వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా గాలికొదిలేసింది. ప్రస్తుత కూటమి సర్కారు వాటిని మళ్లీ వినియోగంలోకి తీసుకొచ్చి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సంకల్పించినా క్షేత్రస్థాయిలో కార్యదర్శులు నీరుగారుస్తున్నారు. డీఎల్పీవో పరిధిలో 10 మండలాలు, 190 పంచాయతీలు న్నాయి. కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు ఉన్నతాధికారుల ఒత్తిడితో ఎరువు తయారు చేస్తున్నట్లు పరిశీలనకు వచ్చిన అధికారులకు చూపిస్తున్నారు.

ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి పల్లెను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు చేపట్టాం.

- నూర్జహాన్, డీఎల్పీవో, జమ్మలమడుగు

హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎంపీడీవో కార్యాలయం వెనుక వైపు అధ్వానంగా రహదారి

మున్సిపల్ కార్మికుల నిరసన

బద్వేలులో ముఖ్యమంత్రికి రాసిన లేఖలను చూపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలో కొంతమంది కార్మికులను సొంత పనులకు అధికారులు, ప్రజాప్రతినిధులు వినియోగించుకుంటున్నారని మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు బద్వేలు ప్రధాన తపాలా కార్యాలయం వద్ద బుధవారం వారు నిరసన తెలిపారు. యూనియన్ నాయకుడు నాగేంద్రబాబు మాట్లాడుతూ.. పురపాలకలో 127 కార్మికులుండగా 15 మందిని ప్రజాప్రతినిధులు, అధికారులు సొంతపనులకు వినియోగించుకుంటున్నారని వాపోయారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కి తెలిపామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక శాఖ మంత్రి నారాయణకు సమస్యను లేఖల ద్వారా పంపామన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి పూజలు

అల్లాడుపల్లెలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కన్యతీర్థంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ప్రొదుటూరు పట్టణం, జమ్మలమడుగు గ్రామీణ, చాపాడు, రాజుపాళెం, న్యూస్‌టుడే : సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి వేడుకల సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. చాపాడు మండలం అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. ప్రొద్దుటూరు వైఎంఆర్‌కాలనీ సత్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జమ్మలమడుగు మండలం కన్యతీర్థంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రొద్దుటూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుంకుమార్చనలో మహిళలు పాల్గొన్నారు. రాజుపాళెం మండలం వెల్లాల సంజీవరాయుని స్వామిని డీఎస్పీ భావన దర్శించుకున్నారు.

ప్రొద్దుటూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ...

అల్లాడుపల్లె : కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం

మైదుకూరు, న్యూస్‌టుడే : పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందవచ్చని వనిపెంట కేవీకే సీనియర్ శాస్త్రవేత్త ఎం.బాలకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని విశ్వనాథపురం ఎస్సీకాలనీలో పెరటికోళ్ల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పశువైద్య శాస్త్రవేత్త టి.విజయనిర్మల, ఉద్యాన సహాయకురాలు మీరాకుమరి తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి తెలిపారు. ఇంటర్ పూర్తయిన వారు తమ విద్యా ధ్రువపత్రాల నకళ్లతో సంప్రదించాలని సూచించారు. శిక్షణ తర్వాత ధ్రువపత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలోని సరోజిని ఉన్నత పాఠశాలలో విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. లావణ్య (9వ తరగతి), మిస్బలీ (8వ తరగతి), ఆబిద్ (7వ తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారిని హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

❖ పట్టణంలోని ఎస్‌వీవీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఖాజా మహమ్మద్‌అలీ (9వ తరగతి), హైరున్నీసా (9వ తరగతి), ఫైజుల్ (10వ తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారిని హెచ్‌ఎం అమర్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

❖ ప్రొద్దుటూరు పట్టణంలోని జీవనజ్యోతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో అస్లాం (8వ తరగతి), జ్యోతిర్మయి (9వ తరగతి), సుధీక్ష (8వ తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు గురుదేవ్‌రామిరెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సరోజిని పాఠశాల హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు

ప్రతిభ చాటిన వారితో ఎస్‌వీవీ ప్రభుత్వ బాలుర పాఠశాల హెచ్‌ఎం అమర్‌నాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో జీవనజ్యోతి ఉన్నత పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు గురుదేవ్‌రామిరెడ్డి

తెదేపాలో బీసీలకు పెద్దపీట

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: తెదేపా బీసీల పార్టీ అని ఇక్కడ వారికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రొద్దుటూరులోని తెదేపా కార్యాలయ మండపంలో బుధవారం పట్టణ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడిగా చల్లా రాజగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నజీర్‌తో పాటు నాగరాజు, ఉపాధ్యక్షులుగా అఖిల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు మరో 15 ఏళ్లు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్ రూ.4వేలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలకోసం సీఎం చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నారని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంతో ప్రొద్దుటూరులో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, ప్రజల సొమ్ము దోచుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర షేక్ అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, నాయకులు నంద్యాల రాఘవరెడ్డి, ఈవీ సుధాకర్‌రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, బచ్చల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

సోలార్ పనుల అడ్డగింతపై కేసు నమోదు

కొండాపురం, న్యూస్‌టుడే: మండలంలోని టి.కోడూరు గ్రామ సమీపంలో జరుగుతున్న సోలార్ పనులకు ఆటంకం కలిగించిన ఈశ్వర్‌రెడ్డి అనే రైతుపై బుధవారం కేసు నమోదు చేసినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి తెలిపారు. టి.కోడూరుకు చెందిన ఈశ్వర్‌రెడ్డి తన పొలాన్ని సోలార్ సంస్థ వారికి లీజుకు ఇచ్చారు. అయితే తన పొలంలో నుంచి సోలార్‌కు సంబంధించిన తీగలను తెంచడంతో సంస్థ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలకు వినతి

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దొమ్మరనంద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి యువరాజుకు గాయమైనా ఉపాధ్యాయులు పట్టించుకోలేదని విద్యార్థి తండ్రి కేశవ బుధవారం మైలవరం ఎంఈవో శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. విద్యార్థి తండ్రి మాట్లాడుతూ.. తన కుమారుడు యువరాజును బుధవారం మధ్యాహ్నం తరగతి గదిలో ఒకరు వెనుక నుంచి నెట్టడంతో తలకు గాయమైందన్నారు. అక్కడ రక్తం కారుతున్నా ఉపాధ్యాయులు పట్టించుకోలేదని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

దువ్వూరు, న్యూస్‌టుడే : సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ట్రైనీ ఎస్సై జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. దువ్వూరు మండలం పెద్దజొన్నవరం గ్రామంలో బుధవారం పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆందోళన

ప్రొద్దుటూరు విద్య, పట్టణం, గ్రామీణ, జమ్మలమడుగు, బద్వేలు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: వీఎన్‌పల్లె మండలం సర్వరాజుపేటకు చెందిన రమణయ్య కనిపించకపోవడంపై కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. రమణయ్య ఈ నెల 22న ఎర్రగుంట్లలోని అత్తగారి ఇంటికి వచ్చారు. అనంతరం ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంతవరకు రాకపోకపోవడంపై భార్య భువనేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కొండచిలువ హతం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక గూడుమస్తాన్‌వలి దర్గా సమీపంలో నమాజుకట్ట వద్ద ఏడు అడుగుల కొండ చిలువను స్థానికులు హతమార్చారు. బుధవారం సాయంత్రం నమాజుకట్ట వద్ద మేకపిల్లను చుట్టేసి మింగేస్తుండగా స్థానికులు గమనించి చంపేశారు.

గ్రామాల్లో రైతన్నా మీకోసం

ప్రొద్దుటూరు గ్రామీణ, జమ్మలమడుగు గ్రామీణ, పెద్దముడియం, ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా గ్రామాల్లో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పంటల సాగుపై అవగాహన కల్పించారు.

జమ్మలమడుగు మండలం ధర్మాపురంలో రైతులకు కరపత్రం అందచేస్తున్న మార్కెట్ యార్డు ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి

అన్నదాతలను ఆదుకోండి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షానికి వరిపంట నేలకు ఒరిగిందని, సాగుదారులను ఆదుకోవాలని జిల్లా రైతుసేవా సమితి అధ్యక్షుడు రమణ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వరి గింజలు మొలకెత్తితేనే నష్ట పరిహారం కింద నమోదు చేస్తామని అధికారులు చెప్పడం దారుణమన్నారు.

వ్యాయామంతో మానసిక ఆరోగ్యం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి సూచించారు. బుధవారం కోర్టురోడ్డులోని జార్జి కారొనేషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వ్యాయామశాల(జిమ్)ను ఎమ్మెల్యే సమక్షంలో ఆ క్లబ్ కార్యదర్శి మార్తల సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యక్షుడు బాలగంగిరెడ్డి, సంయుక్త కార్యదర్శి కె.ఓబులరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంపై విమర్శలొద్దు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: సమర్థవంతంగా పరిపాలన చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడిపై విమర్శలు చేస్తున్న వైకాపా త్వరలో ఉనికి కోల్పోవడం ఖాయమని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం బద్వేలు బీసీ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

వై.యస్.ఆర్ కడప జిల్లా, మైలవరం మండలం, యం.కంబాలదిన్నె గ్రామములో ఉండే శ్రీ దండుమారెమ్మ దేవస్థానమునకు చెందిన నూతనముగా ధర్మకర్తల మండలి నియామకమునకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ శ్రీయుత కమిషనర్, దేవాదాయశాఖ, విజయవాడ వారి కార్యాలయము నుంచి నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారని ఆయన తెలిపారు. సదరు నూతన ధర్మకర్తల మండలి నియామకానికి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోగలరు.

ఇట్లు: కె.శ్రీనివాసులు
గ్రేడ్-I కార్యనిర్వహణాధికారి, Cell: 9989793906

రాజ్యాంగంతోనే హక్కుల పరిరక్షణ

జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టులో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్జి భార్గవి, తదితరులు

బద్వేలులో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి వై.జె.పద్మావతి

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు ర్యాలీలు చేపట్టారు. బద్వేలు బీజేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో న్యాయమూర్తి వై.జె. పద్మావతి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి భార్గవి రాజ్యాంగ పీఠికను చదివారు. **- న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు క్లస్టర్ బృందం**

ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మైదుకూరులో విద్యార్థుల ప్రదర్శన

(c) eenadu

పాదచారులను ఇబ్బంది పెట్టొద్దు

వైవీ స్ట్రీట్‌లో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఒకటో పట్టణ సీఐ చిన్నపెద్దయ్య

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని వైవీస్ట్రీట్ వెళ్లే పాదచారులకు తోపుడు బండ్లు, చిరు వ్యాపారుల ఇబ్బందులు కలిగించవద్దని ఒకటో పట్టణ సీఐ చిన్నపెద్దయ్య తెలిపారు. రద్దీ ప్రాంతాలను బుధవారం ఆయన పరిశీలించారు. తోపుడు బండ్లతో కలిగే ఇబ్బందులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మహిళా భద్రత, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల మోసాలు తదితర వాటిపై మహిళలకు అవగాహన కల్పించారు.

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

టీకాల ప్రాధాన్యం వివరిద్దాం

ఉపకేంద్రాన్ని సందర్శిస్తున్న డీఎంహెచ్‌వో నాగరాజు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: టీకాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని డీఎంహెచ్‌వో నాగరాజు అన్నారు. భగత్‌సింగ్ నగర్, మామిళ్లపల్లెలోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. వ్యాధినిరోధక టీకాల శిబిరం పనితీరును పరిశీలించారు. టీకా నిల్వ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మోటివేషనల్ స్పీకర్ అబూహసన్ పొట్రిక్

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులది కీలకపాత్ర

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులది కీలకపాత్ర అని మోటివేషనల్ స్పీకర్ అబూహసన్ పొట్రిక్ అన్నారు. కడప నగరంలోని ఓ కల్యాణ మండపంలో దారుస్సలాం ఇస్లామిక్ పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. పిల్లలు చేస్తున్న పనులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో నడవకుండా ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ దస్తగిర్, ప్రిన్సిపల్ మహమ్మద్ రిజ్వాన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీకి ఎంపిక

వేముల, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థిని శ్రుతి రాష్ట్ర స్థాయిలో జరిగే హాకీ పోటీలకు ఎంపికైంది. ఇటీవల చిత్తూరు జిల్లా చంద్రగిరిలో అండర్-14 విభాగంలో జరిగిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో ప్రత్యేకాధికారి శారద, వ్యాయామ ఉపాధ్యాయిని మనోరమలు ఆమెను అభినందించారు.

రూ. అర కోటి స్థలం అన్యాక్రాంతం

✧ యథేచ్ఛగా అక్రమ నిర్మాణ పనులు

డీకేటీ స్థలాన్ని చదును చేసి చేపట్టిన నిర్మాణాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: భూములు, స్థలాలకు విలువ పెరగడంతో ఆక్రమార్కుల కళ్లు వాటిపై పడ్డాయి. ఖాళీగా జాగా కనిపిస్తే చాలు వాలి పోతున్నారు. కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆన్‌లైన్, డీకేటీ స్థలమైనా అన్నింటా ఆక్రమించేస్తున్నారు. ఆ తర్వాత ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్నేళ్లుగా ఇదే తరహా భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు అధికం కావడం సమస్యాత్మకంగా పరిణమిస్తోంది.

● **ముంపు వాసుల స్థలాలకే ఎసరు:** సిద్దవటం మండలం ఉప్పరపల్లె మీదుగా జాతీయ రహదారి వెళ్తుంది. పక్కనే ఉన్న పెద్దపల్లి రెవెన్యూ గ్రామం సర్వే సంఖ్య 936/ఏలో సోమశిల వెనుక జలాల ముంపు వాసులకు గతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. కొన్ని స్థలాల్లో నిర్మాణాలు చేపట్టగా మిగిలినవి ఖాళీగా ఉన్నాయి. ప్రధాన రహదారికి పక్కన నివాస గృహాలుండగా వీటికి రెండు వైపులా రస్తా రైలు పట్టాల వరకు ఉండేది. ఈ స్థలంపై కన్నేసిన కొందరు ఆక్రమించారు. తర్వాత అదే గ్రామానికి చెందిన వ్యాపారికి విక్రయించారు. కొంతకాలం తర్వాత అతను సిద్దవటంలో నివాసం ఉంటున్న వేరే వ్యక్తికి అమ్మారు. అతను ఒంటిమిట్ట మండల వాసికి విక్రయించారు. కొనుగోలు చేసిన వ్యక్తి.. పక్కన మరి కొంత ఖాళీ డీకేటీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. ఇక్కడ సెంటు రూ. 6 లక్షల నుంచి రూ. 8 లక్షల వరకు పలుకుతోంది. మొత్తంగా స్థలం విలువ రూ. 50 లక్షలపైగా ఉంటుంది. విలువైన డీకేటీ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు.

● **నిర్మాణ పనులు నిలిపివేశాం:** డీకేటీ స్థలంలో చేపట్టిన నిర్మాణ పనులను ఇటీవల పరిశీలించి నిలిపివేశాం. స్థలానికి సంబంధించిన అనుమతి పత్రాలు రెవెన్యూ కార్యాలయానికి తీసుకురావాలని నిర్మాణదారునికి సూచించాం. డీకేటీ స్థలాలు చేతులు మారిన విషయాన్ని రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాం. **- హరికృష్ణ, వీఆర్‌వో, శేఖరాజుపల్లె రెవెన్యూ గ్రామం, సిద్దవటం మండలం**

సృజనకు పదును

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం యర్రముక్కపల్లెలోని బాలవికాస్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వెన్నలశ్రీ (9వ తరగతి), ఎస్. తనిషా (10వ తరగతి), బి. సాయితేజశ్విని (9వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ గంగయ్య, డైరెక్టర్ శ్రీలక్ష్మి, శంకర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఏపీకే ఫైల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: సైబర్ నేరాల బారిన పడకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్ కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళల భద్రత, బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏపీకే ఫైల్ ఓపెన్ చేయొద్దని చెప్పారు. చరవాణిలకు వచ్చే ఓటీపీలను ఎవరికీ పంపొద్దన్నారు. అనంతరం పెండ్లిమర్రిలో లింగ వివక్షపై గ్రామ సమాఖ్యల సభ్యులు, వెలుగు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

CHANGE OF NAME

I, SYED ZEHERE BEE (OLD NAME), W/o MULLA SAYED NOOR, R/o 57/207-2-7, Sastrinagar, Akkayapalli, Kadapa - 516003, Y.S.R. Kadapa District, Andhra Pradesh. I changed my name to **MULLA ZEHERE BEE.** Henceforth, I will be known as **MULLA ZEHERE BEE.**

CHANGE OF NAME

I, SYED NOOR (OLD NAME), S/o SYED FAKRUDDIN, R/o 57/207-2-7, Sastrinagar, Akkayapalli, Kadapa - 516003, Y.S.R. Kadapa District, Andhra Pradesh. I changed my name to **MULLA SAYED NOOR.** Henceforth, I will be known as **MULLA SAYED NOOR.**

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు శ్రీకారం చుడతామని పలు కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కడప ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం వామపక్ష నేతలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి తదితరులు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం దాసోహమైందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న రైల్వే, ఎల్ఐసీ, విమానయానం, బీఎస్ఎన్ఎల్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడమే దేశభక్తి అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. చంద్రశేఖర్, వెంకటశివ, రామ్మోహన్, చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నిరసన

నిరసన ప్రదర్శన చేస్తున్న ఎల్ఐసీ ఉద్యోగులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన లేబర్‌కోడ్లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎల్ఐసీ ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. కడప ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం ఎదుట బుధవారం జరిగిన కార్యక్రమంలో డివిజన్ ప్రధానకార్యదర్శి రఘునాథరెడ్డి, అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వారిజాతమ్మలు పాల్గొన్నారు. మహిళలకు రాత్రివేళల్లో పనిచేయడానికి అవకాశం కల్పించి వారి భద్రతకు పూచీ ఇవ్వకుండా కార్పొరేటర్లకు బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు. మహిళా కన్వీనర్ శ్రీకృష్ణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

రాబోయేది ప్రజా సంక్షేమ కాలమే

పులివెందుల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాబోయే కాలమంతా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పులివెందుల నియోజకవర్గ తెదేపా బాధ్యుడు బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమకు నివాస గృహాలు మంజూరు చేయాలని.. ఉద్యోగాలు కల్పించాలని, పింఛన్లు, భూసమస్యలు తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

పేదల ఆశాకిరణం చంద్రబాబు

సింహాద్రిపురం, పులివెందుల, న్యూస్‌టుడే: పేదల ఆశాకిరణం ముఖ్యమంత్రి చంద్రబాబు అని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి అన్నారు. సింహాద్రిపురంలోని తన నివాసంలో బుధవారం సీఎం సహాయ నిధి చెక్కులను ఆమె బాధితులకు అందజేశారు. మొత్తం రూ.27.40 లక్షల చెక్కులను పంపిణీ చేశారు.

సేవాభావం అలవర్చుకోవాలి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. పెండ్లిమర్రిలోని సమైక్యనగర్‌లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ శిబిరం ఏర్పాటు చేశారు.

కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి అవసరం

మారుతీనగర్, న్యూస్‌టుడే: నగరపాలక ఆస్తులు పరిరక్షించాలంటూ నగరపాలికకు ఐఏఎస్ అధికారి కమిషనర్‌గా రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర కోరారు. స్థానిక జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల పేరిట నగరపాలక సంస్థకు పన్ను రూపంలో చెల్లించాల్సిన నగదును ఎగ్గొట్టి వ్యాపార సముదాయాల నిర్మాణానికి పూనుకున్న కొందరు కార్పొరేటర్లు టెండర్లలో పాల్గొనడం విచారకరమన్నారు. సేవ్ కార్పొరేషన్ నినాదంతో ముందుకెళ్తున్న ఎమ్మెల్యే మాధవి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: వీఎన్‌పల్లె మండలం సర్వరాజుపేటకు చెందిన రమణయ్య కనిపించకపోవడంపై కేసు నమోదు చేసినట్లు బుధవారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. రమణయ్య ఈ నెల 22న ఎర్రగుంట్లలోని అత్తగారి ఇంటికి వచ్చారు. అనంతరం ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంతవరకు రాకపోకపోవడంపై భార్య భువనేశ్వరీ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

వేముల, న్యూస్‌టుడే: వి.కొత్తపల్లెలో రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం కనులపండువగా జరిగింది. గ్రామస్థులంతా కలిసి ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఆ సందర్భంగా బుధవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-38, క్యాబేజి-30, క్యారెట్-50, బీన్స్-45, బీట్‌రూట్-45, కీర-30, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-40, అల్లం-60, 80, కాలీఫ్లవర్-38, క్యాప్సికం-70, టమాట-35, మిరపకాయలు 45, వంకాయలు-25, బెండకాయలు-40, బీర-45, కాకర- 45, మటిక్కాయ-45, చిక్కుడు-58, అలసందకాయలు-50, అనపకాయలు-65, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

కడప : ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, కళాశాల సిబ్బంది

వైవీయూలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ వేదికపై డీన్ ప్రొఫెసర్లు, ప్రముఖులు

కడప : విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న విశ్రాంత స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు శంకర్, మంగళగౌరి తదితరులు

రాజ్యాంగం దేశానికి పవిత్ర గ్రంథం

భారత రాజ్యాంగం అతిపెద్ద ప్రజాస్వామ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల ప్రతిజ్ఞ చేశారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జయరామిరెడ్డిలు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వేడుకలు చేశారు. జడ్పీలోని డీపీఆర్‌సీ భవన్‌లో జడ్పీ సీఈవో ఓబులమ్మ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. విద్యాలయాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. **- న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం**

కడప : ప్రోత్సాహక బహుమతులు అందుకున్న నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

సిద్దవటం : ప్రతిజ్ఞ చేస్తున్న బెటాలియన్ అధికార సిబ్బంది

బహిరంగ ప్రకటన

మేము షెడ్యూలు ఆస్తులకు సంబంధించి ఉద్దేశించిన వ్యవహారమునకు సంబంధించి క్రింది షెడ్యూలులో వ్రాసిన విధంగా (షెడ్యూలు ఆస్తులు)లలో సవివరంగా వివరించిన భూములకు పెండ్లూరు భవాని, దయ్యం రమణారెడ్డి, దేవిరెడ్డి రామాంజినేయరెడ్డి, దయ్యం వెంకట క్రిష్ణారెడ్డి మరియు దయ్యం వెంకట లక్ష్మమ్మ (యజమానులు)లు హక్కులపై పరిశీలిస్తున్నాం. క్రింది షెడ్యూలులో వివరించిన విధంగా షెడ్యూలు ఆస్తులలో వారికి సంబంధిత భూముల పార్మింగ్ భాగానికి వారు ఏకైక మరియు సంపూర్ణ యజమానులంటూ మరియు తమకు సంబంధించిన భూములపై దావరికంలేని స్వాధీనం మరియు శాంతియుత వినియోగం మరియు అనుభవం, హక్కులున్నవనీ సదరు యజమానులు తెలియజేయుచున్నారు. ఒకవేళ ఏ వ్యక్తికైన షెడ్యూలు ఆస్తులపై హక్కు లేదా ఏ రూపములో హక్కు, టైటిల్, క్లైం, లాభం, డిమాండ్ లేదా ఆసక్తియున్న లేదా దానిలోని ఏ భాగానికి అమ్మకం, బదిలీ, మార్పిడి, కేటాయింపు, వీలు, రిలీజు, పరిత్యాగం డిక్రీ లేదా ఏ న్యాయస్థానం నుంచి పొందిన ఆర్డరు, ఎన్‌కంబరెన్స్, తనఖా, లీజు, పరాధీనం, ఛార్జీ, నిర్వహణ, లైసెన్స్, బహుమతి, వారసత్వం, అవిభక్త వాటా, స్వాధీనం, ఈజిమెంటు, నమ్మకం, అభ్యర్థన, ఉప-లీజు, కౌలు, ఉప-కౌలు, లీవ్ మరియు లైసెన్స్, నిలుపుదల, ఈజిమెంట్, ఎంపికలు, మొదటి పరిష్కార హక్కు లేదా ముందు కొనుగోలు అధికారం లేదా ప్రతిబంధకాలు ఏ రూపంలోనైనా లేదా ఇంకే ఇతర విధంగా లేదా ఏ ఒప్పందం క్రింది ఒప్పందం పత్రం లేదా పవర్ ఆఫ్ ఆటార్నీ లేదా ఏ రూపంలోనైనా ఏలాంటి అభ్యంతరాలున్నచో వాటిని రాతపూర్వకంగా వ్రాసి, వాటిని ధ్రువపర్చే ధ్రువపత్రాల రుజువులను నోటరీ చేయించి/ సర్టిఫై చేయించి వాటికి దిగువ చిరునామాలోని క్రింది సంతకదారునికి నోటీసు ఇచ్చిన తేదీ నుంచి గల 7 రోజులలోగా చేరు విధంగా దాఖలు చేయవలెను. అటుల చేయనిచో షెడ్యూల్డు ఆస్తుల హక్కు స్పష్టంగా చెల్లుబాటులో విక్రయం చేసే విధంగా యున్నట్లుగా భావించి మరియు షెడ్యూలు ఆస్తులపై ఇంకెవ్వరికీ ఏలాంటి హక్కులు / టైటిల్ /ఆసక్తి/క్లైం /డిమాండ్ ఏ రూపంలో లేనట్లుగా భావించబడును. ధ్రువపత్రాలు లేనట్టి ఏ విధమైన క్లైంలు పరిశీలించబడవు.

షెడ్యూలు

(షెడ్యూలు ఆస్తుల వివరాలు మరియు ప్రతి యాజమాన్య వివరాలు)

భూమి సరాసరిగా విస్తీర్ణం 10.765 ఎకరాలు సరాసరిగా, **ఉన్నచోటు :** పెండ్లూరు గ్రామం, వేముల మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు దిగువ పట్టికలో సర్వే నెంబర్లు తెలుపబడినది. షెడ్యూలు ఆస్తుల వివరాలు క్రింది విధంగా

క్ర సం.	భూమి యజమాని	సర్వే నెం.	ఎల్.పి.ఎం నెం.	ఖాతా నెం.	విస్తీర్ణం (ఎకరాలు – సెంట్లలో)
1.	పెండ్లూరు భవాని	259–1	751	316	3.54
2.	దయ్యం రమణారెడ్డి	273/పి1, 273-పి1	1081	561	1.1
3.	దేవిరెడ్డి రామాంజినేయరెడ్డి	273/పి1/1	1082	661	1.77
4.	దయ్యం వెంకట కృష్ణారెడ్డి	273/పి1	1147	560	3.464
5.	దయ్యం వెంకట లక్ష్మమ్మ	274–4	979	103	0.88
		273/పి2	1148	103	0.011
		మొత్తం			10.765

సర్వే నెం.259-1 : తూర్పు : బంజరు, **దక్షిణం :** ఎం.శేషయ్య గారి భూమి, **పడమర :** వాగు, **ఉత్తరం :** డి.రామమోహన్ గారి భూమి.

సర్వే నెం. 273/పి1, 273-పి1 : తూర్పు : డి.ఎ.క్రిష్ణారెడ్డి గారి భూమి, **దక్షిణం :** రోడ్, **పడమర :** డి.రామాంజినేయరెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జి.వాసుదేవన్ గారి భూమి,

సర్వే నెం. 273/పి1/1 : తూర్పు : రమణారెడ్డి గారి భూమి, **దక్షిణం :** రోడ్, **పడమర :** కె.గంగాదేవి, కె.రామాంజినేయ వార్ల భూమి, **ఉత్తరం :** జి.వాసుదేవన్ గారి భూమి,

సర్వే నెం. 273/పి1 : తూర్పు : శారద లక్ష్మమ్మ గార్ల భూమి, **దక్షిణం :** రోడ్, **పడమర :** రమణారెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జి.వాసుదేవన్ గారి భూమి.

సర్వే నెం. 274-4 : తూర్పు : సి.అలేఖ్య, సి.రామాంజనేయరెడ్డి గార్ల భూమి, **దక్షిణం :** సి.శారద గారి భూమి, **పడమర :** వెంకట క్రిష్ణారెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జి.వాసుదేవన్ గారి భూమి.

సర్వే నెం. 273/పి2 : తూర్పు : శారద వెంకటలక్ష్మమ్మ గార్ల భూమి, **దక్షిణం :** రోడ్, **పడమర :** రమణారెడ్డి గారి భూమి, **ఉత్తరం :** జి.వాసుదేవన్ గారి భూమి

సం/- విద్యావతి కౌశిక్, ఫౌండింగ్ & ప్రిన్సిపల్ లాయర్,
కయారా లీగల్, నెం. 40, ప్రెస్టేజి ట్యూడర్(Tudor) కోర్టు,
లావెల్లి రోడ్, బెంగళూరు.

25.11.2025

కోటి సంతకాల సేకరణలో మాజీ సీఎం జగన్

సంతకం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందుల, వేముల, న్యూస్‌టుడే: పులివెందుల పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ బుధవారం వేముల, లింగాల మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమానికి సంతకం చేయాలని స్థానిక వైకాపా నేతలు కోరడంతో ఆయన తన పేరు, వివరాలు రాసి సంతకం చేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా ప్రత్యర్థుల చేతిలో గాయపడిన వేల్పులకు చెందిన రామలింగారెడ్డిని పరామర్శించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. పులివెందుల ప్రధాన వీధులగుండా వెళ్తున సమయంలో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయన వెంట ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీ సతీష్‌రెడ్డి, పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు వెంకటబయపురెడ్డి తదితరులున్నారు.

సుబ్రహ్మణ్య షష్ఠి పూజల్లో ఎమ్మెల్యే

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి దేవస్థానంలో కడప ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో బుధవారం సుబ్రమణ్య షష్ఠి మహోత్సవం చేపట్టగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు, అర్చకులతో ఆశీర్వాదాలు పొందారు.

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

మాట్లాడుతున్న పోతుల నాగరాజు

44 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం

పులివెందుల, న్యూస్‌టుడే: బీసీ సామాజిక వర్గాల్లో చైతన్యం నింపి 44 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు. పులివెందులలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగం పౌరులకి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని.. లేదంటే బీసీ ఉద్యమం ప్రారంభిస్తామనారు. జిల్లా అధ్యక్షుడు డి.ప్రశాంత్, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసి తెదేపా నేత

వేముల, న్యూస్‌టుడే: వేముల మండలంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌ను తెదేపా పార్లమెంటరీ కార్యదర్శి మైసూరారెడ్డి మంగళగిరిలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందించినట్లు వివరించారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ధ్యేయం

వీరపునాయునిపల్లె, వల్లూరు, కమలాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి అన్నారు. కమలాపురం, వల్లూరు, కడప మండలాల్లోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీఎన్‌పల్లి మండలం తలపనూరులో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం తలపనూరు సమీపంలో నాబార్డు నిధులతో రూ.30 లక్షలతో నిర్మించిన కాజ్‌వేను ప్రారంభించారు. దీని వల్ల ఉరుటూరు నుంచి తలపనూరు, రాజుపాలెం గ్రామాలకు వెళ్లే వాహనదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

పంచసూత్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

12వ వర్ధంతి

చిరునవ్వు చిందించే నీ మోము చిరకాలం మా మదిలో విషాదమే నింపింది. ఎన్నో ఆశలతో నీ ఎదుగుదలను చూద్దామనుకున్న మాకు నిరాశనే మిగిల్చావు. దైవములో లీనమైన నీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ... 12వ వర్ధంతి సందర్భంగా బాధాతప్త హృదయాలతో అశ్రుతాంజలి ఘటిస్తూ...

కీ॥శే॥ వడ్డెమాని పవన్ భార్గవ్‌రెడ్డి

జననం : 10-04-1998 మరణం : 27-11-2013

అమ్మ: శ్రీమతి లక్ష్మీదేవి
నాన్న: V.రామలింగారెడ్డి, కాంట్రాక్టర్

అక్కలు: రాజరాజేశ్వరి, అరుణకుమారి
బావలు: వెంకటసుబ్బారెడ్డి, రాఘవేంద్రారెడ్డి

అక్కాయపల్లె, కడప.

మేనల్లుడు : వెంకట మోహిత్ష్‌రెడ్డి
మేనకోడలు: వి.దినిషారెడ్డి

గమనిక : చింతకొమ్మదిన్నె గంగమ్మతోపులో ఉండే ఆంజనేయస్వామి గుడిలో పేదలకు, కడప ఇందిరానగర్‌లోని పద్మావతి వెంకటేశ్వర ఉచిత వృద్ధాశ్రమములోని పేదలకు, ఆజాద్ నగర్‌లోని బృంద వృద్ధాశ్రమములోని పేదలకు అన్నదానం, బట్టలు, పండ్లు వితరణ జరుపబడును. రాజీవ్ నగర్ కాలనీ, పులివెందుల రోడ్డు, వేంపల్లెలో ఉండే అమ్మ అనాథ శరణాలయం (వృద్ధాశ్రమము) నందు వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమము, బట్టలు, పండ్లు వితరణ జరుపబడును.

(c) eenadu